వేదాంగాలు

శబ్ద రత్నాకరము

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

శబ్దరత్నాకరము

అనునీయకారాదియాంధ్ర నిఘంటువు

చెన్నపట్టణపు బోధనాభ్యసనపాఠశాలయందు ఆంధ్రపండితులుగనుండిన

బ. సీతారామాచార్యులు

SABDA RATNAKARAM

A DICTIONARY OF THE TELUGU LANGUAGE

COMPILED BY :
B. SITARAMACHARYULU

ASIAN EDUCATIONAL SERVICES
NEW DELHI * MADRAS * 1988

పీఠిక.

జనులు తమతమభాషలయందు సంపూర్ణజ్ఞానము సంపాదించుకొనుట యత్యావశ్యకము. ఆజ్ఞానము ఆయాభాషాగ్రంథములను దలస్పర్శముగఁ జదువక కానికలుఁగనేరదు. అట్లుచదివి పదార్థపరిజ్ఞానముఁబడయుటకు ముఖ్యసాధనంబులు నిఘంటువులు. ఆనిఘంటువులో యీదేశభాషలయం దింగ్లీషునందువలె వచనరూపములుగాక సంస్కృతంబునం దుంబలెఁ బద్యరూపములుగానున్నయవి. అట్లుండుటచే విద్యార్థుల కవి సుబోధంబులుకావు. ఆహేతువుఁబట్టి ముందు సంస్కృతమునందుఁ బద్యరూపములుగానుండిన నిఘంటువులన్నియు నిప్పుడు అకారాదిక్రమమున వచనరూపములుగా నేర్పఱుపఁబడియున్నవి. ఇంకను గొన్ని యేర్పఱుపఁబడుచున్నవి. అట్లే యాంధ్రద్రవిడాది భాషలయందును గొన్ని యేర్పఱుపఁబడియున్నవి. అందు ద్రవిడాది భాషల కేర్పఱుపఁబడినవేమొ విద్యార్థుల యుపయోగమునకుఁ జాలునంతటివిగాను లక్ష్యావిరుద్ధములుగాను నున్నవి. ఈయాంధ్రమున కేర్పఱుపఁబడియుండు నొకటి రెండు నిఘంటువు లన్ననో యట్లుకావు.

కావున నీలోపంబుం బాఁపఁ గొంతకాలంబునకుముందు సంస్కృతాంధ్రములయందు విశేషపాండిత్యంబు గలిగి యాసేతుహిమాచలము చాలఁ బ్రసిద్ధి వహించియుండిన పరవస్తు చిన్నయసూరిగారు జీవితులైయుండినకాలంబున దీర్ఘసూత్రతతో ననేక గ్రంథపరిశోధనంబు గావించి మిగులవిరివిగాఁ బ్రయోగసహితంబుగ అకారాది తెనుఁగునిఘంటు వొకటి వ్రాయం బ్రారంభించినడపుచుండిరి. ఆమహాప్రారంభముఁజూచి యది పరిపూర్తియగుటకు బహుకాలము చెల్లుననియుఁ బరిపూర్తియయినను అందుఁ దెనుఁగు పదములుమాత్రమే చేర్పఁబడియుండుటం జేసి యదివిద్యార్థుల కంతగాఁ బ్రయోజనకారికాఁ జాలదనియు ఇదికాక బళ్లయందుఁ జదివెడువిద్యార్థులంత పెద్దపుస్తకముఁ గొని యుంచుకొనుట కష్టముగానుండుననియు నూహించి సంస్కృతాంధ్రభాషలయందుఁ గొంత పరిశ్రమముగల నే నీయాంధ్రభాషఁ జదువ దొరంకొను విద్యార్థుల సహాయార్థము వారియుపయోగమునకుఁ జాలునంతటిదిగాను లక్ష్యావిరుద్ధముగాను నుండునట్లు తెనుఁగుపదములతోఁగూడఁ దదపేక్షితములైన సంస్కృతపదములను జేర్చి చిన్నదిగ అకారాదినిఘంటు వొకటి వ్రాసి శీఘ్రకాలముననే పూర్తిచేసెదఁగాక యని మిక్కిలి పూనికతో దీని వ్రాయ నుద్యమించితిని.

అట్లుద్యమించి మునుమున్ను తెనుఁగునిఘంటువులయందుండి పదములనుమాత్రమెత్తి వ్రాసికొని యర్థము లందలివి తఱచుగ లక్ష్యవిరుద్ధములుగానుండుటచే లక్ష్యశోధనంబు గావించియు తదనుసారంబుగ నర్థములను వ్రాయ నిశ్చయించి వాస్తవార్థపరిజ్ఞానసిద్ధికిని విశేషపదప్రాప్తికిని మూలకారణంబగు నాంధ్రభారతాదిగ్రంథపరిశోధనంబునందత్యంతసముత్సుకుండనై తదసాధారణ గ్రంథసముపార్జనంబునకుం గడంగి తదుపార్జనవిషయమై శరీరకష్టమును విత్తనష్టమును నించుకేనియుం బాటింపక నాకుఁ దీఱికయైన కాలములయందు వేతనములేర్పఱచి యుంచుకొనియుండిన యిద్దఱు ముగ్గురు వ్రాయసకాండ్రతోడఁ బదిగంటలకుఁ గలేజికిం జని సాయంకాలమయిదుగంటలపర్యంత మచ్చటనయుండి యనేకగ్రంథములను వ్రాయించికొని వచ్చితిని. కొన్ని దేశాంతరంబులనుండి తెప్పించితిని. కొన్ని పండితులసన్నిధిం గడించితిని. కొన్ని వానరెబిల్ లక్ష్మీనరసింహులుసెట్టిగారి యొద్ద వ్రాయించితిని. ఆగ్రంథసంపాదన కాలమునందుఁ బచ్చయప్పమొదలారిగారి పాఠశాలలోఁ బండితాగ్రగణ్యులై ప్రఖ్యాతికెక్కియుండిన ఉ. వైయాకరణశ్రీనివాసాచార్యులవారు తాము ప్రాణపదముగా సంగ్రహించియుంచికొనియుండిన యపూర్వగ్రంథ ప్రయోగసారసంగ్రహములైన కొన్ని సంచికలను లోకోపకారార్థము నాచేతికొసంగిరి. అవి నాగ్రంథకరణ

కార్యమునకు మిక్కిలి సహకారులయ్యెను. ఈతీరున గ్రంథములను సేకరించుటకే యయిదాఱు సంవత్సరంబులు కావచ్చెను. ఇన్నిపాట్లుపడియు నింతద్రవ్య వ్యయముచేసియు సాధారణగ్రంథములే విశేషము దొరకినవిగాని తదితరములు విశేషముగ దొరకినవి కావు. సాధారణగ్రంథములయందును బెక్కులు చిక్కవయ్యె. చిక్కినగ్రంథము లివియని వెనుకఁజేర్పఁబడియుండు గ్రంథసంకేతాది వివేచనపట్టికయందు విశదములు కాఁగలవు. అక్కడనే గ్రంథభారశోధనచే నాకుఁదోఁచి యేర్పఱిచిన తద్గ్రంథకర్తలగు కవుల తారతమ్యమును నెఱుకపడఁగలదు. ఈప్రకారము గ్రంథములను సేకరముచేసి యందు వెదకి యెత్తినపదములను ముందటి తెనుఁగుపదములతోడఁ గూర్చి తెనుఁగు సంస్కృతానుసారి కనుక అమరము, అమరపదపారిజాతము, మేదిని, విశ్వప్రకాశికలోనగు సంస్కృతనిఘంటువులను బరిశీలించి యందుండి వలయునన్ని సంస్కృతపదముల నెత్తి చేర్చితిని. నా గ్రంథకరణకార్యములు రెంటిమూటికిఁ జాలసహాయభూతముగా నుండినకతన అమరపదపారిజాతము నాపాలిటికిఁ బారిజాతముగానే యుండెను.

సంస్కృతాంధ్రపదముల నకారాదిగా నిట్లేర్చికూర్చి మిగుల మనఃక్లేశపడి దేశ్య వైకృత సంస్కృత గ్రామ్యాది సూచకంబులుగ నక్కడక్కడ నాయాయి సంకేతాక్షరంబులిడి యంతనెంతయు విచారణచేసి యాతెనుఁగుపదములకు లక్ష్యావలోకనముచే లక్షింపఁబడిన యర్థములను వ్రాసి సంస్కృతపదంబులకు నాయానిఘంటువులయందు వ్రాయఁబడియుండు నర్థములను వ్రాసితిని. వాడుకపదములు నైఘంటికపదములును దక్కఁదక్కిన తెనుఁగుపదముల కర్థములు వ్రాయఁబడి ప్రయోగములు చూపఁబడియున్నవి. కొన్నిచోట్లఁ గ్రొత్తగా నిర్ధారణచేయఁబడిన యర్థము సరియని విశ్వాసము పుట్టుటకుఁగాఁ దెనిఁగింపఁబడిన గ్రంథములయందలి పదములకుఁ దత్తత్సంస్కృతమాతృగ్రంథములనుండి యాయాఘట్టముల ప్రయోగములును నెత్తి వ్రాయఁబడియున్నవి. సంస్కృత నిఘంటువులన్నియుఁ బ్రామాణికులగు పండితులచేతనే వ్రాయఁబడినవి కాన వానికిఁ బ్రయోగములు చూపఁబడవు. ఇందుఁ దెనుఁగుపదములు కొన్నిటికి యథాశక్తిని వ్యుత్పత్తియు వ్రాయఁబడియున్నది. తెనుఁగునందపూర్వమయినయది యట్లు వ్రాయఁబడుట స్వపాండిత్యప్రకటనమునకుఁ గాదు. తెనుఁగుపండితులును దామునితఃపరము దానిని వాడుకలోనికిఁ దేవలయుననుటకు సూచకంబని గ్రహింపవలయును. సంకేతాక్షరక్రమమును వానియర్థములును దీని వెనుకనుండు సంజ్ఞావివరణ పట్టికయందుఁ బ్రకాశితములు కాఁగలవు. సంకేతము లేర్పఱుచుచోఁ గొన్నియెడల నిది సంస్కృత మిది తెనుఁగని కనిపట్టుట దుష్కరముగా నుండెను. కొన్నికడల దేశ్యమిది వైకృతమిదియని తెలిసికొనుట దుస్సాధ్యముగా నుండెను. కొన్నిచోట్ల దేశ్యవైకృత మిశ్రపద మిదియని గుర్తెఱుఁగుట దుర్లభముగా నుండెను. కొన్నిపట్ల నిది సంస్కృతాంధ్ర మిశ్రపదమనియు గ్రామ్యపదమనియు గ్రహించుట దురూహముగా నుండెను. అది యట్టిదయని బుద్ధిమంతులు తలంతురు. “విద్వానేవవిజానాతి విద్వజ్జనపరిశ్రమమ్, నహివన్ధ్యావిజానాతి గుర్వీమ్ప్రసవవేదనామ్.” అని పెద్దలు వక్కాణింతురుకాదె.

ఈనిఘంటువును వ్రాయఁబ్రారంభించిన క్రొత్తలో, రా-రా-పో-రామానుజులునాయఁడు కొంతకాలము లేఖరిగానుండి యీగ్రంథమునకుఁ గావలసిన కుదురుపాటులన్నియుఁ గలుగఁజేసెను. ఆపిమ్మట నొకరిద్దఱు కొన్ని కొన్నిదినము లుండి యీవ్రాఁతపని చూచిపోయిరి. అటుతరువాత సంస్కృతాంధ్ర పండితులైన ఉ-కో-అనంతాచార్యులు వ్రాయసమునకుఁ గుదిరి యత్యంతశ్రద్ధతో నిర్భరప్రయాసము పుచ్చుకొని నిర్విఘ్నముగ నీగ్రంథముఁ బరిసమాప్తిఁ బొందించిరి. శీఘ్రకాలముననే ఈనిఘంటువు వ్రాసి సంపూర్తిగావించెదఁగాకయని యుద్యమించియు నిది పరిసమాప్తిఁబొంద రమారమి యిరువదియైదు సంవత్సరములకు మీఁదనే కాలము పట్టెను.

ఎటువంటి బుద్ధిశాలురకును నిట్టి కార్యములయందుఁ బొరపాట్లు కలుగుననఁగా నావంటి స్వల్పబుద్ధికా యిట్టి మహాకార్యమునందుఁ బొరపాట్లు కలుగకమానును? కావున బుద్ధిమంతు లట్టిపొరపాట్లుదెలిపి దిద్దించి నన్నుఁ గృతార్థుం జేయుదురని ప్రార్థించెద.

ఈయకారాది నిఘంటువును నేను శ్రమపడి వ్రాసినను నాశ్రమము విఫలంబుగాక రెండువిధంబులను సఫలంబగునట్లు దానింగొని ముద్రితంబొనర్పించి ప్రసిద్ధికిని బ్రచారమునకును దెచ్చినట్టి ఘనులగు దేశభాషాగ్రంథకరణ సభాధ్యక్షులను గృతజ్ఞతతోఁ దలంచుచు నిప్పుడీ వృత్తాంతంబుం బరిపూర్తి యొనరించెద.*

ఇట్లు. బ. సీతారామాచార్యులు.

భాషా ప్రశంస.

1\. భాషయనఁగా శబ్దరూపమై భాషించుటకు సాధనమైనది. ఆశబ్దము ధ్వనిరూపముగాను వర్ణరూపముగాను నుండును. అది యుచ్చరించునపుడు మొదట ధ్వనిరూపమై యాభ్యంతర ప్రయత్నములచే నుద్గమించి కంఠతాల్వాది స్థానములయందుఁదగిలి కకారాది వర్ణరూపముగాఁ బరిణమించుచున్నది. ఆవర్ణములు కొన్ని స్వతంత్రించియుం గొన్ని యనేకములు చేరియు నానాయి యర్థములను బోధించుచున్నవి. భాషణము పరస్పరాభిప్రాయసూచకంబయి లోకప్రవర్తనమునకు మూలకారణముగా నున్నయది.

2\. ఆభాష సంస్కృతాదిభేదంబులచే బహువిధంగులం బ్రవర్తిల్లెడు.

సంస్కృతము దేవతలు భాషించెడు భాషగావున దేవభాషనాఁబడు. అపభ్రంశాది దోషంబులులేక సంస్కరింపఁబడిన దగుటంజేసి సంస్కృతంబని దానికభిధానంబుగలిగె. అది యనాదియగు వేదంబునకాధారమై భాషలన్నింటికి నాది యగుటం బట్టి యాదిభాషయనంబడు. "ఆద్యామహార్హాసామాలాసర్వస్యేతిని గద్యతే" అని వికృతివివేకకారుఁడు. సంస్కృతభాష యిప్పుడు కావ్యనాటకాదులయం దుపయోగపడుచున్నది.

3\. ఇట్టిభాషయే వివేకవర్ధనములగు విద్యలుగాను కళలుగాను తంత్రములుగాను మఱియు ననేకములుగాను నేర్పడియున్నది.

విద్యలు.—ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, శిక్ష, వ్యాకరణము, ఛందము, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, మీమాంసాశాస్త్రము, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము అని ఇవి పదునాలుగు.

కళలు. — ఇతిహాసము, ఆగమము, కావ్యాలంకారనాటకములు, గాయకత్వము, కవిత్వము, కామశాస్త్రము, దురోదరము, దేశభాషాలిపిజ్ఞానము, లిపికర్మము, వాచనము, అవధానము, స్వరశాస్త్రము, శాకునము, సాముద్రికము, రత్నశాస్త్రము, రథాశ్వగజకౌశలము, మల్లశాస్త్రము, సూదకర్మము, దోహదము, గంధవాదము, ధాతువాదము, ఖనివాదము, రసవాదము, జలవాదము, అగ్నిస్తంభము, జలస్తంభము, ఖడ్గస్తంభము, వాచస్తంభము, వయస్తంభము, వశ్యము, ఆకర్షణము, మోహనము, విద్వేషణము, ఉచ్చాటనము, మారణము, కాలవంచనము, పరకాయప్రవేశము, పాదుకాసిద్ధి, వాక్సిద్ధి, ఘుటికాసిద్ధి, ఐంద్రజాలికము, అంజనము, దృష్టివంచనము, స్వరవంచనము, మణిసిద్ధి, మంత్రసిద్ధి, ఔషధసిద్ధి, చోరకర్మము, చిత్రకర్మము, లోహకర్మము, అశ్మకర్మము, మృత్కర్మము, దారుకర్మము, వేణుకర్మము, చర్మకర్మము, వస్త్రకర్మము, లావకుక్కుటమేషాదియుద్ధకారకకౌశలము, అదృశ్యకరణము, దూతీకరణము, మృగయావిధి, వాణిజ్యము, పాశుపాల్యము, కృషి, ఆసవకర్మము అని ఇవి యఱువదినాలుగు.

---

* ఈనిఘంటువిట్లు వ్రాయఁబడి చెన్నపట్టణమునందలి దేశభాషాగ్రంథకరణసభవారి అంధ్రభాషాధ్యక్షులచే పరిశోధింపఁబడి ముద్రింపఁబడియెను. ఈగ్రంథస్వాతంత్ర్యముగల పైసభవారు నాశ్రమమునకు ఐదువేలరూపాయలు సన్మానముగా నిచ్చిరి.

తంత్రములు. — అవ్యాజపాలినీతంత్రము, రాజ్యలక్ష్మీప్రసాదకతంత్రము, సర్వసామ్రాజ్యతంత్రము, అంగారగమనతంత్రము, రాజోన్యసాంగతంత్రము, స్త్రీబాలరాజతంత్రము, చామరద్వంద్వతంత్రము, ప్రహర్షరాజతంత్రము, ధీరతంత్రము, గ్రామపాలనతంత్రము, మిత్రలక్ష్మీప్రయోగతంత్రము, దుర్గపాలనతంత్రము, ప్రాణలక్ష్మీప్రయోగతంత్రము, ప్రభాలక్ష్మీప్రయోగతంత్రము, తోయలక్ష్మీప్రయోగతంత్రము, గంధలక్ష్మీప్రయోగతంత్రము, పుష్పలక్ష్మీప్రయోగతంత్రము, కామరూపతంత్రము, కలాజీవనికాతంత్రము, కుంజకంబళతంత్రము, కనకప్రయోగతంత్రము, బోధినీ తంత్రము, సత్యలక్ష్మీ ప్రయోగతంత్రము, పాదుకాతంత్రము, ప్రజ్ఞాలక్ష్మీప్రయోగతంత్రము, ఖేటకతంత్రము, చాపతంత్రము, లేపతంత్రము, శల్యతంత్రము, భీమలక్ష్మీప్రయోగతంత్రము, మణిస్థానప్రయోగతంత్రము, పాతాళగమనతంత్రము, మర్దినీతంత్రము, స్ఫులింగలక్ష్మీతంత్రము, శంఖమర్దళతంత్రము, చక్రాయుధ ప్రయోగతంత్రము, భైరవాదిప్రయోగతంత్రము, సూపతంత్రము, లేఖతంత్రము, పృథివీతంత్రము, అశ్వతంత్రము, గజతంత్రము, గోరక్షతంత్రము, ఐశ్వర్యలక్ష్మీతంత్రము, శుల్కతంత్రము, మిశ్రలక్ష్మీప్రయోగతంత్రము, జీవనీతంత్రము, గిరితంత్రము, వనతంత్రము, స్థానాపత్య ప్రయోగతంత్రము, శ్రీసర్వదండినీతంత్రము, విఘ్నవిచ్ఛేదతంత్రము, భరతతంత్రము, శృంగవాద్యప్రయోగతంత్రము, నరవాహనతంత్రము, స్తంభినీతంత్రము, దాహినీతంత్రము, మారిణీతంత్రము, ద్వేషిణీతంత్రము, ఆకర్షణతంత్రము, ఉచ్చాటనతంత్రము, శోషిణీతంత్రము, మృతసంజీవనీతంత్రము, హారమేఖలికాతంత్రము అని ఇవి యఱువదినాలుగు. ఇవి చతుష్షష్టికళలకును విద్యలకును మూలభూతములయినవి.

4. సంస్కృతము తక్కఁదక్కిన భాషలు స్వస్వజన్మదేశనామపూర్వకంబులుగ ఆంధ్రభాష, ద్రవిడభాష, కర్ణాటభాష, ఘూర్జరభాష, మహారాష్ట్రభాష, తురుష్కభాష అని యిట్లు పెక్కులు పేర్కొనఁబడుచున్నవి. అందుఁ గొన్ని ఆంధ్రము, ద్రావిడము, కన్నడము, తురకము, మహారాష్ట్రము అని యీరూపములుగాను బేర్కొనంబడియెడి. కనుకనే యాంధ్రములోనగు భాషలు దేశభాషలనంబడు. అవి సాధారణములు అసాధారణములు అని ద్వివిధములుగా నేర్పడుచున్నవి. సాధారణములు జనులు వ్యవహారమునం దుపయోగించునవి. అసాధారణములు కవులు గ్రంథములయందుఁ దఱచుగఁ బ్రయోగించునవి. సాధారణము లశుద్ధములుగానుండును. అసాధారణములు శుద్ధములుగానుండును. సాధారణభాషలు అనేక నీచజాతుల నోళ్లఁబడి యశుద్ధములైనవి. వానినే గ్రామ్యమందురు. ఒక్కొక్క కారణంబున లోకంబులోని వానికన్నింటికివలె రాజ్యవిభేదకారణంబున భాషలకును వృద్ధిక్షయంబులు సహజంబులని యూహింపవలయును.

5. భాషలు ప్రపంచసృష్టికి వెంబడిన నానావిధ జనసమాజ సంకేతితములై యేర్పడినవి. అవి తొలుదొల్తఁ గేవలము దోషయుక్తములై యల్పములై వ్యవహారమాత్రోపయుక్తములైయుండి యవులఁ గ్రమక్రమంబున వృద్ధిఁబొంది, ఋషిప్రభృతులచేఁ బరిష్కృతంబులై కావ్యరచనలకును నుపయుక్తములయినట్లు తెలియఁబడుచున్నది. మొదట నేదేనియొకటి సామాన్యరూపముగా నేర్పడి మీఁదమీఁద నది యుక్తివిశేషముచేఁ జక్కఁబడుచు వచ్చునుగాని మొట్టమొదటనే యేదియు నిర్దుష్టముగా నేర్పడదు. అది యనుభవవేద్యము.

6. ఆభాషలు లక్ష్యలక్షణరూపములుగానుండును. లక్ష్యములు కావ్యనాటకాదులు. లక్షణములు ఛందోవ్యాకరణాదులు. అన్ని భాషలయందును లక్ష్యములు ముందుగలిగి లక్షణములు వెనుకఁగలిగినవి. లక్ష్యమనఁగా లక్షణమునకు విషయమైనది. లక్ష్యానుభవముచే గలుగు లక్షణజ్ఞానము లక్షణాభ్యాసముచే గలుగు లక్షణజ్ఞానముకంటె దృఢముగానుండును. భాష బాల్యముఁదొట్టి జనులచే భాషింపఁబడునదిగాన భాషాముఖ్యమగు లక్ష్యము ముందు పుట్టినదనుటయు నట్లుకాని లక్షణము తదనుసారి యగుటచే వెనుకఁబుట్టిన దనుటయు నిర్వివాదము. ఇప్పటికిని గొన్నిభాషలు లక్షణములు లేకయే ప్రవర్తిల్లుచున్నవి. లక్షణాభ్యాసము లక్ష్యపరిజ్ఞానమునకు సాధనముగాని స్వతఃప్రయోజనము కాదు. అయిన నొక్కవిశేషము కేవల లక్ష్యము నభ్యసించి పదిసంవత్సరములకు గట్టెక్కఁగలవాఁడు

లక్షణాభ్యాసముతో లక్ష్యము నభ్యసించి యేనిమిది సంవత్సరములకుఁ గడతేఱఁగలఁడు. అనేకులు లక్షణములయందు విశేషపరిచితిగలిగి లక్ష్యములయందంతటి పరిచయములేక యున్నారు. అది నేత్రవిహీనమయిన సురూపతవంటిది. అట్టి లక్ష్యములయందుఁ బరిజ్ఞానము చిరకాలానుభవముచేతఁ గలుగవలయుఁ గాని కేవల బుద్ధికౌశలముచే శీఘ్రకాలమునఁ గలుగునది కాదు. ఆ యనుభవము ప్రాచీనకావ్యాదుల పరిశీలనచేతను బ్రాజ్ఞులగోష్ఠీపరిచితిచేతనుం గలుగును. మనుష్యానందములలోపలఁ గావ్యామృతరసపానానందము ముఖ్యమని పెద్దలు చెప్పుచున్నారు గాన దాన నభిరుచి భాగ్యవంతులకుఁ గాక భాగ్యహీనులకుఁ గలుగఁబోదు.

7. దేవభాష యొకదేశభాష కాదు. "అమరోక్తులు సకలభూములందును వెలయుఁగాన్." అన్నట్టు లది యాయాదేశమనక సమస్తదేశములయందును వ్యాపించియుండుటవలన నందలిపదంబులు కొన్నిదేశములయందు స్వస్వరూప వికృతరూపములతోడను గొన్నిటఁగేవల వికృతరూపములతోడను నయ్యాయి దేశభాషాపదంబులతోఁ దఱచుగఁ గూడిమాడి వ్యవహరింపఁబడుచున్నవి.

ఉదాహరణము.

"తగునిది తగదని యెదలో,
నగవకసాదులకుఁ బేదవారికి నెగ్గుల్,
మొగిఁజేయఁ దుర్వినీతుల,
కగు ననిమిత్తాగమంబు లైనభయంబుల్."

"தவத்தளவேயாகுமாந் தான்பெற்ற செல்வங்,
குலத்தளவே யாகுங் குணம்."

"ಚಿನ್ನದಿರನ್ನವಬಿಗಿದಡೆ,
ಸನ್ನುತಭೂಷಣವುದಕ್ಕುಂ."

ఈ క్రిందటి వాక్యములయందు 'దుర్వినీతులు' ఇత్యాదులు స్వస్వరూపయుక్తములు. 'ఎద' ఇత్యాదులు వికృతరూపయుక్తములు. ఇట్లితరభాషలయందు ఇతరంబు తెలియంగవలయును. మఱియు నొక్క విశేషంబు దేశసన్నికృష్టత్వహేతువుచే ఒక్క పదమే యుచ్చారణభేదంబించుక గలిగి యనేకభాషలయందు వ్యవహరింపఁబడుచున్నది. చూడుఁడు. క్రిందివాక్యములయందుఁగల అగుణ్, ఆకుమ్, అక్కు అను నీమూఁడును సమానార్థకమగు నొకపదమే. ఇట్లనేకములు గలవు.

అన్న - அண்ணன் - ಅಣ್ಣ, ఒండు - ஒன்று - ಒಂದು, కన్ను - கண் - ಕಣ್ಣು, కాయ - காய் - ಕಾಯಿ, నాలిక - நாக்கு - ನಾಲಿಗೆ, పాలు - பால் - ಹಾಲು, ముక్కు - மூக்கு - ಮೂಗು, వ్రేలు - விரல் - ಬೆರಳು, అది - அது - ಅದು, నీవు - நீ - ನೀನು, నేను - நான் - ನಾನು మొదలగునవి. ఇవి దిక్ప్రదర్శనములుగాఁ జూపఁబడినవి.

సంస్కృతపదంబులు వికారముం బొంది కొన్ని మొదలఁ బ్రాకృతముం జొచ్చి యందుండియుఁ గొన్ని ప్రాకృతముం జొరకయ సరిగాను నాంధ్రంబునం బ్రవేశించెడి.

సంస్కృతభాషను నాయాయిదేశపుజనులు దమతమ దేశలిపులతో వ్రాసి చదివెదరు. అయినను దేవనాగరమను లిపి దీని కసాధారణమైనదని చెప్పుచున్నారు. ఈ భాషయందుఁ గావ్యాలంకారనాటకకర్త లసంఖ్యాకులు వ్యాకరణకర్తలు ననేకులుండినను వారిలోఁ బాణిని కాత్యాయన పతంజలులు ముగ్గురు ప్రశస్తులు. వారి లక్షణంబులకు లోపడని లౌకిక ప్రయోగములు మృగ్యములుగా నుండును.

8. ఇట్టి సంస్కృతభాషకు రెండవదిగాఁ బ్రాకృతమని యొకభాష కలదు.

ప్రాకృతము ప్రకృతియగు సంస్కృతము యొక్క వికృతియగుటంజేసి యీనామంబుంబడసె. ఇది తత్సమము, తద్భవము, దేశ్యమునని త్రివిధము. రామో, హరీ, గురూ ఇత్యాదులు తత్సమములు. వచ్చో, వణం ఇత్యాదులు తద్భవములు. ఉరల్లీ, కందోట్టం ఇత్యాదులు దేశ్యములు. ఇయ్యది ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళికాపైశాచి, అపభ్రంశము అని యాఱు భేదములుగలది. అందు మహారాష్ట్ర దేశమునందు వ్యవహరింపఁబడుచుండిన భాష ప్రాకృతము. శూరసేనదేశమునందుఁ బుట్టినది శౌరసేని. మగధదేశమునందుఁ గలిగినది మాగధి. పిశాచదేశంబులయందు వ్యాపించియుండినది పైశాచియుఁ జూళికాపైశాచియు. (పాండ్యము, కేకయము, నేపాళము, బాహ్లికము, కుంతలము, చోళము మొదలగు కొన్ని దేశంబులు పిశాచదేశంబులని చెప్పుదురు.) గొల్లలు మొదలగువారి భాష యపభ్రంశము. షడ్విధంబగు నీభాషకు సంస్కృత నాటకాదులయం దాయాయి పాత్రముల

కనురూపముగాఁ బ్రయోగములు చూపట్టెడు. పాత్రములనఁగా వేషములు. నాటకాదులయందు స్త్రీపాత్రములకును హాస్యకారులు మొదలగువారికిని బ్రాకృతభాష యుపయోగింపఁబడును. అధమపాత్రములకు శౌరసేని యుపయోగింపఁబడును. అత్యధమపాత్రములకు మాగధి వినియోగింపఁబడును. రాక్షసపిశాచాది నీచపాత్రములకుఁ బైశాచియుఁ జూళికాపైశాచియు వినియోగింపఁబడును. చండాలయవనాది పాత్రములకపభ్రంశమగును. ఈపాత్రంబులకెల్ల నొక్కొక్క కారణమును బట్టి భాషావ్యత్యాసంబును గలదు. ఇట్టి యీభాషకు వాల్మీకివరరుచి మొదలగువారు వ్యాకరణములు చేసియున్నారు. ప్రాకృతభాషయందుఁ గాళిదాసుఁడు సేతుబంధమని యొక కావ్యము నొనర్చియున్నాఁడు. శాలివాహనుఁ డీభాషయందే సప్తశతియని యొక గ్రంథమును, వరరుచి పైశాచియందు బృహత్కథ యను నొక గొప్పగ్రంథమును జేసియున్నారనుట వీనులకుమాత్రము విషయముగానున్నది. జైనులవేదంబులు పురాణంబులు మొదలగునవి ప్రాకృతభాషయందేయున్నట్టును దెలియవచ్చుచున్నది.

ఈభాష యిప్పటికిఁ బ్రస్తావానర్హమైయుండినను సంస్కృతంబట్లు యిదియు నాంధ్రభాషకు మూలముగా నుండుటంబట్టి యింత చెప్పవలసివచ్చెను. "ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే" అని శబ్దశాసనుఁడు. కాఁబట్టి యాంధ్రభాషా పరిజ్ఞానము కోరువారికి సంస్కృత ప్రాకృతభాషాపరిజ్ఞానము నవశ్యము కావలయు. తుదకు సంస్కృతభాషాపరిజ్ఞానమేని పరిపాటిలేకున్నఁ గేవలాంధ్రభాషాపరిజ్ఞాన మంత శ్లాఘ్యముగనుండ నేరదు. ఆంధ్రభాషకే కాదు. అన్నిభాషలకును దత్సాహాయ్య మత్యావశ్యకము.

9. ఇప్పటికిఁ బ్రస్తావార్హమైనది యాంధ్రభాష.

ఆంధ్రము గొప్పదిగాని కొలఁదిది కాదు. "భాషేయమమితాతత్ర దేశ్యాచిత్రస్వభావయుక్, తచ్చిత్రతాతు ద్రష్టవ్యా. పూజ్యపాద సుభాషితే" అని వికృతి వివేకకారుఁడు. ఇది ఆంధ్రదేశ వ్యవహారసిద్ధమగుటంజేసి ఆంధ్రమనియు, త్రిలింగక్షేత్ర మధ్యవర్తియగుటంజేసి తెలుఁగు తెనుఁగు అనియు, తఱచుగ సంస్కృతప్రాకృతముల వికారమగుటంజేసి వికృతియనియుఁ జెప్పఁబడును. "ఏషాతయో ర్వికృతిః" అని శబ్దశాసనుఁడు. శ్రీశైల దాక్షారామ కాళేశ్వరములనెడు త్రిలింగక్షేత్రముల మధ్యదేశము ఆంధ్రము. "క. శ్రీక్షితిధర కాళేశ్వర, దాక్షారామంబులనఁగఁ దనరారెడు నీ, త్రిక్షేత్రంబులలింగము, లీక్షితిని త్రిలింగసంజ్ఞ నెన్నికకెక్కెన్" అని అప్పకవి. "శ్రీశైల దాక్షారామ కాళేశ్వర మధ్యవర్తిత్వే నాంధ్రదేశస్య త్రిలింగదేశ ఇతి ప్రసిద్ధిః" అని అహోబలపతిపండితుఁడు. దాక్షారామమును ద్రాక్షారామమందురు. అది ప్రాజ్ఞోక్తి. "దక్షస్యారామభూమిత్వా ద్దాక్షారామ ఇతీర్యతే" అని స్కాందమున భీమేశ్వరఖండమునందు. (శ్రీశైలము కర్నూలుజిల్లా ఆత్మకూరు తాలూకా ఆత్మకూరు హెడ్క్వార్టరుకు నీశాన్యపుదిక్కున నిరువదినాలుగు మైళ్లదూరముననున్నది. దాక్షారామము గోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకా రామచంద్రపురము హెడ్క్వార్టరుకు దక్షిణమున నాలుగుమైళ్లదూరముననున్నది. కాళేశ్వరము (అనఁగా కాళహస్తి.) చిత్తూరుజిల్లా కాళహస్తి జమీనులోఁ దిరుమలకు నీశాన్యపుదిక్కునఁ బదునేను మైళ్ల దూరముననున్నది.) ఈభాషకును మొదట లక్షణము లేకయుండి పిదప హేమచంద్రుఁడు మొదలగు మునులచే లక్షణము కల్పింపఁబడినట్లు చెప్పఁబడియున్నది. "శ్లో. హేమచన్ద్రాదిమునిభిః కథితఞ్చాన్ధ్రలక్షణమ్" అని త్రిలింగశబ్దానుశాసనమునందు.

ఈయాంధ్రభాష తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము అని నాలుగు భేదములు గలది. ప్రకృతికి విశేషవికారములు లేక ప్రత్యయాది వికారములుగలిగి ప్రయోగింపఁబడునది తత్సమము. ప్రకృతియందు వర్ణలోపాగమాది వికారములను బొంది వ్యవహరింపఁబడునది తద్భవము. దేశవ్యవహారసిద్ధమయినది దేశ్యము. దేశవ్యవహారసిద్ధమయి లక్షణవిరుద్ధమయినది గ్రామ్యము. అందు తత్సమము సంస్కృతసమము ప్రాకృతసమము అని ద్వివిధము. సంస్కృతసమము.—రాముఁడు, హరి, పోషించు, రంజించులోనగునది. ప్రాకృతసమము.—జముఁడు, రాణిలోనగునది. షడ్విధంబగు ప్రాకృతము ప్రత్యేకము తత్సమ తద్భవదేశ్య భేదములచేఁ ద్రివిధమగుటవలనఁ బ్రాకృతసమము పదునెనిమిది

భేదంబులు గలదియగును. ఎట్లనిన:— సంస్కృతసమ ప్రాకృతసమము, సంస్కృతభవ ప్రాకృతసమము, ప్రాకృత దేశ్యసమము; సంస్కృతసమ శౌరసేనసమము, సంస్కృతభవ శౌరసేనసమము, శౌరసేనదేశ్యసమము; సంస్కృతసమ మాగధసమము, సంస్కృతభవ మాగధసమము, మాగధదేశ్యసమము; సంస్కృతసమ పైశాచసమము, సంస్కృతభవ పైశాచసమము, పైశాచదేశ్యసమము; సంస్కృతసమ చూళికాపైశాచసమము, సంస్కృతభవ చూళికాపైశాచసమము, చూళికాపైశాచదేశ్యసమము; సంస్కృతసమాపభ్రంశసమము, సంస్కృతభవాపభ్రంశసమము, అపభ్రంశదేశ్యసమము **అని.** తద్భవమును సంస్కృతభవము, ప్రాకృతభవమని ద్వివిధము. సంస్కృతభవము.—చందురుఁడు, తామరలోనగునది. ప్రాకృతభవము.—వెన్నుఁడు, లచ్చిలోనగునది. ప్రాకృతభవము ప్రాకృతసమమువలె పదునెనిమిది భేదంబులు గలదియగు. ప్రాకృతసమంబులును సంస్కృతప్రాకృతభవంబులునగు పదములను తద్విశేషంబులతోడ సప్రపంచముగ వైకృతదీపికయందుఁ దెలియనగు. దేశ్యము ఆంధ్రదేశ్యము, అన్యదేశ్యమని ద్వివిధము. ఆంధ్రదేశ్యము.—తల్లి, తండ్రిలోనగునది. అన్యదేశ్యము.—తావి, మోవిలోనగునది. గ్రామ్యము నింద్యగ్రామ్యము, అనింద్యగ్రామ్యమని ద్వివిధము. నింద్యగ్రామ్యము లక్షణవిరుద్ధమయిన పామరజన వ్యవహారము.—వస్తాఁడు, తెస్తాఁడులోనగునది. అనింద్యగ్రామ్యము లక్షణవిరుద్ధమయినపండితజన వ్యవహారము.—కఱకంఠుఁడు, జీవగఱ్ఱలోనగునది. లక్షణము లక్ష్యానుసారిగానుండ లక్షణవిరుద్ధమగు లక్ష్యము నింద్యమనుట యెట్లని శంకింపఁబనిలేదు. లక్ష్యములు పండితజన వ్యవహారములు గాని పామరజన వ్యవహారములు కావు. ఎక్కడనే నొక్కచో నసాధారణలక్షణవిరుద్ధంబగుపండితజనవ్యవహారంబు ప్రయోగరూఢంబై యనింద్యంబగు.

10. ఈభాష ప్రయోగమే శరణముగాఁగలది. ఆప్రయోగంబులకెల్లఁ గవిత్రయమువారి సమ్మతి యుండవలయును. వారు నన్నయభట్టు, తిక్కనసోమయాజి, ఎఱ్ఱాప్రెగ్గడ అను వీరు మువ్వురు. వీరిప్పు డాంధ్రలక్ష్యములకెల్ల ముఖ్యముగానుండు భారతమును తెనిఁగించినవారు. వ్యాకరణముల యందుఁ గనఁబడని లక్షణంబు లందుఁ బెక్కులు గానఁబడుటంజేసి యది ముఖ్యలక్ష్యమగుటయె గాక లక్షణముగాను బరిగ్రహింపఁబడుచున్నది. అందు,

నన్నయభట్టారకుఁడు అను ప్రాథమిక కవి రాజరాజనరేంద్రుఁడు రాజ్యమేలు కాలంబున రాజమహేంద్రపురమునందు సర్వజనస్తుత్యముగ భారతమునఁ గొంతకొఱఁతగా మొదటి మూఁడు పర్వములను తెనిఁగించి నన్నయభట్టారకుండనియుఁ, సంస్కృతమునం దార్యావృత్తశ్లోకములతో నాంధ్రశబ్దచింతామణియను నొక తెనుఁగు వ్యాకరణమును వ్రాసి శబ్దశాసనుండనియు బిరుదు వహించెను. ఆంధ్రశబ్దచింతామణికి ప్రక్రియాకౌముది యని నామాంతరము. దీనిని నన్నయభట్టు రచించెఁగావున నిది నన్నయభట్టీయము శబ్దశాసనీయము అను పేళ్లం బ్రసిద్ధిల్లుచున్నది. ఈ యాంధ్రశబ్దచింతామణికి బాలసరస్వతియను పండితుఁడు టీకయొకటి వ్రాసెను. అది బాలసరస్వతీయమను పేరం బరఁగెడును. తరువాత వాసుదేవుఁడను పండితుఁడు దానికి వృత్తి యొకటి వ్రాసెను. దానిని వాసుదేవవృత్తియందురు. తదనంతరము అప్పకవి దానిం దెనింగించెను. అది యప్పకవీయమను పేర నొప్పుచున్నది. ఇటీవల అహోబలపతి పండితుఁడును, నృసింహపండితుఁడును విరివిగా దానికి వ్యాఖ్యానములు వ్రాసిరి. అవి క్రమంబుగ అహోబలపతిపండితీయము, నృసింహపండితీయము అను నామంబులం బ్రసిద్ధిఁజెందియున్నవి. అహోబలపతిపండితునకు అభినవనన్నయభట్టు అనియు, తద్గ్రంథమునకుఁ గవిశిరోభూషణమనియు నామాంతరములు గలవు. మఱియు నన్నయభట్టు తెనుఁగుపద్యములతో నొకఛందస్సును వ్రాసినట్టు తెలియఁబడుచున్నది. ఇట్లు నన్నయభట్టారకుని కాలమున మొదలు నీతెనుఁ గభివృద్ధికి వచ్చుటంజేసి తిక్కనాదులును వారికి వెనుకటి కవులందఱు నాతని నే యాదికవిగా స్తుతించుచువచ్చెదరు. అయిన నింతమాత్రముచేతనే యాతనికిముందుగాని యాతని కాలమందుఁగాని యితరకవులును నితరగ్రంథములును లేవనఁగూడదు. నన్నయభట్టారకుఁడే "టాదివిధక్త్వానిర్ణేత్యేకే నామన్త్రణేదుజిత్యన్యే, దుబితాతుపప్లుతప్యాత్స్మృద్ధానిత్యాం విదుర్ణకేచిత్", కవి

భల్లశైగ్రి క్రియాణాం సామ్నాఙ్శ్చెల్లోప ఇష్యతే" అని యాంధ్రశబ్దచింతామణియందు సూత్రించెంగాదె. అంతియకాదు. కాశీఖండంబున "సీ. వచియింతు వేములవాడభీమనభంగి నుద్దండలీల నొక్కొక్కమాటు, భాషింతు నన్నయభట్టుమార్గంబున నుభయవాక్ప్రౌఢి నొక్కొక్కమాటు, వాక్రుత్తు తిక్కయజ్వప్రకారము రసాభ్యుచితబంధముగ నొక్కొక్కమాటు, పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని శేవ సూక్తివైచిత్రి నొక్కొక్కమాటు" అని కృతిపతియగు వీరభద్రభూపాలుండు శ్రీనాథునిం జూచి చెప్పినట్టు చెప్పంబడియున్నది. అట్లు చెప్పంబడిన క్రమముం బట్టి యాలోచింప భీమన నన్నయభట్టుకు ముందటివాండని తోంచుచున్నది. అట్లుగాక "భీమన రాఘవపాండవీయమను కావ్యమును నొకఛందస్సును వ్రాయ నన్నయభట్టు స్వగ్రంథప్రాశస్త్యముకై యాకావ్యమును నాఛందస్సునందలి వ్యాకరణాంశమును మాలనడంగం ద్రొక్కెను. అట్లడంగం ద్రొక్క నన్నయభట్టు వ్రాసిన యాంధ్రశబ్దచింతామణిని భీమన గోదావరిలోం గలిపివేసెననియు, అది యట్లు గోదావరిలోం గలసిపోంగా శబ్దశాసనుం డావ్యాకృతిని వ్రాయుతతి నాతనితోడం దానిం బఠించిన సారంగధరుండు తాను సిద్ధుండయినపిమ్మట నాపాఠమును బాలసరస్వతి కుపదేశింప నాబ్రాహ్మణోత్తమునిచే నది భూమియందు వెలయంగలదనియు నారాయణమూర్తి చెప్పినట్లు కలగంటిని" అని అప్పకవి వ్రాసినది కలదేగాక నిజమయినపక్షమున భీమన నన్నయభట్టుకు సమకాలికుండయి కొంతముందు ప్రసిద్ధికెక్కినవాండుగానైన నుండవచ్చును. అది యటుండంగాక తిక్కనచే నిర్వచనోత్తరరామాయణంబునం గవిస్తుతియందు "ఆదకవీంద్రులను" అనియు,- ఎఱ్ఱాప్రెగ్గడచే హరివంశమునందు నన్నయతిక్కనలను స్తుతించి, మరల "క. వెండియుం దొల్లిటియప్పటి, పండితుల మహాకవిత్వ పదవీగరిమాఖండితుల నతులతేజో, మండితులం దలంతు నిండుమనమున నెపుడున్" అనియుం జెప్పంబడియున్నది.

తిక్కనసోమయాజి అను కవివరుండు తొలుత నిర్వచనోత్తరరామాయణమును వ్రాసి పిమ్మట భారతమున విరాటపర్వము మొదలు కడకుం బదునేనుపర్వములను బొందుపడం దెనిఁగించి మిక్కిలి పేర్కొనంబడెను. నిర్వచనోత్తరరామాయణము కొఱంతగా వ్రాయంబడినదగుటచేత నది భారతమును దెనిఁగించిన పిమ్మట వ్రాయంబడినట్టు కొందఱు తలంతురు. ఉత్తరరామాయణమునం గొఱంతపడినకథ రామనిర్యాణకథగావున నాతం డాకథను వ్రాయ సమ్మతిలేనివాండయ్యెనని కొందఱు చెప్పెదరు. గ్రంథశైలినిబట్టియు, భారతము దేవతాంకితముగాను ఉత్తరరామాయణము నరాంకితముగాను నుండుటం బట్టియుం దొలుత నిర్వచనోత్తరరామాయణమును రచియించి పిమ్మట సోమయాజియై భారతమును దెనిఁగించెననుటయే సరియని తోంచుచున్నది.

ఎఱ్ఱాప్రెగ్గడ.—ఇతండు ప్రబంధపరమేశ్వరుండను బిరుదు వహించిన దొడ్డకవి. ఈతండు భారతారణ్యపర్వశేషమును దెనిఁగించి, భారతశేషమగు హరివంశమును దెనిఁగించినపిమ్మట లక్ష్మీనృసింహావతారమను నొక కావ్యమును వ్రాసెను. దీనికి అహోబలమాహాత్మ్యమని నామాంతరము. ప్రబంధపరమేశ్వరుండను బిరుదనామముతో నీతం డారణ్యపర్వశేషమును వ్రాసిన ట్లక్కడక్కడం జెప్పంబడి యున్నది. అది యిప్పుడట్లు కనంబడునదికాదు.

భారతమునందు నన్నయభట్టారకుని కవిత్వమున నాంధ్రపదంబులు గొన్ని సంస్కృత పదంబులు మెండు. తిక్కనసోమయాజి కవిత్వమున సంస్కృతపదంబులు గొన్ని యాంధ్రపదంబులు మెండు. ఎఱ్ఱాప్రెగ్గడ కవిత్వమున సంస్కృతాంధ్రపదములు రెండును మణిసరంబు గ్రుచ్చినట్లు సమముగా నుండును. ఈ మూటికిని బాకభేదంబును గలదు. వీరి కవిత్వములు సర్వవిధంబులచేతను మిక్కిలి శ్లాఘనీయములనుట విశేషముకాదు.

అథర్వణాచార్యుండు అని కవిత్రయము వారికాలమునం దొకగొప్పపండితుండుండెను. అతండు త్రిలింగశబ్దానుశాసనమను వ్యాకరణమును వికృతివివేకమను వ్యాకరణకారికలను వ్రాసినవాండు. ఆంధ్రశబ్దచింతామణియందు లేనియనేక లక్షణములు వికృతివివేకమందుం జెప్పంబడియున్నవి. అతండు వ్రాసిన విరాటపర్వంబును నెక్కండు గానంబడియెడి. కొందఱు ఇతం డాంధ్రభారతమొకటి వ్రాయుట మొదలుగా నెంతయు శోచ్యమైన వృత్తాంతమును గొంత చెప్పుచున్నారు. ఆవృత్తాంతము

చేత నన్నయభట్టారకునియందు గొప్పదోషమేర్పడుచున్నది. దాని వాస్తవార్థ మెట్టిదో తెలిసినదికాదు. ఇతనిని ద్వితీయాచార్యుఁడని పేర్కొందురు. ఇతఁడట్లు పేర్కొనఁబడుటచే నన్నపాచార్యుఁడు ప్రథమాచార్యుఁడనుట స్పష్టమగుచున్నది. హరి అను నొక పండితుఁడుండి కొన్ని కారికలను వ్రాసినట్లు అథర్వణాచార్యునిచేఁ జెప్పఁబడియున్నది. "అప్రయుక్తత్వదోషస్తు నవిరుద్ధో హరేర్మతే" అని. వీరికి వెనుక కవిరాక్షసుఁడను నొక యుద్దండకవియుండి కవిరాక్షసీయమని యొక లక్షణగ్రంథమును వ్రాసినట్లొక్కచోఁ జెప్పఁబడియున్నది. అదిదృగ్గోచరము కాదు.

నాచనసోమన అనియొక మహాకవి కలఁడు అతఁడు ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశమును వ్రాసినపిదపఁ దానొక హరివంశమును వ్రాసెను దానంజేసి యా కవి కవిత్రయమువారికి వెనుకటివాఁడనియు నా గ్రంథ ముత్తరహరివంశమని పేర్కొనంబడెననియు నెఱుఁగఁబడుచున్నది. ఆగ్రంథ మిక్కడ సమగ్రముగాఁ జిక్కకపోయినను జిక్కినంతమట్టు పరికించిచూడఁగా నది మిక్కిలి ప్రౌఢముగాను భారతమునకంటె నెల్లవిధముల విశేషించినదిగాను గానంబడుచున్నది. ఇతనిని సర్వజ్ఞుఁడందురు. అట్లనుటకు సందేహింపఁబనిలేదు. కనుఁగొనుండు. ఉత్తర హరివంశమునందలి పద్యము. — "సీ. వంకదారకుఁజేరి వాకిటిదద్దడంబులు సెర్చి కొమ్మలమోకువైచి, ప్రాఁకిలోపలఁజొచ్చి ఫలుగాఁడిఁదెఱచిన పంతకార్లకు మున్న బ్రద్దపరుల, తోనవిచ్చినలెక్కి దోనికొత్తళములోఁ బురణించి చొచ్చిన పోటుమగల, వాఁడి మెచ్చకయాడు నరిమీఁదఁబాళెలవారిఁ దాఁకించిన నాసిబిరుదు, లచ్చెరువులొందమేడలు సొచ్చియార్చు, దొడ్డకార్లచేఁబడిపోయెఁ దూర్పుదిక్కు, తాలహాటులనేటుల అంతుమిగిలి, తఱిమిరచ్చటిబలముఁ గొందలుగడంగి."

11. వెనుకటికవులు ప్రశస్తులయి రమారమి నాదికవులతోఁబోల్పఁదగి వశ్యవాక్కులుగా నుండువారనేకులున్నారు. వారు.—రంగనాథుఁడు, భాస్కరుఁడు, అమరేశ్వరుఁడు, బమ్మెరపోతన, శ్రీనాథుఁడు, ప్రౌఢకవిమల్లన, పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు, మారన, జక్కన, కేతన, అనంతామాత్యుఁడు, తొతంభట్లు, ముద్దరాజురామన, వెన్నెలకంటి సూరన, పింగళిసూరన, అలసానిపెద్దన, ముక్కుతిమ్మన, తెనాల రామకృష్ణుఁడు, రామభద్రుఁడు, బట్టుమూర్తి, కాకమానిమూర్తి, అడిదముసూరన, పుష్పగిరితిమ్మన, తెలగనార్యుఁడులోనగువారు. క్రిందఁజెప్పఁబడిన కవులు మూడుతెగలుగ నేర్పడుచున్నారు. అందు మొదటితెగవారు నన్నయభట్టారకాదులు. వీ రాదికవులు. రెండవతెగవారు రంగనాథాదులు. వీరు మధ్యకవులు. (కేతనయుం, తొతంభట్లును నన్నయభట్టుకు ముందటివారని కొందఱు చెప్పుచున్నారు.) మూడవతెగవారు పెద్దనాదులు. వీ రంత్యకవులు. వీరికి వెనుకటికాలమునందును పెక్కండ్రుకవులు గలరు. వా రాధునికులని చెప్పఁబడుదురు. వారలు లింగముగుంటతిమ్మన. కూచిమంచితిమ్మన. చెఱకుసూరి రామయ, అప్పకవి, అప్పయవేంకటపతి మొదలగు వారు. కవితాశైలినిబట్టి వీరిలో మూడుతరగతు లేర్పడుచున్నవి.

రంగనాథుఁడు ద్విపదరామాయణమును సలక్షణముగ వ్రాసినవాఁడు. ఇతఁడు దానిని బుద్ధరాజు రచించినట్లు వ్రాసినను అది యితనిపేరనే ప్రసిద్ధికెక్కెను. ఇతఁడు లాక్షణికుఁడైన దొడ్డకవి గావున ప్రక్షిప్తములయిన వాక్యములదోషము లితనివిగా నెన్నఁబడఁగాదదు.

భాస్కరుఁడు.—ఇతఁడిప్పుడు కనఁబడు రామాయణమునందు యుద్ధకాండమున ముందటి భాగమును వ్రాసినవాఁడు. ఇతనిని హుళిక్కి భాస్కరుఁడందురు. బాలకాండమును కిష్కింధాకాండమును సుందరకాండమును నితనిపుత్రుఁడగు మల్లికార్జునభట్టు వ్రాసెను. అయోధ్యాకాండమును కుమారరుద్రదేవుఁడను కవి వ్రాసెను. యుద్ధకాండశేషము నీ భాస్కరుని మిత్రుఁడగు నయ్యలార్యుఁడు వ్రాసెను. అరణ్యకాండ మిందెవరిచేతను వ్రాయఁబడినదికాదు. అది తిక్కనసోమయాజి తాతయగు మంత్రి భాస్కరమహాకవిచే వ్రాయఁబడినది. మంత్రిభాస్కరుఁడు తిక్కనసోమయాజి తాతయవుటయుం మహాకవియవుటయు నిర్వచనోత్తరరామాయణమునందలి "తే. సారకవితాభిరాము గుంటూరి విభుని, మంత్రిభాస్కరు మత్పితామహునిఁదలఁచి, యైనమన్నన మెయిలోక మాదరించు, వేఱనాకృతి

కావ్యమును వ్రాసినాతఁడు నితఁడని తోఁచుచున్నది. అది మంచికావ్యము. అందు వింతవింత కథలుగలవు.

తాతంభట్లు.—ఇతఁడు కవిచింతామణియను నొక లక్షణగ్రంథమును వ్రాసినాఁడు.

ముద్దరాజురామన. — ఇతఁడు కవిలోకసంజీవినియను నొక లక్షణగ్రంథమును వ్రాసెను. రాఘవపాండవీయములో నగువాని వ్యాఖ్యానములచే నాంధ్రశబ్దచింతామణి బాలసరస్వతివలన బయటికిరాకముందు కేతనాదికవులు వ్రాసిన యాంధ్రభాషాభూషణాది లక్షణగ్రంథములే యుపయోగపడుచువచ్చినట్లు తెల్లమగుచున్నది.

పింగలిసూరన.—ఇతఁడు మిక్కిలి దొడ్డకవి. వెన్నెలకంటిసూరన యీయనకు ముంగలివాఁడు గనుక ఈయనకు పింగలిసూరనయని పేరువచ్చినది. ఇతఁడు క్రమముగా గరుడపురాణమును, రాఘవపాండవీయమును, కళాపూర్ణోదయమును ప్రభావతీప్రద్యుమ్నమును, మఱికొన్ని కావ్యములను రచించినాఁడు. ఇందు రెండవది రాఘవపాండవుల చరిత్రములను శ్లేషభంగిం దెలుపుచు సులభశైలిచే శోభిల్లుచున్నది. మూఁడవది అతి విచిత్రమగునొకానొక కల్పితకథచేఁ గొనియాడఁదగి మృదుశైలియుంగలిగి వెలయుచున్నది. కడపటిది మృదుశైలియుఁ జక్కనిస్వభావోక్తులునుగలిగి వినువారి వీనులకుఁ దేనియ లొలుకుచున్నది. భాషాశ్లేషగాఁ గావ్యము చెప్పు విధమునకు నితఁడు మార్గదర్శిగా నున్నాఁడు. వెనుకటికవులలోపల నితఁడు సర్వతోముఖచాతుర్యుఁడని చెప్పనొప్పును.

అలసాని పెద్దన కృష్ణదేవరాయల కాలమందలి పండితులలో ముఖ్యుఁడుగానుండెను. ఇతఁడు స్వారోచిషమనుసంభవమను నొక కావ్యమును వ్రాసెను. దానిని మనుచరిత్రమనియుం జెప్పుదురు. అది మృదుశైలియు “అల్లసానివాని యల్లికబిగియును” అన్నట్లు కవిత్వ గాంభీర్యమును గలిగి శృంగారరసప్రధానమై యున్నయది. అందు నాలవ యాశ్వాసము కేవలాంధ్రపదభూయిష్ఠమై యుండును. పూర్వకవితాధోరణి ననుసరించియుండుటంజేసి కొన్నియెడల నైషధమార్కండేయపురాణములయందలి వాక్యములకును నిందలివాక్యములకును సుంతయేనియు భేదమగపడక యుండును. ఇతఁడే విష్ణుచిత్తీయమని ప్రసిద్ధిఁబొందిన ఆముక్తమాల్యదయను కావ్యమును వ్రాసినవాఁడని చెప్పుదురు. // శైలిభేదిల్లి వ్యాకరణదోషయుక్తమయి యుండుటంజేసి యందుఁ జెప్పఁబడినయట్లు యది కృష్ణదేవరాయని చేతనో మఱి యేకవిచేతనో వ్రాయఁబడినదగాని పెద్దనచే వ్రాయఁబడినదికాదని తోఁచుచున్నది. స్వారోచిషమనుసంభవములోని పద్యములు కొన్ని యందుండుటచేత నేయట్టిదానిఁ బెద్దనరచితముగాఁ జెప్పుట యుక్తముకాదు. పెద్దన తదాస్థాన ముఖ్యపండితుఁడగుటంజేసి స్వారోచిషమనుసంభవమునందలి పద్యము లిందుంచుటకుఁ గావలసియుండినఁ గారణాంతరములను వలసినన్ని కల్పించుకొనవచ్చును.

ముక్కుతిమ్మన. — ఇతనికి నందితిమ్మనయని నామాంతరము కలదు. ఇతఁడు పారిజాతాపహరణమను నొక కావ్యమును రచియించెను. అది “ముక్కుతిమ్మనార్య ముద్దుఁబలుకు” అన్నది నిజముగా మృదుపదసందర్భము గలిగి మధురముగా నున్నయది.

తెనాలిరామకృష్ణుఁడు. — ఇతనిని మహాకవియని చెప్పవలెను. ఇతఁడు పాండురంగవిజయమను నొక కావ్యమును రచియించెను. దానిని పాండురంగ మహాత్మ్యమనియుం జెప్పుదురు. ఇతనికిఁ బదసందర్భము కుదిరినట్టు లేకవికిం గుదురనదకాదు. ఇందు నిరర్థకపదము మందునకైన నొక్కండు దొరకదు. “పాండురంగసుకవిపద్యంబుహారువును” అన్నది సార్థకముగా వర్ణనావైలక్షణ్యము గలిగి శ్లాఘ్యతరమైన కవిత్వశైలిగలదై యున్నది. ఇతఁడు నిరోష్ఠ్యరామాయణాది చిత్రకావ్యములను గొన్ని చెప్పినట్లు వినఁబడుటయేకాని యవి కనఁబడవు.

రామభద్రుఁడు.—ఇతఁడొక దిట్టకవి. ఈతనిని రామకృష్ణకవికి రెండవవానిఁగా నుగ్గడింపవచ్చును. ఇతని కవిత్వమునందు యమకములును ప్రాసములును మెండుకొని పండితులకు హృదయంగమములయి యున్నవి.

బట్టుమూర్తి.—ఇతనికి రామరాజభూషణుఁడని నామాంతరము. రామభూషణుఁడనియే గ్రంథనిబద్ధనామము. ఇతఁడు వసుచరిత్రమును, హరిశ్చంద్ర నలోపాఖ్యానమును వ్రాసినవాఁడు. వసు

చరిత్రముతోఁ దులదూఁగఁదగిన శ్లేషకావ్యము తెనుఁగున మఱియొంటు లేదు. అయిన నిందు నాదికవుల ననుసరింపని పదప్రయోగములు కొన్ని గలవు. ఈతఁడే కావ్యాలంకారసంగ్రహమును రచించినట్లు నానుడి కలదు గాని వసుచరిత్ర హరిశ్చంద్ర నళోపాఖ్యానముల యాశ్వాసాంతగద్య ప్రవృత్తియు, కావ్యాలంకారసంగ్రహముయొక్క యాశ్వాసాంతగద్య ప్రవృత్తియును భిన్నప్రకారముగా నుండుటంజేసి యది సందిగ్ధంబుగా నున్నయది.

అడిదము సూరన.—ఇతఁడొక సుకుమారకవి. ఈతఁడు శుద్ధాంధ్రరామాయణమును, కవిజనరంజనమను నొకచిన్న కావ్యమును రచియించినవాఁడు. ఇందు మొదటిది వెనుకటికవులచే మూలనఁద్రొక్కఁబడి రెండవదిమాత్రము కనఁబడుచున్నది. దానిని పిల్లవసుచరిత్రమని చెప్పుదురు. అది తన పడసిన నామము నన్వర్థముచేయుచున్నది. మఱియు నితఁడు కవిసంశయవిచ్ఛేదమని యొక చిన్న లక్షణగ్రంథమును వ్రాసినాఁడు. అది తద్భవ పదములు కలిగిన విధమును గొంత యెఱిఁగించుచున్నది.

పుష్పగిరి తిమ్మన.—ఇతఁడు సమీరకుమారవిజయమను నొక కావ్యమును వ్రాసెను. మఱియు నితఁడు కంకటిపాపరాజు వ్రాసినట్టు ఉత్తరరామాయణ మొకటియు, కంకంటి నారసింహరాజు వ్రాసినట్టు విష్ణుమాయావిలాస ద్విపదకావ్య మొకటియు రచించినాఁడని చెప్పుచున్నారు. దశావతారచరిత్రంబును నితనిచే వ్రాయఁబడినదనియుఁ గొందఱు చెప్పెదరు. ఇతని కవిత్వమునందు లక్షణవిరుద్ధములగు ప్రయోగములు కొన్ని కానఁబడుచున్నవి.

తెలగనార్యుఁడు. — ఇతఁడు యయాతిచరిత్రమను నొక కావ్యమును అచ్చతెనుఁగుతో వ్రాసినాఁడు. అది శ్రుతికటువుగాక మృదువుగాను హాందికగాను నున్నయది. ఇది యచ్చతెనుఁగుగ్రంథములలో మేలైనదని తోఁచెడి.

లింగముగుంటతిమ్మన సులక్షణ సారమను నొక లక్షణగ్రంథమును వ్రాసెను.

కూచిమంచితిమ్మన రసికజనమనోభిరామమును, రాజశేఖరవిలాసమును, రుక్మిణీపరిణయమును, అచ్చ తెనుఁగురామాయణమును, అచ్చ తెనుఁగు నీలాసుందరీపరిణయమును, లక్షణసారసంగ్రహమను నొక శబ్దలక్షణమును విరచించెను. ఈతని కవితాధోరణి యనర్గళప్రవాహమువంటిదని తెలియ వచ్చెడిని.

చెలికనూరి రామయ కువలయానందమను నలంకారగ్రంథమును దెనిఁగించినవాఁడు.

అప్పకవి. — ఇతఁడు మిక్కిలి యోపికతో ననేక గ్రంథములను శోధించి యప్పకవీయమను గ్రంథమును వ్రాసినాఁడు. అంతటిశోధనము మఱియొక్కరి కుండదని తోఁచెడి. ఇతఁడు కవికల్పకమనులక్షణగ్రంథములోనుగాఁ గొన్నికృతులు చేసినట్లు చెప్పఁబడియున్నది అవి గానఁబడవు.

అప్పయవేంకటపతి.—ఇతఁడు ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసమను నొక పెద్దలక్షణగ్రంథమును వ్రాసినవాఁడు.

ప్రౌఢకవిమల్లన, మారన, జక్కన, వెన్నెలగంటి సూరన, కాకమానిమూర్తి. వీరు లాక్షణికులయిన గొప్పకవులు వీరు రచించిన గ్రంథములు తొల్లింటికవుల గ్రంథములవలె మిక్కిలి కొనియాడఁదగినవిగా నుండును. ఆగ్రంథముల నామములును, తదితరగ్రంథముల నామములును, వానిరచించినవారి నామములును నిందు గ్రంథసంకేతాదివివేచనపట్టికఁ జూడ విశదములు కాఁగలవు. ఇందుఁ బురాతనకృతులు పెక్కులు స్వకర్తలు తమ్ముంబాసి మేనుదొఱంగినం దాము పతివిహీనలునయి పరిపంథి పంథిన పరిపీడనంబున మూలల నడంగిపోయె. “బోద్ధారో మత్సరగ్రస్తాః” అన్న భర్తృహరి సుభాషితం బేల పొల్లవోవు.

12\. మఱియుఁ జాటుప్రబంధకవులు లెక్కకు మిఱియున్నారు. వారు.—బడబానలభట్టు. మేధావిభట్టు, రెల్లూరి తిరుమలయ్య. ఎడపల్లి పర్వతన్న. పెద్దిరాజు రామరాజు, పింగలిరామరాజు, రంగరాజు లింగయు, రావిపాటి తిప్పరాజు, మైలము భీమన, పొట్టూరి గోపన, పలకలూరి గోపన, రాచపూడి వెంకయ్యలో నగువారు.

అందు, మేధావిభట్టు చాటుధార.

"క. సాళువ పెదతిమ్మమహీ, పాలవరుఁడువీఁడె వచ్చెఁ బద్యము వ్రాయన్, గేలను లేదాకొకటియుఁ, దాళమముత్తునియలగుచు ధర పైఁబడుమా."

13. ఇంకను లక్ష్యలక్షణ గ్రంథముల నామంబులనేకంబులుగనఁబడుచున్నవికాని యాగ్రంథములును, అందుఁ గొన్ని గ్రంథములు వ్రాసినవారి నామంబులును గనఁబడవు.

అందు, లక్ష్యగ్రంథములు.

అష్టమహిషీకల్యాణము, కూర్మపురాణము, చంద్రికాపరిణయము, చమత్కారరామాయణము, చారుదేష్ణచరిత్రము, చిత్రభారతము, త్రైశంఖ్యోపాఖ్యానము, దేవీవిజయము, మధుసేవనము, రాజశేఖరచరిత్రము, వసంతవిలాసము, విజయసేనము, శశిబిందుచరిత్రము, శృంగారషష్ఠము, సాంబోపాఖ్యానము, సుదక్షిణాపరిణయములోనగునవి.

లక్షణగ్రంథములు.

కవిభల్లటుఫక్కి, అధోక్షజఫక్కి, కవికంఠపాశము, కవిమూషకమార్జాలము, కవిగజాంకుశము, కవిజనాశ్రయము, కవికంఠాభరణము, కావ్యచింతామణి, కావ్యాలంకారచూడామణి, అథర్వణచ్ఛందము, గోకర్ణచ్ఛందము, శ్రీధరచ్ఛందము, ఛందోదర్పణము, అలంకారసంగ్రహము, అలంకారరత్నావళి, లక్షణవిలాసము, లక్షణదీపిక, శారదాదీపిక, శారదామకుటము, శారదాతిలకము, శారదాదర్పణము, వాగీంద్రచూడామణి, వైకృతచంద్రిక, (ఈ గ్రంథము కొంతమట్టుకు దొరకినదిగాని అందు దాని వ్రాసినవానిపేరు గనఁబడదు.) సర్వలక్షణసారసంగ్రహము మొదలగునవి.

14. ఈకవులు భావవిస్ఫూర్తిగ రసంబులుచిప్పిలునట్లును, తత్తద్రసానుకూలంబుగఁ బదంబులు పొంకపడునట్లును, అకలంకమార్గంబుగ నలంకారంబులు విలసిల్లునట్లును ఏవిధమయిన లక్షణలోపంబులులేకుండఁ గవితలొనర్ప నసదృశులైయున్నారు. సంస్కృతభాషయం దపారజ్ఞానములేక వీరి కింతటివైదుష్యము కలుగఁబోదు. అయినను వీరు కవిత్వంబుఁ జెప్పఁ బ్రారంభించుచో "గతానుగతికోలోకః" అన్నట్లందఱు నొక్కమార్గంబవలంబించియున్నారు. అయ్యది హాస్యాస్పదంబుగనున్నయది. అదియునఁగా స్వప్నంబుంగాంచుటలోనగునది. వారిభక్తితాత్పర్యమెట్టిదో యది యటుండనిండు. మఱియొక్క విశేషంబు వినుండు. వీరు వర్ణనలు సేయమొదలుపెట్టిరా మీరు నమ్ముదురోనమ్మరో తల్లినేని కేశాదినఖపర్యంత మొక్క యంగమైనఁజిక్కక సివమెత్తినట్లు వర్ణింపక మానరు. అది యెట్టి పారవశ్యమోయెఱుంగరాదు. మతస్థాపకులయిన యాచార్యులో యిందులకును నాచార్యులే. ఇది యిప్పుడు వచ్చినదికాదు. పారంపర్యముగ సంస్కృతభాషా మహాపండితుల సన్నిధానమునుండి వచ్చిన సంప్రదాయముగానున్నయది.

వీరు మహనీయులుగావున నిర్మలచిత్తులై స్తోత్రపరాయత్తులై యభేదబుద్ధితో నిట్లువర్ణించుట "తెల్లనిదంతయుఁ బాలు నల్లనిదంతయు నీళ్లు" అని యెంచియున్న యాకాలమునందు శ్లాఘనీయంబైయుండెంగాని యిప్పటికాలమునం దది యట్లుండునని తోఁచినదికాదు.

15. ముత్తెగలకవులశైలికిని ఆధునికకవులశైలికిని జాల నంతరముగలదు. అదిగాక వారికవిత్వములయందు లేనియన్యదేశ్యములును, వైకృతములును వీరి కవిత్వములయందు మెండుగాఁ గానఁబడుచున్నవి.

ఆదికవికవిత్వము.

"సీ. లలితంబులగుమట్టియలచప్పుడింపార నంచకైవడినడనల్లవచ్చి, యొడమేనినెత్తావి సుడియంగఁబయ్యెద సగముదూలించిపై మగుడఁదిగిచి, సోలెడుసెలదీఁగ లీలఁ గ్రాలుచు వింతచెలువంబు దలకొనఁజేరి నిలిచి, తెలిగన్నుఁగవను నెచ్చెలియైనలేఁతనవ్వొలయంగసరసంపుఁ బలుకుపలికి, మెఱయురాగంపుఁజెయ్యులు మేకొనంగ, నెడఁదసొగయించు మాటలనెలమిమిగుల, నిన్నునమరక్తిఁగొలుచునన్నెలఁతలుండ, నీరసాకారసైరంధ్రిఁగోరఁదగునె."

మధ్యకవికవిత్వము.

"స్రగ్ధర. సేవించెన్ రంగధామున్ శ్రితనివహపయస్సింధుసంపూర్ణసోమున్, గావేరీమధ్యసీమున్ ఘనకలుషమహాకాలకూటోగ్రభీమున్, దేవాంశ్రీవిరామున్ దివిజవినుతసందీప్తితానంతనామున్, ధీవిజ్ఞాసాభిరామున్ ద్రిభువనవిలసద్దైవతాసార్వభౌమున్."

అంత్యకవికవిత్వము.

"శా. తండ్రీ నాకునను గ్రహింపఁగ దెవైద్యంబుం జుఁ బ్రార్థించినన్, గండ్రగ్గానటులాడిథిక్కృతు లఁబో కాల్లంటివో హెూమదిన్, దిండ్రల్లగ్లిన నాకి కేకరణి నేనిన్ విద్యరాకుండు నే, గుండ్రాడాఁచినఁ బెండ్లియేమిటికిఁ జిక్కంగష్టుముష్టింపవా."

ఆధునికకవికవిత్వము.

"మ. తలిరుంజొంపపుడాలు పూరజపునిద్రాజాలు బత్తేటిగం, టలచాలు న్వీరితేనెమేలు తరులంటం గ్రాలులేఁదీవచే, ర్కలబారీలు జగాచొకాయలరు జాగామూవటీ లొప్పఁగా, వలరాదంతులకైవడిన్ వనముత్రోఁ బెంద్రిమ్మరుందమ్మెరల్."

ఇవి దిక్ప్రదర్శనముగఁ జూపఁబడినవి.

16. "మ. మహిమన్ వాగనుశాసనుండు సృజియింపంగుండలీంద్రుండుద, గ్రహనీయస్థితిమూలమై నిలువ శ్రీనాథుండు ప్రోవన్ మహా, మహులైసోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపువాటించునీ, బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁద త్పాగల్భ్య మూహించెదన్" అన్నపద్యార్థముచొప్పున నన్నయభట్టారకుని కాలముఁదొట్టి క్రమక్రమంబున వృద్ధిఁబొంది సొంపుఁజెందియున్న యయ్యాంధ్రవాణి కృష్ణదేవరాయలవారికాలంబున రేయుంబవలు సరసగోష్ఠివినోదక్రీడలఁ బ్రొద్దువుచ్చి తదనంతరంబా శ్రమంబు పరిహారంబుగాఁ గొంతకాలంబు సుఖనిద్రంజెందియుండి యిప్పుడు మహాప్రభువులగు నింగ్లీషువారిదొరతనంబున శ్రద్ధాళువులయిన విద్యార్థుల విద్యాపఠనభవ్యరవంబుల మేల్కాంచి శుచిర్భూతయయి యుత్సాహంబుతో మరల నలంకరణంబుచేసికొను నవసరంబున నున్నయది.

నియమవిధానక్రమము.

1. నన్నయభట్టారకుఁ డాంధ్రవ్యాకరణంబునఁ బఠించిన వర్ణసమామ్నాయమందలి వర్ణక్రమము ననుసరించుటంజేసి యీనిఘంటువునందు శకారయుక్త పదములు కడపట వ్రాయఁబడెను.

2. ఇందుఁ గ్రియాపదములకు ధాతురూపములుమాత్రమును, నామపదములకుఁ బ్రథమైకవచనరూపములుమాత్రమును వ్రాయఁబడును.

3. ఇందు సామాన్యములైన సమాసపదములు ప్రత్యేకముగా నెత్తి వ్రాయఁబడవు. అవి.—కట్టలుక, కట్టెండ, కెంగేలు, కెమ్మోవి, క్రొంజాయ, క్రొమ్ముడి, నెత్తావి, నెమ్మోము, పూఁదోఁట, పూరెమ్మ, ప్రాఁగెంపు, ప్రాయిల్లు, లేఁగొమ్మ, లేదూడ. మొ. (చూ. కడు, కె, క్రొ, నె, పూ, ప్రా, లే. మొ.)

4. సంస్కృతము, వైకృతము, దేశ్యము, గ్రామ్యము వీని కాయాయిసంజ్ఞ లిడఁబడును. అన్యదేశ్యము దేశ్యముతోఁ జేర్పఁబడినదిగాన దానికిఁ బ్రత్యేకముగా సంజ్ఞ యిడఁబడదు.

5. ద్వయమునకు అవయవములైన పదములయొక్క సంజ్ఞలను ఆయ్యాయి శబ్దముకడఁ జూచునది. అనఁగా "ఇంచుఁబోఁడి" అనుచో ఇంచుశబ్దముయొక్క సంజ్ఞను ఇంచుకడను, పోఁడిశబ్దముయొక్క సంజ్ఞను పోఁడికడను జూడవలయునని యర్థము. ఇట్లు తక్కినచోట్లను దెలియవలయును. (చూ. ద్వ. సంజ్ఞావివరణపట్టికయందు.)

6. ఇందు సంస్కృతశబ్దమొకటి యర్థభేదముచే మూడు లింగములయందును వర్తించునపుడు ముందు స్త్రీలింగరూపార్థమును వెనుక నపుంసకలింగరూపార్థమును నావెనుక పుంలింగరూపార్థమును వ్రాయఁబడును. పుంలింగమయ్యును స్త్రీలింగతుల్యరూపమయ్యేనేని యా పుంలింగరూపార్థము నపుంసకలింగరూపార్థమునకుముందు వ్రాయఁబడును. (చూ. నందన, బ్రహ్మ. మొ.)

7. "మువర్ణాంతము" అనుచో నాపదమునకు మువర్ణమును జేర్పవలెనని యర్థము. చేర్చుచో నా

పదము డువర్ణకాంతముగా నుండెనేని యా డువర్ణకమును నాముందటియుత్వమును దొలఁగింపవలయును. (చూ. అంగజ, మధుసూదనుఁడు. మొ.) (చూ. ము. సంజ్ఞా . . . పట్టికయందు.)

8. "డువర్ణకాంతము" అనుచో నా పదమునకు డువర్ణకమును జేర్పవలయునని యర్థము. చేర్చుచో నా పదమును ఉదంతముగాఁ జేసికొనవలయును. అది యితర ప్రత్యయాంతముగా నుండెనేని యాప్రత్యయమును దొలఁగించి పిమ్మట ఉదంతముగాఁ జేసికొనవలయును. (చూ. నంద, అంగారము. మొ.) (చూ. డు. సంజ్ఞా . . . పట్టికయందు.)

9. ఒక్కొకచో నించుక రూపభేదముగల శబ్దము దాని మొదటిరూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ. అకటవికటము. మొ.)

10. ఒక్కొకయెడ మువర్ణాంతరూపము మువర్ణములేని శబ్దరూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ. అగ్గలిక. మొ.)

11. కొన్నిచోట్ల తెనుఁగుపదమునకు ఇయాంతరూపము ఏదంతరూపము రెండును వ్రాయఁబడును. కొన్నియెడల ఇయాంతరూపముకడ ఏదంతరూపమును, ఏదంతరూపముకడ ఇయాంత రూపమును వ్రాయఁబడును. (చూ. అందగత్తియ, మెట్టె. మొ.)

12. తెనుఁగున అయి అవులు మొదటఁగల పదములు వేఱువేఱుగా వ్రాయఁబడవు. వానిని ఐకారౌకారాది పదములకడఁ జూచునది. (చూ. అయితిని ఐతికడ, అవుఁగును ఔఁగుకడ. మొ.)

13. ఉకారలోపముగల అల్లులోనగు వాడుకలోని పదములు ప్రత్యేకముగా వ్రాయఁబడవు. ఆ మొదటిరూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ. అలుఁగు. మొ.)

14. తన ప్రత్యయాంతశబ్దములు వేఱుగా నెత్తఁబడవు. కాఁబట్టి మొదటిపదముఁగొని యాయర్థమును దెలిసికొనవలెను. అనఁగా అల్లఁదనములోనగు వానికి అల్లశబ్దముఁ లోనగువానిఁగొని అర్థము నెఱుంగవలెననుట.

15. దేశ్యక్రియలయందు ఇంచుక్కువచ్చెడు సామాన్య ప్రేరణరూపములు ప్రత్యేకముగా వ్రాయఁబడవు. (అడఁగించు, ఇప్పించు. మొ.)

16. తేటగాఁ దెలియఁదగుచోట్ల తఱచుగఁ దెనుఁగుపదములకు సంస్కృతపదములతోడను సంస్కృతపదములకుఁ దెనుఁగు పదములతోడను అర్థము వ్రాయఁబడును.

17. ఒకపదమున కర్థము స్పష్టముగాఁ దెలియనిచో అర్థముగా వ్రాయఁబడిన పదమునుజూచి ఆయర్థమును చక్కఁగాఁ దెలిసికొనవలయును. అక్కడ. చూ. అని వ్రాయఁబడి యుండును.

18. ఒకపదము దేశ్యముగాను వైకృతముగాను సంస్కృతముగాను నున్నయెడ ముందు దేశ్యార్థమును వెనుక వైకృతార్థమును నా వెనుక సంస్కృతార్థమును గ్రమముగా వ్రాయఁబడును. (చూ. కలము, నారి. మొ.)

19. ఒకపదము క్రియాద్యర్థభేదములచే ననేకవిధార్థక మగుటవలన అర్థములు వ్రాయఁబడుచో ముందు క్రియార్థమును, వెనుక అపదార్థమును అటు వెనుక విశేష్యార్థమును, ఆ వెనుక విశేషణార్థమును, దాని వెనుక సర్వనామార్థమును, కడపట అవ్యయార్థమును వ్రాయఁబడును. ముందు ముందటి యర్థములు లేనివేని వెనుకవెనుకటియర్థములు మొదలుచేసి యావలియర్థములన్నియుఁ గ్రమముగా వ్రాయఁబడును. (చూ. ఎత్తు, ఒత్తు, అందు, కయి, అలఁతి, ఈరు, అంతె. కోలె. మొ.) (చూ. అప. సంజ్ఞా . . . పట్టికయందు.) ఈనియమ మొకానొకచో దీనికి ముందటినియమముచే బాధింపఁబడును. (చూ. నీరు, నే. కరము. మొ.) క్రియార్థము ముందు వ్రాయఁబడునను నియమాంశమున్మాత్రము బాధింపఁబడదు. (చూ. మెలపు.)

20. ఒకక్రియ అకర్మకముగాను సకర్మకముగాను నున్నచో ముందు అకర్మకార్థమును వెనుక సకర్మకార్థమును వ్రాయఁబడును. (చూ. అగు. మొ.)

21. వైకృతపదముల కర్థము వ్రాయఁబడుచో నక్షత్రచిహ్నములేనియర్థము ముందును అదిగలయర్థము వెనుకను వ్రాయఁబడును. (చూ. అంకియ. మొ.) ఈనియమ మొకానొకచో పందొమ్మిది ఇరువదవ నియమములచేత బాధింపఁబడును. (చూ. బంటు. మొ.)

22. పదము లేక వచనాంతములైనప్పటి యర్థములు ముందు వ్రాయఁబడి బహువచనాంతములైనప్పటియర్థములు వెనుక వ్రాయఁబడును. ఈనియ

మము పదునెనిమిదవ నియమమును 'బాధించు చున్నది. (చూ. మల్లె. మొ.)

23. ఇందుఁ గొన్నిటికి గ్రంథవిస్తరభీతిచే ప్రయోగములు సంగ్రహముగా వ్రాయఁబడియుండుటవలన అర్థములు విశదములుకానియెడ ఆయుదాహరణములకు ముందువెనుకలను ఆగ్రంథముల యందు విశదములుగాఁ జూచుకొనవలయును. కొన్నియెడల ముందువెనుకలను జూడుమని వ్రాయఁబడియు నున్నది.

24. ప్రయోగములుదొరకియు తప్పులుగానుండుటవలన అవి కొన్నిపదముల కెత్తివ్రాయఁబడవు. కొన్ని కొంతమట్టుకు వ్రాయఁబడును.

25. ఇందు వ్యాకరణవిషయములయిన విధులు కొన్ని అక్కడక్కడ వ్రాయఁబడియుండును. మఱియు నొక్కొక్కపదముకడ నొక్కొక్కవిధి వ్రాయఁబడి ఆవిధికి విషయములయిన తక్కినపదములకడ విధివ్రాయఁబడిన పదమునుజూచునట్లు తెలుపఁబడియుండును. (చూ. అఱువుళ్లు, అలరుఁబోఁడి, ఆరగింపు. మొ.)

26. చదివెడివారికిఁ జక్కఁగాఁ దెలియుటకై యిందు అర్థములోనగునది తెలుచుగ సంధిలేక వ్రాయఁబడియుండును.

నియమబాహుళ్యముచే నీక్రమము కొన్నియెడలఁ దప్పినను దప్పియుండును.

27. తెనుఁగున వాడుకలోనికి వచ్చిన యన్యదేశీయ శబ్దములు కొన్ని యీ క్రొత్త కూర్పునందుఁ జేర్పఁబడినవి. బ్రౌన్యానిఘంటువులోనుండి యిట్టి శబ్దములు గొన్ని చేర్పఁబడినవి. ఇట్టి శబ్దములకు గ్రంథదృష్టాంతములు దొఱకుట దుస్సాధ్యముగాన నట్టివాని నిందుఁ జేర్పలేదు.

సంజ్ఞావివరణపట్టిక.

సంకేతములు.	వాని స్వరూపార్థములు.
అ.	అకారాంతము. (ఇట్లు ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఐ, ఓ, ఔ, చ్, జ్, త్, ద్, ధ్, న్, ప్, భ్, ర్, వ్, శ్, ష్, స్, హ్ అను వర్ణములుకలచో ఆయా అంతములుగా చెప్పుకొనవలెను. ఉదా. అకారాంతము, ఇకారాంతము, ఈకారాంతము, చకారాంతము, జకారాంతము, తకారాంతము అని.)
(అ.ఆ,ఈ.అ.)	(పుంలింగవిశేషణమైనప్పుడు) అకారాంతము. (స్త్రీలింగవిశేషణమైనప్పుడు) ఆకారాంతము, లేక-ఈకారాంతము. (నపుంసకలింగవిశేషణమైనప్పుడు) అకారాంతము.
అం, ప్రే.	అంతర్భావితప్రేరణము.
అ. క్రి.	అకర్మకక్రియ.
అప.	అపదము. (ప్రత్యయములోనగునది.)
అప్ర.	అప్రసిద్ధము.
అర.	అరవము.
అవ్య.	అవ్యయము.
ఆం.	ఆంగ్లేయభాష.
ఉప.	(తెనుఁగుపదములకు ముందున్నచో) ఉపపదము. (ఉద్ద, ఎగ. మొ.) (సంస్కృతపదములకు ముందున్నచో) ఉపసర్గము. (ప్ర. మొ.)
ఉదా.	ఉదాహరణము.
ఉభ.	ఉభయము. (కొన్నియర్థములయందు అచ్చతెనుఁగును కొన్నియర్థములయందు సంస్కృతమునైనపదము.)
ఏ.	ఏకవచనాంతము.
కన్న.	కన్నడము.
క్రి.	క్రియ.
క్రి. విశే.	క్రియావిశేషణము.
గ్రా.	గ్రామ్యము. (అనింద్యము.)
చూ.	చూడుము.
డు.	డువర్ణకాంతము.
త్రి.	మూడులింగములయందును వచ్చెడు విశేష్యపదము.

సంకేతములు.	వాని స్వరూపార్థములు.
దే.	దేశ్యము.
ద్రు.	ద్రుతాంతావ్యయము.
ద్వ.	ద్వయము. (వైకృతమును దేశ్యమును మిశ్రమైనపదము.)
ద్వి.	ద్వివచనాంతము.
న.	నపుంసకలింగము.
ని.	నిపాతము.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం, స్త్రీ.	పుంస్త్రీలింగము.
పై.	పైయట్లు.
ప్రా.	ప్రాకృతము.
ప్రే.	ప్రేరణము.
బ.	బహువచనాంతము.
మి.	మిశ్రము. (సంస్కృతాంధ్రములు కలిసినశబ్దము.)
ము.	మువర్ణకాంతము.
మొ.	మొదలైనవి.
యు.	యుగళము. (కొన్నియర్థములయందు దేశ్యమును కొన్నియర్థములయందు వైకృతమునైనపదము.)
వి.	విశేష్యము.
విశే.	విశేషణము.
వు.	వువర్ణకాంతము.
వై.	వైకృతము. (ప్రాకృతసమమును సంస్కృతప్రాకృతభవమునైనపదము.)
సం.	సంస్కృతసమము.
స.	సర్వనామము.
స. క్రి.	సకర్మకక్రియ.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందుస్తానీభాష
*.	ఇది ప్రకృతిశబ్దార్థముకంటె భిన్నమగు నర్థమును దెలుపునది.
†.	ఇది వృక్షలతాదివాచకమగుటను తెలియఁజేయునది.
...	ఈగురుతు నడుమ కొన్ని యక్షరములుండుటను దెలుపును.

గ్రంథసంకేతాదివివేచనపట్టిక.

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అవి. ౬.)
1.	అ, పా.	అమరపదపారిజాతము. (తెనుఁగర్థముగల సంస్కృత నిఘంటు టీక.)	కాం. 3.	మల్లినాథుఁడు.........	౦
2.	అచ్చ.	అచ్చతెనుఁగురామాయణము ౧. బాల. బాలకాండము. ౨. అ. అయోధ్యాకాండము. 3. అర. అరణ్యకాండము. ౪. కిష్కిం. కిష్కింధాకాండము. ౫. సుం. సుందరకాండము. ౬. యు. యుద్ధకాండము.	కాం. ౬.	తిమ్మయ...............	౪.
3.	అధ్యా.	అధ్యాత్మరామాయణము. ఉ. ఉత్తరకాండము. (బాలకాండాదులు ఆఱుతో డ ఉత్తరకాండమునుజేర ఏడు కాండములు.)	కాం. 2.	నాగయామాత్యుఁడు.....	౫.
4.	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. ౫.	అబ్బయ.............	౪.
5.	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము.)	ఆ. ౫.	అప్పకవి..............	౦
6.	అభి.	అభిధానరత్నమాల. (తెనుఁగర్థముగల సంస్కృత నిఘంటువు. దీనికి షడ్రస నిఘంటువనియు పేరు.)	స్కం. ౬.	(ఇందు గ్రంథకర్త పేరు లేదు)	౦
7.	ఆం, సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు.) ౧. దేవ. దేవవర్గు. ౨. మాన. మానవవర్గు. 3. స్థా. స్థావరవర్గు. ౪. తి. తిర్యగ్వర్గు. ౫. నా. నానార్థవర్గు.	వర్గులు. ౫.	పైడిపాటిలక్ష్మణకవి.....	౦

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అవి. ౬.)
8.	ఆం, భా.	ఆంధ్రభాషార్ణవము. (నిఘంటువు.) ౧. ప్ర. ప్రథమకాండము. ౨. ద్వి. ద్వితీయకాండము. ౩. తృ. తృతీయకాండము. (ఇందలి వర్గములను అక్కడక్కడ తెలిసికొనునది.)	కాం. ౩	వెంకనార్యుఁడు........	౦
9.	ఆం, శే.	ఆంధ్రనామశేషము. (నిఘంటువు.)	౦	అడిదముసూరన్న.......	౦
10.	ఆము.	ఆముక్తమాల్యద. (విష్ణుచిత్తీయము.)	ఆ. ౬.	కృష్ణరాయలు.........	౪.
11.	ఉ, రా.	ఉత్తరరామాయణము.	ఆ. ౮.	పాపరాజు...........	౪.
12.	ఉ, హరి.	ఉత్తరహరివంశము.	ఆ. ౫. (దొరకినవి.)	సోమనాథుఁడు......... (నాచనసోమన.)	౧.
13.	ఉ,హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౪.	తక్కెళ్లపాటిలింగన.......	౬.
14.	కవి.	కవిజనరంజనము.	ఆ. ౩.	అడిదముసూరన్న.......	౩.
15.	కవిక.	కవికర్ణరసాయనము. (మాంధాత చరిత్రము.)	ఆ. ౬.	నృసింహకవి	౩.
16.	కవిస.	కవిసర్పగారుడము. (లక్షణగ్రంథము.)	అధికారములు. ౨.(దొరకినవి)	బసవన	౦
17.	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. ౮.	పింగలిసూరన్న........	౨.
18.	కా.	కావ్యాలంకారసంగ్రహము. (నరసరాజీయము.)	ఆ. ౫.	మూర్తి.	౩.
19.	కాశీ.	కాశీఖండము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు..........	౨.
20.	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. ౪.	ధూర్జటి...........	౩.
21.	కుచే.	కుచేలోపాఖ్యానము.	ఆ. ౩.	గట్టుప్రభు..........	౫.
22.	కృష్ణ.	కృష్ణరాజవిజయము.	ఆ. ౪.	కుమారధూర్జటి.........	౫.
23.	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. ౫.	గోతేటిసూరన్న........	౫.
24.	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. ౫.	మల్లన...........	౪.
25.	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ. ౬.	వేంకటపతి.	౪.
26.	చమ.	చమత్కారమంజరి.	ఆ. ౩.	వేంకటకవి.	౪.
27.	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. ౫.	పాపయామాత్యుఁడు.....	౫.
28.	జైమి.	జైమిని భారతము. అశ్వమేధపర్వము.	ఆ. ౮.	పినవీరభద్రుఁడు........	౩.
29.	దశా.	దశావతారచరిత్రము.	ఆ. ౧౦.	ధరణిదేవులనాగయ......	౪.
30.	ద్వా.	ద్వాత్రింశత్సాలభంజికాకథలు.	ఆ. ౧౨.	కొండమీఁద గోపురాజు ..	౪.

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అం. ౬)
31.	నవ.	నవనాథోపాఖ్యానము. ద్విపద.	భా. ౫.	గౌరన............	౫.
32.	నళ.	నళచరిత్రము. ద్విపద.	భా. ౫.	రాఘవార్యుఁడు........	౬
33.	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.	ఆ. ౧౦.	తిక్కనసోమయాజి......	౧.
34.	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. ౩.	కూచిమంచితిమ్మయ......	౪.
35.	నై.	నైషధము. (శృంగారనైషధము.)	ఆ. ౮.	శ్రీనాథుఁడు..........	౨.
36.	పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	నారాయణకవి.........	౪.
37.	పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	వేంకటనాథుఁడు........	౫.
38.	పండి.	పండితారాధ్యచరిత్రము. ద్విపద.	ప్రకరణములు. ౫.	పాలకురికిసోమన.......	౫.
39.	పద్మ.	పద్మపురాణము. ఉత్తరఖండము.	ఆ. ౧౧.	సింగనార్యుఁడు.........	౫.
40.	పర.	పరమయోగివిలాసము.	ఆ. ౫.	తిమ్మభూవరుఁడు........	౪.
41.	పా.	పారిజాతాపహరణము.	ఆ. ౫.	ముక్కుతిమ్మన.........	౩.
42.	పాంచా.	పాంచాలీపరిణయము.	ఆ. ౫.	కాకమానిమూర్తి........	౪.
43.	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ. ౫.	రామకృష్ణకవి.........	౨.
44.	పు.	పురూరవశ్చరిత్రము. (కవిరాజమనోరంజనము.)	ఆ. ౫.	అబ్బయ...........	౪.
45.	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	ఆ. ౫.	పింగళిసూరన్న........	౨.
46.	ప్రభు.	ప్రభులింగలీల.	ఆ. ౫.	బసవప్ప............	౫.
47.	ప్రభు.	ప్రభులింగలీల. ద్విపద.	ఆ. ౨౫.	పిడుపర్తిసోమన........	౫.
48.	బస.	బసవపురాణము. ద్విపద.	ఆ. ౭.	పాలకురికిసోమన.......	౫.
49.	బహు.	బహులాశ్వచరిత్రము.	ఆ. ౫.	వేంగళనాయకుఁడు......	౫.
50.	బ్ర.	బ్రహ్మోత్తరఖండము.	ఆ. ౫.	వేంకటరామార్యుఁడు.....	౫.
51.	భ.	భర్తృహరి. (సుభాషితరత్నావళి.)	శతకములు. ౩.	ఏనుఁగులక్ష్మణకవి........	౪.
52.	భద్రా.	భద్రాపరిణయము. (ముకుందవిలాసము.)	ఆ. ౩.	పెద్దన.	౫.
53.	భల్లా.	భల్లాణచరిత్రము.	ఆ. ౫.	వాలేశ్వరుఁడు.........	౪.
54.	భాగ.	భాగవతము.	స్కం. ౧౨. ప్రథమాదులు.	బమ్మెరపోతన.........	౨.
55.	భాగ.	భాగవతము. ద్విపద.	స్కం. ౧౨. ప్రథమాదులు.	గోనేరునాథుఁడు......	౫.
56.	భాను.	భానుమతీపరిణయము.	ఆ. ౪.	రెట్టూరిరంగరాజు......	౪.
57.	భార.	భారతము. ౧. ఆది. ఆదిపర్వము. ఆ. ౮. ౨. సభా. సభాపర్వము. ఆ. ౨. ౩. అర. అరణ్యపర్వము. ఆ. ౭. ౪. విరా. విరాటపర్వము. ఆ. ౫.	పర్వములు. ౧౮.	నన్నయభట్టాదులు......	౧.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అధి. ౬.)
	౫. ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ. ౪.			
	౬. భీష్మ. భీష్మపర్వము. ఆ. ౩.			
	౭. ద్రో. ద్రోణపర్వము. ఆ. ౫.			
	౮. కర్ణ. కర్ణపర్వము. ఆ. ౩.			
	౯. శల్య. శల్యపర్వము. ఆ. ౨.			
	౧౦. సౌ. సౌప్తికపర్వము. ఆ. ౨.			
	౧౧. స్త్రీ. స్త్రీపర్వము. ఆ. ౨.			
	౧౨. శాం. శాంతిపర్వము. ఆ. ౬.			
	౧౩. అను. అనుశాసనికపర్వము. ఆ. ౫.			
	౧౪. అశ్వ. అశ్వమేధపర్వము. ఆ. ౪.			
	౧౫. ఆశ్ర. ఆశ్రమవాసపర్వము. ఆ. ౨.			
	౧౬. మౌ. మౌసలపర్వము. ఆ. ౧.			
	౧౭. మహా. మహాప్రస్థానికపర్వము. ఆ. ౧.			
	౧౮. స్వ. స్వర్గారోహణపర్వము. ఆ. ౧.			
భీ.	భీమేశ్వరపురాణము. (భీమఖండము.)	ఆ. ౬.	శ్రీనాథుఁడు	౨.
భో.	భోజరాజీయము.	ఆ. ౭.	అనంతుఁడు	౩.
మార్క.	మార్కండేయపురాణము.	ఆ. ౮.	మారన	౨.
మై.	మైరావణచరిత్రము.	ఆ. ౩.	మాదయ	౫.
య.	యయాతిచరిత్రము.	ఆ. ౫.	తెలగనార్యుఁడు	౪.
రత్న.	రత్నపరీక్ష. (లక్షణగ్రంథము.)	౦	భైరవుఁడు.	౦
రస.	రసమంజరి.	గుచ్ఛములు. ౩.	కోదండపతి	౫.
రసి.	రసికజనమనోభిరామము.	ఆ. ౭.	తిమ్మయ	౪.
రా.	రామాయణము. (అచ్చతెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుఁగునది.)	కాం. ౬.	భాస్కరుఁడులోనగువారు.	౩.
రా.	రామాయణము. ద్విపద. (అచ్చతెనుఁగు రామాయణము	కాం. ౬.	రంగనాథుఁడు.	౩.

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అవి. ౬.)
		కడనున్నట్లు దీనికిని కాండము లెఱుంగునది.)			
68.	రా, వి.	రాజవాహనవిజయము.	ఆ. ౫.	కాకమానిమూర్తి........	౪.
69.	రాఘ.	రాఘవపాండవీయము.	ఆ. ౪.	పింగళిసూరన్న........	౨.
70.	రాజ.	రాజశేఖరవిలాసము.	ఆ. ౩.	తిమ్మయ...........	౪.
71.	రామా.	రామాభ్యుదయము.	ఆ. ౭.	అయ్యలరాజురామభద్రుఁడు.	౩.
72.	రుక్మాం.	రుక్మాంగదచరిత్రము.	ఆ. ౫.	మల్లన..........	౪.
73.	రుక్మి.	రుక్మిణీపరిణయము.	ఆ. ౫.	తిమ్మయ...........	౪.
74.	లక్ష.	లక్షణసారసంగ్రహము.	ఆ. ౫.	కూచిమంచి తిమ్మయ......	౪.
75.	లక్ష్మీ.	లక్ష్మీనృసింహావతారము. (నృసింహాపురాణము.)	ఆ. ౫.	ఎఱ్ఱాప్రెగ్గడ..........	౧.
76.	వసు.	వసుచరిత్రము.	ఆ. ౬.	రామరాజభూషణుఁడు... (బట్టుమూర్తి.)	౩.
77.	వా.	వాసిష్ఠరామాయణము.	ఆ. ౫.	సింగనార్యుఁడు........	౫.
78.	వి, పు.	విష్ణుపురాణము.	ఆ. ౭.	వెన్నెలకంటిసూరన్న.....	౩.
79.	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ. ౭.	జక్కన.............	౩.
80.	విజ.	విజయవిలాసము. (సుభద్రాపరిణయము.)	ఆ. ౩.	చేమకూర వేంకటనాథుఁడు.	౪.
81.	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము. ౧. ఆ. ఆచారకాండము. ౨. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. ౩. వ్య. వ్యవహారకాండము.	కాం. ౩.	కేతన. (అభినవదండి.)...	౩.
82.	విష్ణు.	విష్ణుమాయావిలాసము. ద్విపద. ౧. పూ. పూర్వభాగము. ఆ. ౩. ౨. ఉ. ఉత్తరభాగము. ఆ. ౫.	భా. ౨.	కంకంటి. నారసింహరాజు...	౫.
83.	వీర.	వీరభద్రవిజయము.	ఆ. ౪.	బమ్మెరపోతన.........	౨.
84.	వేం.	వేంకటేశనిఘంటువు.	౦	(ఇందుగ్రంథకర్తపేరులేదు.)	౦
85.	వై.	వైజయంతీవిలాసము. (విప్రనారాయణచరిత్రము.)	౦	తమ్మయ............	౫.
86.	శశాం.	శశాంకవిజయము. (తారాశశాంకము.)	ఆ. ౫.	శేషము వేంకటపతి......	౫.
87.	శివ.	శివయోగసారము. ఉత్తరార్థము.	ఆ. ౪.	గణపతిదేవుఁడు.........	౪.
88.	శుక.	శుకసప్తతి.	ఆ. ౨. (దొరకినవి.)	కదిరీపతి............	౫.
89.	శృం.	శృంగారరసాలవాలము.	ఆ. ౩.	ఒడ్డికవి............	౫.

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అవి. ౬)
90.	శేష.	శేషధర్మము.	ఆ. ౬.	శ్రీనివాసకవి	౪.
91.	షో.	షోడశకుమారచరిత్రము.	ఆ. ౮.	ఎల్లన	౪.
92.	సకల.	సకలకథాసారసంగ్రహము.	ఆ. ౯.	రామభద్రుఁడు	౫.
93.	సత్య.	సత్యభామాసాంత్వనము.	ఆ. ౪.	కామేశ్వరుఁడు	౫.
94.	సమీ.	సమీరకుమారవిజయము.	ఆ. ౭.	పుష్పగిరితిమ్మన.	౪.
95.	సా.	సారంగధరచరిత్రము.	ఆ. ౩.	*చేమకూరవేంకటనాథుఁడు	౪.
96.	సా.	సారంగధరచరిత్రము. ద్విపద.	భా. ౭.	శంభుకవి	౬.
97.	సాం.	సాంబనిఘంటువు. (నానార్థవర్గాకవర్గులు. ౪.)	వర్గులు. ౪.	రంగకవి	౦
98.	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. ౧.	గట్టుప్రభు	౫.
99.	స్వా.	స్వారోచిషమనుసంభవము. (మనుచరిత్రము.)	ఆ. ౬.	అల్లసాని పెద్దన	౩.
100.	హంస.	హంసవింశతి.	ఆ. ౫.	అయ్యలురాజు, నారాయణామాత్యుఁడు	౫.
101.	హ. న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము.	ఆ. ౫.	రామరాజభూషణుఁడు (బట్టుమూర్తి.)	౩.
102.	హరి.	హరివంశము. పూర్వభాగము. ఆ. ౯. ఉత్తరభాగము. ఆ. ౧౦.	భా. ౨.	ఎఱ్ఱాప్రెగ్గడ	౧.
103.	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౫.	శంకరకవి	౪.
104.	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము. ద్విపద.	భా. ౨.	గౌరన	౫.

*చేమకూరవేంకటనాథుఁడు విజయవిలాసరచనానైపుణ్యముంబట్టి నాలవతరగతియందుఁజేర్పఁబడినను సారంగధరచరిత్రరచనబట్టి అయిదవతరగతియందుఁజేర్పఁబడవలసినవాఁడుగానున్నాఁడు.

(ఆ. ఆశ్వాసము. కాం. కాండము. భా. భాగము. స్కం. స్కంధము.)

నిఘంటువులయందును, లక్షణగ్రంథములయందును శైలిని కనిపట్ట ననువుగాదు గాన వానికి తరగతులు ఏర్పఱుపఁబడలేదు.

శబ్దరత్నాకరము.

అ. ఒక యక్షరము. ఉభ. వై. అవ్య. 1. మఱియొకదాని లేమిని తెలిపెడిని; "కులప్రయుక్తముగుచున్న సనాతనధర్మమిత్తెఱంగ." భార. విరా. ౧, ఆ. ("గీ. ఎవ్వరికిఁగాఁగ ధరణియు నెల్ల సుఖముఁ, గోరెదము వారలందఱు వీరవచ్చి." ఇక్కడ వీరెవచ్చి అనియుండుట యుక్తమని తోఁచెడి. చూ, ఎ. భార. భీష్మ. ౧, ఆ.)—2. తనంతట అనునర్థమును దెలిపెడి*; "ఉ. ఇమ్ముగ సర్వధర్మములు నీవయెఱుంగుదు." కళా. ౪, ఆ. — 3. బొత్తిగా అనునర్థమును దెలిపెడి*. "ఎ, గీ. కులముపాడినడపఁదలఁపఁడపతి." (తలఁపఁడ=తలఁపనేతలఁపఁడు.) భార. ఉద్యో. 3, ఆ.—సం. వి. పుం. 1. విష్ణువు; 2. బ్రహ్మ; 3. శివుఁడు. (అ. ఇత్యాద్యేకాక్షరశబ్దములు తెనుఁగున వ్యస్తములుగాఁ బ్రయోగింపఁబడవు. అధర్మము, అనర్హుఁడు, ఇత్యాదులయందుండెడి అకారము అభావార్థకమైన నఞ్‌నందు నకారములోపింపఁగా శేషించినది.) ౪. కాలవిళంబములేమిని దెలిపెడి. "సీ. వడిజిట్టి దిరిగి మ్రొగ్గెడు మదావళములఁ దోన రూపఱిన యాధోరణులును." జై. ౫, ఆ.

అంక. దే. వి. 1. ప్రక్క, పార్శ్వము. "సీ. అంతంతఁ బసిబిడ్డ లడ్డంబు నుడిసిన జంకించి మిన్నంకఁ జౌకళించు." భో. ౬, ఆ.—2. అణకయొక్క రూపాంతరము.

అంకకాఁడు. దే. విశే. (అంకము+కాఁడు.) చలముపట్టువాఁడు, చలపాది. "గీ. ఎలసియేప్రొద్దుఁగనువొంద నీకమరుఁడు, కలహమునకంకకాఁడయి కాలుద్రవ్వ." ఆము. ౫, ఆ. (అంకశబ్దమునకు వృత్తియందు చలమర్థమని యెఱుఁగవలెను. ఇది యొకానొక కవిచే శ్లేషయందు గుఱుతుగలవాఁడనునర్థమునఁ బ్రయోగింపఁబడియున్నది. "చ. హిమకరుఁడంకకాఁడు మధుపెప్పుడుజాతివిరోధి." కవిక. 3, ఆ.)

అంకణము. వై. వి. 1. నలుచదరపుచోటు*; 2. తొట్టికట్టు, కక్ష్య. (అది యెన్నియంకణముల యిల్లు?)

అంకపాళి. సం వి. ఈ. స్త్రీ. 1. కవుఁగిలి; 2. తిన్నె; 3. దాది.

అంకపొంకములు. దే. వి. బ. (అంకము+పొంకములు.) 1. కోపము; 2. విరోధము. విశే. ఉగ్రము. (చూ, అంకాపొంకములు.)

అంకము. ఉభ. దే. వి. ఆక్షేపము. "ఉ. పొంకపుఁగావ్యలక్షణముపోక దెలుఁగక దిట్టకూళలై, కొంకక వంకరర్థములు గూర్చిసభాస్థలిఁబ్రౌఢులట్లుని, శ్శంకఁజరించువారలఁ సుకవి సంఘము పల్కులమెచ్చకూరకే, యంకముసేయవచ్చునల యయ్యలమున్నగఁబ్రస్తుతించెదన్." వై. ౧, ఆ.—సం.అ. పుం. 1. అంకె; 2. ఒడి; 3. గుఱుతు; 4. చోటు; 5. తప్పు; 6. నాటకపరిచ్ఛేదము; 7. నాటకభేదము; 8. భూషణము; 9. యుద్ధము; 10. సమీపము.

అంకమ్మ. ద్వ. వి. (అంకు+అమ్మ.) ఒక గ్రామదేవత.

అంకవిద్య. సం. వి. ఆ. స్త్రీ. గణితము.

అంకాపొంకములు. దే. వి. బ. (అంకము+పొంకములు.) 1. కోపము; "క. కింకరులచేతనంతన్, లంకకువేగండెనందినన్‌వినియంకా, పొంకాలుదరికొనంగని, రంకుశసాహససమర్థుఁడగుదశముఖుఁడున్." రామా. ౭, ఆ.—2. విరోధము. "సీ. బెడిదమౌశృంగార బీభత్సములకునంకాపొంకములు." కవిస. ౧, ఆ.—విశే. ఉగ్ర

ము. (బిడ్డను జ్వరము అంకాపొంకములుగా కా
యుచున్నది.)

అంకారించు. హిం. క్రి. ఓడచాప యెత్తిపోవుట.

అంకించు. ఉభ. దే. అ. క్రి. ఉల్లసిల్లు. "వ. పంక
జభవాండమండపంబు సంకుచేసినపొంకంబున
నంకించుచు." వసు. ౪, ఆ.—స. క్రి. 1. ఆడించు,
జళిపించు; "ఎ, గీ. ఖడ్గమంకింపవైష్ణవికరముఁ
బట్టి, వాంఛితంబెద్దివేఁడుము వరమననిన." జై.
౫, ఆ.-2. త్రిప్పు; "నెమ్మొగమడ్డమంకించి."
నిర్వ. ౫, ఆ. "ఘనగదాదండమంకించి." జై.
౨, ఆ.—3. అపహరించు. "క. సంకెలలఁబడ్డ
వారే, యంకింతురె నీదురాజ్యమర్థము ననువు
ల్." కృష్ణా. ౨, ఆ.—సం. స్తుతించు. "వ. అని
మఱియు సముచితసంభాషణంబుల నంకించు
చున్న పరమవైష్ణవీరత్నంబును." భాగ. ౫, స్కం.

అంకితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎంచఁబడినది;
2. గుఱుతిడఁబడినది. (పుంలింగమై అకారాం
తమైనప్పుడు మహదర్థమందు అంకితుఁడు అని
యు ఆకారాంతమైనప్పుడు అంకిత అనియు
రూపములు. ఇట్లుతక్కినచోట్లను తెలియునది.)

అంకియ. వై. వి. 1. ఒకటిమొదలగు సంఖ్యలను
దెలుపురేఖ; 2. వశము*. (చూ, అంకె.)

అంకియము. దే. వి. ఎద్దు మొదలగువానిపై యొక
పార్శ్వపుభారము.

అంకిలి. దే. వి. 1. కలత; "క. అనియూఁటడిలఁ
గఁబలికిన, వినియంకిలిదేలుచిత్తవృత్తిగలుగునం,
గనయేద్పుడిగెన్." భార. ఉద్యో. 3, ఆ. —
2. అడ్డగింత, అడ్డి; "ఎ, గీ. మహీధరముసేయు
నంకిలిమానుటయును." కాశీ. 3, ఆ.—3.ఆపద.
"క. ఇంకనిజలములుఁగలిగిన, యింకొక్కయగా
ధసరసి నిడినంజాలున్, సంకోచింపక మమునీ,
యంకిలిఁబాపుటకునీవయర్హుఁడవనినన్."పంచ.
నా. ౧, ఆ.

అంకిలిపడు. ద్వ. అ. క్రి. అడ్డిపడు. "క. దైవికమై,
యంకిలిపడియెడి పనులకు, సంకటపడుటదియు
నొకవిచారమెచెపుఁడా." భో. ౬, ఆ.

అంకిలిపెట్టు. దే. స. క్రి. అడ్డగించు. "వాఁ, డాయ
త శక్తి నన్ను నిట నంకిలిపెట్టినయప్డు." రా.
సుం, కాం.

అంకిళ్లు. దే. వి. బ. (అంగిలి+కీళ్లు.) దవుడక్రిందికీళ్లు.

అంకు. దే. వి. అంకమ్మ, గ్రామదేవత.

అంకుటము. సం. వి. అ. పుం. గడియమ్రానుదీసెడి
వంకరయినుపకమ్మి, కుంచెకోల.

అంకుఁడు. దే. వి. దేవుఁడు. (చూ. వియ్యం
కుఁడు.)

అంకురము. సం. వి. అ. పుం. 1. మొలక; 2. నీళ్లు;
3. నెత్తురు; 4. వెండ్రుక.

అంకురించు. సం. అ. క్రి. మొలచు, మొలకెత్తు.

అంకురితము. సం. విణ. (అ. ఆ. అ.) మొలకెత్తినది.

అంకుశము. సం. వి. అ. పుం, న. ఏనుఁగుకుంభస్థల
మునందుఁ బొడిచెడియాయుధము, అంకుసము.

అంకుసంబుమాద్రి. ద్వ. వి. మూలానక్షత్రము.

అంకుసము. వై. వి. అంకుశము.

అంకూరము. సం. వి. అ. పుం. అంకురము, మొలక.

అంకె. వై. 1. ఒకటిమొదలగుసంఖ్యలను దెలుపు
నట్టిరేఖ, అంకము; 2. వశము*. "ఉ. అంగన
నమ్మరాదు తనయంకెకురానిమహాబలాఢ్యు వే,
భంగులమాయలొడ్డి చెలువుం దలపెట్టు." భాస్కర
శతకము.

అంకెగొను. ద్వ. స. క్రి. (అంకె+కొను.) కప్పుకొను.
"గీ. మబ్బు, లదరిప్రాపత్యకాతటివిమ్ముక్తమంకెగొ
నంగఁ, జిక్కువడకచరించు నం దొక్కకరటి."
రా, వి. 3, ఆ.

అంకెన. దే. వి. ఒకానొక ఫలవృక్షము.

అంకెము. దే. వి. ఎద్దుమొదలగువానిపై యొకపా
ర్శ్వపుభారము.

అంకెవన్నియ. ద్వ. వి. (అంకెము+వన్నియ.) గుఱ్ఱ
ము నెక్కుట కిరుప్రక్కలనమర్చిన యినుపమె
ట్టు. (అంకెశబ్దమున కిక్కడపార్శ్వముమాత్ర
మర్థము.) "సీ. గోమేధకంబులఁ గొమరొందు
కళ్లెంబు వజ్రాల మేలంకెవన్నియలును." ఉ,
రా. ౭, ఆ. (రూ, అంకవన్నె.)

అంకోలము. సం. వి. అ. పుం. ఊడుగుచెట్టు. (రూ, అం
కోడము.)

అంక్యము. సం. వి. అ. పుం. కరక్కాయవంటి మృ
దంగము. విణ. ఎంచఁదగినది.

అంగ. దే. వి. కాలుచాఁచిపెట్టిన యడుగు.

అంగజ. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు. అ. న. ము.
నెత్తురు. పుం. 1. మదము; 2. వెండ్రుక. విణ.
దేహమునఁబుట్టినది. (మువర్ణకాంతమైనప్పుడు
అంగజము అని రూపము. ఇట్లంతటనెఱుంగు
నది.)

అంగజుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు; 2. మన్మథుఁడు.

అంగజాల. దే. వి. రాణివాసపుకావలివాఁడు, సౌవిదల్లుఁడు. "వ. పాదపాదమని సౌవిదల్లులు హస్తపల్లవంబులు పట్టితివిచిన నప్పంకజాక్షికంకణఝణఝణత్కారంబుగాఁ గెంగేలుగుదిలిచితివి చికొని వికట కుటిల భ్రుకుటి నటన భీషణ ఫాలఫలకయై కలకలం గటకెనగవునగి కన్నులనిప్పులురుల హుంకారంబు సేసిన...అంగజాలలు కాలుకాలం బెనఁచుకొని చాఁపకట్టువడంగూలిన." కాశీ. ౬, ఆ.

అంగడి. దే. వి. 1. పలుసరకులుంచుకొనియమ్మెడుచోటు,ఆపణము; 2. అగసాలెలోనగువారు పనిచేయుచోటు; "మ. జేతసౌన్నారి తెలంగునందన సరవన్నావేళమిన్నంగడికిన్." చంద్రా. ౪,ఆ.—3. కొలువుకూటము,సభ; "క. పవనజుగదయానునీగాం, డివమును నెటఁబోయెనంగడికిఁబొంచాలిం, దివిచికొనినమ్మునెడ." భార. ఉద్యో. ౪, ఆ —4. గ్రామస్థులుచేరి వ్యవహారముచేయుచోటు, రచ్చ; "గీ. గ్రామకార్యంబుదీర్చునంగడికివచ్చి." పాండు. 3, ఆ. — 5. న్యాయాధిపతి న్యాయమువిచారించుచోటు, దివాణము. "ఉ. అంగడి మూకుమాడలును నడ్డుగడుండుగ వానిపైఁబడున్." విజ్ఞా. ప్రా, కాం.

అంగణము. సం. వి. అ. న. అజిరము, ముంగిలి.

అంగద. ఉభ. దే. వి. 1. ఆఁకలి; "చ. అలుగు నెయుక్కుగుందుకడునంగదగ్రుంగిన." రా. అర, కాం. ౨, ఆ.—2. ఆపద; "ద్వి. అంగదు యౌవరాజ్యమునందునునిచి, యంగదలేని సౌఖ్యముఁబొందుమీవు." రా. కిష్కిం, కాం.—3. ఉత్సాహము; "ఉ. అంగదఁదత్స్వయంవరమహామహావైభవకేలిహూతికిన్, గ్రంగనగంటపైఁగోడుపుగ్రాలుటయెన్నఁడునాఁటనుండియున్, సంగరముం గరంబు గమనంబున భావనసేయరైరె యా, మంగళకార్యనిష్ఠులయి మధ్యమలోకమునన్ మహీపతుల్." నై. 3, ఆ.—4. ఉపద్రవము; "గీ. ఆకుఁదోఁటలుఁ సుగ్గాడి యనఁటితోఁట, లెల్లమల్లడిగొనఁ ద్రొక్కి యుల్లికంద, పసుపుఁదోఁటలు జంగిలికసవుబీళ్లు, చెఱకుఁదోఁటలు పండినచేలుదీర్చి. క. ఓరాయఁడయీయంగద, కోరువలేకిటకువచ్చె నూళ్లన్నియు." నీలా. ౨, ఆ.— 5. కోపము; "చ. అ,య్యనిమిషనాథుఁ బట్టుకొని యంగదవృత్రుఁడు మ్రింగె." సం. "అపాకృష్యాక్షిపద్వక్త్రే శక్రం కోపసమన్వితః." భార. ఉద్యో. ౧, ఆ.—6. దుఃఖము. "చ. పాలకవణంపు జెనినిఁకెఁ బూనఁగఁజాల నటంచు నేలతో, య్యాలికతీవేల్పుహజ్జఁబడి యంగదతోఁ దనచందమంతయున్, బొలుపుగ విన్నవించుకొనఁ బోయె నొకోయన మబ్బుత్రోవకుం, బలుపుగఁగ్రమ్మెదుమ్మెగసి పాటెనడిన్ సురగాద్పు పెంపునన్." అచ్చ కిష్కిం, కాం.—సం. ఆ. స్త్రీ. దక్షిణదిక్కునందలి యాఁడేనుఁగు. అ. న. ము. బాహుపురి.

అంగదట్టము. దే. వి. (అంగము+దట్టము.) పావడ. "సీ. తత నితంబాభోగ ధవళాంశుకములోని యంగదట్టపుకావి రంగువలన, శశికాంతమణిపీఠిజాజువాఁలగ." స్వా. ౨. ఆ. (దీనికి అందమైనపావడయని అర్థము చెప్పవలసియుండినను వాడుకపావడయందే రూఢముగానున్నది.)

అంగదుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకకోఁతి.

అంగన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది; 2. ఉత్తరదిక్కునందలి యాఁడేనుఁగు. అ. న. ము. 1. పోకడ; 2. ముంగిలి.

అంగబిల్ల. దే. వి. (అంగము+బిల్ల.) ఆఁడుపడుచుల మొలనుగట్టెడి వెండిబంగారములబిల్ల.

అంగమచ్చము. దే. వి. (అంగము+మచ్చము.) అడియాలము, అభిజ్ఞానము.

అంగమర్దుఁడు. సం. వి. అ. పుం. కాళ్లుపిసికెడువాఁడు, సంవాహకుఁడు.

అంగము. ఉభ. దే. వి. 1. అందము; (చూ, అంగు.) 2. విధము. "అంగము జాళువాపసిఁడి యంగము." విజ. ౧, ఆ. (దీనికి వృత్తియందు అంత్యవర్ణలోపము. అంగదట్టము ఇత్యాదులు.)—సం. అ. న. 1. అవయవము; 2. ఉపాయము; 3. దేహము; 4. ఏ. అప్రధానము. పుం. ఒకానొక దేశము. విశే. 1. అవయవములుగలది; 2. సమీపించినది. (చతురంగములు=రథము, గజము, తురగము, పదాతి.—అంగపంచకము=ఉపాయము, సహాయము, దేశకాలవిభజనము, ఆపదుఁప్రతిక్రియ, కార్యసిద్ధి. — పంచాంగములు=తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము.—షడంగములు=శిక్ష, వ్యాకరణము, ఛందస్సు,

నిరుక్తము, జ్యోతిషము, కల్పము. — సప్తాంగములు=స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము. (ఇవి ప్రకృతులనియుఁ జెప్పఁబడును.) — అష్టాంగములు = యమము, నియమము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, మననము, సమాధి.)

అంగమొల. దే. వి. (అంగము+మొల.) వస్త్రహీనమైన మొల. (ఇక్కడ అంగశబ్దమునకు వ్యతిరేకలక్షణయని యెఱుఁగవలెను.)

అంగమొలవేల్పు. దే. వి. ముక్కంటి, శివుఁడు.

అంగరకా. హిం. వి. పైన ధరించు చొక్కాయి.

అంగరాగము. సం. వి. అ. పుం. చందనాదులపూఁత.

అంగరుహము. సం. వి. అ. న. రోమము, వెండ్రుక.

అంగరేకు. వై. వి. చొక్కాయ. "హాటకహర్మ్యంబులంగరేకులవారు." హా. 3, ఆ.

అంగరోల్లెలు. దే.వి.బ. భక్ష్యవిశేషము.హంస.౧,ఆ.

అంగలారుచు. దే. అ. క్రి. 1. దుఃఖించు; 2. భీతిచేనఱచు. (రూ, అంగలార్చు. "చ. అ, కెళవున నాడువాలభుజగిం గని గోండ్రనియంగలార్చుచుక్." ఆము. 3, ఆ.)

అంగలారుపు. దే. వి. దుఃఖము. (రూ, అంగలార్పు.)

అంగవస్త్రము. సం. వి. అ. న. ఉత్తరీయము.

అంగవించు. దే. అ. క్రి. ఉత్సహించు. "ఎ, గీ. నింగి నేలయుఁదాటింపనంగవించు, పగిది." వై. 2, ఆ.—స. క్రి. అతిక్రమించు. "సీ. ఈక్షణజితపద్మునితనినేక్రమమున విమతపద్మములంగ వింపఁజాలు." వై. ౫, ఆ. (అంగలించు అని కొన్ని ప్రతులయందున్నది. ఆపాఠము యతికి విరుద్ధము. లకారవకారములకు మైత్రి ప్రశస్తముకాదు. చింతనీయము.)

అంగహారము. సం. వి. అ. పుం. అవయవములకదలిక.

అంగారకము. సం. వి. అ. పుం. 1. ఇంగలము; 2. గుంటగలగరి.

అంగారకవారము. సం. వి. అ. పుం. మంగళవారము.

అంగారకుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకగ్రహము.

అంగారధానిక. సం. వి. ఆ. స్త్రీ. హసంతి, కుంపటి.

అంగారము. సం. వి. అ. పుం, న. 1. నిప్పు; 2. బొగ్గు. **పుం. డు. అంగారకుఁడు. (డువర్ణకాంతమైనప్పుడు అంగారుఁడు అని రూపము. ఇట్లంతట నెఱుంగునది.)**

అంగారవల్లరి. సం. వి. ఈ. స్త్రీ. నిప్పువన్నెగుత్తుల కానుగు†.

అంగారవల్లి. సం. వి. ఈ. స్త్రీ. బారంగి†.

అంగారశకటి. సం. వి. ఈ. స్త్రీ. హసంతి, కుంపటి.

అంగారిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చెఱకుగడ; 2. మోదుగుమొగ్గ.

అంగారిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కుంపటి; 2. సూర్యుఁడప్పుడెడఁబాసినదిక్కు.

అంగి. ఉభ. వై. వి. మోఁకాళ్లదాఁక జాలుగల చొక్కాయ*.—సం. విశే. (న్. ఈ. న్.) 1. అవయవములుగలది; 2. ముఖ్యుఁడు. (ఈకారాంతమైనప్పుడు అంగినీ అనిరూపము. ఇట్లు తక్కినచోట్లను గ్రహించునది.)

అంగిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చోలము, రవిక; 2. చొక్కాయ.

అంగిటిముల్లు. దే. వి. కుత్తుకలోపలఁగలిగెడు రోగవిశేషము, గళాంకురము.

అంగిలి. దే. వి. లోకుత్తుక, అంతర్గళము.

అంగిలిగుంట. ద్వి. వి. గళగర్తము, వావిక. "క. మింటికినిమ్ముగ నంగిలి, గుంట దనరనోరుదెఱచికొని యున్ముఖుఁడై." (ఈ పద్యము మొదటి సగమునకు చూ. కుంటుపడు మూడవయర్థము కడ.) రామా. ౭, ఆ.

అంగీ. వై. వి. మోఁకాళ్లదాఁకజాలుగలచొక్కాయి*.

అంగీకరించు. సం. స. క్రి. సమ్మతించు, ఇయ్యకొను.

అంగీకారము. సం. వి. అ. పుం. సమ్మతి, ఇయ్యకోలు.

అంగీకృతము. సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది, ఇయ్యకొనఁబడినది.

అంగు. దే. వి. 1. అందము; "క. బంగారుఁదీవెయుంబలె, నంగునఁబసుపాలఁతిమేన." య. ౪, ఆ.—2. విధము. "ఆయొకిమానితోడనే యంగునమాటలాడితి." రసి. ౫, ఆ.

అంగుటము. వై. వి. బొటనవ్రేలు, అంగుష్ఠము. "వ. తనయంగుటంబువ్రేలంగీటిన." సం. "అంగుష్ఠాగ్రేణరాజేంద్ర స్వాంగుష్ఠస్తాడితోభవత్." భార. శల్య. ౨, ఆ.

అంగుడుదుడిపి. దే. విశే. అక్కడిమాటలు ఇక్కడ ఇక్కడిమాటలు అక్కడ చెప్పెడువాఁడు, తంటలమారి.

అంగుళము. సం. వి. అ. పుం. 1. ఆఱుయవబీజముల **ప్రమాణము, వ్రేలు; 2. బొటనవ్రేలు.**

అంగుళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. వ్రేలు; 2. తొండముచివర.
అంగుళిత్రము. సం. వి. అ. న. హస్తకవచము, అత్తెము.
అంగుళిత్రాణము. సం. వి. అ. న.——పై.——
అంగుళిముద్ర. సం. వి. ఆ. స్త్రీ. ముద్దుటుంగరము.
అంగుళీమానము. సం. వి. అ. న. జేన మూర మొదలగు కొలత.
అంగుళీయకము. సం. వి. అ. న. ఉ్రికె, ఉంగరము.
అంగుష్ఠము. సం. వి. అ. పుం. 1. బొటనవ్రేలు; 2. అంగుళము.
అంగూరు. దే. వి. ద్రాక్షావిశేషము?.
అంఘ్రి. సం. వి. ఇ. పుం. 1. కాలు; 2. వేరు.
అంఘ్రిపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. కోలపొన్న?.
అచలము. సం. వి. అ. పుం. పల్లనము, కొంగు.
అంచించు. దే. అ. క్రి. ఫలపరిమితి నూహించు. "క. పంచత్కాశీనగరీ, పంచక్రోశావనీ నిభాగస్థలిపైఁ, బంచత్వమొందు జనులకు, నంచించి యనుగ్రహించునఁట యమ్మనువుల్" భల్లా. ౨, ఆ.
అంచితము. సం. విశ. (అ. ఆ. అ.) పూజింపఁబడినది.
అంచియ. దే. వి. పత్రికలులోనగువాని మోచుకొనిపోయెడుజనులను బండ్లులోనగునవియును మార్గమున నక్కడక్కడ నిలిచెడు ఘట్టము.
అంచె. దే. వి. 1. అంచియ. "వ. అంచె లంచెలం బంచతాపతిత చమర సృమర కిటి హరిణ రురు మహిష పృషదంశ గోధికా శశ పిశితఖండంబులొండొండయువ్వెత్తుగా నాకుఁ బొత్తరలంగట్టియు." స్వా. ర, ఆ.—2. బ. వరుస. "ఉ. అంచెలుగట్టికాళ్లతోడుసై చననీవుగదమ్మప్రోదిరా, యంచలు." స్వా. ౫, ఆ.
అంచె. వై. వి. తూఁడుదిండి, తెలిపిట్ట, హంస.
అంచెన. దే. వి. ఫలపరిమితినూహించుట.
అంచెనదారుఁడు. ద్వ. వి. ఫలపరిమితినూహించువాఁడు.
అంచెపదము. వై. వి. వ్రాతయందుతప్పుగలచోనుంచెడు హంసపాదాకారమైనగురుతు, హంసపాదము. "క. తెలియుటకందంచపదము తిరముగనిలిపెన్." ఆము. ౫, ఆ.
అంచెయాన. వై. వి. హంసవంటి నడగల ఆఁడుది "మత్త. అంచయానవరించువేళ." రుక్మాం. ర, ఆ.
అంచెరవుతు. వై. వి. తమ్మిచూలి, నలువ, బ్రహ్మ.
అంచెల. దే. వి. ప్రక్క, పార్శ్వము. "ద్వి. జాళువాగిండియంచలదాల్చికుఁడు." విష్ణు. ఉ. ర, ఆ.
అంచెలము. దే. వి. అచ్చలము, ఆగ్రహము. "ద్వి. పంచెఁదామెత్తుక పక్షులుదివికి, నంచలంబున నేగియందుండిపలికె." నళ. 3, భా. (ఇది బిందుయుక్తముగా నీ గ్రంథమునందుమాత్రమే కనఁబడుచున్నది.)
అంచె. యు. దే. ప్రే. 1. పుచ్చు. (చూ. అనుచు.) 2. ఆజ్ఞాపించు. (అనుచుయొక్క రూపాంతరము.) "పార్థననుం దగనంచిపుచ్చవే." భార. అశ్వ. ౧, ఆ. "ఇత్తెఅంగుచె, ప్పిననిను ధర్మనందనుఁడు ప్రీతిగనందులకంచిపుచ్చు." భార. అశ్వ. 3, ఆ.—వి. విధము. "క. అంచు మరుత్తునికథవిని, పించినమునితోడజనన భీరువులకునే, యంచునవిహపరములసి, ద్ధించునను చనడుగనయ్యుధిష్ఠిరుతోడన్." జై. 3, ఆ.—వై. 1. ఓర*; 2. తుద*; "ఈయంచుము, ట్టనిసింగారములేమి." పాంచా. ర, ఆ.— 3. బండికంటియాకు*; "వ. పంద్రెండంచులు నాలుకమ్ములు మూడుతోలులుంగలిగి." సం. "యస్యైకంచక్రంద్వాదశారంషణ్నేమిత్రినాభి." భాగ. ౫, స్కం. — 4. చూచుకము* "అంచులఁజేతనప్పళించి." క్షేత్రయ.
అంచెలవాఁడు. దే. వి. చిత్తరువువ్రాయువాఁడు, చిత్రకారుఁడు.
అంజన. సం. వి. ఆ. స్త్రీ. 1. హనుమంతునితల్లి; 2. ఉత్తరపుదిక్కునందలి యాఁడేనుఁగు. అ. న. ము. 1. కాటుక; 2. రసాంజనము; 3. సౌవీరము. పుం. 1. పడమటిదిక్కునందలి యేనుఁగు; 2. బల్లి.
అంజనకేశి. సం. వి. ఈ. స్త్రీ. నళియను గంధద్రవ్యము.
అంజనావతి. సం. వి. ఈ. స్త్రీ. ఈశాన్యపుదిక్కునందలి యాఁడేనుఁగు.
అంజలి. సం. వి. అ. పుం. 1. చేమోడుపు; 2. దోసిలి; 3. అభినయహస్తవిశేషము. (బొటనవ్రేలు వంచి చూపుడువ్రేలి మొదటఁగూర్చి తక్కిన వ్రేళ్లుచాఁచిన రెండుచేతులను గూర్చిపట్టినది.)
అంజలికారిక. సం. వి. ఆ. స్త్రీ. లేప్యమయస్త్రీ.

అంజి. దే. వి. బాలికాక్రీడావిశేషము. "క. సరిలే నియంజిసొగటూ, లరుదగుజూదంబుసెత్తెమచ్చ నగఁడ్లుఁక్, దిరమగునోమనగుంటలు, సరసత మెయి నాడుచున్న సతులం గనియెన్." భో. ౫, ఆ.

అంజిక. దే. వి. వెఱపు, భయము. "ద్వి. ఆంజనేయుఁడభిక్షుకాకృతినిటకు, నంజికమీఁచందమర యవచ్చితివి." రా. కిష్కిం, కాం.

అంజె. దే. వి. 1. అడుగు, పాదము. "సీ. అటకెండుమూడంజలరుగునప్పుడకాళ్లఁ బంకజాక్షికిఁ దొట్రుపాటుగదిరె." స్వా. ౩, ఆ.

అంజెమెడపట్టు. దే. వి. మల్లబంధవిశేషము.

అంజెలిగుంజెలి. దే. విణ. గాసినొందినది. "ద్వి. తొండంబుచేపట్టి త్రోచిరాఁదిగిచి, యంజలిగుంజలి యార్చిమైవెంచి, భంజించుచును." (అంజలిగుంజలియార్చి-అంజలిగుంజలిగా నాడించియనియర్థము.) భాగ. ౪, స్కం.

అంజొయించు. దే. అ. క్రి. సందేహించు.

అంజొ. దే. అ. క్రి. భయపడు. "రగడ. అంజదదియె లదేటికననేమఱచె మఱచెదమే మనంబున." పా. ౪, ఆ.

అంట. దే. వి. 1. అనుట; 2. అడ; "సీ. కలయంగ నంటలుగట్టి మూఁపునఁ బ్రేలు నిడుపెన్నెలులు కెంజడలుగాఁగ." అచ్చ. సుం, కాం.—3. కుట్టుడాను; 4. బ. గుంపు. "ఉ. అంటలుగట్టిచెక్కులసునాంద్రును బిడ్డలు కూరగోయఁబోఁ, గంటకముల్ పదాబ్జములఁ గాఁడనుదర్చన నొప్పిఁ గూయిడన్, గంటికినిద్రగాన కొడుఁగంబడి వేఁగడ మిందునొక్కమా, కంటయుకాదు నీవు పడుసట్టియవస్థ వచింపశక్యమే." ఆము. ౩, ఆ.

అంటగు. దే. అ. క్రి. బహిష్టుయగు.

అంటపిల్లు. దే. అ. క్రి. చేరు. "క. సేలకునల్లేడుపాడవునఁ, గ్రాలుచుమును మెఱయుగురుని రథగక్రములు, కన్నెలంబునసమరజయ, శ్రీలోపము దెలియనంటపిలఁబడియెన్నృపా." భార. ద్రో. ౫, ఆ. "వ. అరదంబు లరదంబులతో నంటపిల నడుచుచు." ఉ, హ. ౪, ఆ.

అంటి. దే. వి. అరఁటి కదళి. "సీ. అంటులు ఫణి పేము లభ్రంబు కుడి రావిగాకు సైకత మంటు లటెనుదొనలు." రుక్మాం. ౧, ఆ.

అంటించు. దే. స. క్రి. 1. (తేలు) కుట్టు; 2. అంటుధాతువునకు ప్రేరణము, అంటఁజేయు

అంటిస. దే. వి. 1. తృణవిశేషము; 2. తొడుసు

అంటు. దే. స. క్రి. 1. తాఁకు; 2. (నూనె) రాచు. "సంపెంగనూనె యంటిరి." కళా. ౭, ఆ.—వి. 1. స్పర్శము; "ద్వి. ఈనీచమతి నన్ను నిటఁజెచ్చిపోట, వీనియంటునకేను వేఁగుచుండుదును." రా. సుం, కాం.—2. అంటరానివస్తువుయొక్క స్పర్శము; 3. కూడిక; "శిలతోడ నంటువాసెహయంబు." జై. ౪, ఆ.—4. స్నేహము; "మ. అయ్యేటిశో, భనముక్తావళులన్న నన్నదినవాప్రంబన్నగోరంతయం, టునునొక్కింతముఖానురాగమునుబూనున్." వసు. ౩, ఆ.—5. ఆశౌచము; 6. ముట్టు; 7. బ. చెట్టుగుటకుఁజెట్టు నుండివంచి పాఁతునట్టి కొమ్మ; 8. చెట్టునుండి కొమ్మలోనగువాని వంచి పాతి పైరుచేసినచెట్టు. "సీ. నవకల్పలతికలీనగముపెట్టిఁగలయంట్లొత్తిపాఱినయంటులొక్కొ." మార్క. ౧ ఆ.

అంటుకత్తియ. ద్వి. వి. ప్రియురాలు. (రూ, అంటుకత్తె.)

అంటుకాఁడు. దే. వి. ప్రియుఁడు. "ఆటుపలెనంటుకాఁడుచనినంత." శశాం. ౪, ఆ.

అంటుకొనిపోవు. దే. స. క్రి. అపహరించికొనిపోవు.

అంటుజోడు. దే. వి. అంటుపోఁగులజత.

అంటునూనె. ద్వి. వి. తలంటుకొను నూఁచినూనె. (మొదటిరూపము అంటునూనియ. "సీ. ఆపాదమస్తంబు నంటునూనియఁగాఁచి నయముగాను ద్వర్తనంబొనర్చు." పాండు. ౨, ఆ.)

అంటుపడు. ద్వి. అ. క్రి. అశుచియగు.

అంటుపూస. దే. వి. ముత్తెపుఁజిప్పయందంటిన ముత్తెము.

అంటుపేను. దే. వి. ఒకదినుసు పేను.

అంటుపోఁగులు. దే. వి. బ. చెవినంటియుండెడి పురుషుల కర్ణభూషణము.

అంటుమెడ. దే. వి. అణఁగినమెడ.

అంటుతాయి. దే.వి. సూదంటుతాయి, అయస్కాంతము. "ద్వి. ఇనుమంటుతాతికి నెగసిన భంగి, ననయంబునాపాది మారిపోర్చికడలు." భాగ. ౭, స్కం.

అంట్రెంత. దే. వి. తృణవిశేషము, అంటిసి.

అంట్లు. దే. వి. బ. 1. వండికడుగని పాత్రములు; 2. అంటులు; 3. అంటుపేలు. (చూ. తూరు పెత్తు.)

అండ. దే. వి. 1. సమీపము; "అ, య్యండనిల్చి యపట్టె నప్పు శివాళి యూళల." స్వా. ౪, ఆ. —2. ఆశ్రయము; "క. గుండియజల్లనమదిలో, నిండుకొనినభీతి నావినిర్మలచిత్తుం, డుండకనలు గడలకున, య్యండవిడిచి పఱవఁదలఁచెవా సము యమునకొ." శేష. ౨, ఆ. — 3. వెనుక. "సీ. దుని మొనర్చు, చుండుము మేము నీయండనపఱ సెంచి యమ్ముక్కొజోడీసక యుక్కడంచి." అచ్చ. కిష్కిం, కాం.

అండకోశము. సం. వి. అ. పుం. ముష్కము.

అండగొట్టు. దే. అ. క్రి. (అండ+కొట్టు.) తెడవము, ఆలస్యముచేయు. "వ. అమ్మహాత్ముమీఁదిచాయం జనఁజూచి యండగొట్టుచు నిలుచుటయు." ఐర. ౧, ఆ.

అండగొను. దే. అ. క్రి. (అండ+కొను.) ఆలస్యము చేయు. "సీ. ఇన్నిరోదురాచాయని హీనశక్త్య. నచయుని స్నేమిచెప్పు నాకుచితవృత్తి, నిచ్చిరా జ్యసుక్రమ్మఁబుచ్చుకొనఁగ, దలఁచి నీవండగొ నిరుడునిలిచియి చటు." నార్త. ౧, ఆ.—స. క్రి. ఆశ్రయించు. "ఈ, తనినొకభంగినండగొని త్యాదుజావునకు." భార. ఉద్యో. ౪, ఆ.

అండజ. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి. అ. పుం. ము. 1. పక్షి; 2. పాము; 3. చేప; 4. తొండ.

అండనము. సం. వి. అ. న. బెత్తములోనగువాని చేఁ జేయఁబడిన కేడెము, అడ్డనము.

అండము. సం. వి. అ. న. 1. గుడ్డు; 2. ముష్కము.

అండా. దే. వి. లోహకటాహము, కొప్పెర.

అండి. దే. వి. లోహపాత్రవిశేషము.

అండియ. దే. వి. వసంతములాడెడుక్రోవి, శృంగ ము. (చూ. అండె.)

అండియము. దే. వి. ఎద్దుమొదలగువానిమీఁది యొక పార్శ్వపుభారము, అంకియము.

అండీ. దే. వి. లోహపాత్రవిశేషము.

అండె. దే. వి. వసంతములాడెడుక్రోవి, శృంగము. "గీ. కువలయంబునబుట్టుట కొమ్మునాఁగ, నండె యనఁగ వసంతంబు లాడునట్టి, కొమ్మునకుఁ బేళ్లు." దేశ్యవానార్థకోశము.

అండెము. దే. వి. ఎద్దుమొదలగువానిమీఁది యొక పార్శ్వపుభారము, అంకెము.

అంత. వై. స. 1. సర్వము; (అంతవృత్తాంతంబును విని.)—2. ఆకాలంది*; "ఎ, గీ. నీయోగవిభవ, మింతయంతనిపొగడనేనెంతదాన." కళా. ౨, ఆ.— 3. ఆయుద్దేశ్యపుకాలంది*. "క. తెగునే, యనుభావ్య మెంతయంతయు, ననుభవమునఁగాక." కళా. ౩, ఆ. (అంత ఇంతశబ్దములు ప్రథమేతరవిభక్తితోనున్నపుడు తఱుచుగా ఆ ఈ అనుశబ్దములయొక్క యర్థము నిచ్చుచున్నవి.) "అంతఁగడచినదుఃఖంబు లనుభవింపఁ, గలవె లోకంబునకికఁ గమలనాథ." (అంతశబ్దమిక్కడజాత్యేకవచనము.) "అంతతోడ సెల్లయాపద లునుదీఱు." "క. అంతిపురముచుట్టికెకం, బెంతయుఁగీడంతకంబె సెగ్గుతదీయా, పాంతచరకు ప్రవాహన, నంతొదులతోడిపొందు కలిమిభటునకుకొ." "వాసుదేవుండు రేపకడవచ్చు, అంతకుమున్నయింతయుఁ గావింపవలయు." ఇత్యాదులు. మరియు "అట్లుచేసిడనంతకు నీయందయుండనిమ్ము." "క. కదునెండయొక్కనంతకు, నుడుగక యచ్చనుపనిచి యుగ్రాటవిలో, విడిసె." ఇత్యాదులయందు అంతకుకొ అనఁగా అంతవఱకు అని యర్థము. "సీ. రాణివాసపుఁ జామరగ్రాహిణులుకూడ నరుగుదెంచి తమంత నరుగుచుండె." ఇక్కడ తనంతికొ అనఁగా తమంతటట అని స్వేచ్ఛను తెలుపుచున్నది.)—వి. (దుర్గాంతము) అప్పుడు*. "వ. నలుండు... ప్రమదావనంబున నుండునంత." భార. ఆర. ౨, ఆ. "అప్పలుకుకొ చెవిం బడినయంతన దిగ్గున లేచి." కళా. ౨, ఆ. (అంతకంతకుకొ అప్పటప్పటికి.) ఇది ఎప్పుడును ఎల్లకొ అను శబ్దము లవంటిది.—అవ. కొలందని దెలిపెడి*. (ఇసుమంత, కాసంత ఇత్యాదులు.)—ద్ర. అనంతరము.

అంతంత. వై. ద్ర. (అంత+అంత.) కొంతదూర మున*. "నెచ్చెలిపిందునఁ, తంతనిలువఁబనిచి." భార. విరా. ౧, ఆ. "ఒక్కప్రొవుగట్టి, వేర యంలంతనుండిరి గారవమున." భార. ఉద్యో. ౩, ఆ.

అంతఃకరణము. సం. వి. అ. న. లోపలి యింద్రియము. (అంతఃకరణచతుష్టయము=మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము.)

అంతఃపురము. సం. వి. అ. న. రాణివాసపు స్త్రీలుండెడుచోటు, అంతిపురము.
అంతఃపురి. సం. వి. ఈ. స్త్రీ. అంతఃపురము, అంతిపురి.
అంతకము. వై. వి. అంతు, మొత్తము*.
అంతకుఁడు. సం. వి. అ. పుం. యముఁడు, జముఁడు.
అంతట. వై. ద్ర. అంత, అనంతరము.
అంతము. సం. వి. అ. న. స్వభావము. పుం, న. 1. తుద; 2. నిశ్చయము. పుం. చావు. విశే. 1. రమ్యము; 2. సమీపము.
అంతరంగము. సం. వి. అ. న. హృదయము, ఉల్లము.
అంతరదామర. మి. గ్రా. వి. (అంతరము+తామర.) నాఁచుపగ, జలవల్లి.
అంతరపల్లటీ. మి. గ్రా. వి. (అంతరము+పల్లటీ.) ఒకదినుసు పావురాయి.
అంతరము. సం. వి. అ. న. 1. భేదము; 2. తెఱపి; 3. నడిమిచోటు; 4. మఱుఁగు; 5. మేర; 6. వెలుపల; 7. సందు; 8. సమయము. పుం. 1. కట్టుఁగోక; 2. పరమాత్మ. విశే. 1. తనది; 2. అన్యము; 3. వెలుపలిది; 4. సమానము.
అంతరాయము. సం. వి. అ. పుం. విఘ్నము, పనిచెఱుపు.
అంతరాళము. సం. వి. అ. న. 1. ఎల్లదిక్కులకు నడిమిచోటు; 2. నడిమిచోటు.
అంతరించే. సం. అ. క్రి. 1. చచ్చు; "ఎ, గీ. స్నానమర్దనవేళలమేనిచర్మ, మదరువాఁడైదువెలలకు నంతరించు." జై. ౬, ఆ. — 2. చెడు. "కన్యకావ్రతమంతరించినసెట్లుమ, జనకునింటికిఁబోవనేర్తు." భార. ఆది. 3, ఆ. — స. క్రి. కడచు. "బహుదేశములంతరించుచుఁ." జై. ౫, ఆ.
అంతరిక్షము. సం. వి. అ. న. ఆకాశము, మిన్ను. (రూ. అంతరీక్షము.)
అంతరీపము. సం. వి. అ. న. నీటినడిమిదిబ్బ, ద్వీపము.
అంతరీయము. సం. వి. అ. న. పరిధానము, కట్టుఁగోక.
అంతరువు. వై. వి. 1. తారతమ్యము; "పెద్దపిన్నయం, తరువులెఱింగి." విజ. ౧, ఆ.—2. మఱుఁగుచోటు. "క. అరుగుసెపిసంతిపురమున, నరవిరిపాన్పుపయినొఱగి యావలధరణీ, శ్వరుఁడును నీవలనొకయం, తరువునఁ జిత్రాంగిచెలులుఁదానుండఁగఁ." సా. 3, ఆ.
అంతర్గతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నడుమఁబొందఁబడినది; 2. మఱవఁబడినది.
అంతర్ధ. సం. వి. ఆ. స్త్రీ. తిరోధానము, మఱుఁగు.
అంతర్ధానము. సం. వి. అ. న. మఱుఁగుపాటు.
అంతర్ధి. సం. వి. ఇ. పుం. పిధానము, మఱుఁగు.
అంతర్భూతము. సం. విశే. (అ. ఆ. అ.) లోపల నడఁగినది, అడకము.
అంతర్మనుఁడు. సం. విశే. స్. దుఃఖమునొందిన మనస్సుగలవాఁడు, విమనుఁడు.
అంతర్ముఖుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) బయటికి సంసారివలెఁ గనఁబడుచుండియు లోపల బ్రహ్మజ్ఞానపరిపూర్ణుఁడైనవాఁడు. (ఈకారాంతమైన ప్పుడు రూపము అంతర్ముఖీ. ఇట్లంతట తెలియునది.)
అంతర్యాగము. సం. వి. అ. పుం. మానసికపూజ.
అంతర్యామి. సం. వి. న్. పుం. 1. జీవాత్మ; 2. పరమాత్మ. విశే. లోపలనుండువాఁడు.
అంతర్లాపి. సం. వి. న్. పుం. ఉత్తరములోపల నణఁగియుండునట్లు అడుగునట్టి విషమసమస్య. "క. శ్రీకాంతుని దినమెన్నఁడు, రాకొమరునికెద్ది ప్రియముఱథతిథియెన్నం, డేకొలఁదినన్నమఱుఁగును, ఏకాదశినాడు సప్తమేఁగడియల్." ఇత్యాది.
అంతర్వంశికుఁడు. సం. వి. అ. పుం. అంతఃపురమునకధికారి.
అంతర్వత్ని. సం. వి. ఈ. స్త్రీ. గర్భిణి, చూలాలు.
అంతర్వాణి. సం. విశే. ఇ. శాస్త్రముసెఱిఁగినవాఁడు.
అంతర్హితము. సం. విశే. (అ. ఆ. అ.) మఱుఁగుపడినది.
అంతలపొంతలవాఁడు. ద్వ. వి. దూరపుచుట్టము. "సీ. చనును బరంపరా సంబంధియంతల పొంతలవాఁ డందిపొందినట్టి, వాఁడనంగను." ఆం, భా. ద్వి. మ.
అంతవట్టు. ద్వ. స. (అంత+పట్టు.) 1. అంతయు; "గీ. పుట్టియంతవెన్నప్రొవుగఁబెట్టితిఁ, గడఁగి కడఁగి యొక్క గనపచేర, నంతవట్టుమ్రింగె." హరి. పూ. ౫, ఆ. (అంతవట్టువారు=అందఱు. "ధాత్రీపతులఁదోడు, తెచ్చితి పలువురఁ జచ్చిరంత, వట్టువారును." భార. శల్య. ౨, ఆ.)— 2. అంతమాత్రము. "సీ. ధృతరాష్ట్ర పాండుభూపతులకుమారులు తమలోననీమునసమరము

నకుఁ, దొడఁగిననీవడ్డ పడవైతితగఁజాలు మాను సుల్ గలిగియు మానసీయు, వాక్యుండవయ్యును శక్యసమస్తకార్యుండవనఁ బేర్కొనియును సుపే త్తు, సేసితికురురాజుఁ జెఱుపనతిరిగితి, నిఖిలరా జులఁదదనీకములను, నామమడఁచి తెల్లభూము లుఁబొడయ్యె, నంతపట్టుఫలము ననుభవింపు." భార. స్త్రీ. ౨, ఆ.

అంతశయ్య. సం. వి. ఆ. స్త్రీ. 1 చావు; 2. భూశయ్య; 3. శ్మశానము.

అంతస్తు. వై. వి. 1. మఱుఁగుచోటు; "ఎ, గీ. ఎఱుఁగవలసినయంతస్తుతెల్లఁజూచె. వ. ఇవ్విధంబున సందుగొందు లొక్కొక్క నెపంబునం బరామర్శించి చూచుచు" పర. ౫, ఆ.–2. తొట్టికట్టు*; "ద్వి. అంతఃపురమువాసియల్లననివలి, యంతస్తు నకువచ్చునంతటిలోన" విష్ణు. ఉ. ౪, ఆ.—3. నిలువు*; (రెండంతస్తులయిల్లు.) 4. పరువు*.

అంతస్థ. వ్యా. వి. రహస్యముగానిచ్చు లంచము.

అంతావసాయి. సం. వి. న్. పుం. 1. మంగలవాఁడు; 2. మాలవాఁడు.

అంతిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నాట్యపరిభాషయందు అక్క; 2. శాతలమనెడిమోషధి; 3. ప్రాయ్యి. విణ. సమీపము.

అంతికలు. దే. వి. బ. చాఁపవలెనల్లిన కసవుతడికలు.

అంతిపురము. వై. వి. రాణివాసము, అంతఃపురము.

అంతిపురి. వై. వి. అంతిపురము, అంతఃపురి.

అంతిమము. సం. విణ. (ఆ. ఆ. అ.) 1. కడపటిది; 2. సమీపించినది.

అంతియ. వై. స. అంతమాత్రము. "వ. పదునొకం డువేల యోజనంబుల తనర్పును నంతియపొఁ తునుంగల మందరనగంబు." భార. ఆది. ౨, ఆ.

అంతు. వై. వి. అంతకము, మొత్తము*.

అంతే. వై. స. అంతియ*, (రూ.) అంతే.

అంతేవాసి. సం. వి. న్. పుం. 1. శిష్యుఁడు; 2. మాలవాఁడు. విణ. సమీపముననున్నవాఁడు.

అంత్యజుఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు, మాల.

అంత్యము. సం. వి. ఆ. పుం. తుంగ౹. విణ. 1. అధమము; 2. కడపటిది.

అంత్రము. సం. వి. అ. న. ఆంత్రము, ప్రేగు.

అందంద. వై. అవ్య. మఱిమఱి. "ఎ. ముకుందునకు నందందమ్రొక్కుచు." లక్ష్మీ. ౧, ఆ. "గీ. అందంద, పాదలుశోకవహ్నిఁ బొగిలిపొగిలి." వై. ౭,ఆ.

అందంబుగూడుకొను. దే. అ. క్రి. (అందంబు+కూడుకొను.) కలసికొను. "వ. మీఁదఁగార్యంబుగ లమాపు వినంగాదనం బనిలేదని యందంబుగూడుకొని ఛందోనువర్తనపరుండై." ఆము. ౬, ఆ.

అందకత్తియ. వై. విణ. (అందము+కత్తియ.) సౌందర్యవతి, (రూ.) అందకత్తె.

అందగాఁడు. ద్వ. విణ. (అందము+కాఁడు.) సౌందర్యవంతుఁడు.

అందగించు. వై. అ. క్రి. అందపడు, రమ్యమగు.

అందదుకు. దే. విణ. (అదుకు+అదుకు.) 1. మిక్కిలి యదుకుకలది. "మ. రాక్షసాం, గనచేనందదు కైనయయ్యొడలు ప్రక్కల్వాపెదంగ్రమ్మఱన్." హరి. ఉ. ౧, ఆ.—2. సంపూర్ణముకానిది. "క. అందదుకుపాటపాడుచు." చంద్ర.

అందనుక. ద్వ. ద్ర. (అంత+దనుక.) అందాఁక.

అందపడు. వై. అ. క్రి. (అందము+పడు.) రమ్యమగు. (ప్రే. అందపఱచు.)

అందము. వై. వి. చక్కఁదనము, సౌందర్యము.

అందఱు. వై. స. (అంత+వారు.) 1. అంతశబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనరూపము, ఎల్లవారు. (సమస్తపురుషులు. సమస్తస్త్రీలు. సమస్తస్త్రీపురుషులు.) 2. అంతసంఖ్యగలవారు.

అందలము. వై. వి. 1. పార్శ్వములమఱుఁగులేనిపల్లకి, ఆందోళము. "సీ. పొందుగానందలంబులు పల్లకీలుదక్షతనాయితముసేయు శైబికులును." కళా. ౮, ఆ.—2. బ. బాలక్రీడావిశేషము*. "సీ. కోలక్రోఁతులు బిల్లగోల్లు దూరనఁగోల లందలంబులు మఱి కుందికాళ్లు." వి, పు. ౭, ఆ.

అందాఁక. ద్వ. ద్ర. (అంత+దాఁక.) అంతపర్యంతము.

అందిక. దే. విణ. సమీపము. "చ. నిల్చిరో, య్యన మిథిలాపురంబునకు నందికయౌ ముని పల్లెనా నిశన్." అధ్యా. బాల, కాం.

అందిపొందినవాఁడు. దే. వి. దూరపుచుట్టము. "సీ. చనునుబరంపరాసంబంధి యంతలపొంతలవాఁ డందిపొందినట్టి, వాఁడనంగను." ఆం,భా. ద్వి.మ.

అందియ. వై. వి. స్త్రీలుకాళ్లనుధరించెడు భూషావిశేషము, అందుకము.

అందు. దే. స. క్రి. 1. కైకొను, గ్రహించు; "క. ప్రీతి వినోదించుచున, బ్భూతలపతిమధుర నీరపూర్ణచషకము, వ్వాతికినిచ్చిననందక, యాత

నిదెసఁజూడకుండెనందఱుఁజూడక." మార్క. ౫, ఆ.—2. పొందు. "గీ. నీవును, నేనుఁజనిని దర్పనిష్టలీల, నందుదయమ్ము గాకులోగ్రవనంబుల, కరుగనేల యిడుమ లందనేల." భార. ఆర. ౨, ఆ.—ద్ర. అచ్చోట. "అందులేఁడు." "అందుఁబోదము." మొ.—అవ. ఒక ప్రత్యయము.

అందుకము. సం. వి. అ. పుం. 1. అందె; 2. ఏనుఁగుసంకెల; 3. సంకెల.

అందుకొను. దే. స. క్రి. కైకొను, గ్రహించు.

అందుకోలు. దే. వి. అందుకొనుట. విశ. అతిసమీపము.

అందుగు. దే. వి. అందువు, సల్లకి.

అందుపాటు. దే. విశ. సమీపము. "ద్వి. రథము, నందుపాటుగఁబోలుమను మఁదోలించి." హరిశ్చ. ౧, భా.

అందుబడి. దే. విశ. 1. ప్రాప్తము; (ఆసొమ్ము నీకు అందుబడియైనదా?) 2. సమీపము.

అందులకు. దే. ద్ర. 1. అచ్చోటికి; "అందులకుం బోదము." భార. ఆది. ౭, ఆ.—2. దానికి. "నీవందులకేలపోయెదు ముందఱనివృత్తంబయ్యె." భార. ఆర. ౨, ఆ.

అందువు. ఉభ. దే. వి. అందుగు. సం. ఈ. స్త్రీ. 1. అందియ; 2. ఏనుఁగుకాలుకట్టెడుగొలుసు, బారి.

అందె. వై. వి. అందియ.

అందొలు. వై. స. అందలుయొక్క రూపాంతరము. "క. భీమునకునం, దొలుగిడ్వడఁదొడఁగిరుద్ధతులు రాజసుతుల్." భార. ఆది. ౫, ఆ.

అంధకరిపువు. సం. వి. ఉ. పుం. శివుఁడు, ముక్కంటి.

అంధకారము. సం. వి. అ. పుం. ధ్వాంతము, చీఁకటి.

అంధకుఁడు. సం. విశ. (అ. ఈ. అ.) గ్రుడ్డివాఁడు.

అంధకూపము. సం. వి. అ. పుం. పాడునుయ్యి.

అంధతమసము. సం. వి. అ. న. గాఢాంధకారము, చిమ్మచీఁకటి, (రూ.) అంధాతమసము.

అంధము. సం. వి. అ. న. చీఁకటి. విశ. గ్రుడ్డిది.

అంధస్సు. సం. వి. స్. న. అన్నము, వంటకము.

అంధిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చీఁకటి; 2. ఒక జూదము.

అంధుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) అంధకుఁడు.

అంధువు. సం. వి. ఉ. పుం. కూపము, నుయ్యి.

అంధ్రము. సం. వి. అ. పుం. తెలుఁగుదేశము.

అంపకము. దే. వి. అంపుట, ప్రేషణము.

అంపకాఁడు. ద్వ. విశ. (అమ్ము+కాఁడు.) 1. విల్లు చేతఁబట్టినవాఁడు, ధానుష్కుఁడు; (అస్త్రిశబ్దము వంటిది.) 2. గురితప్పక అమ్ము వేయువాఁడు, కృతహస్తుఁడు. "గీ. హదనువచ్చుదాఁక నపరాధి వైరోష, మాఁగిహదనుగన్న నడఁపవలయు, లక్ష్యసిద్ధిదాఁకలావునశరమాఁగి, కాఁడవిడుచునంపకాఁడునోలె." ఆము. ౪, ఆ.

అంపకోల. ద్వ. వి. (అమ్ము+కోల.) అమ్ము, బాణము.

అంపఱ. ద్వ. వి. (అమ్ము+పఱ.) బాణసమూహము. "క. తఱుచుగఁబఱపెఁగడిదియం, పఱ." హరి. ఉ. ౧, ఆ. (చూ. పఱ.)

అంపాచోరము. వై. వి. జలప్రవాహము. "క. సంపాదితశంపావలిఁ, బెంపారినమేఘచయముష్పైవియునభముం, గంపింపఁగబెట్టుఱుముచు, నంపాచారంపువాన లప్పుడుకురిసెన్." వి. పు. ౭, ఆ.

అంపియ. దే. వి. చింపిగుడ్డ, పటచ్చరము. (చూ. అంపె.)

అంపు. దే. స. క్రి. 1. ఆజ్ఞాపించు; 2. పుచ్చు. (చూ. అంచు.) వి. ఉత్సవవిశేషము. "ఎ. గీ. తద్విశేషంబులొప్పఁదేవ, తంతుసాకనంపుజాతరకొలువన." ఆం, భా. ప్ర. నా.

అంపుదోడు. దే. విశ. (అంపు+తోడు.) ప్రయాణమైపోవువారికి తోడుగా అంపఁబడువాఁడు.

అంపె. దే. వి. అంపియ. "అంపెలుగట్టి కేలసొక, యష్టిధరించి." ద్వా. ౧౦, ఆ.

అంబ. సం. వి. ఆ. స్త్రీ. 1. అమ్మ; 2. కాశిరాజు కూఁతురు; 3. చేఁతిసొరకాయ; 4. పులిచింతకాయ. (అంబాత్రయము=జ్ఞానాంబ, భ్రమరాంబ, మూకాంబ.)

అంబకము. సం. వి. అ. న. 1. కన్ను; 2. బాణము.

అంబకళము. దే. వి. 1. ఒకదినుసుజావ; "అంబకళంబులతోడ రసావళులతోడ." కాశీ. ౭, ఆ. 2. అంబలి.

అంబటిజోరిగాఁడు. దే. వి. పక్షివిశేషము. "కాకియంబటిజోరిగాఁడు మాఁగ." హంస. 3, ఆ.

అంబరము. సం. వి. అ. న. 1. ఆకాశము; 2. వస్త్రము; 3. వ్యసనము; 4. సుగంధద్రవ్యము.

అంబరీషము. సం. వి. అ. న. 1. యుద్ధము; 2. వేపుడుచట్టి. పుం. 1. అంబాళముకాయ; 2. గుఱ్ఱపుపిల్ల; 3. నరకవిశేషము; 4. పశ్చాత్తాపము.

అంబరీషుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొకరాజు; 2. శివుఁడు; 3. సూర్యుఁడు.

అంబరు. వై. వి. సుగంధద్రవ్యము. "గీ. చారుశ్రీగంధ మగరు కేసరి కదంబ, మంబరు పునుంగు జవ్వాది హరిణమదము, బుక్క యత్తరు గోవగం బూరబోలు, చట్టకలపంబుపన్నీటఁ జాఁదిపూసి." హంస. ౫, ఆ.

అంబలి. దే. వి. 1. పిండియునూకలుచేర్చి అనుకుగావండినది; 2. అంబకళము. "చ. తెలినులివెచ్చయోగిరముఁ దీయని చేరులఁ దిమ్మనంబులక్, బలుచనియంబళుల్ చెఱకుఁబాలెడనీళ్లు రసావళుల్ ఫలం, బులును సుగంధశీతజలముల్ ఎడపిం దెలునీరుచల్లయుల్, వెలయఁగఁబెట్టుభోజనము వేసవిఁజందనచర్చమున్నుగక్." ఆము. ౧, ఆ.

అంబష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. అడవిమొల్లకి; 2. చిఱుబొద్దికి; 3. పులిచింతకి. అ. పుం. ము. ఒకానొకదేశము. 4. బరుసడ్డసరముకి.

అంబష్ఠుఁడు. సం. వి. అ. పుం. మంగలవాఁడు.

అంబారము. దే. వి. ధాన్యరాశి, అంబారు.

అంబారి. దే. వి. ఏనుఁగుమీఁదిపీఠము, చవుడోలు.

అంబారు. దే. వి. అంబారము.

అంబారుపిడుఙో. దే. వి. పశువులమేనవంటికొని రక్తముపీల్చెడి జంతువిశేషము.

అంబాళము. వై. వి. ఆమ్రాతకముకి.

అంబిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి; 2. ధృతరాష్ట్రునితల్లి; 3. తల్లి; 4. మేనత్త.

అంబు. వై. వి. 1. అమ్ము, బాణము. (చూ. బుజె.) 2. మేదరవాని అమ్మువంటి యొక యినుపకోల ముట్టు.

అంబుజము. సం. వి. అ. న. తామర. పుం. 1. ఎఱ్ఱగన్నేరుకి; 2. వానకోయిల.

అంబుదము. సం. వి. అ. పుం. మేఘము, మబ్బు.

అంబుభృత్తు. సం. వి. త్. పుం.——పై.——

అంబువాహిని. సం. వి. ఈ. స్త్రీ. ఎత్తుడునీరుపోయుటకైతోలిచికాలువమొదట నుంచెడు తాటిమ్రానులోనగునది, దోనె.

అంబువు. సం. వి. ఉ. న. ఉదకము, నీరు.

అంబువేతసము. సం. వి. అ. పుం. నీరుప్రబ్బకి.

అంబూకృతము. సం. విశే. (అ. ఆ. అ.) తుంపరకలది. (మాట.)

అంబే. వై. వి. ఆవులదూడలకూఁత. "అఱ్ఱులెత్తి యంబేయని యఱచుచు." వి, పు. ౭, ఆ. "ఉ. ఆయతరీతిఁదద్ధ్వని రసాయనమైచెవిసోఁకనప్పుడం, బేయనుచుక్ బ్రతిస్వనము పెల్లుగఁజూపుచుఁ బాతిధేనువుల్, డాయఁగఁబోయి వేడుకనెడల్ కదలించుచువాలమార్చుచుక్, బాయకగుప్పుచుంగుడిచె బాలవృషంబునిజాంశదుగ్ధముల్." భో. ౬, ఆ.

అంబేద. దే. విశే. (అంబే+పేద.) దిట్టతనముఁలేనివాఁడు, అధృష్టుఁడు. "ఉ. వేదులుపల్కినన్నుదర వ్రేయఁగఁజూచెద విఁదు నంతయం, బేదలుతేరు." పద్మ. ౩, ఆ.

అంభ. సం. వి. ఆ. స్త్రీ. ఆవుకూఁత, అంబే. "ఉ. గోవులెల్లనం, భాయనిచీరిహుమ్మనుచుఁ బైపడిమూర్ఛనిపంచితిల్లె." భాగ. ౧౦, స్కం. పూ.

అంభస్సు. సం. వి. స్. న. జలము, నీరు.

అంభోజము. సం. వి. అ. న. కమలము, తామర.

అంభోధి. సం. వి. ఇ. పుం. సముద్రము, కడలి.

అంభోరుహము. సం. వి. అ. న. పద్మము, తామర.

అంశకుఁడు. సం. వి. అ. పుం. పాలికాఁడు, దాయ.

అంశము. సం. వి. అ. పుం. 1. పాలు; 2. వంతు.

అంశుకము. సం. వి. అ. న. 1. ఉత్తరీయము; 2. సన్నవస్త్రము; 3. వస్త్రము.

అంశుమంతుఁడు. సం. వి. త్. పుం. 1. సూర్యుఁడు; 2. ఒకానొకరాజు. విశే. ధనవంతుఁడు.

అంశుమతి. సం. వి. ఈ. స్త్రీ. ముయ్యాకుపొన్నకి.

అంశుమత్ఫల. సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటికి.

అంశుమాలి. సం. వి. న్. పుం. సూర్యుఁడు, వెలుఁగుఱేఁడు.

అంశువు. సం. వి. ఉ. పుం. 1. కాంతి; 2. కిరణము.

అంసకూటము. సం. వి. అ. పుం. ఎద్దుమూఁపురము, కకుదము.

అంసము. సం. వి. అ. పుం, న. 1. భుజశిరస్సు, మూఁపు; 2. అంశము.

అంసలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) బలిసినవాఁడు, మాంసలుఁడు.

అంహతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఈవి; 2. తెవులు; 3. విడుపు.

అంహస్సు. సం. వి. స్. న. పాపము, దోషము.

అంట. దే. అవ్య. 1. వృత్తాంతముచెప్పుటను తెలుపును. "క. తామంట తలంపంగఁ దలలంట." భాగ. ౧౦, స్కం. ఉ.—2. మహత్త్వమును తెలుపును. "క. విననురావణుఁడంట రిపుఁ, డానెలకువంబొచ్చిపోదివితంట కయ్యమునం, జేసెత్తురుగాకుండఁగ, వానింజంపితంట తగదె వర్ణనసేయన్." నిర్వ. ౨, ఆ.

అక. వై. వి. 1. అక్క; 2. పూజ్యస్త్రీ*.

అకట. దే. అవ్య. అయ్యో. (రూ.) అకటా.

అకటవికటము. దే. విశే. తాఱుమాఱు. (రూ. అకటావికటము. "క. అకటా మరుఁ డిపు డుల్లం, బకటావికటముగఁజేసి యడలూన్చెను." రసి. 3, ఆ.)

అకము. సం. వి. అ. న. 1. దుఃఖము; 2. పాపము.

అకరణి. సం. వి. ఇ. పుం. శాపము, తిట్టు.

అకరు. దే. వి. తామరదుద్దులోనగువానిచుట్టునుండునది, కింజల్కము. "సీ. బ్రహ్మసంవేద్యాదిబహుతీర్థములు తేకు లకరులుచారుదివ్యస్థలములు." భీ. 3, ఆ. (రూ. అకరువు. "సీ. ఆకాశమండలంబనునల్లగలువకు నకరువాద్యుండులోలార్కమూర్తి." కాశీ. ౧, ఆ.)

అకర్మకము. సం. విశే. (అ. ఆ. అ.) కర్మలేనిది. (క్రియ.)

అకస్మాత్తుగా. సం. క్రి. విశే. అవ్య ఉన్నట్టుండి. (వాడుకలోనిది.)

అకారణము. సం. క్రి. విశే. అ. న. కారణములేక. విశే. కారణములేనిది.

అకారతుగా. క్రి. విశే. కారణములేక.

అకాలము. సం. వి. అ. పుం. సరికానికాలము.

అకించనుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దరిద్రుఁడు.

అకుతోభయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దేనివలనను వెఱపులేనివాఁడు.

అకూపారము. సం. వి. అ. పుం. 1. సముద్రము; 2. ఆదికూర్మము.

అకృష్ణకర్ముఁడు. సం. విశే. న్. మంచినడవడికగలవాఁడు.

అక్క. ఉభ. వై. వి. 1. పెద్దదియగు తోడఁబుట్టినది; 2. పూజ్యస్త్రీ*; "క. ఎక్కడికిఁ బాతిపోయెదఁ, జిక్కపడకయేనువీనిశీఘ్రగతికినో, యక్క." కళా. 3, ఆ.— 3. వంటలక్క*. "ఎ. గీ. దర్భపోటులఁదినిలేని తిఱులమైత్రి, నంటిపితృశేషముభుజించియదియుసెడల, నక్కవాడలనరకూళ్లమెక్కిమీఁద, వీనిశేఖరమొకతులార్త్విజ్యముగొని." ఆము. ౬, ఆ.—అవ్య. ఔర*. "అక్కయిదియేమిచోద్యమో." శుక. ౧, ఆ.—సం. ఆ. స్త్రీ. తల్లి. (సంస్కృతమున నీ యర్థము కొన్ని పుస్తకములయందు వ్రాయఁబడియున్నది.)

అక్కజపడు. వై. అ. క్రి. (అక్కజము+పడు.) ఆశ్చర్యపడు.

అక్కజము. వై. విశే. 1. అధికము*; "గీ. అక్కురుముఖ్యులయస్త్రశస్త్ర, కౌశలంబులునూడనక్కజములైన, నచ్చెరువునొందిసేనలు పిచ్చలించె." భార. భీష్మ. ౧, ఆ.—2. అశక్యము*; "సీ. ఇవి ఘనబృందంబులివిగజయూథంబు లని విచారింపంగ నక్కజంబు, లై." భార. అర. 3, ఆ.— 3. ఆశ్చర్యము*.

అక్కజుఁడు. వై. విశే. అధికుఁడు*. "సీ. చంపెనాగాయతసత్త్వజరాసంధు నెక్కటియోర్చిన యక్కజుండు." భార. అర. ౧, ఆ.

అక్కజేరాలు. వై. విశే. (అక్కజే+ఆలు.) అధికురాలు*.

అక్కట. దే. అవ్య. అయ్యో, (రూ.) అక్కటా.

అక్కటిక. దే. వి. కనికరము. "సీ. ఆదివరాహంబవగుచు రసాతలగతనైన నన్ను నక్కటికతోడ, నుద్ధరించితివి." భాగ. ౪, స్కం. (రూ. అక్కటికము.)

అక్కడ. దే. వి. ఏ. (అ+కడ.) 1. ఆచోటు; 2. అవల. "వ. ఇక్కడలిగడచి చక్కనుత్తరాభిముఖుండవై చనంజన హిమవంతంబు, అక్కొండకక్కడ బహుకూటశోభితంబగు హేమకూటంబు, అన్నగంబునకవల ఋషభాచలంబు." రా. యు, కాం. (అక్కడ, ఇక్కడ, ఎక్కడశబ్దములకడపట వృత్తియందు ఇకారమువచ్చుటచేత అవి వేఱువేఱుశబ్దములుగా వ్రాయఁబడియెను. అక్కడివార్త. మొ.)

అక్కరము. వై. వి. అకారాదివర్ణము.

అక్కఱ. దే. వి 1. అపేక్ష; "అ, క్కఱదీఱంబోరినక్కనం గరము వేడ్కంజేర్పనీక." భార. అర. ౭, ఆ. — 2. ఆవశ్యకకార్యము; "వ. నీకునైన యక్కఱదీర్చుటవారికర్తవ్యకృత్యంబు." భార. అర. ౬, ఆ.—3. శ్రద్ధ.

అక్కఱకాఁడు. దే. విశే. అక్కఱగలవాఁడు. "అక్కఱకాఁడవై యందంద ప్రేరేఁచి." క్షేత్రయ.

అక్కఱగండఁడు. దే. విశే. శ్రద్ధకలవాఁడు. "ద్వి. అక్కఱగండఁడై యప్పటప్పటికి, వెక్కసంబుగ నూర్లు వేలునిప్పించి." హరిశ్చ. ౨, భా.

అక్కఱపడు. ద్వ. అ. క్రి. అక్కఱగోను. "నన్నున, క్కఱపడి నీవు వేఁడుటిదికర్జమె." భార. అర. ౭, ఆ.

అక్కఱపాటు. ద్వ. వి. అక్కఱపడుట.

అక్కలకర. దే. వి. జ్వరదోషాదులను పోఁగొట్టునట్టి మూలికావిశేషము.

అక్కలి. దే. వి. అల, తరంగము. "వ. కడలి మొగ యక్కలిందగులుపడిన జోగునుంబోలె." కాశీ. ౨, ఆ.

అక్కళించు. దే. స. క్రి. సగ్గించు. "అక్కళించిన పొట్ట మక్కళించి." స్వా. ౧, ఆ.

అక్కసము. దే. వి. సంతాపము. "ఉ. అక్కమలాక్షిఁ జూచి యలకాధిపనందనుఁ డోపడంతి నీ, వెక్కడనుండివచ్చి తిది యేటికినుస్సురుమంటి నీకునీ, యక్కసమేలవచ్చెను." కళా. 3, ఆ.

అక్కసి. దే. విశే. అక్కసుగలవాఁడు, ఆగ్రహవంతుఁడు.

అక్కసు. దే. వి. ఆగ్రహము, కోపము.

అక్కసుకాఁడు. దే. విశే. అక్కసి, ఆగ్రహవంతుఁడు.

అక్కి. దే. వి. రోగవిశేషము.

అక్కిబిక్కిదండ. దే. వి. బాలక్రీడావిశేషము. "పిల్లమెఱములక్కిబిక్కిదండ." హంస. 3, ఆ.

అక్కిలి. దే. వి. అంకిలి, కలఁత. "మాపుగనన్ని యు వచ్చెనేనినే, నక్కిలిదేటితత్కళల మారయుచుండుదు." మార్క. ౮, ఆ.

అక్కిలిపడు. ద్వ. అ. క్రి. కలఁతపడు. "ద్వి. అక్కిలిపడి చెప్ప లల్ల మోద్చుచును." భాగ. ౭, స్కం.

అక్కు. దే. వి. ఱొమ్ము, వక్షము.

అక్కుళ్లు. దే. వి. బ. ధాన్యవిశేషము, ఆట్రగడలు.

అక్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. చేరినది; 2. పోయినది; 3. స్పష్టమయినది.

అక్రమము. సం. వి. అ. పుం. క్రమముతప్పు.

అక్షతము. సం. వి. అ. న. పేడి. విశే. నొప్పింపఁబడనిది.

అక్షతలు. సం. వి. అ. పుం. బ. సేసఁబ్రాలు. (దీనిని కొందఱు నపుంసకముగాను ఏకవచనాంతముగాను చెప్పుచున్నారు.)

అక్షదర్శకుఁడు. సం. వి. అ. పుం. దివాణమునందలి న్యాయవిచారణకర్త.

అక్షదేవి. సం. వి. న్. పుం. కితవుఁడు, జూదరి.

అక్షద్యూతికము. సం. వి. అ. న. జూదమునందలి జగడము.

అక్షధూర్తిలము. సం. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

అక్షధూర్తుఁడు. సం. వి. అ. పుం. కితవుఁడు, జూదరి.

అక్షమాల. సం. వి. ఆ. స్త్రీ. 1. అరుంధతి; 2. రుద్రాక్షమాల; 3. జపమాల.

అక్షము. సం. వి. అ. న. 1. ఇంద్రియము; 2. సౌవర్చలమనెడియుప్పు; 3. తుత్తము. పుం. 1. తాండ్రకాయ; 2. పాచిక; 3. బండి; 4. బండికన్ను; 5. రుద్రాక్షము; 6 ఇంద్రాక్షము; 7. పదునాఱు మాషములయెత్తు; 8. వ్యవహారము; 9. తెలియఁబడినయర్థము. డు. రావణునికొడుకు.

అక్షయ. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

అక్షరచణుఁడు. సం. వి. అ. పుం. లిపికారుఁడు, వ్రాఁతకాఁడు.

అక్షరచుంచువు. సం. వి. ఉ. పుం. అక్షరచణుఁడు.

అక్షరము. సం. వి. అ. న. 1. అకారాద్యక్షరము, అక్కరము; 2. బ్రహ్మము; 3. ముక్తి.

అక్షరుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. శివుఁడు. విశే. చెడనివాఁడు.

అక్షవతి. సం. వి. ఈ. స్త్రీ. కైతవము, జూదము.

అక్షవాటము. సం. వి. అ. పుం. జెట్లుసాదనచేయుచోటు.

అక్షాంతి. సం. వి. ఇ. స్త్రీ. ఓర్వలేనితనము, ఈరసము.

అక్షి. సం. వి. ఇ. న. నేత్రము, కన్ను.

అక్షింతలు. వై. గ్రా. వి. బ. అక్షతలు, సేసఁబ్రాలు. "మ. పరదేశంబు విభుండుచన్న పిదపం బ్రాణేశురాకన్ నిరం, తరముంగోరుచు మేనుమాసి చెవులన్ లక్కాకులుంజేతులన్, సౌరిదింగాజులు నల్లపూసలు మెడన్ జూపట్టుచుండంగ సుం, దరి యక్షింతల బొట్టునుం బసుపు మోదంబందఁదాల్పందగున్." రుక్మాం. ౪, ఆ.

అక్షిగతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పగగొనఁదగినవాఁడు.

అక్షిబము. సం. వి. అ. పుం. మునగచెట్టు.

అక్షీబము. సం. వి. అ. న. తనకుఁదాన కలిగెడు సముద్రపు ఉప్పు. పుం. మునగచెట్టు. విణ. క్రొవ్వనిది.

అక్షోటము. సం. వి. అ. పుం. కొండగోనుగు చెట్టు.

అక్షోభము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగుకట్టు కంబము; 2. కలఁతలేమి.

అక్షౌహిణి. సం. వి. ఈ. స్త్రీ. (ఇరువదియొక్క వేలు నెనమన్నూటడెబ్బదిరథములు, అన్నియేనుఁగులు, అఱువదియైదువేలు నాన్నూటపదిగుఱ్ఱములు, లక్షయుఁదొమ్మిదివేలమున్నూటయేఁబండ్రు కాల్బలమునుగల) సేనావిశేషము.

అఖండము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సమస్తము; 2. ఖండముకానిది.

అఖండుకము. సం. వి. అ. పుం. పొట్టిటెంకాయ చెట్టు, చెన్నంగి.

అఖాతము. సం. వి. అ. పుం. మనుష్యులచేత త్రవ్వఁబడని కోనేలు మొదలగు నీటిటెంకి.

అఖిలము. సం. విణ. (అ. ఆ. అ.) అశేషము, అంతయు.

అగంద్రపాకు. దే. వి. ఒకానొకచెట్టు.

అగచరము. సం. వి. అ. పుం. వానరము, కోఁతి.

అగచాట్లపోతు. దే. విణ. ఆపదలుపొందుటయే స్వభావముగాఁగలవాఁడు.

అగచాట్లమారి. దే. విణ. అగచాట్లపోతు.

అగచాట్లు. దే. వి. బ. (అగ్గము+చాటులు.) ఇడుము, ఆపద.

అగజాత. సం. వి. ఆ. స్త్రీ. పార్వతి, గట్రాచూలి.

అగడిత. వై. వి. కోటచుట్టు త్రవ్వఁబడిన జలాధారము, పరిఖ.

అగడు. దే. వి. దూఱు, నింద. విణ. నింద్యము. "ఎ, గీ. మగువకావుననిపుడునన్నగడుచేసె." పంచ. నా. ౪, ఆ.

అగడుపడు. ద్వ. అ. క్రి. 1. దూఱుపడు; 2. తొట్రుపడు. "క. బెగడువలదనుచు బెట్టిద, మగునెవ్వగ నగడుపడుచు నాఁడుపడుచుతే, పగవారికివలదన నా, పగవారికి నేలయొసఁగెఁ బద్మజుఁడనుచున్." ఎసు. ౬, ఆ.

అగడ్త. వై. వి. (చూ.) అగడిత.

అగత్యము. వై. క్రి. విణ. అవశ్యము. (వాడుకలోనిది.)

అగదంకారుఁడు. సం. వి. అ. పుం. వైద్యుఁడు, వెజ్జు.

అగదము. సం. వి. అ. పుం. ఔషధము, మందు.

అగప. దే. వి. కొయ్యకు టెంకాయచిప్పను(గుజ్జు) గరిటెవలెచేసినది, అబక.

అగపడు. ద్వ. అ. క్రి. (అగ్గము+పడు.) 1. కనఁబడు, గోచరమగు; "సీ. బంధులకగపడ్డఁ ... యునన్వయమును కలఁకమైఁ జెమటలు గ్ర... దేఱ." భార. విరా. ౨, ఆ.—2. అధీనమగు. "క. ముంగికిగూబకునగపడి, యంగంబులువడఁ... చున్న యవి." భార. శాం. ౩, ఆ.

అగపాటు. ద్వ. వి. అగపడుట.

అగమము. సం. వి. అ. పుం. 1. కొండ; 2. చెట్టు.

అగము. సం. వి. అ. పుం. 1. కొండ; 2. చెట్టు; 3. పాము.

అగరువు. సం. వి. ఉ. న. చందనవిశేషము, అగిలు.

అగలు. యు. దే. అ. క్రి. 1. ఛేదిల్లు; 2. పెల్లగిల్లు. (చూ. అగలుచు.) వై. వి. అగరువు.

అగలుచు. దే. ప్రే. 1. ఛేదించు; 2. పెల్లగించు. (రూ. అగల్చు). (1.) "గర్వమెలర్పఁ బేరురముఁ... ల్చిన." జై. ౬, ఆ.—(2.) "అం, గదగొని మో... ములగల్చికొనుచు." భార. స్త్రీ. ౨, ఆ.)

అగలుసత్తు. వై. వి. గంధద్రవ్యవిశేషము.

అగలుసొంటి. వై. వి. పాకీ.

అగవాల్లు. దే. వి. బ. (అగ్గము+వాలులు.) తేలికైన ఓరట్టచెప్పులు.

అగవు. దే. వి. కార్యము, పని. "తే. అల్లుఁడని యూ... డుబిడ్డని యగవుతగవు, లంపకము శుభశోభ... మని." దశా. ౯, ఆ.

అగసాలె. ద్వ. వి. (అగ్గము+సాలె.) అగసాలెవాఁడు, స్వర్ణకారుఁడు. "గీ. బొమ్మయను పేరి యగసాలె ప్రాఁటచెలిని, గోరియలరించుటకుఁజడల... దుటఁ గాఁచి, నీటనుంచిన మేటివన్నియపసిండి... ప్రాదెయసఁగ్రుంకుఁగడలిలోఁ బ్రొద్దువాలె." నీలా. ౩, ఆ. (వీఁడు గ్రామములయందు కాఁపు... లకు స్వాధీనుఁడు.)

అగస్తి. సం. వి. ఇ. పుం. 1. అగిసె; 2. అగస్త్యుఁడు.

అగస్త్యము. సం. వి. అ. పుం. అగిసె.

అగస్త్యుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకముని.

అగాడీ. హిం. క్రి. విశే. ముందర. వి. గుఱ్ఱము ముందుకాళ్లకు కట్టు త్రాడు.

అగాదు. దే. వి. తుపాకిపిరంగిలోనగువానియందు నిప్పుఁదగిలించుట. "చ. తఱియనులోహకారకుఁడువక్రతఁబశ్చిమశైలశృంగముం, గుఱిగొని వేలుపుందెరువు గొప్పపిరంగిని జాయమందుతోఁ, గొఱలెడువిన్నుమానికపు గుండు ఘటించి యగాదుచేసినన్, దఱచుగఁగ్రమ్మఱంబొగలనంగజగంబునఁబర్వెఁజీఁకటుల్." రసి. ౪, ఆ.

అగాధము. సం. వి. అ. పుం. బొక్క. విశే. మిక్కిలి లోఁతుగలది.

అగారము. సం. వి. అ. న. గృహము, ఇల్లు.

అగావు. దే. వి. కుదవ, ఆధి.

అగిని. వై. వి. అగ్ని. "ద్వి. దిగనిలభానువార్ధిపులు నశ్వినులు, నగినియింద్రుఁడుపేంద్రుఁ డమిత్రవిధులు." భాగ. ౨, స్కం.

అగిసియ. వై. వి. అగిసె, అగస్తి*.

అగిసె. వై. వి. అగిసియ.

అగు. దే. అ. క్రి. అవు. స. క్రి. కలుగు. "క. అఱువుడుఁగావిముసుంగిడి, విఱిగినదండంబుఁదునిసి వ్రేలెడుగోచిన్, బఱియలయిఁకరకమునయి, చుఱచుఱఁజూడెడు తెఱంగు చూపులతోడన్." ఉ, హరి. ౪, ఆ.—ద్ర. అంగీకారమును తెలుపును, అవును. "అగునదియట్టిద." భార. విరా. ౧, ఆ.

అగుఁగదే. దే. అవ్య. (అగును+కదే.) ఆశ్చర్యమును తెలుపును, (చూ.) ఔఁగదే.

అగుఁగాక. దే. అవ్య. (అగును+కాక.) అంగీకారమును తెలుపును.

అగుఁబొమ్ము. దే. అవ్య. (అగును+పొమ్ము.) సరే. "క. అనిచెప్పిన వినియగుఁబొ, మ్మనికైకొని." భార. విరా. ౧, ఆ.

అగుదెంచు. దే. అ. క్రి. (అగు+తెంచు.) అగు. "అంతసరోరుహాక్షుఁడుద, యంబగుదెంచె." నిర్వ. ౬, ఆ.

అగుర. దే. అవ్య. (అగును+ర.) అవుర. (ఆమ్రేడితమందు అగురగుర. "క. అగురగుర ముఖరముఖుఁడై. జగము వినం దనబలంబు చాటె సముద్రుం, డొగి బిరుదు దక్కఁడయ్యెన్, సగరకుమారులుగదా ప్రశంసార్హతముల్." రామా. ౭, ఆ.) (రూ. అగురా.)

అగురు. దే. వి. అవురుగడ్డి, వీరణము.

అగుసువు. సం. వి. ఉ. న. ఇరుగుడు*. పుం, న. అగలు. విశే. చిన్నది.

అగులు. దే. అ. క్రి. ఊడు. "వ శిరంబులనొగిలించియు నీసకంబులనగిలించియు" భాగ. ౬, స్కం.

అగౌకసము. సం. వి. స. పుం 1. పక్షి; 2. సింహము; 3. శరభము.

అగ్గపడు. ద్వ. అ. క్రి. (అగ్గము+పడు.) అగపడు.

అగ్గపాటు. ద్వ. వి. అగ్గపడుట.

అగ్గము. దే. విశే. 1. అధీనము; 2. కనఁబడినది. దృష్టము. "సీ. ఇదిదుశ్చరిత్రనానెవ్వతచరియించునట్టిబ్రాహ్మణిమీకునగ్గమైన." భో. 3, ఆ.

అగ్గలము. దే. విశే. వెగ్గలము, అధికము. "క. విలువిద్య నొరులునీక, గ్గలముగ లేకుండనిన్నుఁగ అవుదు." భార. ఆది. ౫, ఆ.

అగ్గలించే. దే. అ. క్రి. 1. అతిశయించు; 2. పూను, ఉత్సహించు. "ఉ. అ, క్షీణబలంబునం గవియు సేనకు మూర్ఖ్యననగ్గలించితే." భార. విరా. ౫, ఆ.

అగ్గలిక. దే. వి. 1. ఆధిక్యము; "అచ్చెరువైనవిక్రమమునగ్గలికన్." భార. విరా. ౪, ఆ.—2. పూనిక, ఉత్సాహము; "గీ. అనినవట్లకాక యనిసర్వసేనాధి, పత్యభారపట్టబంధమునకు, నియ్యకొనియె భీష్ముఁడయ్యగ్గలికఁగొని, యాదెవిభుఁడు ప్రముదితాత్ముఁడగుచు." భార. ఉద్యో. ౪, ఆ.—3. శౌర్యము. (చూ. ఇలువడి.) (రూ. అగ్గలికము. "పేర్చినయగ్గలికంబున." భార. కర్ణ. ౨, ఆ.)

అగ్గి. వై. వి. నిప్పు, అగ్ని. "క. అగ్గలికజముఁడు దరికొను, నగ్గితెఱంగమర." భార. భీష్మ. ౨, ఆ.

అగ్గించే. వై. స. క్రి. పొగడు, స్తుతించు*.

అగ్గికంటి. ద్వ. వి. ముక్కంటి, శివుఁడు.

అగ్గిచూలి. ద్వ. వి. కుమారస్వామి, కందుఁడు.

అగ్గువ. వై. వి. వెలతక్కువ, చేవుక*.

అగ్ని. సం. వి. ఇ. పుం. 1. నిప్పు; 2. చిత్రమూలము. (త్రేతాగ్నులు=ఆహవనీయము, దక్షిణాగ్ని, గార్హపత్యము. ఇవి క్రమముగా వేదికిఁ బూర్వదక్షిణ పశ్చిమదిక్కులయందుండును. పంచాగ్నులు = వైమూడు, సభ్యము, అపసథ్యము. సభ్యాపసథ్యములు ఈశాన్యదిక్కునందుండును. **సామాన్యాగ్ని భేదములు=అనలము, కుకూలము,**

ఛగలము, వత్సలము. అనలము మొదలగువాని కర్థములను ఆయాపదములకడఁజూచి తెలిసికొనవలెను. అగ్నిచటాత్కారము సంకారము.)

అగ్నికణము. సం. వి. అ. పుం. విస్ఫులింగము, మిణుఁగురులు.

అగ్నిచిత్తు. సం. వి. త్. పుం. అగ్నిచయనముచేసినవాఁడు.

అగ్నిజ్వాల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆరెకె; 2. నిప్పుమంట.

అగ్నిభువు. సం. వి. ఊ. పుం. కుమారస్వామి, అగ్గిమాలి.

అగ్నిమంథము. సం. వి. అ. పుం. శ్రీపర్ణము, నెల్లికె.

అగ్నిముఖము. సం. వి. అ. పుం. న. జీడికె.

అగ్నిముఖుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణుఁడు; 2. వేలుపు.

అగ్నిశిఖ. సం. వి. ఆ. స్త్రీ. 1. తరిగొబ్బికె; 2. వెన్నవెదురుకూర; 3. నిప్పుమంట. అ. న. ము. 1. కుంకుమపువ్వు; 2. కుసుమపువ్వు.

అగ్నిష్టోమము. సం. వి. అ. పుం. వసంతకాలమందు ఐదుదినములలో చేసి ముగించెడి యాగవిశేషము.

అగ్నిహోత్రము. సం. వి. అ. పుం. 1. అగ్ని; 2. ఆహితాగ్నులు ప్రాతస్సాయంకాలములయందుఁ జేసెడిహోమము; 3. హవిస్సు.

అగ్రజన్ముఁడు. సం. వి. న్. పుం. 1. బ్రాహ్మణుఁడు; 2. అన్న; 3. బ్రహ్మ.

అగ్రజుఁడు సం. వి. అ. పుం. అగ్రజన్ముఁడు, అన్న.

అగ్రణి. సం. విశే. ఈ. ముఖ్యము, గామిడి.

అగ్రతస్సరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. ముందు నడచువాఁడు; 2. మొదటివాఁడు.

అగ్రబీజము. సం. వి. అ. పుం. ముంతమామిడికె.

అగ్రము. సం. వి. అ. న. 1. చివర; 2. ఎదురు; 3. సమీపము; 4. సమూహము; 5. నాలుగు కళ్లకొలఁదిగలభిక్ష. విశే. 1. మొదటిది; 2. ముఖ్యము; 3. మిక్కుటము.

అగ్రసరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. ముందు నడచువాఁడు; 2. మొదటివాఁడు.

అగ్రహారము. సం. వి. అ. పుం. బ్రాహ్మణులయిండ్ల వరుస, నల్లిండ్లు.

అగ్రిముఁడు. సం. విశే. (అ.ఆ.అ.) మొదటివాఁడు.

అగ్రియము. సం. విశే. (అ. ఆ. అ.) ముఖ్యము, గామిడి.

అగ్రీయము. సం. విశే. (అ. ఆ. అ.) అగ్రియము.

అగ్రేదిధిషువు. సం. వి. ఉ. పుం. మారుమనువుదాని మొదటిమగఁడు.

అగ్రేసరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. ముందు నడచువాఁడు; 2. మొదటివాఁడు.

అగ్ర్యము. సం. విశే (అ. ఆ. అ.) అగ్రీయము.

అఘమర్షణము. సం. వి. అ. న. సర్వపాపములను పోఁగొట్టెడుమంత్రము.

అఘము. సం. వి. అ. న. 1. పాపము; 2. వ్యసనము; 3. దుఃఖము.

అఘోరము. సం. విశే. (అ. ఆ. అ.) అంతకంటె ఘోరములేనిది.

అఘ్న్య. సం. వి. ఆ. స్త్రీ. సౌరభేయి, ఆవు.

అచల. సం. వి. ఆ. స్త్రీ. నేల. అ. పుం. ము. 1. కొండ; 2. మేకు. విశే. కదలనిది.

అచిరద్యుతి. సం. వి. ఇ. స్త్రీ. విద్యుత్తు, మెఱపు.

అచేతనము. సం. వి. అ. పుం. అప్రాణి.

అచ్చారము. అర. వి. సంచకరువు.

అచ్చి. దే. వి. దేశవిశేషము. (అచ్చిమట్టము.)

అచ్చిక. దే. వి. కొంఱతె. "ఉ. అక్కటనీకొకందులకు నచ్చిక లేక మెలంగవిష్ణుదా, సెక్కడిభర్తగాఁగ సృజియించెనజుండు." హంస. ౧. ఆ. (రూ. అచ్చికము. "చ. అదె ఘృతతండులప్రకరమల్ల వెచీరలు భూషణాదిసం, పదలవెరాజురాకకులు పాయొనఁగూర్చిన యట్లుమీ రెడుఁక్, ముదితలకేమియచ్చికము." కళా. ౬. ఆ.)

అచ్చికబుచ్చిక. దే. వి. కలుపుకోలుతనము, అభేదము. "ఉ. అక్కఱజూడవేటి కల యచ్చికబుచ్చికసేయఁనంచలక్." విజ. 3, ఆ.

అచ్చివచ్చు. దే. అ. క్రి. అయివచ్చు. (నాకాయిల్లు అచ్చివచ్చినది.)

అచ్చు. సం. వి. ప్రాణాక్షరములు. (అకారాదులు.)

అచ్చెరుపడు. వై. అ. క్రి. (అచ్చెరువు+పడు.) ఆశ్చర్యపడు.

అచ్చెరుపాటు. వై. వి. అచ్చెరుపడుట.

అచ్చెరువు. వై. వి. వెఱఁగు, ఆశ్చర్యము.

అచ్చెరువుపడు. వై. అ. క్రి. ఆశ్చర్యపడు.

అచ్చెరువుపాటు. వై. వి. అచ్చెరువుపడుట.

అచ్యుతుఁడు. సం. వి.అ.పుం. విష్ణువు. విశే. స్థిరుఁడు.

అచేటు. దే. వి. ఏ. అచోటుయొక్క రూపాంతరము.

అచోటు. దే. వి. ఏ. (ఆ+చోటు.) ఆ స్థానము.

అచ్చ. (చూ. అచ్చెము.)

అచ్చగుండ్లపేరు. దే. వి. 1. ముత్యాలహారము; 2. స్ఫటికమాల.

అచ్చటు. దే. వి. ఏ. అచ్చోటుయొక్క రూపాంతరము.

అచ్చనగండ్లు. దే. వి. బ. 1. బాలికాక్రీడావిశేషము; "మ. దినముల్ కొన్ని చనంగనంతఁగడు నర్థింబొమ్మపెండ్లిండ్లుగు, జ్జెనగుళ్లచ్చనగండ్లుపింపిళులుకుచ్చెళ్ గీరనంగింజలో, మనగుంటల్ కను మూసిగంతనలు కంబాలాట లోనైనఖే, లన ముల్ మీఱఁగ బోట్లతోనలరె బాలారత్న మెల్లప్పుడుక్." కళా. ౬, ఆ.—2. అచ్చనగండ్లాడెడు చిన్నచిన్నగుండుఱాళ్లు, గిరీయకములు. "ఎ, గీ. కొండలచ్చనగండ్లయినిండు చెఱువు, లెల్లనద్దంపు బిల్లలై యేర్లుముత్తి, యంపుసరులై యరణ్యంపు గుంపులెల్ల, నారులై తోఁచుఁ బొడవున నారులార." వసు. ౪, ఆ.

అచ్చనగాయలు. దే. వి. బ. (అచ్చన+కాయలు.) బాలికాక్రీడావిశేషము, అచ్చనగండ్లు. "సీ. కరకంకణధ్వనుల్ గలుగల్లుమని యింపు గావింప నచ్చనగాయలాడు." రుక్మి. ౧, ఆ.

అచ్చనగుండ్లు. దే. వి. బ. 1. అచ్చనలాడుగుండ్లు, గిరీయకములు; "సీ. ముదురువెన్నెలగాయు ముత్యాలదిన్నెపైఁబైఁడి యచ్చనగుండ్లు పాఱ వైచి." య. 3, ఆ.—2. అచ్చనగుండ్లాట.

అచ్చనలు. దే. వి. బ. బాలికాక్రీడావిశేషము. "క. దీర్ఘతరంబై, హెచ్చినశోకముమదిలో, నచ్చనలాడంగ." జై. ౧. ఆ.

అచ్చము. వై. విణ 1. స్వచ్ఛము; "సీ. ఒండువిధంబులఁ, బడయంగరానియొక్కడుపదంబు, లచ్చమైనతపంబునవచ్చుఁబడయ." భార. అశ్వ. ౨, ఆ.—2. కేవలము*; "సీ. అచ్చతెల్పునఁగడువభిరామమగునొక్క యశ్వంబుఁగాంచితి మవ్వధూటి,కేవలధవళంబునావిని యొడ్డారమునకు నేనదె నల్లఁదనముఁగంటె, వెనుకదెసనన్నవాదయ్యె." భార. ఆను. ౧, ఆ.—3. తెల్లనిది*; "ఈయచ్చగురిజపేరందుఁగలిగె." య. ౧, ఆ.—4. దట్టము*. "సీ. అచ్చవెన్నెలచాయ నవఘళింపఁగఁజాలుని ద్దంపువెలిపట్టు నెఱికగట్టి." వై. ౬, ఆ. (వృత్తియందు అంత్యవర్ణలోపము వైకల్పికముగనగు.)

అచ్చర. వై. వి. అప్సరస్త్రీ.

అచ్చలము. దే. వి. 1. ఆగ్రహము; "వ. డెందంబునం గ్రందుకొనునచ్చలంబును మచ్చరంబునుంబెచ్చువెరుగ." జై. ౫, ఆ.—2. పూనిక, ఉత్సాహము. "క. అందఱునన్నిముఖంబుల, నందంద గిరిద్రుమాదులచ్చలమునినీ, నందుకొనునలునియురుదుం, జందముగనిమతియు వృత్తుచరులు గడంకణ." రా. యు, కాం.

అచ్చలించు. దే. అ. క్రి. ఆగ్రహించు.

అచ్చాళు. దే. విణ. (అచ్చము+ఆళు.) జంజాటము లేనివాఁడు. "ద్వి. చారుశీలా ముఖ్యజలజలోచనలఁ, జేరికొబంధులఁజెలులనీక్షణమె, పగఱకుఁ జొరరాక బహుదుర్గమార్గ, మగుకోహళ మహర్షియాశ్రమస్థలిని, జేరిచి మనము నిశ్చింతనే తెంచి, యారూఢ బలయుక్తినచ్చాళుగాఁగ, వనికిసన్నద్ధులమై యుండమవల." పతివ్రతామాహాత్మ్యము. (ఆళు అన్యదేశ్యము.)

అచ్చు. యు. దే. అ. క్రి. అప్పుపడు. "ద్వి. అచ్చినాయెదురబ్రహ్మకుఁబోవరాదు." హరిశ్చ. ౨, ఆ.—స. క్రి. 1. ఇచ్చు; "గీ. కలఁబడినవారిఁగయికొనిపోట్లపుం, డ్లోమిమగుడఁబుచ్చు టొప్పుఁబంత, మడుగమగుడబవరమచ్చుటయొప్పుఁగా, కించుకేనిదానయేలుటొప్ప." ఉ. హ. ౫, ఆ.—2. దండుగిచ్చు. "క. శ్రీతిఁగులశ్రేష్ఠునిపై, నాతతముగలేనిబ్రహ్మహత్యాదిమహాపాతకము వెట్టితిట్టిన, నాతండేనూటనాలుగచ్చుఁబణంబుల్." విజ్ఞా. ప్రా, కాం.—వై. వి. 1. ముద్ర*; 2. విధము*; "ఉ. మీ, మెచ్చునకెంతవాఁడనుమీపదభక్తులలోనఁగూర్చియీ, యచ్చున నానతిచ్చు భవదాదరణంబిదికోటిసేయదే." భో. ౭, ఆ.—3. సాలెవానిసాధనవిశేషము*. విణ 1. శుద్ధము. "క. ముచ్చునుబట్టినమాత్రన, చెచ్చెరదండింపకతనిచేఁదెలిగొనివాఁ, డచ్చైనవిడుపు నిక్కువు, ముచ్చైనందగినదండమునుగొనవల యుక్." విజ్ఞా. ప్రా, కాం. "వ. వీరలకందఱకుం దేటతెల్లంబుగా భాగవతులయచ్చందనంబేర్పరించి పిమ్మట నెట్లుగావలయునట్లుచేసెద." పర. 3, ఆ.

అచ్చుఁగూటము. ద్వ. వి. (అచ్చు+కూటము.) ముద్రాక్షరశాల.

అచ్చేకట్టు. ద్వ. స. క్రి. 1. ఏర్పఱచు; "గీ. అబ్ధులనగిరులన దీవులనఁగ నేఱు, లనఁగ నడవులనఁగ నూరులనఁగ వరుస, నచ్చుకట్టి." లక్ష్మీ. ౫, ఆ. —2. మడిమడిగాగనిమతీయు. "తే. అది మతియు మెత్తగాదున్ని యచ్చుకట్టి." వై. ౧, ఆ.

అచ్చేకుప్ప. దే. విణ. ధనవంతుఁడు. "సీ. ఆఢ్యుఁడు విలసిల్లునాస్తికాఁడు, నాఁగఁగలవాఁడనఁగను నచ్చుకుప్ప, యనఁగవిడిముడికలవాఁడటన్న." ఆం, భా. తృ. ప.

అచ్చేకొను. దే. స. క్రి. తానియ్యవలవని ధనాదికమును ఒప్పుకొనియిచ్చు.

అచ్చేఎద్దు. ద్వ. వి. (అచ్చే+ఎద్దు.) అచ్చుపోసి స్వేచ్ఛగాఁ దిరుగవిడిచిన వృషభము, ఆఁబోతు.

అచ్చేదల. దే. వి. 1. అప్పు; 2. అచ్చివచ్చుట.

అచ్చేపడు. వై. అ. క్రి. ఏర్పడు. "క. నెచ్చెలులు దన్నుఁగొలువఁగఁ, బచ్చవిలుతుకలిమియెల్లఁబద్మాననయై, యచ్చుపడినట్లుమెఱయుచు, నచ్చటికేతెంచె భూవరాత్మజనెమ్మిన్." భార. ఆర. ౭, ఆ.

అచ్చేపాటు. వై. వి. అచ్చుపడుట, ఏర్పాటు.

అచ్చోటు. దే. వి. ఏ. (అ+చోటు.) 1. ఆ స్థానము; 2. ఆఁడుగుఱి. "క. చేడియలమ్ముదురచ్చోటు." హరి. ఉ. ౯, ఆ. (రూ. అచ్చోటు.)

అచ్చొత్తు. ద్వ. స. క్రి. (అచ్చు+ఒత్తు.) అచ్చువేయు, ముద్రించు.

అచ్ఛభల్లము. సం. వి. అ. పుం. ఎలుఁగుగొడ్డు.

అచ్ఛము. సం. వి. అ. పుం. 1. ఎలుఁగుగొడ్డు; 2. పటికపుఱాయి. విణ. స్వచ్ఛము.

అజ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రకృతి; 2. ఆఁడుమేఁక. అ. పుం. ము. మేఁకపోతు.

అజగంధిక. సం. వి. ఆ. స్త్రీ. వాయింట**?**.

అజగరము. సం. వి. అ. పుం. పెనుఁబాము.

అజగర్దము. సం. వి. అ. పుం. నీరుపాము.

అజగవము. సం. వి. అ. న. శివునివిల్లు.

అజన్యము. సం. వి. అ. న. తోఁకచుక్కలోనగు ఉత్పాతము. విణ. జన్యముకానిది.

అజప. సం. వి. ఆ. స్త్రీ. 1. సగము మగపోలిక సగము ఆఁడుపోలికయుఁగల ఆకృతి; 2. మంత్రవిశేషము.

అజపుఁడు. సం. వి. అ. పుం. వైదికములుకానిగ్రంథములను చదువువాఁడు.

అజభక్షము. సం. వి. అ. పుం. బొబ్బిలి**?**.

అజమోద. సం. వి. ఆ. స్త్రీ. ఒకదినుసు ఓమము.

అజశృంగి. సం. వి. ఈ. స్త్రీ. ఱొట్టుపు**?**.

అజస్రము. సం. క్రి. విణ. అ. న. అనవరతము, ఎల్లప్పుడు.

అజహ. సం. వి. ఆ. స్త్రీ. దూలగొండి**?**.

అజాగ్రత్త. సం. వి. ఆ. స్త్రీ. జాగ్రత్తలేమి.

అజాజి. సం. వి. ఈ. స్త్రీ. జిలకఱ్ఱ.

అజాజీవుఁడు. సం. వి. అ. పుం. మేఁకలమేపువాఁడు.

అజాతశత్రువు. సం. వి. ఉ. పుం. ధర్మరాజు. విణ. శత్రువులులేనివాఁడు.

అజితుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రహ్మ; 2. విష్ణువు; 3. శివుఁడు. విణ. గెలువఁబడనివాఁడు.

అజినపత్ర. సం. వి. ఆ. స్త్రీ. జతుక, జివుకపిట్ట.

అజినము. సం. వి. అ. న. చర్మము, తోలు.

అజిరము. సం. వి. అ. న. 1. ముంగిలి; 2. కప్ప; 3. గాలి; 4. శరీరము; 5. శబ్దాదివిషయము.

అజిహ్మగము. సం. వి. అ. పుం. బాణము, అమ్ము.

అజిహ్మము. సం. వి. అ. పుం. కప్ప. విణ. సరియైనది.

అజిహ్వము. సం. వి. అ. పుం. కప్ప. విణ. నాలుకలేనిది.

అజీగవము. సం. వి. అ. న. అజగవము, (రూ.) అజీగావము.

అజుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రహ్మ; 2. విష్ణువు; 3. శివుఁడు; 4. మన్మథుఁడు; 5. ఒకానొకరాజు.

అజ్ఝట. సం. వి. ఆ. స్త్రీ. నేలయుసిరిక**?**.

అజ్ఞత. సం. వి. ఆ. స్త్రీ. అజ్ఞత్వము, తెలివిలేనితనము.

అజ్ఞానము. సం. వి. అ. న. తెలివిలేమి.

అజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. జడుఁడు; 2. మూర్ఖుఁడు.

అజ్మాయిషీ. హిం. వి. శోధన, పరీక్ష.

అజ్జారము. దే. వి. 1. మొగసాల; 2. ఆస్థానమండపము. "లయగ్రాహి. నృప, పుంగవుఁ డజారమున కుం గదలివచ్చెన్." రా, వి. ౨, ఆ.

అజ్జె. యు. దే. వి. 1. అడుగు, పాదము; 2. సమయము. "గీ. అజ్జపాటెంచి మదివెఱ పుజ్జగించి." భార. శల్య. ౧, ఆ.—వై. అవ్య. బళి. "ద్వి. అజ్జగాఁదిలకంబుహావణించినుదుట." (అజ్జగా — అజ్జెయను శబ్దముపుట్టఁగా బళీయనఁగాననుట) భద్రరాజపుత్రచరిత్రము. (రూ. అజ్జో.)

అజ్జేము. వై. వి. కొన్నిపనసలుగల వేదభాగము, అనువాకము. "ఉ. ఈ, యజ్జెములోనసాపన సయన్నవసిష్ఠులు మీరు శ్రోత్రమం,దు." పాంచా. ౪, ఆ.

అజ్జెరె. ద్వ. అవ్య. (అజ్జ+రె.) బళిరె. "ఉ. అజ్జరె యంచుఁబంచుకొనిరందఱు వ్రేల్చుచుద్రవ్యదక్షిణల్." పాంచా. ౪, ఆ. (రూ. అజ్జరే.)

అజ్జెవాలు. ద్వ. వి. కోడి. చరణాయుధము. "ఉ. ఇంకనీ, యాటలుడించి వేజరగుమంచును వెన్నెల తేనికేర్పడం, జాలెనసంగఁగూఁతలిడెఁజాగెఁదు టారపుటజ్జవాల్గముల్." అచ్చ. అ, కాం.

అజ్జోరె. ద్వ. అవ్య. (అజ్జో+రె.) అజ్జెరె. (రూ. అజ్జోరే. "శా. ఆ...లోసంబుల, జ్జారేజవ్వనమద్ది రావగలు మజ్జాకేతనూవిభ్రమం,బు." శశాం. ౨, ఆ.)

అట. దే. వి. ఏ. అక్కడ. "క. అంతనట నక్కుమారుం, డెంతయుఁగరుణమ్ముదోఁప వేడ్చుచునుండఁగ." నిర్వ. ౨, ఆ. (అట ఇట శబ్దములకు వ్యుత్పత్తియందు అంత ఇంత అనునర్థము కలుగుచున్నది. అటమున్ను అంతకుముందు. ఇటమున్ను ఇంతకుముందు.) — ద్ర. అవుల. "హిమాచలమును నావల హేమకూ, టంబును నట నిషధంబు నెప్పు." భార. భీష్మ. ౧, ఆ.

అటకలి. దే. వి. నూనెజిడ్డునుపోఁగొట్టెడివస్తువు, ఉత్సాదనము.

అటకాయించు. హిం. క్రి. నిరోధించు, అడ్డగించు.

అటకావు. హిం. వి. ఆటంకము.

అటతాళము. సం. వి. అ. పుం. తాళభేదము. (౧౪ అక్షరకాలము.)

అటని. సం. వి. ఇ. ఈ. స్త్రీ. వింటికొప్పు.

అటమట. దే. వి. 1. వంచన; (చూ. అటమటించు.) 2. దుఃఖము. "చ. కటకట రాజచంద్రయిటు కిర్జమెనిర్జర కన్యకామణిం, దటుకునఘోరమారనిశితప్రదరంబులపాలుచేసియు, న్చటికిటుచేరినీవును నిశంకటతాపభరాలసుండవై, యటమటఁజెందదేల." రసి. ౫, ఆ.—విశే. 1. అసత్యము; 2. వ్యర్థము. (రూ. అటమటము. అసత్యమునకు—"క. ఇటుచూచినఁజెలిపైఁద, ప్పటు చూచినసుతునినేరమవుఁగాదనఁగా, నెటువలె నచ్చునొమీఁదట, నటమటమోశేక నిజము యదియెఱుఁగముగా." సా. ౨, ఆ. — వ్యర్థమునకు — "క. ఇటువలె వెదకియుఁదమత్రి, ప్పటగు రువిరహితులమంత్ర పఠనంబెటుల, ట్లటమట మైపోఁజూచిన." రామా. ౬, ఆ.)

అటమటకాఁడు. దే. విశే. అటమటీఁడు, వంచకుఁడు.

అటమటించు. దే. అ. క్రి. చలించు. "వ. మెఱుంగుతుమ్మెదవన్నె పెన్నెఱుల నటమటించు నెన్నడుములవిన్ను వెన్నుదన్ని." స్వా. ౫, ఆ.—స. క్రి. 1. వంచించు; "గీ. యతిననుచు వేషభాషల నటమటించి, పాంచితటి వేచికన్నియఁ గొంచు నరిగె." విజ. 3, ఆ.—2. అపహరించు. "క. తమ్ముఁడవనినిన్నే గతి, నమ్మంగావచ్చునిట్లునా కొసఁగకరత్నమ్మటమటించుకొంటివి, పొమ్మిఁక నీతోడిపొత్తుపొరపొచ్చెమగుఁగా." వి. పు. ౬, ఆ.

అటమటీఁడు. దే. విశే. (అటమట+ఈఁడు.) మోసకాఁడు. (చూ. వాట్లీఁడు.)

అటరూషము. సం. వి. అ. పుం. అడ్డసరము*.

అటవి. సం. వి. ఈ. స్త్రీ. అరణ్యము, అడవి.

అటాట్య. సం. వి. ఆ. స్త్రీ. భిక్షులోనగువాని కొఱకు తిరుగుట, పర్యటనము.

అటి. దే. విశే. అట్టి. "రగడ. ఏకాంతమనితొలఁగె దిందునీవటివేరు, చేకొనవెముస్నాడి చెలువ యీవటివేరు." స్వా. 3, ఆ. (ప్రయోగమిదియొక్కటియకానంబడియెడిఁగావున నింకను విచారింపఁదగినది.)

అటిక. దే. వి. ఒకదినుసుమంటిపాత్రము, అట్టిక.

అటికమామిడి. దే. వి. మండలచ్ఛదము*.

అటు. దే. అవ్య. ఆప్రకారము. "క. ఊరకయటు మిముఁబోఁటుల, చేరువఁజరియింపఁగనిన సిద్ధింపవెయే, కోరికలైన." కళా. ౧, ఆ. (చూ. అట్లు.)

అటుక. దే. వి. ఇంటిలోపల గోడలమీఁద నడ్డముగా పలకలు కొయ్యలులోనగువానిచే మంచెవలె నమర్చినది, (చూ. అట్టుక.)

అటులు. దే. అవ్య. ఆప్రకారము. "ఎట్లుసెప్పె నటులు భక్తిమైనడుపు." భార. విరా. ౧, ఆ. (చూ. అట్లు.)

అటువంటి. దే. విశే. అట్టి. "అటువంటినీపురా, తనమగుదివ్యమూర్తి విదితంబుగఁ జూపితివి." వి. పు. ౭, ఆ.

అటువలె. దే. వి. అట్లు. "అటువలెనంటుకాఁడు." శశాం. ౪, ఆ.

అటె. దే. అవ్య. 1. ఆశ్చర్యమును తెలిపెడి; "క. నహుషుండుపనుచువాఁడటె, విహితానుష్ఠానపరులవీరటెపోలో, కహితంబటె యిది మనకుక్, మహనీయమ కాకయెట్లు మానఁగవచ్చుక్." భార. ఉద్యో. ౧, ఆ.—2. దుఃఖమును తెలిపెడి. "సీ. ధర్మసుతుఁడు, భీమసేనుండును బీభత్సుఁడును దనకడుపునఁబుట్టినకొడుకులట్టె, యెగ్గతంబు నఁదానుగారగ్గిఁగాలె, నటెయ నాథయై." భార. శ్రీ. ౨, ఆ.

అట్ట. దే. వి. 1. తలతెగినశరీరము, కబంధము; 2. చెప్పులకొఱకు జక్కుఁబఱుపఁబడిన చర్మఖండము.

అట్టచెమ్మ. ద్వ. వి. నాలుగుగవ్వలతోనాడెడు దాయమువంటి యొకానొక ఆట.

అట్టడి. వై. వి. యుద్ధార్థము వాకిటిమండపముమీఁదఁగాని కొత్తళముమీఁదఁగాని యేర్పఱచిన గది, అట్టము. "కొత్తళంబులకెల్ల నట్టళ్లు వెట్టించి." ఉ. హరి. ౨, ఆ.

అట్టము. సం. వి. అ. న. 1. వంటకము; 2. వంటచెఱకు. పుం. 1. అట్టడి; మేడవెనుకటియిల్లు. (అని కొందఱు.) 2. అతిశయము.

అట్టహాసము. సం. వి. అ. పుం. పెద్దనవ్వు.

అట్టాలకము. సం. వి. అ. పుం. 1. కోటబురుజు; 2. నగరు.

అట్టి. దే. విశే. అటువంటి.

అట్టిఁడు. దే. విశే. (అట్టి+వాఁడు.) అటువంటివాఁడు. "ఉ. ఈవసుధాధినాథులజయించినయట్టిఁడ." భార. ఆది. ౮, ఆ.

అట్టిక. దే. వి. అటిక.

అట్టియ. దే. వి. గుంపు, సమూహము. "క. అట్టియెడఁ జెలిమికత్తియ, లట్టియలుగఁగూడి చేడియంగని యనిరి." నీలా. ౨, ఆ.

అట్టు. దే. వి. అపూపవిశేషము. అవ్య. ఆప్రకారము, (చూ. అట్లు.)

అట్టుక. దే. వి. అటుక. "క. తలవరి గడగడ వడఁకినఁ, గలఁగకుమని వీఁపుఁజఱచి ఘనురాలతనిక్, నిలిపి యొకమూల నట్టుక, నెలమిని వాకిలిసడల్చి హితమలరారక్." హంస. 3, ఆ.

అట్టుప్పు. దే. వి. (అట్టు+ఉప్పు.) లవణవిశేషము, పాక్యము.

అట్టులు. దే. అవ్య. ఆప్రకారము, (చూ. అట్లు.)

అట్టువ. దే. వి. అటుక.

అట్టువోలె. దే. ద్ర. (అట్టు+పోలె.) అట్లు. "సీ. ఏనుంగునంజలోనెల్లసత్వంబుల యంజలునడఁగిన యట్టువోలె." భార. శాం. ౨, ఆ.

అట్టె. దే. అవ్య. 1. ఆశ్చర్యమును తెలిపెడి; "గీ. నలునకాని నలినదళనేత్ర వరియింప, దట్టెచూతమనుచు నమరవరులు." భార. అర. ౨, ఆ.—2. దుఃఖమును తెలిపెడి, (చూ. అటె.)

అట్టెడ. దే. వి. 1. పూడికయెత్తుటకు ఈఁతబద్దలులోనగువానితో అల్లినతట్ట; 2. నెరసులు పోఁగొట్టుటకై కూర్చిన జల్లెడవంటి తడిక; 3. కాయధాన్యములయందలి మట్టిగడ్డలు మొదలగువాని వెలువరించుటకుఁ గట్టిన గోఁగుకట్టెలులోనగువాని మోపు; 4. వంతెన.

అట్ఠము. వై. గ్రా. వి. వేదభాగము, అష్టకము.

అట్లు. దే. అవ్య. ఆప్రకారము. "క. అమరవరులం దుఁబురుషో, త్తముఁడెట్లువిశేషమట్లు ధరణిం గలతీ, ర్థములందునుబుష్కరతీ, ర్థముఁగరమువిశేషమభిమతార్థప్రదమై." భార. అర. ౨, ఆ. (దీనికి వ్యుత్పత్తియందు ప్రకారముమాత్రమర్థము. చెప్పినట్లు చేయుము. మొ.)

అడ. దే. వి. 1. ముద్ద; "సీ. అడలవెన్నెలఁజక్కిరిడి చొక్కువెన్నెలఁబూనికనాళీలుగానుగూర్చి." య. ౨, ఆ.—2. ఆకృతి. "ధూర్జటికంటె కడింది మంటలో, నడ పొడగానరాక తెగటాఱెయు." స్వా. 3, ఆ.

అడఁకువ. దే. వి. అణఁకువ, నమ్రత.

అడఁగారు. దే. అ. క్రి. అడఁగు, ఉపశమిల్లు.

అడఁగు. దే. అ. క్రి. 1. తగ్గు; 2. ఉపశమిల్లు; 3. నమ్రమగు; 4. నశించు; 5. లోపడు.

అడంగు. హిం. వి. మొదటిచోటు. విశే. తగులుబడియైన.

అడఁచే. దే. ప్రే. అడఁగఁజేయు. (అనుప్రయుక్తమైన అడఁగుధాతువునకును రూపమిట్లెయుండునది.)

అడకము. దే. విశే. లోపలనఱఁగినది, అంతర్భూతము. "ద్వి. నానామరేంద్రబృందము మాయలెల్ల, హరిమాయలోపల నడకముల్." విష్ణు. పూ. ౧, ఆ.

అడకించు. దే. స. క్రి. 1. అపహ్నవించు; "చ. పలికిన నట్లయున్నదియె పత్రికలో నడకించెదోననుక్, జెలియిటుచూపుమాయనుచుఁ జేరఁగఁ

పోవుచుఁజేయిసాఁచెనా, యలినిభవేణి తత్సఖి యుఁ నట్టిటుపాఱు మదేవునానయేఁ, గలదియె యింతయుంజదువఁ గావినుచూచెదు గానినావు డుక్." ప్ర.భా. 3, ఆ.—2. వంచించు. "గీ. అకటనీవునన్ను నడకించిపోఁజూచె, దేనుమోసపోనుగానిగోవ, యడవిలోనసనున్న యంతసెపులి యింత, యెఱుకలేనిదయ్యెనే తలంప." భో. ౬, ఆ.

అడకొత్తు. దే. వి. (అడకాయ+ఒత్తు.) పోఁకొత్తు, శంకులు. "ఓర్వదుబంధుజాలమడకొత్తునొత్తును మామగారు." శశాం. 3, ఆ.

అడఁగుబొద్దు. దే. వి. లేలుదారిలోపల నణఁగియుండునట్లు గోడయంచులయందు గీటి యేర్పఱచెడు బొద్దు.

అడగొను. దే. అ. క్రి. (అడ+కొను.) అడకట్టు, ముద్దకట్టు.

అడగోలుకొను. దే. స. క్రి. (అడ+కోలుకొను.) అపహరించు. "ఉ. ఆవెశంకరార్ధదే, హంబడగోలుకొన్నసతియద్భుతరూపవిలాసగేయముల్." హరి. ఉ. ౬, ఆ. "ఇల్లడసొమ్ము, నడగోలుకొని త్రోచునతనిగతికి." భో. ౬, ఆ.

అడజెడి. దే. వి. అలజడి, దుఃఖము. (చూ. అడజెడిపెట్టు.)

అడజెడిపెట్టు. దే. స. క్రి. దుఃఖపఱచు. "చ. నన్నడజడిపెట్టుమాట యిటు లాడఁగఁగూడదు నెయ్యాయకార్యముల్, విడువులతాంగి." మార్క. ౧, ఆ.

అడదడి. దే. వి. ప్రభుత్వము. (అప్ర.)

అడప. దే. వి. అడపముంచుకొనియుండు ఆఁడుది. "చ. కలికివరాటరాజడప కప్పురవీడెమువెట్టె వంచనన్, నలునడపంబువానికి ఫణాధరవల్లి దళాంతరంబునన్, బలితపుఁదేలుమైనమునఁబన్ని." నై. ౭, ఆ.

అడపకత్తె. ద్వ. వి. (అడపము+కత్తె.) అడపమునుంచుకొనియుండునది. (రూ.) అడపకత్తియ.

అడపకాఁడు. దే. వి. అడపమునుంచుకొనియుండు వాఁడు.

అడపట్టె. ద్వ. వి. పొలములో విత్తనమువిత్తి మిట్టపల్లము సమమగుటకై యెడ్లనుకట్టి త్రోలెడు మ్రాను, దిండు.

అడపము. దే. వి. 1. పక్కలాకులతిత్తి. 2. మంగలతిత్తి.

అడపాడ. దే. వి. జాడ. "అతండు...వారియూసుచే నడపాడలేకపోయె." కళా. ౭, ఆ.

అడబాల. వై. విశ. వంటవాఁడు, వంటలక్క*. "ద్వి. అడబాలకొనిపోయియమ్మినుఁజించి, కడుపులో సెకబాలుఁగనివెఱఁగంది." భాగ. ౧౦. స్క.౦.

అడరు. దే. అ. క్రి. 1. అతిశయించు; "క. ఆపాదమస్తకముత. ద్రూపమువీక్షించుచుం గుతూహలమడరన్." భార. విరా. ౧, ఆ.—2. పూను; "ఎ, గీ. ఇట్టిగోరత్నమెుక్కనాఁడేకతంబ, పోఁకుమేయుచునుండఁబెబ్బులియొకండు, దానిఁగని పొంచియుండలెల్లదాఁచివాల,మవనిఁదాటించుచు నుద్రేయనడరుటయును." భో. ౪, ఆ.—3. కలుగు; "క. కడులజ్జయుదైన్యంబును, నడరె." భార. అర. ౬, ఆ.—4. త్వరపడు; "క. మీరాఁకలిపెల్లునునా, హారంబుగశవముఁగొనుటకడరితిరి." భార. అను. 3, ఆ.—5. వర్ధిల్లు; "క. ఈరీతినొబళేశమ. హీరమణునివంశమడరె." రామా. ౧, ఆ.—6. విజృంభించు; "వ. కాలరుద్రులంబోలెనడరుచు." వీర. ౪, ఆ.—7. వ్యాపించు. "క. వఱదులు మనచేరువఁబె, ల్లఱుముటబెట్టెదురుగాలి యడరుట." భార. కర్ణ. ౨, ఆ.—వి. ఆధిక్యము. "క. గొనములసంద్రముయిత్తెఱఁ, గునఁజాలుపుఁదేర్లఁ డుకొదయొదవనిపెం, పుననడరొందుచు." అచ్చ. ఆ, కాం.

అడరించు. దే. ప్రే. బాణమును ప్రయోగించు. "సీ. అతఁడడరించునానాస్త్రశస్త్రముల హుంకార రవమునఁ. గాఁచెదేవి." మార్క. ౬, ఆ.

అడరుచు. దే. ప్రే. అడరించు. (రూ. అడర్చు. "వెండియునాగ్రహంబున సువేగునిమధ్యముద్రెవ్వ నొక్కబల్ కాండమునడర్చె." నై. ౭, ఆ.)

అడరుదెంచు. దే. అ. క్రి. (అడరు+తెంచు.) అడరు, అతిశయించు. "గీ. రెండుదరులుముంచి యొండొండవెల్లువ, యగ్గలింప నురువులడరుదేర, నతిరయమునఁ బఱచునయ్యేటివట్టోడ్డి, పోయెదవ్వఁగాఁగభూవిభుండు." మార్క. ౫, ఆ. (అడరుధాతువునకువలె దీనికిని సందర్భానుసారముగా అర్థములన్ని చెప్పుకొనవలెను.)

అడలు. దే. అ. క్రి. 1. ఏడ్చు; "క. అనుచుందొరఁగెడునశ్రుల, మునిఁగినమోముతనవక్షమునఁజేరిచియ, వ్వనితయవస్థయతొల్చుచు, ననిలసుతుండడలెదేహములమటఁబొందన్." సం. "ము

ఖమానీయవైపత్న్యొరరోదపరవీరహా." భార. విరా. ౨, ఆ.—2. విలపించు; "సీ. అనివిలాపింపనూరార్చియేటికిఁ గ్రేపుఁ బాసిగోడ్డో యలెడి పగిదినడలె, దు." జై. ౬, ఆ.—3. శోకించు. "క. కొడుకులదెసనెవ్వగఁజే, డ్పడివందుర్యోయు న్నయా నృపాలునడుగులం, బడిభీష్మువాటు సెప్పుచు, నడలికడున్నాదమెసఁగ నాక్రందించెన్." భార. భీష్మ. ౧, ఆ.—4. భయపడు. "సీ. పల్లెరంబిడులోనె పాలుపత్తెమునేయు నతివకాయిందఱ కడలుకుడుపు." పాంచా. 3, ఆ.—వి. 1. శోకము. "వ. ధర్మనందనుండు వెడ వెడఁదెలిసియు మగుడనిగుడునడలున." సం. "తతస్త్రత్ర మహాన్ శోకః ప్రాదురాసీన్మహాత్మనః." భార. సౌ. ౨, ఆ.—2. భయము. (అందఱికి వానియడలు పెద్దదిగానున్నది.)

అడలుకొను. దే. అ. క్రి. అడలు, శోకించు. "గీ. అత్తెఱంగెల్లనాలించియపుడుచాల్ప, టరదముల దొరతద్దయు నడలుకొనుచు." అచ్చ. ఆ. కాం.

అడవి. వై. వి. కాన, అరణ్యము. [అడవిశబ్దము ముందుగల సంజ్ఞావాచకశబ్దములు—అడవికంద (సర్పనాశముి), అడవికాకర (వనకారవేల్లముి), అడవికిక్కస (దేవనాళముి), అడవికోడి (వనకుక్కుటము), అడవిగెనసు (పిండాంశుకముి), అడవిచెఱకు (కాంతారముి), అడవిచేమ (శకులముి), అడవితొగరి (తువరికి), అడవితొలసి (క్షవకముి), అడవిదున్న (వనమహిషము), అడవిదోమ (దంశి), అడవినువ్వులు (జర్తిలము), అడవిపంది (వనసూకరము), అడవిపెసలు (వనముద్గము), అడవిప్రత్తి (భారద్వాజిి), అడవిబచ్చలి (వనోపోదకి), అడవిబీర (కోశఫలి), అడవిమల్లె (ఆస్ఫోటి), అడవిమామిడి (ప్రియాలముి), అడవిమామెన (శారిబాభేదముి), అడవిమునగ (వనశిగ్రువుి), అడవిమేక (ఇడిక్కము), అడవిమొల్ల (యూథికి), అడవియులవలు (వనకులుత్థము), అడవిసదాప (శాలేయముి), అడవీఁగ (దంశము). మొ.]

అడవికుక్క. వై. వి. తోఁడేలు, అరణ్యశునకము.

అడవితిరుగుడు. ద్వి. వి. కోఁతి, వానరము.

అడవినట్టు. ద్వి. వి. అడవితిరుగుడు. (ఇట్లు అడవిసెలవు, అడవిమనికి. మొ.)

అడసాల. వై. వి. వంటయిల్లు, మహానసము.

అడావుడి. హిం. వి. అల్లరి, దడబిడలు.

అడి. వై. ఉప. 1. అధికము; "క. అడిసిగ్గులుతమకంబులు, నుడివోవఁగ." మార్క. ౮, ఆ.—2. వ్యర్థము*. "క. అడిబీరపుఁదులువగెలుచున టెపాండవులన్." భార. ద్రో. ౪, ఆ.

అడిగండ్లు. దే. వి. బ. (అడుగు+కండ్లు.) మలువఁగా అడుగున నిలిచిన ఱాళ్లు. "ఆ. అడిగండ్లు మలిగండ్లు, తిరిపమిడెడుకటికిదేబెలెల్ల." వేమన.

అడిగము. దే. వి. భారవిశేషము. "చ. లణగము లాసుకంట్లములు తండిగముల్ సలకల్ దడెల్ కుతూ. గణములు చెక్కుగుంపు లడిగంబులు." హంస. ౫, ఆ.

అడిగట్టు. దే. వి. (అడుగు+కట్టు.) పావ, పాదుక. "ద్వి. హారగణంబులకెల్ల నడిగట్టనిన." ప్రభు. ౪, ఆ. (అడుగు, కట్టు ఈరెండుపదములుచేరునపుడు గకారముమీఁది ఉకారమునకు ఇకారము వచ్చినది. ఇట్లు అడిగొట్టు అడియాలముమొదలగువానికి నెఱుఁగునది. పదములు ఒకటితోనొకటి చేరునపుడు వర్ణలోపవర్ణాగమవర్ణాదేశములు పెక్కులు పెక్కువిధములుగా వచ్చుచున్నవి. ఉదా. ఆకె, నూనె, తామరపాకు, ఇనుమడి. మొ.)

అడిగొట్టు. దే. విశ. (అడుగు+కొట్టు.) కుత్సితుఁడు. "ఎ. గీ. కఱటి యడిగొట్టు పలువ యేతరి గరాసు, లందు కూళ చెనఁటి కుచ్చితుండు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్యగాఁజెలఁగు." ఆం. భా. కృ. ని.

అడిచిపడు. ద్వి. అ. క్రి. 1. ఉమకించు, త్వరపడు; "క. జడనిధిచందంబుననిమ్మడువొప్పఁగ నిప్పుడేమి మాఁడెనునిమ్మై, నడిచిపడరత్తెనెవ్వగ, లుడుగుఁడుమఱిచూచికొంద మొయ్యనతఱితోన్." భార. శాం. 3, ఆ.—2. మండిపడు. "గీ. అడిచిపడునాజ్యహోమమంత్రాహుతులకు." వై. ౪, ఆ. "గీ. పాలునెయ్యినేలపాలైనఁజిడిముడి, పడుచుఁబడుచుమీఁద నడిచిపడుచు." వి. పు. ౭, ఆ.

అడిచిపాటు. ద్వి. వి. త్వర. "సమరమువేక్షించి శాంతిమైనుండెడ నడిచిపాటేటికి." భార. భీష్మ. 3, ఆ.

అడితి. దే. వి. ఒకవర్తకుఁడు మఱియొకఁడం పెడు సరకులనమ్మి మరల వానికి సరకులుగొనిపంపుటకై వానివద్ద నూటికింతయని పుచ్చుకొనెడుతఱుగు.

అడిత్రాగుడు. దే. వి. (అడిగి+త్రాగుడు.) కఱవు, దుర్భిక్షము. "క. అడిత్రాగుడనకయిప్పటి, కడిఁదికినేమాంసమైన గ్రక్కునఁగొనిరం, డెడసేయకనుచునసిపినఁ, గడువడినలువురునుబోయిగహనములోనన్." పంచ. నా. ౧, ఆ.

అడిదపుమెకము. ద్వ. వి. (అడిదము+మెకము.) మీఁగండ్లమెకము, ఖడ్గమృగము.

అడిదము. దే. వి. కత్తి, కరవాలు, ఖడ్గము.

అడియఁడు. దే. విశే. (అడుగు+అఁడు.) పాదసేవకుఁడు. "సీ. దండంబుదర్పితో ద్దండరక్షోహర్త కడియండజాతరూపాంబరునకు." రుక్మాం. ౧, ఆ.

అడియరి. దే. వి. (అడుగు+అరి.) కింకరుఁడు. "ఇంక, నడియరితనముననపాండవులనాశ్రయింపఁగఁజాల." సం. "కథమస్యభరిష్యామి ప్రేష్యభూతోదురంతకృత్." భార. సౌ. ౧, ఆ.—విశే. లోభి. "క. యాగార్థమడిగినర్థము, యాగమునకుఁబెట్టవలయు నడియరియైతా, భోగార్థముగాదాఁచిన, యాగమబాహ్యుండు కాకియైజన్మించున్." శిక్షా. ఆచా. కాం.

అడియాలము. దే. వి. (అడ+ఆలము.) గుఱుతు, చిహ్నము. (ఆలశబ్దమునకిక్కడ స్థానమర్థము.)

అడియాస. వై. వి. (అడి+ఆస.) కలుగునసెడియాశ, ప్రత్యాశ*. "సామ్యములఁగోరక పొమ్మడియాసయేటికిన్." భార. అర. ౪, ఆ. (చూ. దొడ్డ.)

అడియొత్తు. దే. వి. (అడుగు+ఒత్తు.) అడిగట్టు. "ద్వి. జన్నిదంబులుచిక్కుజడలును బెట్టి, యడియొత్తునుంచి." భాగ. ౫, స్కం.

అడిసాటా. దే. వి. (అడితి+సాటా.) తఱుగుబేరము.

అడుకు. దే. స. క్రి. దొంతిగనిడు. వి. 1. దొంతి; 2. బ. వడ్లునానఁబోసివేఁచికొట్టినవి, చిపిటము. "క. అడుకులుదిన్నట్లగునే, కడుపునఁగుట్టెత్తినపుడు." భార. ద్రో. ౪, ఆ.

అడుగంటు. దే. అ. క్రి. (అడుగు+అంటు.) వట్టు. విశే. బ. అడుగునవిలిచినవి. "ర, త్నాకరరత్నరాసులడుగంట్లు." కాశీ. ౧, ఆ.

అడుగు. దే. స. క్రి. 1. ప్రశ్నముచేయు; 2. యాచించు. వి. 1. క్రిందు; 2. పాదము; 3. పాదప్రమాణము. విశే. అధమము. "గీ. కొమ్మ, యడుగులకునుజిగురులడుగులయ్యె." అని. ౧, ఆ.

అడుగుకొను. దే. స. క్రి. 1. ప్రార్థించు; 2. యాచించు.

అడుగుకోలు. దే. వి. 1. ప్రార్థన; 2. యాచన.

అడుగుపడు. ద్వ. అ. క్రి. అధమమగు. "క. లలింగొప్పెక్కించితిమధు, పులశుకులనునడుగుపఱచివుష్పాస్త్రమా, లలకునుమంచంబులుబొఁ, పలకునుబేఁటలనుమాటబళినిజమయ్యెన్." చంద్ర.

అడుచు. దే. స. క్రి. కొట్టు, తాడించు. "క. మదమునపెలుచన యొకగా, డిదకొడమంగోలఁగొనియడిచె." భార. అను. ౧, ఆ.

అడుజు. దే. వి. ఒకజాతిడేగ, అఱుజు.

అడుప. దే. వి. (అడుగు+పట్టినది.) పశువులకాళ్లయందుఁగలిగెడు వ్యాధివిశేషము. "సీ. పశుపాదరోగంబు పరఁగు నడుపయన." ఆం, భా. ద్వి. మ.

అడుపు. దే. వి. ఆటు, కొట్టు, తాడనము.

అడువ. దే. విశే. (అడుగు+పట్టినది.) ప్రాఁత. పురాతనము. (అడువసరకులు.)

అడువు. దే. స. క్రి. అడుగు. "ఎ, గీ. అనుచుమన్యువేగంబుననడువ." (నలకథయందు అడుగఁగాననియు, హరిశ్చంద్రకథయందు కొట్టఁగాననియు అర్థములు.) హన. ౫, ఆ.—వి. పాదము.

అడువుఁబుట్టువు. దే. వి. (అడువు+పుట్టువు.) కాఁపువాఁడు.

అడుసు. దే. వి. బురద, పంకము.

అడ్గు. దే. స. క్రి. 1. ప్రశ్నముచేయు; 2. యాచించు. వి. 1. క్రిందు; 2. పాదము; 3. పాదప్రమాణము. విశే. అధమము.

అడ్డ. యు. దే. వి. గుంటకలోనగువానిదిండు. వై. కుంచములోసగము*.

అడ్డంకి. దే. వి. అడ్డి, నిరోధము.

అడ్డకట్ట. దే. వి. (అడ్డము+కట్ట.) ఏఱులోనగువానినీళ్లు వెలికిఁబోక కట్టెడు కట్ట, ఆనకట్ట.

అడ్డకట్టు. దే. స. క్రి. (అడ్డము+కట్టు.) అడ్డగించు, నిరోధించు. "గీ. అపరకాలుఁడడ్డ, కట్టుకొనియున్న విపినమార్గమున." పర. ౪, ఆ.

అడ్డకత్తి. దే. వి. (అడ్డము+కత్తి.) ఆయుధవిశేషము, పట్టిసము.

అడ్డకమ్మి. ద్వ. వి. (అడ్డము+కమ్మి.) గడపయందు త్రొక్కుడుకమ్మికి సరిమీఁదుగా నడ్డముగ నేర్పఱుపఁబడిన దారువిశేషము, నాస.

అడ్డకట్టు. దే. వి (అడ్డము+కట్టు.) అడ్డి, విఘ్నము. (నీవు నామాటకు అడ్డకట్టువేయకుము.)

అడ్డకొడమ. దే. వి. (అడ్డము+కొడమ.) మత్స్యము లఁబట్టు నౌకానౌకసాధనము. "గీ. కొడమ తిట్టడ్డకొడమ ద్రొబ్బుడుపటంబు." హంస. ౪, ఆ.

అడ్డగాలు. దే. వి. (అడ్డము+కాలు.) అడ్డకట్టు. "క. తలగలిగినఁగుల్లాయలు, గలవేవగనైననీవు గలిగి నఁదాపు, కృలరవములెన్నియైనం, గలిగెడుఁ బోకుమనియడ్డగాల్ వేయంగన్." సా. ౨, ఆ.

అడ్డగించు. దే. స. క్రి. అడ్డకట్టు. నిరోధించు.

అడ్డచాఁపు. దే. వి. (అడ్డము+చాఁపు.) అడ్డవాసపు దూలము.

అడ్డనము. వై. వి. 1. బెత్తములోనగువాని చేతఁ జేయఁబడినకేడెము; (చూ. ఒడ్డనము.) 2. కేడెము. "వ. అంతఁగ్రోధనుండు గరవాలంబునడ్డనంబునుగొని." రా. యు, కాం.

అడ్డపట్టు. దే. స. క్రి. (అడ్డము+పట్టు.) అడ్డముగా పట్టు. "ద్వి. అడ్డపట్టెడు బాలుఁ డెటవెయో యమ్మ." సా.

అడ్డపట్టె. ద్వ. వి. (అడ్డము+పట్టె.) మడి చదువుచు ఉంచెడి పలక. (రూ.) అడ్డపట్టియ.

అడ్డపడు. ద్వ. అ. క్రి. (అడ్డము+పడు.) అడ్డము వచ్చు.

అడ్డపాటు. ద్వ. వి. అడ్డపడుట, నిరోధము.

అడ్డపాప. దే. వి. 1 (అడ్డము+పాప.) అడ్డముగా పట్టఁదగిన శిశువు; 2. దూరదృష్టిలేనివాని కన్నులలోనిపాప.

అడ్డపెట్టు. దే. స. క్రి. (అడ్డము+పెట్టు.) 1. అడ్డకట్టు, నిరోధించు; "గీ. అడ్డపెట్టెదఁగాక తీవ్రాంశురథము." కాశీ. ౧, ఆ.—2. ఈడుపెట్టు. వి. అడ్డగింత, నిరోధము. "అడ్డపెట్టభిసారికాంగనలకు." చంద్ర.

అడ్డబాస. దే. వి. నాసాభూషణవిశేషము. (దీనిని బులాకి అందురు.)

అడ్డమాను. దే. వి. (అడ్డము+మాను.) అడ్డపట్టె.

అడ్డము. దే. వి. 1. నిరోధము. 2. చోటు. 3. తాకట్టు. 4. పూఁట. విణ. నిరోధకము. (వృత్తియందు అంత్యవర్ణలోపము. అడ్డకట్టు, అడ్డగాలు, అడ్డవేడెము. మొ.)

అడ్డరిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకదినుసు పోలీ.

అడ్డవాట్లు. దే. వి. బ. (అడ్డము+వాట్లు.) అడ్డకట్టు. (నీవేల దానికి అడ్డవాట్లువేసెదవు?)

అడ్డవాతియమ్ము. ద్వ. వి. (అడ్డము+వాయి+అమ్ము.) ఒకదినుసుబాణము.

అడ్డవేడెము. ద్వ వి. (అడ్డము+వేడెము.) పాము నడకవంటి గుఱ్ఱపునడ. "రవగాలునుజోడనయడ్డవేడెముల్, దొక్కుడువాళిజిల్గు నడలుంగని పించుచు." సా. ౧, ఆ.

అడ్డసరము. వై. వి. అటరూషము*.

అడ్డసాళులు. ద్వ. వి. బ. (అడ్డము+సాలెలు.) పాచికలు. "గీ అతఁడుగాండివముననడ్డసాళులు వైవఁ, డురులనంపవాన గురియుఁగాని." సం. "నాక్షాన్ క్షిపతి గాండీవమ్" భార. విరా. ౪, ఆ. (రూ. అడ్డసాళ్లు.)

అడ్డాదిడ్డి. దే. విణ. (అడ్డము+దిడ్డి.) అక్రమము. (వాఁడు అడ్డాదిడ్డిమాటలాడుచున్నాఁడు.)

అడ్డి. దే. వి. అడ్డంకి, అభ్యంతరము, నిరోధము.

అడ్డిగలు. దే. వి. బ. ఆఁడువారు మెడనుంచుకొనెడు ఒకదినుసు సొమ్ము, గ్రైవేయకము.

అడ్డిపడు. ద్వ. అ. క్రి. అభ్యంతరమగు.

అడ్డీ. దే. వి. అనుకైనవస్తువుయొక్క పూఁత. (అప్ర.)

అడ్డు. దే. స. క్రి. అడ్డగించు. "జగమడ్డఁదగుదొడ్డసత్తియై." నీలా. ౧, ఆ.—వి. అడ్డగింత. "పారనేత్రములకడ్డుచొరకమున్న." కాశీ. ౩, ఆ.

అడ్డుగ. వై. వి. రూకలోసగము, అర్ధపణము*.

అడ్డుగట్టు. దే వి (అడ్డు+కట్టు.) 1. అడ్డకట్టు; 2. గడియమ్రాను. విణ. విఘాతము. "క. నీయడ్డుగట్టుమాటల, కీయడఁబనియేమి." రుక్మాం. ౫, ఆ.

అడ్డుగొను. దే. అ. క్రి. (అడ్డు+కొను.) అడ్డపడు. "గీ. అడ్డుగొనిసోఁకుదొరమఁబ్రవాస్తుఁడనియె." అచ్చ. యు, కాం.

అడ్వాన్సు. ఆం. వి. ముందుగానిచ్చు రూకలు.

అణఁకువ. దే. వి. అడఁకువ, నమ్రత.

అణఁగారు. దే. అ. క్రి. అడఁగారు, ఉపశమిల్లు.

అణఁగు. దే. అ. క్రి. 1. తగ్గు; 2. ఉపశమిల్లు; 3. నమ్రమగు; 4. నశించు; 5. లోపడు.

అణఁచు. దే. ప్రే. అడఁచు, అణఁగించు.

అణక. దే. వి. మెడమీఁదనున్న కాఁడిమొదలగువానిని మెడక్రిందికి తెచ్చుకొనుట. "సీ. వెగడొంది రపతేరి సెగలఁగట్టినయట్టి వాహంబులణకలు వైచికొనియె." విక్ర. ౪, ఆ.

అణకించు. దే. స. క్రి. అడకించు. "ద్వి. అణకించు నొకటిరెండడుగులవానిఁ, బ్రణుతవిఖ్యాతి సంపదపెంపుగలిగి." భాగ. ౧, స్కం.

అణకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అధముఁడు, కుత్సితుఁడు.

అణవీనము. సం. విణ. (అ. ఆ. అ.) అణువులుపండునది. (పొలము.)

అణవ్యము. సం. విణ. (అ ఆ. అ.) అణవీనము.

అణా. హిం. వి. రూపాయలో పదియాఱవవంతు.

అణి. సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. ఇరుసుతుదిచీల; 2. అంచు; 3. ఎల్ల.

అణిమ. సం. వి. న్. పుం. 1. ఒకయైశ్వర్యము; (చూ. ఐశ్వర్యము.) 2. అణుత్వము.

అణీయసు. సం. విణ. (స్. ఈ. స్.) అల్పిష్ఠము, మిక్కిలియణువు. (ఈకారాంతమైనపుడు అణీయసీ అని రూపము. ఇట్లంతట నెఱుఁగునది.)

అణుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అల్పుఁడు; 2. నేర్పరి.

అణుజో. దే. వి. అనుజో. "గీ. సాళువముగిద్దుకడుజువేసడముకురుజు. బాఁజుసెలకట్టె జాలియబైరియణుజు. నోరణంబునునాదిగాఁ బేరువడిన, వేఁటడేగలగిఱికొనవిడిచికడిమి."హరిశ్చ.౨,ఆ.

అణువు. సం. వి. ఉ. పుం. 1. చిఱువడ్లు; 2.లేశము. విణ. అల్పము.

అతఁడు. దే. స. ఆశబ్దమునకు మహదర్థకపుంలైకవచనము, ఆతగాఁడు.

అతకరించు. వై. స. క్రి. క్రిందుపఱుచు, అధఃకరించు; "గీ. అధికులగుతాపసులనెల్లనతకరించి, తానయఖిలలోకాధిపత్యంబునొందె." హరి. పూ. ౪, ఆ.—2. అతిక్రమించు*. "సీ. ఆచార్యులరుమిమ్మునతకరించుట దోసమైనను నొకమాటయాడవలసె." లక్ష్మీ. ౪, ఆ.

అతగుఁడు. దే. విణ. దుర్బలుఁడు. "క. అతగులచే ద్రుపదుఁడుబల, హృతుఁడైపట్టువడనంత యల్పుఁడె." కవిక. ౬, ఆ. "ద్వి. అతివీరుతోఁ గలహము పెట్టుకొన్న, యతగునిరీతి." ప్రభు. ౫, ఆ.

అతనుఁడు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు. విణ. గొప్పవాఁడు.

అతర్కణము. వై. వి. మట్టుమీఱినకార్యము*. (వాడుకలోనిది.)

అతలసు. హిం. వి. వస్త్రవిశేషము.

అతసి. సం. వి. ఈ. స్త్రీ. నూనెయగిసె†.

అతిక్రమము. సం. వి. అ. పుం. అతిపాతము, మీఱుట.

అతిక్రమించు. సం. స. క్రి. మీఱు.

అతిక్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) అతీతము, మీఱినది.

అతిక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. అతిక్రమము.

అతిగండము. సం. వి. అ. పుం. ఒకయోగము. (చూ. యోగము.) విణ. దొడ్డచెంపగలది.

అతిచర. సం. వి. ఆ. స్త్రీ. మెట్టదామర†.

అతిచ్ఛత్ర. సం. వి. ఆ. స్త్రీ. సదాప†. అ. పుం. ము. గుడ్డికామంచి†.

అతిథి. సం. వి. ఇ, పుం, స్త్రీ. విందు. పుం. కుశునికొడుకు.

అతిదేశము. సం. వి. అ. పుం. 1. ఒకచోటఁజెప్పఁబడినదానిని సామ్యముఁబట్టి మఱియొకచోట నుపయోగపఱచుట; 2. బదులు.

అతిధృతి. సం. వి. ఇ. స్త్రీ. ఒకఛందస్సు. విణ. అత్యంతధృతిగలవాఁడు.

అతినువు. సం. విణ. ఉ. ఓడఁగడచినది.

అతిపథము. సం. వి. న్. పుం. సత్పథము, మంచిత్రోవ.

అతిపాతము. సం. వి. అ. పుం. అతిక్రమము.

అతిబల. సం. వి. ఆ. స్త్రీ. 1. ముత్తవపులగముదినుసు†; 2. (విశ్వామిత్రుఁడుపదేశించిన) ఒకవిద్య. విణ. మిక్కిలి బలముగలది.

అతిభూమి. సం. వి. ఇ. స్త్రీ. అతిశయము.

అతిమాత్రము. సం. క్రి. విణ. అ. న. పెల్లు. విణ. అధికము.

అతిముక్తము. సం. వి. అ. పుం. 1. తినాసము†; 2. పువ్వులగురివింద†. విణ. కూడికలేనిది.

అతిరథుఁడు. సం. వి. అ. పుం. పెక్కుపలుకాండ్రతో పోరెడియోధుఁడు.

అతిరసము. సం. వి. అ. పుం. భక్ష్యవిశేషము. "సీ. అలివేణి నీచేతియతిరస రుచి రసజ్ఞానందమయ్యెనేమనఁగవచ్చు." అని. ౧, ఆ.

అతిరిక్తము. సం. విణ. (అ. ఆ. అ.) సమధికము. హెచ్చినది.

అతిరేకము. సం. వి. అ. పుం. ఆధిక్యము హెచ్చు.

అతివ. దే. వి. ఆఁడుది, ఇంతి, వనిత.

అతివస. వై. వి. ఒకమందుదినుసు, అతివిష*.

అతివాదము. సం. వి. అ. పుం. పరుషముగా మాటాడుట.

అతివాసము. వై. వి. శ్రాద్ధదినమునకుముందుదినము.

అతివిష. సం. వి. ఆ. స్త్రీ. అతివస*.

అతివృష్టి. సం. వి. ఇ. స్త్రీ. దేశమునకు హానికరమైన మిక్కిలివాన.

అతివేలము. సం. క్రి. విణ. అ. న. మెల్లు. విణ. అధికము.

అతిశయము. సం. వి. అ. పుం. ఆధిక్యము, అగ్గలిక.

అతిశయిల్లు. సం. అ. క్రి. అగ్గలించు.

అతిశాయి. సం. విణ. (న్. ఈ. న్.) అతిశయించినది.

అతిసర్జనము. సం. వి. అ. న. 1. ఈవి; 2. కొల.

అతిసారకి. సం. విణ. (న్. ఈ. న్.) అతిసారరోగముగలవాఁడు.

అతిసారము. సం. వి. అ. పుం. రోగవిశేషము.

అతిహసితము. సం. వి. అ. న. శరీరకంపముతోఁ గూడిననవ్వు.(చూ. హాసము.) (ఇది అధమము.)

అతీంద్రియము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్షముకానిది.

అతీతము. సం. విణ. (అ. ఆ. అ.) అతిక్రాంతము, కడచినది.

అతుకు. దే. అ. క్రి. అంటుకొను. అం, ప్రే. అతికించు. వి. 1. అతుకుట; 2. అతికినతావు. (రూ. అదుకు.)

అతులము. సం. విణ. (అ. ఆ. అ.) సరిలేనిది.

అతులితము. సం. విణ. (అ. ఆ. అ.)——పై.——

అత్త. ఉభ. దే. వి. 1. మగనియొక్క తల్లి; 2. భార్యయొక్క తల్లి.—సం. ఆ. స్త్రీ. 1. అక్క; 2. తల్లి. (సంస్కృతముననీయర్థములు కొన్ని పుస్తకములయందు వ్రాయఁబడియున్నవి.)

అత్తడి. దే. వి. గోడిగబుతువు. (గోడిగ=ఆఁడు గుఱ్ఱము.)

అత్తపత్తి. దే. వి. ఓషధివిశేషము, సోఁకుడుముడుఁగు.

అత్తమిల్లు. వై. అ. క్రి. 1. అస్తమించు. "సీ. ప్రాలేయ కిరణబింబంబు వెల్వెలఁబాఱి యస్తాచలంబుపైనత్తమిల్ల." కాశీ. ౧, ఆ.—2. ఒఱగు*; "కాయలుత్తుంగ కుచపాళినత్తమిల్ల." స్వా. ౨, ఆ.—3. వ్యాపించు*; "వ. అంగళ్లముంగిళ్ల నత్తమిల్లిన ముత్తియంపురంగవల్లుల మీఁద." జై. ౨, ఆ.—4. శయనించు*. "సీ. పెనుఁబాఁపనునుఁ బానుపునఁదమ్మియింటి తొయ్యలియజ్జెతొత్తంగ నత్తమిలిన, వెన్నునకు." అచ్చ. బాల, కాం.

అత్తము. దే. వి. అరఁటిపండ్లగెల.

అత్తరము. దే. వి. త్వర. "వ. అప్పుడమి ఱేఁడు రెండు వెడందవాతితూపుల నతనికాళ్లు గత్తరించియయ్యత్తరమునొత్తరముకఁ బుచపఅచిన." రామా. ౮, ఆ. (రూ. అత్త్రము.)

అత్తరు. దే. వి. సుగంధతైలము, ప్రబోధనము. (రూ. అత్తరువు. "ఎ, గీ. తమ్మపడిగము మంచి గందంపుఁ గోర, తబుకుచిన్నారి యడపమత్తరువుకుప్పె, మొదలుగాఁగల వస్తుసంపదలుపొదలు, నమలమణిమయపటకుటీరాంతరమున." రసి. ౫, ఆ.)

అత్తలము. దే. వి. 1. ఈఁటె, కుంతము. "క. పెనుఁగడఁతదొడ్డయత్తల, మునవైచిన." సం. "ప్రాసేన సహదేవస్య శిరసి ప్రాహరద్భృశమ్." భార. శల్య. ౧, ఆ. (రూ. అత్తళము.) 2. బల్లెము. "ఈఁటెల డొంకెనలన్ గటార్ల బల్కాత్తుల నత్తలంబులను." కళా. ౮, ఆ.

అత్తి. దే. వి. మేడి, ఉదుంబరము*.

అత్తిక. సం. వి. ఆ. స్త్రీ. (నాట్యపరిభాషయందు) అక్క. (తెలుచుగా నిఘంటువులయందు అంతికయనియున్నది.)

అత్తు. దే. అ. క్రి. 1. కలుగు; "క. ఉత్తరమునఁ బోడమున్నబ్రు త్యుత్తరముత్తరములేకయుత్తరమగునే, యత్తినసువృష్టివలనన్. విత్తులకుంబోడమినట్టివిత్తులపోలెన్." పంచ. నా. ౧, ఆ.— 2. కూడు. "క. ఉత్తమమగుద్రవ్యంబును, విత్తంబునునగ్రజునకు వింశాంశంబున్, బొత్తుననిచ్చి సహోదరు, లత్తిసమాంశంబుగొనుట యర్హం బెందున్." విజ్ఞా. వ్య, కాం.

అత్తెము. వై. వి. హస్తకవచము. "గీ. జేగ, తెగలఁ దగనేర్పరించియత్తెములనుంచి, కదలెన్నపువెంబడినయూడిగములగములు." ఉ, రా. 2, ఆ.

అత్తెసరు. దే. వి. (అత్తు+ఎసరు.) గంజివారకుండ నన్నముతో నిమిడిపోవునట్లు పెట్టెడియెసరు.
అత్యంతము. సం. క్రి. విశే. అ. న. పెల్లు. విశే. అధికము.
అత్యంతీనుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పిచ్చుల విడిఁ గడు నడచువాఁడు.
అత్యయము. సం. వి. అ. పుం. 1. అతిక్రమము; 2. చేటు; 3. దండము; 4. దుఃఖము; 5. దోషము.
అత్యరాళము. సం. వి. అ. పుం. అరాళమనెడియేనుఁగునకంటె మిక్కిలి ప్రమాణముగలయేనుఁగు. (ఇది నింద్యము.) విశే. మిక్కిలివక్రము.
అత్యర్థము. సం. క్రి. విశే. అ. న. పెల్లు. విశే. అధికము.
అత్యాకారము. సం. వి. అ. పుం. తిరస్కారము. తెగడిక.
అత్యాహితము. సం. వి. అ. న. 1. మిక్కిలి వెఱపు; 2. బ్రదుకుఁగోరనిపని. విశే. కూడఁబడినది.
అదంత్రము. వై. విశే. స్వాతంత్ర్యము తప్పినది. "ఉ. మా, తౌముహూయాగతంత్రమునదంత్రము చేసి." కాశీ. ౬. ఆ. (దీనిని అతంత్రమని సంస్కృతముగానే చెప్పవచ్చునని తోఁచుచున్నది. అయినను ప్రతులయందట్లు లేదు.)
అదక. దే. వి. ప్రాంతచెప్పు.
అదటు. దే. వి. 1. గర్వము. "ఎ. అనిగర్వి చిపలికిన కాళరాత్రిఁజూచి కనలి రాత్రించరేశ్వరుండు. సీ. అట్టహాసముచేసియారాఁ ప్రతాపోక్తులాఁటదానికి నింతయదటువలదు." కాశీ. ౬. ఆ.—2. మదము. "ఎ. గీ. అనలచాలనచణమైన యదటుగలిగె." స్వా. ౫. ఆ.
అదనము. వై. విశే. అగ్గలము. అధికము.
అదను. దే. వి. సమయము. (రూ.) హదను.
అదపు. హిం. వి. గద్దింపు. హెచ్చరిక. భయము.
అదయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దయలేనివాఁడు.
అదరు. దే. అ. క్రి. చలించు. వి. 1. చలనము; "ద్వి. అదరునబెదరునెయ్యంబుతియ్యంబు." భాగ. ౧౦. స్కం.—2. బ. మిడుఁగుఱులు. "గీ. అనుంపేఁకనొక మహాచలశృంగంబు పటిచివైచె నమరవిభునిమీఁద. గోత్రవైరిఘోరకులిశాభిహతివ్రయ్య, నడిచెదానిఁజడలనదరులెగయ." భార. ఆర. ౫. ఆ. (వృత్తియందు ఏకవచనాంతమగు. అదరుటగ్గి. మొ.)
అదర్శనము. సం. వి. అ. న. 1. కల; 2. చూడమి.
అదలు. దే. అ. క్రి. బెదరు. (చూ. అదలుచు.)
అదలుచే. దే. ప్రే. అదలించు. (రూ. అదల్చు). "గీ. అతండురాజ, ధర్మమూఁదిచలింపకదల్చెనధిప." భార. కర్ణ. ౨. ఆ.) కోపమున గద్దించు. తర్జించు. (చూ. గద్దించు.)
అదలుపు. దే. వి. అదలించుట. (రూ.) అదల్పు, తర్జనము.
అదవద. దే. వి. కలఁత. "గీ. కీలింగబళించి యాతమ్మిచూలిమించి, శూలిఁగదలించియుగ్రగ్రహాళినొంచి, యొందునున్నను దెత్తునీయిందువదన, నదన నను జూడు మదవదల్ వదలియనృప." రామా. ౫. ఆ.—విశే. వ్యత్యస్తము. "ని. అదవదలైనపయ్యెదలునందముతప్పిన హారవల్లులున్." పెక్క. ౫. ఆ.
అదవదపడు. ద్వ. అ. క్రి. కలఁతపడు. "క. పదపదరాఘువనిలునిలు, మదవదపడవలదు దశరథాధప." రామా. ౪. ఆ.
అదాటు. వై. అవ్య. ఉన్నట్టుండి. (ఇది వాడుక లోనిది.)
అది. దే. స. ఆశబ్దమునకు అమహదర్థకప్రథమైకవచనము. (ఆయాఁడుది. ఆపశ్వాది. ఆజడవస్తువు.) (చూ. ఆ.)
అదిగో. దే. ద్ర. చూపుటను తెలుపునది. "గీ. పూనికర్ణాత్మజుఁడువృషసేనుఁడాత్త. సాయమును దాఁటెంచినట్టివాఁగల్లయదిగో." కళా. ౧. ఆ. (రూ. అదిగో. "సీ. రామానుజుండదిగో మహాయతిరాజునాయకుండనఁగనున్నాఁడు వెలసి." పర. ౫. ఆ.)
అదితినందనుఁడు. సం. వి. అ. పుం. అమరుఁడు, వేలుపు.
అదిర. దే. అవ్య. (అది+ర.) ఔరా. (రూ. అదిరా. "క. మదిరాక్షికి నేగుదుమగ. లదిరా." పాంచా. ౫. ఆ.)
అదిరిపడు. ద్వ. అ. క్రి. ఉలికిపడు.
అదిరిపాటు. ద్వ. అవ్య. ఉన్నట్టుండి, అకస్మాత్తుగా. "గీ. అదిరిపాటెవ్వఁడేకీఁచెనాకసమున, పాటలపుఁగృష్ణపింగళుఁడైనపురుషు, నాతనికి వత్సరద్వయంబవధనూవె, ప్రాణధారణమునకిల్లాలా

సురారి." సం. "అకస్మాద్వీక్ష్య తేయస్తు పురుషం కృష్ణపింగళమ్, తస్మిన్నేవ తక్షణేరూపం సజీవేద్వ త్సరద్వయమ్." కాశీ. ౫, ఆ.

అదుకు. దే. అ. క్రి. అతుకు. "మహోపలంబుతోఁ, నదికినరీతినున్న సవనాశ్వము.", జై. ౪, ఆ.— అం, ప్రే. అతికించు. వి. 1. అతుకుట; 2. అతికినతావు.

అదుము. దే. స. క్రి. అణఁచు.

అదుముడు. దే. వి. అదుముట.

అదురు. దే. అ. క్రి. చలించు. "క. అదురుదురేప గదాయతుఁ, డెదురుదు రేధైర్యమెడలిజీవితవాంఛల్, ముదురుదురేమూలలనరి, కెదురుదురేకా కఘూరులెచ్చోనయినన్." చంద్ర.—వి. చలనము. (చూ. అదరు.)

అదురుఁగ్రోవి. దే. వి. (అదురు+క్రోవి.) అదురువేటు.

అదురుఁద్రిక్కు. దే. వి. (అదురు+త్రిక్కు.) పసులరోగవిశేషము. "గీ. నరిడిపుప్పి కప్పనావురుకడుపూఁద, యదురుఁద్రిక్కుయనఁగనడరిమఱియుఁ, దెవులు లెన్నియేని తగిలియెంతయు మహోగ్రంబులయ్యెఁ బశుగణంబునందు." హరి. పూ. ౬, ఆ.

అదురుగడ. దే. వి. అదిరిపాటు. "వ. అదురుగడల్ సురారిభటు లాజయశంఖరవంబువీనులన్, గదిసిన గుండియల్వగులఁ గంపముతోఁదలలెత్తి." ఉ. రా. ౨, ఆ.

అదురుగుండియ. దే. విణ. భయపడుస్వభావముగల వాఁడు. భీరువు.

అదురుచు. దే. అ. క్రి. అదురుయొక్క రూపాంతరము. (రూ. అదుర్చు. "మ. ధరణీచక్రము దిర్దిరన్ దిరిగె మార్తాండుండు కుంభీభవ, త్కిరణుండయ్యెదిశావితానముఁ నడంకెన్ మిన్నదిర్చెన్ మహీ, ధరసంతానము గ్రక్కునంగదలె నుద్భ్రాంతంబులైయంబుధుల్, పారలెన్ గట్టులమీఁద బిట్టుపిడుగుల్ వ్రేసెన్ మహోదగ్రతన్." భార. ద్రో. ౫, ఆ.)

అదురువేటు. దే. వి. ప్రాణియందు ఇనుపగొట్టములు నాటించి వానియందు మందుగట్టించి అదురునట్లు వేసెడు వేటు

అదువ. దే. విణ. అస్థిరము. "వ. సదనంబులువిడిచి యదువలై యదువులు పదువులువదలి." భాగ. ౧౦, స్కం. పూ. "అదువగాఁపురము." ఆము. ౬, ఆ.

అదృక్కు. సం. విణ. శ్రీ. గ్రుడ్డివాఁడు.

అదృశ్యము. సం. విణ. (అ. ఆ. అ.) దృశ్యము కానిది. (దృశ్యము=చూడఁదగినది.)

అదృష్టము. సం. వి. అ. న. 1. అగ్నిజలాదుల వలనఁబుట్టెడికీడు; 2. భాగ్యము. విణ. చూడఁబడనిది.

అదృష్టి. సం. వి. అ. న. రోషముచేఁగ్రూరమైన చూపు.

అద్ద. వై. వి. 1. సగము; 2. అరసోల*; "సీ. అద్దయంచనఁగఁదదర్ధమొప్పు." అం. భా. ద్వి. వై.— 3. నూర్చుకవేసినకుప్పయొక్క క్రిందిసగముభాగము*. (దీనికి సగమను అర్థమునందు వ్యస్తముగాఁ బ్రయోగము కనఁబడలేదు.)

అద్దకము. దే. వి. వస్త్రమునకువేయురంగు.

అద్దగోడ. వై. వి. మఱుఁగుగోడ.

అద్దమరేయి. వై. వి. (అద్ద+రేయి.) అపరాత్రి, అర్ధరాత్రము.

అద్దము. వై. వి. ముఖముచూచుకొనెడు గాజుబిల్ల, దర్పణము.

అద్ది. దే. స. (చూ.) అది. (రూ. అయ్యది, అయది.)

అద్దికము. దే. వి. కావలి, రక్షణము. "ఎ, గీ. వాటివాటిలోనింత తాటోటుచేసి, యటుమటించక యుండఁగఁబైయద్దికముగ, నేవఁదిరుగాడువిశ్వాసులెపుడుమాకు, జాగిలంబులు సుమ్ము మా సామి కాన." సా. ౧, ఆ. (ఈయుదాహరణమునందు వాటివాటిలో అనునది గ్రామ్యము.)

అద్దియ. దే వి. శాడుగ. ఘాటకము.

అద్దిర. దే. అవ్య. (అద్ది+ర.) అదిర. "తాయియ, ద్దిరస్ఫురితంబుమమ్మయన." ఉ. రా. ౬, ఆ. (దీనికి అన్నయ్యలు అను ప్రయుక్తంబులగు. "అద్దిరన్న." "అద్దిరయ్య.") (రూ. అద్దిరా. "అద్దిరా వగలు." శకాం. 3, ఆ.)

అద్దిరపాటు. ద్వ. వి. అద్దిరపడుట. "అద్దిరపాటున వానిఁజూచి." సా. 3, ఆ.

అద్దు. దే. స. క్రి. 1. తోఁచు; 2. రంగువేయు.

అద్దువ. దే. విణ. (రూ.) అదువ. (చూ.)

అద్దె. దే. వి. అద్దియయొక్కరూపాంతరము.

అద్భుతము. సం. వి. అ. న. ఆశ్చర్యము. విణ. ఆశ్చర్యకరము.

అధ్వరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) భక్షకుఁడు, తిండిపోతు.
అద్యత్వము. సం. వి. అ. న. ఇప్పుడు.
అద్రి. సం. వి. ఇ. పుం. 1. కొండ; 2. చెట్టు; 3. సూర్యుఁడు.
అద్రికాకము. సం. వి. అ. పుం. కాకిదినుసు, కొండకాకి.
అద్రుచు. దే. అ. క్రి. అదురు, కంపించు. (అదురుచు యొక్క మాఱురూపము.)
అద్వయవాది. సం. వి. న్. పుం. జైనులదేవత.
అద్వైతము. సం. వి. అ. న. 1. అభేదము; 2. జీవేశ్వరులకైక్యముచెప్పెడిమతము.
అధఃకరణము. సం. వి. అ. న. 1. క్రిందుపఱచుట; 2. తక్కువపఱచుట.
అధఃకరించు. సం. స. క్రి. 1. క్రిందుపఱచు, అతకరించు; 2. తక్కువపఱచు.
అధఃకారము. సం. వి. అ. పుం. 1. క్రిందుపఱచుట; 2. తక్కువపఱచుట.
అధఃకృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రిందుపఱుపఁబడినది; 2. తక్కువపఱుపఁబడినది.
అధమము. సం. విణ. (అ. ఆ. అ.) అవద్యము, తక్కువైనది.
అధమర్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అప్పులకాఁపు.
అధరము. సం. వి. అ. పుం. పెదవి. విణ. 1. క్రిందిది; 2. తక్కువైనది.
అధరితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రిందుపఱుపఁబడినది; 2. తక్కువపఱుపఁబడినది.
అధర్మము. సం. వి. అ. పుం. ధర్మముకానిది.
అధర్వణుఁడు. సం. వి. అ. పుం. 1. అధర్వవేదము దెలిసినబ్రాహ్మణుఁడు; 2. పురోహితుఁడు. (అధర్వణియని ఇకారాంతముగాఁ గొందఱు.)
అధర్వము. సం. వి. న్. న. ఒకవేదము.
అధర్వుఁడు. సం. వి. న్. పుం. బ్రాహ్మణుఁడు.
అధికము. సం. వి. అ. పుం. ఒకయర్థాలంకారము. (చూ. అలంకారము.) విణ. అదనము.
అధికరణము. సం. వి. అ. న. ఆధారము.
అధికరించు. సం. స. క్రి. చదువు.
అధికాంగము. సం. వి. అ. న. సారసనము, నడికట్టు.
అధికారము. సం. వి. అ. పుం. 1. ప్రక్రియ; 2. చెల్లుబడి.
అధికారి. సం. వి. న్. పుం. అధికారముకలవాఁడు, అధ్యక్షుఁడు.
అధికృతుఁడు. సం. వి. అ. పుం. అధికారి.
అధిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. అధికారము.
అధిక్షిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంచఁబడినది; 2. దూఱఁబడినది; 3. బెదరింపఁబడినది.
అధిక్షేపము. సం. వి. అ. పుం. 1. దూఱుట; 2. బెదరించుట.
అధిక్షేపించు. సం. స. క్రి. 1. దూఱు; 2. బెదరించు.
అధిగతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చదువఁబడినది; 2. పొందఁబడినది.
అధిగమము. సం. వి. అ. పుం. 1. చదువుట; 2. పొందుట; 3. లాభము.
అధిగమించు. సం. స. క్రి. 1. చదువు; 2. తెలియు; 3. పొందు.
అధిజ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కుపెట్టినది.
అధిత్యక. సం. వి. ఆ. స్త్రీ. కొండమీఁదినేల.
అధిపతి. సం. విణ. ఇ. ప్రభువు, ఏలిక.
అధిపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)——పై.——
అధిభువు. సం. విణ. (ఉ. ఊ. ఉ.)——పై.——
అధిరోహణము. సం. వి. అ. న. ఆరోహణము, ఎక్కుట.
అధిరోహించు. సం. స. క్రి. ఆరోహించు, ఎక్కు.
అధిరోహిణి. సం. వి. ఈ. స్త్రీ. నిశ్రేణి, నిచ్చెన.
అధివసించు. సం. అ. క్రి. నివసించు, ఉండు.
అధివాసము. సం. వి. అ. పుం. 1. ఉనికి; 2. వాసనకట్టుట.
అధివాసరము. సం. వి. అ. పుం, న. అతివాసము.
అధివిన్న. సం. వి. ఆ. స్త్రీ. మొదటి పెండ్లాము. సవతితనముచేతదుఃఖించునది. (అనికొందఱు.)
అధివేదనము. సం. వి. అ. న. భార్యయుండ మరలఁ బెండ్లియాడుట.
అధిశ్రయణి. సం. వి. ఈ. స్త్రీ. అంతిక, పొయ్యి.
అధిష్ఠాత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) అధిష్ఠించువాఁడు. (ఈకారాంతమైనప్పుడు అధిష్ఠాత్రీ అని రూపము. ఇట్లంతట నెఱుంగునది.)
అధిష్ఠానము. సం. వి. అ. న. 1. ఆక్రమించుట; 2. బండికన్ను; 3. ప్రభావము; 4. ఒకానొకపట్టణము.
అధిష్ఠించు. సం. స. క్రి. ఆశ్రయించియుండు.

అధీతము. సం. విశ. (అ. ఆ. అ.) అధ్యయనింపఁబడినది.

అధీతి. సం. వి. ఇ. స్త్రీ. అధ్యయనము. న్. పుం. అధ్యయనముచేసినవాఁడు.

అధీనము. సం. విశ. (అ. ఆ. అ.) ఆయత్తము, అగ్గము.

అధీశ్వరుఁడు. సం. వి. అ. పుం. సమస్తసామంతులచేత సేవింపఁబడురాజు.

అధైర్యము. సం. వి. అ. న. ధైర్యములేమి.

అధోక్షజుఁడు. సం. వి. అ. పుం. అచ్యుతుఁడు, విష్ణువు.

అధోగతి. సం. వి. ఇ. స్త్రీ. తక్కువస్థితి.

అధోగతుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) తక్కువస్థితిని పొందినవాఁడు.

అధోభువనము. సం. వి. అ. న. క్రిందిలోకము, పాతాళము.

అధోముఖము. సం. విశ. (అ. ఈ. అ.) దిగుముఖముగలది.

అధ్యక్షించే. సం. స. క్రి. పరిపాలించు, ఏలు.

అధ్యక్షుఁడు. సం. వి. అ. పుం. అధికారి. విశ. ప్రత్యక్షమైనవాఁడు.

అధ్యగ్నికృతము. సం. వి. అ. న. వివాహవేళ అగ్నిహోత్రుని సన్నిధియందు చదివింపఁబడు స్త్రీధనము.

అధ్యయనము. సం. వి. అ. న. గురుముఖమున ఆనుపూర్విగ వేదముఁజదువుట.

అధ్యయనించే. సం. స. క్రి. అధ్యయనముచేయు.

అధ్యవసాయము. సం. వి. అ. పుం. ఉత్సాహము, పూనిక.

అధ్యాఖ్యానము. సం. వి. అ. న. కల్లజగడము, అభ్యాఖ్యానము.

అధ్యాత్మము. సం. అవ్య. జ్ఞానము.

అధ్యాపకుఁడు. సం. వి. అ. పుం. వేదముఁజదివించువాఁడు.

అధ్యాపనము. సం. వి. అ. న. వేదముఁజదివించుట.

అధ్యాయము. సం. వి. అ. పుం. గ్రంథభాగవిశేషము.

అధ్యాసనము. సం. వి. అ. న. ఆక్రమించుట, అధిష్ఠానము.

అధ్యావాహనికము. సం. వి. అ. న. పుట్టినింటనుండి చొచ్చినింటికిపోవునపుడియ్యఁబడునట్టి స్త్రీధనము.

అధ్యాహారము. సం. వి. అ. పుం. లేనిపదములు కొన్నిటిని తెచ్చుకొనుట.

అధ్యూఢ. సం. వి. ఆ. స్త్రీ. మొదటిపెండ్లాము. సవతితనముచేతదుఃఖించునది. (అనికొందఱు.)

అధ్యూఢుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

అధ్యేత. సం. వి. ఋ. పుం. చదువువాఁడు.

అధ్యేషణ. సం. వి. ఆ. స్త్రీ. పూజ్యులను సత్కారపూర్వకముగ నొకకార్యమున నియోగించుట. అడిగికొనుట. (అనికొందఱు.)

అధ్వగ. సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ, మిన్నేఱు.

అధ్వగుఁడు. సం. వి. అ. పుం. 1. దారినడచువాఁడు, తెరువరి; 2. సూర్యుఁడు.

అధ్వనీనుఁడు. సం. వి. అ. పుం. అధ్వగుఁడు, తెరువరి.

అధ్వన్యుఁడు. సం. వి. అ. పుం.——పై.——

అధ్వము. సం. వి. న్. పుం 1. త్రోవ; 2. చదుకము; 3. కాలము; 4. నిదురలోనగుసమయములందు శత్రువులపైఁబడుట.

అధ్వరము. సం. వి. అ. పుం. యాగము, జన్నము.

అధ్వరుఁడు. సం. వి. అ. పుం. ఒక వసువు. (చూ. వసువు.)

అధ్వర్యుఁడు. సం. వి. ఉ. పుం. యజ్ఞమునందు యజుర్వేదతంత్రమునడపువాఁడు.

అధ్వానము. సం. వి. అ. పుం. అమార్గము.

అన. దే. వి. 1. అనకట్ట; 2. అన్న; 3. చాఁగునట్టి మిక్కిలి లేఁతకొమ్మ. "క. అనలుంగొనలుంబొఱుచు, మనమున నాకోర్కితీఁగె మగువకు మిగులన్." కళా. ౭, ఆ.

అనంగము. సం. వి. అ. న. 1. ఆకాశము; 2. హృదయము.

అనంగుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. విశ. అంగములేనివాఁడు.

అనంత. సం. వి. ఆ. స్త్రీ. 1. భూమి; 2. పార్వతి; 3. ఉసిరికకీ; 4. కరకకీ; 5. గఱిక; 6. తరిగొఱ్ఱికీ; 7. తిప్పతీఁగ; 8. తీఁటకసిందకీ; 9. నీరుపిప్పలికీ; 10. మామెనకీ. అ. న. ము. ఆకాశము. విశ. మేరలేనిది.

అనంతరము. సం. క్రి. విశ. అ. న. పిమ్మట. విశ. వెనుకటిది.

అనంతవిజయము. సం. వి. అ. పుం. ధర్మరాజుయొక్క శంఖము. విశ. ఎన్నికకుమీఱినజయములుగలది.

అనంతుఁడు. సం. వి. అ. పుం. 1. శేషుఁడు; 2. విష్ణువు.

అనఁగు. దే. అ. క్రి. కలయు. "ఉ. మనో, మోదము సేయువిద్యలకుమువ్వురుఁజాలననంగియున్న చోన్." ఉ, హరి. ౪, ఆ.

అనఁటి. దే. వి. అరఁటి, కదళి.

అనక్షరము. సం. విణ. (అ. ఆ. అ.) ఉచ్చరింపఁ గూడనిది. (తిట్టు.) సైఁగగాఁజెప్పునది. (మాట) (అనికొందఱు.)

అనఘము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నిర్దోషము; 2. నిర్మలము; 3. మనోజ్ఞము.

అనడ్వాహము. సం. వి. హ్. పుం. వృషభము, ఎద్దు.

అనద. వై. విణ. 1. అనాథ; 2. అల్పుఁడు*. "గీ. పలువురొకనికోడిపాఱుటబల్లిదు, లనదచేతఁ జెడుటయునుఘటిల్లు." సం. "శూరంకాపురుషోహంతి." భార. ఉద్యో. 3, ఆ.

అనన్యజుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

అనన్యవృత్తి. సం. విణ. ఇ. ఒకటమనసు చెల్లినవాఁడు, ఏకాగ్రుఁడు.

అనన్యాదృశము. సం. విణ. (అ. ఈ. అ.) మఱియొకటితో సమానముకానిది.

అనన్వయము. సం. వి. అ. పుం. ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము.) విణ. అన్వయము లేనిది.

అనపత్యుఁడు. సం. విణ. (అ. ఆ అ.) బిడ్డలులేని వాఁడు.

అనపరాధి. సం. విణ. (న్. ఈ. న్.) అపరాధికాని వాఁడు.

అనపాయము. సం. విణ. (అ. ఆ. అ.) అపాయము లేనిది.

అనపాయి. సం. విణ. (న్. ఈ. న్.) అపాయము లేనిది.

అనయము. ఉభ. దే. ద్ర. 1. అత్యంతము. "క. అనినవినియనుచితంబున, కనయముశంకించియును." భార. విరా. ౨, ఆ. "క. మనమునఁగలిగినవివేకమహిమకునసయం, బునుమెచ్చి." పర. ౪, ఆ.—2. అవశ్యము. "చ. కనకపుఁగుప్పలున్ మణినికాయములున్ ఘనధాన్యరాసులున్, వినుతగజాశ్వసంఘములు విశ్రుతగోమహిషాదికంబులున్, దనకధికంబుగాఁగలిగిదాతయుభోక్తయునైనవాఁడునా, కనయముభర్తగావలయునంచొకభామినికోరవేడుకన్." భో. ౧, ఆ.— 3. మతిమతి; "సీ. అదియేమి యొతీఁగింపుమని యాలతాంగితన్నయంబు నడుగ నిట్లనియెనతఁడు." కళా. 3, ఆ.—4 సతతము. "సీ. ననయమ్మువానిఁగన్నయమ్ముగలయింతి ననయమ్ముఁదాల్చువానన్నఁజెనకి." కా. ౪, ఆ. (కవిత్రయము వారిప్రయోగములయందీపదమున కత్యంతమను నర్థముతప్ప వేఱొండుగానఁబడదు. కడపటి యర్థము ఆధునికగ్రంథములయందే తెలుచుగాఁ గనఁబడుచున్నది.)—సం. వి. అ. పుం. 1. అశుభము; 2. ఆపద; 3. దురదృష్టము; 4. ద్యూతాదివ్యసనము; 5. నీతికానిది.

అనరు. దే. వి. 1. సంకటము. "గీ. శరనిధులమాఖ్యములుదీఱుమరునకిట్టి, యనరునజయించితమని." ఆము. ౫, ఆ.—2. బ. జీవస్థానము, మర్మము. "క. తొడిగిన, యనలాస్త్రంబేసెననరులంటఁగ నతఁడున్." ఉ, హరి. ౪, ఆ.

అనర్గళము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డంకిలేనిది.

అనర్ఘము. సం. విణ. (అ. ఆ. అ.) వెలలేనిది.

అనర్ఘ్యము. సం. విణ. (అ. ఆ. అ.) (అర్ఘ్యము కానిది. అర్ఘ్యము=వెలపెట్టఁదగినది; పూజకొఱకైనది.)

అనర్థకము. సం. విణ. (అ. ఆ. అ.) పరస్పరాన్వయములేనిది. (దశదాడిమములు షడపూపములులోనగు పదసముదాయము.)

అనర్థము. సం. వి. అ. పుం. కీడు. విణ. అర్థము లేనిది.

అనర్హము. సం. విణ. (అ. ఆ. అ.) అర్హముకానిది.

అనలము. సం. వి. అ. పుం. 1. అగ్ని; 2. జఠరాగ్ని.

అనలుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్నిదేవుఁడు; 2. ఒక వసువు. (చూ. వసువు.)

అనవటిల్లు. దే. అ. క్రి. అన్నముపక్వమై చల్లారు.

అనవరతము. సం. క్రి. విణ. అ. న. ఎల్లప్పుడు. విణ. ఎడతెగనిది.

అనవరార్ఘ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ముఖ్యము. గామిడి.

అనవస్కరము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగుట లోనగువానిచేత గరగరికైనది, శోధితము.

అనస్సు. సం. వి. స్. న. శకటము, బండి.

అనాకారము. సం. విణ. (అ. ఆ. అ.) రూపము లేనిది.

అనాచారము. సం. వి. అ. పుం. ఆచారములేమి. విణ. ఆచారములేనిది.

అనాదరము. సం. వి. అ. పుం. ఆదరములేమి.

అనాది. సం. విణ. ఇ. ఆదిలేనిది. (ఆది=మొదలు.)

అనాదీయము. సం. విణ. మరి పురాతనపుది.

అనాథ. సం. విణ. (అ. ఆ. అ.) నాథుఁడులేనిది.

అనామతు. హిం. వి. 1. నమ్మకముమీఁద అల్పకాల మొకవస్తువు నిచ్చుట. 2. ఒక వస్తువును వాడు కొనక యూరకయుంచుట.

అనామధేయము. సం. విణ. (అ. ఆ. అ.) పేరు లేనిది.

అనామిక. సం. వి. ఆ. స్త్రీ. ఉంగరపువ్రేలు.

అనాయకము. సం. విణ. అరాజకము.

అనాయాసము. సం. వి. అ. పుం. ఆయాసము లేమి. విణ. ఆయాసములేనిది.

అనారతము. సం. క్రి. విణ. అ. న. (చూ.) అనవరతము.

అనార్యతిక్తము. సం. వి. అ. పుం. నేలవేము?.

అనావృష్టి. సం. వి. ఇ. స్త్రీ. దేశమునకు హానికలుగునట్లు బొత్తిగా వానలేకపోవుట, వఱపు.

అనాస. దే. వి. మొగలిపనస?.

అనాహతము. సం. విణ. (అ. ఆ. అ.) చలువచేయనిది, (క్రొత్తవస్త్రము) కారికము.

అని. దే. వి. 1. యుద్ధము. 2. అల్లిక మొదలు. స. ఏ. అన్ని యొక్క రూపాంతరము. (చూ.) "పురాణంబులనియును నొకవిద్య." భార. శాం. 3, ఆ.—అవ్య. 1. ఈప్రకారము అను నర్థమును తెలుపును; "అంధుఁడవగుమని శాపం బిచ్చిన."—2. ప్రకారమును తెలుపును; "బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులని నాలుగువర్ణములవారు కలరు."—3. తలఁచుటను తెలుపును; "ఇమ్మహాత్మునకీఁగాంచితి, కృతార్థుండనైతినని మనంబున సంతసిల్లి."—4. కారణమును తెలుపును; "అశుచిభావంబునంగాకేమియప్పరమపతివ్రత మదీయదృష్టిగోచరకాకున్నదయ్యోనని పూర్వాభిముఖుండై."—5. ప్రసిద్ధిని తెలుపును. "ఉజ్జయిని అని యొక పట్టణముకలదు." (ఇంకను ప్రయోగములు విచారింపవలెను.)

అనికి. దే. వి. అల్లిక.

అనిక్షువు. సం. వి. అ. పుం. నల్లచెఱకు?.

అనిత్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిత్యముకానిది. (నిత్యము=శాశ్వతము.)

అనిదంపూర్వము. సం. విణ. (అ. ఆ. అ.) అపూర్వము, అబ్బురము.

అనిమిషము. సం. వి. అ. పుం. మత్స్యము, చేఁప.

అనిమిషుఁడు. సం. వి. అ. పుం. దేవత, వేలుపు.

అనిరుద్ధుఁడు. సం. వి. అ. పుం. మన్మథునికొడుకు. విణ. అడ్డగింపఁబడనివాఁడు.

అనిలుఁడు. సం. వి. అ. పుం. 1. గాలి; 2. ఒక వసువు. (చూ. వసువు.)

అనివార్యము. సం. విణ. (అ. ఆ. అ.) నివార్యము కానిది. (నివార్యము=నివారింపఁదగినది.)

అనిశము. సం. క్రి. విణ. అ. న. (చూ.) అనవరతము.

అనిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ఇష్టముకానిది.

అనీకము. సం. వి. అ. పుం, న. 1. యుద్ధము; 2. సేన.

అనీకస్థము. సం. వి. అ. పుం. 1. గుఱుతు; 2. వీరమర్దళము.

అనీకస్థుఁడు. సం. వి. అ. పుం. 1. యుద్ధమునందు నిలిచినవాఁడు; 2. ఏనుఁగులశిక్షించుటయందు నేర్పరియైనవాఁడు. 3. రాజ రక్షకుఁడు.

అనీకిని. సం. వి. ఈ. స్త్రీ. 1. సేన; 2. (రెండువేల నూటయెనుబదియేడురథములుఁ, అన్నియేనుఁగులు, ఆఱువేలనేనూటయఱువదియొకటి గుఱ్ఱములు, పదివేలుందొమ్మనూట ముప్పదియేవురు కాల్వురునుగల) సేనావిశేషము.

అను. దే. స. క్రి. 1. చెప్పు; "ఇట్లనియె." 2. అని చెప్పు; "వ. ఇంద్రాదులకుఁ బ్రియంబుసేయు మనిన." 3. అనియడుగు. "ఏనుమీకిష్టంబుగా దూతనైయేమిసేయుదుననిన." భార. అర. ౨, ఆ.

అనుఁగు. దే. విణ. 1. ముఖ్యుఁడు. "క. తనకుంగా శిమహీపతి, యనుఁగుంజెలియగుటఁజేసి." హరి. ఉ. ౬, ఆ.—2. మొదటిది; "క. చనుదెంచి సర్వజనములుఁ, దనుఁగౌతూహలతరఁగతరళతరవిలోల, చనులైకనుఁగొనఁగ నగరి, యనుంగు మొగసాలగవనికవతీర్ణుండై." హరి. ఉ. 3, ఆ.—3. ఇంపు, మనోజ్ఞము. "సీ. వనవిహంగము మలయనుఁగు చెలుంగు లాహ్వానఁబుచేయుకైవల్యఖగము." లక్ష్మీ. ౫, ఆ.

అనుఁగుఁగత్తియ. ద్వ. విశ. (అనుఁగు+కత్తియ.) చెలికత్తె. "క. అత్తఱిఁబుత్తడిగీఁటున. బిత్తరిఁ గానకకరంబు పేర్చిననుఁగుం, గత్తియలందఱు నొకచో, మొత్తము లైతత్తఱిలుచు మూర్ఛ సడలంగన్." రసి. ౪. ఆ. (ఈయర్థము కవిత్రయము వారిసమ్మతము కాదనితోఁచెడి.)

అనుకంప. సం. వి. ఆ. స్త్రీ. కరుణ. కనికరము.

అనుకరణము. సం. వి. అ. న. అనుకృతి. అనుకరించుట.

అనుకరించు. సం. స. క్రి. అనుకరణముచేయు.

అనుకర్షము. సం. వి. అ. పుం. 1. నొగచివరభూమిని ఆనక క్రిందనెత్తుగా సంతనపఱచియుండు మ్రానితుండు. కోడిపీఁట; 2. ఆకర్షణము.

అనుకల్పము. సం. వి. అ. పుం. ముఖ్యకల్పమునకంటె నధమమైన వేదవిధానము.

అనుకామీనుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) పిచ్చలవిడినడచువాఁడు.

అనుకారము. సం. వి. అ. పుం. అనుహారము, పోలిక.

అనుకారి. సం. విశ. (న్. ఈ. న్.) పోలునది. (ఈకారాంతస్త్రీలింగమైనప్పుడు అనుకారిణీ అని రూపము. ఇట్లంతటనెఱుంగునది.)

అనుకు. దే. విశ. ముద్దగాక పలుచనైనది. "అనుకుంబాసెము." భీ. ౨, ఆ.

అనుకుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు.

అనుకూలము. సం. విశ. (అ. ఆ. అ.) ఆనుకూల్యముగలది.

అనుకూలించు. సం. అ. క్రి. అనుకూలమగు. ఒదవు.

అనుకూలుఁడు. సం. వి. అ. పుం. ఒక నాయకుఁడు. (చూ. నాయకుఁడు.) విశ. ఆనుకూల్యముగలవాఁడు.

అనుకృతి. సం. వి. ఇ. స్త్రీ. అనుకారము. పోలిక.

అనుక్రమణిక. సం. వి. ఆ. స్త్రీ. విషయసూచిక.

అనుక్రమము. సం. వి. అ. పుం. ఒకటి వెంబడి ఒకటి, సారిది.

అనుక్రోశము. సం. వి. అ. పుం. దయ. కనికరము.

అనుక్షణము. సం. క్రి. విశ. అ. న. ప్రతిక్షణము.

అనుగంత. సం. విశ. (ఋ. ఈ. ఋ.) వెంబడించువాఁడు.

అనుగతము. సం. విశ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది; 2. వెంబడింపఁబడినది.

అనుగతి. సం. వి. ఇ. స్త్రీ. వెంబడించుట.

అనుగమనము. సం. వి. అ. న. అనుగతి.

అనుగమము. సం. వి. అ. పుం. ఒక లక్షణము పెక్కింటికి సరిదాఁకుట.

అనుగమించు. సం. స. క్రి. వెంబడించు.

అనుగము. సం. విశ. (అ. ఆ. అ.) వెంబడించునది.

అనుగలము. వై. విశ. 1. అనుకూలము. "ఎ. గీ. అఖిలజగదీశ్వరునకింతయనుగలముగ, నేమి తపమొనరించెనో యిప్పయోధి." లక్ష్మి. 3, ఆ. 2. సమానము. "క. పైనిగుడుమంచుఁదువ్వర, [illegible]చేఁదడిసి కమలవనలక్ష్మిహారి. ధ్యాననిమీ[illegible] యౌనల రాధావధూటికనుగలమ[illegible]." పాండు. ౪, ఆ.

[illegible]. సం. విశ. (అ. ఆ. అ.) తగినది, అర్హము.

అనుగ్రహము. సం. వి. అ. పుం. ఏలుకొనుట.

అనుగ్రహించు. సం. స. క్రి. ఏలుకొను.

అనుచరుఁడు. సం. విశ. (అ. ఈ. అ.) సహాయుఁడు, తోడు.

అనుచితము. సం. విశ. (అ. ఆ. అ.) ఉచితము కానిది. (ఉచితము=తగినది.)

అనుచు. దే. ప్రే. 1. అరుగఁజేయు. పుచ్చు; "గీ. అధిపుఁడనిచిపుచ్చునతఁడుపోయి." నిర్వ. ౯, ఆ.—2. ఆజ్ఞాపించు. "చ. నేఁ బనిచెదవజ్రముగన్ జమునిపాలికి నన్నరపాలువేగమే. యనుచుటకు." భార. అశ్వ. ౧. ఆ.—(అనుచు అనుదానికి ఆజ్ఞాపించు అనియు. పనుచు అనుదానికి పుచ్చు అనియు ఔపచారికముగా అర్థములు వాడఁబడుచున్నవి. ఇది పెరుఁగుధాతువువంటిది.)

అనుజీవి. సం. వి. న్. పుం. సేవకుఁడు. కొలువుఁడు కాఁడు.

అనుజుఁడు. సం. వి. అ. పుం. కనిష్ఠుఁడు, తమ్ముఁడు.

అనుజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ఆజ్ఞ. మొదల.

అనుజ్ఞాతుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

అనుజ్ఞానము. సం. వి. అ. న. అనుజ్ఞ. భార. సభా. ౨. ఆ.

అనుతర్షము. సం. వి. అ. పుం. 1. ఆశ; 2. కోంక; 3. కల్లుమీఁదియాశ; 4. కల్లుత్రాగెడుగిన్నె; 5. కల్లుత్రాగుట; 6. కల్లువడ్డించుట.

అనుతాపము. సం. వి. అ. పుం. పశ్చాత్తాపము, వగపు.

అనుత్తమము. సం. విణ. (అ. ఆ. అ.) ముఖ్యము, గామిడి.

అనుత్తరము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్తరదేశముకానిది; 2. మాఱుమాటలేనిది; 3. మీఁదుకానిది; 4. శ్రేష్ఠముకానిది; 5. శ్రేష్ఠము.

అనుదాత్తము. సం. వి. అ. పుం. వేదమునందలి స్వరవిశేషము. (చూ. స్వరము.)

అనుదినము. సం. వి. అ. న. నానాఁడు.

అనునయము. సం. వి. అ. పుం. ప్రశ్రయము, ఊఱట.

అనునయించే. సం. స. క్రి. ఊఱడించు.

అనునీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఊఱడింపఁబడినవాఁడు.

అనుపదము. సం. విణ. అ. న. వెంబడించునది. అవ్య. ఎడప దడప.

అనుపదీన. సం. వి. ఆ. స్త్రీ. కాలికిఁగొలఁదియైన చెప్పులు.

అనుపపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఉపపత్తిలేమి. (ఉపపత్తి=కలిమి.)

అనుపమ. సం. వి. ఆ. స్త్రీ. నైరృతిమూలయందలి యాఁడేనుఁగు. విణ. 1. చక్కనిది; 2. మేలైనది.

అనుపయుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ఉపయుక్తముకానిది. (ఉపయుక్తము = ఉపయోగమైనది.)

అనుపరి. దే. వి. సుంకముతీయువాఁడు, సుంకరి.

అనుపల్లవము. సం. వి. అ. పుం. పల్లవివెంబడి చరణము.

అనుపసూది. ద్వి. వి. (అనుము+సూది.) గుండుసూది.

అనుపానము. సం. వి. అ. న. 1. మందుతోఁగూడఁజేర్చిపుచ్చుకొనెడు వస్తువు; 2. అన్నముతోఁగూడ భుజింపఁదగిన కూర మొదలగుసాధనము.

అనుపు. దే. స. క్రి. 1. ఆజ్ఞాపించు; "మఖప్రారంభము వేళకనిపిపంపుదము." జై. ౮, ఆ.— 2. పుచ్చు. (చూ. అంచు.)—వి. 1. ప్రయాణమై పోవువారికితోడుపంపుట; "సీ. తస్కరబాధనొందకయుండ నెడలైనయటవీస్థలంబున ననుపుఁబెట్టు." సం. "అనువ్రజతికాంతారే ప్రాంతరేపథికాన్పథి." కాశీ. ౪, ఆ.—2. సుంకము. "ఎ, గీ. తెఱవలటునీరువోయుపందిరియ చేరి, యవలఁగొఱగాక పిచ్చుకుంటయియనంగుఁ, డనుపుగొనఁజొచ్చెఁగల్లగుట్టమరవారి, కధ్వగులులాసియిడు విడియములపేర." ఆము. ౨, ఆ.

అనుప్రాసము. సం. వి. అ. పుం. శబ్దసామ్యముగలిగియుండునట్లుచెప్పిన యొకశబ్దాలంకారము.

అనుప్లవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అనుచరుఁడు, తోడు.

అనుబంధము. సం. వి. అ. పుం. 1. జరగుచున్నదానిననువర్తించుట; 2. కట్టు; 3. తప్పుబయలుపఱచుట; 4. (వ్యాకరణమున) ప్రకృతిప్రత్యయాదులచేఁజెడెడియక్షరము; 5. ప్రకృత్యాది.

అనుబంధించే. సం. స. క్రి. అనువర్తించు.

అనుబంధుఁడు. సం. వి. అ. పుం. తల్లిదండ్రులులోనగుపెద్దల ననుసరించినడుచు కొడుకులోనగువాఁడు.

అనుబోధము. సం. వి. అ. పుం. ప్రబోధనము, అత్తరు.

అనుభవము. సం. వి. అ. పుం. అనుభవించుట, కుడుపు.

అనుభవి. సం. విణ. (న్. ఈ. న్.) అనుభవముకలవాఁడు.

అనుభవించే. సం. స. క్రి. అనుభవముచేయు, కుడుచు.

అనుభావము. సం. వి. అ. పుం. 1. నిశ్చయము; 2. ప్రభావము; 3. భావమునుదెలిపెడిముఖవికారాది.

అనుభావ్యము. సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁదగినది.

అనుభుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁబడినది.

అనుభుక్తి. సం. వి. ఇ. స్త్రీ. అనుభవము, కుడుపు.

అనుభూతము. సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁబడినది.

అనుభూతి. సం. వి. ఇ. స్త్రీ. అనుభుక్తి, కుడుపు.

అనుభోగము. సం. వి. అ. పుం. అనుభూతి, కుడుపు.

అనుమఁడు. వై. వి. హనుమంతుఁడు. "క. వినుమనుమఁడ వినుమనుమఁడ, వనఁదనరిననీకునెందు నడ్డముగలదే." అచ్చే. యు, కాం.

అనుమంతిగాఁడు. వై. వి. హనుమంతుని సామర్థ్యమువంటి సామర్థ్యము కలుగుటచేత కుక్కకియ్యఁబడినపేరు. (చూ. గబ్బి.)

అనుమతము. సం. విణ. (అ. ఆ. అ.) సమ్మతింపఁబడినది.

అనుమతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సమ్మతి; 2. ఒక కళ తక్కువైన చంద్రుఁడుగల పున్నమ.

అనుమతించు. సం. స. క్రి. సమ్మతించు, ఒడఁబడు.

అనుమరణము. సం. వి. అ. న. ఒకరిచావుననుసరించి చచ్చెడుచావు.

అనుమానము. సం. వి. అ. న. 1. ఊహించుట; 2. ఒక యర్థాలంకారము; (చూ. అలంకారము.) 3. సందేహము. "మ. అనుమానాకులతం బదంబుమ్మఁదుళయ్యంగూర్పఁగాలేక." కవిక. ర, ఆ. (దీని నీయర్థమునఁ గొందఱు దేశ్యమని చెప్పియున్నారు.)

అనుమానించు. సం. అ. క్రి. 1. ఊహించు; 2. సందేహించు. (చూ. అనుమానము.)

అనుము. దే. వి. 1. ఒప్పు; "క. అమ్మానేనిన్నేలిన, యమ్ముద్దియగాను బుడమిననుముదలిర్పన్, గ్రిమ్మరుయయాతియుడిగపుఁ, గొమ్మన్." య. ౫, ఆ.—2. సస్యవిశేషము; 3. బ. ధాన్యవిశేషము.

అనుమేయము. సం. విణ. (అ. ఆ. అ.) ఊహింపఁదగినది.

అనుమోదము. సం. వి. అ. పుం. 1. సంతోషము; 2. సమ్మతి.

అనుమోదించు. సం. అ. క్రి. 1. సంతోషించు; 2. సమ్మతించు.

అనుయాయి. సం. విణ. (న్. ఈ. న్.) వెంబడించువాఁడు.

అనుయుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) అడుగఁబడినది, పృష్టము.

అనుయోగము. సం. వి. అ. పుం. అడుగుట, ప్రశ్నము.

అనురక్తము. సం. విణ. (అ. ఆ. అ.) అనురాగముగలది.

అనురక్తి. సం. వి. ఇ. స్త్రీ. అనురాగము, కూరిమి.

అనురాగము. సం. వి. అ. పుం. అనురక్తి, కూరిమి.

అనురాధ. సం. వి. ఆ. స్త్రీ. నక్షత్రవిశేషము. (దీనినే అనూరాధ అందురు.)

అనురూపము. సం. విణ. (అ. ఆ. అ.) అనుగుణము.

అనురోధము. సం. వి. అ. పుం. అనుసరించినడచుట, అనువర్తనము.

అనులాపము. సం. వి. అ. పుం. మాటిమాటికిఁ జెప్పెడుమాట.

అనులేపనము. సం. వి. అ. న. పూఁత.

అనులోమము. సం. విణ. (అ. ఆ. అ.) ఆరోహణక్రమముగలది.

అనువదించు. సం. స. క్రి. ఒకరుచెప్పినదానిని మరలఁజెప్పు.

అనువయించు. సం. స. క్రి. (గుడ్డలులోనగువాని) నేయు.

అనువరి. దే. విణ. (అనువు+అరి.) ఉపాయశాలి. "చ. అ, య్యనువరిరూపుఁగైవడియు నవ్వయముం జరితంబుఁజెప్పుమా." ఉ. హరి. ౫, ఆ.

అనువర్తనము. సం. వి. అ. న. అనురోధము.

అనువర్తించు. సం. స. క్రి. అనుసరించినడచు.

అనువాకము. సం. వి. అ. పుం. అజ్జము.

అనువాదము. సం. వి. అ. పుం. ఒకరుచెప్పినదాని మరలఁజెప్పుట.

అనువిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) సంబంధించినది, కూడినది.

అనువు. దే. వి. 1. ఉపాయము; "క. తనువుననితిగినయమ్ముల, ననువునఁబుచ్చంగవచ్చునతినిష్ఠురతన్, మనమునవాటిన మాటలు, వినుమెన్నియుపాయములను వెడలునెయధిపా." భార. ఉద్యో. ౨, ఆ.—2. విధము; "క. మనపనిదనపనిదనపని, మనపనిగానడతుమతఁడుమనమునొకఁడుమో, చినమోపెద్దలుమోచిన, యనువున నీతోడుపడుట యతనికిఁగీడే." ఉ. హరి. ౫, ఆ.—3. అవకాశము. "వ. కలభాషిణి కంఠంబునకుఁ దనకంఠంబునడ్డంబుచేర్చి వ్రేటున కనువీకదాని నిరుగేలంబొదుగఁబట్టుకొని." కళా. 3, ఆ.—విణ. యుక్తము. "క. విను చదివించినయతఁడున్, దనతండ్రియునొక్కరూపు తలఁపఁగనదిగా, పునఁనీవువాకుఁజెల్లల, వనువగు వాయిట్టిమాటలాడఁగనీకున్." య. 3, ఆ.

అనువుచేయు. ద్వి. స. క్రి. సిద్ధపఱచు. "క. కురుపతిపడవాళ్లందగు, దొరలకడకు సత్వరముగ దురమునకుభటులో, త్కరము ననువుచేయుటకై.

బరవసముదలిర్పఁబని చెం బార్థివముఖ్యా." సం. "అబ్రవీత్తావకాన్సర్వాన్ సన్నహ్యన్తాం మహారథాః." భార. శల్య. ౧, ఆ.

అనువుపడు. ద్వ. అ. క్రి. సరిపడు, యుక్తమగు.

అనువ్రతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఒకరివ్రతమున ననుసరించిచేయు వ్రతముగలవాఁడు.

అనుశయము. సం. వి. అ. పుం. 1. అనుబంధము; 2. ద్వేషము; 3. పశ్చాత్తాపము.

అనుశాయి. సం. వి. న్. పుం. పుణ్యపాపరూపకర్మములకు ఫలభూతములైన స్వర్గనరకాదులనను భవించినపిమ్మట శేషించిన పుణ్యపాపములవాసనగలవాఁడు.

అనుశాసనము. సం. వి. అ. న. ఆజ్ఞ, ఆనతి.

అనుశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రస్తావవిషయము ననుసరించిన యితరజనసంభాషణములవినికి.

అనుషంగము. సం. వి. అ. పుం. 1. చేరిక; 2. తగులు.

అనుష్టుప్పు. సం. వి. భ్. స్త్రీ. 1. ఒక ఛందస్సు; (చూ. ఛందస్సు.) 2. సరస్వతి.

అనుష్ఠానము. సం. వి. అ. న. ఆచారము, నడవడి.

అనుష్ఠించే. సం. స. క్రి. ఆచరించు, నడపు.

అనుష్ఠేయము. సం. విణ. (అ. ఆ. అ.) అనుష్ఠింపఁదగినది, నడపఁదగినది.

అనుష్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఁడిమి లేనివాఁడు; 2. సోమరి.

అనుసంధానము. సం. వి. అ. న. 1. కూర్పు; 2. భక్తిగ్రంథములపఠనము.

అనుసంధించే. సం. స. క్రి. 1. కూర్చు; 2. భక్తిగ్రంథములఁబఠించు.

అనుసరణము. సం. వి. అ. న. అనుసరించుట, తోడరిక.

అనుసరించే. సం. స. క్రి. అనువర్తనముచేయు, తోడరు.

అనుసారణి. సం. వి. ఈ. స్త్రీ. రెండవసారణి.

అనుసారము. సం. వి. అ. పుం. అనుసరణము, తోడరిక.

అనుసారి. సం. విణ. (న్. ఈ. న్.) అనుసరించువాఁడు.

అనుసు. దే. వి. గదాదండములులోనగువానికి వేసెడీ యినుముళోనగువానికడియము. "ఎ, గీ. తళుకుఁబుత్తడియనుసు బెత్తంపుఁగట్టెఁ, బట్టిసేనాధిపతి బరాబరులుసేయ." చంద్రా. ౧, ఆ.

అనుస్మరణము. సం. వి. అ. న. తలఁపు.

అనుస్యూతము. సం. విణ. (అ. ఆ. అ.) ఎడతెగనిది.

అనుస్వారము. సం. వి. అ. పుం. బిందువు, సున్న.

అనుహారము. సం. వి. అ. పుం. అనుకారము, పోలిక.

అనూకము. సం. వి. అ. న. 1. కులము; 2. శీలము. పుం. పూర్వజన్మము.

అనూచానుఁడు. సం. వి. అ. పుం. అంగములతోడ వేదాధ్యయనముచేసిన బ్రాహ్మణుఁడు. విణ. వినయముగలవాఁడు.

అనూనము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంతయు; 2. వెలితిలేనిది. (రూ. అనూనకము.)

అనూపము. సం. వి. అ. పుం. ఎనుఁబోతు. విణ. జవుకుగలది. (నేల.)

అనూరుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుని యన్న, అరుణుఁడు.

అనృజుఁడు. సం. విణ. ఉ. శఠుఁడు, మోసకాఁడు.

అనృతము. సం. వి. అ. న. కృషి. విణ. అసత్యము.

అనేకపము. సం. వి. అ. పుం. గజము, ఏనుఁగు.

అనేకము. సం. స. (అ. ఆ. అ.) పెక్కు.

అనేడమూకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. చెవిటిమూఁగ; 2. మోసకాఁడు.

అనేహస్సు. సం. వి. స్. పుం. సమయము, తఱి.

అనోకహము. సం. వి. అ. పుం. తరువు, చెట్టు.

అన్న. దే. వి. అగ్రజుఁడు. (ఇది వాత్సల్యసంబోధనమునందు సంబోధ్యశబ్దంబునకు మాఱుగాఁ బ్రయోగింపఁబడును. "క. అన్న యిదిధర్మువనిమీ, యన్నను నన్నను నతిప్రియంబున నెదలో, మన్నించియేమిపనిచినఁ, గన్నననాపనుపుసేయఁగడఁగుముబుద్ధిన్." భార. ఆది. ౬, ఆ. — ప్రార్థనమందు వ్యతిరేకక్రియమీద ఆగమముగావచ్చును. "ఉ. వెన్నుఁడు ప్రీతిఁజెప్పిన సవిస్తరవాక్ప్రచయంబులోఁ బోవన్న." భార. ఉద్యో. ౩, ఆ.)

అన్నగళి. దే. వి. నపుంసకుఁడు. (అప్ర.)

అన్నన్న. దే. అవ్య. (అన్న+అన్న.) ఆశ్చర్యమును దెలుపునది. "క. అన్నన్న మొగము వెన్నుని, య

న్నన్నజయించుఁగన్నులన్నన్నలినా, సన్నములు నడుము మిక్కిలి, సన్నముమాటలుసుధాప్రసన్నములెన్నఁగా." విజ. ౧, ఆ.

అన్నప్రాశనము. సం. వి. అ. న. బిడ్డలకు మొట్టమొదట అన్నము తినిపించెడి యొక శుభకర్మము. (చూ. కర్మము.)

అన్నము. సం. వి. అ. న. వంటకము. విణ. తినఁబడ్డది.

అన్నా. దే. అవ్య. ఆశ్చర్యార్థకము. (చూ. నాడిక.)

అన్ని. ద్వ. స. ఏ. (అంత శబ్దమునకు అమహదర్థక బహువచనాదేశము.) 1. సమస్తము; 2. అంత సంఖ్యగలవి.

అన్ను. దే. ప్రే. అనుచుయొక్క రూపాంతరము. "పైఁబడిన తమ్ములనంతకు ప్రోలికన్ను." భార. ద్రో. ౧, ఆ. (చూ. అనుచు.)

అన్ను. దే. వి. 1. ఒల్లెఱుఁగమి, పారవశ్యము; "ఉ. కన్నులనిద్రదేఱఁగ నకంపితుఁడైయతఁడెంతచేసినన్, దన్నెఱుంగకొక్కమొగిఁదక్కపిసైన్య చయంబుఁబోరఁబే, రన్నునమ్రింగఁజొచ్చె." భార. ఆర. ౬, ఆ.—2. ఆఁడుది.

అన్నుకొను. దే. అ. క్రి. పరవశమగు. "క. సన్నపుఁ దలయేరునమై, యన్నుకొనుచునాముదిన్న యట్లైరాఁగా." స్వా. ౫. ఆ. (ప్రే. అన్నుకొలుపు.)

అన్నువ. దే. విణ. అలఁతి, అల్పము. "క. వెడఁదయురంబుననన్నువ. కడుపును దృఢకఠినతనువుఁగలయాతనికిన్." భార. ఆది. ౬, ఆ.

అన్నువు. దే. వి. అన్ను, పారవశ్యము. "సీ. నలువచెందొవల తేకులకునన్నువు వెట్టఁగోరికావించి నగుళికయనఁగ." భార. ద్రోణ. ౫, ఆ.

అన్నెకాఁడు. ద్వ. విణ. (అన్నెము + కాఁడు.) అన్యాయకారి. "అన్నెకాఁడైవాఁడు నావల పెల్లనారుదూఱు చేసెనే." క్షేత్రయ.

అన్నెకారి. వై. విణ. అన్యాయకారిణి. "అన్నెకారిచాడివిన్నాఁడు." క్షేత్రయ.

అన్నెము. వై. వి. అన్యాయము. "ఉ. మున్నొకనాడునంగనలముద్దుల సుద్దులెఱుంగనట్టిచో, నన్నెమిఁకేల." శశాం. ౩, ఆ.—స. ఇతరము. "నన్నుఁగూడిన నాఁటనుండి యన్నెమెఱుఁగఁడు." క్షేత్రయ.

అన్యతరము. సం. స. (అ. ఆ. అ.) 1. రెంటిలోనేదేనియొకటి; 2. మఱియొకటి.

అన్యథాకరించే. సం. స. క్రి. వేఱుసేయు. "గీ. గురులలోనఁబరమ గురువుతల్లియయట్టి, తల్లివచనమునువిధాతకృతియు, నన్యథాకరింపనలవియె యనిన." భార. ఆది. ౬, ఆ.

అన్యము. సం. స. (అ. ఆ. అ.) వేఱైనది; 2. సరిలేనిది.

అన్యాదృశము. సం. విణ. (అ. ఈ. అ.) మఱియొకటితో సరియైనది.

అన్యాయము. సం. విణ. (అ. ఆ. అ.) న్యాయము లేనిది.

అన్యోన్యము. సం. వి. అ. న. 1. పరస్పరము; 2. ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము.)

అన్వక్కు. సం. విణ. (చ్. ఈ. చ్.) వెంబడించువాఁడు.

అన్వక్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అన్వక్కు.

అన్వయము. సం. వి. అ. పుం. 1. కులము; 2. పొందిక.

అన్వయించే. సం. స. క్రి. పొందికపఱచు.

అన్వర్థము. సం. విణ. (అ. ఆ. అ.) పొసఁగిన యర్థముగలది.

అన్వవాయము. సం. వి. అ. పుం. వంశము, కొలము.

అన్వాహార్యము. సం. వి. అ. న. నెలనెలకు చేయఁదగిన పిండపితృయజ్ఞాదికము.

అన్వితము. సం. విణ. (అ. ఆ. అ.) కూడుకొన్నది.

అన్విష్టము. సం. విణ. (అ. ఆ. అ.) అన్వేషితము, వెదకఁబడినది.

అన్వీక్షకి. సం. వి. ఈ. స్త్రీ. తర్కవిద్య.

అన్వీక్షణము. సం. వి. అ. న. మార్గణము, వెదకుట.

అన్వీతము. సం. విణ. (అ. ఆ. అ.) అన్వితము.

అన్వేషణ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆమంత్రణార్థము వెదకుట; 2. వెదకుట.

అన్వేషించే. సం. స. క్రి. వెదకు.

అన్వేషితము. సం. విణ. (అ. ఆ. అ.) అన్విష్టము.

అప. ఉభ. వై. వి. 1. అమ్మ; "గీ. అనిశశివవాసమైన పుణ్యపురమణివ, ఘూపహస్తృతివనుచునాయపకలంక, మానసోత్కర్షయుక్తులనూననుతులు, సేసియందఱుఁదత్పురస్థితినిబరఁగ." రాఘ. ౩, ఆ.—2. తండ్రి; (చూ. అప్ప.) 3. అక్క*. సం.

ఉపసర్గము. విరుద్ధార్థమునిచ్చునది. (ఉదా. అపకీర్తి, అపజయము. మొ.)

అపకర్షము. సం. వి. అ. పుం. 1. ఆకర్షణము; 2. తక్కువపాటు.

అపకారము. సం. వి. అ. పుం. అపకృతి, కీడు.

అపకారి. సం. విణ. (న్. ఈ. న్.) అపకారముచేయువాఁడు.

అపకీర్తి. సం. వి. ఇ. స్త్రీ. చెడుపేరు, దుర్యశము.

అపకృతి. సం. వి. ఇ. స్త్రీ. అపకారము, కీడు.

అపకృతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అపకారముచేయఁబడినవాఁడు.

అపకృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) అధమము.

అపకృష్టి. సం. వి. ఇ. స్త్రీ. అపకర్షము, ఆకర్షణము.

అపక్రమము. సం. వి. అ. పుం. యుద్ధమువలనఁబాఱుట, ఈడఁబోక.

అపక్రమించే. సం. అ. క్రి. యుద్ధమువలనఁబాఱు. ఈడఁబోవు.

అపఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. అపకీర్తి.

అపగతము. సం. విణ. (అ. ఆ. అ.) పోయినది.

అపగమము. సం వి. అ. పుం. గమనము, పోక.

అపఘనము. సం. వి. అ. పుం. 1. అవయవము; 2. శరీరము.

అపచయము. సం. వి. అ. పుం. 1. తగ్గుదల; 2. పూజ.

అపచయించే. సం. స. క్రి. పువ్వులుగోయు, చిదుము.

అపచాయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పూజింపఁబడినవాఁడు, అపచితుఁడు.

అపచారము. సం. వి. అ. పుం. పెద్దలయెడఁజేసిన తప్పు.

అపచితి. సం. వి. ఇ. స్త్రీ. 1. పూజ; 2. ప్రాయశ్చిత్తము; 3. వ్యయము; 4. హాని.

అపచితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పూజింపఁబడినవాఁడు, అర్చితుఁడు.

అపజయము. సం. వి. అ. పుం. పరాజయము, ఓటమి.

అపటువు. సం. వి. ఉ. పుం. రోగి. విణ. తెలివిలేనివాఁడు.

అపటోక. సం. వి. ఆ. స్త్రీ. ఈఁచుకపోయినయావు.

అపత్నీకుఁడు. సం. వి. అ. పుం. భార్యపోయినవాఁడు.

అపత్యము. సం. వి. అ. న. బిడ్డ. (కొడుకుగాని కూఁతురుగాని.)

అపత్రప. సం. వి. ఆ. స్త్రీ. పరులవలనఁగలిగినసిగ్గు.

అపత్రపిష్ణువు. సం. విణ. ఉ. లజ్జయే స్వభావముగాఁగలవాఁడు, సిగ్గరి.

అపథము. సం. వి. అ. న. న్. పుం. తప్పుత్రోవ.

అపథ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పథ్యముకానిది.

అపదాంతరము. సం. విణ. (అ. ఆ. అ.) కదిసినది.

అపదానము. సం. వి. అ. న. 1. కడచినపని; 2. ఖండనము.

అపదిశము. సం. వి. అ. న. రెండుదిక్కులకు మధ్యభాగము. అయిమూల.

అపదూఱు. మి. గ్రా. వి. ఊరకమోపినదూఱు, అభిశాపము.

అపదేశము. సం. వి. అ. పుం. 1. కపటము; 2. నిమిత్తము; 3. ప్రసిద్ధి; 4. స్థానము.

అపధ్వస్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినవాఁడు. నిర్భర్త్సనముచేత బహిష్కారముచేయఁబడినవాఁడు. (అనికొందఱు.)

అపనమ్మిక. మి. గ్రా. వి. అవిశ్వాసము. "క. సామ్మొకచోనుండఁగనప, నమ్మికయొకచోటనుండు నరులకునెపుడున్." హరిశ్చ. ౫, ఆ.

అపనయము. సం. వి. అ. పుం. 1. కీడు; 2. తొలఁగించుట.

అపనయించే. సం. స. క్రి. తొలఁగించు.

అపనింద. సం. వి. ఆ. స్త్రీ. అపదూఱు.

అపనీతము. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁబడినది.

అపనుదము. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగించునది. "జయజయకిల్బిషాపనుద." ఉ, హరి. ౬, ఆ.

అపనెపము. మి. గ్రా. వి. అపదూఱు. "ద్వి. అటఁబోయినంతలోనపనెపమూను." సా. ౨, భా.

అపనేయము. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁదగినది.

అపనోదము. సం. వి. అ. పుం. తొలఁగించుట.

అపనోది. సం. విణ. (న్. ఈ. న్.) తొలఁగించునది.

అపపాడి. మి. గ్రా. వి. అన్యాయము. "గీ. అవనిపతులుపలువురపపాడినొక్కని, దన్నుఁబొదివికొనినఁ దరలకెదిరి, పోటులాడినాఁడు

పుత్త్రుండుపడుటదాఁ, గీర్తికరము గానికీడు గాదు." మార్క. ౧, ౮.
అపప్రథ. సం. వి. ఆ. స్త్రీ. చెడ్డపేరు.
అపభ్రంశము. సం. వి. అ. పుం. 1. అపశబ్దము; 2. పడుట; 3. భాషావిశేషము.
అపమర్దము. సం. వి. అ. పుం. బాధ, నొగులు.
అపమృత్యువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. ఉటాలున కలిగినచావు.
అపయశము. సం. వి. స్. న. అపఖ్యాతి.
అపయానము. సం. వి. అ. న. అపక్రమము.
అపర. సం. వి. ఆ. స్త్రీ. మావి. అ. న. ము. ఏనుఁగు వెనుకటిపిక్కలోనగుకాలు. స. 1. ఇతరము; 2. క్రిందిది; 3. మీఁదిది.
అపరంజి. దే. వి. పదివన్నెబంగారు, ఉదిరి.
అపరక్రియ. సం. వి. ఆ. స్త్రీ. చచ్చినవానిగుఱించి వెనుకచేయుకర్మము.
అపరభాగము. సం. వి. అ. పుం. వెనుకటిభాగము.
అపరస్వరము. సం. వి. అ. న. ఏ. ఎడతెగని క్రియ. విశ. ఎడతెగనిక్రియగలది.
అపరాజిత. సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి; 2. తక్కిలి౹; 3. విష్ణుక్రాంతము౹; 4. సోమిదము౹.
అపరాజితుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. శివుఁడు. విశ. గెలువఁబడనివాఁడు.
అపరాతిరి. మి. గ్రా. వి. అర్ధమరేయి, అర్ధరాత్రము.
అపరాధము. సం. వి. అ. పుం. ఆగము, తప్పు.
అపరాధి. సం. విశ. (న్. ఈ. న్.) తప్పుగలవాఁడు.
అపరాద్ధపృషత్కుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) గుఱితప్పినబాణముగలవాఁడు.
అపరాద్ధము. సం. విశ. (అ. ఆ. అ.) తప్పినది.
అపరాలు. దే. వి. బ. పయరధాన్యము.
అపరాహ్ణము. సం. వి. అ. పుం. దినము మూడు భాగములైనప్పుడు కడపటిభాగము. అయిదు భాగములైనప్పుడు నాలవభాగము. (చూ. కాలము.)
అపరిమితము. సం. విశ. (అ. ఆ. అ.) పరిమితము కానిది. (పరిమితము=మితము.)
అపర్ణ. సం. వి. ఆ. స్త్రీ. పార్వతి, గట్రాచూలి.
అపలపించు. సం. స. క్రి. నిహ్నవించు, మఱుఁగుపుచ్చు.
అపలభ. సం. వి. ఆ. స్త్రీ. బుద్ధివిశేషము, మేధ.
అపలాపము. సం. వి. అ. పుం. 1. మఱుఁగుమాట; 2. ప్రేమము.
అపవనము. సం. వి. అ. న. ఉపవనము, తోఁట.
అపవరకము. సం. వి. అ. న. గర్భాగారము, లోఁగది.
అపవర్గము. సం. వి. అ. పుం. 1. మోక్షము; 2. ముగియిక; 3. ఈవి; 4. ఈడేఱుట.
అపవర్జనము. సం. వి. అ. న. 1. విడుపు; 2. మోక్షము; 3. ఈవి.
అపవర్తనము. సం. వి. అ. న. మిక్కిలి తక్కువ పనులనుండిమరలుట.
అపవాదము. సం. వి. అ. పుం. 1. దూఱు; 2. ఆజ్ఞ; 3. నమ్మకము.
అపవారణము. సం. వి. అ. న. తిరోధానము, మఱుఁగు.
అపవిష. సం. వి. ఆ. స్త్రీ. అతివస౹.
అపశదుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) తక్కువపడినవాఁడు, నీచుఁడు, (రూ.) అపసదుఁడు.
అపశబ్దము. సం. వి. అ. పుం. తొచ్చెపుమాట, అపభ్రంశము.
అపష్టువు. సం. వి. అ. పుం. కాలము. విశ. ప్రతికూలము.
అపసవ్యము. సం. వి. అ. పుం. ఔపాసనాగ్ని.
అపసరము. సం. వి. అ. పుం. తొలఁగుట.
అపసరిల్లు. సం. అ. క్రి. తొలఁగు.
అపసర్జనము. సం. వి. అ. న. 1. విడుపు; 2. ఈవి; 3. వధము.
అపసర్పుఁడు. సం. వి. అ. పుం. అక్కడక్కడ తిరిగి సమాచారము తెలిసికొనివచ్చి రాజునకు చెప్పువాఁడు, వేగరి.
అపసవ్యము. సం. విశ. (అ. ఆ. అ.) 1. దక్షిణము; 2. ప్రతికూలము.
అపసారము. సం వి. అ. పుం. అపసరము.
అపస్కరము. సం. వి. అ. పుం. నొగ కాఁడి బండికన్ను మొదలయినరథావయవము.
అపస్నాతుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) చావు నిమిత్తము స్నానముచేసినవాఁడు.
అపస్నానము. సం. వి. అ. న. చావునిమిత్తపు స్నానము.

అపస్మారము. సం. వి. అ. పుం. 1. మోహదుఃఖాదులచేఁగలిగెడి యావేశము; 2. రోగవిశేషము.

అపస్మారి. సం. విణ. (న్. ఈ. న్.) అపస్మారముకలవాఁడు.

అపస్మృతి. సం. వి. ఇ. స్త్రీ. అపస్మారము.

అపస్వరము. సం. వి. అ. పుం. స్వరస్థానముతప్పఁజెప్పినస్వరము.

అపహము. సం. విణ. (అ. ఆ. అ.) చెఱచునది.

అపహరణము. సం. వి. అ. న. మోసపుచ్చి తీసికొనిపోవుట.

అపహరించే. సం. స. క్రి. మోసపుచ్చి తీసికొనిపోవు.

అపహర్త. సం. విణ. (ఋ. ఈ. ఋ.) మోసపుచ్చి తీసికొనిపోవువాఁడు.

అపహసించే. సం. అ. క్రి. దేహమదురఁగా కన్నీళ్లుకాఱఁగానవ్వు.—స. క్రి. గేలిచేయు.

అపహసితము. సం. వి. అ. న. అపహాసము. (ఇది అధమము.)

అపహారము. సం. వి. అ. పుం. 1. అపహరించుట; 2. తగ్గుదల.

అపహాసము. సం. వి. అ. పుం. దేహమదురఁగా కన్నీళ్లుకాఱఁగానవ్వెడునవ్వు. (రూ.) అపహాస్యము. (ఇది అధమము.)

అపహృతము. సం. విణ. (అ. ఆ. అ.) అపహరింపఁబడినది.

అపహృతి. సం. వి. ఇ. స్త్రీ. అపహరణము.

అపహ్నవము. సం. వి. అ. పుం. 1. మఱుఁగుమాట; 2. ఒక అర్థాలంకారము; (చూ. అలంకారము.) 3. స్నేహము.

అపాంగము. సం. వి. అ. పుం. 1. కడకన్ను; 2. తిలకము. విణ. అంగహీనము.

అపాంపతి. సం. వి. అ. పుం. సముద్రము, కడలి.

అపాదానము. సం. వి. అ. న. ఎందుండిపాయునో అది.

అపాననము. సం. వి. అ. న. ఊపిరి లోనికిఁదీయుట, నిశ్వాసము.

అపానము. సం. వి. అ. న. మూడి. పుం. మూడిగాలి.

అపామార్గము. సం. వి. అ. పుం. ఉత్తరేను?.

అపాయము. సం. వి. అ. పుం. హాని, చెఱుపు.

అపారపారము. సం. వి. అ. పుం. సముద్రము, కడలి.

అపారము. సం. వి. అ. న. ఈవలిదరి. విణ. దరిలేనిది.

అపార్థము. సం. వి. అ. పుం. తప్పర్థము.

అపావృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కప్పఁబడినది; 2. విచ్చలవిడియైనది.

అపాశ్రయము. సం. వి. అ. పుం. ఒఱగుదిండు. విణ. ప్రాపుపోయినది.

అపాసనము. సం. వి. అ. న. వధము, కొల.

అపాస్తము. సం. విణ. (అ. ఆ. అ.) నివర్తింపఁబడినది.

అపిధానము. సం. వి. అ. న. తిరోధానము, మఱుఁగు.

అపినద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కట్టఁబడినది. (వస్త్రము.); 2. తొడుగఁబడినది. (కవచము.)

అపుడు. ద్వ. వి. ఏ. అప్పుడుయొక్కరూపాంతరము. (చూ. అప్పుడు.)

అపునర్భవము. సం. వి. అ. పుం. మోక్షము.

అపురూపము. వై. విణ. అపూర్వము. "ఉ. వీణియమున్ముట్టుటల్ మిగుల వింతలు పెంపుడుఁజిల్కబోదతో, రాణదలిర్పఁబల్కుట కరంబపురూప మపూర్వమెంతయున్, బ్రాణసఖీరహస్యముల బ్రాఁతియఁ గ్రీడలుకానివావియా, యేణవిలోలలోచనకు హెచ్చినమన్మథ చేష్టనయ్యెడన్." కళా. ౬, ౬.

అపూపము. సం. వి. అ. పుం. పిండివంట.

అపూర్వము. సం. విణ. (అ. ఆ. అ.) అపురూపము.

అపూర్వవాది. సం. వి. న్. పుం. మీమాంసకుఁడు.

అపేక్ష. సం. వి. ఆ. స్త్రీ. కాంక్ష, కోరిక.

అపేక్షించే. సం. స. క్రి. కాంక్షించు, కోరు.

అపేక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడినది.

అపేక్ష్యము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁదగినది.

అపేతము. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగినది.

అపోగండుఁడు. సం. వి. అ. పుం. శిశువు. విణ. 1. చొట్టపోయిన శరీరముకలవాఁడు; 2. వళులుగలవాఁడు.

అపోసానము. వై. వి. అపోశనము. "క. కానీయాదివసంబును, నీనిన్నటియట్లకాకయేమనఁగనపో, సానంబులువడ్డించిరి, మానవతీజనులులీలమహిదిపజులకున్." భీ. ౨, ౬.

అపోహము. సం. వి. అ. పుం. లేనిది ఊహించుట.

అప్డు. ద్వ. వి. ఏ. అప్పుడుయొక్క రూపాంతరము. (చూ. అప్పుడు.)

అప్ప. వై. వి. 1. తల్లి; 2. తండ్రి; "రగడ. అప్ప యానతిఁబూనికానల కరిగితపనుల వెఱపుఁదీఱిచి, చుప్పనాకను ముక్కుఁజెవులునుసొరిదిఁగోసి కొఱంతఁజేరిచి." అచ్చ. యు. కాం.—3. అక్క*. "క. అప్పయుఁబరిజనములుండనుఁ, దప్పకకనుఁగొనుచునుండ." భార. విరా. ౨, ఆ.— అవ్య. ఆశ్చర్యమును దెలుపునది*. (ఆమ్రేడితమందు అప్పప్ప. "ఉ. అ, ప్పప్పభవత్ప్రభావవిభవాఢ్యతయేమనిసన్నుతింపఁగన్." సా. ౧, ఆ. రూ. అప్పా. "ఉ. అప్పాయప్పురిఁజెప్ప నొప్పుదురు రూపాజీవికారత్నముల్." రా. వి. ౧, ఆ.)

అప్పగించే. వై. స. క్రి. 1. ఒప్పగించు; 2. పదిలముగా రక్షింపుమనియొప్పగించు*. "గీ. నీవుచతురమతివినీకునిక్కన్నియ, నప్పగింపనేలయైననాదు, హృదయమలరుదీనియెడఁగడునార్ద్రమై, యుండుగానఁజెప్పకుండరాదు." భార. విరా. ౧, ఆ.

అప్పగింత. వై. వి. ఒప్పగింత, అర్పణము.

అప్పచి. దే. వి. 1. అపూపము; 2. బ. బాలక్రీడావిశేషము. "ఉ. అప్పచులాడుచున్నగవులాడుచు." చంద్రా. ౨, ఆ. (రూ. అప్పచ్చి.)

అప్పటము. దే. విశ. కలపడములేనిది, అచ్చము.

అప్పటి. దే. అవ్య. మరల. "చ. అట్లకా, కనియలభీమనాథునకునప్పటియుంబ్రణమిల్లి వేడుకన్." రుక్మాం. ౧, ఆ.

అప్పడము. వై. వి. భక్ష్యవిశేషము, అర్పటము.

అప్పతి. సం. వి. ఇ. పుం. వరుణుడు, నీటిఱేఁడు.

అప్పన. వై. వి. అనుమతి, ఆజ్ఞ*. "క. ధనములజాలెలురతనపుఁ, బనిఁదగునొకవరుసనొమ్ముఁబనిచినగణనా, థునకీవచ్చుఁగదాయివి, యనికొమటికొమిరెవాని యప్పనగొనుచున్." శుక. ౧, ఆ.

అప్పనము. వై. వి. 1. అర్పణము; 2. రాజసూయాదిమహోత్సవములయందు రాజానకర్పించెడి యుపహారము, కానుక*; "ద్వి. దొరలుసామంతులుదుర్గాధిపతులు, నరియప్పనము లీయరని నిశ్చయించి." రా. అ, కాం.—3. అరి, కరము*.

అప్పనసేయు. వై. స. క్రి. (అప్పనము+చేయు.) ఒప్పగించు. "పుత్రులకును, దనరాజ్యమెల్ల నప్పనసేసి." భాగ. ౫, స్కం.

అప్పము. వై. వి. భక్ష్యవిశేషము, గుడాపూపము*.

అప్పళము. వై. వి. 1. అప్పడము; "చ. వలపులుగ్రమ్మగాఁబొగిచివండినకారపుఁగాయగూరల, ప్పళములు." ఉ. రా. ౫, ఆ.—2. ఆస్ఫాలనము; 3. బ. బాలక్రీడావిశేషము. (చూ. అల్లి.)

అప్పళించే. వై. అ. క్రి. యత్నించు*. "ఎ. గీ. అనుచుఁజూచుఁజేరనమ్ముగ్ధపలుకులు, వినఁగఁగోరుఁగేలుతనదుకేలఁ, గీలుకొలుపఁదలఁచుఁగీచకాధముఁడుని. జానురక్తిఁదెలుపనప్పళించు." భార. విరా. ౨, ఆ.—స. క్రి. 1. ఆస్ఫాలనముచేయు, చఱుచు; 2. ఆక్రమించు*; "వ. కడళ్లప్పళించి నెరసిపిరిసినంబొలుచుకలుకట్టలుంబోనిదిక్తటంబులును." భార. విరా. ౨, ఆ.—3. కప్పు*; "శే వగపుఁబొల్తుకఱప్పలనప్పళించుచున్." స్వా. ౫, ఆ.—4. గ్రహించు*; "చ. పసినికురంగికాపలలపాళి నిజాధరపల్లవంబుపైఁ, బసిగొని చేరఁబట్టిమునిపండులనొయ్యననప్పళింపఁగా." వై. ౬, ఆ.—5. తుడుచు*; "గీ. చేరెఁడేసి, కన్నులనుగ్రమ్ముకన్నీరుకరతలమున, నప్పళించుచు." ఉ. రా. ౬, ఆ.—6. మెత్తు*; "గీ. అప్పళింపు మందారికయడుగులందుఁ, జల్లఁగాఁబుండరీకకింజల్కధూళి." వై. ౨, ఆ.—7. స్పృశించు*. "సీ. తోరంపుటూరులఁదొడరియుద్ధతి నితంబములపై నాదటఁబ్రాఁకినాభు, లప్పళించి." హరి. పూ. ౮, ఆ.

అప్పళింత. వై. వి. చఱుపు, ఆస్ఫాలనము. "ఉ. కించుఁదనంబులేక వలకేలనొకించుక యప్పళింతకా, వించినఁబండ్లువీడు." రామా. ౭, ఆ.

అప్పసము. దే. అవ్య. 1. నిచ్చలు, సతతము. "చ. పసిరికపాముపంటిదని పల్కుదురీయలి వేణి వేణిన, ప్పసము." శుక. ౧, ఆ.—2. వి. చిన్న నీటికాలువ.

అప్పిత్తము. సం. వి. అ. న. వహ్ని, నిప్పు.

అప్పీలు. ఆం. వి. పై న్యాయసభవారి విచారణకై విన్నపము.

అప్పు. ఉభ. దే. వి. ఋణము. సం. వ్. స్త్రీ. బ. నీళ్లు.

అప్పుడు. ద్వి. వి. ఏ. (ఆ+ప్రొద్దు.) ఆకాలము. (వృత్తియందు కేవలకాలవాచకమగును. ఎల్లప్పుడు. మొ.)

అప్పులకాఁడు. దే. వి. అప్పుపుచ్చుకొన్నవాఁడు, అధమర్ణుఁడు.

అప్పులపోతు. దే. వి. అప్పులకాఁడు.

అప్పులవాఁడు. దే. వి. అప్పిచ్చినవాఁడు, ఉత్తమర్ణుఁడు.

అప్పువడు. ద్వి. అ. క్రి. (అప్పు+పడు.) ఋణపడు.

అప్రగుణము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకులము. చెదిరినది.

అప్రతిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ప్రతిష్ఠకామి, అగౌరవము.

అప్రదక్షిణము. సం. వి. అ. న. ఎడమప్రక్కగా చుట్టివచ్చుట.

అప్రమాణము. సం. వి. అ. న. తప్పుప్రమాణము.

అప్రమేయము. సం. విణ. (అ. ఆ. అ.) మితియిడ రానిది.

అప్రయోజకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ప్రయోజకుఁడు కానివాఁడు.

అప్రయోజనము. సం. వి. అ. న. ప్రయోజనము లేమి.

అప్రశస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రశస్తము కానిది.

అప్రసిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రసిద్ధము కానిది.

అప్రహతము. సం. విణ. (అ. ఆ. అ.) ఖిలము, దున్ననిది. (నేల.)

అప్రామాణికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ప్రామాణికుఁడు కానివాఁడు.

అప్రాశ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పఙ్క్తియందు భుజింపఁదగనివాఁడు.

అప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రియము కానిది.

అప్సరస. సం. వి. స్. స్త్రీ. అప్సరస్త్రీ, అచ్చెర.

అబందర. వై. విణ. చక్కనచెడినది. (ఆ యిల్లు మిక్కిలి అబందరగానున్నది.)

అబక. దే. వి. అగప.

అబద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) అనర్థకము.

అబల. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది, వెలఁది, ఇంతి.

అబాధము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డపాటు లేనిది, నిరర్గళము.

అబిసీలు. దే. వి. బ. సికారు, వాహ్యాళి. "సీ. ఇది గాదు బాబాల నెక్కి క్రొవ్విరితావియబిసీల్ దువాళించు నట్టిబయలు." చంద్ర.

అబ్జజుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, తమ్మిచూలి.

అబ్జబాంధవుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. తామరచెలి.

అబ్జము. సం. వి. అ. న. 1. తామర; 2. ఉప్పు. పుం. న. శంఖము. పుం. ఎఱ్ఱగన్నేరు?.

అబ్జయోని. సం. వి. ఇ. పుం. బ్రహ్మ, నలువ.

అబ్జారి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు, చందమామ.

అబ్జుఁడు. సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు; 2. ధన్వంతరి.

అబ్దము. సం. వి. అ. పుం. 1. ఏఁడు; 2. అద్దము; 3. ఒకానొకకొండ; 4. తుంగ?; 5. మబ్బు.

అబ్ధి. సం. వి. ఇ. పుం. 1. సముద్రము; 2. సరస్సు.

అబ్ధికఫము. సం. వి. అ. పుం. ఫేనము, నురుఁగు.

అబ్ధిమేఖల. సం. వి. ఆ. స్త్రీ. భూమి, నేల.

అబ్బ. వై. వి. తండ్రి, జనకుఁడు. అవ్య. బాధను దెలుపునది*. (ఆమ్రేడితమందు అబ్బబ్బ. "ఉ. అ, బ్బబ్బనితాంతకంతు విశిఖాగ్నిశిఖాపరితాపమాఱునే." రసి. 3, ఆ.)

అబ్బకాఁడు. ద్వి. విణ. మూర్ఖుఁడు. "క. అనిచిందరేఁగినట్లు, చ్చెనఁటిధరాసురుఁడు చెంతఁజేపడిననిధిక్, మునిగాలఁదన్ని చనుగతి, ఘనజఘనక్ బాసియబ్బకాఁడుగఁబోయెన్." పంచ. వేం. ౪, ఆ.

అబ్బరము. వై. విణ. అపారము. "చ. మెఱుంగుటమ్ముల, బ్బరముగఁబూన్చియయ్యతియబంటులనిద్దపుమేనులెల్లవా, విరినలియంగ నేసె." అచ్చ. యు, కాం.

అబ్బాటు. దే. వి. జనసమ్మర్దమువలనఁగలిగెడు కాఁక. "వ. ఇంపారు కలపంబుల బ్బాటునం బేటులెత్తి యొండొరులయొత్తడింబొడిపొడియై." స్వా. ౫, ఆ.

అబ్బాలాడు. దే. అ. క్రి. (అబ్బాలు+ఆడు.) తడఁబడు, సంభ్రమించు.

అబ్బు. వై. అ. క్రి. దొరకు, ప్రాప్తించు.

అబ్బురపడు. వై. అ. క్రి. (అబ్బురము+పడు.) వెఱగుపడు, ఆశ్చర్యపడు.

అబ్బురపాటు. వై. వి. అబ్బురపడుట.

అబ్బురము. వై. వి. విశే. ఆశ్చర్యము*. విశే. అపూర్వము. "గీ. పావనులయింటఁబుట్టినబహిరబహిర, రాణివర్గజయంబజస్రమునుగలిగి, వర్తిలుటయబ్బురముగాదె." కళా. ౫, ఆ.

అబ్బెంద. దే. వి. వృక్షవిశేషము. "రగడ. అబ్బెందలమాకబ్బెందలఁజెలి." య. ౪, ఆ.

అబ్బెసము. వై. వి. అలవాటు, అభ్యాసము. "ఎ, గీ. మౌనమునుశౌచమునుయంత్రమంత్రములును, గావుకారణములుగాయోగకలనమునకు, నిశ్చయంబును నభియోగనిశ్చలతయుఁ, గడఁకయునునబ్బెసముఁగానికలశజన్మ." కాశీ. ౫, ఆ.

అబ్రపడు. వై. అ. క్రి. (అబ్రము+పడు.) ఆశ్చర్యపడు.

అబ్రము. వై. వి. విశే. అబ్బురముయొక్క రూపాంతరము.

అబ్రహ్మణ్యము. సం. వి. అ. న. చంపఁదగననుమాట.

అబ్రాశి. సం. వి. ఇ. పుం. సముద్రము, నీరుకుప్ప.

అభంగురము. సం. విశే. (అ. ఆ. అ.) భంగురముకానిది. (భంగురము=నశించునది.)

అభయ. సం. వి. ఆ. స్త్రీ. కరకకీ. అ. న. ము. వట్టివేరు. విశే. భయములేనిది.

అభవుఁడు. సం. వి. అ. పుం ఈశ్వరుఁడు. విశే. పుట్టుకలేనివాఁడు.

అభాగ్యము. సం. వి. అ. న. భాగ్యములేమి. విశే. భాగ్యములేనిది.

అభావము. సం. వి. అ. పుం. 1. లేమి; 2. చావు.

అభాషణము. సం. వి. అ. న. మాటలేమి, మౌనము.

అభికుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు.

అభిక్రమము. సం. వి. అ. పుం. శత్రువులనుగూర్చి దండెత్తిపోవుట.

అభిఖ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. పేరు; 2. కీర్తి; 3. జిగి.

అభిగతము. సం. విశే. (అ. ఆ. అ.) పొందఁబడినది.

అభిగమనము. సం. వి. అ. న. 1. పొందు, పొందిక.

అభిగమము. సం. వి. అ. పుం.——పై.——

అభిగమ్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁదగినది.

అభిగ్రహము. సం. వి. అ. పుం. 1. ఎదురుకొనిపోయి యాక్రమించుట; 2. పగకెదిరించుట; 3. గౌరవము; 4. తెరువాటు.

అభిఘరించు. సం. స. క్రి. (నెయ్యి) మిడుచు.

అభిఘాతము. సం. వి. అ. పుం. 1. కొట్టు; 2. దెబ్బ.

అభిఘాతి. సం. వి. న్. పుం. శత్రువు, పగతుఁడు.

అభిఘారము. సం. వి. అ. పుం. తిరుగఁబోఁత.

అభిచరించు. సం. అ. క్రి. సంచరించు, తిరుగు.

అభిచరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సహాయుఁడు, తోడు.

అభిచారము. సం. వి. అ. పుం. హింసార్థమైన హోమకర్మము, పంపు.

అభిజనము. సం. వి. అ. పుం. 1. పుట్టుచోటు; 2. కులము; 3. కులాగతమయినపెక్కెములో నగు బిరుదు; 4. పొగడ్త.

అభిజాతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. మంచికులమునఁబుట్టినవాఁడు; 2. చదువరి; 3. తగవరి.

అభిజిత్తు. సం. వి. త్. స్త్రీ. 1. పగటఁ బదునాలుగుగడియలమీఁద రెండుగడియల కాలము; 2. ఒకనక్షత్రము. (చూ. నక్షత్రము.)

అభిజ్ఞానము. సం. వి. అ. న. 1. గుఱుతు; 2. తెలివి.

అభిజ్ఞుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) తెలివరి.

అభిదర్శించు. సం. స. క్రి. చూచు.

అభిధ. సం. వి. ఆ. స్త్రీ. ఒక శబ్దవృత్తి. (సంకేతితములగుపదపదార్థములసంబంధము.) (చూ. వృత్తి.)

అభిధానము. సం. వి. అ. న. నామధేయము, పేరు.

అభిధేయము. సం. వి. అ. న. 1. పేరు; 2. అర్థము.

అభిధ్య. సం. వి. ఆ. స్త్రీ. పరద్రవ్యమునందపేక్ష.

అభినందనము. సం. వి. అ. న. సంతోషించుట.

అభినందించు. సం. అ. క్రి. సంతోషించు. స. క్రి. పొగడు.

అభినయము. సం. వి. అ. పుం. సూచింపఁదగినయర్థమునుసూచించుట. (ఇది చతుర్విధము.—ఆహార్యము, (భూషణాదులచేఁగలిగినది.) వాచికము, (వాక్కుచేతఁగలిగినది.) ఆంగికము, (అంగముచేతఁగలిగినది.) సాత్త్వికము. (సత్త్వముచేతఁగలిగినది అని.)

అభినయించు. సం. స. క్రి. అంగన్యాసాదులచే అర్థమునుసూచించు.

అభినవము. సం. విశే. (అ. ఆ. అ.) నవీనము, క్రొత్త.

అభేని. వై. గ్రా. వి. నల్లమందు, అహిఫేనము.

అభినిర్ముక్తుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడస్తమించువేళ నిద్రించువాఁడు.

అభినిర్యాణము. సం. వి. అ. పుం. బయలుదేఱుట, ప్రయాణము.

అభినివేశము. సం. వి. అ. పుం. 1. చొరవ; 2. పట్టు.
అభినీతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. న్యాయముతోఁగూడినది; 2. సంస్కరింపఁబడినది; 3. కోపముగలది.
అభినుతము. సం. విణ. (అ. ఆ. అ.) స్తుతింపఁబడినది, పొగడఁబడినది.
అభినుతి. సం. వి. ఇ. స్త్రీ. స్తుతి, పొగడ్త.
అభినుతించే. సం. స. క్రి. స్తుతించు, పొగడు.
అభిపన్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంగీకరింపఁబడినవాఁడు; 2. ఆపదపొందినవాఁడు; 3. తప్పుచేసినవాఁడు; 4. దాక్షిణ్యముగలవాఁడు; 5. శత్రువుచేనాక్రమింపఁబడినవాఁడు; 6. శరణుచొచ్చినవాఁడు.
అభిప్రాయము. సం. వి. అ. పుం. ఆశయము, తలఁపు.
అభిప్రేతము. సం. విణ. (అ. ఆ. అ.) అభిప్రాయముకొనఁబడినది, తలఁపఁబడినది.
అభిభవము. సం. వి. అ. పుం. తిరస్కారము, తెగడిక.
అభిభవించే. సం. స. క్రి. తిరస్కరించు, తెగడు.
అభిభూతము. సం. విణ. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినది, తెగడఁబడినది.
అభిమంత్రణము. సం. వి. అ. న. 1. పిలుపు; 2. మంత్రముచేసంస్కరించుట.
అభిమంత్రించే. సం. స. క్రి. 1. పిలుచు; 2. మంత్రముచేసంస్కరించు.
అభిమంత్రితము. సం. విణ. (అ. ఆ. అ.) అభిమంత్రింపఁబడినది.
అభిమతము. సం. వి. అ. న. సమ్మతి. విణ. సమ్మతము.
అభిమరము. సం. వి. అ. పుం. 1. చంపుట; 2. యుద్ధము; 3. కట్టుట.
అభిమర్దము. సం. వి. అ. పుం. 1. యుద్ధము; 2. రాయిడి.
అభిమర్శనము. సం. వి. అ. న. నిమురుట.
అభిమర్శించే. సం. స. క్రి. నిమురు.
అభిమానము. సం. వి. అ. పుం. 1. ధనాదులచేఁ గలిగెడుగర్వము; 2. అజ్ఞానము; 3. ప్రేమము; 4. వధము.
అభిమాని. సం. విణ. (న్. ఈ. న్.) అభిమానము గలవాఁడు.
అభిమానించే. సం. స. క్రి. గొప్పపఱచు, గారవించు.

అభిముఖము. సం. విణ. (అ. ఆ. అ.) ఎదురుమొగమైనది.
అభియాతి. సం. వి. ఇ. పుం. వైరి, పగతుఁడు.
అభియానము. సం. వి. అ. న. ఎదురుకొనిపోవుట.
అభియుక్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆశగలవాఁడు; 2. పగకెదిరించినవాఁడు.
అభియోక్త. సం. వి. ఋ. పుం. పగకెదిరించువాఁడు.
అభియోగము. సం. వి. అ. పుం. 1. ఎదురుకొనిపోయి యాక్రమించుట; 2. పగకెదిరించుట; 3. పూనిక.
అభియోగి. సం. వి. న్. పుం. అభియోక్త.
అభియోగించే. సం. స. క్రి. పగకెదిరించు.
అభిరతి. సం. వి. ఇ. స్త్రీ. అపేక్ష, ఇచ్ఛ.
అభిరామము. సం. విణ. (అ. ఆ. అ.) మనోజ్ఞము, ఒప్పిదమైనది.
అభిరుచి. సం. వి. ఇ. స్త్రీ. 1. అత్యాసక్తి; 2. జిగి.
అభిరూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒప్పిదముగలవాఁడు; 2. తెలివిగలవాఁడు.
అభిలషించే. సం. స. క్రి. వాంఛించు, కోరు.
అభిలాపము. సం. వి. అ. పుం. శబ్దము.
అభిలావము. సం. వి. అ. పుం. లవనము, కోఁత.
అభిలాష. సం. వి. ఆ. పుం. వాంఛ, కోరిక.
అభిలాషి. సం. విణ. (న్. ఈ. న్.) అభిలాషకలవాఁడు.
అభిలాషుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గర్ధనుఁడు, కోరికగలవాఁడు.
అభివందనము. సం. వి. అ. న. నమస్కారము, మ్రొక్కు.
అభివాదకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వందారువు, మ్రొక్కువాఁడు.
అభివాదనము. సం. వి. అ. న. గోత్రనామములు చెప్పి పాదములుసోఁక మ్రొక్కుట, ఏటికోళ్లు.
అభివృద్ధి. సం. వి. ఇ. స్త్రీ. పెంపు.
అభివ్యక్తి. సం. వి. ఇ. స్త్రీ. ప్రతిబింబము.
అభిశంసనము. సం. వి. అ. న. నింద, దూఱు.
అభిశస్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. దూఱుట; 2. వేఁడుట.
అభిశస్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరస్త్రీగమనాదిదోషములచే దూఱఁబడినవాఁడు, అపూరితుఁడు.
అభిశాపము. సం. వి. అ. పుం. అపదూఱు.

అభిషంగము. సం. వి. అ. పుం. 1. అవమానము; 2. ఒట్టు; 3. తిట్టు.
అభిషవము. సం. వి. అ. పుం. 1. కల్లుతేట; 2. యజ్ఞము; 3. సోమపానము; 4. స్నానము.
అభిషిక్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) అభిషేకింపఁబడినవాఁడు.
అభిషుతము. సం. వి. అ. పుం. పులియఁబెట్టిన కడుగునీరు. (కుల్మాషాభిషుతమని యేకపదముగాఁ గొందఱు.)
అభిషేకము. సం. వి. అ. పుం. స్నానము, మునుక.
అభిషేకించు. సం. స. క్రి. మునిఁగించు.
అభిషేణనము. సం. వి. అ. న. సేనతో శత్రువు నెదుర్కొనిపోవుట.
అభిష్టుతము. సం. విశే. (అ. ఆ. అ.) శస్తము, పొగడఁబడినది.
అభిష్యందము. సం. వి. అ. పుం. 1. కంటితెవులు; 2. మిక్కిలికాఱుట; 3. మిక్కిలివృద్ధి.
అభిష్వంగము. సం. వి. అ. పుం. అభిరుచి, అత్యాసక్తి.
అభిసంధము. సం. వి. అ. పుం. కంటితెవులు.
అభిసంధానము. సం. వి. అ. న. వ్యళీకము, మోసపుచ్చుట.
అభిసంపాతము. సం. వి. అ. పుం. యుద్ధము, పోరు.
అభిసరించు. సం. స. క్రి. ప్రియులొకరొకరినుద్దేశించు. "గీ. రేయినిజనాథులనభిసరించి పోయి." కవిక. ౪, ఆ.
అభిసారి. సం. విశే. (న్. ఈ న్.) ఒకటి నుద్దేశించిపోవువాఁడు.
అభిసారిక. సం. వి. ఆ. స్త్రీ. ప్రియునిఁగూర్చి సంకేతస్థలమునకుఁబోయెడి నాయిక. (చూ. నాయిక.)
అభిహారము. సం. వి. అ. పుం. 1. పగకెదిరించుట; 2. దొంగిలించుట; 3. ఆయిత్తపడుట.
అభిహితము. సం. విశే. (అ. ఆ. అ.) ఉక్తము, చెప్పఁబడినది.
అభీకుఁడు. సం. వి. అ. పుం. కవి. విశే. 1. నిర్భయుఁడు; 2. ఇచ్ఛగలవాఁడు; 3. క్రూరుఁడు.
అభీప్సితము. సం. విశే. (అ. ఆ. అ.) అభీష్టము, కోరఁబడినది.
అభీరుపత్రి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లపీచరకి.
అభీరువు. సం. వి. ఉ. స్త్రీ. పిల్లపీచరకి. విశే. భీరువుకానిది.
అభీషంగము. సం. వి. అ. పుం. ఆక్రోశము, తిట్టు.
అభీషువు. సం. వి. ఉ. పుం. 1. కిరణము; 2. పగ్గము.
అభీష్టము. సం. వి. అ. న. కోరిక. విశే. కోరఁబడినది.
అభూతము. సం. విశే. (అ. ఆ. అ.) జరగనిది.
అభేదము. సం. వి. అ. పుం. భేదములేమి.
అభేద్యము. సం. విశే. (అ. ఆ. అ.) భేదింపఁదగనిది.
అభ్యంగము. సం. వి. అ. పుం. తలంటు.
అభ్యంజనము. సం. వి. అ. న. అభ్యంగము.
అభ్యంతరము. సం. వి. అ. న. 1. ఎల్లదిక్కులకు నడిమిచోటు; 2. నడిమిచోటు; 3. ఆటంకము.
అభ్యక్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. చేరినది; 2. పోయినది; 3. స్పష్టమయినది.
అభ్యగ్రము. సం. వి. అ. న. దాపు. విశే. దాపైనది.
అభ్యనుజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. అనుజ్ఞ, ముదల.
అభ్యమితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఆతురుఁడు, తెవులుగొంటు.
అభ్యమిత్రీణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శత్రువునెదుర్కొనిపోవువాఁడు.
అభ్యమిత్రీయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)—పై—
అభ్యమిత్ర్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)—పై—
అభ్యర్చన. సం. వి. ఆ. స్త్రీ. అర్చన, పూజ.
అభ్యర్చించు. సం. స. క్రి. పూజించు.
అభ్యర్చితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పూజింపఁబడినవాఁడు.
అభ్యర్థించు. సం. స. క్రి. 1. కోరు; 2. వేఁడు.
అభ్యర్థితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. కోరఁబడినవాఁడు; 2. వేఁడఁబడినవాఁడు.
అభ్యర్ణము. సం. వి. అ. న. దాపు. విశే. దాపైనది.
అభ్యర్హితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) తగినవాఁడు.
అభ్యవకర్షణము. సం. వి. అ. న. నాటినముల్లులో నగువానినూడఁదీయుట, నిర్హారము. పైరునకు విఘాతమైన గాదము మొదలయినవానిఁ బెఱుకుట. (అనికొందఱు.)
అభ్యవస్కందనము. సం. వి. అ. న. దోఁపుడు. ముట్టడి. (అనికొందఱు.)
అభ్యవహారము. సం. వి. అ. పుం. ఆహారము, తిండి.
అభ్యవహరించు. సం. స. క్రి. ఆహరించు, తిను.
అభ్యవహృతము. సం. విశే. (అ. ఆ. అ.) భక్షితము, తినఁబడినది.
అభ్యసనము. సం. వి. అ. న. అభ్యాసము, అలవాటు.

అభ్యసనీయము. సం. విణ. (అ. ఆ. అ.) అభ్యసింపఁదగినది.

అభ్యసించు. సం. స. క్రి. అలవాటుచేయు.

అభ్యస్తము. సం. విణ. (అ. ఆ. అ.) అభ్యసింపఁబడినది.

అభ్యాంతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆమయావి, తెవులుగొంటు.

అభ్యాఖ్యానము. సం. వి. అ. న. మిథ్యాభియోగము, కల్లజగడము

అభ్యాగతుఁడు. సం. వి. అ. పుం. భోజనముప్పుడు వచ్చినయతిథి.

అభ్యాగమము. సం. వి. అ. పుం. 1. ఎదురుకొని లేచుట; 2. కొట్టు; 3. దాపు; 4. పగ; 5. పోరు.

అభ్యాగారికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కుటుంబమునందు మిక్కిలి యాసగలవాఁడు.

అభ్యాదానము. సం. వి. అ. న. ప్రారంభము, నారఁకోలు.

అభ్యామర్దము. సం. వి. అ. పుం. యుద్ధము, పోరు.

అభ్యాశము. సం. వి. అ న. దాపు. విణ. దాపైనది.

అభ్యాసము. సం. వి. అ. న. దాపు. పుం. అలవాటు. విణ. దాపైనది.

అభ్యాసాదనము. సం. వి. అ. న. దోఁపుడు. ముట్టడి. (అనికొందఱు.)

అభ్యుత్థానము. సం. వి. అ. న. ఎదురుకొని లేచుట.

అభ్యుదయము. సం. వి. అ. పుం. శుభోదయము, మేలుకాన్పు.

అభ్యుదితుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు ఉదయించెడువేళ నిద్రించువాఁడు.

అభ్యుద్ధరించు. సం.స.క్రి. 1. పెల్లగించు; 2. మీఁదికెత్తు.

అభ్యుపగమము. సం. వి. అ. పుం. అంగీకారము, ఇయ్యకోలు.

అభ్యుపగమించు. సం. స. క్రి. అంగీకరించు, ఇయ్యకొను.

అభ్యుపపత్తి. సం. వి. ఇ. స్త్రీ. అనుగ్రహము, సాకతము.

అభ్యూషము. సం. వి. అ. పుం. పోళి; గుగ్గిళ్లు.

అభ్రకము. సం. వి. అ. న. గిరిజము, బేగడ.

అభ్రగము. సం. వి. అ. పుం. పక్షి, పులుఁగు.

అభ్రపుష్పము. సం. వి. అ. పుం. ప్రబ్బలి.

అభ్రమాతంగము. సం. వి. అ. పుం. తెల్లయేనుఁగు, ఐరావతము.

అభ్రము. సం. వి. అ. న. 1. ఆకాశము; 2. మబ్బు; 3. బంగారు; 4. బేగడ.

అభ్రముపు. సం. వి. ఉ. స్త్రీ. తూర్పుదిక్కునందుండెడి ఆఁడేనుఁగు.

అభ్రి. సం. వి. ఇ. స్త్రీ. కొయ్యగుద్దలి.

అభ్రియము. సం. విణ. (అ.ఆ.అ.) మబ్బునఁబుట్టినది.

అభ్రేషము. సం. వి. అ. పుం. న్యాయము, పాడి.

అమ. ఉభ. వై. వి. 1. అమ్మ; 2. పూజ్యస్త్రీ*. (అమ్మ యొక్కరూపాంతరము.) సం. ఆ. స్త్రీ. అమావాస్య.

అమంగళము. సం. వి. అ. న. అశుభము. విణ. అశుభమైనది.

అమండము. సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.

అమడలు. వై. వి. బ. 1. కవబిడ్డలు*; 2. తృణధాన్యవిశేషము*.

అమత్రము. సం. వి. అ. న. కంచుపాత్రము; 2. పాత్రము.

అమయు. దే. అ. క్రి. ఉపయుక్తమగు. "వ. సమరసమయంబునకమయందగు." ఉ, హరి. ౪, ఆ.

అమర. సం. వి. ఆ. స్త్రీ. 1. అమరావతి; 2. కంబము; 3. గతిక; 4. తిప్పతీఁగె; 5. మావి. అ. పుం. ము. 1. పాదరసము; 2. పొగడ.

అమరకము. దే. వి. అమరమునకు రూపాంతరము.

అమరము. దే. వి. 1. పాళెపట్టుదొరలకియ్యఁబడుకొలఁదిసీమ. "గీ. భటులు వేయిటికెన్న నిర్వదియునాల్గు, వేలుగాలక్షయర్వదివేలప్రజకుఁ, జెల్లునల్వదిలక్షలుజీతమనఘ, యమరమేలెడుదొరలకీక్రమమెసుమ్మి." కృష్ణ. ౨. ఆ. 2. ఒకనిఘంటువు.

అమరావతి. సం. వి. ఈ. స్త్రీ. ఇంద్రునిపట్టణము.

అమరిక. దే. వి. 1. అందము; 2. విధము.

అమరు. దే. అ. క్రి. 1. ఒప్పు. "క. పురిరాకొమరులకీర్త్యం, బరవాహినిభుజగపురికిబలువిడిఁజనియం, దిరవుకొననెడముచాలమి, మరలినతెఱి బుగ్గలననమరుసౌధంబుల్." పాండు. ౧, ఆ.—2. కుదురు; 3. పొందికపడు; 4. సిద్ధమగు; "వ. సమరంబునకునమరుండను నవసరంబున." ఉ, హరి. ౬, ఆ.—5. సిద్ధించు. "క. నిక్కముగనిపుడెల్లకోర్కులు, నమరెంగద మిమ్ముఁ జూచినంతనెమాకున్." అచ్చ. బాల, కాం.

అమరుఁడు. సం. వి. అ. పుం. వేల్పు. విణ. చావని వాఁడు.

అమరుచు. దే. ప్రే. అమరఁజేయు.

అమర్త్యుఁడు. సం. వి. అ. పుం. నిర్జరుఁడు, వేల్పు.

అమర్యాద. సం. వి. ఆ. స్త్రీ. మర్యాదలేమి. విణ. మర్యాదలేనిది.

అమర్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అమర్షము గలవాఁడు.

అమర్షము. సం. వి. అ. పుం. 1. కోపము, కినుక; 2. ఓర్వలేనితనము.

అమల. సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి; 2. బొడ్డుకాఁడ; 3. నేలయుసిరిక ?. అ. న. ము. అభ్రకము. విణ. నిర్మలము.

అమలు. హిం. వి. అధికారము, ప్రభుత్వము.

అమలుదారు. హిం. వి తహశ్శీలుదారు.

అమవస. వై. వి. అమాస. అమావాస్య.

అమాంతగాఁడు. దే. వి. (అమాంతము+కాఁడు.) చిల్లరబేరగాఁడు.

అమాంతము. దే. వి. 1. చిల్లరబేరము; 2. అకస్మాత్తు.

అమాంసుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) బలములేని వాఁడు, దుర్బలుఁడు.

అమాత్యుఁడు. సం. వి. అ. పుం. మంత్రి, ప్రెగ్గడ.

అమానస్యము. సం. వి. అ. న. దుఃఖము, నొగులు.

అమాని. దే. విణ. దొరతనమువారి స్వతంత్రవిచారణకలది.

అమానుతస్తా. హిం. వి. తాంబూలముదంచురోలు రోఁకలి.

అమానుషము. సం. విణ. (అ. ఆ. అ.) మనుష్యకృతముకానిది.

అమారు. దే. వి. ఓడలంగరుమోకు.

అమావసి. సం వి. ఈ. స్త్రీ. అమావాస్య, (రూ.) అమావాసి.

అమావాస్య. సం. వి. ఆ. స్త్రీ.—వై.—(రూ.) అమావస్య.

అమాస. వై. వి. అమవసయొక్క రూపాంతము.

అమిజీ. దే. వి. కూలిలేమి, వెట్టి.

అమీన్. హిం. వి. చిన్నప్రదేశముమీఁద న్యాయాధిపతి.

అమూల్యము. సం. విణ. (అ. ఆ. అ.) వెలలేనిది.

అమృణాళము. సం. వి. అ. న. 1. నీటివట్టివేరు; 2. వట్టివేరు.

అమృత. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక ?; 2. కరక ?; 3. తిప్పతీఁగ; 4. పిప్పలితీఁగ. అ. న. ము. 1. సుధ; 2. నీళ్లు; 3. నెయ్యి; 4. అయాచితవృత్తి; 5. ముక్తి; 6. యజ్ఞశేషము. విణ. అందమైనది. (పంచామృతములు=ఉదకము, పాలు, పెరుగు, నెయ్యి, తేనె.)

అమృతకలశము. సం. వి. అ. న. 1. అమృతపు కుండ; 2. భక్ష్యవిశేషము. "వ. అతిరసమ్ములు సుకియలమృతకలశమ్ములు." హంస. ౧, ఆ.

అమృతాంధసుఁడు. సం. వి. స్. పుం. దేవుఁడు, వేల్పు.

అమృతాంశువు. సం. వి. ఉ. పుం. చంద్రుఁడు.

అమృతుఁడు. సం. వి. అ. పుం. 1. ధన్వంతరి; 2. వేలుపు.

అమేధ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పవిత్రము కానిది.

అమేయము. సం. విణ.(అ. ఆ. అ.) మితియిడఁదగనిది.

అమేషా, హమేషా. హిం. క్రి. విణ. ఎల్లప్పుడు.

అమోఘ. సం. వి. ఆ. స్త్రీ. 1. కరక ?; 2. వాయువిడంగము ?. విణ. వ్యర్థముకానిది.

అమ్మ. వై. వి. 1. తల్లి; 2. పూజ్యస్త్రీ*. అవ్య. ఔర. "స్ఫురితంబులమ్మయనఁ దేనియలొల్కెడి జిల్గుపాటలో." ఉ. రా. ౬, ఆ. (ఆమ్రేడితమందు అమ్మమ్మ.)

అమ్మకచెల్ల. ద్వి. అవ్య. (అమ్మ+అక+చెల్లెలు.) ఔర. "ఉ. అమ్మకచెల్లనాహృదయ మమ్మకచెల్లదువీనికియ్యెడన్." విజ. ౧, ఆ.

అమ్మకము. దే. వి. విక్రయము.

అమ్మక్క. వై. అవ్య. (అమ్మ+అక్క.) ఔర. "ద్వి. అమ్మక్కయని సతులక్కజంబంద." రా. బా, కాం.

అమ్మచెల్ల. ద్వి. అవ్య. (అమ్మ+చెల్లెలు.) ఔర. "అమ్మచెల్లయిట్టులనకుము." భార. శాం. 3, ఆ.

అమ్మనలు. దే. వి. బ. 1. బాలికాక్రీడావిశేషము; 2. అమ్మనలాడుసాధనములు.(రూ.అమ్మనములు.)

అమ్మయము. సం. విణ. (అ. ఆ. అ.) జలమయము.

అమ్మరో. ద్వి. అవ్య. (అమ్మ+రో?) ఔర. "ఉ. అమ్మరోధర్మరాజుఁగొనియాడఁగఁజెల్లదె యొల్ల దేశముల్." పాంచా. ౫, ఆ. (రూ. అమ్మరో.) (అమ్మను పిలుచుటయందును ఈ రూపములు వచ్చును.)

అమ్మవారు. ద్వ. వి. బ. 1. స్త్రీదేవత; 2. పూజ్యురాలగు బ్రాహ్మణస్త్రీ.

అమ్మాయి. వై. వి. పడుచు, బాలిక.

అమ్మి. వై. వి. అమ్మాయి.

అమ్మిక. వై. వి. పార్వతి. "గీ. గట్లఱేనిపట్టికలకం ఠునిల్లాలు, కొదమసింగమెక్కుకొన్నజంత, సత్తిసామితల్లిచండియమ్మికదుర్గ, యనఁగనీపేరెలం తయలరునభవ." ఆం, భా. ప్ర. స్వ.

అమ్ము. యు. దే. స. క్రి. విక్రయించు. —వై. వి. బాణము. (దీనికి పేఁపునందలి నఖక్షతియు అర్థమని కొందఱనియెదరు. అప్పుడు బహువచనాంతము.)

అమ్ముడు. దే. వి. వెలకు ఒక వస్తువునిచ్చుట, విక్రయము.

అమ్ముడుపోవు. దే. అ. క్రి. (అమ్ముడు+పోవు.) వెలపోవు.

అమ్ముపేటునేల. ద్వ. వి. బాణము పోయిపడునంత దూరముగలభూమి. "వ. గ్రామంబునకు నిర్ఋతి భాగంబున నమ్ముపేటు నేలకంటెదూరంబుగాఁ జని." వి, పు. ౪, ఆ.

అమ్లము. సం. వి. అ. పుం. పులుసు.

అమ్లానము. సం. వి. అ. పుం. పెద్ద ఱేకులుగల చేమంతి; పెద్దగోరంట (అనికొందఱు.) విణ. 1. వాడనిది; 2. మాయనిది.

అమ్లిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చింత; 2. పులిచింత; 3. పులుసు; 4. త్రేఁపు.

అయ. వై. వి. తండ్రి*. విణ. పూజ్యుఁడు. (అయ్య యొక్కరూపాంతరము.)

అయగారు. ద్వ. వి. అయ్యగారుయొక్కరూపాంతరము. (ఆచార్యునకు—చూ. నుడుగుఱేఁడు.)

అయత్నము. సం. వి. అ. పుం. యత్నములేమి.

అయథార్థవర్ణుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగులవాఁడు.

అయనము. సం. వి, అ. న. 1. సూర్యునిదక్షిణోత్తరదిశలపోక; 2. త్రోవ.

అయము. సం. వి. అ. పుం. మేలుగలుగఁజేసెడి కర్మము. మేలుగలుగఁజేసెడి దైవము (అనికొందఱు.)

అయస్కాంతము. సం. వి. అ. పుం. సూదంటుఱాయి.

అయస్కారము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగుపిక్కముందటిచోటు.

అయస్కారుఁడు. సం. వి. అ. పుం. ఇనుముపని చేయువాఁడు, కమ్మరి.

అయస్సు. సం. వి. స్. న. లోహము, ఇనుము.

అయారె. ద్వ. అవ్య. (అయా+రె.) ఔర, (రూ. అయారే.)

అయిమాయిషీ, అజమాయిషీ. హిం. వి. అంచనా.

అయినజు. హిం. వి. బదులు, మూలధనము, రాఁబడి.

అయుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) యుక్తము కానిది. (యుక్తము=తగినది.)

అయుతము. సం. వి. అ. న. పదివేలు. విణ. కూడుకొననిది.

అయో. ద్వ. అవ్య. (అయ+ఓ.) అయ్యో. (ఆమ్రేడితమందు అయయో.)

అయోగము. సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు; 2. కూడికలేమి; 3. మానినిప్రయత్నము.

అయోగ్యత. సం. వి. ఆ. స్త్రీ. అయోగ్యత్వము.

అయోగ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) యోగ్యుఁడుకానివాఁడు.

అయోగ్రము. సం. వి. అ. న. ముసలము, రోఁకలి.

అయోనిజుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గర్భమునందుఁబుట్టనివాఁడు.

అయోమయము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇనుముది; 2. కఠినము.

అయ్య. వై. వి. తండ్రి*. (ఇది వాత్సల్యసంబోధనమునందు సంబోధ్యశబ్దంబునకుమాఱుగాఁ బ్రయోగింపఁబడును. "వ. ఆరాజర్షిముఖ్యుండయ్యాయిట్లేలతడసితనియడిగిన." భార. అర. 2, ఆ.—మఱియు క్రియలమీఁదను విశేషణములమీఁదను వచ్చునపుడు వ్యతిరేకమును దెలుపును. "గీ. ఆఁకొనఁగమునిఁడిదినినఁ గ్రొవ్వు లావు, కలుగునయ్య." భార. ఉద్యో. ఆ. 3, "గీ. ఎఱిఁగియెఱిఁగినన్ను నేకార్థసమవేతుఁ, బాడియయ్యయిట్టిపనికిఁబనుప." భార. అర. ౨, ఆ.)—విణ. పూజ్యుఁడు. "అద్దిరా అయ్యకుమన్మథాభ్యుదయము." కళా. 3, ఆ.

అయ్యగారు. ద్వ. వి. 1. ఆచార్యుఁడు; 2. పూజ్యుఁడగు బ్రాహ్మణుఁడు. (చూ. అయగారు.)

అయ్యది. దే. స. (అ+అది.) అది.

అయ్యరె. ద్వ. అవ్య. (అయ్య+రె.) ఔర, (రూ. అయ్యరే.)

అయ్యలు. వై. అవ్య సంతాపమును దెలుపును*. "అయ్యలుతాళలేననియామికొన్న ప్రేమతో డ. నియ్యానయికఁదమి నిలుపలేననఁగాను." క్షేత్రయ.

అయ్యవారు. ద్వ. వి. బ. పూజ్యుఁడగు బ్రాహ్మణుఁడు.

అయ్యారె. ద్వ. అవ్య. (అయ్యా+రె.) ఔర. (రూ. అయ్యారే. "క. అయ్యారే చెలువెక్కడ, నయ్యారే గెలువఁజాలు సంగజునారికిన్." విజ. ౧. ఆ.)

అయ్యో. దే. ద్ర. (అయి+యు.) మీఁదవిరుద్ధధర్మముకలుగుటను తెలుపును. "గీ. ఉత్తమజ్ఞానవృద్ధు నానుండు నేను, బాలుఁడయ్యోను బూజ్యుండు బ్రాహ్మణుండు." భార. సభా. ౨. ఆ.

అయ్యో. ద్వ. అవ్య. (అయ్య+ఓ.) అయో. "ఎ. గీ. కటికి నేలఁగండ్లులొత్తనిద్రపోయెడునయ్యో." భార. ఆది. ౬, ఆ.—(రూ. అయ్యో. ఆమ్రేడితమందు అయ్యయ్యో, అయ్యయ్యో.)

అర. వై. వి. సగము, అర్ధము.

అరఁగు. దే. వి. తిన్నె, వేదిక. "ఉ. నీడనున్న పుర్, రంగుటరంగుపచ్చలయరంగయిపో." ఆము. ౫. ఆ.

అరఁటి. దే. వి. అనఁటి. కదళి.

అరక. దే. వి. ఎద్దులఁగట్టియున్నటకు సిద్ధపఱచిన నాఁగలి. ఏరు.

అరకాఁడు. దే. వి. (అరక+కాఁడు.) పైరుపెట్టువాఁడు, కర్షకుఁడు.

అరఖు. హిం. వి. ద్రవరూపమైన ఔషధము

అరగడము. దే. విణ. పయసుచెల్లినది, వృద్ధు.

అరగడి. దే. వి. కుఱుచగోడ.

అరగన్ను. ద్వ. వి. (అర+కన్ను.) సగముమూయఁబడినకన్ను.

అరగలి. ద్వ. వి. (అర+కలిమి.) సందేహము. "చ. నరునకుఁబూనిపల్కితి వినం జవిమాలినయట్టి పల్కులే, నరగలిలేకబెట్టడరినప్పుడుసూడుము నన్నునాతనికిన్." భార. కర్ణ. ౨. ఆ.

అరగలిగొను. ద్వ. అ. క్రి. (అరగలి+కొను.) సందేహించు. "ద్వి. హరుఁడుభక్తులమనంబరయంగఁదలఁచి. యరుదైనవస్తువులరుదెంచివేఁడ, నరగలిగొనకిత్తురల్లభక్తులును." బస. ౪. ఆ.

అరగూఁడు. ద్వ. వి. గోడయందేర్పఱచినగూఁడు.

అరడ. దే. వి. ఏఱుదాఁటఁదగినసాధనవిశేషము. "గీ. ఈఁదుకొయ్యలు తెప్పలునీఁదుకాయ, లరడలరిగోళ్లుపడవలుదరులుపుట్లు, చేపడవలోడలాదిగాఁజెలఁగునట్టి, యంబుతరణంబులకుసెల్లనధిపుఁడతఁడు." హంస. ౪, ఆ.

అరణము. వై. వి. వివాహకాలమునందు అల్లునకును ఆఁడుబిడ్డకును ఇయ్యఁబడుధనము, హరణము.

అరణి. సం. వి. ఇ. పుం. స్త్రీ. త్రచ్చినిప్పుఁబుట్టించెడుకొయ్య.

అరణ్యము. సం. వి. అ. న. కాననము, వనము, అడవి.

అరణ్యశునకము. సం. వి. అ. పుం. వృకము, తోఁడేలు.

అరణ్యాని. సం. వి. ఈ. స్త్రీ. పెద్దయడవి, పేరడవి.

అరత. వై. ద్ర. సమీపమునందు. "గీ. అనుజుగెలుపు, గాంచిమోదించెనరతనటించుచక్రి." (రామాయణార్థమున నరతననియు, భారతార్థమున అరతననియుభేదము.) రాఘ. ౪, ఆ. (కొందఱు ఉపకంఠము అను సంస్కృతశబ్దముయొక్క అర్థమునుబట్టి తెనుఁగునను సమీపమునందు అనునర్థమున అఱుతననిప్రయోగించినారు. చూ. అఱుత.)

అరతి. సం. వి. ఇ. స్త్రీ. 1. విరామము; 2. ఒక మన్మథావస్థ.

అరత్ని. సం. వి. ఇ. పుం. 1. చిటికెనచాచిన మూర; 2. మోఁచెయి.

అరదండ. దే. వి. రెండుచేతులకుఁదగిలించెడు సంకెల.

అరదము. వై. వి. తేరు, రథము.

అరప. దే. వి. మీఁదఁగూర్చుండుటకై యేర్పఱచిన చిన్నచప్పరము, మంచము.

అరపది. వై. స. పదిటసగము, అయిదు.

అరమర. ద్వ. వి. (అర+మరలుట.) 1. సందేహము; 2. భేదము. (రూ. అరమరము "ఉ. తామదినమ్మకున్నది విదర్భనరేంద్రతనూజ నిన్నుసు, త్రాముఁడవంచునీయరమరంబుసఁబోమనసీదు నీకు." వై. ౫, ఆ.)

అరమరిక. ద్వ. వి. (అరమరయొక్కరూపాంతరము.) 1. సందేహము; 2. భేదము. "అరమరికలేనిచుట్టలు." క్షేత్రయ.

అరమీటుమొన. ద్వ. వి. మల్లబంధవిశేషము.

అరము. సం. వి. అ. న. బండికంటియాకు. క్రి. విణ. న. త్వరితము. విణ. వడిగలది.

అరముడి. దే. క్రి. విశే. **మాటిమాటికి.**

అరయిక. దే. వి. అరయుట, విచారణ.

అరయు. దే. స. క్రి. 1. విచారించు; 2. వెదకు.

అరరము. సం. వి. అ. న. 1. తలుపు; 2. ఆకు.

అరరి. సం. వి. ఇ. పుం, స్త్రీ. కవాటము, తలుపు.

అరవరలు. దే. విశే. బ. శుష్కము. "క. విరహాగ్ని వలన దేహము, లరవరలై హస్తభూషణావళు లెల్లన్, హారిఁగోరిజాతిపడఁగా, నరుదుగ నెుకచోటఁగూడియందఱుఁదమలోన్." వి, పు. ౭, ఆ.

అరవాయి. వై. వి. 1. అధైర్యము; 2. సంకోచము.

అరవాయిగొను. ద్వ. అ. క్రి. (అరవాయి+కొను.) 1. అధైర్యపడు; 2. సంకోచించు. "వ. చుట్టంబనియరవాయిగొనుటకర్జంబుగాదు." భార. కర్ణ. 3, ఆ.

అరవిందము. సం. వి. అ. న. పద్మము, తామర.

అరవిరి. ద్వ. వి. సగమువిరిసినమొగ్గ, ముకుళము.

అరసావు. ద్వ. వి. (అర+చావు.) మూర్ఛ. "చ. అతండు నీమఱం, దికినరసావొనర్చె." భార. ద్రో. ౫, ఆ.

అరళము. సం. వి. అ. న. తలుపు. "అరళంబులు విరళంబులైన." భాగ. ౧౦, స్కం. పూ.

అరళువు. సం. వి. ఉ. పుం. దుండిగముకీ.

అరాజకము. సం. విశే. (అ. ఆ. అ.) రాజులేనిది.

అరాతి. సం. వి. ఇ. పుం. శత్రువు, పగతుఁడు.

అరాళము. సం. వి. అ. పుం. 1. మదపుటేనుఁగు; (ఇదినింద్యము.) 2. సజ్జరసము; 3. అభినయహస్తవిశేషము. (బొటనవ్రేలినివంచి చూపుడువ్రేలి మొదటఁగూర్చి చూపుడువ్రేలిని వంచి తక్కిన వ్రేళ్లను జక్కఁగాఁ జాఁచిపట్టినది.) విశే. వంకరైనది.

అరి. ఉభ. దే. వి. 1. కప్పము; 2. శరసంధానస్థానమైనయల్లెనడుము. "క. సరిసాధానముసేయుట, యరిఁబోయుటతివియుటేయుటద్భుతకరమై, తరణీశరములుభానుని, కరములగతిరిపులనేకకాలమకప్పెన్." విక్ర. ౬, ఆ. "సీ. బలితంపుఁగ్రొవ్వాఁడిములుకుల సింగాణిఁగూరిచియరిసెసికొనకులాగి." అచ్చ. యు, కాం. (దీనికి వృత్తియందు నిర్బంధములోనగు అర్థములుఁ కలుగుచున్నవి. చూ. అరికట్టు. మొ.)—సం. ఇ. పుం. 1. చక్రము; 2. శత్రువు. (అరిషడ్వర్గము.—కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము.)

అరిందముఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శత్రువు నడఁచువాఁడు.

అరికట్టు. దే. స. క్రి. 1. అడ్డగించు; "సీ. తెరువులనరుగంగ నరికట్టిచంపె నాబాలవృద్ధంబుగా బహుజనముల." నిర్వ. 3, ఆ.—2. పరివేష్టించు. "సీ. ఆకుశద్వీపంబునరికట్టుకొనియుండు నెనిమిదిలక్షలఘునఘృతాబ్ధి." భాగ. ౫, స్కం. ౨, ఆ.—వి. బ. దుప్పటిమెలిపెట్టి రెండుబుజములయందును జందెపువాటుగావైచికట్టినకట్లు.

అరిగ. దే. వి. 1. కేడెము; "సీ. బెడిదంపుటరిగలు బిఱబిఱఁద్రిప్పుచు వడిఁబిల్లమెఱములువైచువారు." కళా. ౮, ఆ.—2. ఒకబిరుదు. "సీ. కడువేగమునఁబెండ్లికొడుకు నెమ్మొగమున కరిగ యడ్డమువట్టెఁగురువిభుండు." కళా. ౭, ఆ.

అరిగాపు. దే. వి. (అరి+కాపు.) కట్టుకావలి. (అరిగాపుఁదోఁట=కట్టుకావలిగలతోఁట. మఱియు అరిగాఁపు అనఁగా కప్పముకట్టువాఁడు.)

అరిగాళ్లు. దే. వి. బ. (అరి+కాళ్లు.) ద్వారపుగుజ్జుపీఁటలకు వెనుకటిభాగమున ఊఁతగానుంచెడుకమ్ములు.

అరిగొను. దే. అ. క్రి. (అరి+కొను.) అడ్డపడు. "ద్వి. అలకుబెబ్బులియరిగొన్నయట్లు." వీరచరిత్రము.

అరిగోలు. దే. వి. (అరి+కోలు.) ఏఱుదాఁటఁదగిన సాధనవిశేషము. (చూ. అరడ.)

అరిణ. దే. వి. ఎత్తుడునీరుపోయుటకై తొలిచి కాలువమొదటనుంచెడు తాటిమ్రానులోనగునది, దోనె.

అరతి. దే. వి. కూరిమి, ప్రేమము. "ఎ, గీ. అరతి, బాళిప్రేముడి మచ్చికమక్కువయనఁ, బ్రేమదోఁచును." ఆం, భా. ప్ర. నా.

అరిత్రము. సం. వి. అ. న. ఓడగడపెడుత్రెడ్డు, కడపుఁజేయి, చుక్కాను.

అరిదళము. వై. వి. హరిదళము, హరితాళము.

అరిది. దే. విశే. 1. అశక్యము. "క. అరిగరమునఁ నేఁదాల్చిన, నరిగరమునగేంద్రధీరుఁడైనంజెడఁడే, యరిదిరమైనన్నదుగుట, యరిదిరమైకాభిలాషులగు నృపతులకున్." ఉ, హరి. ౪, ఆ.—2. దుర్లభము. "సీ. హిమాద్రికన్య వరమునఁబుట్టిన యరిది

కూఁతురు." హరి. ఉ. ౭, ఆ.—3. దుస్సహము. "చ. అరిదినికృంతనాఖ్యనిరయంబిది." మార్క. ౨, ఆ.

అరిపడు ద్వ. అ. క్రి. అడ్డపడు. "చ. తద్భుజనాంతరాయత, త్వరమతిమాకునిప్పుడరిపడ్డదురాత్ము లనేఁడుగంటిరే." భాగ. 3, స్కం.

అరిమి. దే. వి. బిడ్డలకుగొంతునందుఁగలిగెడు వ్యాధివిశేషము. "ద్వి. ఏలవల్కవు చెప్ప వేయన్న నీకు, నరిమియోకోవయ్యోయంగిటిముల్లో." భల్లా. 3, భా.

అరిమేదము. సం. వి. అ. పుం వెలితుమ్మ. (అనిగొందఱు.)

అరివాణము. వై. వి. ... "క. సతివాల్కలకే జేయపు, డతనికిఁ ... కట్టిపసిఁడియరివాణముతో, డుతఁదెచ్చిపాలయోరెం, బతివలుమువ్వరకుఁబెట్టుమనియిడిచనుడుక్." అచ్చ. బాల, కాం. (హరివాణశబ్దముసంస్కృతమనియు దాని కర్థము గుండిగయనియుఁ దెలియునది.)

అరిష్టతాతి. సం. విణ. ఇ. క్షేమంకరుఁడు, మేలుచేయువాఁడు.

అరిష్టము. సం. వి. అ. న. 1. కీడు; 2. పురిటిల్లు; 3. మజ్జిగ; 4. చావుగుఱుతు; 5. కల్లు; 6. మేలు. పుం. 1. కాకి; 2. రాపులుఁగు; 3. వెల్లుల్లి; 4. కుంకుడు; 5. వేము.

అరుంతుదము. సం. విణ. (అ. ఆ. అ.) మర్మమును దాఁకునది.

అరుంధతి. సం. వి. ఈ. స్త్రీ. వసిష్ఠునిభార్య, అరంజ్యోతి.

అరుఁగు. దే. వి. తిన్నె. "అరుంగుమెఱుంగుమెట్టికల్ మసలికనెక్కుఁడు." పాంచా. ౪, ఆ (అరుఁగనియే తఱుచుగా వాడుక. అరఁగని యొకానొకచోఁ గానఁబడుచున్నది.)

అరుగు. దే. అ. క్రి. పోవు. గమించు.

అరుగుదెంచు. దే. అ. క్రి. (అరుగు+తెంచు.) 1. వచ్చు; "కాంచిరరుగుదెంచుమహాత్మున్." భార.ఆది .౭, ఆ.—2. పోవు "౨. గీ. హంసకే తనుపాలికినరుగుదేర." జై. ౪, ఆ. (ఇక్కడ తెంచుధాతువుస్వార్థమందు అనుప్రయుక్తమైనదని యెఱుంగవలయును. ఇట్లే ఏగు చను క్రియలకును. ఇట్టిప్రయోగము ఇతరగ్రంథములయందుఁగానఁబడదు. స్వార్థమందు తెంచు అనుప్రయుక్తమగుటకు పోవుటకు పోవుదెంచు అని ప్రయోగించిన ఆచార్యప్రయోగమే ప్రమాణము. చూ. పోవుదెంచు.)

అరుచి. సం. వి. ఇ. స్త్రీ. రుచిలేమి.

అరుజు. దే. వి. మత్స్యవిశేషము, శాలము. "సీ. అరుజునిల్లెవుఁజేఁపయాకుజెల్ల." హంస ౪, ఆ. (దీనిభేదములు.—కల్లరుజు, పుల్లరుజు.)

అరుణ. సం. వి. ఆ. స్త్రీ. 1. అతివస; 2. తెల్లతెగడ; 3 మంజిడి; 4. మామెన. అ. పుం. ము. 1. ఇంచుకయెఱుపు; 2. కపిలవర్ణము; 3. కుష్ఠభేదము; 4 సంధ్యారాగము. విణ. 1. ఇంచుకయెఱుపుగలది; 2. కపిలవర్ణముకలది.

అరుణిమ. సం. వి. న్. పుం. శోణిమము, ఎఱుపు.

అరుణుఁడు. సం. వి. అ. పుం. 1. అనూరుఁడు; 2. సూర్యుఁడు.

అరుదు. దే. వి. విణ. ఆశ్చర్యము. విణ. అపూర్వము.

అరుదుపడు. ద్వ. అ. క్రి. ఆశ్చర్యపడు.

అరుదెంచు. దే. అ. క్రి. (అరుగు+తెంచు.) 1. వచ్చు; 2. పోవు. "వ. చంపకాపురంబునకరుదెంచువారు." జై. ౪, ఆ. (చూ. అరుగుదెంచు.)

అరులు. దే. వి. వాత్సల్యము. "సీ. అర్మిలియంచనన రులు నానర్లనవాత్సల్యసంజ్ఞయైపరఁగుచుండు." ఆం, భా. ప్ర. నా.

అరులుమరులు. దే. వి. ముదిమియందుఁగలిగెడు మదిబబ్బుబ్బు, (రూ.) అర్లుమర్లు.

అరుభువు. సం. వి. ఉ. పుం. దుండిగము.

అరువు. దే. వి. ధాన్యాదులఋణము.

అరువుఁద్రిక్క. దే. వి. (అరువు+త్రిక్క.) పశురోగవిశేషము.

అరువుఁబూఁట. దే. వి. (అరువు+పూఁట.) రొక్కపుపూఁట. (అచ్చేనకు అరువాదేశము.)

అరుష్కరము. సం. వి. అ. పుం. జీడి. విణ. వ్రణమునుకలుగఁజేయునది.

అరుసము. వై. వి. హర్షము. "చ. అరుసముఁజెంది వచ్చిరఁటయందఱుముందటిలీలగుంపులై." ఉ, రా. ౨, ఆ.

అరుసు. వై. వి. రాజు. "క. చేపట్టిన ధ్రువులగుదురు, కోపించిన రంభఁగూడుకొందురుజగతిన్,

స్థాపింపఁబోడువఁజాలని, యాపందలుసాల్వకో నమరుసునకెనయే." అప్ప. 3. ఆ.

అరుస్సు. సం. వి. స్. న. వ్రణము, పుండు.

అరుహుఁడు. వై. విణ. అర్హుఁడు.

అరె. దే. అవ్య. ప్రశంసను దెలుపును. (రూ. అరే. ఆమ్రేడితమందు అరరె, అరరే. "చ. వెం, బడి బళిరే పురే యరరె బాపురెయంచువచింపవేఁట రుల్."చంద్రా. ౨, ఆ. "అరరేదాంతి."చంద్రా. 3, ఆ.)

అర్కపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. కోలపాల?.

అర్కబంధువు. సం. వి. ఉ. పుం. శాక్యసింహుఁడనుబుద్ధుఁడు.

అర్కము. సం. వి. అ. పుం. 1. జిల్లేడు?; 2. పటికము; 3. రాగి.

అర్కారా. హిం. వి. దూత, పనివాఁడు. (రూ. హర్కారా.)

అర్కుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. అన్న; 3. ఇంద్రుఁడు.

అర్గళము. సం. వి. అ. న. ఆ. స్త్రీ. 1. గడియమ్రాను; 2. పెద్దయల. (ఇదిమూడులింగములయందని మేదిని.)

అర్గు. దే. అ. క్రి. అరుగుయొక్క రూపాంతరము. "మత్త. ఎన్నడుక్కామటియిట్టటర్గియెఱుంగవు." కళా. 3, ఆ.

అర్ఘము. సం. వి. అ. పుం. 1. వెల; (రూ. అర్ఘువు.) 2. పూజించుట.

అర్ఘ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పూజకుఁదగినది; 2. పూజకొఱకైనది. (అష్టార్ఘ్యములు.—పెరుగు, తేనె, నెయ్యి, అక్షతలు, గఱిక, నువ్వులు దర్భ, పుష్పము.)

అర్చ. సం. వి. ఆ. స్త్రీ. 1. పూజ; 2. ప్రతిమ.

అర్చకుఁడు. సం. వి. అ. పుం. పూజచేయువాఁడు, నంబివాఁడు.

అర్చన. సం. వి. ఆ. స్త్రీ. పూజ. (ప్రుగ్గు, సుగంధము, అక్షతలు. పుష్పము, ధూపము, దీపము, ఉపహారము, తాంబూలము అని యెనిమిదివిధములుగలది.)

అర్చి. సం. వి. స్. స్త్రీ, న. 1. మంట; 2. వెలుఁగు.

అర్చించే. సం. స. క్రి. పూజించు. (సమర్చించు అనియు.)

అర్చితుఁడు. సం. విణ (అ. ఆ. అ.) అపచితుఁడు.

అర్జకము. సం. వి. అ. పుం. తెల్లగగ్గెర?.

అర్జీ. హిం. వి. వ్రాఁతపూర్వకమైన మనవి.

అర్జుక. సం. వి. ఆ స్త్రీ. నాట్యపరిభాషయందు వేశ్య.

అర్జునము. సం. వి. అ. న. 1. కసవు; 2. బంగారు; 3. కంటితెవులు. పుం. 1. ఏఱుమద్ది?; 2. తెలుపు; 3. నెమలి. విణ. తెల్లనిది.

అర్జుని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు; 2. బాణాసురునికూఁతురు; 3. బాహుదయనునది; 4. (ఒకానొకచో) కుంటెనకత్తె.

అర్జునుఁడు. సం. వి. అ. పుం. 1. కృతవీర్యుని కొడుకు; 2. పాండురాజుకొడుకు; 3. ఒకతల్లి కొక్కకొడుకు.

అర్ణము. సం. వి. స్. న. ఉదకము, నీరు.

అర్ణవము. సం. వి. అ. పుం. సముద్రము, కడలి.

అర్ణోరాశి. సం. వి. ఇ. పుం. సముద్రము, నీరుకుప్ప.

అర్తనము. సం. వి. అ. న. రోయుట, రోఁత.

అర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. దుఃఖము; 2. వింటికొప్పు.

అర్థజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తెలివరి.

అర్థన. సం. వి. ఆ. స్త్రీ. యాచన, వేఁడికోలు.

అర్థనీయము. సం. విణ. (అ. ఆ. అ.) వేఁడఁదగినది.

అర్థపుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు, పైఁడిఱేఁడు.

అర్థప్రయోగము. సం. వి. అ. పుం. కుసీదము, వడ్డిచేతిబ్రదుకు.

అర్థము. సం. వి. అ. పుం. 1. శబ్దార్థము; 2. ఇంద్రియార్థము; 3. కారణము; 4. ధనము; 5. నివృత్తి; 6. న్యాయము; 7. ప్రయోజనము; 8. వస్తువు.

అర్థవంతుఁడు. సం. విణ. (త్. ఈ. త్.) అర్థముకలవాఁడు. (ఈకారాంతమైనప్పుడు అర్థవతీ అని రూపము. ఇట్లంతట నెఱుఁగునది.)

అర్థవాదము. సం. వి. అ. పుం. స్తుతి.

అర్థశాస్త్రము. సం. వి. అ. న. నీతిశాస్త్రము.

అర్థాపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఒక అలంకారము. (చూ. అలంకారము.)

అర్థి. సం. వి. న్. పుం. 1. వేఁడువాఁడు; 2. వాది; 3. కొలువుడుకాఁడు; 4. (తెనుఁగున) కోరిక.

అర్థించే. సం. స. క్రి. 1. కోరు, 2. వేఁడు.

అర్థితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరఁబడినది; 2. వేఁడఁబడినది.

అర్థ్యము. సం. వి. అ. న. సిలాజిత్తు. విణ. 1. తెలివిగలది; 2. న్యాయముతోఁ గూడినది; 3. వేఁడఁదగినది; 4. అర్థమువలన తొలఁగనిది.

అర్దన. సం. వి. ఆ. స్త్రీ. అర్థన, వేఁడికోలు.

అర్దితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అడుగఁబడినది; 2. నొప్పింపఁబడినది.

అర్ధచంద్ర. సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ**.** అ. పుం. ము. 1. క్షురప్రమనెడి అమ్ము; 2. మెడపట్టి త్రోచుట కమర్చిన అర్ధచంద్రాకారపుచేయి; 3. గోటినెలవంక; 4. అభినయహస్తవిశేషము. (చూపుడువ్రేలుమొదలయిన నాలుగు వ్రేళ్లనొకప్రక్క సరిగాఁజేర్చి బొటనవ్రేలినెడముగాఁ జాఁచిపట్టినది.)

ఆఁకొను. దే. అ. క్రి. (ఆఁకలి+కొను.) ఆఁకలిఁ జెందు.

ఆఁగాఁకర. ద్వ. వి. (ఆకు+కాఁకర.) అడవికాఁకర, కర్కోటకి. (దీనికి విశేషముగా ఆకులుకలవు.)

ఆఁగు. దే. అ. క్రి. అణఁగు. స. క్రి. 1. అడ్డగించు; "క. మ్రోఁగుచుఁదూపులుదూపుల, నాఁగుచు." రామా. ౮, ఆ.—2. నిషేధించు; "గీ. ఆఁగఁ బడినవానిలోఁగఁగఁజేయుట, యధమగతికి మా ర్గమనిరి బుధులు" భార. ఆది. 3, ఆ.—3. మో చు; "భారమాఁగఁజాలక." భాగ. ౧౦ స్కం. పూ.—4. కాపాడు.

ఆఁచికొను. దే. స. క్రి. అపహరించుకొను. "సీ. పురిలోనఁజొచ్చివిస్ఫురితగేహంబులయర్థసంచ యమునువాఁచికొనుఁడు." హరి. ఉ. ౬, ఆ.

ఆఁచు. దే. ప్రే. అణఁగించు. "సీ. ఆదిత్యుపసనాఁచి హాలహాలంబునుఁబోఁచి హుతవహుగర్వముఁద్రూఁ తఁబూఁచి." కళా. ౧, ఆ.

ఆఁటది. దే. వి. ఆఁడది. "క. ఏటికినీరాచతికం, బాఁటదిమొఱవెట్టఁబశువులాతురపడనో, యాఁ టదనిలేచిదొంగల, గీఁటవువెడలంగఁశవముక్రియ నుండెదిదే." భాగ. ౯, స్కం.

ఆఁటు. దే. అ. క్రి. 1. చాలు; "నీరాఁటనిరాట పుంజెఱువులారయనబ్బురము." య. ౧, ఆ.— 2. తాళు. "స్రగ్ధర. నాచేతికాఁటం గ్రూరే ష్యాసంబులేదొక్కఁడు." రాఘ. ౨, ఆ.— వి. ఆఁడుతనము.

ఆఁడంగి. దే. వి. ఆఁడుదాని స్వభావముగలపురు షుఁడు. బ. ఆఁడువారు.

ఆఁడది. దే. వి. ఆఁడుది, ఇంతి.

ఆఁడి. దే. అప. కల అను నర్థమునందు వచ్చెడి యొక స్త్రీప్రత్యయము. (కులుకులాఁడి, పగలాఁడి. మొ.)

ఆఁడు. దే. అప. కల అను నర్థమునందువచ్చెడి యొక పుంప్రత్యయము (ముద్దులాఁడు. మొ.)—వి ఆఁడుతనము.

ఆఁడుకట్టు. దే. వి. ఆఁడుదానికోఁకకట్టు. "కాళ్ల యొప్పిదమాఁడుకట్టనుజ్జ్వలముచేయంగ." భార. విరా. ౧, ఆ. (ఇక్కడ ఆఁడుకట్టనఁగా ఆఁడు దానికోఁకకట్టువంటికట్టని అర్థము.)

ఆఁడుకూఁతురు. దే. వి. ఆఁడుది, ఇంతి.

ఆఁడుతోఁడు. దే. వి. తోడఁబుట్టినది, సహోదరి. "బోయవె యాఁడుతోడునఁబుట్టవె." స్వా. ౪, ఆ.

ఆఁడుది. దే. వి. ఆఁడది, ఇంతి.

ఆఁడుపడుచు. దే. వి. కూఁతురు. "సీ. కొడుకు మన్మథుఁ డాఁడుపడుచుభాగీరథి యిల్లాలుభూ కాంత యిల్లుకొండ." రా, వి. ౨. ఆ.

ఆఁడుపాప. దే. వి. పడుచు, కన్యక.

ఆఁడుపుట్టువు. దే. వి. ఆఁడుది. "గీ. చనునెయిమ్మా టలాడసజ్జనులకాఁదు, పుట్టువులతోడనీవును బుట్టినాఁడ. వు." భార. విరా. ౨, ఆ.

ఆఁడుబిడ్డ. దే. వి. 1. కూఁతురు; "సీ. క్రొత్తగాఁ జేయించుకొనిన ముక్కరకుఁగానడలుదుర్వార యైయాఁడుబిడ్డ." పాండు. 3, ఆ.—2. మగని తోడఁబుట్టినది. (ఈయర్థము వాడుకలోనిది.)

ఆఁదోఁక. దే. వి. (ఆవు+తోఁక.) ఆవుతోఁకవలె మొదట లావును ఆవల క్రమక్రమముగా సన్న మునైనయాకృతి. (ఇక్కడ ఆవు అన్నది ఇతర మునకును ఉపలక్షణము.)

ఆఁదోఁకపాటు. ద్వ. వి. ఆవుతోఁకవలెనగుట, ఆఁదోఁకపడుట. "గీ. కదళితివియించెనగ్రాం ఘ్రికంపుఁదొడల, పెనుపునెల్లన్నఁబొరలశోధ ననడంచు, కొన్నయాఁదోఁకపాటునుగొప్పవి ప్ప, మెఱయుగోర్ముచ్చులను గెంపుగుఱులు గావె." ఆము. ౫, ఆ.

ఆఁపు. దే. ప్రే. ఆఁగఁజేయు. ఆఁచు. వి. అడ్డగింత. "గీ. పట్టుకొనియాఁపుసేయించెబాణుఁడతని." అని. 3, ఆ. (ఆఁపుప్రేరణరూపమనుటకు తగిన ప్రయోగము కానఁబడలేదు.)

ఆఁబసి. దే. వి. (ఆవు+పసి.) గోవు. "సీ. బలుదా గులగుచు బెబ్బులులబిడ్డలనిచ్చ విసువక పెంచు నాఁబసులకదుపు." య. ౨, ఆ.

ఆఁబోతు. దే. వి. (ఆవు+పోతు.) 1. అచ్చుపెద్దు; 2. ఎద్దు. "అంకె వేసె నొకచో నాఁబోతుకాల్ ద్రవ్వుచున్." పంచ. నా. ౧, ఆ.

ఆఁబోతురవుతు. ద్వ. వి. ముక్కంటి, శివుఁడు.

ఆఁబోతుసౌరము. ద్వ. వి. సప్తస్వరములలో నొకటి, ఋషభము.

ఆకంపించు. సం. అ. క్రి. మిక్కిలికంపించు, వణఁకు.

ఆకంపితము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగాఁ గదలింపఁబడినది.

ఆకట. దే. అవ్య. (రూ.) అక్కట. "క. ఆఁకొంటి రిన్నిదినములు, పోఁకంతయుభిక్ష వీటఁబుట్టక యునికిన్, ఆకటదూఁకటనలఁగితి, రేఁకటవాయంగ భిక్షలిడియెదరండీ." భీ. ౨, ఆ.

ఆకతాయ. వై. విణ. తుంట*. "సీ. ఆకతాయలు మూఁకలై దేశమంతయుఁజెఱచి పుణ్యస్త్రీలఁ జెఱలుగొనిరి." వి, పు. ౨, ఆ.

ఆకరము. సం. వి. అ. పుం. 1. రత్నములులోనగు నవి పుట్టునట్టిచోటు, గని; 2. సమూహము.

ఆకర్ణనము. సం. వి. అ. న. శ్రవణము, వినికి.

ఆకర్ణించు. సం. స. క్రి. ఆకర్ణనముచేయు, విను.

ఆకర్ణితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకర్ణింపఁబడినది.

ఆకర్షము. సం. వి. అ. పుం. 1. ఆకర్షించుట; 2. ఇంద్రియము; 3. జూదము; 4. జూదమాడెడుపలక; 5. పాచిక; 6. వింటెనభ్యసించెడు వస్తువు.

ఆకర్షించు. సం. స. క్రి. ఆకర్షణముచేయు, తిగుచు.

ఆకర్షితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకర్షింపఁబడినది, తిగువఁబడినది.

ఆకలనము. సం. వి. అ. న. 1. అవగాహనము; 2. ఎన్నిక; 3. కోరిక; 4. బంధనము; 5. సమూహము.

ఆకల్పము. సం. వి. అ. పుం. 1. వస్త్రాద్యలంకరణము; 2. కల్పనము, పన్నుగడ.

ఆకసము. వై. వి. మిన్ను, విన్ను, ఆకాశము.

ఆకస్మికము. సం. విణ. (అ. ఆ. అ.) అకస్మాత్తుగాఁ గలిగినది.

ఆకళించు. వై. స. క్రి. అవగాహనముచేసికొను. "ప్రధానపురుషాంతరవర్తన నాకళించుచున్." రాఘ. ౧, ఆ.

ఆకళింత. వై. వి. అవగాహనము.

ఆకాంక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. కోరిక; 2. అన్వయముకొఱకు ఒక పదము మఱియొక పదమును కోరుట. క్రియాపదమునుబట్టి కర్తృకర్మాదులకును నాని విశేషణములకును చేసెడు ప్రశ్నము. (అని వాడుకయుండు.)

ఆకాంక్షించు. సం. స. క్రి. వాంఛించు, కోరు.

ఆకాండికము. సం. విణ. (అ. ఈ. అ.) అకాలము నందుఁగలిగినది.

ఆకారణ. సం. వి. ఆ. స్త్రీ. ఆహ్వానము, పిలుపు.

ఆకారము. సం. వి. అ. పుం. 1. రూపము; 2. బొమముడిపాటులోనగు వికారము.

ఆకారితము. సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడినది.

ఆకాశము. సం. వి. అ. న. నభము, ఆకసము.

ఆకీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ఒకటితో నొకటి కలసినది, సంకీర్ణము.

ఆకు. దే. వి. 1. చెట్టునందలియాకు, పత్రము; 2. తమలపాకు; 3. తాటాకు; "ఇందునీవిపుడు వ్రాలిడుమనియాకుగంటముఁజేతికిచ్చె." పర. ౫. ఆ.—4. విస్తరాకు; 5. చెవికమ్మ; "చ. వలపలడాపలన్ వరుస వాలుఁగనుంగొనచూపులార్చుచున్, దిలకముతీర్చుచున్ గురులు దీటుచు వీనులమానికంపుటా, కులఁబొరిఁద్రిప్పుచున్." లక్ష్మీ. ౨, ఆ.—6. ఇచ్చిపుచ్చుకోలు పత్రము; "క. అప్పిచ్చినతనియాకును, నప్పుమగుడఁబెట్టి నతనియాకునుగలచో, నప్పిచ్చినాకు బొంకగు, నప్పుమగుడఁబెట్టి నతనియాకునిజమగున్." విజ్ఞా. వ్య. కాం.—7. చీటి; "సీ. చావులేకుండ నాజము చేతనాకుఁదెచ్చినవారుగలరె యీసృష్టియందు." భో. ౪, ఆ.—8. జాబు; "నన్నుపలఁ జదువనీకతానొడిసి యాయాకుబలిమిఁబుచ్చుకొని." ప్రభా. ౪, ఆ.—9. బండికంటియాకు; 10. మిద్దెటెండ్లులోనగువానితలఁపుల కమర్చెడి ఆకు; 11. నాఱు.

ఆకుంచనము. సం. వి. అ. న. ముడుఁచుట.

ఆకుంచితము. సం. విణ. (అ. ఆ. అ.) ముడువఁబడినది.

ఆకుచిఱుత. ద్వ. వి. ఒకదినుసు చిఱుతపులి.

ఆకుచిలుక. ద్వ. వి. తెల్లబొట్లుగల పెద్ద రెక్కల పురుగుడినుసు.
ఆకుజెముడు. ద్వ. వి. పత్రస్నుహీ.
ఆకుజెల్ల. దే. వి. మత్స్యవిశేషము. "అరుజానిల్లెవుఁ జేఁపయాకుజెల్ల." హంస. ౪, ఆ.
ఆకుటిల్లు. దే. వి. (ఆకు+ఇల్లు.) ఆకులతో ఏర్పఱచినగుడిసె, పర్ణశాల.
ఆకుతేలు. దే. వి. ఒకదినుసు తేలు.
ఆకుపచ్చ. దే. వి. విశ. హరితవర్ణము.
ఆకుపత్రి. ద్వ. వి. ఒకానొకచెట్టు.
ఆకుపాఁచి. దే. వి. ఒకదినుసుపాఁచి, కుంభిక.
ఆకుపీఁకెలు. దే. వి. బ. బాలక్రీడావిశేషము. హంస. 3, ఆ.
ఆకుపురుగు. ద్వ. వి. ఆకులయందుండెడి ఒకదినుసు పచ్చపురుగు.
ఆకుపోయు. దే. స. క్రి. నాఱుపోయు.
ఆకుప్పు. దే. వి. (ఆకు+ఉప్పు.) ఒకదినుసు ఉప్పు.
ఆకుమిడుత. దే. వి. పచ్చరెక్కలమిడుత.
ఆకురాయి. దే. వి. ఇనుములోనగువానిని తెగరాచెడి కొఱముట్టు, పత్రపరశువు.
ఆకులపడు. మి. అ. క్రి. (ఆకులము+పడు.) ఆకులతనొందు, చెదరు.
ఆకులపాటు. మి. వి. ఆకులపడుట.
ఆకులము. సం. విశ. (అ. ఆ. అ.) వ్యస్తము, చెదరినది.
ఆకుల్యము. సం. వి. అ. న. నేలతంగేడు.
ఆకుసన్నములు. దే. వి. బ. ధాన్యవిశేషము.
ఆకూతము. సం. వి. అ. న. అభిప్రాయము, తలంపు.
ఆకూతి. సం. వి. ఇ. స్త్రీ.——పై.——
ఆకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. రూపము; 2. దేహము; 3. ఒకఛందస్సు; (చూ. ఛందస్సు.) 4. భావము నెఱిఁగించెడిసంజ్ఞ; 5. సామాన్యము.
ఆకృష్టి. సం. వి. ఇ. స్త్రీ. ఆకర్షణము, తెగ.
ఆకె. ద్వ. స. ఏ. (ఆ+అక.) ఆమె. "క. నాకం బెయకటయుత్తమ, యాకెయగుటచెప్పవలయు నా." ప్రభా. ౫, ఆ. (ఆకె, ఈకె, ఏకె, ఎవతె, ఒకతె ఇత్యాదులయందు ఎకారము ఆదేశముగా వచ్చెనని యెఱుంగునది.)
ఆకేకర. సం. వి. ఆ. స్త్రీ. దృష్టివిశేషము.
ఆకొత్తు. దే. వి. అడకొత్తుయొక్క రూపాంతరము.
ఆక్టు. ఆం. వి. చేట్టము.

ఆక్రందము. సం. వి. అ. పుం. 1. ఏడ్పు; 2. పిలుపు; 3. భయంకరయుద్ధము.
ఆక్రందించు. సం. అ. క్రి. ఏడ్చు.
ఆక్రందితము. సం. విశ. (అ. ఆ. అ.) పిలువఁబడినది.
ఆక్రందుఁడు. సం. వి. అ. పుం. 1. చెలికాఁడు; 2. తోడఁబుట్టినవాఁడు.
ఆక్రమణము. సం. వి. అ. న. ఆక్రమించుట.
ఆక్రమించు. సం. స. క్రి. అఱుము.
ఆక్రాంతము. సం. విశ. (అ. ఆ. అ.) ఆక్రమింపఁబడినది, అఱుమఁబడినది.
ఆక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. ఆక్రమణము.
ఆక్రీడము. సం. వి. అ. పుం. ఉద్యానవనము.
ఆక్రోశము. సం. వి. అ. పుం. తిట్టు, (రూ. ఆక్రోశనము.)
ఆక్రోశించు. సం. స. క్రి. తిట్టు.
ఆక్షారణ. సం. వి. ఆ. స్త్రీ. అమ్మకునాలికిఁదిట్టుట.
ఆక్షారితుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) పరస్త్రీగమనాదిదోషములచే దూఱఁబడినవాఁడు.
ఆక్షిప్తుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఆక్షేపింపఁబడినవాఁడు.
ఆక్షీబము. సం. వి. అ. పుం. మునగ.
ఆక్షేపకుఁడు. సం. వి. అ. పుం. 1. నత్తిగలవాఁడు; 2. బోయవాఁడు. విశ. ఆక్షేపించువాఁడు.
ఆక్షేపము. సం. వి. అ. పుం. 1. అడ్డంకి; 2. ఒక అర్థాలంకారము; (చూ. అలంకారము.) 3. దూఱు; 4. ఆకర్షణము.
ఆక్షేపించు. సం. స. క్రి. 1. అడ్డగించు; 2. దూఱు; 3. ఆకర్షించు.
ఆక్షోటము. సం. వి. అ. పుం. కొండగోఁగు.
ఆఖండలుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు.
ఆఖరు. హిం. విశ. చివర, అంత్యము.
ఆఖుభుక్కు. సం. వి. జ్. పుం. మార్జాలము, పిల్లి.
ఆఖువు. సం. వి. ఉ. పుం. 1. ఎలుక; 2. పందికొక్కు.
ఆఖేటకుఁడు. సం. వి. అ. పుం. మృగయుఁడు, వేఁటకాఁడు.
ఆఖేటము. సం. వి. అ. పుం. మృగయ, వేఁట.
ఆఖ్య. సం. వి. ఆ. స్త్రీ. ఆహ్వాయము, పేరు.
ఆఖ్యాత. సం. విశ. (ఋ. ఈ. ఋ.) చెప్పెడువాఁడు.

ఆఖ్యాతము. సం. విశ. (అ. ఆ. అ.) చెప్పఁబడినది. (వ్యాకరణమునందు ధాతువులమీఁద విధింపఁ బడినతిఙ్లు.)

ఆఖ్యానము. సం. వి. అ. న. చెప్పుట.

ఆఖ్యాయకుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఏదేనొక విషయమును వివరించిచెప్పెడువాఁడు. (ఆకారాంతమైనప్పుడు ఆఖ్యాయికా అని రూపము. ఇట్లంతట ఎఱుఁగునది.)

ఆఖ్యాయిక. సం. వి. ఆ. స్త్రీ. వాస్తవార్థముగల హర్షచరితాదిగ్రంథము.

ఆఖ్యేయము. సం. విశ. (అ. ఆ. అ.) చెప్పఁదగినది.

ఆగంతుకము. సం. విశ. (అ. ఈ. అ.) కాలనియమములేకవచ్చునది.

ఆగంతువు. సం. విశ. ఉ. అతిథి, విందు.

ఆగడకాఁడు. ద్వ. విశ. (ఆగడము+కాఁడు.) అకార్యముచేయువాఁడు.

ఆగడపలు. దే. వి. బ. దొంతిగా నేర్పడిన మేఘపఙ్క్తి. "వ. ఆగడపలంగడియనైచి వీచీరేఖలఁ బోఁద్రోచి కుసుమనారాచుకేళాకూళింగల జాళువాసోపసంబులం బ్రతిఘటించుత్రివళీవిభాగంబులును." పాండు. 3, ఆ.

ఆగడము. వై. వి. అవగడముయొక్క రూపాంతరము.

ఆగడీఁడు. ద్వ. విశ. (ఆగడము+ఈఁడు.) అకార్యముచేయువాఁడు. "సీ. ఆగడీలెగఁద్రోయ నగ్రజాలను హాస్యభావంబునెఱపి దుర్భాషలాడు." భల్లా. 3, ఆ.

ఆగతము. సం. విశ. (అ. ఆ. అ.) 1. వచ్చినది; 2. పొందఁబడినది.

ఆగమనము. సం. వి. అ. న. వచ్చుట, రాక.

ఆగమము. సం. వి. అ. పుం. 1. రాక; 2. దేవపూజావిధానమును తత్సంబంధివిషయములను తెలుపునట్టిశాస్త్రము; 3. (వ్యాకరణమున) అధికముగావచ్చెడు వర్ణము.

ఆగసు. సం. వి. స్. న. 1. తప్పు; 2. పాపము.

ఆగాడి. దే. వి. తేలికైనధాన్యము.

ఆగాత్యము. వై. వి. కొంచెమును గొప్పగాచేసి కావించెడు అఱపు ఏడ్పులోనగునది*. (ఇది వాడుకలోనిది.)

ఆగామి. సం. విశ. (న్. ఈ. న్.) రాఁగలది.

ఆగుబ్బతిలు. దే. అ. క్రి. అతిశయించు. "మదిలోని కోర్కులా గుబ్బతిలంగ." స్వా. ౨, ఆ.

ఆగుబ్బు. దే. వి. అతిశయము, ఆధిక్యము. "ఉ. గొబ్బురితిమ్మభూవిభుని ఘోరతరాసిని బ్రెల్లివైరులా గుబ్బున నేగి." రామా. ౧, ఆ — విశ. అధికము.

ఆగుబ్బుకొను. దే. అ. క్రి. అతిశయించు. "సీ. ఒకవంకజాలసముద్భూతసునుజాతఘుమఘుమామోదమాగుబ్బుకొనఁగ." శేష. ౨, ఆ.

ఆగువు. సం. వి. ఊ. స్త్రీ. అంగీకారము, ఇయ్యకోలు.

ఆగ్నేయము. సం. వి. అ. న. దశాహశ్రాద్ధము. (చూ. శ్రాద్ధము.) విశ. అగ్నిదేవతాకము.

ఆగ్రహము. సం. వి. అ. పుం. 1. కోపము; 2. అనుగ్రహము; 3. ఆక్రమము; 4. ఆసక్తి; 5. గ్రహణము.

ఆగ్రహాయణి. సం. వి. ఈ. స్త్రీ. మృగశిరోనక్షత్రము.

ఆగ్రహాయణికము. సం. వి. అ. పుం. మార్గశీర్షమాసము.

ఆగ్రహించు. సం. స. క్రి. 1. కోపించు; 2. చలపట్టు.

ఆఘాటము. సం. వి. అ. పుం. 1. కొలఁది; 2. మేర.

ఆఘాతము. సం. వి. అ. పుం. వధస్థానము, చంపుడుగట్టు.

ఆఘాతించు. సం. స. క్రి. వధించు, చంపు.

ఆఘూర్ణనము. సం. వి. అ. న. తిరుగుడు.

ఆఘూర్ణితము. సం. విశ. (అ. ఆ. అ.) తిరుగుడుపడినది.

ఆఘోషించు. సం. అ. క్రి. 1. అఱచు; 2. మ్రోయు.

ఆఘ్రాణము. సం. వి. అ. పుం. మూచూచుట, మూర్కొనుట.

ఆఘ్రాణించు. సం. స. క్రి. మూచూచు, మూర్కొను.

ఆఘ్రాతము. సం. వి. అ. న. భూషణధ్వని. విశ. మూర్కొనఁబడినది.

ఆచమనము. సం. వి. అ. న. ఉపస్పర్శము, వార్పు.

ఆచమించు. సం. స. క్రి. చూపుడువ్రేలుపొడవుగా నిలిపినపుడికిట జలముగ్రహించి మూడుమార్లు పుచ్చుకొను, వార్చు.

ఆచరణము. సం. వి. అ. న. ఆచారము, నడత.

ఆచరణీయము. సం. విశ. (అ. ఆ. అ.) నడపఁదగినది.

ఆచరించు. సం. స. క్రి. నడపు.
ఆచరితము. సం. విశ. (అ. ఆ. అ.) నడపఁబడినది.
ఆచాంతము. సం. విశ. (అ. ఆ. అ.) ఆచమింపఁబడినది.
ఆచాంతి. సం. వి. ఇ. స్త్రీ. ఆచమనము.
ఆచామము. సం. వి. అ. పుం. మాసరము, గంజి.
ఆచారము. సం. వి. అ. పుం. ఆచరణము, నడత.
ఆచార్య. సం. వి. ఆ. స్త్రీ. వేదవ్యాఖ్యానముచేసెడు ఆఁడుది.
ఆచార్యకము. సం. వి. అ. న. ఉపాధ్యాయత్వము, ఒజ్జఁదనము.
ఆచార్యాని. సం. వి. ఈ. స్త్రీ. ఆచార్యుని పెండ్లాము.
ఆచార్యుఁడు. సం. వి. అ. పుం. వేదవ్యాఖ్యానము చేయువాఁడు.
ఆచితము. సం. వి. అ. న. పదిబారువులకొలఁది. పుం. బండిబరువు. విశ. 1. కప్పఁబడినది; 2. గ్రహింపఁబడినది; 3. పఱుపఁబడినది.
ఆచ్ఛాదనము. సం. వి. అ. న. 1. కప్పుట; 2. దోషమునుగప్పుట; 3. వస్త్రము.
ఆచ్ఛురితకము. సం. వి. అ. న. 1. నఖక్షతవిశేషము; 2. పరిహాసపుమాటతోఁగూడిననవ్వు.
ఆచ్ఛోదనము. సం. వి. అ. న. ఆఖేటము, వేఁట.
ఆచోకి. దే. వి. (ఆ+చోడికి.) పోబడి, జోడ.
ఆజకము. సం. వి. అ. న. అజసమూహము (అజము=మేకపోతు.)
ఆజగవము. సం. వి. అ. న. అజగవముయొక్కరూపాంతరము.
ఆజవంజవము. సం. వి. అ. పుం. సంసారము.
ఆజానేయము. సం. వి. అ. పుం. మేలుజాతిగుఱ్ఱము.
ఆజి. సం. వి. ఇ. స్త్రీ. 1. యుద్ధము; 2. సమభూమి; 3. క్షణకాలము.
ఆజీవము. సం. వి. అ. పుం. జీవిక, బ్రదుకుత్రోవ.
ఆజూవు. సం. వి. ఊ. స్త్రీ అమిజి, వెట్టి.
ఆజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ఇది యిట్లు చేయవలసినదనెడి ఉత్తరువు.
ఆజ్ఞప్తి. సం. వి. ఇ. స్త్రీ. ఆజ్ఞ.
ఆజ్ఞాతుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినవాఁడు.
ఆజ్ఞాపనము. సం. వి. అ. న. ఆజ్ఞాపించుట, ఆనతి.
ఆజ్ఞాపించు. సం. స. క్రి. ఆజ్ఞాపనముచేయు, ఆనతిచ్చు.
ఆజ్ఞాపితము. సం. విశ. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినది.
ఆజ్యము. సం. వి. అ. న. ఘృతము, నెయ్యి.
ఆట. దే. వి. 1. క్రీడ; 2. నర్తనము; 3. నింద. "సీ. ఆటలుపసిబిడ్డయాటలై పెంపఱి యొరులయాటలఁబడనోగితముగ." లక్ష్మీ. ౨, ఆ.—4. నువ్వులులోనగువాని గానుగలోవేసిత్రిప్పుట. "చ. వరేత్తుపజ్క్కినడుమంత్రపుసంపదచేతఁగ్రిందుమీఁ, దెఱుఁగక సాటివత్తునని హెచ్చిననాటకుఁబెట్టఁగుందదే." భాను. ౨, ఆ.
ఆటంకము. దే. వి. అడ్డంకి, నిరోధము.
ఆటకత్తియ. ద్వ. వి. ఆటఆడునది, నర్తకి, (రూ. ఆటకత్తె.)
ఆటకాఁడు. దే. వి. నర్తకుఁడు. "గీ. అలరితోలుకరిపేరిటియాటకాఁడు, మీటువాటిల్లవలరాజుమెచ్చువడసి, పథికజనమానధనము లపారలీలఁ, గొల్లలాడెనుభువనంబులుల్లసిల్ల." రామా. ౬, ఆ. (ఇతరములైన ఆటలాడువానికిని ఈపేరుచెల్లును. "గీ. ఓరియాటకాఁడ యీరీతియఱపులా, పొగడుటనఁగ మెచ్చు పుట్టదిందు." (ఇక్కడ ఆటకానికి దొమ్మరివాఁడర్థము.) ప్రభా. ౧, ఆ. ఇత్యాదులు.)
ఆటగొఱ్ఱు. దే. వి. మూడుకఱ్ఱులుగల గొఱ్ఱు.
ఆటడిగ్గియ. ద్వ. వి. క్రీడార్థము ఏర్పఱుపఁబడిన నడబావి.
ఆటతిప్ప. దే. వి క్రీడార్థమేర్పఱచిన కొండ, కృతకాద్రి.
ఆటతోఁట. దే. వి. 1. ఉద్యానవనము. "సీ. నీవును వాలియు నేడునునాడును నయముఁతోఁబాటించునాటతోఁట, మధువనంబు." భార. అర. ౭, ఆ.—2. ప్రమదావనము. "ఉ. పూనికనాటతోఁటపలపులొగలక ప్రవుఁగమ్మధూళిపూఁ, దేనియ యేటి కాలువలు తీర్పఁగనోపిక లేని దౌహృద, శ్రీనిధియాధరాధిపతిచేడియ." రామా. 3, ఆ.
ఆటపట్టు. దే. వి. 1. క్రీడాస్థానము; 2. నాట్యస్థానము; 3. వాసస్థానము.
ఆటపాక. దే. వి. నాట్యస్థానము, నర్తనశాల.
ఆటవిడుపు. దే. వి. ఆడుకొనుటకై విద్యార్థులను వదలిపెట్టుట.

ఆటవెలఁది. దే. వి. 1. నర్తకి; 2. పద్యభేదము; 3. వేశ్య.

ఆటాడు. దే. అ. క్రి. (ఆట+ఆడు.) క్రీడించు.

ఆటి. సం. వి. ఇ. స్త్రీ. ఒకదినుసుబాతు, ఆడేలు.

ఆటు. దే. వి. అదుపు, హాని.

ఆటోపము. సం. వి. అ. పుం. సంభ్రమము, వేగిరపాటు.

ఆటోపించు. సం. అ. క్రి. సంభ్రమించు, వేగిరపడు.

ఆట్రగడలు. దే. వి. బ. ధాన్యవిశేషము, అక్కుళ్లు.

ఆడ. దే. వి. ఏ. అక్కడయొక్క రూపాంతరము. "రగడ. ఆఱమినను జిగురునకునగు నెకంటకమాడఁ, జాఱుకుమని వేఁబోక్క చోటఁగంటకమాడ." స్వా. 3, ఆ.

ఆడంబరము. సం. వి. అ. పుం. 1. యుద్ధవాద్యధ్వని; 2. వేగిరపాటు; 3. ఏనుఁగుయొక్క గీఁక.

ఆడాలు. దే. వి. ఒకానొకచెట్టు.

ఆడి. సం. వి. ఇ. స్త్రీ. ఆటి, ఆడేలు. "క. ఆడిబకసాంపరాయము, వేడుకఁజెప్పినను వినినవిఘ్నములడఁగుఁగా." మార్క. ౨, ఆ.

ఆడిక. దే. వి. దూఱు, నింద.

ఆడికపడు. ద్వ. అ. క్రి. దూఱుపడు. "ప్రజలచే నాడికపడుదును." జై. ౭, ఆ.

ఆడికోలు. దే. వి. దూఱు, నింద. "క. కులమెంచ రాడికోళ్లకుఁ; దలఁకరుసడివావివరుసదలఁచరు నీతిఁగా, దలకొనరుసత్యమాడరు, కలకంఠులువావిదినమ్మఁగానెటువచ్చుఁగా." హంస. ౫, ఆ.

ఆడిపోసికొను. దే. స. క్రి. దూఱు, నిందించు.

ఆడు. దే. అ. క్రి. 1. క్రీడించు; 2. నర్తించు; 3. చలించు; (ఆమాటవిన్నదిమొదలు నాకు చేయికాలాడలేదు.) — 4. మునుఁగు; "సకలతీర్థంబులను నాడి." కాశీ. 2, ఆ.—5. నాటు; "క. తోడనవాయనూతులనో, నాడఁగనేయుటయునతఁడునలిగి." భార. కర్ణ. ౨, ఆ.—6. విహరించు; "సీ. వాహ్యాళిభూమిరేవంతనైషధులట్లు హయరత్నములనెక్కియాడనేర్చు." భీ. ౧, ఆ.— 7. సంచరించు. "గీ. అడరికురుసేనపైగ్రద్దలాడఁ జొచ్చె." భార. భీష్మ. 3, ఆ.—స. క్రి. 1. నిందించు; "సీ. సత్కీర్తిచేసుధాకరదేవసరసులనాడియు సరసులనాడకుండు." కా. ౧, ఆ.—2. ఐచించు; 3. నడపు; "జూదము నీతో నాడఁగెదను." భార. ఆర. ౨, ఆ.—4; నువ్వులులోనగువాని గానుగలోవేసిత్రిప్పు.

ఆడుకొను. దే. స. క్రి. దూఱు, నిందించు.

ఆడువరి. దే. వి. అలంగము, వప్రము.

ఆడె. దే. వి. కడితమునందు ఏకదేశము.

ఆడెలు. వై. వి. పక్షివిశేషము, శరారి.

ఆడేలు. వై. వి. ఆడెలుయొక్క రూపాంతరము.

ఆఢకము. సం. వి. అ. పుం, న. తూము.

ఆఢకి. సం. వి. ఈ. స్త్రీ. 1. కందికీ; 2. అడవికందితీఁగ; 3. ఒకదినుసుమన్ను; 4. తూము.

ఆఢకికము. సం. విశే. (అ. ఈ. అ.) తూమెఁడు విత్తులు విత్తఁదగినది. (నేల.)

ఆఢ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సంపన్నుఁడు.

ఆణి. ఉభ. దే. వి. 1. ముత్యపుగుండ్రఁదనము; 2. మర్మము. — సం. ఇ. పుం, స్త్రీ. 1. ఇరుసు తుదిచీల; 2. అంచు; 3. ఎల్ల.

ఆణికాఁడు. దే. విశే. మర్మజ్ఞుఁడు.

ఆణిపూస. దే. వి. ముత్యము. "సీ. వేణుజాతములైన యాణిపూసలనెంతు రూఢుగపండ్లకునీడుగాఁగ." కాశీ. ౧, ఆ.

ఆణిపోటు. దే. వి. జీవస్థానమునందు పొడిచినపోటు.

ఆణియ. దే. వి. దద్రురోగము, (చూ. ఆణె.)

ఆణియము. దే. వి. దేశము, (చూ. ఆణెము.)

ఆణె. దే. వి. ఆణియయొక్క రూపాంతరము. "సీ. ఆనెయంచనఁగసునాణెయంచనఁగనుదద్దురంచనఁగనుదద్దనంగ, దద్రువువెలయు." ఆం, భా. ద్వి. మ.

ఆణెము. దే. వి. ఆణియముయొక్క రూపాంతరము. "సీ. ఆణెమంచనఁగదేశాహ్వయంబు." ఆం, భా. ద్వి. భూ.

ఆతంకము. సం. వి. అ. పుం. 1. ఆరాటము; 2. చేమిరి; 3. మద్దెలమ్రోఁత; 4. వెఱపు; 5. వ్యాధి.

ఆతంచనము. సం. వి. అ. న. 1. చేమిరి; నిక్షేపము. (అనికొందఱు.) 2. తనుపుట; 3. వడి.

ఆతఁడు. దే. స. ఏ. (ఆ+ఁడు.) (రూ. అతఁడు.) (ఇక్కడ తకారము ఆగమము. ఇట్లు ఈతఁడు ఏతఁడు కనికిని.)

ఆతగాఁడు. దే. స. ఏ. (ఆతఁడు+కాఁడు.) ఆతఁడు. (ఇక్కడ స్వార్థమునకాఁడు.)

ఆతతము. సం. విశే. (అ. ఆ. అ.) విరివియైనది.

ఆతతాయి. సం. విశ. (న్. ఈ. న్.) చంపనుద్యుక్తుఁడైనవాఁడు. (వీరాఱుగురు—ఇంట నిప్పిడువాఁడు, విషము పెట్టువాఁడు, కత్తిగొని నఱకువాఁడు, ధనము దోఁచుకొనువాఁడు, నేలనపహరించువాఁడు, ఒకనిభార్యను జెఱపట్టువాఁడు.)

ఆతపత్త్రము. సం. వి. అ. న. 1. గొడుగు; 2. గుడ్డికామంచి॰.

ఆతపము. సం. వి. అ. పుం. ప్రకాశము, ఎండ.

ఆతపవారణము. సం. వి. అ. న. ఆతపత్త్రము, గొడుగు

ఆతరము. సం. వి. అ. పుం. ఓడకిచ్చెడుకూలి, కేవు.

ఆతర్పణము. సం. వి. అ. న. 1. తనివి; 2. మంగళార్థమైన పూఁత.

ఆతల. దే. వి. అవలిప్రదేశము.

ఆతాపి. సం. వి. న్. పుం. 1. చీపరపిట్ట; 2. చెమరుఁగాకి.

ఆతి. సం. వి. ఇ. స్త్రీ. పక్షివిశేషము, ఆడేలు.

ఆతిథేయము. సం. వి. అ. న. అతిథిసత్కారము. విశ. అతిథికియోగ్యమైనది.

ఆతిథ్యము. సం. వి. అ. న. అతిథిసత్కారము. విశ. అతిథికొఱకైనది.

ఆతిథ్యుఁడు. సం. వి. అ. పుం. అతిథి, విందు.

ఆతురపడు. మి. అ. క్రి. (ఆతురము+పడు.) బాధపడు.

ఆతురుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) వ్యాధిగ్రస్తుఁడు, తెవులుగొంటు.

ఆతోద్యము. సం. వి. అ. న. తతము ఆనద్ధము సుషిరము ఘనము అనెడు వాద్యచతుష్టయము, వాదిత్రము.

ఆత్తగంధము. సం. విశ. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినది. (పాఠాంతరము ఆత్తగర్వము.)

ఆత్తము. సం. విశ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది; 2. అపహరింపఁబడినది.

ఆత్మ. సం. వి. న్. పుం. 1. జీవుఁడు; 2. బుద్ధి; 3. బ్రహ్మము; 4. మనస్సు; 5. శరీరము; 6. స్వభావము; 7. ధైర్యము; 8. ప్రయత్నము.

ఆత్మంభరి. సం. విశ. ఇ. తన పొట్టపోసికొనువాఁడు, కుక్షింభరి.

ఆత్మగుప్త. సం. వి. ఆ. స్త్రీ. దూలగొండి॰.

ఆత్మఘోషము. సం. వి. అ. పుం. కరటము, కాకి.

ఆత్మజ. సం. వి. ఆ. స్త్రీ. పుత్త్రిక, కూఁతురు.

ఆత్మజుఁడు. సం. వి. అ. పుం. పుత్త్రుఁడు, కొడుకు.

ఆత్మదర్శము. సం. వి. అ. పుం. దర్పణము, అద్దము.

ఆత్మనేపదము. సం. వి. అ. న. క్రియాపదముయొక్క భేదము.

ఆత్మభువు. సం. వి. ఊ. పుం. 1. బ్రహ్మ; 2. మన్మథుఁడు.

ఆత్మాశి. సం. వి. న్. పుం. మత్స్యము, చేఁప.

ఆత్మీయము. సం. విశ. (అ. ఆ. అ.) తనది.

ఆత్రగాఁడు. దే. విశ. (ఆత్రము+కాఁడు.) త్వరపడువాఁడు.

ఆత్రము. దే. వి. ఆత్తరముయొక్క రూపాంతరము.

ఆత్రేయి. సం. వి. ఈ. స్త్రీ. 1. ముట్టుది; 2. ఒకానొక నది.

ఆత్రేయుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు. విశ. అత్రివంశమునఁ బుట్టినవాఁడు.

ఆద. దే. వి. విచారము. "క. లేదింకం బగయుధిధను, రాదుల దెసవాహనములయందును సంత్యక్తాదరులై పగతురు నేఁడాదమఱచినిద్రవోదురదితతిపొదువక." భార. సౌ. ౧, ఆ. "క. వినియు తఁడెయ్యదియు నెఱుం, గనిముగ్ధుఁడువోలెం బల్కఁ గాఁగోడఁగెమనం, బుననింతయాదగల్గిన, ననుమును బాసగొనఁగారణం బేమియొకో." భో. ౪, ఆ.

ఆదట. దే. వి. ప్రేమము. "క. ఆదటమునువాసిన భి, న్నోదరులును సోదరులును నొక్కటిరైనన్." సం. "విభక్తోయఃపునఃపిత్రా భ్రాత్రా వైకత్రసంస్థితః, పిత్ర్యేణాథవాప్రీత్యాసతు సంసృష్ట ఉచ్యతే." విజ్ఞా. వ్య, కాం.

ఆదటవోవు. దే. అ. క్రి. (ఆదట+పోవు.) తనియు. "అయ్యనఘుఁడుదానిఁజిత్తమునఁ నాదటవోవక చూచె." భార. ఆది. ౪, ఆ.

ఆదరణీయము. సం. విశ. (అ. ఆ. అ.) ఆదరింపఁదగినది.

ఆదరబాదర. దే. క్రి. విశ. అతిత్వరితముగా.

ఆదరము. సం. వి. అ. పుం. 1. పాటింపు; 2. మన్నన.

ఆదరించె. సం. స. క్రి. 1. పాటించు; 2. మన్నించు.

ఆదరువు. వై. వి. 1. ఆధారము; 2. ఆశ్రయము*.

ఆదర్శనము. సం. వి. అ. న. 1. చూపుట; 2. అద్దము.

ఆదర్శము. సం. వి. అ. పుం. 1. అద్దము; 2. టీక; 3. ప్రతియైన పుస్తకము.

ఆదర్శితము. సం. విశ. (అ. ఆ. అ.) చూపఁబడినది.

ఆదా. హిం. వి. లాభము, ఆదాయము.

ఆదానము. సం. వి. అ. న. 1. పుచ్చుకొనుట; 2. గుఱ్ఱముయొక్క అలంకారము; 3. రోగకారణము. (చూ. స్కంధము.)

ఆదాయము. సం. వి. అ. పుం. 1. లాభము; 2. ధనము; "గీ. ఇవ్విధంబుననాదాయమెల్లఁజెల్ల, నిచ్చలును వెలయాంధ్రకునిచ్చియిచ్చి." శేష. ౪, ఆ.—(ఇది సంస్కృతముగాఁబంచాంగములయందు వాడఁబడుచున్నది. మఱియు నానార్థరత్నమాలయందీయర్థము చెప్పఁబడియున్నదని శబ్దార్థకల్పతరువునందు వ్రాయఁబడియున్నది.)

ఆది. ఉభ. దే. వి. గుఱి. సం. వి. ఇ. పుం. మొదలు. "ఆదిక౯ శ్రీసతికొప్పుపై." భాగ. ౮, స్కం. విణ. మొదటిది. "లోకాది త్రిలోకపూజ్యుఁడు." భార. సభా. ౨, ఆ.

ఆదికొను. దే. అ. క్రి. కన్నువేయు. "వ. వృషభంబునకాదికొనుబెబ్బులియుంబోలె" భార. విరా. ౫, ఆ.

ఆదితాళము. సం. వి. అ. పుం. తాళభేదము. (ఎనిమిది అక్షరములకాలము.)

ఆదితేయుఁడు. సం. వి. అ. పుం. ఆదిత్యుఁడు, వేల్పు.

ఆదిత్యవారము. సం. వి. అ. పుం. ఆదివారము. (ఇట్లు భానువారము. మొ.)

ఆదిత్యుఁడు. సం. వి. అ. పుం. 1. వేలుపు; 2. సూర్యుఁడు. (ద్వాదశాదిత్యులు. — ఇంద్రుఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూషుఁడు, అర్యముఁడు, భగుఁడు, వివస్వంతుఁడు, విష్ణువు, అంశుమంతుఁడు, వరుణుఁడు, మిత్రుఁడు.)

ఆదిత్స. సం. వి. ఆ. స్త్రీ. గ్రహింపనిచ్ఛ.

ఆదిమము. సం. విణ. (అ. ఆ. అ.) మొదటిది.

ఆదివారము. సం. వి. అ. పుం. తొలివారము, ఆదిత్యవారము.

ఆదివెలమలు. మి. వి. బ. వెలమలలో ఒకతెగవారు.

ఆదిష్టము. సం. వి. అ. న. ఎంగిలి. విణ. 1. అనతియ్యఁబడినది; 2. ఉపదేశింపఁబడినది; 3. ఏర్పఱపఁబడినది.

ఆదీనవము. సం. వి. అ. పుం. క్లేశము, అలసట.

ఆదుకొను. దే. అ. క్రి. ఆనికయగు. "ఆదుకొన్న కామరమున." రాఘ. ౪, ఆ.—స. క్రి. ఆదరించు. "క. దాదులు పెనుపఁగనిటుజగ, దాదుల కాదియగుమగువ యనిశముసిరులం, బాదుకొని నృపతితిలకం, బాదుకరాఁబెరుగుచుండెనంతఁ గడంక౯." రుక్మి. ౧, ఆ.

ఆదుర్దా. అన్యదే. వి. భయము, తొందర.

ఆదృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆదరింపఁబడినది; 2. మన్నింపఁబడినది.

ఆదృతి. సం. వి. ఇ. స్త్రీ. ఆదరము, పాటింపు.

ఆదేయము. సం. విణ. (అ. ఆ. అ.) గ్రహింపఁదగినది.

ఆదేశము. సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ; 2. ఉపదేశము; 3. (వ్యాకరణమున) ఒకటినిబోఁగొట్టి వచ్చు మఱియొకవర్ణములోనగునది.

ఆదేశించు. సం. స. క్రి. 1. ఆజ్ఞాపించు; 2. ఉపదేశించు.

ఆదేష్ట. సం. వి. ఋ. పుం. 1. ఆజ్ఞాపించువాఁడు; 2. అధ్వరతంత్రమునుపదేశించువాఁడు.

ఆద్యమాషకము. సం. వి. అ. పుం. అయిదు గురిగింజలయెత్తు.

ఆద్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రథమము, మొదటిది.

ఆద్యూనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఒకరిచేతికూటికి కనిపెట్టుకొనియుండువాఁడు, ఔదరికుఁడు.

ఆధర్వణము. సం. వి. అ. న. అధర్వములసమూహము. (అధర్వుఁడను ఋషిచేఁ జెప్పఁబడిన వేదము అభేదోపచారమువలన అధర్వమనఁబడును.)

ఆధానము. సం. వి. అ. న. 1. ఉంచుట; 2. కప్పుట; 3. ధరించుట.

ఆధారకుండము. సం. వి. అ. న. కుండలములోనగునవి యుంచెడు కుదురు.

ఆధారము. సం. వి. అ. పుం. 1. ఆదరువు; 2. చెఱువు; 3. పాదు.

ఆధారిక. సం. వి. ఆ. స్త్రీ. జెట్టి.

ఆధి. సం. వి. ఇ. పుం. 1. మనోవ్యధ; 2. కుదువ; 3. ప్రత్యాశ; 4. వ్యసనము; 5. ఉనికిపట్టు.

ఆధిక్యము. సం. వి. అ. న. అధికత్వము, గొప్పతనము.

ఆధిదైవికము. సం. విణ. (అ. ఈ. అ.) దైవమువలనఁ గలిగినది.

ఆధిపత్యము. సం. వి. అ. న. అధిపతిత్వము, దొరతనము.

ఆధిభౌతికము. సం. విణ. (అ. ఈ. అ.) భూతము వలనఁ గలిగినది. (భూతము=పృథివ్యాది.)
ఆధివేదనికము. సం. విణ (అ. ఆ. అ.) అధివేదన నిమిత్తమైనది. (స్త్రీధనము.)
ఆధీన్యము. సం. వి. అ. న. అధీనత్వము, అగ్గపాటు.
ఆధునికము. సం. విణ. (అ. ఈ. అ.) 1. ఇప్పటిది; 2. క్రొత్తది.
ఆధూతము. సం. విణ. (అ. ఆ. అ.) కంపితము, కద లింపఁబడినది.
ఆధేయము. సం. విణ. (అ. ఆ. అ.) ఉంచఁదగినది.
ఆధోరణుఁడు. సం. వి. అ. పుం. హస్తిపకుఁడు, మావటివాఁడు.
ఆధ్యాత్మికము. సం. విణ. (అ. ఈ. అ.) ఆత్మవలనఁ గలిగినది.
ఆధ్యానము. సం. వి. అ. న. స్మృతి, తలఁపు.
ఆన. వై. వి. 1. ఆనతి, ఆజ్ఞ; 2. అన్యదే. క్రీస్తు శక సూచన.
ఆనంద. సం. వి. ఆ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము)
ఆనందథువు. సం. వి. ఉ. పుం. ఆనందము, సంతసము.
ఆనందనము. సం. వి. అ. న. చుట్టములు మొదలగు వారి నాలింగనాదులచేత సంతోషపఱచుట.
ఆనందము. సం. వి. అ. పుం. సంతోషము, సంతసము.
ఆనందించు. సం. అ. క్రి. సంతోషించు, సంతసించు.
ఆనందితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సంతోషము నొందినది; 2. సంతోషపెట్టఁబడినది.
ఆనకట్ట. అర. వి. ఏఁటియడ్డకట్ట.
ఆనకదుందుభి. సం. వి. ఇ. పుం. కృష్ణునితండ్రి, వసుదేవుఁడు.
ఆనకము. సం. వి అ. పుం. 1. తప్పెట; 2. భేరి; 3. మద్దెల; 4. ఉఱిమెడిమబ్బు.
ఆనతము. సం. విణ. (అ. ఆ. అ.) అవనతము.
ఆనతి. ఉభ. వై. వి. ఆజ్ఞ. సం. ఇ. స్త్రీ. మ్రొక్కు.
ఆనతిచ్చు. ద్వి. స. క్రి. (ఆనతి+ఇచ్చు.) సెలవిచ్చు. "ఏంశమెల్లఁబూ తమ్మగునీదుచర్యనని ధాతపడం తియెయానతిచ్చె." కళా. ౮, ఆ. (రూ. ఆనతియిచ్చు: "మోక్షముతెరువానతియీవే." భార. శాం. ౮, ఆ.)

ఆనద్ధము. సం. వి. అ న. మద్దెలలోనగు చర్మవాద్యము. విణ. కట్టఁబడినది.
ఆననము. సం. వి. అ. న. 1. మొగము; 2. నోరు.
ఆనమితము. సం. విణ. (అ. ఆ. అ.) వంపఁబడినది.
ఆనము. సం. వి. అ. పుం. ఉచ్ఛ్వాసము.
ఆనయము. సం. వి. అ. పుం. 1. పొందించుట; 2. తెచ్చుట.
ఆనయించు. సం. స. క్రి. తెచ్చు.
ఆనర్తము. సం. వి. అ. పుం. 1. నాటకశాల; 2. నీరు; 3. పోరు; 4. దేశవిశేషము. (ఇది పశ్చిమసముద్రతీరమున ద్వారకకు సమీపమునయున్నది.)
ఆనవాలు. దే. వి. 1. అడియాలము; 2. (ఆన+పాలు.) ఇవురఁగాఁచినపాలు, కూర్చిక. "సీ. పాలఁబోలెఁ బయసునీపాలుసేయుటకిదె యానవాలన్నట్టులానవాలు." శశాం. ౩, ఆ.
ఆనాయము. సం. వి. అ. పుం. జాలము, చేఁపవల.
ఆనాయ్యము. సం. వి. అ. పుం. గార్హపత్యమునుండి యెత్తి దక్షిణాగ్నియందుంచఁబడిన అగ్ని.
ఆనాలు. దే. వి. ఆనవాలుయొక్క రూపాంతరము. "మ. కలమాన్నంబుఘృతంబుఁబాయసము శాకవ్రాతముల్ పిండివం, టలుఁబాల్ తేనియ జున్ను వెన్నయిడి యానాలుక్కెరల్ చక్కెరల్, ఫలముల్ పానకముల్ రసాయనము లంబళ్లూరుఁ బిండ్లూరుఁగా, యలుబజ్జుల్ దధిపిండఖండములు నందావిర్భవించెన్ వెసన్." రాజశేఖరచరిత్రము.
ఆనాహము. సం. వి. అ. పుం. 1. నిడుపు; 2. మలమూత్రబంధము.
ఆనిక. దే. వి. 1. ఉపాశ్రయము; 2. దార్ఢ్యము.
ఆనియ. దే. వి. అణియ, (చూ. ఆనె.)
ఆనీతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందింపఁబడినది; 2. తేఁబడినది.
ఆను. దే. అ. క్రి. 1. ఆనికయగు; "ఇంపుసొంపానఁగనానియాని." భార. అర. ౬, ఆ.—2. ఒఅగు.—స. క్రి. 1. అదుము; "మోఁకాల్లువఱ్ఱ స్నలంబునవాని." కళా. ౩, ఆ.—2. అణఁచు; "ఆనఁగరానికోపమున." కా. ౨, ఆ.—3. ధరించు; "మోహప్రకటనమానితన్నచిన." (హరిశ్చంద్రకథయందు మోహప్రకటనము అని అనియు నలకథయందు మోహప్రకటనమానితనని చిన అనియు భేదము.) హన. ౨, ఆ —4. తిను;

"ఉ. తేనెలుగ్రోలిక్రోలి కడుఁదియ్యని కమ్మని పండు లింపుసొం, పానఁగనానియాని." భార. ఆర. ౬, ఆ.—5. త్రాగు. "భాషణామృతం బానఁగఁజేసెనాచెవుల." భార. ఆను. ౧, ఆ.

ఆనుకట్ట. దే. వి. ఊఁతకోల.

ఆనుకూల్యము. సం. వి. అ. న. అనుకూలభావము, ఒద్దిక.

ఆనుగము. దే. వి. సొర, అలాబువు?.

ఆనుగు. దే. వి. ఆనుగముయొక్క రూపాంతరము.

ఆనుగుణ్యము. సం. వి. అ. న. అనుగుణభావము, ఇమ్ము.

ఆనుడుబిల్ల. దే. వి. ఓఱుగుదిండు, గభోళి.

ఆనుపూర్వి. సం. వి. ఇ. న. ఈ. స్త్రీ. అనుక్రమము, సొరిది.

ఆనుపూర్వ్యము. సం. వి. అ. న.——వై.——

ఆనువు. దే. వి. ఆనిక. "వ. జానువునానువుననదిమి యుంగదిమియు." ఉ. హరి. ౬, ఆ.

ఆనృశంస్యము. సం. వి. అ. న. అక్రూరభావము.

ఆనె. దే. వి. ఆనియయొక్క రూపాంతరము. (చూ. ఆణె.)

ఆనేత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) 1. పొందించువాఁడు; 2. తెచ్చువాఁడు.

ఆనేయము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందింపఁదగినది; 2. తేఁదగినది.

ఆన్వీక్షికి. సం. వి. ఈ. స్త్రీ. 1. వైశేషికాదితర్కవిద్య; 2. రాజవిద్యలునాలుగింటిలో నొకటి. (చూ. విద్య.)

ఆపక్వము. సం. వి. అ. న. అభ్యూషము, గుగ్గిళ్లు.

ఆపగ. సం. వి. ఆ. స్త్రీ. నది, ఏఱు.

ఆపణము. సం. వి. అ. పుం. నిషద్య, అంగడి.

ఆపణికుఁడు. సం. వి. అ. పుం. వణిజుఁడు, బేహారి.

ఆపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఇడుమ; 2. పొందించుట.

ఆపద. సం. వి. ద్. స్త్రీ. విపత్తు, ఇడుమ.

ఆపన్నము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇడుమగలది; 2. పొందఁబడినది.

ఆపన్నసత్వ. సం. వి. ఆ. స్త్రీ. గర్భిణి, చూలాలు.

ఆపమిత్యకము. సం. వి. అ. న. ఒకవస్తువునిచ్చి మాఱుగాపుచ్చుకొన్న మఱియొకవస్తువు.

ఆపము. అర. వి. అప్పము.

ఆపసోపాలుపడు. ద్వ. అ. క్రి. ఉస్సురస్సురను. (వీఁడు అలసి ఆపసోపాలుపడుచున్నాఁడు. మొ.)

ఆపాతము. సం. వి. అ. పుం. 1. పడుట; 2. తేలిక; 3. అప్పుడు.

ఆపాదకము. సం. విణ. (అ. ఆ. అ.) కలిగించునది.

ఆపాదనము. సం. వి. అ. న. ఉత్పాదనము, కలిగించుట.

ఆపాదితము. సం. విణ. (అ. ఆ. అ.) కలిగింపఁబడినది.

ఆపాదిల్లు. సం. అ. క్రి. కలుగు. (ప్రే. ఆపాదించు.)

ఆపానము. సం. వి. అ. న. అనేకులుకూడి కల్లు త్రాగెడిచోటు.

ఆపితము. సం. విణ. (అ. ఆ. అ.) పొందఁబడినది.

ఆపీడము. సం. వి. అ. పుం. 1. నలఁపుట; 2. సిగ నిడినపూలదండ; 3. గోడబయటికివచ్చినగృహదారువిశేషము.

ఆపీడితము. సం. విణ. (అ. ఆ. అ.) నలఁపఁబడినది.

ఆపీతము. సం. విణ. (అ. ఆ. అ.) త్రాగఁబడినది.

ఆపీనము. సం. వి. అ. న. పొదుఁగు. విణ. మిక్కిలి బలిసినది.

ఆపుచేయుట. దే. క్రి. నిలుపుదలచేయుట.

ఆపూపికము. సం. వి. అ. న. అపూపముల సమూహము.

ఆపూపికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పిండివంటవాఁడు.

ఆపూర్తి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలినింపు.

ఆపృచ్ఛనము. సం. వి. అ. న. చుట్టములలోనగు వారిని ఆలింగనాదులచేత సంతోషపఱచుట. యాత్రాదులయందు బంధువులులోనగువారియనుజ్ఞపడయుట. (అనికొందఱు.)

ఆపె. ద్వ. స. ఏ. (ఆ+అప.) ఆమె. (చూ. ఆకె.)

ఆపోసనము. వై. వి. ఆపోశనము. "చ. అసియఱచేతనాతఁడటు లాపోసనంబును బట్టుకొన్నన, య్యసుకటెచేటలంజెరిగియింపగుబియ్యము చేసివేడ్కతో, నెసరులు పోసివండి వెరవేర్పడనయ్యశనంబుభూదివో, కసులకుఁబెట్టెఁగఁటదని సిగ్గుక్కునవాఁకలితీఱునట్లుగన్." భో. ౬, ఆ.

ఆపోక. దే. వి. ఆపోవుట, తనివి, తృప్తి.

ఆపోవు. దే. అ. క్రి. (ఆడట+పోవు.) తనియు, తృప్తిపడు.

ఆపోశనము. సం. వి. అ. న. భోజనమప్పుడు పుడిసిట జలముపోసికొని మంత్రపూర్వకముగా పుచ్చుకొనుట.
ఆపోశనించే. సం. స. క్రి. ఆపోశనముచేయు.
ఆప్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది; 2. ఆప్తమైనది; 3. సత్యమైనది.
ఆప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. కలిమి; 2. పొందు.
ఆప్యము. సం. విణ. (అ. ఆ. అ.) జలమయము.
ఆప్యాయము. సం. వి. అ. పుం. తృప్తి, తనివి. (రూ. ఆప్యాయనము. అ. న.)
ఆప్యాయిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) తనియువాఁడు.
ఆప్యాయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తనిసినవాఁడు.
ఆప్రపదీనము. సం. విణ. (అ. ఆ. అ.) మీఁగాళ్లదాఁక జాఱుగలది. (అంగి, ఆఁడుదానిపావడ. మొ.)
ఆప్లవము. సం. వి. అ. పుం. స్నానము, మునుక.
ఆప్లావము. సం. వి. అ. పుం.——వై.——
ఆప్లుతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. వేదముఁ జదివినపిమ్మట ఆశ్రమాంతరమునుపొందనిస్నానశీలుఁడు; 2. మునిఁగినవాఁడు.
ఆఫీసు. ఆం. వి. కచ్చేరి.
ఆబ. దే. వి. కంటిపాప. (వానియాబలణఁగెను.)
ఆబంధము. సం. వి. అ. పుం. 1. గట్టికట్టు; 2. పలుపు; 3. ప్రేమము; 4. ఆభరణము.
ఆబాధ. సం. వి. ఆ. స్త్రీ. దుఃఖము, నొగులు.
ఆబిడ. దే. స. (ఆ+బిడ్డ.) ఆమె.
ఆబూతి. వై. వి. పెనుతిండి. (వీనికాబూతి యెవరు వేయుదురు.)
ఆబూతికాఁడు. వై. విణ. తిండిపోతు, భక్షకుఁడు.
ఆబ్దికము. సం. వి. అ. న. మృతిఁబొందినవారికి సంవత్సరాంతమున చేసెడికర్మము, ఏఁడుడి.
ఆభ. సం. వి. ఆ. స్త్రీ. మిక్కిలిదీప్తి, ప్రభ.
ఆభరణము. సం. వి. అ. న. భూషణము, తొడవు.
ఆభాషణము. సం. వి. అ. న. ఆలాపము, నిందుమాట.
ఆభాసము. సం. వి. అ. పుం. 1. ప్రకాశము; 2. ప్రతిఫలనము.
ఆభిజాత్యము. సం. వి. అ. న. అభిజాతభావము.
ఆభిముఖ్యము. సం. వి. అ. న. అభిముఖభావము.
ఆభీరము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము.
ఆభీరి. సం. వి. ఈ. స్త్రీ. 1. గొల్లది; 2. గొల్లవానిపెండ్లాము.
ఆభీరుఁడు. సం. వి. అ. పుం. 1. గొల్లవాఁడు; 2. చెంబడివాఁడు.
ఆభీలము. సం. వి. అ. న. బాధ. విణ. భయంకరము.
ఆభుక్తి. సం. వి. ఇ. స్త్రీ. పెనుతిండి, ఆబూతి.
ఆభోగము. సం. వి. అ. పుం. 1. పరిపూర్ణత; 2. ప్రయత్నము; 3. వరుణునిగొడుగు.
ఆమండము. సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.
ఆమంత్రణము. సం. వి. అ. న. 1. పిలుపు; 2. చుట్టములులోనగువారిని ఆలింగనాదులచే సంతోషపఱచుట. యాత్రాదులయందు బంధువులులోనగువారి యనుజ్ఞపడయుట, వీడుకోలు. (అనికొందఱు.)
ఆమంత్రించే. సం. స. క్రి. ఆమతించు, పిలుచు.
ఆమంత్రితము. సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడినది
ఆమడ. దే. వి. నాలుగుకోసులదూరము, యోజనము.
ఆమతించే. వై. స. క్రి. 1. పిలుచు. "రాజులఁబిల్వఁబంపుముధరానురసంఘమునామతింపుము." భార. ఆర. ౬, ఆ.—2. పూజించు*. (చూ. జింకపొక్కిలి.)
ఆమతింపు. వై. వి. ఆమతించుట. (చూ. ఆరగింపు.)
ఆమతిల్లు. వై. అ. క్రి. పుట్టు*. "ఇంపామతిలంగ నిల్వ." య. ౧, ఆ.
ఆమనస్యము. సం. వి. అ. న. ప్రసవవేదన, బిడ్డకుట్టు.
ఆమని. దే. వి. 1. వసంతఋతువు; 2. ఫలసమృద్ధి; 3. సమృద్ధి.
ఆమము. సం. వి. అ. పుం. 1. రోగము; 2. రోగవిశేషము. విణ. అపక్వము.
ఆమయము. సం. వి. అ. పుం. రోగము, తెవులు.
ఆమయావి. సం. విణ. (న్. ఈ. న్.) ఆతురుఁడు, తెవులుగొంటు.
ఆమలకము. సం. వి. అ. న. ఉసిరికకాయ. పుం, న. ఉసిరిక*.
ఆమలకి. సం. వి. ఈ. స్త్రీ. ఉసిరిక*.
ఆమవడ. వై. వి. మజ్జిగపులుసులోనగువానియందు నానవేసినవడ.

ఆమిక. వై. వి. ఆము, మదము*.
ఆమిక్ష. సం. వి. ఆ. స్త్రీ. పాలవిఱుగుడు, కూడు.
ఆమిషము. సం. వి. అ. పుం, న. 1. మాంసము; 2. లంచము; 3. లాభము; 4. భోగము; 5. భోగింపఁదగినవస్తువు.
ఆమిషి. సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి†.
ఆము. వై. వి. ఆమిక, మదము*.
ఆముకవియు. దే. అ. క్రి. (అలము+కవియు.) మిక్కిలి క్రమ్ముకొను. (చూ. పెంటిశబ్దమునర్థము రెండవ యుదాహరణము.)
ఆముకొను. దే. అ. క్రి. (అలము+కొను.) పైకొను. "ఆముకొన్న ప్రేమచే నసురుసురనుచు." క్షే త్రయ.
ఆముక్తము. సం. వి. (అ. ఆ. అ.) కట్టఁబడినది. (వస్త్రము.) తొడుగఁబడినది. (కవచము.) (అని కొందఱు.)
ఆముత్రికము. సం. విశే. (అ. ఈ. అ.) పరలోక సంబంధమైనది.
ఆముదపుఁజెట్టు. ద్వ. వి. ఏరండము†.
ఆముదము. వై. వి. ఏరండతైలము*. బ. ఏరండబీజములు. (ఈయర్థమందు తఱచుగా ఆముదాలు అనియె వాడఁబడుచున్నది.)
ఆముష్మికము. సం. విశే. (అ. ఈ. అ.) పరలోక సంబంధమైనది.
ఆముష్యాయణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రసిద్ధకులుఁడైన తండ్రివలనఁబుట్టినవాఁడు.
ఆమూలము. సం. క్రి. విశే. అవ్య. కడవెళ్ల, మూలముట్టుగ.
ఆమె. ద్వ. స. ఏ. (ఆ+అమ.) ఆపూజ్యురాలు. (చూ. ఆకె.)
ఆమెత. వై. వి. విందు*. "ఎ, గీ. మేటితుమ్మెదగములకామెతలుపెట్టు." రసి. ౪, ఆ.
ఆమోదము. సం. వి. అ. పుం. 1. దూరముగా వ్యాపించెడు పరిమళము; 2. వాసన; 3. సంతోషము.
ఆమోదించు. సం. అ. క్రి. సంతోషించు, సంతసించు.
ఆమ్నాయము. సం. వి. అ. పుం. 1. వేదము; 2. ఉపదేశము; 3. సంప్రదాయము.
ఆమ్రము. సం. వి. అ. పుం. చూతము, మామిడి†.
ఆమ్రాతకము. సం. వి. అ. పుం. అంబాళము†.
ఆమ్రేడించు. సం. అ. క్రి. ద్విరుక్తమగు. "వ. సంయమీశ్వరతిలకంబులవికస్వరస్వరంబులనామ్రేడించువేదమంత్రపఠనంబులవలన." పా. ౫, ఆ.
ఆమ్రేడితము. సం. వి. అ. న. 1. రెండుమూఁడుమాఱులు చెప్పఁబడినమాట; 2. (వ్యాకరణమందు) ద్విరుక్తముయొక్క పరరూపము.
ఆమ్లము. సం. వి. అ. పుం. ఒకరసము, పులుసు.
ఆమ్లలోణిక. సం. వి. ఆ. స్త్రీ. పులిచింత†.
ఆమ్లవేతసము. సం. వి. అ. పుం. పుల్లప్రబ్బ†.
ఆమ్లిక. సం. వి. ఆ. స్త్రీ. చింత†.
ఆయక. ద్వ. స. (ఆ+అక.) ఆకె. "క. అనారదుఁ డట్లయగుదురనియాయకతోన్." కళా. ౧, ఆ.
ఆయకట్టు. మి. గ్రా. వి. (ఆయము+కట్టు.) ధనము వచ్చుబడియొక్క నిర్ణయము.
ఆయకము. దే. వి. కుదువ, తాకట్టు, ఆధి.
ఆయకాఁడు. మి. గ్రా. వి. (ఆయము+కాఁడు.) కరణములోనైన ఊరియుద్యోగస్థుఁడు.
ఆయతనము. సం. వి. అ. న. 1. ఇల్లు; 2. గుడి.
ఆయతము. సం. విశే. (అ. ఆ. అ.) దీర్ఘము, నిడుపైనది.
ఆయతి. సం. వి. ఇ. స్త్రీ. 1. నిడుపు; 2. ప్రభావము; 3. రాఁగలకాలము; 4. వచ్చుబడి.
ఆయతికాఁడు. మి. విశే. ధనార్జనముచేయువాఁడు. "క. ఆయతికాఁడు వలయూనర నాయకునకు." భార. శాం. ౨, ఆ.
ఆయత్తము. సం. విశే. (అ. ఆ. అ.) అధీనము, అగ్గము.
ఆయత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. లోఁబడు; 2. ఎల్ల; 3. చెలిమి; 4. దినము.
ఆయది. దే. స. (ఆ+అది.) అది.
ఆయన. దే. స. (ఆ+అన.) ఆతఁడు.
ఆయప. ద్వ. స. (ఆ+అప.) ఆపె.
ఆయపఱచు. దే. ప్రే. సాగుబడిచేయు.
ఆయమ. ద్వ. స. (ఆ+అమ.) ఆమె.
ఆయము. ఉభ. వై. వి. జీవస్థానము, మర్మము.—సం. అ. పుం. వచ్చుబడి, పన్ను.
ఆయలె. దే. అవ్య. (ఆ+ఆ+లెమ్ము.) అనాదరమును తెలిపెడిని. "చ. అలరెఁబ్రియాళువోర్తుప్రియమాటవసంతముఁబొడనప్పుడ, వ్వెలఁదిసపత్నిభక్తికిని వేల్పులుమెత్తురుగానరాగమణ్, ఛలమునఁదన్నుఁబొడఁగవసంతుఁడుతాదయసేసెఁ

గాకయా, యలెనిజశక్తినాయనుచునాపసకుం గొదవెట్టెనీసునన్." ఆము. ౫, ఆ.

ఆయల్లకము. సం. వి. అ. న. విరహము, ఎడఁబాటు.

ఆయవారము. వై. వి. ధాన్యయాచన, యాయావరము.

ఆయసము. సం. వి. అ. న. ఇనుము. విణ. ఇనుపది.

ఆయస్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడ్డది; 2. కోపమునొందినది; 3. త్రోయఁబడ్డది; 4. దుఃఖమునొందినది; 5. వాఁడిచేయఁబడినది.

ఆయా. హిం. వి. సేవకురాలు.

ఆయామము. సం. వి. అ. పుం. దైర్ఘ్యము, నిడుపు.

ఆయాసపడు. మి. అ. క్రి. (ఆయాసము+పడు.) శ్రమపడు.

ఆయాసపాటు. మి. వి. ఆయాసపడుట.

ఆయాసపెట్టు. మి. స. క్రి. (ఆయాసము+పెట్టు.) శ్రమపఱచు.

ఆయాసము. సం. వి. అ. పుం. 1. శ్రమము; 2. ఉత్సాహము.

ఆయిటి. దే. వి. బూరుగు. "గీ. ఊఁతనీరుచెలఁదినేఁతమూటాయిటి, దూదియెండపసుపు తో ట్త్రియక్క, రంబు మేనుదీనిరహిఁబున్యమమ్ముట, కప్పురంబువెట్టియుప్పగొనుట." ఆము. ౬, ఆ.

ఆయితపడు. ద్వ. అ. క్రి. (ఆయితము+పడు.) సిద్ధమగు.

ఆయితపాటు. ద్వ. వి. ఆయితపడుట, సిద్ధమగుట.

ఆయితపెట్టు. దే. స. క్రి. (ఆయితము+పెట్టు.) సిద్ధముచేయు. "సర్వము నాయితపెట్టి." విజ. ౨, ఆ.

ఆయితము. దే. విణ. సిద్ధము. "గీ. వికచహృదయుఁడై తలచీర **యాయితముచేసె.**" భార. విరా. ౨, ఆ.

ఆయిత్తపడు. ద్వ. అ. క్రి. (ఆయిత్తము+పడు.) ఆయితపడు.

ఆయిత్తపాటు. ద్వ. వి. ఆయిత్తపడుట. "ఎ. గీ. సేవకులకు, విష్ణుసారూప్యసౌభాగ్యవిలసనంబు, లెప్పుడపు డెస్పృజింపనాయిత్తపాటు, వెలయనున్నది." పర. ౨, ఆ.

ఆయిత్తము. దే. విణ. ఆయితము, సిద్ధము.

ఆయుధము. సం. వి. ధ్. స్త్రీ. అ. న. శస్త్రము, **పోటుముట్టు.**

ఆయుధికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆయుధము చేత బ్రదుకువాఁడు, శస్త్రాజీవుఁడు.

ఆయుధీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)—పై.—

ఆయుర్వేదము. సం. వి. అ. పుం. వైద్యశాస్త్రము.

ఆయువు. సం. వి. స్. న. **జీవితకాలము,** **ఉగము,** (రూ. ఆయుస్సు.)

ఆయుష్కరము. సం. విణ. (అ. ఆ. అ.) ఆయుస్సును వృద్ధిచేయునది.

ఆయుష్కర్మము. సం. వి. న్. న. క్షౌరము.

ఆయుష్మంతము. సం. వి. త్. పుం. ఒక గ్రహయోగము. విణ. చిరకాలము బ్రదుకునది.

ఆయుష్యము. సం. వి. అ. న. ఆయువు. విణ. ఆయువుగలది.

ఆయోగము. సం. వి. అ. పుం. 1. గంధమాల్యముల కానుక; 2. తెలివి; 3. వ్యాపారము.

ఆయోధనము. సం. వి. అ. న. 1. యుద్ధము; 2. వధము.

ఆర. ఉభ. దే. అవ. సంబోధనమునందువచ్చెడి ఆగమము.—సం. వి. ఆ. స్త్రీ. మాదిగవానిసూది, ఆరె.

ఆరంగపువక్క. దే. వి. **మేలగు** ఒకవిధమయిన వక్క.

ఆరంజోతి. వై. వి. అరుంధతి. "క. చీరచెఱంగులు ముడియిడి, కూరిమిచిటికెనలువట్టికొనఁగూరిచి తా, రారంజోతినిగడునిం, పారఁగ మ్రొక్కించిరప్పుడాలికిమగనికిన్." నీలా. 3, ఆ.

ఆరంభము. సం. వి. అ. పుం. 1. ప్రయత్నము; 2. గర్వము; 3. త్వర; 4. వధము.

ఆరంభించు. సం. అ. క్రి. యత్నించు, కడఁగు.

ఆరకాటి. దే. వి. ఓడనడపువాఁడు, నావికుఁడు.

ఆరకూటము. సం. వి. అ. పుం, న. ఇత్తడి.

ఆరత్నము. సం. వి. అ. పుం. ఏనుఁగుకుంభములక్రింది చోటు. కుంభములసంధి. (అనికొందఱు.)

ఆరత్నుఁడు. సం. వి. అ. పుం. తలారివాఁడు.

ఆరగించు. వై. స. క్రి. 1. భుజించు; 2. త్రాగు. "సీ. ఎవ్వరుజలదాతలిలమీఁదనాఘనుల్ క్షీరపూరములారగింతురచట." శేష. 3, ఆ.

ఆరగింపు. వై. వి. ఆహారము. "గీ. ఇతఁడు పెక్కుం డ్లఁబట్టియో యిందువదన, వైష్ణవసహస్రమున కునన్నవాముచార, గింపుసేయించికొనిభుజింప **నొల్లఁ, డాత్మసతియునుదాను సేమనినుతింతు.**"

పర. ౪, ఆ. (ఇంప్పాంతము ప్రాచీనకవిసమ్మతము కాదు.)

ఆరగ్వధము. సం. వి. అ. పుం. రేలకే, (రూ. ఆర్గ్వధము.)

ఆరఘట్టము. సం. వి. అ. పుం. నూతినుండి నీళ్లు వెలుపలికిఁదెచ్చుటకేర్పఱచిన యంత్రవిశేషము, ఏతము.

ఆరజము. సం. వి. అ. పుం. వాద్యవిశేషము. "చ. కొలఁదికిమీఱఁగానమరుగోముఖడిండిమ మడ్డు శంఖకా, హళమురళీమృదంగపణవానకదుందు భిఢక్కకాంస్యమ, ర్ఝళమురజారజాదివివిధధ్వ నులేపునభూనభోంతరంబులఁజెలఁగన్." భాగ. ౧౦, స్కం. ఉ. (ఈ పదప్రయోగమపూర్వము. ఇంకను విచారింపఁదగినది.)

ఆరజెము. దే. వి. 1. ఇంపు; "ఎ, గీ. పుణ్యచిహ్నం బులపఘనంబునఘటింప, నిగ్గువడుగానికరనఖళి ఖరలసిత, జాతినూత్న తత్తాంకముల్ సమ్మతించు, నారజముమీఱియాదుర్విహారహారి." పాండు. 3, ఆ. — 2. కలధ్వని. "ఎ, గీ. పావురములా రజంబులువలుకుచోట." స్వా. 3, ఆ. — విణ. 1. కలము; "రగడ. ఇంతిపావురపురోదయేలవినె దారజము." స్వా. 3, ఆ.—2. మనోజ్ఞము. "సీ. వైకసడల్చియారజపుఁబైట ఘటించి యదిమే లొయిదిమేలొయనుచునడుగు." శశాం. ౨, ఆ.

ఆరటపడు. ద్వ. అ. క్రి. (ఆరటము+పడు.) వందు, పరితపించు.

ఆరటపాటు. ద్వ. వి. ఆరటపడుట.

ఆరటపెట్టు. దే. స. క్రి. (ఆరటము+పెట్టు.) పరితపింపఁజేయు.

ఆరటము. దే. వి. వంత, పరితాపము. "క. పటునఖ రశైత్యమునవా, రటముడిపిసురారి నేలురసికున్న సింహమున్." పాండు. ౫, ఆ.

ఆరటించు. దే. అ. క్రి. ఆరటపడు, పరితపించు. "ఆపద్రాగినవానికరణినారటించుచు." సా. 3, ఆ.

ఆరట్టము. సం. వి. అ. పుం. హిందూదేశముయొక్క పశ్చిమోత్తరముననుండు దేశవిశేషము.

ఆరడము. దే. వి. పూనిక, ఉత్సాహము. "క. వెలి వాఱునుగాలురులును, వలలఁదెరలుదీమములు నువడిందిరినకు, క్కలునారగోలలునునుం, డల క్రోవులువేఁటకారడంబులు పెనుపన్." ఉ, హరి. ౪, ఆ.

ఆరతి. ఉభ. వై. వి. హారతి. సం. వి. ఇ. స్త్రీ. విరతి, ఉడుకువ.

ఆరనాళకము. సం. వి. అ. న. పులియఁబెట్టిన కడుగునీళ్లు, కలి.

ఆరబము. వై. వి. వైరు*. "ఆకీడునన్వానల్ కల్గక మానెనారబములెండంజొచ్చె." వి, పు. ౨, ఆ.

ఆరబ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ఆరంభింపఁబడినది.

ఆరభటము. సం. వి. అ. పుం. మ్రోఁత.

ఆరభటి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒక కావ్యవృత్తి; 2. ప్రౌఢిమ; 3. మ్రోఁత.

ఆరభి. సం. వి. ఇ. స్త్రీ. ఒకరాగము.

ఆరయు. దే. స. క్రి. అరయుయొక్క రూపాంతరము.

ఆరవము. సం. వి. అ. పుం. నినదము, మ్రోఁత.

ఆరాటము. దే. వి. ఆరటము, పరితాపము. "ఆరాటముంబోరాటంబుఘనంబులైన." కాశీ. ౪, ఆ.

ఆరాటించు. దే. అ. క్రి. పరితపించు. "బొమ్మపూరములొక్కమ్మడికన్నులం దొరఁగనారాటించుచున్." వి, పు. ౧, ఆ.

ఆరాత్రికము. సం. వి. అ. న. నీరాజనము, ఆరతి.

ఆరాధకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధించువాఁడు.

ఆరాధనము. సం. వి. అ. న. 1. ఆరాధించుట; 2. ప్రాప్తి; 3. వంట.

ఆరాధనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁదగినది.

ఆరాధించు. సం. స. క్రి. సంతోషపఱచు.

ఆరాధితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁబడినది.

ఆరాధ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁదగినది.

ఆరామము. సం. వి. అ. పుం. ఉపవనము, తోఁట. (గృహారామము నిష్కుటము.)

ఆరాముఖము. సం. వి. అ. న. బాణవిశేషము, ఆరెగోల.

ఆరాళికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వంటవాఁడు, బానసీఁడు.

ఆరావము. సం. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత.

ఆరిందా. హిం. వి. మాటలుమోయువాఁడు, అడితిదారుఁడు.

ఆరివేరపుఁదపసి. వై. వి. (ఆరివేరము+తపసి.) నారదుఁడు. "ఎ, గీ. దేహకాంతు లకాలచంద్రికల నీన, జడలుమోత్కుద్రుపల్లవశంకసేయ, గగనమునమండివచ్చెనాకస్మికముగ, నారివేరపుఁదపసిదైత్యారికడకు." పా. ౧, ఆ.

ఆరివేరము. వై. వి. 1. కలహము; 2. ద్వేషము; (చూ. ఆర్వేరము.) 3. కలఁత*. "ఎ, గీ. తల్లియస్థులకోకమూట, పాపకర్ముండుచెంచర్థభారమనుచు, వంచనాపాటవంబునఁగొంచుఁబోయి, యారివేరంబుచేసినకారణమున." కాశీ. ౫, ఆ.

ఆరు. దే. అ. క్రి. 1. కలుగు; "ఉ. కర్ణుఁడా, భూరమణుఁ డవడిఁ గదిసిభూరిశరంబులు మేననింపనా, వ్వారుటయుందొలంగెనతఁడు." భార. కర్ణ. 3, ఆ.—2. నిండు. "విప్రులకునాహారంబపూపాజ్య పూర్వకమైతద్దయుఁదృప్తిగాఁగమనసారంబెట్టి." (మనసారన్— మనఃపూర్తిగా ననుట.) భో. 3, ఆ. (అడఁగారు, ఒప్పారు, ఇత్యాదులయందిదివ్యాపారమాత్రబోధకమగును.)—వి. రోమావళి.

ఆరుఁడు. సం. వి. అ. పుం. 1. అంగారకుఁడు; 2. శని.

ఆరుగ. దే. వి. సస్యవిశేషము. "ఆరుగన్నుజొత్తమలరెడు." (ఆరుకన్నన్ అని. ఆరుగ అన్నన్ అనియు ఛేదము.) రసి. ౧, ఆ.—బ. ధాన్యవిశేషము, ఆళ్లు. (ఆరుక అనికొందఱు.)

ఆరుచే. దే. ప్రే. 1. ఆడించు; (ఆడుధాతువు అనుప్రయుక్తమైనపుడును రూపమిట్లెయుంగునది.) 2. విసరు. (చూ. రూ. ఆర్చు.)

ఆరుదూఱు. దే. వి. అల్లరి. "ఆరుదూఱుచేసినన్నలయించినమంచిదే." క్షేత్రయ.

ఆరుదొండ. ద్వ. వి. తుజాలకము?.

ఆరుద్రపురుగు. వై. వి. వానకురిసి నేల తడిగానుండునపుడు కలుగునట్టి పట్టువంటి దేహముగల ఒకానొకపురుగు. (ఆర్ద్రము అనుపదము ఆరుద్ర అని అయినట్లు తోఁచుచున్నది.)

ఆరుపోరు. దే. వి. ఎడతెగనికలహము.

ఆరురుక్షువు. సం. విణ. ఉ. 1. ఎక్కనిచ్ఛగలవాఁడు; 2. మోక్షమందిచ్ఛగలవాఁడు.

ఆరూఢము. సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కినది.

ఆరె. యు. దే. వి. ధాతకి?. వై. 1. చెప్పులుకుట్టెడుసూది; 2. బాణవిశేషము. "వ. పేరెలమిందఁలపడినవీరుల నారెలఁ జీఱి నాలుపోసినట్లుచేసియు." ఉ, హరి. ౬, ఆ.—3. విణ. మహారాష్ట్రదేశపు.

ఆరెకుఁడు. వై. వి. తలారి, ఆరక్షుఁడు.

ఆరెబొట్టె. ద్వ. వి. కోడికాలివ్రేళ్లకు వెనుకతట్టునసూదివలె మిక్కిలి వాఁడియైయుండెడు ఒంటిగోరు*. "సీ. ఆరెబొట్టెయనఁదదంఘ్రిజన్య కంటకాతినిశితాంగమొప్ప." ఆం, భా, ద్వి. సిం.

ఆరెము. యు. దే. వి. భాషావిశేషము. "ఎ, గీ. అరబిపారసిగుజరాతియారెమచ్చు, తెనుఁగుకన్నోజమొదలుగాఁ దెలిసివ్రాయ, దారిగన్నట్టివాఁడు." య. ౧, ఆ.—వై. ఆరామము. "ఆరెముఁజొచ్చికందునకునర్గెడుసంతకుమున్న." ష. ౪, ఆ.

ఆరెవట్లు. ద్వ. వి. బ. సూదులవంటి తోఁకలుగల ఒకదినుసువడ్లు.

ఆరేవతము. సం. వి. అ. పుం. రేల?.

ఆరోగణము. వై. వి. భోజనము. "క. ఈరీతిశిరసుమజ్జన, మారోగణమైన." సా. ౨, ఆ.

ఆరోగ్యము. సం. వి. అ. న. అరోగభావము.

ఆరోపము. సం. వి. అ. పుం. ఆరోపించుట, (రూ. ఆరోపణము.)

ఆరోపించే. సం. స. క్రి. లేనిదిమోపు.

ఆరోపితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆరోపింపఁబడినది; 2. ఎక్కింపఁబడినది.

ఆరోహకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కెడువాఁడు.

ఆరోహణము. సం. వి. అ. న. 1. ఎక్కుట; 2. నిచ్చెన; 3. మొలక.

ఆరోహము. సం. వి. అ. పుం. 1. ఎక్కుట; 2. చెట్టుమొదటనుండి కొనకెగఁబ్రాఁకెడితీఁగ; 3. నిడుపు; 4. ఉత్తమస్త్రీపిఱుఁదు; 5. పొడవు.

ఆరోహుఁడు. సం. వి. అ. పుం. 1. మావటివాఁడు; 2. గుఱ్ఱపురౌతు.

ఆర్చు. దే. అ. క్రి. (అఱచుయొక్కరూపాంతరము.) 1. కూయు; "ఆర్చెజనంబఖిలంబునుబ్బునన్." భార. అశ్వ. 3, ఆ.—2. యోధులు బొబ్బరించు; "గీ. ఆర్చినెత్తురుట్టనమ్మస్తకముఁబట్టి, కొనియతం

దుదాత్తఘోరభంగి, భ్రమరిపాటికురుసృపాలకు నరిదంబు, నందుఁ జైచి యిట్టులనియెనధిప." భార. ద్రో ౫, ఆ.—3. (ఆడుధాతువునకు) ప్రే. ఆడించు; "క. నేర్పరి పెక్కువిధంబుల, నార్పఁగ బొమ్మలుగడంగియాడెడుచందం, బేర్పడఁగా న్నుముకాలస, మర్పితకార్యకరులైనమానవుల దెసఁగ్." భార. శాం. ౧, ఆ. "విటులార్పను శిరపుఁదాళవృంతముల్." ఆము. ౨, ఆ. "నీసు తులుమంత్రులు సౌబలుజూదమార్చ్." భార. ఉద్యో. 3, ఆ. "సీ. కెంగేలుగేలితోఁగీలించి నెయ్యంపు మాటలఁదగుమఱుమాటలార్తు." భార. విరా. ౨, ఆ. (ఇక్కడ ఒక్కొక్క అర్థమునకు ఒక్కొక యుదాహరణముగా వ్రాయఁబడినది.) 4. (ఆఱుచుయొక్కరూపాంతరము.) ఆఱఁజేయు.

ఆర్జకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) సంపాదించువాఁడు, గడించువాఁడు.

ఆర్జనము. సం. వి. అ. న. సంపాదనము, గడన.

ఆర్జవము. సం. వి. అ. న. ఋజుభావము, చక్కన.

ఆర్జించు. సం. స. క్రి. సంపాదించు, గడించు.

ఆర్జితము. సం. విశే. (అ. ఆ. అ.) సంపాదింపఁబడినది, గడింపఁబడినది.

ఆర్డరు. ఆం. వి. క్రమము, ఆజ్ఞ.

ఆర్డర్లీ. ఆం. వి. తైనాతిబంట్రోతు.

ఆర్తగళము. సం. వి. అ. పుం. నల్లగోరంటి.

ఆర్తము. సం. విశే. (అ. ఆ. అ.) దుఃఖము నొందినది.

ఆర్తవము. సం. వి. అ. న. 1. స్త్రీఋతువు; 2. పుష్పము. విశే. ఋతుసంబంధమైనది.

ఆర్తి. ఉభ. వై. వి. హారతి. సం. ఇ. స్త్రీ. 1. దుఃఖము; 2. వింటికొప్పు.

ఆర్త్విజ్యము. సం. వి. అ. న. ఋత్విజునిభావము.

ఆర్థి. సం. వి. ఈ. స్త్రీ. సదృశాదిశబ్దప్రయోగము గల పూర్ణోపమాభేదము.

ఆర్దుము. ద్వ. వి. (ఆఱు + తూము.) ఆఱుతూములు.

ఆర్ద్ర. సం. వి. ఆ. స్త్రీ. ఒకనక్షత్రము. విశే. తడిసినది.

ఆర్ద్రకము. సం. వి. అ. న. శృంగబేరము, అల్లము.

ఆర్పు. దే. ప్రే. ఆఱుపుయొక్కరూపాంతరము.

ఆర్బటము. సం. వి. అ. పుం. ప్రేంత.

ఆర్బటి. సం. వి. ఈ. స్త్రీ.——వై.——

ఆర్య. సం. వి. ఆ. స్త్రీ. 1. పదునారేండ్లప్రాయముగల యాఁడుది; 2. పార్వతి.

ఆర్యకము. సం. వి. అ. న. పిత్రుకార్యము.

ఆర్యపుత్రుఁడు. సం. వి. అ. పుం. (నాట్యపరిభాషయందు) పెనిమిటి.

ఆర్యావర్తము. సం. వి. అ. పుం. వింధ్యమునకును హిమవంతమునకును మధ్యదేశము.

ఆర్యుఁడు. సం. వి. అ. పుం. 1. (నాట్యపరిభాషయందు) పెనిమిటి; 2. సొవిదల్లుఁడు. విశే. 1. పూజ్యుఁడు; 2. మంచివాఁడు.

ఆర్వేరము. వై. వి. అరివేరముయొక్కరూపాంతరము. (కలహమునకు.—"గీ. విభునితమకంబుతో నిట్లువెలఁదిసిగ్గు, పోరుచెల్లనువట్టి యార్వేరమయ్యె." అని. ౧, ఆ.—ద్వేషమునకు.—"ఎ, గీ. వట్టియార్వేరమునబలవంతుతోడి, సాటికిఁబెనఁగు చెల్లనిష్ఫలముగాదె." అని. ౧, ఆ.—కలఁతకు.—చూ. అరివేరము.)

ఆర్షభ్యము. సం. వి. అ. పుం. అంబోతుగావిడువఁదగిన కోడెదూడ.

ఆర్షము. సం. వి. అ. పుం. ధర్మార్థము వరునివలన గోమిథునము పుచ్చుకొని కన్యకనిచ్చి యథాశాస్త్రముగాఁజేయు వివాహము. (చూ. వివాహము.) విశే. ఋషిది.

ఆఱడి. దే. వి. నింద. "సీ. రక్తాక్త మౌక్తికారాతి మూర్ధాభ్రార్ధశాలి నాఱడి రిత్త చంపుకొంటి." జై. ౭, ఆ.—విశే. వ్యర్థము.

ఆఱడిపడు. ద్వ. అ. క్రి. 1. దూఱుపడు; 2. వ్యర్థమగు. "ద్వి. నూఱువేలేండ్లుసన్నుతగతిలేక, యాఱడిపడిభ్రష్టమైయున్నవారు." రా. బాల; కాం.

ఆఱడిపోవు. దే. అ. క్రి. 1. దూఱుపడు; "ఉ. అక్కలకన్యకాత్వమిటులాఱడిపోవనకారణంబనీ, కెక్కుడిమోలుఁవచ్చె." నిర్వ. ౨, ఆ.—2. వ్యర్థమగు. "ఆఱడిపోకయుండ్ ఫలములందుటయుండ్గని." భార. ఉద్యో. 3, ఆ.

ఆఱు. దే. అ. క్రి. 1. ఉపశమిల్లు; 2. తడితీఱు; 3. నశించు. స. ఐదుసెకటి.

ఆఱుగురు. దే. స. ఆఱుమంది. (ఆఱునకు మహన్మహత్యర్థకరూపము.)

ఆఱుచు. దే. ప్రే. 1. ఉపశమింపఁజేయు; 2. తడి తీయఁజేయు; 3. నశింపఁజేయు.

ఆఱుపు. దే. ప్రే. ఆఱుచు. వి. (అఱుపుయొక్క రూపాంతరము.) 1. కూఁత; 2. యోధుల బొబ్బరింత. "క. పొడిచిరి కడుఁజెంమలాఱుపు లఁజదలదరన్." య. ౨, ఆ. (చూ. ఉఱుము.)

ఆఱుమోములవేలుపు. ద్వ. వి. కుమారస్వామి, షణ్ముఖుఁడు.

ఆఱువాళ్లు. దే. వి. బ. (ఆఱు+వాడులు.) కొంచెము ఎండుట.

ఆఱువుసు. దే. స. ఆఱుగురుయొక్క రూపాంతరము.

ఆఱుస. ద్వ. వి. (ఆఱు+కుంచము.) ఆఱుకుంచములు. "సీ. షట్ప్రస్థ పేరాఱుసయన వెలయు." ఆం, భా. ద్వ. వై.

ఆలంకి. దే. వి. 1. కుఱిచీవంటిపల్లకి; 2. ఆలంకిగుడి. (చూ. పిల్లదీవి.)

ఆలంకిగుడి. ద్వ. వి. బాలక్రీడావిశేషము. "సీ. సాలముల్ రిపుఁజొట్టి సాధింతుననులీల నాలంకి గుడిడింభకాళిఁదిగుచు." రా, వి. ౨, ఆ.

ఆలంకులు. దే. వి. బ. ఆలంకిగుడి. "సీ. పుట్టచెండ్లుప్పనఁబట్టెలాలంకులు గుడిగుడిగుంచాలు గుంటచాళ్లు." వి, పు. ౭, ఆ.

ఆలంబము. సం. వి. అ. పుం. అవలంబము, ఊఁత.

ఆలంబించు. సం. స. క్రి. అవలంబించు, ఊఁదు.

ఆలంభము. సం. వి. అ. పుం. వధము, కొల.

ఆలకాపరి. దే. వి. 1. కృష్ణుఁడు; 2. గోపాలుఁడు.

ఆలకించు. వై. స. క్రి. 1. ఆదరించు*; "గీ. అంచలారయాలకించినిసుఁడు." చంద్ర.—2. విను*.

ఆలక్షించు. సం. స. క్రి. కనుఁగొను, చూచు.

ఆలగోఁడుబాలగోఁడు. దే. వి. పెడబొబ్బలు.

ఆలతి. వై. వి. రాగాలాపము. "చ. అలరులుకోసికోసినవయస్యలఁబల్లుఁగౌఁగిలించికో, యిలలయొలుంగులోలిఁగొనియింపుగఁ జిక్కలతోడ నెమ్మిమై, నలవడిమాటలాడియళులాలతిసేయఁగఁబాడిడాఁగురిం, తలుపారితోడనాడుదురుత ద్వనవీధులయందుగోపికల్." హరి. పూ. ౮, ఆ.

ఆలపించు. వై. స. క్రి. రాగమునాలాపించు. "ఉ. ఉద్యన్నఖరప్రఘాతములఁదంత్రులుమీటుచు నాలపించునా, తిన్ననియొల్లనా చెవులఁదేనియ లొల్కుచవుల్ దలంచెదన్." పాండు. 3, ఆ.

ఆలపోతు. దే. వి. ఆఁబోతు, వృషభము.

ఆలప్తి. సం. వి. ఇ. స్త్రీ. రాగాలాపము, ఆలతి.

ఆలము. ఉభ. దే. వి. ఉపేక్ష. "ఆలముసేసినాతగులమాఁడిపుచ్చఁగనేలబేల." భార. విరా. ౨, ఆ.—వై. యుద్ధము. "క. కాలంబగుటయున్నపులకు, నాలముసమకూడె." భార. భీష్మ. ౧, ఆ.—సం. అ. న. 1. తేలుకొండి; 2. హరిదళము.

ఆలయము. సం. వి. అ. పుం. గృహము, ఇల్లు.

ఆలరి. దే. విశే. దుశ్శీలుఁడు. "ఉ. చాలుఁబురేసరో జభవసత్ప్రభవప్రవృత్తిఁదొలంగికూఁతుని, ట్లాలరివైరమింపహృదయంబునఁగోరుటధర్మరీతియే." భాగ. 3, స్కం.

ఆలఱేఁడు. దే. వి. బసవఁడు, వృషభము.

ఆలవట్టము. వై. వి. వస్త్రముతో గుండ్రముగాఁజేసిన విసనకఱ్ఱ.

ఆలవాలము. సం. వి. అ. న. ఆవాలము, పాదు.

ఆలసించు. వై. అ. క్రి. ఆలస్యముచేయు, తడయు.

ఆలస్యము. సం. వి. అ. న. 1. సోమరితనము; 2. జాగు. విశే. సోమరి. సం. వి. అ. పుం. నీరుపంది.

ఆలాజ్యము. సం. వి. అ. న. ఇంధనము, వంటచెఱకు.

ఆలానము. సం. వి. అ. పుం, న. 1. ఏనుగునుకట్టు కంబము; 2. త్రాడు.

ఆలాపము. సం. వి. అ. పుం. 1. నిండుమాట; 2. రాగాలాపము.

ఆలాపించు. సం. స. క్రి. రాగముఁ దివ్వఁగానీడ్చు.

ఆలాబువు. సం. వి. ఊ. స్త్రీ. అలాబువు, సొరకీ.

ఆలాయము. వై. విశే. పాత్రము*.

ఆలావర్తము. సం. వి. అ. న. ఆలవట్టము.

ఆలి. ఉభ. దే. విశే. (నాలియొక్క రూపాంతరము.) హీనము. "మ. మగఁడానీవుజగంబుచొప్పుమిగులన్ మానంబువాటింతువా, లిగసెగ్గంబగు మాటవాటిలెనె." నిర్వ. ౫, ఆ. "ఉ. ఇయ్యాలి తనంబువాపెదఁ బ్రియంబొనరించెదనీకుఁదండ్రికిన్." భార. శల్య. ౨, ఆ.—సం. వి. ఇ. స్త్రీ. 1. పఙ్క్తి; 2. చెలికత్తె.

ఆలింగనము. సం. వి. అ. న. ఉపగూహనము, కవుఁగిలింత.

ఆలింగితము. సం. విశే. (అ. ఆ. అ.) కవుఁగిలింపఁబడినది.

ఆలింగ్యము. సం. వి. అ. పుం. గోపుచ్ఛమువంటి ఆకారముగల మృదంగము. విణ. కవుగిలింపఁదగినది.

ఆలించే. వై. స. క్రి. ఆలకించుయొక్క రూపాంతరము. (ఆదరించుటకు.—"గీ. ఇంకనైననన్ను నేలయాలింపవు, నాకుశరణమగుమునాథ." భార. ఆర. ౨, ఆ. "ఎ, గీ. లిఖితుఁడిట్లనుశంఖుఁడాలించివినఁగ." జై. ౪, ఆ.)

ఆలిగొను. దే. స. క్రి. (ఆలి+కొను.) 1. అపహసించు; "గీ. అట్టివికృతాననముగాంచియిట్టులనియె, నోనిశాటియీయాయొప్పుతోనున్ననిన్నుఁ, గన్నవార్తినిదూలరేకాముచేత, వేలనీకింతవలవనిబాళియేల. ఎ. అని. క. ఈలీలసుమిత్రాసుతుఁడాలిగొనఁగ." రా. ఆర, కాం.—2. తక్కువపఱచు. "అమరుల్ తగుభోజ్యములెల్లమ్రింగిమోపుగొనుచుమిమ్మునాలిగొనిపోయిరి." నిర్వ. ౫, ఆ.

ఆలిచిప్ప. దే. వి. కప్పచిప్ప, శంబూక.

ఆలీఢము. సం. వి. అ. న. విలుకాఁడు కుడికాలు ముందటికిచాఁచి నిలుచుట. (చూ. స్థానము.) విణ. నాకఁబడినది.

ఆలు. దే. వి. భార్య. (దీనికి వృత్తియందు ఆఁడుదియ నిమాత్రమర్థము. జవరాలు, ధీరురాలు. మొ.)

ఆలుక. సం. వి. ఆ. స్త్రీ. గిండిచెంబు.

ఆలుకము. సం. వి. అ. పుం, న. గెనుసు?. చేమ?. (అనికొందఱు.)

ఆలుగడ్డ. హిం. వి. ఉరలగడ్డ, బంగాళాదుంప.

ఆలుడి. దే. వి. మంచినడత, శీలము.

ఆలువు. సం. వి. ఉ. స్త్రీ. గిండి. న. 1. గెనుసుగడ్డ; 2. పడవ.

ఆలెగాఁడు. దే. వి. క్రిందికొలువుగాఁడు.

ఆలెప్రొయ్యి. దే. వి. ఒకసారిగా నాలుగైదు పాత్రములు వేఱువేఱుగాఁబెట్టి వండునట్లేర్పఱచిన పొయ్యి.

ఆలేఖనము. సం. వి. అ. న. 1. వ్రాయుట; 2. చిత్తరువువ్రాయుట.

ఆలేఖ్యము. సం. వి. అ. న. 1. చిత్తరువు; 2. వ్రాఁత.

ఆలోకము. సం. వి. అ. పుం. 1. చూపు, (రూ. ఆలోకనము;) 2. ఎండ; 3. బట్టువాఁడుచేయు స్తోత్రము.

ఆలోకించే. సం. స. క్రి. వీక్షించు, చూచు.

ఆలోకితము. సం. విణ. (అ. ఆ. అ.) చూడఁబడినది.

ఆలోచన. సం. వి. ఆ. స్త్రీ. అ. న. యోచన.

ఆలోచించే. సం. స. క్రి. యోచించు, ఏకతమాడు.

ఆలోడనము. సం. వి. అ. న. కలఁత.

ఆలోడించే. సం. స. క్రి. కలఁచు.

ఆలోడితము. సం. విణ. (అ. ఆ. అ.) కలఁచఁబడినది.

ఆవ. దే. వి. సర్షపము?. బ. సర్షపబీజములు. (ఈయర్థమందు తఱచుగా ఆవాలు అని వాడెదరు.)

ఆవజము. వై. వి. వాద్యవిశేషము. "చ. అయ్యనుమతిగాంచి దండియ యుపాంగము మద్దెలతాళమానజం, బునుగొని." రామా. ౨, ఆ.

ఆవటము. దే. వి. పొందిక. విణ. పొందికైనది. "ఎ, గీ. వలయుసంపదలందనావటమువటము." భాగ. ౪, స్కం.

ఆవటముచేయు. దే. స. క్రి. పొందికపఱచు. "సీ. మోచేతివంపుగామడిచిపట్టినకేల వరదాభయంబులావటముచేసి." పాండు. ౨, ఆ.

ఆవటిల్లు. దే. అ. క్రి. పొందుపడు. "గీ. అతఁడుం గొఱప్రాణములనుండిహరువుదెరుఫ్గ, లావటిలఁదెల్ప." రామా. ౯, ఆ.—(ప్రే. ఆవటించు.)

ఆవడ. దే. వి. చేఁదుగలబీఱ?.

ఆవడి. దే. వి. హావడి, ఉపద్రవము. "క. మానుగజగములయావడి, మానుపఁగాఁగోరి." అచ్చ. సుం, కాం.

ఆవపనము. సం. వి. అ. న. (కాఁగు గంపమొదలైన) పాత్రము.

ఆవపాఱు. దే. అ. క్రి. 1. జ్ఞప్తికివచ్చు; 2. తోఁచు.

ఆవము. వై. వి. (కుమ్మరి కుండలులోనగునవి కాల్చుట కేర్పఱచిన) కొవు, ఆవాపము.

ఆవరణము. సం. వి. అ. న. ఆచ్ఛాదనము, మాఁత. (సప్తావరణములు.—పృథివ్యప్తేజోవాయ్వాకాశాహంకారమహత్తత్వములు. ప్రకృతితోడఁ గూడ అష్టావరణములగు.)

ఆవరించే. సం. స. క్రి. చుట్టుకొను.

ఆవర్జనము. సం. వి. అ. న. ఆకర్షణము.

ఆవర్జా. హిం. వి. దినచర్య, ప్రతిదినపులెక్క.

ఆవర్తనము. సం. వి. అ. న. 1. మరలుట; 2. పాఠమయొక్కవల్లె.

ఆవర్తనీయము. సం. విణ. (అ. ఆ. అ.) 1. మరలఁదగినది; 2. ఎల్లింపఁదగినది.
ఆవర్తము. సం. వి. అ. పుం. 1. గజ్జుపుసుడి; 2. నీటిసుడి; 3. మరలుట; . పాఠముయొక్క వల్లె.
ఆవర్తించే. సం. స. క్రి. పాఠమును వల్లించు.
ఆవర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. మరలినది; 2. వల్లింపఁబడినది.
ఆవల. దే. వి. (ఆ+వలను.) 1. అప్రక్క; 2. పిమ్మట.
ఆవలి. ఉభ. దే. వి. ఉపద్రవము. "సీ. మురహాయ గ్రీవాంత్రమాలఘే నావలినావలిదలఁగఁజేకాకుపఱచె." ఉ, హరి. ర, ఆ.—సం. ఇ. స్త్రీ. పఙ్క్తి.
ఆవశ్యకము. సం. వి. అ. న. అక్కఱ. విణ. అక్కఱైనది.
ఆవసితము. సం. విణ. (అ. ఆ. అ.) నుజ్జేచినది. (ధాన్యము.)
ఆవహము. సం. విణ. (అ. ఆ. అ.) కలిగించునది.
ఆవహిల్లు. సం. అ. క్రి. కలుగు. (ప్రే. ఆవహించు.)
ఆవళి. దే. వి. ఆవడియొక్క రూపాంతరము. "అత్యలఘుతరంగసంపదలకావళులావళులు." చమ. ౧, ఆ.
ఆవాపకము. సం. వి. అ. పుం. ఆఁడువానిచేతిమట్టిగాజు, సూడిగము.
ఆవాపము. సం. వి. అ. పుం. 1. పాదు; 2. విత్తుట; 3. ఆవము; 4. పరరాష్ట్రచింతన. (స్వరాష్ట్రచింతన తంత్రమనఁబడును.)
ఆవాయకము. సం. వి. అ. పుం. ఆవాపకము.
ఆవాలము. సం. వి. అ. న. ఆలవాలము, పాదు.
ఆవాసము. సం. వి. అ. పుం. సదనము, ఇల్లు.
ఆవాహనము. సం. వి. అ. న. ఆహ్వానము, పిలుపు.
ఆవాహితము. సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడినది.
ఆవి. దే. వి. 1. శ్వాసము; "గీ. ఆసుయోధనుముక్కునావిగలుగఁ, బుడమినీక్రీఁడు." భార. ఉద్యో. 3, ఆ.—2. తాపము. మ. "విహరించుక్ మలయానిలంబచటఁదావింజిల్కి నెమ్మేనియా, విహరించుంబికనాదముల్ చెవికిఁగావించుంజవుల్ పోదమా." విజ. ౨, ఆ.
ఆవించే. దే. స. క్రి. వాసెనమీఁదఁబెట్టి ఆవిరితోఁబక్వముచేయు. "వ. కీచకతండులంబులంబిండిగొట్టికొట్రఁబోసియుప్పిగొప్పలుగాఁజేసి యావించిన కుడుములబానలు." కాశీ. 3, ఆ.

ఆవిగ్నము. సం. వి. అ. పుం. కలివి? విణ. ఆవేగమునొందినది.
ఆవిధము. సం. వి. అ. పుం. తొలిచెడుసాధనము.
ఆవిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కఁగా తొలువఁబడినది; 2. వంకరయినది.
ఆవిరి. దే. వి. ఊష్మము.
ఆవిరిల్లు. దే. అ. క్రి. చెమర్చు.
ఆవిర్భవించే. సం. అ. క్రి. ప్రభవించు, పుట్టు.
ఆవిర్భావము. సం. వి. అ. పుం. ప్రభవము, పుట్టుక
ఆవిర్భూతము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రభూతము, పుట్టినది.
ఆవిలము. సం. విణ. (అ. ఆ. అ.) కలఁకఁబాఱినది, కలుషము.
ఆవిలి. దే. వి. మాంత్రికుఁడు ఉపయోగించెడు కాచపాత్రవిశేషము.
ఆవిష్కరణము. సం. వి. అ. న. ప్రకటనము, వెల్లడి.
ఆవిష్కరించే. సం. స. క్రి. ప్రకటించు, వెలయించు.
ఆవిష్కృతము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రకటింపఁబడినది, వెలయింపఁబడినది.
ఆవిష్కృతి. సం. వి. ఇ. స్త్రీ. ఆవిష్కరణము.
ఆవిష్ఠియ. సం. వి. ఆ. స్త్రీ.——పై.——
ఆవిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆవేశముకొన్నది; 2. చొచ్చినది.
ఆవు. దే. వి. గోవు. (వృత్తియందు అంత్యవర్ణలోపము వికల్పముగనగు. ఆఁగదుపు, ఆఁబడ్డ, ఆఁబెయ్య, ఆదూడ. మొ.)
ఆవుకుఁడు. సం. వి. అ. పుం. (నాట్యపరిభాషయందు) తండ్రి.
ఆవుత్తుఁడు. సం. వి. అ. పుం. (నాట్యపరిభాషయందు) బావ.
ఆవురు. దే. వి. రోదనార్తధ్వనులయందగు ధ్వన్యనుకరణము. "ఉ. దేవుఁడొవానియోయనిమదిందలపోఁతలునాకికానినిక్, వేవురువేయిఁదందములనిందయొనర్చెదరిప్పుమాఁగయక్, పావులనోరునీయెడమపాదతలంబునఁదన్నినట్లుగా, నీవొకయింతయావురని యేడ్వఁగదవ్వ కుమారరత్నమా." పర. ౨, ఆ.
ఆవులించే. దే. అ. క్రి. ఆవులింతవిడుచు, జృంభించు.
ఆవులింత. దే. వి. ఆవులించుట, జృంభము.

ఆవృతము. సం. విణ. (అ. ఆ. అ.) వలయితము, చుట్టుకొనఁబడినది.

ఆవృత్తము. సం. విణ. (అ. ఆ. అ.) తిరుగుడు పడినది.

ఆవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. తడవ; 2. తిరుగుడు; 3. వల్లె.

ఆవృత్తు. సం. వి. త్. స్త్రీ, న. అనుక్రమము, సొరిది.

ఆవేగము. సం. వి. అ. పుం. (ఇష్టానిష్టప్రాప్తిచేఁ గలుగు) తొట్రుపాటు.

ఆవేగి. సం. వి. ఈ. స్త్రీ. బొద్దికూర.

ఆవేదకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తెలిపెడువాఁడు.

ఆవేదనము. సం. వి. అ. న. తెలుపుట.

ఆవేదించు. సం. స. క్రి. తెలుపు.

ఆవేదితము. సం. విణ. (అ. ఆ. అ.) తెలుపఁబడినది.

ఆవేశనము. సం. వి. అ. న. 1. పట్టడ; 2. ప్రవేశము; 3. ఒళ్లెఱుఁగమి.

ఆవేశము. సం. వి. అ. పుం. 1. ఒళ్లెఱుఁగమి. సుమాళము; 2. వేగిరపాటు.

ఆవేశించు. సం. అ. క్రి. ప్రవేశించు, చొచ్చు.

ఆవేశికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అతిథి, విందు.

ఆవేష్టకము. సం. వి. అ. పుం. ముండ్లకంచె.

ఆశ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆస; 2. దిక్కు. అ. పుం. ము. 1. అగ్ని; 2. వ్యాప్తి.

ఆశంసనము. సం. వి. అ. న. కోరుట.

ఆశంసిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) కోరువాఁడు.

ఆశంసితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడినది.

ఆశంసువు. సం. విణ. ఉ. ఆశంసిత.

ఆశపడు. మి. అ. క్రి. అపేక్షపడు.

ఆశయము. సం. వి. అ. పుం. 1. అభిప్రాయము; 2. ఆధారము; 3. మనస్సు.

ఆశయిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) తినిపించువాఁడు.

ఆశరుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని; 2. రాక్షసుఁడు.

ఆశాబంధము. సం. వి. అ. పుం. 1. ఊఱట; 2. సాలెపట్టు.

ఆశాసనము. సం. వి. అ. న. ఆశీర్వాదము.

ఆశాసించు. సం. స. క్రి. ఆశీర్వదించు.

ఆశాస్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆశీర్వదింపఁదగినది; 2. ప్రార్థింపఁదగినది.

ఆశి. సం. వి. ఈ. స్త్రీ. పాముయొక్క కోఱ.

ఆశించు. సం. స. క్రి. అపేక్షించు, ఆసించు.

ఆశితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తినఁబడినది; 2. అంతకుముందు ఆవులను మేపినది. (పొలము.)

ఆశీర్వదించు. సం. స. క్రి. దీవించు.

ఆశీర్వాదము. సం. వి. అ. పుం. దీవన.

ఆశీవిషము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

ఆశీస్సు. సం. వి. స్. స్త్రీ. 1. హితముకోరుట; 2. పాముయొక్క కోఱ.

ఆశుగము. సం. వి. అ. పుం. 1. బాణము; 2. గాలి.

ఆశువు. సం. వి. ఉ. పుం. ఎఱ్ఱజిలమువడ్లు. క్రి. విణ. న. వేగ. విణ. వేగముగలది.

ఆశుశుక్షణి. సం. వి. ఇ. పుం. అగ్ని, వహ్ని, నిప్పు.

ఆశౌచము. సం. వి. అ. న. అశుచిత్వము, అంటు.

ఆశ్చర్యము. సం. వి. అ. న. అచ్చెరువు. విణ. అచ్చెరువైనది.

ఆశ్రమము. సం. వి. అ. పుం, న. 1. పర్ణశాల; 2. బ్రహ్మచర్యాది; (ఇవి నాలుగు. — బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము.) 3. మఠము; 4. అడవి.

ఆశ్రయము. సం. వి. అ. పుం. 1. అండ; 2. బలవంతునాశ్రయించుట; (చూ. గుణము.) 3. ఇల్లు.

ఆశ్రయాశుఁడు. సం. వి. అ. పుం. అగ్ని. విణ. ప్రాపుచెఱచువాఁడు.

ఆశ్రయించు. సం. స. క్రి. ఆశ్రయముచేయు, అండగొను.

ఆశ్రవము. సం. వి. అ. పుం. 1. అంగీకారము; 2. క్లేశము.

ఆశ్రవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మాటదాఁటనివాఁడు. వినయముగలవాఁడు. (అనికొందఱు.)

ఆశ్రి. సం. వి. ఇ. స్త్రీ. కత్తివాదర.

ఆశ్రితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్రయింపఁబడినది.

ఆశ్రుతము. సం. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది, సమాహితము.

ఆశ్లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ఆలింగితము, కవుఁగిలింపఁబడినది.

ఆశ్లేషము. సం. వి. అ. పుం. 1. ఆలింగనము; 2. నక్షత్రవిశేషము.

ఆశ్లేషించు. సం. స. క్రి. కవుఁగిలించు.

ఆశ్వత్థము. సం. వి. అ. న. రావిపండు.

ఆశ్వము. సం. వి. అ. న. గుఱ్ఱములగుంపు, ఆశ్వీయము.

ఆశ్వయుజము. సం. వి. అ. పుం. ఒకమాసము.

ఆశ్వసించే. సం. స. క్రి. ఆశ్వాసించు, ఊఱడించు.

ఆశ్వసితము. సం. విణ. (అ. ఆ. అ.) ఊఱడింపఁబడినది.

ఆశ్వాసము. సం. వి. అ. పుం. 1. ఊఱట; 2. ఆఖ్యాయికపరిచ్ఛేదము; 3. పరిచ్ఛేదము.

ఆశ్వాసించే. సం. స. క్రి. ఆశ్వసించు.

ఆశ్వాసితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్వసితము.

ఆశ్వికుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపురౌతు.

ఆశ్వినము. సం. వి. అ. పుం. ఆశ్వయుజమాసము.

ఆశ్వినేయులు. సం. వి. అ. పుం. ద్వి. అశ్వులు.

ఆశ్వీనము. సం. విణ. (అ. ఆ. అ.) గుఱ్ఱము ఒకదినము నడవఁదగినది. (త్రో.వ.)

ఆశ్వీయము. సం. వి. అ. న. ఆశ్వము.

ఆషాఢము. సం. వి. అ. పుం. 1. ఒకమాసము; 2. బ్రహ్మచారిపట్టుకొనెడుమోదుగుకోల; 3. మలయపర్వతము.

ఆషూర్ఖానా. హిం. వి. సత్రము

ఆస. వై. వి. ఇచ్ఛ, అపేక్ష.

ఆసంగము. సం. వి. అ. పుం. 1. ఆశ్రయము; 2. ఆసక్తి.

ఆసకప్పెరగాఁడు. ద్వ. వి. పక్షివిశేషము.

ఆసక్తి. సం. వి. ఇ. స్త్రీ. అపేక్ష, ఆస.

ఆసక్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆసగొన్నవాఁడు.

ఆసచేయు. వై. స. క్రి. ఆశించు. "ఇంద్రపదంబుకోరఁడుదిగీశులరాజ్యములాసచేయఁడు." వి, పు. ౨, ఆ.

ఆసత్తి. ఉభ. వై. వి. ఆశ. సం. ఇ. స్త్రీ. 1. లాభము; 2. సంగమము.

ఆసన. సం. వి. ఆ. స్త్రీ. కూర్చుండుట. అ. న. ము. 1. పీఁట; 2. స్వస్తికాది; (స్వస్తికాసనము, గోముఖాసనము, బద్ధాసనము, పద్మాసనము, వీరాసనము, సింహాసనము, భద్రాసనము, ముక్తాసనము. (దీనికి సిద్ధాసనమని, వజ్రాసనమని, గుప్తాసనమనియు నామాంతరములు గలవు.) మయూరాసనము. మొ.) 3. బలాఢ్యాపేక్షచేదండెత్తిపోక నిలుచుట; (చూ. గుణము.) (ఇది పంచవిధము.—సంధాయాసనము, ప్రసంగాసనము విగృహ్యాసనము, సంభూయాసనము, ఉపేక్ష్యాసనము. వీనికర్థము యానశబ్దముకడవ్రాసినట్లెఱుంగునది.) 4. ఏనుఁగుమూఁపు. పుం. వేఁగిసి.

ఆసన్నము. సం. వి. అ. న. దాపు. విణ. దాపైనది.

ఆసపడు. వై. అ. క్రి. అపేక్షపడు.

ఆసపాటు. వై. వి. అపేక్షపడుట.

ఆసరా. వై. వి. ప్రాపు, ఆశ్రయము.

ఆసవము. సం. వి. అ. పుం. 1. పక్వముకాని చెఱకురసమునఁజేసినకల్లు; చెఱకురసమునఁజేసినకల్లు. (అనికొందఱు.) 2. కల్లుతేట; 3. పూఁదేనె.

ఆసాదనము. సం. వి. అ. న. ప్రాప్తి, పొందు.

ఆసాది. దే. వి. మాదిగ. "సీ. ఆసాదిగోసంగిమాదిగగూబరియన మాతంగుఁడగు." ఆం, భా. ద్వ. కూ.

ఆసాదించే. సం. స. క్రి. ప్రాపించు, పొందు.

ఆసాదితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాప్తము, పొందఁబడినది.

ఆసాద్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాప్యము, పొందఁదగినది.

ఆసాను. హిం. వి. ఆధారము.

ఆసారము. సం. వి. అ. పుం. 1. జడివాన; ఐడిగలవాన. (అనికొందఱు.) 2. మిత్రబలము; 3. అంతట సేన వ్యాపించుట.

ఆసించే. వై. స. క్రి. అపేక్షించు.

ఆసికుఁడు. సం. వి. అ. పుం. ఖడ్గాయుధుఁడు.

ఆసితము. సం. వి. అ. న. ఉనికిపట్టు. విణ. కూర్చుండినది.

ఆసిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది; 2. కట్టాయితమయినది.

ఆసీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కూర్చున్నవాఁడు.

ఆసుగ్రోవి. దే. వి. (ఆసు+గ్రోవి.) (సాలెవాఁడు ఆసుపోయునపుడు) నూలుచొప్పించెడుగ్రోవి.

ఆసుమ్రాను. దే. వి. సాలెవాని ఒకకొలముట్టు. (నూలుపోఁగువాటింపుటకై వరుసకు మూఁడునంతునఁగాని అయిదునంతునఁగాని నాలుగైదువరుసలుగా మొలలుగూర్చిన కొయ్యచట్టము.)

ఆసురము. సం. వి. అ. పుం. ధనమిచ్చికన్యకనుదీసి చేసికొనెడియొకవివాహము.(చూ. వివాహము.)

ఆసురి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణిక, నల్లావాలు.

ఆసురీణము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లావాలుపండునది. (పొలము.)

ఆసురుఁడు. సం. వి. అ. పుం. నిరృతి, మూలచేఁడు.
ఆసువోయు. దే. స. క్రి. (ఆసు+పోయు.) (ఆసు త్రాని మొలలకునూలు) పోఁగునాటించు.
ఆసేకము. సం. వి. అ. పుం. చల్లుట.
ఆసేచనకము. సం. విశే. (అ. ఆ. అ.) ఎంతచూచినను తనివితీఱనిది.
ఆసేచనము. సం. వి. అ. న. చల్లుట. విశే. కోరఁబడినది.
ఆసేధము. సం. వి. అ. పుం. నిరోధము, అడ్డగింత.
ఆసేధించు. సం. స. క్రి. నిరోధించు, అడ్డగించు.
ఆసేధ్యము. సం. విశే. (అ.ఆ.అ.) అడ్డగింపఁదగినది.
ఆస్కందనము. సం. వి. అ. న. 1. యుద్ధము; 2. ఇంకుట; 3. తిరస్కారము.
ఆస్కందితము. సం. వి. అ. న అతివేగమును అతి మందమునుగాక నడితరముగాఁబాఱెడి యొక యశ్వధార, (చూ. ధార.) రవగాలు.
ఆస్తరణము. సం. వి. అ. న. 1. ఆసనము; 2. ఎఱ్ఱకంబళి; 3. ఏనుఁగుమీఁదపఱచెడి యెఱ్ఱకంబళి; 4. పఱపు.
ఆస్తరము. సం. వి. అ. పుం. 1. పఱపు; 2. ఆసనము; 3. ఎఱ్ఱకంబళి.
ఆస్తి. దే. వి. కూడఁబెట్టినధనము.
ఆస్తికాఁడు. దే. విశే ధనవంతుఁడు. (చూ. అచ్చుకుప్ప.)
ఆస్తికుఁడు. సం. వి. అ. పుం. భగవంతుఁడున్నాఁడని నమ్మువాఁడు. విశే. శ్రద్ధగలవాఁడు.
ఆస్తిక్యము. సం. వి. అ. న. ఆస్తికునిభావము.
ఆస్తీర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) పఱవఁబడినది.
ఆస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆస్థానము; 2. ప్రయత్నము.
ఆస్థానము. సం. వి. అ. న. 1. సభ; 2. రాజసభ.
ఆస్థాని. సం. వి. ఈ. స్త్రీ.——పై.——
ఆస్పత్రి. ఆం. వి. వైద్యశాల, (రూ. ఆస్పిటాలు.)
ఆస్పదము. సం. వి. అ. న. 1. చోటు; 2. పని.
ఆస్ఫాలనము. సం. వి. అ. న. చఱపు. (రూ. ఆస్ఫాలము. పుం.)
ఆస్ఫాలించు. సం. స. క్రి. ఆస్ఫోటించు, చఱచు.
ఆస్ఫాలితము. సం. విశే. (అ. ఆ. అ.) చఱవఁబడినది.
ఆస్ఫోట. సం. వి. ఆ. స్త్రీ. 1. అడవిమల్లె†; 2. దంటెన†. అ. పుం. ము. జిల్లేడు†.

ఆస్ఫోటనము. సం. వి. అ. న. 1. చఱపు; 2. పోటు; 3. చీలిక.
ఆస్ఫోటని. సం. వి. ఈ. స్త్రీ. రత్నములకు బెజ్జము వేసెడుసూవి, పిడిసాన.
ఆస్ఫోటించు. సం. స. క్రి. 1. చఱచు; "క. మాటకిమనపైకఱుములు, చాటుచు వేకోటులద్రిచయములుగోలుననా, స్ఫోటించి నేలఁగాలం, దాటించుచునున్నవాఁడు పంభుఁడుకంటే." రా. యు, కాం.—2. పొడుచు; 3. చీల్చు.
ఆస్ఫోటితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. చఱవఁబడినది, 2. పొడువఁబడినది; 3. చీల్పఁబడినది.
ఆస్య. సం. వి. ఆ. స్త్రీ. ఉనికి. కూర్చుండుట. (అనికొందఱు.) అ. న. ము. 1. ముఖము; 2. నోరు.
ఆస్రము. సం. వి. అ. న. 1. కన్నీరు; 2. నెత్తురు. పుం. వెండ్రుక.
ఆస్రవము. సం. వి. అ. పుం. క్లేశము, అలసట.
ఆస్వదనము. సం. వి. అ. న. 1. అనుభవించుట; 2. చవిచూచుట.
ఆస్వదించు. సం. స. క్రి. 1. అనుభవించు; 2. చవిచూచు. "అబావితేటనీరాస్వదించిన." కాశీ. ౬, ఆ.
ఆస్వాదనము. సం. వి. అ. న. ఆస్వదనము.
ఆస్వాదించు. సం. స. క్రి. ఆస్వదించు.
ఆస్వాదితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. అనుభవింపఁబడినది; 2. చవిచూడఁబడినది.
ఆహకము. ఉభ. దే. వి. కుదువ. "స్వ. ఆహకంబులుపెట్టియువిదక్కు మితులు, సాహసంబునఁబల్కి సాక్షులఁబెట్టి." హరిశ్చ. ౨, భా. (ఆయకము అనునది హకారమన్యకముగా నిట్లీగ్రంథమునందు కనఁబడుచున్నది.) — సం. అ. పుం. ముక్కునఁగలుగు రోగము.
ఆహతము. సం. వి. అ. పుం. తప్పెట. విశే. 1. కలుగనేరనిది; (గొడ్రాలికొడుకుచూచుచున్నాఁడు. లోనగుమాట.) 2. కొట్టఁబడినది; 3. క్రొత్తది; (వస్త్రము.) 4. ప్రాఁతది; (వస్త్రము.) 5. రెట్టింపఁబడినది.
ఆహతలక్షణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) గుణములచేతఁ బ్రసిద్ధిఁజెందినవాఁడు, కృతలక్షణుఁడు.
ఆహరించు. సం. స. క్రి. 1. అపహరించు; "నేఁడల్లపమందభూషణవితానమునర్థమునాహరించి"

షో. ర, ఆ.—2. ఆకర్షించు; "విజ్ఞానమునఁజేసి విషయాదివలన నెమ్మనమాహరించి." (ఇక్కడ ఆహరించి=మరలించియనుట.) ఆము. 3, ఆ.—3. ఆరగించు. "ఎ, గీ. బ్రహ్మచర్యమునకుఁబరమాయుపవాస, ములకుఁజిత్తశుద్ధిఫలజలంబు, లాహరించియునికికాధిరాజ్యముపుత్ర, భక్షితకు దివంబుఫలములధిప." భార. అను. ౧, ఆ.

ఆహర్త. సం. విశ. (ఋ. ఈ. ఋ.) ఆహరించువాఁడు.

ఆహవనము. సం. వి. అ. న. యజ్ఞము, వ్రేలిమి.

ఆహవనీయము. సం. వి. అ పుం. ఒక శ్రౌతాగ్ని. (చూ. అగ్ని) విశ. యజ్ఞమునబలియియ్యయోగ్యమైనది.

ఆహవము. సం. వి. అ. పుం. 1. యుద్ధము; 2. పిలుపు; 3. యజ్ఞము.

ఆహా. వై. అవ్య. ఔరా. "ఆహాపుట్టెడులాఁతిచూపటుకు." భార. శల్య. ౨, ఆ.

ఆహారము. సం. వి. అ. పుం. 1. భోజనము; 2. వంటకము; 3. అపహరణము.

ఆహారించే. సం. స. క్రి. ఆరగించు. "సీ. గ్రహణవేళలయందు రాహువాహారించితృప్తిమైగట్టునఁద్రేఁచెనేని." నై. ౨, ఆ.

ఆహార్యము. సం. వి. అ. పుం. హారాదిభూషణములచేఁగలిగెడి అభినయవిశేషము. (చూ. అభినయము.) విశ. తెచ్చుకోఁదగినది.

ఆహావము. సం. వి. అ. పుం. 1. పశువులు నీరు త్రావుటకై నూతియొద్ద ఏర్పఱచిన తొట్టి; 2. యుద్ధము.

ఆహికము. సం. వి. అ. పుం. 1. విడిచివిడిచి వంతు ప్రకారమువచ్చెడు జ్వరము; 2. సుషిరవాద్య విశేషము.

ఆహితము. సం. విశ. (అ. ఆ. అ.) 1. ఉంచఁబడినది; 2. చేయఁబడినది.

ఆహితాగ్ని. సం. వి. ఇ. పుం. అగ్నిహోత్రము నుంచుకొనియుండువాఁడు.

ఆహుతము. సం. విశ. (అ. ఆ. అ.) వేల్వఁబడినది.

ఆహుతి. సం. వి. ఇ. స్త్రీ. అగ్నియందు వేల్చుట.

ఆహేయము. సం. విశ. (అ. ఆ. అ.) పాముది. (ఎముక, విషము. మొ.)

ఆహేరువు. సం. వి. ఉ. స్త్రీ. పిల్లపీఁచర?.

ఆహోపురుషిక. సం. వి. ఆ. స్త్రీ. అహోపురుషిక.

ఆహ్నికము. సం. వి. అ. న. 1. పగలుచేయఁదగిన కర్మము; 2. ఆహారము; 3. ప్రకరణసమూహము. విశ. పగలుచేయఁదగినది.

ఆహ్లాదము. సం. వి. అ. పుం. సంతోషము, ఎలమి.

ఆహ్వా. సం. వి. ఆ. స్త్రీ. 1. పేరు; 2. పిలుపు.

ఆహ్వాయము. సం. వి. అ. పుం. అభిధానము, పేరు.

ఆహ్వానము. సం. వి. అ. న. హూతి, పిలుపు.

ఆళి. సం. వి. ఇ. స్త్రీ. 1. పఙ్క్తి; 2. చెలికత్తె; 3. అడ్డకట్ట. న్. పుం. తేలు. విశ. ఇ. నిర్మలమయిన మనసుగలది.

ఆళిందము. సం. వి. అ. పుం. అళిందము.

ఆళుగ. దే. వి. (చూ.) (రూ.) ఆళువ.

ఆళువ. దే. వి. ముత్తెపుఁజిప్పలవంటి ముండ్లచేతఁ గప్పఁబడిన రొల్లయంగములుగల యొకవిధమైన పంది, శల్యకము. "ద్వి. కుందేలునుడుమునుగూర్మంబునేదుఁ, బందియాళువయునుభక్ష్యముల్ గాని, పంచనఖంబనిష్లవగంబుఁదినరు." సం. "శల్యకశ్శ్వావిధోగోధాశశకూర్మశ్చపంచమః." రా. కిష్కి౦, కాం. (కొందఱు దీనిని నఖమృగమందురు.)

ఆళువరి. దే. వి. అలంగము, (రూ. ఆడువరి.)

ఆళువారు. దే. వి. హరిభక్తుఁడు. "గీ. అనినమాటలు వలుకనళికియయ్యాళువా, రియ్యకొనియొఁబోవ." ఆము. ౨, ఆ.

ఆళ్లకోస. దే. వి. ఒకదినుసుకాకి.

ఆళ్లు. దే. వి. బ. (అరుగ+లు.) ధాన్యవిశేషము, కోద్రవము.

ఆళ్వారు. దే. వి. ఆళువారుయొక్కరూపాంతరము. "శా. అంచత్ప్రేమవశంవదుండగుచు నాయాళ్వారిఁజేరంగర, మ్మంచుంబిల్చిమురారి." పర. ర, ఆ.

ఇ.

ఇ. ఒకయక్షరము.

ఇన్స్పెక్టరు. ఆం. వి. పైవిచారణచేయువాఁడు.

ఇంక. దే. అ. క్రి. ఇట్టు, శోషిల్లు.

ఇంకుడు. దే. వి. ఇంకుట. విశ. 1. ఇంకినది; 2. ఎండినది. "సీ. ఇంకుడుచన్నులువంకచేతులుఁగడు వలమైనగానుగవంటినడుము." హరిశ్చ. ర, ఆ.

ఇంగము. సం. వి. అ. పుం. 1. అభిప్రాయము; 2. ఆశ్చర్యము; 3. తెలివి. విశ. తిరుగునది.

ఇంగలము. వై. వి. నిప్పు. "క. వంగడపు వెదురుఁ గోపపు, టింగలమున నేర్చికనినయాసిరి." పాండు. ౫, ఆ.

ఇంగాలము. ప్రా. వి. అ. పుం. బొగ్గు.

ఇంగితము. సం. వి. అ. న. 1. అభిప్రాయము; 2. బొమముడిలోనగువికారము.

ఇంగిలము. వై. వి. ఇంగలము. "గీ. కెరలునా కొని తూపుటింగిలమునందు." అచ్చ. సుం, కాం.

ఇంగిలాయి. దే. వి. మత్స్యవిశేషము.

ఇంగిలికము. వై. వి. రాగద్రవ్యవిశేషము, హింగుళము. "గీ. ప్రాగ్దిశాకాంతనిండుగర్భంబునందు, సూర్యుఁ డుదయింపఁబొద్దులుచొచ్చియుండ, మొదలఁదీండ్రించునేత్రకొమ్ములక యెండ, నింగియింగిలికానవభ్యంగమార్చె." కాశీ. ౧, ఆ.

ఇంగిలీకము. వై. వి. ఇంగిలికముయొక్క రూపాంతరము. "సీ. తరుణాంగుళీచ్ఛాయ దంతపుసరకట్టు లింగిలీకపువింతరంగులీన." స్వా. ౧, ఆ.

ఇంగుది. సం. వి. ఈ. స్త్రీ. గారకి.

ఇంగువ. వై. వి. కూరలు మొదలగువానికుపయోగపడువస్తువు, హింగువు.

ఇంచిమంచి. దే. వి. ఏ. రుచిగలభక్ష్యము. "గీ. తనకు ననుకూలయగునొక్క దాసితోడ, నాలిమిరియొనర్చికొనియించిమంచిపెట్టి." శుక. ౩, ఆ.

ఇంచు. యు. దే. అ. క్రి. 1. ఇంపగు; "క. నీ కర్ణములకునించునెట్లుకార్యవచనముల్." భార. ఉద్యో. ౨, ఆ.—2. మనోజ్ఞమగు. "ఎ, గీ. మెఱసితా మేటివెన్నెలమిన్న యించె." (హరిశ్చంద్రకథయందు—ఎలమిగానయించెననియు, నలకథయందు—మేటివెన్నెలమిన్న ఇంచెననియు భేదము.) హన. ౩, ఆ.—స. క్రి. కోరు. "క. పల్వలలక్ష్మ్యౌజ్జ్వల్యముగను, బులినమ్ములనించెలీల భూవరుఁడచటన్." (హరిశ్చంద్రకథయందు—నించెననియు, నలకథయందు — ఇంచెననియు భేదము.) హన. ౨, ఆ.—వై. వి. చెఱకు.

ఇంచుఁబోఁడి ద్వ. వి. (ఇంచు+బోఁడి.) 1. చెఱకు వలె మనోజ్ఞురాలగు ఆఁడుది; 2. ఆఁడుది; (చూ. అలరుఁబోఁడి.)

ఇంచుక. దే. అవ్య. కించిత్తు. (ఆమ్రేడితము నందు ఇంచించుక.)

ఇంచుపాలకడలి. ద్వ. వి. ఇక్షుసముద్రము.

ఇంచుమించు. ద్వ. వి. న్యూనాధిక్యము. "గీ. నలినలీలసంచునలినలిగావించు, నించుమించులాడు నించుమించు, లేమనగవుచూపులు." విజ. ౧, ఆ.

ఇంచువిలుకుఁడు. ద్వ. వి. మన్మథుఁడు, ఇక్షుధన్వుఁడు, (రూ. ఇంచువిల్తుఁడు.) (ఇంచువిలుకాఁడనియు.)

ఇంజేటి. దే. వి. ఒకదినుసుకందకి. (ఈఁజేటియొక్క రూపాంతరము.)

ఇంటరము. దే. వి. ఇఱుకు, సంకటము. "ఒంటరమింటరములువలుకుటుచితమే." భార. ఉద్యో. ౪, ఆ.

ఇంటికాఁపు. దే. వి. (ఇల్లు+కాఁపు.) గృహస్థుఁడు.

ఇంటిపట్టు. దే. వి. (ఇల్లు+పట్టు.) గృహస్థధర్మము. "సీ. పసుపునిగ్గులుదేఱుపాఁప జన్నిదమొప్పఁ బ్రమథాధిపతియింటిపట్టెతింగె." స్వా. ౧, ఆ.

ఇంటిపాప. దే. వి. (ఇల్లు+పాప.) వెలకుఁగొన్నదాసి.

ఇంటియాతఁడు. దే. వి. (ఇల్లు+అతఁడు.) పెనిమిటి, భర్త, (రూ. ఇంటాతఁడు.)

ఇంటిల్లిపాది. దే. అవ్య. (ఇల్లు+ఇల్లు+పాది.) కుటుంబమువారందఱు.

ఇంట్రపడు. ద్వ. అ. క్రి. (ఇంట్రము+పడు.) సంకటపడు. "గీ. కడఁగికల్పాదిగ్రమ్మఱఁగలుగఁజేయఁ, దనకపనిగాననట్లునొచ్చినజగముల, నోలిఁగంజోదరుండుని జోదరమున, నింట్రపడకుండఁగానిల్పె నెడములిచ్చి." హరి. ఉ. ౯, ఆ.

ఇంట్రము. దే. వి. ఇంటరముయొక్క రూపాంతరము. "గీ. ఎదురుగా నేగుదెంచుచో నింట్రమయ్యెఁ, బెండ్లియిరువంక చుట్టంపుఁబెద్దలకును." వై. ౬, ఆ.

ఇండె. దే. వి. 1. చీలిక, ఆస్ఫోటనము; 2. ఎముకకీలు.

ఇండెవాయు. దే. అ. క్రి. చీలు, ఆస్ఫోటితమగు.

ఇంత. ద్వ. స. (ఈ+అంత.) 1. ఈకొలఁది; "ఎ, గీ. నీయోగవిభవమింతయంతని పొగడనే నెంతవాన." కళా. ౨, ఆ.—2. ఇదియంతయు. "క. ఏనూరక యుండుదుఁదోడె, వ్వారికిఁబోనింతనిక్కువంబెబ్బంగిన్." భార. ఉద్యో. ౧, ఆ. (శబ్దముకంటెఁ బరమైన ఆ శబ్దముయొక్క అకారమునకువలె ఈలోనగు శబ్దములకంటెఁ బరమైన అంతిలోనగు శబ్దములయొక్క అకార

మునకు లోపమని యెఱుంగునది. ఈకారము మొదలగువాని దీర్ఘమునకు హ్రస్వమగును.)("వ. సర్వలోకాభిగమ్యుండగునమ్మహానుభావునకుమన మభిగమ్యులమైతిమి. మనకింతకంటెను బెంపెయ్యది." ఇత్యాది స్థలములయందు ఇంతశబ్దము ఈయనుశబ్దముయొక్క అర్థము నిచ్చుచున్నది. "చ. కుంతియింతకున్, బడుగయిపాలలోఁ బడినబల్లివిధంబుననుండకుండునే." ఇక్కడ ఇంతకున్ అనఁగా ఇంతకాలమునకు అని యర్థము. చూ. అంత.)

ఇంతవట్టు. ద్వ. స. (ఇంత+పట్టు.) 1. ఇదియంతయు; "మ. జనకుండున్ గురుభీష్ములున్ దగినకర్జంబాప్తులైనీకుఁబ్రీతిసెతెంగించుతెఱంగుగాదు తమబుద్ధింబోయిసంధానమిట్లొనరం జేయక యున్నఁగృష్ణునకునిన్నొప్పించువారింతవట్టునిజంబు." భార. ఉద్యో. 3, ఆ.— 2. ఇంతమాత్రము. "చ. అతులితవిష్ణుశక్తిసముపాహితమూర్తివిక్రమ్ములెమ్ముసం, తతభుజశక్తినిట్టి యవధానమొనర్పఁగ నీవకానియీ, క్షితినొకరుండులేఁడధికకీర్తియుఁబుణ్యముఁజేరునిన్నునూర్జితగుణయింతవట్టుతగఁజేయుము కావుములోకమంతయున్." భార. ఆర. ౪, ఆ.

ఇంతి. వై. వి. ఆఁడుది, మగువ, వనిత.

ఇంతియ. ద్వ. స. (ఈ+అంతియ.) ఇంతమాత్రము. "మ. పెక్కండ్రకిం, తియకాలంబయియుండ నీమనముశాంతింబొందఁగానేర్చునే." భార. ఉద్యో. ౪, ఆ. (చూ. ఇంత.)

ఇంతే. ద్వ. స. ఇంతియయొక్కరూపాంతరము. (చూ. ఇంతే.)

ఇందనుక. ద్వ. ద్ర. (ఇంత+దనుక.) ఇందాఁక.

ఇందము. దే. స. క్రి. ని. ఇదిగో తీసికొనుము. "జడలోరత్నమిందమనుచునిచ్చి." రామా. ౬, ఆ. (దీనికి బహువచనము ఇందండి. మొ.)

ఇందఱు. ద్వ. స. (ఇంత+వారు.) ఇంతశబ్దమునకు మహన్మహత్వార్థక బహువచనరూపము, వీరందఱు. (ఈపురుషులందఱు. ఈస్త్రీలందఱు. ఈస్త్రీపురుషులందఱు.) 2. ఇంతసంఖ్యగలవారు.

ఇందాఁక. ద్వ. ద్ర. (ఇంత+దాఁక.) ఇంతపర్యంతము.

ఇంది. సం. వి. ఈ. స్త్రీ. ఇందిర, రమ, లక్ష్మి.

ఇందిందిరము. సం. వి. అ. పుం. భ్రమరము, తుమ్మెద.

ఇందిర. సం. వి. ఆ. స్త్రీ. రమ, లక్ష్మి.

ఇందీవరము. సం. వి. అ. న. 1. నల్లగలువ; 2. తామర.

ఇందీవరి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లపీఁచర!.

ఇందు. దే. అ. క్రి. 1. అడఁగు; "ఇందనియామ చేఁబోదలు నేనుఁగులు." య. ౪, ఆ.—2. ఇమూడు. ద్ర. ఇచ్చోట.

ఇందుఁడు. సం. వి. ఉ. పుం. చంద్రుఁడు, చందమామ.

ఇందుగు. దే. వి. చిల్ల, కతకము!. "ఎ, గీ. అందుగులు గేదఁగులుమబ్బులిందుగులును." అచ్చ. సుం. కాం. (దీనిగింజచేత నీళ్లు తేఱును.)

ఇందుప్పు. ద్వ. వి. (ఇందు+ఉప్పు.) సైంధవలవణము.

ఇందులకు. దే. ద్ర. 1. ఇచ్చోటికి; "ఇందులకిప్పు యిట్ మనుజులెన్నఁడువత్తురె." భార. ఆది. ౬, ఆ.—2. దీనికి. "వ. ఇందులకుఁబోందువడుప్రత్యుత్తరంబుల వీనింగెలంకిన బుద్ధి క్షోభంబుగా నింతకంటె నే మేమియబద్ధంబులు వినంబడు నె." అను. ౬, ఆ.

ఇందువారము. సం. వి. అ. పుం. సోమవారము.

ఇందువు. ఉభ. దే. వి. 1. చిల్లచెట్టు; "ఉ. ఇందువుగింజచేనుదకమెంతయు శీఘ్రముగం బ్రసన్నతన్, జెందువిధంబునన్." శివ. ఉ. ౨, ఆ.— 2. చిల్లగింజ. "సీ. రాగహీనతమనోగ్రంథిఁ ద్రెంపఁగ నీళ్లకలఁకనిందువుదొచి తేలుచుభంగి." వాసి. 3, ఆ.—సం. ఉ. పుం. పలమెత్తువెండి.

ఇంద్ర. సం. వి. ఆ. స్త్రీ. మరువము!. అ. పుం. ము. ఒక గ్రహయోగము.

ఇంద్రకీలము. సం. వి. అ. పుం. మందరపర్వతము.

ఇంద్రకోశము. సం. వి. అ. పుం. మంచె.

ఇంద్రగోపము. సం. వి. అ. పుం. ఆరుద్రపురుగు.

ఇంద్రజాలము. సం. వి. అ. పుం. కనుకట్టువిద్య.

ఇంద్రజాలికుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రజాలము చేయువాఁడు.

ఇంద్రతూలము. సం. వి. అ. న. దూదెప్రోవు.

ఇంద్రద్రువు. సం. వి. ఉ. పుం. ఏఱుమద్ది!.

ఇంద్రనీలము. సం. వి. అ. పుం. నీలమణి, నల్లరాయి.

ఇంద్రయవము. సం. వి. అ. న. కొడిసెకాయ.

ఇంద్రలుప్తకము. సం. వి. అ. న. బట్టతల.

ఇంద్రలుప్తకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) బట్టతలవాఁడు.

ఇంద్రవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఇల్లింద!.

ఇంద్రవారుణి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దపాఁపరఁ**?**.

ఇంద్రసురసము. సం. వి. అ. పుం. వావిలి**?**.

ఇంద్రాణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంద్రునిభార్య; 2. ఒక మాతృక; (చూ. మాతృక.) 3. వావిలి**?**.

ఇంద్రాయుధము. సం. వి. అ. న. మేఘములందు నానావర్ణమై ప్రతిఫలించుచు ధనురాకారముగాఁ గానఁబడెడి సూర్యకిరణము, రతనపువిల్లు.

ఇంద్రారి. సం. వి. ఇ. పుం. అసురుఁడు, వేల్పుదాయ.

ఇంద్రావరజుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

ఇంద్రియము. సం. వి. అ. న. 1. త్వగాది; (ఇవి పది.—త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము; (ఇవి జ్ఞానేంద్రియములు.) వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థము. (ఇవి కర్మేంద్రియములు.) మనస్సుతోడంగూడ ఏకాదశేంద్రియములనంబడు.) 2. రేతస్సు.

ఇంద్రియార్థము. సం. వి. అ. పుం. శబ్దాదివిషయము. (ఇవి యైదు.—శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము.)

ఇంద్రుఁడు. సం. వి. అ. పుం. 1. వేల్పుటేఁడు; 2. ఒక ఆదిత్యుఁడు; (చూ. ఆదిత్యుఁడు.) 3. అంతరాత్మ.

ఇంధనము. సం. వి. అ. న. 1. చిదుగు; 2. వంటచెఱకు.

ఇంపితము. దే. విశే. (ఇంపు+ఇతము.) ఇంపైనది. (ఇది పోరితమువంటిది.)

ఇంపు. దే. వి. 1. ఆనందము; "ఆయింపే పరబ్రహ్మము." స్వా. ౨, ఆ. 2. ఇచ్ఛ. "ఉ. ఓ నితంబిని సుగంధి పటాభరణాదికంబునీ, నెమ్మది కించెనోయనుడు నేడయినం బరికించితౌరనా, నెమ్మదియింపుగింపునని నీరజలోచనపల్కి వెండియుఁ౯." పర. 3, ఆ.—విశే. ఇష్టము. "క. అనిందితచరితము లెనుమ్ము నీమదికింపుల్." కళా. ౭. ఆ.

ఇంబు. దే. వి. ఇంపుయొక్క రూపాంతరము. "ఉ. ఇంబడరంగనియ్యకొనియె౯ రజనీచరుఁ డేమిభాగ్యమో, యంబుజనాభ." ప్రభా. ౧, ఆ.

ఇఁక. దే. క్రి. 1. ఇతఃపరము; 2. మఱియును. "ఇమ్మునీశ్వరుసామర్థ్యము నింకఁజెప్పెద." రా. అర. ౧, ఆ.

ఇఁగ. దే. క్రి. ఇఁకయొక్క రూపాంతరము.

ఇక్క. దే. వి. 1. స్థానము; "క. ఎయ్యదిసుఖములకు నిక్కయేర్పడఁజెపుమా." భార. అర. ౭, ఆ.—2. ఇల్లు.

ఇక్కట్టు. దే. వి. (ఇక్కు+కట్టు.) ఇక్కుపాటు, సంకటము. (ఇక్కు ఇఱుకుయొక్క మాఱురూపమని తెలియవలెను.)

ఇక్కడ. దే. వి. ఏ. (ఈ+కడ.) ఈచోటు. (చూ. అక్కడ.)

ఇక్కము. దే. వి. ఇఱుకటముయొక్క రూపాంతరము. "ఉ. ఎక్కడివాఁడవన్న కడునిక్కపుఁ గాఱడవింజరించెదు." ఉ, హరి. ౨, ఆ.

ఇక్కుపాటు. దే. వి. (ఇఱుకు+పాటు.) ఇక్కట్టు. "ద్వి. అక్కటా పుణ్యాత్ముఁడైననీకిట్టి, యిక్కుపాటునుగల్గె నేతండ్రియనుచు." రా. సుం, కాం.

ఇక్కువ. దే. వి. 1. ఉనికి; "ఎచ్చటఁగంటిరో విజయునిక్కువనిక్కువమానె." విజ. ౨, ఆ. "క. చక్కెరవిలుకాఁడొకఁడే, నొక్కఁడఁద ద్వైరులము వియోగవ్యథచే, నక్కడ నెపాలియుఁబోలియక, యిక్కువనిటవచ్చె నేనియిక్కడఁబోలియు౯." (ఇక్కువ౯—ఇక్కడ జీవముతోననియర్థము.) రామా. ౬, ఆ.—2. జాడ; "ద్వి. ఇటుచెల్లుమాటలయిక్కువలెఱిఁగి." రా. యు, కాం.—3. కళాస్థానము; "ఇక్కువలంటి." నీలా. 3, ఆ.—4. స్థానము. "క. దిక్కులనెల్లఁబోగడ్తకు, నెక్కినయక్కజపుఁగడిమి నేపారెడుమీ, రిక్కడనుండియు మీమీ, యిక్కువలకుఁజనుఁడు దానవేశ్వరులారా." రా. యు, కాం.

ఇక్షుగంధ. సం. వి. ఆ. స్త్రీ. 1. గొలిమిడి**?**; 2. తెల్లనేలగుమ్మడి**?**; 3. పల్లేరు**?**; 4. ఱెల్లు**?**.

ఇక్షుధన్వుఁడు. సం. వి. న్. పుం. మన్మథుఁడు, ఇంచువిల్తుఁడు.

ఇక్షునాళిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లచెఱకు**?**.

ఇక్షురము. సం. వి. అ. పుం. ములుగొలిమిడి**?**.

ఇక్షువణము. సం. వి. అ. న. చెఱకుతోఁట.

ఇక్షువు. సం. వి. ఉ. పుం. ఇంచు, చెఱకు**?**. (దీని భేదములు.—పుండ్రము, కాంతారము, శతపర్వము, బంగాళము, నేపాళము. మొ.)

ఇక్షుశాకటము. సం. వి. అ. న. చెఱకుపండెడు పొలము.

ఇక్షూదము. సం. వి. అ. పుం. చెఱకుసముద్రము.

ఇక్ష్వాకువు. సం. వి. ఉ. స్త్రీ. చేదుసొరకాయ. పుం. సూర్యవంశపురాజులలోనొకఁడు.

ఇగము. వై. వి. ఇవము, శైత్యము*.

ఇగిరించు. దే. అ. క్రి. 1. చిగిరించు; 2. ఎఱ్ఱనగు. "అకుమాఁడలిగిమొగమిగిరింపఁగ." య. 3, ఆ.

ఇగిరిక. దే. వి. హవిస్సు.

ఇగిలించు. దే. స. క్రి. పండ్లను వెలిపఱచు.

ఇగిలింత. దే. వి. ఇగిలించుట.

ఇగురుఁబోఁడి. దే.వి.స్త్రీ. 1. చిగురువలెమనోజ్ఞురాలగు ఆఁడుది; 2. ఆఁడుది. (చూ. అలరుఁబోఁడి.)

ఇగురు. దే. అ. క్రి. ఇంకు. వి. 1. చిగురు; 2. పండ్లచుట్టునుండుకండ.

ఇగురుకొను. దే. అ. క్రి. చిగిరించు, పల్లవించు.

ఇగురుచు. దే. అ. క్రి. చిగిరించు, (రూ. ఇగుర్చు.)

ఇగురొత్తు. దే.అ.క్రి. 1. చిగిరించు; 2. అనురక్తమగు. "వెడనవ్వునఁబ్రియుచిత్తంబిగురొత్తె." భార. అర. 2, ఆ.

ఇగులుచు. దే. స. క్రి. ఇగిలించు, (రూ. ఇగుల్చు.)

ఇగో. దే. ద్ర. ఇదిగోయొక్కరూపాంతరము. "వీఁడిగో గుఱ్ఱపుదొంగవచ్చె." జై. 3, ఆ.

ఇగ్గు. దే. అ. క్రి. వెనుకకొఱగు. (ఈగుయొక్క రూపాంతరము.) (ఇగ్గ్రమ్ముగ్గనీడ్చెను.) "ఉ. ఇగ్గెడువెన్కకుంబయికినీడ్చునఁబైఁటఁ దొలఁగఁ జేయఁగే, లొగ్గెడు." (ఇక్కడ ఒఱగుటమాత్రము అర్థము.) విజ. ౨, ఆ.

ఇగ్గులాట. దే. వి. ఇగ్గులాడుట.

ఇగ్గులాడు. దే. స. క్రి. వెనుకకీడ్చు. "చిరగతినిగ్గులాడకువెసిగ్గ." రస. 3, గుచ్ఛము.

ఇగ్రుచు. దే. అ. క్రి. ఇగురుచుయొక్కరూపాంతరము. "ఎ, గీ. ఇగ్రుచుకోర్కులఁదనడెందమివతళింప." కవిక. 3, ఆ.

ఇచ్చిపుచ్చుకోలు. దే. వి. ఇచ్చిపుచ్చుకొనుట.

ఇచేటు. దే. వి. ఏ. ఇచ్చోటుయొక్కరూపాంతరము.

ఇచోటు. దే. వి. ఏ.——పై.——

ఇచ్చ. వై. వి. 1. ఇచ్ఛ; 2. చిత్తము*; "అనితనమాటకియ్యకొనుచన్నరుపల్కులకిచ్చమెచ్చి." భార. మహా. ౧, ఆ. — 3. యదృచ్ఛ*. "క. ఎచ్చోటనున్నవాఁడతఁ, డిచ్చోటికిసేలరాఁడొ యిప్పుడనుడుఁదా, నచ్చటనంతర్హితుఁడై, యిచ్చఁజనియెఁదోఁచు నేటియెల్లిటిలోనఁ." భార. విరా. ౫, ఆ.—విశే. అభీష్టము*. "క. సన్నిధిఁబన్నగహారుఁడు, పెన్నిధిఁగనిపొంగుచున్న పే

దలక్రియన, య్యన్నాదమ్ములఁగనిమీ, కెన్నఁగనేవరములిచ్చుయిచ్చెదవానిఁ." ఉ, హరి. ౪, ఆ.

ఇచ్చకము. వై. వి. ప్రియవచనము*. విశే. ప్రియము*. "ఎట్లిచ్చకమయ్యెనీకునివి." కాశీ. ౨, ఆ.

ఇచ్చకుఁడు. వై. విశే. ఇచ్చకములాడువాఁడు*. "గీ. అప్పుడిచ్చకులగుచు బ్రాహ్మణులుకొందఱు." ఆము. ౪, ఆ.

ఇచ్చగించు. వై. స. క్రి. 1. ఇచ్ఛయించు; 2. అంగీకరించు*. "ఉ. నాతలపిచ్చగింపుమనినఁ బ్రభుఁడించుకయియ్యకోలునఁ." హరి. ఉ. 2, ఆ.

ఇచ్చగింత. వై. వి. ఇయ్యకోలు, అంగీకారము.

ఇచ్చగొండి. వై. విశే. ఇచ్చకములాడువాఁడు. "సీ. ఇచ్చగొండులకిచ్చియీయచ్చమల్లులకిచ్చివారకయుబ్బించువారికిచ్చి." విక్ర. 2, ఆ.

ఇచ్చేటు. దే.వి.ఏ. ఇచ్చోటుయొక్కరూపాంతరము.

ఇచ్చు. దే. స. క్రి. ఇడు, ఒసఁగు, దానముచేయు.

ఇచ్చోటు. దే. వి ఏ. (ఈ+చోటు.) ఈస్థానము. (రూ. ఇచోటు.)

ఇచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. కాంక్ష, వాంఛ, ఇచ్చ.

ఇచ్ఛావతి. సం. వి. ఈ. స్త్రీ. సంభోగము తక్క తక్కినవిషయములందు ఇచ్ఛగలస్త్రీ, కాముక.

ఇజాఫా. హిం. వి. వృద్ధి, ఎక్కువ.

ఇజారా. హిం. వి. గుత్త.

ఇజారు. హిం. వి. కాళ్లకు తొడిఁగికొను లాగు.

ఇజోకు. దే. వి. 1. శ్రమము; 2. సంకటము.

ఇజ్జలము. సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరు.

ఇజ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. పూజ; 2. ఈవి; 3. యజ్ఞము; 4. సంగమము; 5. కుంటెనకత్తె.

ఇజ్యుఁడు. సం.వి.అ. పుం. బృహస్పతి. విశే. గురువు.

ఇట. దే. వి. ఏ. ఇక్కడ. "వాఁడిటువచ్చువాఁడొ యేనందులకేగుదాననొ." భార. అర. ౨, ఆ. (చూ. అట.)—ద్ర. ఈవల.

ఇటఁబట్టి. దే. అవ్య. ఇదిమొదలుకొని. "క. దివముకాని యింక భువనంబులందిటఁ, బట్టిరాత్రిలేని యట్లుగాఁగఁ, జేసెనొక్కవిధి." భార. విరా. ౨, ఆ.

ఇటిక. వై. వి. బంకమట్టితోఁజేసి కాలవేసినఱాయి.

ఇటికపగడము. వై. వి. మట్టిపగడము, తిక్కణిక.

ఇటు. దే. అవ్య. ఇట్లు. "ఉ. ఊహాయొనర్పరోయతిశయోక్తులవర్ణనలందునిట్టియ, వ్యాహతిసెల్లునంచునొయిటాడితిరి." కళా. ౧, ఆ.

ఇటులు. దే. అవ్య.——పై.——

ఇటువంటి. దే. విత. ఇట్టి. "కాగాదిటువంటిపల్క-నక." కళా. 3, ఆ.

ఇటువలె. దే. క్రి. ఇట్లు. "ఇటువలెవెదకియు." రామా. ౬., ఆ. (చూ. అటమట.)

ఇట్చరము. సం. వి. అ. పుం. షండము, ఆఁబోతు.

ఇట్టలము. దే. విత. అగ్గలము, అధికము. "ఇట్టలవు రయంబునఁబోదివిడాసె." భార. విరా. 3, ఆ. "క. ఇట్టలముగఁదగిలినట్టి యెఱ్ఱులువోలెన్." స్వా. ౪, ఆ.

ఇట్టి. దే. విత. ఇటువంటి.

ఇట్టిఁడు. దే. విత. (ఇట్టి+వాఁడు.) ఇటువంటివాఁడు. "గీ. ఎఱుఁగమేమేవురము నతండిట్టిఁడగుట." భార. శాం. ౧, ఆ. (బ-ఇట్టిరు.)

ఇట్టిక. వై. వి. ఇటికతాయి.

ఇట్టు. దే. అవ్య. ఇట్లు.

ఇట్టులు. దే. అవ్య.——వై.——

ఇట్టువోలె. దే. క్రి.—వై.—"చ. ననుఁగనియొండు సత్వముమనంబునబెగ్గిలిడాయునప్పడి, ష్మునివరుఁడిట్టువోలెఁగృపమెుక్కలమై శరభంబుగాఁగఁజేయునొ." భార. శాం. 3, ఆ.

ఇట్లు. దే. అవ్య. 1. ఈప్రకారము; 2. ఇఁకమీఁదఁ జెప్పఁబోవు ప్రకారము. "ధర్మజునకు రోమశుండిట్లనియె."

ఇడ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకనాడి; (చూ. నాడి.) 2. నేల; 3. యజ్ఞమునందలి భక్షణపాత్రము; 4. బుధగ్రహముపెండ్లాము; 5. మాట; 6. ఆవు.

ఇడి. దే. వి. ఒకతూరియావిరిని ఒకతూరియెసటను వండినపిండిని తామరనూలిపోఁగంత సన్నముగా యంత్రమునఁబిండెడు భక్ష్యవిశేషము, సేవియ. "వ. బుడుకులఁనడుకులు నిడియుఁజలిమిడియును." కాశీ. ౭, ఆ.

ఇడికుడక. దే. వి. భక్ష్యవిశేషము. "వ. ఏలకికాయలువెన్నమెఱుంగులునిడికుడకలుసడికుడకలు." హంస. ౧, ఆ.

ఇడిక్కము. సం. వి. అ. పుం. ఏడకము, పొట్టేలు.

ఇడియు. దే. అ. క్రి. చీలు, భేదిల్లు. "సీ. మారుతాహతిరాలునారికేళఫలాళి నిడిసిజల్లించుపుండ్రేక్షురసము." పాండు. ౧, ఆ. "సీ. ఇదిచిల్కపోటులనిడియుదాడిమఫలంబులజాలురసము చాల్ పారలువాఁక." చంద్ర.

ఇడు. దే. స. క్రి. 1. ఇచ్చు; 2. ఉనుచు.

ఇడుగడ. దే. వి. 1. అసూయ; "చ. తడయకమెుక్కయున్న వినతాసుతునప్పుడుసూచియాత్మలో, నిడుగడసేయుచున్ గడుసహింపక." భార. ఆది. ౨, ఆ.—2. హీనత్వము. "చ. వెడలఁగనీకగొందినిడి వేయివిధంబుల భంగపెట్టుచున్, జడకలుకట్టనిచ్చినిజసంపదకుంజొరనీకనిచ్చలుం, గడియెుఁడుకూడువెట్టుచును గాసియెునర్చుచు నేలతెంకిమై, నిడుగడసేయఁగావలయు నీలువుమాలినఅంకుటాంద్రకున్." విజ్ఞా. ఆచా, కాం. (ఇది విచారింపఁదగినది.)

ఇడుపు. దే. వి. 1. చీలిక; "ఇడిసిన యిడుపుల యెడల." ఆము. ౬, ఆ. — 2. గోడయిరుపార్శ్వముల మీఁదిచోటు. "గీ. దారుననవీధి శీతాంశుధరునిరంతు, శౌరిగోపాలకామినీచౌర్యకేళి, కామరసభావములుమించి కానఁబడఁగఁ, దీర్చియిడుపులయందుఁజిత్రించినారు." నై.౭,ఆ.

ఇడుమ. దే. వి. 1. ఆపద; "గీ. మగువఁగోల్పోయి కడునిడుమలఁగలంగు." అచ్చ. సుం, కాం.— 2. అలసట, క్లేశము. "గీ. విప్రవరులుభోగములకువేడ్కసేయ, రిడుమలిహమునఁబడికాంతురెలమిఁబరము,నందుసుఖము." మార్క. ౪,ఆ.

ఇడుమపాటు. దే. వి. ఇడుమపడుట.

ఇడ్డెన. దే. వి. వాసెనకుడుము.

ఇతఁడు. దే. స. ఏ. ఈపూజ్యుఁడు. (ఈతఁడు యెుక్కరూపాంతరము.)

ఇతఃపరము. సం. క్రి. విత. అ. న. ఇఁకమీఁద.

ఇతకరి. వై. విత. హితమైనది. "వ. ఇతకరిమాటలమొత్తంబులవారలచిత్తంబులను గలంచె." భార. అను. ౧, ఆ.

ఇతము. ఉభ. వై. విత. హితము. "ఎ. గీ. పలుపలుకులేలయింకనాచెలులుగిలఁలు, నేగుదెంచివిఘ్నమెునర్తు రితమెఱుఁగక." (ఇతము—ఇతమైనకార్యమని యర్థము.) కళా. 3, ఆ.— సం. (అ. ఆ. అ.) 1. తలఁపఁబడినది; 2. పొందఁబడినది.

ఇతరుఁడు. సం. స. (అ. ఆ. అ.) అన్యుఁడు. విత. అధముఁడు.

ఇతరేతరము. సం. స. (అ. ఆ. అ.) పరస్పరము, ఒండొకటి.

ఇతవరి. వై. విత. (ఇతవు+అరి.) హితముచెప్పువాఁడు.

ఇతవు. వై. విశే. హితము. "క. పిత్రుపూజనమని యెవ్వరి, కితవుగఁజేయుదురుదీని నెటిఁగింపు శివా." భార. అను. ౫, ఆ.

ఇతవుఁడు. వై. విశే. హితుఁడు. "చ. ఇట్టివారిత వులుతండ్రికిఁ సుతుల కేమన నేర్తుము పెద్ద రాజులక." భార. ఉద్యో. ౪, ఆ.

ఇతికర్తవ్యత. సం. వి. ఆ. స్త్రీ. ఇట్లు చేయఁదగినదనుట.

ఇతిహాసము. సం. వి. అ. పుం. తొల్లిటికథ.

ఇత్తడి. వై. వి. ఒకలోహము, (చూ. లోహము.) (రూ. ఇత్తళి.)

ఇత్తిగ. ద్వ. వి. (ఇరు + తిగ.) పాచికలమీఁదిమూఁడుబొట్లజత, దుందుభి.

ఇత్త్రాలము. సం. వి. అ. న. కరబుజము ?.

ఇత్వరము. సం. వి. అ. పుం. ఇట్చరము, ఆఁబోతు.

ఇత్వరి. సం. వి. ఈ. స్త్రీ. అసతి, అంకుటాలు.

ఇత్వరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. దరిద్రుఁడు; 2. నీచుఁడు; 3. క్రూరకర్ముఁడు; 4. బాటసారి.

ఇది. దే. స. ఈ శబ్దమునకు అమహదర్థక ప్రథమైక వచనము, ఈయది. (ఈ యాఁడుది. ఈ పశ్వాది. ఈ జడవస్తువు.) (చూ. ఈ.)

ఇదిగో. దే. ద్ర. (ఇది+కొమ్ము.) చూపుటను తెలిపెడిని. (రూ. ఇదిగో. "క. పూఁబోఁడియొరసికొనిచనఁ, గాఁబయ్యెదయొడిసిపట్టఁ గనుఁగొంటె చెలీ, లేఁబొన్న నుబళిరాయిది, గోఁబురపాహ్వయము నిలుపుకొను సమయంబుక." కళా. ౧, ఆ.)

ఇద్దఱు. దే. స. రెండుశబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనాదేశము, ఇరువురు.

ఇద్ది. దే. స. ఇదియొక్కరూపాంతరము.

ఇద్దుగ. ద్వ. వి. (ఇరు+దుగ.) పాచికమీఁది రెండు బొట్లజత. "క. అత్తివంచిత్తిగదుగ్గ, సత్తాదచౌక వంచచావంచీరై, దిత్తిగయద్దుగబద్రలు, చిత్తంబు నఁదలఁచినట్లు చేతికిఁదెచ్చుక." ఉ. హరి. 3, ఆ.

ఇద్దుము. దే. వి. (ఇరు+తూము.) రెండుతూములు.

ఇద్ధము. సం. వి. అ. పుం. ప్రకాశము. విశే. 1. పరిశుద్ధము; 2. ప్రకాశితము.

ఇధ్మము. సం. వి. అ. న. 1. చిదుగు; 2. వంటచెఱుకు.

ఇనాం, ఈనాం. హిం. వి. బహుమతి, మాన్యము.

ఇని. ద్వ. స. ఏ. ఇన్నియొక్కరూపాంతరము.

ఇను. దే. స. వృత్తియందు హల్లుపరమగుచో రెంటికాదేశముగావచ్చునది. (ఇనుమడి, ఇనుమాఱు. మొ.)

ఇనుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. రాజు; 3. మగఁడు.

ఇనుకు. దే. వి. బొంతుచేతఁగప్పఁబడినయల్పధాన్యము. "ఎ, గీ. తుపయుక్తములగునల్పధాన్యములు చింకయినుకనఁదగుమహేశ." ఆం, భా. ద్వి. వై.

ఇనుమడి. దే. వి. (ఇను+మడుఁగు.) రెట్టి, ద్విగుణము.

ఇనుమడించు. దే. స. క్రి. రెట్టించు, ద్విగుణించు.

ఇనుమద్ది. దే. వి. (ఇనుము+మద్ది.) నల్లమద్ది, అశ్వకర్ణకము ?.

ఇనుమనుమఁడు. దే. వి. మనుమనికొడుకు, ప్రపౌత్రుఁడు.

ఇనుమిక్కిలి. దే. విశే. అత్యధికము.

ఇనుము. దే. వి. ఒకలోహము, (చూ. లోహము.) కాలాయసము.

ఇన్ని. ద్వ. స. ఏ. (ఇంతశబ్దమునకు అమహదర్థక బహువచనాదేశము.) 1. ఈసమస్తము; 2. ఇంత సంఖ్యకలవి.

ఇన్నూఱు. దే. స. (ఇరు+నూఱు.) రెండునూఱులు.

ఇమ్మడి. దే. వి. ఇనుమడియొక్కరూపాంతరము.

ఇమ్మడించు. దే. స. క్రి. ఇనుమడించుయొక్కరూపాంతరము.

ఇన్సాల్వెంటు. ఆం. వి. దివాలాతీయుట.

ఇపుడు. ద్వ. వి. ఏ. ఇప్పుడుయొక్కరూపాంతరము.

ఇపు. ద్వ. వి. ఏ. ఇపుడుయొక్కరూపాంతరము. (చూ. ఇప్పుడు.)

ఇప్ప. దే. వి. మధూకము ?.

ఇప్పపూరాజనములు. దే. వి. బ. శాలిధాన్యవిశేషము.

ఇప్పుడు. దే. వి. ఏ. (ఈ+ప్రొద్దు.) ఈకాలము.

ఇబ్బంది. ద్వ. వి. (ఇను+బంది.) మిక్కిలి నిర్బంధము.

ఇబ్బంది. దే. వి. (ఇరు+పంది.) అడవిపందికిని ఊరఁబందికిని పుట్టినపంది. (సంధిని పకారమునకు బకారము. ఇది డెబ్బదిలోనగువానివంటిది.)

ఇబ్బందిగాఁడు. దే. వి. (ఇబ్బంది+కాఁడు.) బెబ్బులికిని చిఱుతపులికిని పుట్టినపులి.

ఇబ్బడి. ద్వ. వి. ఇనుమడియొక్కరూపాంతరము.

ఇబ్బడించు. దే. స. క్రి. ఇమ్మడించుయొక్కరూపాంతరము.

ఇబ్బెడ. దే. వి. వృక్షవిశేషము. (హంస. ౪, ఆ.)

ఇభనిమీలిక. సం. వి. ఆ. స్త్రీ. చాతుర్యము, నేర్పు.

ఇభము. సం. వి. అ. పుం. ద్విపము, ఏనుఁగు.

ఇభ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. అందుగు; 2. ఆఁడేనుఁగు. విణ. ఒడయురాలు.

ఇమిడిక. దే. వి. 1. అడకము; 2. పొందిక.

ఇముడు. దే. అ. క్రి. 1. అడఁగు; 2. పొందుపడు.

ఇముడుకొను. దే. అం, ప్రే. ఇముడ్చుకొను. "గీ. గర్భమందుకమలగర్భాండశతముల, నిముడుకొనినటించునీశ్వరేశ." భాగ. ౧, స్కం. "క. అభయార్తమ్ముగాఁక్షిణ్, దావెనుక నిముడుకొనుచుణ్, గావుముకావుమనివాని కరములుపట్టెణ్." కళా. 3, ఆ.

ఇముడుచే. దే. ప్రే. ఇముడఁజేయు. (రూ. ఇముడ్చు.)

ఇమ్మడి. దే. వి. ఇనుమడియొక్కరూపాంతరము.

ఇమ్మడించు. దే. స. క్రి. ఇనుమడించుయొక్కరూపాంతరము.

ఇమ్ము. దే. వి. 1. స్థానము; "ఎ, గీ. అతులధైర్యంబునకు నీమహాత్ముఁడిమ్ము." ఉ, రా. ౫, ఆ.—2. విరివి; "చ. వినుమిటులున్నయీజనుల విప్పుగనుంగొనవచ్చినంబురం, బునకిచటిమ్ముచాలదను బుద్ధిజనించెగణించిచూడుమా." హరి. ఉ. ౨, ఆ.—3. అనుకూల్యము; "క. తనకిమ్మగునంతకుదు, ర్జనుఁడిష్టుఁడపోలెనుండి సర్పమువోలెణ్, దనకిమ్మగుడునుగఱచును, ఘనదారుణకర్మగరళఘనదంష్ట్రలచేణ్." భార. ఆది. ౬, ఆ.-4. ఇంపు; "క. విదితంబైయుద్యోగము, మొదలుగఁబదునొక్కపర్వముల నెంతయునొ, ప్పిదమైయేనవపర్వం, బిదినా నుద్యోగపర్వమిమ్మగుసభలణ్." భార. ఆది. ౧, ఆ.—5. ఉపాయము; "క. నెమ్మిగలవారినెల్లరు, తమ్మెల్లనివారివెనుకఁ దగులుదురధిక, త్వమ్మెటిఁగియెటిఁగిలోడరుదు, రిమ్మెఱుఁగనియట్టివారలిభపురనాథా." భార. ఉద్యో. ౨, ఆ.—6. సుఖము. "ఇమ్ములనున్నవాఁడెహరి." భాగ. ౧౦, స్కం. పూ. (ఈ యర్థమందు ఇది తఱచుగా ద్వితీయా బహువచనాంతముగానే ప్రయోగములయందుఁ గానఁబడుచున్నది.)—విణ. 1. అనుకూలము; "గీ. ఎత్తికొనిచనంగనిమ్మగునట్లుగా, మెదలుచున్నప్రయ్యలదిమిరెంటిఁ, గూడఁబెట్టె." భార. సభా. ౧, ఆ.--2. అమూలము; "వ. విచారపూర్వారబ్ధకార్యంబునకుదైవంబునునమకూలంబగుంగావుననిమ్ముగావిచారింపవలయు." భార. అర. ౧, ఆ.—3. మనోజ్ఞము; "వ. సూపకారుండు వధ్యస్థానంబునకుంజనిమనుష్యమాంసంబుఁదెచ్చియిమ్ముగావండిపెట్టిన." భార. ఆది. ౮, ఆ.—4. యుక్తము; "వ. ఇమ్మగునవసరంబునఁదద్గృహద్వారంబునంగు ఘోరానలంబుదరికొల్పి." భార. ఆది. ౬, ఆ.—౫. స్పష్టము. "గీ. వృక్షశాఖాగ్రముననున్నపక్షిశిరము, తెల్లముగఁజూచితేమహీవల్లభుండ, యనిననిమ్ముగఁ జూచితిననినవెండి, యునుగురుఁడు ధర్మజునకిట్లులనియెఁబ్రీతి." భార. ఆది. ౫, ఆ.

ఇమ్ముకొను. దే. అ. క్రి. వసించు. "సీ. అవ్వీర్యకలితుఁడాశత్రులయమ్మనాకులవృత్తి నిమ్ముకొనఁగఁ జేసె." రాఘ. ౨, ఆ.

ఇమ్ముదప్పు. దే. వి. (ఇమ్ము+తప్పు.) ఇక్కట్టు, సంకటము.

ఇయత్త. సం. వి. ఆ. స్త్రీ. కొలఁది.

ఇయ్య. వై. వి. ఈయయొక్కరూపాంతరము. (దీనికి ప్రత్యేకప్రయోగము కనఁబడదు. చూ. ఇయ్యకొను, ఇయ్యసేయు. మొ.)

ఇయ్యకొను. ద్వ. స. క్రి. ఈయకొనుయొక్కరూపాంతరము.

ఇయ్యకోలు. ద్వ. వి. అంగీకారము. "విచారవిమూఢునకైన నీవుపల్కినపలుకియ్యకోలగునె." భో. ౮, ఆ. (ఈయకోలుయొక్కరూపాంతరము.)

ఇయ్యది. దే. స. ఈయదియొక్కరూపాంతరము.

ఇయ్యసేయు. వై. అ. క్రి. (ఇయ్య+చేయు.) సమ్మతించు. (రాజ. 3, ఆ.)

ఇర. సం. వి. ఆ. స్త్రీ. 1. కల్లు; 2. నీళ్లు; 3. నేల; 4. మాట; 5. మేర.

ఇరమ్మదము. సం. వి. అ. పుం. మేఘమునందలియగ్ని.

ఇరవారు. దే. అ. క్రి. (ఇరవు+ఆరు.) స్థిరపడు.

ఇరవు. దే. వి. స్థానము. విణ. స్థిరము. "క. ఇరవుగసిద్ధించుననఘయిహపరసుఖముల్." భార. అర. ౮, ఆ. (ఇది అకారమధ్యముగాఁజెప్పుటకు సరియైన ప్రయోగముకనఁబడలేదు. అయినను తఱచువాడుకనుబట్టి యిట్లు వ్రాయఁబడియెను. చూ. ఇరువు.)

ఇరవుకొను. దే. అ. క్రి. 1. నెలకొను; 2. స్థిరపడు.

ఇరవుపడు. ద్వ. అ. క్రి. ఇరవుకొను.

ఇరసాలు, ఇరుసాలు. హిం. వి. ప్రభుత్వమువారి సొమ్ము పంపుట.

ఇరసాలునామా. హిం. వి. పంపఁబడిన రూకలపట్టి.

ఇవులుచు. దే. స. క్రి. ఇగులుచుయొక్క రూపాంతరము, (రూ. ఇవుల్చు.)
ఇవ్వల. దే. వి. ఈవలయొక్క రూపాంతరము.
ఇషణము. సం. వి. అ. న. ఇచ్ఛ. (ఇషణత్రయము.— విత్తేషణము, పుత్రేషణము, దారేషణము.)
ఇషము. సం. వి. అ. పుం. ఆశ్వయుజమాసము.
ఇషిక. సం. వి. ఆ. స్త్రీ. ముండ్లదుబ్బు.
ఇషీక. సం. వి. ఆ. స్త్రీ. 1. చిత్తరువు వ్రాసెడి కుంచె; 2. ఏనుఁగు కనుగ్రుడ్డు; ఏనుఁగు భ్రూభంగము (అనికొందఱు.) 3. ముండ్లదుబ్బు.
ఇషుధి. సం. వి. ఇ. పుం, స్త్రీ. తూణీరము, అమ్ములపొది.
ఇషువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. బాణము, అమ్ము.
ఇష్టక. సం. వి. ఆ. స్త్రీ. ఇటికతాయి.
ఇష్టకాపథము. సం. వి. అ. న. నీటివట్టివేరు.
ఇష్టగంధము. సం. వి. అ. న. నూఁగుదోసె. విశ. మంచివాసనగలది.
ఇష్టము. సం. వి. అ. న. 1. యజ్ఞకర్మము; 2. సంస్కారము. పుం. యజ్ఞము. విశ. 1. కోరఁబడినది; 2. ప్రియమైనది; 3. పూజింపఁబడినది.
ఇష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. యజ్ఞము; 2. కత్తి; 3. కోరిక; 4. సంగ్రహశ్లోకము.
ఇష్వాసము. సం. వి. అ. పుం, న. ధనుస్సు, విల్లు.
ఇష్వాసుఁడు. సం. వి. అ. పుం. విలుకాఁడు.
ఇసడిలు. దే. అ. క్రి. విసుగు. "క. ఇసడిలకమతి యొఁజనియ, వ్యాసుధేశుఁడుదండకమునవర్తింపఁ గఁదా, పసహింసాపరులగురా, ఋషులిరువురు నేనుఁగూడికపటాకృతులన్." రా. అర. ౨, ఆ. (వ్రాతప్రతులయందీపాఠము కానఁబడుచున్నది.)
ఇసిరో. దే. అవ్య. (ఇసీ+రో.) ఇసీ. "ఇసిరో యిది పోరిపాడియే." భార. మా. ౧, ఆ.
ఇసితెంతలు. దే. వి. బ. చలనము. "క. భూపాలమెలుఁగుఁబోఁడుల, చూపులకుందాయునీదుసా బగట్లగుటన్, మాపిన్నదియిసితెంతల, చూపులనరగంట వెలచుచున్నినుఁజూచున్." సై. ౮, ఆ.
ఇసితెంతలువాఱు. దే. అ. క్రి. (ఇసితెంతలు+పాఱు.) చలించు, అదరు. "క. అంతటనిద్దఱమనసులు, కంతునిపసఁగలసె వింతకసమసలోలయన్, మంతనములఁబెదవులునిసి, తెంతలువాఱంగనగవులెప్పలుంగోరన్." విక్ర. ౮, ఆ.

ఇసీ. దే. అవ్య. నిందించుటను తెలిపెడి. "ఇసీ యిటువాపనినీవచేసితి." భార. శాం. 3, ఆ.
ఇసుక. దే. వి. ఏ. ఒకటితో నొకటియంటని పొడినూకలవంటి మట్టిదినుసు, సికత.
ఇసుకదాసరి. దే. వి. ఒకదినుసుకూర, సైకతశాకము.
ఇసుకదిన్నియ. దే. వి. (ఇసుక+తిన్నియ.) ఇసుకదిబ్బ, సైకతము, (రూ. ఇసుకదిన్నె.)
ఇసుకదొందు. దే. వి. మత్స్యవిశేషము.
ఇసుకపులకండము. దే. వి. కండచక్కెర, మత్స్యండిక.
ఇసుకబేలు. దే. వి. ఒకానొకతీఁగ.
ఇసుకమ్రాను. దే. వి. ఉలిమిరి, వరుణము.
ఇసుము. దే. వి. ఏ. ఇసుక, వాలుక.
ఇసుళ్లు. దే. వి. బ. ఱెక్కచెదలు, పక్షపల్లికి.
ఇస్త్రా. ఆం. వి. మరమేకు.
ఇస్త్రి. హిం. వి. చిన్నయినుపపెట్టెలో నిప్పులువేసి బట్టలమీఁద రాచి నునుపుచేయుట.
ఇస్తిహారు. హిం. వి. ప్రకటన.
ఇస్తిహారునామా. హిం. వి. ప్రకటనపత్రిక.
ఇస్తువు. దే. వి. సొత్తు, స్వామ్యము.
ఇస్పేటు. ఆం. వి. చీట్లాటయందలి యొక కాకితము పేరు. [స్పేడు.]
ఇస్సిరో. దే. అవ్య. ఇసిరోయొక్క రూపాంతరము. "శా. అంభోగర్భముచొచ్చిపాండుసుతబాహాగర్వదుర్వారసం, రంభంబోర్వకడాఁగియుండెనటరారాజిస్సిరో." భార. శల్య. ౨, ఆ.
ఇస్సీ. దే. అవ్య. ఇసీయొక్క రూపాంతరము. "క. అందఱురథికులుపఱవఁగ, నిందేటికిమున్నువచ్చిరిస్సీయని." భార. విరా. ౫, ఆ.
ఇహము. సం. అవ్య. ఇహలోకము. "గీ. కుడిచికట్టినసుక్కిగాకిడుమపడుచు, నింటనున్నసుబురుపార్థమేమికలదు, కడఁగియిహమైనఁబరమైనఁగాకదాన, యూరకుండుట నరునకుఁబౌరుషంబె." భో. ౨, ఆ.
ఇహిహీ. దే. వి. నవ్వుటయందగుధ్వన్యనుకరణము. "ఇహిహీయనినవ్వెమదంబువెంపునన్." రుక్మి. 3, ఆ. — అవ్య. ఇసీ. "క. తగవామగవారికినిటు, మగువలయందెగునఁజూపమాదృశవీరుల్, జగతింగఱవాదొరవా, మగఁటిమిగలరాచచందమాయిదియిహిహీ." రామా. ౫, ఆ.
ఇళ. సం. వి. ఆ. స్త్రీ. 1. బుధునిభార్య; 2. ఆవు; 3. మాట.

ఈ.

ఈ. ఒకయక్షరము. దే. స. ఎదుటనుండుదానిఁ దెలుపును. "ఈ తపము."

ఈంద్ర. దే. వి. తాటిచెట్టులోనగువానిగీఁచి జీవించెడుజాతి. (ఈంద్రవాఁడు, ఈంద్రది.)

ఈంద్రము. దే. వి. పీడనము. "గీ. ఎన్నఁడునినుఁబెట్టు మనుచు నీంద్రముసేయక." భాగ. ౮. స్కం.

ఈంద్రవాఁడు. దే. వి. ఈంద్రజాతివాఁడు. (ఈంద్రజాతిది ఈంద్రది.)

ఈంద్రించే. దే. స. క్రి. పీడించు. "శా. ఈరీతిం గుమతోక్తులంజనని తమ్మీంద్రింపనారాటమును, బోరాటంబుఘనంబులైన." కాళ. ౪, ఆ.

ఈఁక. దే. వి. పక్షియెఱక.

ఈఁకు. దే. అ. క్రి. (రూ.) ఇంకు.

ఈఁగ. దే. వి. మక్షిక.

ఈఁగపులి. దే. వి. సాలెపురుగు.

ఈఁగు. దే. అ. క్రి. చొచ్చు, ప్రవేశించు. "క. ఈగంగాదికతీర్థము, లీఁగంగానీవుదమ సమిద్ధాంబువులన్, దోఁగెడువారలగనగన, గ్రాఁగెడు నంగారసింధుకల్లోలములన్." పాండు. ౧, ఆ.—స. క్రి. తొలఁగించు, నివర్తించు. "గీ. ఎల్లభంగులమాభంగమీఁగుమభవ." భాగ. ౬. స్కం. (ఈ యర్థమందు ఇది నీఁగుయొక్కరూపాంతరము.)

ఈఁజేటి. దే. వి. ఇంజేటి. "తే. గునుకులూదర్లుబరపటల్ గోళ్లగొండు, లల్లిబియ్యము వెదురుబియ్యంబుగొట్టి, చెట్లునీఁజేట్లుదుంగముష్టియలు నీఁత,గుంజామొదలుగఁదినదొరఁకొనియోజనము." కాళ. 3, ఆ.

ఈఁటియ. దే. వి. ఆయుధవిశేషము, కుంతము.

ఈఁటె. దే. వి. ఈఁటియయొక్కరూపాంతరము.

ఈఁటెకాఁడు. దే. వి. ఈఁటె ఆయుధముగాఁగలవాఁడు, కొంతికుండు.

ఈఁడు. దే. అప. కల అను అర్థమునందువచ్చెడి ఒక పుంప్రత్యయము (ఆగడీఁడు, కష్టతీఁడు. మొ.)

ఈఁత. దే. వి. 1. ఈఁదుట. 2. (పశ్వాదులు) ఈనుట.

ఈఁతకాఁడు. దే. వి. ఈఁదెడువాఁడు.

ఈఁతకొట్టు. దే. అ. క్రి. ఈఁదు.

ఈఁద. దే. వి. ఈఁదర, చలిగాలి.

ఈఁదర. దే. వి.——పై.——

ఈఁదాడు. వై. వి. (ఈఁదు+తాడు.) గిఱకతాటిచెట్టు.

ఈఁదు. దే. అ. క్రి. ఈఁతకొట్టు. స. క్రి. దాఁటు. వి. 1. ఈఁతచెట్టు; (ఇది ద్వివిధము.—చిట్టీఁదు, పేరీఁదు.) 2. వాయువు. "క. ఈఁదునకుంగాఁజలికోమరుఁడ." అచ్చ. సుం, కాం.

ఈఁదులాడు. దే. అ. క్రి. (ఈఁదులు+ఆడు.) 1. ఈఁతకొట్టు; 2. క్రీలాడు. "ఎ, గీ. ఈఁతెపోటులఁబడి ప్రేవులీఁదులాడ." స్వా. ౪, ఆ.

ఈకువ. దే. వి. తడి, ఆర్ద్రత.

ఈకె. ద్వ. స. ఏ. (ఈ+అక.) ఈమె. (చూ. ఆకె.)

ఈకొను. ద్వ. స. క్రి. ఈయకొనుయొక్కరూపాంతరము.

ఈఁకోలు. ద్వ. వి. ఈయకోలుయొక్కరూపాంతరము.

ఈక్షణము. సం. వి. అ. న. 1. కన్ను; 2. చూపు.

ఈక్షణిక. సం. వి. ఆ. స్త్రీ. దైవజ్ఞ, వేల్పుసాని.

ఈగడ. దే. వి. జాడ, పోఁబడి. "చ. ఏమిమాయయో, యిదియనివీరికైననొక యీగడవట్టునో యంచునేగితిన్." కళా. 3, ఆ. "క. కడుమేటియైనదొరచేఁబడినదిమీసొమ్ముపెచ్చపడనోపిననీ, గడకొంతదివ్వవచ్చున్, బెడిదపుఁరొదచే ఘటింపనేరదొకటియున్." పర. ౫, ఆ.

ఈగి. దే. వి. ఈవి, త్యాగము.

ఈగికాఁడు. దే. విశ. ఈవికాఁడు, త్యాగశీలుఁడు.

ఈగిమ్రాను. దే. వి. ఈవిమ్రాను, కల్పవృక్షము.

ఈగు. దే. అ. క్రి. ఇగ్గు. "ద్వి. ఈగిదిక్కరులు ఘీంకృతులొనరించెఁ,గ్రాఁగినయసురులగతినబ్ధులింకె." రా. యు, కాం.

ఈచే. దే. వి. (కాలుసేతుల) వంకర. "ద్వి. కాలకాశికుఁడనఁగాఁ బేరువడసి, కాలీచఁజనుచు." హరిశ్చ. ౨, భా.

ఈచేపడు. ద్వ. అ. క్రి. (కాలుసేతులు) వంకరగు. "గీ. అధిపకాలీచపడఁగనుగ్రాటవులకు నరిగి." పంచ. నా. ౧, ఆ.

ఈచేఁబోవు. దే. అ. క్రి. (ఈచ+పోవు.) ఈచపడు "ఈచఁబోయినచేతులు." ఉ. హరి. ౨. ఆ. "ద్వి. కాలీచఁబోయినకట్టిఁడిమాల." హరిశ్చ. ౨, భా.

ఈచే. దే. అ. క్రి. (పాఁడిపసులపాలు) వట్టు.

ఈచేకపోవు. దే. అ. క్రి. (అవు) చావుదూడవేయు.

ఈటు. దే. విశ. 1. వ్యర్థము; 2. శూన్యము.

ఈటుపోవు. దే. అ. క్రి. (ఈటు+పోవు.) 1. వ్యర్థమగు; 2. శూన్యమగు.

ఈడ. ఉభ. దే. వి. (ఈ+కడ.) 1. ఈచోటు; 2. ఒకదినుసు ఎఱ్ఱకిత్తలి, పారేవతము. "రగడ. ఈడకుఁజెలిరాకీడకుఁగోయఁగ." య. ౪, ఆ.
సం. వి. ఆ. స్త్రీ. స్తోత్రము.

ఈడఁబోవు. దే. అ. క్రి. (ఈడన్+పోవు.) వెనుదీయు, అపక్రమించు. "ఈడంబోవకపీఁకమైఁబొడువఁగా." భార. ఆది. ౧, ఆ. (చూ. ఈడు.)

ఈడాడు. దే. స. క్రి. (ఈడు+ఆడు.) మార్కొను. "ద్వి. ఓడకోడకుదేవియుగ్రరాక్షసుని, నీడాడి నీచెఱ నేవిడిపింతు." రా. అర. కాం.

ఈడిక. దే. వి. 1. గడ్డిలోనగువానిఁదెచ్చెడి బండిపరమువంటి సాధనవిశేషము; "సీ. అలరుఁద్రుణాద్యానయన సాధనవిశేషసంజ్ఞయీడికయన సరవడియన." ఆం, భా. ద్వి. క్ష.— 2. కంపతోడుగు. "తోడుగట్టియీడికసుడుసుకంప, యనఁదనర్చునుగంటకాదిభారము." ఆం, భా. ద్వి. వ.

ఈడిగ. దే. వి. ఈంద్ర.

ఈడిగవాఁడు. దే. వి. ఈడిగజాతివాఁడు. (ఈడిగజాతిది ఈడిగది.)

ఈడిగిలఁబడు. ద్వ. అ. క్రి. (ఈడిగిలన్+పడు.) భయాదులచేరానని మొండివేసికొనికూర్చుండు. "వ. అన్నిలింపారాతియుమగుడవచ్చి తన్నుంగని భయంబుఁబొంది యద్దేవిహారామహారామయనుచు నెక్కృవృక్షంబిరుగేలంబట్టికొని యీడిగిలంబడియున్న బెట్టదల్చితరువుపిడిపించియెత్తుకొనివియత్తలంబునకెగసి పఱవఁదొడంగిన." రా. అర. ౨, ఆ.

ఈడిగిల్లు. దే. అ. క్రి. ఈడిగిలఁబడు. "చ. అనిజనయిత్రిపల్కెడు దురాగతభాషలు యావనాశ్వపా. వినులకుఁజెప్పికొంతవడివారికిహాస్యముపుట్టఁజేసియా, పెనపరివక్కరాలు మొఱపెట్టుచునీడిగిలంగనందలం. బున వడిఁగట్టివైచుకొని పొండని చెప్పుదేవుఁడంతటన్." జై. ౨, ఆ.

ఈడితము. సం. విణ. (అ. ఆ. అ.) పొగడఁబడినది.

ఈడు. దే. అ. క్రి. 1. చాఁగు; 2. జాఱు. "గీ. శ్రద్ధగలిగిలోకసంగ్రహసంగంబు, నీడవిడిచియెవ్వఁడీయుపాయ, ములభజించువాఁడు మోక్షలక్ష్మీపతి, యగునొకింతసందియంబువలదు." భార. అశ్వ ౧, ఆ.— స. క్రి. పిదుకు. "వ. గోవులకుంగ్రేపులవిడువకయు, విడిచివిడిచియీడకయు, ఈడియీడియీడినపాలుకాఁచకయు." భాగ. ౧౦, స్కం. పూ.— వి. ప్రాయము. విణ. సమానము.

ఈడుచే. దే. ప్రే. తిగుచు, ఆకర్షించు.

ఈడుపడు. ద్వ. అ. క్రి. సమానమగు.

ఈడుపు. దే. వి. 1. ఆకర్షణము; 2. విలంబనము; 3. బ. బుగడలగొలుసు.

ఈడుముంత. దే. వి. పాలుపిదుకుపాత్రము.

ఈడె. దే. వి. ఎఱ్ఱకిత్తలియను నర్థమునందు ఈడయొక్కరూపాంతరము. "ఎ, గీ. ఈడెలుంగని విభుఁజూపుఁడీడెలార." భాగ. ౧౦, స్కం. పూ.

ఈడేఱు. దే. అ. క్రి. (ఈడు+ఏఱు.) 1. వర్ధిల్లు; "మ. నా తనయుండెంతయుఁబూఁటపూఁటకు సముద్యత్కాంతినీడేఱఁగా." మై. ౨, ఆ.— 2. నెఱవేఱు, సిద్ధించు.

ఈడ్గిలఁబడు. ద్వ. అ. క్రి. ఈడిగిలఁబడుయొక్క రూపాంతరము.

ఈడ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పొగడఁదగినది.

ఈతఁడు. దే. స. ఏ. (ఈ+ఁడు.) ఇతఁడు.

ఈతగాఁడు. దే. స. (ఈతఁడు+కాఁడు.) ఈతఁడు. (స్వార్థమునకాఁడు.)

ఈతల. దే. వి. ఈవలిప్రదేశము.

ఈతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అతివృష్ట్యాది; (ఇవి యాఱు.—వాన, వఱపు, ఎలుక, చిలుక, మిడుత, చేరువరాజు.) 2. ఉపద్రవము; 3. ఊరు విడిచిపోవుట.

ఈదృశము. సం. విణ. (అ. ఈ. అ.) ఇటువంటిది.

ఈన. దే. వి. పీఁపురుపుల్ల. (ఇది ఈనపుడక, ఈసపుల్ల అనియు చెప్పఁబడును.)

ఈనిక. దే. వి. పశువులీనుట, ఈఁత.

ఈనియ. దే. వి. ఈనె.

ఈను. దే. స. క్రి. 1. (పశ్వాదులు) ప్రసవించు; 2. కలిగించు. "ఉ. ఆనకశంఖదుందుభిమహారవముల్ దశదిక్కులంబ్రతి, ధ్వానములీనఁగా." జై. ౨, ఆ.

ఈనె. దే. వి. ఆకులనరము, పర్వరీణము. (ఈనియయొక్కరూపాంతరము.)

ఈనెగాజేలు. ద్వ. వి. బ బాలకాక్రీడావిశేషము.

ఈపి. దే. వి. (తలయందుండెడు) ఈరు, లిక్ష.

ఈపె. ద్వ. స. ఏ. (ఈ+అప.) ఈమె. (చూ. ఆకె.)

ఈప్స. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

ఈప్సితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడినది.

ఈబరి. దే. విణ. నిష్ప్రయోజకుఁడు.
ఈబరిగొట్టు. దే. విణ.——పై.——
ఈబిడ. దే. స. ఈమె.
ఈమిరి. దే. వి. తడి, ఆర్ద్రత్వము.
ఈము. వై. వి. ఇవముయొక్క రూపాంతరము.
ఈమె. ద్వి. స. ఏ. (ఈ+అమ.) ఈపూజ్యస్త్రీ. (చూ. ఆకె.)
ఈయ. వై. వి. అపేక్ష. (దీనికి ప్రత్యేకప్రయోగము కనఁబడదు. చూ. ఈయకొను. మొ.)
ఈయకొను. ద్వి. స. క్రి. ఇయ్యకొను, అంగీకరించు.
ఈయకోలు. ద్వి. వి. ఈయకొనుట, అంగీకారము.
ఈయది. దే. స. (ఈ+అది.) (చూ.) ఇది.
ఈయన. దే. స. ఏ. (ఈ+అన.) ఈతఁడు.
ఈరము. దే. వి. పొదరిల్లు, నికుంజము. "ద్వి. బీరముల్ మెచ్చుచు భేదింపరాని. యీరముల్ చొచ్చుచు." రా. అర, కాం.
ఈరస. వై. వి. 1. ఈర్ష్య; "మ. వెసఖండించునదల్పఁద్రుంచుఁ జఱచున్ వ్రేయున్ వెసంజీఱు నీ,రసతోనొంచు." రా. యు, కాం.—2. కోపము*; 3. ద్వేషము*. (రూ. ఈరసము. కోపమునకు.—"క. ధీరుఁడులక్ష్మణుఁడుగృహ, ద్వారంబుననుండఁగనియెఁ దారాసుతుఁడా, తారాసుతునిన్ లక్ష్మణుఁ, డీరసమెసఁగంగఁ జూచి యిట్లనిపలికెన్. క. రాముని యనుజన్ముఁడనే, సౌమిత్రినిరామునాజ్ఞఁ జనుదెంచితిసౌ, త్రామిజవేచెప్పుమురు, గ్రామజుతోననిన నతఁడుఁ దరణిజుతోడన్. ఉ. అచ్చుగ రామభూవిభుని యానతిలక్ష్మణుఁడుగ్రతేజుఁడై, వచ్చినవాఁడు వాకిటికవారితరోషముతోడ." రా. కిష్కిం, కాం—ద్వేషమునకు.—"క. పెక్కండ్రతోడనీరస, మొక్కటతటికొనకతఱఁగియున్న పగతుతో, నుక్కాడిబంధుభావము, తక్కటిపగఱ యెడవలయుఁదానెఱపంగన్."భార.శాం.౩.ఆ.
ఈరసించు. వై. అ. క్రి. 1. ఈర్ష్యపడు; 2. కోపించు*; 3. ద్వేషించు*.
ఈరాఱు. దే. స. (ఈరు+ఆఱు.) పండ్రెండు.
ఈరిక. దే. వి. మొలక, అంకురము.
ఈరిణము. సం. విణ. ఇరిణముయొక్క రూపాంతరము.
ఈరితము. సం. విణ. (అ. ఆ. అ.) త్రోయఁబడినది.
ఈరు. దే. వి. పేనుగ్రుడ్డు, లీక్షు. విణ. అల్పము, హీనము. (ఈరెండ, ఈరెలుఁగు. మొ.) (దీనికివ్యస్తముగా ప్రయోగములేదు.) స. నీశబ్దమునకు బహువచనరూపము. వృత్తియందు అచ్చుపరమగుచో రెంటికాదేశము. (ఈరాఱు, ఈరేడు. మొ.)
ఈరుచు. దే. స. క్రి. (ఈర్పెనతో ఈళ్లను) ఈడ్చు, (రూ.) ఈర్చు.
ఈరుపెన. దే. వి. ఈళ్లనీర్చెడుదువ్వెన.
ఈరువాలు. దే. వి. (ఈరు+వాలు.) అసివాలు.
ఈరువు. దే. వి. ఎఱచి, మాంసము.
ఈరె. దే. వి. పంటెనుజొట్టితీసిననూలు.
ఈరెండ. దే. వి. (ఈరు+ఎండ.) కొంచెపాటియెండ.
ఈరెలుఁగు. దే. వి. (ఈరు+ఎలుఁగు.) హీనస్వరము.
ఈరేడు. దే. స. (ఈరు+ఏడు.) పదునాలుగు.
ఈరేను. దే. స. (ఈరు+ఏను.) పది.
ఈర్పెన. దే. వి. ఈరుపెనయొక్క రూపాంతరము.
ఈర్మము. సం. వి. అ. న. వ్రణము, పుండు.
ఈర్య. సం. వి. ఆ. స్త్రీ. ధ్యానమౌనాదివ్రతములయందు చాంచల్యములేక స్థిరుఁడైయుండుట. నడచుట నిలుచుట కూర్చుండుట పండుకొనుట మొదలైనవానియందు యతులు సమాధానముగలవారైయుండుట. (అనికొందఱు.)
ఈర్ష్య. సం. వి. ఆ. స్త్రీ. ఓర్వలేనితనము, ఈరసము.
ఈర్ష్యాళువు. సం. విణ. ఉ. ఈర్ష్యపడు స్వభావము గలవాఁడు, ఉడుకుఁబోతు.
ఈఱతాఱలు. దే. విణ. బ. 1. వక్రము; "గీ. వంకయైనతలంపెల్లవసుమతీశ, యరయమృత్యుపదంబగునార్జవాన్వి, తంబుబ్రహ్మపదంబింత తథ్యమేల, యీఱతాఱతలంపులబీఱువాఱ." భార. అశ్వ. ౧. ఆ.– 2. పరుసము. "ఎ, గీ. మరలెదుర్మర్షణుఁడుతోనతెరలెనేన, యప్పుడు సమ్మెట కోలలనంకుశములఁ, జేఱుకోలల వ్రేటుల నీఱతాఱ, యదలుపులవాహనంబులుచెదరిపఱచె." భార. ద్రో. 3, ఆ. (మా. అఱువుళ్లు.)
ఈఱమి. దే. వి. తీఁగలులోనగువానితఱచు, జొంపము. "న. పూఁబొదరిండ్లయీఱమిమఱుంగున." కళా. ౧, ఆ.—విణ. తఱచైనది. (చూ. ఇట్టింపులు.)
ఈఱము. దే. విణ. తఱచు, సాంద్రము. "ఎ, గీ. ఈఱమగువెన్నెలలలోనఁదూఱితూఱి." విక్ర. ౬, ఆ. "గీ. పొదలువేడ్కలనీఱంపుఁ బొదలుచొచ్చి." షో. ౫, ఆ.

ఈల. దే. వి. 1. ఒకదినుసుకూరాకు; 2. చిమ్మటకూఁత; 3. గోపకులులోనగువారి సంకేతధ్వని; "వ. ఈలవెట్టుచుగోగణంబులఁజెదరందోలి." వి, పు. ౭, ఆ.—4. సిగ్గు. "విడువుమీలయటంచు నెడివెహేమ." స్వా. 3, ఆ.

ఈలకఅచే. దే. స. క్రి. ఇలకఅచు. "క. పాడువునకునెగసిరొప్పటి, పడమటిదెసనిగిడి పెలుచఁబఅచినఁగూడం, గదురయమునఁజనియంచక్, గడవఁగలేకీలకఅచికాకముపాఱుక్." భార. కర్ణ. ౨, ఆ.

ఈలకూఁతలు. దే. వి. బ. బాలక్రీడావిశేషము. "ఎ, గీ. ఏలపాటలుసరిచేసులీలకూఁతలు." వి, పు. ౭, ఆ.

ఈలగ్రద్ద. ద్వ. వి. ఒకదినుసుడేగ. విణ. లోభి. "గీ. ఏమనలువురందునెవ్వాఁడనుగాఁజాలు, నిచ్చిపుచ్చుకొన్నయీలగ్రద్ద, మాకునింపుగావుమాను మీసుద్దులు, కలహములమొగంబకలియుగంబ." వై. ౭, ఆ.

ఈలపురుగు. దే. వి. ఇలకోడి, చిమ్మట, ఝిల్లి.

ఈలుగు. దే. అ. క్రి. చచ్చు. మరణించు. "క. పవనసుతుచేతనాభూ, ధవుఁడీలిగ నేని." భార. కర్ణ. ౨, ఆ. (నీలుగుయొక్కరూపాంతరము.)

ఈలువు. దే. వి. పాతివ్రత్యము. "ద్వి. కాలదేశాంతరక్రమమునఁజెడని, యీలుఁబొక్కడఁమఱుపింతియకాక, యొసనినకోటలఁ నింద్లును డెరలు, వని తలకెందునావరణముల్ కావు." రా. యు. కాం. "ఇలఁబతివ్రతలలో నీలువుగలయట్టితల్లిక్." కళా. ౪, ఆ.

ఈల్గు. దే. అ. క్రి. ఈలుగుయొక్కరూపాంతరము.

ఈవ. దే. వి. ఈగయొక్కరూపాంతరము.

ఈవరి. దే. విణ. (ఈవి+అరి.) ఈవికాఁడు. "క. సిరిరాచవేల్పకడునీ, వరితనమునసీటితాల్ప." య. ౫, ఆ.

ఈవల. దే. వి. (ఈ+వలను.) 1. ఈప్రక్క; 2. ఇటుపిమ్మట.

ఈవి. దే. వి. ఈగియొక్కరూపాంతరము.

ఈవికాఁడు. దే. విణ. ఈగికాఁడు. త్యాగశీలుఁడు.

ఈవు. దే. స. నీవునకురూపాంతరము.

ఈవులమొదవు. దే. వి. (దేవలోకమునందలి) కామధేనువు.

ఈవులమ్రాను. దే. వి. (దేవలోకమునందలి) కల్పవృక్షము.

ఈవులరతనము. ద్వ. వి. (దేవలోకమునందలి) చింతామణి.

ఈశ. సం. వి. ఆ. స్త్రీ. ఈషయొక్కరూపాంతరము.

ఈశానము. సం. వి. అ. న. ప్రకాశము, వెలుతురు.

ఈశానుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి.

ఈశిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ప్రభువు, ఒడయఁడు.

ఈశుఁడు. సం. వి. అ. పుం. 1. రాజు; 2. శివుఁడు.

ఈశ్వర. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

ఈశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. పార్వతి, గట్రాచూలి.

ఈశ్వరుఁడు. సం. వి. అ. పుం. 1. శివుఁడు; 2. మన్మథుఁడు. విణ. 1. ఒడయఁడు; 2. ధనవంతుఁడు.

ఈష. సం. వి. ఆ. స్త్రీ. నాఁగటియేఁడికోల.

ఈషిక. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుకనుగ్రుడ్డు.

ఈసడము. దే. వి. దూఱు, నింద.

ఈసడించే. దే. అ. క్రి. 1. రోఁతపడు; "గీ. అంతనొకనాఁడు నిర్మలస్వాంతమూని, వాళీభుజియింపంచాత్రలోవ్రేలుడునిసి, పడినమదినీసడింపక కడకుఁదిగిచి, వైచిభుజియించెనప్పతివ్రతలతల్లి." పాంచా. 3, ఆ.—2. కోపించు. "ఉ. ఆసుదతింగనుంగొనితదంగనయప్పుడుహెచ్చినట్టిపే, రీసునసీసడించుచు." కళా. 3, ఆ.—స. క్రి. నిందించు. "సీ. చండాలుఁడనిసారెసారెకునన్ను నీవీసడించుటపాటియేతలంప." హరిశ్చ. ౪, ఆ.

ఈసపిట్ట. ద్వ. వి. ఒకదినుసుచేఁప.

ఈసు. వై. వి. 1. ఈర్ష్య; 2. కోపము*. "వ. అంతఁబుష్కరదనుండు నిబిడజ్వాలాకరాళంబగు శూలంబురాఘవుమీఁదఁబ్రయోగించిన నతండును నమమనదానిఁదునియలుసేసిన నీసునంబెతిగి సుగ్రైరమతియునుండరతరంబ శతసహస్రసంఖ్యలంగలశూలంబులు భిందివాలంబులుఁ దోమరంబులుశరంబులుంబరఁగించి." సం. "తతఃక్రుద్ధస్స సర్జాశుదశ గ్రీవశ్శితాక్ శరాక్." భార. అర. ౭, ఆ.—3. వైరము*. "నాకుపద్రవముఁబెక్కువిధంబులఁజేసెనీసునక్." భార. సభా. ౧, ఆ.

ఈసుకాఁడు. వై. విణ. ఉడుకుఁబోతు. ఈర్ష్యాళువు.

ఈహ. సం. వి. ఆ. స్త్రీ. 1. కోరిక; 2. కడఁక.

ఈహామృగము. సం. వి. అ. పుం. 1. తోఁడేలు; 2. నాటకవిశేషము.

ఈహితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడినది.

ఈహీ. దే. అవ్య. ఇసీ. "తక్కినబలాధీశాఖ్యకీటం బులిం, దెవ్వండెవ్వండో మేలెచే కెలుంగరిహీ." కవిక. ౨, ఆ.

ఈళిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కత్తిపీట; 2. చురకత్తి.

ఈళితము. సం. విణ. (అ. ఆ. అ.) పొగడఁబడినది.

ఉ.

ఉ. ఒకయక్షరము.

ఉంకించు. దే. అ. క్రి. కడఁగు, యత్నించు. "గీ. రక్తసంసిక్తమైన ధరాతలమున, నార్తిఁబొరలుచు నూర్పులందందసంద, డింపజీవంబు వెడలనుంకిం పఁజేష్ట, లొయ్యనొయ్యనయడఁగంగనున్న య ధిపు." భా. ర. సౌ. ౧. ఆ.

ఉంకు. దే. అ. క్రి. ఎగురు. "గీ. నీరముంచిన సార కాయయెగసినట్లు, పేరుకొని వైచు తెల్లటిచీరవో లె, నుంకు చెండువిధంబుననుత్తరించు, తములపాకు నిక్కుశుక్రియదాఁటె నిట్టి." ఉ, హరి. ౪, ఆ.—వి. సమ్మతి. "క. ఎక్కువకులంబునతనికి, నిక్కపు టాలైనదానినీచకులుండుం, కెక్కకబలిమింగవి సినఁ, దక్కనిచంపుటయరాజధర్మం బెండుఁ౯." విజ్ఞా. ప్రా, కాం. (చూ. ఉంకుటుంగరము.)

ఉంకుటుంగరము. దే. వి. (ఉంకు+ఉంగరము.) వధూవరులు వివాహముచేసికొనుటకు పరస్పర ము సమ్మతించి మార్చుకొనెడియుంగరము.

ఉంకువ. దే. వి. అల్లుఁడు కన్యకార్థముమామకిచ్చెడి ద్రవ్యము, శుల్కము. "భవదీయశౌర్యమేయుం కువచేసికృష్ణపురుషోత్తమచేకొనిపొమ్ము." భాగ. ౧౦, స్కం. పూ.

ఉంగ. దే. వి. బిడ్డలకుఁబోసెడియుగ్గు. "క. అంగ ములుమిగులనలియఁగ, నుంగేయుంగేయటంచు నొకనిమిషమునో, రంగాయవేయకేడ్చుచు, నం గీకృతబాల్యచేష్టనతఁడట్లుండ౯." పర. ౧, ఆ.

ఉంగరపువ్రేలు. దే. వి. (ఉంగరము+వ్రేలు.) చేతి చిటికెనవ్రేలికిముందువ్రేలు, అనామిక.

ఉంగరము. దే. వి. చేతివ్రేలియాభరణము, అంగుళీ యకము.

ఉంగిడి. దే. వి. నామును ఆముదపాకులును మేయు టచేఁ గలుగు పశురోగవిశేషము.

ఉంగుటము. వై. వి. బొటనవ్రేలు, అంగుష్ఠము. "గీ. మ్రొక్కినిలిచియతనిముందటమేదిని, నుం గుటమున సెరయుచున్నఁజూచి." నిర్వ. ౩, ఆ.

ఉంగ్రము. దే. వి. ఉంగరముయొక్క రూపాంతరము.

ఉంచు. దే. ప్రే. ఉండఁజేయు, ఉనుచు.

ఉంచుకొను. దే. ప్రే. పెట్టుకొను.

ఉంఛము. సం. వి. అ. న. ధాన్యమేఱుకొనిబ్రదు కుట, లేకిబ్రదుకు.

ఉంట. దే. వి. 1. ఉండ; "సీ. కలశవారిధిబయల్ సెలసికొమ్మునఁగొట్టనంటివచ్చిననాఁచుటుంటపు డమి." చంద్రా. ౧, ఆ.—2. ఉండుట. విణ. గుంద్రము.

ఉంటగాలము. దే. వి. సీసపుగుండుకట్టిన యొక దినుసుగాలము.

ఉండ. దే. వి. మన్నులోనగువానిచేతఁ జేయఁబడిన గుళిక. "సీ. కనజక్కవలువాయఁగరనాళములఁ జందురుండూఁదుపటికంపుటుండయనఁగ." పా. ౨, ఆ.—విణ. గుండ్రము.

ఉండక్రోవి. దే. వి. చేతికఱ్ఱ, లాతము.

ఉండసురియ. ద్వ. వి. ఆయుధవిశేషము. "వ. కొండగొఱియల నుండసురియలఁ జెండు బెం డాడుచుండ." రా, వి. ౩, ఆ.

ఉండి. దే. అప. ఒకప్రత్యయము. అవ్య. మొదలు కొని అనునర్థమును తెలుపునది. "క. ఏనొకటి విన్నవించెద,దానవకులమథనపెద్దదడవుననుండిం, బూనివినిపింపఁగలపని, యానోకాదో విచార మదితెలియఁదగు౯." (ఉండి౯—యుపర్ణలో పము.) ఉ, హరి. ౫, ఆ.

ఉండు. దే. అ. క్రి. 1. వసించు; 2. వర్తించు; 3. శేషించు. "గీ. ఇందుబింబాస్యనారాకకె దురుచూచు, నయనములువేయువిరియించిసాక భర్త, యుదిలకొనుచున్న వార్తానున్న ముగురు, కాలయాపనసేయఁగాఁగాదునీకు." నై. ౪, ఆ.

ఉంద్ర. దే. వి. వెలిచంద్ర, కదరము౯.

ఉంద్రము. దే. విణ. గుండ్రము, వర్తులము.

ఉంద్రములు. దే. వి. బ. ఉండ్రాలు, మోదకములు.

ఉంద్రస. దే. వి. ఉంద్ర౯.

ఉందురము. సం. వి. అ. పుం. 1. ఎలుక; 2. పంది కొక్కు.

ఉందురువు. సం. వి. ఉ. పుం.——వై.——

ఉంపడము. దే. వి. గుత్తగావేశ్యనుంచుకొనుట.

ఉంబ. వై. వి. గోవులయంభారవము.

ఉంబళి. దే. విణ. పన్ను లేనిది. (ఉంబళిగ్రామము. మొ.)

ఉంభనము. సం. వి. అ. న. నించుట.

ఉంభితము. సం. విశ. (అ. ఆ. అ.) నింపఁబడినది.

ఉక్క. దే. వి. ఉమ్మ, ఊష్మము.

ఉక్కఁబట్టు. దే. స. క్రి. వదలు. "క. నీకిష్టం బివికానీ, నాకాపాపాత్ముఁజెప్పినంబదిలక్షల్, లేకున్న విడుతుఁబ్రాణము, నీకైకూడుక్కఁబట్టి నీలగ్రీవా." కాశీ. 3. ఆ.

ఉక్కడఁగు. దే. అ. క్రి. 1. ఉక్కుచెడు; "ఉక్కడఁగెగ మగధేశుసైన్యముల్." భార. సభా. ౧. ఆ.—2. చచ్చు. (ప్రే. ఉక్కడఁచు.)

ఉక్కడము. వై. విశ. గొప్ప. "ఉ. ఉక్కడమైన మంచిహనువొప్పెడునాహయరత్నమెక్కినన్." సా. ౧. ఆ.

ఉక్కడీఁడు. వై. విశ. (ఉక్కడము+ఈఁడు.) బంటు, శూరుఁడు.

ఉక్కణము. దే. వి. కావలి, రక్షణము. "చ. కడిందిమగల్ దగునుక్కణంబుగా, భయమనుపేరులేక నిరపాయముగావిడియించుచుగ్ మనః ప్రియముగుభంగి సేన నడపించె." నిర్వ. ౫, ఆ.

ఉక్కరి. దే. విశ. (ఉక్కు+అరి.) శౌర్యవంతుఁడు. "సీ. ఉక్కరివై పొంచినిక్కుచు నెంకకోలఁగూల నేయఁగ నల్లవాలిగాఁడు." అచ్చ. యు, కాం.

ఉక్కఱు. దే. అ. క్రి. ఉక్కడఁగు. "చ. చిఱునగవొప్ప గాండివము చెచ్చెరసజ్యము చేసిసేనలు, క్కఱరథసంబుమైనడరఁగన్వడిద్రోణియు నీపఁబోకయ, త్తఱిఁదఱుమంగ." భార. విరా. ౫. ఆ.

ఉక్కలుఁడు. వై. విశ. ధురంధరుఁడు. "మ. విలసచ్చక్రచతుష్కమైఘనతరద్వీపిత్వగావేష్టనో, జ్జ్వలమైకిష్కుచతుశ్శతత్రితయవిస్తారాఢ్యమై యుండువే. లెలుఁగుల్ పూనినకాంచనోన్నతరథం బెపెక్కఁగానెక్కియు, క్కలుఁడైయేగెను యుండుసైన్యమునకేక స్వామియాతండనగ్." హరి. పూ. ౮, ఆ.

ఉక్కళము. యు. దే. వి. శత్రువులెత్తివచ్చుటను దెలిసికొనుటకై యుంచు కావలి, కోవురము. "వ. అప్పుడప్పర్వతప్రదేశంబుననుక్కళంబున్న యక్షకిన్నరులు." ఉ, రా. 3, ఆ.—వై. పురాభిముఖమైనరాజమార్గము, ఉపనిష్కరము. "ఉపనిష్కరంబగునుక్కళమన." అం, భా. ద్వి. భూ.

ఉక్కిరిబిక్కిరి. దే. విశ. ఊపిరితిరుగనిది.

ఉక్కివము. దే. వి. కపటము. "సీ. గాండీవమాదిగాఁగలయాయుధంబుల నుక్కివంబున నప్పుడొడిచికొనఁగ, మఱచినవాఁడయ్యె." భార. ఆర. ౧, ఆ.

ఉక్కివుఁడు. దే. విశ. కపటముగలవాఁడు. "సీ. కడుఁగ్రొవ్వితొల్లి యెప్పుడునాకు నేఁ చేఁటఁజేయుపూజలు నేడు సేయనొల్ల, కుక్కివుఁడైనదామోదరుకఱవులు ఏని యొక్కచిడిపిగట్టునకుఁజేసిరి." హరి. పూ. ౭, ఆ

ఉక్కిస. దే. వి. పాడిదగ్గు. "గీ. ఉక్కిసయును దగ్గుఁబిక్కటిల్లె." భాగ. ౬, స్కం.

ఉక్కీఁడు. దే. విశ. (ఉక్కు+ఈఁడు.) మూర్ఖుఁడు "ఉక్కీలయినేర్పులేక తమకించి పయింబడినొచ్చువారు." నిర్వ. 3, ఆ.

ఉక్కు. దే. అ. క్రి. 1. చచ్చు; "ద్వి. ఘోరాహవంబునఁగుంభకర్ణాది, వీరులుపెక్కుంద్రు విషమవిక్రములు, ఉక్కిరందఱువిభుఁడొక్కఁడచిక్కె, నెక్కటిరఘురామునితఁడేమి గెలుచు." రా. యు, కాం.—2. నలఁగు. "ద్వి. కరములరామలక్ష్మణులనిద్దఱను, గరముక్కఁబట్టిరాక్షసుఁడుక్కుమీఱె." రా. ఆర, కాం.—వి. 1. ఆయస్సారము; 2. శౌర్యము; "చ. అనివినిపించినగ్ బలమురాంతకులుక్కునఁబేర్చియవ్వనం, బునఁగలదైత్యకోటిఁబొరిపుచ్చకలోకముబాధమానదం, చునరిగె." వి, పు. ౭, ఆ.—౩. స్థైర్యము. "క. ఎఱకలుగలకులశైలము, తెఱఁగుమెఱయరయమునెఱయనివికినెగసిబి. ట్టుఱుముజలధరము క్రియను, క్కుతితవ్వనమెల్ల నద్రువనార్చుచుఁ గడిమిగ్." భార. ఆర. ౬, ఆ. (ఈ పదమునకర్థము పరాక్రమము బలము అని చెప్పుచున్నారుగాని ("క. చక్కనగుమనినరక్కసుఁ, డక్కజముగఁబెఱిగివచ్చి యయ్యనిలజూనీ, యుక్కునుబీరముఁజూచెదఁ, జిక్కఁగనిల్వుమనికడు విజృంభించివడిగ్." భార. ఆది. ౬, ఆ. "గీ. ఇవ్విధంబునఁబోరెడునింద్రతనయు, నుక్కులావునునంతంతకెక్కుఁడయ్యె." భార. విరా. ౫, ఆ.) ఇత్యాది ప్రయోగములనుజూడ అది సరిగా తోఁచలేదు.)

ఉక్కుతీఁగ. దే. వి. (వీణలోనగువానికివేసెడు) ఉక్కుతంతి.

ఉక్కుతునియ. దే. వి. ఉక్కుతునుక. విణ. శూరుఁడు. "గీ. ద్రౌపదేయులు నాసుభద్రాసుతుండు, నుక్కుతునియలుగారె." భార. ఉద్యో. ౨, ఆ.

ఉక్కుమడఁగు. దే. అ. క్రి. 1. ఉక్కుచెడు; "చ. ఉఱకవిరోధిసైన్యముల నుక్కుమడంగఁగ నుల్లసద్గతిం. బఱప." భార. విరా. ౫, ఆ.—2. చచ్చు. (ప్రే. ఉక్కుమడఁచు. "ఎ, గీ. అనినివాతకవచులనుదానవులనాతఁ. డొక్కరుండకాదెయుక్కుమడఁచె." భార. విరా. ౪, ఆ.)

ఉక్కెఱ. వై. వి. చక్కెరఁజేర్చిపొరఁటినపిండి.

ఉక్త. సం. వి. ఆ. స్త్రీ. ఒకఛందస్సు. (చూ. ఛందస్సు.) విణ. చెప్పఁబడినది.

ఉక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. మాట; 2. సరస్వతి.

ఉక్థము. సం. వి. అ. న. సామవేదము.

ఉక్షము. సం. వి. న్. పుం. ఋషభము, ఎద్దు.

ఉఖ. సం. వి. ఆ. స్త్రీ. వంటకుండ, లోవి.

ఉఖ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఉఖయంగు వండఁబడినది, పైఠరము.

ఉగము. దే. వి. ఆయువు. "క. ఏనుంగనికరమరయక, పూనితిఁగాకిట్టియెడలఁబోసఁగు నెయేయుం, గానమెకాలనియమగతి, తోనావేఁటమునియుగముఁద్రుంగించెఁదుదన్." రాఘు. ౧, ఆ.

ఉగాది. దే. వి. చాంద్రాయణసంవత్సరాది.

ఉగ్గడించు. వై. అ. క్రి. మ్రోఁగు, శబ్దించు*. "బంగరుటందియలుగ్గడింపఁగన్." పాండు. ౨, ఆ.—స. క్రి. వచించు*; "గీ. అదియునుంగాక జనియించుటాదిగాఁగఁ, బసులలోనన పెరిగినపాలనుఁడు. వావిమాలినపశుమార్గవర్తనంబు, నూనుటరిదియెయిదియేలయుగ్గడింప." హరి.ఉ.3, ఆ. "హరినామాంకములుగ్గడించుచు." లక్ష్మీ. ౫, ఆ.

ఉగ్గడువు. వై. విణ. మిక్కిలి, అధికము. "చ. ఏటుగంటియయు, గ్గడువగునెత్తుటన్నడిసిక్రక్కెడు నెత్తుటఁగుంకుమచ్ఛవిం. బడసి." ఉ.హరి. ౪, ఆ.

ఉగ్గము. వై. వి. చేతఁబట్టుకొనిపోవుటకు అనుకూలముగా కలశాదుల ముఖమునఁ గట్టుత్రాడు.

ఉగ్గళించు. వై. అ. క్రి. నట్టువుఁడుకొలిపించు.

ఉగ్గించు. దే. స. క్రి. (పడుగు పేకలపోఁగులను) చేర్చు.

ఉగ్గు. దే. వి. 1. బిడ్డలకుఁ గలిపిపోసెడి చనుఁబాలాముదము; "చ. అతనికిభూతనామమిడియాదరణంబునఁ బ్రోచెనిందిరా, పతికృపనేగుదెంచియలప్తనివాసయుఁబొంచజన్యమన్, చతురవుఁ బాలడన్ విమలసత్యము పేరిటిపాలతోడన, చ్యుతపదభక్తి పేరిచముఁ రుగ్గుగఁ బెట్టుచుఁ బెంచెనర్థిలిన్." పర. ౧, ఆ.—2. ముదుత. "సీ. మేనియుగ్గులుమాన్చి మెదలకచిత్రరూపముఁభంగిఁ బర్వతభాతినుండె." వా. ౪, ఆ.

ఉగ్గుడు. దే. వి. మేర, మర్యాద. "ఎ, గీ. గడువనఁగ మేరయనఁగ నుగ్గుడటనంగ, నడరుమర్యాద." ఆం, భా. ద్వి. ఉ.

ఉగ్గుపడు. ద్వి. అ. క్రి. ముదుతపడు. "వ. జిగిదెగిబిగివదలి స్రగ్గియుగ్గుపడి తరంగితాయమానంబైన సర్వాంగీణచర్మంబును." కవిక. ౫, ఆ.

ఉగ్గులువాఱు. దే. అ. క్రి. (నూలిపోఁగు.) మెలిపడు.

ఉగ్మలి. దే. వి. ఆఁడుది, ఇంతి, మగువ, వనిత.

ఉగ్ర. సం. వి. ఆ. స్త్రీ. వసి. విణ. భయంకరురాలు.

ఉగ్రంపశ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రూరుఁడు; 2. భయంకరుఁడు.

ఉగ్రగంధ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకదినుసు ఓమము; 2. వసి.

ఉగ్రాక్షుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, వేఁడికంటివేలుపు.

ఉగ్రాణము. దే. వి. సామగ్రులుంచెడుగది, కోష్ఠము.

ఉగ్రుఁడు. సం. వి. అ. పుం. 1. శివుఁడు; 2. శూద్రదానియందు క్షత్రియునికిఁబుట్టి కోశరక్షణాదులచే బ్రదుకువాఁడు. విణ. భయంకరుఁడు.

ఉచింత. దే. వి. ఉస్తె, శుండి, (చూ.) ఉచ్చింత.

ఉచితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తగినది; 2. ఉంచఁబడినది; 3. ఎఱుఁగఁబడినది; 4. కొలఁదియిడఁబడినది.

ఉచ్చండము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆగ్రహముగలది; 2. వడిగలది.

ఉచ్చంద్రము. సం. వి. అ. పుం. అపరరాత్రము.

ఉచ్చట. సం. వి. ఆ. స్త్రీ. ఎట్రువముస్తె.

ఉచ్చము. సం. విణ. (అ. ఆ. అ.) ఉన్నతము, పొడవు.

ఉచ్చయము. సం. వి. అ. పుం. 1. సమూహము; 2. పోఁకముడి.

ఉచ్చరణము. సం. వి. అ. న. ఉచ్చారణము.

ఉచ్చరించు. సం. స. క్రి. వాక్రుచ్చు, చెప్పు.

ఉచ్చరితము. సం. విణ. (అ. ఆ. అ.) ఉచ్చరింపఁబడినది.

ఉచ్చాటనము. సం. వి. అ. న. 1. ఒకవిద్య; (చూ. విద్య.) 2. వేళ్లతోఁ బెఱుకుట.

ఉచ్చారణము. సం. వి. అ. న. ఉచ్చరించుట.

ఉచ్చారము. సం. వి. అ. పుం. పురీషము, విష్ఠ.

ఉచ్చావచము. సం. విణ. (అ. ఆ. అ.) బహుప్రకారములుఁగలది.

ఉచ్చి. దే. వి. సోఁడు, బ్రహ్మరంధ్రము.

ఉచ్చిఁత. దే. వి. ఉచితౌ. "సీ. చెవులకీతెల్లయుచ్చిఁతకాయలెంతేసి." య. ౧, ఆ.

ఉచ్చిచ్చిరె. దే. వి. కుక్కనుపిలుచుటయందగు ధ్వన్యనుకరణము.

ఉచ్చైశ్శ్రవము. సం. వి. అ. పుం. ఇంద్రునిగుఱ్ఱము, నిక్కువీనులజక్కి.

ఉచేకరించె. దే. అ. క్రి. (అనాదరముచే) ఉచుక్కుమను.

ఉచేక్కు. దే. వి. ఉచుకరించుటయందగు ధ్వన్యనుకరణము.

ఉచ్చె. వై. వి. కాలుమడి, మూత్రము*.

ఉచ్చెబుడ్డ. ద్వ. వి. నీరుతిత్తి, క్లోమము.

ఉచ్చెమల్లి. దే. వి. దిసమొల ఆఁడుది, నగ్నిక. "వ. అయ్యవసరంబునఁ గోటవియనంగ నొక్కయుచ్చమల్లివచ్చి యడ్డపడిన వానగ్నికంజూచి."ఉ, హరి. ౬, ఆ.

ఉచ్చె. దే. అ. క్రి. నాటివెడలు. "ఎ, గీ. ఉరము వడిఁదాఁకిపిఁపునసుచ్చిపోయె." భార. భీష్మ. 3, ఆ.—వి. ఉరి, వాగుర.

ఉచ్ఛిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) భుజింపఁగా మిగిలినది, ఎంగిలి.

ఉచ్ఛృంఖలము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డపాటు లేనిది.

ఉచ్ఛ్వానము. సం. విణ. (అ. ఆ. అ.) దట్టము.

ఉచ్ఛ్రయము. సం. వి. అ. పుం. ఉత్సేధము, పొడవు.

ఉచ్ఛ్రాయము. సం. వి. అ. పుం.——పై.——

ఉచ్ఛ్రితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పెరిగినది; 2. పొడవైనది; 3. పుట్టినది.

ఉచ్ఛ్వసితము. సం. వి. అ. న. ఊపిరివెలికిఁబుచ్చుట. విణ. ఊపిరివెలికిఁబుచ్చినది.

ఉచ్ఛ్వాసము. సం. వి. అ. పుం. 1. ఊపిరివెలికిఁబుచ్చుట; 2. ఊఁటట; 3. కలుఁజు; 4. ఆఖ్యాయికపరిచ్ఛేదము.

ఉజాడు. హిం. విణ. పొడయిన.

ఉజ్జయిని. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకపట్టణము.

ఉజ్జాసనము. సం. వి. అ. న. వధము, కొల.

ఉజ్జి. దే. విణ. ఉద్దియొక్కరూపాంతరము.

ఉజ్జీవనము. సం. వి. అ. న. జీవనము, బ్రదుకు.

ఉజ్జీవించె. సం. అ. క్రి. జీవించు, బ్రదుకు.

ఉజ్జృంభితము. సం. వి. అ. న. చేష్ట. విణ. విరిసినది.

ఉజ్జ్వలము. సం. వి. అ. పుం. సింగారము. విణ. 1. వెలుఁగునది; 2. తెల్లనిది; 3. విరియునది.

ఉజ్జె. దే. వి. ఊహ.

ఉజ్జగిల్లు. వై. అ. క్రి. కొలఁగు. "ముకుద్వాపరముజ్జగిల్లుతఱి." పాండు. 3, ఆ. (ప్రే. ఉజ్జగించు.)

ఉజ్జెగొను. దే. స. క్రి. (ఉజ్జె+కొను.) ఊహించు. "సీ. అపకీర్తికొడఁబడు నాగాములెఱుఁగఁడు లజ్జాభిమానంబులుజ్జగొనఁడు." రుక్మాం. ౫, ఆ.

ఉజ్జెనము. వై. వి. విడుపు. "గీ. అనినవాసకారంబునుజ్జనమొనర్చి, యక్కుమారుఁడుసేమిరా యనుచునుండె." విక్ర. 3, ఆ.

ఉజ్జెనసేయు. వై. స. క్రి. (ఉజ్జెనము+చేయు.) విడుచు. "సంధ్యాభివందనశ్రద్ధయుజ్జనసేయు." కాశీ. ౪, ఆ.

ఉజ్జెని. వై. వి. ఉజ్జయిని. "మ. తానేగెను, జనికిఁ సమ్మతిఁబాదుకంబువలనఁ సంతోషితస్వాంతుఁడై." విక్ర. ౨, ఆ.

ఉజ్జోయించె. దే. స. క్రి. ఊహించు.

ఉజ్జ్వకల్లు. ద్వ. వి. అగ్నిపర్వతమునుండి వెడలఁగ్రక్కఁబడినఱాయి.

ఉజ్ఝనము. సం. వి. అ. న. విడుపు, ఉజ్జనము.

ఉజ్ఝితము. సం. విణ. (అ. ఆ. అ.) విడువఁబడినది.

ఊటంకము. దే. వి. టూకి, సంగ్రహము.

ఉటంకి. దే. విణ. 1. చొరవగలవాఁడు; 2. ధైర్యముగలవాఁడు.

ఉటంకించె. దే. స. క్రి. సంగ్రహించు.

ఉటంకు. దే. విణ. ఉటంకియొక్కరూపాంతరము.

ఉటజము. సం. వి. అ. పుం, న. 1. ఆకుటిల్లు; 2. ఇల్లు.

ఉట్టంకణము. సం. వి. అ. న. స్థాపనము.

ఉట్టంకితము. సం. విణ. (అ. ఆ. అ.) స్థాపింపఁబడినది.

ఉట్టి. దే. వి. పిడతలులోనగునవియుంచుటకై దారములతోనల్లి వ్రేలఁగట్టెడియంత్రవిశేషము, శిక్యము.

ఉట్టిచీల. దే. వి. ఇరుప్రక్కల తలయేర్పడినచీల.

ఉట్టిపడు. దే. అ. క్రి. 1. ఉన్నట్టుండి కలుగు; 2. అతిశయించు. "ఆయతబంధురలంఘనోద్ధతిఁ గూర్చినవేగముట్టిపడ." శేష. ౨, ఆ.

ఉట్టు. దే. అ. క్రి. కాఱు, స్రవించు. "గీ. ఆర్చి నెత్తురుట్టనమ్మస్తకముపట్టి, కొనియతండుదాత్తఘోరభంగి, భ్రమరిపాతికురున్న పాలకునరదంబు, నందువైచియిట్టులనియెనధిప." భార. ద్రో. ౫, ఆ.—వి. ఉప్పుపండఁదగిననేల.

ఉట్రవడియము. ద్వ. వి. ఒకదినుసువడియము.

ఉట్లబొద్ది. దే. వి. ఒకానొకచెట్టు.

ఉతాణి. దే. విశ. గొప్ప, ఉన్నతము.

ఉడాయించే. హిం. క్రి. పాఱిపోవుట, హరించుట.

ఉడికిల్లు. దే. అ. క్రి. ఉడుకు, తపించు.

ఉడిగము. దే. వి. ఊడిగముయొక్క రూపాంతరము. "మహాస్రగ్ధర. అయ్యర్థులకుంబుత్తెంచెభూనాథుసతియుడిగమందో యజాతాక్షిచేతన్." వై. ౫, ఆ.

ఉడివోవు. దే. అ. క్రి. (ఉడిగి+పోవు.) తొలఁగు. "క. అడిసిగ్గులుతమకంబులు, నుడివోవఁగఁగేలికడఁకలొదవఁగ." మార్క. ౫, ఆ.

ఉడుఁబోతు. దే. విశ. (ఉడుగు+పోతు.) ఉడుగువాఁడు, విరతిశీలుఁడు.

ఉడుఁబోతుపిందె. దే. వి. కాపు ఉడిగినపిమ్మట చెట్లయందు కలిగెడుపిందె.

ఉడుక. వై. వి. వాద్యవిశేషము, హుడుక్కము.

ఉడుకాటము. దే. వి. ఉడుకాడుట.

ఉడుకాడు. దే. అ. క్రి. ఉడికిల్లు.

ఉడుకు. దే. అ. క్రి. తపించు. వి. తాపము.

ఉడుకుఁబోతు. దే. విశ. (ఉడుకు+పోతు.) ఈర్ష్యాళువు.

ఉడుకువ. దే. వి. ఊఱట, విరతి. "సీ. వావిరిపాదలెడివగపుసందడిఁబడియురియుచునునికికినుడుకువయును." భార. విరా. ౨, ఆ.

ఉడుక్క. వై. వి. ఉడుకయొక్క రూపాంతరము.

ఉడుగర. దే. వి. 1. కానుక; "గీ. కడఁకరానింగమునకుడుగరలొసంగె." అచ్చ. యు, కాం.—2. బహుమానము. "వ. ఇట్లుగావించియక్కరువలిపట్టికృష్ణతియక్కొమ్మచేతిగుఱుతుగొనివచ్చి నుద్దియసుద్దియుద్ధవిడినెఱింగించినఁబొంగిరాముండతనిఁగౌఁగిటంజేర్చి గారవించియుడుగరలిచ్చియనిచిన." య. 3, ఆ.

ఉడుగు. దే. అ. క్రి. కృశించు. స. క్రి. మాను. "ఉత్పలగంధినన్నుడిగియొడ్లనుబంపుము." భార. విరా. ౨, ఆ.

ఉడుత. దే. వి. వీఁపున మూఁడునిడుపుగీఱలుగల జంతువిశేషము, చిక్రోడము.

ఉడుపకుక్క. ద్వ. వి. (ఉడుము+కుక్క.) ఉడుములోనగువానివేఁటాడెడుతుచ్ఛశునకము, మొఅసడము. "క. జాగిలములుమొఅసడములు, సాగెఁగలసి చాపముక్తశరగతినందా, జాగిలముల దిరెఁబందుల, క్రైగోధాదికముగాలికడెరె నితరముల్." (ఇదిమఱియొకచోఁ చెప్పఁబడినప్పుడు.) "గీ. మున్నుజాగిలములఁగూడిచన్నయట్టి, యుడుపకుక్కలు కుందేళ్లనుందురువుల, నుడుముల గ్రహింపఁబుట్టలకడలఁబొదల, గిరులసరియలఁ బసివట్టితిరుగుచోఁట." స్వా. ౪, ఆ.

ఉడుపము. సం. వి. అ. న. ప్లవము, తెప్పమ్రాను.

ఉడుపు. దే. ప్రే. ఉడుగఁజేయు, ఉడిగించు.

ఉడుపుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, చుక్కలఱేఁడు.

ఉడుపుష్పము. సం. వి. అ. న. 1. అశోకము?; 2. తామర; 3. దాసనము?.

ఉడుము. దే. వి. బల్లివంటిరూపముగల ఒకపెద్దజంతువు, గోధ.

ఉడువు. ఉభ. దే. స. క్రి. ఉడుగు. "ఉ. వింతయొకాముశక్తి నుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్." భార. ఆది. ౭, ఆ.—సం. వి. ఉ. స్త్రీ, న. నక్షత్రము.

ఉడుసర. దే. వి. కాఁచి, వాయసి?.

ఉడ్కువ. దే. వి. ఉడుకువయొక్క రూపాంతరము. "చ. వలవదురోయఁబాండవులవారొకయుద్ధమువలెనిత్రిమ్మటన్, బలమఱిపన్యసత్వములపాల్పడిచచ్చినచోఁటఁబూరియున్, మొలవదె." భార. విరా. 3, ఆ.

ఉడ్డ. దే. వి. 1. నాలుగు; 2. రాశి.

ఉడ్డకేలువేలుపు. ద్వ. వి. విష్ణువు, చతుర్భుజుఁడు.

ఉడ్డమోమువేలుపు. ద్వ. వి. బ్రహ్మ, చతుర్ముఖుఁడు.

ఉడ్డా. దే. వి. ఉడ్డయొక్క రూపాంతరము.

ఉడ్డాడు. దే. అ. క్రి. కలఁగు. "ద్వి. వేగనందునిపల్లెవెఱచియుడ్డాడ, నలయకవర్షింపుఁడనిపల్కియనుప." భాగ. ౧౦, స్కం. (ప్రే. ఉడ్డాడించు.)

ఉడ్డీనము. సం. వి. అ. న. పైకెగరుట, నెగవు.

ఉడ్డుగుడుచే. దే. అ. క్రి. ఊపిరిత్రిప్పలేకబాధపడు, తికమకలాడు. "వ. ఉదవాసక్లేశంబుననుడ్డుగుడిచివెలుపలికిఁబుట ముగయుచు." పాండు. 3, ఆ.

ఉడ్లపల్లంచి. దే. వి. బాలిక్రీడావిశేషము.

ఉణుజు. దే. వి. మత్స్యవిశేషము. (అప్ర.)
ఉతక. దే. వి. ఉత్తరాసితిరిగెడుకొయ్య.
ఉతము. సం. విణ. (అ. ఆ. అ.) ఊతము, నేసినది.
ఉతుకు. దే. స. క్రి. ఉదుకు, గుంజు.
ఉత్కంఠ. సం. వి. ఆ. స్త్రీ. ఇష్టవస్తుప్రాప్తియందలి వేగిరపాటు, తహతహ.
ఉత్కంపించు. సం. అ. క్రి. ఆకంపించు, వణకు.
ఉత్కటము. సం. వి. అ. న. లవంగపుపట్ట. విణ. 1. అధికమైనది; 2. మదించినది.
ఉత్కము. సం. విణ. (అ. ఆ. అ.) ఉత్కంఠకలది.
ఉత్కరము. సం. వి. అ. పుం. 1. సమూహము; 2. రాశి.
ఉత్కర్షము. సం. వి. అ. పుం. శ్రేష్ఠ్యము, మేలు.
ఉత్కలము. సం. వి. అ. పుం. దేశవిశేషము.
ఉత్కలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్కంఠ; 2. పెద్ద అల; 3. హేల.
ఉత్కలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధురీణుఁడు, నిర్వాహకుఁడు.
ఉత్కారము. సం. వి. అ. పుం. 1. ధాన్యము తూర్పెత్తుట; 2. ప్రోగుచేయుట.
ఉత్కృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) శ్రేష్ఠము, మేలుచేయి.
ఉత్కోచము. సం. వి. అ. పుం. లంచము.
ఉత్క్రమణము. సం. వి. అ. న. మీఁదికిఁబోవుట.
ఉత్క్రోశము. సం. వి. అ. పుం. లకుముకిపిట్ట; గోరువంక. (అనికొందఱు.) పెన్నడపులుఁగు. (అనికొందఱు.)
ఉత్క్షిప్తము. సం. విణ. (అ.ఆ.అ.) ఎగఁజిమ్మఁబడినది.
ఉత్క్షేపము. సం. వి. అ. పుం. ఎగఁజిమ్ముట.
ఉత్ఖాతము. సం. వి. అ. న. 1. గజక్రీడ; 2. విషమస్థలము. విణ. పెల్లగింపఁబడినది.
ఉత్త. దే. విణ. రిక్తము, శూన్యము.
ఉత్తండములు. దే. వి. బ. ఆఁడువారికంఠభూషావిశేషము.
ఉత్తంభనము. సం. వి. అ. న. 1. నిలుపుట; 2. పొడిగించుట.
ఉత్తంభించు. సం. స. క్రి. 1. నిలుపు; 2. పొడిగించు.
ఉత్తంభితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నిలుపఁబడినది; 2. పొడిగింపఁబడినది.
ఉత్తంసము. సం. వి. అ. పుం, న. 1. పూఁగమ్మ; 2. సిగబంతి.

ఉత్తప్తము. సం. వి. అ. న. ఎండినమాంసము. విణ. 1. కదలినది; 2. కాఁచఁబడినది.
ఉత్తమ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తమురాలు; 2. చిఱుపాల**.** విణ. 1. ముఖ్యము; 2. (వ్యాకరణమునందు) కడపటిది.
ఉత్తమర్ణుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) అప్పిచ్చినవాఁడు
ఉత్తమాంగము. సం. వి. అ. న. శిరము, తల.
ఉత్తము. సం. విణ. (అ. ఆ. అ.) ఆర్ద్రము, తడిసినది.
ఉత్తర. సం. వి. ఆ. స్త్రీ. 1. నక్షత్రవిశేషము; 2. ఉత్తరపుదిక్కు; 3. విరాటునికూఁతురు. అ. న. ము. 1. ఒక అర్థాలంకారము; (చూ. అలంకారము.) 2. మాఱుమాట. విణ. 1. ఉత్తరపుదిక్కుది; 2. మీఁదిది.
ఉత్తరంగము. సం. వి. అ. న. కడపకుసరిమీఁదికమ్మి. విణ. లేచునట్టి అలలుగలది.
ఉత్తరక్రియ. సం. వి. ఆ. స్త్రీ. 1. (మృతులకుఁజేసెడి) అపరకర్మము.
ఉత్తరడొక్కరము. వై. వి. మల్లబంధవిశేషము.
ఉత్తరణము. సం. వి. అ. న. దాటుట.
ఉత్తరదోఃకరము. సం. వి. అ. న. ఉత్తరడొక్కరము. "శ్లో. గ్రీవాయాశ్చభుజాయాశ్చపాదేనాక్రమణేసతి, అన్యజాన్వవబంధేనకుర్యాదుత్తరదోఃకరమ్." అని శివతత్త్వరత్నాకరము.
ఉత్తరపక్షము. సం. వి. అ. పుం. సిద్ధాంతము.
ఉత్తరఫల్గుని. సం. వి. ఈ. స్త్రీ. నక్షత్రవిశేషము.
ఉత్తరభద్రపద. సం. వి. ఆ. స్త్రీ. నక్షత్రవిశేషము.
ఉత్తరవాసము. సం. వి. స్. న. ఉత్తరీయము. "సీ. చంద్రాతపముతోడ సరియైన వెలిపట్టుపుట్టముత్తరవాసముగధరించి." వై. ౮, ఆ.
ఉత్తరసాక్షి. సం. వి. న్. పుం. సాక్షులగుటకుసాక్షి.
ఉత్తరాషాఢ. సం. వి. ఆ. స్త్రీ. నక్షత్రవిశేషము.
ఉత్తరాసంగము. సం. వి. అ. పుం. ఉత్తరీయము.
ఉత్తరాసి. దే. వి. తలుపుక్రిందతిరిగెడుకుబుసము.
ఉత్తరించు. ఉభ. దే. స. క్రి. ఖండించు. "ఉత్తరించు తములపాకునిక్కొడుక్రియ." ఉ, హరి. ౪ ఆ. "ద్వి. తలలుత్తరింతు." రా. అర, కాం.—సం దాటు.
ఉత్తరీయము. సం. వి. అ. న. బయిరవాసము.
ఉత్తరుఁడు. సం. వి. అ. పుం. 1. సామంతునిచేరువనున్న రాజు; 2. విరాటునికొడుకు. విణ. ఉత్తముఁడు.
ఉత్తరువు. వై. వి. సెలవు, ఆజ్ఞ*.

ఉత్తరేను. దే. వి. అపామార్గము? (దీనినే ఉత్తరేణి యని వాడుదురు.)

ఉత్తరోత్తరము. సం. క్రి. విణ. అ. న. పైపై.

ఉత్తలపడు. ద్వ. అ. క్రి. (ఉత్తలము+పడు.) 1. త్వరపడు; "వీచీభుజావళి యాలింగనకేళి కుత్తలపడక." హరి. పూ. ౭, ఆ.—2. పరితాపపడు; "అనవినుచుం గలంగుహృదయంబునఁదాపముని వ్వటిల్ల." (ఆముక్త.) "అనుచునుత్తలపడునయ్యవసరంబున." భార. విరా. ౫, ఆ.—3. వ్యత్యస్తమగు; "చ. కలఁగెఁబయోనిధుల్ గిరులుకంపము నొందెఁజలించెభూమిది, క్కులునడఁకెక్ వియత్తలముగుబ్బటిలెక్ గ్రహతారకంబులు, త్తలపడఁజొచ్చె." భో. ౪. ఆ.—4. కలఁతపడు.

ఉత్తలపాటు. దే. వి. (ఉత్తలపడుట.) 1. త్వరపడుట; 2. పరితాపపడుట; 3. వ్యత్యస్తమగుట; 4. కలఁతపడుట.

ఉత్తలపెట్టు. దే. స. క్రి. (ఉత్తలము+పెట్టు.) 1. త్వరపఱచు; 2. పరితాపపడఁజేయు; 3. వ్యత్యస్తముకావించు; 4. కలఁతపఱచు.

ఉత్తలము. దే. వి. 1. త్వర; 2. పరితాపము; "క. చిత్తంబునఁబైకొనియెడు, నుత్తలమునడంచిముఖపయోరుహమునఁద, ల్లోత్తెడు వెడనవ్వునఁబ్రియు, చిత్తం బిగురొత్తఁజనియెఁజెలువయడవికిక్." సం. "సహభర్త్రాహసంతీవ హృదయేన విదూయతా." భార. అర. ౭, ఆ.—3. వ్యత్యాసము; 4. కలఁత. "ఉ. అత్తఱిఁగెంపుమీఱినఘనావళియాకసమెల్లఁగప్పి త్రొ, స్నెత్తురునెమ్ములుక్ గురిసెనీరధియెంతయు ఘూర్ణమానమై, యుత్తలమందెఁబర్వతములొక్కమొగిక్ గదలెక్ మహోల్కముల్, మొత్తము గట్టిరాలెబలముల్ వెఱఁగందఁగఁజేటు తెల్పుచుక్." నిర్వ. ౨, ఆ.

ఉత్తానము. సం. విణ. (అ. ఆ. అ.) 1. లోఁతులేనిది; 2. వెలికిలినది.

ఉత్తానశయుఁడు. సం. వి. అ. పుం. వెలికిలి పరుండుబిడ్డ, డింభుఁడు.

ఉత్తారకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దాఁటించువాఁడు.

ఉత్తార్యము. సం. విణ. (అ. ఆ. అ.) దాఁటఁదగినది.

ఉత్తాలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొడవైనది; 2. తొట్రుపాటుగలది; 3. మేలైనది; 4. విరివియైనది.

ఉత్తి. దే. వి. ఈడు, ప్రతినిధి. "చ. శమనతనూజమాద్రిజులుసాత్తులుగాఁజనియాపవనాళ్వదు, గ్గమువడిఁజొచ్చియధ్వరతురంగముఁబావనికిచ్చి తాఁద్రిపా, పములనడంచిసద్గతికిఁ బంపినక్రీడిబుణంబునేనత, త్సమరతలంబునక్ వినుతశౌర్యమునుత్తిగఁబెట్టితీర్చెదక్." జై. ౧, ఆ. (ఇది యింకను విచార్యము.)

ఉత్తీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) దాఁటఁబడినది.

ఉత్తుంగము. సం. విణ. (అ. ఆ. అ.) పొడవైనది.

ఉత్తుండి. సం. వి. ఈ. స్త్రీ. గురుజే?.

ఉత్తుఁడు. వై. విణ. తగినవాఁడు. "గీ. ఎన్నియేఁడులు మనుజుని యెమ్మగంగ, వారిలోనుండునన్ని వేల్వత్సరములు, నాకలోకమహాసుఖశ్రీకినాతఁ, డుత్తుఁడైయుండు నిర్మలచిత్తవృత్తి." భార. అను. ౨, ఆ.

ఉత్తేజనము. సం. వి. అ. న. 1. ప్రేరేఁచుట; 2. వాఁడిచేయుట; 3. నడపుట; 4. పుచ్చుట.

ఉత్తేజితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రేరేపఁబడినది; 2. వాఁడిచేయఁబడినది; 3. నడపఁబడినది; 4. పుచ్చఁబడినది.

ఉత్థము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నిలిచినది; 2. పుట్టినది.

ఉత్థానము. సం. వి. అ. న. 1. కూర్చుండిలేచుట; 2. పురుషప్రమాణము; 3. ప్రయత్నము; 4. ముంగిలి; 5. యుద్ధము; 6. మలముజాఱెడి రోగవిశేషము; 7. సంతోషము; 8. సమాప్తి; 9. సైన్యము.

ఉత్థాపకము. సం. విణ. (అ. ఆ. అ.) లేపునది.

ఉత్థాపనము. సం. వి. అ. న. లేపుట.

ఉత్థాపితము. సం. విణ. (అ. ఆ. అ.) లేపఁబడినది.

ఉత్థితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. లేచినది; 2. పుట్టినది; 3. పెరిగినది; 4. యత్నించినది.

ఉత్పతనము. సం. వి. అ. న. 1. ఎగయుట; 2. పుట్టుక.

ఉత్పతిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఎగిరెడుస్వభావముకలవాఁడు.

ఉత్పతితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎగసినది; 2. పుట్టినది.

ఉత్పతిష్ణువు. సం. విణ. ఉ. ఎగిరెడు స్వభావము గలవాఁడు.

ఉత్పత్తి. సం. వి. ఇ. స్త్రీ. జననము, పుట్టుక.

ఉత్పథము. సం. వి. అ. పుం, న. కానిత్రోవ.

ఉత్పన్నము. సం. విణ. (అ. ఆ. అ.) ఉత్థితము, పుట్టినది.

ఉత్పలపత్త్రము. సం. వి. అ. న. కలువ ఱేకు. బ. పిఱుఁదులమీఁదినఖక్షతములు. "చ. ఒనరఁగఁ జూడ సింపెసఁగనుత్పలపత్త్రములొప్పుచున్నవీ, ఘనతరసైకతంబుపయిఁగంటిరెకెన్నరకంతులార యం, చనుసమలీలనీఁదునొకయంబుజపాణికటీ నఖాంకముల్, గనుఁగొనినర్మగర్భములుగానొక యంగనపల్కెనవ్వుచున్." భాను. ౨, ఆ.

ఉత్పలము. సం. వి. అ. న. 1. కలువ; 2. చెంగల్వ కోష్టు?.

ఉత్పలశారిబ. సం. వి. ఆ. స్త్రీ. మామెన?.

ఉత్పశ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మీఁదుచూచు వాఁడు.

ఉత్పాటనము. సం. వి. అ. న. పెఱుకుట.

ఉత్పాటించు. సం. స. క్రి. పెఱుకు.

ఉత్పాటితము. సం. విశే. (అ. ఆ. అ.) పెఱుకఁబడినది.

ఉత్పాతము. సం. వి. అ. పుం. అపశకునము. (అనఁగా ఆబాలవిద్వజ్జనప్రసిద్ధమైన వస్తురూపమున కంటెభిన్నమైనవస్తురూపము. ఇది త్రివిధము.— దివ్యము, అంతరిక్షము, భౌమము అని. దివ్యము—అపూర్వగ్రహనక్షత్రములుపుట్టుట. అంతరిక్షము—పరివేషము ఇంద్రధనుస్సునుకలుగుట, కొఱవియుపిడుగునుపడుట. భౌమము—అపూర్వములైనచరాచరవస్తువులుకలుగుట. ఇవి దుఃఖ రోగప్రదములు.)

ఉత్పాదకము. సం. వి. అ. పుం. శరభము. విశే. కలిగించునది.

ఉత్పాదనము. సం. వి. అ. న. ఆపాదనము, కలిగించుట.

ఉత్పాదితము. సం. విశే. (అ. ఆ. అ.) ఆపాదితము, కలిగింపఁబడినది.

ఉత్పాదిల్లు. సం. అ. క్రి. కలుగు. (ప్రే. ఉత్పాదించు.)

ఉత్ప్రాసము. సం. వి. అ. పుం. మర్మము దూఱిపొఱ నాడెడు పరిహాసము.

ఉత్ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక అర్థాలంకారము; (చూ. అలంకారము.) 2. హెచ్చరికలేమి.

ఉత్ప్రేక్షించు. సం. స. క్రి. ఉత్ప్రేక్షకలుగఁజెప్పు.

ఉత్ఫుల్లము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వికసించినది; 2. బలిసినది.

ఉత్సంగము. సం. వి. అ. పుం. 1. ఒడి; 2. తొడ; 3. అభినయహస్తవిశేషము. (వ్రేళ్లుచాఁచిపట్టిన రెండుచేతులనుమనికట్లయందుఁగూర్చిబొమ్మునఁ బట్టినది.)

ఉత్సన్నము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పెల్లగింపఁబడినది; 2. పైకెత్తఁబడినది.

ఉత్సము. సం. వి. అ. పుం. ప్రస్రవణము, ఊట.

ఉత్సర్గము. సం. వి. అ. పుం. 1. త్యాగము; 2. దానము; 3. న్యాయము; 4. విడుపు; 5. సామాన్యము.

ఉత్సర్జనము. సం. వి. అ. న. 1. త్యాగము; 2. విడుపు.

ఉత్సర్జించు. సం. స. క్రి. విసర్జించు, విడుచు.

ఉత్సర్జితము. సం. విశే. (అ. ఆ. అ.) విడువఁబడినది.

ఉత్సవము. సం. వి. అ. పుం. 1. పండుగ; 2. కోరికలు కొనసాగుట; 3. గర్వము; 4. కోపము.

ఉత్సహించు. సం. అ. క్రి. యత్నించు, కడఁగు.

ఉత్సాదనము. సం. వి. అ. న. 1. నలుఁగు; 2. పెల్లగించుట; 3. పైకెత్తుట.

ఉత్సాదించు. సం. స. క్రి. 1. పెల్లగించు; 2. పైకెత్తు.

ఉత్సాదితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నలుఁగు పెట్టఁబడినది; 2. పెల్లగింపఁబడినది; 3. పైకెత్తఁబడినది.

ఉత్సారణము. సం. వి. అ. న. కదలించుట.

ఉత్సారించు. సం. స. క్రి. కదలించు.

ఉత్సారితము. సం. విశే. (అ. ఆ. అ.) కదలింపఁబడినది.

ఉత్సాహము. సం. వి. అ. పుం. 1. ప్రయత్నము; 2. సూత్రము.

ఉత్సాహవర్ధనము. సం. వి. అ. పుం. వీరరసము.

ఉత్సాహించు. సం. అ. క్రి. ఉద్యమించు, కడఁగు. "శా. మరుద్మైత్రింబొల్చుహంతాశులీలఁగుశుఁడు త్సాహించెసోదర్యుతోన్." జై. ౬, ఆ.

ఉత్సిక్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. అతిశయించినది; 2. గర్వించినది; 3. పొంగినది; 4. ప్రోక్షింపఁబడినది.

ఉత్సుకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఇష్టమైనకార్యమునందు ఉద్యోగించినవాఁడు.

ఉత్సృష్టము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇయ్యఁబడినది; 2. విడువఁబడినది.

ఉత్సేకము. సం. వి. అ. పుం. 1. అతిశయము; 2. గర్వము; 3. పొంగు; 4. ప్రోక్షణము.

ఉత్సేకించు. సం. అ. క్రి. 1. అతిశయించు; 2. గర్వించు; 3. పొంగు. స. క్రి. ప్రోక్షించు.

ఉత్సేధము. సం.వి.అ.న. శరీరము. పుం, న. పొడవు.
ఉదంచనము. సం. వి. అ. న. 1. మూకుడు; 2. విజృంభించుట; 3. పైకివైచుట.
ఉదంచితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. విజృంభించినది; 2. పైకివైవఁబడినది.
ఉదంతము. సం. వి. అ. పుం. వృత్తాంతము; సుద్ది.
ఉదంతుఁడు. సం. వి. అ. పుం. 1. మంచిమనుష్యుఁడు; 2. వర్తకుఁడు.
ఉదకము. సం. వి. అ. న. జలము, నీరు.
ఉదక్తము. సం. విణ. (అ. ఆ. అ.) చేఁదఁబడినది.
ఉదక్య. సం. వి. ఆ. స్త్రీ. రజస్వల, ముట్టుది.
ఉదగ్రము. సం. విణ. (అ.ఆ.అ.) 1. పొడవైనది; 2. భయంకరమైనది.
ఉదజము. సం. వి. అ. పుం. పసులఁద్రోలుట. విణ. నీటఁబుట్టినది.
ఉదధి. సం. వి. ఇ. పుం. సముద్రము, కడలి.
ఉదన్య. సం. వి. ఆ. స్త్రీ. నీళ్లుత్రాగనిచ్ఛ, నీరువట్టు.
ఉదన్వంతము. సం. వి. త్. పుం. సముద్రము, కడలి.
ఉదపానము. సం. వి. అ. పుం, న. కూపము, నుయ్యి.
ఉదయనీయ. సం. వి. ఆ. స్త్రీ. సమాప్తేష్టి.
ఉదయము. సం. వి. అ. పుం. 1. పుట్టుక; 2. ఉన్నతి; 3. తూర్పుకొండ; 4. పొడవు.
ఉదరంభరి. సం. విణ. ఇ. తనపొట్టపోసికొనువాఁడు.
ఉదరము. సం. వి. అ. న. 1. కడుపు; 2. యుద్ధము.
ఉదరిపడు. ద్వ. అ. క్రి. అదరిపడు. "గీ. ఉదరిపడి మేలుకని కన్నులువిదవిచ్చి, చూచి కానదయట్టి యాసొబగునచట." హరి. ఉ. 2. ఆ.
ఉదరిపాటు. ద్వ. వి. 1. అదరిపాటు; "ద్వి. ఉదరిపాటునఁదదంకోపరినుండి." విష్ణు. పూ. ౧, ఆ.—2. ఉలికిపాటు. "ఎ. గీ. అతనియాకారమునుజూచియదరిబెదరి, చెదరిపదములుతడఁబడనుదరిపాటు, గదుర." ఉ. రా. 3. ఆ.
ఉదరు. దే. అ. క్రి. అదరు, చలించు. "సీ. ఉదరిక్రేళ్లుతికెదునుగ్రకేసరులతోబిలగతాహులుకింకవెలికిసెగయ." హరి. పూ. 2. ఆ.
ఉదర్కము. సం. వి. అ. పుం. 1. రాఁగలకాలము; 2. రాఁగలఫలము; 3. ఉన్మత్తముల్లు.
ఉదర్చి. సం. వి. స్. పుం. అగ్ని. విణ. పైకెగయు మంటలుగలది.
ఉదవసితము. సం. వి. అ. పుం, న. గృహము, ఇల్లు.
ఉదశ్విత్తు. సం. వి. త్. న. సగమునీళ్లుచేర్చినమజ్జిగ.
ఉదస్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తోలఁగింపఁబడినవాఁడు.
ఉదాకరము. సం. వి. అ. పుం. సముద్రము, కడలి.
ఉదాత్తము. సం. వి. అ. పుం. 1. వేదమునందలిస్వరవిశేషము; (చూ. స్వరము.) 2. ఒక అర్థాలంకారము. (చూ. అలంకారము.)
ఉదాత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. గొప్పవాఁడు; 2. దయగలవాఁడు; 3. ఇచ్చువాఁడు; 4. ఒప్పిదముగలవాఁడు.
ఉదానము. సం. వి. అ. పుం. 1. కంఠమునందలి గాలి; 2. పాము; 3. బొడ్డు.
ఉదారము. సం. వి. అ. పుం. ధాన్యవిశేషము, ఊదరలు. "శ్లో. ప్రియంగవోహ్యుదారాశ్చ కోరదూషాస్సతీనకాః." విష్ణుపురాణము. ప్రథమాంశము. ౬, అధ్యాయము.
ఉదారుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇచ్చువాఁడు; 2. గొప్పవాఁడు; 3. తిన్నఁదనముగలవాఁడు.
ఉదాసము. సం. వి. అ. పుం. తగులమి.
ఉదాసించు. సం. స. క్రి. తిరస్కరించు.
ఉదాసీనుఁడు. సం. వి. అ. పుం. దండెత్తిపోవువానికి మిత్రుఁడగువాని దేశమునకు నావలి దేశపు రాజు. విణ. తగులనివాఁడు. ఉదాసీనపుమాటలు, దుర్భాషలు.
ఉదాస్థితుఁడు. సం. వి. అ. పుం. 1. వాకిటికావలివాఁడు; 2. స్వకర్మమునువదలినముని; 3. వేగులవాఁడు.
ఉదాహరణము. సం.వి.అ.న. చెప్పెడియర్థమునకు సరితాఁకునట్లు ఎత్తిచూపెడు అర్థాంతరము, తెలివిడి.
ఉదాహరించు. సం. స. క్రి. ఉదాహరణపఱచు.
ఉదాహారము. సం. వి. అ. పుం. ఉదాహరణము.
ఉదాహృతము. సం. విణ. (అ. ఆ. అ.) ఉదాహరింపఁబడినది.
ఉదితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడినది; 2. పుట్టినది.
ఉదియ. వై. వి. (ఉద్దియయొక్కరూపాంతరము.) యత్నము. "మ. పడిఁజుట్టుంజనియార్పుఁబేర్చుఁగదియన్ వచ్చున్ వెసన్ బ్రచ్చుఁజే, ద్వదనోంచుంగబలించుఁజించుఁదొలఁగున్ డాయున్ దెగన్ బ్రేయుఁబీ, ద్వదనోత్తున్ దివికెత్తుఁగిట్టియుదియన్ బట్టున్ బడంద్రోచుబ, ల్విడిఁదోఁచున్

రుధిరంబుఁబిల్చుఁబెలుచన్ వీక్షించుఁగ్రోధంబు నన్." రా. అర. ౨, ఆ.

ఉదియగొను. ద్వ. అ. క్రి. (ఉదియ+కొను.) యత్నించు. "సీ. ఒండొరునొప్పింపనుడుగక పెనఁగంగనొదవునదల్పులను దియగొనుచు." రా. అర. ౨, ఆ.

ఉదిరి. దే. వి. అపరంజి. "ఉదిరియంబరమువాఁడు." చంద్రా. ౧, ఆ.—విశ. తప్తము. "సీ. ఇదికోల మెఱుఁగుగాదుదిరిబంగారంపుఁబసిమిగ్రమ్మెడు పచ్చపట్టుగాని." పాండు. ౪, ఆ.

ఉదిరిగొను. దే. అ. క్రి. (ఉదిరి+కొను.) వందు, తపించు. "వ. ఇట్లుహృదయంబునంగదిరినమదనానలఁబు చేనుదిరిగొనియాసుదతిచిత్రరేఖకిట్లని యె." (ఇక్కడ ఉదిలగొనియనియుండవచ్చును. అయినను ప్రతులయందు పాఠము ఇట్లున్నది.) ఉ, హరి. ౫, ఆ.

ఉదిల. దే. వి. పరితాపము.

ఉదిలకొను. దే. అ. క్రి. ఉత్తలపడు, పరితపించు. "ఎ, గీ. మరుఁడుదోడ్తోడఁదేఁకువమాలికదిసి, తూపుగములక్రొవ్వాఁడిమిచూపనంత, కంతకునునగ్గలంబగువంతఁదూలి, పోయెఁబావకుఁడేమి చెప్పుదునరేంద్ర. వ. ఇట్లుమదనాగ్నినుదిలకొని యగ్నిదేవుండక్కాంతతోనేకాంతంబుననిట్లని యె." భార. అను. ౧, ఆ.

ఉదీచి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరపుదిక్కు.

ఉదీచ్యము. సం. వి. అ. న. కురువేరు. పుం. శరావతీ నదియెల్లగాఁగలపశ్చిమోత్తరముల మధ్యదేశము. విశ. ఉత్తరపుదిక్కుది.

ఉదీర్ణము. సం. విశ. (అ. ఆ. అ.) ఉదారము, గొప్పది.

ఉదుంబరపర్ణి. సం వి. ఈ. స్త్రీ. దంతి.

ఉదుంబరము. సం. వి. అ. న. రాగి. పుం. 1. మేడి; 2. గడప; 3. కుష్ఠభేదము.

ఉదుంబరుఁడు. సం. వి. అ. పుం. నపుంసకుఁడు, పేడి.

ఉదుకు. దే. స. క్రి. ఉతుకు, గుంజు.

ఉదుటు. దే. వి. ఉద్ధతి. "మూర్ఛతొలంగినఁగన్నువిచ్చిపేరుదుటునలేచెలక్ష్మణసహోదరుఁడు." ఉ, రా. ౭, ఆ.—విశ. ఉద్ధతము.

ఉదురు. దే. వి. ఉదుటు. "చ. చెదరకయక్షులద్దనుజశేఖరుబిట్టెదిరించిభీకర, ప్రదరపరంపరల్ గురిసిపైపయినైకవిధాయుధచ్ఛటల్, గుదిగొననించిబీరమునఁగోయనియార్చినచోమహోదరుం, డుదురుననొక్కఘోరగదయూనికృతాంతునిలీలనుగ్రుఁడై." ఉ, రా. 3, ఆ. (ఉదురుమిడుకు ఇత్యాదిపదప్రయోగమువలన నిది ప్రయోగవిరళముగానుండినను వ్రాయఁబడియెను.)

ఉదురుమిడుకు. దే. విశ. 1. ఉద్ధతుఁడు; 2. దుర్వినీతుఁడు.

ఉదూఖలము. సం. వి. అ. న. 1. ఱోలు; 2. గుగ్గిలపుచెట్టు.

ఉదూఢము. సం. విశ. (అ. ఆ. అ.) 1. పెండ్లియయినది; 2. బలిసినది; 3. వహింపఁబడినది.

ఉద్గతము. సం. విశ. (అ. ఆ. అ.) భేదించుకొని వెలికుఱికినది.

ఉద్గతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఎగవు; 2. పుట్టుక. "జగదుద్గతికినిబీజము." ఆము. 3, ఆ.

ఉద్గమనీయము. సం. వి. అ. న. ఉదికినదోవతిజోడు. (కొందఱదిత్రిలింగమనియుఁదినికర్థము ఉదికినదోవతి అనియు సహేతుకముగఁ జెప్పుచున్నారు.) విశ. ఎగయఁదగినది.

ఉద్గమము. సం. వి. అ. పుం. 1. ఎగవు; 2. పుట్టుక.

ఉద్గమించు. సం. అ. క్రి. ఎగయు.

ఉద్గరణము. సం. వి. అ. న. 1. క్రక్కుడు; 2. త్రేఁపు.

ఉద్గాఢము. సం. క్రి. విశ. అ. న. పెక్కు. విశ. అధికము.

ఉద్గాత. సం. వి. ఋ. పుం. యజ్ఞమునందుసామవేదతంత్రమునడపువాఁడు.

ఉద్గారము. సం. వి. అ. పుం. 1. క్రక్కుడు; 2. త్రేఁపు. (చూ. అభిఘారము.)

ఉద్గారించు. సం. అ. క్రి. త్రేఁచు.

ఉద్గీథము. సం. వి. అ. పుం. సామవేదము. (సామవేదముయొక్కభాగమని ఒకఁడు.)

ఉద్గీర్ణము. సం. విశ. (అ. ఆ. అ.) క్రక్కఁబడినది.

ఉద్ఘూర్ణము. సం. విశ. (అ. ఆ. అ.) పైకెత్తఁబడినది.

ఉద్గ్రాహము. సం. వి. అ. పుం. ఉగ్గము. ఎగఁబట్టుట. (అనికొందఱు.)

ఉద్గ్రీవుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. పైకెత్తఁబడిన మెడగలవాఁడు; 2. గర్వముగలవాఁడు.

ఉద్ఘనము. సం. వి. అ. పుం. చెక్కుడుమ్రానికి ఊఁతగా క్రిందనుంచుకొనెడి బల్లలోనగునది, దాయి.

ఉద్ఘము. సం. విశ. అ. పుం. ఇది వృత్తియందు ఉత్తరపదమై శ్రేష్ఠతను తెలుపును. (ఉదా. గవోద్ఘము. మొ.)

ఉద్ఘాటనము. సం. వి. అ. న. 1. ఏతము; 2. ఉగ్గడించుట; 3. భేదించుట.

ఉద్ఘాటించు. సం. స. క్రి. భేదించు, వ్రచ్చు.

ఉద్ఘాటితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉగ్గడింపఁబడినది; 2. భేదింపఁబడినది.

ఉద్ఘాతము. సం. వి. అ. పుం. 1. ఇనుపగుదియ; 2. కాలితొట్రుపాటు; 3. దెబ్బ; 4. ప్రారంభము.

ఉద్ఘుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ఉద్ఘోషింపఁబడినది.

ఉద్ఘోషము. సం. వి. అ. పుం. మొఱ.

ఉద్ఘోషించు. సం. అ. క్రి. మొఱపెట్టు.

ఉద్ద. దే. ఉప. మిక్కిలి. (ఉద్దవడి, ఉద్దవిడి ఇత్యాదులు. ఉద్దవడికి.—"ఉ. ఓమనుజేంద్ర నీ వెనుక నుద్దవడిం బఱతెంచు దానవీ, వామహనీయ వేగమునకంకిలి సేయక తూఁగ నోపినన్, గామితసిద్ధి నొందు." భో. ౭, ఆ.—ఉద్దవిడికి.—"క. విడువిడు తురగముఁ బట్టక, విడువక మార్కొన్న నుద్దవిడిఁ బ్రాణంబుల్, విడిపించి కానిపొఱఁగ, విడువఁడ కర్ణసుతుఁడనఁ బ్రవీరుఁడునగుచున్." జై. ౮, ఆ.

ఉద్దండము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొడవైనది; 2. ఎక్కువైనది.

ఉద్దండించు. సం. అ. క్రి. 1. ఎక్కుడగు; 2. పొడవగు.

ఉద్దంశము. సం. వి. అ. పుం. మత్కుణము, నల్లి.

ఉద్దరి. ద్వ. వి. (ఉద్ద+దరి.) వాటమైమిక్కిలిపొడవైనగట్టు.

ఉద్దరువు. వై. వి. నెలలోనగునవి యుంచి తీసికొనెడి వడ్డిలేనియప్పు.

ఉద్దానము. సం. వి. అ. న. 1. కట్టు; 2. మరుపుట.

ఉద్దాముఁడు. సం. వి. అ. పుం. వరుణుఁడు. విణ. 1. కట్టులేనివాఁడు; 2. స్వతంత్రుఁడు.

ఉద్దాలము. సం. వి. అ. పుం. విరిగి.

ఉద్దాలు. దే. వి. బ. చెప్పులు. "ఎ, గీ. పాదములఁ గిఱ్ఱుకిఱ్ఱని పలుకుచుండు, కుచ్చుటుద్దాలుఁ జేపట్టుఁ గోలయమర." హంస. 3, ఆ.

ఉద్ది. దే. వి. 1. జత; 2. గూడలులోనగువానితోఁ జల్లునీళ్లుపాఱెడు కాలువ మొదట పచ్చిక పెళ్లలు మొదలగువానిచే నేర్పఱుపఁబడిన మిట్టు; 3. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము. విణ. ఏ. సమానము.

ఉద్దించు. దే. స. క్రి. 1. జతపఱచు; "వ. మనమిద్దఱము నుద్దించుకొని కటార్లనెక్కటికయ్యంబు గావించుచు శౌర్యంబు కొలఁదినెఱపుదము." కళా. ౭, ఆ.—2. పోలు. "సీ. ఉదయాద్రి తటము నునుద్దించు నురమునఁ గౌస్తుభంబను దివాకరుఁడు దోఁప." ఉ, హరి. ౨, ఆ.

ఉద్దికాఁడు. దే. వి. 1. జతయైనవాఁడు; "భాస్వంతు నియుద్దికాఁడు." భల్లా. ౫, ఆ.—2. చెలికాఁడు. "ఎద్దుతత్తడిజోదునుద్దికాఁడు." అచ్చ. అర, కాం.

ఉద్దితము. సం. విణ. (అ.ఆ.అ.) బద్ధము, కట్టఁబడినది.

ఉద్దినము. సం. వి. అ. న. పట్టపగలు.

ఉద్దియ. వై. వి. యత్నము.

ఉద్దియసేయు. వై. అ. క్రి. (ఉద్దియ+చేయు.) యత్నించు. "ఉ. నిద్దుర మేలుకొమ్ము రజనీచరవంశవతంసకుంకుమం, బద్దినభంగి మింటన దెయామిని చెల్లెలు కాల్యసంధ్య రా, నుద్దియసేయుచున్నయది యుష్ణమయూఖుని తప్రసూతికిన్, బ్రొద్దులు చొచ్చియున్నయవి పూర్వదిశాసరసీరుహాక్షికిన్." నై. ౭, ఆ.

ఉద్దిష్టము. సం. విణ. (అ.ఆ.అ.) ఉద్దేశింపఁబడినది.

ఉద్దీఁడు. దే. వి. ఉద్దికాఁడు. "సీ. పిల్లదీపాడుచుఁ బెనఁగునుద్దీలచే గుద్దులఁబడి కందికుందికుంది." శేష. 3, ఆ.

ఉద్దీపకము. సం. వి. అ. పుం. కొండచీమ. విణ. వెలిఁగించునది.

ఉద్దీపనము. సం. వి. అ. న. 1. వెలుఁగుట; 2. విభావభేదము. (ఆలంబనగుణాదికము.)

ఉద్దీపితము. సం. విణ. (అ. ఆ. అ.) వెలిఁగింపఁబడినది.

ఉద్దేశము. సం. వి. అ. పుం. గుఱి.

ఉద్దేశించు. సం. స. క్రి. గుఱించు.

ఉద్దేశ్యము. సం. విణ. (అ.ఆ.అ.) గుఱింపఁదగినది.

ఉద్ద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు, వెలుఁగు.

ఉద్ద్రావము. సం. వి. అ. పుం. ఈడఁబోక.

ఉద్ద్రుతము. సం. విణ. (అ.ఆ.అ.) ఈడఁబోయినది.

ఉద్ధతము. సం. విణ. (అ. ఆ. అ.) గర్వించినది.

ఉద్ధతి. సం. వి. ఇ. స్త్రీ. ఉద్వృత్తి, గర్వము.

ఉద్ధరణము. సం. వి. అ. న. 1. పెకలించుట; 2. మీఁదికెత్తుట; 3. వాంతియొత్తినయన్నము.

ఉద్ధరణి. సం. వి. ఈ. స్త్రీ. నీళ్లెత్తిచేతఁబోసికొనెడు లోహసాధనవిశేషము.

ఉద్ధరించు. సం. స. క్రి. 1. పెల్లగించు; 2. మీఁదికెత్తు.

ఉద్ధర్త. సం.విణ. (ఋ.ఈ.ఋ.) ఉద్ధరించువాఁడు.
ఉద్ధర్షము. సం. వి. అ. పుం. ఉత్సవము, పండుగ.
ఉద్ధవము. సం. వి. అ. పుం. 1. పండుగ; 2. యజ్ఞవహ్ని; 3. డు. ఒక యాదవుఁడు.
ఉద్ధానము. సం. వి. అ. న. పొయ్యి.
ఉద్ధారకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఉద్ధరించువాఁడు.
ఉద్ధారణము. సం. వి. అ. న. ఉద్ధరించుట.
ఉద్ధారము. సం. వి. అ. పుం. 1. ఉద్దరువు; "తదవృద్ధికముద్ధారః" అని వైజయంతి. అప్పు. (అనికొందఱు.) 2. పైకెత్తుట; 3. లేవనెత్తుట.
ఉద్ధురము. సం. విణ. (అ. ఆ. అ.) 1. బరువైనది; 2. దట్టమైనది; 3. నిలుకడైనది.
ఉద్ధూతము. సం. విణ. (అ. ఆ. అ.) మీఁదికికదలింపఁబడినది.
ఉద్ధృతము. సం. విణ. (అ. ఆ. అ.) పయికెత్తఁబడినది; 2. చేదఁబడినది; 3. అనుభవించి విడువఁబడినది.
ఉద్ధృతి. సం. వి.ఇ.స్త్రీ. 1. గర్వము; 2. పైకెత్తుట.
ఉద్ధృతుఁడు. సం. వి. అ. పుం. పొలిమేరవిధమును సామంతులవలన విని దాని యనుభవాదులెఱిఁగి యాపొలిమేర నేర్పాటుచేసినవాఁడు. విణ. పైకెత్తఁబడినవాఁడు.
ఉద్బుద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తలఁపునకు వచ్చినది; 2. మేలుకొన్నది; 3. వికసించినది.
ఉద్బోధకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. తలఁపునకుఁదెచ్చువాఁడు; 2. మేలుకొలుపువాఁడు.
ఉద్బోధనము. సం. వి. అ. న. తలఁపునకుఁదెచ్చుట.
ఉద్బోధము. సం. వి. అ. పుం. 1. తలఁపు; 2. మేలుకోలు; 3. వికాసము.
ఉద్భటము. సం.వి.అ.పుం. తాఁబేలు. విణ. అధికము.
ఉద్భటుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. విణ. అధికుఁడు.
ఉద్భవము. సం. వి. అ. పుం. జననము, పుట్టుక.
ఉద్భవించు. సం. అ. క్రి. జనించు, పుట్టు.
ఉద్భాసితము. సం. విణ. (అ.ఆ.అ.) ప్రకాశితము, వెలిఁగింపఁబడినది.
ఉద్భిజ్జము. సం. విణ. (అ. ఆ. అ.) భూమిని భేదించుకొని పుట్టునది. (తరుగుల్మాదిః)
ఉద్భిదము. సం. విణ. (అ. ఆ. అ.)——పై.——(ఇది దకారాంతముగాను కలదు.)
ఉద్భిన్నము. సం. విణ. (అ. ఆ. అ.) విరిసినది.
ఉద్భూతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పుట్టినది; 2. పొడమైనది.
ఉద్భేదము. సం. వి. అ. పుం. 1. ఎగఁబ్రచ్చుట; 2. పుట్టుక.
ఉద్భ్రమము. సం. వి. అ. పుం. ఉబ్బించుట, ఊర్ధ్వభాగమునుకదలించుట. (అనికొందఱు.) అవ్యవస్థితచిత్తత. (అనికొందఱు.) చమత్కారము. (అనికొందఱు.)
ఉద్భ్రాంతము. సం. విణ. (అ.ఆ.అ.) తిరుగుడుపడినది.
ఉద్యతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. యత్నించినది; 2. పైకెత్తఁబడినది.
ఉద్యతి. సం. వి. ఇ. స్త్రీ. యత్నము, కడఁక.
ఉద్యమము. సం. వి. అ. పుం.——పై.——
ఉద్యమించు. సం. అ. క్రి. యత్నించు, కడఁగు.
ఉద్యానము. సం. వి.అ.న. 1. రాజుయొక్క సాధారణపుతోఁట; 2. ప్రయోజనము; 3. వెడలుట.
ఉద్యాపనము. సం. వి. అ. న. వెడలించుట.
ఉద్యుక్తము. సం.విణ. (అ.ఆ.అ.) ఉద్యోగించినది.
ఉద్యోగము. సం. వి. అ. పుం. యత్నము, కడఁక.
ఉద్యోగి. సం. విణ. (న్.ఈ.న్.) ఉద్యోగముకలవాఁడు.
ఉద్యోగించు. సం. అ. క్రి. ఉద్యమించు, కడఁగు.
ఉద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు.
ఉద్యోతితము. సం. విణ. (అ.ఆ.అ.) ప్రకాశితము.
ఉద్రంగము. సం. వి. అ. పుం. అంతరముననిలుచు వస్తువు.
ఉద్రము. సం. వి. అ. పుం. నీరుపిల్లి.
ఉద్రిక్తము. సం. విణ. (అ.ఆ.అ.) ఉద్రేకించినది.
ఉద్రేకము. సం. వి. అ. పుం. 1. విజృంభణము; 2. అతిశయము.
ఉద్రేకించు. సం. అ. క్రి. 1. విజృంభించు; 2. అతిశయించు.
ఉద్వర్తనము. సం.వి.అ.న. 1. ఎగయుట; 2. నలుఁగు; 3. రాయిడి. విణ. అతిక్రమించిననడతగలది.
ఉద్వహ. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు.
ఉద్వహనము. సం. వి. అ. న. ఎగఁబట్టుట.
ఉద్వహించు. సం. స. క్రి. 1. ఎగఁబట్టు; 2. మోచు

ఉద్వాహుఁడు. సం. వి. అ. పుం. కొడుకు. విశ. పైకె త్తువాఁడు.
ఉద్భ్రాంతము. సం. వి. అ. పుం. మదములేనియేనుఁగు. విశ. 1. క్రక్కఁబడినది; 2. భేదించుకొని వెలికుఱికినది.
ఉద్వాసనము. సం. వి. అ. న. 1. తొలఁగించుట; 2. వధించుట.
ఉద్వాహనము. సం. వి. అ. న. 1. పెండ్లాడుట; 2. ఉత్కంఠ.
ఉద్వాహము. సం. వి. అ. పుం. వివాహము, పెండ్లి.
ఉద్వాహిని. సం. వి. ఈ. స్త్రీ. రజ్జువు, త్రాడు.
ఉద్విగ్నము. సం. విశ. (అ.ఆ.అ.) 1. వ్యవస్థతప్పినది; 2. వెఱపునొందినది.
ఉద్వీక్షణము. సం. వి. అ. న. మీఁదుచూచుట.
ఉద్వృత్తము. సం. విశ. (అ. ఆ. అ.) గర్వించినది.
ఉద్వృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఉద్ధతి, గర్వము.
ఉద్వేగము. సం. వి. అ. న. పోఁక. పుం. 1. ఉబ్బించుట; ఊర్ధ్వభాగమునుకదలించుట. (అనికొందఱు.) అవ్యవస్థితచిత్తత. (అనికొందఱు.) చమత్కారము. (అనికొందఱు.) 2. వెఱపు.
ఉద్వేగిల్లు. సం. అ. క్రి. భీతిల్లు, వెఱచు.
ఉద్వేజనము. సం. వి. అ. న. 1. వెఱపు; 2. కలఁత.
ఉద్వేజితము. సం. విశ. (అ. ఆ. అ.) 1. వెఱపింపఁబడినది; 2. కలఁతపెట్టఁబడినది.
ఉద్వేలము. సం. విశ. (అ. ఆ. అ.) అగ్గలము.
ఉద్వేష్టనము. సం. వి. అ. న. చుట్టుకొనుట.
ఉద్వేష్టితము. సం. విశ. (అ. ఆ. అ.) చుట్టుకోఁబడినది.
ఉధ్మానము. సం. వి. అ. న. అధిశ్రయణి, పొయ్యి.
ఉనికి. దే. వి. 1. ఉండుట; "క. వేఁటకు తెఱఁగున నొరులకు, మాటాడకయునికి లెస్స." భార. విరా. ౧, ఆ.—2. స్థితి; "నిర్వికారవృత్తినున్నయునికికి." భార. ఆది. 3, ఆ.—3. స్థానము.
ఉనుకువ. దే. వి. ఉనికి, వాసము.
ఉనుచే. దే. ప్రే. ఉండఁజేయు, ఉంచు.
ఉన్నతము. సం. విశ. (అ. ఆ. అ.) పొడవైనది.
ఉన్నతి. సం. వి. ఇ. స్త్రీ. ఔన్నత్యము, పొడుపు.
ఉన్నమనము. సం. వి. అ. న. పైకెత్తుట.
ఉన్నమితము. సం. విశ. (అ. ఆ. అ.) పైకెత్తఁబడినది.
ఉన్నయము. సం. వి. అ. పుం. పైకెత్తుట.
ఉన్నరూపు. ద్వ. వి. యథార్థము.

ఉన్నవాఁడు. దే. విశ. 1. అన్యుఁడు; "మ. అతివాసిద్ధము నాటిబాలకునకీయాకారమీవర్ణమీ, గతియీహాసవిలోకనస్వరము లీగాంభీర్యమీ కాంతిపీఁ, డతఁడే కాఁదగునున్న వారలకునాయాత్మేశు సారూప్యసం, గతిసిద్ధింపదుపీనియందుమిగులం గౌతూహలంబయ్యెడిఁ." భాగ. ౧౦, స్కం. ఉ.—2. ఉన్నట్టివాఁడు.
ఉన్నాయము. సం. వి. అ. పుం. ఉన్నయము.
ఉన్నాహము. సం. వి. అ. న. పుల్లనీళ్లు.
ఉన్ని. దే. వి. గొఱ్ఱెబొచ్చు.
ఉన్నిద్రము. సం. విశ. (అ. ఆ. అ.) 1. మేలుకొన్నది; 2. వికసించినది.
ఉన్నె. దే. వి. ఉండుసె, (రూ.) ఉన్నె.
ఉన్మంథనము. సం. వి. అ. న. 1. కదలించుట; 2. చంపుట.
ఉన్మంథము. సం.వి.అ.పుం.1. చంపుట; 2. చిలుకుట.
ఉన్మంథితము. సం.విశ. (అ.ఆ.అ.) కదలింపఁబడినది.
ఉన్మత్తము. సం. వి. అ. పుం. ఉమ్మెత్తచెట్టు. విశ. వెఱ్ఱిత్తినది.
ఉన్మదితుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఉన్మాదము పట్టినవాఁడు.
ఉన్మదిష్ణువు. సం. విశ. ఉ.——పై.——
ఉన్మనుఁడు. సం. విశ. స్. ఉత్కంఠకలవాఁడు.
ఉన్మాథము. సం. వి. అ. పుం. 1. బోను; గాలము. (అనికొందఱు.) 2. వధము.
ఉన్మాథుఁడు. సం. వి. అ. పుం. వధించువాఁడు.
ఉన్మాదకుఁడు. సం. విశ. (అ. ఈ. అ.) ఉన్మదితుఁడు.
ఉన్మాదనము. సం. వి. అ. పుం. మన్మథునియొక్కయొకబాణము. (చూ. మన్మథుఁడు.)
ఉన్మాదము. సం. వి. అ. పుం. ఉమ్మాదము. (ప్రియవియోగవిభవభ్రంశాదులచే చేతనా చేతనములయందు సమానముగాఁ బ్రవర్తించుట.)
ఉన్మానము. సం. వి. అ. న. తులామానము, తూనిక.
ఉన్మార్గము. సం. వి. అ. పుం. 1. చెడ్డనడత; 2. తప్పుత్రోవ.
ఉన్మితము. సం. విశ. (అ. ఆ. అ.) కొలువఁబడినది.
ఉన్మిషితము. సం. విశ. (అ. ఆ. అ.) విరిసినది.
ఉన్మీలనము. సం. వి. అ. న. వికసించుట, విరియుట.
ఉన్మీలితము. సం. విశ. (అ. ఆ. అ.) విరిసినది.
ఉన్ముఖము. సం. విశ. (అ. ఆ. అ.) మీఁదుచూచునది.
ఉన్ముద్రము. సం. విశ. (అ. ఆ. అ.) విరిసినది.

ఉన్మూలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వేరుతెగినది; 2. అడుగుతోఁజెడినది.
ఉన్మూలించు. సం. స. క్రి. పెల్లగించు.
ఉన్మూలితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వేరుత్రెంపఁబడినది; 2. అడుగుతోఁ జెఱుపఁబడినది.
ఉన్మేషము. సం. వి. అ. పుం. వికాసము, గెలివి.
ఉపకంఠము. సం. వి. అ. న. దాపు. విణ. దాపైనది.
ఉపకరణము. సం. వి. అ. న. సాధనము, కొఱముట్టు.
ఉపకరించు. సం. అ. క్రి. ఉపయుక్తమగు, ఒదవు.
ఉపకర్త. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఉపకరించువాఁడు, మేలుచేయువాఁడు.
ఉపకారము. సం. వి. అ. పుం. 1. మేలు; 2. చెదరిన పువ్వులోనగునది.
ఉపకారి. సం. విణ. (న్. ఈ. న్.) ఉపకర్త.
ఉపకారిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉపకారముచేసెడుస్త్రీ; 2. ఉప్పరిగ; 3. ఉక్కెఱ.
ఉపకార్య. సం. వి. ఆ. స్త్రీ. ఉప్పరిగ. విణ. ఉపకరింపఁదగినది.
ఉపకుంచిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చిట్టేలకి; 2. నల్లజిలకఱ్ఱ.
ఉపకుల్య. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి.
ఉపకృతము. సం. వి. అ. న. ప్రయోజనము. విణ. ఉపకరింపఁబడినది.
ఉపకృతి. సం. వి. ఇ. స్త్రీ. ఉపకారము, మేలు.
ఉపక్రమము. సం. వి. అ. పుం. 1. ఉపాయము నెఱింగి ప్రారంభించుట; 2. చికిత్స; 3. మంత్రులులోనగువారిఁ బరీక్షించుట; 4. విక్రమము.
ఉపక్రమించు. సం. అ. క్రి. స. క్రి. ప్రారంభించు. (పౌరాణికుఁడుకథచెప్పనుపక్రమించెను.) "అధ్వరకర్మముపక్రమించె." రామా. ౮, ఆ.
ఉపక్రోశము. సం. వి. అ. పుం. నింద, దూఱు.
ఉపగతము. సం. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది.
ఉపగతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రాప్తి, పొందు.
ఉపగమము. సం. వి. అ. పుం. 1. అంగీకారము; 2. సమీపించుట.
ఉపగూఢము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కౌఁగిలింపఁబడినది; 2. దాఁచఁబడినది.
ఉపగూహనము. సం. వి. అ. న. 1. కౌఁగిలింత; 2. దాఁచుట.
ఉపగ్రహము. సం. వి. అ. పుం. 1. అనుకూలించుట; 2. ఉపయోగము; 3. చెఱఁబడ్డది; 4. చెఱ; 5. సూర్యాదిగ్రహణము.
ఉపగ్రాహ్యము. సం. వి. అ. న. ఉపహారము, కానుక.
ఉపఘ్నము. సం. వి. అ. పుం. సమీపాశ్రయము, ప్రాఁకు.
ఉపచయము. సం. వి. అ. పుం. 1. పొడవు; 2. వృద్ధి.
ఉపచరము. సం. వి. అ. పుం. గోమహిష్యాదిగర్భగ్రహణము, వెద. గోమహిష్యాదిప్రథమగర్భము. (అనికొందఱు.)
ఉపచరించు. సం. స. క్రి. 1. సమ్మానించు; 2. సేవించు.
ఉపచరితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సేవింపఁబడినవాఁడు, ఉపాసితుఁడు.
ఉపచాయ్యము. సం. వి. అ. పుం. యాగాగ్నియందు ఉపయోగింపఁదగిన పేరు.
ఉపచారము. సం. వి. అ. పుం. 1. సమ్మానము; 2. ఊడిగము; 3. లంచము; 4. వాడుక. (పంచోపచారములు.—స్నానము, పూజ, నైవేద్యము, ప్రదక్షిణము, నమస్కారము. షోడశోపచారములు.—ఆవాహనము, ఆసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, అభిషేకము, వస్త్రము, యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, ప్రదక్షిణము, నమస్కారము.)
ఉపచితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కాలినది; 2. కూడఁబెట్టినది; 3. వర్ధిల్లినది.
ఉపచిత్ర. సం. వి. ఆ. స్త్రీ. ఎలుకజీడి.
ఉపజాపకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) భేదము పుట్టించువాఁడు.
ఉపజాపము. సం. వి. అ. పుం. భేదోపాయము.
ఉపజిహ్విక. సం. వి. ఆ. స్త్రీ. కొండనాలుక.
ఉపజీవి. సం. విణ. (న్. ఈ. న్.) ఒకరినసుసరించి జీవించువాఁడు.
ఉపజీవించు. సం. స. క్రి. ఒకరిననుసరించి జీవించు.
ఉపజీవిక. సం. వి. ఆ. స్త్రీ. జీవనోపాయము.
ఉపజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ఉపదేశములేక తనంతట మొట్టమొదట పుట్టెడుజ్ఞానము. (వాల్మీకియొక్క శ్లోకనిర్మాణజ్ఞానమువంటిది.)
ఉపతప్త. సం. వి. ఋ. పుం. రోగము, తెవులు.
ఉపతాపము. సం. వి. అ. పుం. 1. సంతాపము; 2. రోగము; 3. తొందర.

ఉపతాయి. దే. వి. మల్లవిజ్ఞానము. "ఉపతాయిలోఁ దనకొదవెడుతోరహత్తముచూపి." భార. విరా. ౨, ఆ. (ప్రయోగములు విశేషముగాదొరకమిచేతను దొరకిన రెండు ప్రయోగములును సందిగ్ధములుగానుండుటచేతను ఈయర్థనిర్ణయము మనమ్మనకంత ప్రశస్తముగాఁ దోఁచలేదు.)

ఉపత్యక. సం. వి. ఆ. స్త్రీ. కొండచేరువనేల.

ఉపద. సం. వి. ఆ. స్త్రీ. ఉపగ్రాహ్యము, కానుక.

ఉపదంశము. సం. వి. అ. పుం. 1. ఊరుఁగాయ; 2. కొఱుకురోగము.

ఉపదర్శకుఁడు. సం. వి. అ. పుం. తప్పునడవకచూచుకొనువాఁడు.

ఉపదానము. సం. వి. అ. న. 1. అరణము; 2. కానుక.

ఉపదిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ఉపదేశింపఁబడినది.

ఉపదేశము. సం. వి. అ. పుం. హితవచనము.

ఉపదేశించు. సం. స. క్రి. ఉపదేశముచేయు, పన్ను.

ఉపదేష్ట. సం. విశే. (ఋ. ఈ. ఋ.) ఉపదేశించువాఁడు, ఉపదేశకుఁడు.

ఉపదేహిక. సం. వి. ఆ. స్త్రీ. చెదపురుగు.

ఉపద్రవము. సం. వి. అ. పుం. విప్లవము, హాని.

ఉపద్రష్ట. సం. వి. ఋ. పుం. కార్యములవిచారించుకొనువాఁడు.

ఉపధ. సం. వి. ఆ. స్త్రీ. 1. ధర్మార్థకామములచేత మంత్రిలోనగువారిచిత్తమును పరీక్షించుట; 2. (వ్యాకరణమున) కడపటియక్షరమునకు ముందటియక్షరము.

ఉపధర్మము. సం. వి. అ. పుం. పాషండధర్మము.

ఉపధానము. సం. వి. అ. న. 1. తలగడ; 2. విషము; 3. స్నేహము.

ఉపధావించు. సం. అ. క్రి. ప్రధావించు, పాఱు.

ఉపధి. సం. వి. ఇ. పుం. 1. కపటము; 2. బండికల్లు.

ఉపధూపితము. సం. వి. అ. పుం. సమీపించినయస్తమయము. విశే. 1. చావుసమీపించినది; 2. పొగవేయఁబడినది.

ఉపనతము. సం. విశే. (అ. ఆ. అ.) కదిసినది.

ఉపనయనము. సం. వి. అ. న. వడుగు, (రూ.) ఉపనయము, ఉపనాయము.

ఉపనాహము. సం. వి. అ. పుం. 1. తంతిచుట్టెడు బిరడ; 2. వ్రుంటిమీఁదపూసెడుమందు.

ఉపనిధి. సం. వి. ఇ. పుం. చెప్పకచూపకయుంచిన యిల్లడ, వాడిక.

ఉపనిషత్తు. సం. వి. ద్. స్త్రీ. 1. వేదాంతము; 2. ధర్మము; 3. ఏకాంతము.

ఉపనిష్కరము. సం. వి. అ. న. ఉక్కళము, (రూ.) ఉపనిష్కరము.

ఉపనీతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. వడుగైనవాఁడు; 2. సమీపమునకు తేఁబడినవాఁడు.

ఉపన్యసించు. సం. స. క్రి. 1. ఉనుచు; "వ. పురుషోత్తమునందుఁజిత్తంబుపన్యసించి." భాగ. ౨, స్కం.—2. ఉపన్యాసముచేయు.

ఉపన్యాసము. సం. వి. అ. పుం. ఏదేనియొకవిషయమునెత్తి విస్తరించిచెప్పుట.

ఉపపతి. సం. వి. ఇ. పుం. జారుఁడు, అంకుమగఁడు.

ఉపపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. కలిమి; 2. అంతము; 3. అర్హత; 4. కారణము; 5. దృష్టాంతము; 6. పుట్టుక; 7. వృత్తాంతము.

ఉపపన్నము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉపపత్తి కలది; 2. పుట్టినది.

ఉపపాదకము. సం. విశే. (అ.ఆ.అ.) కలిగించునది.

ఉపపాదనము. సం. వి. అ. న. కలిగించుట.

ఉపపాదితము. సం. విశే. (అ. ఆ. అ.) కలిగింపఁబడినది.

ఉపప్లవము. సం. వి. అ. పుం. 1. ఉత్పాతము; 2. ఉపద్రవము; 3. రాహువు.

ఉపబర్హము. సం. వి. అ. పుం. ఉపధానము, తలగడ.

ఉపబృంహణము. సం. వి. అ. న. చక్కఁగా పెరుగుట, సంవృద్ధి.

ఉపబృంహితము. సం. విశే. (అ.ఆ.అ.) చక్కఁగా పెరిగినది, సంవర్ధితము.

ఉపభుక్తము. సం. విశే. (అ. ఆ. అ.) అనుభవింపఁబడినది.

ఉపభృత్తు. సం. వి. త్. స్త్రీ. స్రుగ్భేదము.

ఉపభోగము. సం. వి. అ. పుం. అనుభవము.

ఉపభోగ్యము. సం. విశే. (అ. ఆ. అ.) అనుభవింపఁదగినది.

ఉపమ. ఉభ. వై. వి. ఉపాయము. "గీ. నృపజనధూటినివధియింపనుపమయొకటి, యాత్మలోపల యోచించియద్భుతముగ." "గీ. తత్క్షణంబయొక్కతస్కరుఁగల్పించి, యార్యవినుత శీలయైన కుట్టి, జనవరేణ్యదేవిసమయింపఁదగునుపా,

యంబుగఁ బ్రియమగునని నవాఁడు." హరిశ్చ. ౫,
ఆ.—సం. ఆ. స్త్రీ. 1. ఒకఅర్థాలంకారము; (చూ. అలంకారము.) 2. పోలిక; 3. పోల్పఁదగినచంద్రాది. విశ. ఉత్తరపదమైనచో సమానము.
ఉపమరి. వై. విశ. వెరవరి, ఉపాయశాలి.
ఉపమాత. సం. వి. ఋ. స్త్రీ. దాది. విశ. ఉపమానము చెప్పెడువాఁడు.
ఉపమానము. సం. వి. అ. న. 1. పోలిక; 2. పోల్పఁదగినచంద్రాది.
ఉపమించు. సం. స. క్రి. పోల్చు.
ఉపమితము. సం. విశ. (అ.ఆ.అ.) ఉపమింపఁబడినది, పోల్పఁబడినది.
ఉపమితి. సం. వి. ఇ. స్త్రీ. ఉపమానము, పోలిక.
ఉపమేయము. సం. వి. అ. న. పోలికయందలివిషయము. విశ. పోల్పఁదగినది.
ఉపయమము. సం.వి.అ.పుం. ఉద్వాహము, పెండ్లి.
ఉపయాచితకము. సం. వి. అ. న. అభీష్టసిద్ధికై దేవతలకిచ్చెడుద్రవ్యము, మ్రొక్కుబడి.
ఉపయామము. సం. వి. అ. పుం. ఉపయమము.
ఉపయుక్తము. సం. విశ. (అ. ఆ. అ.) ఒదవుబడియైనది.
ఉపయోగము. సం. వి. అ. పుం. ఒదవుబడి.
ఉపయోగించు. సం. అ. క్రి. ఒదవు.
ఉపరంధ్రము. సం. వి. అ. న. తొలకు.
ఉపరక్తుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. రాహువుచే పట్టఁబడినవాఁడు; (చంద్రుఁడు లేక సూర్యుఁడు.) 2. వ్యసనార్తుఁడు.
ఉపరక్షణము. సం. వి. అ. న. బైత్తములవారు సందడి లేక తొలఁగించుట. శిబిరరక్షణముకొఱకు చుట్టుఁబెట్టిన వెలుగులోనగునది. (అనికొండలు.)
ఉపరతము. సం. విశ. (అ. ఆ. అ.) ఉడిగినది.
ఉపరతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఉడుకున; 2. పురుషాయితము.
ఉపరథ్య. సం. వి. ఆ. స్త్రీ. పసులులోనగువాని రాకపోకలచేత నేర్పడిన ఊరిముందటిదారి, పుంత.
ఉపరాగము. సం. వి. అ. పుం. 1. రాహువు సూర్యచంద్రులను బట్టుట; 2. అన్యాయము; 3. గ్రహకల్లోలము; 4. వ్యసనము.
ఉపరామము. సం. వి. అ. పుం. ఉడుకువ.
ఉపరుద్ధము. సం. విశ. (అ. ఆ అ.) అడ్డగింపఁబడినది.
ఉపరోధము. సం.వి.అ.పుం. అవరోధము, అడ్డగింత.
ఉపరోధించు. సం.స.క్రి. అవరోధించు, అడ్డగించు.
ఉపల. సం. వి. ఆ. స్త్రీ. 1. కల్పపుగుండు; 2. పాత్రము; 3. మొరపతాయి. అ. పుం. ము. 1. తాయి; 2. రత్నము.
ఉపలంభము. సం. వి. అ. పుం. అనుభవము.
ఉపలక్షణము. సం. వి. అ. న. ఒకటినుద్దేశించి చెప్పినది సామాన్యధర్మముచే తదితరస్థలములయందును ప్రవర్తించుట.
ఉపలబ్ధము. సం. విశ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది; 2. తెలియఁబడినది.
ఉపలబ్ధి. సం. వి. ఇ. స్త్రీ. 1. తెలివి; 2. పొందు.
ఉపలాలనము. సం. వి. అ. న. బుజ్జగము.
ఉపలాలించు. సం. స. క్రి. బుజ్జగించు.
ఉపలాలితము. సం. విశ. (అ. ఆ. అ.) బుజ్జగింపఁబడినది.
ఉపలింగము. సం. వి. అ. న. ఉపద్రవము.
ఉపలిప్తము. సం. విశ. (అ.ఆ.అ.) అలుకఁబడినది.
ఉపలేపనము. సం. వి. అ. న. గోముఖము, అలుకుట.
ఉపవడము. దే. వి. మేలుకొనుట, అవబోధము. (ఉప్పవడముయొక్క రూపాంతరము.)
ఉపవనము. సం. వి. అ. న. ఆరామము, తోఁట.
ఉపవర్తనము. సం. వి. అ. న. దేశము, విలాతి.
ఉపవసథము. సం. వి. అ. పుం. గ్రామము, ఊరు.
ఉపవసించు. సం. అ. క్రి. భుజింపకుండు, పస్తుండు.
ఉపవస్తము. సం. వి. అ. పుం, న. ఉపవాసము.
ఉపవాసము. సం. వి. అ. పుం. న. పస్తు.
ఉపవాహ్యము. సం. వి. అ. పుం. రాజెక్కెడి యేనుఁగు, ఔపవాహ్యము.
ఉపవిష. సం. వి. ఆ. స్త్రీ. అతివసకి.
ఉపవిష్టుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) కూర్చుండినవాఁడు.
ఉపవీతము. సం. వి. అ. న. ఎడమభుజముమీఁదుగా కుడిపార్శ్వమున వ్రేలెడు జందెము.
ఉపవేశము. సం. వి. అ. పుం. ఆసన, కూర్చుండుట.
ఉపశమము. సం.వి.అ.పుం. 1. అడఁగుట; 2. ఓర్పు.
ఉపశమించు. సం. అ. క్రి. 1. అడఁగు; 2. ఓర్చు. (రూ. ఉపశమిల్లు.)
ఉపశయము. సం. వి. అ. పుం. వలయొడ్డియామెంత తానుదాఁగియుండుటకై త్రవ్వినపల్లము, మాటు.

ఉపశల్యము. సం. వి. అ. న. గ్రామముచేరువనేల.
ఉపశాంతి. సం.వి.ఇ.స్త్రీ. 1. అడఁగుట; 2. ఓర్పు.
ఉపశాయము. సం. వి. అ. పుం. 1. కావలివారు వరుసక్రమమున పండుకొనుట; 2. వరుస.
ఉపశోభితము. సం.విశ.(అ.ఆ.అ.) ప్రకాశించినది.
ఉపశ్రుతము. సం. విశ. (అ. ఆ. అ.) సమ్మతింపఁబడినది, ఒడఁబడినది.
ఉపశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. తమభాషణమప్పుడు డబ్బాటునఁగలిగెడిశుభాశుభసూచకమగు అన్యసంభాషణశ్రవణము; 2. ఒడఁబాటు.
ఉపసంపన్నము. సం. విశ. (అ.ఆ.అ.) 1. యజ్ఞార్థము చంపఁబడినది; (పశ్వాది.) 2. నీళ్లుపోసి వండినది.
ఉపసంవ్యానము. సం.వి.అ.న. పరిధానము, దోవతి.
ఉపసంహరించే. సం.స.క్రి. 1. మరలించు; 2. సంహరించు.
ఉపసంహారము. సం. వి. అ. పుం. 1. మరలించుట; 2. సంహారము.
ఉపసరము. సం. వి. అ. పుం. (చూ.) ఉపచరము.
ఉపసర్గము. సం. వి. అ. పుం. 1. (క్రియాయోగమున.) ప్రాది; 2. ఉత్పాతము; 3. ఒకానొక రోగము.
ఉపసర్జనము. సం. వి. అ. న. అప్రధానము.
ఉపసర్పణము. సం.వి.అ.న. ఆశ్రయము, ప్రాపు.
ఉపసర్పించే.సం.స.క్రి.ఆశ్రయించు,ప్రాపుగొను.
ఉపసర్య. సం. వి. ఆ. స్త్రీ. తొలిచూలావు.
ఉపసూర్యకము. సం. వి. అ.న. సూర్యపరివేషము.
ఉపస్కరము. సం. వి. అ. పుం. సంబారము.
ఉపస్థానము. సం. వి. అ. న. 1. చేరిక; 2. సేవ.
ఉపస్థితము. సం. విశ. (అ. ఆ. అ.) చేరినది.
ఉపస్థితి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేరిక; 2. తోఁచుట.
ఉపస్పర్శము. సం. వి. అ. పుం. 1. ఆచమనము; 2. స్పర్శము; 3. స్నానము.
ఉపహతము. సం.విశ. (అ. ఆ. అ.) 1. ఉపద్రవము నొందినది; 2. నాశమునొందినది.
ఉపహతి.సం.వి.ఇ.స్త్రీ. 1. ఉపద్రవము; 2.నాశము.
ఉపహారము.సం.వి.అ.పుం. ఉపాయనము, కానుక.
ఉపహితము. సం. విశ. (అ.ఆ.అ.) ఉంచఁబడినది.
ఉపహ్వరము. సం. వి. అ. న. 1. ఏకాంతము; 2. సమీపము.

ఉపాంగము. సం. వి. అ. పుం. 1. నుతిపోసెడి తిత్తి; 2. మీమాంసాది. (అవి. ౪.—మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము.)
ఉపాంతము. సం. వి. అ. పుం. 1. సమీపము; 2. మూల. విశ. సమీపించినది.
ఉపాంశు. సం. అవ్య. ఏకాంతము. "గంజాహాలలు పాంశునభుజించునధముల." ఆము. ౪, ఆ.—వి. ఉ. పుం. వు. జపభేదము.
ఉపాకరణము. సం. వి. అ. న. సంస్కారపూర్వకముగా వేదమును గ్రహించుట.
ఉపాకర్మము. సం. వి. న్. న.——వై.——
ఉపాకృతము. సం. వి. అ. పుం. యజ్ఞమునందు అభిమంత్రించి చంపఁబడినపశువు. విశ. కుదియింపఁబడినది.
ఉపాఖ్యానము. సం. వి. అ. న. ఇతిహాసము.
ఉపాగతము. సం. విశ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది; 2. వచ్చినది.
ఉపాత్తము. సం.విశ. (అ.ఆ.అ.) 1. పొందఁబడినది; 2. అపహరింపఁబడినది.
ఉపాత్యయము. సం. వి. అ. పుం. అతిక్రమణము, తుటారము.
ఉపాదానము. సం. వి. అ. న. 1. కారణము; 2. విషయములవలనపాఱెడు ఇంద్రియములను మరలించుట.
ఉపాదేయము. సం. విశ. (అ. ఆ. అ.) గ్రహింపఁదగినది.
ఉపాధానము. సం. వి. అ. న. 1. ఉంచుట; 2. ధరించుట; 3. కప్పుట.
ఉపాధి. సం వి. ఇ. పుం. 1. ధర్మచింత; 2. కపటము; 3. కుటుంబమునందు మిక్కిలి యాసగలవాఁడు; 4. విశేషణము.
ఉపాధ్యాయ. సం. వి. ఆ. స్త్రీ. ఉపాధ్యాయత్వముచేసెడు ఆఁడుది.
ఉపాధ్యాయాని. సం. వి. ఈ. స్త్రీ. ఉపాధ్యాయుని పెండ్లాము.
ఉపాధ్యాయి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఉపాధ్యాయత్వముచేసెడి ఆఁడుది; 2. ఉపాధ్యాయుని పెండ్లాము.
ఉపాధ్యాయుఁడు. సం. వి. అ. పుం. 1. వేదమును చదివించువాఁడు; 2. చదువుచెప్పువాఁడు.
ఉపానహము. సం. వి. హ్. స్త్రీ. చెప్పులు.

ఉపాయనము. సం. వి. అ. న. ఉపహారము, కానుక.

ఉపాయము. సం. వి. అ. పుం. 1. వెరవు; 2. పాంచు. (చతురుపాయములు.—సామము, భేదము, దానము, దండము. మాయ, ఉపేక్ష, ఇంద్రజాలము. ఈమూటినిగూడఁజేర్చి సప్తోపాయములని కొందఱు నీతికోవిదులు చెప్పుదురు. మఱియు నాయకుఁడునాయికయొక్క కోపమును పోఁగొట్టునపుడు ఉపయోగించెడు ఉపాయములు ఆఱు.—సామము, భేదము, దానము, నతి, ఉపేక్ష, రసాంతరము.)

ఉపార్జనము. సం. వి. అ. న. సంపాదనము, గడన.

ఉపార్జించే. సం. స. క్రి. సంపాదించు, గడించు.

ఉపార్జితము. సం. విణ. (అ. ఆ. అ.) గడింపఁబడినది.

ఉపాలంభము. సం. వి. అ. పుం. మర్మముదూఱిపాఅనాడుట.

ఉపాలంభించే. సం. స. క్రి. మర్మముదూఱిపాఅనాడు.

ఉపాలబ్ధము. సం. విణ. (అ.ఆ.అ.) మర్మముదూఱిపాఅనాడఁబడినది.

ఉపావృత్తము. సం. విణ. (అ.ఆ. అ.) పలుమాఱు నేలఁబొర్లాడినది. (గుఱ్ఱము.)

ఉపాశ్రయము. సం.వి.అ.పుం. 1. ప్రాపు; 2. ఆనిక.

ఉపాశ్రితము. సం. విణ. (అ.ఆ.అ.) ఆశ్రయింపఁబడినది.

ఉపాసంగము. సం. వి. అ. పుం. అమ్ములపొది.

ఉపాసకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సేవకుఁడు.

ఉపాసన. సం. వి. ఆ. స్త్రీ. అ. న. సేవ. అ. న. ము. 1. శరాభ్యాసము; 2. పీఁట.

ఉపాసము. వై. వి. ఉపవాసము. "క. దినమొక్కొక్కటియొక్కఁగ, వనజాక్షుండుపవసించివత్సరమెల్లం, జనఁగానొక్కొకయదియె, క్కనుపాసం బుండియశనకర్మమునడపుఁ." ఉ, హరి. ౨, ఆ.

ఉపాసించే. సం. స. క్రి. సేవించు, కొలుచు.

ఉపాసిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఉపాసించువాఁడు.

ఉపాసితుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ఉపాసింపఁబడినవాఁడు. సేవితుఁడు.

ఉపాసీనుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) సమీపమందుఁ గూర్చున్నవాఁడు.

ఉపాస్తి. సం. వి. ఇ. స్త్రీ. ఉపాసనము, సేవ.

ఉపాస్యుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ఉపాసింపఁదగినవాఁడు, సేవ్యుఁడు.

ఉపాహితము. సం. వి. అ. పుం. తోఁకచిచ్చు. విణ. ఆరోపితము.

ఉపాహృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రహింపఁబడినది; 2. పట్టుపడినది.

ఉపేంద్రుఁడు. సం. వి. అ. పుం. హరి, వెన్నుఁడు.

ఉపేక్ష. సం. వి. ఆ. స్త్రీ. అశ్రద్ధ, ఒప్పరికము.

ఉపేక్షకుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ఉపేక్షించువాఁడు, ఒప్పరికించువాఁడు.

ఉపేక్షించే. సం.స.క్రి. అశ్రద్ధచేయు, ఒప్పరికించు.

ఉపేక్షితుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ఉపేక్షింపఁబడినవాఁడు, ఒప్పరికింపఁబడినవాఁడు.

ఉపేత. సం. విణ. (ఋ.ఈ.ఋ.) 1. ఉపాయములుపన్నువాఁడు; 2. సమీపించువాఁడు.

ఉపేతము. సం. విణ. (అ. ఆ. అ.) కూడుకొన్నది.

ఉపోదక. సం. వి. ఆ. స్త్రీ. దుంపబచ్చలికీ. (రూ. ఉపోదకి. ఈ. స్త్రీ.)

ఉపోద్ఘాతము. సం. వి. అ. పుం. ఉదాహరణము.

ఉపోషణము. సం. వి. అ. న. ఉపవాసము, పస్తు.

ఉపోషితుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) పస్తున్నవాఁడు.

ఉపోష్యము. సం.విణ. (అ.ఆ.అ.) పస్తుండఁదగినది.

ఉప్తము. సం. విణ. (అ.ఆ.అ.) విత్తఁబడినది (నేల.)

ఉప్తి. సం. వి. ఇ. స్త్రీ. విత్తుట, వెద.

ఉప్పతి. దే. వి. ఓర్వలేనితనముచేత ఆడిపోసికొనుట.

ఉప్పతించే. దే. స. క్రి. ఓర్వలేనితనముచేత ఆడిపోసికొను. "ఉప్పతించివాఁడు సురసురనెనే మో." క్షేత్రయ.

ఉప్పతిల్లు. వై. అ. క్రి. పుట్టు, ఉత్పత్తియగు.

ఉప్పన. దే. వి. ఒకరసము. (చూ. రసము.)

ఉప్పనఁబట్టెలు. దే. వి. బ. బాలక్రీడావిశేషము. "సీ. పడఁతినీచూపులుప్పనఁబట్టెలాడించిచెలుల వక్త్రములఁబూజింతుఁగాక." ఉ, హరి. ౫, ఆ.

ఉప్పర. దే. వి. త్రవ్వియు గోడలుపెట్టియు బ్రదికెడుజాతి. (ఉప్పరవాఁడు, ఉప్పరది.)

ఉప్పరము. వై. వి. 1. ఆకాశము; 2. మీఁదు*. "దోమతెరలుప్పరమెత్తిరి." ఆము. ౫, ఆ. "నక్తంచరిమింటికుప్పరముగావెసవాఁటి." జై. ౫, ఆ. (వృత్తియందంత్యవర్ణలోపము. "ఉ. రథం, బుప్పరవీఁదిదోలుకొని యుగ్రగతింబఱతెంచితాఁకినఁ." భార. విరా. 3, ఆ.)

ఉప్పరి. దే. వి. ఉప్పరవాఁడు, ఖనకుఁడు.

ఉప్పరించే. దే. స. క్రి. మల్లయుద్ధక్రియావిశేషము. "వ. మడమలమెడమలంచియునలంచియుఁ, బిక్కలమొక్కలంబునఁజప్పరించియునుప్పరించియు." ఉ, హరి. ౬, ఆ.

ఉప్పరిగ. వై. వి. మిద్దెమీఁదికట్టడము, మేడ.

ఉప్పలవాయి. దే. వి. బొట్టనజుట్టనవ్రేళ్లనడుము. "గీ. అంగుళాగ్రముల్ చిటికెనలందు మొదళు, లనఘ దేవర్షితీర్థములనఁగఁబరఁగు, వరుసవలకేలి యుప్పలవాయిపైత్ర్య, కంపు్రతీర్థంబుతర్పణకార్యమునకు." భార. అను. ౪, ఆ.

ఉప్పలి. దే. వి. కీడు, ఆపద.

ఉప్పవడము. దే. వి. (చూ.) ఉపవడము. "సీ. భూనాయకుండునుభోజనోత్తరమునఁబవళించియంతనుప్పవడమగుచు." పర. 3, ఆ.

ఉప్పళము. దే. వి. (ఉప్పు+అళము.) ఉప్పుపంట పెట్టెడునేల. ఉప్పురాసులుండెడుచోటు. (అని కొందఱు.)

ఉప్పళించే. దే. వి. ఉప్పరించు. "ఎ, గీ. కాలిదెసఁ జోరవచ్చుటగానిపించు, నుడుగుసీసానఁబట్టియునుప్పళించి, పోవనిచ్చుమగుడనేచిపోరఁజేరు, నెడలసరిసేయనగుతడవికహత్తు." భార. విరా. ౨, ఆ. (ఉప్పరించు ఉప్పళించు ఈరెండును సమానార్థకములుగా కనఁబడుచున్నవి.)

ఉప్పి. దే. వి. కుండలి🞱. (ఇది ద్వివిధము—తెల్లయుప్పి, నల్లయుప్పి.)

ఉప్పిఁడి. దే. విశే. (ఉప్పు+ఇఁడి.) ఉప్పులేనిది, అలవణము.

ఉప్పిరంత. దే. వి. జ్యోతిష్మతి🞱.

ఉప్పు. దే. స. క్రి. ఆవిరిపోకయుడికించు. (చూ. ఆవించు.) వి. లవణము.

ఉప్పుఁగండ. ద్వ. వి. (ఉప్పు+కండ.) ఉప్పుచమిరి యెండఁబెట్టిన మాంసఖండము.

ఉప్పుఁగడలి. దే. వి. (ఉప్పు+కడలి.) లవణసముద్రము.

ఉప్పుఁగాయ. దే.వి.(ఉప్పు+కాయ.) ఊరుఁగాయ, ఉపదంశము. "మ. కప్పురపుందోయమమీఁగడల్ పెరుగులుప్పుంగాయలుఙ్ మున్నుగాఁ, బరిపూర్ణంబుగనారగించిరి." అని. ౧, ఆ.

ఉప్పుఁగుందము. దే. వి. (ఉప్పు+కుందము.) బాలక్రీడావిశేషము.

ఉప్పుఁజేఁప. దే. వి. (ఉప్పు+చేఁప.) ఉప్పుచమిరి యెండఁబెట్టిన మత్స్యము.

ఉప్పుఁబట్టి. దే. వి. (ఉప్పు+పట్టి.) తనంతట ఉప్పు పండెడునేల.

ఉప్పుడు. దే. వి. ఉప్పుట. (ఉప్పుడుబియ్యము.)

ఉప్పువాము. దే. వి. ఉప్పుపంటపెట్టెడుచోటు.

ఉప్పెన. వై. వి. 1. సముద్రోల్బణము*; 2. విజృంభణము*. "ఉ. తప్పకసర్వబాంధవవితానముఁబుత్రులునిష్టభృత్యులుఙ్, జెప్పఁగనున్నవారలని చిత్తములోనలరుంజనుండువా, రుప్పెనమోహరజ్జులసముద్ధతిఁగట్టుచుధర్మమ్రోలఁద, న్నొప్పనసేయనున్నగడునుగ్రపుదాయలుగారె యారయఙ్." శివ. ఉ. ౨, ఆ.

ఉప్పొంగు. దే. అ. క్రి. (ఉబ్బి+పొంగు.) 1. మిక్కిలి యుబుకు; 2. మిక్కిలి సంతోషించు; 3. విజృంభించు.

ఉబలాటము. దే.వి.జోలి. మిక్కిలిఅభిలాషము. (అని కొందఱు.)

ఉబుకు. దే. అ. క్రి. పొంగు. వి. పొంగుట.

ఉబుసు. దే. వి. 1. పనిలేనికాలము; "క. కావునవిపంచిఁగైకొని, నీవించుకగానపటిమ నెఱపఁగవలయుఙ్, నావుడునట్టులకాకని, యావిద్యంబ్రౌఢ్ఢువుచ్చెనతనికిమిగులఙ్. వ. ఇవ్విధంబునంగల భాషిణిగాన విద్యాకౌశలంబుననతనియుబుసుఁబుచ్చె." కళా. 3, ఆ.—2. వృత్తాంతము. "ఉ. ఇంచినప్రొద్దు పోకడకునెవ్వరితోనుబుసేమిచెప్పుదుఙ్." విక్ర. ౬, ఆ.

ఉబ్బ. వై. వి. ఉక్క, ఊష్మము.

ఉబ్బకము. వై. వి. 1. ఆధిక్యము; 2. ఉత్సాహము. "చ. వలఁబడిచిక్కుటొండె వలపుచ్చుకపోవుట యొండెఁగాక ప, క్షులువలఁగొంచుభారమునకుం దమకింపక యుబ్బకంబునఙ్, వలగొనిపాఱు టెట్లు." పంచ. నా. ౨, ఆ.

ఉబ్బతిల్లు. వై. అ. క్రి. ఉబ్బు, పొంగు.

ఉబ్బనీరు. వై. వి. ఉమ్మనీరు.

ఉబ్బరపోవు. ద్వ. అ. క్రి. (ఉబ్బరము+పోవు.) చేష్టలుడిగి యేమితోఁచక అట్టెనిలుచు, నివ్వెఱపడు. "చ. ఇరువురునీలనీరజని భేక్షణలించినవేడ్కతోఁబర, స్పరమెదిరించికాంచనపుబంతులఁ దచ్చనవాటులాడఁగా, ధరణిపుఁడడ్డమైచనుడుఁ

దద్భుజదండముదాఁకిమిట్టిబి, ట్టురవడిఁజెందుక్ర మ్మటిసనుబ్బరపోయిరిభామినీజనుల్." నై. 3, ఆ.

ఉబ్బరము. వై. ఏ. 1. కడుపుబ్బుట; 2. అతిశయము. "ప్రత్తిసంపత్తియుబొబ్బరయుబ్బరంబును." భీ. 3, ఆ.

ఉబ్బరించె. వై. అ. క్రి. 1. కడుపుబ్బు; 2. అతిశయించు. "ద్వి. ఉబ్బునూర్పులతోడనొకకొంతసేపు, ఉబ్బరింపకపట్టియూరకుండుచును." రా. యు, కాం. (ఇక్కడ ఉబ్బరింపక అనఁగా మీఱక అని యర్థము.)

ఉబ్బలి. దే. వి. బురద. "సీ. అలికిఁగేకులహాలాహలికిగద్దతీపికావలికిమందపుఁగరువలికిఁగసరు, చిలికిసారెకుఁజేరకులికియార్చుపిసాళికలికి రాచిలుకతెక్కలికిఁదొగల, చెలికిఁగప్రపుబూదివలికి మారునిపూవుములికి మొత్తములయంకిలికినంచ, కలికిమిన్నలబల్రవలికిశారికలరవలికినామని పెద్దపులికిమృదుల, వలికిఁబన్నీటివాఁకయుబ్బలికి గంధ, ఫలికివికసితనుమవనస్థలికిఁగూర్చి, వెలికిఁగ్రమ్మఁగఁజిలుకలకొలికియెంత, యలికియులికినోమముఁదూలఁబలికినేడు." రసి. ౬, ఆ. (చూ. ఉమ్మలి.)

ఉబ్బసము. వై. వి. ఊర్ధ్వశ్వాసరోగము.

ఉబ్బు. వై. అ. క్రి. 1. ఉబ్బరించు; 2. పొంగు; 3. లేచు; "ద్వి. ఇదియేమిమునినాథయీతటాకమున, నుదకంబులో ఘోషముబ్బుచున్నదియు." రా. అర, కాం.—4. సంతోషించు; 5. స్థూలించు. వి. సంతోషము.

ఉభయము. సం. స. ద్వి. 1. రెండవయవములుగలది; 2. గుడియుత్సవపుఁగట్టడ. (గుడిపారుపత్తెకాఁడును లోకులునుజేరిచేయునుత్సవము గనుక దీనికి ఉభయమని పేరుకలిగెను.)

ఉమ. సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి; 2. నూనెయగిసె; 3. కాంతి; 4. పసుపు; 5. యశము.

ఉమాదము. వై. వి. ఉన్మాదముయొక్కరూపాంతరము.

ఉమాపతి. సం. వి. ఇ. పుం. శివుఁడు, ముక్కంటి.

ఉమి. వై. వి. ఉమ్మియొక్కరూపాంతరము.

ఉమియు. వై. స. క్రి. (ఎంగిలిలోనగువాని) ఉమ్మివేయు, తూపొడుచు.

ఉముక. దే. వి. పొట్టు, తుపము.

ఉమేజువారు. హిం. వి. ఉద్యోగమునకై కనిపెట్టియుండువాఁడు.

ఉమ్మ. వై. వి. ఉబ్బ, ఊష్మము.

ఉమ్మగిల్లు. వై. అ. క్రి. ఆవిరిచే నుడుకు.

ఉమ్మడి. దే. వి. 1. పొత్తు; "ఉ. ఉమ్మడిసొమ్ముగానఁదనయోపినయంతయునన్నివంకలన్, నెమ్మదిఁబాఱఁజల్లుచును నీల్గెడుదాన ప్రదాతనంచుని, క్కమ్ముగ వేలుపద్దతుడిఁగానఁగరాదె." భో. ౬, ఆ.—2. నిత్యపుఁగట్టడ. "సీ. శ్రీరంగవిభుఁబ్రతిష్ఠించి యర్చదివేల మాడలద్దేవునుమ్మడికినొసఁగె." జై. ౧, ఆ.—ద్ర. ఏకకాలమున. "గీ. లేమ వీక్షణమాలాశిలీముఖములు, శంబరారాతి శితనుమసాయకములు, గాటముగఁబర్వియుమ్మడిఁగాఁడుటయును, వసుమతీజానిపరవశస్వాంతుఁడయ్యె." రసి. 3, ఆ. (ఇక్కడనిదిపూర్వకవిప్రయోగములయందొక్కశబ్దపూర్వకముగానే కానఁబడుచున్నది. "పెక్కుబలంబులప్పుడొక్కుమ్మడిఁద్రోచియుద్ధతమహాదధిఁబోలఁగ." భార. ద్రో. ౨, ఆ. ఇత్యాదులు.)

ఉమ్మదము. వై. వి. ఉమ్మ, ఊష్మము.

ఉమ్మనీరు. వై. వి. ప్రసవజలము*.

ఉమ్మలము. దే. వి. 1. దుఃఖము; 2. శోకము. (చూ. ఉమ్మలించు.)

ఉమ్మలి. దే. వి. ఉబ్బలి. "వ. కమ్మకస్తురియుమ్మలింబడికదలమెదలలేనినీలాలకజాలంబులు." కళా. ౬, ఆ.

ఉమ్మలించె. దే. అ. క్రి. 1. దుఃఖించు; "గీ. ఒక్కరేయినీపాలనాయునికిగాఁగఁ, బలికికొన్నారమదిచెల్లెనలఘుచరిత, పోయివచ్చెదననిదివంబునకుఁబోవ, నుత్సహించెనమ్మునిమదినుమ్మలింప." సం. "దుఃఖితోభరతశ్రేష్ఠతస్యారూపబలాత్కృతః." భార. శల్య. ౨, ఆ.—2. శోకించు. "చ. నీకునైవగపుపుటదుబంధులురాజుదేవులున్, దిరియుదురింకవారిదగుదీనతకోర్వక యుమ్మలించెదర్." సం. "దుర్యోధననశోచామిత్వామహంపురుషర్షభ, హతపుత్రౌతుశోచామిగాంధారీంపితరంచతే, భిక్షుకావిచరిష్యేతేశోచంతౌపృథివీమిమామ్." భార. సౌ. ౧, ఆ.

ఉమ్మలిక. దే. వి. 1. దుఃఖము; "క. ఇమ్మహియెల్లను నీమది, యుమ్మలికకుఁజాలనొచ్చె." సం. "దుఃఖస్యైతస్య మహతో ధార్తరాష్ట్రకృతస్యవై."

భార. ఉద్యో. ౧, ఆ.—2. శోకము. (రూ. ఉమ్మలికము. "ఉ. సమ్మదమారఁగామనుపఁజాలెడుమిత్త్రుఁడడంగిపోవనీ, తమ్ములకుంజనించెవగదైన్యముమానఁగనెప్పువేగునం, చుమ్మలికంబుతోసరసులొక్కటఁగన్నుల నీరునించెనాఁ, గ్రమ్మఁదొడంగెఁదేనియలు కైరవపఙ్క్తులలోనఁ జెల్లెడన్." షో. ౭, ఆ.)

ఉమ్మలికించే. దే. అ. క్రి. 1. దుఃఖించు; 2. శోకించు. "చ. మేనిలో నుని వినవాఁడఁ బ్రాణముల నుమ్మలికింపకుఁడించు కేనియున్." భార. భీష్మ. 3, ఆ.

ఉమ్మాదము. వై. వి. చిత్తవిభ్రమము. (చూ.) ఉన్మాదము.

ఉమ్మాయముత్తియము. ద్వ. వి. క్షుద్రమౌక్తికము.

ఉమ్మి. వై. వి. ఉమిసెడు ఎంగిలి, ఊర్మి.

ఉమ్మెత. వై. వి. ఉమ్మెత్తయొక్క రూపాంతరము.

ఉమ్మెత్త. వై. వి. ఉన్మత్తము?.

ఉమ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఉమలు పండు నది. (పొలము.)

ఉయాల. ద్వ. వి. ఉయ్యాల. "సీ. నిలువుటద్దములు గంటలయుయ్యాలలుహంసతూలికపాన్పులు దోమతెరలు." షో. 3, ఆ. (ఊయేలయొక్క రూపాంతరము.)

ఉయేల. ద్వ. వి.——పై.——

ఉయ్యల. ద్వ. వి.—పై.—"క. ఉయ్యలనూఁపుచుఁ బెనుపఁదొడఁగెనావరశిశువున్." కళా. ౬, ఆ.

ఉయ్యాల. ద్వ. వి. బిడ్డలను పండఁబెట్టి ఊఁచెడు డోల. "సీ. ఔదలఁజదలేటిలేఁదరఁగలుబోలుఁ దగుచందమామనుయ్యాలలూఁప." హరి. ఉ. ౬, ఆ. (ఊయేలయొక్క రూపాంతరము.)

ఉయ్యాలతొట్టి. ద్వ. వి. తొట్ల. "సీ. ఉయ్యాలతొట్టిలోనునిచి చేతులుపట్టి యూఁచియాడెడుపాటనుబ్బ నేర్చె." పి. పు. ౭, ఆ.

ఉయ్యాలపులుఁగు. ద్వ. వి. సారసపక్షి, (రూ.) ఉయ్యాలచేలుఁబులుఁగు.

ఉయ్యాలమంచము. ద్వ. వి. డోలామంచము. "ఎ, గీ. మించుదంతపుటుయ్యాలమంచమునను." (ఉయ్యేలమంచమని పాఠాంతరము.) కళా. ౨, ఆ.

ఉయ్యెల. ద్వ. వి ఉయ్యాల. "చ. గతాగతకారియై నయు, య్యెలయునుబోలెనూఁజడకయెంతయుఁ బ్రొద్దువినిశ్చితాత్ముఁడై." భార. అర. ౨, ఆ (ఊయేలయొక్క రూపాంతరము.)

ఉయ్యేల. దే. వి.——పై.——

ఉరక. దే. అవ్య. ఊరక. "గీ. పెక్కునోళ్లనురక పెక్కుదెఱంగుల, నఱచెదిట్టివట్టికఱకులేల, మగతనంబునెఱపిజగడంబొనర్పుము, సోకుతోఁడ యెందుఁ స్రుక్కిఁచనక." (ఇత్యాదిస్థలములయందు దీనికీయర్థముచెప్పుటయే పొసఁగియున్నది గానియిట్టిప్రయోగము గ్రంథకర్తకృతులయందు మాత్రముకాన వచ్చుచున్నది.) అచ్చ. యు, కాం.

ఉరగము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

ఉరడించే. దే. అ. క్రి. ఉరవడించుయొక్క రూపాంతరము. "క. జ్వరవరయేనుండఁగనీ, కొరుఁదొడరఁగఁదగునెరమ్మయురడింపుమునీ, పరువెల్లఁజూపు నాచేఁ, బొరిఁబోరెడు తెఱఁగునొయ్యఁబొందెదుపిదపన్." హరి. ఉ. ౭, ఆ. (రూ. ఉరణించు.)

ఉరణము. సం. వి. అ. పుం. మేషము, పొట్టేలు.

ఉరణాక్షము. సం. వి. అ. పుం. తగిరిస?.

ఉరణాఖ్యము. సం. వి. అ. పుం.——పై.——

ఉరభ్రము. సం. వి. అ. పుం. ఉరణము, పొట్టేలు.

ఉరమరిక. దే. వి. రమారమి.

ఉరము. సం. వి. స్. న. ఱొమ్ము. విణ. శ్రేష్ఠము.

ఉరరీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది, ఇయ్యకొనఁబడినది.

ఉరరీకృతి. సం. వి. ఇ. స్త్రీ. అంగీకారము, ఇయ్యకోలు.

ఉరలఁబడు. ద్వ. అ. క్రి. (ఉరలన్+పడు.) దొర్లు. (స్వార్థమునఁబడు.) (చూ. ఉర్లఁబడు.)

ఉరలఁబాఱు. దే. అ. క్రి. (ఉరలన్+పాఱు.) చలించు. "మ. నీబలం, బురలంబాఱఁగభీష్ముపైఁగవిసెరౌద్రోద్రేకముంజూచితే, చరలోకంబును సంచలింపహరిచంచద్బాహుఘోరాకృతిన్." భార. భీష్మ. 3, ఆ. (చూ. పాఱు.)

ఉరలు. దే. అ. క్రి. 1. దొర్లు; "ఉరలం ద్రోయుచునుబోవు." హరి. పూ. ౫, ఆ.—2. కాలు; "సీ. తోయజదళములతుదిమంచుతొరఁగెడుగతిఁగన్నుఁగవనశ్రుకణములురల." భార. విరా. ౨, ఆ. —3. రాలు; "హస్తికులమస్తకంబులనురలించియుఁ బొరలించియు." ఉ, హరి. ౬, ఆ.—4. వీడు. "క. నటనోద్భటుఁడైనమహా, నటునిజటాజూటము రలినందొరఁగుమరు, త్కటకనదియుదియనుచుఁజ

ని, యటకనియెందుంగభద్రనఖముఖముద్రన్." పాండు. ౧, ఆ.

ఉరలుకొను. దే. అ. క్రి. వీడు. (స్వార్థమునకొను.) "ఉన్నతతేజంబులురలుకొనఁగ." భాగ. ౨, స్కం.

ఉరవడి. ద్వ. వి. (ఉరవు+వడి.) అతివేగము. "గీ. రాఘవునిదండుపైవాఁడురవడినంప, వానఁగురిసి వ." అచ్చ. యు, కాం. (ఈగ్రంథమునందేయొకానొకచోనిదియలఘురేఫయుక్తముగాఁబ్రయోగింపఁబడియున్నది. వ్యుత్పత్తివిచారముచేసినయెడనదిదుష్టముగాదు. "ఎ, గీ. ఉఱవడిగ్రాలిరాముని మఱువుసేరి." అచ్చ. యు, కాం.)

ఉరవడించే. ద్వ. అ. క్రి. 1. ఉరవడిగొను; 2. వేగిరపడు. "ద్వి. ఉరవడింపకుఁడు హాహా మానుమానుఁ, డరసికార్యముచూతమని విభీషణుఁడు." రా. యు, కాం. (రూ. ఉరవణించే. "గీ. సారవంతమైకర్ణునిసైన్యమురవ, ణించుఁగాకేమిదీనికిన్నృపవరేణ్య." భార. కర్ణ. ౨, ఆ.)

ఉరవు. వై. వి. ఔచిత్యము*. "వ. ఉరవునసూఁకియు వెరవునఁదాఁకియు." ఉ, హరి. ౬, ఆ.—విణ. 1. అధికము; (చూ. ఉఱవు.) 2. ఉచితము*. "క. దురమునకున్ మధురయుఁబుష్కరముఁబ్రయోగంబుఁదగినకలఁకులుమీకే, దురవగునదిగొనుమనెహరి, యురవగుగోవర్ధనంబునేనయొసఁగెదన్." ఉ, హరి. ౪, ఆ.

ఉరశ్ఛదము. సం. వి. అ. పుం. కవచము, బొందలము.

ఉరసిలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విశాలమైనఱొమ్ముగలవాఁడు. శత్రువులకుఱొమ్మిచ్చి తనబలమును రక్షించుకొనువాఁడు. (అనికొందఱు.)

ఉరసుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)——పై.——

ఉరస్త్రాణము. సం. వి. అ. న. ఉరశ్ఛదము, బొందలము.

ఉరస్యుఁడు. సం. వి. అ. పుం. ధర్మపత్నియందుఁ దనకుఁబుట్టినకొడుకు.

ఉరస్వంతుఁడు. సం. విణ. (త్. ఈ. త్.) ఉరసిలుఁడు.

ఉరస్సూత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ఱొమ్మునవ్రేలెడు ముత్యాలహారము.

ఉరళించే. దే. అ. క్రి. వెలుఁగు, ప్రకాశించు.

ఉరి. దే. వి. ఉచ్చు, వాగుర. "గీ. యోగబలములేని యొకభంగియోగిబల్, త్రోపులేనిమీను నేపులేని, మృగము వలయునురియుఁదెగిపోవనుఱుకంగ, లేనియట్లభవములోనవడఁగు." భార. శాం. ౫, ఆ. (దీనిభేదముకాలురి.)

ఉరిగోల. దే. వి. (ఉరి+కోల.) ఉడుములోనగువానిఁబట్టుటకై చివరనురిఁబెట్టికట్టినకోల.

ఉరిడె. దే. వి. కుమ్మరపురుగు. "గీ. ఉరిడెపురుగెల్లవేళలబురదలోనఁ, బొరలుచుండియుఁబంకంబుఁ బొందనట్లు, జ్ఞానియగువాఁడు సంసారసంగుఁడగుచు, నెందునేనియుఁబంకంబుఁబొందఁడధిప." రుక్మి. ౪, ఆ.

ఉరియాట. దే. వి. 1. ఉరియాడుట, ఊఁగులాట; 2. సందేహము. "ఇట్లుమీరుసెప్పంగనురియాట మేల" సం. "నతేభిశంకేవచనంయద్బ్రవీషితపోధన." భార. శాం. ౧, ఆ.

ఉరియాడు. దే. అ. క్రి. (ఉరిసి+ఆడు.) 1. ఊఁగులాడు; 2. చలించు. "క. సతితనపతివచనంబుల, మతిఁజొనుపుందెంపుమానుమానవెఱచున, య్యతిథిపనుపుసేయక త్రో, చుతలంపలవఱచుఁజేయఁజూచుందలరున్." "గీ. ఇట్టులురియాడుచిత్తంబు నెట్టకేని, సాధుచెప్పినధర్మంబునకుఁజొరంగ, నూలుకొల్పి." భార. అను. ౧, ఆ.

ఉరియు. దే. అ. క్రి. 1. చలించు; "ఎ, గీ. కొనలురియంగఁబిఱుఁదులుకదలిమేఖ, లావళులఁగదలింపనేత్రాంశులలరఁ, జెరువుఁద్రచ్చుచు." హరి. పూ. ౭, ఆ.—2. నెరయు; "ఉరిసినపల్లవెంట్రుకలునూడినదంతములున్." హంస. ౨, ఆ.—3. పక్వమగు; "వ. వెండియుఁదనసవరించినకాష్ఠంబులుగ్రమంబుననిడియనలంబుఁబ్రబలంబు సేయఁగాష్ఠంబులు సమసెఁగాని యారేఁగుఁబండ్లురియవయ్యె." సం. "నచస్మతాన్యపచ్యంత." భార. శల్య. ౨, ఆ.—4. పరితపించు. "గీ. ఉదరవహ్నిచేతనురియుచుండియు నేను, జూడఁగడఁగియిట్టికూడుఁగుడువ, నొల్లనినిన." భో. 3, ఆ.

ఉరివోయు. దే. స. క్రి. (ఉరి+పోయు.) ఉరిదీయు.

ఉరీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) ఉరరీకృతము.

ఉరు. వై. అ. క్రి. 1. శ్రేష్ఠమగు; 2. తగు*. "నమ్మియయురున్." (ఉరవుఅనుకృదంతపదప్రయోగమునుబట్టి ఈధాతువుప్రత్యేకముగావ్రాయఁబడెను.)

ఉరజె. దే. వి. మత్స్యవిశేషము.

ఉరుబూకము. సం. వి. అ. పుం. ఆముదపుఁజెట్టు.

ఉరుమ. దే. వి. చర్మవాద్యవిశేషము.

ఉరుముంజి. దే. వి. దేశవిశేషము. "అగోచరంబా యూరుముంజిముత్తియపుటన్నువసోరణగండ్లయం దము." సా. ౨, ఆ. (చూ. హురుముంజి.)

ఉరుముడు. దే. వి. వృక్షవిశేషము.

ఉరువడు. ద్వ. అ. క్రి. (ఉరువు+పడు.) నెఱవేరు. "క. నీపట్టురువడనొక్కటెఁ, జూపియొకతెగర్వమ డంచుచుఁ గలయుఁగతిఁ, బ్రాపింపవచ్చుభోగము, నీపుణ్యంబినుమడించి నేడుఫలించెన్." కళా. 3, ఆ.

ఉరువిడి. ద్వ. వి. (ఉరువు+విడి.) వస్తుసమూహము. "చ. హరునిగుఱించివత్సర సహస్రముఘోరత పంబుచేసిత, త్క్రూరణదుకూలకంథయును దండ ముఁబావలు రత్నపాత్రముల్, వరమునఁగాంచె మద్గురుఁడవారణమైఁబ్రహ్మాభిధానుఁడీ, యు రువిడిచేతనయ్యెడిప్రయోజనమెల్లను జిత్తగింపుఁ డా." విక్ర. ౨, ఆ.

ఉరువు. ఉభ. దే. స. క్రి. పరిహరించు. "సీ. నా రూపుఁజూచినశౌరియు నహితల్పమురివిపల్లవశ య్యఁబొరలుననిన." లక్ష్మీ. ౨, ఆ. "చ. లతాం గులారయే, నురువుదునీక్షణంబయుసుఖోర్వఁ జుఁడీయనునింతిబోటులన్." హరి. ఉ. 3, ఆ.— వై. వి. రూపము. "ద్వి. అరిగినఁబిమ్మటనయ్యబ్ధి కన్య, యురువేదితేజంబునుబ్బునుదక్కి." విష్ణు. పూ. ౨, ఆ.—సం. విశే. ఉ. విరివియైనది.

ఉరోజము. సం. వి. అ. పుం. కుచము.

ఉర్లఁబడు. ద్వ. అ. క్రి. ఉరలఁబడు. (స్వార్థమునపడు.) "తరులుర్లంబడిపెల్లగిల్లిపడు." చంద్రా. ౧, ఆ.

ఉర్లు. దే. అ. క్రి. ఉరలుయొక్కరూపాంతరము. "బ్ర హ్మాండక్రోడకటాహముర్లిపడె." జై. ౪, ఆ.

ఉర్వర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎల్లపైరులచేనిండిననేల; 2. నేల.

ఉర్వారువు. సం. వి. ఉ. స్త్రీ. దోస*.

ఉర్వి. సం. వి. ఈ. స్త్రీ. భూమి, నేల.

ఉఱవు. వై. వి. ఔచిత్యము*. "ద్వి. నెఱిచకోరము లకునెలనెలపంట, యుఱవేదివిరహులనుడికిం చుమంట." రా. యు, కాం.—విశే. 1. అధిక ము; "క. ఉఱవగు నారుగపంటలు, గోఱియల పాఁడియునుదఱుచగున్ బురుషులకున్, దెఱ వలుచుట్టములయ్యెద, నెఱచియభుజియింతురర్థి నెల్లజనంబుల్." భార. అర. ౪, ఆ.—2. ఉచిత ము*. "ఇత్తెఱఁగుచూడమీకునుఉవకాదె." భార. ఉద్యో. 3, ఆ.

ఉఱిది. దే. వి. 1. దార్ఢ్యము; "క. వలమురిజిగినగు మెడకలు, వలమురిపముఁజూపుచూపు వనజాత మునా, వలమురియించుమొగముశ్రీ, వలముఱిది హసించువేణి వనితకుఁదనరున్." చంద్ర.— 2. స్థైర్యము. విశే. 1. దృఢము; 2. స్థిరము.

ఉఱియ. దే. విశే. దిట్టతనముగలవాఁడు, ధృష్టుఁడు. "గీ. ఒఱుఁదగునయ్యనీవంటియుఱియదొరకు." అచ్చ. అర, కాం.

ఉఱియు. దే. అ. క్రి. ఇల్లులోనగువానిపైకప్పుచెడి యాద్వారమున నీళ్లుపడు.

ఉఱు. యు. వై. అ. క్రి. 1. శ్రేష్ఠమగు; 2. తగు*. "నీయుఱుకడకేగితోడుపడుమొల్లకునెవ్వరికే ని." భార. ఉద్యో. ౪, ఆ.—దే. స. క్రి. లక్ష్య పెట్టు. "ఉఱుఁడునురేంద్రుసైన." భార. ఆది. ౬, ఆ. (దీనికి వ్యతిరేకమునందే ప్రయోగము కానఁ బడుచున్నది.)

ఉఱుఁద్రాళ్లు. దే. వి. బ. (ఉట్లు+త్రాళ్లు.) ఉట్టుఁ ద్రాళ్లు, పాలుపిదుకునప్పుడు ఆవుకాళ్లుగట్టు త్రాళ్లు. "గీ. క్షీరకలశంబునుఱుఁద్రాళ్లుఁజేతఁ బట్టి, యమరుగోపాలకృష్ణునల్లంతఁగాంచె." వి, పు. ౭. ఆ. (ఉట్టుఁద్రాళ్లుయొక్కరూపాంతరము.)

ఉఱుకు. దే. అ. క్రి. 1. దాఁటు; "క. విఱిగినచో నిలుపకవెఱ, నుఱికెన్ దనరథముమీఁదికి." భార. ద్రో. ౧, ఆ.—2. దుముకు. "మ. చిచ్చుఱుకం జేరెనుదాత్తభంగిమహనీయోత్సాహసందీప్తుఁడై." భార. సౌ. ౧, ఆ. (ఇది అచ్చతెనుఁగు రామా యణమునందొకచోట లఘురేఫయుక్తముగాఁ బ్రయోగింపఁబడియున్నది. అది పొరపాటు.)

ఉఱుకుడుఁగప్ప. దే. వి. (ఉఱుకుడు+కప్ప.) ఒక దినుసుకప్ప.

ఉఱుకుడుబొడ్డు. దే. వి. రోగముచేఁబెరిగినబొడ్డు, తుండి.

ఉఱుగొట్టు. దే. అ. క్రి. (ఉట్టు+కొట్టు.) కోఁతి ఉట్టుమును.

ఉఱుత. దే. వి. ఉడుత, చిక్రోడము.

ఉఱుపు. దే. వి. ఉఱియుట.

ఉఱుము. దే. అ. క్రి. గర్జించు. వి. 1. గర్జనము; "క. మెఱుముధనుర్దండముగుణ, ముఱుముగవిశిఖతతి

గుతియ." భార. ద్రో. ౧, ఆ.—2. వీరహుంకారము. "గీ. ఉలుములునార్పులునుబొబ్బలు రవడినెగడక్." కాశి. ౨, ఆ.—3. ఉడుము. "వ. తోలుద్రొక్కనంగుక్కలచేఁ బతిపతియైన యులుములును." ఉ, హరి. ౪, ఆ.

ఉలువు. దే. వి. ఉలుగొట్టుట. "సీ. ఒండొరుఁ గడచుచునులువులునూపుచుఁబాతరలాడుచుఁ బరువుగొనుచు." అచ్చ. యు, కాం.

ఉల్లటలూఁగు. దే.అ.క్రి. (ఊఁగు+ఊఁగు.) 1. మిక్కిలియూఁగు; (ప్రే. ఉల్లటలూఁచు. "సీ. బలిమిఁ గాననపరంపరలనుల్లటలూఁచితీవ పందిళ్లలోఁదిరిగితిరిగి." పంచ. వేం. ౪, ఆ.)—2. చలించు.

ఉల్లట్లూఁగు. దే. అ. క్రి. ఉల్లటలూఁగుయొక్క రూపాంతరము. (చలించుటకు. "క. ఎక్కటిఁ బోరిరి, యుక్కునబ్రహ్మాండభాండ ముల్లట్లూఁగన్." శశాం. ౫, ఆ.)

ఉల్లు. దే. వి. కోఁతియొక్క వికృతధ్వని.

ఉల్లుఁద్రాళ్లు. దే. వి. బ. ఉలుఁద్రాళ్లు.

ఉల్లుకట్టు. దే. స. క్రి. పాలుపిండునపుడు ఆవుకాళ్లనుకట్టు.

ఉల్లూఁతలూఁగు. దే. అ. క్రి. (ఊఁగు+ఊఁగు.) 1. మిక్కిలియూఁగు; "సీ. ఉల్లూఁతలూఁగెడును దయాస్తగిరులచే నాకాశలక్ష్మి కోలాటమాడ." ఉ,హరి.౪,ఆ.—2. చలించు. "సీ. యుగవిరామమున నుల్లూఁతలూఁపఁగఁజాలుగాలి కొండదమింపఁజాలదట్లు." సం. "కియంతో వ్యాకులా శ్శైలా అహో దావాగ్నినాపియే." కాశీ.౨,ఆ.

ఉలంగవము. సం. వి. అ. పుం. పెద్దనల్లచీమ, కండ్రు.

ఉలక. దే. విశే. చులుక, లఘువు.

ఉలకన. దే. వి. చులుకన, లాఘవము.

ఉలగరము. దే. వి. ఉలవరమునకు మొదటిరూపము.

ఉలపము. సం. వి. అ. పుం, న. ఒకటితో నొకటి పెనఁగొన్నద్రాక్షలోనగునది. పుం. దర్భవిశేషము.

ఉలవ. దే. వి. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము.

ఉలవరము. దే. వి. ఉలవరించుట.

ఉలవరించు. దే. అ. క్రి. తడిచేత నేలయుబుకు.

ఉసల. దే. వి. తృణవిశేషము.

ఉలి. దే. వి. వడ్లంగిసాధనవిశేషము, వృక్షాదనము. విశే. అల్పము. "క. గురుఁడనుజలనిధిఁగడచితి, నెరులుదలంపంగనాకు నులికాలువలు." భార. ద్రో. ౪, ఆ. (ఇది నులియొక్క రూపాంతరము.)

ఉలింద. దే. వి. వృక్షవిశేషము.

ఉలికిపడు. ద్వ. అ. క్రి. ఆకస్మికముగాఁగలిగినభయాదులచేఁగంపించు.

ఉలికిపాటు. ద్వ. వి. ఉలికిపడుట. "సీ. ఎడనెడ మిట్టించిపడుమీల బెళుకులకులికిపాటొదవంగ నోసరిలుచు." కళా. ౬, ఆ.

ఉలిపి. దే. విశే. తులువ, దుర్మార్గుఁడు.

ఉలిపిగొట్టు. దే. విశే.——పై.——

ఉలిమిడి. దే. వి. వరుణము†.

ఉలిమిరి. దే. వి. ఉలిమిడియొక్క రూపాంతరము.

ఉలిమ్రాను. దే. వి. ఖదిరము†.

ఉలియు. దే. అ. క్రి. 1. చలించు; "వెలఁదికొఁదిఁగ యెంతయునులియ." రా. యు, కాం. (ఈయర్థమునందు ఇది ఉరియుఁయొక్క రూపాంతరము.)—2. మ్రోయు. "భోరుననులిసెభేరులు." భార. ఆది. ౬, ఆ.

ఉలివాఁడు. దే. అ. క్రి. (ఉలివు+ఆడు.) చలించు. "సీ. కౌమరొందునవవిలాసములకన్బొమలులివాడుచోఁపుడుఁగోలలగుచుఁదనర." కళా. ౨, ఆ.

ఉలివు. దే. వి. 1. మ్రోఁత; 2. చలనము. (చూ. ఉలివాడు.)

ఉలుకు. దే. అ. క్రి. భయపడు. వి. భయము.

ఉలుక్కు. దే. వి. అశ్వగతివిశేషము. "సీ. చనును లుక్కనఁగనీచగతిపేరు." ఆం, భా. ద్వి. స్క.

ఉలుచే. వై. వి. మిక్కిలిచాపల్యముగలమత్స్యము.

ఉలుచు. దే. స. క్రి. ఊడఁదీయు. "సత్కవులత్రుప్పుడులుల్చువసంతవేళ." (ఇక్కడశ్లేష.) జై.౧,ఆ.

ఉలుప. వై.వి. 1.కానుక. "సీ. వలరాచముత్తెమావులపండ్లుగననిమావుల పండ్లనేకము లులుపవెట్టి." చంద్ర. (రూ. ఉలుపా. చూ. అచ్చికకడ.) 2. పలుచగానూతిన పుల్లఊరుఁబిండి.

ఉలుపఁడు. దే. విశే. (ఉలుపు+అఁడు.) శోఫరోగముగలవాఁడు. "ఎ, గీ. వాపియననులుపియనములప్పఁదనశోఫి, శోభిలు." ఆం, భా. ద్వి. మ.

ఉలుపి. దే. విశే. (ఉలుపు+ఇ.) ఉలుపఁడు.

ఉలుపు. దే. స. క్రి. ఉలుచు. "ఎ, గీ. మెకముల మీఁదగోలుసు, లులిపిజాగిలములనసికొలిపిరపుడు." సా. ౧, ఆ.—వి. శోఫరోగము.

ఉలుము. దే. వి. కష్టము. (పులుముయొక్క రూపాంతరము.)

ఉలూకము. సం. వి. అ. పుం. గుడ్లగూబ.

ఉలూకుఁడు. సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు; 2. భరత వంశమునందలి యొకానొకయోధుఁడు.

ఉలూఖలకము. సం. వి. అ. న. గుగ్గిలపుఁజెట్టు.

ఉలూఖలము. సం. వి. అ. న. ఉదూఖలము, ఱోలు.

ఉలూపి. సం. వి. ఈ. పుం. ఉలుచమీను. ఈ. స్త్రీ. ఒకనాగకన్యక.

ఉల్క. సం. వి. ఆ. స్త్రీ. మంటలేనికట్టెనిప్పు. భస్మము. (అనికొందఱు.)

ఉల్టా. హిం. వి. లోతట్టు, అడుగుతట్టు.

ఉల్బణము. సం. వి. అ. న. 1. పొంగు; 2. అతిశయము. విశే. 1. అతిశయించినది; 2. స్పష్టమైనది.

ఉల్బము. సం. వి. అ. న. గర్భపిండము. మావి. (అని కొందఱు.)

ఉల్ముకము. సం. వి. అ. న. అలాతము, కొఱవి.

ఉల్లంకి. దే. వి. పక్షివిశేషము.

ఉల్లంగి. దే. వి. ఒకానొకచెట్టు.

ఉల్లంఘనము. సం. వి. అ. న. అతిక్రమణము.

ఉల్లంఘించు. సం. స. క్రి. అతిక్రమించు, తుటారించు.

ఉల్లంఘితము. సం. విశే. (అ. ఆ. అ.) అతిక్రమింపఁబడినది.

ఉల్లంఘ్యము. సం. విశే. (అ. ఆ. అ.) అతిక్రమింపఁదగినది.

ఉల్లకుట్టు. దే. వి. (ఉల్లము+కుట్టు.) (చూ.) ఉత్ప్రాసము.

ఉల్లడ. వై. వి. పందిరిలోనగువానిలోపల మీఁదఁ గట్టెడుమేలుకట్టు, ఉల్లాభము.

ఉల్లము. దే. వి. ఎద, హృదయము.

ఉల్లఱు. దే. విశే. (ఉల్లము+అఱు.) మనస్సునకు సహింపఁగూడనిది. "నాలవవాఁడునిశరుఁడుల్ల అఱుబిరుదు." ఉ, హరి. ౪, ఆ.

ఉల్లల. దే. వి. ఉడుకుటయందగుధ్వన్యనుకరణము. "క. ధనముగలవాఁడుమృత్యువ, దనముననున్నట్లుభయముదనచిత్తమునం, దనుకఁగనుల్లలనుడుకును, వినుశిఖిచోరాదిముఖ్యవిపదయాపదకున్." భార. శాం. ౪, ఆ.

ఉల్లలము. సం. వి. అ. పుం. చలనము, కదలిక.

ఉల్లలితము. సం. విశే. (అ. ఆ. అ.) కదలినది.

ఉల్లసమాడు. దే. స. క్రి. (ఉల్లసము+ఆడు.) 1. మర్మముదూఱిపొలుఁబరిహసించు; "క. పసులనియార్పుచుమమునఁ, ల్లసమాడినధర్మహీనులనున్నపధర్మం, బెసఁగఁగనేమిచ్చటనిదె, పసులనియార్చెదముమగుపబంధుద్రోహీ." సం. "గౌర్గౌరితిపురామందద్రౌపదీమేకవాససమ్, యత్సభాయాంహసన్నస్మాంస్తదావదసిదుర్మతే, తస్యాపహాసస్యఫలమద్యత్వంసమవాప్నుహి, యేస్మాకంపురాహ్వయన్నృత్యంతమూఢాగౌరితిగౌరితి, తాంకవయంప్రతినృత్యామఃపునర్గౌరితిగౌరితి." భార. శల్య. ౨, ఆ.—2. ఉపాలంభించు. "మ. అడుగన్ నిన్నువరంబువేగమయహల్యాజారవిచ్చేయునా, కుడురాజార్ధవిభూషణుండు పరమీనున్నాఁడు యుష్మాదృశుల్, బడుగుల్ వాంఛితమీసమర్థులె వృథాలాపప్రబంధంబులన్, జడివెట్టంబనిలేదు మిన్నకతపశ్చర్యావిరోధంబుగాన్. వ. అనియుల్లసంబాడినంగటకటంబడి." కాశీ. ౪, ఆ.

ఉల్లసము. ఉభ. దే. వి. 1. (చూ.) ఉత్ప్రాసము; "ఉ. గాడిదరూపుదాల్చియుముకుందినుచుండఁగఁజూచియుల్లసం, బాడెదు శక్రశాంతి సమయంబగుటన్ వినుమింకఁగొన్నినీ, వాడిననాదుచిత్తమున నల్కయొకింతయుఁబుట్టదిట్లునీ, వాడితెమున్నునిన్నెఱుఁగనావలదాననునీవెఱుంగఁగన్." భార. శాం. ౪, ఆ. "క. ఏమైననయ్యెనీఁకనే, లామాటినపనికినిట్టియంతిపురములో, నోముద్ధరాలయేగతి. నీమహిమగడించుకొంటివిదివెఱుఁగుగడున్. సీ. అనియుల్లసముదోఁపనాడుమాటలకు." ప్రభా. ౫, ఆ.—2. (చూ.) ఉపాలంభము. (చూ. ఉల్లసమాడు.) సం. అ. పుం. 1. సంతోషము; 2. ప్రకాశము.

ఉల్లసితము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రకాశితము.

ఉల్లసిల్లు. సం. అ. క్రి. 1. సంతోషించు; 2. ప్రకాశించు; 3. వికసించు.

ఉల్లాకు. దే. వి. (ఉలి+ఆకు.) చీటి, ఖండపత్రిక.

ఉల్లాకుఁజేప. దే. వి. (ఉల్లాకు+చేప.) మత్స్యవిశేషము.

ఉల్లాఘుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) రోగముదీఱినవాఁడు, నిరామయుఁడు.

ఉల్లాపము. సం. వి. అ. పుం. శోకభీత్యాదులచేతఁ గలిగినధ్వనివికారముతోఁ జెప్పఁబడినమాట.

ఉల్లాభము. సం. వి. అ. పుం. వితానము, మేలుకట్టు.

ఉల్లాము. దే. వి. పక్షివిశేషము.

ఉల్లారు. దే. వి. గుజ్జుపుపల్లముమీఁదిపఱుపు. "వ. అవిరళదళకిసలయవిలసితలతావితానంబులుమరకతకురువిందనిచయఖచితంబులగుసగతులపగిదిఁ జూపట్టసమకట్టుజల్లులమొల్లమినుల్లసిల్లుచునిరుగడలఁ బ్రేలునిడుసోగపువ్వు గెలుపొలుపొంద నగ్రభాగపల్లవంబు లింద్రగోపంపుటుల్లారుల యోజరాజిల్లఁదేజీలపోలికభాసిల్లువాసంతికాకుడుంగంబులును." కళా. ౬, ఆ.

ఉల్లాసము. సం. వి. అ. పుం. 1. సంతోషము; 2. ప్రకాశము.

ఉల్లి. దే. వి. 1. వెల్లుల్లి; 2. నీరుల్లి. "గీ. మునగకాయ యుల్లి ముల్లంగి గుమ్మడి. కాయ నేతిబీఱకాయ పుచ్చ, కాయ నక్కదోసకాయ వట్రువసార, కాయ గాదు శ్రాద్ధకర్మమునకు." వి. పు. ౪, ఆ.

ఉల్లికుచ్చేడము. దే. వి. మత్స్యవిశేషము.

ఉల్లిపాషాణము. మి. వి. సౌవీరము.

ఉల్లుంఠనము. సం. వి. అ. న. ఉపాలంభము.

ఉల్లూనము. సం. వి. అ. పుం. ఒకదినుసుదర్భ, ఉలపము.

ఉల్లేఖము. సం. వి. అ. పుం. 1. ఒకయర్థాలంకారము; (చూ. అలంకారము.) 2. ఉచ్చారణము.

ఉల్లోచము. సం. వి. అ. పుం. ఉల్లాభము. మేలుకట్టు.

ఉల్లోలము. సం. వి. అ. పుం. పెద్దయల, కడలు.

ఉవిద. వై. వి. ఆఁడుది, ఇంతి, మగువ.

ఉవ్వ. దే. వి. వృక్షవిశేషము.

ఉవ్వపిట్ట. ద్వ. వి. పక్షివిశేషము, గోలత్తిక.

ఉవ్వలపోటి. దే. వి. బాలక్రీడావిశేషము. "సీ. చిడుగుడువ్వలపోటిచెండుగట్టినబోదియల్లియుప్ప నఁబట్టెలప్పళాలు." కాశి. 3. ఆ.

ఉవ్వాయి. దే. వి. వికాసము. "క. ఇవ్విధమునరుక్మిణిమదఁ, బువ్వుంబరిమళముఁబోలెఁ బొలుపుగనెత్తం, బువ్వాయిగలిగెశౌరికి, మవ్వముముదుఁగం దొడంగెమట్టంబయ్యెన్." ఉ. హరి. 3, ఆ. (ఇది యింకను విచార్యము.)

ఉవ్విళులూరు. దే. అ. క్రి. (ఉవ్విళులు+ఊరు.) త్వరపడు. "మనములువ్విళులూరఁగయజ్ఞవర్తనంబులుగనుఁగొంటకై." భార. అశ్వ. ౪, ఆ. "సీ. మీమొగంబులు నాల్గునీమాడ్కినువ్విళులూరిన నేకాస్యనొకతె నేను, జాలుదు నే." (ఈక్రిందట. "తనమొగంబులునాలుగునొక్కమాటెయత్యంతముదత్తతిల్లఁగ." కళా. ౫, ఆ.) (రూ. ఉవ్విళ్లూరు. "క. నవ్వేడువారలనెఱుఁగవు, శ్రీవ్వనిటుపలికెదేలగోవిందునినీ, వెవ్వనిఁగాఁదలఁచితివతఁ, డువ్విళ్లూరెడు భవన్మదోద్ధతియడఁపన్." హరి. ఉ. ౬, ఆ.) (ప్రే. ఉవ్విళులూర్చు. "చ. పడఁతులులేచుసంభ్రమముభర్తలకువ్విళులూర్చె." కవిక. ౫, ఆ.)

ఉవ్విళ్లుగొను. దే. అ. క్రి. (ఉవ్విళ్లు+కొను.) త్వరపడు. "కలహాశనమౌనిచూడ్కులువ్విళ్లుగొనం గఁజొచ్చె." కవిక. ౨, ఆ. (ప్రే. ఉవ్విళ్లుగొలుపు. "ఎ, గీ. ఉవ్విళ్లుగొలుపునీదు, సంగతియొకింతగనియెట్లుజాఱవిడుతు." ప్రభా. 3, ఆ.)

ఉవ్వు. దే. వి. పూనిక. "అంతలోనువ్వునఁజేవగైకొని సభాయాదరిపాడిదొఱంగి." వి. పు. 2, ఆ. "ఉ. ఉవ్వునను ప్రతిల్లెన సురోద్వహమూర్ధచయంబు గ్రక్కునన్." రా. యు. కాం. (ఇదియింకను విచార్యము.)

ఉవ్వేత్తు. వై. అవ్య. అదుగుతో, నిశ్చయముగా*. "గీ. కవలవారుఁగొడుకుగమియుఁబాంచాలను, ర్గంబు నృష్ణివరులుఁగడఁగిరేని, నొక్కమాత్రలోనవువ్వెత్తుగొనరెదు, ర్యోధనాదిశతమునుద్ధవిడిని." భార. ఉద్యో. ౧, ఆ.

ఉశతి. సం. విశే. (త్. ఈ. త్.) అశుభమైనది (వాక్కు.) (రూ. ఉషతి.)

ఉశనుఁడు. సం. వి. స్. పుం. భార్గవుఁడు, శుక్రుఁడు.

ఉశీరము. సం. వి. అ. పుం, న. నలదము, వట్టివేరు.

ఉష. సం. వి. ఆ. స్త్రీ. 1. బాణునికూఁతురు; 2. చేదుగలసారి; 3. రేయి. అ. పుం. ము. గుగ్గిలపుచెట్టు.

ఉషణ. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి. అ. న. ము. 1. మిరియము; 2. సొంటి.

ఉషర్బుధుఁడు. సం. వి. అ. పుం. వైశ్వానరుఁడు, అగ్ని.

ఉషస్సు. సం. వి. స్. న. తెల్లవాఱుటకుముందు నాలుగుగడియలకాలము. ఐదుగడియలకాలము. (అనికొందఱు.)

ఉషాపతి. సం. వి. ఇ. పుం. అనిరుద్ధుఁడు.

ఉషితము. సం. వి. అ. న. చలిది. విశే. కాల్పఁబడినది.

ఉష్ట్రము. సం. వి. అ. పుం. క్రమేలకము, ఒంటె.

ఉష్ట్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడు ఒంటె; 2. ఒకదినుసుకుండ.

ఉష్ణకము. సం. వి. అ. పుం. వేసంగికాలము.

ఉష్ణకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. చొరవకలవాఁడు; 2. వ్యాధిగ్రస్తుఁడు.

ఉష్ణము. సం. వి. అ. పుం. 1. ఎండ; 2. వేసంగికాలము. విణ. 1. వేడియైనది; 2. నేర్పుగలది.

ష్ణరశ్మి. సం. వి. ఇ. పుం. సూర్యుఁడు, వేఁడివెలుఁగు.

ఉష్ణవారణము. సం. వి. అ. న. ఆతపత్త్రము, గొడుగు.

ఉష్ణిక. సం. వి. ఆ. స్త్రీ. యవాగువు, కాఁపుడుగంజి.

ఉష్ణీషము. సం. వి. అ. న. 1. తలపాగ; 2. కిరీటము; 3. తల.

ఉష్ణోపగమము. సం. వి. అ. పుం. వేసంగికాలము.

ఉసి. దే. వి. 1. (కుక్క) కవియుట; 2. పాడి. "ద్వి. ఒఱగినగొడుగునునుసిరాలుకోల." హరిశ్చ. ౨, ఆ. (ఈయర్థమున నిది నుసియొక్క రూపాంతరము.)

ఉసికొను. దే. అ. క్రి. (కుక్క) కవియు. (ప్రే. ఉసికొలుపు.)

ఉసిరిక. దే. వి. ఆమలకికి. (దీనిభేదము నేలయుసిరిక.)

ఉసుక. దే. వి. ఇసుక. "ద్వి. ఉసుకవంటకముగా నుడికింపవచ్చు." హరిశ్చ. ౨, ఆ.

ఉసుము. దే. అ. క్రి. 1. ఉదుకు; 2. తుడుచు. "క. చి సరుహారజమునఁబైకం, దుసిమినదగదగ వెలుంగు నుడురాజుక్రియన్, గిసలయపాణిముఖాంబుజ, మసమాయుధసౌధ కుంభ మైజృంభించున్." పాండు. 3, ఆ.

ఉసురుసురు. దే. వి. ఉస్సురస్సురుయొక్క రూపాంతరము. "ఉసురుసురంచు వేసటిలునూర్పులగా డ్పులునించు." రుక్మి. ౨, ఆ.

ఉసురు. దే. వి. ఉస్సురుయొక్క రూపాంతరము. "సీ. సంపెంగపొదరింటి చక్కి గోరటఁగాంచి యుసురంచుమగుడనోరూరునవియు." పా. 3, ఆ.

ఉసుఱు. వై. వి. ప్రాణము.

ఉసులు. దే. వి. సౌఖ్యము. విణ. సుఖము.

ఉసుల్లు. దే. వి. బ. ఇసుల్లు.

ఉసూరు. దే. వి. ఉస్సురుయొక్క రూపాంతరము. "చ. సుదతియువిన్నవైకడు నుసూరని మోమది వాంచియుండఁగా." రస. ౨, గుచ్ఛము.

ఉస్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆవు; 2. ఎలుకజెడికి. అ. పుం. ము. 1. ఎద్దు; 2. కిరణము.

ఉస్సు. దే. వి. ఉస్సురు. "నావుడునస్సని." నవ.

ఉస్సురస్సురు. దే. వి. (ఉస్సురు+అస్సురు.) తాపమునందగుధ్వన్యనుకరణము. "గీ. అంతనంతకంతకెంతయుసంతాప, మతిశయిల్లనుస్సురస్సురను చు." పర. 3, ఆ.

ఉస్సురు. దే. వి.—వై.—"సంతాపమునుజెందునుస్సురుగాడ్పుల్." అని. ౧, ఆ.

ఉహుహూ. దే. వి. (ఉహూ+ఉహూ.) శీతబాధయందగుధ్వన్యనుకరణము. "క. అహముసుప స్న ములయ్యెను, దహనముహితమయ్యె దీర్ఘదళల య్యెనిశల్, బహుశీతోపేతంబై, యుహుహుహూ యనిపడఁకెలోకముర్వీనాథా." భాగ. ౧౦, స్కం. పూ.

ఉహ్హూ. దే. వి. 1. అగ్ని నూఁదుటయందగుధ్వన్యనుకరణము. "సీ. ఉహ్హూని హేమాగ్ని నూఁదనొల్లఁడుగాని విరహజ్వరార్తితో వెచ్చనూర్చు." పాండు. 3, ఆ.—2. ఊర్పువుచ్చుటయందగుధ్వన్యనుకరణము. "సీ. అడుగులఁబుహ్హోడులంటిచుట్టనెడిచో నుహ్హూనికడు వెచ్చనూర్చియూర్చి." కవిక. 3, ఆ.

ఊ

ఊ. ఒకయక్షరము.

ఊఁ. వై. అవ్య. ప్రశ్నమునుతెలిపెడిని. (కథలుమొదలైనవి వినునప్పుడు ఊఁ ఊఁ అని విందురు.)

ఊఁక. దే. వి. 1. ఊఁగులాట; "చ. మొకరిపిసాళితుమ్మెదలమూఁకకుగందపుగాలిరాకకున్, మకరసతాకుఁడాకకును మామిడిమోకకుఁజంద్రుకాఁకకున్, పికములవీఁకకున్ సిరులఁబేర్చినయామనియూఁచునూఁకకున్, జకితమృగాక్షియోర్వనిఁకఁజాలఁగృపామతినాదరింపుమా." రుక్మాం. 3. ఆ.—2. ఉమక.

ఊఁకర. వై. వి. ఊఁకొట్టుట. "సీ. ఊఁకరలిచ్చు నాయుయ్యాలఁజేరిననడుమెత్తివైచుముందలయు నెత్తు." ద్వా. 3, ఆ.

ఊఁకించు. దే. అ. క్రి. పూను. (నిర్బంధపుచోటదీనికి ప్రయోగము చిక్కలేదు.) (ఉంకించు దీనిరూపాంతరము.)

ఊఁకు. దే. అ. క్రి.—వై.—"చ. ఉరవడినుప్పరంబెగయనూఁకుమదీయపదోగ్రఘట్టన, స్ఫురణము సైఁపలేకపడిభూమిదిగంబడు." రా. సుం. కాం.—వి. పూనిక. "ఉ. తాఁకిభుజావిజృంభణముదర్పమునేర్పును నేప్పడఁగనొ, కూర్కుచునవేయుచేతులమహోగ్రశరావళిపింజపింజతోఁ, దాఁకఁగనేసినన్." భాగ. ౧౦, స్కం. ఉ.

ఊఁకువ. దే. వి. పూనిక. "వ. రథంబుఁగూడనరిగెదంగాకయనుచునొక్కూఁకువంగదల." రామా. ౫, ఆ.

ఊఁకువగు. దే. అ. క్రి. (ఊఁకువ+అగు.) పూను. "ఒక్కనిమేషమాత్రమం బుడుగహిరణ్యనాభత గనూఁకువగమ్ము." రా. సుం, కాం.

ఊఁకొట్టు. ద్వ. స. క్రి. ఊఁ ఊఁ అని వృత్తాంతము విను.

ఊఁకొను. ద్వ. స. క్రి. ఊఁకొట్టు. "క. ఆఁకొన్న మృత్యువో యనఁ, బ్రాఁకినలయకాలరుద్రఫాలానలమో, యూఁకొనఁదడవయ్యెడునది, సోఁకినచో ల్లెల్లగాలుఁజొరనిచ్చెదమే." ఉ, హరి. 3, ఆ.

ఊఁగాడు. దే. అ. క్రి. (ఊఁగి+ఆడు.) ఊఁగులాడు. "వన్నెలాఁడిబన్న సరులు నాయురము పైనూఁగాడఁగా." క్షేత్రయ. (దోఁగియాడు దోఁగాడు, పాటియాడు పాటాడు, వ్రేలియాడు వ్రేలాడు అని మహాకవిప్రయోగములు గానఁబడుచున్నవి. ఇట్టి క్రియలందు స్వార్థమున ఆడు.)

ఊఁగు. దే. అ. క్రి. ఊఁగాడు, ఆందోళించు.

ఊఁగులాట. దే. వి. ఊఁగులాడుట, ఆందోళనము.

ఊఁగులాడు. దే. అ. క్రి. (ఊఁగులు+ఆడు.) ఊఁగాడు.

ఊఁచే. దే. వి. 1. జొన్నలోనగువానికంకి కాఁడ; 2. అరఁటిబొందె; 3. ముండ్లదుబ్బు. "గీ. విసరియొక యూఁచగొనివేయ వెంట వెంట, నదియరొక్కమహాస్త్రమైకదియ." రామా. ౫, ఆ.

ఊఁచేపడు. ద్వ. అ. క్రి. 1. ఊఁచపట్టు; 2. కృశించు. "చ. సరసిజగంధి పెందొడలసాటికి రానెదిరించిపోరుసీ, కరభములెల్లఁజేపడఁగఁగన్గొనియుండియుఁదజ్జయార్థమై, పొగలఁబెనంగియూఁచపడిపోవుటలింతియకాకధాత్రిపై, నరఁటులుపిల్లపిల్లతరమైననుసామ్యముఁబొందనేర్చునే." భాను. ౨, ఆ. (ఇది రెండర్థములకును ఉదాహరణము.)

ఊఁచేపోవు. దే. అ. క్రి. కృశించు. "ఊఁచపోయిన పిఱుఁదుదుటుఁబొట్ట." భల్లా. ౪, ఆ. (పిఱుందు దు ఉదుటు అనిఛేదము.)

ఊఁచేబియ్యము. దే. వి. చక్కఁగానుదుకనిజొన్నలోనగువానిధాన్యము.

ఊఁచేముట్టు. దే. క్రి. విశ. నిశ్శేషము. "గీ. కొడుకతమ్ములుదోడ్పడఁగడఁగిశత్రు, వరులగెలిచెదనంటివొక్కరుఁడుదక్క, కుండనీతమ్ముగుజ్జులనూఁచముట్టు, గొనియె నేవిధియేగతిఁజనుదుఁజెపుమ." భార. శల్య. ౧, ఆ. "గీ. ఉద్దవిడినపసులనూఁచముట్టుగఁదెత్తు." భార. విరా. 3, ఆ.

ఊఁచే. దే. ప్రే. ఊఁగఁజేయు.

ఊఁటు. దే. స. క్రి. దూఁటు, పొడుచు. "సీ. చేరిసమ్మెటలనుజేఱుకోలల వ్రేసియంకుశంబులనూఁటియతిరయమున." భార. భీష్మ. 3, ఆ. "సీ. పులిపులిగాఁగబెబ్బులిపిండునొకనాడు చెదరఁగానూఁటెనాచేతియూఁటె." రామా. ౨, ఆ. (ఇట్లుజాదిగాఁ బ్రయోగములందుఁ గానఁబడుచున్నదిగాని యిట్టిదయని నిర్ధారణచేయుటకుఁ దగిన ప్రయోగము దొరకినదికాదు.)

ఊఁత. దే. వి. 1. అవలంబము; "ఉ. లేఁతలలోననెల్లగదులేఁతకృతాంతునిసమ్ముఖంబుదా, కొఁతలకెల్లఁబుట్టినిలుకోషముకందువమృత్యుమూర్తిపై, న్నూఁతసమస్తదోషములనుం డెడు నిక్కకడంగి యొప్పుడుం, జేఁతికిఁజేఁదుదుష్టమిదిచిత్తజామాయతలంచిచూడఁగన్." శివ. ఉ. ౨, ఆ.—2. పైక్రిందులు బయలుగావిడిచి యడుగునుండి మీఁదికి వాటముగా గంపవలె చువ్వలతోనల్లిన మత్స్యగ్రహణ సాధనవిశేషము. "ఊఁతనీరు చెలఁదినేఁత." ఆము. ౬, ఆ.

ఊఁతకొను. దే. స. క్రి. ఊఁదు, అవలంబించు. "ఉ. కాననివానినూఁతకొని కాననివాఁడువిశిష్టవస్తువుల్, కాననిభంగి." భాగ. ౭, స్కం.

ఊఁతకోల. ద్వ. వి. ఊనుకొనెడుకఱ్ఱ.

ఊఁతము. దే. వి. పట్టు, అవలంబము. "సీ. తనచేతినిడుదయూఁతపుఁ గోలయందిచ్చి మెల్లమెల్లనె కొంతమెలఁగఁజేయు." సా. 3, ఆ.

ఊఁద. దే. వి. 1. వాఁపు; 2. ఈర్ష్య.

ఊఁదబొద్దు. దే. వి. ఉఱుకుబొద్దు. (చూ. తెట్టు.)

ఊఁదర. దే. వి. (కాయలుపండుటకును ఎలుకలులోనగునవి చచ్చుటకును వేసెడు) పొగ.

ఊఁదరపెట్టు. దే. స. క్రి. (పొగవేసి జంతువులను) తపింపఁజేయు.

ఊఁదు. దే. అ. క్రి. వాఁచు. స. క్రి. 1. శంఖములోనగువానినూఁదు; 2. నిప్పుమొదలగువానినూఁదు; 3. పట్టు; "క. ఉరగపతితలలవలనురు, తరజవము ననసురులూఁదితెత్పుచ్ఛముని, ర్జరవరులూఁదిమహామ, త్సరమునవడిఁద్రచ్చిత్రచ్చిజవమఱియున్నన్." భార. ఆది. ౨, ఆ.—4. ఉంచు; "వీనులఁగప్పురమూఁది." కళా. ౬, ఆ.—5. అదుము; "గీ. దనుజాచందమెల్లఁదనరుచిత్తంబున, నెటేఁగి శంకరుండుచిఱునగవునఁ, గాంతిమోముచెన్ను

వింతగావింపంగ, నుంగుటమునవల్లనూఁదుటయును.'' నిర్వ. ౪, ఆ.—6. నొక్కు; ''అనియూఁదిచెప్పి.'' భార. అను. ౧, ఆ.—7. (చేఁపలను) ఊఁతతోఁబట్టు.—వి. 1. చేఁపలనుపట్టెడియూఁత; ''క. వెరవుననూఁదులనెత్తెలఁ, గరములమత్స్యములఁబట్టి.'' భార. శాం. 3, ఆ.—2. వాఁపు.

ఊఁదుఁగ్రోవి. దే. వి. (ఊఁదు+క్రోవి.) అగసాలెవాఁడు కుంపటియూఁదెడుగొట్టము. ''మ. ప్రతిసూర్యుండను కమ్మటంబు మఘవద్బాణాసమగ్‌కాఱుఁగో, హితమగ్ పేరటియూఁదుఁగ్రోవిచపలోపేతాంతరాంభోదసం, లతియుగ్ మచ్చులసంచికావిరనునిర్దాటీకముగ్ గన్పడగ్, జతసాన్నారితెఱంగునగ్ దనరవర్షావేళమిన్నంగడిగ్.'' చంద్రా. ౪, ఆ.

ఊఁదునత్తి. ద్వి. వి. సాంబ్రాణివత్తి, సర్జధూపము.

ఊఁదువెండి. దే. వి. శుద్ధమైనవెండి.

ఊఁపు. దే. ప్రే. ఊఁగఁజేయు. ''శా. భూమీచక్రము పూనియెట్లుతలలూఁపుగ్ బన్నగస్వామి.'' నై. ౫, ఆ.—వి. ఊఁచుట.

ఊఁపురము. దే. వి. మూఁపురము. (ఇట్లు అజాదిగా కొన్ని పుస్తకములందు వ్రాయఁబడియున్నది. దీనికిఁ బ్రయోగము చిక్కినదికాదు.)

ఊకసబొడ్డు. దే. వి. ఒకానొక మందాకుచెట్టు.

ఊచే. దే. అ. క్రి. (వ్యాధిచేతతలవెండ్రుకలు) రాలు.

ఊట. దే. వి. 1. ఊరెడునీరు; 2. ఊరుగాయరసము; 3. మూలగ; ''ఎముకయూటచవిగనియానుచు.'' భార. స్త్రీ. ౨, ఆ.—4. చేఁప.

ఊటకల్లు. దే. వి. ధాన్యవిశేషము. (అప్ర.)

ఊటబుడ్డిచెక్క. దే. వి. కట్టడమునకుఁదగిన యొకదినుసుమ్రాను.

ఊటాడు. దే. అ. క్రి. (ఊట+ఆడు.) 1. చలించు; ''మ. కలఁగెందోయధిసప్తకంబుగిరివర్గంబెల్లనూటాడెసం, చలతంబొందెవసుంధరావలయమాశాచక్రమల్లాడెఁగొం, దలమందెంద్రిదశేంద్రుపట్టణముపాతాళంబుఘూర్ణిల్లెనా, కులమయ్యెగ్ గ్రహతారకాకులముసంక్షోభించెవవ్యేధయుగ్.'' (ఈపద్యము విరాటపర్వము నాలవయాశ్వాసమందునున్నది.) నిర్వ. ౫, ఆ.—2. సంభ్రమించు. ''వ. వేటపైఁగలతివుటనూటాడుచు.'' పాండు. 3, ఆ.

ఊటి. దే. వి. అడవియందలి యొకానొక వృక్షము.

ఊటించే. దే. స. క్రి. వంచించు.

ఊటు. దే. వి. వానచినుకులచేతకలిగినచెమ్మ.

ఊడ. దే. వి. మఱ్ఱిలోనగువానికొమ్మనుండి క్రిందికి దిగెడువేరు, అవరోహము.

ఊడనిఁబాడు. దే. అ. క్రి. 1. తొలఁగు; ''క. అక్కాంతామణి నెచ్చెలు, లొక్కొకపని పేరు చెప్పియూడనిఁబాడగ్.'' కవి. 3, ఆ. —2. పాఱు. ''క. ఒకనాఁడురాత్రిపడుపడు, కనుఁజెప్పకయిల్లు వెడలిగాఢతరతమోనికరము తనతగుతోడుగ, నొకరుఁడుఁబేరడవిత్రోవ నూడనిఁబాడెగ్.'' పాండు. 3, ఆ.

ఊడి. దే. వి. ఒకదినుసుకూరాకు.

ఊడిగము. దే. వి. ఉడిగము, పరిచర్య, సేవ

ఊడిగీఁడు. దే. వి. (ఊడిగము+ఈఁడు.) పరిచారకుఁడు. ''గీ. వారలు ప్రెగడలు మన్నీలు బిరుదులొజ్జ, లూడిగీలును బోగపుఁజేడియలును, బట్లు జెట్లును నెఱజాణలుబలసి, కొలువఁ గొలువుండి పెద్దలఁగూర్చిపలికె.'' అచ్చ. అ. కాం.

ఊడిత. దే. వి. (సాలెవాఁడు పడుగుచేయునపుడు అది వ్రాలకుండఁ గ్రిండ నూఁతగా నిలువుననిలిపెడు) కొయ్య. ''సీ. పరపరియచ్చులుచటికుండయూడితచీడదబ్బలుదండెనాడెక్రోవి.'' హంస. ౨, ఆ.

ఊడియము. దే. వి. ఊడిగము.

ఊడు. దే. అ. క్రి. 1. రాలు; ''ఉ. వీఁడెఁట బ్రహ్మచారియఁటవీనులఁబెట్టఁగ రానిమాటలే, లాడుచున్నవాఁ డతిమదాంధుఁడువీఁడు నమశ్శివాయయొం, డాడఁగవల్లువీనిఁ గపటాత్మకునిచ్చటనుండనీకపం, డ్లూడఁగ వ్రేసిద్రొబ్బుఁడని యుగ్రతఁబల్కినఁగాంతలందఱుగ్.'' వీర. ౨, ఆ.—2. వదలు; ''క. పెరిగినత్రివిక్రమేశ్వరు, చరణాతులాకోటియతఁడుసంప్రాప్తదేహ, స్ఫురణుఁడగునప్పుడూడిన, కరణింబురికోటయొప్పఁగనకమయంబై.'' పాండు. ౧, ఆ.—3. జాఱు; ''గీ. తెల్లమచ్చతోనొకపోతుపిల్లయూడిపడ.'' భో. ౪, ఆ.—4. కాఱు; ''చక్కెరలపానకమూడెడుకావిమోవి.'' రసి. ౪, ఆ.—5. తెగు; ''అప్పిసాళిపైనుఱికి చలంబుమీఱఁదలయూడఁగమొత్తెను.'' అచ్చ. సుం. కాం.—6. పాఱు. ''ఎ. గీ. చాలసుడిపడిదనుజాఁడాభీలరౌద్ర, భంగిఁ బదివిండ్లునెత్తియుప్పతిల్లివిభుని, నూడుకొనవేసితిరిగివేల్వొక్క

దిష్క్రు, తెరువుగానూడఁజూచినసురుఁగనీక." రా. ఆర. ౨, ఆ.

ఊడుకొను. దే. అ. క్రి. గ్రుచ్చుకొను. "ఊడుకొ నఁగవైవుఁడుర్వీధ్రములు." ఉత్త. ౪, ఆ. (చూ. ఊడుకడపట.)

ఊడుగు. దే. వి. అంకోలముశీ.

ఊడుచు. దే. స. క్రి. 1. చిమ్ము, సమ్మార్జించు; 2. నా టునాటు. (ప్రే. ఊడఁజేయు.) (రూ. ఊడ్చు.)

ఊడుపు. దే. వి. 1. ఊడ్పుట; 2. నాటునాటుట.

ఊడెము. దే. వి. ఊడిగమువుయొక్క రూపాంతరము.

ఊఢ. సం. వి.ఆ. స్త్రీ. పెండ్లాము. విణ. పెండ్లాడినది.

ఊతము. సం. విణ. (అ. ఆ. అ.) కుట్టఁబడినది. (వస్త్రాది.)

ఊతి. సం. వి. ఇ. స్త్రీ. 1. కుట్టు; 2. రక్షణము.

ఊదర. వై. వి. తృణవిశేషము. బ. ధాన్యవిశేషము.

ఊదా. హిం. వి. వర్ణవిశేషము.

ఊధము. సం. వి. స్. న. (ఆవు మొదలగువాని) పాల పొదుఁగు.

ఊధస్యము. సం. వి. అ. న. క్షీరము, పాలు.

ఊనము. సం. విణ. (అ. ఆ. అ.) తక్కువైనది.

ఊనిక. దే. వి. 1. ఆనిక; 2. పటువు.

ఊను. దే. స. క్రి. 1. అవలంబించు; "తే. అదియునుం గాక జనియించు టాదగాఁగ, బసులలోనన పెరిఁ గినపాలసుండు, వావిమాలినపశుమూర్ఖవర్తనంబు, నూనుటనఁదయెయిదయేలయుగ్గడింప." హరి. ఉ. 3, ఆ.—2. పొందు; "క. హీనప్రజ్ఞుఁడకార్యము, లైనవిచేసితుగవగచునతులప్రజ్ఞా, సానుమదారూ ఢుఁడునగ, నూనఁడుదురితమనుపతితి కోడకయు నికిఁ." భార. శాం. 3, ఆ.—3. సహించు; "సీ. నవరత్న కలితభూనలయమొప్పించువైఖరి మణీ ఛత్రంబుభరతుఁడూన." హన. ౧, ఆ.—4. (తోలును) మెత్తపఱుచు.

ఊప. దే. వి. అడవిలోనిచెట్లగుంపు. (అప్ర.)

ఊపిరి. దే. వి. ఊర్పు, శ్వాసము.

ఊపిరికుట్టు. దే. వి. ఊపిరిపుచ్చనీకనొప్పించెడివ్యా ధివిశేషము, యొాకము.

ఊబ. దే. వి. పేడి, నపుంసకుఁడు.

ఊబి. దే. వి. బురద, పంకము.

ఊయల. ద్వ. వి. ఊయేలయొక్క రూపాంతరము.

ఊయాల. ద్వ. వి.——పై.——

ఊయెల. ద్వ. వి.——పై.——

ఊయేల. ద్వ. వి. (ఊఁచు+ఏల.) ఉయ్యాల.

ఊరఁగంద. ద్వ. వి. (ఊరన్+కంద.) ఊరియందు పైరుచేసెడుకందశీ.

ఊరఁబంది. దే. వి. (ఊరన్+పంది.) ఊరియందుతిరు గుపంది, గ్రామసూకరము.

ఊరఁబిచ్చుక. దే. వి. (ఊరన్+పిచ్చుక.) ఇండ్లపట్టు నఁదిరిగెడు ఒకదినుసుపిట్ట, చటకము.

ఊరఁబోవు. దే. అ. క్రి. (ఊరన్+పోవు.) తగ్గు. "సీ. తలపోఁతతలకువెగ్గలమయ్యుభావంబునూఱ టఁబోరఁబోరనూరఁబోవ." హరి.ఉ.౭,ఆ. (దీనికీ యొకచోటనేప్రయోగము కానఁబడుచున్నది.)

ఊరక. దే. అవ్య. ఏదేనియొకటిలేకయనునర్థమును దెలిపెడి. "రిత్తబవరంబుననాఅడిచావుసావని ట్లూరకయుంటమేలె." భార. ఉద్యో. 3, ఆ. (ఇక్కడ ఊరకయనఁగాఁబ్రయత్నములేకయని యర్థము.) "ద్వి. రాముఁడునన్నూరకయేలచం పు." రా. కిష్కిం, కాం. (ఇక్కడ ఊరకయ నఁగాఁగారణములేకయనియర్థము. ఇట్లుతక్కిన చోట్లను సందర్భానుసారముగా అర్థమునూహిం పవలయును.)

ఊరగోఁగు. దే.వి. (ఊరన్+గోఁగు.) తీక్ష్ణవృక్షముశీ.

ఊరజోగి. ద్వ. వి. (ఊరన్+జోగి.) బిచ్చపుజోగి. "ద్వ. ఉరగకంకణుతోడనూరజోగులను, సరిచే సియెన్నినచందాన." హరిశ్చ. ౧, భా.

ఊరబీఁట.దే.వి.(ఊరన్+బీఁట.)ఆవడ, ఘోషకముశీ.

ఊరవ్యుఁడు. సం. వి. అ. పుం. వైశ్యుఁడు, కోమటి.

ఊరాటుచు. ద్వ. స. క్రి. (ఊరువు+ఆటుచు.) ఊ ఆడించు. (రూ. ఊరార్చు. "క. ఊరార్చియింక సుచితా, చారంబులనడపుటయుచిటఁగృత్య ము." భార. మా. ౧, ఆ.)

ఊరీకరించు. సం. స. క్రి. అంగీకరించు. "ద్వి. నిర్వా ణతత్త్వంబు, నూరీకరించివేటొకప్రదేశమున, సారనిష్ఠఁదపంబుసల్పుచుండెదను." విష్ణు. పూ. 3, ఆ.

ఊరీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁ బడినది, ఒప్పుకొనఁబడినది.

ఊరు. దే. అ. క్రి. 1. లోపలనుండి జలాదికము వెలి కిఁదోఁచు; (నీళ్లూరును.)—2. నాను; (నిమ్మకా య ఊరెను.)—3. తడిగలదియగు; (నోరూరుచు న్నది.)—4. పుట్టు. "పసలూరఁగా." క్షేత్రయ. —(ప్రే. ఊరించు.)—వి. 1. ఏఁడికోలలేనిసాఁ

గలి; 2. గ్రామము; 3. దేశము; "రాజొకఁడూరలేఁడు." సా. ౨, ఆ.—4. దేశాంతరము. "ఊరికిఁబంచివచ్చితివొయొజ్జను." శకాం. ౨, ఆ.

ఊరుఁగాయ. దే. వి. (ఊరు+కాయ.) ఉపదంశము.

ఊరుఁబిండి. ద్వ. వి. (ఊరు+పిండి.) వ్యంజనవిశేషము.

ఊరుకొను. దే. స. క్రి. (మూరుకొనుయొక్క రూపాంతరము.) ఆఘ్రాణించు. "క. ఈరీతిఁబొదల మెదలుచు, నారీతిలకంబు మేనినచ్చికయిచ్చక్, గోరకనవసహకారక, కోరకమూరుకొనిపడినిగుడగమకించెక్." వసు. ౩, ఆ.

ఊరుచే. యు. దే. స. క్రి. జాతనంటినగందములోన గుదానినిచేతరాఁదీయు. వై. ఊపిరివిడుచు. (రూ. ఊర్పు.)

ఊరుజుఁడు. సం. వి. అ. పుం. వైశ్యుఁడు, కోమటి.

ఊరుపర్వము. సం. వి. న్. న. జానువు, మోఁకాలు.

ఊరుపు. యు. దే. వి. వ్యంజనవిశేషము. వై. శ్వాసము. (రూ. ఊర్పు.)

ఊరువు. సం. వి. ఉ. పుం. సక్థి, తొడ.

ఊరేగు. దే. అ. క్రి. (ఊరు+ఏగు.) మెరవడిపోవు.

ఊర్జము. సం. వి. అ. పుం. 1. కార్తికమాసము; 2. పూనిక; 3. బలము; 4. ఊపిరి వెలికిఁబుచ్చుట.

ఊర్జస్వలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యుత్సాహముగలవాఁడు; 2. మిక్కిలి బలము గలవాఁడు.

ఊర్జస్వి. సం. విశే. (న్. ఈ. న్.)——పై.——

ఊర్జితము. సం. విశే. (అ. ఆ. అ.) దృఢము, గట్టి.

ఊర్ణ. సం. వి. ఆ. స్త్రీ. 1. గొఱ్ఱెలోనగువానిబొచ్చు, త్రుప్పుడు; 2. నూలు; 3. కనుబొమ్మలనడిమినుడి. (ఇది మహాపురుషలక్షణము.)

ఊర్ణనాభము. సం. వి. అ. పుం. 1. సాలెపురుగు; 2. అభినయహస్తవిశేషము. (అయిదువ్రేళ్లనుగొంచెమువంచి కొనలుకూడకపట్టినది.)

ఊర్ణనాభి. సం. వి. ఇ. పుం. సాలెపురుగు.

ఊర్ణాయువు. సం. వి. ఉ. పుం. 1. పొట్టేలు; 2. గొఱ్ఱెత్రుప్పటికంబళి; 3. సాలెపురుగు.

ఊర్ధ్వకము. సం. వి. అ. పుం. యవమధ్యమువంటి మధ్యముగలమృదంగము.

ఊర్ధ్వజ్ఞువు. సం. విశే. ఉ. 1. కొంగకాళ్లవాఁడు; 2. లేచినవాఁడు.

ఊర్ధ్వము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పొడవైనది; 2. మీఁదికెత్తఁబడినది; 3. మీఁదిది.

ఊర్ధ్వరేతసుఁడు. సం. వి. స్. పుం. 1. ఋషి; 2. శివుఁడు.

ఊర్ధ్వలోచనము. సం. వి. అ. పుం. శరభము, మీఁగండ్లమెకము.

ఊర్పోక. ద్వ. వి. (ఊర్పు+పోక.) ఉబుసుపోక. "సీ. ఘనునొద్దనుండియుఁగనకాసనపడియె నేఁ బోలుఁతుకకనియునూర్పోకకూర్చి." కవిక. ౪, ఆ.

ఊర్పోవు. ద్వ. అ. క్రి. (ఊర్పు+పోవు.) ఊపిరివెడలు. "శా. సర్పారాతిపయిక్ నిజాంగములపైఁ జంచద్భుజాభీలతక్, దర్పంబేర్పడనొక్క పెట్ట నటులాదైతేయవీరుల్ దిశా, సర్పద్దీప్తజటాసటాలపటుశస్త్రవ్రాతముల్ సాంద్రమై, యూర్పోవ కుంఠగనించిరక్ మురహరుండుద్దామకోపాగ్నియై." నిర్వ. ౩, ఆ. (ప్రే. ఊర్పుచ్చు. "శా. కంపంబొందె సురేంద్రుఁడగ్ని వెఱచెక్ గాలుం డుశంకించెఁజిం, తింపంబూనెనిశాచరప్రభుఁడు వార్ధిస్వామియూర్పుచ్చెఁదాఁ, బెంపెల్లన్దిగిసోలిగాలివడఁకెక్ భీతింగుబేరుఁడువ, ర్తింపం జొచ్చెఁగపర్దియుక్ బెదరెఁదద్దివ్యత్తపోవృత్తికిక్." శేష. ౫, ఆ.)

ఊర్మి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. అల; 2. పెద్దఅల; 3. ఉమ్మి; 4. తహతహ; 5. నొప్పి; 6. పరంపర; 7. వస్త్రపుముడుత; 8. ప్రకాశము; 9. ప్రవాహము; 10. వంకర. (షడూర్ములు.—క్షుత్ తృష్ణా శోక మోహ జరా మరణములు.)

ఊర్మిక. సం. వి. ఆ. స్త్రీ. 1. అల; 2. ఉంగరము; 3. వస్త్రపుముడుత.

ఊర్మిమాలి. సం. వి. న్. పుం. సముద్రము, కడలి.

ఊర్మిళ. సం. వి. ఆ. స్త్రీ. 1. జనకమహారాజుకూఁతురు; 2. మగనివెడఁబాసిన స్త్రీ.

ఊఱట. దే. వి. 1. ఊఱడించుట, ఆశ్వాసము; "ఉ. అంతలు సేసి పోనడిచి యక్కటసంజయుచేతఁజెప్పిపు, త్తెంతు రెయిట్టియూఱటమదింబ్రియమం దెయుధిష్ఠిరుండు." భార. ఉద్యో. ౩, ఆ.—2 తెఱపి. విరామము. "సీ. కోలుమసంగెడికోర్కులవెనువెంటఁబొఱలుచును నికికి నూఱట యును." భార. విరా. ౨, ఆ.—విశే. సహాయము. "ఎ, గీ. మందడీల కెల్లనూఱటయగుచుమ్రోల్ల నేర్చు." భార. విరా. ౧, ఆ.

ఊఱడిల్లు. దే. అ. క్రి. ఉపశమిల్లు. (ప్రే. ఊఱడించు.)

ఊఱడు. దే. అ. క్రి.—పై.—"క. కాఱడవిఁ బఱచు మృగముల, నూఱడకవధించి." భార. ఆది. ౪, ఆ.

ఊఱు. దే. స. క్రి. సరిపోలు. "ఉ. వేయొకవంకఁ గొండగుహ వేశ్మము గాఁగనులూకభర్తత, న్నూఱటి నయంతలేనిబలియుర్ గలవాఁ డుపమర్దనామకుఁ డా, యీఱమునందు రేలుతమయిచ్ఛల మేసిదినం బులాగుహన్, దూఱివసించుచుండి." పంచ. నా. 3, ఆ.

ఊలమాలగుడుచు. దే. అ. క్రి. (ఊలమాల+కుడుచు.) తహతహపడు. "ద్వి. చిడిముడిఁబొందుచుసిగ్గు నిట్టిమిట్టి, పడఁగఁబల్కులు తొట్రుపడనూల మాల, గుడుచుచు." నవ. 3, ఆ.

ఊవాడు. దే. అ. క్రి. (ఊవి+ఆడు.) ఊఁగాడు. "క. అలరుంబోఁడులలోపల, నలరుంబోఁడుము లునీకునగ్గలమగుచున్, దలఁపూవాడకయుండు ము, తలపూవుధరించివికచతామరసాక్షీ." పా. ౧, ఆ.

ఊవు. దే. అ. క్రి. ఊఁగుయొక్క రూపాంతరము.

ఊషణ. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి. అ. న. ము. మిరియము.

ఊషము. సం. వి. అ. పుం. 1. చవుడు; 2. వేకువ.

ఊషరము. సం. విణ. (అ. ఆ. అ.) చవుటిది (నేల.)

ఊష్మకము. సం. వి. అ. పుం. నిదాఘము, వేసంగి.

ఊష్మము. సం. వి. న్. పుం. 1. ఉమ్మ; 2. వేసంగి; 3. (వ్యాకరణమున) శషసహలు.

ఊష్మలము. సం. విణ. (అ. ఆ. అ.) ఉమ్మగలది.

ఊష్మాగమము. సం. వి. అ. పుం. గ్రీష్మము, వేసంగి.

ఊసరము. యు. దే. విణ. కృశించినది. వై. చవుటిది. (నేల.)

ఊసరవెల్లి. దే. వి. మూడువన్నెలుఁగలతొండ, బింబకము. "ఎ. గీ. వేగ నే తెంచియూసరవెల్లితొండ, పాదములనుండితలదాఁకఁ బ్రాఁకె నేని, నతఁడు షణ్మాసములఁజూచు యమునిమొగము." సం. "ద్రుతమారుహ్య సరట స్త్రివర్ణో యస్య మస్తకమ్, ప్రయాతి యాతి తస్యాయు ష్షణ్మాసే పరిసంక్షయమ్." కాశీ. ౫, ఆ.

ఊసరిల్లు. దే. అ. క్రి. చిక్కు, కృశించు.

ఊసివాసము. వై. వి. ఈర్ష్య*.

ఊసు. దే. వి. ఉబుసుయొక్క రూపాంతరము. "క. జనసతికి నింక నీవే, మని చెప్పిన నేమియగుమనది గడచనెనై, ననునూసుపోక వెండియు, వనియెద నొకమాటరఘువరానుజనీతోన్." నిర్వ. ౯, ఆ.

ఊహము. సం. వి. అ. పుం. 1. అపూర్వార్థమును తర్కించుట; 2. లేనిమాటలుకొన్నిటిని దెచ్చుకొనుట.

ఊళ. దే. వి. నక్క కూఁత.

ఋ.

ఋ. ఒకయక్షరము.

ఋక్కు. సం. వి. చ్. స్త్రీ. 1. ఒక వేదము; 2. వేదభాగవిశేషము.

ఋక్థము. సం. వి. అ. న. ధనము, నిడిముడి.

ఋక్షగంధ. సం. వి. ఆ. స్త్రీ. బొద్దికూర.

ఋక్షగంధిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లనేలగుమ్ముడు. పాలగుమ్ముడు. (అనికొందఱు.)

ఋక్షము. సం. వి. అ. న. నక్షత్రము. పుం. 1. ఎలుఁగుగొడ్డు; 2. ఒకానొకకొండ; 3. గుండిగము. విణ. గుచ్చఁబడినది.

ఋజీషము. సం. వి. అ. న. పిండివంటచేసెడు పాత్రము. బూరెలమూకుడు. (అనికొందఱు.)

ఋజువు. సం. విణ. ఉ. ప్రగుణము, చక్కనైనది.

ఋణము. సం. వి. అ. న. పర్యుదంచనము అప్పు. (ఋణత్రయము.—దేవఋణము, ఋషిఋణము, పితృఋణము.)

ఋణార్ణము. సం. వి. అ. న. అప్పుతీర్చుటకైతీసిన అప్పు.

ఋణి. సం. విణ. (న్. ఈ. న్.) అధమర్ణుడు, అప్పులకాఁపు.

ఋణికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)——పై.——

ఋతము. సం. వి. అ. న. 1. శిలోంఛవృత్తి; 2. నీళ్లు. విణ. 1. సత్యమైనది; (మాట.) 2. పూజింపఁబడినది; 3. ప్రకాశము నొందినది.

ఋతి. సం. వి. ఇ. స్త్రీ. 1. త్రోవ; 2. పోటి; 3. రోఁత; 4. శుభము.

ఋతీయ. సం. వి. ఆ. స్త్రీ. జుగుప్స, రోఁత.

ఋతుమతి. సం. వి. ఈ. స్త్రీ. పుష్పవతి, ముట్టుది.

ఋతువు. సం. వి. ఉ. పుం. 1. వసంతములోనగునది; (అవి ఆఱు.—వసంతము, గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము.) 2. ఆర్తవము; 3. వెలుఁగు.

ఋత్విజుఁడు. సం. వి. జ్. పుం. యజ్ఞకర్తచేత ధనముఁబుచ్చుకొని యజ్ఞముచేయించువాఁడు, ఒజ్జ.

(వీరు పదియాఱుగురు.—బ్రహ్మ, ఉద్గాత, హోత, అధ్వర్యుఁడు. బ్రాహ్మణాచ్ఛంసి, ప్రస్తోత, మైత్రావరుణుఁడు, ప్రతిప్రస్థాత, పోత, ప్రతిహర్త, అచ్ఛావాకుఁడు, నేష్ట, అగ్నీధ్రుఁడు, సుబ్రహ్మణ్యుఁడు, గ్రావస్తుతుఁడు, ఉన్నేత.)

ఋద్ధము. సం. విశే. (అ.ఆ.అ.) 1. నుఱిచినది (ధాన్యము); 2. పెరిగినది

ఋద్ధి. సం. వి. ఇ. స్త్రీ. 1. సమృద్ధి; 2. గంధద్రవ్యవిశేషము.

ఋభుక్షుఁడు. సం. వి. న్. పుం. ఇంద్రుఁడు

ఋభువు. సం. వి. ఉ. పుం. నిర్జరుఁడు, వేల్పు.

ఋశ్యకేతువు.సం.వి.ఉ.పుం. ప్రద్యుమ్నుఁడు. మరుఁడు.

ఋశ్యప్రోక్త. సం. వి. ఆ. స్త్రీ. 1. దూలగొండి*; 2. పిల్లపీఁచర*.

ఋశ్యము. సం. వి. అ. పుం. మనుఁబోతు. (రూ.) ఋష్యము.

ఋషభము. సం. వి. అ. పుం. 1. ఎద్దు; 2. ఓషధివిశేషము; 3. తిరుమల; 4. కర్ణరంధ్రము; 5. ఒకస్వరము; డు. 6. ఉత్తరపదమైనచో శ్రేష్ఠుఁడు.

ఋషభి. సం. వి. ఈ. స్త్రీ. 1. దూలగొండి*; 2. మాచకమ్మ; 3. ముండ.

ఋషి. సం. వి. ఇ. పుం. 1. వసిష్ఠాది; 2. వేదము; 3. వెలుఁగు. (సప్తర్షులు.—మరీచి, అత్రి, అంగిరుఁడు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడు (మఱియొకక్రమమున.) కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు. గౌతముఁడు, జమదగ్ని, వసిష్ఠుఁడు.)

ఋష్యప్రోక్త. సం. వి. ఆ. స్త్రీ. 1. దూలగొండి*; 2. పిల్లపీఁచర*; 3. ఒకదినుసుచిట్టాముదపుచెట్టు.

ఎ.

ఎ. ఒకయక్షరము. యు. దే. అవ్య. 1. ప్రశ్నమునుదెలిపెడి; "మాతామహుండైనమనశూరుఁడువాఁడె." భాగ. ౧, స్కం.—2. వ్యతిరేకమునుదెలిపెడి; "ఉ. నీమగఁడంతయెక్కువెమనీషులుభూసురులింతతక్కువే." భార. అర. ౨,ఆ.—3. మెచ్చుకొనుటనుదెలిపెడి; "సతీజనమిట్టిదె యేజగంబులన్." భార. విరా. ౧, ఆ.—4. అఁడుదగుటనుదెలిపెడి. "రావేసుందరియేమెబోటి వినవే." భాగ. ౧౦ స్కం.పూ. "సీ. కుసిగుంపులిడ కేగుకొన్న యంగడిలోనమాఱుబేరములేలెమం జువాణి." చంద్ర.—వై. 1. మఱియొకదానిలేమినిదెలిపెడి; "నన్నెదనుజుఁజేసితేముగుద." కళా.3,ఆ.—2.మఱియొకదానికలిమినిదెలిపెడి*; "క. దుర్యోధనసీ, దోర్బలమెపాండవేయుల, దౌర్బల్యమువాయు." ఇక్కడ నీదోర్బలమె—నీదోర్బలమొకటిమాత్రమా అనియర్థము. ఇట్లితరస్థలములయందు నెఱుంగునది. భార. ఉద్యో. 3, ఆ.—3. చూపుటనుదెలిపెడి*; "హరుఁడదెచిక్కె." భార. అర. ౫, ఆ. "అల్లదెయర్జునధ్వజవిహారముగానఁగనయ్యెడున్." భార.కర్ణ.౨, ఆ. "చ. ఇదెయొకపిన్నవాఁడదరియెక్కుడుమూఁకలఁగ్రందఁదోలెడున్." భార. ద్రో. ౨,ఆ. "ఇదెవియద్వాహినియిదెమణికర్ణిక." కాశీ. ౫, ఆ. "అదెయివెపెన్బోగల్ నెగసె." రా.సుం,కాం. "వాఁడెభృంగీశుఁడు." కాశీ. ౫, ఆ. "వీఁడెకృష్ణుఁడు." హరి. ఉ. ౨, ఆ. "క. వీరెవసువులు." భార. ఉద్యో.౪,ఆ.—4. తనంతటఅనువర్థమునుదెలిపెడి*; (నేనడుగలేదువాఁడెవచ్చియిచ్చిపోయెను.)—5.ఎక్కువతక్కువలనుదెలిపెడి*. "ఉ. వంశమెల్లఁబూ, తమ్ముగనీదుచర్యననిధాతపడంతిరెయయానతిచ్చెస్వప్నమ్మునవచ్చి."కళా.౪,ఆ. (వాఁడెచేయకపోయెనే నేనుచేయుదునా.)

ఎంగిలి. దే. వి. ఉచ్ఛిష్టము.

ఎంగస. దే. వి. ఒకదినుసు అడవిచెట్టు.

ఎంచు. దే. స. క్రి. 1. గణించు; 2. తలఁచు; 3. ఆక్షేపించు; "ఉ. వింతలుభూమినేమయునవింటివెపౌరులునన్నుఁగూర్చినిం, దింతురొయెంతురో." ఉ. రా. ౬, ఆ.—4. ప్రశంసించు. "మ. ఫలభుక్కుల్ హతశేషులెల్లఁజనిచెప్పన్ జచ్చెనే లంకకున్. గలసేనాధిపుఁడింద్రవహ్నిముఖదిక్పాలప్రధావారిక్రోఁ, తులచేనంచుఁబ్రహస్తునెంచి." రామా. ౮, ఆ.

ఎండ. దే. వి. సూర్యప్రకాశము, ఆతపము.

ఎండఁగట్టు.దే.స.క్రి. (ఎండన్+కట్టు.) ఆఱఁగట్టు. (ముంగిటగుడ్డను ఎండఁగట్టుము.)

ఎండఁగొట్టు.దే.స.క్రి. (ఎండన్+కొట్టు.) ఎండఁజేయు. (నీళ్లుచల్లక ఆపైరును ఎండఁగొట్టినాఁడు.)

ఎండఁబెట్టు. దే.స.క్రి. (ఎండన్+పెట్టు.) ఎండవేయు. (వరుగులెండఁబెట్టుము.)

ఎండదొర. దే. వి. సూర్యుఁడు. "గీ. విపులఖరకరభీతినవ్విపినసీమ. యుండగొనియెండదొరఁబోరి

కరయఁబిలుచు, వీఁకఘూక మహోర్భటుల్ వెల
యఁజేమ, కైనఁదూఱంగరానియక్కాననధిప."
శేష. ౨, ఆ. (ఇట్లు ఎండ 'ఏఁడు'లోనగునవి.)
ఎండమావులు. దే. వి. బ. మిట్టమధ్యాహ్నవేళ బయళ్ల
యందు నీటివలెఁదోఁచెడిసూర్యకిరణములు, మృ
గతృష్ణ.
ఎండు. దే. అ. క్రి. 1. తడియాఱు; (గుడ్డయెండె
ను, చెట్టు ఎండెను.)—2. నీరింకు; (చెఱువు ఎం
డిపోయెను.)—3. తపించు; (వాఁడు ఎండలో
ఎండుచున్నాఁడు.)—4. శుష్కించు. (అది అ
న్నములేక ఎండుచున్నది.)
ఎండుగులు. దే. వి. బ. ఎండఁబోసినధాన్యము. "చ.
కలమపు బెండుగుల్ ద్రవిడకన్యలు ముంగిటఁగా
చుకుండి." ఆము. ౧, ఆ.
ఎండుతెవులు. దే. వి. దేహముశుష్కించెడువ్యాధి
విశేషము.
ఎండుపుఁదట్ట. దే. వి. (ఎండు+తట్ట.) ఏదేనియెండ
పెట్టుటకు వెదురుబద్దలులోనగువానిచేతనల్లిన
తట్ట. దాఁగర, ప్రసేవకము.
ఎండువులు. దే. వి. బ. ఎండుగులుయొక్కరూపాం
తరము.
ఎండ్రకాయ. వై. వి. కర్కటకము. (చూ. ఎండ్రిక.)
ఎండ్రి. వై. వి.——వై.——(చూ. ఎండ్రిక.)
ఎండ్రిక. వై. వి.—వై.—"ఎ, గీ. ఎండ్రియననెండ్రి
కయనంగనెండ్రకాయ, యనఁగఁగర్కటకాభి
ధయలరుచుండు." ఆం, భా. ప్ర. వారి.
ఎంత. ద్వ్య. స. (ఏ+అంత.) 1. ఏకొలఁది; "ఎంత
కాలము."—2. ఏయుద్దేశ్యపుకొలఁది. "గీ. ఇతనిఁ
జూచిమీకునెంత మోహముగల, దంతకంటెమా
కునధికమైన, మోహరసముమూరి మోచియున్న
ది." వి, పు. ౭, ఆ. (చూ. ఇంత.) (యును, ఏని,
ఓ అనునవి వెనుకఁజేరునపుడు దీనికి అత్యంతము
అనునర్థము కలుగుచున్నది. యువర్ణమునకు విక
ల్పముగలోపమగు. "సీ. ఎంతయుసంయమవం
తుఁడు సహదేవుఁడధ్యాత్మవిద్యనారాధ్యుఁడెంత
ననఘుండుధౌమ్యుండు." భార. సభా. ౨, ఆ.
మొ. "నీకెంతేనితఁడాప్తుఁడో." కళా. 3, ఆ. "ఎం
తోసంతోసంబున.")
ఎందనుక. ద్వ్య. ద్ర. (ఎంత+దనుక.) ఎందాఁక.
ఎందఱు. ద్వ్య. స. (ఎంత+వారు.) (ఎంతశబ్దమునకు
మహన్మహత్యర్థకబహువచనరూపము.) ఎంతసం
ఖ్యగలవారు. (దీనికి ఏనిశబ్దము వెనుకఁజేరునపు
డు అనేకులనెడియర్థముకలుగుచున్నది. "క. కడ
కంటఁగరుణనొడమఁగఁ, బడఁతులుతన్నెందఱేని
నిఁబరివేష్టింపన్." వీర. ౨, ఆ. ఇకారములోపిం
పఁగా ఎందఱేన్ "హెగ్గడికత్తెలెందఱేఁగోరి
భజింప." కళా. ౨, ఆ.
ఎందాఁక. ద్వ్య. ద్ర. (ఎంత+దాఁక.) ఎంతపర్యంతము.
ఎందు. దే. ద్ర. ఎచ్చోట.
ఎందులకు. దే. ద్ర. 1. ఎచ్చోటికి. "క. ఎందుండి
యేమిపనికై, యెందులకేగెదవు." భార. శాం. 3,
ఆ.—2. దేనికి. "వ. ఇదియేమి యెందులకుంబో
యెదవు." భార. ఆర. ౨, ఆ.
ఎంబన్న. దే. విశ. (ఎంబె+అన్న.) చేతకానివాఁడు.
ఎఁడు. దే. అవ. పరిమాణార్థకము. "క. నీనుడువుల
కేనడుగెం, డైననుదాఁటనసత్యమాడెను." రు
క్మాం. ౫, ఆ.
ఎకదొట్టు. దే. అ. క్రి. అతిశయించు. "నిట్టూర్పెక
దొట్టన్." ఆము. ౫, ఆ.
ఎకరము. ఆం. వి. 4840 గజములనేల.
ఎకరా. దే. వి. ఏనుఁగునుగట్టుమొగసాల. "మహా
స్రగ్ధర. ఎకరాలన్ముందువాసాహిణములఁగల
భద్రేభసందోహవాహ, ప్రకరంబుంగొంచు."
స్వా. ౧, ఆ.
ఎకరారు. హిం. వి. ఒప్పుకొనుట.
ఎకసకియము. దే. వి. ఎక్కసెక్కియముయొక్కరూ
పాంతరము. (చూ. ఎకసక్కెము.)
ఎకసకెము. దే. వి.—వై.— (చూ. ఎకసక్కెము.)
(వికటమునకు.—"సీ. జడలల్లిచొల్లియంబిడియె
కసకెముగా బాలేందుశకలంబుపదిలపఱచు."
కాశీ. ౨, ఆ.)
ఎకసక్కియము. దే. వి.—వై.—(చూ. ఎకసక్కెము.)
ఎకసక్కెము. దే. వి.—వై.—1. వికటపుమాట; "గీ.
జమునినాలికతో నెకసక్కెమాడఁ, దమకపడు
క్రొత్తపెఁడిమోళముకటారి." నై. ౬, ఆ.—2.
అవమానము; "చ. మునిపతివచ్చిపూవొసఁగిమో
దముతోడభవత్ప్రియాంగనన్, వినుతియొనర్పఁ
గావినిసపీసుల మాచవిగానిమాటలన్, వినవల
పెన్గదా యిపుడునీవిటవచ్చుటపారిజాతవా,
సనఁబ్రకటించినాకు నెకసక్కెముచేయనకాదెచె
ప్పుమా. క. మానంబెతోడవుసతులకు, మాన

మెప్రాణాధికంబు మానమఖిలస, స్నానములకు మూలంబగు, మానరహితమయిన బ్రదుకుమానిని కేలా." పా. ౧, ఆ.—3. వంచన. "ద్వి. అకటచేతి కిఁజిక్కినటులమాటాడి, యెకసక్కెమెయొనర్చి యిచటనిల్వకయె, యిపుడోగిఁజనియెనయ్యిందీ వరాక్షి." విష్ణు.ఉ. ౪, ఆ.—విశ. వికటము. "ఉ. చక్కనివారిలోమిగులఁజక్కనివాఁడవు గాననీ కెనా, చక్కనివారఁజంద్రునివ సంతునిఁగూరు చు కొంటయందమాఁ, జక్కెరవింటిరాజయెక సక్కెమదేమనికూర్చుకొంటివ, మ్మక్కయరూప కంబయిన యీయెలతెమ్మెరనాలిబూతిపుఁడా." విజ. 3, ఆ. (దీనికిని దీనిరూపాంతరములకును పరిహాసమర్థమని కొందఱు చెప్పుచున్నారుగాని కవులప్రయోగసరణినిబట్టి అది నిర్ధారణచేయఁ గూడలేదు.)

ఎకసెకియము. దే. వి.—వై.—(చూ. ఎకసెక్కెము.)

ఎకసెకెము. దే. వి.—వై.—(చూ. ఎకసెక్కెము.)

ఎకసెక్కియము. దే.వి.—వై.—(చూ. ఎకసెక్కెము.)

ఎకసెక్కెము. దే. వి.—వై.— (వికటపుమాటకు.— "చ. బొమలెగవైచికన్గొనుచుఁబొందుగఁగన్గొని పేరు గ్రుచ్చికొం, చెముగహసించియొక్కయెక సెక్కెమటాడియయారెనీకుగం, దముకదునంద మానిముదంబునఁజెక్కిలిగిఁటియిట్లునె, య్యె మెసఁగఁబల్కరించెనలినాక్షులనందఱునన్నిభంగు లన్." చమ. ౧, ఆ.)

ఎకాయకీ. హిం. క్రి. విశ. అకస్మాత్తు, అతివేగ ముగా.

ఎకిమీఁడు. దే. వి. అధిపతి, ఒడయఁడు, రాజు.

ఎకిరింత. దే. వి. ఎక్కిరింతయొక్కరూపాంతరము. "సీ. రేవెలుంగునుదాల్చు దేవేరియగుదుర్గకెకిరిం తయైమించుమెకముదక్క." రామా. ౨, ఆ.

ఎక్కటి. వై. స. ఏ. ఒక్కటి. "సీ. కనలుబింకపుఁగిం కఁగలుగు వేఁడిమియెల్ల సెక్కటిద్రైయొడలెత్తెన నఁగ." లక్ష్మీ.౨,ఆ.—విశ. అసహాయుఁడు; "ఉ. భీముఁడా, సెక్కటిదాఁకెదిక్కరిసహింపకసింహ ముఁదాఁకునట్టులు." భార. ఆర. ౪, ఆ.—అసహా యము. (ఎక్కటికయ్యము. మొ.)

ఎక్కటీఁడు. వై. వి. అసహాయుఁడైనబంటు. "సీ. ఇగురుకైతీతపుటెక్కటీలకుగుజ్జుపటుపుమామిడిక ట్టుబడిగఁజేసి." చంద్ర. (స్వార్థమున ఈఁడు.)

ఎక్కడ. దే.వి.ఏ.(ఏ+కడ.)ఏచోటు.(చూ.అక్కడ.

ఎక్కము. యు. దే. వి. గనిమ. వై. స. ఏ. ఒకటి. బ. గుణకహారపథకము, ఎక్కాలు.

ఎక్కలి. దే. వి. ప్రవాహముచేకొట్టుకొనివచ్చి కమ్ము కొనినయిసుక.

ఎక్కసకియము. దే. వి. ఎక్కసెక్కియముయొక్క రూపాంతరము. (చూ. ఎకసక్కెము.)

ఎక్కసకెము. దే. వి.—వై.—(చూ. ఎకసక్కెము.)

ఎక్కసక్కియము. దే. వి.—వై.— (చూ. ఎక సక్కెము.)

ఎక్కసక్కెము. దే.వి.—వై.—(చూ.ఎకసక్కెము.) (వికటపుమాటకు.—"సీ. నిక్కవీనులతోడసెక్క సక్కెములాడుకరణినున్నవి వీనిఘనభుజములు." స్వా. ౨, ఆ.)

ఎక్కసెకియము.దే.వి.—వై.—(చూ. ఎకసక్కెము, ఎకసెక్కెము.)

ఎక్కసెకెము. దే. వి.—వై.—(చూ. ఎకసక్కెము, ఎకసెక్కెము.)

ఎక్కసెక్కియము. దే. వి. (చూ. ఎకసక్కెము, ఎక సెక్కెము.)

ఎక్కసెక్కెము. దే. వి. ఎక్కసెక్కియముయొక్క రూపాంతరము. (చూ.ఎకసక్కెము, ఎకసెక్కెము.)

ఎక్కాడు. దే. స. క్రి. (ఎక్కు+ఆడు.) పురికొలుపు. "ఎ, గీ. పులిపేదవడినఁబసులవాండ్రెయెక్కాడి రనుకతవచ్చెనాకు." ఉ, హరి. ౪, ఆ.

ఎక్కిడు. దే. స. క్రి. నారిగలదానిగాఁజేయు, మో పెట్టు. "అన్యచాపమెక్కిడుటయు." భార. శల్య. ౧, ఆ.

ఎక్కిరింత. దే.వి. వాహనము. "సీ. వేదాదివిద్యలువి హరణస్థలములుచక్కనిరాయంచయెక్కిరింత." వై. ౧, ఆ.

ఎక్కిలి. వై. వి. దప్పిమొదలగువానిచేఁగలిగెడివ్యా ధివిశేషము, హెక్క.

ఎక్కు. దే.అ. క్రి. 1.అతిశయించు; "కంపెక్కసకం టిక్రేవచెలువెక్కుడుసేయఁగ." భార. భీష్మ. ౨, ఆ.—2. ఇష్టమగు; "అధ్వరకర్మములెల్లనీదుసెమ్మన మునకెక్కఁజేయుదుము." భార. అశ్వ. 3, ఆ.— 3. సిద్ధించు. (చూ. ఉపాసము.) స. క్రి. ఆరో హించు. వి. 1. వింటినారి; "ఆత్మనలందురిమంద చేమ్టుఁడై. ఎక్కుడించిన." సం. "అపజ్యమకరో త్పార్థోగాండీవంసుభయంకరమ్." భార. విరా. ౧, ఆ.—2. బ. ప్రేరేపణ.

ఎక్కుడించు. దే. స. క్రి. హెచ్చించు. "గీ. వర్ణములనాశ్రమంబులువసుమతీశ. కలియుగంబునఁ గత్తరఁగలసిపోవుఁ, గానధర్మంబురూపయి కానరాదొ, కింతకలిగిననదిఫలంబెక్కుడించు." హరి. ఉ. ౯, ఆ.

ఎక్కుడు. దే. వి. 1. ఆరోహణము; "ద్వి. మెలఁతకు నెక్కుడల్లన నేర్పుచు." రా. అర, కాం.—2. వాహనము; "ఎక్కుడివారొకో గరుడుఁ డెక్కుడు గాఁగలవారు." ఉ,హరి. ౬, ఆ.—3. వింటినారి. (చూ. ఎక్కుడుపెట్టు.) విశ. 1. అధికము; "రూపెక్కుడు." "ఎక్కుడువేగము."—2. ఉత్కృష్టము. "వీరపోయెక్కుడువారులోకులకు." ఉ, హరి. ౬, ఆ.

ఎక్కుడుఁదీఁగ. దే. వి. మానేరు, జ్యోతిష్మతీ.

ఎక్కుడుపెట్టు. దే. స. క్రి. ఎక్కుపెట్టు, మోపెట్టు. "అతఁడొండొకబాణాసనమెక్కుడుపెట్టి." విక్ర. ౬, ఆ.

ఎక్కుడుమెకము. ద్వ. వి. ఏనుఁగు, మహామృగము.

ఎక్కుపెట్టు. దే.స.క్రి. ఎక్కిడు, మోపెట్టు. "ఒక్కవిల్లెక్కుపెట్టఁగ." భార. భీష్మ. 3, ఆ. "చ. గాండీవంబుఁబుచ్చికొనియెక్కుపెట్టి." భార. విరా. ౪, ఆ. (రూ. ఎక్కువెట్టు.)

ఎక్కులుపెట్టు. దే.స.క్రి. పురికొలుపు, ప్రేరేఁపించు.

ఎక్కువ. దే. వి. ఆధిక్యము. "క. అనుపమతత్పురనారీ, జనులకునచ్చరలకంగ సౌందర్యమునం, గనఁబడెదెక్కువతక్కువ, కనుఱెప్పలయందకానిగణుతింపఁగన్." కవి. ౧, ఆ.—విశ. అధికము. "ఉ. నీమగఁడంతయెక్కువెమనీషులుభూసురులింత తక్కువే." భార. ఆర. ౫, ఆ.

ఎగ. దే. అవ. ఎగుశబ్దమునకు వృత్తియందు ఆదేశముగావచ్చినరూపము. (చూ. దిగ.) (వృత్తియందిది అర్థవిశేషములనిచ్చుచున్నది.—ఎగఁగొట్టు. స. క్రి. ఎగురఁజేయు. "సీ. వీచితన్నెగఁగొట్టువెక్కసంబగుసుడిగాలిరక్కసుమీఁదలాలియూఁగి." చమ. ౧, ఆ.—ఎగఁగ్రోలు. స. క్రి. పీల్చు. "క. బలుమినొక్కటినోరన్, సలిలంబెగఁగ్రోలుచుండఁజనిరాచెలువల్, నలువురుఁదద్వదనములో, పలికాసలిలంబువెంటఁబార్థివతిలకా." కళా. ౬, ఆ.—ఎగఁజల్లు. స. క్రి. పైకిఁజల్లు. "చ. నెలఁతలుబంతిగట్టుకొని నీరెగఁజల్లఁదదీయమంజులాం, జలికలితోదకంబెగయు జాడనుతింపఁగనయ్యె." వసు. 3, ఆ.—ఎగఁజేఁపు. అ. క్రి. పొదుఁగునందలిపాలుపైకి తెచ్చు. (ఆవు ఎగఁజేఁపినది.)—ఎగఁదన్ను. అ. క్రి. ఎగువకుఁదన్ను. (పోఁడియావు ఎగఁదన్నినది.) — ఎగఁబట్టు. స. క్రి. ఎత్తిపట్టు. "చ. కరముల నెత్తరాక యధికంబుగ వ్రేఁగయి యున్న దేవుఁ గ్రమ్మఱఁ బెనుగౌఁగిటం బెనఁచి మాటికిమాటికిఁ బట్టియెత్తినన్, బరువయితోఁచె నంతనెగఁబట్ట సమర్థుఁడుగాక యద్భుత, స్ఫురితగతిన్ విభీషణుఁడు బుద్ధిగలంగి దురంతచింతతోన్." శేష. ౫, ఆ.—ఎగఁబాఱు. దే. అ. క్రి. ఎగువకుఁబాఱు. ఎగఁబోఁత. వి. 1. ఎగువకువ్యాపించుట; (వానికి చెమట ఎగఁబోఁతదిగఁబోఁతలుగానున్నది.) 2. దుర్బోధనచేయుట.—ఎగఁబోయు. అ. క్రి. 1. దుర్బోధనచేయు; "చ. దయఁ వృషపర్వపుత్రి మొదలద్దయునుంచియయాతిభార్గవ, ప్రియసుతనాదరింపక చరింపఁ దుదుంపదమా చితల్లికిం తయు నెగఁబోసిరోసమెదఁ దార్కొనఁజేసిన." ఉ. రా. ౬, ఆ. స. క్రి. సూచించు. "సీ. మధునదంబెగఁబోసె మాకందమాలికా క్రీడానుషంగిభృంగీరవంబు." స్వా. ౬, ఆ. — ఎగఁబ్రాఁకు. అ. క్రి. మీఁదికిఁబ్రాఁకు. "ద్వి. అచలంబుపైకిగుండనకచెట్టనక, కిచకిచధ్వనులతోఁగిచకొట్టుకొనుచు, నెగఁబ్రాఁకియెక్కుచో." రా. కిష్కిం. కాం.—ఎగదువ్వు. స. క్రి. మీఁదికిదువ్వు. "సీ. డిగజాఱుముంగురు లెగదువ్వకైతలంబున నెమ్మొగంబుపై మోముఁజేర్చి." కవి. 3, ఆ.—ఎగనూఁదు. స. క్రి. 1. పైకినూఁదు; 2. తిరస్కరించు. "సీ. వాంశికవంశికావైభవంబెగనూఁదెఁదాళికాధరకరతాళగరిమ." వసు. ౫, ఆ.—ఎగనెత్తు. స. క్రి. మీఁదికెత్తు. "మగుడఁద న్వేడుచు నెగనెత్తిపట్టఁగా." కళా. ౭, ఆ.—ఎగరోఁజు. వి. నిట్టూర్పు. (వాఁడు ఎగరోఁజుదిగరోఁజులుగా పనుగెత్తుచున్నాఁడు.) (ఇట్లు ఎగరొప్పు.)—ఎగవిడుచు. స. క్రి. ఊరకవిడుచు. "తెకతేరగనీకెగవిడిచిపోయెడనె." కళా. 3, ఆ.—ఎగవేయు. స. క్రి. 1. అపహరించు; 2. చేసినదిలేదనిసాధించు. "ద్వి. ఎంతైనఁజేసితానెగవేయఁగలుగు." సా. ౭, భా.—ఎగవైచు. స. క్రి. ఎగురవైచు. "శైలములెత్తికందుకముచందముగానెగవైచి." రామా. ౫, ఆ. ఇత్యాదులు.)

ఎగచు. దే. ప్రే. 1. ఎగయఁజేయు. "ఆ. వీరసేనను తుఁడు వీరుండుహంసల, నడబెడంగుఁజూచినగు చువాని, నెగచియెగచి యందు నెగయకుండఁగ నొక్కహంసఁబట్టుకొనియెనతిరయమున." భార. అర. ౨, ఆ. (ఈప్రయోగమునుబట్టియు తగిన యాధారములేకుండుటఁబట్టియు ఎగచు అనునది వేఱొకపదమని గ్రహింపక యిట్లు ఎగయుధాతుప్రేరణరూపమని గ్రహించుటయే యుక్తము. (చూ. ఎగయు.) (ఇది పొగచువంటిది.)—2. తఱుము. "క. అమ్మెయినినోడితొనుం, దమ్ముఁడు హతశేషమయిన దానవబలముఁ, గ్రమ్మతితనవచ్చినమా, ర్గమ్మునఁబొఱెను విహంగ గమనుండె గవక్." నిర్వ. 3, ఆ. (కొన్నిమెఁలధాతువునకు ప్రేరణమునందర్థభేదమునుకలుగు[illegible]ద్ది. (చూ. కావించు.)

ఎగతాళి. దే. వి. గేలి, పరిహాసము.

ఎగదిగ. దే. ద్ర. ఎగువదిగువఁగా. "ఎ, గీ. ఏగితన కూఁతుసింగారమెల్లఁబెక్కు, మాఱు లెగదిగఁ గ్రేగంటఁబొఱఁజూచి." కళా. 2, ఆ.

ఎగపు. దే. వి. 1. గర్వము; 2. మండిపడుట. "ద్వి. బాగుమీఱిననాగబందపుమొగపు, తీఁగదానికిఁ గల్గఁదీఱదేయెగపు." భాగ. ౧౦, స్కం.

ఎగయు. దే. అ. క్రి. 1. ఎగురు; 2. పైకిలేచు. "క. మసమసకనయ్యెదిక్కులు, పసిక్రేవుఁదలంచితి రుగఁబడెగూళ్లకుం, దసమాజముకలకలమలె, గసెవెడవెడకన్నుమొగిచెఁగమలవనంబుల్." జై. ౨, ఆ.

ఎగవు. దే. వి. ఎగురుట, ఉడ్డీనము.

ఎగసన. దే. ద్ర. ఎగువగా. "సీ. తుదివ్రేలనెగసనఁ ద్రోచిన పుదియబొట్టురుఫాలపట్టిక నల్లనిల్ల." రా. అర. ౨, ఆ.

ఎగసిపడు. ద్వ. అ. క్రి. 1. ఎగిరిపడు; 2. గర్వించు; 3. మండిపడు.

ఎగసిపాటు. ద్వ. వి. 1. ఎగసిపడుట; 2. గర్వించుట; "క. భసలమనీకింతయెగసిపాటేమిటికిక్." రసి. ర, ఆ. (ఇది మీఁది రెండర్థములకునుదాహరణము.)—3. మండిపడుట.

ఎగసిల్లు. దే. అ. క్రి. ఎగయు. (అప్ర.)

ఎగాదిగ. దే. ద్ర. ఎగదిగయొక్కరూపాంతరము. "కాంచినుమాలివెండియునెగాదిగఁజూచి." ఉ. రా. ౨, ఆ.

ఎగు. దే. విశ. వృత్తియందు ఎగువశబ్దమునకును ఎగురుశబ్దమునకును అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (ఎగుబుజములు, ఎగుబోద. మొ.)

ఎగుచు. దే. స. క్రి. తఱుము. "క. అమ్మెయినినోడి తొనుం, దమ్ముఁడుహతశేషమైనదానవబలముఁ, గ్రమ్మతితనవచ్చినమా ర్గమ్మునఁబొఱెనువిహంగ గమనుండెగువక్." నిర్వ. 3, ఆ.

ఎగుడు. దే విశ. ఉన్నతము.

ఎగుడుదిగుడు. దే. విశ. 1. సమముకానిది, విషమము; (ఎగుడుదిగుడునేల.)—2. అసంగతము. (ఎగుడుదిగుడుమాటలు.)

ఎగుదల. ద్వ. వి. (ఎగు+తల.) 1. పైభాగము; 2. వృద్ధి.

ఎగుబుజము. ద్వ. వి. ఉన్నతభుజము. "ఎ, గీ. పాలుపుమీఱుచు నెగుబుజంబులును దారు, జమిలిమూఁపురములతోడ నమరుమల్ల, రంపుటూఁబోతులనుబోలెఁబెంపుమీఱ, జెట్లుచనుదెంచిరా నృపునేఁకోఱకు" పర. 3, ఆ.

ఎగుబోద. ద్వ. వి. ఱెక్కలుమొలచి యెగిరెడు వయసువచ్చిన పక్షిపిల్ల.

ఎగుమతి. దే. వి. ఓడకు సరకులెక్కించుట.

ఎగుమతిచేయు. దే. స. క్రి. ఓడకు సరకులెక్కించు.

ఎగురు. దే. అ. క్రి. ఎగురుట.

ఎగురులాడు. దే. అ. క్రి. దుముకులాడు.

ఎగువ. దే. వి. 1. మీఁదు; 2. ఆధిక్యము. "క. తగవా మగవారికినిటు, మగువలయందెగువఁజూప." రామా. ౫, ఆ.—విశ. ఉన్నతము. (వృత్తియందు అంత్యవర్ణలోపము.)

ఎగ్గతము. వై. వి. ఏకాంతస్థలము. "ఎ, గీ. ఎగ్గతంబునఁదానుగారగ్గిఁగాలెనటె." భార. ఆశ్ర. ౨, ఆ. "ఎ, గీ. అయ్యవ్వయతఁడెగ్గతంపుఁజోట, నరయ దిక్కెవ్వరునులేనియట్టితెగుట, నొందఁగలవాఁడుగాఁబల్కె." భార. మౌ. ౧, ఆ.

ఎగ్గాడు. దే. స. క్రి. (ఎగ్గు+ఆడు.) దూషించు. "శా. తోడంబుట్టినవానిభంగమునకుక్ దుఃఖించి మాకృష్ణునె, గ్గాడంజూడకు మమ్ము." భాగ. ౧౦, స్కం. ఉ.

ఎగ్గించు. దే. స. క్రి. అనాదరించు. "శా. ఏలాపట్టు దయొగ్గుమావలననీకెగ్గింపఁగానేటికిక్." భాగ. ౧౦, స్కం. పూ.

ఎగ్గు. దే. వి. 1. కీ[illegible]. అగ్గిసొరందలంచునటు లగ్గుమ నెక్కటి[illegible]గనీ, కెగ్గిది." భార. కర్ణ.

౨, ఆ.—2. అపకారము; "బ్రహ్మాణసీమలకెగ్గు సేయ." భో.3,ఆ.—3. కీడుమాట; "ఎగ్గునారుళతిపేరెసఁగుచుండు." ఆం, భా. ప్ర. వాగ్వ.—4.అపరాధము;"శా.ఏలాయింతవృథాభిమానము క్రియాహీనుండవైనావిధం, బాలోకింపకయెగ్గు చేసితివి." భో.3,ఆ.—5. దోషము; "నను నెగ్గులుపట్టకుండిరక్ బొందొనరుక్." భార. కర్ణ. ౧, ఆ.—6. అనాదరము. "శా. ఏలాపట్టదయెగ్గుమావలననీకెగ్గింపఁగా నేటికిక్." భాగ. ౧౦, స్కం.పూ.—7.బ.దూషణము."చ.ఇతనికినన్ను నిట్లుఅకయెగ్గులు పల్కఁగఁబోలుఁగాక." భార. సభా. ౨, ఆ.

ఎగ్గుఱుతు. దే. వి. (ఎగుప+గుఱుతు.) విషయసంగ్రహము. (ఎగ్గుఱుతులెక్క.) (రూ.ఎగ్గుర్తు.)

ఎగ్గులాడు. దే. స. క్రి. (ఎగ్గులు+ఆడు.) నిందించు.

ఎచ్చిరిలు. దే. అ. క్రి. వర్థిల్లు. "గీ. ఏయుపాయంబుచేనైననెచ్చిరిలఁగ, నీకరాతిసకులమురమేశ్వరుండు, తనుమునను శంకయొక్కటి మనమునందు, నున్నయదిదీనికెద్దియోయుక్తియింక." కళా. ౬, ఆ. (రూ. ఎచ్చిర్లు. "గీ. నృపులకపులసమరనిష్ఠురత్వంబుల, నొచ్చిచరమదశకువచ్చి దనుజా, లెపుడుప్రొద్దుగ్రుంకునెపుడుమూకెచ్చిర్లఁ, గలుగుననుచుఁబోరుసలుపుచుండ." రామా. ౭, ఆ.)

ఎచ్చిఱు. దే. అ. క్రి. 1. ఎచ్చిరిలు. "చ. మఱునటినాటివేకువ నమాత్యుఁడుమేల్కనివంశమంతయుక్, కెలఁచిరితూఁతురుంగొడుకుఁజేకొనిముందఱఁజంద్రహాసుఁడె, చ్చిఱెనఁబ్రమదమానసుఁడుఁజిత్తమునందలపోసివీని నే, తెఱఁగుననైనఁజంపెదయతిప్రవరోక్తులుఁబొంకుచేసెదక్." జై.౭, ఆ.—2. బాగుపడు. "చ. నెఱయఁగ సంపరాని ధరణీజమువంపఁగడంగనేనియే, ద్రైఱబలుఖడ్గధారజగతీధరశృంగముద్రెసెనేనిమీఁ, దెఱుఁగక బుద్ధిహీనునకునెంతయుబుద్ధులు చెప్పినేనియె, చ్చిఱఁడొకవానరంబునకుఁ జెప్పినసూచిముఖంబుచాడ్పునక్." పంచ. నా. ౧, ఆ.

ఎచేటు.దే. వి. ఏ.ఎచ్చోటుయొక్కరూపాంతరము. (చూ.) ఎచ్చోటు.

ఎచేరించు. దే. స. క్రి. ఎచ్చరించుయొక్కరూపాంతరము. "ద్వి. పచరించిమాయలుపన్నిభూపాలు, నెచరించికోయింపనెట్లొకొమనసు." నవ.3,భా.

(దీనికి ఈ ప్రయోగమొక్కటే కనంబడుటచేత ఇది యింకను విచారింపఁదగినది.)

ఎచోటు. దే. వి. ఏ. ఎచ్చోటుయొక్కరూపాంతరము, (చూ.) ఎచ్చోటు.

ఎచ్చటు. దే. వి. ఏ.——పై.——

ఎచ్చెరము. దే. వి.ఎచ్చరిక. "వ. మఱియునయ్యచ్చరలెచ్చరంబులుఁగచ్చువదలి." కవిక. ౬. ఆ.

ఎచ్చెరించు. దే. స. క్రి. ఎచ్చరికచేయు.

ఎచ్చెరింత. దే. వి. ఎచ్చరిక. "ఉ. వింతకపుంగెలింతలసవీనగళధ్వనియెచ్చరింతలక్." పాంచా. 3, ఆ.

ఎచ్చెరిక. దే. వి. 1. అవధానము; "చ. మరలఁగఁబట్టఁగట్టఁగసమస్తమరుద్గవినన్నుఁగూర్చియె, చ్చరికధరింపఁబోలునన."పాండు.౨,ఆ.—2. సూచన.

ఎచ్చెరికించు. దే. స. క్రి. ఎచ్చరించుయొక్కరూపాంతరము. "ఉ. కన్నిచ్చలువచ్చుచేడియలనెచ్చరికించుచుధూర్తకోటితో, మచ్చరికించుచుక్." విక్ర. ౮, ఆ.

ఎచ్చు. దే. అ. క్రి. అధికమగు. వి. అధిక్యము. విశ. అధికము.

ఎచ్చోటు. దే. వి. ఏ. (ఏ+చోటు.) ఏస్థానము, (రూ.) ఎచ్చోటు.

ఎట. దే. వి. ఏ. ఎక్కడ. "ఇచ్చునుపయోటఁబోయెడు." భార. అర. ౨, ఆ.

ఎటవారె. దే. వి. కుందురుకి.

ఎటు. దే. అవ్య. ఎట్లు. "ఎటాడుకొన్ననుంజెల్లుఁగదమ్మనీకు." కళా. ౧, ఆ.

ఎటులు. దే. అవ్య.—పై.—"ఏనెటులట్లనీవరసియిచ్చమెయింబనిగొమ్ము." భార. విరా. ౧, ఆ.

ఎటువంటి. దే. విశ. ఎట్టి. "మీరెటువంటిపెద్దవారు." కళా. 3, ఆ.

ఎటువలె. దే. ద్ర. ఎట్లు. "ఎటువలెభీతినీకొదవె." సకల. ౯, ఆ.

ఎట్టకునేని. దే. అవ్య. ఎట్టకేని. "కొంతసేపువేల్పెక్కిన భంగినుండిధృతినెట్టకునేనియుఁబూని." రా. అ. కాం.

ఎట్టకేని. దే. అవ్య. అతిప్రయాసమున. "గీ. ఇట్టులరియాడుచిత్తంబునెట్టకేని, నాథుచెప్పినధర్మంబునకుఁజోరంగ,నూలుకొల్పి." భార.అను.౧,ఆ.

ఎట్టకేలకు. దే. ద్ర.—పై.—"ఎట్టకేలకుననుఁదేర్చునప్పుడుబలంబులతోఁగురురాజుసూడ." భార. విరా. ౫, ఆ. "క. పెన్నిధిఁగనిపోవఁగలే, కున్న

కృపణుమాడ్కిఁ జిత్తమూటాడఁగనా, కన్నెపరాధీనతనతి, ఖిన్నయగుచు నింటికేట్టకేలకుఁజనియెన్." జై. ౫, ఆ.

ఎట్టట. దే. అవ్య. (ఎట్టు+అటు+అ.) ఎట్టయిన. "కముద మొదవఁగ సుతుఁడెట్టట, బ్రదికినఁజాలుననిచనియె." పర. ౨, ఆ. (చూ. తాలిమి.)

ఎట్టపోగు. ద్వ. వి. దండు. "చ.హరునకు వెట్టఁజుట్టిన యమాలయవాటికఁజేరియచ్చటన్, మరుఁడుతదీయశాసనమునన్ విరహిప్రకరంబునొంపదుష్కరగతినెట్టపోగెసఁగఁగైకొనివచ్చినరీతివచ్చెఁగ్రొవ్విరిరవదువ్వచాల్గొని దివిన్ మలయానిలవాతపోతముల్." చంద్ర.

ఎట్టయెదురు. ప. ఎ. ప. (ఎదురు+ఎదురు.) చక్కని యెదురు.

ఎట్టి. దే. విశ. ఎటువంటి.

ఎట్టిఁడు. దే. విశ. (ఎట్టి+వాఁడు.) ఎటువంటివాఁడు. "ఎట్టిఁడు నానిజేశుఁడు." రా. సుం, కాం. (బ. ఎట్టిరు.)

ఎట్టు. దే. అవ్య. ఎట్లు.

ఎట్టులు. దే. అవ్య.——పై.——

ఎట్టువోలె. దే. ద్ర.——పై.——

ఎట్టూ. దే. అవ్య. ప్రశ్నమును దెలుపును. "ఎట్టూ యిట్టగునయ్యపల్కదయలేక." ఆము. ౬, ఆ. (ఆమ్రేడితమందు ఎట్టెటూ, ఎట్టెట్టూ. "అనుటయు నెట్టెటూ తెలుపుమయ్యమహాత్మక." కళా. ౭, ఆ. "శా. ఎట్టెట్టూవినమైతిమింకనొకమాటే ర్పాటుగాఁజెప్పుమా." కాశీ. ౭, ఆ.)

ఎట్లు. దే. అవ్య. ఏప్రకారము. "క. అమరవరులం దుఁబురుషో, త్తముఁడెట్లువిశేషమట్లుధరణింగల తీర్థములందునుబుష్కరతీర్థముకరమువిశేషమభిమతార్థప్రదమై." భార. ఆర. ౨, ఆ.

ఎడ. యు. దే. వి. 1. స్థానము; "పార్థులరుగునెడకు మనమునరిగి." భార. ఆది. ౬, ఆ.—2. అవకాశము; "ఉ. నిచ్చలునిచ్చలోఁబొదలునీపితృభక్తికి జ్ఞానశక్తికిన్, మెచ్చితినచ్చితిన్ గరమునియ్యెడ నియ్యెడయేలవేఁడుకొ, మ్మిచ్చెదఁజెచ్చరన్ వలయునీప్సితముల్ శతమేనిదీననే, పొచ్చెమునొచ్చెముంజొరదుభూసురకేసరినమ్మునావుడున్." పాండు. ౨, ఆ.—3. దూరము; "క. కడునెడగావుననదియి, క్కడవినఁబడదేమొ." కళా. ౮, ఆ.—4. గడువు; "ఇప్పుడెడయిచ్చుటయుక్తమునాకు." భార. ఉద్యో. ౧, ఆ.—5. భేదము; "క. ఎడయెఱింగియుఁదమలోపల, నెడయెఱుఁగక ధర్మపథసమేతస్థితికిన్, నడిమింటివారలైరా, నడిమింటిరవిన్ హసించునవ్యప్రభలన్." రామా. 3, ఆ.—6. విఘ్నము; "క. నాకెంతయుఁబ్రియశిష్యుం, డీకపివరుఁడితనిపనికి నెడకాకుండన్, బోకయుచితమనుకరణివి, భూకరుఁడపుడపరశిఖరిపైకరుగుటయున్." రా. సుం, కాం.—7. వ్యవహారము; "క. ఎనిమిదియేఁడులుశిశువగు, నెనిమిదియేఁడుల టబాలుఁడెడరెఱుఁగఁడుగా, వునబాలుఁడెన్ని భంగుల, జనకునిఋణమరువఁజనదుచనునటమీఁదన్." సం. "గర్భస్థైస్సదృశో జ్ఞేయ అష్టమాద్వత్సరాచ్ఛిశుః, బాలఆషోడశాద్వర్షాత్పోగండశ్చేతి శబ్ద్యతే, పరతోవ్యవహారజ్ఞః స్వతంత్రః పితురావృతః." విజ్ఞా. వ్య. కాం.—8. సంధి; "ద్వి. ఎడమాటలాడియాయినవంశుఁదేరఁ, గడుహనుమంతుం డుగలిగెనేనీకు." రా. కిష్కిం, కాం.—9. దేవతానైవేద్యవస్తువు. (ఇది విచార్యము.)—విశ. ఎలప్రాయముగలది. (ఎడదూడ, ఎడపడ్డ.)—ద్ర. నడుమ. "ఎ, గీ. అంతనాభీష్ముఁడెడఁదునుమాడెనధిప." భార. భీష్మ. 3, ఆ. (ఆమ్రేడితమందు ఎడనెడ.)—వై. వి. హృదయము. "ఎడఁబొలివో నివేడుకలయేడ్తెఱసొంపున." నిర్వ. ౫, ఆ.

ఎడఁద. వై. వి. ఎద, హృదయము. "భీష్ముఁడర్ధరథుఁ జేసియెడందఁగలంచె." (కొన్ని ప్రతులయందు పాఠమిట్లున్నది. ఇదియ పాండికగాఁదోచెడి.) భార. శాం. ౧, ఆ.

ఎడఁబాటు. దే. వి. ఎడఁబాయుట, వియోగము. "సీ. సాదరంబుగ రఘుస్వామివెంట నెలక్ష్మణుం డెడఁబాటులేకుండు సేవ్య, సేవకభావంబు చెన్నొంద." అధ్యా. బాల, కాం.

ఎడఁబాపు. దే. ప్రే. ఎడఁబాయఁజేయు.

ఎడఁబాయు. దే. స. క్రి. (ఎడ+పాయు.) వీడు, వదలు.

ఎడకట్టు. దే. అ. క్రి. ఆఁటినపుండు మరల చీముపట్టు. స. క్రి. చేర్చు. "సీ. ఇంద్రనీలములతో నెడకట్టి గ్రుచ్చినరమణీయ తారహారముధరించి." కాశీ. ౭, ఆ.

ఎడకత్తియ. ద్వ. వి. దూతిక, (రూ. ఎడకత్తె.)

ఎడకాఁడు. దే. వి. తార్చువాఁడు, దూత.

ఎడకాపు. ద్వ. వి. మాఘమాసముమొదలు జ్యేష్ఠమాసములోపల పండించెడుపంట.

ఎడగడ్డ. ద్వ. వి. ఒడ్డు, గట్టు, దరి, తీరము.

ఎడగిల్లు. దే. అ. క్రి. తొలఁగు, అపసరిల్లు.

ఎడతాఁకు. దే. అ. క్రి. చేరు, సంధించు. "వ. అంతట వారలు ద్రవ్యంబునకుం బ్రతిదినంబు నెడతాఁకంగ డంగినం దనమనంబున." పర. ౫, ఆ. "సీ. తన భూమివదలక ధనవంతులగువారియిండ్లకు నెడ తాఁకుచెల్లప్రొద్దుఁ, జేరిమిథ్యానమస్కారముల్ సేయుచుఁ బ్రియములునయములు పెక్కుచూపి." హరిశ్చ. ౪, ఆ.

ఎడతీయు. దే. అ. క్రి. ఎడతెగు.

ఎడతెగు. దే. అ. క్రి. 1. ఎడపడు; 2. విడువడు. "క. ఒక్కకరినాథుఁ డెడతెగిచిక్కెన్." భాగ. ౮, స్కం.

ఎడతెఱపి. దే. వి. వ్యవధానము. (తిరుణాళ్లకు జనులు ఎడతెఱపిలేక పోవుచున్నారు.) (చూ. ఎడతెర్పి.)

ఎడతెర్పి. దే. వి. ఎడతెఱపియొక్క రూపాంతరము. "చ. ఇద్దెసవచ్చె నేనియ, తెఱఁగయిపోయెయుంచు నెడతెర్పిగఁగొందఱు పాయవాఱఁగన్." భార. విరా. ౫, ఆ.

ఎడత్రెవ్వు. దే. అ. క్రి. ఎడతెగు. "క. పెనఁకువ యొడత్రెవ్వకపడు, నెనిమిదిదివసములు సెల్లె." భార. శల్య. ౧, ఆ.

ఎడదవ్వు. దే. వి. అతిదూరము. "ఎ, గీ. విశ్వభర్త యానతిచ్చినయట్టులయధివసించెఁ, గాశికాపురి కెడదవ్వుగలుగునడవి." కాశీ. ౭, ఆ.

ఎడనీరు. ద్వ. వి. 1. లేతటెంకాయలోనితియ్యనీరు; "సీ. ఎడనీటిబొండ్లాలవడువున మెదడెల్లఁ జిత్తివైచినడొల్లుపుట్టెగములు." ఆము. ౬, ఆ.—2. ఎడనీటికాయ. "సీ. ఎడనీరటంచననగుఁదచ్ఛలాటువు." అం, భా. ద్వి. వ.

ఎడపడు. ద్వ. అ. క్రి. 1. ఎడతెగు; "క. ఎడపడక యహోరాత్రము, పడిగొనిచదివింప." భార. ఆర. 3, ఆ.—2. పూఁటపడు. "క. కుడిచినతఁడు రువకుండిన, నెడపడినయతండు మచ్చుటెటేఁగి నృపతియా, కుడిచినతనిఁగనినప్పుడు, ఎడపడి నాతనికిరెట్టియిప్పింపఁదగున్." సం. "ప్రతిభూర్దాపితోయత్తుప్రకాశంధనినాంధనమ్, ద్విగుణంప్రతిదాతవ్యమృణికైస్తస్యతద్భవేత్." విజ్ఞా. వ్య, కాం.

ఎడపదడప. దే. అవ్య. అప్పుడప్పుడు. "గీ. ఎడపదడప తనూభవుఁ డేచటనుండుఁ, గానరాఁడనిగృహభర్తకాంతనడుగ." కాశీ. ౪, ఆ.

ఎడపు. దే. ప్రే. ఎడయఁజేయు. "క. జనవినుతయుగ్మిహోత్రం, బును సంతానమును వేదములు నెడపంగాఁ, జనదు." భార. ఆది. ౪, ఆ.

ఎడపెట్టు. దే. స. క్రి. 1. తొలఁగించు; "గీ. ఎఱుఁగుమతఁడునిన్ను నెడపెట్టిపలికినవాఁడు." భార. ద్రో. ౧. ఆ—2. మాఱువడ్డించుకొనుటకై యన్నమునుదగ్గఱయెత్తియుంచు.

ఎడపోవు. దే. అ. క్రి. దౌత్యముచేయు. (అప్ర.)

ఎడమ. దే. విశ. సవ్యము. (ఎడమకాలు, ఎడమచేయి. మొ.—వృత్తియందు అంత్యవర్ణలోపము. ఎడకన్ను, ఎడవంక. మొ.)

ఎడమడుగు. దే. వి. 1. వ్యత్యాసము; (చూ. ఎడమడువు.) 2. వైషమ్యము. "క. ఉడుగుడుగుమోహనాస్త్రము, విడువకుమను నెలుఁగులోడవేగంబునన, య్యెడకేగుదెంచినారదుఁ, డెడమడుగింపకయుంలేకయిట్లనునాతోన్." భార. ఉద్యో. ౪, ఆ.—విశ. వ్యత్యస్తము. "ఎ, గీ. వడుగుచందంబుతన కెడమడుగుగాక, కొమరుగానేగెనెలకట్టి గుజ్జువేల్పు." హరి. ఉ. ౧౦, ఆ.

ఎడమడువు. దే. వి. 1. వ్యత్యాసము; "క. నడిపింపఁ గఁబొడిపింపఁగ, నెడమడువైకలఁగినప్పు డేర్పఱుపఁగ నేఁ, గడునేర్తుఁ బేర్చునాదగు, కడిమియనీసైన్యమునకుగవుసెనకాదే." భార. ఉద్యో. ౪, ఆ.—2. వైషమ్యము. "క. అడలడఁచి నెమ్మనమ్మున, వెడ తెలివొడఁగూర్చిమాట వేర్పడకుండన్, జిడిముడిపడకనయంబున, నెడమడు వొక్కింతలేక యిట్లనుసతితోన్." నిర్వ. ౮, ఆ.—విశ. వ్యత్యస్తము. (చూ. ఎడమడుగు.)

ఎడముడువుపరువడి. దే. వి. మల్లబంధవిశేషము.

ఎడము. దే. వి. 1. చోటు; "అతిథులకు నెడమిచ్చి." భార. అశ్వ. ౨, ఆ.—2. అవకాశము. "నాకు నాహారనిద్రలకెడములేదు." భార. ఆర. ౫, ఆ.

ఎడయిక. దే. వి. ఎడఁబాటు, వియోగము.

ఎడయు. దే. అ. క్రి. తొలఁగు. "క. ఏవురుపతులం దుధర్ముఁ డెడయక యుండున్." భార. ఆది. ౭, ఆ.—స. క్రి. ఎడఁబాయు. (ఇటీవలికవులుకొందఱు దీనినిసకర్మకముగాప్రయోగించుచున్నారు. పూ

ర్వగ్రంథములయందుఁ బ్రయోగము కనఁబడలే దు. విచార్యము.)

ఎడరు. దే. అ. క్రి. భగ్నమగు. "చ. తడయక ఘోరదర్శనసుదర్శనపావకుచేదహింపఁగాఁ, బడిపర మేశ్వరోగ్రశరపావకదగ్ధపురత్రయాభమై, యెడరిధరిత్రిమీఁదఁబడియెఁ జెడెసౌంభకమంత సాల్వుఁడుఁ, బడియెమదీయచక్రపటుపాతర యంబునరెండువ్రయ్యలై." భార.ఆర.౧,ఆ.— వి. 1. ఆపద; "గీ. వలదుశంకింపనిం(ద్రు)నివలనఁ బుట్టు, నెడరుపొందకయుండంగఁ గొడుకునో పి, నంతగావుము కావంగనైనచావు, నవుడున న్నుఁదలంపుమేనదిమరల్తు."భార.శాం.౧,ఆ.— 2. భంగము; "చ. ఇదితగదంచునడ్డపడునింతకు నేరకసభ్యులందఱుఁ, మదిమదినున్నయట్టియె డమానినికిందనుఁదానకాచికో, లాదవినదానఁ జేసిసభమెచ్చెముదక్కినఁబొందునందనుల్, బ్ర దికిరిగాకయయ్యెడరు రాచకొమారులకోర్చున ట్టిదే." భార.ఉద్యో.౧,ఆ.—3.సందు; "గీ. అ ప్పాటుఁడసతి, నెత్తుకొనిపోవనిందందునెడరు వేచె."పాండు.3,ఆ.—4.ఎడారి. "వ.ఎడరునజ లిపండిరిడియెదిమునియు." (కొన్నిప్రతులయం దు ఎడవున అని పాఠమున్నది.) ఆము. ౪, ఆ.

ఎడలు. దే. అ. క్రి. 1. వికలమగు; "చ.అనవినిమేటి ధర్మమగునట్టిదియెయ్యది యొద్దియెప్పుడుం, గని యంగఁబండియుండునెసకంబుగనెయ్యదిగ్ర హించినఁ, దనరుఁబ్రమోదసిద్ధినియతంబుగనె వ్వరితోడిసంధియెం, దునువికలంబుగాదు పరి తోషమెలర్పనుపన్యసింపవే. వ. అనిదివ్యుండు పలికిన నాదివ్యబోధనుండిట్లనియె. గీ. వినుమ హింసమేటియనఁజనుధర్మంబు, యోగకర్మమెపు డునొనరఁబండి, యుండుమనసుక్రొవ్వుఖండిం పఁగామోద, మెసఁగునుజనసంధి యెడలదెం దు." భార.ఆర.౭,ఆ.—2.విచ్ఛిన్నమగు. "కురు వంశమెడలవచ్చిన." భార. స్త్రీ.౨, ఆ.—స.క్రి. విసర్జించు. "క. వందురివగలఁ దేహము, పొందె డలఁగఁజూచునన్నుఁ బొడఁగనిదివిఁదా, నెందు లకేగుచునొగిరి, నందనదిగివచ్చికరుణనాకిట్లని యెఁ. మ. అతిసౌందర్యనిశాంతమీతనువలభ్యం బిట్లుఖోకాతురా, న్వితవైదీనిఁదొఱంగఁగాఁదగు నె." స్వా. ౬, ఆ.

ఎడవాఁడు. దే. స. కడవాఁడు, అన్యుఁడు.

ఎడవు. దే.విణ.దవ్వు.దూరము."ఎ,గీ.తెరువు, నెడవ నుచుజాలిఁగొని సంశయించువేళ." ఆము.౬,ఆ.

ఎడసాల. ద్వ. వి. ప్రత్యేకమయినగది.

ఎడాటము. దే. వి. విషయము."సీ. నెపమేమియు నులేక నీయెడాటమ్మునఁ బాడిఁదప్పుఁడుగదా శైర వుండు." భీ. ౨,ఆ. (దీనికి ఆట అని కొందఱు అర్థము చెప్పుచున్నారు.)

ఎడారి. దే.వి. చెట్లుచేమలులేనివిశాలపునిర్జలభూమి.

ఎడారె. ద్వ. వి. (ఎడ+ఆరె.) చెప్పులుకుట్టెడు చిన్నసూది.

ఎడ్డ. వై. వి. ఎడఁదయొక్కరూపాంతరము. "క. చె డిపోకఁడుసంసారము, కడతేర్పుఁడుశౌరిచరణ కమలములెడ్డం, దిడికొనుఁడూరకకాలము,కడప కుఁడువివేకవీధిఁగడఁగుఁడునడవఁ."లక్ష్మీ.౪,ఆ.

ఎడ్డమి. దే. వి. ఆపద. "ఉ. ఎడ్డమిదైనయప్పటికి నెవ్వరుఁజేరరు లోకులేమియుఁ, సడ్డలునేయ నొల్లరపసానపువేళల దండధారుచే, జడ్డలెకా నిమేలుకొనసాగ దయో తలపోసిచూచినఁ." వి, పు. ౫, ఆ.

ఎడ్డము. దే. వి. అడ్డంకి, నిరోధము. "ఉ. ఏడుదినం బులన్నమున కెడ్డముపుట్టినయంతమాత్రలో, నే డుచుచున్నవాఁడవుమునీశ్వర." భీ. ౨, ఆ.

ఎడ్డియ. వై. విణ. మూఢుఁడు.

ఎడ్డె. వై. విణ. ఎడ్డియయొక్కరూపాంతరము.

ఎడ్డెఁడు. వై. విణ. ఎడ్డయొక్కరూపాంతరము. "పి పాసియువంటిగరానుఁగూడునీ,యెడ్డెఁడు." శు (క. ౧, ఆ.)

ఎడ్డెన. దే.వి. భోజనపాత్రమునుంచుకొనెడి ఉన్నత పీఠము."సీ. వెండియెడ్డెనలపైవెలచితెచ్చినపైఁడి పళ్లెంబులాయితపఱచువారు." నై. ౬, ఆ. "గీ. పసిఁడియెడ్డెనలనుమించుపద్మరాగ, భాజనంబుల వడ్డించుబహుపదార్థ, వితతులమరెనుమేరుసంగ తసహస్ర, కరుని౯బొదివిన చిత్రమేఘములకర ణి." జై. ౫, ఆ.

ఎడ్లు. దే. వి. బ. (ఎద్దు+లు.) వృషభములు.

ఎతఁడు. దే. స. ఏ. ఏపూజ్యుఁడు. (ఏతఁడుయొక్క రూపాంతరము.)

ఎతుబరికాఁడు. దే. వి. ఎత్తుబరికాఁడుయొక్కరూ పాంతరము.

ఎత్తనగోల. దే. వి. 1. గోనెలెత్తి యెడ్లమీఁదవేయు టకు సాధనమైనకఱ్ఱ; "సీ. తనరుగోణుల్యధారి

దండాఖ్యయెత్తనగోలనాబట్టిన గోలయనఁగ."
ఆం, భా. ద్వి. పై.—2. ఊఁతగా నానించినకోల.

ఎత్తనగోలు. దే. వి. 1. మొదలు; 2. ప్రారంభము.

ఎత్తరము. దే. విశే. ఉన్నతము. "సీ. ఇలఁజొట్టువడు తుండములలమించిపూర్వాంగమెత్తరంబైపిఉండత్త మిల్ల." స్వా. ౫, ఆ.

ఎత్తరవు. దే. విశే. ఎత్తరము, ఉన్నతము.

ఎత్తళి. దే. వి. కొలముట్టు, సాధనము.

ఎత్తికొను. దే. అ. క్రి. కడఁగు, యత్నించు. "గీ. ఎట్టి కష్టుఁడైననిట్టిపాపముసేయ, నెత్తికొనునెదరణి నీవుదక్క." భార.ఆర.౬,ఆ.—స.క్రి.1. అపహరించు; "భూసురకాంతనెత్తికొని పోవుటదోసముయామినీశ." వి, పు. ౬, ఆ.—2. వహించు; 3. ఉద్ధరించు. "క. ఇపుడానన్నెత్తికొనక, గృపపుట్టుటనీకుజానకీవృత్తాంతం, బెపుడుకొనివచ్చితిచ్చటి, కపుడేననునెత్తికొంటి వనిలకుమారా." (ఇది రెండర్థములకును ఉదాహరణము.) రామా. ౭, ఆ.

ఎత్తికోలు. దే. వి. 1. కడఁక, ప్రయత్నము; "క. తరతరమ ప్రజలఁదునిమెడు, నరునప్పటియెత్తికోలు నకుసురవిద్యా, ధరఖేచరులనుభీతిన్, బొరసిరి." భార.విరా.౫,ఆ.—2. సంకల్పము."క.పది వేలఁజంపఁగానో, పుదునేననునెత్తికోలు పుట్టినయది." భార. ఉద్యో. ౮, ఆ. "వ. ఎప్పుడేని మీరలడ్డమాడుదు రప్పుడశపింతునిట్టిదనాయెత్తికోలు." భార. అను. ౨, ఆ.

ఎత్తిపాడుచే. దే. స. క్రి. దోషములెత్తిచెప్పి మర్మము మాటనాడు.

ఎత్తిలి. దే. అవ్య. గట్టిగా. "ఉ. ఎత్తిలికావుకావురని యేడ్చితదీయపయోధరాగ్రముల్, కుత్తుకదాఁకఁబీల్చికొనిక్రోలె." హరి. పూ. ౫, ఆ.

ఎత్తివేయు. దే. స. క్రి. 1. తీసివేయు; (వానిపేరెత్తి వేయుము.)—2. అలక్ష్యముచేయు. (నన్నెత్తి వేసిమాటాడెను.)

ఎత్తు. దే. అ. క్రి. 1. కలుగు, పుట్టు; "క. కౌరవులునే యునవమతి, కారణముగఁగోపమెత్తు." భార. శాం. ౧, ఆ.—2. బయలుదేఱు. "వ. ఎత్తెడు చోట్లనువిడిదలలయందునులోనుగానిస్సాణాదులైనయుద్భటచిహ్నంబులుప్రకటింపక." భార. విరా. 3, ఆ.—స. క్రి. 1. అపహరించు; (ఆ సొమ్మువాఁడేయెత్తినాఁడు.)—2. దండెత్తు; "గీ. అని కెవ్వరిఁగొనియతండు, కౌరవులమీఁదనెత్తిరాఁగడఁగువాఁడు." భార. ఉద్యో. ౨, ఆ.—3. పైకెత్తు; "చెలిప్రాణమెత్తుటసదె." హరి. ఉ. ౭, ఆ.—4. గ్రహించు;(నీవాపుస్తకమునెత్తితివా.)—5.తీయు;(ఈబండినినేను ఏలములో నెత్తితిని.)—6. (చల్లుడునీరు) పాఱించు; "సీ. నీరెత్తువేళలనీరెత్తుఁబాదుపాదునకుఁగాలువలుపొందుగనమర్చి." కళా. ౮, ఆ.—7. ప్రస్తావించు; (అక్కడయీమాటయెత్తకుము.) — 8. వహించు; (వాఁడుమంచిపేరెత్తెను.) — 9. సంగ్రహించు. (ఇది మతియొక గ్రంథమునుండి యెత్తివ్రాసినది.) (సొరెత్తు, పరుగెత్తు, భిక్షమెత్తు. ఇత్యాదులను వేఱువేఱుక్రియలుగాఁజెప్పుట యుక్తము.)— వి. 1. చదరంగపు ఎత్తు; 2. ఉన్నతి; "ఉ. తమ్ములకెల్లఁబెద్దయగు తామరసోదరనాభికాసరో, జమ్మదిపిశ్వముల్ విధివశమ్మునఁగానిసృజింపఁజాలదీ, తమ్ములయెత్తుచిత్రచరితమ్ము." వసు. ౫, ఆ.—3. ఉపాయము; "గీ. ఇంతపట్టునునాపాలనిచటఁగూడె, నేమిసేయుదుఁబనికిఁబైయెత్తుదోఁచ, దనుచుఁజింతాపరంపరాత్యంతదంతు, రాంతరంగంబుతోనుండెనవ్విభుండు." రామా. ౭, ఆ.—4. రెండుపీసెలకొలఁది.5.తూనిక; "సీ. తొలునాడుశోధ్యనీదులఁదూఁచియాతని యెత్తైనయొద్దికలెల్లఁదాఁచి." విజ్ఞా. వ్య. కాం.—6.ప్రయత్నము; "చ. విలసితమోహదాహపరివేదనపొమ్మని యెత్తుపెట్టఁగా." హంస. ౧, ఆ.—7.పుష్పసరము;కి.బ.వలపుకత్తెవలచినవానికిచ్చు ధనము. "సీ. పద్మాస్యపురినను భవమునకీవయెత్తులువెట్టుదనఁగరావలసెనిటకు. (ఇది పైయర్థమునకును ఉదాహరణము.) ఆము. ౨, ఆ.—విశే. ఉన్నతము. "సీ. జౌదలకుపధానమగుసొంపుదీపింపఁగుడికరంబెత్తుగానిడిచెలంగి." శేష.౮,ఆ.

ఎత్తుగడ. దే. వి. (ఎత్తు+కడ.)1.ఉపాయము;2.యత్నము.

ఎత్తుగడ్డలు. ద్వ. వి. బ. ఎత్తుడుప్రాయ్యిగడ్డలు.

ఎత్తుగున్న. ద్వ.వి.లేతయేనుఁగుపిల్ల. "ఎ, గీ. అచటి మదపుటేనుఁగులకమరకరటి, యెత్తుగున్న." చంద్రా. ౧, ఆ.

ఎత్తుదెంచు. దే. అ. క్రి. (ఎత్తు+తెంచు.) దండెత్తి వచ్చు. "ఆ. కాలయవనుఁడనఁగఁగాల కల్పుఁడు

శత్రుఁ, డేచినుధురమీఁదనెత్తుదేర." హరి. ఉ. ౨, ఆ.

ఎత్తుపెట్టు. దే. స. క్రి. పురికొలుపు. "చ. విలసితమోహదాహపరివేదనపొమ్మనియెత్తుపెట్టఁగా." హంస. ౧, ఆ.

ఎత్తుబరికాఁడు. దే. వి. దొంగ, చోరుఁడు.

ఎత్తుభారము. మి. విణ. పాడు.

ఎత్తువచ్చు. దే. అ. క్రి. సరిపోలు. "వ. అశ్వవిద్యానైపుణ్యముగలభూపకుమారులతోఁ బసులకాఁపరులెత్తువత్తురేయని క్రొవ్వున నవ్వుచుంబలికిన." భాగ. ౧౦, స్కం. ఉ.

ఎత్తువడు. ద్వ. అ. క్రి. (ఎత్తు+పడు.) 1. చెడు; (వానిపేరు ఎత్తువడిపోయినది.)—2. లేవలేకపడు. "సీ. ఎత్తునడ్డమువాఁకుభృత్తులనతులితధృతిఁజీరికిఁగొననిధీరభటులుం." వసు. ౨, ఆ.

ఎత్తువేయు. దే. స. క్రి. తూఁచు.

ఎత్తుపోవు. దే. అ. క్రి. (ఎత్తు+పోవు.) 1. చెడు; "గీ. శిలచిగురుఁబోఁడియైయెయుల్లసిలనొనర్చి, యెత్తుపోయినగౌతమునిల్లునిలిపె." రామా. ౪, ఆ.—2. తగ్గు. "క. అవియునునొకటికొకటికె, త్తుపోకపెనఁగిననుగనిమధుత్రిపురహరుల్, సవరణతోమగుడంగాఁ దివిచిరిఖేచరగణంబు దివిరినుతింపన్." ఉ, హరి. ౬, ఆ.

ఎత్తెల. దే. వి. చేపలఁబట్టెడి అడ్డువల. "క. వెరవుననూఁదులనెత్తెలఁ, గరములమత్స్యములఁబట్టి కడుసంతసముం, బొరయుచుఁబ్రాల్లిఁగ్రువ్వఁగఁ,గరమూహించిమదిఁబ్రాప్తకాలజ్ఞుఁడనున్." భార. శాం. 3, ఆ.

ఎద. యు. దే. వి. పశుబుతువు. "వ. ఎదపదనునం బొదలుపెట్టలకుంజుట్టంబులై." స్వా. ౪, ఆ.—వై. 1. హృదయము; 2. భయము*. "సీ. ఎదడిందిమదమొందిగదనొందిరొదఁజెందిపొదసందిపెదపందిమెదుపునొక్కఁడు." చంద్రా. ౨, ఆ.

ఎదవడు. వై. అ. క్రి. (ఎద+పడు.) భయపడు. "క. అవ్వేళదివ్యబాణము, లెవ్వియుఁబనిసేయకున్న నెదవడిమదిలోఁ, గవ్వడికవ్వడిదూలఁగ, నవ్వుచుఁజిత్రాంగదాతనయుఁడిట్లనియెన్." జై. ౭, ఆ.

ఎదావు. దే. వి. (ఎద+ఆవు.) ఆఁబోతుచేర సమయమైనయావు.

ఎది. దే. స. ఏశబ్దమునకు అమహదర్థక ప్రథమైకవచనము. (ఏయాఁడుది. ఏపశ్వాది. ఏజడవస్తువు.) (ఏదియొక్క రూపాంతరము.)

ఎదిరి. దే. వి. విరోధి.

ఎదిరించు. దే. స. క్రి. ఎదురు.

ఎదుగు. వై. అ. క్రి. పెరుగు, వర్ధిల్లు.

ఎదురాడు. దే. అ. క్రి. (ఎదురు+ఆడు.) మాఱాడు.

ఎదురు. దే. స. క్రి. ఎదిరించు.—వి. ఏ. 1. పురోభాగము; "క. ఒకమకుటకిరీటికట్టెది, రికినతెముఱిఁబోయిరేని రెండవమాటి, య్యకొనుటకోర్వఁగ లేరయి, రొక్కళ్లుఁగురురాజు సేనయోధులలోనన్." భార. విరా. ౫, ఆ.—2. ఎదుటివాఁడు. "ఎదురోర్వలయు." భార. కర్ణ. ౧, ఆ.—3. వలపు కత్తెవలచినవానికిచ్చుధనము. "గీ. ఇంటిలోనున్నవస్తువులెదురువెట్టి." హంస. ౨, ఆ.—విణ. అన్యుఁడు. "పదపడిదుస్తరమగునీ, పదుమూఁడవయేఁడుగడవఁబడుటయరిదిత, మ్మెదురెఱుఁగ మికైయాపద, లాదనినసైరించిరిట్టియునికియుఁగలదే." భార. ఉద్యో. ౧, ఆ.

ఎదురుకట్టులు. దే. ద్ర. ఎదుట. "క. అల్లంతనెదురుకట్టుల, నుల్లమలరఁగాంచి." భో. ౫, ఆ. (రూ. ఎదురుకట్ల. "గీ. గొల్లపడుచులుచనిగుంపుగూడిచూడ, ఆలుదామెనత్రాడునులీలతోడ, నీడ్చికొనివచ్చితమయింటియెదురుకట్లఁ, దనరుధనళార్జునంబులఁదగులఁబెట్టి." వి, పు. ౭, ఆ.)

ఎదురుకుత్తుక. దే. వి. అంకిళ్లుపట్టుకొనెడువ్యాధివిశేషము.

ఎదురుకొను. దే. అ. క్రి. ఎదురగు, అభిముఖమగు.—స. క్రి. ఎదిరించు. (వాఁడునన్నెదురుకొనినిలువనేరఁడు.) (రూ. ఎదుర్కొను.)

ఎదురుకోలు. దే. వి. 1. వివాహమునందుఁబడుచింటివారు వరునికెదురుగాఁబోవుట; 2. పూజ్యులువచ్చునపుడుఎదురుగాఁబోవుట. (రూ. ఎదుర్కోలు. "సీ. తనచక్రమునకునాతనిదివ్యతేజంబు గురుభావముననెదుర్కోలుసేయ." కళా. ౨, ఆ.)

ఎదురుగడ. దే. వి. (ఎదురు+కడ.) మాఱువ్రాసిన యొడంబడికలోనగునది. (ఎదురుగడయొడంబడిక, ఎదురుగడలెక్క. మొ.)

ఎదురుచు. దే. అ. క్రి. ప్రతికూలమగు. (చూ. ఎదుర్చు)—స. క్రి. ఎదిరించు. "ఉ. తమ్ములువీఁ

గినంబతియుదగ్రతభీము నెదిర్చియార్చుచున్." భార. భీష్మ. ౨, ఆ. (రూ. ఎదుర్చు.)
ఎదురుచుక్క. ద్వ. విణ. కానిది. (చుక్క అనఁగా శుక్రుఁడు. శుక్రుఁడెదురగుట యనిష్టప్రదము కనుక లక్షణచే నీయర్థము కలుగుచున్నది.)
ఎదురుచూచు. దే. స. క్రి. వేచు. ప్రతీక్షించు.
ఎదురుపడు. ద్వ.అ.క్రి. 1. ఎదురుగావచ్చు; (దారిలో నాకువాఁడెదురుపడెను.)—2. ఎదురుతిరుగు. (రూ. ఎదుర్పడు. "చ. యవనజరాసుతాదులకు నాజి నెదుర్పఁగలేక." భాగ. 3, స్కం.)
ఎదురుపాటు. ద్వ. వి. ఎదురుపడుట. (రూ. ఎదుర్పాటు.)
ఎదురుమ్రోయు. ద్వ. అ. క్రి. మాఱుమొలఁగు.
ఎదురుఱొమ్ము. ద్వ. వి. ఱొమ్మునడిమిభాగము.
ఎదురేగు. దే. అ. క్రి. (ఎదురు+ఏగు.) ఎదురుగాఁబోవు.
ఎదురొత్తు. దే.అ.క్రి. (ఎదురు+ఒత్తు.) మాఱొత్తు. —వి. బ. మాఱొత్తులు.
ఎద్దడి. దే. వి. దారిద్ర్యము. విణ. 1. దరిద్రము; 2. శూన్యము. "క. పసులకు మే పెద్దడియై." హరి. పూ. 2, ఆ.
ఎద్దడినేల. దే. వి. నిర్జలభూమి, మరుభూమి.
ఎద్దము. దే. వి. పట్టెతిరినయంచు. (ఎద్దపుచీర.)
ఎద్ది. దే.స. ఏదియొక్కరూపాంతరము. (చూ.) ఏది.
ఎద్దు. దే. వి. వృషభము. (బ. ఎద్లు.)
ఎద్దునాలుక. దే. వి. గోజిహ్వ౨.
ఎద్దుపట్టు. దే.స.క్రి. ఎద్దునుముష్కహీనము చేయు. "వ. వానింబట్టికట్టింపుము. ఒండె నెద్దుపట్టింపుము." హరి. పూ. ౬, ఆ.
ఎద్దుముట్టె. దే. వి. ఒకదినుసుగడ్డ౧.
ఎద్దురాసి. ద్వ. వి. వృషభరాశి.
ఎద్రుచు. దే. అ. క్రి. (ఎదురుచుయొక్కరూపాంతరము.) ప్రతికూలమగు. "చ. ఎద్రిచినకాలపాకమునఁనీగతినీమదిఁగ్రొన్ననల్లికన్, బద్రిచినవారు." ఉ, హరి. ౪, ఆ.
ఎన. దే. విణ. ఏ. సమానము. "నీకెనయైమానవనాథులు." భార. సభా. ౧, ఆ. "క. దీనికి, నెనకావుసుఁడీతలంప నేధర్మములున్." భార. అను. ౨, ఆ.
ఎనమండ్రు. దే.స. ఎనిమిదిమంది. (ఎనిమిదికి మహన్మహత్త్వార్థకరూపము.)
ఎనమందుము. ద్వ.వి. (ఎనిమిది+తూము.) ఎనిమిదితూములు.
ఎనమనూఱు. దే. స. (ఎనిమిది+నూఱు.) ఎనిమిదినూఱులు. (రూ.) ఎనమన్నూఱు.
ఎనయిక. దే. వి. 1. పొందిక. "క. వినుఁడీశగుసంబంధవు, టెనయికగని మోచితెచ్చియిచ్చెననరెచు,ల్కనినరులు." ఆము. ౬, ఆ.—2. సామ్యము.
ఎనయు. దే. అ. క్రి. సంపోలు. "ఉత్ఫుల్లలోచనుఁ డావిష్ణునిమూర్తితో నెనయునీసన్మూర్తి." హరి. ఉ. ౫, ఆ.—స. క్రి. 1. పొందు; "చ. గగగననెల్లప్రొద్దుఁగొనికాలెదు వేఁడిమిఁ జేర్చు భర్త మే, నెనయునుడగ్గఱన్ సయిఁపక." హరి. పూ. ౧, ఆ. —2. పోలు. "చ. ఎనయు దెనీవు పౌరుషవిహీనుఁ డవై ద్విజేంద్రనందనున్." భార. కర్ణ. ౨, ఆ.
ఎని. ద్వ.స.ఏ. ఎన్నియొక్కరూపాంతరము. (చూ. ఎన్ని.) (హల్లుపరమగుచో నిత్యలోపమువికల్పముగనగు. "వానికెన్ తలల్ గలవు.")
ఎనిక. దే. వి. 1. గణనము. "క. తనకంటెనధికుఁబరసతి, నెనికమిగులఁదిట్టె నేని నేఁబదిపణముల్, తనకంటెహీనుఁదిట్టినఁ, దనరఁగఁ బండ్రెండునరయుదండువుగలుగున్." విజ్ఞా. ప్రా. కాం. (ఈయర్థమునందిది యెన్నికయొక్కరూపాంతరమ్.) —2. నాలుగుపోఁగులనూలుదారము.
ఎనిమిది. దే. స. ఏడునొకటి, (రూ.) ఎన్మిది.
ఎనిమిదికాళ్లచుక్క. ద్వ. వి. పూర్వభద్రపదానక్షత్రము.
ఎనిమిదికాళ్లరిక్కనెల. ద్వ. వి. భాద్రపదమాసము.
ఎనియు. దే. అ. క్రి. కలిసికొను.
ఎనుచు. దే. ప్రే. ఎనియఁజేయు, ఎనుపు.
ఎనుపతేలు. ద్వ. వి. (ఎనుము+తేలు.) నల్లతేలు.
ఎనుపమోఁకాలు. ద్వ. వి. ఒకానొకచెట్టు.
ఎనుపసరము. ద్వ. వి. (ఎనుము+పసరము.) బఱ్ఱె.
ఎనుపు. దే. ప్రే. ఎనియఁజేయు, ఎనుచు.
ఎనుపుడు. దే. వి. ఎనుచుట.
ఎనుపెంటి. ద్వ. వి. (ఎనుము+పెంటి.) బఱ్ఱె.
ఎనుపోతు. ద్వ. వి. (ఎనుము+పోతు.) దున్న, మహిషము.
ఎనుబండ్రు. ద్వ. స. ఎనుబదిమంది. (ఎనుబదికి మహన్మహత్త్వార్థకరూపము.)
ఎనుబది. ద్వ. స. (ఎనిమిది+పది.) ఎనిమిదిపదులు, అశీతి.

ఎనుము. వై. వి. బఱ్ఱె, మహిషి. (వ్యుత్పత్తియందు అంత్యవర్ణలోపము. ఎనుపెంటి, ఎనుపోతు. మొ.)

ఎన్నఁడు. దే. వి. ఏ. (ఏ+నాఁడు.) 1. ఏకాలము; 2. ఎప్పుడు; "ఎ, గీ. భూతములు గ్రాలు నెన్నఁడేఁ బుట్టెనిండ్ల, నపుడు వారాణసీక్షేత్రమైదుకోసు, లంత మేరయుపద్రవంబందకుండు." కాశీ. ౨, ఆ. (ఎన్నఁడేని యనుచో ఏనిశబ్దము వాక్యాలంకారార్థము.)—3. ఎల్లప్పుడు. (ఇది యీ యర్థమందు ద్రుతాంతమునగు.)

ఎన్నాళ్లు. దే. వి. బ. (ఎన్ని+నాళ్లు.) ఎన్ని దినములు.

ఎన్ని. ద్వ. స. ఏ. (ఎంతశబ్దమునకు అమహదర్థక బహువచనాదేశము.) 1. ఎంతసంఖ్యకలవి; 2. అన్ని. "ఉ. ఏకపుఁబ్రోకయైన క్రతులెన్నియు నేర్పన నేర్పరించి." (ఇదియు వర్ణాంతమై నప్పుడే ఈయర్థముకలదిగాఁగానఁబడియెడిని.) భో. ౧, ఆ.—(చూ. ఎవ్వఁడు.) (దీనికి ఏనిశబ్దము వెనుకఁ జేరునపుడు అనేకము అనెడియర్థముకలుగుచున్నది. "ఏనుగయ్యపుశకునంబులెన్ని యేని గంటిని." భార. ఉద్యో. 3, ఆ.) (చూ. ఇన్ని.)

ఎన్నిక. దే. వి. ఎనిక, గణనము.

ఎన్నికచేయు. ద్వ. స. క్రి. ఎంచు, గణించు.

ఎన్నికపెట్టు. దే. స. క్రి.——పై.——

ఎన్ను. దే. స. క్రి. 1. ఆక్షేపించు; "సీ. చంద్రచంద్రాతపచందనశారదాశారదాంభోదకేసరుల నెన్ని." రసి. ౧, ఆ.—2. గణించు. వి. సస్యాది మంజరి. (వరియెన్ను. మొ.)

ఎన్నువ. దే. వి. ఆఁడువారేడ్చునప్పుడు అనుభవము నెంచియెంచి పాటగాఁబాడెడు చచ్చినవారిచారిత్రము.

ఎన్నెము. దే. వి. పురిటిపురుగు. (అప్ర.)

ఎన్బది. ద్వ. స. ఎనుబదియొక్క రూపాంతరము.

ఎపుడు. ద్వ. వి. ఏ. ఎప్పుడుయొక్క రూపాంతరము.

ఎప్డు. ద్వ. వి. ఏ. ఎపుడుయొక్క రూపాంతరము.

ఎప్పటి. దే. అవ్య. అప్పటి, మరల. "క. ఇవ్విభమునఁ బురమంతయుఁ, నివ్వలనవ్వలను రేఁగియెప్పటిజాలక్, ఋవ్వంగ బెగడిరయమున, నవ్వనచరమేగె దట్టమగుకానలకున్." భో. ౫, ఆ.

ఎప్పుడు. ద్వ. వి. ఏ. (ఏ+ప్రొద్దు.) 1. ఏకాలము; 2. ఎల్లప్పుడు. "రేయిపగలు నిద్రయు నెప్పుడే యుఁగక." భార. ఆర. ౨, ఆ. (ఇది యీయర్థమునందు ఎన్నఁడు శబ్దమువలె ద్రుతాంతముగాను గానంబడియెడి. "ఏమఱకుండు నెనిజకృత్యములనెప్పుడును." భార. సభా. ౧, ఆ.)

ఎబ్బె. దే. వి. రోఁతపడుటయందుపయోగింపఁబడు మాట.

ఎబ్బెర. దే. వి. పక్షివిశేషము. (అప్ర.)

ఎబ్బెరాసి. ద్వ. విశే. రోఁతకలవాఁడు (లేక) రోఁతకలది. (ఎబ్బెతికపువస్తురాశిలోఁ జేరినది అని వ్యుత్పత్త్యర్థము.)

ఎబ్బెతికము. దే. వి. రోఁత. "సీ. తొడమీఁదనిడుకొనిదోఁపచరాగ్రణియెత్తుకచనిలంక నేఁడుగాల, ముంచినయిల్లాలినించుకకొంచక మరలఁదాఁగొనివచ్చిమరులుహెచ్చి, యెబ్బెతికములేకయేలుచునున్నాఁడు." ఉ, రా. ౬, ఆ.

ఎమిడిక. దే. వి. కడుపులోఁగలుగు పామునంటి తెల్లనిపురుగు, ఎమిడికపాము.

ఎముక. దే. వి. ఎమ్ముకయొక్క రూపాంతరము.

ఎముకలపట్టు. దే. విశే. వ్యాధిచే బక్కటిల్లినవాఁడు (లేక) బక్కటిల్లినది.

ఎమ్ము. దే. వి. ఎముక, అస్థి.

ఎమ్ముక. దే. వి.——పై.——

ఎమ్మూట. దే. వి. (ఎమ్ము+ఊట.) మూలగ. "నెఱివైన యెమ్మూటనెయ్యిగాఁగ." కవిక. ౨, ఆ.

ఎమ్మె. దే. వి. 1. మనోహరత్వము; "జాబిల్లియెమ్మె విడంబించు నెమ్మొగంబు." చంద్రా. 3, ఆ.—2. విలాసము. "ఒకనాఁడు వేలుపుటొడయఁడెమ్మెనముఁగోరి." అచ్చ. బాల, కాం.

ఎమ్మెకాఁడు. దే. విశే. విలాసవంతుఁడు.

ఎమ్మెలాఁడి. దే. వి. (ఎమ్మెలు+ఆఁడి.) విలాసముగల ఆఁడుది, విలాసిని.

ఎయిదు. దే. స. క్రి. 1. వెంబడించు, అనుగమించు; "గీ. ఇట్లుపఱచుటయును నెంతయురయమున నమృగంబు వెనుకనరిగియరిగి, యెయిదలేక." భార. ఆర. ౪, ఆ.—2. పొందు. "నీదుపున్కిపారంబెయిదక." భార. విరా. ౨, ఆ.

ఎయ్దు. దే. స. క్రి. ఎయిదుయొక్క రూపాంతరము. (వెంబడించుటకు. — "సచివులఁజూచియిప్పుడ వెసకామనమెయ్దకశక్తినక్." భార. విరా. 3, ఆ.)

ఎయ్యది. దే. స. (ఏ+అది.) ఎది. "చ. ఏమిటికింగడంగియె, య్యదిదొరఁకొంటిమేలనుచునబ్జజుఁడిద్దఱఁజంచలాత్ములక్, సదృశులలెస్సగూర్చెజతనంబుననంచు." కళా. ౮, ఆ.

ఎర. దే. వి. 1. ఆహారము; "వ. ఫలముదళంబునుం దొడిమయుంబొ యటరాలినవానిఁగొంచు నాఁ, కలి కెరజేసి." భార. అను. ౫. ఆ.—2. బలి; "క. అ స్వాంచాలో, త్తరు నెుక నారసమునకును, నెరనే సె." భార. శల్య. ౧, ఆ.—3. వ్యసనము. "ఎరనొకడుండు భంబనునహింగని." భార. ఆది. ౧. ఆ.

ఎరఁగు. దే. అ. క్రి. 1. దిగు; "గీ. అనని కెరఁగిపోయి యతని వ్రేసె." సం. "తతో విరాటః ప్రస్కంద్య రథాదథ సుశర్మణః." భార. విరా. 3 ఆ.—2. నమస్కరించు. "గీ. ఎట్టిరాజులును మహీసురోత్తము లెదు, రరుగు దెంచునప్పుడధిక భక్తి, నెరఁగి ప్రియ మునలికి తెరువిత్తురు." భార. ఆది. 2, ఆ.

ఎరఁగుడు. దే. వి. నమస్కారము. "సీ. మ్రొక్కు దండము కేలుమోడ్పెరఁగుడు, నాఁగఁజెన్నొందును నతి." ఆం. భా. ద్వి. బ్ర.

ఎరగలి. దే. వి మ్రాను ఒకదానితో నొకటి ఒరసికొనఁగాపుట్టి అడవినిదహించెడి అగ్ని, కార్చిచ్చు, దావము.

ఎరగొను. దే. అ. క్రి. (ఎర+కొను.) పరవశమగు. "వ. మృణాళంబులాహారంబులుగ మెసంగి యెరగొని సుఖించు రాజహంసంబులుంగల పులినస్థలంబుల వలనను." మై. ౨, ఆ.—స. క్రి. మ్రింగు. "క. ఉరగము నెరగొనుగరుడుని, వెరవుననుపడతఁడుంగగన వీధికి దాఁటెన్." ఉ. హరి. ౫, ఆ.

ఎరవలి. దే. వి. ఎరగలియొక్క రూపాంతరము.

ఎరవు. దే. వి. 1. ఒకటిరెండుదినములు వాడుకొనుటకై యడిగి తెచ్చుకొనెడిసొమ్ము, యాచితకము; "క. లోభమ్మునను నొండ్లసొమ్ములు, రమ్మన్న నువచ్చు నేయెరవుసతమగునే." భార. ఆర. ౪. ఆ.—2. భేదము. "క. గురుభీష్మాదుల మనములు, దుర మునకుంజొరకయుండదుర్యోధనుఁడా, తురుఁడైయొడఁబఱుపఁగని, ప్పురుసున నెరవైనఁ దీచ్చనను బలమెల్లన్." సం. "భీష్మద్రోణకృపాదీనాం భేదం సంజనయిష్యతి." భార. ఉద్యో. ౧. ఆ.—విణ. అన్యము. "చ. ఎరవుగఁ జూడసాగెహర శేక్షణ పిన్నటనాటనుండియున్, బరిచితిఁ బూనిమిుంజొగతిమాధురియున్ మృదునాగ్విభూతి యున్, నరుసనెతెల్పి తల్లికడవారును దండ్రిభజించువారునై, గరిమముఁగన్న సద్ద్విజశిఖామణులన్ వసులుబ్ధచిత్తులై." వసు. 3. ఆ.

ఎరియు. దే. అ. క్రి. 1. కాలు, మండు; "క. గురుకర్ణులయస్త్రాగ్నుల, నెరిసినయది." భార. శల్య. ౨, ఆ.—2. పరితపించు. "క. సుకుమారుఁడతఁడు గోపా, లకవృత్తిసహించియడవులంగ్రుమ్మరుచు, న్నీకిని నాకకాదుపగవా, రికినైననునకటమనమెరియదే సగలన్." సం. "దూయామిభరతశ్రేష్ఠదృష్ట్వాతే భ్రాతరం ప్రియమ్." భార. విరా. ౨, ఆ.

ఎరుపంటి. దే. వి. పంజెచెట్టు.

ఎరువాటు. దే. వి (ఎరువు+వాటు.) ఎరువువైచుట. "సీ. సిరముకప్పపుదుమ్ము మరువంపుఁ బాదులకెరువాటువైచినయింపుసొంపు." రా. వి. 3, ఆ.

ఎరువు. దే. వి. పైరులకై పెంట్లు నాళ్లుచేర్చి పెట్టిన పేడ, పాంశువు. (ఎండచే పరితపించునదియని వ్యుత్పత్త్యర్థము.)

ఎరుసు. వై. వి. ఈర్ష్య. "గీ. వారలోనన గ్రసనజాతి చల్లాంబ, మఱియుఁజిన్నపొలఁతి మల్లికాంబ, సవతులెరుసులేక సతతంబు మెలఁగుచు, సవతులేకయుండ్రు సమ్మదమున." రాజ. ౧, ఆ.

ఎర్కు. దే. వి. ఎఱుకయొక్క రూపాంతరము. "కారెర్కు చందంబునన్." హరి. పూ. ౯, ఆ.

ఎఱ. వై. వి. వానపాము*. "ఎరువు టెఱలకు." ఆము. ౨, ఆ.—విణ. ఎఱ్ఱనైనది. "నెత్తుటఁదోఁగి నేల యొఱనింగి తెఱఁగుననుండె." భార. ద్రో. ౨, ఆ. (ఎఱ్ఱయొక్క రూపాంతరము.)

ఎఱఁగు. దే. అ. క్రి. 1. దిగు; "క. ఎఱఁగినయప్పెను వ్రేగున, విఱుగుట యును." భార. అను. ౧, ఆ.—2. నమస్కరించు. "సీ. తండ్రికిరేపు మ్రొక్కియాచార్యవిప్రులకు పరుస, మఱి మ్రొక్కనదవీరికెఱఁగుటతక్క దేవార్చనంబునకుమున్న నృకడకుఁ, జనఁగాదు." భార. అను. ౪, ఆ.

ఎఱక. దే. వి. 1. ఱెక్క, పక్షము; "క. ఎఱకలుగల కులశైలము, తెఱఁగు మెఱయ." భార. ఆర. ౬. ఆ.—2. భుజము. "ద్వి. చంద్రహాసంబెత్తిజానకి వ్రేయ, నింద్రారిగమకింప నెఱకలువట్టె." రా. సుం, కాం.

ఎఱకందు. ద్వి. వి. (ఎఱ+కందు.) లేఁతబిడ్డ, శిశువు.

ఎఱకన్ను. ద్వి. వి. (ఎఱ+కన్ను.) శివునియొక్క అగ్నినేత్రము. ద్వా. ౭, ఆ.

ఎఱగొను. ద్వి. అ. క్రి. (ఎఱ+కొను.) కోపగించు. "ద్వి. ఎఱఁగియాయివిషమిట్లు శేలక్రోలెదవు, ఎఱ

గొన్న పెనుఁబాము నేల త్రొక్కెడవు." రా. అర, కాం. "ఏపతి యుండు చే యెఱఁగొంటగాఁగ." యు, కాం. (మా. ఎఱ్ఱవాఱు.)

ఎఱచి. దే. వి. పొల, మాంసము. "క. ఉఱవగునా రగపంటలు, దొఁటియలపాఁడియు నుదఱచగుల్ బురుషులకున్, దెఱవలు చుట్టములయ్యెడ, రెఱచియభుజియింతురర్థి నెల్లజనంబుల్." భార. అర. ౪, ఆ.

ఎఱచిదిండి. దే. వి. (ఎఱచి+తిండి.) అసురుఁడు. "సీ. బలిమి మైపోవుఁడు పట్టుఁడు కొట్టుఁడంచే ద్దె అఁదొడరియన్యెఱచిదిండ్లు." అచ్చ. యు, కాం.

ఎఱచిపిడుక. దే. వి. చోరపుష్పి*.

ఎఱబతికము. దే. వి. రోఁత. "చ. అఱిమరయేల నీ నిలుచునాశ్రమదేశము నీ దెకా దనీ, కెఱబతికం బులేకయిఁక నిచ్చట నున్న తపస్వికాంతలం, దఱు నుచితోపచారములొనర్పఁగ లారువివేకశాలినుల్, మఱితురెతెల్వి దైవగతిమాన్పఁగ నెవ్వరికైన శక్యమే." ఉ, రా. ౬, ఆ.

ఎఱసంజె. వై. వి. 1. సాయంసంధ్య; 2. ప్రాతస్సంధ్య. "సీ. ఎఱసంజకెంజాయ కెదురు మొగ్గరములైకను పట్టువల్కలాగ్రములు దూల." రామా. ౫, ఆ. "సీ. చిగురాకు లెఱసంజ జిగికిఁ బాండురకోరకములు భాసురతారకములుగాఁగ." కవి. ౨, ఆ.

ఎఱుఁగు. దే. స. క్రి. తెలియు.

ఎఱుక. దే. వి. 1. తెలివి; "క. చదివిన యెఱుకలకు సరియెచదువని యెఱుకల్." లక్ష్మీ. ౪, ఆ.—2. పరిచయము; "ఎఱుక పెటికేఁడు ధనము." కు. ౧, ఆ.—3. సోదె; "గీ. భూతిడాఁచి పసుపుఁబూసి త్రిశూలహ, స్తంబు డాఁచి చేతసజ్జ యమర, వెలఁది మేనఁగల్గు వీరుండు వెలఁదియై, యెఱుకయెఱుకయనుచు నేగుదెంచె." వీర. ౨, ఆ.—4. గుఱుతు; "సీ. ఇటు నేలజేజేల కెఱుకైన చెంగావి సుద సంజదగుకొండఁ జూచినాఁడ." కా. ౫, ఆ.—5. జోస్యము. "గీ. రాజునకుఁగీడు పుట్టెడు రాజ్యమడఁగు, ననుచు నెఱుక చెప్పెడు జ్యోతిషాధములను, గుడుపు కొఱకు విప్రాకృతిఁ గొన్న శూద్రుఁ, బణసహస్ర దండము గొనఁబాడిగలదు." విజ్ఞా. ప్రా, కాం.

ఎఱుకత. దే. వి. (ఎఱుక+త.) సోదె చెప్పునది, దైవజ్ఞ. "క. కడకంటఁగరుణవోడమఁగఁ, బడఁతులు తన్నొందలేనిపరివేష్టింపన్, మృదుసతియా యెఱుకతతో, నడిగినకృత్యంబుఁ జెప్పనగుమతి గలవే." వీర. ౨, ఆ.

ఎఱుకచేయు. ద్వ. స. క్రి. తెలియఁజేయు, తెలుపు. "లోనికెఱుక చేసి." భార. శాం. ౬, ఆ.

ఎఱుకపడు. ద్వ. అ. క్రి. విదితమగు. "క. కదునఁలుకయుఁగూర్మియు నే, ర్పడ నెఱిఁగింపనదివానిఫలకాలమునన్, బిడుగును గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు నెఱుకపడియెడు భంగిన్." భార. ఆది. ౬, ఆ.

ఎఱుకసాని. ద్వ. వి. ఎఱుకత. "చ. అనవుడు నెందఱేని కమలాక్షులు వేగమపాతిపీఠికిన్, జనిగిరి జాతయో యెఱుకసాని నిసుం బిలువంగఁ బంచె." వీర. ౨, ఆ.

ఎఱుకు. దే. వి. 1. కిరాతుఁడు; "క. ఎఱుకనియెఱుఁగకమిమ్మున్, మఱకువమారొక్కొన్న తప్పు మఱవుఁడు." (ఇది కిరాతార్జునసంవాదఘట్టము.) భార. అర. ౧, ఆ.—2. వ్యాధుఁడు. "చ. ఎఱుకుకులం బునందు జనియించియు ధర్మువులెల్ల నిష్ఠుగా, నెఱిఁగెదు." (ఇది ధర్మవ్యాధకౌశికసంవాదఘట్టము.) భార. అర. ౫, ఆ. "గీ. సాళువంబులు డేగలు జాగిలములు, వలలుజిగురులు నురులుబోనులు వహించి, బోయదొరలును నెఱుకులు బోడికలును, నడచిరిరువంక వేటసన్నాహమమర." భల్లా. 3, ఆ. (ఎఱుకు అనఁగా వ్యతిరేకలక్షణచే ఎఱుఁగనివాఁడు మూఢుఁడు అని వ్యుత్పత్త్యర్థము.)

ఎఱుకుఁ. దే. వి. ఎఱుక, తెలివి, జ్ఞానము.

ఎఱుపు. వై. వి. ఎఱ్ఱన, రక్తవర్ణము.

ఎఱ్ఱ. వై. వి. 1. వానపాము, గండూపదము*; 2. ఎఱుపు. "ద్వి. కోనకనులను నెఱ్ఱ ఘోర మైపర్వ." రా. సుం, కాం. "ఎఱ్ఱకన్నులకుఁ దెచ్చి." (ఇక్కడ ఎఱ్ఱకర్మము.) రా. యు, కాం.—విణ. ఎఱ్ఱనైనది. "క. డు నెఱ్ఱలయ్యె దిశలు." భార. అర. 3, ఆ.- [ఎఱ్ఱ అను విశేషణము ముందుగల సంజ్ఞావాచకశబ్దములు.—ఎఱ్ఱగంధము (కుచందనము.), ఎఱ్ఱగడ్డ (నీరుల్లి*.), ఎఱ్ఱగన్నేరు (చండకము*.), ఎఱ్ఱగలిజేరు (వర్షకేతువు*.), ఎఱ్ఱగిసె (లాలసి*.), ఎఱ్ఱగురిజ (కృష్ణల*.), ఎఱ్ఱగోరంట (కురవకము*.), ఎఱ్ఱచీమ (తైలపిపీలిక.), ఎఱ్ఱచేమంతి (రక్తసేవంతిక*.), ఎఱ్ఱతుమ్మెద (గండోలి.). ఎఱ్ఱతెగడ (కాకనాసిక*.), ఎఱ్ఱపులుము (కుష్ఠభేదము.), ఎఱ్ఱప్రత్తి. (రక్తకార్పాసము.) ఎఱ్ఱమన్ను (శోణ

మృత్తిక.), ఎఱ్ఱమల్లె (ముచుండీ.), ఎఱ్ఱమీను (రోహితము.), ఎఱ్ఱమునగ (మధుశిగ్రువు.), ఎఱ్ఱలొద్దుగు (పట్టికా.), ఎఱ్ఱాముదపుఁజెట్టు (హస్తిపర్ణి.), ఇత్యాదులు.]

ఎఱ్ఱగొల్ల. దే. వి. ఒకానొకజాతి. బ. ఆజాతివారు.

ఎఱ్ఱన. వై. వి. ఎఱుపు, అరుణిమ. విణ. ఎఱ్ఱనిది. "క. పుష్పా, నీకమ్మలరయ నెఱ్ఱన." రా. యు, కాం. (చూ. అలకన.)

ఎఱ్ఱనివేలుపు. ద్వ. వి. జ్వలనుఁడు, అగ్ని.

ఎఱ్ఱపోతమ్మ. ద్వ. వి. (ఎఱ్ఱపోతు+అమ్మ.) ఒకానొక గ్రామదేవత.

ఎఱ్ఱవాఱు. ద్వ. అ. క్రి. (ఎఱ్ఱ+పాఱు.) 1. ఎఱ్ఱనగు. "గీ. మొగముఁగన్నులు నెఱ్ఱ, వాఱెమిగులశోక పైకములకు." (ఇది రెండర్థములకు నుదాహరణము.) ఆము. ౫, ఆ.—2. కోపగిల్లు. "గీ. కుటిలమగునీకటాక్షంబుకువలయాక్షి, యించుకించుక నామీఁదనెఱ్ఱవాఱె, నిగిడిమరలినభావంబు నిజముదెలిసె, శ్రవణకూపనిపాతైకశంకఁజూవె." వై. ౮, ఆ.

ఎల. దే. విణ. 1. యౌవనముగలది; "క. ఎలప్రాయమిచ్చితిననీ, కలఘుమతీయిచ్చెదనుమదాత్మజనుల్లం, బలరఁగఁబెండిలికమ్మని, పలికిమఱియునాతపస్విపతియిట్లనియెన్." (దీనివెంబడిని.) "క. సజ్జనసుతనీ, ననుమానముదక్కుముయౌ, వనమునుగైకొనుముకన్యవరియింపుతగన్." భార. ఆశ్వ. 3, ఆ.—2. స్వల్పము. "ఎలనగవు." (చిఱునగవు.)—3. సాక్షి. "గీ. ఎమ్మెకాఁడయగ్గిరెయెల గాఁగఁబెండిలి, యైనచెలినిడించియకటయొంటి, నేఁగఁదగునె." ఆచ్చ. ఆ, కాం.—క్రి. విణ. స్వల్పముగా.—"ఎలనగుచున్." "ఎలచూచున్."

ఎలగోలు. దే. వి. 1. కలకలము; 2. ముందునడచుట; "చ. కులగిరిరాజనందనుఁడుగూరిమినాభువనాభినందితన్, దలఁపఁదలంపులోపలనె దర్పకకేతనవల్గనంబులం, చలయెలగోలునంబుజవిశాలశిలీముఖతాండవంబులు, త్పలదళమండలాగ్రములు పైకొనిసెట్టివొత్తప్పభావముల్." (ఇదిరెండర్థములకునుదాహరణము.) వసు. ౨, ఆ.—3. మొదటిప్రసరణము; "గీ.దవులజల్లనితూఅనంతకమునుపటి,జల్లునీరూనిపచ్చునజల్లుమొదలి, గాలియెలగోలుచేఁగొమ్మకదలిజల్లు, తలపడకముస్నెవంగుళ్లఁదడిపెఁదరులు." ఆము. ౪, ఆ. (ఇక్కడమొదలుశబ్దమునకుపూర్వమర్థము)—4. మొదటపటపటమనివచ్చువాన. "సీ. పుష్కలావర్తకాంభోధరవ్రాతఁబులెలగోలునర్షించునెన్నఁడేని." కాశీ. ౨, ఆ.—విణ. 1. ముందునడచునది; "అమ్మరునెలగోలుపోఁజులు." పా. 3, ఆ.—2. మొదటిది. "వ. ఒండొరువులమఱుపెట్టిచూచునెలగోలుచూపులనితరేతరధైర్యంబులు గంటివడ." పా. ౨, ఆ.

ఎలదోఁట. దే. వి. ఆరామము. "వ. అంతనమ్మహాముసీంద్రునియాజ్ఞానుసారంబునఁ దద్విమానంబుకలభాషిణివిహరించుచున్నయెలదోఁటలోనికిడిగియె." (క్రిందట) "ఉ. వసంతోరువిలాసభాసురపురోపవనంబునకేగియచ్చటన్." కళా.౧,ఆ.

ఎలనాఁగ. దే. వి. 1. యౌవనముగల ఆఁడుది; 2. ఆఁడుది.

ఎలనీరు. ద్వ. వి. లేఁతటెంకాయలోనితియ్యనినీరు. "ద్వి. ఎలనీటితోఁబ్రవహించెనందొకటి." రా. ఆ, కాం.

ఎలమి. దే. వి. 1. వికాసము; "సీ. ముదముననెలమిసొంపొదవినెమ్మోముపైఁదోఁపఁగవచ్చినఁద్రోచిత్రోచి." భార. విరా. 3, ఆ. "పేరెలమిఁబొల్పొంజెందెనంభోజముల్." భార. ఉద్యో. ౨, ఆ.—2. సంతోషము.

ఎలమికాఁడు. దే. విణ. వికాసవంతుఁడు.

ఎలయు. దే. అ. క్రి. 1. చేరు; "సీ. ఏనుఁగుమదమునకెలయుతేఁటులమొత్తములనీలిగొడుగులు చెలువుమిగుల." భార. భీష్మ. ౧, ఆ.—2. ప్రవేశించు; "సీ. వినుతొల్లిధర్మవర్తనములసహ్యంబులైనదానవులుమహాగ్రహమున, నరులయందెలసిన." భార. శాం ౫,ఆ.—3. కలుగు; "అద్భుతంబెలయఁగఁబుష్పవృష్టిగురియించిరి." భార. ఆర. ౭, ఆ.—4. ఆసక్తిపడు. "ఇంద్రియార్థములకునెలసినపురుషుండు." ఆర. ౫, ఆ.—స. క్రి. పొందు. "క.కడుమే, లెలసిపరమసుఖముపొందుమిచ్ఛావృత్తిన్." భార. శాం. ౪, ఆ.

ఎలరారు. దే. అ. క్రి. (ఎలయి+ఆరు.) అతిశయించు.

ఎలరు. దే. వి. 1. అతిశయము; 2. వికసనము.

ఎలరుచే. దే. అ. క్రి. (రూ. ఎలర్చు. 1. అతిశయించు; "గీ. బలుఁనకప్పటికంబెనుబలమెలర్చె." హరి. ఉ. ౮, ఆ.—2. వికసించు; "వేసుజామిప్పలె

లర్చుగాడ్పులకు." ఆము.౫, ఆ.—3. సంతోషించు. "క. గురుఁడునుగృపుఁడునులోనగు, గురులనుమోదింపబాహ్లికుండుమొదలుగాఁ, గురుజాతియెలర్పఁగన, న్నరపతిభీష్మాభిషేచనంబొనరించెన్." భార. ఉద్యో. ౪, ఆ.)

ఎలరుపు. దే. వి. సంతోషము. (రూ. ఎలర్పు. "వచ్చినసంభ్రమంబుగరువంపు టెలర్పునునుల్లసిల్ల." భార. శాం. ౬, ఆ.)

ఎలుఁగించె. దే. అ. క్రి. కూయు. "సీ. ఇనుఁడున్న దెసనుండి యెలుఁగింపఁదొడఁగెఁ బత్తులు మృగంబులునతిఘోరరుతుల." భార. అర. ౬, ఆ. (లక్షణప్రకారమే ఎలిఁగించు అనియుండవలసియున్నను ప్రతులయందంతటను పాఠ మిట్లేయున్నది. కావున ఆలక్షణమిక్కడ ప్రవర్తింపదని యెఱుఁగవలెను.)

ఎలుఁగు. దే. వి. 1. కంఠస్వరము; 2. ఎలుఁగుగొడ్డు. (రూ. ఎల్గు.)

ఎలుఁగుగొడ్డు. దే. వి. ఎలుఁగు, భల్లూకము.

ఎలుఁగుబంటి. దే. వి.——పై.——

ఎలుక. దే.వి. మూషకము. (దీనిభేదములు—కల్లెలుక, చిట్టెలుక, చుంచెలుక.)

ఎలుకచెవి. ద్వ. వి. మూషకపర్ణి.

ఎలుకజీడి. ద్వ. వి.——పై.——

ఎలుకమొక్క. దే. వి. ఒకానొకచెట్టు.

ఎలువు. దే. వి. ఎలుఁగుయొక్క రూపాంతరము.

ఎల్ల. దే. వి. పొలిమేర. ద్ర. సమస్తము. (ఇదియీయర్థమునందు ద్రుతాంతమైన అవ్యయముగానుండియు ఎప్పుడునుశబ్దమువలె ఎల్లయందున్ అని విభక్త్యంతముగాను, ఎల్లబోఁటిబాలుఁడు ఇత్యాదివిధమున సమస్త పదముగాను బ్రయోగింపఁబడుచున్నది. మఱియు ఎల్లవినఁగన్, ఎల్లన్ శిష్యులను ఇత్యాదిప్రయోగంబులును గానంబడియెడి.)

ఎల్లమ్మ. ద్వ. వి. (ఎల్ల+అమ్మ.) ఎల్లయందుండెడునొకగ్రామదేవత.

ఎల్లరు. దే. స. బ. (ఎల్ల+వారు.) అందఱు. (దీనికేకవచనము ఎల్లవాఁడు.)

ఎల్లవాఁడు. దే. స. ఎవ్వఁడును. "సీ. వెరవిట్టి తెఱఁగని వెంగలితనమని యెల్లవాఁడునుదనయెఱిఁగినట్టి, తెఱఁగుననిజకార్యదృష్టిఁగనుఁగొనును." భార. సౌ. ౧, ఆ.

ఎల్లాఁపి. దే. వి. (ఎల్ల+ఆఁపి.) 1. అడవియందుఁ జోటుచేసికొని యెల్లయందుండి కొట్టిపోఁచెడు దొంగ; 2. దొంగ.

ఎల్లాఁపికత్తియ. ద్వ. వి. దొంగతనముగల స్త్రీ. (రూ. ఎల్లాఁపికత్తె.)

ఎల్లి. దే. వి. 1. గొడుగు; 2. ఏ. తెవు.

ఎల్లిదము. దే. వి. చులుకఁదనము. (చూ. ఏలిదము.) —విశే. చులుకనిది. "ఇంతయెల్లిదమెయాతనికిన్ మనయాజ్ఞ." భార. అశ్వ. ౧, ఆ. (ఇది ఏలిదము యొక్క రూపాంతరము.)

ఎల్లిదుఁడు. దే. విశే. చులుకనివాఁడు. "చ. ఎల్లిదులగువారికేటికిసలీలవిహారము వేడ్క సేయఁగన్." నిర్వ. ౫, ఆ.

ఎల్లుండి. దే. వి. రేపటికి ఆవలిదినము.

ఎవఁడు. దే. స. ఏవాఁడుయొక్క రూపాంతరము.

ఎవత. దే. స. ఏ. ఎవరితయొక్క రూపాంతరము.

ఎవతి. దే. స. ఏ. ఎవరితియొక్క రూపాంతరము.

ఎవతుక. దే.స.ఏ.(ఎవత+క.) ఏస్త్రీ. (ఇక్కడస్వార్థమునకప్రత్యయము. కప్రత్యయముపరమగునపుడు ఉకారమువచ్చును. ఇట్లు ఇతరస్థలములయందును తెలియునది.)

ఎవతె. దే. స. ఏ. ఎవరితెయొక్క రూపాంతరము.

ఎవయు. దే.అ.క్రి. ఎగయుయొక్క రూపాంతరము.

ఎవరిత. దే. స. ఏ. (ఎవరి+త.) ఏస్త్రీ. (రూ. ఎవర్త.)

ఎవరితి. దే. స. ఏ. (ఎవరి+తి.)—పై.—(రూ. ఎవర్తి.)

ఎవరితె. దే.స.ఏ. (ఎవరి+తె.)—పై.—(రూ. ఎవర్తె.)

ఎవర్తుక. దే. స. ఏ. (ఎవర్త+క.) — పై. — (చూ. ఎవతుక.)

ఎవుచు. దే. స. క్రి. ఎగుచుయొక్క రూపాంతరము. "మ. వైరినృపశ్రేణికిన్ గొంగనా, నవనిం బేర్కొనియున్న యట్టివిజయక్ష్మాధీశ్వరున్ గానిగాఁ, నెవిచెన్ జోళనమన్నసిద్ధియనిప్రాయేటన్ బ్రగాఢోద్ధతిన్." నిర్వ. ౧, ఆ.

ఎవ్వఁడు. దే. స. ఏవాఁడుయొక్క రూపాంతరము. (ఎల్లవాఁడనుటకు.— "క. ఇమ్మహిధనవంతుఁడతఁడయెవ్వరికంటెన్." భార. అర. ౨, ఆ.)

ఎవ్వత. దే. స. ఏ. ఎవ్వరితయొక్క రూపాంతరము.

ఎవ్వతి. దే. స. ఏ. ఎవ్వరితియొక్క రూపాంతరము.

ఎవ్వతుక. దే. స. ఏ. (ఎవ్వత+క.) ఏస్త్రీ. (చూ. ఎవతుక.)

ఎవ్వతె. దే. స. ఏ. ఎవ్వరితెయొక్క రూపాంతరము.

ఎవ్వరిత. దే.స.ఏ. (ఎవ్వరి+త.) ఏ స్త్రీ.(రూ.ఎవ్వర్త.)
ఎవ్వరితి. దే.స.ఏ.(ఎవ్వరి+తి)--పై--(రూ.ఎవ్వర్తి.)
ఎవ్వరితె. దే. స. ఏ. (ఎవ్వరి+తె.)—పై.--(రూ. ఎవ్వర్తె.)
ఎవ్వర్తుక. దే. స. ఏ. (ఎవ్వర్త+క.)—పై.—(చూ. ఎవతుక.)
ఎవ్వాల. దే. వి. ఏవాలయొక్క రూపాంతరము. "క. ఇవ్విధమున నేనాజ్ఞము, నెవ్వాలఁబొడలేకపోవ." హరి. ఉ. ౯, ఆ.
ఎవ్వాఁడు. దే. స. (ఏ+వాఁడు.) 1. ఏపురుషుఁడు; 2. ఎల్లవాఁడు. (చూ. ఎవ్వఁడు.)
ఎస. దే. వి. ఆధిక్యము. "చ. వనరుహపత్రనేత్రయిటు వాగెఁదప్పినకోర్కులక్ మనో. జనకెసయిచ్చిడిల్లపడఁజూచిఁ జూచిన వారు మెత్తురే." కవిక. ౨, ఆ.—క్రి. విశ. అత్యంతము. "మ. అసమానస్థిరదానవైభవకళాహంకార సింహాసనా, గ్రసనాసీనుఁడు వీఁడొకండుకలుగం గానర్థియాచ్ఞారస. వ్యసనాభావబహుభవత్సలభరవ్యాజంబునక్ నమ్రుమై,యెసనంక్రందన శాఖిడెందమునయందెక్కించుమందాక్షముఁ." నై.౫,ఆ.
ఎసఁగు. దే. అ. క్రి. తనరు, అతిశయించు. "మన సుగ్రీవుఖండింపఁగా మోదమెసఁగు." భార. ఆర. ౭, ఆ. (చూ. ఎడలు.) 2. విజృంభించు. "క. అప్పలుపులకలుకుననుది, నుప్పనమెసయంగ నెసఁగెనుల్లాసమ్మునై, నుప్పొంగఁబొంగోలల, నొప్పించినభద్రగజమునూల్కొన్నగతిక్." ఉ, హరి. ౫. ఆ.
ఎసకము. దే. వి. 1. అతిశయము; "క. ఆపల్లెలోన నెప్పుడు. గోపతిరుణులెల్లఁదనదుకోర్కెసలుపులీ, లాపాత్రములుగఁజేయుట, కేపారఁగనుత్సహించియెసకపు వేడ్కన్." హరి. పూ. ౭, ఆ.—2. విజృంభణము; "గీ. అంతఁదెలిసి రాముఁడతికుపితాత్ముఁడై. యేఱుపాఱు తెంచునెసక మెసఁగ, నప్రమేయశరములడరింపనతిసత్వ. రమున నేను బ్రతిహతములుచేసి." భార. ఉద్యో. ౪, ఆ.—3. విధము. "వెండికొండపైఁగంధరఖండమున్న యెసకంబున." కాశీ. ౬, ఆ.
ఎసకొను. దే. అ. క్రి. పురికొను. (ప్రే. ఎసకొలుపు. "తనవారణేంద్రమక్కురుకులవీరుమీఁదనెసకొల్పిన." భార. ఆర. ౬, ఆ.) దీనికి ప్రేరణమునందే ప్రయోగములు కనఁబడుచున్నవి.
ఎసటిపోఁతలు. దే. వి. బ. (ఎసరు+పోఁతలు.) ఎసటవేయఁదగినబియ్యము. "సీ. ఇనుమాఱుపంచినయెసటిపోఁతలటంచు మనొనట్లయుడికెదుగాని యంచు." కళా. ౬, ఆ.
ఎసరు. దే. అ. క్రి. మీఱు. "క. ఇసుమంత కానిలేఁడీ, పసిబాలుఁడుకుడువఁగూటిప్రాయమువాఁడీ, క్లెసరిబహుభక్ష్యరాసులు, మెసవెడువిసువఁడు ప్రతుష్టిమేకొనఁడుగదే." పాండు. ౪,ఆ. (చూ. రూ. ఏసరు.)—వి. వంటకై కాఁగఁబెట్టిననీరు.
ఎసరేఁగు. దే. అ. క్రి. విజృంభించు. "గీ. ఎడపకెసరేఁగినుతియించెదిచటనతని." హరిశ్చ. ౧, ఆ.
ఎసలారు. దే. అ. క్రి. (ఎసలు+ఆరు.) అతిశయించు. "సీ. అనిక్రమంబునవారలందఱవిందులుపెంపెసలారి వేర్వేఱఁబొగడి." భార. విరా. ౧, ఆ.
ఎసలిక. దే. వి. తీఱిక, అవకాశము.
ఎసలు. దే. వి. దొమ్మి యుద్ధము. (ఇట్లు ఒకఁడు వ్రాసియున్నాఁడు.)
ఎసవు. దే. అ. క్రి. ఎసఁగుయొక్క రూపాంతరము. "వ. ఆర్పులనదల్పులఁబొగడుటలందెగడుటలనెసవునలివుతూర్యరవంబులంగెలువ." భార. కర్ణ. ౨,ఆ. (కొన్నియచ్చుపుస్తకములయందును వ్రాఁతపుస్తకములయందును ఈపాఠమున్నది.)
ఎసవెట్టు. దే. స. క్రి. (ఎస+పెట్టు.) పురికొలుపు, ప్రేరించు. "లయగ్రాహి. కయ్యాలకెసవెట్టుచునవాళిఁజలపట్టుచు సుమాళములఁ గిట్టుచును బాలికలువేడ్కన్." కళా. ౬, ఆ.
ఎశసీరు. ద్వ. వి. ఎడనీరుయొక్క రూపాంతరము.
ఎళ్లము. మి. గ్రా.వి. (ఏడు+పలము.) ఏడుపలములు. "ఎ, గీ. ఉల్లసిలుసప్తపలినామ మెళ్లమనఁగ." ఆం. భా. ద్వి. వై.
ఎళ్లు. దే. వి. బ. ఎడ్లుయొక్క మాఱురూపము. "సీ. బండ్లు మెట్టింపుపై బరువులెక్కింపు మీఁదెళ్ళను బూన్పు కావళ్ళనునుపు." హరి. పూ. ౬, ఆ.

ఏ.

ఏ. ఒకయక్షరము. యు. దే. స. 1. ప్రశ్నమును దెలిపెడి; "ఏతలఁపు."—2. ఉద్దేశ్యమును దెలిపెడి; "ఏకథలయందు." (చూ. ఆ.)—అవ్య. 1. ప్రశ్నమును దెలిపెడి; "మంగళమేమనమాతులునకు." భాగ. ౧, స్కం.—2. మెచ్చుకొనుటను దెలిపెడి; "వ. నాయాడినమాటలకునయ్యాధిక్షి

రుండుపలికినవచనంబులింతయొప్పు నేయని యగ్గించిన." భార. ఉద్యో. ౨, ఆ.—3. వ్యతిరేకమును దెలిపెడి; "ఎ, గీ. శాశ్వతుఁడయ్యె నేనృపాలయమ్మహీశ్వరుండు." భార. ద్రో. ౨, ఆ.—4. ఎక్కుడనుదెలుపుటకు. (చూ. మదిమది.) 5. దుఃఖమును దెలిపెడి; "ఎ, గీ. కందమూలంబులాహారములుగఁ, బొదలఁబుట్టఁబడియుండి పులుఁగుమెకము. లఁజవమేల్ల నుచుండిరేయక్క టకట." భార. ఉద్యో. 3, ఆ.—6. విచారమును దెలిపెడి; "ఈదుర్యోధనుఁడింత గర్వియగునే." భార. ఉద్యో. 3, ఆ.—7. ప్రార్థించుటను దెలిపెడి; "క. ఉంగేయుంగేయటంచునొకనిమిషమునో, రంగాయవేయకేడ్చుచు." పరి. ౧, ఆ.—8. ఆదుదగుటను దెలిపెడి. (అవునే, ఏమే. మొ.)— వై. 1. మఱియొకదానిలేమిని దెలిపెడి; "నిన్నేయేఁబొంగతిఁదుదరే." కళా. ౪, ఆ.—2. మాపుటను దెలిపెడి*; "ఈక్షితిపాలుఁడే దశరథేంద్రకుమారుఁడు." రామా. ౪, ఆ.—3. తనంతట అనునర్థమును దెలిపెడి*. "మ. దానినినీవేసృజియించితోయదియతానితోడఁగ్రీడింపఁగాఁ, దనమేనొక్కటిచాలదంచుఁ గడఁకన్ ద్వైరూప్యముందాల్చెనో." కళా. 3, ఆ.

ఏఁకట. దే. వి. 1. మిక్కిలియపేక్ష; 2. అపేక్ష. "ఏఁకటఁదీర్చి." స్వా. 3, ఆ. "క. ఏఁకటవాయంగభిక్షలిడియెదరండీ." భీ. ౨, ఆ.

ఏఁకర. దే. వి. కిరాతభేదము. "ఎ, గీ. కోయచెంచు, పరికియేనాదియేఁకరిపట్రయెఱుకు, వేఁకరియనంగఁజెల్లితద్భేదములుగఁ, బొల్చును." ఆం. భా. ద్వి. శూ.

ఏఁకరు. దే. అ. క్రి. వాఁచిపోవు. "క. అఁకటఁజిక్కిజలంబుల, కేఁకరిపెనుదప్పిఁబెదవులెండఁగనేఁడి, ట్టికలములోననూరక, యాఁకటితో నేలనవయనవిమనమురియన్." రుక్మాం. ౪, ఆ.

ఏఁకారు. దే. అ. క్రి. ఏఁకరుయొక్కరూపాంతరము. "సీ. పాలసుకేఁకార్చి ప్రేఁగులుమాఁడియున్న ప్రేతవ్రాతములబీదతనమువాసె." ఉ, రా. ౪, ఆ.

ఏఁచు. దే. స. క్రి. కాఁచించు, బాధించు. "ఉ. ఈకంతికృపావిహీనమతి నాలుఁడునేచుసెయన్న విమ్ములన్." భార. ఉద్యో. 3, ఆ.

ఏఁజెల్ల. దే. అవ్య. (ఏను+చెల్లె.) సంతాపమును దెలిపెడిసి. "ద్వి. ఏఁజెల్లయోయమ్మయీచక్కనన్ను, రాజతేజముగలరత్నాలపెట్టె." హరిశ్చ. ౨, భా.

ఏఁడాది. దే. వి. (ఏఁడు+ఆది.) ఏఁడు, సంవత్సరము. "ఏఁడాదిచటన్ నిలువుము." ఉ. రా. ౭, ఆ. (ఏఁడాది అనుచో ఆదిశబ్దము నిరర్థకము. ఇట్టిశబ్దములు మహాకవిప్రయోగములయందు ఇంకను కొన్నికలవు. పంచాది, పాతాది. మొ.)

ఏఁడి. దే. వి. ఎక్కడనువాఁడు. (వాఁడేఁడి.) (చూ. ఏఁడీ. "ఏఁడీనాబలుమానికంబులకోటూరు." అచ్చ. ఆ, కాం. బ. ఏరి. ఏరీ. (వారేరీ.) "వారేరీసిరిమూటకట్టుకొనిపోవంజాలిరే." భాగ. ౮, స్కం.)

ఏఁడికోల దే. వి. నాఁగటికొయ్య. ఈష.

ఏఁడు. దే. వి. సంవత్సరము. స. 1. ఏపురుషుఁడు; 2. ఎల్లవాఁడు.

ఏఁడుడి. దే. వి. (ఏఁడు+ఉడి.) ఆబ్దికము.

ఏఁదర. దే. వి. కుటుంబముతోఁజేరనిస్వతంత్రపుసొత్తు. (వాఁడుకొంతయేఁదరకట్టుకొన్నాఁడు.)— విశ. కుటుంబముతోఁజేరకస్వతంత్రమైనది. (నాకాయూరిలో ఏఁదరకమతముకలదు.)

ఏఁదుము. దే. వి. (ఏను+తూము.) అయిదుతూములు.

ఏఁపు. దే. వి. కాఁతియ, బాధ. "కుసుమాయుధునేఁపులకింతయోర్వఁగా లేక." మార్క. ౪, ఆ.

ఏఁబండ్రు. ద్వి. స. ఏఁబదిమంది. (ఏఁబదికిమహన్మహత్యర్థకరూపము.)

ఏఁబది. ద్వి. స. (ఏను+పది.) అయిదుపదులు.

ఏఁబలము. మి. వి. (ఏను+పలము.) అయిదుపలములు. "సీ. పంచపలీసంజ్ఞపరఁగు నేఁబలమన." ఆం. భా. ద్వి. వై. (ఇప్పటివాడుకలో పదిపలములు.)

ఏకకుండలుఁడు. సం. వి అ. పుం. 1. బలరాముఁడు; 2. కుబేరుఁడు.

ఏకకుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) అసహాయుఁడు, ఎక్కటి.

ఏకగురువు. సం. వి. ఉ. పుం. సహపాఠి, సతీర్థ్యుఁడు.

ఏకచరము. సం. వి. అ. పుం. అడవిపంది, ఒంటిగాఁడు. విశ. ఏకాంతమైనది.

ఏకతమాడు. ద్వి. అ. క్రి. ఆలోచించు. "కూరిమిమంత్రితోడనలకూబరుఁడేకతమాడి." స్వా. ౫, ఆ.

ఏకతము. వై. వి. 1. ఆలోచనకుఁదగినచోటు; 2. ఆలోచన*.

ఏకతానుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఒకటమనసు చెల్లినవాఁడు, ఏకాగ్రుఁడు.

ఏకతాళము. సం. వి. అ. పుం. 1. లయతోడికూడిక; **2. తాళ**భేదము. (నాలుగక్షరములకాలము.)

ఏకదంతుఁడు. సం. వి. అ. పుం. వినాయకుఁడు, ఒంటికొమ్మువేలుపు.

ఏకదృష్టి సం.వి.ఇ.పుం.కాకి.విశే. ఒకచూపుకలది.

ఏకదేశము. సం. వి. అ. పుం. అంశము, భాగము.

ఏకధురము. సం. వి. అ. పుం. నాఁగటినైనను బండినైనను మఱిదేనినైనను ఒక్కటిని లాగెడియెద్దు లోనగునది.

ఏకధురావహము. సం. వి. అ. పుం.——పై.——

ఏకధురీణము. సం. వి. అ. పుం.——పై.——

ఏకన. దే. వి. అంచు. (బద్దకంచము ఏకననుంచుము.)

ఏకపత్ని. సం. వి. ఈ. స్త్రీ. పతివ్రత, క్రొత్తడి.

ఏకపది. సం. వి. ఈ. స్త్రీ. మార్గము, త్రోవ.

ఏకపింగళుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

ఏకము. సం. స. (అ. ఆ. అ.) 1. అన్యము; 2. అసహాయము; 3. ముఖ్యము; 4. ఏ. ఒక్కటి.

ఏకలము.సం.వి.అ.పుం.అడవిపంది.(ఇదిదేశ్యపదముగా వాడఁబడుచున్నదిగాని పూర్వకవిప్రయోగములందట్లుగానఁబడలేదు.) "ఉ. చేకొనియా కువీటివిభుశ్రీపెదవేంకటుఁడెందియాత్తలో, నేకలసద్గుణంబుమహి యెన్న దనేకలసద్గుణాప్తిచేఁ, గైకొని శేషభోగములకల్మిఁదలంపదశేషభోగలీ, లాకలనంబుచేతఁగరులన్ గిరులన్ మఱిచెప్పనేటికిన్." రాఘ. ౧, ఆ.—విశే. అసహాయము.

ఏకలీఁడు. వై. వి. అడవిపంది, వరాహము. "మ. అంచన్నత్తసారంగరాట్, సహకారంబులనేకలీలసమయించన్ సాగె." (నలకథయందు ఆనేకలీలన్ అని, హరిశ్చంద్రకథయందు ఏకలీలన్ అనియు భేదము.) హన. ౨, ఆ.

ఏకసర్గుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఏకతానుఁడు.

ఏకహాయని. సం. వి. ఈ. స్త్రీ. ఒకయేఁడు ఈడుగల ఆవుపెయ్య. (ఏకాబ్ద అనియు.)

ఏకాంగి. సం. వి. న్. పుం. విరక్తుఁడైనవిష్ణుభక్తుఁడు. "క్రేవలనేకాంగులురా." ఆము. ౨, ఆ.—విశే. ఒంటివాఁడు.

ఏకాండము. వై. విశే. అఖండము. "గీ. మలిచియేకాండముగనెక్కమానికమున, వేడ్కసిద్ధానిని ర్మించెవిశ్వకర్మ, యట్టిదేవేంద్రదత్తమహార్ఘనూత్న, వీటికాపేటిమామఘూవిభునకొసఁగె." వై. ౬, ఆ. "ఏకాండపుఁదెరచీరలు." కవిక. 3, ఆ.

ఏకాంతము. సం. క్రి. విశే. అ. న. అత్యంతము. విశే. 1. మిక్కిలి; 2. ఇద్దఱకంటె నెక్కుపజనములేనిది. (చోటు.)

ఏకాకి. సం. విశే. (న్. ఈ. న్.) ఏకకుఁడు.

ఏకాక్షము.సం.వి.అ.పుం.కాకి.విశే.ఒకకన్నుగలది.

ఏకాగ్రుఁడు. సం. విశే. (అ.ఆ.అ.) 1. ఒకటమనసు చెల్లినవాఁడు; 2. కలఁకఁబాఱనివాఁడు.

ఏకాదశము. సం. స. న్. పదునొకండు. విశే. (అ. ఈ. అ.) పదునొకండవది.

ఏకాదశి. సం. వి. ఈ. స్త్రీ. 1. పదునొకండవతిథి; 2. పదునొకండుతంత్రులుగలపరివాదిని యనువీణ.

ఏకాయనగతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఏకతానుఁడు.

ఏకాయనుఁడు. సం. విశే. (అ.ఆ.అ.)——పై.——

ఏకావళి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకయర్థాలంకారము; (చూ. అలంకారము.) 2. ఒంటిపేటహారము.

ఏకాష్ఠీల. సం. వి. అ. స్త్రీ. చిఱుబొద్ది?. అ. పుం. ము. బకపుష్పము?.

ఏకాహము. సం. వి. అ. పుం. 1. ఒకదినము; 2. మృతిఁబొందినవారికిపదునొకండవనాఁడుచేయుశ్రాద్ధము.

ఏకీభవించు. సం. అ. క్రి. ఒక్కటియగు.

ఏకీభావము. సం. వి. అ. పుం. ఒక్కటియగుట. ఐక్యము.

ఏకు. దే. స. క్రి. 1. దూదినిచక్కఁజేయు; 2. దూఱు. (కానీనిన్నుఏకికాకులకువేసెద.)—వి. ఏకినదూదిచుట్ట. "గీ. ఏకువాఁడిచేసియిపుడేలపల్కెదు." చంద్ర.

ఏకుడు. దే. వి. దూదయేకుట. "సీ. తూలమృదూకృతితోఁచునేకుడనంగ." ఆం, భా. ద్వి. శూ.

ఏకె. ద్వ. స. ఏ. (ఏ+అకె.) ఏమె. (చూ. అకె.)

ఏకోద్దిష్టము. సం. విశే. (అ.ఆ.అ.) ఒకఁడుఉద్దేశింపఁబడినవాఁడుగాఁగలది. (శ్రాద్ధము.)

ఏకోను.దే.వి.సమష్టి.(ఏకోనుకుమొత్తమెంత? ము.)

ఏగాని. దే. వి. దుగ్గాని.

ఏగు. దే. అ. క్రి. చను, పోవు, గమించు.

ఏగుదెంచు. దే. అ. క్రి. (ఏగు+తెంచు.) 1. వచ్చు; "పరాశరనందనుఁడేగుదెంచె." భార. ఆది. ౬, ఆ.—2. పోవు. "చ. ఈయహితులనెల్లడించిసవనాశ్వముతోఁబురికేగుదెంచియు, మ్మహీపతిఁగాం

చి యీతనిక్రమంబపుడేమని విన్నవించెదర౯." జై. ౨, ఆ. (చూ. అరుగుదెంచు.)

ఏగుపెండ్లి. దే. వి. పెండ్లికడపట వధూవరులను ఊరేగించునట్టివేడుక. "చ. జలనిధిసార్వభౌమతనుజాదనుజారులయేగుపెండ్లినాడు." వసు.3,ఆ.

ఏగురు. దే. స. (ఏను+గురు.) ఐదుగురు. (ఏనునకు మహన్మహత్త్వార్థకరూపము.)

ఏగుస. ద్వ. వి. (ఏను+కుంచము.) అయిదుకుంచములు. "సీ. ప్రస్థపంచకసంజ్ఞపరఁగు నేగుసయన." అం, భా. ద్వి. వై.

ఏచ. దే. విణ. 1. గ్రామ్యము; "గీ. ఏచమాటలు జడగొన్న పీఁచుఁగురులు." య. ౧, ఆ. "వ. సరకట్లకిన్నెరలమెఱుఁగు మురయించు నేచపాటలతానమానంబులును." క. ౯. 3, ఆ.—2. వక్రము. (ఏచకంకటిచుక్క.)

ఏచకంకటిచుక్క. ద్వ. వి. ఉత్తరాషాఢానక్షత్రము.

ఏచు. దే. అ. క్రి. 1. అతిశయించు; "క. అది, యేచిన కృపనాకునానతిమ్ముమహాత్మా." విక్ర. ౨, ఆ.—2. పెరుగు; ఏచితనర్చితలిర్చినక్రొవ్వుల." భార. ఆది. 3, ఆ.—3. విజృంభించు. "మహేంద్రుతో నేచిపోరుబలుండువోలె." భార. స్త్రీ. ౨,ఆ.

ఏట. దే. వి. పక్షము. (రూ. ఏటము. "క. మాటలు నేరకపలికిన, నోటమిగాఁగొనకకార్యమున్న నిజముఁదాఁ, బాటించి నృపతిధర్మం, బేటముగాఁ బాడి నిర్ణయింపఁగవలయు౯." విజ్ఞా. వ్య, కాం.)

ఏటవాలు. దే. వి. 1. వంపు; "ఏటవాలైనయదియీ యరఁటిబాలెంత." (ఏటవాలైనయది ఒఱిగినది యనియర్థము.) స్వా. 3, ఆ.—2. పక్షపాతము.

ఏటికపాము. దే. వి. (చూ.) ఎమిడిక.

ఏటికోళ్లు. దే. వి. బ. 1. ప్రవరచెప్పి చేయునమస్కారము; 2. నమస్కారము. "ఏ. కైలాసనిలయామీకుఁగోపులు. పళ్యల్లలాటామీకు నేటికోళ్లు. గౌరీమనోహరా మీకునమస్కారము." "గీ. నలువ సేవించియిందిరానాథుఁగాంచి, యితరపరివారదేవతావితతికెల్ల, నేటికోళ్లిచ్చియెక్కరమ్మేటిమనులు, మృడునివాటక శైలంబుమీఁదినిలువు." భీ. 3, ఆ.

ఏటిరింత. దే. వి. ఏత్రింత.

ఏటిఱేఁడు. దే. వి. (ఏఱు+ఱేఁడు.) సముద్రుఁడు, సరిత్పతి. "ఉ. ఏటిఱేఁ, డమ్మెయిత్రోవయామిమదినల్గుచుఁదావిలుకేలఁబూనుఁడు౯." య.3,ఆ.

ఏటు. దే. వి. 1. బాణప్రయోగము; 2. బాణహతి.

ఏటులాడు. దే. అ. క్రి. (ఏటులు+ఆడు.) ఆయుధపాణులై పోట్లాడు. "వ. అబ్బినకైదువులచే నేటులాడిరి." శశాం. ౫, ఆ.

ఏత్రింత. దే. వి. భారద్వాజపక్షి. (ఏటిరింతయొక్కరూపాంతరము.)

ఏడ. దే. వి. ఏ. ఎక్కడయొక్కరూపాంతరము. "ఏ నేడనింద్రాదులేడ." భార. అర. ౨, ఆ.

ఏడక. సం. వి. ఆ. స్త్రీ. గొఱ్ఱె. అ. పుం. ము. పొట్టేలు.

ఏడగజము. సం. వి. అ. పుం. తగిరిస.

ఏడమూకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. చెవిటిమూఁగ; 2. మోసకాఁడు.

ఏడాకుపొన్న. ద్వ. వి. (ఏడు+ఆకుపొన్న.) ఒక దినుసుపొన్న, సప్తచ్ఛదము.

ఏడాకులరఁటి. దే. వి. (ఏడు+ఆకుల+అరఁటి.) ఒక దినుసు అరఁటి, సప్తపర్ణము.

ఏడాగోడము. దే. విణ. విరుద్ధము. (ఏడాగోడపు మాట. మొ.)

ఏడాటలాడించు. దే. స. క్రి. (ఏడు+ఆటలు+ఆడించు.) మిక్కిలిశ్రమపఱచు. (వాఁడు నన్ను ఏడాటలాడించినాఁడు.) (ఏడాటలాడించుట=సప్తవ్యసనములను గలుగఁజేయుట. అనఁగా సప్తవ్యసనములుగలిగినప్పుడు ఎంత శ్రమము కలుగునో అంత శ్రమమును గలిగించుట అని యర్థము ఉండవచ్చును.)

ఏడిక. వై. వి. పొట్టేలు, ఏడకము.

ఏడు. దే. స. ఆఱునొకటి.

ఏడుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చెవిటివాఁడు.

ఏడుగడ. దే. విణ. (ఏడు+కడ.) (గురువు, తల్లి, తండ్రి, పురుషుఁడు, విద్య, దైవము, దాత అని సప్తప్రకారములుగల) రక్షకము. "క. గురుఁడును దల్లియుఁ దండ్రియుఁ, బురుషుఁడు విద్యయును దైవమును దాతయునాఁ, బొరినేడు గడయుఁ దానై, హరినసురక్షించుఁగాత ననవరతంబు౯." వాసి. ౧, ఆ.

ఏడుగురు. దే. స. ఏడుమంది. (ఏడునకుమహన్మహత్త్వార్థకరూపము.)

ఏడుచు. దే. అ. క్రి. రోదనముచేయు, (రూ. ఏడ్చు.)

ఏడుపు దే. వి. రోదనము, (రూ. ఏడ్పు.)

ఏడూకము. సం. వి. అ. న. (చూ.) మెత్తినగోడ. (రూ. ఏడుకము.)

ఏడ్గడ. దే. విణ. ఏడుగడయొక్క రూపాంతరము.

ఏడ్తెఱ. దే. వి. 1. అతిశయము; "దీవియులయేడ్తెఱ సోయగమందె." భార. విరా. ౨, ఆ.—2. పరాక్రమము; "ఏడ్తెఱఁదనపూన్కి మై." భార. ఉద్యో. ౨, ఆ. "క. అతఁడెక్కుడుమదమొలయఁ జేతియేడ్తెఱసూపెన్." భార. ద్రో. 3, ఆ.—3. విజృంభణము. "చ. ఏడ్తెఱఁగలయప్పుశత్రునఁ ధీరతఁజేయుటయొప్పుఁగాకయే, పతినఁబరాభవించిన జనావళినవ్వదె." భార. శల్య. ౨, ఆ.

ఏడ్తుము. ద్వ. వి. (ఏడు+తూము.) ఏడుతూములు.

ఏణము. సం. వి. అ. పుం. పెద్దకన్నులుగల నల్లయిఱ్ఱి.

ఏణి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దకన్నులుగల నల్లలేడి.

ఏతఁడు. దే. స. ఏ. (ఏ+ఁడు.) ఎతఁడు. (చూ. ఆతఁడు.)

ఏతము. ఉభ. వై. వి. నీళ్లెత్తెడు యంత్రవిశేషము, ఆరఘట్టము*.—సం. వి. అ. పుం. చిత్రవర్ణము. విణ. 1. చిత్రవర్ణముగలది; 2. వచ్చినది.

ఏతరి. దే. విణ. దుర్నయపరుఁడు. "క. మీతరము వారలేతతి, నేతరితనమునఁ దపస్విగృహకన్యకలన్, వీతభయవృత్తివేఁడిరో, కోతముఁదక్కఁ నుపకారక్రొవ్వులటంచున్." స్వా. ౬, ఆ.

ఏతాము. వై. వి. ఏతముయొక్క రూపాంతరము.

ఏతు. దే. వి. ఉద్ధతి. "గీ. తనకనిష్టంబులగుకలిద్వాపరముల, కేతుసూపియుఁబోలెధాత్రీశ్వరుండు, నిత్యసత్రేతబుద్ధిప్రణీతమైన, త్రేతసేవించె విజితమిత్రేతరుండు." నై. ౧, ఆ. (ఈయర్థమింకను విచారణీయము.)

ఏతుల. దే. వి. చాపలల్లెడుమనుష్యజాతివిశేషము. "ఏతులకోములు." ఆము. ४, ఆ.

ఏతెంచు. దే. అ. క్రి. (ఏగుదెంచుయొక్క రూపాంతరము.) 1. వచ్చు; 2. పోవు. "మ. అరదంబెక్కి ప్రమోదమేర్పడఁగనయ్యక్రూరుఁడేతెంచుచున్." (వెనుకమతియొకచో.) "అరిగియరిగి." వి. పు. ౭, ఆ.

ఏద. దే. వి. ఒకానొకచెట్టు.

ఏదడి. దే. వి. ఒకదినుసు ఎలుఁగుగొడ్డు. (అప్ర.)

ఏది. దే. స. ఎది. అవ్య. ఎట్లు. "ఏదియేదీయిదిచాలఁగ్రొత్తబళి" కళా. ౧, ఆ.

ఏదీ. దే. వి. ఎక్కడనున్నది. "నీకుఁబౌరుషమేదీ." భార. ఉద్యో. ४, ఆ.—అవ్య. ఎట్లు. (చూ. ఏది.)

ఏదు. యు. దే. అ. క్రి. నశించు. "పెంపేదంగ్రూరతకోర్వరాదు." భార. ఉద్యో. 3, ఆ. "గీ. అజశివాదికమగు నీసమస్తజగము, నెందుఁబ్రభవించు వర్తించు నేదు." ఆము. ౬, ఆ. ("పారంబేదనిలజ్జదోఁప." "పారంబేదనివంతయుంగలిగెనే." ఇత్యాదిస్థలములయందు పారంబేదిన అనియుండునని తోఁచెడి.)—వి. ముండ్లపంది, శల్యము.—వై. స. క్రి. పెంచు*. "రఘుకుమారు నేదిరిదాదుల్." రామా. 3, ఆ.

ఏదుపు. దే. వి. విడుపు. (ఇట్లు ఒకానొక నిఘంటుకారుఁడు వ్రాసియున్నాఁడు. అది విచారింపఁ దగినది.)

ఏదువేఁట. దే. వి. వేఁటలోభేదము. "గీ. హెచ్చరికమించి తెరవేఁటయేదువేఁట, గంటవేఁటయు మొదలుగాఁగలుగువేఁట, లెన్నిగలవన్నియుఘటించి యన్నరేంద్రుఁ, డుగ్రమృగభంజనక్రియోద్యుక్తుఁడయ్యె." రామా. ౨, ఆ.

ఏధ. సం. వి. ఆ. స్త్రీ. ధనాదిసమృద్ధి, నింపు. అ. పుం. ము. 1. చిదుగు; 2. వంటచెఱకు. (ఇదివెనుకటి రెండర్థములయందు సకారాంతక్లీబంబునగు.)

ఏధితము. సం. విణ. (అ. ఆ. అ.) వృద్ధిపొందినది.

ఏనస్సు. సం. వి. స్. న. 1. అపరాధము; 2. పాపము.

ఏనాదము. దే. వి. సముద్రతీరము.

ఏనాది. దే. వి. అడవియందు వాసముచేసెడి యొక హీనజాతివాఁడు.

ఏనాళ్లు. దే. వి. బ. (ఏను+నాళ్లు.) 1. అయిదుదినములు; 2. వివాహానంతరము వియ్యంకులొకరికొకరు పంపెడు సారె.

ఏని. దే. అవ్య. 1. పక్షాంతరమును దెలిపెడిని; "అట్లయేని." (ఆపక్షమునననియర్థము.) "ఇట్లయేని" (ఈపక్షమునననియర్థము.) "వినన్వలతేని వినుము." (వినన్వలతేన్ వినవలచుపక్షమునననియర్థము.)—2. వికల్పమును దెలిపెడిని; "హరి నేనబ్జజు నేని."—3. బొత్తిగా అనునర్థమును దెలిపెడిని. "ఓటయొకింతయేనియు సుయోధనుచిత్తమునందులేదు." "ఏనునిక్కమగ్గినచటంగలందెరణకేళికిమార్గొనన్నొక్కఁడేనియున్." భార. ఉద్యో. 3, ఆ. (ఏనియనని ప్రయోగింపఁబడుటచేదీనిని ద్రుతప్రకృతికముగా గ్రహింపఁగూడదు. ఏనిన్ ఏన్ అనురూపములు యువర్ణమును నివర్ణములోపింపఁగానైనవనియెఱుంగునది. ఎందేని,

ఎన్నఁడేని ఇత్యాదులయందలి యేనిశబ్దము వా
క్యాలంకారనిబద్ధమని యెఱుంగునది.)

ఏనిక. వై. వి. ఏనుఁగు. "చ.ఏనికగములోయనంగఁ దరుణీమణులుల్లములుల్ల సిల్లఁగన్." రుక్మి. 3, ఆ.

ఏనికతిండి. ద్వ. వి. సింహము. "ఎ, గీ. పఱలు నేనిక తిండివార్వమునుదోలుత. గాఁగఁదానెక్కి." కళా. 3, ఆ.

ఏనికదోమ. ద్వ. వి. తొండపుదోమ, ఘోణిక.

ఏను. దే. స. 1. అయిదు; (ఇందలి ఉకారము వికల్పముగ లోపించును. ఉదా. ఏన్పర్వంబులు.)—2. నేనుయొక్క రూపాంతరము.

ఏనుఁగు. వై. వి. ఏనిక. విణ. పెద్దది*. (ఏనుఁగుకలబంద, ఏనుఁగు కాలు. ఏనుఁగుతుమ్మి, ఏనుఁగుపల్లేరు, ఏనుఁగుజలగ, ఏనుఁగుబీఱ. మొ.)

ఏనుఁగుకలబంద. ద్వ. వి. నారకుపయోగించెడి పెద్ద కలబందకీ.

ఏనుఁగుకొమ్ములు. ద్వ. వి. బ. శాలిధాన్యవిశేషము. "సీ. ఇప్పపూరాజనాలేనుంగుకొమ్ములుమల్లెశ్రీ గంధులుమదనగంధులు." హంస. ౪, ఆ.

ఏనుఁగడుగులు. దే. వి. బ. (ఏనుఁగు+అడుగులు.) చిత్రవర్ణవస్త్రవిశేషము.

ఏనుఁగుగొంగ. ద్వ. వి. ఏనికతిండి, సింహము. (ఏనుఁగుబగఱ అనియు.)

ఏనుఁగుబల్లేరు. ద్వ. వి. పెద్దపల్లేరుకీ.

ఏనుఁగుమోముసామి. వై. వి. విఘ్నేశ్వరుఁడు, గజాననుఁడు.

ఏనుఁగురాకాసిగొంగ. ద్వ.వి. శివుఁడు, గజాసురవైరి.

ఏనుఁగుసారము. వై. వి. సప్తస్వరములలోనొకటి, నిషాదము.

ఏనూఱు. దే. స. (ఏను+నూఱు.) అయిదునూఱులు.

ఏపరించు. దే. స. క్రి. దుఃఖపఱచు. "ద్వి. ఏపరింపుదురే నన్నిట్లుమాయయ్య." హరిశ్చ. ౨, భా.

ఏపారు. దే. అ. క్రి. (ఏపు+ఆరు.) 1. అతిశయించు; 2. విజృంభించు. "క. తలద్రవ్యయ్యలైననిష్ఠుర, కులిశగతింబగిలికూలుకులపర్వతముం, దలపించుచుఁగురువృద్ధుం, డిలఁగూలెంబ్రతిబలంబులేపారంగాన్." భార. ద్రో. ౫, ఆ.

ఏపు. దే. వి. 1. ఆధిక్యము; "ఉ. ఉమావల్లభుఁడాదినాయకుఁడువాసనవంద్యుఁడు వెండికొండపై, నెల్లగణంబులుంగొలువ నేపునఁబర్వతరాజపుత్రితో, సల్లలితాత్ముఁడైసకలసంపదలంగొలువుండె." వీర. ౧, ఆ.—2. విజృంభణము. (చూ. ఏపారు.) (ఈపదమును ఆధునికులు కొందఱు ప్రకారార్థమందు ప్రయోగించియున్నారు.)

ఏపె. దే. వి. సాలముకీ. ద్వ. స. ఏ. (ఏ+అప.) ఏమె. (చూ. అకె.)

ఏబిడ. దే. స. ఏ. (ఏ+బిడ్డ.) ఏపె.

ఏమఱిల్లు. దే.అ.క్రి. ఏమఱు, ప్రమాదపడు. "సీ. పదబంధశిథిలతపాటిల్లఁగానీక యేచందములయందు నేమఱిలక." కళా. ౧,ఆ. (ప్రే). ఏమఱించు. "చ. లవణాసురుమాతులుఁ డేమఱించితీ, వ్రతఁగొనిపోయెనాలవకరక్షశరాసనమ్ము భ వీధికిన్." జై. ౬, ఆ.)

ఏమఱు. దే. అ. క్రి. ఏమఱిల్లు. స. క్రి. "మంత్రగోపనము నేమఱుటయు." కళా. ౭, ఆ.

ఏమఱుచు. దే. ప్రే. ఏమఱఁజేయు.

ఏమఱుపాటు. ద్వ. వి. 1. అకస్మాత్తుగా. "గీ. అంతనొకనాఁడుపూఁదోఁటకాత్మగురుని, వెంటఁజనియందునట్లకావించినూతి, నీటిలోనీడఁజూడంగనెలఁతఁజూచె, విష్ణుచిత్తుఁడేమఱిపాటువెనుకఁగదిసి." పర. ౪, ఆ.—2. వంచనగా. "ఇట్లెగురుఁబోఁడులనేమఱిపాటుచంపినం, బేరును బెంపునుంగలదె." భో. ౫, ఆ.

ఏమి. దే. స. ఏ. ఏది. "ఏమికులంబునవాఁడొకో." విరా. ౧, ఆ.—అవ్య. ప్రశ్నమును దెలిపెడిని. (హల్లుపరమగునపుడును కడపటనుమివర్ణకమునకు వికల్పముగాలోపము. "శా. ఏలాయిందును నందుఁబాలెదవునీకేంబ్రాఁతియేవెన్నలున్, బాలున్బాలక." హరి. పూ, భా. ౫, ఆ. "క. శవముక్రియనుండెదిదే." భాగ. ౯, స్కం.) (రూ. ఏమీ.)

ఏమె. ద్వ.స.ఏ. (ఏ+అమ.) ఏపూజ్యురాలు.(చూ. అకె.)

ఏయది. దే. స. (ఏ+అది.) ఎది.

ఏయు. దే. స. క్రి. (బాణము) ప్రయోగించు."గీ.వలుదనారసంబువక్షంబుదూఱఁగ, నేయుటయును." భార. కర్ణ. ౨, ఆ.

ఏరండము. సం. వి. అ. పుం. ఆముదపుఁజెట్టు.

ఏరవకడ. దే. వి. డాసరడంగి, దేవతాళముకీ.

ఏరాది. దే.వి. (ఎరవు+అది.) ఒకదానిసంతతియైన గుఱ్ఱము. "ఎ, గీ. అచటనున్న యుత్తమాశ్వములకు నేరాదిలేఖర్షభనితురంగము." చంద్రా. ౧, ఆ.

ఏరాలు. దే. వి. (ఎరవు+ఆలు.) తోడికోడలు. "సీ. ఏరాలిపట్టిబిట్టెత్తిచెక్కిలినొవ్వఁగఁబచివాఁడేడ్చి వఁ గౌఁగిలించు." పాండు. 3, ఆ.

ఏరాళము. వై. వి. 1. అధికము; 2. అసంఖ్యము*. "క.ఓరాజవదనయచటన, నీరాజనమబ్జనాభునికి నీను న్నా, రెరాళముహరివల్లభలు." (ఏరాళము=ఏరాళముగాననియర్థము.)పాండు.౨, ఆ.(చూ. హేరాళము.)

ఏరు. దే. వి. 1. ఎద్దులను గట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాఁగలి; "నేఁడేరు మోపిననీకుఁజోళనరేంద్రు నానసుమీ." పర.౫,ఆ.—2.తలనొప్పి."హేహారసురోదఁదలయేరువోడమ." చంద్ర.

ఏరుగు. దే. అ. క్రి. విష్ఠించు. వి. విష్ఠ.

ఏరునేల. దే. వి. భూపరిమాణవిశేషము. "గీ. ఏరునేలకొలఁదినెడనెడవిడియుచు." భార. అశ్వ. 3, ఆ.

ఏరుపడు. ద్వ. అ. క్రి. 1. తేటపడు; 2. నిర్ణయింపఁబడు; 3. బయలుపడు; 4. రూపువడు; 5. వేఱుపడు; "ఎ, గీ. ఏర్తుపడినాల్గుపాఁజులైయొప్పు డెప్పు,డురుదురంబనుచున్న వానరులఁజూచి." రామా. ౯, ఆ.—6. సిద్ధపడు. (చూ. ఏర్పడు.)

ఏరుపాటు. ద్వ. వి. ఏర్పాటునకు మొదటిరూపము.

ఏరువాక. దే. వి. దుక్కియొక్కప్రారంభము.

ఏర్చు. దే. అ. క్రి. తలనొచ్చు. "గీ. తపముగావించువారిఁ, గనినఁదలయేర్చుఁగాదెయాఖండలునకు." పాండు. ౫, ఆ.—స. క్రి. 1. ఏర్పఱచు; "సీ. అఁకలిగొనునప్పుడబ్జనాళములలోనూటికొక్కటియేర్చినోటికొసఁగు." శుక. ౧, ఆ.—2. చక్కఁబఱచు; "క.కయ్యమునకాయితమై, మొనలేర్చివేగనిచటికిఁ, జనుదెమ్ము." భార. ఉద్యో.౪, ఆ.—3. దహించు. "గీ.ఇందయుండితి మేనిఁదానేర్చునగ్ని." భార.ఆది. ౯, ఆ.

ఏర్పడు. ద్వ. అ. క్రి. 1. తేటపడు; "అతనినేర్పడ నాకుఁజెప్పవలయు." భార. ద్రో. ౫, ఆ.—2. బయలుపడు; "వ. తనవంచనంబేర్పడకుండఁగృతప్రణాముండైతదాగమనప్రయోజనం బడిగిన." భార. అర. ౨, ఆ.—3. రూపగు; (దానికి అంగములేర్పడ్డవి.)—4. నిర్ణయింపఁబడు. (క్షత్రియుఁడు రాజుగా నేర్పడును.) 5. వేఱుపడు. "ఎ, గీ. ఇమ్మూడు నొకచోట మేళవించి, యుండునో కాక యేర్పడి యుండునొక్కొ." పాండు. ౧, ఆ. (ఏరుపడుయొక్కరూపాంతరము.) (ప్రే. ఏర్పరించు, ఏర్పఱచు. "మత్త. ఈ వికర్ణుఁడు బాలుఁడయ్యును నేర్పరించి యథావిధిజ్ఞ, దేవమంత్రియుఁబోలెధర్మువుఁదెల్పె." భార. సభా. ౨, ఆ.)

ఏర్పాటు. ద్వ. వి. 1. నిర్ణయము. ("వందిబృందముల కేర్పాటొప్పఁగా." పాంచా. ౧, ఆ.—2. నియమము; 3. వివరణము. "శా. ఎట్లెట్లూ వినమైతి మింకనొకమాటేర్పాటుగాఁజెప్పుమా." కాశీ. 2, ఆ.) (ఏరుపాటుయొక్కరూపాంతరము.)

ఏర్పు. దే. వి. మంట.

ఏఱు. దే. స. క్రి. క్రిందనుండువస్తువులనొకటొకటిగా ఎత్తు. "ఎ,గీ. తృణధాన్యములప్పు, మేతికొని నత్తురాఁకలితీఱకుండు." భార. అశ్వ. ౪, ఆ.—వి. నది.

ఏఱుజాజి. ద్వ. వి. ధాతకి‡.

ఏఱుపిడక. దే. వి. నేలఁబడి యెండి యేఱఁబడెడి పేడకడి, కరీషము. (దీనిని ఏఱునుగ్గులనియుఁ జెప్పుదురు.)

ఏఱుపుచ్చ. దే. వి. కలింగపత్రము‡.

ఏఱుమద్ది. దే. వి. నదీసర్జము‡.

ఏఱుమల్లియ.ద్వ.వి.వాసంతిక‡, (రూ. ఏఱుమల్లె.)

ఏఱువ. దే. వి. విలాతి, దేశము.

ఏఱుంగ. ద్వ. వి. గండీరము‡.

ఏఱువావిలి. దే. వి. సప్తల‡.

ఏల. ఉభ. దే. అవ్య. ఎందుకు, (రూ.) ఏలా. వై. వి. 1. ఒకయేఱు; (దీనినే ఏలేఱందురు. ఇది పీఠాపురముసమీపమునఁ బాఱునట్టిది.) 2. బ. శృంగారపుఁబాట*. "ఏలలుపాడుచు." అచ్చ.యు, కాం.—సం. ఆ. స్త్రీ. పేరేలకి‡.

ఏలకి. వై. వి. ఏల‡. (దీనిభేదము చిట్టేలకి.)

ఏలకికాయ.ద్వ.వి.1. భక్ష్యవిశేషము; "వ. ఇడ్డెనలు తేనెతొలలుబుడుకులు నేలకికాయలు." హంస. ౧, ఆ.—2. ఏలాఫలము.

ఏలపాటలు. ద్వ.వి.బ. బాలక్రీడావిశేషము."ఎ,గీ. ఏలపాటలుసరిచేసులీలకూఁతలు." వి, పు. 2, ఆ.

ఏలము, వేలము. హిం. వి. అమ్ముటలో నొకవిధము.

ఏలము. వై. వి. కల్లుగీచువాఁడు ఆతోఁపునందు వేసికొనెడు గుడిసె.

ఏలముపట్టు.ద్వ.వి.ఆలంబలనము. (చూ.నానగండ.)

ఏలాపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కారేలకి‡.

ఏలాము. వై. వి. ఏలముయొక్క రూపాంతరము.
ఏలావాలుకము. సం.వి.అ.న. నూఁగుదోసకాయ.(రూ.) ఏలవాలుకము.
ఏలి. దే. విశే. కృత్రిమము. "ఏలిమాట." భార. ఉద్యో. 3, ఆ. "ఏలిసింగము." చంద్రా. ౨, ఆ.
ఏలిక. దే. వి. 1. రాజు; 2. ఒడయఁడు.
ఏలికసాని. ద్వ. వి. దొరసాని, రాజ్ఞి.
ఏలిదము. దే. వి. చులుకఁదనము. "క. బాలుఁడనితలఁచిరిపుతో, నేలిదమునఁగలసియునికియిదికార్యమె." భార. ఆది. ౬, ఆ.—విశే. చులుకనిది. (చూ. ఎల్లిదము.)
ఏలినవాఁడు. దే. వి. ఏలిక, రాజు.
ఏలు. దే. స. క్రి. 1. పరిగ్రహించు; "క. అనిహర్షోత్కర్షంబున, మనమలరఁగఁబలికిమత్స్యమనుజాధిపుం, డనిలసుతునేలెనాతఁడు, తనమనమునమూఁడిల్లెఁదదవసరమునన్." భార. విరా. ౧,ఆ. "చ. ఇతనికులంబుఁబేరువినియేలఁదలంచిననేలుమేలునీ, కతిబలుఁడైనబంటుహృదయంబునరోషమువట్టితేనిప, ధ్యతకువిధింపనేలయితఁడాఁకకుఁబాత్రము." ఉ, హరి. ౫, ఆ.—2. పాలించు.
ఏలుకొను. దే. స. క్రి. ఏలు, పరిగ్రహించు.
ఏలుకోటి. మి.వి.ఏలుబడికిలోపడినజనము,ప్రకృతిజనము.
ఏలుబడి. దే. వి. ఏలుట, పాలనము.
ఏవ. దే. వి. రోఁత. "మున్నుగొంటినేవన్నదదండయొక్కమగవాఁడిడ." ఆము. ౧, ఆ. — విశే. రోఁతయైనది. (రూ. ఏవము. "సిగ్గేవంబేమియులేక." ఉ, హరి. 3, ఆ. "ఏవంబిచ్చరిత్రంబు." నిర్వ. ౬, ఆ.)
ఏవకాఁడు. దే. విశే. 1. రోఁతగలవాఁడు; 2. ఓర్వలేనితనముకలవాఁడు. "గీ. ఎదురుగాఁచిచెఱచునేవకాఁడగువాని, కంటెమేలుచూవెకాలయముఁడు." రా. యు, కాం.
ఏవగించు. దే. అ. క్రి. రోఁతపడు. "గీ. అన్యవర్ణుఁడుదీనుఁడీయనకఁగూఁతు, నెట్టులీనచ్చునిమదినేవగించి, యీఁడ." భార. అను. ౧, ఆ.—స. క్రి. 1. నిందించు; "గీ. ఔరమెచ్చితినోబాపనయ్యనిన్నుఁ, దిరుగకీమాటనీమదిఁదెరమునేయు, హీనకులుఁడనియితఁడునన్నేవగించి, పలికెనాయాత్మకదియంపములికియయ్యె." హరిశ్చ. ౪,ఆ.
2. విడుచు. "అరిగాఁబంచమమేవగించివనలాలవ్వేళహిందోళవై, ఖరినూపక్." వసు. ౧, ఆ.
ఏవపడు. ద్వ. అ. క్రి. రోఁతపడు. "గీ. కిల్బిషంబుగోళకన్యస్మాత్రములకేవపడుట." భార. అను.3,ఆ.
ఏవల. దే. వి. (ఏ+వలను.) ఏప్రక్క. (చూ. ఎవ్వల.)
ఏవాఁడు. దే. స. 1. ఏపురుషుఁడు; 2. ఎల్లవాఁడు. (చూ. ఎవ్వఁడు.)
ఏవురు. దే. స. ఏగురుయొక్క రూపాంతరము.
ఏషణి. సం. వి. ఈ. స్త్రీ. 1. వారాచాకృతియైనయగసాలెవానిత్రాసు; 2. పుంటికంటఁజొప్పించెడుశలాక.
ఏష్యము. సం. విశే. (అ. ఆ. అ.) కాఁగలది.
ఏస. దే. వి. విజృంభణము. (చూ. ఏసరేఁగు.) విశే. 1. గ్రామ్యము; "ఏసమాట."—2. వంకర. "వ. ఊసియేసగాఁదీసి తడవిండ్లనేసి క్రొవ్వునంగూసి డాసి." వసు. ౨, ఆ.
ఏసరు. దే. అ. క్రి. మీఱు. "ఆలపోతేసరరేఁగె." రుక్మాం. ౪, ఆ.
ఏసరేఁగు. దే. అ. క్రి. విజృంభించు. "గీ. ఇప్పుడమితాగ్రహంబుననేసరేఁగి, యిప్పుడమివేల్పుఁగోలమువారిందిరేశ, వెలియుగిలియంచునున్నారు." పర. ౨, ఆ.
ఏసి. దే. అవ్య. 1. వంతున. (రెండేసి,మూడేసి.మొ.) 2. కొలఁదిని దెలుపును. "ఇంతలేసిదొాలు."

ఐ.

ఐ. ఒకయక్షరము.
ఐంగుదము. సం. వి. అ. న. గారపండు.
ఐందవము. సం. విశే. (అ.ఈ.అ.) ఇందుసంబంధమైనది. (ఇందుఁడు=చంద్రుఁడు.)
ఐంద్రజాలికుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రజాలవిద్యనేర్చినవాఁడు.
ఐంద్రము. సం. వి. అ. పుం. 1. ఒకగ్రహయోగము; 2. మాలకాకి.
ఐంద్రియకము. సం. విశే. (అ.ఆ.అ.) చక్షురాదీంద్రియగోచరమైనది, ప్రత్యక్షము.
ఐకకంఠ్యము. సం.వి.అ.న. ఏకకంఠత్వము, ఒద్దిక.
ఐకమత్యము. సం. వి. అ. న. ఏకమతిత్వము, ఒద్దిక.
ఐకాగారికుఁడు. సం.వి.అ.పుం. చోరుఁడు, దొంగ.
ఐకాగ్ర్యుఁడు. సం. విశే. (అ.ఆ.అ.) ఏకతానుఁడు.
ఐక్యము. సం. వి. అ. న. ఏకీభావము, ఒరిమ.

ఐణము. సం. విణ. (అ.ఆ.అ.) ఏణముయొక్క చర్మము మొదలైనది. (ఏణము=ఇఱ్ఱి.)

ఐణేయము. సం. విణ. (అ.ఆ.అ.) ఏణియొక్క చర్మము మొదలైనది. (ఏణి=లేడి.)

ఐతి. దే. విణ. ఇల్ల, శక్యము. (అయితియొక్క రూపాంతరము.)

ఐతిహాసికుఁడు. సం. వి. అ. పుం. ఇతిహాసము తెలిసినవాఁడు. విణ. ఇతిహాససంబంధముగలవాఁడు.

ఐతిహ్యము. సం. అవ్య. పారంపర్యముచేనగు ఉపదేశము. (ఇది అకారాంతనపుంసకమనికొందఱు.)

ఐదు. దే. స. నాలుగునొకటి. (అయిదుయొక్క రూపాంతరము.)

ఐదుగురు. దే. స. (ఐదుఁకు మహన్మహత్యర్థకరూపము.) ఐదుమంది. (అయిదుగురుయొక్క రూపాంతరము.)

ఐదుపదిచేయు. దే. అ. క్రి. 1. నమస్కరించు; 2. ఓడిపోవు. "సుస్థిరభుజశక్తినైదుపదిచేయురుదత్తినెతక్క." (ఓడిపోవువారును చేతులుకూర్చిమ్రొక్కుదురు కనుక దీనికి ఓడిపోవుటయనునర్థము కలిగెను.) ఆము. ౨, ఆ. (అయిదుపదిచేయుయొక్క రూపాంతరము.)

ఐదుమోములవేల్పు. ద్వ. వి. శివుఁడు, పంచముఖుఁడు.

ఐదువ. ద్వ. వి. (ఐదు+వన్నెలుగలది.) మాంగల్యముగలస్త్రీ. (వన్నెయనఁగా ఇక్కడ సుమంగలియొక్క అలంకారము. ఐదనఁగా.—మంగళసూత్రము, పసుపు, కుంకుమము, గాజులు, చెవ్వాకు.) (అయిదువయొక్క రూపాంతరము.)

ఐదువరాలు. ద్వ. వి. (ఐదువ + ఆలు.) ఐదువ. (ఇక్కడ ఐదువశబ్దము విశేషణము. చూ. ఆలు.) (అయిదువరాలుయొక్క రూపాంతరము.)

ఐద్దాయులు. దే. వి. బ. (ఐదు+దాయులు.) వడ్లవాఁడు కమ్మరవాఁడు కంచరవాఁడు అగసాలెవాఁడు కాసెవాఁడు వీరిసనులు.

ఐన. దే. ద్ర. ముందుచెప్పఁబడినదానికి విరుద్ధమయినయర్థమును దెలుపును. "గీ. నీవుచతురమతివినీకునిక్కన్నియ, నప్పగింపనేలయైననాదు, హృదయమలరుదీనియెడఁగడునార్ద్రమై, యుండుఁగాన నఁజెప్పకుండరాదు." భార. విరా. ౧, ఆ. (ఇది ప్రత్యేకముగానిచ్చినప్పుడీయర్థము. మఱియొక పదముతోఁ జేరివచ్చినపుడు అనేకార్థములనిచ్చుచున్నది. "అలుకనైనఁ జెలిమినైన." ఇత్యాదిస్థలములయందు వికల్పమును దెలుపుచున్నది. "అక్కటయిల్లు వేఁడికొననైనను బోయెదవో." ఇత్యాదిస్థలములయందు మిక్కిలితక్కువను దెలుపుచున్నది. "ఇంకనైననన్ను నేలయాలింపవు." ఇత్యాదిస్థలములయందు సమయమగుటను దెలుపుచున్నది. ఇట్లు ఇంకను ఊహ్యంబులు.) (అయినయొక్క రూపాంతరము.)

ఐనిల్లు. దే. వి. నట్టిల్లు, అంతర్గృహము. (అయినిల్లుయొక్క రూపాంతరము.)

ఐపు. దే. వి. తప్పు, దోషము. (అయిపుయొక్క రూపాంతరము.)

ఐపోవు. దే. అ. క్రి. 1. వెచ్చమైతీఱు; (సంబారములన్ని అయిపోయినవి.)—2. ముగియు. (వాఁడు ఉద్యోగముచేసిఅయిపోయినది.) (అయిపోవుయొక్క రూపాంతరము.)

ఐమూల. దే. విణ. మూలవాటు. (ఆయిల్లు ఐమూలగానున్నది.) (అయిమూలయొక్క రూపాంతరము.)

ఐర. దే. వి. నేత్రరోగవిశేషము. "అక్షిరోగవిశేషమైరయనఁగ." ఆం. భా. ద్వి. మ. (అయిరయొక్క రూపాంతరము.)

ఐరకొను. దే. అ. క్రి. చక్కఁబడు. "క. భీషణావనమునవాయు, శ్లేషవిశేషమునఁగ్రుళ్లిచివుకకయచ్చోఁ, నీపద్రుజలేకమహాఘోషవ్యాపంబునకునైరకొనికాల్వచ్చెక్." పంచ. వేం. ౧, ఆ. (అయిరకొనుయొక్క రూపాంతరము.)

ఐరావణము. సం. వి. అ. పుం. ఇంద్రునియేనుఁగు, ఐరావతము.

ఐరావతము. సం. వి. అ. న. ఎంపులేనినిడుపాటియింద్రధనుస్సు. పుం. 1. ఇంద్రునియేనుఁగు; 2. ఒకానొకపాము; 3. మబ్బుమీఁదవచ్చెడిమబ్బు; (దీనిని రాజమేఘమందురు.) 4. నారదబ్బి; 5. నిమ్మి.

ఐరావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. మెఱుపు; 2. కోలమెఱుపు.

ఐరేని. దే. వి. ఏ. బచ్చెనపని చేసిన పెండ్లికుండలు. "సీ. ఐరేనిగొనివచ్చిరైదువల్ పాటలఁబాడుచు శుభవేళవేడుకలర." విజ. 3. ఆ. (అయిరేనియొక్క రూపాంతరము.)

ఐలబిలుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు, వైఁడిఱేఁడు.

ఐలారము. దే. వి. మూలికావిశేషము. (అయిలారముయొక్క రూపాంతరము.)

ఐశేయము. సం. వి. అ. న. నూఁగుదోసకీ.

ఐవచ్చు. దే. అ. క్రి. అచ్చివచ్చు. (అయివచ్చుయొక్క రూపాంతరము.)

ఐశ్వర్యము. సం. వి. అ. న. 1. అణిమాది; (అవి. ౮. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము.) 2. సంపద.

ఐహికము. సం. విణ. (అ.ఈ.అ.) ఇహలోకసంబంధమయినది.

ఒ.

ఒ. ఒకయక్షరము. దే. అవ్య. సందేహమును దెలుపును. "పద్మహితుఁడో హిమకరుఁడో శచీ. గృహమేధియో." భార. విరా. ౧, ఆ.

ఒంకియ. వై. వి. ఒంకె.

ఒంకె. వై. వి. పాగ మొదలైనవి తగిలించెడు చిలుకకొయ్య. (ఒంకియయొక్క రూపాంతరము.)

ఒంజిలి. దే. వి. దుఃఖము. విణ. దుఃఖముకలవాఁడు (లేక) దుఃఖముకలది. (చూ. ఒందిలి.)

ఒంటరము. దే. వి. విరోధము. "క. ఒంటమిలేనివి యొంటర, మింటరములు పలుకుటుచితమే" భార. ఉద్యో. ౪, ఆ.

ఒంటరి. ద్వ. వి. (ఒంటి+అరి.) అసహాయుఁడైనబంటు. "మ. పూవుఁదీఁ, గెగుడెం దానలరాచయొంటరికడుం గేరించుచుం జిమ్మినన్." య. ౫, ఆ.—విణ. ఏకాకి.

ఒంటరికాఁడు. ద్వ. వి. 1. పంది, ఏకచరము; "సీ. క్రమ్మియొంటరికానిదొమ్మినొంచు యశంబుబయటిపల్లెలుగూల్చుబల్మికల్మి." చంద్రా. ౧, ఆ.—2. అసహాయుఁడయినబంటు. "ఒంటరికాండ్రనేకసూ, కరములగుప్పదెప్పమనఁగాఁబడఁగ్రుమ్మిరి." ఉ. రా. ౭, ఆ.—విణ. ఏకాకి. (స్వార్థమున కాఁడు.)

ఒంటరిపాటు. ద్వ. వి. ఒంటి, ఏకాకిత్వము.

ఒంటరీఁడు. ద్వ. వి. (ఒంటరి+ఈఁడు.) అసహాయుఁడైనబంటు. "సీ. ఒంటరియొక్కటీఁడొంటరీఁడొంట్రింపునానేకభటునికి నామములగు." ఆం, భా. ద్వ. ష. (స్వార్థమున ఈఁడు.)

ఒంటి. వై. వి. ఏకాకిత్వము. "క. ఒంటిమెయినుండఁగాము, క్కంటికినాకచ్చపంబు గౌరుంబట్టం, గంటయరిది." భార. అను. ౧, ఆ.

ఒంటింపు. దే. వి. 1. అనుకూల్యము; 2. వీఁడు వీఁడీయీపని నిజేయవలయునని యేర్పఱచునేర్పాటు. (చూ. ఆరగింపు.)

ఒంటికంటిగాము. ద్వ. వి. ముక్కు, శుక్రుఁడు.

ఒంటికాఁడు. ద్వ. వి. పంది, ఏకచరము. విణ. 1. ప్రియురాలినెడఁబాసినవాఁడు, వియోగి; "సీ. అనురక్తిఁ జేయుచు నూతనసారసాటోపమొంటికాండ్రకుఁ బెంపులొసఁగునెచట." (హరిశ్చంద్రకథయందు పందులకనియు, నలకథయందు వియోగులకనియు అర్థము.) హరి. ౨, ఆ.—2. ఏకాకి.

ఒంటికొమ్ము వేలుపు. ద్వ. వి. వినాయకుఁడు, ఏకదంతుఁడు.

ఒంటిపాటు. వై. వి. ఏకాంతము. "ఒంటిపాటుచే కూడినది."

ఒంటిపోఁగు. ద్వ. వి. బలరాముఁడు, ఏకకుండలుఁడు. (చూ. వితావిత.)

ఒంటియ. వై. వి. ఒంటె, లొట్టిపిట.

ఒంటియడుగుఁగత్తెర. ద్వ. వి. మల్లబంధవిశేషము.

ఒంటు. దే. అ. క్రి. ఇముడు, అనుకూలించు. స. క్రి. చేరు. "గగడ కమలములంటుచుఁగలువలనొంటుచు." శశాం. ౨, ఆ.—వి. 1. గ్రామసమూహము; 2. బ. పురుషులకర్ణభూషణము.

ఒంటుకొను. దే. స. క్రి. చేరు. "ఎ.గీ. ఒంటిపాటు ననవ్వాలుఁగంటినంటె, యొంటుకొనఁజూచియోహోయయుక్తమనుచు."

ఒంటె. వై. వి. ఉష్ట్రము. (ఒంటియయొక్క రూపాంతరము.)

ఒంటెపులి. ద్వ. వి. మృగవిశేషము. (అప్ర.)

ఒంట్రింపు. ద్వ. వి. అసహాయుఁడైనబంటు, (చూ. ఒంటరీఁడు.)

ఒంట్లు. యు. దే. వి. బ. (ఒంటు+లు.) పురుషులకర్ణభూషణము. వై. అంకెలు.

ఒండు. వై. స. 1. అన్యము; 2. ఏ. ఏకము.

ఒండె. దే. ద్ర. 1. అటుకానిపక్షమున. "చ. అప్పురుషసింహులు భూరితపోధనుల్ మనం, బున గలుషించిరేనియుఁ దపోమహిమన్ మిము నిర్దహింతురొం, డెనతులితాస్త్రశక్తిని జడిందును మాడు దురాజనిందఱన్." భార. అర. ౫, ఆ. (మీఁద

ఏనిశబ్దముకదిసియుప్రయోగింపఁబడును. "గీ. అష్టమీవాసరంబునయందునొండె, నొండెనేని చతుర్దశినిండుభక్తిఁ, బూజగావించి యెవ్వఁడు భూమిసున్న, దుర్గ సేవింప దురితంబుతొలఁగునం డ్రు." భీ. ౬. ఆ.) 2. కాని. "సీ. సమకట్టి సైన్యంబుసైన్యంబుతో నొండెఁదొడరిమీయువ్వ రతోడనొండె, నిద్దఱతో నొండె నెక్కటియొ క్కనితో నొండెఁబోడిచెవదోర్బలమున." భార. సభా. ౧, ఆ.

ఒండేని. దే. అవ్య. (ఒండెన్+ఏని.) ఒండె. "మ. అనుషంగంబుననొండె నొండెను విహారాపేక్ష నొండేని ఘు, ర్మనిరాసంబుననొండెఁదీవ్రభయ సంత్రాసార్థమొండేనియ, న్యనియోగంబునసె న్వఁడేమునుఁగు గంగాంభఃప్రవాహంబునన్, జ నుఁడాతండుసుబుండరీకనయనాశాసించుపాపా ఘముల్." కాశీ. ౫, ఆ.

ఒండొండ. దే. అవ్య. (ఒండు+ఒండు+అ.) క్రమక్ర మముగా. "ఇప్పుడొండొండపొంగి కలయఁబా ఱుఁబయోధులుగ్రముగ." భార. అర. ౪, ఆ.

ఒందిక. దే. వి. ఒద్దిక. "సీ. కలశపాథోరాశి కన్య కారత్నంబు నొందికతోఁగూడి యున్నవాని." వి. పు. ౫, ఆ. (ఒద్దికయొక్క రూపాంతరము.)

ఒందిలి. దే. వి. దుఃఖము. విశ. దుఃఖముకలవాఁడు (లేక) దుఃఖముకలది. "వాఁడుధనహీనుఁడగుచు సంతాపమొంద విడుతురు బంధులవ్విధముననొం దిలియైచేయునదిలేక." భాగ. ౧౦. స్కం. ఉ.

ఒందు. దే. అ. క్రి. కలుగు. "పౌరచిత్తములకత్యా నందమొందంగ." భార. ఆది. ౮, ఆ.—స. క్రి. పొందు.

ఒక. వై. స. (వృత్తియందు ప్రత్యయములోపించిన రూపము.) 1. ఒక్క; 2. ఒకానొక. (ఒకించుక, ఒకింత ఇత్యాదులయందు ఇది యల్పార్థకమని యెఱుంగునది.)

ఒకఁడు. వై. స. 1. అన్యుఁడు; 2. ఏ. ఏకకుఁడు. (లేక) అన్యము; ఏకము.

ఒకట. వై. ద్ర. 1. ఏకకాలమున; (చూ. ఒక్కట.) 2. కూడ. (చూ. ఒక్కట.)

ఒకటి. వై. స. ఏ. 1. ఏకము; 2. అన్యము.

ఒకత. వై. స. ఏ. ఒకరితయొక్క రూపాంతరము.

ఒకతి. వై. స. ఏ. ఒకరితియొక్క రూపాంతరము.

ఒకతుక. వై. స. ఏ. (ఒకత+క.) (చూ.) ఒకరిత. (చూ. ఎవతుక.)

ఒకతె. వై. స. ఏ. ఒకరితెయొక్క రూపాంతరము.

ఒకరిత. వై. స. ఏ. (ఒకరి+త.) 1. ఏకస్త్రీ; 2. అ న్యస్త్రీ. (రూ.) ఒకర్త.

ఒకరితి. వై. స. ఏ. (ఒకరి+తి)——వై.——(రూ.) ఒకర్తి.

ఒకరితె. వై. స. ఏ. (ఒకరి+తె.)——వై.——(రూ.) ఒకర్తె.

ఒకరుఁడు. వై. స. (చూ.) ఒకఁడు.

ఒకరువ్వఁడు. వై. స.——వై.——

ఒకర్తు. వై. స. ఏ. (ఒకర్త+ఉ.) (చూ.) ఒకరిత.

ఒకర్తుక. వై. స. ఏ. (ఒకర్త+క.)——వై.——(చూ. ఎవతుక.)

ఒకానొక. వై. విశ. (వృత్తియందు ప్రత్యయము లోపించినరూపము.) ఉద్దేశింపఁబడని. (ఒకా నొకపురుషుఁడు, ఒకానొకస్త్రీ, ఒకానొకమృ గము. మొ.) (దీనిని ప్రత్యయముతో చేర్చి చెప్పిన పుడు మహదర్థమున ఒకానొకఁడనియు, మహ త్యర్థమున ఒకానొకతయనియు, అమహదర్థమున ఒకానొకటియనియు రూపములు.)

ఒకొ. దే. అవ్య. సందేహమును దెలుపును, (రూ.) ఒకో. "క. ఈమేలుప్రజకొనర్చిన, యామహి మకునెలవుగొంతియగ్రతనయుఁడో, భీముఁడొ కొతమ్ముకుఱ్ఱలొ, కోమటియెవ్వరొకొతలఁపుకొ లఁదికిమీఱెన్." భార. ద్రో. ౨, ఆ.

ఒకొఁడు. వై. స. (చూ.) ఒకఁడు. (చూ. ఒక్కొఁడు.)

ఒకొట. వై. ద్ర. (చూ.) ఒకట.

ఒకొటి. వై. స. ఏ. (చూ.) ఒకటి.

ఒకొత. వై. స. ఏ. ఒకొరితయొక్క రూపాంతరము.

ఒకొతి. వై. స. ఏ. ఒకొరితియొక్క రూపాంతరము.

ఒకొతుక. వై. స. ఏ. (ఒకొత+క.) (చూ.) ఒకరిత. (చూ. ఎవతుక.)

ఒకొతె. వై. స. ఏ. ఒకొరితెయొక్క రూపాంతరము.

ఒకొరిత. వై. స. ఏ. (ఒకొరి+త.) (చూ.) ఒకరిత, (రూ.) ఒకొర్త.

ఒకొరితి. వై. స. ఏ. (ఒకొరి+తి.)——వై.——(రూ.) ఒకొర్తి.

ఒకొరితె. వై. స. ఏ. (ఒకొరి+తె.)——వై.——(రూ.) ఒకొర్తె.

ఒకొరుఁడు. వై. స. (చూ.) ఒకఁడు.

ఒకోరువుఁడు. వై. స.——వై.——

ఒకోర్తు. వై. స. ఏ. (ఒకోర్త+ఉ.) (చూ. ఒకరిత.)

ఒకోర్తుక. వై. స. ఏ. (ఒకోర్తు+క.)——వై.—— (చూ. ఎవతుక.)

ఒక్క. వై. స. ఒకయొక్కరూపాంతరము. (చూ. ఒక.)

ఒక్కఁడు. వై. స. ఒకఁడుయొక్కరూపాంతరము.

ఒక్కట. వై. ద్ర. ఒకటయొక్కరూపాంతరము. (కూడ అనుటకు.—"అతనితోడనొక్కటఁబుట్టినునొకకన్యకృష్ణనా." భార. ఆది.౭.ఆ. "నలుం డుదమయంతి నాశ్వాసించుచునొక్కటఁజని." భార. ఆర. ౨, ఆ.)

ఒక్కటి. వై. స. ఏ. ఒకటియొక్కరూపాంతరము.

ఒక్కత. వై. స.ఏ.ఒక్కరితయొక్కరూపాంతరము.

ఒక్కతి. వై. స.ఏ.ఒక్కరితియొక్కరూపాంతరము.

ఒక్కతుక.వై.స.ఏ.ఒకతుకయొక్కరూపాంతరము.

ఒక్కతె.వై.స.ఏ ఒక్కరితెయొక్కరూపాంతరము.

ఒక్కప్రొద్దు. వై. వి. వ్రతాదులచేనియమముతోఁ జేయునట్టి యొక్కపూఁటభోజనము.

ఒక్కరిత. వై. స. ఏ. ఒకరితయొక్కరూపాంతరము. (రూ. ఒక్కర్త.)

ఒక్కరితి. వై. స. ఏ. ఒకరితియొక్కరూపాంతరము. (రూ. ఒక్కర్తి.)

ఒక్కరితె. వై.స.ఏ. ఒకరితెయొక్కరూపాంతరము. (రూ. ఒక్కర్తె.)

ఒక్కరుఁడు. వై. స.ఒకరుఁడుయొక్కరూపాంతరము.

ఒక్కరువుఁడు. వై.స. ఒకరువుఁడుయొక్కరూపాంతరము.

ఒక్కర్తు. వై. స. ఏ. ఒకర్తుయొక్కరూపాంతరము.

ఒక్కర్తుక. వై. స. ఏ. ఒకర్తుకయొక్కరూపాంతరము.

ఒక్కెఱ. వై. వి. ఉగ్రభావము*. చ. "వఱలఁగరాముఁ డంతననవద్యుఁడువచ్చిమహాప్రలాపియై, యఱచుచునున్నతల్లినిగృతాంతవశీకృతుఁడైన తండ్రి నెం, క్కెఱఁగనితీవ్రశోకపరిఖేదహతుండయి." భార. ఆర.3,ఆ.—విశే. ఉగ్రము. "క.వెఱచఱవనీరిలోనొ, క్కెఱగానొకమొసలిమాడ్కి కి నగోచరమై, పఱతెంచికుంభసంభవు, చిఱుదొడ వడిఁబట్టుకొనియెశిష్యులుబెదరన్." భార.ఆది. ౫, ఆ.

ఒక్కో. దే. అవ్య. ఒకో, (రూ. ఒక్కో.)

ఒక్కోఁడు. వై. స. ఒకోఁడుయొక్కరూపాంతరము."ప్రద్ధర.క్రూరేష్వాసంబులేదొక్కోఁడు." రాఘ. ౨, ఆ.

ఒక్కోట. వై. ద్ర. ఒకోటయొక్కరూపాంతరము. (చూ.) ఒకట. (ఏకకాలముననుటకు.—"క.ఇటఁబాండవకౌరవులొ, క్కోటనందఱుగురునను జ్ఞఁగొని." భార. ఆది. ౫, ఆ.)

ఒక్కోటి.వై.స.ఏ. ఒకోటియొక్కరూపాంతరము.

ఒక్కోత.వై.స.ఏ.ఒక్కోరితయొక్కరూపాంతరము.

ఒక్కోతి.వై.స.ఏ.ఒక్కోరితియొక్కరూపాంతరము.

ఒక్కోతుక. వై. స. ఏ. ఒకోతుకయొక్కరూపాంతరము.

ఒక్కోతె.వై.స.ఏ.ఒక్కోరితెయొక్కరూపాంతరము.

ఒక్కోరిత.వై.స.ఏ.ఒకోరితయొక్కరూపాంతరము. (రూ. ఒక్కోర్త.)

ఒక్కోరితి.వై.స.ఏ.ఒకోరితియొక్కరూపాంతరము. (రూ. ఒక్కోర్తి.)

ఒక్కోరితె.వై.స.ఏ.ఒకోరితెయొక్కరూపాంతరము. (రూ. ఒక్కోర్తె.)

ఒక్కోరుఁడు. వై. స. ఒకోరుఁడుయొక్కరూపాంతరము.

ఒక్కోరువుఁడు. వై. స. ఒకోరువుఁడుయొక్కరూపాంతరము.

ఒక్కోర్తు.వై.స.ఏ.ఒకోర్తుయొక్కరూపాంతరము.

ఒక్కోర్తుక. వై. స. ఏ. ఒకోర్తుకయొక్కరూపాంతరము.

ఒగరు. వై. వి. చక్కఁగాఁబండని దానిమ్మలోనగువానిరుచి, తువరము. (చూ. రసము.) "సీ. బిగికందకుండఁజేఁజిగురాకు గొనివచ్చియొగరెల్లఁబుచ్చితీపొసఁగకున్న." విక్ర. ౫, ఆ.

ఒగరుచే. వై. అ. క్రి. ఒగరగు. "సీ. నులివాడునాఁచువల్లులఁగొంతొగర్చఁ బాలసల్చుగాలి వేఁబోక నెఱిఁగి." ఆము. ౨, ఆ.

ఒగి. దే. ద్ర. క్రి. విశే. క్రమముగా. "ఉభయపక్షములవారి, నుద్ధరింతురండఱొగిఁబిండమిడినవారు." (ఇక్కడ ఒగిన్ అనఁగా విధిక్రమముగా ననియర్థము.) భార.ఆర.౨,ఆ. (ఇట్లక్కడక్కడ సందర్భానుసారముగా అర్థము తెలుఁగునది.)

ఒగిదిగ. దే.వి. జేడబిల్ల. "సీ.కన్నెగేదఁగిరేకునున్న గిలుగఁ జిఱిఁయొగిదిగగాఁబెట్టెనొక్క చెలికి." చమ. ౧, ఆ. (దీనికి ప్రయోగాంతరము మృగ్యము.)

ఒగుడు. దే. వి. జొన్నలోనగువానియొండినయాకు.

ఒగుడుకఱచు. దే. అ. క్రి. కృశించు.

ఒగ్గము. దే. వి. (చూ.) అపపాతము. "క. ఒగ్గములు త్రవ్వి పడుమని, యొగ్గెడు పెనుఁదెరల వలల ను గ్రమృగములన్, దగ్గఱినఁజంపు వేడుక, వెగ్గల మైచిత్తమంగు నేఁటాడింపన్." భాగ. ౧, స్కం.

ఒగ్గు. దే. అ. క్రి. మొనయు. "ఉ. ఏయుక్కును లేక యిట్టిపనికొగ్గునెయంచొక కొందఱాడఁగన్." పాంచా. ౨, ఆ.—స. క్రి. 1. (వల) పఱచు, ఒడ్డు; (చూ. ఒగ్గము.) 2. చాఁచు. "ఎ, గీ. ఆనెలంత మెడకునడ్డంబుగా మెడ, యొగ్గెవృద్ధసతియనూన కృపను." కళా. 3, ఆ.

ఒగ్గుబల్ల. దే. వి. తఃమెచపట్టెడు కొయ్యకాధారమైనబల్ల.

ఒచ్చెము. దే. వి. 1. కొఱఁత, న్యూనత; "గీ. అధ్వరారంభమింతొప్పునయ్యదక్షు, శివునిఁదోడ్తెనియొక్కయొచ్చెంబకాని." కాశీ. ౭, ఆ.—2. అవమానము. "చ. మానినికిందనుఁదానకాచికో, లొదవినదానఁజేసి సభనొచ్చెముదక్కినఁ బొందునందనుల్, బ్రదికిరిగాక." భార. ఉద్యో. ౧, ఆ.

ఒచ్చెల. దే. అవ్య. ఓ చెల్లయొక్కరూపాంతరము. "ఒచ్చెలనిన్నుఁజూచి వగనొందెదుఁజిత్తము." భో. ౫, ఆ. (రూ. ఒచ్చెల్ల. "క. అచ్చుగఁబ్రయాగలోపల, విచ్చలవిడిఁదనదు మేనువిడిచినమనుజుం, డొచ్చెల్లయేమిచెప్పుదుఁ, జెచ్చెరఁగను నిష్టకామ్యసిద్ధిధరిత్రిన్." భో. ౧, ఆ.)

ఒజ్జ. వై. వి. 1. ఉపాధ్యాయుఁడు; "క. ఎఱుసనుదాత్త ప్రముఖ, స్వరములఁ కను బొమ్మసంజ్ఞజాఅకయుండన్, బొరిఁబొరిఁగఅపుచువటువుల, నురుధృతిఁ జదివించుచున్న యొజ్జయుఁగడఁకన్." పర. ౨, ఆ.—2. పురోహితుఁడు*; "సీ. రాజునొజ్జలమంత్రరక్షాబలంబునరాఁ బొందుగాదయ్యెరాక్షసునకు." నై. ౪, ఆ.—3. యాజకుఁడు*. "గీ. భక్ష్యభోజ్యలేహ్యపానీయములమీఁద, సదములోని విప్రజనులమీఁద, వెగడుపడఁగఁబాఱివెఱపింత మొజ్జలు, తత్ప్రయోగవిఘ్నులుడిప్పిపఱవ." భార. ఆది. ౨, ఆ.

ఒజ్జతనము. వై. వి. ఒజ్జఁదనము, ఉపాధ్యాయత్వము.

ఒజ్జబంతి. వై. వి. ఉపాధ్యాయుఁడు చూపినపద్ధతి, మేలుబంతి. "సీ. తనకులాచారవర్తన వైష్ణవాచార పర్యాయములకొజ్జబంతియనఁగ." పాండు. ౧, ఆ.

ఒజ్జసాని. వై. వి. ఉపాధ్యాయునిభార్య. "ద్వి. కపటమేర్పడఁగనొఁగాకనిపోయి, చపలాత్ముఁడా యొజ్జసానికిట్లనియె." హరిశ్చ. ౨, భా.

ఒట్టు. దే. అ. క్రి. కలుగు. "ఉ. అట్టినృపాలకీటములనాజినెదుర్పఁగలేనివానియు, ట్లొట్టినభీతిమైనిటుపయోధిశరణ్యుఁడవైతివి." భాగ. ౧౦, స్కం. ఉ.—స. క్రి. 1. ఉంచు; "ఉ. ఇట్టిదిక్రూరకృత్యమని యించుకకొంకక లక్కయింటఁజిచ్చొట్టితి." భార. శల్య. ౨, ఆ.—2. రగుల్చు. "ఒట్టినమంటవోలెఁగడునుగ్రతఁబేర్చిన." నిర్వ. ౪, ఆ. "క. పట్టుదురుకొఱవులనువడిఁ, బెట్టుదురసిపుత్త్రికలను బెనుమంటలయం, దొట్టుదురొడళ్లు సలియన్, మట్టుదురప్పాపచిత్తు మత్తుంబెలుచన్." (ఇక్కడ ఒట్టుటయనఁగా కాల్చుటయని యర్థము.) భాగ. 3, స్కం.—వి. శపథము.

ఒడఁగూడు. దే. అ. క్రి. 1. సిద్ధించు; 2. చేరు. "క. అనువసగావున నేఁడ, క్కమలజుఁగొలువఁగ మహర్షిగణములుఁబిత్రు సం, ఘములును బోదురు బ్రహ్మాం, డమునంగలవారలందొడంగూడంగాన్." భార. ఆది. ౫, ఆ. (ప్రే. ఒడఁగూర్చు.)

ఒడఁబడిక. ద్వ. వి. 1. సమ్మతి; "ఎ, గీ. ఒడఁబడికగానఁబడనీక యొడలునులియు, నెపముమైఁగొఁగిటికెనుర్చునీరజాక్షి, యుపమయును భూమిపల్లభునల్లునకుఁ గ్రొత్తచవిగొల్పెమఱివేఱ కొన్నినాళ్లు." కవిక. 3, ఆ.—2. సమ్మతించి వ్రాసి యిచ్చిన వ్రాఁత.

ఒడఁబడు. ద్వ. అ. క్రి. 1. సమ్మతించు; 2. అనుకూలించు; "చ. కడుఁజనువాఁడునైపురుషకారియుదక్షుఁడునైనమంత్రిపెం, పడరఁగరాజపుత్త్రుల మహాధనవంతులఁ జేసివారితో, నొడఁబడిపక్షమేర్పడఁగనుండఁడుగా." భార. సభా. ౧, ఆ.—3. సంతోషించు. "సమున్నతపీఠమ్మునసుంచియథావిధిపూజలొడంబడఁజేసి." భార. ఆది. ౮, ఆ. (ప్రే. ఒడఁబఱచు.)

ఒడఁబాటు. ద్వ. వి. సమ్మతి. విణ. సమ్మతము. "క. అప్పరయముఁడిప్పలుకుల, కొప్పితిమీప్రతిమలోన నొకచిటికెనవ్రేల్, తప్పకయుండఁగనిప్పుడ, యొప్పించెదనొప్పఁజెప్పుమొడఁబాటనియెన్." (ఇక్కడ ఒడఁబాటనఁగా ఒడఁబడ్డద్రవ్యమని తెలియవలెను.) పర. ౫, ఆ.

ఒడగోలుకొను. దే. స. క్రి. అడగోలుకొనుయొక్క రూపాంతరము. "వ. మనుష్యుండుపుట్టినకోలెని దుమలంబడిగడించినయొడమి పుడమిఁ డలిగి గడియతడవులోన నొడగోలుకొనశక్తుండగునట్లు గృహాగతుండగునతిథి తిరస్కృతుండై యతని పూర్వార్జిత సుకృతంబులన్నియు నపహరింపం జాలు." భో. 3, ఆ. (ఇక్కడ అడగోలుకొన ననియే యుండవచ్చును. అయినను ప్రతులయం దిట్లు ఒకారాదిగాఁ గానఁబడుచున్నది.)

ఒడపి. దే. వి. గండి, రంధ్రము. "క. జాలుజాలుకని నెత్తురు వెలి, కులుకుచు రొదసేయ నజీతియొడపి నెయూర్చుల్, పలువమిడీగ్రుడ్ల వడఁకుచుఁ, గొ లప్రాణముతోడఁ దన్నుకొను నమ్మొదవుల్." ఆము. ౨, ఆ.

ఒడమి. దే. వి. ధనము. "వ. మాతరుండు కఠోరవచ నంబులాడినఁ బింగళుండంగలార్చిన దండుఁడు దండించినం జక్కంబడమిఁ దనయొడమిఁ దానడి మి కడిమి నిజంబుగా రవి గారవించి." ఉ, హరి. ౬,ఆ. (దీనిని ఏదంతముగా వాడెదరుగాని ప్రతు లయందిది యికారాంతముగానే కానఁబడియొడి. ప్రయోగశైలినిజూడ నిట్లుండుటే యుక్తమని తోఁచుచున్నది. చూ. ఒడగోలుకొను.)

ఒడయఁడు. దే. వి. మగఁడు. "అడిగియాతండొడ యఁడగుమాన్యపాత్రజకని." భో. 3, ఆ.—విశ. స్వామి.

ఒడయుఁడు. దే. వి. మగఁడు. "గీ. యువతిమండ లములకొడయుఁడవుగమ్ము." జై. ౫, ఆ.—విశ. స్వామి.

ఒడయురాలు. దే. విశ. (ఒడయుఁడు+ఆలు.) స్వా మిని.

ఒడలిచేఁపొడయఁడు. దే. వి. ఇంద్రుఁడు. అచ్చ. కిష్కిం, కాం.

ఒడలు. దే. వి. మే, మేను, దేహము.

ఒడి. దే. వి. 1. తొడపైభాగము, ఉత్సంగము; 2. ఒడుపు; "ఒడిదప్పినపాముఁబోలెనుండఁగ." ఉ. హరి. 3, ఆ.—౩. పశుయోని.

ఒడిఁబ్రాలు. దే.వి. బ. గర్భాధానాదికాలములయం దు స్త్రీలకు ఒడియందుఁబోసెడు బియ్యము.

ఒడికట్టు. దే. అ. క్రి. కడఁగు, యత్నించు. "లో కనిందకొడిగట్టితివి." రామా. ౫, ఆ.—వి. ఒడ్డా ణము.

ఒడికము. దే. వి. ఉపాయము. "చ. ఒడికముతోఁ బ్రయత్నమున నెక్కుమహాశిలఁ గొండమీఁది కిల్, గడపఁగ భారమచ్చటిది గ్రక్కున భూమికి డిగ్గఁద్రోవఁగాఁ, గడు సుకరంబ." పంచ. నా. ౧, ఆ.—విశ. 1. మనోజ్ఞము; "కుడిచినపిమ్మ టం గుసుమకోమలి విస్తృతసంస్తరంబుగా, నొడి కపుశయ్యచేసి." భార. అర. ౫, ఆ.—2. యుక్త ము. "తంత్రులొక్కవరుసనీటిమెట్టులొడికం బుగనొత్తి." ఉ, రా. ౬,ఆ.

ఒడికారము. దే. వి. ఉద్రేకము. "రగడ. కారనకే యొడికారవుఁగింకను." య. ౪, ఆ. (ఇదియిం కను విచార్యము.)

ఒడిత్రాడు. దే. వి. వేఁటాడుటకు తగిన సాధన విశే షము. కాశి. 3. ఆ. (చూ. తీవుఁద్రాడు.)

ఒడిదామర. ద్వ. వి. (ఒడి+తామర.)వృక్షవిశేషము.

ఒడిదారము. దే. వి. స్త్రీలమొలనూలు. "ద్వి. మొన సిసాన్నాటంకములయొడిదార, మునకుఁగాఁదగ దెయమ్ముద్దియఁజీర." భాగ. ౧౦, స్కం.

ఒడిపిలి. దే. వి. ఆహారవిశేషము. (అప్ర.)

ఒడియు. దే. అ. క్రి. కొంచెముపైకెగురు. "ఎ, గీ. ఒడిసి తలపట్టితిగిచి మహోగ్రవృత్తిఁ, గొంకు కొసరించుకయులేకకూలఁద్రోచె." భార. విరా. ౨, ఆ. "ఎ, గీ. పడకతేఁడువానిముఁదలయొడి సితిగిచి, పుడమిఁబడఁద్రోచిబలిమినుక్కడఁగఁ బట్టి." జై. 3, ఆ.—స. క్రి. తిగియు, ఆకర్షించు. "సీ. అపవర్గఫలసిద్ధిహదనైనఁజేపట్టుకైవడిబహు ఫలోత్కరములొడిసి." పాండు. ౨, ఆ.

ఒడిసియ. దే. వి. ఒడిసెగడ్డ.

ఒడిసె. దే. వి. ఒడిసియయొక్కరూపాంతరము.

ఒడిసెల. ద్వ. వి తాలువిసరవేయుటకై యేర్పఱుపఁ బడిన యొకవిధపుత్రాడు, క్షేపణి. "ఒనరుడం చనముల నొడిసెలలను జాలంగనెందునుసవరిం చుట." హరి. ఉ. ౨, ఆ.

ఒడిసెలకాఁడు. ద్వ. వి. ఒడిసెలవేయువాఁడు. "ఒడి సెలకాండ్రను నొడ్డుఁడెందు." హరి. ఉ. ౧, ఆ.

ఒడుచు. దే. ప్రే. ఓడించు. "పారిజాతేఁబుఁగొను నెడఁదొడరిన్మత్రభేదినొడిచితి."హరి.ఉ.౮,ఆ.

ఒడుదొడుకు. దే. వి. 1. సమముకామి, వైషమ్యము; "క. తరుణీమణిజఘనమునకు, దొరగాక తృణం బుఁబూనితుదిలేకవసుఁ, ధరయొడుదొడుకులఁ బడుమహి, ధరములుచట్టువడితావుతెరలకయుం

డుఁ." రసి. ౨, ఆ.—2. సంకటము. "వ. అడ వికడకొత్తికొనిసడచియొడుదొడుకగుడు."స్వా. ర, ఆ.—విశ. సమముకానిది, విషమము.

ఒడుపు. దే. వి. 1. లక్ష్యముపెట్టిదాఁటినదాఁటు; "ద్వి. ఒడుపుదప్పినయట్టియురగంబుఁబోలె." హరిశ్చ. ౧, ఆ.—2. పూనిక; "వ. పెద్దయుం బ్రొద్దునకు నతండు దైవాధీన్యంబునం జైతన్యంబునొందిక్రమ్మఱ నాతోఁ బరిచర్య సేయందలంచిన నప్పుడ య్యొడుపుదప్పింపమెందు నెరవు దొరక మిందాన ట్లొడంబడి యెడపల్కినవిధంబునుఁ జెప్పి." భో. ర, ఆ.—3. లాభము.

ఒడ్డగ. దే. వి. రెండిట్టికొమ్ములు జతచేసియేర్పఱిచిన ఆయుధవిశేషము.

ఒడ్డగిల్లు. దే. అ. క్రి. 1. ఒఱగు; "క. నావుడువిభీషణుండో, హెూవీరాలాపములనె యోడించి తిరే, పైవచ్చినబలవంతుల, నావనధియునొడ్డగిల్లినట్లనెయుండెఁ. క.మీ రేలపంచవలయును." రామా. ౭, ఆ.—2. అతిశయించు; "క. అపుడ, ప్పలభుక్కులకన్యవన్యఫలభుక్కులకుఁ, గలన య్యొనందుఁబైకొని, గెలుపునఁగపివీరులొడ్డగిల దొరకొనిరఁ." రామా. ౬, ఆ.—3. చిప్పిల్లు, ఉప్పొంగు. "క. బిడ్డఁడు మ్రొక్కినఁదల్లులు, జడ్డన నఁకములను నిచిచన్నులతుదిఁబొ, లొడ్డగిలఁ బ్రేమభరమున, జడ్డుపడందడిపిరక్షీజలములననఘా." భాగ. ౧, స్కం.

ఒడ్డగెడవు. దే. వి. ఒకప్రక్కక్రిందకొఱగిమఱియొకప్రక్కపైకిలేచుట, వాటుపడుట. "గీ. కెడ సెహయములొడ్డగెడపయ్యెరథములు." భార. భీష్మ. ౨, ఆ. "క. మునుహరిగౌరీపరిణయ, మునకఖిలామరులుసంయములుఁగూడిన వ్రే, గునను త్తరభూస్థలిగ్రుం, గెనుదక్షిణభూమియొడ్డగెడ వైయుండఁ." పర. ౧. ఆ.

ఒడ్డనము. యు. దే. వి. 1. పందెము; "గీ. వాహనంబులుసారెలువాఁడిశరము, లూర్జితాక్షము లసువులునొడ్డనములు. గాఁగఁబోరెడునీద్యూతకర్మమందు, నెసఁగజయమునునపజయమెవ్వఁడెఱుఁగు." భాగ. ౬, స్కం.—2. వ్యూహము. "క. అపురూపములగుమాటొ, డ్డనములు ప్రస్ఫురితములు దృఢంబులుఁగాఁడీఁ, ర్భినఁగాక తెఱంగగునే, యనిమొనలేర్పఱిచె." భార. భీష్మ. ౨, ఆ.—వై. 1. బెత్తములోనగువానిచేతఁజేయఁబడినకేడెము; "చ. పలకలునొడ్డనంబులును బారణసేయఁగఁగత్తికొంతముల్, బలుసబళంబులుఁ వెనుకఁబన్నఁగ." ఉ. హరి. ౬, ఆ.—2. కేడెము*. "చ. అనువు ననద్భుతంబులగు నాక్రమణంబుల వానినెల్లనె, డ్డనముననాఁగియాఁగినుద్ధృఢంబగు ఖడ్గముచేతఁ గొన్ని తుత్తునియలుసేయుచుఁ గినిసి దుర్దమతీవ్రచపేటమైకడం, గినహరిలీలఁ గూల్పఁ దొడఁగెఁ గరిసన్నిభదైత్యపఙ్క్తులఁ." హరి. ఉ. ౭, ఆ.

ఒడ్డాణము. వై. వి. 1. యోగపట్టె*; "సీ. ఐణేయమైనయొడ్డాణంబులపణిచేనక్కళించినపొట్ట మక్కళించి." స్వా. ౧, ఆ.—2. స్త్రీలునడుమున బిగికైధరించుకొనెడు బంగారులోనగువానిపట్టెడ*. "సీ. మొలనూలునొడ్డాణము నునేవళంబుఁ బుంజాలదండయు బన్నసరము మొగపుఁ, దీఁగయు." కళా. ౭, ఆ.

ఒడ్డాది. వై. వి. ఓఢ్రదేశము.

ఒడ్డారము. దే. వి. 1. ద్వేషము; "వ. మనకునక్కచెలియలిబిడ్డలకు నొడ్డారంబులేమిటికి నేకకార్యపరత్వంబున నడ్డంబులేక బ్రదుకుదము. తొల్లియ న్యోన్యవిరోధంబులనలంగితిమి." భాగ. ౧, స్కం.—2. మాఱొడ్డుట, ప్రతిఘటించుట. "వ. చుఱుకుమినుకు లెని కొడుకుకడకుం జనిభయారసంబులొలుకంబలుకులు పలికినంగనలేవినకరాక యొడ్డారంబులొడ్డ నేని." రామా. ౬, ఆ.

ఒడ్డారించు. దే. అ. క్రి. 1. ద్వేషించు; "ద్వి. ఎదిరయొడ్డారింపనెవ్వరివశము." హరిశ్చ. ౧, ఆ.—2. మాఱొడ్డు. "క. ఒడ్డారించివిషంబున, కడ్డము చనుదెంచికావనధిపులుఁ లేమిఁ." భాగ. ౮, స్కం.

ఒడ్డిమి. దే. వి. ఒడ్డు, పందెము. "వ. ఆశకునియాడి యుధిష్ఠిరుండొడ్డిన యొడ్డిమియెల్లగెలుచుచు వచ్చె." భార. ఉద్యో. ౧, ఆ.

ఒడ్డియ. వై. వి. ఒడ్డెవాఁడు.

ఒడ్డీఁడు. వై. వి. 1. ఓఢ్రదేశపురాజు; 2. ఉడ్డీనగతిగలపావురాయి*. "సీ. ఘనమైనకండక్రొవ్వునఁ బొఱితెంచినయొడ్డీని పెనులావులాడఁదన్ని." (ఇక్కడ శ్లేష.) జై. ౧, ఆ.

ఒడ్డు. యు. దే. స. క్రి. 1. పందెమిడు; "వివిధవస్తువాహననివహంబులొడ్డి." భార. ఆర. ౨, ఆ.—2. (వల) పఱచు, ఒగ్గు; "గీ. దాయలొడ్డినమాయజూదంపుటురులఁబడి." భార. విరా. ౨, ఆ.—3. చాఁచు; "గీ. అనినవనాతఁడుభయమందియా

త్తఁగోన, నోరులయూగికిఁ కటచేయొడ్డకుండు, నట్టివానికివలసనే యనుచుఁగరము, సాఁచెనవ్వి ప్రుదెసకునిశ్చయముతోడ." భార. శాం. ౪, ఆ.—4. మోహరించు; "గీ. ఇత్తెఱంగు, పాడి గాఁగఁబూనిపలుకంగఁజెవియొడ్డి. యాదరించు వారినందుఁగాక." భార. ఉద్యో. ౧, ఆ.—5. అడ్డగించు; "దుర్మదక్రీడఁ జరించు రాజు హారకే శవులొడ్డఁగావ." భాగ. ౧, స్కం.—6. దాఁటు. "వేగవత్త్రొడ్డియల్లన వెడలి." భార. శాం. 3, ఆ.—వి. 1. తీరము; 2. పందెము; "వ. తనకొడుకు నకోచనుండునంగిర సుండనువిప్రుకొడుకుసుధ న్వుండునుడమతమప్రాణంబులొడ్డు గానొడ్డి." భార. ఉద్యో. ౨, ఆ.—3. వ్యూహము; "పేరు క్కునఁగ్రొంచచండనుగు నొడ్డుగలంగఁగఁజేసి." భార. భీష్మ. ౨, ఆ.—4. పూనిక; "మ. ఒక్కయొడ్డున బాష్పంబుపూరంబులుప్పతిలె బోటుంబాటుగా సెంతయుఁ." స్వా. 3, ఆ.—5. అడ్డపాటు. "క. బిడ్డనిఁగరములఁబొమ్మున, నడ్డంబుగఁబట్టిపడములల్లన నిడుచుఁ, నడ్డఁగావలివారల, యొడ్డుగడచి ఫుంటి సాలయొయ్యన వెడలెఁ." భాగ. ౧౦. స్కం. పూ.—విశే. 1. స్థూలము;(వాఁడొడ్డుపాడుగు గాఁబెరిగినాఁడు.)—2. పెద్ద; "ఒడ్డోలగము."—3. అధికము; "ఒడ్డుగానిట్టూర్పులొలయఁబొగులు." స్వా. 3, ఆ.—4. విశాలము. "వ. పయోధకన్న బిడ్డలుంబోనియొడ్డుచెఱువుల చేతను." భీ. ౧, ఆ.—వై. స. అన్యుఁడు. "ఏమునఁగినట్టిస్వత్తులు చెప్పనే. ఒత్తొరవొడ్డులవల నంబుట్టదుగదా." భార. ఉద్యో. ౧. ఆ.—ఏ. ఏకవుఁడు.

ఒడ్డె. వై. వి. ఒడ్డియయొక్క రూపాంతరము.

ఒడ్డొలుకము. దే. విశే. (ఒడ్డు+ఒలుకము.) ఎగుడుదిగుడైనది. (భూమి.)

ఒత్తగిల్లు. దే. అ. క్రి. 1. ప్రక్కకొఱగు; "గీ. ఒత్తగిలియుండ" కళక. ౪, ఆ.—2. ఒఱగు; "చ. చెలి భుజపీఠినొత్తగిలఁ జిక్కనుగువ్వచువాలుఁగన్నుఁ గ్రేవ వలపుడధార చేరనొక వారవిలాసినినూచెరా సుతుఁ." స్వా. ౫, ఆ.—3. అంటుకొను. "సీ. ఘ్రాణంబునీచమైకన్నులు వెల్లనై యుదరంబువీఁపుతోనొత్తగిల్ల." కాశీ. ౬, ఆ.

ఒత్తడము. దే. వి. ఒత్తుట. విశే. తఱుచు.

ఒత్తడి. దే వి. 1. రాపు, సమ్మర్దము; "ఒండొరులరొమ్ము త్తడింబొడిపొడియై." స్వా. ౫, ఆ.—2. తఱుచుఁదనము; "సీ. ఒడికంపుసరిగయొత్తడిసరంబు నమించునిసిమిక క్లిపుఁగెంపుమేలివాగె." చంద్రా. ౨, ఆ.—3. బాధ. (అనికొండలు.)

ఒత్తరము. దే. వి. ముమ్మరము, ఉద్రేకము. (చూ. ఉత్తరము.

ఒత్తరించు. వై. స. క్రి. 1. మించు*; "సీ. వితతవీరాగ్రహావేశాతిదర్పిత చిత్తులైయొండొరు నొత్తరించు, నుగ్రమహాహద్ధతి." భార. శల్య. ౨, ఆ.—2. ఆక్రమించు*. "గీ. యువమనోజాంగలక్షేత్ర మొత్తరించి, గరుసువడగున్నమదనలాంగలికుహలము, కామినీమణిమురుక్కు." పాండు. 3, ఆ.

ఒత్తియాడు. దే. స. క్రి. (ఒత్తి+ఆడు.) ఒత్తు. (చూ. లంగగొను, ఊఁగాడు.)

ఒత్తిలి. దే. అవ్య. 1. గట్టిగా; "ఉ. చిత్తజరాజ్యసంపదయశేషముగైకొని సౌఖ్యమందఁగా, నుత్తులు దారవాఁ బురవనోపవనంబులుచొచ్చియిచ్చఁబూ, గుత్తులవ్రాలి తేనియలు మత్తుకబంటిగఁగ్రోలిలీలమై, నొత్తిలిమ్రోయుచింపుడళులొత్తుచునుండుమదాళిదంపతుల్." విక్ర. ౧, ఆ.—2. పట్టుగా. "క. ఏనిదియంతయు నెఱుఁగుదుఁ, గానవృధాశోకవహ్నిఁగాలమికిని నీ, మానసము నఁగృపకలిమికిఁ, గానొత్తిలిదేవగుహ్యగతియుఁ దెలిపితిఁ." భార. స్త్రీ. ౧, ఆ.

ఒత్తిల్లు. దే. అ. క్రి. ప్రక్కకొఱగు, ఒత్తగిల్లు. (రూ. ఒత్తిలు. "ఒత్తిలిరత్తపైకొనుచు.")

ఒత్తు. దే. అ. క్రి. 1. పాదుచుకొను; "ఎ, గీ. కటికినేలఁగడ్డలొత్తనిద్రపోయెడునయ్యొ." భార. ఆది. ౬, ఆ.—2. ఒఱగు; "చ. గరువునకొత్తఁజెంగలువకచ్చుఘటించినమాళిఁజుట్టెఁజెం, దరికతెఱుగునంబసిఁడిఱేఁగులునించినజిల్గువాగ." స్వా. ౫, ఆ.—3. ఘనమగు. "ఉ. ఉల్లము వక్కలైకలఁగనొత్తినమూర్ఛవహించిధారణిఁ, ద్రెళ్లిన." జై. ౭, ఆ. (చిగురొత్తు ఇత్యాదులయందలి ఒత్తు ఇంతమక్కవంటిదని తెలియనగు.)—స. క్రి. 1. అదుము; "రథ ముద్దండాగ్రతుండంబునం బట్టుం గ్రిందికినొత్తునెత్తు." రా. అర. ౨, ఆ.—2. (కాళ్లు) పిసుకు; "గీ. కుడుపునిద్రయువర్జించియడుగులొత్తు, చుండిరి." భార. అను. ౨, ఆ.—3. (శంఖమును) ఊదు; "చ. పిడుగులపిండుబిట్టు

లియుపెల్లునఁబార్థుఁడు శంఖమొత్తినన్." భార. విరా. ౪, ఆ.—4. బలాత్కరించు; "ఇమ్మెయిన న్నునొత్తియడిగిన." భార. ఉద్యో. ౨, ఆ.—5. (పంట) నొక్కు; "మోవిదంతశిఖనొత్తె." కళా. ౧, ఆ.—6. తుడుచు; "క. అశ్రులుమఱి, యనుక్రమ్మంగరతలమున నొత్తుచుఁజూచున్." భార. మౌ. ౧, ఆ.—7. త్రోయు; "చ. ఒదవెడి జవ్వనంబు వెలికొత్తఁగఁబయ్యెదసిగ్గుఁగూడిబి, ట్టదుమఁగ." ఆము. ౫, ఆ.—8. చేర్చు; "క. అత్తఱి గంధర్వవిభుం, డత్తామరసాక్షివదనమక్కునఁగృపతో, నొత్తి." స్వా. 3, ఆ.—9. తీర్చు; "వ. తమ్మెఱుఁగనిదుష్టాత్ములనడుమంగూర్చుండుటయు నవ్వెంబరవిత్తులఅచువీఱేఁడియఅపులకువంకలొత్తిమాఱు సెప్పుటయునొప్పకయుండు." భార. ఉద్యో. 3, ఆ.—10. ఆక్రమించు; "క. అవద తనంబును బెడిదపుఁ, దనమునులేకుండఁబరఁగిద రియొత్తెదు నే, ఱునుబోలెనొత్తవలయును, మనుజేంద్రుఁడుమార్తురంగ్రమంబుననధిపా." భార. శాం.3,ఆ.—11.(అంట్లు)త్రొక్కు."సీ. అంట్లొత్తువేళల నంట్లొత్తునెలమిగా న్వించులేఁగొమ్మల వంచివంచి." కళా. ౪. ఆ.—వి. 1. అదుముడు; "సీ. చేదోయియొత్తునఁజేసి నెత్తురులైనయువయవంబులునోరసవరచేయు." వై.౨.ఆ.—2. తఱుచుఁదనము; "వ. మట్టలెత్తుకొనియొత్తుగలపొదరుటడవులుచొరంబొఱుపిడికడితి కదుపునురవడికి." స్వా. ౪, ఆ. -3. మెత్త; "సీ. పసిఁడికుందియనలోపలఁ బట్టుపొత్తులయొత్తునొఱఁగికూర్చుండ నేర్చె."వి,పు.౭,ఆ.-4.ఆక్రమణము;"వ. పరులయొత్తు లేనిరాజ్యంబుపూజ్యమహిమంబరఁగు." భార. ఉద్యో.౨,ఆ.—5.బ.బిడ్డలచేతియొకదినుసుబంగారుసొమ్ము.—విశే. తఱుచు."ఉ. ఒత్తుగమాంసముల్ మడుఁగుటొగిరముల్ ఘృతశర్కరాదులున్, గుత్తుకబంటి మేసి." హరిశ్చ.౧,ఆ.

ఒత్తుకమ్మి. ద్వ. వి. బొద్దులకు ప్రక్కలకమ్మివలె నేర్పఱచెడు తెదవయవవిశేషము.

ఒత్తుకాఁడు. దే. వి. సుతిపోయువాఁడు. "వ. అతండునుగుణధ్వనితంత్రీవాదంబుగా నావిండ్లవారొత్తుకాఱుగా గాండీవంబు వీణగావినోదంబు సలిపె." భార. విరా. ౫, ఆ.

ఒత్తుకొను. దే. అ. క్రి. పొడుచుకొను. స. క్రి. ఆక్రమించుకొను. "క. వారుదెసలొత్తుకొనియు ధ, రారాజ్యంబిచ్చిపోయిరాపోరొ." భార. ఉద్యో. ౨, ఆ.

ఒత్తుడు. దే. వి. 1. అదుముడు, పీడనము; "ఉ. ఎవ్వతెం, బెట్టినవాఁడవోహృదయ పీఠికదానికినొత్తుడొఁజుమీ." కవిక. ౪, ఆ.—2. కాకితములో నగునది వ్రాయునపుడు మెత్తనకై దానిక్రిందనుంచుకొనఁబడు కాకితములోనగునది.

ఒత్తువడు. ద్వ. అ. క్రి. (ఒత్తు+పడు.) అదుముడుపడు. "ఎ, గీ. ఒత్తువడికాంచనాదిధాతూచ్చయముల, రసముజొబ్బిల." హరి. పూ. ౭, ఆ.

ఒత్తొరవు. దే. వి. (ఒత్తు+ఒరవు.) మిక్కిలియదుముడు, సంపీడనము. "సీ. ప్రజఁదల్లిదండ్రులపగిదిఁ బాలింపు చేపరులొత్తొరవులేక బ్రదుకునట్లు." విక్ర. ౪, ఆ.

ఒదరు. దే. అ. క్రి. 1. విజృంభించు; "సీ. వలఁతులైనిగిడెడువలుదతొండములచే నొదరిచేసాఁచు మృత్యువులుఁబోలె." లక్ష్మీ. ౪, ఆ.—2. సంభ్రమించు. "ద్వి. ఆనవుడురోషతామ్రాక్షుఁడైచూచి, కనలుచుఁగటములుత్కటములైయదర, నొడలెల్లఁగంపింపనొదరుచుఁబలికె." రా. బాల, కాం.—స. క్రి. నిందించు. "దుర్యోధనుండువిదురుందూలనొదరి." సం. "ధిగస్తుక్షత్తారమితి బ్రువాణః." భార. సభా. ౨, ఆ.

ఒదరుచే. దే. స. క్రి. ఊడఁదీయు, (రూ. ఒదర్చు.) (చూ. అంటు.)

ఒదలు. దే. అ. క్రి. వర్ధిల్లు. "గీ. అనిననాచంద్రమౌళివాక్యములభంగి, భూరినియమముతోనభిచారహోమ, మొదలఁగావింపనగ్నియథోచితముగఁ, జెలఁగి దక్షిణవలమానశిఖల వెలిఁగె." భాగ.౧౦, స్కం. ఉ.(పొదలుయొక్కరూపాంతరము.)

ఒదవు. వై. అ. క్రి. 1. కలుగు; "క. పార్థునసమూర్థకళేబరమెదురఁగనిరొదవుశోకమునన్." జై. ౭, ఆ.—2. ఉపయోగించు*; "సీ. సఫలమీతురగంబుజన్మంబుధర్మజుండొనరించు క్రతువునకొదవెఁగాన." జై. 3,ఆ.—3. యుక్తమగు*."క. ఇది యంతయుఁదగఁగనికొని, మదినిస్సారంపువిద్య మరగకబంధ, చ్ఛిదఁజేయునాత్మవిద్యకు, నొదవఁదొడఁగినాఁడనుడుగనుద్యమ మెట్లున్." లక్ష్మీ. ౪, ఆ.

ఒదవుబడి.ద్వ.వి. ఉపయోగము. విశే.ఉపయుక్తము.

ఒదిఁగిలు. దే. అ. క్రి. ప్రక్కకొఱఁగు, ఒత్తగిల్లు. "చ. ఒదికిలి పాన్పుపైఁబతికి నెయ్యనఁగేలుతలాఁపు చేసి." ఉ. హరి. ౫, ఆ.

ఒదిగిల్లు. దే. వి. బ. ఒదిగిలఁటలు.

ఒదివిరిప్రాలు. దే. వి. బ. ధాన్యవిశేషము. "సీ. క్రొత్తగోనియల బియ్యమువడ్లు నెమిలిపడ్లు, నొదివిరిప్రాలును నొనరంగఁబోసి చాఁపలు మంచములుమీఁదబలియఁగట్టు." హరి. పూ. ౬, ఆ.

ఒదుఁగఁబాటు. దే. అ. క్రి. (ఒదుఁగన్+పాటు.) ఒదుఁగు. "బ్రాహ్మణుండొదుఁగఁబాటకనిల్చి." భార. అను. 3, ఆ.

ఒదుఁగు. దే. అ. క్రి. తొలఁగు. "గౌరిజలత్రొక్కు సంభ్రిదిలికుండలిభర్తయొదుఁగ." లక్ష్మీ. 3, ఆ.

ఒదుఁగుపడు. ద్వి. అ. క్రి. (ఒదుఁగు+పడు.) తొలఁగు. "క. ఒదుఁగుపడరాజనత్రయ, ముదలంబగుపిమతసైన్యములసిరితిఁ, మదమడఁచి." జై. ౫, ఆ.

ఒదుఁగుపాటు. ద్వి. వి. ఒదుఁగుపడుట, తొలఁగుట.

ఒదుగు. దే. అ. క్రి. సమృద్ధమగు. (చూ. ఒదువు.) వి. సమృద్ధి. విణ. సమృద్ధము. "క. మల్లెదలతోనని నవకపుఁ, బల్లవములతోడముక్తిభామచెవులకుం, బల్లేరుపూవులగువువు, లుల్లసిలునలర్కకమొదుగుగఁగొనుచున్." ఆము. ౪, ఆ.

ఒదుగుబడి. దే. వి. సమృద్ధి.

ఒదువు. దే. అ. క్రి. 1. క్రమ్ము; "గీ. అతనిముందటఁబార్శ్వంబులందుఁబిఱుఁద, నొక్కయొమ్మడిఁ బెక్కండ్రురుక్కుమిగిలి, యురవడించినదేవిపై నుగ్రదివిజు, లొదువఁబేరల్కఁబెదవులొండొండయదర." మార్క. ౬, ఆ. (పొదువుయొక్క రూపాంతరము.)—2. సమృద్ధమగు. "ధనమొదువంగఁబుచ్చుకొని." మార్క. ౨, ఆ. —వి. సమృద్ధి. విణ. సమృద్ధము. (ఒదుగుయొక్క రూపాంతరము.)

ఒద్ద. దే. వి. దాపు, సమీపము. "క. వచ్చెనుభృగునం, దనుఁడునిజనందనకుఁబ్రియ, మొనరింపఁగఁదలఁచిద్రానియొద్దకుఁబ్రీతిన్." భార. ఆది. 3, ఆ.

ఒద్ది. దే. వి. ఒకానొకచెట్టు.

ఒద్దిక. దే. వి. 1. అనుకూల్యము; 2. ఒకవస్తువునకు సరియెత్తుగానుంచితూఁచెడు తాయిలోనగునది, ప్రతిమానము. "సీ. తొలునాడుశోధ్యనీదులఁ మూఁచియాతని యెత్తగునొద్దికరెల్లదాఁచి." విజ్ఞా. వ్య, కాం.

ఒద్దియ. దే. వి. సమృద్ధి. (అప్ర.)

ఒద్దె. దే. వి.——పై.——

ఒనగూడు. దే. అ. క్రి. సిద్ధించు. (ఒడఁగూడుయొక్క రూపాంతరము) (ప్రే. ఒనగూర్చు.)

ఒనరించు. దే. ప్రే. ఒనర్చు, చేయు.

ఒనరిక. దే. వి. పొందిక, పొంకము.

ఒనరు. దే. అ. క్రి. 1. కలుగు; "సీ. భూతగణంబులచేతనీహరిసత్తమునకునెగ్గొనరనీననిశవుండు." నిర్వ. ౭, ఆ.—2. పొసఁగు, సరిపడు. "ఇదియునదియునొనరుకెట్లొకో." కళా. ౪, ఆ.—3. ఒప్పు. "సమాప్తినొనరెన్ధరణీధరయామఖంబు." (సమాప్తిన్ సమాప్తిచేతననియర్థము.) భార. సభా. ౨, ఆ.—వి. 1. పొందిక; 2. ఇంపు. "సీ. రామభద్రుండుగరంబుదూరంబు గానరిగియఁతటను దామరలుదృష్టి, కొనరుగైకొని." రాఘ. 3, ఆ.

ఒనరుచు. దే. ప్రే. ఒనరించు, చేయు.

ఒనరుపడు. ద్వి. అ. క్రి. పొందుపడు.

ఒనవెట్టుకొను. దే. అ. క్రి. (ఒనరు+వెట్టుకొను.) పొంచువేయు. "సీ. ఓగిరంబుహరింపనొనవెట్టుకొనిరైనవేగునంతకుఁజేసెజాగరంబు." కాశీ. ౪, ఆ.

ఒప్పందము. దే. వి. అమ్మెడువాఁడును కొనెడువాఁడును ఈవెలకు ఈసరకు నింతమాత్రము ఇచ్చెదననికాని తీసికొనియెదననికాని చేసికొనెడు ఏర్పాటు.

ఒప్పగించు. వై. స. క్రి. అప్పగించుయొక్క రూపాంతరము.

ఒప్పగింత. వై. వి. అప్పగింతయొక్క రూపాంతరము.

ఒప్పనము. వై. వి. అర్పణము. "సీ. ఒఱఁగత్తిజాతికిని కొప్పనమిదియంచుసత్తికిఁ గత్తిచెయ్యెత్తిమ్రొక్క." కళా. 3, ఆ. (అప్పనముయొక్క రూపాంతరము.)

ఒప్పనసేయు. వై. స. క్రి. అప్పనసేయుయొక్క రూపాంతరము. (చూ. ఉప్పెన.)

ఒప్పమి. దే. వి. 1. కీడు; "క. మున్నుగలగోపవర్గము, నిన్నుంగనికొలిచిభక్తినీపనిచేయన్, మన్ననమానిసివైనీ, వున్నంగడుమేలకాకయొప్పమిగలదే." భార. విరా. ౧, ఆ.—2. తప్పు. "నాయొప్పమియేమిసంఘటిలెనొక్కొయటంచు." కళా. ౪, ఆ.

ఒప్పరము. దే. వి. జలదారి. "సీ. తూపరాణపుటమ్ము తూ మొప్పరముజలదారియంచనఁ గనుదనరుసుజల, నిర్గమము." ఆం, భా. ప్ర. వారి.

ఒప్పరికము. వై. వి. ఉపేక్ష.

ఒప్పరికించే. వై. స. క్రి. ఉపేక్షించు. "శాల్యో న్నతుఁడైననందనునినొప్పరికించితి." నిర్వ. ౬, ఆ. "నన్ను నిటులొప్పరికించుట నీకుఁబాడియే." "క. నీవొకయపకృతినాకుం, గావింపవు నిన్ను పేక్షగైకొనివిడువక." రా. బాల. కాం. "ఉ. తనుక భరించినబుధోత్తము నొప్పరికించునమ్మహా, పాపికి నెన్ని జన్మములఁ బాయునొకో క్రిమికీల జన్మముల్." విక్ర. ౫, ఆ.

ఒప్పారు. దే. అ. క్రి. (ఒప్పు+ఆరు.) ఒప్పు. "శా. ఆరూఢస్థితి నెల్లదేశములునొప్పారుక బ్రకాశం బుగక." భార. ఆర. ౪, ఆ.

ఒప్పించే. వై. స. క్రి. ఒప్పగించు.

ఒప్పిదము. దే. వి. (ఒప్పు+ఇదము.) 1. అందము; "కాళ్లయొప్పిదమూఁడుకట్టనుజ్వలము సేయంగ." భార. విరా. ౧, ఆ.—2. అలంకారము; "చ. ఒప్పిదము లొనర్పఁబంచిరిగభీరవిభూతి యొలర్ప వీటికిక." హరి. ఉ. 3, ఆ.—3. విధము. "క. మంత్రంబున బెట్టిదసుగఁబడవైచినయొ, ప్పిదము ననస్త్రమునఁగూల్చె భీష్మునిమూతుక." భార. భీష్మ. ౨, ఆ.- విశే. మనోజ్ఞము.

ఒప్పు. దే. అ. క్రి. 1. ఒప్పిదమగు; 2. తగు; 3. సమ్మతించు. వి. 1. అందము; "ఆకామినియొప్పునఁజూడ్కితగులుమీఱిన." భార. ఆర. ౬, ఆ.—2. తప్పుకామి; "క. ఒప్పగునోతప్పగునో, యిప్పటికిందోఁచుకార్యమిది." ఉ, హరి. ౪, ఆ.—3. సమ్మతి. "గీ. గంధమాల్యాదివాసనల్ గ్రమ్ముదేరఁ, దోడుకొనివచ్చిరప్పుడాతోయజాక్షి, సరనుఁడున్నట్టికేళికాసదనమునకు, బలిమి చేనొప్పుచేతనుబద్ధముఖులు." అని. ౧, ఆ.

ఒప్పుకొను. దే. స. క్రి. సమ్మతించు, అంగీకరించు.

ఒప్పుకోలు. దే. వి. ఒప్పుకొనుట.

ఒప్పులాఁడి. దే. వి. (ఒప్పులు+ఆఁడి.) 1. చక్కఁదనముగల ఆఁడుది; 2. ఆఁడుది.

ఒబ్బట్లు. దే. వి. బ.(ఒమ్ము+అట్లు.) భక్ష్యవిశేషము, పోళీ.

ఒబ్బిడి. దే. వి. 1. పంటనుతీపిడి; 2. నాశము. (ఇంటనున్న వడ్లగింజలన్నియు నొబ్బిడియైనవి.)

ఒమ్మచ్చు. ద్వ. వి. (ఒమ్ము+అచ్చు.) మణులను పొదుగుటకు బంగారుతో చేసెడు పీఠస్థానము.

ఒమ్మిక. దే. వి. ఇమిడిక, పొందిక. "ద్వి. సమ్మదంబునఁబర్ణశాలగావించి, యొమ్మికగురులనందునిచిన వాఁడ." రా. అ, కాం.

ఒమ్ము. దే. అ. క్రి. ఒవ్వు, సరిపడు. (ఈనీళ్లు నాకు ఒమ్మదు.) — వి. బలుపు, స్థౌల్యము. విశే. పెద్ద, స్థూలము.

ఒయారము. దే. వి. 1. విలాసము; "చ. పుట్టుగ్రుంకుగ, ట్లనుదన రెండుచేతులనొయారము మీఱఁగ నేలకొమ్మదాల్చిన." య. ౫, ఆ.—2. సౌందర్యము. "ఎ, గీ. రతివిధంబునఁగడునొయారమునఁబొదలి." చంద్ర. (ఒయ్యారముయొక్క రూపాంతరము.)

ఒయారి. దే. వి. 1. విలాసముగలస్త్రీ; 2. సౌందర్యముగలస్త్రీ. విశే. సౌందర్యముగలది. "ఉ. ప్రేలునొయారిక్రొమ్ముడులు వెన్ను కెలంకుల చోముహుర్ముహుఃశ్లీలనటింప." రామా. ౧, ఆ. (ఒయ్యారియొక్కరూపాంతరము.)

ఒయ్య. దే. క్రి. విశే. 1. తిన్నఁగా; "సీ. అంతఁబులోముఁడవ్వింతరక్కసుఁడగ్ని హోత్రగృహంబునకొయ్యవచ్చి." భార. ఆది. ౧, ఆ.—2. మెల్లఁగా. "మ. నిజం, బడుగంజూచెదనంతయుం దెలియనొయ్యంజెప్పురానావుడుక." రామా. ౬, ఆ. (ఆమ్రేడితమందు ఒయ్యొయ్య.)

ఒయ్యన. దే. వి. 1. తిన్నన; "ఒకనాడునారదుఁడొయ్యనఁగంసునియింటికిఁజనుదెంచి." భాగ. ౧౦, స్కం. పూ.—2. మెల్లన. (చూ. ఒయ్య.)

ఒయ్యారము. దే. వి. 1. విలాసము; 2. అందము. "సీ. హారముల్ మెఱయ నొయ్యారంబులుగగ్రుచ్చియందందవింతగానలవరింతు." భార. విరా. ౧, ఆ.

ఒయ్యారి. దే. వి. (చూ.) ఒయారి.

ఒర. దే. వి. 1. ఒరపెట్టుట; "మ. చరమాశానికషోపలాంచలములక సంధ్యాప్రకాశోదయం, బొరగాపించి పరించి చేకొనిన సూర్యుండన్పదార్వన్నెబం, గరపుంబూదియకై." నై. ౮, ఆ.—2. సామ్యము. "క. అప్పుడుమధ్యందినమున, నొప్పారిన భానుతోడనొరవచ్చిగురుం, డప్పాండవబలములపైఁ, దెప్పదేరలఁగురిసెశరతతిఁదీవ్రముగాక." భార. భీష్మ. ౨, ఆ.

ఒరగట్టు. దే. వి. (ఒర+కట్టు.) చుట్టగాఁజుట్టికట్టిన వస్త్రపుకట్టు. "సీ. ఒరగట్టుపంచెలుబెరసుపచ్చ

డములుకార్చొన్న లోవంకకటియొడల్లు." నీలా. ౩, ఆ.

ఒరగడుగు. దే. వి. (ఒర+కడుగు.) రెండవసారి బియ్యముకడిగిన నీరు.

ఒరగల్లు. దే. వి. (ఒర+కల్లు.) బంగారులోనగువాని నొరపెట్టెడురాయి, నికషము.

ఒరగాలు. దే. వి. (ఒరగు+కాలు.) 1. ఒరగినకాలు; "కప్పకునొరగాలైనను."—2. మఱియొకకాలి మీఁదనొరఁగఁబెట్టినకాలు. "చ. కమలవనంబులోననొరగాలనెనిల్చుచునిద్రవోవఁగా, విమలమరాళముంగని నవీనసితాంబుజమంచువేడ్కతో, రమణియొకర్తుముట్టెనఁగరంబదిపద్మమటంచునంటఁగాఁ, ..ఖులుఖుల్ కికాకికనగన్ భయమందుచువ్రాలె..కున్." భాను. ౨, ఆ. (చూ. టిక్క.)

ఒరగు. దే. అ. క్రి. 1. వంగు; 2. వ్రాలు. "చ. ధరణిజనార్తలోఁదలఁచితద్దయుశోకముఁబొందిబాష్పముల్, తొరఁగఁగ వెచ్చనూర్చుచునుదుఃఖపరంపరనిద్రలేకతా,నొరగుచులేచుచున్." రా. కిష్కిం. ౧, కాం.—వి. 1. ఒరగుదిండు; (చూ. ఒఱగు.) 2. వంపు. విశే. వంపైనది.

ఒరగొను. దే. స. క్రి. (ఒర+కొను.) ఒరపెట్టు.

ఒరచాలుదుక్కి. దే.వి.చాలుతేలికగాఁబాటినదుక్కి.

ఒరచేబద్ద. ద్వ. వి. పలకలోనగునవి నునుపుపఱచెడు వడ్లవాని కొయమట్టు. (అప్ర.)

ఒరపదను. దే. వి. కొంచెపుతడి.

ఒరపిడి. దే. వి. రాయిడి. "క. అన్నలుఁదమ్ములుఁగలుగుట, యున్నతుఁజేయున్నవు నెంతయొరపిళ్ళయినన్, మన్ననయునీగియునుసం,పన్నంబులుగాఁగవారిఁబాటించుటగున్." భార. శాం. ౨, ఆ.

ఒరపెట్టు. దే.స.క్రి.బంగారులోనగువానినిఒరయు.

ఒరయిక. దే. వి. రాపిడి, ఘర్షణము.

ఒరయు. దే. స. క్రి. 1. ఒరపెట్టు, రాచు; 2. పరీక్షించు; "సీ.అనుడుమహాత్మమిమ్మంతనేనొరయంగనర్హమేమీపల్కులందుఁగలదె, యనుమానమనుటయు." కాశీ. ౨, ఆ.—3. విచారించు; "క. నరపతిభృత్యులఁదొడవుల, నొరసితగినవెలవులందునునుపకయున్నన్, జరణంబునఁజూడామణి, శిరమునఁనందియయుఁబెట్టుచెలువముగాదే." పంచ. నా. ౧, ఆ.—4. వెదకు. "సీ. గవులలో మానివుంగవులలోఁబరికించివ్రాదనదజనపదపదవులారని." రామా. ౫, ఆ.

ఒరవడి. దే. వి. విద్యార్థులు అక్షరములు కుదురుటకై మేలుబంతిఁజూచి వ్రాసెడువ్రాఁత.

ఒరసికొనిపోవు. దే. అ. క్రి. దోఁగిపోవు. (క్రిందఁబడి మోఁకాలు ఒరసికొనిపోయినది.)

ఒరిగ. దే. వి. మ్రొక్కు, నమస్కృతి. "ఒరిగ బ్రహ్మాండభాండోదరునకు." రుక్మాం. ౧, ఆ.

ఒరిజె. దే. వి. ఏనుఁగుమెడగొలుసు, కలాపకము. "సీ. గళలిప్తకస్తూరికారేఖలొరిజలు నునుఁజెక్కులజవాదిమొనవుమదము." చంద్రా. ౧, ఆ.

ఒరిమ. వై. వి. 1. ఒద్దిక; "చ. కనితనురాజులెన్నికొనఁగాఁబెనుఁబొఁజులతో సిరంగరా, యనికడకేగిమాటలనెయాయనఁదేఱిచి తెచ్చిముల్కుకున్, మనుకువనంటు చేసి యొరిమంగడుమెచ్చులు గొన్నమేటినే, మనిపొగడంగవచ్చు."య.౧,ఆ.—2. ఐకమత్యము. (చూ. అంతరువు.)

ఒరిమిక. దే. వి. ఒరిమ.

ఒరుఁడు. వై. స. ఒకరుఁడుయొక్కరూపాంతరము.

ఒరుదల. దే.వి. (ఒరు+తల.) కొండెకానితనము, పైశున్యము. "ఉ. ఒరుండొరుదలన్ వినిపించినమాటడెందమున్, జెంద ముదంబుదక్కిచెడఁజేయఁడొరున్." ఆము. ౨, ఆ.

ఒరుదలకాఁడు. దే. విశే. కొండెకాఁడు,పిశునుఁడు. "క. మొదలనెయొరుదలకానిన్, జెదరంగానాడకార్తఁజింతించిపదిం, బదిగమ్మృషయేనిమఱివిడు, ముదస్తుగాఁగాకయుండనొక్కమతమునన్." ఆము. ౪, ఆ.

ఒరుము. దే. అ. క్రి. కలయు. "క. శరనిధిమునుగ్రోలినని, ర్భరజలములుగురిసిమేఘభావంబఱియా, కరములుకరములెకాజిగి, నొరిమెనన్ రవియుమెఱసె నుడిగెన్ మొయిలున్." ఆము. ౪, ఆ.

ఒరువుఁడు.వై.స. ఒకరువుఁడుయొక్కరూపాంతరము.

ఒఱ. దే. వి. 1. గవుసెన, నిచోళము; 2. ఖడ్గాదికోశము, ప్రత్యాకారము; "క. ఒఱలందునాయుధంబులు, విఱిగిపడందొడఁగె." జై. ౬, ఆ.—3. బావియొఱ.

ఒఱకటము. ద్వ. వి. (ఒఱగడ్డముయొక్కరూపాంతరము.) **సంకటము.** "ద్వి. మెఱయునీతఁడువోవమీఁదటఁజాల, నొఱకటంబున నెత్తురొగిఁబ్రజలెల్ల." భాగ. ౧, స్కం.—విశే. విషమము.

ఒఱకము. దే.వి.1. పల్లము; "క. నెఱమైదట్టంబై కన్, దెఱచినఁగనుమూసికొనినఁ దెలియఁగ తిమిరం,బొఱ కంబిది మెఱకిదియని, యెఱుఁగన్ రాకుండఁజేసె నెల్లధరిత్రిన్." సురా.—2. సంకటము. "గీ. అతి భీబంతికి రాకున్న నారగింపఁ, డొంటినొక నాఁడుఁ బతియొట్టియొఱకమైన." కాశి. ౭, ఆ.

ఒఱకాటము. ద్వ. విణ. ఒఱకటముయొక్క రూపాంతరము.

ఒఱగఁబడు. ద్వ. అ. (క్రి. ఒఱగన్+పడు.) (స్వార్థమునపడు.) ఒఱగు. (రూ. ఒరగఁబడు.)

ఒఱగడ్డము. ద్వ. వి. (ఒఱవ+గడ్డ.) సంకటము. విణ. విసమము.

ఒఱగు. దే. అ. క్రి. 1. వంగు; 2. వ్రాలు. "క. అఱ కటనిడి ప్రాఙ్ముఖుఁడై, పఱచిజలధిలోనఁ జదలఁ బాఱు నెడంజె. య్యటిదప్పినిలువఁజాలక యొఱ గినగాలవుని డించెనొకగిరిమీఁదన్." భార. ఉద్యో. 3, ఆ.—వి. 1. ఒఱగుదిండు; "ఒఱగుమీఁ దటఁజేరి." కళా. ౫,ఆ.—2. వంపు. విణ. వంపైనది.

ఒఱగుబిల్ల. దే. వి. ఒఱగుదిండు, ప్రగ్రీవము. (రూ. ఒరగుబిల్ల.)

ఒఱగుపోవు. దే. అ. క్రి. (ఒఱగు+పోవు.) ఒఱగఁబడు. "సీ. కొంగ మెడ గూనిడుగూనివిఁవునొ అగుపోయినరొండియుబొక్కి యొమ్ము." హరిశ్చ. ౪, ఆ. (రూ. ఒరగుపోవు.)

ఒఱగొడ్డెము. ద్వ.వి.(వఱగొడ్డయముయొక్క రూపాంతరము.) మనసునొప్పించెడువంకరమాట. "క. బిడ్డలకుబుద్ధి సెప్పని, గ్రుడ్డికిఁబిండంబుఁబండికొని పొండిదెప్పెఁ, బడ్డాఁడవిధీయుండొఱ, గొడ్డెము లాడంగఁగూడకుడిచెదవధపా." భాగ.౧,స్క౧.

ఒఱటు. దే. విణ. దుశ్శీలుఁడు. "గీ. ఉసుఱుసిరియును నొల్లకిట్లొఱటుచాకి, యాదిదేవుని దెసవినయంబుదక్క, యిహపరంబులులేకయిట్లేగెభగ్న, కంఠుఁడై నేలపైఁగూలి కాలుఁగూడ." హరి. పూ. ౯, ఆ.

ఓయి. వై. అవ్య. పురుషసంబోధనమునందు వచ్చునది. (ఇందలి యివర్ణమునకు పురుషసంబోధనమునందు వికల్పముగాను ఇతరసంబోధనములందు నిత్యముగాను లోపంబగు. మఱియుఁ నర్థవిశేషములయందుఁసవర్ణంబులు దానికాదేశంబులగు. "ఓయిత్యాయముత్రణంచ వికృతౌ స్యాత్" అను సూత్రసారస్యమూయర్థకల్పనసు హేతువయ్యెడి. బాలసరస్వతియుతపునుసదియ. "వికృతౌవత్రవాలోపస్సంబుద్ధ్యోయిపదేతుయేః." ఇత్యాద్యథర్వణకారికార్థమును ఈమార్గము నే బోధించెడిని.) (రూ. ఓయీ.)

ఓయిరము. వై. వి. ఓగిరముయొక్క రూపాంతరము. "గీ. అగ్నిమనలోననొక్కరుండౌనొ కాఁడొ, చేయఁడేమారుతముమన చెప్పినట్లు, వరుణుఁడెవ్వరివాఁడుమువ్వురునులేక, యాయితంబగునెబ్బంగినోయిరంబు." కాశీ. ౫, ఆ.

ఓర. యు. దే. వి. 1. అంచు; 2. ప్రక్క. విశే. 1. ఒరగినది; (ఓరచూపు, ఓరగచ్చ. మొ.) 2. వంగినది. "ఉ. విశ్వధరాతలేశ్వరుం, డోరయొనర్చెఁ బాపభయమొందినిజాననచంద్రబింబముల్." వై. 3, ఆ.—వై. అహోరాత్రము. (ఉదా. ఓరంతప్రొద్దు.)

ఓరంతప్రొద్దు. వై. వి. (ఓర+అంతప్రొద్దు.) 1. దినమంతయు; "సీ. అశనమబ్బకయున్నసైననుశివరాత్రియోరంతప్రొద్దునుపవసించె." కాశీ. ౪,ఆ.—2. ఎల్లకాలము. "ఎ,గీ. వెలుపకోడకయొకరుండు ప్రేలఁజూప, సెంతవాఁడక్కుమారునోరంతప్రొద్దుఁ, గలసిపాసిపోఁజాలనికతనమనకు, నేలఁదలకాళ్లునిలువమినిజముగాక." ఉ, హరి. ౫, ఆ. (ఇది ప్రయోగములందంతట ఏకవచనాంతముగానుండినను ఒక్కచోటమాత్రము బహువచనాంతముగాఁ గానఁబడియెడి. "మ. బ్రహ్మమిత్రుండుశిష్యులకుఁ గంటనుపత్తిఁబెట్టుకొని యాయుర్వేదమోరంతప్రొద్దులఁజెప్పన్." స్వా. ౫, ఆ.)

ఓరగచ్చె. దే.వి. (ఓర+కచ్చ.) ప్రక్కకొదిఁగించినకాసీనము. "సీ. చనిచనియోరగచ్చగఁజేసినిలుచుండికాళ్లుడివిడుచుఁదక్కకచెలంగి." భల్లా. 3, ఆ.

ఓరగిల్లు. దే. అ. క్రి. 1. ఒరగు; 2. ఒదుఁగు. "సీ. మందాకినీతనయుఁ దేచి, చేదిపాంచాలకేకయులాదిగాఁగఁ, గల్గుభూపాలకోటిమొగ్గరముల్లెల్లఁ, గలఁగఁ దిరుగుడుపడనోరగిలఁగఁజెల్లఁ, గిలఁగఁ దల్లడపడ రణక్రీడసల్పె." భార. భీష్మ. ౧, ఆ.

ఓరచ్చులు. ద్వ. వి. బ. (ఓర+అచ్చులు.) గుదికాలుంచెడుచోట ఎత్తుగా అట్టలు వేసికుట్టిన ఓరట్ట చెప్పులు. "క. మొలనీలికాసెయునుబద, ములనోరచ్చులుధరించి ముదముదలిర్పన్, సెలగోలయుములుబంతియుఁ, బలపముఁగత్తియునుబూనిపటుసాహసియై." హరిశ్చ. ౫, ఆ.

ఓరణము. దే. వి. ఒకదినుసుడేగ. "సీ. కాఁజుఁబాఁజులఁబోవఁగానీకవానినోరణములఁ బఱపిశీఘ్రుఁ బతునిమి." రసి. ౧, ఆ.

ఓరపాక. దే. వి. పంచను దూలములులేక వెలిప్రక్క వంచికట్టినశాల.

ఓరపాటు. ద్వ. వి. ఒరగుడు. "ఉ. అందుననొచ్చిపక్షిముఖుఁడల్లిగదాహతిమాణిభద్రుమా, ళిందిలకించి కొట్టినఁజలించియతండలమాళి యోరపా, టొందెఁదదాదిగారఘుకులోత్తమయాయనపార్శ్వమాళివాఁ, జెందెనభిఖ్య." ఉ, రా. 3, ఆ.

ఓరవలి. దే. వి. వస్నెకోక. (అప్ర.)

ఓరవోవు. దే. అ. క్రి. (ఓర+పోవు.) 1. ఒరగు; "గీ. అతనిఁగాంచితినతఁడశ్రులడరనడలు, చూడ్కినామోము చక్కఁగాఁజూడకోర, వోవఁజూచుచుదీనతవొందియునికి, గనిమనంబునశోకంబుగదురనేను." భార. శల్య. ౨,ఆ.—2. వంగు. "పాలఁతికన్బొమలోరవోనిబిండ్లు." చంద్ర.

ఓరసింపు. వై. వి. ఓరసిల్లుట. "సీ. విడిచియుపిడఁజాలకడతాఁకుసిగ్గుమోరోరసింపులయింపుతారసింప." అని. 3, ఆ. (చూ. అరగింపు.)

ఓరసిల్లు. వై. అ. క్రి. ఓసరిల్లు, తొలఁగు. (రూ. ఓరసిలు. "చేయిసాఁచిననోరసిలుపయోజానన.") కవి. 3, ఆ.

ఓరిమి. దే. వి. ఓర్పు, క్షమ.

ఓరు. యు. దే. వి. ఇంటితిన్నెగోడలయడుగునను మూలలనుతీర్చెడు ఎత్తుమట్టిపట్టె.— వై. ఉప. పెద్ద. (ఓరుగాలి. మొ.)

ఓరుగాలి. ద్వ. వి. మిక్కిలి బలిమిగలవాయువు, ప్రకంపనము. (చూ. ఒజులు.)

ఓరుచు. దే. అ. క్రి. 1. క్షమించు; 2. సహించు. ఓడుధాతుప్రేరణము, ఓడించు. (రూ. ఓర్చు.)

ఓరుతీయు. దే. అ. క్రి. ఇంటితిన్నెగోడలయడుగు ననుమూలలను ఎత్తుమట్టితో పట్టెలుతీర్చు.

ఓరుపరి. దే. వి. (ఓరుపు+అరి.) 1. క్షమించువాఁడు; 2. సహించువాఁడు. (రూ. ఓర్పరి.)

ఓరుపు. దే. వి. 1. క్షమ; 2. జయము; 3 సహనము. (రూ. ఓర్పు. క్షమాజయములకు.—"గీ. ఓర్పుగలవారలామీఁదదర్పితారం, యోర్పుగలవారు." పాంచా. ౪, ఆ.)

ఓరెము. వై. వి. ఓయిరముయొక్క రూపాంతరము. "సీ. నీతల్లిలచ్చమనేసంతసిలనోరెములువెట్టుఁబుడమివేల్పులకునెల్ల." అచ్చ. బాల, కాం.

ఓర్త. వై. స. ఏ. ఒకర్తయొక్కరూపాంతరము.

ఓర్తి. వై. స. ఏ. ఒకర్తియొక్కరూపాంతరము.

ఓర్తు. వై. స. ఏ. ఒకర్తుయొక్కరూపాంతరము.

ఓర్తుక. వై. స. ఏ. ఒకర్తుకయొక్కరూపాంతరము.

ఓల. దే. వి. జలక్రీడాసమయమునందు ప్రేరేపించుటకై యుపయోగించునట్టిశబ్దము. "లయగ్రాహి. ఓలయనుచున్ వలదుగేలియనుచున్." కళా.

౬,ఆ. "గీ. ఓలలిడిపట్టనరిగిననొయ్యనీట, మునిఁగిదవ్వులలేతురుముదితలు." య. 3, ఆ.

ఓలగండము. ద్వ. వి. ప్రాఁతపనుపు. "సీ. అనుదినంబునుప్రాతరారంభవేళలనోలగండంబుతోనుదకమాడి." కాశీ. 3, ఆ.

ఓలగము. దే. వి. 1. కొలువు; "ఉత్సాహ. కానలోమృగంబులోలగంబుసేయుచుండున, మ్మానిమండలేశ్వరుండు మనలఁగూడుజాడలేదు." రామా. ౨, ఆ.—2. కొలువుకూటము. "క. భ్రాజితమణిభూషాంబర, రాజీవలనసమవిభావిరాజితులగుటన్, భోజునియోలగమునఁగవి, రాజులరాజులనుదెలియరాదెవ్వరికిన్." భో. ౨, ఆ.

ఓలగించు. దే. స. క్రి. కొలుచు; సేవించు. "సీ. యోగీంద్రవంద్యుఁడయ్యును నుగ్రసేనుని నోలగించినవాటియొచ్చెమొకటి." జై. ౧, ఆ.

ఒలచెంగనాలు. దే. వి. బ. అపజయము. "సీ. అపజయసంజ్ఞయైయలరుబన్నమువిఱుగోటమియోడుటయోలచెంగ, నాలువిఱుగుడునోటునా." ఆం, భా. ద్వి. ఖ.

ఓలమాసగొను. ద్వ. అ. క్రి. (ఓలము+ఆస+కొను.) మఱుఁగుపడు. "క. అతిథినినుఁగోరనేనియు, మతిఁగింకిరిపడకయోలమాసగొనకనీ, వతనికిఁబ్రియంబుసల్పుము, సతికింబతిపనుపుసేయఁజనునెల్లెడలన్." భార. అను. ౧, ఆ. "గీ. అనివిచారించుచుండెనయ్యవనినాథుఁ, డంతకయమున్నవలునిఁగానతనిసెఱిఁగి, యెదురుగద్దియడిగ్గిపృథ్వీశతనయ, యవనికాంతరమున నోలమాసగొనియె." నై. ౪, ఆ.

ఓలము. దే. వి. 1. వృక్షములులోనగువానిచే మఱుఁగగుచోటు; "క. పెనుమిట్టిదిపల్లంబిది, యనకుండఁగనోలమునుబయలునొక్కటిగాఁ, గనువిచ్చుటయును మోడ్చుట, యునుసరిగాఁదమముపర్వె నుర్వింద్రోద్రోన్." భార. విరా. ౨, ఆ.—2. దేహము. "ఓలముతోడినన్ బ్రియోద్వృత్త విశాలవక్షమున వ్రేలెడునట్లుగ వ్రాసిచూపి." కవిక. 3, ఆ. "ఉ. ఓలమువంచియొయ్యనరఘూద్వహుఁడమ్మరిఁబోసిశబ్దవి, న్మూలముదాఁకవిల్ దివిచి." మొల్లరామాయణము. బాలకాండము.

ఓలలాడు. దే. అ. క్రి. (ఓలలు+ఆడు.) 1. మునుఁగు; 2. తేలు. (ప్రే. ఓలలార్చు.)

ఓలాకు. దే. వి. అలయిక, శ్రమము.

ఓలాకుపడు. ద్వ. అ. క్రి. అలయు, శ్రమపడు. "వ. వేగిరంపుఁబయనంబులయ్యును బ్రజలనోలాకుపడనీక." భార. విరా. 3, ఆ.

ఓలాడు. దే. అ. క్రి. (ఓల + ఆడు.) 1. మునుఁగు; "వ. కణ్వవాహినినవగాహింతుము. కౌంతేయంబుననోలాడుదుము." భీ.౬,ఆ.—2. తేలు. "గీ. అమ్మహాత్ముఁడునిత్యదయార్ద్రహృదయుఁ, డతులితానందజలధినోలాడుఁగాత." లక్ష్మీ. ౧, ఆ

ఓలి. యు. దే. వి. ఉంకువ. వై. వరుస.

ఓలిమి. దే. వి. ఓలము, మఱుఁగుచోటు. ఆం, భా. ప్ర. ది.

ఓల్లము. సం. వి. అ. పుం. 1. అల్లము; 2. కంద.

ఓవరి. వై. వి. 1. లోపలిగది, అపవరకము; "ఉ. ఓవరిలోనఁగొందిదెసనున్నవియొన్నియొయొన్నఁబెద్దభాం డావలి." హరి. పూ. ౫, ఆ.—2. చంద్రశాల. "ఉ. ఆపురిమించుటోవరలనాడుమెలంతలగానమాధురిన్, బ్రాపితజీవలయ్యునుదదగ్రమణిప్రతిమల్ నిమేషము, ద్రాపలితాదివైకృతముఁదాల్పవుప్రాంతపరిభ్రమత్త్రియా, మాపతిబింబనిర్గళదమందసుధారసధారఁదోఁగుటన్." హన. ౧, ఆ.

ఓవు. దే. అ. క్రి. ఒవ్వు, సరిపడు. "ఉ. ఓవరవైశ్యవంశకలశోదధిచారుహిమాంశురేఖనీ, వోవనివారిముందఱనయోమగనింగడకాలఁద్రోచి." శుక. ౧, ఆ.

ఓషధి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ఫలించినతోడనే నశించెడి యరఁటిలోనగునది; 2. మందుచెట్టు.

ఓషధీశుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

ఓషము. సం. వి. అ. పుం. 1. కాలుట; 2. కాల్చుట.

ఓష్ఠము. సం. వి. అ. పుం. అధరము, పెదవి.

ఓసరింత. వై. వి. ఓసరిల్లుట. "ఓసరింతలేకలరెడు కౌఁగిలింతలు." ఉ, రా. ౬, ఆ.

ఓసరిల్లు. వై. అ. క్రి. తొలఁగు, అపసరిల్లు. "క. ఓసరిలిపఱచెమృగముల, నేసియు." భార. ఆది. ౪, ఆ. (ప్రే. ఓసరించు.)

ఓసరు. వై. అ. క్రి. ఓసరిల్లు. "వ. కుక్షింభరిత్వంబునతుత్తుకొముచైతిరిగితిరిగి వేసరియోసరిదాసరిగుంపు." ఆము, ౪, ఆ.

ఓహటము. దే. వి. వెనుదీయుట.

ఓహటిల్లు. దే. అ. క్రి. వెనుదీయు. "గీ. కంతుఁడు నునీవిభుండు నెక్కంతేవారు, సఖ్యమీయిద్దఱకు నెప్పుసద్భుశులగుట, ముదితయొక్కండు హరుని నెన్నుదుటికంట, నొకఁడుకంసారికుడికంట నోహటిలిరి." నై. ౨, ఆ. (రూ. ఓహటించు.)

ఓహరిసాహరి. దే. క్రి.విశే. ద్రు.తండోపతండముగా. "ఓహరిసాహరింబ్రథమ మొల్కెడుధారల." ఆము. ౪, ఆ.

ఓహో. యు. అవ్య. సంబోధనమునందువచ్చును. "ఓహోతక్షకక్రమ్మఱుము." భార.ఆది.౨,ఆ. (ఒహోయొక్క రూపాంతరము.)— 2. ఏమీ. "సీ. పిలువకుండఁగనైనఁబలుకునో హోయనిబయలాఁతగొనఁజూచు బారసాఁచి." కవిక. ౪, ఆ.—వై. బళీ. "సుధీవర్గంబులోహోయనన్." కళా.౧,ఆ.(ఆమ్రేడితమునందుఓహోహో.)

ఓహోరె. వై. అవ్య. (ఓహో+రె.) బళీ. "మత్తకోకిల. ధారతప్పకచెప్ప నేర్తువుదారవాక్చతురత్వమో, హోరెనాఁగఁబ్రబంధమొక్కటియొక్కనాటనె." సమీ. ౧,ఆ. (రూ. ఓహోరె.)

ఓళిగ; హోళిగ. కపోళి.

ఔ.

ఔ. ఒకయక్షరము. దే. 1. అగు. ద్రు. అంగీకారమునుదెలుపును. 2. ప్రశంసనుదెలుపును. (ఆమ్రేడితమునందు ఔనౌ.) (చూ. లివ.)

ఔఁగదే. దే.అవ్య.(ఔను+కదే.) ఔరా. సీ. ఔఁగదేలావణ్యమౌఁగదేమాధుర్యమౌఁగదేసతినవయౌవనంబు." సం. "అహోరూపమహోధామహ్యహో అస్యానవంవయః." భాగ.౭, స్కం. (ఆమ్రేడితమునందు ఔనౌఁగదే. "మ. అమరేంద్రాదులుమౌళికంపములతో నౌనౌఁగదేబాపురే, కమలాక్షుశరణంచుభూపశలనాకాశంబునన్ మ్రోయఁగన్." భాగ. ౭, స్కం.) (అవుఁగదేయొక్క రూపాంతరము.)

ఔఁగాక. దే.అవ్య.(ఔను+కాక.) అట్లేకాని. "క. అని వేఁడికొనియతీంద్రులఁ, దనగృహమునవారగింపదామోదరుఁడిం, పునఁబ్రార్థించినేమియు, నవమానములేకవారునౌఁగాకనినన్." ఉ, హరి. ౪, ఆ. (అవుఁగాకయొక్క రూపాంతరము.)

ఔఁగు. దే. వి. భక్ష్యవిశేషము. "షు. ఇడిరమ్మౌనిపుఁడాయనమ్ములుమనోభీష్టంబుగాఁబూరియల్, వడలుంజక్కెరకజ్జకాయలునులడ్వాలుక్కెరల్ పూర్ణపుం, గుడుముల్ గారెలుబెల్లముండెఁగలునౌఁగుల్ కమ్మచాఁపట్లునూ, టిడులున్ దోసెలునప్పములసుకియలున్ హేరాళమైకన్పడన్." రామా.౨.ఆ.(అవుఁగుయొక్క రూపాంతరము.)

ఔకాఁపు. దే. వి. అద్దెకాఁపురము. (అవుకాఁపుయొక్క రూపాంతరము.)

ఔక్షకము. సం. వి. అ. న. ఉక్షములసమూహము. (ఉక్షము=ఎద్దు.)

ఔగాములు. దే. వి. బ. (ఔట+కామి.) 1. కలిమిలేములు; "క. అనవద్యంగసనాకే, మననోరున్నయదిమీఁదలనిసంతయుఁజె, ల్లునమీకౌగాములుదె, ల్పనుపాయంబొకటికానఁబడునందాఁకన్."కళా.3,ఆ.—2. యుక్తాయుక్తతలు; "గీ. దీనియౌగాములన్నియుఁదెలిసిశిక్ష, సేయుదేశమేలెడుమహీనాయకునకుఁ, గానియితరులకుచితంబుకాదు." పర. 3, ఆ.—3. మేలుగీళ్లు. "క. చనునేవగవఁగనొకయెడ, ననయమునగునలువకైనసౌగాములోగిన్." యు.3, ఆ. (ఇదియొకానొకచో నేకవచనాంతముగాను గానఁబడియెడి.) (అవుగాములుయొక్క రూపాంతరము.)

ఔచితి. సం. వి. ఈ. స్త్రీ. ఉచితత్వము, యోగ్యత.

ఔచిత్యము. సం. వి. అ. న. 1. ఔచితి; 2. సత్యము.

ఔజ్జ్వల్యము. సం. వి. అ. న. ఉజ్జ్వలత్వము.

ఔజో. దే. వి. 1. కాలువ; 2. పనివాఁడు. "పనివానిపేరుగాభాసిలునౌజన." ఆం, భా. ద్వ. శూ. (అవుజోయొక్క రూపాంతరము.)

ఔటుగుండు. ద్వ. వి. చట్టిపిరంగిగుండు.

ఔడవము. సం. వి. అ. పుం. ఐదుస్వరములతోఁగూడిన రాగము.

ఔడు. వై. వి. పెదవిక్రిందిచోటు. (అవుడుయొక్క రూపాంతరము.)

ఔత్కంఠ్యము. సం. వి. అ. న. ఉత్కంఠ, తహతహ.

ఔత్కృష్ట్యము. సం. వి. అ. న. ఉత్కర్షము, మేలు.

ఔత్తానపాది. సం. వి. ఇ. పుం. ధ్రువుఁడు.

ఔత్సుక్యము. సం. వి. అ. న. ప్రియస్మరణాదులచేఁ గాలక్షేపంబును నోర్వలేమి, ఉత్సుకత్వము.

ఔదనికుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) వంటవాఁడు.

ఔదరికుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) పొట్టపోసికొనువాఁడు.

ఔదల. దే. వి. (ఔ+తల.) 1. నడితల; "సీ. ఔదలఁజదలేటిరేఁడరఁగలుబాలుఁడగుచందమామనుయ్యాలలూఁప." హరి. ఉ. ౨, ఆ.—2. తల. "అడుగుపగతునియవుదలనిడితి." సం. "మూర్ధ్ని తేపాంకృతః పాదః." భార. శల్య. ౨, ఆ. (అవుదలయొక్క రూపాంతరము.)

ఔదార్యము. సం. వి. అ. న. 1. ఉదారత్వము; 2. ఒక శబ్దగుణము. (చూ. గుణము.)

ఔదు. దే. వి. ఔజాయొక్క రూపాంతరము. "వ. వలిమించుక్రొమ్మించుఔదులీఁదియాఁది." స్వా. 3, ఆ. (మొదటిరూపము అవుదు.)

ఔదుంబరము. సం. వి. అ. న. ఒక లోహము, రాగి.

ఔద్దాలకము. సం. వి. అ. న. పుట్టలో పెట్టినతేనె.

ఔద్ధత్యము. సం. వి. అ. న. ఉద్ధతత్వము, ఏపు.

ఔపగవకము. సం. వి. అ. న. ఔపగవములసమూహము. (ఔపగవములు=ఉపగువునపత్యములు.)

ఔపచారము. సం. విశే. (అ. ఈ. అ.) ఉపచారమువలనఁ గలిగినది. (ఇక్కడ ఉపచారమనఁగా ఒక దానియందుండు ధర్మమును మఱియొకదానియందారోపించుట.)

ఔపధర్మ్యము. సం. వి. అ. పుం. పాషండధర్మము.

ఔపనిషదుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) ఉపనిషత్తు తెలిసినవాఁడు.

ఔపయికము. సం. విశే. (అ. ఆ. అ.) న్యాయముతోఁ గూడినది, యుక్తము.

ఔపవస్తము. సం. వి. అ. న. ఉపవాసము, పస్తు.

ఔపవాహ్యము. సం. వి. అ. పుం. రాజెక్కెడియేనుఁగు.

ఔపాసనము. సం. వి. అ. న. గృహస్థుఁడగు బ్రాహ్మణుఁడు ప్రాతఃకాలమునందు చేయు అగ్న్యుపాసన. విశే. ఉపాసనావిషయమయినది.

ఔమీనము. సం. విశే. (అ. ఆ. అ.) ఉమలుపండెడు నది. (పొలము.)

ఔర. దే. అవ్య. (ఔను+ర.) ఆశ్చర్యమును దెలుపును. (ఆమ్రేడితమందు ఔరౌర.) (రూ. ఔరా.) (అవురయొక్క రూపాంతరము.)

ఔరభ్రకము. సం. వి. అ. న. ఉరభ్రములసమూహము. (ఉరభ్రము=గొఱ్ఱె.)

ఔరసుఁడు. సం. వి. అ. పుం. తనకుధర్మపత్నియందుఁ బుట్టినకొడుకు.

ఔరస్యుఁడు. సం. వి. అ. పుం.——వై.——

ఔరు. దే. వి. వీరణము?. (అవురుయొక్క రూపాంతరము.)

ఔర్ధ్వదైహికము. సం. విశే. (అ. ఆ. అ.) అపార్ద్వానము.

ఔర్వము. సం. వి. అ. పుం. బడబాగ్ని, వార్వపుటగ్గి.

ఔర్వవ్రతి. సం. వి. న్. పుం. జలాహారనియమము గలవాఁడు.

ఔర్వశేయుఁడు. సం. వి. అ. పుం. అగస్త్యముని.

ఔల. దే. వి. అవలయొక్క రూపాంతరము. "ద్వి. సారథిరథమాలఁజనఁద్రోలనదియు." రా. యు, కాం. (మొదటిరూపము అవుల.)

ఔలు. దే. అ. క్రి. అగులుయొక్క రూపాంతరము. (మొదటిరూపము అవులు.)

ఔలెమ్ము. దే. అవ్య. (ఔను + లెమ్ము.) ఔనౌను. "మ. ఇదిభోజాత్మజకిచ్చినంగినుకతో నేమంచునూహించునో, మదిసాత్రాజితి దానికేనిపుడు ప్రేమంబంపినన్ దీనినె, ల్లిదముంజేసినజాడతోఁ చునొకో యౌలెమ్మిందు నేనుస్కెఁడె, ల్లదువోయే రికిఁబంపఁగాననుచులీలన్ రుక్మిణీకాంతకున్." పా. ౧, ఆ. (అవులెమ్ముయొక్క రూపాంతరము.)

ఔలే. దే. అవ్య. ఔలెమ్ముయొక్క రూపాంతరము. (మొదటిరూపము అవులే.)

ఔశీరము. సం. వి. అ. న. 1. చామరదండము; 2. శయనము; 3. ఆసనము. విశే. వట్టివేరువలనఁ బుట్టినది.

ఔషధము. సం. వి. అ. న. అగదము, మందు.

ఔష్ట్రకము. సం. వి. అ. న. ఉష్ట్రములసమూహము. (ఉష్ట్రము=ఒంటె.)

ఔసు. దే. వి. హౌసుయొక్క రూపాంతరము. (మొదటిరూపము అవుసు.)

క.

క. ఒకయక్షరము.

కంకటము. సం. వి. అ. పుం. కవచము, బొందలము.

కంకటి. వై. వి. మంచేము*. "సీ. కప్పుఁగుత్తుకవెట్టకన్నుముమ్మొసవాలుకంకటికోడుచేజింకపిల్ల." అచ్చ. యు, కాం.

కంకణము. ఉభ. దే. వి. జలపక్షివిశేషము. "చ. తలిరధరిత్రిసాఁచుగరుదాల్చినకేలనఁగంకణంపు మ్రోఁ, తలఁబులుదేలవండుపయిఁదాల్చినదుల్ వడిఁజొచ్చెవారిధిన్." ఆము. ౪, ఆ.—సం. వి. అ. న. 1. ముత్తెముల పగడములులోనగువానిఁ

కేర్చి గ్రువ్వఁబడినచేసరము; 2. చేతఁగట్టుకొను దు తోరము; 3. నీటిబొట్టు.

కంకణాయి. దే. వి. జలపక్షివిశేషము, కంకణము.

కంకతము. సం. వి. అ. పుం, న. దువ్వెన.

కంకతిక. సం. వి. ఆ. స్త్రీ.——వై.——

కంకపత్త్రము. సం. వి. అ. పుం. బాణము, అమ్ము.

కంకము. సం. వి. అ. పుం. రాపులుఁగు.

కంకముఖము. సం. వి. అ. పుం. కాఁచినలోహము నెత్తెడు సాధనము, పటుకాఱు.

కంకర. వై. వి. శిలావిశేషము. విణ. పరుషము. (కంకరగాడిద.)

కంకరగాడిద. వై. వి. కంచేరగాడిద, అశ్వతరము.

కంకాళము. సం. వి. అ. పుం. చర్మమాంసరహితము యిన యొమికలియెముకలగూఁడు, డొక్క.

కంకి. దే. వి. (జొన్నలోనగువాని) వెన్ను.

కంకు. దే. స. క్రి. 1. గద్దించు; 2. తిట్టు.

కంకుఁడు. సం. వి. అ. పుం. 1 కపటబ్రాహ్మణుఁడు; 2. రాపులుఁగులను జంపితినెడుబోయ; "శ్లో. కిరాతహూణాంధ్రపుళిందపుల్కసా ఆభీరకంకాయవనాఃకసాదయః, యేన్యేచపాపాయదుపాశ్రయాశ్రయాశ్శుధ్యంతితస్మైప్రభవిష్ణవేనమః." భాగ. ద్వి. స్కం.—3. యముఁడు; 4. యుధిష్ఠిరుఁడు.

కంగటి. వై. వి. కంకటియొక్క రూపాంతరము. "ఉ. భృంగితలంపఁగాఁబరమభృత్యుఁడునగ్గసఖుల్ పిశాచముల్, కంగటికాలునమ్మఁదగుకైదువు." జై. ౫, ఆ.

కంగాణము. దే. వి. కళ్లమునందలి కాలి.

కంగారు దే. వి. యుద్ధము. "సీ. పోరాటపోట్లాట పోరుకయ్యమువిప్వకంగారు కంగిసకలను దురము." ఆం. భా. ద్వి. క్ష.

కంగాళి. హిం. విణ. నీచమైన, అత్యల్పమైన.

కంగిస. దే. వి. యుద్ధము.

కంగు. దే. వి. నూలిపోఁగుతో నొకగా నేర్పఱచిన కన్ను. "ద్వి. బంగారుసంగగన్పడు కుట్టులమరు, కంగులఅవికలుగనుపట్టెదొడిగి." రా. బాల, కాం.

గునీపత్త్రము. సం. వి. అ. పుం. తుత్తురి.

గువు. సం. వి. ఉ. స్త్రీ. ప్రియంగువు, కొఱ్ఱలు.

గేలి. వై. వి. అశోకము. "సీ. పొగడనుగంగే లిఁదగవిరుల్ గలిగించె నెమ్మిఁగల్లుమిసితన్నియు నొకర్తు. య. ౪, ఆ.

కంగోరు. దే. వి. నిడుపుకాసె.

కంచి. వై. వి. కాంచీపురము. "గీ. కాఁచపుఁగోడలు కంచంతకాపురంబుఁ, బాలవంటికులంబుఁగీడ్ప అచియుటికె." పాండు. 3, ఆ.—విణ. పెద్ద*.

కంచిమేఁక. ద్వి. వి. పెద్దపొదుఁగుగల యొకదినుసు మేఁక.

కంచియ. దే. వి. 1. పసులుమేయుటకై దున్నకని లిపినపొలము, వివీతము; 2. కెముడుబలుసులో నగువానిచే నేర్పఱపఁబడిన వెలుగు, వృతి.

కంచుకము. సం. వి. అ. పుం. 1. అవిక; 2. కుబుసము; 3. పాముయొక్క కుబుసము; 4. కవచము.

కంచుకి. సం. వి. ఇ. స్త్రీ. ఓషధివిశేషము. న్. పుం. 1. అంతఃపురపుకావలివాఁడు; 2. విటుఁడు; 3. పాము; 4. అగరుమ్రాను.

కంచులిక. సం. వి. ఆ. స్త్రీ. కంచుకము, అవిక.

కంచె. దే. వి. కంచియయొక్క రూపాంతరము.

కంచెకోట. ద్వి. వి. వెదురుపేములోనగు వానిచేఁ గోటకుఁజుట్టు నేర్పఱపఁబడిన ఆవరణము, ప్రాచీనము.

కంచెగోడ. ద్వి. వి. కంపపాఁతినగోడ.

కంచెల. వై. వి. అవిక. "కంచెలతెగిపడ్డ." స్వా. ౫, ఆ.

కంచేము. వై. వి. 1. బంగారువెండిలోనగువానిచేఁ జేయఁబడినపాత్రము* "ఘనగతశంపఁగంచమిడికాటుకదీర్చి." ఆము. ౨, ఆ.—2. బంగారువెండిలోనగువానిచేఁజేయఁబడినభోజనపాత్రము*.

కంచేరి. వై. వి. కంచుపనిచేసి బ్రతికెడుజాతి*. (కంచరవాఁడు.)

కంచేరగాడిద. వై. వి. (కంచేరము+గాడిద.) కంచరమునకుఁ బూన్చెడు ఒకదినుసుగాడిద, అశ్వతరము.

కంచేరము. వై. వి. రథవిశేషము, గాడీ*.

కంచేరి. వై. వి. కంచుపనిచేయువాఁడు, కాంస్యకారుఁడు.

కంచు. వై. వి. ఒకలోహము, కాంస్యము.

కంచుకంటు. దే. వి. బాణలి. "కందువుబాణలికంచుకంటనఁదగు." ఆం. భా. ద్వి. వై.

కంచుమించు. దే. విణ. అగోచరము. "గీ. కాఁక మించులవినుమానికంపుజోదు, మంచుగమిఁగఁ

చుమించుగావించుకరణి." "వ. పటుభుజాస్ఫాలనంబుల ఖగంబులు మృగంబులుఁ గంచుమించునైపఱవ." రామా. ౫, ఆ.

కంజజాఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, తమ్మిచూలి.

కంజము. సం. వి. అ. న. 1. తామర; 2. అమృతము. పుం. వెండ్రుక.

కంజాతము. సం. వి. అ. న. పద్మము, నీటిపుట్టుగు.

కంజుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, నలువ.

కంజో. వై. వి. పక్షివిశేషము. (కౌంజయొక్క రూపాంతరము.)

కంట. దే. వి. 1. కనుట; "క. ఇంటం దేవులునఁ జచ్చుట, కుటుంబాపంబులొండుగలవెన్నపులకుణ్, బంబైకలనంబొలియుట, కంటనిధానంబు కంటకాదేమనకుణ్." భార. భీష్మ. ౧, ఆ. 2. నాట్యబంధము. "సీ. కంటయంచనఁగనుగట్టగ మనఁగనునాట్యబంధంబొప్పు." ఆం, భా. ప్ర. నాట్య.

కంటక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎఱ్ఱతుమ్మెద; 2. కడుఁదురీఁగ.

కంటకపుంఖి. సం. వి. ఈ. స్త్రీ. ములువెంపలి*.

కంటకఫలము. సం. వి. అ. పుం. పనస*.

కంటకము. ఉభ. దే. వి. విరోధోక్తి. "రగడ. అతిమిన నుజిగురునకునగుసెకంటకమాడ." స్వా. ౩, ఆ.— విశే. విరుద్ధము. "తగల. కడఁగిబుద్ధిబలంబుఁదద్ద యుఁగంటకంబుగఁజేసి." భార. ఆర. ౬, ఆ.— సం. వి. అ. పుం, న. 1. ముల్లు; 2. చేపలోనగు వానియెముక; 3. కాకి; 4. రోమాంచము; 5. వెదురు; 6. సూదిమొన.

కంటకారిక. సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడు*.

కంటకుఁడు. సం. వి. అ. పుం. క్షుద్రశత్రువు.

కంటగించే. దే. అ. క్రి. 1. విరోధించు. "గీ. కంట గించునుసాంఖ్యయోగంబటన్న." కాశీ. ౫, ఆ. "గీ. ఒంటికురువేరుపోఁచేకుఁగంటగింపరైరి." ఆము. ౫, ఆ.—2. నొచ్చు. (చూ. అలుగులపడు.)

కంటగిల్లు. దే. అ. క్రి. నొచ్చు. "సీ. ననలగ్రొండొడిమయొత్తినఁగంటగిలుమస్తకంబెట్టుమోచెనో కఱకుజడలు." పాండు. ర, ఆ.

కంటలము. దే. వి. 1. చిల్లరసరకులుంచియెద్దుమొదలగు వానిమీఁదవేసెడుసంచులజత; "ఎ, గీ. సలయు ముల్లెల్లఁదెమ్మకంటలపుబెడ్లు, నాయితముచేయుము." హరి. పూ. ౬, ఆ.—2. దూదిమూట.

కంటసము. దే. వి. విరోధోక్తి, విప్రలాపము. "ఎ, గీ. కంటసమ్మునాఁగనువిప్రలాపమ్ముచెలఁగు." ఆం, భా. ప్ర. వాక్య.

కంటసరి. వై. వి. మెడనుధరించెడియొకానొకసొమ్ము.

కంటియ. వై. వి. కంటె.

కంటివాలు. ద్వ. వి. (కల్లు+వాలు.) చక్రాయుధము. "సీ. ఇనిగదాదుక్కైదువసంకురవతమ్మికంటివాల్గిరిల బొక్కసములయ్యె." భద్రా. ౧, ఆ.

కంటు. దే. వి. పగ, విరోధము.

కంటె. యు. దే. అప. ఒకానొకవిభక్తి—వై. వి. మెడనుధరించెడి చక్రాకారపు స్వర్ణాభరణవిశేషము. "గీ. నలుదవనమాలకంటెయుమలినతనువు." ఆము. ౬, ఆ. (కంటియయొక్క రూపాంతరము.)

కంట్లము. దే. వి కంటలముయొక్క రూపాంతరము.

కంఠగుణిక. సం. వి. ఆ. స్త్రీ. వల్లకి, వీణె.

కంఠము. సం. వి. అ. పుం. 1. కుత్తుక; 2. కుత్తుకయొక్క ధ్వని; 3. సమీపము; 4. మంగ*.

కంఠిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కంటె; "ఉ. కంకణ కంఠి కాకటక కాంచి ముఖాభరణవ్రజంబులో." నై. ౭, ఆ.—2. మెఱుపు.

కంఠీరథము. సం. వి. అ. పుం. బాలకాదులక్రీడాశకటము, డయనము.

కంఠీరవము. సం. వి. అ. పుం. సింహము, సింగము.

కంఠేకాలుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, కఱకంఠుఁడు.

కంఠేరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దరిద్రుఁడు, బీద.

కండ. వై. వి. 1. పులకండము; "సీ. చింపివెల్కామతేమిచేసెడివనఁగావునెఱపైనకండమందేఁగలుగాని." జై. ౧, ఆ.—2. మాంసఖండము*; "గీ. ఖండాగ్రకొని కండతుండెములుగా ఖండించి." రామా. ౧, ఆ.—3. మాంసము*. "క. ఇందుభవత్తనువులఁగల, కండలునెత్తురును వేగఁగమ పంగానీ, యండజపతికానందమ, ఖండంబగుచుండుతుత్తుకలఁకలడంపణ్." మార్క. ౧, ఆ.

కండచక్కెర. వై. వి. పులకండము.

కండచక్క. వై. వి. కడుపులో కుడిప్రక్కనల్లనై యుండెడుమాంసవిశేషము, కాలఖండము. "వ. కండచక్కయనంగఁగాలఖండమలరును." ఆం భా. ద్వ. మ.

కండనము. సం. వి. అ. న. కంబూకము, తవుడు.

కండని. సం. వి. ఈ. స్త్రీ. ఉలూఖలము, ఱోలు.
కండియ. వై. వి. నూలికండె*.
కండువా. దే. వి. 1. వెడల్పుగలయంగవస్త్రము; 2. అడ్డదూలము.
కండువు. సం. వి. ఊ. స్త్రీ. ఖర్జువు, తీఁట.
కండూతి. సం. వి. ఇ. స్త్రీ.——వై.——
కండూయ. సం. వి. ఆ. స్త్రీ.——వై.——
కండూర. సం. వి. ఆ. స్త్రీ. దూలగొండి†. అ. పుం. ము. కంద†.
కండె. వై. వి. 1. జొన్నకంకి*; 2. పేనిననూలిచుట్ట*; 3. సాముచే మిక్కిలిగట్టిపడిన భుజముఖము*. "సీ. గుండెలుఁగండెలుఁగోళ్లనుగీళ్లనుదొడలును మెడలుఁదుత్తుమురుగాఁగ." అచ్చ. యు, కాం.
కండెము. వై. వి. సాముచేమిక్కిలిగట్టిపడినభుజముఖము. "కండెపుఁబిసాళియురంబున." విజ.౧,ఆ.
కండోలము. సం. వి. అ. పుం. పిటము, గంప.
కండోలవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలవీణె, కిన్నెర.
కంతి. వై. వి. 1. గడ్డవలెఁబుట్టెడురోగవిశేషము; 2. దద్దు*. "ద్వి. దుడ్డునవీఁపుకంతులుగట్టమోఁది." హరిశ్చ. ౨, భా. (ఇక్కడదద్దులనియే చెప్పవచ్చును. అయినను పాఠమిట్లున్నది.)
కంతు. దే. వి. గడువు.
కంతుఁడు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు, మరుఁడు.
కంతువు. సం. వి. ఉ. పుం. గాదె.
కంత్రాక్టు. ఆం. వి. పనిచేయుటకు ఒడంబడిక.
కంథ. సం. వి. ఆ. స్త్రీ. 1. చింపిగుడ్డలనుగూర్చికుట్టిన బొంత; 2. చింపిగుడ్డ; 3. మట్టిగోడ.
కంథటిక. సం. వి. ఆ. స్త్రీ. కంథ, బొంత.
కంథానాటము. సం. వి. అ. పుం. ప్రాకారము.
కంద. సం. వి. అ. పుం. కందగడ్డ. (దీనిని గొందఱు వైకృతముగా వాడియున్నారు.)
కందకము. దే. వి. అగడిత, పరిఖ.
కందణము. దే. వి. మల్లబంధవిశేషము. "సీ. కన్నాతచాంగణకందణంబుతిణింగి." ఆం, భా. ద్వి. ఉ.
కందనగాయ. దే. వి. గుండియ. "మ. మనుమున్ దెల్పును దూఱుదూఱుమటెకెంపున్ వెండియుం దూఱుఁగం, దనగాయంగలనల్పుఁదోఁపనఖశోణశ్రేణిచేవిక్రమం, బునవాఁడుగ్రతఁగొన్న యట్టివిలసన్మూర్తిత్రయీతేజమున్, గొనులీలన్ విదళింపవేయనురవక్షోభిత్తిమిథ్యాహరి." ఆము. ౪, ఆ.
కందము. ఉభ. వై. వి. పశుజాతిమూఁపు*. "ఉ. కందముతీరువృత్తముల గౌరవముం బదసౌష్ఠవంబుసొం, పుందగిలక్షణస్థితులఁ బొల్చియలంక్రియనందమొందిపెం, పొందఁగసత్కవీంద్రకృతియుంబలెసాదులుసంస్తుతింపమిం, చెందురగంబుళబ్దవివశీకృతకోవిదరాజలోకమై." రామా ౨, ఆ.— సం. వి. అ. పుం. 1. గడ్డ; 2. మబ్బు 3. పద్యవిశేషము; 4. కందగడ్డ; 5. తామరలోనగువాని దుంప.
కందరము. సం. వి. అ. పుం. 1. గుహ; (ఇది యీయర్థమునందు ఆకారాంత స్త్రీలింగమునగును.) 2. అంకుశము.
కందరాలము. సం. వి. అ. పుం. 1. కొండగోనుగు†; 2. కలజువ్వి†.
కందర్పుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.
కందళము. ఉభ. దే. వి. ఎద్దువీఁపుపై వేసెడుగంత. సం. అ. త్రి. 1. క్రొత్తమొలక; 2. అవ్యక్తమధురధ్వని; 3. ఉపరాగము; 4. కపాలము.
కందళి. సం. వి. ఈ. స్త్రీ. 1. టెక్కెము; 2. ఒకవిధమయినపొద; 3. ఇరువదియంగుళముల నిడివిగల లేడి. న్. పుం. ఇరువదియంగుళముల నిడివిగల యిఱ్ఱి. (అనికొందఱు.)
కందళించు. సం. అ. క్రి. అంకురించు, మొలచు.
కందళికము. దే. వి. ఎద్దువీఁపుపైవేసెడుగంత. "సీ. నూటపుఁదిరుగుళ్లఁగొలికిదామెనత్రాళ్లఁగందళికముఁగోలెకదురుకోల." హంస. ౫, ఆ.
కందాయము. సం. వి. అ. పుం. సంవత్సరమునందు మూడవభాగము.
కందారి. దే. వి. ఒకానొకచెట్టు, తీక్ష్ణకంటక.
కంది. దే. వి. సస్యవిశేషము, తువరి. బ. ధాన్యవిశేషము. (దీనిభేదములు— కొండకందులు, పొట్టికందులు.)
కందు. దే. అ. క్రి. 1. తపించు; "క. కందుగలపసిఁడి గాఁచినఁ, గందివివర్ణమయినట్లు." భార. సభా. ౨, ఆ.—2. నలుపగు. "ఎ, గీ. అతనికరతలద్వయావర్తితమ్ములై, కందియును మహాసుగంధకుసుమ, తతులుదొంటియట్లతమకంపువిడువక, యుండు." భార. అర. ౨, ఆ.—వి. 1. తాపము; "వ. కలాపూర్ణుండు నివ్విఘంబున నవ్వనిత డెందంబు

కందువాపి." కళా. ౭, ఆ.—2. నలుపు; "వ. ఇందుబింబంబునందుఁ గందునుంబోలె వాలధియందు వాలంబులొక కొన్ని నీలంబులై యున్నయవి." కాశీ. ౬ ఆ.—3. బిడ్డ. "సీ. చిన్ని వెన్నెలకందువెన్నుదన్ని సుధాబ్ధిఁబొడమిన చెలువతోఁబుట్టు మారు." స్వా. ౨, ఆ.

కందుఁడు. వై. వి. కుమారస్వామి.

కందుకము. సం. వి. అ. పుం. ఆ డెడుచెండు. (రూ. కందుకము.)

కందురు. వై. వి. కందురీఁగ.

కందువ. దే. వి. 1. జాడ; "వ. అచ్చోటి పెద్దలవలనఁగందువయెఱింగిచని తత్పుణ్యాశ్రమంబు ప్రవేశించిరి." కాశీ. ౨, ఆ.—2. సంకేతస్థలము; "క. కందువచోటికిఁగొనిపో, వందారరుగుటయు." భార. మా. ౧, ఆ.—3. ఋతువు; "సీ. వానకందులవల దివారాత్రములుజలధారల బయలుఁబడియుచుండి." నిర్వ. 3, ఆ.—4. ఏకాంతము; "గీ. సకియలత్తెఱంగుసకలంబునూహించి, కార్యగతిదలంచికడుఁజలించి, యిందువదనయున్నకందువకేతెంచి, పొంచినిలిచియాలకించినపుడు." విక్ర. ౧, ఆ. (మఱియుకందువచుట్టము, కందువమందిరము ఇత్యాదులెఱుంగునది.)—5. చమత్కారము; "చ. నెలయుదయించునప్పుడలనీరజముల్ కుముదంబులౌనురేల్, కలువలదాయరాకకుఁబగల్ కుముదంబులు నీరజంబులౌఁ, దలఁపఁగనింతవింతగలదాయని కందువ మాటలాడుచుం, దనరెఁ గిరీటిసారెదనప్రౌఢివిశారదుఁడై న్నుచుండఁగన్." విజ. ౧, ఆ.—6. ప్రదేశము; "క. నీకెదురుచూచుచుండితిఁ, గాకుత్థ్సాన్వయవరేణ్యకదునద్భుతమిహీ, లోకమునసిట్టిచరితం, బేకందువనైనఁగలదెయెవ్వరికైనన్." నిర్వ. ౧౧, ఆ.—7. సామర్థ్యము. "వ. సారథ్యంబుసేయువాఁడు లేమికివిషాదంబునొందిననీకందువసైరంధ్రి చెప్పినంబ్రియంబంది నిన్నుఁదోడ్తేరనన్నుఁబనిచిన." సం. "అచచక్షుహయజ్ఞానేసైరంధ్రీకౌశలంతవ." భార. విరా. ౪, ఆ.—8. తెగ; "లయగ్రాహి. దితినందనులతోడన్, బొందుపడసంధియొకచందమునఁజేసి రిరుకందువలవారు నరవిందభవునాజ్ఞన్." వి. పు. ౧, ఆ.

కందువాఱు. దే. అ. క్రి. (కందు+పాఱు.) మలినమగు. "అరవిందవిరోధియుఁగందువాఱె." కా. ౨, ఆ.

కందువు. ఉభ. దే. వి. బిడ్డ. (ఇది ప్రాచీనకవిప్రయోగములందు వు వర్ణాంతముగాఁ గనఁబడలేదు. సం. ఉ. పుం, స్త్రీ. పెనము.

కందెన. దే. వి. బండియిరుసునకుఁ బూసెడుమసి.

కందెఱ. ద్వ. వి. (కన్ను+తెఱ.) ఱెప్ప. "మ. మఱివాడంధక వృష్ణిభోజయదుసామంతాగ్రణీసేవఁగం, దెఱగాసాత్యకిరాముఁడుద్ధవుఁడుహార్దిక్యుండులోనైనకొం, దఱుమాత్యుల్ దనుఁజుట్టిరానమరెనాస్థానంబునంగృష్ణుఁడా, కఱకంఠుండుపరీతపారిషదరేఖంబూఁచుచందంబునన్." ఉ, హరి. ౨, ఆ.

కంధర. సం. వి. ఆ. స్త్రీ. మెడ. (రూ. కంధరము.) అ. పుం. ము. మబ్బు.

కంధి. సం. వి. ఇ. పుం. సముద్రము, కడలి.

కంప. దే. వి. ముండ్లమండ.

కంపకోట. ద్వ. వి. వెదురుపేములో నగువానిచేఁ గోటకుఁ జుట్టునేర్పఱపఁబడిన యావరణము, ప్రాచీనము.

కంపగోడ. ద్వ. వి. కంపఘాఁటినగోడ.

కంపణము. సం. వి. అ. పుం. ఆయుధవిశేషము. "వ. కణయ కంపణ ముసల ముద్గర పరిఘ పరశ్వధ కరవాల భిండివాల ప్రముఖ ప్రహరణంబులు." ఉ, హరి. ౪, అ.

కంపనము. సం. వి. అ. న. 1. కదలుట; 2. వణఁకుట. విణ. 1. కదలునది; 2. వణఁకునది.

కంపము. సం. వి. అ. పుం. వేపథువు, వణఁకు.

కంపరము. దే. వి. పాడె, ఖాటి.

కంపించు. సం. అ. క్రి. వణఁకు.

కంపితము. సం. విణ. (అ. ఆ. అ.) వణఁకెత్తినది.

కంపిల్లము. వై. వి. కాంపిల్యము.

కంపు. దే. వి. గంధము. "చనదిటులంటకంపెఱుఁగఁ జాలదునాసిక." భార. అశ్వ. ౨, ఆ. (వాడుకయందు దుర్గంధమని చెప్పుదురు.)

కంపుఁదుమ్మ. దే. వి. (కంపు+తుమ్మ.) విట్ఖదిరము.

కంపుటిరుగుడు. దే. వి. (కంపు+ఇరుగుడు.) భస్మగర్భ.

కంపె. దే. వి. తాంబూలపాత్రము. "సీ. తాంబూలపాత్రంబు తబుకటంచనఁగను గంపెయంచనఁగను గుంపెయనఁగ, జాలవల్లికయనఁగను." ఆం, భా. ద్వి. మ.

కంపెలుక. దే. వి. (కంపు+ఎలుక.) చుంచు, గంధమూషిక.

కంప్రము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలునది; 2. వణఁకునది.

కంబడి. వై. వి. కంబళి, కంబళము.

కంబమయ్య. వై. వి. (కంబము+అయ్య.) స్తంభోద్భవనృసింహస్వామి. "సీ. కంబమయ్యరోమె లుకలిగిన నీళొక్కగరుటాలమంతునిఁ గానుకి త్తు." య. ౨, ఆ.

కంబము. వై. వి. 1. స్తంభము; 2. మల్లపరికరవిశేషము*. "సీ.తత్సాధనంబులై తగుకంబముకొంణత." ఆం, భా. ద్వి. ఖ.

కంబమురాయఁడు. వై. వి. కంబమయ్య. "రాజుగాఁడమ్మకంబమురాయఁడు." య. ౧, ఆ.

కంబరత్రాఁడు. గ్రా. వి. కొబ్బరిపీచుతో నల్లిన త్రాఁడు.

కంబవల్లి. వై. వి. ఉపనయనమునందుఁ గడపటిదినము చేయుస్తంభపూజలోనగునది.

కంబళము. సం. వి. అ. న. నీరు. పుం. 1. కంబళి; 2.ఉత్తరీయము; 3.కంబళిపురుగు; 4. గంగడోలు; 5. ఏనుఁగుపక్కెర. డు. ఒక సర్పరాజు.

కంబళి. ఉభ. వై. వి. కంబళము. సం. న్. పుం. ఎద్దు.

కంబళిపండు. ద్వ. వి. పట్టుపురుగుచెట్టుపండు.

కంబళిపురుగు. వై. వి. శూకకీటము.

కంబాలాట. ద్వ. వి. (కంబాలు+ఆట.) బాలికాక్రీడావిశేషము. (చూ. అచ్చనగండ్లు.)

కంబి. సం. వి. ఇ. స్త్రీ. 1. వెదురుకమ్మి; 2. గరిటె.

కంబు. ఉభ. దే. వి. సజ్జపైరు. బ. సజ్జలు. సం.అ.న. 1. నీరు; 2. తల; 3. సుఖము. పుం. 1. గాలి; 2.నెమలి. (ఇట్టియేకాక్షరశబ్దములకు అమహదర్థమందుమాత్రము ఆధునికప్రయోగములయందు రూపమిట్లు కానఁబడుచున్నది.)

కంబుగ్రీవ. సం. వి. ఆ. స్త్రీ. మూఁడు ముడుతలుగల మెడ.

...బువు. సం. వి. ఉ. పుం, న. శంఖము. పుం. 1. ఏనుఁగు; 2. కడియము; 3. నత్తగుల్ల.

...బాకము. సం. వి. అ. పుం. కండనము, తవుడు.

...ము. సం. వి. అ. పుం, న. 1. కంచు; 2. కంచుటెన్నె; 3. మానవిశేషము. పుం. డు. ఒక రాక్షసుఁడు.

...గాతి. సం. వి. ఇ. పుం. కృష్ణుఁడు, వెన్నుఁడు.

కకపాల. వై. వి. సన్యాసులు తలచుగాఁజంకనుఁబెట్టుకొనెడి యొకదినుసుసంచి. "సీ. కకపాలకే దారకటకముద్రితపాణిఁగుఱుచలాతాముతోఁ గూర్చిపట్టి." స్వా. ౧, ఆ. (కక్కపాలయొక్క రూపాంతరము.)

కకవికలు. వై. వి. బ. యథాయథలు*. "క. కకవికలుగఁబోర్లాడుచు, వికసిల్లెడునాకడిందివీరుల యందుఁ." కళా. ౮, ఆ.

కకావికలు. వై. వి. బ. కకవికలుయొక్క రూపాంతరము. "ఉ. ఈడితశక్తి నంగజగతీశ్వరుసైనికులట్టు చెండుచెఁ, డాడఁగ నాత్మసైనికచయంబు కకావికలై కలఁగియ, వ్రీడతఁబాఱఁజొచ్చుట యు." కళా. ౮, ఆ.

కకుత్తు. సం. వి. ద్. స్త్రీ. 1. ఎద్దుమూఁపురము; 2. రాజచిహ్నము. విణ. శ్రేష్ఠము.

కకుదము. సం. వి. అ. పుం, న.——వై.——

కకుద్మంతము. సం. వి. త్. పుం. ఎద్దు. విణ. గొప్ప మూఁపురముగలది.

కకుద్మతి. సం. వి. ఈ. స్త్రీ. శ్రోణి, పిఱుఁదు.

కకుప్పు. సం. వి. భ్. స్త్రీ. 1. దిక్కు; 2. శోభ; 3. సంపెఁగదండ; 4. అల్లినజడ.

కకుభము. సం. వి. అ. పుం. 1. ఏఱుమద్ది; 2. వీణె కరివె; 3. రాగభేదము.

కక్కపాల. వై.వి. కకపాల. "ఎ,గీ. కక్కపాలయుఁ గత్తభాగమునఁబూని." విక్ర. ౨, ఆ.

కక్కరము. వై. విణ. కఱకు. "ద్వి. ఎక్కుడుముడిగిబ్బయెమ్ములుసొమ్ము, కక్కరంబగుతోలుకట్టెడు వలువ." భాగ. ౪, స్కం.

కక్కసపడు. వై. అ. క్రి. (కక్కసము+పడు.) 1. బాధపడు; 2. సంకటపడు. (చూ. కక్కసించు. కక్కసము.)

కక్కసపెట్టు. (కక్కసము+పెట్టు.) ద్వ. స. క్రి. 1. బాధపఱచు. "వ. ఇక్కరణిరక్కసులంగక్కసపెట్టి." రామా. ౮,ఆ.—2. సంకటపఱచు. (చూ. కక్కసము.)

కక్కసము. వై. వి. 1. కశ. "కక్కసంబులఁ సదసదగాఁగ వ్రేసియును." జై. 4, ఆ.—2. బాధ*; (చూ. కక్కసించు.)—3. సంకటము*. "క. చేరినఁగాసారాఖ్యుఁడు, రారమ్మనిమిగులనాదరమ్మునఁజోటిం, పారనొసఁగెఁగక్కసమని, గోరపడ కయివినుసాత్త్వికులచరితంబుల్." పర. ౧, ఆ.

—విణ. 1. కఠినము; "ఉ. ఈ కక్కసపుందనంబు కొంఱగాదని సారెకు బుద్ధిచెప్పినన్." ఉ, రా. ౭, ఆ.—2. కష్టము*. "క. ఒక్కనివిరివికి సెదొరల్, పెక్కండ్రె నెక్కనొకని వెంబడిననుఁగుల్, పెక్కండ్రు నిలువఁబనులగుఁ, గక్కసము కుదింపఁ జెంపఁగాఁగాకుండున్." ఆము. ౪, ఆ.

కక్కసించే. వై. స. క్రి. 1. బాధించు*; "ఉ. పోయినపిమ్మటం జనక పుత్త్రివదల్పులఁ గక్కసింపఁగాఁ, బోయెదు రాక్షసీనిచయముం గని." రామా. ౬, ఆ.—2. సంకటపరచు*. (చూ. కక్కసము.)

కక్కిరిబిక్కిరి. దే. విణ. తాఱుమాఱు.

కక్కు. దే. స. క్రి. 1. కడుపులోనిది వెలిపుచ్చు; 2. వెడలించు. "సీ. సరసీరుహముఖియును సభలోను లూకునిఁ బంచియాడించిన పరుసఁదనముఁ, గక్కించి." భార. భీష్మ. ౨, ఆ.—వి. అంపముతాయిలోనగువానికిఁగలుగఁజే సెడుగఱుకు. (ఈ యర్థమందిది కఱకుయొక్క మాఱురూపము.)

కక్కుఁదెవులు. దే. వి. (కక్కు+తెవులు.) వ్యాధివిశేషము.

కక్కుడు. దే. వి. కక్కుట.

కక్కుఱితి. దే. వి. 1. అశ్రద్ధ; 2. లోభము. "చ. కెఱుకులఁ బెట్టిపీరినడకించితొలంగెద మన్నవట్టిక, క్కుఱితియకాని దైవమనుకూలముగాదు." జై. ౬, ఆ.

కక్కుఱితికాఁడు. దే. విణ. 1. అశ్రద్ధగలవాఁడు; 2. లోభి. "ద్వి. కడఁగిపీనుఁగుమీఁదఁగంచంబు పెట్టి, కుడువఁగాఁజూచు కక్కుఱితికాఁడీతఁడు." హరిశ్చ. ౨, భా.

కక్కువాయి. ద్వ. వి. కాసరోగవిశేషము.

కక్కెర. వై. వి. పక్షివిశేషము. "గీ. గ్రద్దయును గాకికముఁజానుగక్కెరయును." హరిశ్చ. ౨, ఆ. (క్రక్కెరయొక్క రూపాంతరము.)

కక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. కచ్చె; 2. పోటి. అ. పుం. ము. 1. చంక; 2. కసెము; 3. గడ్డి; 4. పొద; 5. ఎండినయడవి.

కక్షపాల. సం. వి. ఆ. స్త్రీ. కకపాల. "ఎ. గీ. అక్షమాలనువస్తులకక్షపాల." సా. 3, ఆ.

కక్ష్య. సం. వి. ఆ. స్త్రీ. 1. తొట్టికట్టు; 2. మొలనూలు; 3. ఏనుఁగునడుమునఁగట్టెడు మోకు; 4. వాఁకుడు†.

కగ్గము. వై. వి. కత్తి, ఖడ్గము.

కచ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడేనుఁగు. అ. పుం. ము. 1. వెండ్రుక; 2. కట్టు; 3. ఎండినపుండు. డు. బృహస్పతికొడుకు.

కచంకనము. సం. వి. అ. న. నిర్ణయింపఁబడినదినమునందుం చెడి యంగళ్లవరుస. సంత.

కచంగల. సం. వి. ఆ. స్త్రీ. జంతువులు మిక్కిలి తిఱుచుగాఁగలనేల.

కచిక్కు. దే. వి. పొడుచుటయందగు ధ్వన్యనుకరణము. "ద్వి. చికటారిఁగొంది కచిక్కునఁబొడిచె." విష్ణు. ఉ. ౪, ఆ.

కచేలము. సం. వి. అ. న. జాబుమడుపు.

కచేరి, కచ్చేరి. హిం. వి. కొలువుకూటము, ఉద్యోగశాల.

కచోలము. సం. వి. అ. పుం. మానవిశేషము.

కచ్చరము. సం. విణ. (అ. ఆ. అ.) మయిలది.

కచ్చా. హిం. విణ. పచ్చి, తక్కువ, నీచమైన.

కచ్చి. దే. వి. (సాలెవాఁడు) లేక కొయ్యలను పడుగునందుఁ జొప్పించెడు సందు.

కచ్చించే. యు. దే. స. క్రి. సారెలులోనగువాని నడపు. వై. అ. క్రి. కచ్చఁగట్టు. "క. కచ్చించిమల్లులిద్దఱు, మచ్చరగమనులావు మెఱయమత్తకరులురెం, డిచ్చఁజెను దెంచుచాడ్పున, నచ్చటికే తెంచినిలిచిరధిపతియెదురన్." హరి. పూ. ౯, ఆ.

కచ్చిక. దే. వి. కాలిన పిడకతునుక.

కచ్చితము. వై. విణ. ఎచ్చుతక్కువలులేక సరిగానుండునది*.

కచ్చియ. వై. వి. కలహము*.

కచ్చె. వై. వి. కచ్చియయొక్క రూపాంతరము.

కచ్చెపోతు. ద్వ. విణ. కలహశీలుఁడు.

కచ్చేరి. వై. వి. 1. న్యాయవిచారణస్థలము; 2. వినోదగోష్ఠి*.

కచోరము. వై. వి. కచ్చూరకము†. (దీనినే గంధకచోరమందురు.)

కచ్చె. వై. వి. 1. వెనుకఁజెక్కుకొనెడు దోవతికొంగు; 2. కాసె*; "గీ. కచ్చయమరఁబట్టికాళ్లును జేతులు, ప్రేలమత్తగజములీల మెఱయ, ముష్టిబలువు నెఱయముక్కునవాతను, నెత్తురొలుక మల్లునెత్తివైచె." భార. విరా. ౨, ఆ.—3. గోఁచి*. "సీ. మొలకచ్చకట్టుపై మలఁగినపచ్చనినునుఁగొంగు దిండుగానులిచికట్టి." హరి. పూ. ౭, ఆ.

కచ్చేడము. యు. దే. వి. దూదిజీలకఱ్ఱలోనగువానిఁ దెచ్చెడుబండి. వై. కౌపీనము. "ఎ, గీ. ఇనుప కచ్చడాల్ కట్టుకొనుమునిముచ్చులెల్ల." స్వా. ౨, ఆ.

కచ్చే. యు. దే. స. క్రి. సారెలులోనగువానినడ పు. వి. 1. గర్వము; "సీ. వరుసతోనోషధీవల్లీ మతల్లులుకాంతివైభవలక్ష్మికచ్చువదల." కాశీ. ౧, ఆ.—2. ఊకు; "ఉ. పంచశిలీముఖుండు తుదబా ణమునన్ జగమెల్లగెల్చియ, ర్ధ్యంచితపుష్పవృష్టి మరుదావళినింపఁగనిప్పుడల్లుము, డ్రించినజాడఁ దెల్పెసుదతీమధుపంబుపరిచ్ఛదచ్చటా, కంచుకి తోత్పలంబుతుదకచ్చునఁజిక్కియ చంచలాకృ తిన్." వసు. ౪, ఆ.—3. సిగబంతి. "ఎ,గీ. భా నుబింబంబుపొడిచెఁబ్రభాతలక్ష్మి, కబరిభారంబు మీఁదిచెంగలువకచ్చు." కాశీ. 3, ఆ.–4. పెద్ద వాసాము. వై. ఆస. "సీ. క్షీరోదమధ్యస్థలీరత్న నగగుహాగర్భనివాసంబుకచ్చువదలి." పాండు. ౨, ఆ.

కచ్చేకొను. దే. స. క్రి. ఆశించు. "వారలీమేలం బుల్ పచరించికచ్చుకొనిరే." రసి. ౫, ఆ.

కచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. 1. చిమ్మట; 2. ఒకమాతృక. (చూ. మాతృక.) అ. పుం. ము. 1. వెనుకచెక్కు కొనెడుదోవతికొంగు; 2. గోఁచి; 3. కసెము; 4. ఓడయంగము; 5. దరి; 6. పూఁదోఁట; 7. ప్రక్క; 8. నందివృక్షము.

కచ్ఛటిక. సం. వి. ఆ. స్త్రీ. కౌపీనము, గోఁచి.

కచ్ఛపము. సం. వి. అ. పుం. 1. తాఁబేలు; 2. ఒక నిధి; 3. మల్లబంధవిశేషము.

కచ్ఛపి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుతాఁబేలు; 2. సరస్వతియొక్కవీణె; 3. మొటిమ.

చ్ఛుర. సం. వి. ఆ. స్త్రీ. 1. గంట్లకచోరము*; 2. రెగడిదూలగొ*; 3. వాఁకుడు*.

చ్ఛురుఁడు. సం. వి. అ. పుం. జారుఁడు. విణ. గజ్జి గలవాఁడు.

చ్ఛువు. సం. వి. ఊ. స్త్రీ. విచర్చిక, గజ్జి.

చ్చూరకము. సం. వి. అ. పుం. గండకచోరము*.

కచ్చూరము. సం. వి. అ. పుం. గంట్లకచోరము*.

కజ్జలము. సం. వి. అ. న. 1. కాటుక; 2. చీఁకటి. పుం. మబ్బు.

జ్యా, ఖజ్యా. హిం. వి. పోరు, జగడము.

కజాయము. వై. వి. కజ్జాయము, భక్ష్యము. "క జాయంబులిందెన్నెనున్నవిక్రొత్తయట్టికల." పాండు. ౪, ఆ. (కజ్జెముయొక్కరూపాంతరము.)

కజ్జెము. వై. వి.——వై.——"కజ్జంబులునుబండ్లు గంధమాల్యంబులు ధృతరాష్ట్రసుతులువుత్తెర." భార. ఉద్యో. 3, ఆ.

కజ్జాయము. వై. వి.(కజ్జెముయొక్కరూపాంతరము.)

కజ్జూరము. వై. వి. ఖర్జూరము*. "మ. సురపొన్నల్క లిగొట్లు చందుగులు కజ్జూరంబులల్బెందలున్." య. ౫, ఆ.

కట. దే. అవ్య. సంతాపమునుదెలుపును. "గీ. కట వియోగిలోకంబులుకటకటఁబడ." సా. ౨, ఆ. (రూ. కటా. ఆమ్రేడితమందుకటకట,కటకటా.)

కటంబకాఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కూరలువండె డువాఁడు.

కటంభర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడేనుఁగు; 2. కటు కరోహిణి*; 3. గొంతెమగోరు*.

కటకట. దే. వి. కొలుకుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము. (పండ్లు కటకటకొరికెను.) (చూ. గొంఁడ్రించు.)

కటకటఁబడు. ద్వ. అ. క్రి. (కటకట+పడు.) 1. కో పించు; "గీ. అనినఁగటకటఁబడియిట్టులాడుచె ల్ల, నతనివిజయముసందియమనుటగాదె." సం. "ఇత్యుక్తః కుపితోరాజా మత్స్యః పాండవ మ బ్రవీత్." భార. విరా. ౫, ఆ.—2. బాధపడు. "క. వందిజనంబులుమాగధ, బృందంబులు సం స్తుతింపఁబెంపొందుచుమ్రో, లందిరిగెడు క్ర వ్యాదుల, క్రందున నీవీను లిపుడు గటకటఁబ డవే." భార. ద్రో. ౨, ఆ.

కటకటాలు. దే. వి. బ. ఇనుపకమ్ములులోనగువాని చే నేర్పఱచెడియడ్డు, (రూ.) కటకటాకమ్ములు.

కటకము. సం. వి. అ. పుం, న. 1. కడియము; 2. కొండనడుము; 3. ఏనుఁగుకొమ్మునకువేసెడు పొన్ను; 4. రాజధాని; 5. సముద్రమునందుఁగలి గెడి యుప్పు.

కటకరము. వై. వి. గంధర్వమృగము. "సీ. గంధర్వ మానుగడంతికటకరమంచనఁగాను." ఆం. భా. ద్వి. సిం.

కటకాముఖము. సం. వి. అ. పుం. అభినయహస్త విశేషము. (బొట్టన నడిమిప్రేళ్లసందునఁ బొటన ప్రేలుచొప్పించి యఱచేతిచాయప్రాల్చి యుం

గరవుఱ్ఱేలిని జిటికెనఱ్ఱేలిని నించుకంతవంచి పొడవుగాఁబట్టినది.)

కటకారుఁడు. సం. వి. అ. పుం. 1. చాఁపలల్లువాఁడు; 2. మేదరవాఁడు.

కటపెట. దే. వి. ఒరయుటయందగు ధ్వన్యనుకరణము. "ద్వి. కఠినోరుదంష్ట్రలుకటపెటనొరయ." భాగ. ౭, స్కం.

కటభీ. సం. వి. ఈ. స్త్రీ. 1. మానేరుతీఁగ; 2. ఒకానొక మ్రాను.

కటము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగుచెక్కిలి; 2. చాఁప; 3. అతిశయము; 4. పీనుఁగు; 5. ప్రతిజ్ఞ; 6. మొల; 7. శ్మశానము.

కటాక్షము. సం. వి. అ. పుం. 1. కడకన్ను, 2. కడకంటిచూపు.

కటాక్షించే. సం. స. క్రి. కడకంటఁజూచు.

కటాదము. సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

కటారి. వై. వి. 1. కత్తి. "చ. కలకలనవ్వుచుఁ గన్నెపశిఖామణి హొన్ను గనీబులోనియి, ట్టలపుమెఱుంగుచాయల బెడంగుకటారి జరీనదూసిమం, త్రుఁబుగనశూద్రుమస్తముకఱుక్కనఁద్రుంచె." ఉ, రా. ౭, ఆ.—2. బాఁకు. "కలికిమిటారియం గజుకటారి." శశాం. ౪, ఆ.

కటారికత్తియ. వై. విశ. కటారిగలది. (ఆఁడుది.) "ఒక్కొకతతెంబువుఁబోండ్లుకటారికత్తియల్." కళా. ౧, ఆ. (రూ. కటారికత్తె.)

కటారికాఁడు. వై. విశ. కటారిగలవాఁడు "బిరుదుకటారికాండ్రు." కళా. ౮, ఆ.

కటారు. వై. వి. కత్తి. "చ. భర్తయుఁ గా, శరమొకటేసి తెల్లకవెసన్ని గుడక్ నఱకెంగటారునన్." "గీ. చొచ్చెఁగొలఁకునెలకు. మారుపై మారుఁ డసుచు కటారుఁబోలి." ఉ, రా. ౭, ఆ. (ఈ గుంభకర్తృ ప్రయోగములయందుమాత్రమిది యుకారాంతముగాఁ గానఁబడుచున్నది.)—2. బాఁకు.

కటాహము. సం. వి. అ. పుం 1. మూనెలోనగునవికాఁచెడి కడవ; 2. కప్పెర; 3. తాఁబేటివెన్నుచిప్ప; 4. ఒకానొక దీవి; 5. అప్పుడే కొమ్ములు తలచూపెడి యెనుపదూడ.

కటి. సం. వి. ఇ. స్త్రీ. మొల. ఈ. స్త్రీ. పిప్పలి*.

కటిక. వై. వి. మాంసమమ్మువాఁడు. "గీ. కటికవానిల్లునాటికిఁగన్న పెట్టె." భల్లా. ౧, ఆ.—2. వెండిబెత్తమువాఁడు*. "వ. బంగారుజలపోతబెత్తంబులనటనఘటియిల్లఁగటికవారుసారెకు బరాబరిసేయుచు నేగుదేర." కళా. ౭, ఆ. (కట్టికయొక్క రూపాంతరము.) (చూ. కట్టిక.)

కటికమెకము. వై. వి. ఖడ్గమృగము.

కటికి. దే. విశ. 1. అధికము. "కటికినవ్వు."—2. కఠినము. "కటికినేల."—3. సాంద్రము. "కటికిచీఁకటి."

కటినము. సం. వి. అ. న. పత్రఫలాదులుంచెడుబుట్ట.

కటిల్లకము. సం. వి అ. పుం. 1. కప్పు; 2. కాఁకర*; 3. నల్లగగ్గర*.

కటీరము. సం. వి. అ. పుం. మొల. "సీ. పట్టసూత్రమయంబు పసిఁడియొడ్డాణ మేయిగురుఁబోఁడి కటీరమెక్కెనొక్కొ." కాశీ. ౪, ఆ.

కటుంభర. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి*.

కటుక. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి*. అ. న. ము. సొంటి పిప్పలి మిరియములు.

కటుక్కు. దే. వి. కొఱుకుటయందగుధ్వన్యనుకరణము.

కటుతుంబి. సం. వి. ఈ. స్త్రీ. చేఁదుగల సొర*.

కటుమరలు. దే. వి. బ. చెక్కిళ్ల మీఁదిభాగములు, హనువు. "సీ. తళుకుఁజెక్కులువెల్లఁదనముమెల్లనఁదాల్చెఁ గనరానికటుమరల్ పెనుపునొందె." చంద్రా. ౧, ఆ.

కటురోహిణి. సం. వి. ఈ. స్త్రీ. కటుకరోహిణి*.

కటువు. ఉభ. వై. వి. పాడె. సం. వి. ఉ. స్త్రీ. 1. కటుకరోహిణి*; 2. నల్లావ; 3. ప్రేంకణము*. న. కానిపని. పుం. 1. కారము; 2. వాసన. విశ. 1. ఇంపుకానిది; 2. కారముగలది; 3. మచ్చరముగలది; 4. వాఁడిమిగలది; 5. వాసనగలది.

కటోలవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలవీణె, కిన్నెర.

కట్ట. దే. వి. 1. మోపు; 2. చెఱువులోనగువానికట్ట. అవ్య. సంతోషమునుదెలుపునది. (రూ.) కట్టా.

కట్టకడ. దే. వి. (కడ+కడ.) అన్నిటికిఁగడ.

కట్టడ. దే. వి. 1. నియమము; "క. ఏయేకట్టడలెవ్వరి, కాయాకట్టడలుతప్పకధిపతిప్రజలన్, నాయమునఁబ్రోవవలయుఁగృ, పాయుతుఁడైతస్కరాదిబాధలఁడుపుచున్." కళా. ౭. ఆ.—2. తీరు. "క. వీరలమునివేషంబుల, కారణమునఁగాకయొడలికట్టడయును ముఖ, శ్రీరామణీయకంబును, హీరమణునియట్లకాదెయిరువురకరయన్." నిర్వ. ౧౦, ఆ.

కట్టుపడు. ద్వ. అ. క్రి. బద్ధమగు.

కట్టుపాటు. ద్వ. వి. 1. కట్టుపడుట; 2. నిబంధనము.

కట్టుబండి. దే. వి. సకలపరికరసహితమైన శకటము. "ఉ. మొన్న మేరుగిరిపాటినిశాచరినంతచేసెనే, డేపునఁగట్టుబండి నిదియుందలుఁజూడఁగనింత చేసె." వి. పు. ౭, ఆ.

కట్టుబడి. దే. వి. బంటునకిచ్చెడుమాన్యము. "సీ. ఇగురుకై జీతపుచెక్కటీలకు గుజ్జుపటాపుమామిడి కట్టుబడిగఁజేసి." చంద్ర.

కట్టుమట్టు. దే. వి. 1. పసులనుగట్టుచోటు; (దీని నీ యర్థమందు కట్టుముట్టని వాడుచున్నారు.) 2. ఉనికితావు; "సీ. ప్రాకారిముఖ్యదిక్పాలక నిలయంబు గ్రహతారకంబులకట్టుమట్టు." భల్లా. 3, ఆ.—3. ఏర్పాటు. "వ. దుష్టనిగ్రహశిష్టపరిగ్రహంబుగానసప్పట్టణంబుసుగ్రీవాజ్ఞనడవంగట్టుమట్టుచేసి." రామా. ౫, ఆ.

కట్టుమామిడి. దే. వి. చిలుకలులోనగునవి కొఱుకకుండ పండ్లుమూసికట్టఁబడిన మామిడి✝.

కట్టుమ్రాను. దే. వి. తెప్ప, ప్లవము.

కట్టువ. దే. వి. వెలుగు, వృతి. "సీ. ఆటతిప్పలువ్రచ్చిపాటబండులుగూల్చికట్టువలన్నియుఁ గాడుచేసి." అచ్చ. సుం, కాం.

కట్టె. వై. వి. కట్టియయొక్క రూపాంతరము.

కట్టెడ. దే. వి. ఎడనెడ కట్లుగల సర్పవిశేషము.

కట్టెపాఁప. ద్వ. వి. ఒకానొకచెట్టు.

కట్టెవిఱుపుమాట. ద్వ. వి. పరుషవచనము, కఠినోక్తి.

కట్నము. దే. వి. కానుక. "క. నానాదేశంబులధర, ణీనాథులుగట్నమిచ్చి నెఱిఁబుత్తేరంగా." హరి. పూ. ౮, ఆ. (కట్టనముయొక్క రూపాంతరము.)

కట్ఫలము. సం. వి. అ. పుం. పినగుమ్ముడు✝.

కట్ల. వై. వి. ఒకానొకతీఁగ, ఖట్వ✝.

కట్లంక. దే. వి. విరుసడ్డలపైనుంచెడి యొంటిగుడ్డ.

కట్లగుదియ. ద్వ. వి. ఆయుధవిశేషము, ముసుండి.

కట్లజెట్టి. దే. వి. కట్లుగల పెద్దజెట్టి.

కట్లదండ. దే. వి. ఎడనెడ బంగారుకట్లుగ్రుచ్చిన నల్లపూసల సరము.

కట్లపురుగు. ద్వ. వి. సర్పవిశేషము.

కట్లబల్ల. ద్వ. వి. (కట్లు+బల్ల.) కత్తెరకాళ్లమడుపు బల్ల.

కట్లమారి. దే. విశే. కట్లుగలది. "సీ. కిన్నెరకాయ బువన్నెవాసిలియంచుఁ గట్లమారుల నుద్దిగట్టఁదగునె." చంద్ర.

కట్లసంచి. దే. వి. (కట్లు+సంచి.) చుట్టు అరలేర్పఱిచి కుట్టిన నిడుపాటి గుండుసంచి.

కట్లి. వై. వి. మంచెపుడోలి*.

కట్లియ. దే. వి. బంగారు తూనికగుండు.

కట్లె. దే. వి. కట్లియయొక్క రూపాంతరము.

కట్వాంగము. సం. వి. అ. పుం. దుండిగము✝.

కఠము. సం. వి. అ. పుం. కఠస్వరము. డు. 1. ఒకానొక ఋషి; 2. ఆ ఋషిచెప్పిన ఋక్కులను జదువువాఁడు; 3. ఆ ఋక్కులను దెలిసినవాఁడు.

కఠారము. సం. వి. అ. పుం. 1. కత్తి; "క. ప్రతిఘటియింపఁగవచ్చునె. ప్రతిభటులకు నసమసమర ఘట్టనుతోడన్, శతకోటిదృఢకఠార, క్షతశాత్రవుతోడ లింగసచివునితోడన్." భీ. ౧, ఆ. "క. ఘోరక్రోధంబునన, వ్వీరోత్తముసాజ్ఞనొక్కవెసనన్నక్తం, చారిణినప్పుడపట్టిక, ఠారంబునముక్కుఁజెవులుడగ్గఱఁగోయన్." సం. "ఉద్ధృత్యఖడ్గంచిచ్ఛేదకర్ణనాసంమహాబలః." రా. అర. ౧, ఆ.—2. బాఁకు. "వ. కఠారకుఠారగదాదండభిండివాలకరవాలశూలముసలముద్గరతోమరచక్రాదినానాయుధపరివృతబాహుదండుండును." వీర. ౪, ఆ. "వ. కఠారంబులఁబొడిచియుఁ గుఠారంబులనఱికియు." రా. యు, కాం.

కఠింజరము. సం. వి. అ. పుం. నల్లగగ్గెర✝.

కఠిన. సం. వి. ఆ. స్త్రీ. బెల్లపుచక్కెర. అ. న. ము. వంటకుండ. విశే. గట్టి.

కఠిని. సం. వి. ఈ. స్త్రీ. ఖటిక, బలపము.

కఠిల్లకము. సం. వి. అ. పుం. 1. కప్పు; 2. కాఁకర✝. 3. నల్లగగ్గెర✝.

కఠిల్లు. దే. వి. హాతియందగుధ్వన్యనుకరణము. "వ. పరిహాసితసితేతరపాషాణపాటవంబులగు విషాణ పరిఘంబులొండొంటిందాఁకి కఠిల్లు పెఠిల్లు మనంబోరు కారుపోతుల కోలాహలంబులం బ్రతిశబ్దంబులీనుకోనలును." స్వా. ౪, ఆ.

కఠోరము. సం. విశే. (అ. ఆ. అ.) కఠినము, గట్టి.

కడ. వై. వి. 1. దిక్కు; "గీ. దిక్కరాయఁడుతెమిమీఱరేవెలందిఁ, బెండ్లియగునికడయును పేరఁటాలు, మొనసిరైయైరేనినీటికైముంచుపసిఁడి, కుండయనఁబ్రొద్దుమున్నీటఁగ్రుంకెనంత." అచ్చ.

ఆర, కాం.—2. అంతము*; "సీ. నిడుపునఁదూరుపుఁబడమరరై రెండు కడలునంబోనిధిఁగదిసియుండు." భార. భీష్మ. ౧, ఆ.—3. దూరము*; "వ. ప్రాణవల్లభుండున్నవనంబునకరిగి కడనయుండి పరికించి." కళా. ర, ఆ.—4. పార్శ్వము*; "సీ. హయముక్రేళ్లు బుకునోయని రెండుకడలందు వాగెవట్టిరిమత్స్యవత్సపతులు." కళా. ౭, ఆ.—5. సమీపము*; "క. కడునమరక్తియు నేర్పును, గడఁకయుఁగలవారినుఱకగడవఁగనెగ్గుల్, నొడివెడువివేకశూన్యుల, కడనుండెడునంతకంటెఁ గష్టముగలదే." ఆము. 3, ఆ.—6. స్థానము*. విణ. అంత్యము*. "వ. ఎయ్యదికడగానిష్కల్మషుండనగుదు." భార. శాం. ౧, ఆ.

కడంగరము. సం. వి. అ. పుం. 1. పొల్లు; 2. పొల్లుకసవు.

కడంగరీయము. సం. వి. అ. పుం. పొల్లుకసవుమేసెడియెద్దు.

కడంబము. సం. వి. అ. పుం. కలంబము, కూరనార.

కడఁక. దే. వి. యత్నము. "ఉ. దానినం, టందతిమెఱ వరాహము కడంక నదస్మిత మయ్యెనయ్యెడన్." విక్ర. 3, ఆ.

కడకొఱవి. దే. వి. కాలిమిగిలిపొగసెడికట్టె. "క. జ్ఞాతులుతమలోఁబొందినఁ, జేతోమోదమునఁజెలఁగిచెలువొందుదుర, న్నీతింబాసినవిగతవి, భూతింగడకొఱవులట్లు పొగయుదురధిపా." భార. ఉద్యో. ౨, ఆ.

కడఁగు. దే. అ. క్రి. యత్నించు. "క. మునినాథనీవుమునుము, ట్టనెచెప్పినజాలుమతికడంగఁడు." ఉ, హరి. ౫, ఆ.

కఁజు.. దే. వి. గోకర్ణమృగము. "సీ. గోకర్ణనామంబగునుగడంజుకడఁజునా." ఆం, భా. ద్వి. కిం.

౯. దే. వి. కంటికడప్రక్కచోటు, కణఁత. "ఎ, . కడంతయనఁగశిరఃపార్శ్వమంతకారి." ఆం, ా. ద్వి. మ.

. దే. వి. గంధర్వమృగము. "పులులంద్రుండంతులందునిమి." శుక. ౧, ఆ.

ము. ద్వి. అ. క్రి. (కడమ + పడు.) తగ్గు. హరిసూకరరూపంబున, హరిణాదిమృగాల మహర్షులజంబై, హరసుతుఁడు పూజ్యుం౦, డరె వారలగౌరవము కడంబడియెనొ పంచ. వేం. ౧, ఆ.

కడకుఁబోవు. ద్వి. అ. క్రి. (కడకున్+పోవు.) బహిష్ఠయగు.

కడకొఱవి. దే. వి. కాలఁగామిగిలినకట్టె. "ద్వి. పొంతయొల్కలలోనఁబొడవడికాలి, కొంతచిక్కిన కడకొఱవులఁదెచ్చి." హరిశ్చ. ౨, భా.

కడగండ్లమారి. దే. విణ. కష్టశీలుఁడు.

కడగండ్లు. దే. వి. బ. (కడ+కండ్లు.) కష్టము.

కడగట్టు. ద్వి. స. క్రి. (కడ+కట్టు.) నిర్ణయించు. "క. మునుమున్న కాదెయార్యులు, వినుతనిజజ్ఞానదృష్టివిధిఁదిరముగఁగ, న్గొనికడగట్టినవారీ, తనియాదృశభావచేష్టితములఖిలములున్" హరి. పూ. ౮, ఆ.

కడగన్ను. ద్వి. వి. (కడ+కన్ను.) కటాక్షము.

కడగొట్టు. ద్వి. అ. క్రి. (కడ + కొట్టు.) చచ్చు. "మ. కెడసెన్ దుష్టులుడింకవేసెనెలఁగుల్ గిట్టెన్ బులుల్ సింగముల్, కడగొట్టెన్." సా. ౧, ఆ.—విణ. కడపటి. (కడగొట్టుకొడుకు, కడగొట్టుచెల్లెలు. మొ.)

కడచేను. ద్వి. అ. క్రి. 1. చచ్చు; "సీ. జననాథశల్యుండుసమసె సౌబలుఁడు గీటడఁగె నులూకుండుమడిసెసకల, సంశప్తకులుఁగడచనిరి." భార. శల్య. ౧, ఆ.—2. నశించు; "గీ. ఇట్లుచేసిశక్తియెల్లనుగడచన్న, నతఁడు నేలవ్రాలెనతిరయమున." భార. అను. ౧, ఆ.—3. ముగియు. "క. అనఘాయీ యజ్ఞమువిధి, సనాథబుత్విక్ప్రయోగసంపూర్ణంబ, య్యెనుగడచన నేరదునడు, మనయుడుగునుభూసురోత్తమనిమిత్తమునన్." భార. ఆది. ౨, ఆ.—స. క్రి. దాఁటు. "క. వననిధినవలీలంగడ, చనువానిప్రసాదమొంది సతులు గృహంబుల్, ధనములునఖిలసుఖంబులు, మనమారంగాంతురోలిమర్కటులెల్లన్." రా. కిష్కిం, కాం.

కడచే. దే. అ. క్రి. 1. గతించు; "క. చింతింపకు కడచినపనికి."—2. చచ్చు; "క. మహాహవమునసె, వ్వనిచేజటాయువీల్గెను, ఘనుఁడాదశరథసఖుండుకడచెనెయకటా." రా. కిష్కిం, కాం. —3. నశించు; "సీ. అలివేణివదనచంద్రామృతంబునఁగానికడచు నేమోహాంధకారభరము." భాను. ర, ఆ.—4. మేరమీఱు; "ఎ, గీ. ధరణీధరములుగూలంగధరణిపడఁక, జలధు లఁపొంగిక

డవఁగ." మార్క. ౨, ఆ.—5. హెచ్చు. "క. వడిగల్గిహంసగతికిం, గడవఁబఱచువారను." భో. ౫, ఆ.—స. క్రి. దాఁటు. "గీ. అలసుమంతునివీడ్కొనియర్కవంశ, ఘనులుగంగాతరంగిణిఁగడచి." రామా. ౫, ఆ.

కడచుక్క. వై. వి. రేవతీనక్షత్రము.

కడతెగు. ద్వి. అ. క్రి. సమాప్తమగు. "క. ఉడుమండలంబుదాఁకను, వడినేగితిఁగోటదాఁట వచ్చునొయంచున్, గడతెగకయంతకంతకుఁ, బొడవయ్యెనునాకుదాఁటిపోరాదయ్యెన్." మై. ౨, ఆ.

కడతేఱు. ద్వి. అ. క్రి. 1. చచ్చు; "సీ. శార్దూలముఖుఁడీల్గె స్తనితహస్తుఁడు సెల్లెదీర్ఘజిహ్వుఁడు గడతేఱిపోయె." అచ్చ. సుం, కాం.—2. తీఱు; "అట్లుకాదే విరహజ్వరంబుకడతేఱుసె." భో. 3, ఆ.—3. సమాప్తమగు. "సీ. ధ్రువమండలంబు నరుంధతిఁగనుశక్తికింటికిఁగలుగంగఁ గానకున్న, ముక్కునవలపలఁజెక్కవాసినయట్లుదోఁచినఁబూర్ణచంద్రుండుమలినుఁ, డైకానవచ్చిననాయువు సంవత్సరంబునఁ గడతేఱురాజముఖ్య." భార. శాం. ౬, ఆ.

కడప. యు. దే. వి. ఇంటిగడప, దేహళి. (కొన్నిదేశములయందిట్లు పరుషాదిగా వాడుచున్నారు.) —వై. కదంబము*.

కడపల. వై. వి. అంతము. "ఎ, గీ. ఏది మొదలేదికడపలయేది మధ్యము." భీ. ౬, ఆ.

కడపు. దే. ప్రే. 1. ఇయ్యకపొమ్మను; "ఏపట్టునన ర్థులంగడప." భో. 3, ఆ.—2. చంపు; "సీ. ప్రక్కనిద్రితుఁడైన రాకొమారునిఁజేరి బిగియారఁ గుత్తుకపిసికికడపి." హరిశ్చ. ౫, ఆ.—3. త్రోలు; "అరదంబుదారకుండుగడప." ఉ. హరి. ౪, ఆ. —4. వదలు. "చ. నీయనుజులనల్వురంగడపు మర్జునుచేతకుసమ్మతించితిన్." భార. ఉద్యో. ౪, ఆ.

కడపుఁజేయి. దే. వి. (కడపు+చేయి.) చుక్కాని, అరిత్రము. "సీ. వైరిసైన్యాబ్ధిలోవచ్చు గెల్పులనావఁగడఁజేర్చుప్రాఁకుడుఁగడపుఁజేయి." పా. ౧, ఆ.

కడమ. దే. వి. 1. కొఱఁత; "క. కడమయొకింతయు వలదని." హరి. ఉ. 3, ఆ.—2. శేషము. "క. మొదలనెనాకుంగలిగిన, యుదిశంఖసుదర్శనాంకవాదిసహితమై, పొదలెడిప్రపత్తియిఁకనడ, పెదఁగడమయుఁబడుచునిమ్ము ప్రేమదలిర్పన్." పర. ౪, ఆ.

కడమపడు. ద్వి. అ. క్రి. కొఱఁతపడు.

కడముంత. ద్వి. వి. కొయ్యముంతవంటి చిన్నమట్టిపాత్రము.

కడముట్టు. ద్వి. అ. క్రి. 1. సమాప్తమగు; "సీ. తన సేవగాఁబురందరుఁడు గట్టించుకెంపులహజారము కడముట్టనొక్క." కళా 3, ఆ.—2. సిద్ధించు. "క. నీవలనన కడముట్టిన, దైవతమహిమయును." పాండు. ౧, ఆ.

కడయొత్తు. ద్వి. వి. (కడ+ఒత్తు.) గృహవిశేషము యొక్క చుట్టుగోడయందలి కంబములమీఁది దూలము.

కడలి. దే. వి. మున్నీరు, సముద్రము.

కడలికూఁతురు. దే. వి. సిరి, లక్ష్మి.

కడలిఱేఁడు. దే. వి. నీటిరాయఁడు, వరుణుఁడు.

కడలివెన్న. దే. వి. చంద్రుఁడు. "రగడ. కడలివెన్నయువేఁడివేలుపుగాడ్పునగ్గియు నెల్లగాములు." అచ్చ. యు, కాం.

కడలు. దే. వి. అల. "సీ. తూలెడుపయ్యెదదుఃఖాంబునిధిలోనఁగడలుచందంబునఁగడలుకొనఁగ." హరి. పూ. ౯, ఆ.

కడలుకొను. దే. అ. క్రి. 1. అతిశయించు; "క. విడువకకావేరినియుం, పడరన్ స్నానంబుసేయున నఘులకు సిరుల్, గడలుకొను." శేష. ౪, ఆ.—2. ఉప్పొంగు; "గీ. ఇవ్విధమునఁగృష్ణుఁడేగినపిదపటి, కథవినంగనాకుఁగౌతుకంబు, మనమునిండిగడలుకొనుచున్నయదివివ, రించిచెప్పు మునివరేణ్యయనుడు." భార. ఉద్యో. 3, ఆ. — 3. వ్యాపించు. (రూ. కడల్కొను. "వీఁకంగేసరంబుల్గడల్కొన." భార. ఉద్యో. ౨, ఆ.)

కడలొత్తు. ద్వి. అ. క్రి. (కడలు+ఒత్తు.) వ్యాపించు. "సీ. కరమూలములజిగికడలొత్తి." హరి. పూ. ౧, ఆ.

కడవ. వై. వి. పెద్దకుండ*.

కడవఁబడు. ద్వి. అ. క్రి. (కడవన్+పడు.) గతించు. "గీ. కడవఁబడిమున్ను వహ్నిం, గడుకొనిపడినవియకానికద్రూసుతులం, బడనీనింకన్." భార. ఆది. ౨, ఆ. (స్వార్థమునపడు.)

కడవతీటు. ద్వి. వి. వాద్యవిశేషము, తుడుము.

కడవసము. దే. వి. తోలు. "క. కడవసములుగోలలుగ, ష్పడములువీరలధనంబు." భార. ఆది. ౭, ఆ.

కడవాఁడు. ద్వ. విణ. 1. అన్యుఁడు; 2. కనిష్ఠుఁడు. "సీ. గారాపుమీతల్లికడవాఁడఁగానియేగణుతింపఁగడవాఁడఁగాఁజుమయ్య." స్వా. ౫, ఆ.

కడవెళ్లు. ద్వ. అ. క్రి. సమాప్తమగు. స. క్రి. దాఁటు. "ఎ. గీ. విరహవారిధి నేఁగడవెళ్లు టెపుడు." ప్రభా. 3. ఆ.

కడసరము. దే. వి. శ్యేనవిశేషము. "సీ. కన్నెలేడులమీఁదగాటంపుబీరంపుఁగడసరంబులఁజోఁపికం డడంచి." రసి. ౧. ఆ.

కడాని. దే. వి. అపరంజి, తప్తకాంచనము.

కడారము. సం. వి. అ. పుం. గోరోజనమువంటి వర్ణము. విణ. గోరోజనమువంటి వర్ణముగలది.

కడాసము. దే. వి. కడవసముయొక్క రూపాంతరము. "సీ. చర్మనామముకడాసముకడవసమన." ఆం. భా. ద్వి. ప్ర.

కడి. దే. వి. 1. కబళము, 2. వాసన. "సీ. కడివోదు వాకిమ్మ పడఁతి యీగేదంగి ననఁ గడివోమిముం దతికెఁజూడు." ఆము. ౨, ఆ.

కడిఁది. దే. వి. ఆపద. "క. అడిగ్రాఁగుడనకయిప్పటి, కడిఁదికి నేమాంసమైనఁగ్రక్కునఁగోనిరం, డె డసేయకనుచునరిపినఁ, గడువడిఁబలుఁపురునుబోయిగహనములోనన్." పంచ. నా. ౧, ఆ.— విణ. 1. అధికము; "చ. ఆత్మశరీరకర్తనం, బనఘుఁడు చేసిచేసి తనయుంగమునం గలమాంసమెల్లఁబె, ట్టినను గపోతభాగమ కడింది గ డిందుచునుండెన త్తులన్." భార. అర. 3, ఆ.—2. అశక్యము; "ఎ. గీ. నవసిపావసి యనుదినముఁ బరిప్రేష్యులై, యునికిదలఁపనర్థమునకచూవె, యట్టిదుఃఖలబ్ధమైనట్టియర్థంబు, విడుచుటెవ్విధమునఁగడిఁది గాదె." భార. అర. ౬, ఆ.—3. కఠినము. "చ. నుపమముల్ రతిస్మరులయాటకు నర్మములంచుఁ జెప్పెపె, ట్టినపుపుబంతులీసతికడిందిచనుంగవ." శౌ. ౭, ఆ.

డలు. ద్వ. వి. బ. ఖండఖండములు. "ఖడ్గరోనిమేనుకడికండలుగఁజేసి." య. 3, ఆ.

ను. దే. అ. క్రి. (కడి+కొను.) కబళించు. మెచ్చినమచ్చికగలిగిన, నిచ్చిననీవచ్చుఁగాక ప్పనొరులకున్, జిచ్చుఁగడిగొనఁగవచ్చునె, చిచ్చఁటచూపచ్చుపడిన శివునకుఁదక్కన్." భా. ౫. ౬, స్కం.

కడితము. వై. వి. ఘట్టించిన నీలపటపులెక్కపుస్తకము*. "ఉ. దక్కఁగ వ్రాసితిన్ మనుపటమునయందుసుశర్మపాపముల్, లెక్కయెఱుంగరాదులవలేశమువానికినట్టివ్రాఁతయం, దక్కజమిప్పుడొక్కటియునక్షరరూపము లేదు దేవనే, డక్కడితంబుగట్టియిడినట్టులయున్నది కప్పదేలుచున్." పాండు. ౫, ఆ.

కడితి. దే. వి. గోకర్ణమృగము. "వ. పిడికడితికదుపు నురవడికి విఱిగిపడిన విటపి విటపంబుల." స్వా. ౪, ఆ.

కడిమి. యు. దే. వి. 1. అతిశయము; "ఎ. గీ. కెనిసి యాఁకటికడిమినయ్యా నిలసుతుఁడు." ఉ. రా. ౫, ఆ. "క. కేళికమనీయకానన, పాళికవెలువడికురంగపాళికశాబిం, బాలికలుబాలికడిమిన్, బాలికఁదెచ్చిరివిహారభవనంబునకున్." వసు. 3, ఆ.—2. ఆధిక్యము; "చ. వెరవునలావునంగడిమిబీరమునంబొలుపొందురాచదేవర." య. ౨, ఆ.—3. పరాక్రమము. "గీ. నీలుఁడంతకఁ బలుకుఁదేలు వెండ్రుకలరా, కానిబంటుఁబోదివికడిమినెక్క, కడిమిఁబెటికివైచెఁగడిమిజేజేలుమి, న్నుననఁజెలంగికన్గొనుమఁబొగడఁగ." అచ్చ. యు, కాం. (ఈ యర్థము ప్రశస్తముగాఁ దోఁచలేదు.)—వై. కడప*. (దీనిభేదములు—నీరుకడిమి, బట్టకడిమి.)

కడిమిడి. దే. విణ. పచ్చికగలది (నేల.) "వ. పచ్చనికడిమిడిపట్టునం జటాయువుందలంచిదర్భపూతంబుగాఁ బిండంబు పెట్టి." సం. "శకునాయ ద దౌరా మోరమేధ్యాహరతశాద్వలే." రా. అర. ౨, ఆ.

కడియపుటట్టు. ద్వ. వి. (కడియము+అట్టు.) భక్ష్యవిశేషము. "సీ. బుడుకులుసుకియలుఁగడియంపుటట్లు వెన్నప్పాలుపడియంబులప్పడాలు." కళా. ౭, ఆ.

కడియము. వై. వి. హస్తభూషావిశేషము, కటకము.

కడిలము. వై. వి. ఒకానొకచెట్టు.

కడివోవు. దే. అ. క్రి. (కడి+పోవు.) చెడు. "తాల్మికడివోయిననించుకలజ్జలావునన్." ఉ, హరి. ౫, ఆ. "ద్వి. ఎలనవ్వుకడివోవదెసఁగదుదప్పి." హరిశ్చ. ౧, ఆ.

కడు. దే. ద్ర. అత్యంతము. (వృత్తియందచ్చుపరమగుచో డకారమునకు టకారద్వయమాదేశంబగు. ఉదా. కట్టనుఁగు, కట్టనువు, కట్టలుక, కట్టాణి, కట్టాయితము, కట్టావి, కట్టెండ, కట్టెదురు, కట్టెజ్జి. మొ. (చూ. ముడియ.)

కడుఁదురు. వై. వి. కందురీఁగ, గండోలి.

కడుకొను. దే. అ. క్రి. 1. అతిశయించు; "క. వెలయాలివలపుకడుకొని, వెలకుఁ బొగ లేకవాఁడు వెసఁ జీఁకటులన్, గలవారియిండ్లచెలులకుఁ, గలవారపుసొమ్ము వెరఁజిగైకొనఁజొచ్చెన్." శేష. ౪, ఆ.—2. ఉత్సహించు. "క కడఁగిపృకోదరుఁడ సురన్, బడఁగవడిన్ వైచి వామపాదంబునఁజే, ద్వడవానిఁబొమ్ముఁదాఁచెన్, గడుకొనియసురయును లేచికడునుద్ధతుఁడై." భార. ఆది. ౬, ఆ.

కడుగు. దే. అ. క్రి. ప్రక్షాళించు. వి. బియ్యములోనగునవి కడిగిననీరు, తండులీణము.

కడుజు. దే. వి. శ్యేనవిశేషము. (చూ. అణుజు.)

కడుపు. వై. వి. 1. కుక్షి; 2. గర్భము.

కడుపుమంట. ద్వ. వి. ఓరువలేనితనము, ఈర్ష్య.

కడుపూఁద. ద్వ. వి. (కడుపు+ఊఁద.) 1. జలమలములుకట్టికడుపుబ్బరించెడిపశురోగము; "గీ. నరిడిపుప్పకప్పనావురుగడుపూఁద, యదరుఁద్రిక్కయనఁగనడరి." హరి.పూ.౬, ఆ.—2. ఈర్ష్య.

కడుపేడు. దే. వి. (కడున్+పేడు.) మేదరవాఁడు కట్టుకట్టెడు సన్నని వెదురుపేడు.

కడువు. దే. అ. క్రి. కడుగుయొక్క రూపాంతరము.

కడెము. వై. వి. కడియముయొక్క రూపాంతరము.

కడ్గు. దే. అ. క్రి. ప్రక్షాళించు. "అడుగులుఁ గడ్గి." భార. అశ్వ. ౪, ఆ.—వి. బియ్యములోనగునవి కడిగిననీరు. (కడుగుయొక్క రూపాంతరము.)

కడ్డాయము. దే. వి. బోము, బలాత్కారము.

కడ్డి. వై. వి. 1. బలపపుఁగోవు; 2. పాళము*. 3. పుడక. (రూ. కడ్డీ.)

కడ్పు. వై. వి. 1. కుక్షి; "భూతములున్నవిగాక కడ్పునన్." హరి. పూ. ౫, ఆ.—2. గర్భము. (కడుపుయొక్క రూపాంతరము.)

కడ్మి. యు. దే. వి. 1. అతిశయము; 2. ఆధిక్యము; 3. పరాక్రమము. "సురేశ్వరునిఁగడ్మింబట్టితుష్టాడనోపినపుత్త్రుందగనిత్తు." రా. బాల, కాం.—వై. కడపటి. (కడిమియొక్క రూపాంతరము.)

కణ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకానొకయీఁగ; 2. జిలకఱ్ఱ; 3. పిప్పలి*. అ. పుం. ము. 1. నీటిబొట్టు; 2. నూక; 3. లేశము.

కణఁక. దే. వి. కడఁకయొక్క రూపాంతరము. "సీ. కణఁకనిచ్చలుఁ బ్రదక్షిణము గాఁ దిరుగుచుఁ జెలఁగియుండును గల్పజీవియగుచు." భాగ. ౫, స్కం. ౨, ఆ.

కణఁకు. దే. వి. ఇంగలము. "ఎ.గీ. సొరిదివిహరించు కపులొక్కచోటఁగూడి, కడిఁదిచలిచేత మేను లుకడుసడంక, రాత్రి మెఱుఁగారుఖద్యోతరాజిఁజూచి, కణఁకుకాఁబోలుననిసీతుగాయుచుండ." పంచ. నా. ౧, ఆ.

కణఁగు. దే. అ. క్రి. కడఁగుయొక్క రూపాంతరము.

కణఁజము. వై. వి. 1. ధాన్యముంచెడుపాఁతఱ; "చ. అలవిబుధాలయాహితిలయమ్ములనెప్పుడుతోడఁబుట్టవుల్, దలకొనియుండఁగాఁగరిసెలంగణఁజమ్ములనెత్తరామిచే, నిలిచినకుప్పకావలికి నిల్పుదురప్పురిఁగొంగుబత్తెపుం, గొలుచునకియ్యకొల్పిహలికుల్ బికిరమ్ముపాసంగువేలుపుల్." చంద్రా. ౧, ఆ.—2. ధాన్యముంచెడుగరిసె*. "సీ. కదలిరాయఁడుమిన్న గలమిన్నగమిడాఁపఘటియించుబంగారుకణఁజమనఁగ." ఉ, రా. ౧, ఆ. (ఇక్కడ కోటనుత్ప్రేక్షించినాఁడు.)

కణఁజు. దే. వి. కడఁజుయొక్క రూపాంతరము.

కణఁత. దే. వి. కడఁతయొక్క రూపాంతరము.

కణఁతి. దే. వి. కడఁతియొక్క రూపాంతరము. "చ. పులులుకురంగముల్ కరటిపోతము లేదులు మన్నుఁబిళ్లుదు, ప్పులుకణఁతుల్ కిటుల్ చెవులపోతులుకొర్నవఁగండ్లుభల్లుకం, బులుచమరీమృగంబులెను బోతులుకస్తురిపిల్లులాదిగాఁ, గలమృగరాజిఁ బెక్కువిహగంబులఁగానుకలంపెదంద్రికిన్." కాశీ. 3, ఆ.

కణయము. సం. వి. అ. పుం. కుంతవిశేషము. "వ. కణయ కంపణ ముసల ముద్గర పరిఘ పరశ్వధ కరవాల భిండివాల ప్రముఖ ప్రహరణంబులు." ఉ, హరి. ౪, ఆ.—శరవిశేషము. (అనికొందఱు.)

కణిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నీటిబొట్టు; 2. గోదుమరవ; 3. అత్యంతసూక్ష్మవస్తువు; 4. నెల్లి*.

కణిఁతి. వై. వి. రోగవిశేషము; కంతి. (కడితియొక్క రూపాంతరము.)

కణిశము. సం. వి. అ. న. సస్యమంజరి, ఎన్ను.

కణిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) కడుఁగొంచెము.
కణీయస్సు. సం. విణ. (స్. ఈ. స్.)——పై.——
కణుఁదురు. వై. వి. కడుఁదురీఁగ.
కణుజు. దే. వి. కడుజుయొక్క రూపాంతరము.
కణ్వము. సం. వి. అ. న. పాపము. పుం. డు. ఒకానొక ఋషి.
కత. వై. వి. 1. కథ; "క. కతలుగ మాసంసార, స్థితులెల్లను జెప్పె." స్వా. 3, ఆ.—2. వృత్తాంతము*. "మ. అక్కతలెల్లన్ విని పక్షికంతుఁ డపలల్లం బెంచె నుద్వేలుఁడై." రామా. ౮, ఆ.
కతకము. సం. వి. అ. పుం. చిల్ల†.
కతన. వై. క్ర. కారణముచేత.
కతము. వై. వి. 1. కారణము; "క. క్రమమున నీచేసిన ప్రశ్నములకుఁ బ్రత్యుత్తరంబు సన్నతి నతుష్యుత్తముఁ డీవేఁడిచ్చునతని కతమునను శాపాంతము గు బుధస్తుత నీకున్." భార. అర. ౪, ఆ.—2. గుఱుతు. "క. రతిపతి హాళాహళిందన, యతిధైర్యధనంబుఁ గొల్లలాడెనటంచున్, గతమిచ్చు కరణి నిచ్చెం, బతియొక తెలనాకు మడుపుఁ బ్రాణేశ్వరికిన్." (కతమిచ్చుకరణిన్ — తెలుపువిధమునని యర్థము.) రామా. ౪, ఆ.
కతుక్కు. దే. వి. కొఱుకుటయందగు ధ్వన్యనుకరణము. "గీ. ఒక్కనక్క వలఁ గతుక్కునఁ గొఱికితా, నవలఁ జనఁగ వెంటఁ దవిలె బలము." శుక. ౧, ఆ.
కత్తరి. దే. విణ. 1. నానావర్ణములుగలది, శబలము; (కత్తరియావు, కత్తరియెద్దు. మొ.)—2. వర్ణసాంకర్యముగలది. "క. ఉత్తమసతి శూద్రునితోఁ, జిత్తజసుఖకేళి వాంఛఁ జేసినఁ బ్రాయ, శ్చిత్తమున శుద్ధిఁ బొందును, గత్తరిపురుషునకుఁ బాయుగర్భం బైనన్." విజ్ఞా. ఆచా, కాం.
కత్తరిగలయు. దే. అ. క్రి. (కత్తరి+కలయు.) సంకరమగు. "క. పెరుగును వడ్లును గలిపిన, కరణిన్ వర్ణాశ్రమములు కత్తరిగలయున్." జై. ౫, ఆ.
కత్తరిల్లు. దే. అ. క్రి. చలించు. "ఎ, గీ. కటములదరం గమీసాలుఁ గత్తరిల్ల." వై. ౭, ఆ.
[క]త్తలాని. వై. వి. తెల్లని గొరిజయుఁ దోఁకయు వెం[డ్రు]కలునుగల నల్లగుఱ్ఱము. "అందలి కత్తలానిగములు." అచ్చ. బాల, కాం. (చూ, కర్తలాణము.)
[కత్త]ఁడు. వై. వి.——పై.——
[కత్తళ]ము. దే. వి. బొందలము, కవచము. "ఉ. పాంచాలుర నెల్లఁ దీవ్రశరజాలములం బొలియించి కానిభూ, పాలక పుచ్ఛఁ గత్తళము." సం. "సాహత్వా సర్వపాంచాలాన్ విమోక్ష్యే కవచం విభో." భార. శల్య. ౨, ఆ.
కత్తళీఁడు. దే. విణ. (కత్తళము+ఈఁడు.) కవచము దొడిగినవాఁడు, వర్మితుఁడు.
కత్తి. వై. వి. 1. ఖడ్గము; 2. మంగలికత్తి, క్షురిక*; 3. మల్లబంధవిశేషము*. "సీ. కల్లంబు రాటంబు కత్తితొక్కిస తొట్టి రూణింపు బరిపోటు రొండి ప్రేటు." ఆం, భా. ద్వి. ఖ.
కత్తికాసు. వై. వి. పడ్లవాని ఆయుధవిశేషము.
కత్తిపిడిక. వై. వి. ఈండ్రవాని కత్తులబుట్ట.
కత్తిపీఁట. వై. వి. కూరఁ గఱుగుటకుఁ బీఁటయందమర్చిన కత్తి, ఈలిక.
కత్తిమందు. ద్వ. వి. 1. కత్తియొఱకు పూయుం వర్ణము; 2. గడ్డలకు పూయుమందు.
కత్తియ. వై. అప. ఒకానొక స్త్రీ ప్రత్యయము. (అంటుకత్తియ, చెలికత్తియ. మొ.)
కత్తియము. దే. వి. అంకెలయడ్డబంతి.
కత్తిరించు. వై. ప్రే. వస్త్రములోనగువాని ఛేదించు. "ఎ, గీ. హత్తిమిత్తి చందంబున హత్తి వెడఁద, కత్తిఁ గుత్తికను బిఱానఁ గత్తిరించి, సత్తిమత్తిల్ల బలిసె సెసత్తి సెక్కఁ, డవనిపతియిచ్చు మేలుమేలను చుమెచ్చు." చంద్రా. ౨, ఆ.
కత్తిరిల్లు. వై. అ. క్రి. ఛిన్నమగు. "గీ. అతని రెండు తొడలను వెసఁ గత్తిరిలఁగనఱికె." శుక. ౧, ఆ.
కత్తివాతియమ్ము. వై. వి. (కత్తివాయి+అమ్ము.) అర్ధచంద్రబాణము. "గీ. వాఁడియైన కత్తివాతియమ్మును గొని, పగతు శిరము చెక్కలెగయఁ గొట్టెఁగి." సం. "ఏవముక్త్వా సటాస్తస్య పంచచక్రే వృకోదరః, అర్ధచంద్రేణ బాణేన." భార. అర. ౬, ఆ.
కత్తువ. దే. వి. 1. మన్ను కెల్లగించెడు గసిక; 2. గనిమ.
కత్తృణము. సం. వి. అ. న. 1. కామంచిగడ్డి; 2. నాఁచు.
కత్తె. వై. అప. కత్తియయొక్క రూపాంతరము.
కత్తెము. దే. వి. కత్తియముయొక్క రూపాంతరము.
కత్తెర. వై. వి. 1. కత్తిరించెడు ఆయుధము; 2. భరణి మూఁడు నాలుగుపాదములయందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమందును సూర్యుఁడుండు కాలము; 3. కృత్తికానక్షత్రము. "సీ. పూచిన కొలవిపూఁబొదరింటి చందాన గత్తెరయొక్క చోఁగదలకుండె." కాశీ. ౧, ఆ. కత్తె

రవలె మృగములను ఖండించుటచే కుక్క కియ్యఁబడిన పేరు. (చూ. గబ్బి.)

కత్తెరకాలు. ద్వ. వి. అందలపుకాళ్లకు అడుగున పోటిగానమర్చెడు మార్పుకాలు.

కత్తెరగాయము. ద్వ. వి. గవాక్షవిశేషము. "మ. కత్తెరగాయంబులగండ్లముంగడలసందిం గొమ్మ కొమ్మకాని రం, తరముకా సాదనదీవెలెత్తి." ఉ, హరి. ౨, ఆ.

కత్తెరచీల. ద్వ. వి. మీటమునసలచీలవదలిరాకుండ దాని చివర రంధ్రమున నడ్డముగా వేసెడు చీల.

కత్తెరబావిలీ. ద్వ. వి. స్త్రీకర్ణభూషావిశేషము.

కత్తెరవంగ. వై. వి. పెద్దనంగ.

కత్తెరవాసము. ద్వ. వి. ఎదురెదురుగాఁ గత్తెరవలె నుంచెడు వాసము.

కత్రి. దే. వి. జక్కిణియను ఆటయొక్క ఒకయంగము. "సీ. లాగు మైసిరియుఁబల్లటియుఁగత్రియు బెళ్లువిలసిల్లుజక్కిణివిధమొకర్తు." ఉ, రా. ౬, ఆ.

కత్రించు. వై. స. క్రి. కత్తిరించుయొక్క రూపాంతరము. "ద్వి. కత్రించికొనిపోయెఁగంఠమాత్రముల." రా. యు, కాం.

కథ. సం. వి. ఆ. స్త్రీ. ఇంచుక సత్యమైన కల్పిత ప్రబంధము. (కాదంబర్యాది.)

కథకుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. కథచెప్పెడువాఁడు; 2. చెప్పెడువాఁడు.

కథనము. సం. వి. అ. న. చెప్పుట.

కథించే. సం. స. క్రి. చెప్పు. "క. అనుటయు వైశంపాయనుఁ, డనఘా లెస్సకథయడిగి తచ్యుతకథలాం, ఛననామధామ మాత్రం, గొనియాడి కథింతు నీదుకోరికయలరన్." హరి. ఉ. ౫, ఆ.

కథితము. సం. విశ. (అ. ఆ. అ.) చెప్పఁబడినది.

కద. యు. దే. అవ్య. ప్రసిద్ధినిదెలిపెడి. "ఎ, గీ. అతివచిఱునవ్వువీక్షించునప్పుడుకద, యాశరచ్చంద్రచంద్రిక యింపొనర్చు." ఉ, రా. ౪, ఆ. (రూ. కదా. చూ. కాదా.)—వై. వి. 1. కథ; 2. వృత్తాంతము*. "క. మొదలనొకవేగువానిం, గదలరయఁగఁబనిచి పిదపఁగార్యము సేయం, బదిలమనిపలికెశరభుఁడు." రా. యు, కాం.

కదంబకము. ఉభ. వై. విశ. మిశ్రము. "చ. వినీలకేశముల్, ముడివడకుండఁదీర్చివిరులుంగురువేరుఁగదంబకంబుగాఁ, బొడవుగఁ గొప్పువెట్టి." పంచ. నా. ౨, ఆ.—సం. వి. అ. న. గుంపు. పుం. తెల్లావలు.

కదంబము. ఉభ. వై. విశ. మిశ్రము. "సీ. పన్నీటితోఁగదంబముచేసిపూసినమృగనాభిపసరాచనగరుదెలుప." ఆము. ౨, ఆ. (వృత్తియందంత్యవర్ణలోపంబు వికల్పంబుగానగు. కదంబకావి.)—సం. వి. అ. న. గుంపు. పుం. 1. కడపి; 2. తెల్లావలు.

కదంబించే. వై. అ. క్రి. మిళితమగు. "సీ. సాంబ్రాణిధూపవాసనఁగదంబించు వీధుల మంగళద్రవ్యములుఘటించి." జై. ౭, ఆ.—అం, ప్రే. మిళితముచేయు. "సీ. గంబురామించఁగదంబించి కొండఱుకలికికన్నియలు బాగా లొసంగ." భాను. ౨, ఆ.

కదధ్వము. సం. వి. న్. పుం. కాపథము, చెడుత్రోవ.

కదనము. సం. వి. అ. న. 1. పాపము; 2. యుద్ధము; 3. హింస.

కదను. హిం. వి. అశ్వగతివిశేషము.

కదన్నము. సం. వి. అ. న. చెడ్డకూడు.

కదము. వై. వి. అశ్వగతివిశేషము, ఆస్కందితము.

కదరము. సం. వి. అ. పుం. 1. వెలిచండ్ర; 2. రోగవిశేషము; 3. అంపమి.

కదరె. దే. అవ్య. (కద+రె.) సంతాపమునుదెలిపెడి. "గీ. రాతిరెల్లఁ, గడిఁదివలవంతసెకలయగ్గలపుటార్తి, నెంతబడలెనొకదరెయయ్యొమ్మెకాఁడు." రసి. ౪, ఆ. (రూ. కదరే. "ఈ వ్యాజసాంతుఁడు రుక్మియుబ్బుఁగదరే." రుక్మి. ౨, ఆ.)

కదర్యుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) పిసినిగొట్టు.

కదలాడు. దే. అ. క్రి. (కదలి+ఆడు.) చలించు. "మద్దికాయలుకడుంగదలాడఁగ ముద్దుగాఱు పొందిక జిగిపాలబుగ్గలును." పు. ౨, ఆ. (చూ. ఊఁగాడు.)

కదలిక. దే. వి. 1. చలనము; "ఎ, గీ. కదలికలజాఱు జిలుఁగుఁబయ్యెదలతోడ." పర. ౪, ఆ.—2. యత్నము. "క. ఇదివేళగాదుచొరఁబడి, వెదకఁగననియున్నయతనివెరవుత్రిలోకా, భ్యుదయాంకురార్పణంబీ, కదలికయాడేర్తునన్నగతిరవి గ్రుంకెన్." రామా. ౬, ఆ.

కదలు. దే. అ. క్రి. 1. చలించు; 2. ప్రయాణమగు; 3. యత్నించు. "గీ. నరుఁడుగాండీవమునసొంతునారిఁగూర్చి, యతివఁదెగటార్తుననుమఁగట్టలుక

తోడఁ, దీవ్రతరబాణమొకటిసంధించియేయఁ, గదలఁగన్గొనిపల్కె నాకాశవాణి." జై. ౫, ఆ. —వి. 1. చలనము; "సీ. తలఁపులసందడిదందడించినతాల్మికదలుశిరఃకంపగతులమెఱయ." భార. ఆర. ౭, ఆ.—2. యత్నము. "ఉ. పాదివి నభోవిహారమునఁబువ్వనుబోలెనలంగకుండన, మ్మదనసమానుఁబట్టికొనిమానవవానఁదేవకోటికిన్, గదలెఱుఁగంగనీకచని కాంచె నుషాసతిఁ జిత్రరేఖయా, ముదితకురాకపోకలాకమూఁడుముహూర్తములయ్యెనయ్యెడన్." ఉ, హరి. ౫, ఆ.

కదలుచు. దే. ప్రే. కదలించు, (రూ. కదల్చు.)

కదలుడు. దే. వి. ప్రయాణము. "మీరలిప్పుడేకదలుడుచాటిచెప్పుఁడెఱుఁగన్." శశాం. ౪, ఆ.

కదళ. సం. వి. ఆ. స్త్రీ. 1. కోలపొన్నచెట్టు; 2. దొండచెట్టు; 3. బూరుగుచెట్టు. అ. పుం. ము. 1. అరఁటిచెట్టు; 2. కోలపొన్నచెట్టు.

కదళి. సం. వి. ఈ. స్త్రీ. 1. అరఁటిచెట్టు; (దీనిపుష్పము శీతలము.) 2. ఏనుఁగునంబారిమీఁదిటెక్కెము; 3.ఇరువదియంగుళములనిడివిగలలేడి.న్.పుం.ఇరువదియంగుళములనిడివిగలయిఱ్ఱి.(అనికొందఱు.)

కదించు. దే. ప్రే. కదియించుయొక్కరూపాంతరము. "ఎ. తలుపుగదించిసూత్రములుత్రాసునఁగూర్చుచునున్నవాఁడిసీ." హంస. ౨, ఆ.(కదించియనఁగా నిక్కడ మూసియని యర్థము.)

కదియఁబడు. వ్య. అ. క్రి. (కదియన్+పడు.) కదియు. "క. పఱతెంచికదియఁబడియే, త్తఱఁ బ్రేసినమోముదాఁకి తిరిగె గరుడి. య. త్తఱిహరిచక్రంబునఁబేస, మఱి వైవనుదనుజానుజుమస్తకము తెగన్." నిర్వ. ౨, ఆ. (స్వార్థమునపడు.)

కదియించు. దే. ప్రే. కదియఁజేయు.

కదియు. దే. అ. క్రి. 1. దగ్గఱవచ్చు; "క. సకలకలమునమేల్కని,యాకెలఁకుల యుండ్లరాజులది యేమనుచున్, వేకదియన్ గని." భాగ. సౌ. ౧,ఆ.—2. సమానమగు. "మధ్యాక్కర. పదుగురఁబోలెడుసుతులనూర్వురఁబడయంగవలతో, పదుగురనూర్వురకైనయగు సుతులఁబడయఁగవలతో, పదలకవేవురుసుతులఁబడయఁగవలతో వేవురకుఁ, గదియంగనుత్తము నొక్కనుఁబడయఁ గమలాక్షి వలతో." భార. ఆర. ౨, ఆ.—స. క్రి. చేరు."క. కృతనిశ్చయుఁడగుశేషుని, ధృతరాష్ట్రుండనెడుఫణికదిసియిట్లను." జై. ౭, ఆ.

కదుకొను. దే. అ. క్రి. (కదుము + కొను.) అతిశయించు. "చ. కదుకొనివేఁడిబాష్పములుగ్రమ్మి పయింబయిఁబర్వి." రా. యు, కాం. (కొందఱు కదుకొని అని వ్రాసి అప్రశస్తప్రాసమని చెప్పియున్నారు. అదియుక్తముగాఁ దోఁచలేదు.)

కదుపు. వై. వి. 1. సజాతీయపశుపక్ష్యాదిసమూహము, కులము*; (ఎనుపకదుపు, జక్కికదుపు, పందికదుపు, లేటికదుపు; గూబకదుపు, చిల్కకదుపు, తేటికదుపు. మొ.)—2. గోసమూహము*. "క. కరులందోలెనుభీముఁడు, వెరవునగోపకుఁడు కదుపువెలిచినమాడ్కిన్." భార. భీష్మ. ౨, ఆ.

కదుము. దే. స. క్రి. ఆక్రమించు. "క. బహువిధోగ్రాస్త్రములన్, జిదురుపలుగనొనరించిరి, కదిమి సునాభాదిదనుజ గణ దేహంబుల్." ప్రభా. ౫, ఆ.—వి. దెబ్బతగిలినచోటనెత్తురుకట్టుకొని వాఁచువాఁపు.

కదురు. దే. అ. క్రి. 1. అతిశయించు; "మోము వెల్లఁదనమునఁగదురన్." భాగ. ద్రో. ౨, ఆ.— 2. కలుగు; "సీ. ఇచ్చటదిక్కులేరెవ్వరు నాకనుభయమున మేనఁగంపంబుపుట్టఁ, జేయఁగ నేమియు పాయంబులేమి నాననమున వెల్లఁదనంబుగదుర." భార. విరా. ౨, ఆ.—3. విజృంభించు. "చ. ప్రిగులని కొ...సంపదలఁ బెట్టినదండలు ద్రవ్వకేకపాం, గదురుచుహుంకరించుచును గైదువుఁ బాపుచునట్లయట్లయుఁ, జెదెయిదెయంచు దవ్వగను మంముఁ దగున్ బళియంచు నెందుఁగన్, జెదరుపు లేకయైదుపది సేయకపోరిరి వేరువాఱుచున్." కళా. ౪, ఆ.—వి. నూలునడికెడుకదురు, తర్కువు,

కదుష్ణము. సం. వి. అ. న. ఇంచుకవేఁడి. విశే. ఇంచుకవేఁడిగలది.

కదె. దే. అవ్య. ప్రసిద్ధినిదెలుపునది. (రూ. కదే. "చ. తెలియఁగఁజూచిచెప్పుమగదే యని డెందమునందలంచె." నై. ౫, ఆ.) "చ. గాండీవంబుదివ్యాస్త్రసం, తతియుం బెట్టినయట్లయుండమముఁ జింతంబాపరాదో కదే." (ఇక్కడఁగదే యనునది యను ప్రయోగమునందువచ్చినదియని తెలియవలయును.) భార. ఉద్యో. 3, ఆ.

కద్దుము. దే. విశే. దట్టము. "క. ఎద్దులుమఱుఁగులుగాఁజని, కద్దుములైచేరుపెన్నెకంబులనాలో,

సుద్దవిడినొంచిరలవున, నద్దిరయనియయ్యాయాతి యబ్బురపడఁగ౯." య. ౨, ఆ.
కద్రువ. సం. వి. ఊ. స్త్రీ. పన్నగులతల్లి.
కద్రువు. సం. వి. ఉ. పుం. గోరోజనమువంటివర్ణము. విణ. గోరోజనమువంటివర్ణముగలది.
కద్వదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నిందింపఁదగు మాటలాడువాఁడు.
కన. దే. ద్ర. ఇది వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడును. "క. ఈహయరత్నముగనమన సాహిణమునను." జై. ౪, ఆ.
కనకచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. గేదఁగి*.
కనకతప్పెట. ద్వ. వి. పటహము.
కనకన. దే. వి. నిప్పునందలి యధికప్రకాశము.
కనకనమను. దే. అ. క్రి. (కనకన+అను.) (నిప్పు) మిక్కిలి ప్రకాశించు. "గీ. కనలుచీఁకటిరక్కసి కన్నులందుఁ దొరఁగు కనకనమనునిప్పుఁదునుక లనఁగ." య. ౨, ఆ.
కనకనలాడు. దే. అ. క్రి. (కనకనలు+ఆడు.) ——పై.——
కనకము. సం. వి. అ. న. బంగారు. పుం. 1. ఉమ్మెత్త*; 2. సంపెఁగ*; (మఱియుఁగనకపర్యాయములన్నివీనికినామములగును.) 3. కాంచనము*; 4. నల్లఅగలు; 5. నాగకేసరము*; 6. మోదుగు*.
కనకాక్షి. సం. వి. ఈ. స్త్రీ. పయిఁడికంటిపక్షి.
కనరు. దే. వి. 1. కందగడ్డలోనగువానియందలినస; 2. ఒగరు. "శా. తారుణ్యాతిగచూతనూత్న ఫలయుక్తైలాభిఘారస్వన, ధ్ధారాధూపితశష్యదంబుహృతమాత్స్యచ్ఛేదపాకోద్గతో, ద్గారంపుంగనరార్చుభోగులకు." ఆము. ౨, ఆ.—విణ. అహితము. "ఉ. ఓ రావణనాదుబుద్ధివినరా కనరా కనరా శుభస్థితుల్." సమీ. 3, ఆ.
కనలు. దే. అ. క్రి. 1. కోపగించు; 2. మండు. "అనలజ్వాలలొక్కుమ్మడింగనల౯." హరి. పూ. ౬, ఆ.—వి. 1. కోపము; "కన్నులంగనలునఁగెంపుపెంపడరఁగా." హరి. ఉ. ౪, ఆ.—2. మంట. "కనలుటగ్గిఁద్రోయించి." లక్ష్మీ. ౪, ఆ.
కనస్టెబిలు. ఆం. వి. పోలీసు బంట్రౌతు.
కనారిలు. దే. అ. క్రి. కోపగించు. "చ. మర్త్యకోటిబ, న్నముగడతేఱె నింతటఁగనారిలి వేల్పులమీఁదఁజూపువి, క్రమమదిమేలుగాదు." ఉ, రా. 3, ఆ.

కనికరము. దే. వి. 1. కరుణ; 2. శోకము. "క. తన కుందనయులులేమికిఁ, గనికరమందుచును." భల్లా. 3, ఆ.
కనికరించు. దే. అ. క్రి. 1. కరుణించు; 2. శోకించు.
కనిపట్టు. దే. స. క్రి. వెదకిపట్టు. "చ. పరిమెయిఁబాతివానిఁ గనిపట్టివెస౯ బెడకేలు గట్టితెచ్చిరి." భార. శాం. 3, ఆ.
కనిపించు. దే. ప్రే. కనఁజేయు. అ. క్రి. (కను+ఇంచు.) కనఁబడు, ప్రత్యక్షమగు. (స్వార్థమున ఇంచు. సంధిని వర్ణాధిక్యము.)
కనియు. దే. అ. క్రి. మాఁగు. "ఎట్టిదెప్పుడుంగనియఁగఁబండియుండు." భార. అర. ౭. ఆ.
కనిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. చిటికెనవ్రేలు. అ. పుం. ము. కొలఁదికిరెండరత్నులకొలఁదిపడినయేనుఁగు. విణ. డు. 1. తమ్ముఁడు; 2. మిక్కిలి యల్పుఁడు; 3. మిక్కిలి కొంచెమైన వయస్సుగలవాఁడు.
కనీనిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కంటినల్లగ్రుడ్డు; 2. చిటికెనవ్రేలు.
కనీయుఁడు. సం. విణ. (స్. ఈ. స్.) 1. మిక్కిలియల్పుఁడు; 2. తమ్ముఁడు; 3. మిక్కిలి కొంచెమైన వయస్సుగలవాఁడు.
కనీసము. వై. విణ. అధమము*.
కను. దే. స. క్రి. 1. చూచు; 2. ప్రసవించు; 3. తెలియు; "క. అప్పలుకునం, గనియెనుఁదఁపలుకుతప్పగానతఁడుమదిక౯."భార. సౌ. ౨. ఆ.—4. పొందు; "అధ్యయనంబుఁ దేవభావము ం గనుఁనవనీసుఁపర్వుఁడు." భార. అర. ౭. ఆ.—5. భాగ్యమునఁబొందు. "ఆ. పురుషవ్యాఘ్రులయినపురుషుల తోడన, యరిగిపరమభక్తిఁజరించుచుఁ, బోవఁగనుటనీవు పుణ్యంబుచేసితి." "క. సమరమున బహుబలదర్పముచూపనుగంటి." భార. సభా. ౨, ఆ. వి. 1. నేత్రము; 2. చెఱుకులోనగువాని గనుపుక్రిందిగుంట. "కనుగలవింటఁజొక్కపుఁజవుల్ పుట్టించి." వసు. ౩. ఆ. (హల్లుపరమగుచో ఉకారమునకు వైకల్పికముగ లోపంబగు. ఉదా. కన్గలిగి. మొ.)
కనుఁగొను. దే. స. క్రి. (కను+కొను.) 1. చూచు, వీక్షించు; 2. తెలిసికొను.
కనుఁబాటు. దే. వి. (కను+పాటు.) 1. దృష్టి; "గీ. శివునికనుఁబాటుదాఁకనిచిత్తజన్ముఁడొ." విక్ర. ౮, ఆ.—2. దృష్టిదోషము. "సీ. దర్పంబుకనుఁ

తోడఁ, దీవ్రతరబాణమొకటిసంధించియేయఁ, గదలఁగన్గొనిపల్కె—నాకాశవాణి." జై. ౫, ఆ. —వి. 1. చలనము; "సీ. తలఁపులసందడిదండడించినత్రొక్కికదలుశిరఃకంపగతులమెఱయ." భార. ఆర. ౭, ఆ.—2. యత్నము. "చ. పాదివినభోవిహారమునఁబువ్వునుబోలెనలంగకుండన, మ్మదనసమానుఁబట్టికొనిమానవహానఁదేవకోటికిన్, గదలెఱుఁగంగనీకచని కాంచె సుహాసతిఁ జిత్రరేఖయా, ముదితకురాకపోకలాకమూఁడుముహూర్తములయ్యెనయ్యెడన్." ఉ, హరి. ౫, ఆ.

కదలుచే. దే. ప్రే. కదలించు, (రూ. కదల్చు.)

కదలుడు. దే. వి. ప్రయాణము. "మీరలిప్పుడేకదలుడుచాటిచెప్పఁడెఱుఁగన్." శశాం. ౪, ఆ.

కదళ. సం. వి. అ. స్త్రీ. 1. కోలపొన్నచెట్టు; 2. దొండచెట్టు; 3. బూరుగుచెట్టు. అ. పుం. ము. 1. అరఁటిచెట్టు; **2.** కోలపొన్నచెట్టు.

కదళి. సం. వి. ఈ. స్త్రీ. 1. అరఁటిచెట్టు; (దీనిపుష్పము శిలీంధ్రము.) 2. ఏనుఁగునంబారిమీఁదికెక్కుము; 3.ఇరువదియంగుళములనిడివిగలలేడి.న్.పుం.ఇరువదియంగుళములనిడివిగలయిఱ్ఱి.(అనికొందఱు.)

కదించే. దే. ప్రే. కదియించుయొక్కరూపాంతరము. "ఉ. తలుపుగదించిసూత్రములుత్రాసునఁగూర్చుచునున్నవాఁడిసీ." హంస. ౩. ఆ.(కదించియనఁగా నిక్కడ మూసియని యర్థము.)

కదియఁబడు. వ్య. అ. క్రి. (కదియన్+పడు.) కదియు. "క. పఱతెంచికదియఁబడియే, ద్విజశ్రేసినమోముదాఁకి తిరిగెగరుడి యు, త్రశారిచక్రంబునఁబేసి, మఱివైనునదనుజానుజుమస్తకము తెగన్." నిర్వ. ౩, ఆ. (స్వార్థమునపడు.)

కదియించు. దే. ప్రే. కదియఁజేయు.

కదియు. దే. అ. క్రి. 1. దగ్గఱవచ్చు; "క. ఇకలకలమునమేల్కొని,యాకొలఁకుల యుండ్లరాజులని యేమనుచున్, వేకదియన్గని."భాగ. సౌ.౧,ఆ.— 2. సమానమగు. "మధ్యాక్కర. పదుగురఁబోలెడుసుతులనూర్వురఁబడయంగవలతో, పదుగురునూర్వురకెనయగు సుతులఁబడయఁగవలతో, పదలకవేవురుసు తులఁబడయఁగవలతో వేవురకుఁ, గదియంగనుత్తముసొక్క సుతుఁబడయఁ గమలాక్షివలతో."భార. ఆర. ౩, ఆ.—స. క్రి. చేరు."క. కృతనిశ్చయుఁడగుశేషుని, ధృతరాష్ట్రుండడెడు ఫణికదిసియిట్లను." జై. ౭, ఆ.

కదుకొను. దే. అ. క్రి. (కదుము + కొను.) అతిశయించు. "చ. కదుకొనివేఁడిబాష్పములుగ్రమ్మి పయింబయిఁబర్వ." రా. యు, కాం. (కొందఱు కడుకొని అని వ్రాసి అప్రశస్తప్రాసమని చెప్పియున్నారు. అదియుక్తముగాఁ దోఁచ లేదు.)

కదుపు. వై. వి. 1. సజాతీయపశుపక్ష్యాదిసమూహము. కులము*; (ఎనుపకదుపు, జక్కికదుపు, పందికదుపు, లేటికదుపు; గూబకదుపు, చిల్కకదుపు, తేటికదుపు. మొ.)—2. గోసమూహము*. "క. కదుపుందోలెనుభీముఁడు, వెరవునగోపకుఁడు కదుపువెలిచినమాడ్కిన్." భార. భీష్మ. ౩, ఆ.

కదుము. దే. స. క్రి. ఆక్రమించు. "క. బహువిధోగ్రాస్త్రములన్, జిదురుపలుగనొనరించిరి, కదిమి సునాభాదిదనుజ గణ దేహంబుల్." ప్రభా. ౫. ఆ.—వి. దెబ్బతగిలినచోటనెత్తురుకట్టుకొని వాఁచువాఁపు.

కదురు. దే. అ. క్రి. 1. అతిశయించు; "మోము వెల్లఁడనమునఁగదురన్." భార. ద్రో. ౩, ఆ.— 2. కలుగు; "సీ. ఇచ్చటిదిక్కులేరెవ్వరు నాకనుభయమున మేనఁగంపంబుపుట్టెఁ, జేయఁగనేమియుపాయంబులేమినాననమునవెల్లఁదనంబుగదురె." భార. విరా. ౩, ఆ.—3. విజృంభించు. "చ. ప్రిదులనికొత్రసంపదలఁ బెట్టినదండలుద్రెవ్వకేకకాం, గదురుచుహుంకరించుచునుగైదువుఁబాపుచునట్లయట్లయుఁ, బెదరిదయుంచు దవ్వగను మంచుఁదగున్ బళియంచు నెందుఁగన్, జెదరులేకయైదుపదిసేయకపోరిరి వేరువాఱుచున్." కళా. ౬, ఆ.—వి. నూలువడికెడుకదురు. తర్కువు.

కదుష్ణము. సం. వి. అ. న. ఇంచుకవేఁడి. విణ. ఇంచుకవేఁడిగలది.

కదె. దే. అవ్య. ప్రసిద్ధినితెలుపునది. (రూ. కదే. "చ. తెలియఁగఁజూచిచెప్పనుగదే యని డెందమునందలంచె." వై. ౫. ఆ.) "చ. గాండీవంబుదివ్యాస్త్రసం, తతియుం బెట్టినయట్లయుండమముఁ జింతంబాపరాదోకదే." (ఇక్కడఁగదే యనునది యనుప్రయోగమునందువచ్చినదియని తెలియవలయును.) భార. ఉద్యో. 3, ఆ.

కద్దుము. దే. విణ. దట్టము. "క. ఎద్దులుమఱుఁగులుగాఁజని, కద్దుములైచేరుపెన్నెకంబులనాలో,

నుద్దవిడినొంచిరలవున, నద్దిరయనియయ్యయాతి యబ్బురపడఁగన్." య. ౨, ఆ.

కద్రువ. సం. వి. ఊ. స్త్రీ. పన్నగులతల్లి.

కద్రువు. సం. వి. ఉ. పుం. గోరోజనమువంటివర్ణము. విశే. గోరోజనమువంటివర్ణముగలది.

కద్వదుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిందింపఁదగు మాటలాడువాఁడు.

కన. దే. ద్ర. ఇది వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడును. "క. ఈహయరత్నముగనమన,సాహిణమునను్న." జై. ౮, ఆ.

కనకచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. గేదఁగి*.

కనకతప్పెట. ద్వ. వి. పటహము.

కనకన. దే. వి. నిప్పునందలి యధికప్రకాశము.

కనకనమను. దే. అ. క్రి. (కనకన+అను.) (నిప్పు) మిక్కిలి ప్రకాశించు. "గీ. కనలుచీఁకటిరక్కసి కన్నులందుఁ, దొరఁగు కనకనమనునిప్పుఁదునకలనఁగ." య. ౨, ఆ.

కనకనలాడు. దే. అ. క్రి. (కనకనలు+ఆడు.) ——పై.——

కనకము. సం. వి. అ. న. బంగారు. పుం. 1. ఉమ్మెత్త*; 2. సంపెఁగ*; (మఱియుఁగనకపర్యాయములన్నివీనికినామములగును.) 3. కాంచనము*; 4. నల్లఅగలు; 5. నాగకేసరము*; 6. మోదుగు*.

కనకాక్షి. సం. వి. ఈ. స్త్రీ. పయిఁడికంటిపక్షి.

కనరు. దే. వి. 1. కందగడ్డలోనగువానియందలినస; 2. ఒగరు. "శా. తారుణ్యాతిగచూతనూత్న ఫలయుక్తైలాభిఘారస్వన, ద్ధారాధూపితశుష్యదంబుహృతమాత్స్యచ్ఛేదపాకోద్గతో, ద్గారం పుంగనరార్చుభోగులకు." ఆము. ౨, ఆ.—విశే. అహితము. "ఉ. ఓ రావణనాదుబుద్ధివినరా కనరా కనరా శుభస్థితుల్." సమీ. 3, ఆ.

కనలు. దే. అ. క్రి. 1. కోపగించు; 2. మండు. "అనలజ్వాలలొక్కుమ్మడింగనలన్." హరి. పూ. ౬, ఆ.—వి. 1. కోపము; "కన్నులంగనలునఁగెంపుసెంపడరఁగా." హరి. ఉ. ౮, ఆ.—2. మంట. "కనలుటగ్గిఁద్రోయించి." లక్ష్మీ. ౮, ఆ.

కనస్టెబిలు. ఆం. వి. పోలీసు బంట్రౌతు.

కనారిలు. దే. అ. క్రి. కోపగించు. "చ. మర్త్యకోటిబ, న్నముగడతేఱ నింతటఁగనారిలి వేల్పుల మీఁదఁజూపువి,క్రమమదిమేలుగాదు." ఉ, రా. 3, ఆ.

కనికరము. దే. వి. 1. కరుణ; 2. శోకము. "క. తన కుందనయులు లేమికిఁ, గనికరమందుచును." భల్లా. 3, ఆ.

కనికరించు. దే. అ. క్రి. 1. కరుణించు; 2. శోకించు.

కనిపట్టు. దే. స. క్రి. వెదకిపట్టు. "చ. పరిమెయిఁబాతివానిఁ గనిపట్టివెసన్ బెడకేలు గట్టితెచ్చిరి." భార. శాం. 3, ఆ.

కనిపించు. దే. ప్రే. కనఁజేయు. అ. క్రి. (కను+ఇంచు.) కనఁబడు, ప్రత్యక్షమగు. (స్వార్థమగు ఇంచు. సంధిని వర్ణాధిక్యము.)

కనియు. దే. అ. క్రి. మాఁగు. "ఎట్టిదెప్పుడుంగనియఁగఁబండియుండు." భార. అర. ౭, ఆ.

కనిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. చిటికెనవ్రేలు. అ. పుం. ము. కొలఁదికిరెండరత్నులుకొఅవడినయేనుఁగు. విశే. డు. 1. తమ్ముఁడు; 2. మిక్కిలి యల్పుఁడు; 3. మిక్కిలి కొంచెమైన వయస్సుగలవాఁడు.

కనీనిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కంటినల్లగ్రుడ్డు; 2. చిటికెనవ్రేలు.

కనీయుఁడు. సం. విశే. (స్. ఈ. స్.) 1. మిక్కిలియల్పుఁడు; 2. తమ్ముఁడు; 3. మిక్కిలి కొంచెమైన వయస్సుగలవాఁడు.

కనీసము. వై. విశే. అధమము*.

కను. దే. స. క్రి. 1. చూచు; 2. ప్రసవించు; 3. తెలియు; "క. అప్పలుకునం, గనియెనుదనపలుకుతప్పగానతఁడుమదిన్."భార.సౌ.౨,ఆ.–4.పొందు; "అధ్యయనంబుఁదేఁబాపముం గనునవనీసుపర్వుఁడు." భార. అర. ౭, ఆ.—5. భాగ్యముఁబొందు. "ఆ. పురుషవృషభులయినపురుషులతోడన, యరిగిపరమభక్తిఁబరిచరింపఁ, బోవఁగనుటనీవు పుణ్యంబుచేసితి." "క. సమరమున బహుబలద,ర్పముచూపనుగంటి." భార. సభా. ౨, ఆ. వి. 1. నేత్రము; 2. చెఱకులోనగువాని గనుపుక్రిందిగుంట. "కనుగలవింటఁజొక్కపుఁజవుల్ వుట్టించి." వసు. 3, ఆ. (హల్లుపరమగుచో ఉకారమునకు వైకల్పికముగ లోపంబగు. ఉదా. కన్గలిగి. మొ.)

కనుఁగొను. దే. స. క్రి. (కను+కొను.) 1. చూచు, వీక్షించు; 2. తెలిసికొను.

కనుఁబాటు. దే. వి. (కను+పాటు.) 1. దృష్టి; "గీ. శివునికనుఁబాటుదాఁకనిచిత్తభవుఁడొ." విక్ర. ౧, ఆ.—2. దృష్టిదోషము. "సీ. దర్పంబుకనుఁ

బాటు దాఁకకుండఁగ గొడుగులపెల్లుఖచరద్భ క్కోఁటినాఁగు." భార. భీష్మ. ౧, ఆ.

కనుఁబ్రాము. దే. స. క్రి. (కను+ప్రాము.) వంచించు. "క. అనుజన్మపథూగమనం, బొనరించినద్రోహివగుటనోర్వక నిన్నుఁ, గనుఁబ్రామి సంహరించిన, ననుఁజెందునె దుష్కృతంబు నగచరతిలకా." రామా. ౫, ఆ.

కనుక. దే. ద్ర. 1. హేతువునుదెలుపును; 2. వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడును. "ఉ. భూసుతకోసమేఁగనుక బొంకితి నేనియుఁబెద్దకాలముం, జేసిననాతపంబురహిఁజెందకనిష్ఫలమా." ఉ, రా. ౯, ఆ.

కనుకట్టు. దే. వి. జాలవిద్యావిశేషము.

కనుకని. దే. వి. సంభ్రమము. "క. దినదినమునకుఁగృశించెను, గనుకనియును ద్రపయు నిరవకాశతఁ బోలెన్." కళా. ౭, ఆ.

కనుకలి. దే. వి. చూపు. "చ. కనుకలి నిట్లుచిత్రఫలకంబునఁగాంచిన యింతినెమ్మనం, బునఁగడు నింతకెంతపరిపూర్తివహించెనొ." ప్రభా. 3, ఆ.

కనుకుట్టు. దే. విణ. బాధకుఁడు. "విరాళికల్కిప్రోగులకనుకుట్టు." రా, వి. 3, ఆ.

కనుకుట్టుఁదనము. ద్వి. వి. (కనుకుట్టు+తనము.) ఈర్ష్య. "వ. కనుకుట్టుఁదనంబున నతనిధర్మంబునకు విఘ్నంబుగావింపఁ దలంచి." భో. ౬, ఆ.

కనుకూలి. దే. వి ధాన్యరూపమయిన కూలి.

కనుగుఁజేప. దే వి. మత్స్యవిశేషము.

కనుచీఁకటి. దే. వి. సంధ్యాకాలమందలి లేఁజీఁకటి.

కనుపట్టు. దే. అ. క్రి. చూపట్టు, గోచరమగు.

కనుపాప. దే. వి. కంటిలోనిప్రతిమ.

కనుపాలవిత్తులు. దే. వి. బ. కుళుత్థాంజనము.

కనుపు. దే. వి. వెదురుచెఱకులోనగువానియందెడనెడనేర్పడియుండుముడి, పర్వము. (ఇట్లు పరుషాదిగాఁ గొన్ని దేశములందు వ్యవహారము.)

కనుపుగొట్టు. దే. స. క్రి. (కనుపు+కొట్టు.) 1. ఖండించు; "వ. కాలుబలంబులం గనుపుగొట్టినంగాలు చెయి తల డొక్కయని యేటుపాటులేక వండందఱిగినయట్లున్న రొడలును." భార. భీష్మ. 3, ఆ.—2. భంగపఱచు. "వ. అందుమందాకినీనందనుండమందపరాక్రమక్రీడం గాంగేయబలంబులం గనుపుగొట్టె." భార. భీష్మ. ౨, ఆ.

కనుపులగుండ్లు. దే. వి. బ. (కనుపులు+గుండ్లు.) మణిమయమైన హస్తభూషావిశేషము.

కనుపెట్టు. దే. అ. క్రి. ఎదురుచూచు, ప్రతీక్షించు. "బెట్టుకూపెట్టుచు నిట్లుపోరఁ గనుపెట్టుకయెక్కుఁడుండి." ఆము. ౬, ఆ. (ఇది వాడుకయందు కనిపెట్టు అని యున్నది.)

కనుపొట్టలు. దే. వి. బ. కంటిపైక్రిందిఱెప్పలు.

కనుబంటి. దే. వి. జీలుగుపక్షి. "వ. కౌశికంబుడబ్బుగబ్బులుఁగు గాలి కనుబంటిపైఁడికంటి లోనగుతిర్యక్కులు." ఆము. ౬, ఆ.

కనుబడి. దే. వి. ఉత్పత్తి.

కనుమ. దే. వి. 1. సందు; "వ. ప్రవాహంబు నిజప్రవహణగుణంబువిడువక ప్రవహణద్వారంబు వెదకుచుంజిరకాలంబు నిలిచియే నియుంగనుమ గలిగినఁబ్రవహించుచందంబున." కవిక. ౪, ఆ.—2. కొండలసందుత్రోవ. "వ. మనుములంగనుమలొనరించుకొనంబంచి." స్వా. ౪, ఆ.

కనుము. దే. వి. 1. మకరసంక్రమణమునకు ఆవలి దినము; 2. తృణవిశేషము, శరము.

కనుమూయు. దే. స. క్రి. వంచించు. "సీ. కపురంపుఁబలుకంచుఁగనుమూసియక్కటాబూదిగప్పిననిప్పు పాదుకొల్పి." చంద్ర. (దీనికి కర్మపదము క్రిందిపాదముననున్నది.)

కనుమూసిగంతలు. దే. వి. బ. కన్నులఁగప్పియాడెడియాట. "మ. ఓ మనగుంటల్ కనుమూసిగంతలును గంబాలాటలోనైనఖేలనముల్." కళా. ౬, ఆ.

కనుమొఱఁగు. దే. స. క్రి. వంచించు. "మ. సిరినొక్కప్పుడు కన్నొఱంగిహరితన్ జేరన్ బ్రహర్షించు మర్త్యరకున్." ఆము. ౧, ఆ.

కనువినికి. దే. వి. పాము, చక్షుశ్శ్రవము. "వ. ఇది కనువినుకులనెలవుపట్టిచే విరివిగాఁజెప్పంబడిజగంబులెఱిఁగినదగుటంజేసి." య. 3, ఆ.

కనువెచ్చ. దే. విణ. నులివెచ్చ, కదుష్ణము.

కన్కని. దే. వి. కనుకనియొక్క రూపాంతరము. (చూ. సగ్గిసమొగ్గిస.)

కన్గంట. దే. ద్ర. (కంటన్+కంటన్.) ప్రత్యక్షముగా. "తాఁజూచికన్గంటనయ్యమప్రాణేశ్వరుఁ నెట్లుమ్రింగుమనె." భాగ. ౯, స్కం.

కన్గొను. దే. స. క్రి. కనుఁగొనుయొక్కరూపాంతరము.

కన్న. దే. అవ. ఒకానొక ప్రత్యయము. "అహిత వాక్యము మున్ను విన్నయన్నినదముకన్నఁదిన్న నయి." వసు. ౨, ఆ.

కన్నగాఁడు. వై. వి. (కన్నము+కాఁడు.) కన్నము పెట్టి దొంగిలించెడు దొంగ, ఖనకుఁడు.

కన్నడ. దే. వి. ఆలము, ఉపేక్ష. "సీ. ఒకనిమాటున వైరినుక్కడఁగించినవరు శౌర్యమెన్నఁగన్నడయొ నర్చి." చంద్రా. ౧, ఆ.

కన్నడము. వై. వి. భాషావిశేషము*.

కన్నడి. వై. వి. ఒకానొక కర్ణాటదేశస్థుఁడు*.

కన్నడించు. దే. స. క్రి. ఉపేక్షించు.

కన్నడీఁడు. దే. విశ. (కన్నడ+ఈఁడు.) ఉపేక్షచేయువాఁడు.

కన్నపెట్టు. ద్వ. స. క్రి. (కన్నము+పెట్టు.) కన్నము వేయు. "ఉ. నానాధనసంపదాఢ్యసదనంబులు నిత్యముఁగన్నపెట్టఁగన్." పర. ౪, ఆ.

కన్నపోవు. ద్వ. అ. క్రి. (కన్నము+పోవు.) కన్నము వేయఁబడు. "వ. నాగపట్టణప్రసిద్ధబుద్ధాయతనంబుగన్నపోయె." పర. ౫, ఆ.

కన్నము. వై. వి. దొంగ లోపలికిఁ బోవుటకై గోడ యందుఁజేసెడి సొరంగము.

కన్నయ్య. వై. వి. (కన్నఁడు+అయ్య.) కృష్ణుఁడు. ద్వ. (కన్న+అయ్య.) కన్నతండ్రి.

కన్నఱ. దే. వి. దుఃఖము. "ఉ. తలిదండ్రులువారెట నున్నవారొయీ, కన్నఱజూడఁబాలయితిఁగా విధినేమనిదూఱనేరతున్." రామా. ౨, ఆ.

కన్నఱి. దే. విశ. (కన్నఱ+ఇ.) దుఃఖితుఁడు. "వ. నిర్జరులుజర్జరులుగా మేఘంబులుమోఘంబులు గాఁగిన్నరులుగన్నఱులుగా భూతంబులుభీతంబులుగా." ఉ, హరి. ౬, ఆ.

కన్నశివు. దే. వి. కన్నడ, ఉపేక్ష. "ఎ, గీ. కన్న శివుసేయఁగచ్ఛపాకారగరిమఁ, గరిమరాళికయా ననీచరణమహిమ." వసు. ౪, ఆ.

కన్నవిటి. దే. విశ. (కన్ను+అవిటి.) చీకు, అంధుఁడు. "క. చెవిటికిశంఖధ్వని క, న్నవిటికిదీపంబు మందుఁడగుపురుషునకున్, యువతియు ఖలునకు నుపకృతి, శవమునకిడుభూషణములుజగతివృథ యగున్." భల్లా. ౪, ఆ.

కన్నాకు. దే. వి. (కన్ను+ఆకు.) తమలపాకు కట్ట యందు మొదటనుండెడియాకు. విశ. 1. అగ్రేసరుఁడు; "గమికిఁగన్నాకయిగాలియరయు." స్వా. ౪, ఆ.—2. ముఖ్యుఁడు. "క. కన్నాకుమన కుభీష్ముఁడు." భార. భీష్మ. ౧, ఆ.

కన్నాత. దే. వి. మల్లబంధవిశేషము. బ. మల్లవిద్యావిశేషము.

కన్నియ. వై. వి. 1. పెండ్లికానిపడుచు; 2. కూఁతురు; (చూ. కన్నె.) 3. ఒకానొకరాశి; 4. ఆఁడుది. "రాత్రియన్ కన్నియఁగూర్మిఁజిక్కఁదన కౌఁగిటఁజేర్చి." లక్ష్మీ. 3, ఆ.—విశ. 1. క్రొత్త*; (కన్నియగేదఁగిపూరేకు, కన్నియమెఱుంగు. మొ.)—2. చిన్న. (చూ. కన్నె.)

కన్నియలేడి. ద్వ. వి. కారండవము. "ద్వి. కొక్కెర బెగ్గురు కొంగ రాపులుఁగు, కక్కెర యాడేలు కన్నియలేడి." హరిశ్చ. ౧, భా.

కన్నీరు. ద్వ. వి. (కన్ను+నీరు.) హర్షశోకములవలన కన్నులఁగారెడు నీరు, అశ్రువు.

కన్ను. దే. వి. 1. నేత్రము; 2. చూపు; "గీ. వచ్చి రెండకన్ను వానకన్నునుసెలుం, గనిపురంధ్రులు." భార. ఆశ్ర. ౧, ఆ. (మఱియు వాఁడు నాయుంగరముమీఁద కన్ను వేసినాఁడు. చూ. సిరి మాడవయర్థము.)—3. జాడ; "వ. అనిపలుకుచున్నయంగదుపరుషభాషణంబులకురోషించిన యప్పటికన్నెఱింగి నలువురురక్కసులు గ్రక్కున నవ్వాలినందనుం జొచ్చిపట్టిన." సం. "ఇంగితజ్ఞాస్తతోభర్తు శ్చత్వారోరజనీచరాః, చతుర్షాం గేషుజగృహుః." భార. అర. ౭, ఆ.—4. వెదురు లోనగువానిగనుపుక్రిందిగుంట; (కన్నులవిలుకాఁడు. మొ.)—5. బండిచక్రము; "గీ. కన్ను తలమానికము బండికన్ను జగిలె, కాఁడునై." అచ్చ. అ, కాం.—6. వంతెనద్వారము; 7. సెమలిపురికన్ను; 8. మృదంగాది వాద్యభాండముఖమునందేర్పఱుపఁబడినవృత్తనీలమండలము; "వ. ఎందేనియుఁగన్నువేయుటమృదంగాదివాదిత్రంబులయందు." ఆము. ౪, ఆ.—9. వలయందలి రంధ్రము; "వ. ప్రాఁతవలయునుంబోలెఁగన్నులుచెదరి." కవిక. ౪, ఆ.—10. వ్రణాదిరంధ్రము.

కన్నునీరు. ద్వ. వి. కన్నీరు. (దీనికి పెక్కులు మహాకవి ప్రయోగములు కనఁబడుచున్నవి.)

కన్నుమొఱఁగు. దే. స. క్రి. కనుమొఱఁగు, వంచించు.

కన్నులమ్రాను దే. వి. చెఱకు, ఇక్షువు.

కన్నులవిలుకాఁడు. దే. వి. మన్మథుఁడు. "ద్వి. కన్నులవిలుకాఁడు గ్రాఁచెధైర్యంబు." విష్ణు. పు. 3, ఆ. (ఇట్లు కన్నులవిలుతుఁడు. మొ.)

కన్నె. వై. వి. కన్నియయొక్క రూపాంతరము. (కూఁతునకు.—"ద్వి. కన్నెలనూర్వురఁగడురూపవతులఁ గనియె." రా. బాల, కాం. —క్రొత్తకు.— కన్నెనెయ్యము, కన్నెకలువు, కన్నెకూరిమి, కన్నెచెంగల్వ, కన్నెతమ్మి, కన్నెతావి, కన్నెయొండ. మొ. —చిన్నకు.— కన్నెమావి, కన్నెసురపొన్న.)

కన్నెగోరుణోఁత. ద్వ. వి. కన్యకల గోళ్లుతీయువిధి.

కన్నెబావి. వై. వి. నీళ్లులేనిబావి, కోనేటివంటి పెద్దబావి. (అని కొందఱు.)

కన్నెము. దే. వి. కోడి గుండెకాయ.

కన్నెఱికము. ద్వ. వి. 1. కన్యాత్వము; 2. వారకన్యాప్రథమసంగమము. "నీకన్నెఱికమునకుఁగంటసరియిచ్చినదిమొన్న కాదఁటవే." క్షేత్రయ.

కన్నెలేడి. ద్వ. వి. కన్నియలేడియొక్క రూపాంతరము. "సీ. కొక్కెరపూరేడుగోర్వంకలావుకపొన్నంగికోవెల కన్నెలేడి." య. ౨, ఆ.

కన్నోటు. దే. వి. (కన్ను+ఓటు.) బెదరు, భయము.

కన్పట్టు. దే. అ. క్రి. కనుపట్టుయొక్క రూపాంతరము.

కన్మోఱఁగు. దే. స. క్రి. కనుమొఱఁగుయొక్క రూపాంతరము.

కన్య. ఉభ. వై. విణ. క్రొత్త*. "నెయ్యపుఁగన్యకలననవాలుఁదూపులజయించి." (రామాయణార్థమందు నెయ్యపుఁగన్యకలనన వాలుఁదూపుల ననియు, భారతార్థమందు నెయ్యపుఁగన్యకలఁ ననవాలుఁదూపులననియుభేదము.) రాఘ. ౧, ఆ. (ఇక్కడ రామాయణార్థమునందు సహితము కన్యయను శబ్దమును తత్సమముగానేచెప్పి యర్థమును సరిపఱుపవచ్చునని కొందఱు చెప్పుదురు. కన్యాశబ్దము వికృతినిజెందినప్పుడే క్రొత్తయను నర్థముకలిగి తెనుఁగు ప్రయోగములందు సాధారణముగా వాడఁబడుచున్నది. సంస్కృతమునందాయర్థముకలిగివాడఁబడునట్లుకానము. సంస్కృతమునందు లేనియర్థములు వికృతియందుఁ గలుగుట సహజము.)—సం. వి. ఆ. స్త్రీ. 1. పెండ్లికానిపడుచు; 2. కూఁతురు; 3. ఒకరాశి; 4. ఆఁడుది; 5. కలబంద†; 6. పాట్లి†.

కన్యక. సం. వి. ఆ. స్త్రీ. 1. పెండ్లికానిపడుచు; 2. చెల్లెలు; 3. పెద్ద యేలకి†.

కన్యాకుబ్జము. సం. వి. అ. న. పురవిశేషము. పుం. కొమ్ముపొట్లి†.

కపటము. సం. వి. అ. పుం, న. కైతవము, కవుడు.

కపటించు. సం. అ. క్రి. కపటమెంచు. "ద్వి. కపటించెదైవంబుకతలేలయింక." రా. అర, కాం.

కపర్దము. సం. వి. అ. పుం. 1. గవ్వ; 2. శివునిజడముడి.

కపర్ది. సం. వి. న్. పుం. శివుఁడు, ముక్కంటి.

కపాటము. సం. వి. కవాటముయొక్క రూపాంతరము.

కపాలభృత్తు. సం. వి. త్. పుం. శివుఁడు, ముక్కంటి.

కపాలము. సం. వి. అ. పుం, న. 1. తలపుచ్చె; 2. కుండలోనగువానిపెంచిక; 3. గుంపు.

కపాలి. సం. వి. న్. పుం. శివుఁడు, పునుకతాలుపు.

కపి. సం. వి. అ. పుం. 1. కోఁతి; 2. చిల్లమడ్డి; 3. విష్ణువు.

కపింజలము. సం. వి. అ. పుం. పక్షివిశేషము, కముఁజు.

కపికచ్ఛువు. సం. వి. ఊ. స్త్రీ. 1. ఎలుకజీడి†; 2. దూలగొండి†.

కపిచూతము. సం. వి. అ. పుం. అంబాళము†.

కపిత్థము. సం. వి. అ. పుం. 1. వెలఁగ†; 2. అభినయహస్తవిశేషము. (నడిమిప్రేలుమొదలగు మూటిని ముడిచి బొటనవ్రేలిని చూపుడువ్రేలిని కొనలుకూర్చి పట్టినది.)

కపిల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆగ్నేయదిశయందలి యాఁడేనుఁగు; 2. పుల్లావు; 3. ఇరుగుడు†; 4. కంపుటిరుగుడు†; 5. రేణుకయను గంధద్రవ్యము†. అ. పుం. ము. గోరోజనమువంటివర్ణము. విణ. గోరోజనమువంటివర్ణముగలది.

కపిలుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొకముని; 2. విష్ణువు; 3. అగ్ని.

కపిలె. దే. వి. ఎడ్లనుగట్టితోలి నీరెత్తెడి యంత్రవిశేషము, మోట.

కపిలోహము. సం. వి. అ. న. ఆరకూటము, ఇత్తడి.

కపివల్లి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి†.

కపిశ. సం. వి. ఆ. స్త్రీ. చిన్నయెఱ్ఱచీమ. అ. పుం. ము. 1. చిల్లమడ్డి; 2. పసుపుమీఱిన యెఱుపు. విణ. పసుపుమీఱిన యెఱుపుగలది.

కపిశీర్షము. సం. వి. అ. న. 1. కోటకొమ్మ; 2. గోడపైచివర.

కపీతనము. సం. వి. అ. పుం. 1. అంబాళము?; 2. కలుజువ్వి?; 3. దిరిసెనము?; 4. రావి?.

కపురము. వై. వి. కర్పూరము. "కపురపుఁగమ్మతావి." వసు. ౨, ఆ.

కపోణి. సం. వి. ఇ. పుం, స్త్రీ. కూర్పరము, మోఁచేయి.

కపోతపాలిక. సం. వి. ఆ. స్త్రీ. కొణిగయందేర్పఱచిన పావురపుగూఁడు.

కపోతము. సం. వి. అ. పుం. 1. గువ్వ; 2. పావురము; 3. అభినయహస్తవిశేషము. (వ్రేళ్లుచాఁపఁబడిన రెండుచేతులను ప్రక్కలుకూర్చి బోలుగాఁ బట్టినది.)

కపోతాంఘ్రి. సం. వి. ఇ. స్త్రీ. గువ్వగుత్తి?.

కపోలము. సం. వి. అ. పుం. గండము, చెక్కిలి.

కప్ప. దే. వి. జలజంతువిశేషము, మండూకము.

కప్పకుఱుపు. దే. వి. కారకముచే ఆఱుకాలియందు లేచెడుగుల్ల.

కప్పచిప్ప. దే. వి. నీటియందలిగుల్ల, శంబూకి.

కప్పడము. వై. వి. 1. చినిఁగినవస్త్రము; "క. కడవసములు కోలలు క,ప్పడములు వీరలధనంబు." భార. ఆది. ౭, ఆ.—2. వస్త్రము. "సీ. కప్పఁగప్పడమును గస్తూరియును గాటుకయుని వేదింతుము కాళినీకు." పా. ౨, ఆ.

కప్పతాళము. మి. వి. ముద్దబీగము.

కప్పనావురు. దే. వి. చిఱుకప్పకాటుచేత పసులకుఁగలిగెడు పాసనపురోగము. "గీ. నరిడి పుప్పు కప్పనావురు కడుపూఁద, యదరుఁద్రిక్కుయనఁగనదరి." హరి. పూ. ౬, ఆ.

కప్పము. దే. వి. ప్రజలురాజునకిచ్చెడిధనము, కరము.

కప్పరపడు. ద్వ. అ. క్రి. (కప్పరము+పడు.) సంభ్రమపడు. "క. అప్పకుమారులఁగనెనని, చెప్పినవార్తకివచ్చిసతౌనుతులం, గప్పరపడిచూచిమనం, బుప్పొంగి పురస్కృతాగ్ని హోత్రుం డగుచున్." జై. ౬, ఆ.

కప్పరపాటు. ద్వ. వి. కప్పరపడుట. "గీ. తెల్లతమ్మివిరులఁదెగడుకన్నులవాని, నవసుధాద్రవంబున వ్వువానిఁ, గనియెవేల్పుపిండుకప్పరపాటుతోఁ, గన్నులందునున్నకఱవుదీఱ." భాగ. ౬, స్కం.

కప్పరము. దే. వి. తొట్రుపాటు, సంభ్రమము.

కప్పలి. వై. వి. ఓడ, నావ*. "సీ. విరహాంబురాశి దాఁటి రథాంగములు బోరగిలనిడ్డ పసిఁడికప్పలియనంగ." పర. 3, ఆ. "క. చెప్పెడిదేమిఁకనో కచో, దెప్పరమగునుక్కుజీనుదిగవైచినఁబె, న్నప్పునఁగదలకయుండెడి, కప్పలివిధమునను దేరు కదలకనిలిచెన్." శుక. ౨, ఆ.

కప్పిరి. దే. వి. (కప్పు+ఇరులు.) కొంచెపాటిచీఁకటి.

కప్పు. దే. అ. క్రి. క్రమ్ము. "విషముద్భవిల్లినల్లడలనువిస్ఫులింగములుకప్పఁగబర్వన." భార. ఆది. ౨, ఆ.—స. క్రి. ఆచ్ఛాదించు. వి. 1. ఆచ్ఛాదనము; 2. ఇంటిపైకప్పు; 3. నలుపు; 4. చీఁకటి; "చ. తనపయిరాజురాఁ వెసఁబతెంగుఁడుకాలవశాద్రినేగుచో. మునుకొని కప్పుమూఁకయును ముట్టె." హన. ౪, ఆ.—5. దంతక్షతము. "చ. తామరకొమరాలు మాటెనలిమండలిపేరిటికప్పులన్నియున్." హన. ౪, ఆ.

కప్పుఁగుత్తుకపుల్గు. దే. వి. (కప్పు+కుత్తుకపుల్గు.) నెమలి. "సీ. కప్పుఁగుత్తుకపుల్గుగములవెల్లుదొలంగఁదెలిమొగుల్ చదలనేడ్తెఱఁజెలంగ." అచ్చ. కిష్కిం, కాం.

కప్పుఁదెరువరి. దే. వి. (కప్పు+తెరువు+అరి.) అగ్ని, కృష్ణవర్త్మ.

కప్పుడు. దే. వి. ఆచ్ఛాదనము.

కప్పుదెంచు. దే. అ. క్రి. (కప్పు+తెంచు.) క్రమ్ము. "చ. ఉఱుముచునెల్లెడంబిడుగులుగ్రగతింబడ ఘోరమూర్తియై, యతిముఱిఁగప్పుదెంచు విలయాభ్రముచాడ్పున." భార. ద్రో. ౧, ఆ.

కప్పుబల్ల. దే. వి. ద్వారముమీఁద గోడుగుబల్లతన్ను బల్లలకు నడుమనుండెడి పలక.

కప్పుమల. దే. వి. కాటుకకొండ, అంజనపర్వతము.

కప్పుమేనిగాము. ద్వ. వి. (కప్పుమేను + గాము.) శనిగ్రహము.

కప్పురగంధి. వై. గ్రా. వి. కర్పూరగంధమువంటి గంధముగలస్త్రీ. "ఉ. వేలుపుం, గప్పురగంధులెక్కిరిధగద్ధగితోన్నతహర్మ్యరేఖలన్." పా. 3, ఆ. (దీనిని కప్పురగందియని శుద్ధవైకృతముగానే చెప్పవచ్చును.)

కప్పురపుటనఁటి. ద్వ. వి. (కప్పురము+అనఁటి.) కర్పూరకదళి?.

కప్పురపుబెండ. ద్వ. వి. (కప్పురము + బెండ.) ఒకానొకబెండ, గంధమూలము?.

కప్పురపువంగ. వై. వి. (కప్పురము+వంగ.) ఒకానొకవంగ, కూటవార్తాకి?.

కప్పురబోగి. వై. వి. సస్యవిశేషము. "ద్వి. పాలు పుగైకొనకకప్పురబోగివేఁగె." విష్ణు. పూ. 3, ఆ.— బ. ధాన్యవిశేషము. (వృత్తియందేకవచ నాంతము.) "ఉ. కప్పురబోగివంటకముఁ గమ్మని తాలిఁపుసాజ్జపిండితో, నొప్పులుగాభుజించిరి." భీ. ౨, ఆ.

కప్పురము. వై. వి. కర్పూరము. (వృత్తియందు పల్లుపరమగుచో అంత్యవర్ణమునకు వికల్పముగ లోపంబగు. కప్పురవీడెము. మొ.)

కప్పుటాయి. దే. వి. నీలమణి.

కప్పెర. వై. వి. 1. కపాలము; "చ. కఱచినపీనుఁగుల్ వెడఁద కప్పెరయుల్ మొలఁబచ్చితోళ్లునుం, బుఱియలపేరులుల్ మెదడుఁబూఁతకుజుమ్మనిమూఁగునీఁగలుం, బెఱికినవాలు లొమ్ముపయిఁ జేరిన నెత్తురుఁద్రేవుడుల్ గడుల్, బిఱుములచూపులుల్ దఱచుబీఱనరంబులుఁగల్గురూపమై." ఉ. హరి. ౨, ఆ.—2. భిక్షాపాత్రము. "సీ. కడునబ్బురంబైనపాడుపుగుబ్బలిజోగి శిరముపై కెంపుఁగప్పెరయనంగ." పర. 3, ఆ. (దీనికిఁ గొందఱు కటాహమనియు నర్థము చెప్పుచున్నారు. ఆ యర్థమును కొప్పెరశబ్దమునకుఁ జెప్పుట సాధువని తోఁచుచున్నది.)

కప్రము. వై. వి. కప్పురముయొక్క రూపాంతరము. (వృత్తియందుఁ గప్పురశబ్దమువలె నెఱుఁగునది. "గీ. అచ్చరలునందనంబునఁ దెచ్చుకొనుచు, రాగసుమములుహర్మ్యవాతాయనముల, చెంతఁగాలూఁదితత్పురస్త్రీలకొసఁగి, వేఁడికొనిపోవుదురుకప్రవీడియములు." చారుదేష్ణచరిత్రము.)

కప్రముంలక. ద్వి. వి. (కప్రము+ముంలక.) కప్పురపువంగీ.

కఫము. సం. వి. అ. పుం. శ్లేష్మము, తెమడ.

కఫి. సం. విణ. (న్. ఈ. న్.) కఫరోగములవాఁడు.

కబంధము. సం. వి. అ. న. నీరు. పుం; న. తల తెగి త్రుళ్లెడు శరీరము. పుం. సముద్రము.

కబంధుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక రాక్షసుఁడు; 2. కేతువు.

కబరము. సం. విణ. (అ. ఆ. అ.) మిశ్రము, కలసినది.

కబరి. సం. వి. ఈ. స్త్రీ. 1. కొప్పు; 2. వాయింటీ; 3. ఇంగువమ్రాను.

కబళనము. సం. వి. అ. న. మ్రింగుట.

కబళము. సం. వి. అ. పుం. గ్రాసము, కడి.

కబళించు. సం. స. క్రి. మ్రింగు.

కబాడము. దే. వి. ఎడ్లమీఁదవేసి తెచ్చెడు కసవులో నగువాని జంటమోపు.

కబాయి. దే. వి. అంగీ. "సీ. నవపుష్పవనము నానామణుల్ గ్రుచ్చినపచ్చపట్టుకబాయి బాగునెఱప." కళా. ౫, ఆ. (రూ. కబాయీ. "రగడ. చాదరులు పైఠిణులుఁజక్కనికబాయీలు." హంస. ౫, ఆ.)

కబురు. హిం. వి. సమాచారము.

కబ్బపుఁగూరుపరి. ద్వి. వి. (కబ్బము + కూరుపరి.) కావ్యమురచించువాఁడు, కవి. "క. అనియెల్లవేల్పులను బే, ర్కొనికబ్బపుఁగూరుపరులగురునిఁ గడంకం, గొనియాడి." అచ్చ. బాల, కాం.

కబ్బము. వై. వి. 1. కావ్యము; 2. ప్రబంధము*. "క. వివిధార్థదీపకముమా, డవకబ్బముధర్మమయము దంచితరసభా, వవిశేషభూషితంబై, భువినెనుబదియేడువృత్తములశోభిల్లున్." పర. ౨, ఆ.

కబ్బిలి. దే. వి. కల్లమ్మువాఁడు, శౌండికుఁడు.

కబేలా. హిం. వి. ఇంటిపత్రము.

కమండలువు. సం. వి. ఉ. పుం, న. సన్యాసులుంచుకొనెడు గిండివంటి మట్టిపాత్రము. పుం. జెవ్వీ.

కమటము. దే. వి. అగసాలెవానికుంపటి. "చ. కమటము కట్లెసంచి యొరగల్లును గత్తెర సుత్తె చీర్ణముల్, ధమనియు స్రావణంబు మొలత్రాసును బట్టెడ నీఱుకాఱు సా, నము పటుకాఱు మూస బలునాణెపరీక్షలమచ్చులాదిగా, నమరఁగభద్రకారక సమాహ్వయుఁ డొక్కరుఁడుండు నప్పురిన్." హంస. ౨, ఆ.

కమఠము. సం. వి. అ. న. భిక్షాపాత్రము. పుం. తాఁబేలు.

కమఠి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు, డులి.

కమతకాఁడు. దే. వి. (కమతము+కాఁడు.) కమతము చేయువాఁడు.

కమతము. దే. వి. కమ్మతముయొక్క రూపాంతరము.

కమతీఁడు. దే. వి. (కమతము+ఈఁడు.) కమతకాఁడు. "సీ. వెదురుచేల్ కలుపుదీసిదినంబుఁగాపాడుకమతీలుమాకేకలములునుమ్ము." సా. ౧, ఆ.

కమనీయము. సం. విణ. (అ. ఆ. అ.) మనోహరము, ఇంపైనది.

కమనుఁడు. దే. విణ. (అ. ఆ. అ.) ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు.

కమరు. దే. అ. క్రి. కాలు. "కమరినాఱెక్కలుక మరవయ్యె ననుజుపక్షములు." సం. "తతోదగ్ధా విమౌపక్షౌ సదగ్ధాతు జటాయుషః." భార. అర. ౭, ఆ.—వి. 1. కాలినకంపు; "క. అన్నంబుకమరువలచుచు, నున్నది." పా. ౫, ఆ.—2. కమ్మరుయొక్కరూపాంతరము. "ఎ, గీ. కటిభరంబునవజ్రాలకమరుదాల్చి." కాశీ. ౭, ఆ.

కమరుచు. దే. ప్రే. కమరఁజేయు, కాల్చు. "ద్వి. రమణీయగజవాజిరథశాలలోలిఁ, గమరిచి." రా. సుం, కాం. (రూ. కమర్చు.)

కమల. సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి; 2. ఉత్తమురాలు. అ. న. ము. 1. తామర; 2. ఎఱ్ఱతామర; 3. నీరు; 4. మందు; 5. కడుపులో నొకప్రక్కనుండెడి యెఱ్ఱనిమాంసము; 6. రాగి. పుం. శివునిచేతి యిఱ్ఱి. ఉ. బ్రహ్మ.

కమలచ్ఛదము. సం. వి. అ. పుం. పక్షివిశేషము, రాపులుఁగు.

కమలవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. పిన్నవరగోఁగు.

కమలాప్తుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. విష్ణువు.

కమలాఫలము. సం. వి. ఫలవిశేషము, కిచ్చిలిపండు.

కమలాసనుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, నలువ.

కమలిని. సం. వి. ఈ. స్త్రీ. 1. తామరకొలను; 2. తామరతీఁగ.

కమలు. దే. అ. క్రి. 1. కందు; "చ. కమలెనశేషకోకనదకైరవపఙ్క్తులుశైవలంబులున్." భార. ఆది. ౮, ఆ.—2. కాలు. "మ. ఇనచండాంశులఁబత్త్రముల్ కమలి యేసెచ్చోటికిం బోవ లేకునికిన్." రా. కిష్కిం, కాం.

కమలోత్తరము. సం. వి. అ. న. కుసుమపువ్వు.

కమసాలవాఁడు. వై. వి. లోహకారుఁడు.

కమాను. అన్యదే. వి. ప్రయాణము, విల్లు.

కమి. దే. వి. కమికిలి. "సీ. కాంతాజనంబులు కమియారనిడుదురే పురముఖోఁదత్తాల పుణ్యభిక్ష." భీ. ౩, ఆ. (ఇది పిడిశబ్దమువంటిదని తోఁచెడి. ప్రయోగాంతరము గనఁబడలేదు.)

కమికిలి. దే. వి. వంపఁబడిన వ్రేళ్లుగల పుడిసిలి.

కమిచీ. హిం. వి. చేబుకు.

కమిత. సం. విణ. (బు. ఈ. బు.) కమనుఁడు.

కమియు. దే. అ. క్రి. 1. కవియు; "సీ. కమియునుద్ధతవారణముఁద్రిప్పు నేసదాచారధారేయుహుంకారరవము." భాను. ౧, ఆ.—2. నలఁగు; "క. కనలినిశాచరికేలు, క్కునఁ గమియఁగఁ బట్టిభీతి గొనఁదెగిచివడిన్." రా. సుం, కాం.—3. మూఁగు. "చ. క్రమమ్మునఁబిండెలుంబసరుఁగాయలుఁ గాయలుదోరపండులుం, గమిసినపండులుంగెలలుఁగట్టితదున్నతశాఖలన్నియుం, దమమయమైతలిర్వఁగ." హరి. పూ. ౬, ఆ.

కమిషన్. ఆం. వి. బేరముచేసినందు కిచ్చు పెచ్చు ద్రవ్యము.

కమీజు. ఆం. వి. లోన ధరించుచొక్కా.

కముఁజా. వై. వి. కపింజలపక్షి. "ద్వి. కముఁజులఁజిలుకలఁగ్రౌంచపక్షులను, భ్రమయించుపూరేళ్లఁ బావురంబులను." నళ. ౩, భా.

కముచు. దే. స. క్రి. 1. గ్రహించు; "నడిమిచేక్కిఁగమిచివిధికరంబునఁదూఁచె." వై. ౫, ఆ.—2. మ్రింగు. "సీ. అమృతాపహరణార్థమరుగుపక్షిస్వామి గతిఁబులిందశ్రేణిఁగమిచికమిచి." స్వా. ౪, ఆ.

కమ్మ. దే. వి. 1. స్త్రీకర్ణభూషణము; 2. పత్రిక; "గీ. పలంతిబంటులనిరువురఁబిలిచిమేలి, కమ్మయొసఁగిన." అచ్చ. బాల, కాం.—బ. 3. శూద్రవిశేషము. "వ. వెలమలనఁగమ్మలన." భీ. ౧, ఆ.—విణ. 1. పులునులేనిది; (కమ్మఁగూర. మొ.)—2. మధురము; (కమ్మనీరు. మొ.)—3. వాసనగలది. (కమ్మనూనియ. మొ.)

కమ్మగాడ్పు. దే. వి. మలయమారుతము. "ఎ, గీ. అఖిలభువనైకమోహకుండైనమాధ, వునకునీవనవాసిరంజన మయత్న, కార్యలేశమ్మునమ్మంచుఁగమ్మగాడ్పు, గడిమిమ్రోయించెఁగలకంఠకంఠఘంట." హంస. ౨, ఆ.

కమ్మచ్చు. వై. వి. (కమ్మి+అచ్చు.) అగసాలెవాఁడు కమ్మితీసెడి కొఱముట్టు. "ఉ. హెచ్చినమైత్రిఁ బద్మినులకెల్లఘనాత్మ్యయకారకుండునౌ, మ్మచ్చుపడంగఁజేయుటకునైయలక్రౌంచనగంబు పేరిక, మ్మచ్చున నీడ్చుశర్వగిరి యందలి వెండిసలాకపిండునా, వచ్చిమరాళమాలికలువ్రాలెఁగొలంకుల వక్త్రముంకృతిన్." ఆము. ౪, ఆ.

కమ్మటము. దే. వి. అగసాలెవానికుంపటి. "మ. ప్రతిసూర్యుండనుకమ్మటంబు మఖువద్బాణాసమన్ కాలురో, హితమన్ పేరిటియూఁదుఁగ్రోవిచపలో పేతాంతరాంభోదసం, తతియన్ మచ్చుల సంచి కావిరనునిద్దాటీకమున్ గన్పడన్, జతసా

న్నారితెఱంగునందనరెవర్ణావేళమిన్నంగడిఁ." చంద్రా. ౪, ఆ.

కమ్మటీఁడు. దే. వి. (కమ్మటము+ఈఁడు.) అగసాలె వాఁడు, స్వర్ణకారుఁడు.

కమ్మతము. దే. వి. అనేకులుచేరిచేయుసేద్యము, కృషి.

కమ్మతీఁడు. దే. వి. (కమ్మతము+ఈఁడు.) కమతకాఁడు, కృషీవలుఁడు. "కల్పకంబులపంటకమ్మతీఁడు." స్వా. ౫, ఆ.

కమ్మన. దే. వి. 1. కమ్మఁదనము; (చూ. కమ్మ.) 2. మాధుర్యము; 3. సౌరభము. (ఇది విశేషణమగుచో ఇకారాంతమగును.) "కడుఁదియ్యనికమ్మని పండులింపు సొంపారఁగనానియాని." భార. ఆర ౬, ఆ.

కమ్మనిమ్మ. దే. వి. నిమ్మపండువంటివర్ణముగలకిత్తలి, తియ్యనిమ్మ, శర్కరాంకము.

కమ్మనీరు. ద్వ. వి. మకరందము. "మ. ఉరుశక్తిఁమధుమాసదోగ్ధపిదుకఁ జ్యోత్స్నగవీ చంద్రమ, స్స్ఫురదూధఃప్రవిముక్తమైన నిబిడజ్యోత్స్నాపయఃపూరముఁ, విరియంబాతినగొజ్జెఁగల్గురియమున్నీరైనయక్కమ్మనీ, రురహింగూడినసేర్పరించుగమలై రోలంబకాదంబముల్." ఆము. ౫, ఆ.

కమ్మనూనియ. ద్వ. వి. సంపెఁగమొదలగువానిఁజేర్చి చేసినతైలము. "సీ. అతఁడుతైలాభ్యంగమడిగినఁ బతికమ్మనూనియఁదెప్పించిమేనుశిరము, నభ్యక్తములుసేయు." భార. అను. ౨, ఆ. (రూ. కమ్మనూనె.)

కమ్మపంజులు. దే. వి. బ. పంజులకమ్మలు. "ఎ. కమ్మపంజులవజ్రంపుఁజకచకల నకనకలువీడుకొని." స్వా. 3, ఆ.

కమ్మపిల్లి. ద్వ. వి. పునుఁగుపిల్లి, మార్జారిక.

కమ్మర. వై. వి. ఇనుముపనిచేసి బ్రతికెడుజాతి. (కమ్మరవాఁడు, కమ్మరది.)

కమ్మరి. వై. వి. (కమ్మర+ఇ.) 1. కమ్మరవాఁడు; 2. బాణకారుఁడు*. "గీ. నెలయురేజవరాలుఁబెండిలికిసెదుర, సెడలఁదఱియనుకమ్మరికడయనంగఁ, గ్రాలుబిరుసులునెఱపినఁబూలుఁబొగయు, సెగసెనమింటరిక్కలునిరులఁబర్వె." అచ్చ. అ, కాం.

కమ్మరీఁడు. వై. వి. (కమ్మర+ఈఁడు.) 1. కమ్మరవాఁడు; 2. బాణకారుఁడు*. "వ. తెరువరులగెలువం దరలుమరువనం దఱియనుకమ్మరీఁడు వెరవునంజేసియునిచిన కఱకుటమ్ములగుంపులసొంపునంబెంపారుకలువక్రొవ్విరులును." నీలా. 3, ఆ.

కమ్మరు. దే. వి. కమరు, మొలనూలు.

కమ్మరుబొండు. దే. వి. రెండుగాడికమ్ములనడిమిబిగిబద్ద.

కమ్మరేను. దే. వి. కశేరుకము?.

కమ్మవిలుకాఁడు. దే. వి. మన్మథుఁడు, సురభిసాయకుఁడు. "ఎ, గీ. కమ్మవిలుకాఁడుమెఱయుశృంగారవనము, లోనిగురివెందపొదక్రిందవానినునిచి." విక్ర. ౧, ఆ. (ఇట్లు కమ్మవిలుతుఁడు. మొ.)

కమ్మి. వై. వి. 1. వెదురులోనగువానికమ్మి; 2. బంగారులోనగువానికమ్మి*; 3. వస్త్రపుఁగమ్మి*; "సీ. గజచర్మమెన్నఁడోకానినిచ్చలుఁగట్టుపసిఁడికమ్ములపట్టుపచ్చడంబు." భీ. ౧, ఆ.—4. బండికంటి కడకమ్మి*. "వ. పంద్రెండంచులునాఱుకమ్ములు నుమూడుతోలులుంగలిగి." సం. "యస్మైకంచ క్రందా్వదశారంషణ్ణేమిత్రినాభి సంవత్సరాత్మకంసమామనంతి." భాగ. ౫, స్కం. ౨, ఆ. 5. పేముబొద్దు.

కమ్మిబండి. ద్వ. వి. కమ్మివేసిన మ్రానిచక్రపుబండి.

కమ్మిరించు. దే. స. క్రి. మూయు. "క. ఇలుసొచ్చి సకలభాండం, బులుశోధింపంగనెక్కమూలదెసనుదొం, తులసంధిఁగమ్మిరించిన, సలసల మనువేఁడిపాయసమ్ముఁగనుఁగొనెఁ." భో. 3, ఆ.

కమ్ము. వై. స. క్రి. కమ్మిగాచేఁగఁగొట్టు*. "గీ. మేటిజమ్మేటియసటఁగ్రొమ్మించుమించుఁ, బొదివిమదనప్రతాపాగ్నిఁ బుటముపెట్టి, తమ్మిగద్దియదాఁగటఁగమ్మియట్టి, కొమ్మఁగావింపఁబోలు నెత్తమ్మిచూలి." వసు. ౨, ఆ.

కమ్మెరాకు. దే. వి. (కమ్మెర+ఆకు.) కారపు నల్లతములపాకు.

కమ్రము. సం. విణ. 1. ఇంపైనది; 2. ఇచ్ఛకలది.

కయాహము. సం. వి. అ. పుం. ఎనుపదూడ.

కయిఫు. హిం. వి. మత్తు.

కయివారము. యు. దే. వి. గనిమయంచు. వై. వి. స్తోత్రము*. "లయగ్రాహి. రసాలములవేడ్కఁ గయివారములుసేయుచునుధీరముకురాస్యల్." భాను. ౨, ఆ.

కయ్య. దే. వి. మడి. (చూ. క్రయ్య.)

కయ్యపుఁదిండి. దే. వి. (కయ్యము + తిండి.) కలహాశనుఁడు, నారదుఁడు. "గీ. కూర్మిఁగయ్యంపుఁ

ఁడిండి, తపసి కన్యాకు కతవినుతపసిఁజూచి, యి ట్టులనియె." అచ్చ. సుం, కాం.
కయ్యము. దే. వి. జగడము, యుద్ధము.
కయ్యర. దే. వి. హీనజాతి మౌక్తికము.
కయ్యాలక్రచ్చ. దే. విశే. కలహశీలుఁడు. "సీ. కయ్యాలక్రచ్చయైకాలుఁద్రవ్వుచు సదా మండువాఁడతిశాంతమహితుఁడయ్యె."పాండు. ౪, ఆ.
కర. యు. దే. వి. తీరము. "క. హరిభక్తితేపగాదు, స్తరసంసారాబ్ధిఁగడచుసాధుజనులకుం,గరయై." లక్ష్మీ. ౧, ఆ.—వై. విశే. తీక్ష్ణము. (కరసాన.)
కరంకము. సం. వి. అ. పుం. 1. లోపల నేమియు లేని బొండ్లపుఁజిప్ప; 2. డొక్క; 3. తల.
కరంజము. సం వి. అ. న.పులిగోరుకీ.పుం.కానుగుకీ.
కరండము. సం. వి. అ. పుం. 1. కత్తి; 2. తేనెపెర; 3. కరాటము. (ఇది యీ యర్థమున మూఁడులింగములందునగు.)
కరంబము.సం.వి.అ.పుం.1.కంపిల్లముకీ;2. మేళనము.
కరంభము. సం. వి. అ. పుం. పెరుగుతోఁగలిపిన పేలపిండి.
కరఁగు. దే. అ. క్రి. ద్రవించు. "రమణభుజా నిపీడనఁగరంగినకాంతల." లక్ష్మీ. 3, ఆ.—అం, ప్రే. కరఁగించు. "ఎ, గీ. కుసుమబాణుని బాణముల్గూడనైదుఁ, గరఁగి నేరిమివాటించికరువుగట్టి, ప్రోదిచేసి చైతన్య సంపుటము తగఘు, టించిరో కాకయిట్టిచేడియలుగలరె." భార. విరా. ౨, ఆ.—వి. కరఁగుట. (చూ. కరఁగువడు.)
కరఁగువడు. ద్వ. అ. క్రి. (కరఁగు+పడు.) కరఁగు. "వ. కౌతుకాంకురంబు కరఁగువడ వెలుఁగుపడి." స్వా. ౬, ఆ.
కరఁచే. దే. ప్రే. కరఁగఁజేయు.
కరక. ఉభ. దే. వి. హరీతకికీ. సం. వి. ఆ. స్త్రీ. అ. పుం. వడగల్లు. అ. న. ము. పుట్టగొడుగు. పుం, న. 1. గిండివంటిపాత్రము; 2. లోపల నేమియు లేని బొండ్లపుఁజిప్ప. పుం. 1. దాళిమ్మకీ; 2. పక్షివిశేషము.
కరకంచే. దే. వి. (కరక+అంచు.) కరకాయనీటితో వ్రాసినయంచు.
కరకణీ. దే. వి. వేఁటాడుటకు ఉపయుక్తమగు సాధనవిశేషము. "గొరక లత్తెళములు కరకణీలు." రుక్మాం. 3, ఆ.
కరకర. దే. వి. వ్రాయుటయందగుధ్వన్యనుకరణము.
కరకరి. దే. వి. 1. క్రూరభావము; "కరకరిగూఁటఁగఱ్ఱియుడఁగా." స్వా. 3, ఆ.—2. ద్వేషము. "కళింగజంబులగుగంధగజంబులకుంభరాజితోఁ గరకరిపుట్టఁగాఁగలదు." వై. ౫, ఆ.
కరకసా. వై. విశే. కఱుకు. (కరకసానేల.)
కరక్కాయ. దే. వి. (కరక+కాయ.) కరకచెట్టు కాయ.
కరగసము. వై. వి. అంపము, క్రకచము.
కరగోడ. ద్వ. వి. (వెలుగునాటుటకై.) పాడిమట్టితో నేర్పఱచినగోడ.
కరజము. సం. వి. అ. న. పులిగోరుకీ. పుం. 1. గోరు; 2. కానుగుకీ.
కరట. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రయాసముచేతఁ బిదుకఁదగిన యావు, అఱ్ఱు. 2. కాఁచికీ. అ. పుం. ము. 1. కాకి; 2. కుసుమపువ్వు; 3. గోఁదురుఁగప్ప; 4. ఏనుఁగుచెక్కిలి; 5. నింద్యజీవనము; 6. వాద్యవిశేషము; 7. ఏకాదశాహాదిశ్రాద్ధము.
కరటి. సం. వి. న్. పుం. గజము, ఏనుఁగు.
కరడము. దే. వి. అల. "సీ. కాంతాదినుఖముసైకతవేదికాస్థలి కందర్పవికృతులు కరడములును." భీ. ౫, ఆ.
కరడు. దే. వి. 1. అల; "సీ. గగనంబుతోరాయుకరడులుగలజలం బివిరి పాడఱినయర్ణవము కరణి." భార. ద్రో. ౨, ఆ.—2. పక్షివిశేషము.
కరణకమ్మలు. దే. వి. బ్రాహ్మణజాతివిశేషము.
కరణము. సం. వి. అ. న. 1. లెక్కవ్రాయువాఁడు; 2. బవాది; (ఇవి. ౧౧.—బవ, బాలవ, కౌలవ, తైతిల, గరజి, వణిక్కు, భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము.) 3. కొఱముట్టు; 4. ఇంద్రియము; 5. కారణము; 6. క్రియాభేదము; 7. పని; 8. క్షేత్రము; 9. గీతభేదము; 10. నృత్యభేదము; 11. పూఁత; 12. రతిబంధము; 13. శరీరము. పుం. డు. శూద్రస్త్రీకిని వైశ్యునకును బుట్టినవాఁడు. (త్రికరణములు.—మనస్సు, వాక్కు, కర్మము.)
కరణి. దే. వి. విధము. "క. ఒక్కఁడ సర్వగతుండై, యొక్కఁడు క్రియవాసుదేవుఁడితఁడని పెద్దల్, మ్రొక్కఁగనుండుజనార్దనుఁ, డక్కరణియనన్యమెఱుఁగవైతిదురాత్మా." హరి. ఉ. ౬, ఆ.
కరణికము. వై. వి. కరణమువానిపని.
కరణీయము. సం. విశే. (అ. ఆ. అ.) చేయఁదగినది.

కరతిత్తి. వై. వి. వస్త్రపుసంచి. "ద్వి. కుదియకకర తిత్తిగొనిదానిన్ర్రేయ." హరిశ్చ. ౨. భా.
కరతోయ. సం. వి. ఆ. స్త్రీ. గౌరీవివాహకాలమందు ఈశ్వరుని హస్తమువలనఁ బుట్టిన యేఱు.
కరదము. సం. వి. అ. పుం. ఉపహారము, కానుక.
కరదివియ. వై. వి. దివ్వటీ.
కరదివ్వియ. వై. వి.——వై.——
కరదివ్వె. వై. వి. కరదివ్వియయొక్క రూపాంతరము. "ది. కరమునఁబూనినఖడ్గప్రకాశ, మరుదుగాఁ గరదివ్వెయైతోఁపఁజూప." హరిశ్చ. ౧, భా.
కరదీపిక. సం. వి. ఆ. స్త్రీ. దివ్వటీ.
కరపక్క. దే. వి. వర్ణహీనమైన కెంపుఱాయి.
కరపత్త్రము. సం. వి. అ. న. క్రకచము, అంపము.
కరపుచ్చ. దే. వి. సోమకర్కటి?.
కరఫలము. సం. వి. అ. పుం. గుజ్జుమును దోమెడు గొఱుపము.
కరభుజము. దే. వి. ఇత్త్రాలము?.
కరబూజా. హిం. వి. ఒకపండు.
కరభము. సం. వి. అ. పుం. 1. మనికట్టుమొదలు చిటికెనవ్రేలి మొదలుదాఁకఁగల చేతివెలుపలి చోటు; 2. ఒంటెపిల్ల.
కరమర్దము. సం. వి. అ. పుం. కలివె?.
కరము. ఉభ. దే. అవ్య. అత్యంతము. (వృత్తియందు దీనికి వాఁడిశబ్దము పరమగుచో మువర్ణలోపము మహాకవిప్రయోగములయందుఁ గానఁబడుచున్నది. "కరవాఁడిచూపులు." కరవాఁడినఖములు.)—సం. వి. అ. పుం. 1. చేయి; 2. కిరణము; 3. తొండము; 4. పన్నము; 5. వడగల్లు.
కరరుహము. సం. వి. అ. పుం. నఖము, గోరు.
కరవటము. వై. వి. బరణి*. "గీ. పొదలియొండొండడవిపోవుమభువియుదిశలుఁ, బొదివికొనియొడిచీఁకటిప్రోవువలన, మిక్కుటంబుగఁగాటుకగ్రుక్కినట్టి, కరవటంబన జగదండఖండ మమరె." లక్ష్మీ. 3, ఆ.
కరవాఁక. దే. వి. సముద్రపుఁగట్టు నోరనుండెడి బురదనేల.
కరవాయి. దే. వి. లోహకారుఁడు సుత్తెతోఁ బాత్రములను చాఁగఁగొట్టునప్పుడు ఒత్తుడుగా వాని లోపలఁ జొప్పించెడి మొనవంపు దిమ్మెమొగపు యినుపకమ్మి.
కరవాలము. సం. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.
కరవాలు. వై. వి.——వై.——"క. తివిరికరవాలు నేకొని, అవలుపలెసఁగంగనత్తెలవపైఁజనుచో." అచ్చ. సుం, కాం.
కరవాలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కత్తిపీట; 2. చేరకత్తి.
కరవీరము. సం. వి. అ. పుం. 1. కత్తి; 2. గన్నేరు?. 3. డు. ఒకానొక రాక్షసుఁడు.
కరశాఖ. సం. వి. ఆ. స్త్రీ. అంగుళి, వ్రేలు.
కరసాన. వై. వి. రత్నములుమొదలగువాని సానఁబట్టెడుచక్రాకారమైనసాన. "సీ. కలువలెన్నటికి శోభిలకుండఁజేసినభానునిఁగరసానఁబట్టవల దె." భాను. 3, ఆ.
కరహాటము. సం. వి. అ. పుం. 1. తామరదుంప; 2. మంగ?.
కరా. వై. విశ. తీక్ష్ణము. (కరాచురి. మొ.) కరయొక్క రూపాంతరము.
కరాచేరకత్తి. వై. వి. ఖడ్గము. "డాకెలంకునసిరాజీకరాచురకత్తి." స్వా. ౪, ఆ. (చురకత్తి, చురి, చూరి ఈ శబ్దములు కరాశబ్దపూర్వకమైనప్పుడు ఖడ్గవాచకములుగాఁ బ్రయోగములం గానఁబడుచున్నవి.)
కరాచేరి. వై. వి. (చూ.)——వై.——"వ. కటికనకమేఖలా ఘటితంబగు చేఁబు కరాచురి మరకతంపుఁబిడిమెఱుంగులు." స్వా. ౫, ఆ.
కరాచూరి. వై. వి. (చూ.)——వై.——"క. రాచూరితిమ్మవిభునిక, రాచూరింజెగినిరంతరము నమరమ్మగీ, లోచనలమదన శాస్త్రా, లోచనలందవిలి వర్తిలు దురభియాతుల్." రామా. ౧, ఆ.
కరాటము. వై. వి. బరణి*. "సీ. పమ్ముకాటుకకరాటమ్ముఘోరారిదుష్కీర్తిసంభృతరోదసీతలమ్ము." చంద్రా. ౧, ఆ. (కరవటముయొక్క రూపాంతరము.)
కరాపువు. వై. వి. లవంగము.
కరారు. హిం. వి. ఏర్పాటు, నిర్ణయము.
కరారునామా. హిం. వి. ఒడంబడికపత్రము.
కరాళము. సం. వి. అ. న. 1. నల్లగగ్గెర?; 2. వెన్నెముక. పుం. సజ్జరసమునూనె. విశ. 1. ఒడ్డుమిట్టయినది; 2. పొడవైనది; 3. వెలుపుఁబుట్టించునది.
కరాళించు. దే. అ. క్రి. 1. బొబ్బరించు; "వ. గిరిగహ్వరకాననంబులుఁదవులంబడిదరికొనియొరగలిగొనికాలుకాలానలంబుకయివడింగదిసికరాళించి." వీర. ౪, ఆ.—2. సకిలించు. "ద్వి. ఎక్కిన

దైతేయులిటునటుపడఁగ, లెక్కసేయకకరాళించుగుజ్జములు." రా. యు, కాం.—స. క్రి. నిందించు. "ద్వి. వక్కసేయనిలేకివాఁడనినన్ను, లెక్కసేయకకరాళించెనీరాజు." హరిశ్చ. ౨, భా.

కరి. ఉభ. దే. వి. 1. నిదర్శనము; "చ. తదీయతత్ఫలతక్రమస్వభావమాలెకరి." ఆము. ౪, ఆ.—2. మేర. "క. ఖాండీరవటముకరిగా." హరి. పూ. ౭, ఆ.—విశ. సాక్షి. "దినకరపవనాగ్ని తుహినదీప్తులుకరిగాఁగ." భార. ఆది. ౨, ఆ.—సం. వి. న్. పుం. 1. ఏనుఁగు; 2. కోఁతి.

కరిఖలము. సం. వి. అ. పుం. వేడుకగానాడెడు జూదము.

కరిగాలు. దే. వి. బ. సాలెవారిలో నొకతెగవారు.

కరిణి. సం. వి. ఈ. స్త్రీ. ధేనుక, ఆఁడేనుఁగు.

కరిది. దే. వి. చర్మవాద్యవిశేషము. "ఎ, గీ. కవడ యన నురుమ యనఁగను గరిది యనఁగఁ, దప్పెట యనంగవాద్యభేదములుచెలఁగు." ఆం, భా. ప్ర. నా.

కరిపిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి.

కరిమాచలము. సం. వి. అ. పుం. సింహము.

కరివె. దే. వి. ఇత్తడిలోనగువానితోఁజేసి వీణాదండమును బోదెవికొనియుండునట్లు సారకాయపయినమర్చెడు తడంగము, కకుభము.

కరివెద. దే. వి. నేల దున్ని విత్తుటకు వాన నెదురు చూచుట.

కరిసనము. వై. వి. కృషి. "క. అరులుమిగులఁగొని రాజులు, నరులకునెంతయును భయమొనర్తురు ధరణీ, సురులుగడఁగివాణిజ్యముఁ, గరిసనమును జేయఁగలరుకలికాలమునన్." భార. ఆర. ౪, ఆ. (చూ. కర్షనము.)

కరిసించు. వై. స. క్రి. ఘర్షించు. "సీ. కంఠీరవము నైనఁగరిసించుటయకాని యొరసి వెన్నీనిభటోచ్చయంబు." బహులాశ్వచరిత్రము.

కరిసె. వై. వి. కాలుపలము*. "కరిసెయనంగనూగాలుపలంబొప్పు." ఆం, భా. ద్వి. వై.

కరీరము. సం. వి. అ. పుం, న. వెదురుమొలక. పుం. 1. కుండ; 2. వెణుతురు!.

కరీరిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఏనుఁగుకొమ్ముమొదలు; 2. చిమ్మట.

కరీషము. సం. వి. అ. పుం, న. 1. ఎరువు; 2. ఏఱుపిడక; 3. పిడక.

కరుగు. దే. వి. 1. పోఁతపోసెడియచ్చు; "చ. కరుగునఁబోయుమాడ్కి నొడికంబుగ జాతపులంచుకైవడిన్." చంద్రా. ౨, ఆ.—2. వరిపొట్టకట్టె.

కరుడు. దే. వి. 1. గట్టిపడిన ముద్ద; "గీ. కలసిశుక్లశోణితములు కరుడుగట్టి, పినుమ మేధ్యమధ్యమునఁబ్రవృద్ధిఁబొంది, కాలవశతఁబిండమంగంబులెల్లఁ గలిగి శిశువయిమారుత గతియొలర్చ." భార. స్త్రీ. ౧, ఆ.—2. దినదినము వ్రాసెడుసంకీర్ణపులెక్క.

కరుడుగట్టు. దే. అ. క్రి. (కరుడు+కట్టు.) గట్టి, ముద్దయగు. (చూ. చేలచేలన.)

కరుణ. సం. వి. ఆ. స్త్రీ. కనికరము. అ. పుం. ము. 1. ఒకానొకచెట్టు; 2. ఒకరసము. (చూ. రసము.)

కరుణించు. సం. అ. క్రి. కనికరించు.

కరుమల. వై. వి. (చూ.) కమ్మర*. (కరుమలవాఁడు, కరుమలది.)

కరువ. వై. వి. కొండ. "క. గట్టనగుబ్బలియనంగఁ గరువయనంగా." ఆం, భా. ద్వి. వై.

కరువలి. దే. వి. గాలి, వాయువు.

కరువలిపట్టి. దే. వి. 1. భీముఁడు; 2. హనుమంతుఁడు. (ఇట్లు గాడుపుఁబట్టి. గాలిమాలి. మొ.)

కరువలిరిక్క. ద్వి. వి. స్వాతీనక్షత్రము.

కరువలివిందు. దే. వి. అగ్ని, వాయుసఖుఁడు. "సీ. వచ్చెఁబోమనరాజువారితోఁ గరువలివిందుసన్నిధినెంతపొందువట్టె." రామా. ౬, ఆ.

కరువు. యు. దే. వి. కరుగుయొక్కరూపాంతరము. "చ. సరియగునిట్టివెట్టనివిసర్గమునంచటమీఁదిసృష్టికై, శరధిపదిగ్మరుజ్జ్వలితచండతరాతపవహ్నినాఁగాఁ, గరువులజుండువీనిపయిఁగట్టెననం గనుపట్టెవెచ్చలన్, గరికిరికాసరాంగములఁ గప్పినరొంపులునందయాఁటన్." ఆము. ౨, ఆ.—వై. గర్భము. "క. చరువులనమ్మునిచెప్పిన, తరువులువీడ్వడియె సుతసఁ దల్లికి నట్ల, య్యిరువురు నుపయోగింపఁగఁ, గరువులుఁదత్తత్ప్రకారకలితములయ్యెన్." భార. అను. ౧, ఆ.

కరుసు. వై. వి. పరుషోక్తి*. "సీ. కఱకుకరుసుకాఱులోడ్డెముపరుసుపరుసనయనఁగనిష్ఠురము వెలయు." ఆం, భా. ప్ర. వాగ్వ.

కరూశము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము.

కరేకరము. సం. వి. అ. న. పిడికిటిపోటు.

కరేటువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. పెద్దకక్కెర.
కరేణువు. సం. వి. ఉ. స్త్రీ. ఆఁడేనుఁగు. పుం. 1. ఏనుఁగు; 2. కొండగోఁగు🌳.
కరోటకము. సం. వి. అ. న. వస్త్రములుపెట్టెడు పెట్టె, బొక్కిస.
కరోటి. సం. వి. ఇ. స్త్రీ. తలయెముక, పుఱ్ఱె.
కర్కంధువు. సం. వి. ఊ. పుం, స్త్రీ. 1. రేఁగు🌳; 2. గంగరేఁగు🌳.
కర్కటికి. సం. వి. ఈ. స్త్రీ. గొడ్డుకాఁకర🌳.
కర్కటము. సం. వి. అ. పుం. 1. ఎండ్రి; 2. కక్కెర; 3. చెఱకు🌳; 4. నూఁగుదోస🌳; 5. బూరుగుకాయ; 6. ఒకరాశి; (చూ. రాశి.) 7. అభినయహస్తవిశేషము. (రెండుచేతులవ్రేళ్లను నొకట్లొకటిసందున నదికినట్టుగాఁ గూర్చిపట్టినది.)
కర్కటి. సం. వి. ఈ. స్త్రీ. దోస🌳.
కర్కము. సం. వి. అ. పుం. 1. అందము; 2. అద్దము; 3. ఎండ్రి; 4. కుండ; 5. తెల్లగుఱ్ఱము; 6. నిప్పు. విణ. 1. తెల్లనిది; 2. మంచిది.
కర్కరము. సం. వి. అ. న. కంకరఱాయి. పుం. అద్దము. విణ. కఱకైనది.
కర్కరి. సం. వి. ఈ. స్త్రీ. 1. దోస🌳; "ఘృతపిండనిభకర్కరీఖండములతోడ." ఆము. ౨, ఆ.— 2. గిండివంటి మట్టిపాత్రము.
కర్కరేటువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. పెద్దకక్కెర.
కర్కశము. సం. వి. అ. పుం. 1. కంపిల్లము🌳; 2. కసింద🌳; 3. చెఱకు🌳. విణ. 1. కనికరములేనిది; 2. కఱకైనది; 3. గట్టిది; 4. తెగువగలది; 5. నొప్పించునది.
కర్కారువు. సం. వి. ఉ. పుం. గుమ్మడి🌳.
కర్కోటకము. సం. వి. అ. పుం. 1. ఒకానొకపాము; 2. మారేడు🌳.
కర్కోటము. సం. వి. అ. పుం. మట్టుకాఁకర🌳.
కర్కోలకము. సం. వి. అ. న. తక్కోలపు చెట్టు. (రూ. కర్కోలికము.)
కర్చూరము. సం. వి. అ. న. బంగారు. పుం. గంట్లకచోరము🌳.
కర్జికాయ. దే. వి. భక్ష్యవిశేషము.
కర్జము. వై. వి. పని, కార్యము.
కర్ణజలూక. సం. వి. ఆ. స్త్రీ. చెవిఁజొరుపాము.
కర్ణజలౌకము. సం. వి. స్. పుం. ——వై.——
కర్ణధారుఁడు. సం. వి. అ. పుం. ఓడనడపువాఁడు, ఆరకాటి.
కర్ణపత్త్రము. సం. వి. అ. న. కర్ణిక, చెవికమ్మ.
కర్ణపూరము. సం. వి. అ. పుం. 1. కంగేలి🌳; 2. కడప🌳; 3. పుష్పాదులచేఁ జేయఁబడిన చెవికమ్మ; 4. దిరిసెము🌳; 5. నల్లగలువ.
కర్ణము. సం. వి. అ. పుం. 1. చెవి; 2. కన్నము; 3. చుక్కాని. 4. వు. కుంతి మొదటికొడుకు.
కర్ణలత. సం. వి. ఆ. స్త్రీ. చెవితమ్మె.
కర్ణవేష్టనము. సం. వి. అ. న. కుండలము, పోఁగులు.
కర్ణాకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. వినికివరుస.
కర్ణాటము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము.
కర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చెవికమ్మ; 2. తొండముచివర; 3. తామరదుద్దు; 4. చేతినడిమివ్రేలు; 5. బాణవిశేషము.
కర్ణికారము. సం. వి. అ. పుం. 1. కొండగోఁగు🌳; దీనికి దోహదక్రియ సల్లాపము. 2. కేల🌳.
కర్ణీరథము. సం. వి. అ. పుం. బాలకాదిక్రీడాశకటము.
కర్ణేజపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సూచకుఁడు, కొండెకాఁడు.
కర్త. సం. వి. ఋ. పుం. బ్రహ్మ. విణ. చేయువాఁడు.
కర్తనము. సం. వి. అ. న. 1. కత్తరించుట; 2. స్త్రీలు రాట్నమువడుకుట; 3. కయివడిముస్తె🌳.
కర్తరి. సం. వి. ఈ. స్త్రీ. 1. కత్తెర; 2. భరణిమూడు నాలుగు పాదములయందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమునందును సూర్యుఁడుండుకాలము.
కర్తరీముఖము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము. (బొటనవ్రేలినివంచిచూపుడువ్రేలిమొదటఁగూర్చియుంగరపువ్రేలినివంచి చూపుడునడిమివ్రేళ్లను గత్తెరవలెఁబట్టినది.
కర్తలాంకము. సం. వి. అ. పుం. తెల్లనిగొరిజతోఁక వెండ్రుకలుగలనల్లగుఱ్ఱము, కత్తలాని. "శ్లో. పూర్వవత్సర్వశుక్లాంగస్త్వచాకృష్ణోభవేద్యది, వర్ణో నామ్నా సవిజ్ఞేయఃకర్తలాణస్తురంగమః." అని శివతత్వరత్నాకరము. "క. అల్లునికినిచ్చెధాత్రి, వల్లభుఁడనురక్తి నమరవల్లభుహరితో, నుల్లసమానంబాలెడు, తెల్లనియొక కర్తలాణ తేజోహయముఁ." వై. ౬, ఆ. (ఉచ్చైశ్శ్రవముతో దీని

సరిఁబోల్చి తెల్లని యని విశేషణమిచ్చియుండుట చేత నిక్కడ నిదియశ్వమాత్రపరమని యెఱుంగునది.)

కర్తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) చేయఁదగినది.

కర్త్రారి. సం. వి. ఈ. స్త్రీ. కత్తెరవంకీ.

కర్దమము. సం. వి. అ. పుం. పంకము, అడుసు.

కర్పటము. సం. వి. అ. పుం. 1. వస్త్రము; 2. చినిఁగినవస్త్రము. మాసినవస్త్రము. (అని కొందఱు.)

కర్పరము. సం. వి. అ. పుం. 1. తలపుఱ్ఱె; 2. కొప్పెర; 3. శస్త్రభేదము.

కర్పరాలము. సం. వి. అ. పుం. కొండగోనుగు.

కర్పరి. సం. వి. ఈ. స్త్రీ. ముసిపసుపునవండిన అంజనవిశేషము.

కర్పూరగంధి. సం. వి. ఆ. స్త్రీ. కప్పురగండి.

కర్పూరభోగి. సం. వి. న్. న. (మా. కప్పురభోగి.)

కర్పూరము. సం. వి. అ. పుం, న. ఘనసారము, కప్పురము.

కర్బుర. సం. వి. ఆ. స్త్రీ. కలిగొట్టు. అ. న. ము. 1. నీరు; 2. బంగారు. పుం. 1. పాపము; 2. చిత్రవర్ణము. విణ. చిత్రవర్ణముగలది.

కర్బురుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కర్మంది. సం. వి. న్. పుం. పారాశరి, సన్న్యాసి.

కర్మకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పనివాఁడు.

కర్మకారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరవాఁడు. విణ. వెట్టికిపనిచేయువాఁడు.

కర్మఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నెఱవేరుదాఁక నొక పనిచేయువాఁడు.

కర్మణ్యా. సం. వి. ఆ. స్త్రీ. 1. కూలి; 2. జీతము.

కర్మము. సం. వి. న్. న. 1. కారకవిశేషము; 2. పని. (రూ. కర్మవు.) (తర్కశాస్త్రమునందలి పంచవిధకర్మములు:—ఉత్క్షేపణము, అపక్షేపణము, ఆకుంచనము, ప్రసారణము, గమనము.) (షట్కర్మములు.—యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్రహము. షోడశకర్మములు.—గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము, వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యకర్మము.)

కర్మయుగము. సం. వి. అ. న. కలియుగము.

కర్మసాక్షి. సం. వి. న్. పుం. సూర్యుఁడు, చేయువులసాకిరి.

కర్మారము. సం. వి. అ. న. వెదురు.

కర్మారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరవాఁడు.

కర్మేంద్రియము. సం. వి. అ. న. పాయూపస్థపాణిపాదవాక్కులలో నేదేనొకటి.

కర్వలి. దే. వి. కరువలియొక్క రూపాంతరము.

కర్షకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) 1. ఈడ్చువాఁడు, 2. దున్నుకొని బ్రదుకువాఁడు.

కర్షణము సం. వి. అ. న. 1. ఈడ్చుట; 2. దున్నుట; 3. ఒరయుట.

కర్షఫలము. సం. వి. అ. పుం. తాండ్రి.

కర్షము. సం. వి. అ. పుం, న. పదునాఱుమాషముల యెత్తు. పుం. ఒరయిక.

కర్షితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఈడువఁబడినది; 2. దున్నఁబడినది; 3. ఒరయఁబడినది.

కర్షువు. సం. వి. ఊ. స్త్రీ. 1. కాలువ; 2. యజ్ఞార్థమైన దుక్కి. ఎంగ. (అనికొందఱు.) పుం. పిడకనిప్పు.

కర్సనము. వై. వి. కరిసనముయొక్క రూపాంతరము. "గీ. కాఁపులావు వెరవుకలిగికర్సనము సేయంగ." భార. సౌ. ౧, ఆ. "ద్వి. కడఁగి కేదారాదికంబుల నెపుడు, సడలనిశక్తిఁగర్సనమొనరించు." భాగ. ౫, స్కం.

కఱ. వై. వి. 1. నలుపు; "చ. వెడకఱవడ్డ మోముఁబటు వేదనఁ గందినయంతరంగముల్, బడుగయియున్న మేనునయి." హరి. పూ. ౮, ఆ. — 2. మఱక*. "మ. కఱయుల్ మాఁగును లేకపుట్టిన శుభాంగంబద్భుతాపాదియై, నెఱయన్." హరి. పూ. ౫, ఆ.

కఱకంఠుఁడు. వై. గ్రా. వి. శివుఁడు, గరళకంఠుఁడు.

కఱకరి. వై. విణ. (కఱకు+అరి.) కఠినుఁడు. "వివిధాయుధంబులంగఱకరియై." (కఱకరి అనఁగా ఇక్కడ సమర్థుఁడని యర్థము.) స్వా. ౪, ఆ.

కఱకఱ. దే. వి. కందుట, ప్రొద్దుపొడుచుట, ఒరయుట, తఱుఁగుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము. (కఱకఱఁగందె, కఱకఱఁబొడిచె, కఱకఱనొరయు, కఱకఱఁదఱుఁగు.)

కఱకటి. దే. వి. బాధ. "చ. ఎఱుఁగరుగాయొకద్భుతము నీచెలిదీర్ఘికఁదీర్ఘమాడనా, యఱుతఁ దగిల్చి పోవుఁదనహారముపోయిననేనుఁబోవుదున్, మఱవక వెంటఁబోవ జలమగ్నతనొనదిసున్నమైన

నన్, గఱకతిఁబెట్టిసొమ్మడుగుఁ గానినిజార్తియె ఱుంగదేమియున్." ఆము. ౫, ఆ.

కఱకు. వై. వి. 1. కర్కశత్వము, కాఠిన్యము. "సీ. కో కంబులకుఁబైఁడికుండలకఱకు మోపంతయు సర సతనబ్బెనేని." హరి. ఉ. ౭, ఆ.—2. బ. పరుషవచ నము. "ద్వి. కఱకులాడెడుమాడ్కిఁగాదుమీఁ దటను." రా. యు, కాం.—విశే. 1. కఠినము; 2. పరుషము. (కఱకునేల, కఱకుమాట. మొ.)

కఱకుగిలు. వై. అ. క్రి. బిరుసగు. "వ. పుంజాకొని వెడలినిడుదలయియుండుకఱకుగిలునాసాకేశం బులును." కవిక. ౫, ఆ.

కఱకుట్లు. దే. వి. బ. కఱ్ఱకుట్లుయొక్క రూపాంతర ము. (దీనిని కఱకుట్లు అనియు, కఱుకుట్లు అని యు ఉభయవిధముగా వాడుచున్నారు.)

కఱకుదుమ్ము. ద్వి. వి. ఇసుక. "సీ. మలయానిలము చేరుమారంబుచేఁగుసౌగంధికంబురజంబుకఱకు దుమ్ము." స్వా. ౫, ఆ.

కఱచు. దే. స. క్రి. 1. అభ్యసించు; 2. కాటుచే యు. "వ. మునికోలనడిచియుంబొడిచియు,రజ్జు వుచేసెత్తియుమొత్తియు, కరంబులంజఱచియుఁ గఱచియు, పదాహతులమెట్టియుఁగిట్టియు." శేష. ౪, ఆ.

కఱటి. దే. విశే. వంచకుఁడు. "క. మఱచినఁదలఁపింపఁగ నగు, నెఱుఁగనినాఁడెల్లఁసాట్లనెఱిఁగింపనగున్, మఱియెఱిఁగియెఱుఁగనొల్లని, కఱటిం దెలుపం గఁగమలగర్భునికశమే." భార. ఆది. ౪, ఆ. "సీ. మా నంబువీటిఁబోమసఁగి వ్రేతలఁజిక్కి వఱచినయది యెయీకఱటిచూపు." హరి. పూ. ౯, ఆ.

ఱతి. వై. వి. 1. చేష్ట; 2. దుశ్చేష్ట*. "చ. కఱతలు పెద్దవీనికిటుకాఱియఁబెట్టెడుమానకేమిటన్, నె ఱఁకులుమీటుచుండుఁదననీచపుమాటలువీనిఁబ ట్టిక, చ్చఱఁబరిమార్పఁజేసిన యుపాయములన్ని యుఁగొడ్డువోయెనీ, పుఱకవధింపఁగావలయును గ్రపుమాయలనిద్దురాత్మునిన్." లక్ష్మీ. ౪, ఆ.

ఱతలాఁడు. వై. విశే. (కఱతలు+ఆఁడు.) దుశ్చేష్టుఁ డు. "క. కదలినమొత్తుదు నెక్కడఁ, గదలెదవ టు కఱతలాఁడ కదలుమయేఁజూ, చెదననుచుఁ బోయియిమ్ముల, ముదితనిజకుటుంబకార్యములఁ దత్పరయై." హరి. పూ. ౫, ఆ.

వ. వై. వి. బుద్ధి*. "గీ. గోలయిట్టికాఱుఁగోనలో నిన్నొంటి, డించిచనఁగనగునెయించుకైన, నిడు మకలుగనేరదిపుడుమాయన్నకు, వింతకఱదలెల్ల విడువుమింక." అచ్చ. ఆర, కాం. "క. పిఱుతివి యకనాముందఱఁ, దెఱవాయిప్పగిదినాడఁ దెఱ వామేత్తేల్, కొఱమాలినయిప్పీఱిఁడి, కఱదలునీ కెవ్వరిపుడుకఱపిరిచెపుమా." అచ్చ. అ, కాం.

కఱదూపము. వై. వి. గృహధూమము, ధుంధుమార ము. "గీ. విరహపరితాపవేదనవేఁగుచున్న, చక్ర వాకాంగనలకటాక్షములయగ్గి, నావహిల్లినకఱ దూపమనఁగనొప్పు, నుడుగణాధీశబింబంబునడి మిమచ్చ." భీ. ౨, ఆ.

కఱనూనె. ద్వి. వి. (కఱ్ఱ+నూనె.) మ్రాని తైలము.

కఱపు. దే. ప్రే. బోధించు. వి. దుర్బోధన. "గీ. శకు నికఱపువినియసన్మార్గవృత్తికిఁ, జొచ్చియిట్టియె డరుతెచ్చుకొనియె." భార. భీష్మ. ౧, ఆ.

కఱవ. దే. వి. ఒకానొక మూలిక.

కఱవాడు. దే. వి. ఎండినచేఁప.

కఱవు. దే. వి. 1. క్షామము; "కఱవుపయిఁగఱవుపొర యుచు, వెఱవుపయిన్ వెఱపుదోఁపవిడువని యిడుమం, దొఱఁగమిపైఁబురుషుఁడిడుమఁ, దొ ఱఁగమిఁజేడ్పడుచునడఁచుదుష్కర్మములన్." భార. శాం. ౪, ఆ. "క. తగవామగవారికెనిటు, మగు వలయందెగువఁజూపమాదృశవీరుల్, జగతింగఱ వాడొరవా, మగఁటిమిగలరాచచందమా యిది యిహిహీ." రామా. ౫, ఆ.—2. పూరియిండ్లు కప్పునపుడు ఏర్పఱచుకొనుమితి. "సీ. కఱవుగే స్తులయిండ్లఁగప్పు నేతలయంద నుడివడికలఁగు టల్మడుఁగులంద." అచ్చ. బా, కాం.

కఱి. వై. వి. పశుయోని*. విశే. నల్లనిది.

కఱిపక్కము. వై. వి. కృష్ణపక్షము.

కఱియ. వై. విశే. కృష్ణవర్ణము. "సీ. కఱియనెమ్మేనఁ జీఁకటిమ్రాఁకుఁబ్రాఁకుబంగరుదీఁగక్రియఁదూ లఁగద్రుశాటి." పాండు. ౫, ఆ.

కఱివేము. ద్వి. వి. కఱివేఁపాకుచెట్టు, కాలశాకము.

కఱివేలుపు. ద్వి. వి. వెన్నుఁడు, కృష్ణుఁడు.

కఱివేల్పురిక్క. ద్వి. వి. శ్రవణనక్షత్రము.

కఱుకు. దే. స. క్రి. రాచు. "ఎ, గీ. కఱకుటంఘ్రుల నిఱికించిగజ్జెగదలఁ, గఱికినెఱినెఱిఁగొలెమ్మక యునువిఱుగ, విఱిచెవడిఁగైజునొకపెద్దవేసడం బు." స్వా. ౪, ఆ.—వి. మందాకుమాడ్చిరాచిన పొడి.

కఱుకుట్లు. దే. వి. బ. కట్టుకుట్లుయొక్క రూపాంతరము. "సీ. కఱుకుట్లగతిరౌతులుతికికొల్బలముల గ్రుచ్చిరి నేజాలగుదులుగాఁగ." చంద్ర.
కఱుక్కు. దే. వి. నఱుకుటయందగుధ్వన్యనుకరణము. "శూద్రుమస్తముకఱుక్కునఁద్రుంచె." ఉ, రా. ౭, ఆ.
కఱుగోల. దే. వి. (కట్టు+కోల.) వాఁతవేసెడు ఇనుపకమ్మి, చూఁడుఁగోడుపు.
కఱుదు. వై. వి. నేర్పు*. "వ. బిరుదులంబాపుచుఁగఱుదులంబాపుచు." ఉ, రా. ౨, ఆ. "వ. దీని కఱుదులెంతయరుదులుచూచితే." ప్రభా. 3, ఆ. "క. కఱుదులమాటలమమ్ముం, గుఱుచవడుగయేల యింతగోసెక్కింపఁగ." హరి. ఉ. ౧౦, ఆ.
కఱుదులాఁడు. వై. విశే. (కఱుదులు+ఆఁడు.) నేర్పరి. "కఱుదులాఁడగుచక్రి కపటంపుటనుపునఁదనుమోసపుచ్చిన." హరి. ఉ. ౭, ఆ.
కఱ్ఱి. యం. దే. వి. కొయ్య. వై. 1. నలుపు; "గీ. కిట్టుఁజెప్పులుదొడిగినున్న గఱ్ఱితడుపు, లెలమితోఁగట్టి." హరి. పూ. ౫, ఆ.—2. మఱక*.
కఱ్ఱికుట్లు. దే. వి. బ. ఇనుపసలాకయందు గ్రుచ్చికాల్చెడు మాంసఖండము, శూల్యము.
కఱ్ఱిమడ. దే. వి. పెల్లగింప నుపయుక్తమైన ఆయుధవిశేషము. "గీ. గడ్డపాఱలఁ బాఱలఁ గఱ్ఱిమడల, వెడఁదగుద్దండ్ల నాపుట్ట విరియఁద్రవ్వ, నందు నిద్రించుచున్న కాలాహిగెరలి, తూలిపాఱంగఁ గొందఱుఁదోలితోలి." పంచ. నా. ౧, ఆ.
కఱ్ఱి. వై. వి. అర్జునుఁడు*. విశే. నల్లనివాఁడు. "ఎ, గీ. తెల్లదామరతూకులట్లుల్లసిల్లు, కన్నుదోయినొప్పారెడుకఱ్ఱియాతఁడు." హరి. పూ. ౯, ఆ.
కఱ్ఱు. దే. వి. నాఁగటిదుంపయందమర్చెడి యినుపపాళము, కృషకము.
కఱ్ఱుకుట్లు. దే. వి. బ. (చూ.) కఱ్ఱికుట్లు. "సీ. నీరు వెల్లిగనొత్తినిప్పులనందందకమ్మగాఁగాల్చినకఱ్ఱుకుట్లు." రుక్మా. 3, ఆ.
కఱ్ఱుగుద్దలి. ద్వ. వి. తొల్లిక. "సీ. త్రవ్వటంబులతతిఁ ద్రవ్వటంబులువెట్టఁ దగినట్టికఱ్ఱుగుద్దలిగడించి." కళా. ౮, ఆ.
కల. ఉభ. దే. వి. స్వప్నము. సం. ఆ. స్త్రీ. 1. ముప్పదికాష్ఠలకాలము; 2. చంద్రునిలోఁబదునాఱవభాగము; 3. భాగము; 4. స్త్రీరజస్సు; 5. మొదలిసొమ్మునడ్డి; 6. శిల్పము అ. న. ము. రేతస్సు. విశే. 1. అవ్యక్తమధురము; (ధ్వని) 2. అజీర్ణము. (కలలు అఱువదినాలుగు.—ఇతిహాసము, ఆగమము, కావ్యము, అలంకారము, నాటకము, గాయకత్వము, కవిత్వము, కామశాస్త్రము, దురోదరము, దేశభాషాలిపిజ్ఞానము, లిపికర్మము, వాచకము, అవధానము, స్వరశాస్త్రము, శాకునము, సాముద్రికము, రత్నశాస్త్రము, రథాశ్వగజకౌశలము, మల్లశాస్త్రము, సూదకర్మము, దోహదము, గంధవాదము, ధాతువాదము, ఖనివాదము, రసవాదము, జలవాదము, అగ్నిస్తంభము, ఖడ్గస్తంభము, జలస్తంభము, వాక్స్తంభము, వయస్స్తంభము, వశ్యము, ఆకర్షణము, మోహనము, విద్వేషణము, ఉచ్చాటనము, మారణము, కాలవంచనము, పరకాయప్రవేశము, పాదుకాసిద్ధి, వాక్సిద్ధి, ఘుటికాసిద్ధి, ఐంద్రజాలికము, అంజనము, దృష్టివంచనము, స్వరవంచనము, మణిమంత్రౌషధాదిసిద్ధి, చోరకర్మము, చిత్రక్రియ, లోహక్రియ, అశ్మక్రియ, మృత్క్రియ, దారుక్రియ, వేణుక్రియ, చర్మక్రియ, అంబరక్రియ, అదృశ్యకరణము, దూతీకరణము, మృగయ, వాణిజ్యము, పాశుపాల్యము, కృషి, ఆసవకర్మము, ప్రాణిద్యూతకౌశలము.)
కలంకము. సం. వి. అ. పుం. 1. గుఱుతు; 2. ఇనుపచిట్టెము; 3. దూఱు.
కలంకారి. దే. వి. వ్రాఁతపనివస్త్రము.
కలంజము. సం. వి. అ. పుం. గంజాయి.
కలందాను. హిం. వి. కలములుంచు పెట్టె.
కలంబము. సం. వి. అ. పుం. 1. కూరనార; 2. బాణము.
కలంబి. సం. వి. ఈ. స్త్రీ. తీఁగబచ్చలి*.
కలఁక. దే. వి. 1. కలఁగుట; 2. కంటితెవులు.
కలఁకఁబాఱు. దే. అ. క్రి. (కలఁక+పాఱు.) కలఁతపడు. "కలఁకంబాఱె మఱిందిఁజెల్లెలినుదగ్రక్రోధుఁడైపట్టి." భాగ. ౧౦, స్కం. పూ.
కలఁకపాటు. ద్వ. వి. కలఁతపడుట. "వ. ఇక్కలంకపాటుతక్కినభయంబునకుంగాదుసుండు." కళా. ౮, ఆ.
కలఁకు. వై. వి. 1. కళ్లము; 2. స్థానము; 3. యుద్ధము*. (కలనుయొక్క రూపాంతరము. చూ. కలను.)
కలఁకువ. దే. వి. కలఁత. "పెక్కుకలంకువలమదింగూరినదైన." వాసి. ౫, ఆ.
కలెక్టరు. ఆం. వి. జిల్లాకు అధికారి.

కలఁగఁబడు. ద్వ. అ. క్రి. (కలఁగన్+పడు.) కలఁగు, సంక్షోభించు. "క. సాత్యకికో, ల్తలకొర్వక నీబలముగలంగంబడియెన్." భార. ద్రో. ౪, ఆ. (స్వార్థమునపడు.)

కలఁగఁబాఱు. దే. అ. క్రి. (కలఁగన్+పాఱు.)——ఫై.——"కలఁగంబాఱితోలంగెవారణబలౌఘంబుల్." హరి. ఉ. ౮, ఆ.

కలఁగు. దే. అ. క్రి. కలఁకఁబాఱు. కలఁతపడు.

కలఁచియాడు. దే. స. క్రి. (కలఁచి+ఆడు.) కలఁచు. "గీ. ఇట్లుకౌరవానీకంబుసెల్లఁగలఁచి, యాడిభీష్మునిదెసఁబోవ." భార. విరా. ౫, ఆ.

కలఁచే. దే. ప్రే. కలఁగఁజేయు.

కలఁత. దే. వి. క్షోభము.

కలఁతపడు. ద్వ. అ. క్రి. కలఁగు, సంక్షోభించు.

కలకంఠము. సం. వి. అ. పు. 1. అవ్యక్తమధురధ్వని; 2. కోకిలము; 3. పావురము; 4. హంస.

కలకల. దే. వి. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము.

కలకలము. సం. వి. అ. పుం. 1. గుంపునఁబుట్టిన పెద్దమ్రోఁత, అలబలము; 2. సర్జరసము.

కలకాలము. మి. వి. ఎల్లప్పుడు.

కలగలపు. దే. వి. (కలపు+కలపు.) 1. కలుపుఁగోలుతనము; 2. కలుసుఁగూర. (రూ. కలగల్పు. కలుసుఁగూరకు. — "సీ. ఒకకొన్నికలగల్పులొకకొన్నిబజ్జులొకకొన్నిరీతుల యూర్పుగలు." పాండు. ౪, ఆ.)

కలగుండు. దే. వి. కలఁత, క్షోభము.

[క]లగుండుగొను. దే. అ. క్రి. (కలగుండు+కొను.) కలఁగు. "ఎ, గీ. చేదిమగధకేకయాదిసేన, లెల్లఁజెదరఁదరలఁదల్లడపడఁగల, గుండుగొనఁగఁజేసెఁగుంభజుండు." భార. ద్రో. ౧, ఆ.

[కలగ]ుండుపడు. ద్వ. అ. క్రి. (కలగుండు+పడు.) కలఁగు.

[కలగ]ుండువెట్టు. దే. స. క్రి. (కలగుండు+పెట్టు.) [కల]ఁచు. "సీ. సాత్యకియేచి ధృష్టద్యుమ్నుఁడు [...]దానుగురుసైన్యములఁగలగుండువెట్ట." భార. [...]. 3, ఆ.

[...]. దే. వి. (కలపు+కూర.) పెక్కుదినుసులు [...]పిన కూరాకు.

[...]. దే. అ. క్రి. (కలపు+కొను.) 1. కలఁగు; [...]పక్షిమృగజాతులెల్లనుభ్రమసియిట్లు, నట్టుఁ[...]నిచెదర." భార. విరా. ౪, ఆ.—2. వ్యా[...]పించు. "ఎక్కువివర్ణతతోనలోపలంగలగొనె నారటంబు." ఉ, హరి. ౫, ఆ.

కలజువ్వి. దే. వి. కంచరాలము†.

కలతెఱుఁగు. దే. వి. యాథార్థ్యము.

కలధౌతము. సం. వి. అ. న. 1. వెండి; 2. బంగారు; 3. అవ్యక్తమధురధ్వని.

కలధ్వని. సం. వి. ఇ. పుం. 1. అవ్యక్తమధురధ్వని; 2. కోకిలము; 3. నెమలి; 4. పావురము.

కలన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎఱుఁగుట; 2. పొందుట.

కలను. వై. వి. 1. కళ్లము; "క. పొలమిల్లుతోఁట గ్రామము, కలనుపసులు మేయుకొఱకు కాల్చినన్నృపకాం, తలతోసంగముచేసినఁ, గలయంబిరిసుట్టి వానిఁగాల్పఁగవలయున్." సం. "క్షేత్రవేశ్మవనగ్రామవివీతఖలదాహకాః, రాజపత్న్యభిగామీచదగ్ధవ్యాస్తుకటాగ్నినా."విజ్ఞా.వ్య,కాం.— 2. స్థానము; "ఎ, గీ. ఏబలంబురదనకు నెక్కుడు గలిగెన, బ్బలము నేలపోరుకలనుగాఁగ, నినుఁడు సీతుగాలి వెనుకగా మొనవడ, పించినడవ సంభవించుజయము." భార. శాం. ౨, ఆ.—3. యుద్ధము*. "క. అప్పుడ, ప్పులభుక్కులకన్యవనన్యఫలభుక్కులకుం, గలనయ్యె." రామా. ౮, ఆ.

కలప. దే. వి. 1. నాఁగటిదుంప; 2. ఇల్లుకట్టుటకు ఉపయోగించెడు మ్రాను.

కలపకట్టియ. వై. వి. (కలము+కట్టియ.) వ్రాసెడు కలము.

కలపడము. దే.వి.ఒకటితో నొకటికలయుట. "రగడ. కలపడంబులుగలయవీచొక్కంపుఁగస్తురిరసపీఠెలు." శుక. ౧, ఆ.

కలపతాల్పు. దే. వి. 1. బలరాముఁడు; 2. శూద్రుఁడు.

కలపనగంప. దే. విశే. కలహశీలుఁడు. "చ. కలపనగంపయాతపసికాలును నోరును బాదుకానకె, వ్వలనఁజరిభ్రమించుచు నుపాయపుఁబ్రేలరిమాటలాడిధీ, రులమదికైననూరక విరోధ మొనర్చుచునుండు." హరి. పూ. ౫, ఆ.

కలపనఁబిండి. దే. వి. (కలపడము+పిండి.) క్షోభము. "క. కలసెదఁబతినతఁడిచ్చట, మెలఁగుట మాతండ్రివిన్న మేలగు నేప్రే, వులలోనసురియఁద్రిప్పిన, కలపనఁబిండైనఁజెలిమికత్తెలునగరే." ఉ, హరి. ౬, ఆ.

కలపము. దే. వి. 1. కలపుట; "క. తలయంటెనొకతె తేనికిఁ, గలపంబునఁజేసి తావిగల్గిననూనెన్."

య. ౪, ఆ.—2. పరిమళద్రవ్యములనుజేర్చికలపినచందనము. "సీ. కలపంబులభినవగంధంబులు గంగూర్చితనువుననలఁదుదుననువుగాఁగ." భార. విరా. ౧, ఆ.

కలపు. దే. ప్రే. కలయఁజేయు. "మగలయిలువరుసఁ గలపెను." రాఘు. ౨, ఆ. వి. కలయుట. "ఇరువురమనములకలపు." మార్క. ౫, ఆ.

కలబంద. దే. వి. ఒకానొక మందుచెట్టు, కన్య. (దీని భేదము ఏనుఁగుఁగలబంద.) (ఒక నిఘంటువునందు ఇది కలుబంద అని వ్రాయఁబడియున్నది.)

కలభము. సం. వి. అ. పుం. ఏనుఁగుగున్న. ముప్పదియేండ్లయేనుఁగు. (అని కొందఱు.) (తద్విశేషములు.—బాలము, పోతము, విక్కము.)

కలమము. సం. వి. అ. పుం. 1. వ్రాసెడు కలము; 2. వరిపైరు; 3. లత్తుక.

కలమరి. దే. విశ. (కలము+అరి.) ఓడయెక్కిపోవువాఁడు. "గీ. రథికునకుఁగలమరికిసారథియుఁగర్ణధారుఁడునుబోలెనాత్మకుఁదానుసుపథ, వర్తనైకవిధాయిగావలయుయోగ, ధారణానిశ్చయుండగుధీరుఁడధప." భార. శాం. ౫, ఆ.

కలము. ఉభ. దే. వి. 1. ఓడ; "గీ. బ్రదుకుమీఁదియాసపాయంగఁబెట్టితిఁ, జిచ్చువంటి వేఁకివచ్చినపుడ, జలధినట్టనడుమసాంయాత్రికుఁడుకలం, బవిసినపుడుధనమునాసవోలె." కాశీ. 3, ఆ.—2. పండ్రెండుతూములకొలఁదిగలపరిమాణవిశేషము. "గీ. అంతనారాజగోవిందుఁడధికభక్తి, నల్లునకునాఁడుబిడ్డకునరణమిచ్చె, ముదముతోడముస్నూటఱువదిగలముల, హేమతండులములుజనుతెల్లఁబొగడ." పర. 3, ఆ.— వై. లేఖిని. సం. అ. న. రేతస్సు.

కలముఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

కలయ. దే. ద్ర. అంతట. "వ. కొలువుకలయంగనుంగొని." భార. ఉద్యో. ౨, ఆ. (రూ. కలయఁగ.)

కలయంపి. దే. వి. దుమ్మడఁగుటకై కస్తూరిచందనములోనుగాఁగల సుగంధవస్తువులఁగలపిచల్లెడునీరు. (కలాఁపియొక్కరూపాంతరము.)

కలయఁబడు. ద్వ. అ. క్రి. (కలయక+పడు.) కలయు. "ఎ, గీ. కలయఁబడిమూఁపుమూఁపునఁదలఁగద్రోయ, రానిసందడినడచుపౌరప్రజంబు, నరయుచును." జై. 3, ఆ. (స్వార్థమునపడు.)

కలయిక. దే. వి. సంగమము.

కలయు. దే. స. క్రి. కూడు. "కంటినిగలయంగనామనము." (నలకథయందు కంటిని కలయంగన అనియు హరిశ్చంద్రకథయందు కంటిని కల అంగనా అనియు ఛేదము.) హస. ౨, ఆ.

కలరవము. సం. వి. అ. పుం. పారావతము, పావురము.

కలరూపు. ద్వ. వి. యాథార్థ్యము.

కలలము. సం. వి. అ. పుం, న. 1. గర్భపిండము; 2. మావి.

కలవ. దే. వి. 1. కలయుట; 2. కలసిన యిసుకయుసున్నమును. విశ. కలసినది.

కలవంటకము. దే. వి. (కలపు+వంటకము.) నూవుపొడిలోనగువానితోఁగలపినవంటకము, చిత్రాన్నము.

కలవడు. ద్వ. అ. క్రి. (కలపు + పడు.) కలయు. "క. కలవడిమాటలఁబ్రియముల." రుక్మాం. ౧, ఆ.

కలవరపడు. ద్వ. అ. క్రి. (కలవరము+పడు.) కలఁతపడు.

కలవరపోవు. దే. అ. క్రి. (కలవరము+పోవు.) కలవరపడు.

కలవరము. దే. వి. 1. కలఁత; 2. చింత.

కలవరించు. దే. అ. క్రి. మైమఱచిమాటాడు. "సీ. చెలరేఁగిరాయంచ చేరున మెలఁగుచోఁగలికినెన్నడలంచుఁగలవరించు." అచ్చ. ౪౨, కాం.

కలవరింత. దే. వి. మైమఱచినమాట. "వ. ఇదియేమయ్యా వెండియుమదాశయుండును మధురలాలసయునుగలాపూర్ణుండునంచుఁ బలుకుచున్నవారు. దేవరకునెప్పుడు నవియు కలవరింతలైయున్నయవి." కళా. ౫, ఆ.

కలవాఁడు. దే. విశ. 1. అప్పుఁడు; "ఉ. శాంతనవుండుసర్వకురుసంతతికింగలవాఁడు కాఁడె." భార. ఉద్యో. ౨, ఆ.—2. ధనవంతుఁడు; "సీ. అరకూటకలాపమర్మమెకలవాని కేవర్ణనేనిర్జరేశ్వరునకు." నై. ౪, ఆ.—3. శక్తుఁడు. "వినుమాపనికెల్లఁబాండుపుత్రులెకలవారు." భార. ఉద్యో. 3, ఆ.

కలవింకము. సం. వి. అ. పుం. 1. ఊరఁబిచ్చుక; 2. కూఁకటిమూఁగ అనుపక్షి.

కలశము. సం. వి. అ. పుం, న. ఈ. స్త్రీ. ఘటము, కుండ.

కలశాబ్ధి. సం. వి. ఇ. పుం. పాలసముద్రము.

కలశి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. కోలపొన్న; 2. పెరుగుఁజిలికెడుకుండ.

కలహంస. సం. వి. అ. పుం. 1. ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్లు ఱెక్కలుగలహంస; 2. రాజహంస; 3. రాజశ్రేష్ఠుఁడు. (రూ. కలహంసము.)

కలహము. సం. వి. అ. పుం, న. జగడము. పుం. 1. యుద్ధము; 2. కత్తియొఱ.

కలహాంతరిత. సం. వి. ఆ. స్త్రీ. ముందు కోపముచేఁ బ్రియుని విడనాడి వెనుక పరితాపము నొందెడు నాయిక. (చూ. నాయిక.)

కలహాశనుఁడు. సం. వి. అ. పుం. నారదుఁడు, ఆరి వేరఁపుఁదపని.

కలహించు. సం. అ. క్రి. జగడమాడు.

కలాచి. సం. వి. ఈ. స్త్రీ. తమ్మపడిగము.

కలాదుఁడు. సం. వి. అ. పుం. 1. అగసాలెవాఁడు; 2. చంద్రుఁడు.

కలాపకము. సం. వి. అ. పుం. ఏనుఁగు మెడసంకెల.

కలాపన. దే. వి. కలఁత.

కలాపము. ఉభ. దే. వి. కలఁత. సం. అ. పుం. 1. ఇరువదియైదు పేటలుగల స్త్రీల యొడ్డాణము; 2. నెమలిపురి; 3. అమ్ములపొది; 4. భూషణము; 5. సమూహము.

కలాపి. దే. వి. (కలఁత+ఆఁపు.) కలయంపి. (సంధిని వర్ణలోప వర్ణవికారములు. "సీ. కలాపికలయంపిచానపి, యనగోముఖాఖ్యలై యలరుచుండు." ఆంధ్రా. ద్వి. పు. సం. వి. న్. పుం. 1. నెమలి; 2. జువ్వి*.

కలాయము. సం. వి. అ. పుం. గుండ్రనిసెనగలు.

కలాయి. హిం. పాత్రలకు తగరము పూయుట.

కలాలి. హిం. వి. కల్లుసారాయలమ్మువాఁడు.

కలాలుఖానా. హిం. వి. కల్లుసారాయలమ్ము దుకాణము.

కలావరు. ఆం. వి. చీట్లాటలో నొక కాకితము పేరు.

కలాసీ. హిం. వి. ఓడమీఁది పనివాఁడు.

కలి. ఉభ. దే. వి. పులియఁబెట్టినకడుగునీరు. సం. ఇ. స్త్రీ. కల్లెము. పుం. 1. జగడము; 2. ఒక యుగము; 3. యుద్ధము; 4. శూరుఁడు.

కలింగలు. అర. వి. అలుఁగు.

కలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. మొగ్గ; 2. కళ్లెము.

కలికము. దే. వి. శైత్యనివారణార్థము కంటికివేసెడు మందు.

కలికారము. సం. వి. అ. పుం. 1. కూఁకటిమూఁగయనుపక్షి; 2. పచ్చపిట్ట; 3. నెమలియడుగుచెట్టు.

కలికి. దే. వి. 1. మనోజ్ఞురాలగు ఆఁడుది; 2. ఆఁడుది. విశే. మనోజ్ఞము. "సీ. దనుజశుద్ధాంతకాంతాకటాక్షములతోఁ గలికికాటుకలకుఁగానివాని." ఉ, హరి. 3, ఆ.

కలిగొట్టు. దే. వి. పాటలి*.

కలితనము. దే. వి. సామర్థ్యము. "గీ. అరులగుణములైనసగ్గింతు రెప్పుడుఁ, గలయ బెరసినపుడు కలితనంబు, మెఱయుదురు మహాత్ములు." భార. విరా. ౪, ఆ.

కలితము. సం. విశే. (అ.ఆ.అ.) 1. ఎఱుఁగఁబడినది; 2. పొందఁబడినది.

కలితి, కల్తి. హిం. వి. మిశ్రితము; స్వచ్ఛముకానిది.

కలిద్రుమము. సం. వి. అ. పుం. తాండ్ర*.

కలిమము. దే. వి. మాంసము. "వ. అప్పుడు చంపితిఁ దోలిచి గాలిగొనవైచిన కుక్క కలిమంబు గనుంగొని." భార. శాం. 3, ఆ.

కలిమారకము. సం. వి. అ. పుం. నెమలియడుగు*.

కలిమి. దే. వి. 1. కలుగుట; "ఇట్టిమహిమ కలిమికిఁ గతమెయ్యది." భార. అర. ౪, ఆ.—2. సంపద. "క. కలిమియ చుట్టలఁ జేర్చును." భార. శాం. ౧, ఆ. (రూ. కల్మి.)

కలిమిచెలి. దే. వి. లక్ష్మి.

కలిమిదండుగ. ద్వ. వి. నేరము లేకున్నను ధనవంతుని యొద్ద రాజు పుచ్చుకొనెడు ధనము.

కలియు. దే. స. క్రి. పొందు. (కలుపు, కలుపుఁగోలు ఇత్యాది సాధారణ ప్రయోగంబులంబట్టి ఇట్లు ఇకారమధ్యముగాను వ్రాయఁబడియె.)

కలిలము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎఱుఁగరానిది; 2. చొరరానిది.

కలివె. దే. వి. కరమర్దము*.

కలీయము. సం. వి. అ. పుం, న. కళ్లెము.

కలు. యు. దే. వి. 1. బండిచక్రము; "సీ. ఆదిమనోమయంబగు నెక్కచక్రంబుఁ గల్పించె బ్రహ్మజగద్ధితముగఁ, గల్పించి యాబండికలుఁడొల్చె సత్యలోకంబుననుండి యాకమలగర్భుఁడు." కాశీ. ౧, ఆ. — 2. ఱాయి. "సీ. ఏనుగ్రేఁగంటనొక్కింత చుకచూచినఁ గలుడెందమైనను గరఁగుననిన." లక్ష్మీ. ౨, ఆ.—వై. 1. మద్యము; "కలుద్రావం బనిపూనియాదవులు." ఉ, హరి. ౪, ఆ.— 2. మద్యవిశేషము. (చూ. కల్లు.)

కలుఁగానుగు దే వి (కలు+కానుగు.) త్రాయంతి*.

కలుఁగు. దే. వి. 1. బొక్క; 2. గుహ. "క. కడువడి నక్కలుఁగు మొగకాఁ, బడుకొక్కటి త్రొచ్చివెను కపనులాతనికే, ర్పడఁజేసివీడు సేరినఁ, గడఁకంబజ లెల్లనన్నుఁగనుఁగొనియెలమిన్." అచ్చ. కిష్కిం. రా.

కలుఁజు. దే. వి. చెఱువులోనగువాని నీళ్లుపోవుటకు రాతితోఁగట్టిన మార్గము.

కలుక్కు. దే. వి. మనసు నొచ్చుటయందగు అనుకరణము. "ఇత్తెఱఁగుపెనంగలుక్కుమనదే పగవారి మనంబును." సా. 3, ఆ.

కలుక్రాంత. దే. వి. కలుఁగానుగు?

కలుగచ్చ. దే. వి. ఒక దినుసుగచ్చ?

కలుగానుగ. దే. వి. రాతిగానుగ. "క. చెఱకొక్కటి కలుగఁగామరు, చెఱకులలో నైతిమనుచుఁజెఱకులగమినే, తతిఁగలుగానుగలాడుదు, రతిఁగిప్రజల్ సుగుణులన్న రేద్రునిపీటన్." రామా. ౧, ఆ.

కలుగు. దే. అ. క్రి. 1. అగు; "వ. మునుమనచేతభంగపడిముచ్చిరియుండుటఁజేసిపాండునం, దనులు నునెత్తినత్తురుచితంబుగనఁగిన మెట్లుఁగల్గు." భార. ఉద్యో. ౪, ఆ.—2. ఉండు; "గీ. ఇట్టి విక్రమంబునిట్టిసామర్థ్యంబుఁ, గలదెయొకులకిజ్జగంబునందు." భార. ఆది. ౨, ఆ.—3. ఓపు; "గీ. సింహకవచంబుదొడిగినఁజెనఁటెకుక్క, గంధగజగంధమునకునుగలదెనిలువ." హరి. ఉ. ౬, ఆ.—4. పుట్టు; "వ. గర్గునకుశినిజన్మించె. శినికిగార్గ్యుండుగలిగె." భాగ. ౯, స్కం. - 5. కూడు. "మ. కలికీ మాటలువేయునేటి కికయీకాయంబులోవానితోఁ, గలుగన్ భాగ్యము కల్గకున్న విభునింగాఁ జేయుమీవీనిరాఁ, గలజన్మంబున." అని. ౨, ఆ.—స. క్రి. పొందు. "కరుణగలుగుమమ్మకమలనేత్ర." భార. ఆది. ౮, ఆ. "అంతయొఱుకి లేనె." భార. ఆర. ౧, ఆ. (రూ. కల్గు.)

కలుచే. వై. వి. 1. దోషము; "క. కలుగుందోఁపమియమవసఁ, గలుగు నెయంతట నెయప్పుతకరున కునాశం, బలఘుపరవస్తువునకుం, గల దెయభావంబుమనసుగానకలుచన్." భార. శాం. ౪, ఆ.—2. కలఁత*; (చూ. కలుచపడు.) 3. క్రోధము*. "మ. కలుచన్ గోశబిలంబు వెల్వడియదఃఖడ్గాహిపైవచ్చుచోఁ, జలనంబించుక లేకయీతనిరిపుక్ష్మాపాలసంఘాతమో. చెలహస్తాంబురుహాంగులీమయమహాసిద్ధౌషధీపల్లవాం, చలముల్ మేసిభజించు జాంగలికతన్ సంగ్రామరంగంబులన్." నై. ౫, ఆ.

కలుచపడు. వై. అ. క్రి. కలఁతపడు. "వ. తద్వక్షోపాయంబునకుపాయంబూహించి యొద్దియుంగానకకలుచపడి పెలుచనంతిపురంబు వెలువడి కొలువుకూటంబునకువచ్చి సింహాసనాసీనుండై." లక్ష్మీ. ౫, ఆ.

కలుపు. దే. ప్రే. కలియఁజేయు. వి. 1. పైరులో నికసవులోనగునది; 2. పెరుగు. "ఒల్పుఁబప్పు లు పొంకూరగుఃపు కలుపున్ వడియంబులు." శశా. 3, ఆ.

కలుపుఁగోలు. దే. వి. (కలుపు+కోలు.) అభేదము. (రూ. కల్పుఁగోలు. "మ. ననుపుంజుట్టములెందరేనిగలరింటన్ వారుమాకైచలం, బునఁబోరాడుదురట్టివారలకుఁగల్పుంగోలుపుట్టింపనిం, పునమన్నింపవెనిత్యవైరముప్పుగంబుల్ మానిమేల్పొందమ, న్నననగానించిన మంత్రమైనమణిర్యైనన్ మూలికైనన్ మునీ." చంద్రా. 3, ఆ.)

కలుపుఁగోలుతనము. ద్వ. వి. అభిన్నత్వము. "వ. నటద్వల్లీమతల్లియుంబోలెనుల్లసిల్లియల్లిబిల్లిఁదెచ్చి కోలువలపు దెలుపు కలుపుఁగోలుతనంబులు సలుపుచునిట్లనియె." రామా. ౫, ఆ.

కలుము. దే. వి. కలుపుగంధము. "ఎ, గీ. కలుమునాఁ గఁగలుపుగంధమభవ." ఆం. భా. ప్ర. ధీ.

కలువ. వై. వి. ఒక నానొక జలపుష్పము, ఉత్పలము*. "చెలంవలానరించు బలుచెలువలకుఁబైనలముకలువలకు." య. ౫, ఆ.

కలువకంటి. ద్వ. వి. (కలువ+కన్ను.) 1. కలువ రేకులవంటి కన్నులుగల యాఁడుది; 2. ఆఁడుది.

కలువడము. వై. వి. (కలువ+వడము.) ఉత్సవాదికాలములలో ధ్వజస్తంభములోనగువానియందు త్రేలఁగట్టెడు బంగారు కలువపూదండ. "వ. బహిర్ద్వితర్దికానికాయవిరచిత కురంగనాభిగోముఖోత్కరితరంగితరంగవల్లీ మతల్లికామనోజ్ఞమౌక్తికమండలీపాండిత్యంబు లత్యంతకాంతంబులగుచు నత్తుంగహర్మ్య శిఖరకేతుసంఘసంఘర్షణ శకలితపతితాంతరక్షఖండలక్ష్యమాణ నక్షత్ర సముత్ప్రేక్షాసంధుక్షణవిచక్షణంబులై వీక్షణపర్వంబునిర్వహింపఁ బెంపుమీఱుచుం దదవలంబనలంబమాన

వివిధాంబుద కదంబకంబుడంబు చూపు కలువడంబులును.'' కళా. ౨, ఆ. "వ. కమనీయ హేమ దండంబుల రామనీయకంబులం దొంగలికొను కాంచన కల్హారంబులు నెలకొల్పి కలయ నెత్తిన నభోభాగంబునం బెడంగడరు కలువడంబులును." రా. అ, కాం.

కలువము. దే. వి. మందునూరెడు ఱాయి.

కలువరాయఁడు. వై. వి. చంద్రుఁడు. (ఇట్లు కలువఱేఁడులోనగునవి.)

కలువఱేకు. ద్వి. వి. 1. కలువపూఱేకు; బ. 2. పిఱుఁదులమీఁది నఖక్షతములు.

కలువలదాయ. వై. వి. సూర్యుఁడు. "కలువలదాయ వంగడపుఁదొడవ." అచ్చ. యు, కాం.

కలువవిందు. ద్వి. వి. చంద్రుఁడు, కుముదబాంధవుఁడు. "గీ. కరము తోఁబుట్టువగుటనో కలువవిందు, కందుదనయందుఁదాల్చె లక్ష్మణకుమార." రామా. ౬, ఆ. (ఇట్లు కలువచెలి. మొ.)

కలువు. దే. అ. క్రి. కలుగుయొక్క రూపాంతరము. (పుట్టుటకు.— "ఉ. ఓయన్న వపట్టెనిఁక నిన యన్న వసుంధరసింధుజాతిలో, వన్ని యక్కెకనీవు గలువఁ నియతోన్నతిఁ గాంచెదం ద్రియుఁడ." వసు. ౪, ఆ.—పొందుటకు.—"క. రారాపు తేలచేసెదు, రారాననుఁగలువఁగలునరారామేడక.")

కలుషము. సం. వి. అ. న. పాపము. పుం. దున్నపోతు. విశ. కలఁకఁబాఱినది.

కలుషించు. సం. అ. క్రి. కలఁకఁబాఱు.

కలుసుఁగూర. ద్వి. గ్రా. వి. (కలుసు+కూర.) అనుకుగావండినకూర. "సీ. కలుసుఁగూరలును బజ్జులుఁదియ్యచేరులుఁబంచదారలు నానవాలుఁజున్న." జై. 3, ఆ. (వ్యవహారమునందు కనఁబడుటకాక గ్రంథములయందును నీ పదమిట్లు కనఁబడుచున్నది.)

కల్కము. సం. వి. అ. పుం, న. 1. కపటము; 2. పాపము; 3. నెయ్యినూనెలోనగువానియందు అడుగున నిలిచినమడ్డి; 4. మలము; 5. మలసామాన్యము; 6. తాండ్రి. విశ. డు. పాపాత్ముఁడు.

కల్కి. ఉభ. దే. వి. విశ. కలికియొక్క రూపాంతరము. (చూ. కలికి.) సం. వి. ఇ. పుం. విష్ణ్వవతారవిశేషము.

కల్పన. సం. వి. ఆ. స్త్రీ. ఆయిత్తముసేయుటకైయేనుఁగునకుఁగట్టిననిడుత్రాడు. అ. న. ము. 1. క్లృప్తి; 2. రచన.

కల్పము. సం. వి. అ. పుం. 1. బ్రహ్మదినము; 2. న్యాయము; 3. ప్రళయము; 4. వేదాంగమైనవిధి; 5. శాస్త్రము.

కల్పవృక్షము. సం. వి. అ. పుం. 1. కోరినవస్తువు లిచ్చెడు దేవవృక్షసామాన్యము, వేల్పుమ్రాను; 2. తద్విశేషము. (ఇవి ౫.—మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరిచందనము.)

కల్పాంతము. సం. వి. అ. పుం. ప్రళయము, త్రుంగుడు.

కల్పించు. సం. స. క్రి. 1. కలిగించు; 2. రచించు.

కల్మషము. సం. వి. అ. న. పాపము. పుం. 1. నరకవిశేషము; 2. నలుపు. విశ. నల్లనిది.

కల్మాషము. సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము; 2. నలుపు. డు. రాక్షసుఁడు. విశ. 1. చిత్రవర్ణము కలది; 2. నల్లనిది.

కల్య. సం. వి. ఆ. స్త్రీ. మద్యము. అ. న. ము. వేకువ. విశ. 1. చెవిటిమూఁగ; 2. నేర్పరి; 3. ఉపాయముకలది; (మాట.) 4. శుభమైనది; (మాట.) 5. రోగములేనిది; 6. సంపాదింపఁబడినది.

కల్యవర్తము. సం. వి. అ. పుం. ప్రాతరోభోజనము.

కల్యాణము. సం. వి. అ. న. 1. శుభము; 2. చొక్కపుబంగారు.

కల్ల. దే. వి. 1. అసత్యవచనము; "శా. ఓయబ్జాక్షి యేమంచువి, భ్రాంతింబల్కెదు కల్లయఁక నిజము వీడ్పాటొందఁగా." కళా. 3, ఆ. — 2. తప్పు; "క. తనకల్లఁదెలుపదేకద, మన కల్లలతొంగిబుద్ధి మంతునొకని నే, ర్పున మెల్ల నెరాకొమరుని, మన మెల్లను దెలిసిరాఁగమనమంపఁదగుఁక." సా. ౨, ఆ.—3. మోసము; "గీ. పునుకతొల్పువిల్లుదుని మేదాటకఁజంపె, ఖరునిఁ దేర్చె వాలిఁగడవఁబనిచె, గల్లజింకఁద్రుంచెగండగొడ్డలితాల్పు, గరువమడఁచెనతనికడిమి యసదె." అచ్చ. యు, కాం.—4. పరుషవచనము; "సీ. తనతల్లి విసివి నిన్నుగొన్ని కల్లలాడుటయు నే వెళ్లిపోవుటయుఁగలదు." పర. 3, ఆ.—5. తోఁటలోనగువాని వెలుగు. "వెలికల్లవైతురా వేల్పులకుడుపుచో." ఉ, హరి. ౪, ఆ.—విశ. 1. అసత్యము; 2. పరుషము.

కల్లతనము. దే. వి. 1. చెడ్డనడత; "గీ. అన్న మీతండ్రికోపగాఁడౌనొ కాఁడొ, యీవుపొనరించు దుర్వృత్తమెఱిఁగెనేని, గల్లతనములు పలుమాఱుఁగప్పిపుచ్చి, నట్టినామీఁదఁ జంపంగనలుగ

కున్నె." సం. "అచ్ఛాదయామి తేనిత్యంపత్యు రగ్రేకుచేష్టితమ్." కాశీ. ౪, ఆ. — 2. వంచన. "ఉ. కల్లతనంబు గాకపొడకట్టినపూర్వపురీతి నేఁడునా, యుల్లమునందునుండుము సమున్నతతేజముతోడభక్తిరం, జిల్లినచూపుగూడవిధిఁజెందిన ప్రోడబుధాళి నీడమా, తల్లిదయామతల్లి ప్రణత ద్రుమకల్పకవల్లి భారతీ." భాగ. ౬, స్కం.

కల్లము. దే. వి. మల్లబంధవిశేషము. (చూ. కత్తి.)

కల్లరి. దే. విణ. (కల్ల + అరి.) 1. అసత్యముపలుకువాఁడు; 2. తప్పుచేసినవాఁడు; "గీ. తల్లినామీఁదనటులేనితప్పుమోపె. నఁటమదిననుంగుతండ్రి తానదియెనిశ్చ, యంబుచేసెనఁట యిఁకఁగాదన్నఁబోనె, యేరినననేలకల్లరి మేనయగుదు." సా. ౨, ఆ.—3. దుష్టుఁడు (లేక) [illegible]; "క. అల్లదె తాటక యనియెడు. కల్లరిరాకాసిపొగరుగ దురఁగవచ్చెన్." అచ్చ. బా, కాం.—4. వంచకుఁడు. "క. కల్లరితోలు వేలుపుతోఁ, డల్లనఁజెఱవట్టుకొనుచునరుగుచునున్నాఁడు." అచ్చ. అర, కాం.

కల్లరీఁడు. దే. విణ. (కల్లరి+ఈఁడు.) కల్లరి. (స్వార్థమున ఈఁడు.)

కల్లరుజా. దే. వి. మత్స్యవిశేషము. "మిసికల్లరుజా తేలుమీను." హంస. ౪, ఆ. (చూ. అరుజా.)

కల్లు. యు. దే. వి. 1. కన్ను; "సీ. ఏవేల్పుతలఁపంగ నినచంద్రులను బండికండ్లు గాఁగండ్లు గాఘనతఁ జేసె." భల్లా. ౧, ఆ. (ఈయర్థమున నీప్రయోగ మొక్కండ కానఁబడియెడి.)—2. బండికన్ను; "వ. దాపటికల్లు క్రుంగినం దేరుఘూర్ణిల్లె." భార. కర్ణ. 3, ఆ.—3. ఱాయి. "గీ. గగనహారినీలశైల శృంగముననుండి, డొల్లిపడెఁబ్రొద్దు జేగుఱుఁగల్లువోలె." నై. ౯, ఆ.—వై. 1. మద్యము; "ఉ. ఉత్పలగంధినన్ను డిగియొడ్లను బంపుము కల్లుతేర." భార. విరా. ౨, ఆ.—2. మద్యవిశేషము*. "ద్వి. సారాయియొకయేఱు సరవిని బాఱెఁ, బారెఁగల్లును నొక్క పానతటిని." రా. అ, కాం.

కల్లుపెంట. ద్వ. వి. కల్లమ్మెడుచోటు, శుండ.

కల్లువడు. ద్వ. అ. క్రి. (కల్లు+పడు.) స్తంభించు. "వ. గుండెజల్లుమని కల్లువడి మునితల్లజా పదపల్లవంబులం ద్రెళ్లియిట్లంటి." స్వా. ౫, ఆ. "క. భల్లంబొక్కటివింటను, మెల్లనసంధించినిలిచిమే వెంచికిటిం, బెల్లులికిపడఁగనేసినఁ, గల్లువడన్ లేచియంతఁగడువడితోడన్." (ఇందు కల్లువడన్—దీనికి కర్తతన్నేసినబోయ.) భల్లా. ౨, ఆ.

కల్లెలుక. దే. వి. (కల్ల+ఎలుక.) పొలములలోఁగలుఁగులయందుండెడి యెలుక. "గీ. ఉడుముఁగరిమిడి కొక్కుదొందడియు వెల్ల, యెలుకకల్లెల్కతఱచును నేమిచెప్ప." స్వా. ౪, ఆ.

కల్లేడు. దే. వి. పక్షివిశేషము. "సీ. ఱెక్కతాఁకున ముక్కనిక్కి ప్రక్కలునొక్కెనుఅకకల్లేటి నౌకొ్కరణంబు." స్వా. ౪, ఆ.

కల్లేఱు. దే. వి. (కల్లు+ఏఱు.) వీరభద్రపర్వతపాదమూలమునఁబాఱెడియొకనది. "సీ. పాఱునే శైలంబుపాదమూలంబునఁ గల్లేటితోవృద్ధగంగ వాని." కాశీ. 3, ఆ.

కల్లోలము. సం. వి. అ. పుం. 1. పెద్దయల; 2. సంతోషము. డు. శత్రువు.

కల్లోలిని. సం. వి. ఈ. స్త్రీ. నది, ఏఱు.

కల్వ. వై. వి. కలువయొక్క రూపాంతరము.

కల్వము. దే. వి. కలువముయొక్క రూపాంతరము.

కల్హారము. సం. వి. అ. న. ఇంచుక యెఱుపును దెలుపునుగలిగి మిక్కిలిపరిమళముగలకలువ, సౌగంధికము.

కవ. దే. వి. 1. జత; (జక్కవకవ. మొ.)—2. యుగళము; (కన్నుఁగవ. మొ.)— బ. 3. కుశలవులు; "ఎ, గీ. కవలుకవవీణెలూని ద్రాక్షాఫలోప, మానమానితవాల్మీకి మౌనిరచిత, చారు రామాయణ శ్లోకసమితిగాన, లీలఁబఠియింప." ఉ, రా. ౭, ఆ.—4. నకులసహదేవులు. "మ. కవలే తెంచిరి వేడ్కనొండొరులకుఁగయ్యంపుమైఁ జెప్పుచున్." భార. భీష్మ. ౧, ఆ.

కవకవ. దే. వి. 1. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము; "చ. కవకవనవ్వియజ్జతురగంబు మెడన్ దనయుత్తరీయమున్, లవుఁడుతవిల్చి." జై. ౬, ఆ.—2. పలుకుటయందగుధ్వన్యనుకరణము; "కవకవంబలికెడుకరణి." ఉ, రా. ౭, ఆ. (ఈయర్థమున కీప్రయోగమొక్కటియ కానంబడియెడి.) — 3. వ్రాలుటయందగుధ్వన్యనుకరణము. "ద్వి. కవటంపుఁబక్షులుకవకవమనుచు, విపులేశుముంగ అవెఱుకవాలె." నళ. ౩, భా. (ఈ కృతికర్త కేవలము ఆధునికుఁడుగాఁ గానఁబడియెడి. కాన నీప్రయోగము విచారింపఁదగినది.)

కవచము. సం. వి. అ. పుం 1. బొందలము; 2. తప్పెట; 3. కలజావ్వి ?.

కవటు. దే. వి. పెద్దకొమ్మ, స్కంధశాఖ. "సీ. కవటు లొండొంటితోఁ గదియుచు నెడములు క్రిక్కిరి ప్రబ్బగసొంపుమిగులుడాని." భార. విరా. ౧, ఆ. విణ. లేత. (కవటాకు.)

కవడె. దే. వి. వాద్యవిశేషము. "ఎ, గీ. కవడెయన నురుమయనఁగను గరిదియనఁగఁ, దప్పెటయనం గవాద్యభేదములు చెలఁగు." ఆం, భా. ప్ర. నాట్య.

కవణకాఁడు. దే. విణ. మల్లగమనమును దెలిసినవాఁడు. "కవణకాఁడనమీఱుగమనవేది." ఆం, భా. ద్వి. ఖ.

కవణము. వై. వి. గుఱ్ఱము మొదలగువానియొక్క ఉలవలులోను గాఁగలభక్ష్యము. "చ. ఇంటనకట్టిగడ్డియుఁ గ్రొత్త, గవణమునీరు చూపఁబతికట్టడ చేయుఁ గఁబోలుఁబావనీ." జై. ౨, ఆ. "చేరుడుబియ్యాలకవణంపు కేనుఁగుగములఁకదల." ఉ, హరిశ్చ. ౩, ఆ.

కవను. దే. వి. కసవు. "సీ. గడ్డిగాదముగవతముకసవుకవను, పుల్లుపూరియనంగఁ జెల్లునుద్భణసంజ్ఞ." ఆం, భా. ద్వి. వ.

కవరు. ఆం. వి. కాగితపుసంచి, పైకప్పు.

కవఱలు. దే. వి. బ. పాచికలు. "ఎ, గీ. కవఱలుం కించివైవఁగొప్పవియనవలి, కరమునసమర్చ." ఆము. ౧, ఆ.

కవలు. దే. వి. వేదాదిపఠనమునందుఁగొంతసామ్యము చేనొకటివిడఁబడి మఱియొకటివచ్చి కలయుట. "సీ. ఎడనెడనుగవల్గఁదడఁబడకుండంగగుఱుతులుమదిఁబాదుకొలిపినిలిపి." కళా. ౪, ఆ.

కవలుకొను. దే. అ. క్రి. వేదాదిపఠనమునందుఁ గొంత సామ్యముచే నొకటి విడఁబడి మఱియొకటివచ్చి కలయు. "ఏ, గీ. కమలజుని వేదపఠనంబు కవలుకొనియె." విక్ర. ౪, ఆ.

కవలువోవు. దే. అ. క్రి. (కవలు+పోవు.) కవలుకొను. "గీ. పాఠమొనరించుతఱిఁదోడుపడుగురునకుఁ, గవలువోకుండఁబుత్త్రుఁడొకలువకంటి." పాండు. ౨, ఆ.

కవాటము. సం. వి. అ. పుం, న. ఈ. స్త్రీ. తలుపు.

కవాడము. అర. వి. ఎద్దులుమోయు బరువు.

కవాతు. హిం. వి. దండువారుచేయు సాధకము.

కవి. సం. వి. ఇ. స్త్రీ. కళ్లెము. పుం. 1. కవిత్వము చెప్పువాఁడు; 2. పండితుఁడు; 3. శుక్రుఁడు; 4. వాల్మీకి.

కవించే. దే. ప్రే. కవియించుయొక్క రూపాంతరము. "చ. కృత్యనాయుధో, త్కటవనమాలహస్తయు నుగానొనరించికవించెరాజుపైన్." భాగ. ౯, స్కం.

కవిక. సం. వి. ఆ. స్త్రీ. ఖలీనము, కళ్లెము.

కవిచేయు. దే. అ. క్రి. కవియు. "గీ. తోడఁగవిచేయుదురువానితోఁ రమించు, కాంతలండఱు." (ఇక్కడ కవిచేయుదురు అనఁగా సహగమనము చేయుదురని యర్థము. రెండుమూడు ప్రతుల యందును ఈ పాఠమేయున్నది. ఉండినను ప్రయోగాంతరము దొరకమిచే ఈ పదమిట్లే యుండవచ్చునను నిశ్చయము పుట్టినదికాదు.) జై. ౫, ఆ.

కవియు. దే. అ. క్రి. పర్వు. "క. యవనశకసైన్యములుపైఁ, గవిసిన." భార. కర్ణ. ౨, ఆ.

కవియుదెంచు. దే. అ. క్రి. (కవియు+ తెంచు.) కవియు. "గీ. హస్తిపురిపేరుగలమదహస్తినెక్కి, క్రాలుకావలిమూఁకలఁకవియుదేర, నభ్రగజముపైఁ బర్జన్యుడనఁగనంప, వానపరఁగవికర్ణుండువచ్చితాఁకె." భార. విరా. ౫, ఆ. (స్వార్థమున తెంచు.)

కవిరి. వై. వి. తాంబూలముతోఁగూడ నుపయోగించుకొనుటకుఁ గాఁచులోనగు వస్తువులు చేర్చి చేసినయుండ.

కవిల. వై. వి. కపిలవర్ణము. "అక్కర. అవసరజ్ఞుండయి వ్యాసుఁడే తెంచెనంతనత్తపసి, కవిలగడ్డంబునుగవిలజడలునుగవిలకన్నులును, దవినయన్నువనల్లనై నదీర్ఘపుఁదనువునుజూచి, యువిదకన్నుంగవమొగిచితెఱనకయుండెభయమున." భార. ఆది. ౪, ఆ. (ఇక్కడనకారప్రాసముగనుక కవిలగడ్డమనియే చెప్పవలయును. అప్పుడు కవిల అనునది వైకృతమగుచున్నది.)

కవిలియ. దే. వి. కవిలె. "క. అనిపలుకునమ్మహామతిఁ, గనిజముఁడిట్లనియెనీదుకవిలియనీవ్రా, సినలిపి యున్నదొలేదో, కనుఁగొను మీసారిలెస్సగా గణకవరా." పాండు. ౫, ఆ.

కవిలె. దే. వి. ఘట్టించిన నీలపటపువర్గులెక్కపుస్తకము. "సీ. కవిలెలోనున్న ప్రకారంబుప్రజపాప పుణ్యముల్ చిత్రగుప్తుండు తెలుప." ఉ, రా. ౩, ఆ. (కవిలియయొక్క రూపాంతరము.) (ఇప్పుడు దీనిని తాటాకుల లెక్కపుస్తకముగా వాడుచున్నారు.)

కవోష్ణము. సం. వి. అ. న. ఇంచుక వేఁడి. విణ. ఇంచుక వేఁడిగలది.

కవ్యము. సం. వి. అ. న. పితృదేవతల కియ్యఁదగిన యన్నము.

కవ్వడి. దే. వి. (కవ + వడి.) రెండుచేతుల వడిగలవాఁడు, అర్జునుఁడు. "క. కడఁగిద్రుపదానుజుఁడుసె, వ్వడిఁగవ్వడిసేసెనూఱువాఁడిశరంబుల్, కడునలిగివానినన్నియు, నడుమనతునియంగఁజేసెనరుఁడస్త్రములన్." భార. ఆది. ౬, ఆ.

కవ్వపుఁగొండ. ద్వి. వి. (కవ్వము + కొండ.) మంథాద్రి. "చ. కమఠతనూవిలాసమునఁ గవ్వపుఁగొండధరించిదేవనీ, వమృతముఁదెచ్చియాశ్రితజనావలికిచ్చితి." లక్ష్మీ. 3, ఆ. (ఇట్లు కవ్వపుమలలోనగునవి.)

కవ్వము. దే. వి. పెరుగుచిలికెడు సాధనము, మంథానము.

కవ్వు. దే. స. క్రి. 1. కబళించు; 2. అపహరించు.

కశ. సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱములోనగువానిఁ గొట్టునట్టి చబుకు. అ. పుం. ము. పూతిమార్జాలము.

కశిపువు. సం. వి. ఉ. పుం. 1. అన్నము; 2. వస్త్రము; 3. అన్నవస్త్రములు; 4. పఱుపు. "శ్లో. సత్యాంక్షితౌ కింకశిపోః ప్రయాసైర్బాహౌస్వసిద్ధే హ్యుపబర్హణైః కిమ్." భాగ. ౨, స్కం.

కశేరుక. సం. వి. ఆ. స్త్రీ. వెన్నెముక. అ. న. ము. 1. కమ్మరేఁగు; 2. కొట్టిగడ్డ.

కశ్మలము. సం. వి. అ. న. మూర్ఛ. విణ. మలినము.

కశ్యము. సం. వి. అ. న. 1. గుఱ్ఱమునడుము; 2. మద్యము. విణ. కశకుఁదగినది.

కష. సం. వి. ఆ. స్త్రీ. దక్షునికూఁతులలో నొకతె. అ. పుం. ము. 1. ఒరగల్లు; 2. సాన. డు. సానపెట్టుట మొదలగుపనులచేజీవించెడు నొకనికృష్టపుజాతివాఁడు. "శ్లో. కిరాతహూణాంధ్రపుళిందపుల్కసాఆభీరకంకా యవనాఃకసాదయః, యేన్యేచ పాపాయదుపాశ్రయాశ్రయాశ్శుధ్యంతితస్మైప్రభవిష్ణవేనమః." భాగ. ౨, స్కం.

కషణము. సం. వి. అ. న. ఒరయుట.

కషాయము. సం. వి. అ. పుం, న. 1. ఒగరు; 2. ఔషధరసము; 3. పూసికొనెడుచందనాది; 4. చందనాదులపూఁత. విణ. 1. ఎఱ్ఱనిది; 2. వాసనగలది.

కషాయిక. సం. వి. ఆ. స్త్రీ. నీరుదోమ.

కష్టపడు. మి. అ. క్రి. (కష్టము+పడు.) దుఃఖపడు.

కష్టపాటు. మి. వి. కష్టపడుట.

కష్టము. సం. వి. అ. న. 1. దుఃఖము; 2. పాపము. విణ. 1. దుఃఖముగలది; 2. పాపముగలది; 3. చొరరానిది; (అష్టకష్టములు — దేశాంతరగమనము, భార్యావియోగము, ఆపత్కాలమందు బంధుదర్శనము, ఉచ్ఛిష్టభక్షణము, శత్రుస్నేహము, పరాన్నప్రతీక్షణము, భంగము, దారిద్ర్యము.)

కసటు. వై. వి. 1. పాపము; "సీ. దురితంబులెన్నఁడు దొలఁగక వెలుఁగొందు కమలాప్తకులమునఁ గసటుకలిపి." భార. అర. ౬, ఆ.—2. మాలిన్యము*. "సీ. కసటువోనీ ఱెండఁగరఁగికట్టులనంటిగమగమవలచుచొక్కపుజవాజి." స్వా. ౨, ఆ.

కసమస. దే. వి. తొట్రుపాటు. "క. అంతటనిద్దఱమనసులు, కంతునిపసఁగలపెవింతకసమసలొలయన్, మంతనములఁ జెదవులనిసి,తింతలువాఱంగనగవుజెక్కులఁగోరన్." వైక. ౪, ఆ.

కసరతు. హిం. వి. సాధకము.

కసరు. దే. అ. క్రి. చలించు. "ద్వి. పసిఁడిసలాకసుపాణిముత్తియము, కసరకనిలుచుక్రొక్కారుమెఱుంగు." భాగ. ౭, స్కం.—స. క్రి. కోపించు. "క. అంపఁదగువారిఁగసరుచునంపి." స్వా. ౫, ఆ.—వి. 1. కోపము; "ఎ. గీ. అలుకఁబొసఁగుపైఁబొరలాటతెలుపఁ, దెగువలోలోన నేనవ్వు నగవుతెలుపఁ, గలఁకమానిఁదపని లేనికసరుతెలుపఁ, బొలఁతిరేలునీయునికియపులుఁగు నాఁడె." ఆము. ౫, ఆ.—2. వానగాలి, ఝంఝ. "వ. పెల్లడరు నిట్టూర్పుగాడ్పుల విసరులు కసరెత్తి." స్వా. ౬, ఆ. 3. పెచ్చు, లాభము.

కసవు. వై. వి. 1. గడ్డి; 2. ఇంటిపెంట*. "సీ. గల్లుగల్లనరత్న కంకణంబులు మ్రోయఁగంధవాహునియాలుకసవునూడ్చు." భీ. 3, ఆ.

కసవుఁగుప్ప. ద్వి. వి. (కసవు+కుప్ప.) 1. పొరకతోనూడ్చిచేర్చిన పెంట. అవకరము; 2. గడ్డివామి.

కసాయి. దే. వి. కటికవాఁడు, సౌనికుఁడు.

కసి. దే. వి. 1. కోపము; (వానికిఁ కసితీఱఁగొట్టితిని.) 2. దురద; "క. చేతులకసిపోఁగయ్యము, సేతవెలెదునట్టి విధముచింతింపునతం, క్రతునిఁగాఁగరుణించుట, యీతతి నెనకొల్పరానియోగిమహేశా." హరి. ఉ. 2, ఆ.—3. కోరిక. "ద్వి. గోఁచిగట్టిననాఁటఁగోలెబీనుఁగుల, మోచిగడించినమూ

లధనంబు, కసిబెండపువ్వులగతిరానిపోసి,పొసఁగునావాతనపొక్కులెన్నితివి.” హరిశ్చ. ౨,భా. —విణ. వృత్తియందుఁ గసిడిశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగామిగిలినరూపము. (కసికాటు. మొ.)

కసింద. వై. వి. కాసమర్దము?. (దీనిభేదము తీఁట కసింద.)

కసిడి. దే. విణ. అల్పము. “ఎ. గీ. అగునయేనియునటువంటిమగనితోడఁ, గాపురమునేయుసతిదొడ్డ గరితయగుచుఁ, గసిడికోఁతకునోర్చిలోవిసి విసొసక, ధాతమూఁక తండ్రిచేఁతకువగవక.” పాండు. ౪, ఆ.

కసిమసఁగు. దే. అ. క్రి. విజృంభించు. “సీ. కసిమసంగినమారికడఁగిజీవుల మీఁదనుగ్రతఁగవియునట్లురవడించి.” భార.ఉద్యో. ౨,ఆ.—స. క్రి. 1. ఖండించు; “క. నావుడుఁగల్పాంతఫణి, గ్రేవేయకజాగ్రదుగ్రగతిఁగదిసిదశ, గ్రీవుఁడసిఁ గసిమసంగిన, లావరియగుపులుఁగుఱేఁడులావతిపడియెన్.” రామా. ౫,ఆ.—2. చంపు. “క. అసురులమాయోపాయులఁ, గసిమసఁగఁగనఁట మఖంబుగావఁగనఁటతా, పసుఁడొకఁడఁటసనువులఁగ్రొన్నిసువులనడిగెనఁటమునులు నిర్మోహులుకా.” రామా. ౪, ఆ.

కసిమసి. దే. వి. తొట్రుపాటు. “క. పశువులఁబొరిగొనిమఖములు, విశదముబుగఁజేయునరునివీక్షించితమున్, విశసనముచేయునోయని, కసిమసిబెగడొందుభూతగణమునరేంద్రా.” భాగ. ౭, స్కం.

కసిమిరి. దే. వి. తీఁట. “దానవుండైననాకీవేచేతులుచేసితీకసిమిరింకెట్లోర్తున్.” ఉ, హరి. ౫, ఆ.

కసీదా, కసీదు. హిం. వి. వస్త్రముమీఁద పూలుబుట్టాలుకుట్టుట.

కసీసము. వై. విణ. నల్లనిది*. “ఉ. ఇంగిలికంబునందడిపియెత్తుకసీసపురెంటెమోఁచునన్, నింగిగరుత్పరంపరలనిగ్గునలేఁదొగరెక్కు.”ఆము.౪,ఆ.

కసు. దే. విణ. వృత్తియందుఁ గసురుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (కసుగాయ. మొ.)

సుఁగందు. దే. వి. (కసురు+కందు.) 1. లేఁతబిడ్డ; “దండకము. కావుకావంచునేడ్పుల్లలిర్పంగసుంగందవై.” పా. 3, ఆ.—2. నలుపు. “ఉ. కసుఁగందొకయించుకలేకతిన్నవై, పున్నమచంద్రునొప్పిదమఁబోలెడుమోమునవవ్వుదేలఁగన్.” (ఇందుఁ గసురుశబ్దమునిరర్థకము.) మై. ౧, ఆ.

కసుగందు. దే. అ. క్రి. (కందు+కందు.) మిక్కిలి వాడు. “క. కుసుమాయుధుబాణంబులఁ, గసుగందిభవద్వియోగకలుషతనర్చా, విసరంబులనర్చకులిడు, కుసుమములకు వెఱచువహ్నికువలయనేత్రా.” వై. ౪, ఆ. “మ. అనురాధీశసమర్పితంబులగులీలారామకల్పద్రుము, ప్రసవంబుల్ కసుగందవయ్యె.” (ఇక్కడవాడుటమాత్రమునందుఁ బ్రయోగింపఁబడియున్నది.) భీ. ౪, ఆ.—వి. బ. మిక్కిలి వాడుటలు. “క. వసివాళ్లు వాడియవ్వడు, వసంతసమయంపుబెండవలనన్ నెఱివోఁ, గసుగందులుకందిననవ, కుసుమలతికవోలెమిగులఁగోమలియొప్పెన్.” కళా. ౪, ఆ.

కసుగు. దే. అ. క్రి. నలఁగు. “ద్వి. విసిగినఁగసిగిన వెడనిద్రనొంది, నుసలినమసలిన.” హరిశ్చ. ౨, భా.—అం. ప్రే. 1. నలఁచు; 2. పులుము; 3. బాధించు. “ద్వి. వేఁడుకొనుమాటమఱిబెట్టు చెవులు, గనలుశూలమునాటికసిగినట్లైన, నుల్లంబుగలఁగిబిట్టులికి.” నవ. ౨, భా.

కసుబా. హిం. విణ. అధికారులుండుగొప్పగ్రామము.

కసుమాలము. వై. విణ. మలినము. “మ. ముసువున్ ముచ్చటయున్ రహస్యమునసున్నద్రించినానాదినొ, కసులాస్థానముకూడియాడుదురుశ్రీకాశీప్రదేశంబునన్, గసవైపుట్టెడుభాగ్యమైనమనకుంగల్పింపదాదైవమీ, కసుమాలంబగునాకమేలయనియుత్కంఠాతిరేకంబునన్.” కాశీ. ౭, ఆ. (ఇక్కడ మలినమనఁగా పాపిష్ఠమనియర్థము.)

కసురు. దే. వి. లేఁతకాయ. “పెంపెనసినపండుకాయకసురేమియునైననుసేరితించు.” రా. యు, కాం. (దీనికివృత్తియందంత్యవర్ణలోపమునులేఁతయనునర్థమునుగలుగును. కసుఁగందు, కసుగాయ, కసుగాఁపుపూపవయసుమిట్టారి. మొ.)

కసెము. వై. వి. కస్సెముయొక్కరూపాంతరము.

కస్తి. దే. వి. దుఃఖము. “ఉ. మానసికవ్యథల్ రుజలు మాన్పఁగనోపినపుణ్యరాశిగం, గానదిఁజేరియుండియునుగస్తిపడందగునయ్య.” ఉ, రా. ౬, ఆ.

కస్తురి. వై. వి. కస్తూరి. “చ. కస్తురికలయంపులేలత మఁగొక్కపుఁజూపులయింపుకల్ల.”కళా. ౫,ఆ.

కస్తురిపట్టెయలు. వై. వి. బ. 1. పుష్పవిశేషము; 2. ధాన్యవిశేషము. "గీ. పచ్చగన్నెరుకస్తురిపట్టెయలును, గుత్తిమల్లెలుఁబ్రౌఢిగాఁగూర్చిమతియు, సకలజాతులఁబోషింపశక్తికలిగి, హాలికులు చైత్రుఁదెగడుచురప్పురమున." భాను. ౧, ఆ. (రూ. కస్తురిపట్టెలు.)

కస్తురిపసుపు. ద్వ. వి. గంధహరిద్ర.

కస్తురిపిల్లి. వై. వి. గంధమృగము.

కస్తురిపిణియ. వై. వి. కస్తూరియుండెడి జింకబొడ్డు, మృగనాభి. "వ. కస్తురిపిణియలును బిల్లిగడ్డలును." భల్లా. 3, ఆ.

కస్తూరి. ఉభ. దే. వి. కుక్కపేరు. "సీ. కడుఁదుర్గయుఁబోలెవడిఁదోలికఅచి యీకస్తూరిదుప్పలగావుపట్టు." సా. ౧, ఆ.—సం. ఈ. స్త్రీ. మృగమదము, కస్తురి.

కస్సెము. వై. వి. నీళ్లు చిదచిదయపెడు నేల.

కహకహ. సం. వి. ఆ. స్త్రీ. రాక్షసహాసనమునందగు ధ్వన్యనుకరణము. "మహాస్రగ్ధర. గళరక్తక్రోడనిర్యత్కహకహనినదోద్గాఢహాసంబు భూభృత్స్థలముల్ మ్రోయింప." స్వా. ౪, ఆ.

కహారము. సం. వి. అ. పుం. గృహవిశేషముయొక్క నడిమికంబము, నిట్రాడు.

కహ్వము. సం. వి. అ. పుం. బకము, వక్కకొంగ.

కళ. ఉభ. దే. వి. 1. మూర్ఛ; "గీ. ధనుపునీమీఁద నిడివాఁద్రుదరుమనపుడు, హరుని మెడకందెహరియురంబంటఁగెంపు, నమరసంఘముకళనొందె నహహతెలిసె, ఘనజగత్సాక్షి వగుట కాకమకన్య." చంద్రా. ౧, ఆ.—2. రెమ్మ. "సీ. దక్షిణహస్తపస్నంబులఁదాల్చినలలితంపుఁ బువ్వారుకళలతోడ." పర. 3, ఆ. (దీనికీయర్థ మీగ్రంథము నందే కనఁబడుచున్నది.)—సం. ఆ. స్త్రీ. 1. ముప్పదికాష్ఠలకాలము; 2. చంద్రునిలోపదునాఱవభాగము; 3. భాగము; 4. స్త్రీరజస్సు; 5. చుదలిసొమ్మునడ్డి; 6. శిల్పము.

కళత్రము. సం. వి. అ. న. 1. పెండ్లాము; 2. పిఱుఁదు; 3. కోట.

కళపెళ. దే. వి. ఉడుకుట యందగుధ్వన్యనుకరణము. "సీ. వలకాఁకలకుఁదోడు కళపెళనుడుకు నూని యలుచల్లకురమ్మ నెలఁతలార." రసి. ౪, ఆ.

కళవరము. దే. వి. మల్లబంధవిశేషము. "గీ. కళవరానకుఁజొచ్చిడొక్కరముహత్తి." ఉ. హరి. 3, ఆ.

కళవసము. దే. వి. తో౯ఁ. "చర్మనామముకళాసము కళవసమున." ఆం, భా. ద్వి. ప్ర.

కళవళపడు. ద్వ. అ. క్రి. (కళవళము + పడు.) 1. కలఁతపడు; "క. నావుఁడుదేవానీపడ, సేవకులకు నెందుఁగెడుచెందునెనిక్కం, బీవిన్నపమన రామ, క్ష్మావల్లభుఁడాత్మలోనఁగళవళపడుచు౯." జై. ౬, ఆ.—2. తొట్రుపడు. "క. వరబలుఁడగుమనుమనుమని శరసంఘిన్నాంగులగుచు సమరవిముఖులై, హరిరాజుముఁగని పఱచెడు, కరిబృందముఁబోలెఁజనిరికళవళపడుచు౯." భాగ. ౪, స్కం.

కళవళపాటు. ద్వ. వి. (కళవళపడుట.) 1. కలఁతపాటు; "చ. వలపులవెచ్చ హెచ్చఁజెలువంబగు నెమ్మెయిఁగ్రాఁగసోలుచు౯, కళవళపాటుతోఁ జెలిమికత్తెలదూఱుచునుండె వెండియు౯." నీలా. 3, ఆ.—2. తొట్రుపాటు. "వేఁడుచుఁబోయిరెంతయుంగళవళపాటుతో." ఉ. రా. ౫, ఆ.

కళవళము. దే. వి. 1. కలఁత; "చ. నిలిచినభీతియు౯ వడఁకుని వ్వెఱపాటునుభూరిలజ్జయు౯, గళవళము౯ జనింప." హరిశ్చ. ౫, ఆ.—2. తొట్రుపాటు. "క. పిలిచిప్రతివచనమొదవమిఁ, గళవళమువనిల్లుసొచ్చికానక." సం. "త్వరావా౯ సంభ్రమితింపక్యా." కాశీ. ౫, ఆ.

కళవళించు. దే. అ. క్రి. 1. కలఁతపడు; "వ. కళవళించుదెండమ్ములలో నందుఁదరతరమ్ములైకూడ గోవిందుపిఱుఁదందగిలితములోన." హరి. పూ. ౮, ఆ.—2. తొట్రుపడు. "వ. గీ. ముద్దుమోములల్లార్చుచోమూఁపులందుఁ, గర్ణభూషణజాలంబుకళవళింప." (ఇక్కడ కళవళించుట అనఁగా చలించుట అని యర్థము.) ఉ. హరి. ౫, ఆ.

కళానిధి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు. చందమామ.

కళాయి. దే. వి. 1. నీలిమందుకాఁచెడుగంగాళము; 2. ఇత్తడిపాత్రలులోనగునానికిఁబూసెడు సీసపుపూఁత.

కళావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. కళలనుదెలిసినయాఁడుది; 2. తుంబురునివీణ.

కళాసము. దే. వి. కళవసముయొక్క రూపాంతరము. "ఉ. లాలసగ్రొత్తబెబ్బులికళాసముఁబెట్టిరియాసనంబుగా." వై. ౬, ఆ.

కళాసించు. దే. అ. క్రి. అలయు. "ఎ, గీ. రతిఁగళాసించివచ్చినరమణమెఱయఁ, గొలనువెలువడి వచ్చిరాజలజముఖులు." విక్ర. ౫, ఆ.

కళింగ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది. అ. న. ము. కొడిసెకాయ. పుం. 1. ఒకానొక దేశము; 2. కూఁకటిమూఁగయనెడుపక్షి; 3. నెమలియడుగు॰.

కళుకు. దే.వి.1.కాంతి; "ఎ,గీ.గడితపడునట్టి వెన్నెల కళుకులమర." య. ౫,ఆ.—2. పాడి; "తక్కుంగలమణులకుంబనిఁడికళుకులకునీడగుచు వెలయఁగఁబరాగములు."కళా.౧,ఆ.—3.పక్షివిశేషము.

కళేబరము. సం. వి. అ. న. శరీరము, మేను.

కళ్యము. వై. వి. కళ్లెము. "సీ. కళ్యాలఁబదిలంబుగానిగుఱ్ఱంబులఁ గ్రొత్తముట్టునకియ్య కొలుపు వెరవు." భార. విరా. ౧, ఆ.

కళ్ల. దే. వి. శైత్యముచేగట్టిపడినయుమ్మి. "కొమరొందు తెలినుగ్వ లుమియుకళ్లలు గాఁగ." అచ్చ. కిష్కిం, కాం. (ఇట్లు పరుషాదిగాకొన్ని దేశములయందు వ్యవహారము.)

కళ్లము. వై. వి. ధాన్యమునుఱిచెడుచోటు, ఖలము.

కళ్లాము. వై. వి. కళ్లముయొక్క రూపాంతరము.

కళ్లియము. వై. వి. కళ్లెము. "కత్తులకళ్లియంబొరయఁగా." కవిక. ౨, ఆ.

కళ్లెము. వై. వి. గుఱ్ఱమునోటఁ దగిలించునది, ఖలీనము. (కళ్లియముయొక్క రూపాంతరము.)

కా.

కా. ఉభ. దే. అవ్య. కదా. "చ. ఉడుపతినంశకర్త మహిమోన్నతికెయ్యది మేర నాఁడుపాల్, కడలి జనించినప్పుడు దళంబుగనంటిన మేనిజిడ్డువోఁ, గడుగుకొనంగనబ్బెననికాశివునొదలయేటఁబాదముల్, తడఁబడనొలలాడుచుహళాహళిగావడినీఁదులాడెడిన్." (నాఁడుపాల్కడలిజనించినప్పుడనుదానికికర్త ఉడుపతి. అది అధ్యాహార్యము.) జై. ౧, ఆ. దే. ద్ర. ఇది అవధారణార్థకావ్యయముమీఁద వచ్చినపుడు ఇత్యర్థకమగును. "వ. అదియునుదనకమ్మనుజేశ్వరుండపాయంబు సేయునకాఁదలంచి." భార. ఆర. ౨, ఆ.—సం. వి. ఆ. స్త్రీ. కాకియఱచుటయందగుధ్వన్యనుకరణము. "క. ఆకులతఁబొందిపలుకుచుఁ, గాకాయనిచంచుతెఱచికడునఱచుచునీ, రాకరమునమునిఁగెడున, క్కాకింగనివాంసపరమకారుణ్యమునన్." భార. కర్ణ. ౨, ఆ.—విశ. కుత్సితశబ్దమునకు వృత్తియందు వచ్చెడి ఆదేశము. (కాపురుషుఁడు. మొ.)

కాంక్ష. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

కాంక్షించే. సం. స. క్రి. ఇచ్చించు, కోరు.

కాంక్షితము. సం. విశ. (అ. ఆ. అ.) కోరఁబడినది.

కాంచనము. సం. వి. అ. న. 1. బంగారు; 2. అకరువు. పుం. 1. ఉమ్మెత్త॰; 2. సంపెఁగ॰; (చూ. కనకము.) 3. కాంచేనము॰; 4. నాగకేసరము॰; 5. పొన్న॰; 6. మఱ్ఱి॰.

కాంచనారము. సం. వి. అ. పుం. కాంచేనము॰.

కాంచని. సం. వి. ఈ. స్త్రీ. హరిద్ర, పసుపు.

కాంచి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒంటిపేటగల ఆఁడుదాని మొలనూలు; 2. ఒకానొక పట్టణము.

కాంచేనము. వై. వి. కోవిదారము॰.

కాంచే. దే. స. క్రి. 1. చూచు; 2. పొందు; 3. బిడ్డను కను; 4. భాగ్యముఁబొందు. "క. నలినాయతాక్షికతిపయ, దినములఁ జూడంగఁగాంతుతివిరినలుని." భార. ఆర. ౨, ఆ.

కాంజికము. సం. వి. అ. న. ఆరనాళము, కలి. (రూ. కాంచికము.)

కాండపటము. సం. వి. అ. పుం. తిరస్కరిణి, తెర.

కాండపృష్ఠుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఆయుధములచేత బ్రదుకువాఁడు, శస్త్రాజీవుఁడు.

కాండము. సం. వి. అ. పుం, న. 1. కావ్యపరిచ్ఛేదము; సమూహము. (అనికొందఱు.) 2. బాణము; 3. జలము; 4. ఆకులులోనగువానియీనె; 5. తామరలోనగువానికాఁడ; 6. వరిలోనగువానిపోఁచ; 7. ముండ్లులోనగువానిదుబ్బు; 8. మోదుగులోనగువానికఱ్ఱ; 9. చెట్టుబోదె; 10. గుఱ్ఱము; కుత్సితము. (అనికొందఱు.) 11. ఏకాంతము; 12. సమయము.

కాండీరుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) బాణమును ధరించినవాఁడు. దండమును ధరించినవాఁడు. (అని కొందఱు.)

కాండేక్షువు. సం. వి. ఉ. పుం. ములుగోలిమిడి॰.

కాంద్ర. దే. వి. తృణవిశేషము. "సీ. అచ్చోటఁగసవుగాంద్రంతయుఁబుచ్చియత్నంబునదివసత్రయంబు వెదకి." వాసి. ౫, ఆ.

కాంద్రు. దే. వి. పులికూతయందగుధ్వన్యనుకరణము. "వ. పొఱమ్ము ట్రొమ్ముకెలంకులం గాఁడఁ గాంద్రుకాంద్రుమనిరొప్పి." స్వా. ౪, ఆ.

కాంత. సం. వి. ఆ. స్త్రీ. 1. కోరఁదగిన ఆఁడుది; 2. ఆఁడుది; 3. ప్రేంకణము॰. అ. పుం. ము.

1. ఇనుము; 2. (చంద్రసూర్యాయశ్శబ్దములకును తత్పర్యాయశబ్దములకును వెనుకవచ్చునపుడు)కాయి. (చంద్రకాంతము, సూర్యకాంతము, అయస్కాంతము. మొ. వీని యర్థములు ఆయాయి శబ్దము కడఁజూచునది.)

కాంతలకము. సం. వి. అ. పుం. నందివృక్షము.

కాంతారము. సం. వి. అ. పుం, న. 1. పెరడవి; 2. పోరానిత్రోవ. పుం. తెలుపుకలసినపచ్చచెఱకు.

కాంతాళపడు. ద్వి. అ. క్రి. (కాంతాళము+పడు.) ఈర్ష్యపడు. "రగడ. తాలమెక్కి చెతాలకిటు కాంతాళపడుపంతాలదానవు." చంద్ర.

కాంతాళము. దే. వి. 1. ఈర్ష్య. "రగడ. ఇంతి దివితోనొరయు నిడిగోహింతాళంబు, లింతిదరవాది విరికేల కాంతాళంబు." ఉ, రా. ౬. ఆ. "ద్వి. అంతటనిలువకహరిదిక్కుఁజూచి, కాంతాళము నఁబల్కెఁగ్రమ్మఱనలి." విష్ణు. పూ. ౨, ఆ. —2. తాలిమిలేమి. "క. అనియుప్వీల్లూరుచుమది,ననయముఁడలపోయు నున్సరనుఁగాంతాళం, బునఁబోరలు నిట్లువిరహం, బున కోర్వక యువ్వ ధూటి బోటింబలికెన్." ప్రభా. 3, ఆ.

కాంతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సిరి; 2. కోరిక.

కాంతుఁడు. సం. వి. అ. పుం. మగఁడు. విణ. ఒప్పిదముగలవాఁడు.

కాందవికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పిండివంటలుచేయువాఁడు.

కాందిశీకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వెఱపుచేఁబాఱెడువాఁడు.

కాంపిల్యము. సం. వి. అ. పుం. కంపిల్లము*.

కాంబవికుఁడు. సం. వి. అ. పుం. సంకుపూసలులోనగునవి చేసియమ్మెడువాఁడు.

కాంబళము. సం. విణ. (అ. ఈ. అ.) కంబళిచేతఁ గప్పఁబడినది. (రథము.)

కాంబోది. దే. వి. సస్యవిశేషము. "ద్వి. వీరెసఁగాంబోదివాపిరివంకజోంక." విష్ణు. పూ. 3, ఆ.

కాంభోజము. సం. వి. అ. పుం. 1. ఒకానొకదేశము; 2. కాంభోజదేశపుగుఱ్ఱము; 3. వెలిచంద్ర*; 4. పొన్న*.

కాంభోజి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకరాగము; 2. వెలిచంద్ర*; 3. కారుమినుము*; 4. బండిగురివెంద*.

కాంస్యకారుఁడు. సం. వి. అ. పుం. కంచరవాఁడు.

కాంస్యము. సం. వి. అ. న. 1. కంచు; 2. బంగారు వెండిలోనగువానిచేఁజేయఁబడినపానపాత్రము.

కాఁక. దే. వి. 1. జ్వరము; 2. తాపము; 3. తపము; "ఉ. ఇంతిమృదూక్తిమాధురికి నిక్షురసంబెనవో లఁజాలకా, ద్యంతమునోడిమధ్యమగుణాశ్రయమైనెఱ్ఱకాఁకనెన్నిజ. స్వాంతరముల్ వహించియు." వసు. ౨, ఆ.—4. కోపము; "ఉ. కాఁకనెదిర్చి సంగరముఖంబున హెచ్చినరాజవంశముల్, గూఁకటివేళ్లతోఁ జెరికి." జై. ౧, ఆ.—విణ. ఉష్ణము. (కాఁకవెలుఁగు. మొ.)

కాఁకర. వై. వి. కారవేల్లము*. (దీనిభేదములు.—అడవికాఁకర, కొమ్ముకాఁకర, గొడ్డుఁగాఁకర, పొట్టికాఁకర.)

కాఁకరవత్తి. వై. వి. బాణసంచువిశేషము.

కాఁకవెలుఁగు. దే. వి. సూర్యుఁడు. ఉష్ణరశ్మి. "క. చుక్కలరాజొక్కఁడెకాఁడక్కాఁకవెలుంగుహృదయమందుజనించెన్, నిక్కమని తెల్పుక్రియ నెద, నెక్కింగౌస్తుభముఁదాల్చె శౌరితలిర్పన్." రామా. 3, ఆ.

కాఁగు. దే. అ. క్రి. 1. తపించు. 2. కోపపడు. "ద్వి. కాఁగివస్త్రములేనికవిపుత్రిఁబట్టి, లోఁగకయొకనూతిలోఁబడద్రొబ్బి." భాగ. ౯. స్కం.— వి. పెద్దబాన.

కాఁగుడు. దే. వి. తపించుట. తపనము.

కాఁచర. వై. వి. కాసర*. "వ, గీ. కాసరయనఁ గాంచరయనఁ గాకాదనిసమాహ్వయము లగుభ వ." ఆం, భా. ద్వి. ౯.

కాఁచి. వై. వి. కాకమాచి*.

కాంచే. దే. ప్రే. కాఁగఁజేయు. వి. ఒకానొక యంగడిదినుసు.

కాంచేవడియము. ద్వ. వి. కవిరియుండ. (చూ. కైరవడి.)

కాఁడ. వై. వి. 1. కూరాకులోనగువానికాము; 2. తొడిమ.

కాఁడి. దే. వి. 1. పులియఁబెట్టిన కడుగునీరు; 2. ఎద్దుమొదలగువాని మెడమీఁదనుంచెడుబండిలోనగువానియుగము. "క. పలుపులుఁగాఁడులు పగ్గం, బులుఁదనయస్త్రంబులడరపాడిచేసినవి. చ్చలవిడిఁబాఱెడిరథ్యం, బులనేయఁడుపైపజరాజపుత్రుఁడుకృపతోన్." భార. విరా. ౫, ఆ.

కాఁడిగట్టు. ద్వ. వి. ఒక్కరొకరి నేలలకు హద్దుగా నేర్పఱచిన కట్ట.

కాఁడు. దే. అప. ఒకానొకపుంప్రత్యయము. (సొగసుకాఁడు. మొ.)—అ. క్రి. నాటు. "సీ. కాఁడినవిషకంటకములు మెల్పనఁబుచ్చితని వెచ్చఁబొదపద్మములుగాఁచి." జై. ౬, ఆ. "ఉ. భానుఁడుశీతభానుఁడుఁ గాఁడినమేఖకాళిమవికారముదూరముసేయ." పాండు. ౪, ఆ.

కాఁదారి. దే. వి. అర్ధరాత్రము. "మ. అంతఃపురాంగనలం గన్నుమొఱఁగి యప్పురమునం గన్నెఱుకాఁదారిప్రొ, ద్దున భీమేశుఁడుసానివాడకరుగున్ ధూర్తప్రకారంబునన్." భీ. ౧, ఆ.

కాఁదారిమాఁదారి. దే. వి.——పై.——"గీ. పడిపడింజనిపట్టియోవాలుగంటి, నీకుఁజేరేమియెవ్వఁడు నీదు మగఁడు, పూనికాఁదారిమాఁదారిప్రొద్దుకాడ, నెందుఁబోయెదుతలిదండ్రులెవ్వరనుడు." య. ౨, ఆ.

కాఁపడము. దే. వి. నొప్పిగలిగినచోట వేఁడివస్తువుతో నొత్తుట.

కాఁపు. దే. వి. 1. కాఁపురము; "మ. అలపన్నిద్దఱునూరులందునుసముద్యల్లీలఁగాఁపున్న నే, గ్గలపుం దాపము వాపనా." ఆము. ౧, ఆ.—2. గృహస్థుఁడు; "దొడ్డిఁబెట్టినవేల్పుగిడ్డికాఁపు." స్వా. ౧, ఆ.—3. పంటపెట్టువాఁడు. "గీ. కాఁపులావు పెరవుఁగల్గికర్షనముచేయంగవృష్టితగినయట్లుకలుగ, ఫలముకల్గు." భార. సౌ. ౧, ఆ.—4. శూద్రుఁడు. "క. ఓకాఁపయిుదురమ్మని, సాకతముఁజేరఁబిలిచిశకునసిద్ధుఁ, డాకసవుకట్టడించియ, నాకులమతివిచ్చిచూడనప్పుడునడుమన్." భో. ౪, ఆ.

కాఁపుడు. దే. వి. కాఁచుట.

కాఁపురము. దే. వి. 1. నివాసము; 2. సంసారము. "సీ. ఏమేటియడుగుఁగెందామరబల్గాఁపురపుశేర్ల జేఁనికబ్రంపుఁదెప్ప." అచ్చ. బాల, కాం.

కాఁపురించు. దే. అ. క్రి. కాఁపురముచేయు, వసించు.

కాఁబట్టి. దే. అవ్య. (కాన్+పట్టి.) హేతువును దెలుపును, కనుక.

కాఁబట్టు. దే. అ. క్రి. (కాన్+పట్టు.) కావలసియుండు. (అది నాకు కాఁబట్టదు.)

కాఁబడు. ద్వ. అ. క్రి. (కాన్+పడు.) అగు. "చెలిమి కాఁబడుఁగాకిటుమాటలాడినన్." జై. ౨, ఆ. (స్వార్థమునపడు.)

కాఁబోలు. దే. క్రి. (కాన్+పోలు.) ఔనేమో.

కాక. ఉభ. దే. అవ్య. 1. ఆశీరాద్యర్థమును దెలుపును. (అట్లులకాక, ఉండెడుఁగాక. మొ.)—2. తర్కనమునర్థమును దెలుపును. "గీ. నీవు నలునకుఁజేర్మితో దేవివైనఁగాక." భార. అర. ౨, ఆ.—సం. వి. ఆ. స్త్రీ. 1. కాఁచి‡; 2. కాకిదొండ‡; 3. కారుకొల్లి‡; 4. కుక్కమేడి‡; 5. వెలమసంది‡. అ. న. ము. కాకులసమూహము. పుం. 1. కాకి; 2. ఒకానొకచెట్టు.

కాకచించ. సం. వి. ఆ. స్త్రీ. గురిజె‡.

కాకచించి. సం. వి. ఈ. స్త్రీ.——పై.——

కాకజంఘ. సం. వి. ఆ. స్త్రీ. 1. కాకిదొండ‡; 2. వెలమసంది‡.

కాకజంబుక. సం. వి. ఆ. స్త్రీ. కాకినేరేడు‡.

కాకతాళీయము. సం. విశ. (అ. ఆ. అ.) కాకివ్రాలఁగా తాటిపండుపడిన విధమువంటిది.

కాకతిందుకము. సం. వి. అ. పుం. కాకితుమ్మిక‡.

కాకతుండఫల. సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండ‡.

కాకతుండము. సం. వి. అ. పుం. 1. అగరువు; 2. కాహళమనువాద్యవిశేషము; 3. బాణవిశేషము.

కాకనాసిక. సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండ‡.

కాకపక్షము. సం. వి. అ. పుం. పిల్లజుట్టు, కూఁకటి.

కాకపీలుకము. సం. వి. అ. పుం. కాకితుమ్మిక‡.

కాకపుష్టము. సం. వి. అ. పుం. కోయిల.

కాకమల్లి. సం. వి. ఈ. స్త్రీ. అడవిమల్లె‡.

కాకమాచి. సం. వి. ఈ. స్త్రీ. కాఁచి‡.

కాకము. సం. విశ. (అ.) అల్పము.

కాకముద్గ. సం. వి. ఆ. స్త్రీ. కాకిపెసర‡.

కాకరుహము. సం. వి. అ. పుం. నువ్వులు.

కాకలము. సం. వి. అ. పుం. కాగితము.

కాకలీ. సం. వి. ఈ. స్త్రీ. సూక్ష్మమైన యవ్యక్తమధురధ్వని.

కాకాంగి. సం. వి. ఈ. స్త్రీ. కాకిదొండ‡.

కాకాదని. సం. వి. ఈ. స్త్రీ. పెద్దకాఁచి‡.

కాకాక్షిన్యాయము. సం. వి. అ. పుం. కాకిచూపువలె నేదే నొకప్రక్క కొఱగుట.

కాకి. ఉభ. వై. వి. కాకము. విశ. అల్పము. (కాకికలువ. మొ.)—సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుకాకి; 2. కాఁచి‡.

కాకికలువ. వై. వి. అల్లిపువ్వు, కాకోత్పలము.

కాకిచిప్ప. ద్వ. వి. నీటియందలిగుల్ల, శంబూక. "క. అక్కడలఁగాకిచిప్పలు." య. 3, ఆ.

కాకిచెఱకు. ద్వ. వి. చెఱకువంటి తృణవిశేషము, తేజనకము.

కాకిచావు. ద్వ. వి. ఆకస్మికపు మృతి.

కాకిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కర్షమునందు నాలవ పాలు; 2. కొలిచెడుకోల; 3. ఒకగవ్వ; 4. తూనికభాగము; 5. ఎఱ్ఱగురిజ**.**

కాకితము, కాగితము. హిం. వి. వ్రాయుపత్రవిశేషము.

కాకితీపు. ద్వ. వి. మూర్ఛావిశేషము.

కాకితుమ్మికి. ద్వ. వి. నల్లతుమికి, కాకతిందుకము**.**

కాకిదొండ. వై. వి. అడవిదొండ, కాకతుండఫల**.**

కాకినేరెడు. ద్వ. వి. నేలనేరెడు, కాకజంబువు**.**

కాకిపెసర. ద్వ. వి. పిల్లపెసర, కాకముద్గ**.**

కాకిబంగారు. ద్వ. వి. పీతాభ్రకము.

కాకిబాతు. ద్వ. వి. ఒకవిధమైన అడవిబాతు.

కాకిమేడి. ద్వ. వి. బమ్మమేడి, కాకోదుంబరిక**.**

కాకిఱెక్కలు. ద్వ. వి. బ. ధాన్యవిశేషము.

కాకిఱెల్లు. ద్వ. వి. తృణవిశేషము. (దీని పుల్లలను చివ్వి వ్రాయుదురు.)

కాకివెదురు. ద్వ. వి. గుంద్రము**.**

కాకిసొమ్మ. వై. వి. కాకితీపు.

కాకు. దే. వి. 1. గాసి; "క. పాకారిదురాలోక, ప్రాకారాకారపురపరాభవపరిపా, కాకులులై కాకులవలెఁ, గాకైచనఁజొచ్చిరెల్ల కడలకున్నను రల్." రామా. ౬, ఆ.—2. తిరస్కారము. "క. పరతత్త్వమెఱుఁగకూరక, పరమర్షులతోడ నేనపరముఁడననుచుఁ, సురలెల్లఁగాకుసేయఁగ, దురహంకృతిఁబలుకఁదగునె తోయజగర్భా." కాశీ. ౫, ఆ.—విణ.1. వ్యర్థము; "నిను వేఁడుకార్యముఁ గాకుచేయకచేయుమీ." మై. ౧, ఆ.—2. శూన్యము. "ద్వి. వైకుంఠనగరంబువనజారికరము, సోఁకనికుముదంబుజోకఁగాకయ్యె." విష్ణు. పూ. ౨, ఆ.

కాకుఁడు. సం. వి. అ. పుం. పిచ్చుకకుంటు.

కాకుదము. సం. వి. అ. న. తాలువు, దవుడ.

కాకున్నె. దే. అవ్య. (కాక+ఉన్నె.) నిశ్చయమునుదెలుపును. "గీ. అడవిఁ దన్నుఁబాసి యరిగిన నలిగికా, కున్నె యిట్లుచేయనువిదగడఁగె." (అలిగికాకున్నె—అలిగినది నిశ్చయమనుట.) భార. అర. ౨, ఆ.

కాకువు. సం. వి. ఉ. స్త్రీ. శోకభయాదులచేఁ గలిగెడు ధ్వనివికారము.

కాకృత్యము. సం. వి. అ. న. 1. అకార్యము; 2. పశ్చాత్తాపము.

కాకేందువు. సం. వి. ఉ. పుం. కాకితుమ్మికి**.**

కాకేమి. దే. అవ్య. (కాక+ఏమి.) మఱియొకదాని లేమిని దెలుపును. "వ. అశుచిభావంబునంగాకేమియప్పరమపతివ్రత మదీయదృష్టిగోచరగాకున్నదయ్యె." (అశుచిభావంబునంగా కేమి—అశుచిభావమున నేయనుట.) భార. ఆది. ౧, ఆ.

కాకోత్పలము. సం. వి. అ. న. కాకికలువ.

కాకోదరము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

కాకోదుంబరిక. సం. వి. ఆ. స్త్రీ. కాకిమేడి**.**

కాకోలము. సం. వి. అ. న. నరకవిశేషము. పుం, న. విషభేదము. పుం. మాలకాకి. డు. కుమ్మరి.

కాకోలి. సం. వి. ఈ. స్త్రీ. కారుకొల్లి**.**

కాక్షి. సం. వి. ఈ. స్త్రీ. 1. అడవితొగరితీఁగ; 2. తొగరి**;** 3. తొగరిమన్ను.

కాగడా. దే. వి. (కాఁగు+గడ.) కొయ్య లేక గుడ్డతోనే యేర్పఱచిన చేతిదివ్వటీ. "జగతీజ్యోతులుకాగడాలు." హంస. 3, ఆ.

కాగిస. దే. వి. మత్స్యవిశేషము.

కాచకారుఁడు. సం. వి. అ. పుం. గాజుపనివాఁడు.

కాచము. సం. వి. అ. న. గాజుప్వూ. పుం. 1. గాజుపూస; 2. గాజుమన్ను; 3. కావడియుట్టి; 4. నేత్రరోగవిశేషము; 5. కాసు. "శ్లో. కాచాయ నీచంకమనీయవాచా, మోచాఫలస్వాదుముచా నయాచే, దయాకుచేలేధనదత్కుచేలే, స్థితేకుచేలే శ్రితమాకుచేలే."

కాచస్థాలి. సం. వి. ఈ. స్త్రీ. కలిగొట్టు**.**

కాచితము. సం. విణ. (అ. ఆ. అ.) కావడియుట్టియందుంచఁబడినది. (కుండలోనగునది.)

కాచే. దే. అ. క్రి. 1. (కాయ) కాచు; 2. (ఎండ) కాయు. ("గీ. నిడుదత్రాళ్లనిబయలనెప్పుడుఁ దిరుగుచుఁ, బొసఁగముప్పొద్దుము వ్వేసములఁజెలఁగుచు, వెలుఁగులెల్లెడఁగాచుచునలరునిర్లు, వేటకాఁడప్పు డెంతయుఁదేటమీఱె." ఈ యర్థమందు కాచుచునన్నది సాధువుకాదు. అచ్చ. ఆ, కాం.)—స. క్రి. 1. బాధలుతొలఁగించిరక్షించు;

"మముంగావుముప్రోవుము." హరి. పూ. ౭, ఆ. 2. ఎదురుచూచు; 3. సహించు. "మనంబునం బొంగువిషాదరోషముల్ గావంగలేక." భార. ఉద్యో. 3, ఆ.

కాజి. దే. వి. 1. ఒకానొకచెట్టు. "వెలితమ్మికాజిపువ్వులుముడుంగ." పా. ౨, ఆ. 2. మహమ్మదీయుల ఆచారి.

కాటకము. దే. వి. కఱవు, క్షామము.

కాటా. హిం. వి. పెద్దత్రాసు.

కాటిగాఁడు. దే. వి. పక్షివిశేషము.

కాటిపాపఁడు. దే. వి. (కాడు+పాపఁడు.) గొల్లవాఁడు. "ద్వి. కాటిపాపఁడు పసిఁగాచుచునుండ." భాగ. ౮, స్కం.

కాటిపాపలవాండ్రు. దే. వి. బ. బాలసిద్ధ్యచేసెడి ఆటవికజనవిశేషము.

కాటిఱేఁడు. దే. వి. (కాడు+ఱేఁడు.) ముక్కంటి, శివుఁడు. "గీ. మునుపుపడినమెకముఁగొనివచ్చిమిడిగ్రుడ్లు, పాడిచినీటశిరముఁదడిపిలోఁకఁ, గోసిధూపమిచ్చిమాసంబుపెకలించి, కానుకిచ్చికాటిఱేనిఁగొలిచి." కాళ. 3, ఆ.

కాటు. దే. వి. 1. కఱచుట; 2. కఱచినగాయము; "మాకఱచినకాట్లకుక్ శిశువుకాయముతోలును నుగ్గదయ్యె." లక్ష్మీ. ౪, ఆ.—3. మాఁడి యడుగంటుట.

కాటుక. దే. వి. అంజనము.

కాటుకకొండ. ద్వ. వి. అంజనపర్వతము. (ఇట్లు కాటుకనుబ్బలిలోనగునవి.)

కాటుకపట్టు. దే. అ. క్రి. నలుపుపారు. "క. బహుశజలప్లవమాన, ద్రుహిణాండముచెమ్మయుత్రికిరూక్షార్కవిభా, రహితతఁగాటుకపట్టెను, రహిచెడియననంగతిమసరాసులుపెరసెక్." స్వా. 3, ఆ.

కాటుకపిట్ట. ద్వ. వి. ఖంజరీటము.

కాటుకఱాయి. దే. వి. సౌవీరాంజనము.

కాటుకఱేకులపాము. దే. వి. పులిపెంజెర.

కాటులాడు. దే. అ. క్రి. (కాటులు+ఆడు.) కలహించు. "సీ. అసుఖదంబైనరాజ్యామిషమునకుం గుక్కలభంగిఁదమలోనఁ గాటులాడి." భార. శాం. ౧, ఆ.

కాటుపోవు. దే. అ. క్రి. (కాటు+పోవు.) మాఁడి యడుగంటు.

కాట్రగడ. దే. వి. కంపకోట.

కాట్రేఁడు. దే. వి. కాటిఱేఁడుయొక్కరూపాంతరము. "సీ. కాట్రేడమెకములకదుపు రాఁజేయుమీజింకనొక్కటినీచేతికిత్తు." యా. ౨, ఆ.

కాడు. వై. వి. 1. శ్మశానము; "సీ. దివ్యమందిరములఁదిరిగెడునరుఁడైన నొగిఁగాడు కానకయుండలేఁడు." భల్లా. ౧. ఆ.—2. అడవి*. 3. నాశము*.

కాడుచేయు. వై. స. క్రి. నాశముచేయు. "గీ. ఒక్కనదిపొంతగాఢ స్వార్థయుక్తమైన, పుణ్యతపమాచరించుచుఁబుణ్యజనులు, తొరుబంధులుఁదామరత పరగుచుఁ, గూడియుండంగనెంతయుఁ గాడుచేసె." భీ. ౪, ఆ.

కాడుపడు. వై. అ. క్రి. 1. కలఁతపడు; "క. కూడమ్మికొండ్రుజనములు, బాడబులాగమములమ్మి త్రుదుకుదురెండుక్, జేడియలమ్ముదురచ్చొటు, కాడుపడినకలియుగమునఁగౌరవము ఖ్యా." హరి. ఉ. ౯, ఆ. "సీ. కాలుకొన్నంతయుఁగడువేగమునఁబొరికనుకని చెసలందుఁగాడుపడియు." నిర్వ. ౪, ఆ.—2. కనఁబడకపోవు, నష్టమగు. "చ. తనయుఁడొకండువాఁడు గుణాఢ్యుఁడు క్రీడనవాంఛసాంద్రకా, ననమునకేగి కాడుపడినందడవంజనురెంచియొందుఁగానను." సం. "భూరిద్యుమ్నఃసుతంనష్టమన్వేష్టుంవనమాగతః." భార. శాం. 3, ఆ. "గీ. కుడిచికూర్చుండిమీరేలకొఱంతయైన, కుమ్ములాడెదరోయన్నదమ్ములార, గొట్టి త్రొవ్వియుసలసనుగొఱికినట్లు, కటకటామీవివేకంబుకాడుపడఁగ." భీ. ౪, ఆ. (ప్రే. కాడుపఱుచు.)

కాడ్పడు. వై. అ. క్రి. కాడుపడుయొక్కరూపాంతరము. (కలఁతపడుటకు.—"ఉ. వృత్రునిఁజంపి నప్పుడెనురేంద్రునిమేకొనెబ్రహ్మహత్యత, ద్గాత్రముకంపమొందెమదికాడ్పడియెక్." ఉ, రా. ౭, ఆ.—నష్టమగుటకు.—"కరులుహరుల్ రథంబులునుగాడ్పడె." (ఇక్కడ కాడ్పడెననఁగా నశించెనని యర్థము.) ఉ, రా. ౨, ఆ.)

కాణము. ఉభ. వై. వి. గుఱ్ఱముమొదలగువానియొక్కయులవలులోనుగాఁగలభక్ష్యము. "ఎ. గీ. బియ్యములును నేయి పెరుగునుగూరగా, యలును వంటకట్టెయలునుగడ్డి, కాణములును బెల్లుగానె

డఁగూర్చిని, గూఢవృత్తిఁదానుఁ గూడనడచె." భార. ఉద్యో. ౧, ఆ.—సం. అ. పుం. కాకి.

కాణయాచి. దే. వి. చిరకాలవాసస్థానము. "క. తెరువునజనునపయోధర, భరముననడుగలసియిడఁగఁబతియూఁతగనై, కరమిచ్చునాకునవ్వలి, కరమదినీకాణయాచిగాయుంగరమా." రామా. ౬, ఆ.—విణ. చిరకాలానుభవముగలది. (చూ. కాణాచి.)

కాణాచి. దే. వి. కాణయాచియొక్కరూపాంతరము. (చిరకాలవాసస్థానమునకు.— "శా. దేవబ్రాహ్మణభక్తిప్రౌఢప్రియవక్తృత్వంబు కాణాచివి, ద్యావైశద్యముదిక్కుధర్మమునకుందార్క్షణమర్యాదకున్, తావౌచిత్యముజీవగఱ్ఱహితశిష్టవ్రాతసంతోషణ, శ్రీవజ్రాంగియజాతశత్రుఁడుమహీభృన్మాత్రుఁడే చూడఁగన్." విజ. ౧, ఆ.—చిరకాలానుభవముకలది అనుటకు.— "క. మగఁడాపట్టంబునఁదలఁ, దెగఁగొట్టినఁగొట్టుఁగాక తెకతేరగనీ. కెగవిడిచిపోయెద నెప్రావగనాకాణాచియైనవలపులపంటన్." కాశీ. 3, ఆ.)

కాణాదము. సం. వి. అ. పుం. కణాదఋషిప్రోక్త న్యాయశాస్త్రము.

కాణుఁడు. సం. వి. అ. పుం. ఒంటికంటివాఁడు.

కాత. దే. ద్ర. ఆశీరర్థమునందు తద్ధర్మార్థకక్రియలకను ప్రయుక్తమగుశబ్దము. "అఖిలభూతములకు నానందమగుఁగాత." మొ. మార్క. ౮, ఆ.

కాతరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అధీరుఁడు. భయశీలుఁడు. (అని కొందఱు.)

కాతా, ఖాతా. హిం. వి. వ్యాపారములో సంబంధము, లెక్క.

కాతాళము. దే. వి. కోపము. "క. మాతంగరథభటాశ్వప. గీతుఁడగుచుఁద్రోవపుండరీకుఁడుచూపన్, గాతాళంబుననిలువక, పాతాళంబునకు నేగిపాఁజులుచేయన్." జై. ౭, ఆ.

కాత్యాయని. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి; 2. సగమువయసుచెల్లి కావిచీరఁగట్టినవిధవ.

కాదంబము. సం. వి. అ. పుం. 1. ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్లు ఱెక్కలుగలహంస; 2. బాణము.

కాదంబరి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకకావ్యము; 2. ఆఁడుకోయిల; 3. గోరువంక; 4. మద్యము; 5. సరస్వతి.

కాదంబిని. సం. వి. ఈ. స్త్రీ. మేఘపఙ్క్తి.

కాదా. దే. అవ్య. (కాదు+ఆ.) కదా. (దీనియొక్క మాఱురూపములు.—కద, కదా.)

కాదాచిత్కము. సం. విణ. (అ. ఆ. అ.) ఒకానొకప్పుడు కలుగునది.

కాదె. దే. అవ్య. (కాదు+ఎ.) కదా. "వర్ణతతినాశ్రమకోటినివాఁడుకాదనేసె." భార. శాం. ౧, ఆ. (రూ. కాదే. క. ఏనేమితప్పుచేసితి, నోనలినదళాక్షనీనియోగంబునఁగా, దేనాఁడుజలధినుండుట, మాని యిటకు వచ్చినాఁడ మగువలుఁదానున్." వి, పు. ౭, ఆ.) (దీనియొక్కమాఱురూపములు. కదె, కదే.)

కాద్రవేయుఁడు. సం. వి. అ. పుం. కద్రువకొడుకు, పాము.

కాన. యు. దే. అవ్య. తెనుఁగుసంబోధనంబున అనుప్రయుక్తమగు శబ్దము. (తల్లికాన, సామికాన. మొ.)—ద్ర. కనుక. వై. వి. అడవి.

కానఁబట్టు. దే. అ. క్రి. (కానన్+పట్టు.) కనఁబడు. "ఏకొంతయును గానంబట్టదెప్పట్టునన్." రా. యు, కాం.

కాననము. సం. వి. అ. న. 1. అడవి; 2. ఇల్లు; 3. బ్రహ్మముఖము.

కాననివాఁడు. దే. విణ. అంధుఁడు. "ఉ. కాననివానినూఁతగొనికాననివాఁడువిశిష్టవస్తువుల్, కానవిభంగి." భాగ. ౭, స్కం.

కానరానిచుక్క. ద్వి. వి. అభిజిన్నక్షత్రము.

కాని. యు. దే. అవ్య. 1. వికల్పమును దెలుపును; (నేడుకాని రేపుకాని వచ్చును. చూ. కానీ.) — 2. తక్కనను నర్థమును దెలుపును. "ఉ. కోపానలమేచియున్న నిబిడాటవిపైఁబ్రసరించుతీవ్రదా, వానలుఁబోలిశాత్రవచయంబుపయింగవియించినిల్చినంగాని." భార. ఉద్యో. ౨, ఆ.—వై. వి. వీసమునవాలవభాగము. "క. కానివ్యయంబెన్నఁడునెుక, కానియుఁజేయంగఁదగదు కార్యముగలచోఁ, మానకధనంబుఁదృణముగ, మానవపతిచేయునదిసమగ్రవిభూతిన్." రుక్మాం. 3, ఆ. ("క. ఏనుగలిగియుండఁగనె, వ్వానికినిముద్దు సేయవాలాయమగున్, గానియుటమీఁదనెవ్వఁడుఁ, గానికిఁగైకొనక చుల్కఁగాఁ జూచుఁజుమీ." ఇత్యాది స్థలములయందు కానికిఁగైకొనక అనఁగా లక్ష్యపెట్టక అని యర్థము.)

కానిక. దే. వి. కానుక, ఉపహారము. "వృషముఁ గానికయిచ్చికరుణజనింపఁబలికె." భార. అను. ౫, ఆ.

కానిపించు. దే. అ. క్రి. ప్రత్యక్షమగు. "గీ. కానిపించియేమి కావలయునువరం, బడుగుమనిన." కళా. ౨, ఆ. (కనిపించు అనుదానికి సైతము ఈయర్థము కలదు.) ప్రే. కనఁజేయు.

కానీ. దే. అవ్య. 1. అంగీకారమును దెలుపును; "శా. మానిక్రోధవిధూతపత్రములమా మాతోసపత్రల్ కదా, కానీరండని" ఆము. ౨, ఆ.—2. కానియొక్కరూపాంతరము. "మ. నిరవద్యస్థిరభక్తితోడనుఁగానీశంభుఁగానీరమేశ్వరుఁగానీగుతియించి." కాశీ. ౨, ఆ.

కానీనుఁడు. సం. వి. అ. పుం. 1. కన్యకకొడుకు; 2. వ్యాసుఁడు; 3. కర్ణుఁడు.

కాను. దే. వి. నీళ్లుకలియనిమజ్జిగ, మథితము.

కానుక. దే. వి. కానిక. "క. సకలావనీశులిచ్చిన, యకలంకసువర్ణరత్నహయధనవస్త్ర, ప్రకరంబులు మొదలగుకా, నుకలందుకొనక సుయోధనుని నియమించెన్." భాగ. ౧౦, స్కం. ఉ.

కానుగు. దే. వి. కరంజము^{2}. (దీని భేదములు—గంట్లకానుగు, తీఁగెకానుగు, నిప్పువన్నెగుత్తులకానుగు.)

కానుపు. దే. వి. 1. ప్రసవము; 2. వీక్షణము. "అదికలలోని కానుపయి." హరి. ఉ. ౭, ఆ.

కాన్క. దే. వి. కానుకయొక్కరూపాంతరము. "సీ. గుములు గాఁబొలుచు పూగములఁజెన్నొందు పూగములఁగొన్నింటిఁగైకాన్కచేసి." చంద్ర.

కాన్పించు. దే. కానిపించుయొక్కరూపాంతరము.

కాపంతము. దే. వి. కుక్కనుగట్టెడికొయ్య. "ఎ,గీ. శ్వగళకాష్ఠంబు వెలయఁగాపంతమనఁగ." ఆం, భా. ద్వి. శూ.

కాపథము. సం. వి. అ. న. నీటివెట్టివేరు. (నామలింగానుశాసనమునందిది ఇష్టకాపథమని యిష్టశబ్దపూర్వకముగాఁ బఠింపఁబడియున్నను నిఘంటువ్వంతరములయందిట్లు తత్పూర్వరహితముగాఁ జెప్పఁబడియున్నది.) పుం. కుత్సితపుత్రోవ.

కాపరి. దే. వి. (కాపు+అరి.) రక్షకుఁడు. "ఉ. కాపరిలేనిగొఱ్ఱియలకైవడిఁగంటకచోరకోటిచే, నేపడియున్నదీభువనమీశుఁడు కృష్ణుఁడులేమి." భాగ. ౧, స్కం.

కాపాడు. దే. అ. క్రి. (కాపు+ఆడు.) బాధలు తొలఁగించి రక్షించు.

కాపి. ఆం. వి. వ్రాఁతనేర్చుటకు పైనపెట్టు వఱవడి; నకలు.

కాపిలము. సం. వి. అ. న. సాంఖ్యశాస్త్రము.

కాపిశాయనము. సం. వి. అ. న. మద్యము, కల్లు.

కాపిశేయము. సం. వి. అ. పుం. పిశాచము.

కాపు. దే. వి. 1. కాయలుకాచుట; 2. బాధలు తొలఁగించిరక్షించుట.

కాపుగడ. దే. వి. రక్షణము. "ద్వి. అన్యాయములుచేసియర్థముల్ గొనక, మాన్యతఁబ్రోతువేమతికాపుగడల." రా. అ, కాం.

కాపురుషుఁడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు.

కాపేయము. ఉభ. దే. వి. కృపణత. (అప్ర.) సం. అ. న. కపిస్వభావము.

కాపోతము. సం. వి. అ. న. 1. కపోతముల సమూహము; 2. అంజనవిశేషము.

కాప్యకారము. సం. వి. అ. పుం. మనసున పాపముంచి మాటాడుట.

కాఫీ. ఆం. వి. ఒక పిత్తనము.

కామ. దే. వి. 1. తామరలోనగువానికాఁడ; "గీ. కలువకెండతాఁకినతొగకామభంగిఁ, బాఁపఁజేనిమేనెంతయుబలముతఱిఁగిస్రుక్క." హరి. పూ. ౭, ఆ.—2 గొడుగులోనగువానిదండము; "చ. గొడుగుగఁజేసెగోవులకు గోపకుమారులకుఁదానగంబుని, ట్లొడఁబడవచ్చుఁబొమ్మనఁగనొప్పెడువ్రేఁకులుఁబంజమాడ్కియై, యడరినమీఁదిమేఘతతియాకృతియైశిఖరంబుగుబ్బయైకడుబెడఁగొందహస్తమను కామతిరంబుగఁదాల్చిపొల్చుటన్." హరి. పూ. ౭, ఆ. (కనకపుకామతోమరము, పడగకామ, బంగరుకామకుంచె ఇత్యాదులెఱుంగునది.)—3. మగగుఱి; 4. చూచుకము. (చూ. మిమ్మటము.)

కామంచి. వై. వి. కత్తృణము^{2}.

కామంజిక. సం. వి. ఆ. స్త్రీ. కామంచిగడ్డి.

కామకూటము. సం. వి. అ. పుం. 1. వేశ్యాప్రణయము; 2. వేశ్యావిభ్రమము.

కామకేళి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. సురతము.

కామధేనువు. సం. వి. ఉ. స్త్రీ. కోరినవస్తువులిచ్చెడి వేల్పుటావు.

కామన. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ. అ. పుం. ము. అశోకము. విణ. 1. ఇచ్ఛగలది; 2. చక్కనిది.

కామనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇచ్ఛగలవాఁడు; 2. చక్కనివాఁడు.

కామపాలుఁడు. సం. వి. అ. పుం. హాలి, బలరాముఁడు.

కామము. సం. వి. అ. న. 1. కామ్యము; 2. రేతస్సు. పుం. ఇచ్ఛ. క్రి. విణ. అ. న. ఇచ్ఛవచ్చినట్టు.

కామయిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) కాముకుఁడు.

కామల. సం. వి. ఆ. స్త్రీ. అ. పుం. ము. కామాల. అ. పుం. ము. 1. మరుభూమి; 2. వసంతఋతువు. విణ. డు. కాముకుఁడు.

కామాంకుశము. సం. వి. అ. పుం. నఖము, గోరు.

కామాటము. వై. వి. మోటపని*. "మ. అనినన్ మంత్రులునాప్తులుందొరలుదేవాబ్రాహ్మణులున్ తాఁలుఁదే, రనయెంతేనల వద్దయాని మితకాంద్రన్ భానుపుత్రాదులన్, వినుమీచంపకపట్టి తెచ్చిదినమున్ నీయింటి కామాటపుం, బనికిం జొచ్చెదమన్నదాఁకనిదె చెంపల్ వ్రేతుమత్యుద్ధతిన్." రామా. ౮, ఆ.

కామాటి. వై. విణ. (కామాటము+ఇ.) మోటపని చేయువాఁడు.

కామాల. వై. వి. రోగవిశేషము.

కామి. సం. వి. ఇ. స్త్రీ. ఇచ్ఛ. పుం. 1. కాముకుఁడు; న్, 2. జక్కవ; 3. పావురము. విణ. కాముకుఁడు.

కామిని. సం. వి. ఈ. స్త్రీ. 1. ప్రియసంగమమునందు మిక్కిలి యాసగలయాఁడుది; 2. ఆఁడుది; 3. ఆఁడుజక్కవ; 4. ఆఁడుపావురము; 5. బదనిక.

కాముఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

కాముకము. సం. వి. అ. పుం. 1. ఇరుగుడు; 2. తినాసము. విణ. ఇచ్ఛగలది.

కాముకి. సం. వి. ఈ. స్త్రీ. సంభోగమునందిచ్ఛగల ఆఁడుది.

కాముకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఇచ్ఛగలవాఁడు.

కామ్యము. సం. వి. అ. న. అగ్నిహోత్రాది. "శ్లో. ఇష్టాపూర్తస్యకామ్యానాం త్రివర్గస్యచయోవిధిః." భాగ. ౨, స్కం.—విణ. కోరఁదగినది.

కాయ. దే. వి. 1. చెట్టునఁగాచెడుకాయ; 2. కఠినవస్తుసంస్పర్శముచేహస్తాదులయందు కాచెడుకాయ, కిణము; "ఉ. మున్నటులున్న పాణితలముల్ బలుకాయలుకాచెఁజూచితే." సం. "ఇత్యస్య దర్శయామాసకిణవంతౌకరావుభౌ." భార. విరా. ౨, ఆ.—3. నేత్రరోగవిశేషము; 4. పెసలులోనగువానిపైతోలు, శింబ, (ఇట్లు పూర్వపు కొన్ని నిఘంటువులయందు వ్రాయఁబడియున్నది.) "సీ. సెనగలుగోధుమల్ మినుములుతిలలుముద్గములు మున్నుగఁగలకాయధాన్యములు." ఉ, రా. ౮, ఆ.—5. జూదమునందలిసారెలోనగునది; 6. వీణెసొరకాయ. "సీ. వీణెలగవుసెనల్ వెడలించిచె ఱఁగులమెఱుఁగు రాఁగాయల మీఁదఁదుడిచి." హరిశ్చ. ౨, ఆ.

కాయకంటి. దే. వి. (కాయ+కన్ను.) కుబేరుఁడు.

కాయకన్ను. దే. వి. కాయకాచిన కన్ను.

కాయకము. దే. వి. జీవనము.

కాయజలము. సం. వి. అ. న. మూత్రము.

కాయజుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

కాయపెండలము. దే. వి. పెండలముదినుసు.

కాయమానము. సం. వి. అ. న. పందిరి.

కాయము. ఉభ. దే. వి. బాలెంతకిచ్చెడుమందు, సర్వ. సం. అ. పుం. 1. శరీరము; 2. సమూహము; 3. స్వభావము; 4. గుఱి. విణ. ఋషిదేవతాకము.

కాయస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక; 2. కరక.

కాయస్థుఁడు. సం. వి. అ. పుం. 1. కరణమువాఁడు; 2. పరమాత్ముఁడు.

కాయిక. సం. వి. ఆ. స్త్రీ. నానాఁటివడ్డి. "శ్లో. కాయావిరోధినీశశ్వత్పణపాదాదికాయికా." విజ్ఞా. వ్య, కాం.—విణ. శరీరసంబంధమయినది.

కాయిదా, ఖాయిదా. హిం. వి. విధి, నిర్ణయము.

కాయిలా, ఖాయిలా. హిం. విణ. ఆరోగ్యములేని.

కాయు. వై. అ. క్రి. ఎండవెన్నెలలోనగునది ప్రకాశించు. "గీ. వెల్లమడుఁగుఁగోక విచ్చినరీతిఁబాలాఱఁబోసినట్టియందమునను, బిండిచల్లినట్లుపండువెన్నెలలుకా, యంగఁదోఁడఁగెఁ జలువలమరనంత." కళా. ౮, ఆ.

కాయువు. దే. వి. అనురాగము. (చూ. కాయ్యూ.)

కాయ్యూ. దే. వి. కాయువుయొక్కరూపాంతరము. "చ. కరమనురాగముల్లమునఁగ్రమ్మఁగనమ్మృగిపుచ్ఛమూలముం, గరమున నంటుచున్ నృపతికామవికారముఁబొందివీఁకఁద, త్వరమతియైతనుందివియఁబార్థివుచిత్తమెఱింగియేలనీ, కరమునఁబుచ్ఛమూలమిటుకాయ్యూవనఁబట్టెదు మేదినీశ్వరా." మార్క. ౫, ఆ.

కార. సం. వి. ఆ. స్త్రీ. 1. చెఱ; 2. చెఱసాల; 3. దూతిక; 4. వీణాకరివె; 5. సువర్ణకారిక. అ. పుం. ము. 1. కప్పము; 2. నిశ్చయము; 3. మంచుకొండ; 4. యత్నము; 5. వధము.

కారండవము. సం. వి. అ. పుం. కన్నెలేడి.

కారంధమి. సం. వి. న్. పుం. 1. కంచుపనివాఁడు; 2. రసవాది.

కారంభ. సం. వి. ఆ. స్త్రీ. ప్రేంకణము*.

కారకము. సం. వి. అ. న. కర్త్రాదిషట్కము. విణ. చేయునది.

కారగ్గి. ద్వ. వి. (కారు+అగ్గి.) దావానలము. "ఎ, గీ. ఎగ్గతంబునఁదాను గారగ్గిఁగాలెనటె." భార. ఆశ్ర. ౨, ఆ.

కారడుగు. ద్వ. వి. (కారు+అడుగు.) 1. రెండవ కారు; 2. అల్పధాన్యము.

కారణ. సం. వి. ఆ. స్త్రీ. యాతన. అ. న. ము. 1. హేతువు; 2. కొలముట్టు; 3. వధము.

కారణికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పరీక్షకుఁడు.

కారపుఁజెక్క. వై. వి. (కారము+చెక్క.) ద్రాక్షత్వక్కు.

కారపుఁబడుగు. ద్వ. వి. (కారము+పడుగు.) గట్టి నూలిపడుగు. "కారంపుఁబడుగులుకంచెలకప్పెర." హంస. ౨, ఆ.

కారము. వై. వి. 1. షడ్రసములలోనొకటి, కటువు; (చూ. రసము.) 2. చవుడు*; "చ. అంబరము నఁబుట్టినట్టిమలపంకముకారముతోననద్దఁగా, విరిసినయట్లు." భార. శాం. 3, ఆ.—3. నూలుతడిపెడి యొకానొకద్రవద్రవ్యవిశేషము*; 4. బిడ్డలకుఁబోసెడిమందు*. "సీ. పసిఁదవాతహపెట్ట మసలెడికార్చిచ్చు కారంపుమందుగా సారగించి." చమ. ౧, ఆ.

కారయితి. సం. విణ. (ఋ. ఈ. ఋ.) చేయించువాఁడు.

కారవి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంగువమ్రాను; 2. ఓమము; 3. నల్ల జీలకఱ్ఱ; 4. సదాపి*.

కారవేల్లము. సం. వి. అ. పుం. కాఁకర*.

కారాకు. దే. వి. (కారు+ఆకు.) పండుటాకు. "క. భారమునసలిచి త్రెంపక, కారాకులుడుల్లినట్లుక ర్షములెల్లన్, దారపెడవాయవలయుట, సారకృపం దెలియఁజెప్పెశౌరియతనికిన్." భార. భీష్మ. ౧, ఆ.

కారాకూరము. దే. విణ. కలఁగినది. "కారాకూరంబులై రాక్షసులహృదయముల్ కావ్పడఁగన్." ఉ, రా. ౧, ఆ.

కారాట. దే. వి. వ్యాపనము.

కారించు. సం. స. క్రి. బాధించు. "క. వైరముగొ నిద్రైత్యుఁడుదు, ర్వారభుజారంభరోషరభసాకులుఁడై, కారింపఁదొడఁగెనమరులఁ, బోరులుతన కున్ వినోదములుగాఁగడిమిన్." లక్ష్మీ. ౨, ఆ.

కారిక. సం. వి. ఆ. స్త్రీ. 1. సూత్రాదివివరణశ్లోకము; 2. యాతన; 3. చేయుట; 4. మంగలిలోని నగువానిపని; 5. నట్టువుని పెండ్లాము.

కారికము. దే. విణ. చలువచేయనిక్రొత్తది. (వస్త్రము,) అనాహతము.

కారిజెము. వై. వి. కడుపులోనీరుతిత్తిక్రిందనుండెడు మాంసఖండవిశేషము, కాలఖండము. "గీ. పెల్చుముదుసువంటపిండితాలింపులు, సన్నగూర కారిజంబుక్రొవ్వు, పొదలుమారిషములుపాసఁగుకజ్జంబులు, నంబుజాతగంధులనువుపఱచి." రుక్మాం. 5, ఆ.

కారిత. సం. వి. ఆ. స్త్రీ. అప్పుతీసికొన్నవాఁడు తనయక్కఱకొలఁదిని తానుగా నేర్పఱచుకొన్న వడ్డి, ఒడఁబాటువడ్డి. "శ్లో. వృద్ధిస్సాకారితాయాధమర్ణేనస్వయంకృతా." విజ్ఞా. వ్య, కాం.

కారీషము. సం. వి. అ. న. కరీషములసమూహము. (కరీషము=ఏఱుపిడక.)

కారు. యు. దే. వి. 1. అడవి; "కారుచిచ్చు."— 2. ఎండకాలముచల్లెడు వరిధాన్యము; (కారువడ్లు.) — 3. ముదిమి; "కారాకు."—4. నసు; "కారుపిండె."—5. చౌడు; "వానకారుపొలంబునఁగల్గెనేని యుఁగొల్చుగావింపనేర్చునే." భార. సౌ. ౧, ఆ.—వై. 1. కాలము; "నన కారు."—2. వర్షకాలము*; "క్రొక్కారుమెఱుంగు." (చూ. కైపు.)—3. జ్యేష్ఠమాసము మొదలునాలుగేసినెలలకాలము*; "ముక్కారు."—4. నలుపు. "కారుమొగులు."

కారుకొను. ద్వ. అ. క్రి. నల్లఁబాఱు. "క. కారుకొని మేఘజాలా, కారంబునఁజాలనొప్పెఁగౌరవపసైన్యం, బారూఢవీరరసవి, స్ఫారంబైయంతఁదోఁచెఁబాండవబలముస్." భార. భీష్మ. ౨, ఆ.

కారుకొమ్మమెకము. ద్వ. వి. దుప్పి.

కారుకొత్తి. వై. వి. కాకోలి*.

కారుఖానా. హిం. వి. పనిచేయు స్థలము.
కారుకొల్లి. వై. వి. కాకోలి*.
కారుకోడి ద్వ. వి. అడవికోడి.
కారుగచ్చె. ద్వ. వి. వాగుజి*.
కారుచిచ్చు. ద్వ. వి. ఎరగలి, దావానలము.
కారుచు. దే. ప్రే. కాఁడించు. (రూ. కార్చు. "చ. కవవటు డించియేగునుకఁగా సురెఁ గొంకులఁ గార్చి." ఆము. ౬, ఆ.)
కారుజెనము. ద్వ. వి. శణపుష్పిక*.
కారుణికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కనికరము గలవాఁడు, కృపాళువు.
కారుణ్యము. సం. వి. అ. న. దయ, కనికరము.
కారునూవు. దే. వి. జర్తిలము*.
కారుపెసర. దే. వి. ముద్గపర్ణి*.
కారుపోఁక. ద్వ. వి. శైలపూగము.
కారుపోతు. దే. వి. అడవిదున్న, కాసరము.
కారుబుడమ. దే. వి. తీవ్రగంధము*.
కారుమినుము. దే. వి. మాషపర్ణి*.
కారుమునగ. ద్వ. వి. వనశిగ్రువు*.
కారువు. సం. వి. ఉ. పుం. విశ్వకర్మ. విణ. 1. శిల్పి; 2. చేయువాఁడు.
కారూరు. దే. వి. (కారు+ఊరు.) అడవిపల్లె. "వ. వల్లియలువైచికోడెలంబట్టి పెనఁచికారూళ్లజట్టి కాఱులకు వసంబుచేయుబరవసంబెసంగఁగ్రు మ్మరువారును." హరి. పూ. ౫, ఆ.
కారె. వై. వి. క్షారతృణము. "క్షారతృణంబగుకారెనా." ఆం, భా. ద్వి. వ.
కారెము. దే. వి. మళ్లకు నీళ్లెత్తెడు తాటిదోనె.
కారేలకి. ద్వ. వి. (కారు+ఏలకి.) ఏలాపర్ణి*.
కారోత్తమము. సం. వి. అ. పుం. కల్లుతేట.
కార్కరకము. సం. వి. అ. పుం. పాలనురుఁగు.
కార్కశ్యము. సం. వి. అ. న. కఱకుఁదనము.
కార్కొను. దే. అ. క్రి. 1. నల్లఁబాఱు; (కారుకొనుయొక్క రూపాంతరము.) 2. సందడించు. "కార్కొన్న కోర్కుల్." య. ౫, ఆ. (కాఱుకొనుయొక్క రూపాంతరము.)
కార్చిచ్చు. దే.వి. కారుచిచ్చుయొక్క రూపాంతరము.
కార్చు. దే. ప్రే. 1. కారుచుయొక్క రూపాంతరము. (చూ. కారుచు.) 2. కాఱుచుయొక్క రూపాంతరము. (చూ. గలఁతియ.)
కార్జము .వై. వి. కారిజముయొక్క రూపాంతరము.

కార్తస్వరము. సం. వి. అ. న. స్వర్ణము, బంగారు. (చూ. కనకము.)
కార్తాంతికుఁడు. సం. వి. అ. పుం. జ్యోస్యుఁడు.
కార్తికము. సం. వి. అ. పుం. ఒకానొక నెల.
కార్తికికము. సం. వి. అ. పుం. కార్తికము.
కార్తికేయుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి, కందుఁడు.
కార్తె. వై. వి. 1. కృత్తికానక్షత్రము; "కార్తెఁబాయసమబ్జగర్భునితారమాషములు." భార. అను. ౨, ఆ.—2. సూర్యుఁడుండునక్షత్రము*. (చిత్తకార్తె, స్వాతికార్తె. మొ.)
కార్పటికుఁడు. సం. వి. అ. పుం. 1. కోమటి; "ద్విత్రీణ్యహానిసంభ్రామ్యసకార్పటికసత్తమః." కాశీ. ౩౦. అధ్యా.—2. తీర్థముమోసికొనిపోయెడు బాటసారి.
కార్పణ్యము. సం. వి. అ. న. కృపణత్వము.
కార్పాసము. సం. వి. అ. పుం. న. ప్రత్తి. విణ. (అ. ఈ. అ.) నూలిచేత నేయఁబడినది. (చీర.)
కార్పాసి. సం. వి. ఈ. స్త్రీ. ప్రత్తిచెట్టు.
కార్మణము. సం. వి. అ. న. మూలికచేతఁజేసెడి యుచ్చాటనాదిక్రియ, చిల్లింగి. విణ. నెఱవేఱుదాఁకఁ బనిచేయునది.
కార్ముఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కర్మశీలుఁడు.
కార్ముకము. సం. వి. అ. న. విల్లు. పుం. వెదురు*. విణ. పనియందు నేర్పరి.
కార్యదర్శి. సం. విణ. (న్. ఈ. న్.) పని నిర్వహించువాఁడు.
కార్యము. సం. వి. అ. న. 1. పని; 2. హేతువు.
కార్షాపణము. సం. వి. అ. పుం, న. 1. పదియాఱు పణములయెత్తు; 2. కర్షమెత్తు వెండిటంకము.
కార్షికము. సం. వి. అ. పుం. కర్షమెత్తు వెండిటంకము.
కార్షుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) దున్నుకొని బ్రదుకువాఁడు, కాఁపువాఁడు.
కార్ష్యము. సం. వి. అ. పుం. మద్ది*.
కాఱియ. వై. వి. యాతన. "క. వేఱొకవిలుగొనివిమతుఁడు, తూఱఁగహరిమేననాటెఁదొమ్మిదియమ్ముల్, మాఱనుబదింటఁబొదివెన్, గాఱియగా మఱియుఁబఱపెగమిగొనఁదూపుల్." హరి. ఉ. ౧, ఆ.
కాఱియపడు. వై. అ. క్రి. యాతనపడు. "క. మనుజువరింపకమనుజాం, గనమనుజాళినువరించికాఱియపడునే." రా. సుం, కాం.

కాటియపెట్టు. ద్వి. స. క్రి. యాతనపఱచు. "క. పాటినవాతని వెనుకన, పాటితిసంప్రార్థనాప్ర భాషణములతోఁ, దేటిమరలియమ్మునిమిముఁ, గాటియపెట్టితిఁగదేయకటయనుచుదయన్." భార. అను. ౫, ఆ.

కాఱు. దే. అ. క్రి. 1. ప్రవించు; 2. రాలు. "ఉ. కో అలుదీటుచున్ నయనకోణములన్ దహనస్ఫులింగముల్, కాఱఁగ." హరి. పూ. ౮, ఆ.—వి. 1. అజ్ఞానము; "క. వేఱుగఁగనినం బ్రకృతికిఁ, జాఱవిడిచినట్లతనదు సుజ్ఞానమున, క్కాఱువిడిచితనకంటెను, మాఱనొకటిలేమిగాన్పు మెయికొనవలయున్." భార. అను. ౮, ఆ.—2. కఱ్ఱు; 3. నీఱుకాఱు; (చూ. ఊఁదుఁగ్రో వి.) 4. బ. అనృతవచనము; "గీ. ఇవమునూడు కొలపు కేలికల్ముస్నెందుఁ, గాఱులాడిరనినకతయెఱుంగను." అచ్చ. ౪, కాం.—5. పరుషవచనము; "క. తడవులఁబట్టియునాతో, విడువకవర్తించుఁ గానుపీసములీలేఁ, డెడయకయితఁడిట్లుండఁగఁ, గడునుడికిమదంబకొన్ని కాఱులుపలికెన్." పర. 3, ఆ.—6. వ్యర్థవచనము. "ఉ. ఆఱడిపోకయున్ ఫలములందుటయుంగనిపల్క నేరమిన్, మాఱటనోరిదానవయి మాటలుచిత్తమునందునిల్పకేఁ, గాఱులుప్రేలెదన్." భార. ఉద్యో. 3, ఆ.—విణ. సాంద్రము. "క. కాఱడవిఁబఱచుమృగముల, నూఱడకయతిగిచి." భార. ఆది. ౮, ఆ.

కాఱుకొను. దే. అ. క్రి. సందడించు. (చూ. కార్కొను.)

కాఱుచు. దే. ప్రే. కాఱఁజేయు.

కాఱొడ్డెము. దే. వి. పరుషోక్తి. "సీ. కఱకుకరుసుకాఱుకాఱొడ్డెము పరుసుపరుసనయనఁగనిష్ఠురము వెలయు." ఆం. భా. ప్ర. వాగ్వి.

కాల. సం. వి. ఆ. స్త్రీ. 1. కలిగొట్టు*; 2. నల్ల జిలకఱ్ఱ; 3. నల్ల తెగడ*; 4. నీలి*; 5. మంజిడి*. అ. పుం. ము. 1. సమయము; 2. నలుపు; 3. చావు. విణ. నల్లనిది. (కాలత్రయము — భూతభవిష్యద్వర్తమానములు. కాలపంచకము — ప్రాతస్సంగమమధ్యాహ్నపరాహ్ణసాయంకాలములు.)

కాలకంఠము. సం. వి. అ. పుం. 1. ఊరఁబిచ్చుక; 2. కాటుకపిట్ట; 3. కూకుడుగుండెంగ; 4. నెమలి; 5 వేఁగిస*.

కాలకంఠిక. సం. వి. ఆ. స్త్రీ. తీలక్ష్మి, పెద్దమ్మ.

కాలకంఠుఁడు. సం. వి. అ. పుం. 1. శివుఁడు; 2. యముఁడు.

కాలకము. సం. వి. అ. పుం. పుట్టుమచ్చ.

కాలకూటము. సం. వి. అ. పుం. విషభేదము.

కాలఖండము. సం. వి. అ. న. (చూ.) కారిజెము.

కాలజ్ఞము. సం. వి. అ. పుం. 1. కోడి; 2. కోయిల.

కాలజ్ఞుఁడు. సం. వి. అ. పుం. జ్యోస్యుఁడు.

కాలటుక. దే. వి. (కాలు+అటుక.) కుండలుంచుటకై రెండుమొనలు ఇరుప్రక్కల గోడలయందుఁబొదిగి యూఁతగాఁ గాళ్లనుంచి యడ్డముగా నమర్చిన మ్రాను.

కాలధర్మము. సం. వి. అ. పుం. మరణము, చావు.

కాలపత్రి. సం. వి. ఈ. స్త్రీ. గచ్చ*.

కాలపృష్ఠము. సం. వి. అ. న. 1. కర్ణునివిల్లు; 2. విల్లు. పుం. 1. ఒకదినుసు ఇఱ్ఱి; 2. రావులఁగుపక్షి.

కాలమేషి. సం. వి. ఈ. స్త్రీ. కారుగచ్చ*.

కాలమేషిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లతెగడ*; 2. మంజిడి*.

కాలరి. దే. వి. (కాలు+అరి.) 1. పదాతి; "కాలరిపౌఁజులనేలఁజమిరి." అచ్చ. *సుం, కాం.—2. నడచువాఁడిచ్చెడు పన్ను; 3. సమాచారమును దెలిసికొనిపోయి చెప్పువాఁడు, దూత. "వ. మనము వెసగలకాలరులవేగంబుచ్చి శల్యకేకయజరాసంధతనయదృష్టకేతు ప్రభృతులయిన భూపతులకును వారివారిబంధుమిత్రజనంబులకు నెఱింగించుటకార్యంబు." సం. "దూతాగచ్ఛంతుశీఘ్రగాః." భార. ఉద్యో. ౧, ఆ.

కాలరు. ఆం. వి. చొక్కా మెడపట్టి.

కాలశాకము. సం. వి. అ. పుం. కతివేము*.

కాలశేయము. సం. వి. అ. న. గోరసము, చల్ల.

కాలసూత్రము. సం. వి. అ. న. ఇనుపతంతులుగల నరకవిశేషము.

కాలస్కంధము. సం. వి. అ. పుం. 1. చీఁకటిమ్రాను; 2. తుమ్మికి*. 3. వేఁగిస*.

కాలస్థాలి. సం. వి. ఈ. స్త్రీ. కలిగొట్టు*.

కాలానుసార్యము. సం. వి. అ. న. 1. ఇరుగుడు*. 2. నల్ల అగలు*. 3. జాతిపువ్వు*.

కాలాయసము. సం. వి. అ. న. అయస్సు, ఇనుము.

కాలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి; 2. పార్వతీభేదము; 3. ద్రౌపది; 4. బొగ్గు; 5. నలుపు; 6. చీఁకటి; 7. ఆఁడుకాకి; 8. నూఁగారు; 9. పొగ

గుమి; 10. బంగారునందలి దోషము; 11. మద్యము; 12. క్రొత్తమబ్బు; 13. మబ్బుగుంపు; 14. వైవర్ణ్యము; 15. నెలవడ్డి; 16. జటామాంసి¶; 17. తేలుకొండి¶; 18. పొట్ల¶.

కాలిత్రోవ. దే. వి. (కాలు+త్రోవ.) ఒకఁడు నడచిపోఁదగినమార్గము, ఏకపది.

కాలినడ. దే. వి. (కాలు+నడ.) పాదచారము.

కాలిపుట్టువు. దే.వి. (కాలు+పుట్టువు.) శూద్రుఁడు.

కాలిబంటు. ద్వ. వి. (కాలు+బంటు.) పదాతి.

కాలిబోను. దే. వి. (కాలు+బోను.) మృగములకాళ్లుతగులుకొనునెడ్డియుండెడియురితో సంతనపఅచినమ్రాను. "వ. బిసయొడ్డిసంఘటించినకాలిబోనులంబడి." హరి. ౪, ఆ.

కాలియ. వై. వి. పిశాచము*. "ఉ. కాలియపట్టినట్లుకడుఁగందికృశుండయివీడి వెంద్రుకల్, తూలఁగలాంఛనధ్వజముతో లగుడంబుదగన్ ధరించి ప్రే, తాలయమెల్లఁగ్రుమ్మరుచు నాయతులన్నియుఁగొంచురాజు పెన్, మాలతనంబునొందెఁ గొఱమాలినదైవము చెయ్దినక్కటా." మార్క. ౧, ఆ.

కాలీచి. సం. వి. ఈ. స్త్రీ. న్యాయవిచారణ స్థలము.

కాలీయము. సం.వి. అ. న. నల్ల అగలు¶. విణ. కాలసంబంధి.

కాలు. దే. అ. క్రి. దగ్ధమగు. వి. 1. పాదము; 2. పాతిక; 3. మంచపుఁగోడులోనగునది. "కంగటికాలునష్మదగుకైదువు." జై. ౫, ఆ.

కాలుఁడు. సం. వి. అ. పుం. 1. యముఁడు; 2. శనైశ్చరుఁడు; 3. శివుఁడు.

కాలుకొను. దే. స. క్రి. కాలూఁదు. (ప్రే. కాలుకొలుపు. చూ. కాల్కొను.)

కాలుచే. దే. ప్రే. కాలఁజేయు, దహించు. (రూ. కాల్చు.)

కాలుదివియ. ద్వ. వి. కాగడా.

కాలుద్రవ్వు. దే. అ. క్రి. (కాలు+త్రవ్వు.) కారణములేకయ యుద్ధమునకు యత్నించు. (చూ. కాల్ద్రవ్వు.)

కాలుద్రొక్కు. దే. అ. క్రి. (కాలు+త్రొక్కు.) కదియు.

కాలుబలము. మి. వి. పదాతిసేన.

కాలుమడి. దే. వి. మూత్రము. (చూ. కాల్మడి.)

కాలుమడుచు. దే. అ. క్రి. మూత్రవిసర్జనముచేయు.

కాలుమానిసి. ద్వ. వి. పదాతి. "మొగ్గనేనుంగుఁబడుకాలుమానిసియును." భార. ద్రో. 3, ఆ.

కాలువ. దే. వి. 1. నీళ్లుపాఱుటకుఁద్రవ్వినమార్గము, కుల్య. "గీ. లోనితాతొట్టి నిండికాలువఁగఁజాఁగి." ఆము. ౬, ఆ.—2. పరంపర. "అలిగియర్జునుఁడు వాలంప కాలువలోలి నడరించుటయు." భార. భీష్మ. 3, ఆ.

కాలుష్యము. సం. వి. అ. న. కలఁక.

కాలేయకము. సం. వి. అ. న. గంధకాష్ఠవిశేషము పుం. మ్రానిపసుపు.

కాలేయము. సం. వి. అ. న. (చూ.) కారిజెము.

కాలేయులు. సం. వి. అ. పుం. బ. కాలకేయులనెడు రాక్షసులు.

కాల్కొను. దే. స. క్రి. కాలుకొనుయొక్క రూపాంతరము. "క. జనపతిపంచినదూతను, జననాథునిపంపుగాకసత్కారముగై, కొనఁగభుజింపఁగనిటఁగా, ల్కొనినిలుపఁగనుచితమానెకుమతీనాకున్." రా. కిష్కిం, కాం.

కాల్ద్రవ్వు. దే. అ. క్రి. కాలుద్రవ్వుయొక్క రూపాంతరము. "క. ముట్టినపగఱసొంపునడచుటయొప్పున్, వినుకయ్యమునకుఁగాల్ద్రవ్వఁబాటిలుదురితమెట్టివిభునకునైనన్." భార. శాం. 3, ఆ.

కాల్నడ. దే. వి. కాలినడయొక్క రూపాంతరము. "సీ. ఏమెల్లనుండనీవిట్లొంటిఁగాల్నడ నేగుచున్కికిఁగతమెద్దియొక్కొ." భార. భీష్మ. ౧, ఆ.

కాల్మడి. దే. వి. కాలుమడియొక్క రూపాంతరము. "సీ. చనిచనియొరగచ్చగఁజేసినిలుచుండికాల్మడివిడుచుఁదక్కకచెలంగి." భల్లా. 3, ఆ. "మడుపులుపసులకాల్మడిఁబ్రుచ్చె." హరి. పూ. ౫, ఆ.

కాల్మడుచు. దే. అ. క్రి. కాలుమడుచుయొక్క రూపాంతరము.

కాల్యకము. సం. వి. అ. పుం. కచోరము¶.

కాల్యము. సం. వి. అ. న. వేకువ. పుం. కచోరము¶. విణ. కాలమునందు యోగ్యమయినది.

కాల్వ. దే. వి. కాలువయొక్క రూపాంతరము.

కాల్వురు. దే. వి. బ. పదాతి.

కావచికము. సం. వి. అ. న. కవచము తొడిగినవారి సమూహము.

కావటి. సం. వి. ఈ. స్త్రీ. కావడి.

కావడి. వై. వి. నీళ్లుమొదలైనవిమోసికొనివచ్చుటకై రెండుకొనలయందును ఉట్లమర్చిన వెదురుబద్ద.

కావడించే. వై. స. క్రి. కావడియందెత్తు. "వ. నం జుడులుచేవడింబ్రావడించక కావడించిప్రొద్దు స్తమించునంతకునిజనివాసంబునకుం బఱతెంచు నప్పుడు." పాండు. 3, ఆ.

కావరము. దే. వి. క్రొవ్వు, మదము.

కావరించే. దే. అ. క్రి. క్రొవ్వు, మదించు.

కావరుఁడు. దే. విశ. దుర్మదుఁడు. "ఈకావరుఁగస్ట చిత్తునధికంబుగనమ్ముదునీవు." భార. అర. ౬, ఆ.

కావలము. దే. వి. పాపము. "ఎ, గీ. దేవపూజలఁ బొలివోనికావలంబు, బ్రాహ్మణోపాస్తిఁబొలి వోనిపాపచయము, నచ్యుతానంతగోవిందహరి మురారి, యనితలంచినయప్పుడయడఁగిపోవు." వి, పు. 3, ఆ.

కావలయు. దే. అ. క్రి. (కాన్ + వలయు.) 1. అగుట యావశ్యమగు; (ఆ పని యిప్పుడ కావలయును.) 2. అపేక్ష్యమగు; (1. నాకా సొమ్ము కావలయును. 2. ఆ యిల్లు కట్టుటకింక నూఱురూపాయలు కావలయును.) 3. అగు. (వాఁడు నీకేమికావలయును.) (ఇక్కడ ఏమి యనఁగా ఏవిధమైన బంధువు అని యర్థము.) (రూ. కావలెను.)

కావలి. దే. వి. రక్షణము. "క. వెలినుండుఁడిచ్చటి కిఁగా, వలినేనుండంగఁ జొచ్చువారుంగలరే." ఉ, హరి. ౨, ఆ.

కావలికాఁడు. దే. విశ. రక్షకుఁడు.

కావలిబొట్టు. ద్వ. వి. బిడ్డలకురక్షగానుంచెడునల్లని తిలకము. (చూ. కావిరిబొట్టు.)

కావా. దే. వి. అశ్వమండలగతి. "క. ఆవనములఁగీ రావలి, యావలితగతిన్ భ్రమించు నందంబల రెన్, గావాతిరిగెడుమారుని, మావులునానవు డునికటమండలగతులన్." భద్రా. ౪, ఆ.

కావారి. సం. వి. ఈ. స్త్రీ. మొగలాకులోనగువాని తో నేర్పఱుపఁబడిన గొడుగు.

కావి. దే. వి. ఎఱుపు. బ. కాషాయవస్త్రము.

కావించే. దే. ప్రే. కాఁజేయు.

కావిగొను. దే. అ. క్రి. (కావి+కొను.) ఎఱ్ఱనగు. "కన్నుఁగవధవళరుచుల్ కావిగొన." స్వా. ౨, ఆ

కావితాలుపు. దే. వి. సన్న్యాసి, కాషాయధారి,

కావిరి. దే. వి. నలుపు. "ఉ. నావుడురోషవహ్నివ లనంబొగరేఁగినభంగిమోమునం, గావిరిపర్వ." ఉ, హరి. ౫, ఆ. "ద్వి. కావిరిచీఁకటుల్ గవిసె లోకముల." విష్ణు. పూ. 3, ఆ.

కావిరిబొట్టు. ద్వ. వి. కావలిబొట్టు. "సీ. ఫాలభాగం బుపైఁబరఁగుకావిరిబొట్టుకాముని గెల్చినకన్ను గాఁగ." (పాఠాంతరము కావలిబొట్టు.) భాగ. ౧౦, స్కం. పూ.

కావిడాయి. దే. వి. ఎఱ్ఱని సుద్దడాయి.

కావు. దే. వి. 1. అఱచుటయేడ్చుటలోనగువానియం దగుధ్వన్యనుకరణము. "సీ. కావుకావనుటరక్క సులమూఁకనెకాని ననిచెనీయెడ సింహనాదవి హృతి." పాండు. ౧, ఆ.—2. పాఁతఱలోనగు వానిపైకప్పు; (కావుపాఁతఱ.) "వ. ఎసరుగాఁ దేటలగులేడినల్లలు గ్రుమ్మరించి లవణకణసంచ యంబునించి లావుగాఁగావుఁగప్పి." స్వా. ౪, ఆ.—3. కావలిబొట్టు. "సీ. కనుదోయిఁదిన్నఁ గాఁగాటుకతీరిచి నుదుటిపైనునుఁగావు కుదురు కొల్పి." చంద్రా. ౨, ఆ.

కావుట. దే. వి. అగుట. "ఇది సిద్ధముకావుటెఱింగి." భార. ఆది. ౧, ఆ.

కావుత. దే. ద్ర. (చూ.) కాత.

కావున. దే. ద్ర. హేతువును దెలుపునది.

కావేరి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక యేఱు; 2. పసుపు; 3. వెలయాలు.

కావేషము. గ్రా. వి. ద్వేషము, పగ.

కావ్యము. సం. వి. అ. పుం. కబ్బము. (పంచకావ్య ములు.—రఘువంశము, కుమారసంభవము, మేఘ సందేశము, మాఘము, భారవి.)

కావ్యుఁడు. సం. వి. అ. పుం. శుక్రుఁడు.

కాశము. సం. వి. అ. పుం, న. ఱెల్లు. పుం. ఒకా నొకదేశము.

కాశి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకపట్టణము; 2. శ్రమము. "అపశ్యత్కపిసైన్యంతత్ జితకాశ్య గ్రతఃస్థితమ్." ఇత్యాది. భార. అర.

కాశ్మరి. సం. వి. ఈ. స్త్రీ. గుమ్ముడు?.

కాశ్మర్యము. సం. వి. అ. పుం.——వై.——

కాశ్మీరజన్మము. సం. వి. న్. న. కుంకుమపువ్వు.

కాశ్మీరము. సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు; 2. మె ట్టతామరదుంప. పుం. ఒకానొకదేశము.

కాశ్యపి. సం. వి. ఈ. స్త్రీ. భూమి. ఇ. పుం. అనూరుఁడు.

కాషాయము. సం. వి. అ. పుం. కావిచీర.

కాష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. పదునెనిమిది ఱెప్పపాట్ల కాలము; 2. దిక్కు; 3. మేర; 4. మ్రానిపసుపు. 5. అతిశయము. అ. న. ము. కఱ్ఱ.

కాష్ఠతక్షుఁడు. సం. వి. ష్. పుం. వడ్లవాఁడు.

కాష్ఠపాటలి. సం. వి. ఇ. స్త్రీ. తెల్లకలిగొట్టు†.

కాష్ఠీల. సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటి†.

కాస. వై. వి. కాసె. "చల్లాడంబులమీఁదటన్ బిగువుకాసల్ కట్టి." అని. ౪, ఆ. (ఇది తఱచుగా ఎదంతముగానే వాడఁబడుచున్నది.)

కాసమర్దము. సం. వి. అ. పుం. కసింద†.

కాసము. సం. వి. అ. పుం. క్షవధువు, దగ్గు.

కాసర. వై. వి. ఒకానొకచెట్టు.

కాసరము. సం. వి. అ. పుం. మహిషము, ఎనుపోతు.

కాసరవడ్లు. దే. వి. బ. శాలిధాన్యవిశేషము.

కాసా. దే. వి. దాసీపుత్త్రుఁడు.

కాసారము. సం. వి. అ. పుం. సరస్సు, కొలను.

కాసించు. వై. స. క్రి. కాసెగాఁగట్టు. "ద్వి. కడుమైలపేలికగాసించి." హరిశ్చ. ౨, భా.

కాసియ. వై. వి. కాసె. "కట్టెబిగియందనకాసియ." రామా. ౬, ఆ.

కాసీఁడు. దే. వి. (కాసె+ఈఁడు.) ఱాతిపనివాఁడు, శిలాకుట్టకుఁడు. "ఎ, గీ. ఒక్కనాఁడు కాసీల కెల్లనునయముమీఱ." పర. ౫, ఆ.

కాసీసము. సం. వి. అ. న. మయిలుతుత్తము.

కాను. వై. వి. 1. దుగ్గానిలో నాలవభాగము*; దుగ్గానిలో పదియవభాగము. (అనికొందఱు.) 2. ధనము*. "గీ. తీర్థయాత్రలు సేయంగఁదివిరి వచ్చి, సానివారిండ్లకరుగంగ సమయమగుసె, యంతయునుగాక కాంచనాహ్లాదపరలు, కాంతలకునియ్యనూచేతఁగానులేదు." భల్లా. ౫, ఆ.

కాసె. యు. దే. వి. ఱాయితొలుచుపని. వై. దట్టి. (కాసియయొక్క రూపాంతరము.) "మ. జిగిమైసొంపునుదమ్మిమైమఱుఁగుడాచేఁగల్వచేకత్తియున్, సిగపూమొగ్గల తాయెతుల్ బిగువుకాసెంజెక్కనంజాలఁబో, ల్పగునుస్గేదఁగితేకువంకియునుజాయల్ మీఱఁగాఁబూవుఁదీఁ, గెగుదెందావలరాచయొంటరికడుంగేరించుచుంజిమ్మినన్." య. ౫, ఆ.

కాసెనిల్కడ. ద్వ. వి. మల్లబంధవిశేషము. "సీ. కాసెనిల్కడగళకత్తెరజోడింపు నరసింగముసరిబిత్తరముకిర్లి." ఆం, భా. ద్వి. తృ.

కాసెయులి. దే. వి. (కాసె+ఉలి.) ఱాయితొలిచెడి ఉలి, టంకము.

కాసెవోయు. దే. అ. క్రి. (కాసె+పోయు.) (వస్త్రము) గోఁచివలె వెనుకచెక్కు.

కాహళ. సం. వి. ఆ. స్త్రీ. 1. వాద్యవిశేషము; 2. ఒకానొక అప్సరస్త్రీ. అ. పుం. ము. 1. కోడి; 2. సద్దు. విశ. 1. అసభ్యము; (మాట,) 2. ఎండినది; 3. చెడ్డది; 4. పెల్లయినది. (తెనుఁగుకావ్యములందు వాద్యమను నర్థమందును తఱచుగ ఇది పుంలింగముగాఁ గానఁబడుచున్నది. "సీ. పణవమర్దళశంఖపటహకాహళవేణుభేరీధ్వనులమిన్నుపిక్కటిలఁగ." భాగ. ౧౦, స్కం. పూ. మొ.)

కాహళి. సం. వి. ఈ. స్త్రీ. 1. వాద్యవిశేషము; 2. యౌవనస్త్రీ.

కాహళిక. సం. వి. ఆ. స్త్రీ. వాద్యవిశేషము.

కాహళికుఁడు. సం. వి. అ. పుం. కాహళియూఁదువాఁడు. "క. త్రికవులకుఁజతుష్కవులకుఁ, బ్రకటంబుగనెందు నీవరాజవనుచుఁగా, తుకమునఁగాహళికునిపో, లికఁదాఁదద్బిరుదకాహళికపూరించెన్." పర. ౫, ఆ.

కాళంజి. వై. వి. తమ్మపడిగము, పతద్గ్రహము. "సీ. తమ్మిక్రొవ్విరిగిండికొమ్మయొక్కతె తాల్పఁగలుప కాళంజియొకర్తుతేర." చంద్ర.

కాళయుక్తి. సం. వి. ఇ. పుం. ఒకసంవత్సరము. (చూ. సంవత్సరము.)

కాళి. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి; 2. పార్వతీభేదము; 3. బొగ్గు.

కాళింగము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగు; 2. నేలగుమ్మడి†. డు. ఒకానొకపాము.

కాళింగి. సం. వి. ఈ. స్త్రీ. పుచ్చె†.

కాళింది. సం. వి. ఈ. స్త్రీ, ఒకానొకయేఱు, యమున.

కాళిందీభేదనుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

కాళిక. సం. వి. ఆ. స్త్రీ. (చూ.) కాలిక.

కాళియ. వై. వి. వాద్యవిశేషము, కాహళిక. "మత్త. హొఱన్, గాళియల్ బహువస్త్రభూషణ గంధముల్ హరికర్పణం, బోలిఁజేసినవారు." రుక్మాం. ౨, ఆ.

కాళియుఁడు. సం. వి. అ. పుం. సర్పవిశేషము.
కాళి. వై. వి. కాళియుయొక్క రూపాంతరము.

కి.

కి. దే. అప. షష్ఠీవిభక్తియందువచ్చెడు ప్రత్యయము. (హరికి, గిరికి, శ్రీకి, స్త్రీకి. మొ.)
కింక. దే. వి. 1. కోపము. "ఉ. పంకజనాభమాపడిన పాటులు రాజ్యముకోలుపోకయుఁ, గింకకు మూలమై." భార. ద్రో. 3, ఆ. (కినుకయొక్క రూపాంతరము.)—2. పసులను మేఁకలను చంపెడు వ్యాధివిశేషము.
కింకరుఁడు. సం. వి. అ. పుం. పరిచారకుఁడు.
కింకిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. గజ్జె; 2. చిఱుగంట.
కింకిరాతము. సం. వి. అ. పుం. 1. కోయిల; 2. చిలుక; 3. వన్నెచెట్టు. (రూ. కింకిరాటము.)
కింకిరాతుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. (రూ. కింకిరాటుఁడు.)
కింకిరి. దే. వి. 1. కోపము; "మిముదుర్వ్యాపారులం జూచి కొంకక మాకింకిరికిం జెలంగిన." ఉ, హరి. ౪, ఆ.—2. రోఁత. (చూ. కింకిరిపడు.)
కింకిరిపడు. ద్వ. అ. క్రి. 1. కోపగిల్లు; "క. అతఁడెంతరేఁగితిట్టిన, మతిఁగింకిరిపడకయపుడుమాటాడకయా, నతయగుచునప్పతివ్రత, యతనినతిశ్రేష్ఠఁగాఁగనాత్మఁదలఁచుచుఁ." మార్క. ౨, ఆ.—2. రోఁతపడు. "ద్వి. అడరుదుర్గంధంబుకణుమాత్రమైనఁ, గింకిరిపడక." హరిశ్చ. ౨, భా.
కింకిరిపాటు. ద్వ. వి. 1. కోపపడుట; "చ. మనమునసోకిలించిమఱు మాటకుఁగింకిరిపాటుతోడుగా, మునిపతియల్లనవ్వి." ఉ, హరి. 3, ఆ.—2. రోఁతపడుట. (చూ. కింకిరిపడు.)
కింగిరి. దే. విం. అల్పము.
కించిత్తు. సం. అవ్య. ఇంచుక.
కించులికము. సం. వి. అ. పుం. మహీలత, ఎఱ్ఱ.
కించులుకము. సం. వి. అ. పుం. మీఁదిగాలి.
కించే. వై. విం. అల్పుఁడు. "వ. మీరలాజ్ఞాభంగంబుగావించునక్కించునొక్కించుకంతయువిచారింపకపట్టుకొనిపోయి మత్పురోహితులముందఱంబెట్టిరండు." జై. ౪, ఆ.
కింజల్కము. సం. వి. అ. పుం కేసరము, ఆకరువు.
కింజుఁడు. సం. విం. (అ. ఆ. అ.) నిరర్థకజన్మముకలవాఁడు.
కింపచానుఁడు. సం. విం. (అ. ఆ. అ.) లోభి, పిసినిగొట్టు.
కింపాకము. సం. వి. అ. పుం. కాంజీరము. విం. మూఢుఁడు.
కింపురుషము. సం. వి. అ. పుం. భారతాదివర్షములలో నొకటి. (చూ. వర్షము.)
కింపురుషుఁడు. సం. వి. అ. పుం. అశ్వముఖమును నరశరీరమునుగల దేవయోనివిశేషము.
కింవదంతి. సం. వి. ఈ. స్త్రీ. జనులాడుకొనుమాట, నానుడి.
కింశారువు. సం. వి. ఉ. పుం. 1. బాణము; 2. వరిముల్లు; 3. రావులుఁగు.
కింశుక. సం. వి. ఆ. స్త్రీ. మానేరు. అ. పుం. ము. మోదుగు. (దీనిమొగ్గ అంగారితము.)
కింస్తుఘ్నము. సం. వి. అ. పుం. బవాదికరణములలో నొకటి. (చూ. కరణము.)
కికకిక. దే. వి. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము. "చ. ఉలకులుకమస్తకంబు చెవులుంగ్రిమితొల్వఁగఁబుట్టెఁడాఁకటఁ, నకనకమేనుసోలిభవనంబులవెంటనునెవ్వరెవ్వరేఁ, గికకికనవ్విరిస్సనుచుఁగేళ్లనుఱువ్వఁగమోరతీపుతోఁ, జకచకపాఱుతెంచునృపసత్తమయేమనివిన్నవించెదఁ." భల్లా. ౨, ఆ.
కికాకిక. దే. వి. కికకికయొక్క రూపాంతరము. "మిగులరొదగాఁగికాకికనగుచు." కళా. ౧, ఆ.
కికి. సం. వి. న్. పుం. చాషము, పాలపిట్ట.
కికీదివి. సం. వి. ఇ. పుం.——పై.——
కికురించే. దే. స. క్రి. వంచించు. "సీ. కికురించిరిచ్చిపుచ్చికొనుచోటులవారలాఁకకులోనుగా కప్పుద్రోచి." స్వా. 3, ఆ.
కికురింత. దే. వి. మోసము, వంచన.
కికురు. దే. వి.——పై.——
కికురువెట్టు. దే. స. క్రి. (కికురు+పెట్టు.) వంచించు. "గీ. దశరథకుమారనీవిడుతప్పుటడుగు, లుల్లమునసమ్మఁగాఁజాలమొండు రెండు, తప్పుటడుగులమునుజగత్రయముఁగొంటి, బలిఁగికురువెట్టియనిబుధుల్ పలికిరపుడు." రామా. 3, ఆ.
కికురువొడుచే. దే. స. క్రి. (కికురు+పొడుచు.) వంచించు. "క. పోరుదురుకికురువొడుచుచుఁ, దూఱుదురుభయంబులేక తోరపుటిరవుల్, జాఱు

దురుఘునశిలాతటి, మీఱుదు రెన్నంగరాని మెలఁకువలన్నృపా." భాగ. ౧౦, స్కం. పూ.

కిక్కస. దే. వి. క్రోవివంటితృణవిశేషము, నలము.

కిక్కురించు. దే. స. క్రి. కికురించుయొక్క రూపాంతరము. "గీ. చేతికొండయొకనిచేనిచ్చితలనున్న, కొండదొంతికుదురుకొనన మర్చి, మగుడనడుగ వాఁడునగచరుల్ నగవానిఁ, గిక్కురించిపోయివెక్కిరించు." రా. యు, కాం.

కిక్కురింత. దే. వి. కికురింతయొక్క రూపాంతరము.

కిక్కురు. దే. వి. కికురుయొక్క రూపాంతరము.

కిక్కురువెట్టు. దే. స. క్రి. కికురువెట్టుయొక్క రూపాంతరము. "నన్నిటుల్ కిక్కురువెట్టఁ జూచెదు." రసి. 3, ఆ.

కిక్కెస. దే. వి. మిక్కిలి కదియిక. "దండకము. భయభ్రాంతుఁడై పాఱునుంకించు నక్కించుఁ గంసుండ్రిలోకీనృశంసుణ్ణి యుద్ధక్రియాపద్ధతిం గిక్కెసల్ గొంతుక్రోల్నొక్కి." పా. 3, ఆ.

కిఖి. సం. వి. ఇ. స్త్రీ. చిన్ననక్క, కొంకనక్క.

కిగ్గాడి. వై. విణ. అంబేద. "సీ. తనవిడిదికిరంభన నుపవైతనితిట్టుకిగ్గాడియ నురకుఁగేలు మొగిచి." ప్రభా. ౧, ఆ. "గీ. పూనికర్ణాత్మజుఁడువృషసేనుఁడాత్మ, హయముదాఁటించినట్టివాఁగల్లయదిగొ, నాటికదియబ్బురముగానివీటిలోని, నేటికిగ్గాడిగుఱ్ఱాలుదాఁటుచుండు." కళా. ౮, ఆ.

కిచేకిచే. దే. వి. పక్షులులోనగువాని కూఁతయందగు ధ్వన్యనుకరణము. (చూ. కిచేకొట్టు.)

కిచేకొట్టు. దే. అ. క్రి కూయు. "ద్వి. కిచకిచధ్వనులతోఁగిచకొట్టుకొనుచు." రా. కిష్కిం,కాం.

కిచ్చిడి. కిచిడీ. దే. వి. నానావస్తువులుచేర్చివండిన చిత్రాన్నవిశేషము. "సీ. సద్యోఘృతంబులుచక్కెరలుక్కెరల్ పచ్చళ్లుకిచ్చళ్లుపాయసములు." ఉ, రా. ౬, ఆ.

కిటకిట. దే. వి. వీణె మొదలగువాని బిరడత్రిప్పుటయందగు ధ్వన్యనుకరణము. "సీ. శ్రుతులువిజ్జోడైనచోఁదంత్రిబిగివిరాఁ బీడించి కిటకిట బిరడత్రిప్పు." వై. ౧, ఆ.

కిటి. సం. వి. ఇ. పుం. వరాహము, పంది.

కిటికీ. దే. వి. గవాక్షము.

కిటుకు. దే. వి. 1. కపటము. "చ. కటకటమిమ్ముపంటెగుణగణ్యులపుణ్యులఁజెప్పరానిసం, కటములఁబెట్టియిట్టికొఱగాములు చేసితిఁ బెక్కు నాకునీ, కిటుకున నేమి మేలుకలిగెన్." వి, పు. ౭, ఆ.—2. మర్మము. "కామినియందిపుడేమిగాంచియీ కిటుకుగడించిపల్కెదు." కళా. ౫, ఆ.

కిట్టము. సం. వి. అ. న. మలసామాన్యము.

కిట్టికోల. దే. వి. ఇఱికించుటకుఁగా నొకతట్టు కొనలఁజేర్చికట్టిచిన్నకోలలతో నేర్పఱుపఁబడిన సాధనము.

కిట్టిమము. సం. వి. అ. న. ఉప్పునీళ్లు.

కిట్టు. దే. అ. క్రి. స. క్రి. సమీపించు. "భీమాగ్రజుం డాజిఁగిట్టినఁబట్టన్." భార. ద్రో. ౧, ఆ. "గీ. వీరుఁగిమ్మీరుఁడనుకు, రారినిశ్చలభీకరాకారుఁ గిట్టి." భార. అర. ౧, ఆ.

కిణము. సం. వి. అ. పుం. కఠినవస్తు సంస్పర్శముచే హస్తాదులయందుఁ గాచెడికాయ.

కిణిహి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరేను*; తెల్లగినియ*.

కిణ్వము. సం.వి.అ.న. 1. పాపము; 2. సురాబీజము.

కిత. దే. వి. దేవతార్పణమునకై కళ్లమున నొకదెసఁ బోసెడు మూఁడుదోసిళ్లరాశి.

కితవము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త*.

కితవుఁడు. సం. వి. అ. పుం. జూదరి. విణ. మోసకాఁడు.

కితాబు. హిం. వి. బిరుదు.

కిత్తనార. దే. వి. చాఁగనార, మోఁటుగుడ్డ.

కిత్తలి. దే. వి. నారంగజాతీయము, నాదేయి*.

కిత్తి. వై. వి. అగ్ని*. "గీ. అగ్గియనఁగిత్తనంగఁజిచ్చనఁగవెలయుఁ,జేతనాచేతనాగ్ని." ఆం,భా.ప్ర.స్వ.

కిదుకు. దే. అ. క్రి. 1. బిడ్డలునిద్రలేచునపుడాలస్యముచే నొకవిధముగామూలుగు. "సీ. మేలొక్కన్న తెఱఁగున మెల్లనఁగనువిచ్చి క్రేఁగంటఁజూచుచుఁగిదికినీల్గి." భాగ. ౧౦, స్కం. పూ.—2. బిడ్డలు తల్లిదండ్రులులోనగువారి నేదేనికావలసిపీడించునపుడొకవిధముగామూలుగు. "ద్వి. వత్తునే నునునన్నువదలకతిగిచి, యెత్తుకొమ్మనుచుఁబెల్లెసఁగుదైన్యమునఁ, గిదుకుచు." హరిశ్చ. ౧, భా.

కినియు. దే. అ. క్రి. 1. కోపించు; 2. సమీపించు. "గీ. కినిసిపాణినాళీకంబుసామపుటయును, నంతలోఁబడకదియు మోహప్రకటన, మానితన్నని చినయతిమానతుంగ, తరునెనసితో నెగ్రహణగోచరతఁదొఱఁగె." హన. ౨, ఆ.

కినుక. దే. వి. అలుక, కోపము.

కినుకకాఁడు. దే. విణ. కోపముగలవాఁడు.

కినుపు. దే. వి. కోపము. "ఎ, గీ. అనుచుఁ గ్రేఁగంటనీరసంబంకురింపఁ, గినుపుకిలికించితము నాత్మఁ గీలుకొనఁగ." కాశీ. ౪, ఆ.

కినుపడు. ద్వి. అ. క్రి. (కినుపు+పడు.) కోపపడు. (చూ. కిన్వడు.)

కిన్క. దే. వి. కినుకయొక్క రూపాంతరము.

కిన్నర్ర. సం. వి. ఆ. స్త్రీ. వీణావిశేషము, కిన్నెర.

కిన్నరుఁడు. సం. వి. అ. పుం. అశ్వముఖంబును నరశరీరమునుగల దేవయోనివిశేషము. "క. కిమనేన గృహీతేనవాకిన్నరయుగళేన ప్రయోజనమిద ముపశ్రుతమశ్వముఖద్వయమ్." కాదంబరి.— నరముఖమునశ్వశరీరమునుగల దేవయోనివిశేషమనికొందఱు. "శ్లో. బింబోష్ఠంబహుమనుతేతురంగవక్త్రశ్చుంబంతంముఖమిహకిన్నరంప్రియాయాః, శ్లిష్యంతంముహురితరోపితం నిజస్త్రీముత్తుంగస్తనభరభంగభీరుమధ్యామ్." మాఘము.

కిన్నరేశుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు, పైఁడిఱేఁడు.

కిన్నెర. వై. వి. వీణావిశేషము. "సీ. శృంగారకుసుమంబు చిన్నిచుక్కలరాజు పసిఁడికిన్నెరవీణెపలుకుదోఁడు." వై. ౧, ఆ.

కిన్వడు. ద్వి. అ. క్రి. కినుపడుయొక్క రూపాంతరము. "చ. జనకుని గన్నఁ గిన్నడుదు సభ్యులబంధులఁ గాంచినంగడుక్, గనలుదు." హరి. పూ. ౯, ఆ.

కిఫాయతు. హిం. వి. లాభము.

కిముడు. దే. విశ. అల్పము. "సీ. సైకంబుకొంచెము సన్నంబుతోడెము చిఱుకిముడసదు లేచిఱుత లేఁత, కొద్దియున్న వసంగనుగొఱలునల్పము." ఆం, భా. తృ. వి.

కిమ్మతు. హిం. వి. వెల.

కిమ్మీరము. సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము; 2. నారదబ్బ†. విశ. చిత్రవర్ణముగలది.

కిమ్మీరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక రాక్షసుఁడు.

కియ్య. దే. వి. (క్రిందు+య.) ఒక యక్షరము క్రింది యకారము.

కియ్యవడి. దే. వి. ఒకయక్షరము క్రిందియత్వము.

కిరణము. సం. వి. అ. పుం. మయూఖము, వెలుఁగు.

కిరము. సం. వి. అ. పుం. పంది.

కిరాటుఁడు. సం. వి. అ. పుం. వైశ్యుఁడు, కోమటి.

కిరాతతిక్తము. సం. వి. అ. పుం. నేలవేము†.

కిరాతము. సం. వి. అ. పుం. 1. అల్పతనువు; 2. నేలవేము†.

కిరాతి. సం. వి. ఈ. స్త్రీ. 1. కిరాతస్త్రీ; 2. పార్వతి; 3. గంగ; 4. కుంటెనకత్తె.

కిరాతుఁడు. సం. వి. అ. పుం. నెమలిపింఛము ధరించి అడవియందు తిరిగెడు బోయ.

కిరానా. హిం. వి. చిల్లరదినుసులు.

కిరాయి. హిం. వి. బాడుగ, కూలి.

కిరి. సం. వి. ఇ. పుం. వరాహము, పంది.

కిరీటము. సం. వి. అ. పుం, న. ఒకవిధమైన రాజుల తలపాగ, బొమిడికము.

కిరీటి. సం. వి. న్. పుం. 1. అర్జునుఁడు; 2. కోడి.

కిరీటిపచ్చ. వై. వి. మరకతము. "చ. మొలకమెఱుంగుకెంపు మొనముక్కులనిక్కు కిరీటిపచ్చఱా, చిలుకలకోళ్లతోఁ జికిలిచెంద్రికపన్ని యపట్టుపట్టెతోఁ, దొలఁకుపసిండివ్రాఁతతెరతో నెఱతావులమేలుకట్టుతోఁ, జలువలుచిందుముత్తియపుఁజప్పరమంచముపై మహోన్నతిక్." వసు. ౪, ఆ. "క. చెలులు ప్రసంగవశమ్మున, నలరెంగడు విజయభవనమనినక్ నవలా, తెలియవినుక్ గలయఁగనుక్, బలుమఱు బాగాకిరీటిపచ్చల టన్నక్." విజ. 3, ఆ.

కిరుదెస. వై. వి. రొండిలోనివాతరోగము. "సీ. గృధ్రసి పేరగుకిరుదెసయనఁగ." ఆం, భా. ద్వి. మ.

కిరుసు. దే. వి. ఇరుప్రక్కల వాదరగలిగి వాటమైన కత్తి. "చ. అపగతధైర్యుఁ జేసె నను నత్తటి నాశుకవాణి వేణిచొ, క్కపుఁబసకాముబల్కిరుసు కత్తియుఁ బోలెన రాళపార్శ్వమై, యుపరికృత ప్రసూనరచనోజ్జ్వలతావిభవంబుచేతదం, తపుఁ బిడికైవడిక్ మొదలు తద్దయు నింపుజనింపఁ జేయఁగక్." కళా. ౭, ఆ.

కిర్లి. దే. వి. మల్లబంధవిశేషము. (చూ. కాసెనిల్లడ.)

కిఱకిఱ. దే. వి. రథనేమిధ్వని.

కిఱుఁజెప్పు. దే. వి. కిఱ్ఱుఁజెప్పుయొక్క రూపాంతరము. "చ. గుఱుగుఱ్ఱుంచెడ సందిబిట్టొఱలునన్ఘోరారినీయంఘ్రికిం, గిఱుఁజెప్పైనవిధంబు నామనములోఁ గీలించినట్లయ్యెడుక్." వై. ౮, ఆ.

కిఱుకు. దే. వి. త్రిప్పు. "చ. కిఱుకులఁ బెట్టిపేరినడ కించితొలంగుడమన్న పట్టిక, క్కుటితియకాని దైవమనుకూలముకాదు." జై. ౬, ఆ.

కిఱుకుపాడుచూ. దే. అ. క్రి. తిరుగు. "ప. ఊఱుముల కులికిపడక కిఱుకుపాడుచుచుఁ బింఛంబులు కొంచెంబులు సేయక విప్పి దెప్పరంబుగ రొప్పుచు

నర్తనంబులు సేయు మయూరంబులును." భాగ. ౧౦, స్కం. పూ.

కిఱుదు. దే. విణ. హీనము. (కిఱుదు నేల. మొ.)

కిట్టు. దే. వి. ధ్వన్యనుకరణవిశేషము.

కిట్టుఁజెప్పు. దే. వి. (కిట్టు+చెప్పు.) కిట్టుమను చెప్పు. (ఇట్లు కిట్టు మెట్టు.)

కిలకిల. దే. వి. 1. నవ్వుటయందగుధ్వన్యనుకరణము. "చ. సకినలకూఁకలం గిలకిలన్నగుమోహనశయ్య నున్నెడన్." వసు. ౬, ఆ.—2. ధ్వన్యనుకరణవిశేషము. "సీ. పలుకుపల్కున కు నింగిలపు వేఁడిమి రాలఁ గిలకిలల్ గుల్కు చిల్కలకుఁదోడు." య. ౫, ఆ.

కిలకిలలాడు. దే. అ. క్రి. (కిలకిలలు+ఆడు.) కిలకిల ధ్వని చేయు. "సారెసారెకుఁ గిలకిలలాడుచున్ మిగులఁగేకలుకొట్టుదురు." నీలా. ౨, ఆ.

కిలకొట్టు. దే. అ. క్రి. మ్రోఁగు, చెలఁగు. "సీ. గిలకొట్టియట్టె చక్కిలిగిలియని పెట్టి కిలకొట్టినవ్విన వ్వోలయఁజేసి." చంద్రా. ౨, ఆ.

కిలాతము. దే. వి. గుట్టము. "ఉ. విన్ను న నేగుతామరలవిందు కిలాతపు నీడ లెప్పుడున్, వెన్నెలరాచరాలఁగని వెళ్లకనీళ్లమునింగియున్నవి, మ్మన్నులటంచుఁజెంచితెలుమాటికి నమ్ములనేసినాటమిన్, మిన్నక సిగ్గునంగదలి మెల్లనఁబోవుదురిండ్లపట్లకున్." య. ౨, ఆ.

కిలారము. దే. వి. పసులమంద, ఘోషము.

కిలారి. దే. వి. (కిలారము+ఇ.) గొల్లవాఁడు.

కిలారించు. దే. అ. క్రి. కిలకిలమని మ్రోఁగు.

కిలారుచు. దే. అ. క్రి. 1. కిలకిలమని మ్రోఁగు; 2. బొబ్బరించు. (రూ. కిలార్చు. బొబ్బరించుటకు.— "ఉ. సింగముగాలివెంబడిన చేరి కురంగముఁబట్టునట్లుచం, ద్రాంగదుజీవముల్ గొనికిలార్చెదబెట్టుగనిన్నుఁదీర్చెదన్." చంద్రా. ౬, ఆ.

కిలాసము. సం. వి. అ. న. సిబ్బెము. విణ. సిబ్బెము గలది.

కిలాసి. సం. విణ. (న్. ఈ. న్.) సిబ్బెముగలవాఁడు, సిధ్మలుఁడు.

కిలింజకము. సం. వి. అ. పుం. కటము, చాప.

కిలికించితము. సం. వి. అ. న. రోషాశ్రుహర్షభీత్యాదులసంకరరూపమగు స్త్రీయొక్క శృంగారచేష్టా విశేషము.

కిల్బిషము. సం. వి. అ. న. 1. పాపము; 2. తప్పు; 3. రోగము; 4. చెడ్డవిషయము.

కిల్లాకు. ద్వ. వి. (కిల్ల+ఆకు.) చీటి. "గీ. ఇది యు నూరక యుంటిఁగాకేలనీకు, మాకతల్ వినబంటు కిల్లాకు పోనఁ, దొత్తుకొడుకులువోలెఁదోడ్తోదిగంత, భూమిపతులంపుచున్నారు కామితములు." కళా. ౭, ఆ.

కివకివ. దే. వి. ధ్వన్యనుకరణవిశేషము. "సీ. చెవిగూఁటు నెలకొన్న కవపిట్టకివకివల్ మొనసి నాదబ్రహ్మమినుమడింప." చంద్రా. 3, ఆ.

కివ్వ. దే. అ. క్రి. మడియు.

కిశోరము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱపుపిల్ల; 2. తైలపర్ణి.

కిశోరుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. విణ. యౌవనావస్థకలవాఁడు.

కిష్కువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. 1. జేన; 2. ముంజేయి; 3. మూర.

కిసమస. దే. వి. వ్యర్థ. "క. గుసగుసలువోయిపలపుల, కిసమసలని తెలిసిరసికకిసలయపాణుల్, బిసకిసల కుసుమరసములు, వెస మసలక తెచ్చిశిశిరవిధిలాలసలై." విజ. 3, ఆ.

కిసరు. దే. వి. 1. అంటుసోఁకుటవలన పసిబిడ్డలకుఁ గలిగెడుదోషము; 2. కోపవికారము. "క. ఒసఁగిరగస్త్యార్ఘ్యములం, గొసరిజనుల్ వార్ధినీ రుక్రోలితిపీనిన్, పసికైమాకిమ్మనిక, న్కిసరుడుగంగావనప్పు గించెడుకరణిన్." ఆము. ర, ఆ.

కిసలము. సం. వి. అ. న. కిసలయముయొక్క రూపాంతరము.

కిసలయము. సం. వి. అ. న. పల్లవము, చిగురు.

కిసుమీసు. దే. వి. లఘుద్రాక్ష.

కిస్తీ. హిం. వి. వంతుచొప్పున చెల్లించు ద్రవ్యము, వాయిదా.

కిస్తీబంది. హిం. వి. వాయిదాల యేర్పాటు.

కిస్తుమసుపండుగ. ఆం. వి. క్రీస్తుజన్మదినోత్సవము.

కీ.

కీంచు. దే. వి. ధ్వన్యనుకరణవిశేషము. "చ. నిజాస్త్రవేదనన్ వనచరకాంత బెట్టులికి నాథునికౌఁగిలి వాసికీంచుకీఁ, చనికదుబమ్మరించుచు." భో. ౫, ఆ.

కీఁచుబిళ్ల. దే. వి. అదిమినపుడు కీఁచుకీఁచనునట్లు లోపల విల్లుపెట్టికట్టిన బటువుతలగడ.

కీఁచుబుజ్జి. దే. వి. కీఁచుబిళ్ల.

కీకటము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము; 2. ఒకానొక దేశము. విశ. 1. పిసినివాఁడు; 2. పేదవాఁడు.

కీకసము. సం. వి. అ. న. ఎముక. పుం. సులిపురుగు.

కీచకము. సం. వి. అ. పుం. గాలితాఁకున మ్రోఁగెడివెదురు. డు. ఒకానొక రాక్షసుఁడు.

కీఁచట్లాడు. దే. అ. క్రి. (కీచు + ఆటలు + ఆడు.) కలహించు.

కీటకము. సం. వి. అ. పుం. సామాన్యమగుపురుగు. విశ. కఠినము.

కీటమణి. సం. వి. ఇ. పుం. మిణుఁగుఱుఁబురుగు.

కీటు. దే. వి. గోడపెట్టునపుడు ఒకతడవయుంచెడు మట్టిపొడవు.

కీడు. వై. వి. 1. అశుభము*; "తరువోజ. మీఁదుపరికింపకున్నఁగీడ్పాటిల్లకున్నె." భార. స్త్రీ. ౨, ఆ.— 2. తప్పు*; "గీ. కృష్ణకృష్ణయనంతయేకీడు లేదు, వీరిదెసవెఱ్ఱులైపేరతారతమకుఁ, దీర్పరాని యీపెనుఁజిచ్చుఁదెచ్చుకొనిరి, కరుణసేవిప్రవర్యులఁగావవలయు." లక్ష్మీ. ౪, ఆ.—3. దోషము*; "గీ. తామ్రముమాదిగఁగలయట్టిధాతుచయము, కొలిమినిడియూఁదఁగీడెల్లఁబొలియునట్లు, ప్రాణపవననిగ్రహమునఁగ్రాఁగిపోవు, ననఘయింద్రియజనితదోషాలియెల్ల." మార్క. 3, ఆ.— 4. పాపము*. "క. అధిపాపముదానికినా, మది నెప్పుడువగతువిమలమానసయక్షీ, డుదొలంగునట్లుగాస, త్పదార్థదానములఁజేయుతాత్పర్యమునన్." భార. ఆశ్ర. ౧, ఆ.—5. అపకారము. విశ. 1. అధమము; "నీవేమిటనిమ్మహోధ్వరంబుకీడంటి." భార. అశ్వ. ౪, ఆ.—2. అశుభకరము*; "క. కీడేకురువంశమునకతనిరాక." భార. ఉద్యో. 3, ఆ. — 3. దుష్టము*. "వ. వారలతలంపులుకీడు." భార. ఉద్యో. 3, ఆ. (హల్లుపరమగుచో దీనియుత్వమునకు వికల్పముగా లోపమువచ్చును. చూ. అశుభము అను నర్థము నుదాహరణము.)

కీడుపడు. వై. అ. క్రి. తక్కువపడు. (చూ. కీడ్పడు.)

కీడుపాటు. వై. వి. తక్కువపాటు. "చ. ఇదికడుముద్దరాలుపనులెవ్వియుఁజేయఁగనేరదెంతయున్, మృదువొకకీడుపాటునకుమేకొనఁజాలదు." భార. విరా. ౧, ఆ.

కీడ్పడు. వై. అ. క్రి. కీడుపడుయొక్క రూపాంతరము. "ఉ. అస్త్రసంతాడనశక్తికీడ్పడియెఁ దథ్యము బ్రాహ్మణశక్తియెక్కుడు." భార. ఆర. ౪, ఆ.

కీడ్పాటు. వై. వి. కీడుపాటుయొక్క రూపాంతరము.

కీత. దే. విశ. తక్కువ, నికృష్టము. (కీతనేల. మొ.)

కీదృశము. సం. విశ. (అ. ఈ. అ.) ఎటువంటిది.

కీనాశుఁడు. సం. వి. అ. పుం. 1. యముఁడు; 2. రాక్షసుఁడు. విశ. 1. ఒంటినున్నచోఁ జంపెడువాఁడు; 2. దున్నెడువాఁడు; 3. పిసినివాఁడు; 4. పేదవాఁడు.

కీరము. సం. వి. అ. పుం. 1. చిలుక; 2. ఒకానొక దేశము.

కీరితి. వై. వి. యశము. "సీ. ఎవనికీరితికుభృద్ధవకుభృద్ధవబుధహాయసద్ధవస మిద్ధహాసిరుచిరము." హంస. ౧, ఆ.

కీర్ణము. సం. విశ. (అ. ఆ. అ.) 1. కప్పఁబడినది; 2. చెదరినది; 3. నొప్పింపఁబడినది.

కీర్తనము. సం. వి. అ. న. స్తుతి, పొగడిక.

కీర్తనీయము. సం. విశ. (అ. ఆ. అ.) పొగడఁదగినది.

కీర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. యశము; 2. విరివి; 3. తేట; 4. అడుసు.

కీర్తించు. సం. స. క్రి. స్తుతించు, పొగడు.

కీర్తితము. సం. విశ. (అ. ఆ. అ.) పొగడఁబడినది.

కీలక. సం. వి. అ. పుం, 1. ఒకసంవత్సరము. ము. 2. పసులఁగట్టెడుగూటము.

కీలకము. దే. వి. మర్మము.

కీలము. సం. వి. అ. పుం. 1. మేకు; 2. చిల్లకోల; 3. మంట; 4. మోఁచెయి; 5. లేశము. (ఇది కడపటి యర్థము తక్కతక్కిన యర్థములయందు ఆకారాంత స్త్రీలింగమునగును.)

కీలరి. వై. విశ. (కీలు+అరి.) కీలెఱిఁగినవాఁడు.

కీలారము. దే. వి. కిలారముయొక్క రూపాంతరము. "క. ఆరాజొకనాఁడాకీ, లారముపనిఁజూడవచ్చిలావణ్యాతను, శ్రీరుచులనొప్పిసెంహకి, ఘోరము క్రియనున్నక్రేపుఁ జూచిమదమునన్." భో. ౬, ఆ.

కీలారి. దే. వి. కిలారియొక్క రూపాంతరము. "క. కీలారితనమునకు నేఁజాలుదును." సం. "గోసం

ఖ్యాతౌభవిష్యామివిరాటస్యమహీపతేః." భార. విరా. ౧, ఆ.

కీలాలము. సం. వి. అ. న. 1. నెత్తురు; 2. నీళ్లు.

కీలి. సం. వి. న్. పుం. అగ్ని, నిప్పు.

కీలించు. సం. స. క్రి. తగుల్చు.

కీలితము. సం. విశ. (అ. ఆ. అ.) కట్టఁబడినది, బద్ధము.

కీలు. వై. వి. 1. సులభముగా ఇటునటువంగుటతిరుగుటలోనగువాని కనుకూలముగా నేర్పఱచినమఱ (లేక) సూత్రము*; "మ. ఒకమాణిక్యపుబొమ్మయొట్టివగకీలోజాళువాజాలవ, ల్లికబాగాల్కపురంపుటాకుమడుపుల్ వేతెచ్చిరాజున్నచా, యకునందియ్యనతెండు లేనగవుతోనవ్వేళనవ్యాళిక, న్యకకెంగేలనొసంగఁగైకొనియెసయ్యాటంబువాటిల్లఁగన్." విజ. ౧, ఆ.—2. మ్రానులోనగువానిపైపూసెడి యొకానొకద్రవద్రవ్యము*; (తాటిపట్టెలకుకీలుపూసిరా?)-3. మర్మము*; "క. లోకంబుననాకీటం, బాకైటభవైరియెల్లయాత్మలకునభీ, ష్టాకాంత్మయొక్కచందము, యీకీలెఱుఁగంగవలదెహృదయములోనన్." వై. ౩, ఆ.— 4. ఉపాయము*. "క. వినినృపకన్యారత్నము, తనమదిఁదలపోసిచూచిదానికినొకకీల్, గనియెసుబుద్ధిచతుర్గుణ, మనుటసతులయందునిశ్చితార్థమనంగన్." భో. ౫, ఆ. (హల్లుపరమగుచో దీనియుత్వమునకు వికల్పముగా లోపమువచ్చును. కీల్బొమ్మ. మొ.)

కీలుకాఁడు. వై. వి. సూత్రధారి. "సీ. కీలుకాఁడెడలింపఁగెడసిన బొమ్మలకైవడిఁ బటుతురంగవ్రజంబు." భార. ద్రో. ౩, ఆ.

కీలుకొను. ద్వ. అ. క్రి. 1. తగులు; "ప్రేమంబాత్మలోఁగీలుకొ." వై. ౨, ఆ.—2. నాటు. "గీ. శోకవారిధిపారంబునాకుఁబొంద, నేలవచ్చుఁజిత్తంబునఁగీలుకొనియ, సహ్యమైకర్ణమరణోపజనితమైన, పరిభవంబనుశల్యమాతురతఁజేయ." భార. కర్ణ. ౧, ఆ. (ప్రే. కీలుకొలుపు.)

కీలుగంటు. ద్వ. వి. జాఱుగాముడిచిన వెండ్రుకలముడి, ధమ్మిల్లము.

కీలుపడు. వై. అ. క్రి. తగులు. (ప్రే. కీలుపఱచు. "ఎ. గీ. యౌవనలీలావికాసహాస, హేలనాదులఁజిత్తంబుగీలుపఱచి." భాగ. ౫, స్క. ౧, ఆ.)

కీశపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరేణు!.

కీశము. సం. వి. అ. పుం. కోఁతి. విశ. దిసమొలది.

కీశవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరేణు!.

కీస. దే. అవ్య. కొంచెము. "గీ. సంధ్యవార్వనిబ్రాహ్మణుండు, కీసతక్కువశూద్రుండు కేవలంబు." కాశీ. ౫, ఆ.

కీసర. దే. వి. తిత్తిలోనగువానిలోపలిపొర. "చ. ముదుకరుమాలుఁగుడ్డ భుజమూలమునం గడితంబుమీఁదఁబ్రాఁ, తదియగు, దుప్పటంబుమొలత్రాసును గీసరయుండుఁదిత్తిస, న్నదినెలవంకనామము వినాయకునుంగరమంగళంబునన్, బోదువఁగ రత్నగుప్పుఁడు సమున్నతి నింటికిరాఁ బ్రియంబునన్." హంస. ౪, ఆ.—విశ. అల్పము. (కీసరపాలు. మొ.)

కు.

కు. ఉభ. దే. అప. షష్ఠీవిభక్తియందువచ్చెడుప్రత్యయము. (రామునకు, సోమునకు. మొ.) — సం. వి. ఉ. స్త్రీ. భూమి. (ఇది తెనుఁగున వ్యస్తముగాఁ బ్రయోగింపఁబడదు. కుతలము, కుధరము ఇత్యాదిసమస్తపదములు ప్రయోగింపఁబడును.) విశ. వృత్తియందుఁ గుత్సితశబ్దమునకువచ్చునాదేశము. (కుజనుఁడు, కుతర్కము. మొ.)

కుంక. దే. వి. బాలవిధవ, రండ.

కుంకటి. వై. వి. (కూఁకటియొక్క రూపాంతరము.) 1. జుట్టు*; 2. పిల్లజుట్టు*. విశ. ప్రధానము*. (కుంకటివేరు.)

కుంకుడు. దే. వి. ఫేనిలము!.

కుంకుడుఁబురుగు. దే. వి. ఒకానొక యెఱ్ఱపురుగు.

కుంకుమపువ్వు. మి. గ్రా. వి. (కుంకుమము+పువ్వు.) ఒకానొక అంగడిదినుసు, అగ్నిశిఖము.

కుంకుమము. సం. వి. అ. న. కుంకుమపువ్వు.

కుంకుమము. వై. వి. నుదుటఁబెట్టికొను రాగద్రవ్యవిశేషము, చెందిరము*. "మ. పురసౌధోన్నతకేతుఘట్టనలనంభోజారిపద్మాప్తులఁ, దిరవైకప్పుతలిర్పఁబద్ధవదనలో హేలాగతిన్ మిత్రుఁడం, చురవింగుంకుమపంకవింపఁగా నరుణుఁడైచూపట్టెఁగాదేనిభా, స్కరబింబంబునఁ గందుచెందునెకదా జాబిల్లియందుంబలెన్." చంద్రా. ౧, ఆ.

కుంచము. సం. వి. అ. పుం. మానవిశేషము, కుంచెము.

కుంచిక. సం. వి. ఆ. స్త్రీ. బీగముతీసెడువంకర ఇనుపకమ్మి, కుంచెకోల. "సీ. దంష్ట్రికార్గళితాహితతఫ

ణోగ్రకవాటకుంచికాయితశాతచంచుకంబు." చంద్రా. ౧, ఆ.

కుంచితము. సం. విణ. (అ. ఆ. అ.) వక్రము, వంకరైనది.

కుంచియ. వై. వి. 1. కుచ్చు; 2. చిత్రమువ్రాసెడు తూలిక; 3. చామరము*; "చ. అతులితభక్తిఁబూర్వదిశయందు ననుగ్రహయన్వధూటితోఁ, గుతుకముమీఱఁగాఁబసిఁడికుంచియవైచుచుఁగొల్వుసేయ." కళా. ౩, ఆ.—4. కుచ్చెయిడినవస్త్రము*; 5. సాలెవాఁడు పడుగుసరిచేసెడుసాధనము*. (చూ. కుంచె.)

కుంచె. వై. వి. 1. కుచ్చు; "సీ. శత్రురాజులకునచ్చరలనాకర్షించుసమరేంద్రజాలపింఛంపుఁగుంచె." పా. ౧, ఆ.—2. చిత్రమువ్రాసెడుతూలిక; 3. చామరము*; "సీ. జాలపాదమునంఘ్రిఁగీలితంబగునితొబ్జముభాతిఁగుంచెహస్తమునవ్రేల." పాండు. ౨, ఆ.—4. కుచ్చెయిడినవస్త్రము*; "ద్వి. స్థిరచిదానందవీచికఁబోలుకుంచె, మఱియొకభుజమునమూర్తలయంగ." విష్ణు. ఉ. ౫, ఆ.—5. సాలెవాఁడుపడుగుసరిచేసెడుసాధనము*. "సీ. కుంచెమగ్గపుగుంతగూటంబుపగ్గంబు పరఁటెత్రొక్కుడుపట్టెపలకదోనె." హంస. ౨, ఆ.—6. గోడకు సున్నముకొట్టెడుమట్ట*. (కుంచియయొక్కరూపాంతరము.)

కుంచెకోల. ద్వ. వి. కుంచిక.

కుంచెము. వై. వి. నాలుగుముంతలు.

కుంచె. దే. ప్రే. కుఱుంగఁజేయు. "కొంచెముగానిజాంగకముఁగుంచి." కవిక. ౨, ఆ.

కుంజము. సం. వి. అ. పుం, న. 1. పొదరిల్లు; 2. ఏనుఁగుకటుమరలు; 3. ఏనుఁగుకొమ్ము.

కుంజర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఏలుబాజి†; 2. కలిగొట్టు†. అ. పుం. ము. 1. ఏనుఁగు; 2. వెంద్రుక; 3. ఉత్తరపదమైనచో శ్రేష్ఠము.

కుంజరాశనము. సం. వి. అ. పుం. పిప్పలము, రావి†.

కుంజలము. సం. వి. అ. న. పులియఁబెట్టినకడుగునీరు.

కుంట. వై. వి. 1. కొలను; 2. పల్లము; 3. చెఱువు*; 4. భూపరిమాణవిశేషము*.

కుంటదూలము. దే. వి. కడదూలమునకునుగోడకును నడ్డముగానుంచుచిన్నదూలము. (దీనిని గుంటదూలమనియు వాడెదరు.)

కుంటముక్కు. దే. వి. మత్స్యవిశేషము.

కుంటి. దే. విణ. 1. కాలువిఱిగినవాఁడు, ఖంజుఁడు; "చ. అలుఁగులబృందియందులమ్మ గావలియుక్ విహగంబులుక్ భయా, కులగతిఁబొందిమూఁగలునుగుంటులుఁజీకులునైనయట్టులై." భార. ఆర. ౧, ఆ.—2. స్వభావమునఁగాలులేనివాఁడు, పంగువు. "ఎ, గీ. నీప్రతాపంబుతననలెనిఖిలతమము, నడఁపఁగాలేదొతానేలయరుగుదెంచుఁ, గుంటిసారథితోసల్లకుముదవైరి." కా. ౫, ఆ.

కుంటిగాము. ద్వ. వి. శనిగ్రహము.

కుంటు. దే. అ. క్రి. కాలునేలఁజక్కఁగామోపకనడచు. విణ. కాలులేనివాఁడు. "క. వింటికదానీతనయుని, కొంటెతనముపీరిమానికుటిలాలకన, క్కుంటునకునిత్తురఁటయిటు, వంటివిపోపెక్కునోళ్లవారలమాటల్." భో. ౫, ఆ.

కుంటుగించు. దే. అ. క్రి. కుంటు.

కుంటుపడు. ద్వ. అ. క్రి. 1. కుంటియగు; "క. అరయఁగనాలుఁగువిధములఁ, బరఁగుఁజతుష్పాదవృత్తిఁబరఁగినగోవుక్, దొరయుచునందొకఁడెడలిన, నరవరసద్ధర్మవర్తనముకుంటుపడుక్." భార. అను. ౪, ఆ.—2. చెడు; "మ. అపుడుద్దాలకుఁడాగ్రహించినిజభార్యంజూచినిర్భాగ్యరా, లపవిత్రంబగుపార్వణంబు నవలీలం బెంటపైవైచికుం, టుపడంజేసితిశ్రాద్ధకర్మమనికన్గొనల్ చిగుర్పంగవే, శపియించెక్ ఘనవింధ్యశైలవనిఁబాపాణత్వముంజెందఁగక్." జై. ౪, ఆ.—3. తగ్గు; "క. తొంటినడకుంటుపడినం,బంటుఁదనముకుంటుపడకపరుషధ్వనితో." రామా. ౩, ఆ. —4. తెగు. "గీ. అనుచుఁదానన్నమాటచేకొనితడయక, ఘనభుజుండుసుమిత్రనందనుఁడుజిష్ణుఁ, డరిఁగరముగుంటుపడనేయననుజాగెలుపు, గాంచిమోదించెనరతినటించుచక్రి." రాఘ. ౪, ఆ.

కుంటుపిచ్చుక. దే. విణ. కాలులేనివాఁడు, పిచ్చుకకుంటు. "సీ. తాపసనెద్దియాధారమాదివిఁబ్రాఁకుపితృవర్యులకుఁ గుంటుపిచ్చుకలకు." పాండు. ౫, ఆ.

కుంటువాఱు. దే. అ. క్రి. (కుంటు+పాఱు.) బలహీనమగు. "సీ. గుదియఁజేకొనెఁదద్దకుంటువాఱెజపుఁడుకుదిరెరక్కసుఁడుసోఁకుడుఁదనమున." అచ్చ. బాల, కాం.

కుంటెన. వై. వి. తార్చెడువాఁడు*. "సీ. కుంటెనని న్నంపెఁగోర్కిసొకఁడు." రాజ. ౨, ఆ.

కుంటెనకత్తె. వై. వి. తార్పునట్టి స్త్రీ.

కుంటెనకాఁడు. వై. వి. తార్చువాఁడు. "క. మనసిజుఁ డిద్దఱకును గుం, టెనకానితనంబుచేసెడిం గనుఁ గొనఁగన్." విక్ర. ౮, ఆ. (స్వార్థమునకాఁడు.)

కుంటెనకుచ్చెలు. వై. వి. బ. ఈడ్పులనెడు కర్ణభూషావిశేషము.

కుంటెనముడి. ద్వ. వి. తాటాకులపుస్తకము దారము నడుమనుండెడు ముడి.

కుంటెనీఁడు. వై. వి. (కుంటెన+ఈఁడు.) కుంటెనకాఁడు. "సీ. కుంటెనీలకునిచ్చికోడిగీలకునిచ్చి మిన్నకవారకామినులకిచ్చి." విక్ర. ౭, ఆ. (స్వార్థమున ఈఁడు.)

కుంఠనము. సం. వి. అ. న. మొక్కపోవుట.

కుంఠితము. సం. విణ. (అ. ఆ. అ.) మొక్కపోయినది.

కుంఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. మూఢుఁడు; 2. సోమరి.

కుండ. వై. వి. 1. మట్టిపాత్రము*; 2. మేడమీఁదికలశము*; "మ. మేడలతుదన్ దార్కొన్న బంగారుకుం, డలు మిన్నేటనుగానుపించుచునువిన్నాణంపుఁదెల్వొంగడున్, విలసిల్లన్." య. ౧, ఆ. — 3. ఇరుసుతగిలించెడుబండికంటినడిమిగుబ్బ*; "వ. మున్ను కొండొకక్రుంగినచక్రంబు కుండ మునుంగం దిగఁబడిన." భార. కర్ణ. 3, ఆ. — 4. బ. ఏనుఁగుకుంభస్థలము*. "సీ. కుండలుఁదాల్చికన్గొనల నీరొలుకఁ చేతులుసాఁపుకడయేనుఁగులనురోసి." ఆచ్చ. బాల, కాం. (వృత్తియందుపాత్రమాత్రపరము. కంచుకుండ. మొ.) (సంస్కృతమునందుఁజెప్పఁబడనియర్థము లనేకము లు తెనుఁగు గ్రంథములయందుఁ జెప్పఁబడియుండుటంజేసి దీనిని వైకృతముగానే గ్రహింపవలయును.)

కుండకీటుఁడు. సం. వి. అ. పుం. 1. చెడిపోయినబ్రాహ్మణస్త్రీకొడుకు; 2. దాసినికామించినవాఁడు; 3. చార్వాకవచనదక్షుఁడగువాఁడు.

కుండగోఁకరి. ద్వ. విణ. (కుండగోఁకు+అరి.) వంటవాఁడు, ఔదనికుఁడు. "ద్వి. కుండగోఁకరిఁజేసికునలయేశులకు,వండిపెట్టఁగఁజేసి." నళ. ౨, భా.

కుండపోఁగులు. ద్వ. వి. బ. కుండలవిశేషము. "సీ. కుండపోఁగులుచిప్ప గొడ్డండ్లు సెలగోలలూప్పారుపలువంకయుంగరములు." నీలా. 3, ఆ.

కుండమార్చు. ద్వ. స. క్రి. ఒకటినిచ్చి మఱియొకటిని బుచ్చుకొను.

కుండమార్పు. ద్వ. వి. ఒకటినిచ్చిమఱియొకటినిబుచ్చుకొనుట, వినిమయము. "చండాంశుసుతు పోల్కిఁగుండమార్పులు గాక." కా. ౫, ఆ.

కుండము. సం. వి. అ. న. 1. వంటకుండ; (ఈ యర్థమునందిది ఆకారాంత స్త్రీలింగమునగు.) 2. గుడిలోనిగుంట; 3. నిప్పులగుండము; 4. తూనికగుండు. పుం. కొండ.

కుండలము. సం. వి. అ. న. 1. పోఁగులు; 2. గుండ్రన; 3. త్రాడు.

కుండలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఉప్పి*; 2. తిప్పతీఁగ; 3. కుండలాకారనృత్యము, గొండ్లి. "ఎ, గీ. దండలాసకవిధమునుగుండలియును." భార. విరా. ౧, ఆ.—న్. పుం. 1. పాము; 2. నెమలి; 3. వరుణుఁడు. విణ. పోఁగులుగలవాఁడు.

కుండలించు. సం. స. క్రి. సున్నచుట్టు. "క. పురకాంతలకొనులకున్, సరిపడదని బ్రహ్మయాకసమునారసివే, సరిదానిఁగుండలించిన, సరణిన్ది విమట్టియచటిసాలంబలరున్." చంద్రా. ౧, ఆ.

కుండలీకరణము. సం. వి. అ. న. సున్నచుట్టుట.

కుండానుగు. ద్వ. వి. (కుండ+అనుగు.) గోరతు*.

కుండి. సం. వి. ఈ. స్త్రీ. కమండలువు, గిండి.

కుండుఁడు. సం. వి. అ. పుం. మగఁడుండఁబంకుమగనికిఁబుట్టినకొడుకు.

కుండ్రుణాచి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లబల్లి.

కుంతము. సం. వి. అ. పుం. 1. ఈఁటె; బల్లెము. (అని కొందఱు.) 2. అడవిగోదుమలు.

కుంతలము. సం. వి. అ. పుం. 1. వెండ్రుక; 2. నాఁగలి; 3. యవలు; 4. ఒకానొక దేశము.

కుంతాలము. సం. వి. అ. పుం. శ్రీతాళము*.

కుంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. పాండురాజుపెండ్లాము; 2. రేణుకయను గ్రంథద్రవ్యము; 3. గుగ్గిలపుఁజెట్టు.

కుంథనము. సం. వి. అ. న. మూలుగు.

కుంద. వై. వి. స్తంభము*.

కుందకము. దే. వి. 1. అభ్యంతరము; 2. లోపము.

కుందనము. దే. వి. అపరంజి.

కుందము. సం. వి. అ. పుం, న. మొల్ల*. పుం. 1. ఒక నిధి; 2. బండికంటి తిరుగుడు.

కుందారము. సం. వి. అ. పుం. వరాహము, పంది.

కుంది. దే. వి. తాయిలోనగువానిచే జేయఁబడిన కుదురు.

కుందికాళ్లు. దే. వి. బ. బాలక్రీడావిశేషము. (చూ. అందలము.)

కుందియన. దే. వి. కుంది. "సీ. పసిఁడికుందియనలో పలఁబట్టు పొత్తుల యొత్తున నెఱఁగికూర్చుండ నేర్చి." వి, పు. ౭, ఆ.

కుందు. దే. అ. క్రి. 1. క్రుంగు; "దిగ్గజముల్ మద మేదికుంద." భార. అర. ౪, ఆ.—2. తగ్గు; "ఎ. వెసకుందక వేగిరంపుఁబయనంబులయ్యునుబ్రజ లనేలా కుపడనీక." భార. విరా. 3, ఆ. — 3. దుఃఖించు; 4. కాలుచక్కఁగా నేలనానించక నడచు; 5. శోకించు. "గీ. బ్రహ్మచర్యమునఁదపం బులనుత్తమ, దానములనుబడయఁదలఁచునట్టి, గతు లకంటె సౌఖ్యకారిణి యగుగతిఁ, బొందెనీవు తుండుకుంద నేల." భార. ద్రో. ౨, ఆ. — వి. 1. తక్కువ; "హెచ్చుకుందాడియు." నై. ౭, ఆ.— 2. దుఃఖము; 3. శోకము.

కుందుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు.

కుందురుకి. సం. వి. ఈ. స్త్రీ. అందుగు*. (రూ. కుం దరుకి.)

కుందురువు. సం. వి. ఉ. పుం. కుందురుష్కమనెడు గంధద్రవ్యము. (రూ. కుందరువు.)

కుందుటెల్లు. దే. వి. ఇక్షురిక*.

కుందువు. సం. వి. ఉ. పుం. కుందురుష్కమను గంధ ద్రవ్యము.

కుందెన. దే. వి. 1. కుంది; 2. ఱోలగుంట. "చ. సురుచి రకామినీమణులుశోభితలీలలరత్నమండలీ, ఖచి తముకాంచనోజ్జ్వల వికస్వరరూపమునైనకుం దెనఁ, బ్రచురవిశేషధాన్యమిడిపాడుచుదంచి రికంకణధ్వనుల్, రుచిరములై జనావలికిలోలత మిక్కిలిచేయుచుండఁగన్." భల్లా. ౪, ఆ. 3. ఒకా నొక చెట్టు. (కుందియనయొక్కరూపాంతరము.)

కుందెనగిడి. దే. వి. కుందెనగుడి అను బాలక్రీడా విశేషము.

కుందెనగుడి. ద్వ. వి. బాలక్రీడావిశేషము. "సీ. చి ట్లపొట్లాకాయ సిరిసింగణావత్తి గుడుగుడు గుం చాలుకుందెనగుడి." కాశీ. 3, ఆ.

కుందెలు. దే. వి. కుందేలుయొక్క రూపాంతరము. "వంటయిల్ కుందెలుచొచ్చె." భార. ఆది. ౬, ఆ.

కుందేటికొమ్ము. దే. వి. (కుందేలు + కొమ్ము.) గడ్డెను ను, శశశృంగము. విణ. శూన్యము.

కుందేలు. దే. వి. చెవులపోతు, శశము.

కుంపటి. దే. వి. చలికాఁచుకొనుటలోనగువానికై నిప్పుకలుంచెడు పాత్రవిశేషము, హసంతి.

కుంపె. దే. వి. తాంబూలపాత్రము. (చూ. కంపె.)

కుంపెరుగు. దే. వి. (కుండ + పెరుగు.) అడుగుపెరు గు, ద్రప్సము. "ఎ, గీ. కుంపెరుగునాఁగద్రప్స మగును." అం, భా. ద్వి. వై.

కుంఫిణి. ఆం. వి. ఆంగ్లేయ ప్రభుత్వమువారు.

కుంబ. సం. వి. ఆ. స్త్రీ. యూపముచుట్టుమిక్కిలి దుర్గమముగానిడిన వెలుగు. యజ్ఞశాలకుఁజుట్టు నిడిన వెలుగు. (అని కొందఱు.)

కుంభకము. సం. వి. అ. పుం. ఊపిరి బిగఁబట్టుట.

కుంభకారుఁడు. సం. వి. అ. పుం. కులాలుఁడు, కుమ్మరి.

కుంభము. సం. వి. అ. న. గుగ్గిలపుఁజెట్టు. పుం. 1. కుండ; 2. ఏనుఁగుకుంభస్థలము; 3. ఒకరాశి.

కుంభసంభవుఁడు. సం. వి. అ. పుం. 1. అగస్త్యుఁడు; 2. ద్రోణుఁడు.

కుంభాండము. సం. వి. అ. పుం. గుమ్మడి*. డు. ఒకా నొకరాక్షసుఁడు.

కుంభాభిషేకము. సం. వి. అ. పుం. క్రొత్తగా గుడి కట్టించి అందు ప్రతిష్ఠచేసిన విగ్రహమునకు కుంభ మునం దుదకమునించి మంత్రపూతమైన ఆ యుద కముచేత చేయించెడు స్నానము.

కుంభి. సం. వి. ఈ. స్త్రీ. 1. కలిగొట్టు*; 2. పినగు మ్ముడు*; 3. తీఁగపాఁచి; 4. వంటకుండ. న్. పుం. 1. ఏనుఁగు; 2. కుమ్మరవాఁడు; 3. మొసలి.

కుంభించు. సం. స. క్రి. (ఊపిరి.) బిగఁబట్టు.

కుంభిక. సం. వి. ఆ. స్త్రీ. తీఁగపాఁచి.

కుంభిని. సం. వి. ఈ. స్త్రీ. భూమి, నేల.

కుంభీనసము. సం. వి. అ. పుం. 1. విషజ్వాలలు క్ర క్కెడు పాము; 2. పాము.

కుంభీరము. సం. వి. అ. పుం. నక్రము, మొసలి.

కుంభుఁడు. సం. వి. అ. పుం. 1. వైశికుఁడు; 2. కుం భకర్ణునికొడుకు.

కుకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఈచఁబోయిన చేయిగలవాఁడు.

కుకుందరము. సం. వి. అ. న. పిఱుఁదిమీఁదిగుంత.

కుకూలము. సం. వి. అ. న. వసినాటినగుంట. పుం. కుమ్ము. (చూ. అగ్ని.)

కుక్క. వై. వి. వేపి, శునకము. విణ. కుత్సితము*.

కుక్కగొడుగు. ద్వ. వి. పుట్టగొడుగు, ఛత్త్రాకము.

కుక్కతొళసి. వై. వి. ఫణిర్జకము*.

కుక్కపాల. ద్వ. వి. వటపత్త్రిక॰.
కుక్కబూరుగు. ద్వ. వి. బూరుగుదినుసు॰.
కుక్కముల్లు. ద్వ. వి. వ్యాధివిశేషము.
కుక్కమూతిపిందె. ద్వ. వి. కాపుడిగినప్పుడు గలిగెడు కుక్కమూతివంటి మూతిగలపిందె.
కుక్కమేడి. ద్వ. వి. కాకోదుంబరిక॰.
కుక్కవాయింట. ద్వ. వి. శ్వానబర్బర॰.
కుక్కి. దే. వి. 1. పల్లము; 2. త్రాళ్లువదలి పల్లము పడినమంచము. "ఉ. కొంబమూలినకుక్కిమీఁదనీ, యోజ ననాథుపాటుపడనోగితమైతెమదీయవల్లభా." భో. ౫. ఆ.—విశే. లోఁతు. "ద్వి. ఆకుక్కినూతిలోనారీతినున్న, యాకవిసుతఁగాంచి యద్భుతంబంది." భాగ. ౯, స్కం.
కుక్కివడు. ద్వ. అ. క్రి. (కుక్కి+పడు.) పల్లముపడు. "గీ. కుక్కివడినమిగులఁగొంగోడువోయినఁ, గుఱుచయైనమిగులఁగొంచెమైన, మలినమైననేత పలుచనైననునల్లు, లున్నులుక్కమంచ మొప్పదండ్రు." వి, పు. ౪, ఆ.
కుక్కుటము. సం. వి. అ. పుం. 1. కోడి; 2. కపటము; 3. కుక్క; 4. మిణుఁగురులు.
కుక్కుటి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుకోడి; 2. అసత్యపునడక.
కుక్కుభము. సం. వి. అ. పుం. అలజము, గంపపులుఁగు.
కుక్కురము. సం. వి. అ. న. 1. గండివనము॰; 2. మాచిపత్త్రి॰. పుం. కుక్క.
కుక్షి. సం. వి. ఇ. పుం. జఠరము, కడుపు.
కుక్షింభరి. సం. విశే. ఇ. పొట్టపోసికొనువాఁడు.
కుచందనము. సం. వి. అ. న. 1. ఎఱ్ఱగందము; 2. కుష్ఠము; 3. బుజ్జపత్త్రి.
కుచము. సం. వి. అ. పుం. స్తనము.
కుచరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పరులదోషమును చెప్పెడువాఁడు. నికృష్టపుమాటలాడువాఁడు. (అని కొందఱు.)
కుచాననము. సం. వి. అ. న. చూచుకము.
కుచ్చితము. వై. విశే. నాలి, కుత్సితము.
కుచ్చితుఁడు. వై. విశే. చెనఁటి, కుత్సితుఁడు.
కుచ్చె. వై. వి. వస్త్రభంగము, నెఱి*.
కుచ్చెతీయు. ద్వ. స. క్రి. (రత్నములను) సానఁబట్టు.
కుచ్చెల. దే. వి. 1. ఎనిమిదిగొల్తులకొలఁది; "ఉ. పాంథకోటులకు, గుచ్చెలపట్టునం దెరువుకొట్టుదురప్పరివారభామినుల్." చంద్రా. ౧, ఆ.—2. కంకులతోడి జొన్నచొప్పలోనగువానిప్రోగు.
కుచ్చెళ్లు. వై. వి. బ. (కుచ్చె+లు.) 1. ఆఁడుదానికోక కుచ్చె; వలిభము*; 2. బాలికాక్రీడావిశేషము*. (చూ. అచ్చనగండ్లు.)
కుచ్చెలిగంత. వై. వి. సన్న్యాసులులోనగువాడుధరించెడు బొంత. "ఉ. గ్రుచ్చినరత్నరాజిరుచిగుచ్ఛములుంబలువన్నెపట్టునూ, లుక్కచ్చులుఁగల్గియొప్పుతనకుచ్చలిగంతయు." పర. ౧, ఆ.
కుచ్చెలిబొంత. వై. వి.——పై.——"సీ. చెలువగుకలువమొగ్గలుజడల్ గానాఁచువాలుపైనకుచ్చలిబొంతగాఁగ." య. 3, ఆ.
కుచ్చు. వై. వి. 1. పట్టులోనగువానికుచ్చు; 2. బ. కొనచెవినుంచుకొనెడి భూషణవిశేషము*; 3. స్త్రీలు జడయందుఁజేర్చియల్లుకొనెడిభూషణవిశేషము*.
కుచ్చుమీను. వై. వి. మిక్కిలి పుచ్ఛముగలచేప, గండోలము.
కుచ్చులమెకము. వై. వి. (కుచ్చులు+మెకము.) చమరీమృగము.
కుజ. సం. వి. ఆ. స్త్రీ. 1. సీత; 2. పార్వతి. అ. పుం. .ము. చెట్టు.
కుజంభిరుఁడు. సం. వి. అ. పుం. చంపి దోఁచుకొను దొంగ.
కుజనుఁడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు.
కుజుఁడు. సం. వి. అ. పుం. 1. అంగారకుఁడు; 2. నరకాసురుఁడు.
కుటజము. సం. వి. అ. పుం. కొండమల్లె॰. (ఇది వర్షర్తువునఁ బూచును.)
కుటజుఁడు. సం. వి. అ. పుం. 1. అగస్త్యుఁడు; 2. ద్రోణుఁడు.
కుటన్నటము. సం. వి. అ. న. కయివడిముస్తె॰. పుం. దుండిగము॰.
కుటపము. సం. వి. అ. పుం. 1. ఇంటితోఁట; 2. ధాన్యమానవిశేషము. డు. ఒకానొకముని.
కుటము. సం. వి. అ. పుం, న. కుండ. పుం. 1. గుడిసె 2. చెట్టు.
కుటరము. సం. వి. అ. పుం. పెరుగుచిలికెడు కంబము, తరిగంబము.
కుటాక. దే. వి. పక్షివిశేషము.

కుటి. సం. వి. ఇ. స్త్రీ. బుడిపి. ఈ. స్త్రీ. 1. గుడిసె; 2. నీళ్లుమోసెడు పనికత్తె; 3. మురయనెడు గంధద్రవ్యము.

కుటిక. సం. వి. ఆ. స్త్రీ. గుడిసె.

కుటిల. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకయేఱు. విశే. వంకరైనది.

కుటిలిక. సం. వి. ఆ. స్త్రీ. మంగలవాఁడు వెండ్రుకలూడఁదీసెడుసాధనము, తండసము.

కుటీరము. సం. వి. అ. పుం. గుడిసె.

కుటుంబము. సం. వి. అ. పుం. పెండ్లాముబిడ్డలులోనగువారు.

కుటుంబి. సం. వి. న్. పుం. కుటుంబపోషకుఁడైనవాఁడు.

కుటుంబిని. సం. వి. ఈ. స్త్రీ. కుటుంబపోషకురాలగు స్త్రీ.

కుటుఁడు. సం. వి. అ. పుం. జాతిపనివాఁడు.

కుట్టకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఛేదించువాఁడు.

కుట్టడము. దే. వి. కుట్టుపని. "సీ. అవికకుట్టడపుఁదోరపునిగ్గుజంటీలు తనులతాద్యుతికిఁగైదండయొసఁగ." శుక. ౧, ఆ.

కుట్టనము. సం. వి. అ. న. ఛేదనము.

కుట్టని. సం. వి. ఈ. స్త్రీ. కుంటెనకత్తె.

కుట్టమితము. సం. వి. అ. న. దంతపీడనాదులచేఁ గోపభావమభినయించినను లోపల మిక్కిలి యానందముపొందునట్టి స్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము.

కుట్టాకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) కుట్టకుఁడు.

కుట్టారము. సం. వి. అ. పుం. పర్వతము, కొండ.

కుట్టారుగలు. దే. వి. బ. (కుఱుచ+ఆరుగలు.) కోద్రవవిశేషము.

కుట్టావలు. దే. వి. బ. (కుఱుచ+ఆవలు.) సర్షపవిశేషము.

కుట్టిమము. సం. వి. అ. పుం, న. జాతికట్టనపు నేల, నెలకట్టు. పుం. దానిమ్మ*.

కుట్టియ. దే. వి. గుదస్థానము.

కుట్టు. దే. స. క్రి. 1. ఆకుకుట్టు; 2. గుడ్డలుకుట్టు; 3. తేలులోనగునవికుట్టు. "గీ. మధువుఁగొననుత్సహించినమనుజుఁబట్టి, కుట్టినిర్జించుమధుకరకులమునట్లు." భార. అర. ౧, ఆ. (ఇట్లుచీమకుట్టెను. మొ.) వి. 1. కుట్టుడు; 2. పాయిలోక్రిక్కితిసియుండు బూడిదలోనగునది; 3. కొంచెపు కడుపునొప్పి.

కుట్టుకాఁడ. ద్వ. వి. చెవికుట్టుకమ్మి, కుట్టుపోఁగు.

కుట్టుడాకు. దే. వి. (కుట్టుడు+ఆకు.) పుల్లియ, విస్తర.

కుట్టుడు. దే. వి. కుట్టుట.

కుట్టుపోఁగులు. దే. వి. బ. ఉంగరమువంటి వట్టిపోఁగులు.

కుట్టుపోయు. దే. స. క్రి. కుట్టు.

కుట్టుసులు. దే. వి. (కుఱుచ+ఉసులు.) కొంచెము మిగిలియున్న ప్రాణము.

కుట్టె. దే. వి. కుట్టియయొక్క రూపాంతరము.

కుట్మలము. సం. వి. అ. న. నరకవిశేషము. పుం. అరవిరి మొగ్గ.

కుట్ర. దే. విశే. కుత్సితము. "లేఁగుట్రనునుంగవుఁగలుగుకోమలి." విజ. ౨, ఆ.

కుట్రపువాఁడు. దే. వి. కుట్టుపనిచేయువాఁడు, సౌచికుఁడు.

కుఠరము. సం. వి. అ. పుం. (చూ.) కుటరము.

కుఠారము. సం. వి. అ. పుం. స్వధితి, గొడ్డలి.

కుఠేరకము. సం. వి. అ. పుం. నల్లగగ్గెర*.

కుడతా. హిం. వి. చొక్కాయి.

కుడపము. సం. వి. అ. పుం. ధాన్యమానవిశేషము, మానిక.

కుడి. దే. వి. కుడుపు. "క. కడుపునకందియునందని, కుడి." పంచ. నా. ౪, ఆ.—విశే. అపసవ్యము. (కుడికన్ను, కుడికాలు, కుడిచేయి, కుడిప్రక్క. మొ.)

కుడితి. దే. వి. బియ్యములోనగువాని కడుగునీరు, తండులీనము.

కుడినీరు. ద్వ. వి. త్రాగఁదగినజలము. "కుడినీరుమేడలు." వసు. ౪, ఆ.

కుడిపి. వై. విశే. కురూపి. "క. గ్రక్కున వెలువడి తనచేఁ, జుక్కలగుదివో లెనున్న సురుచిరహారం, బక్కుడిపియఱుతవైచుచు." భో. ౫, ఆ.

కుడిమివాఁడు. దే. వి. పాములవాఁడు, విషవైద్యుఁడు.

కుడియడుగుపరువడి. దే. వి. మల్లబంధవిశేషము.

కుడిశము. సం. వి. అ. పుం. మత్స్యవిశేషము.

కుడుంగము. సం. వి. అ. పుం. 1. పొదరిల్లు; 2. బోదతరము*.

కుడుక. దే. వి. తక్కెడతట్ట. "గీ. అక్కపోతమున్న తక్కెడకుడుకత్రేఁ హైన." శేష. ౨, ఆ.

కుడుచు. దే. స. క్రి. 1. అనుభవించు; "క. అప్పుడ తేడటులు సెప్పఁగఁ, దప్పఁదలంచినఫలంబుతెగఁ గుడువక పోఁ, జొప్పడునె." భార. శల్య. ౧, ఆ. (దిగులుకుడిచి ఇత్యాదులయందు దిగులునుబొం దియనియర్థము.)—2. త్రాగు; (చన్ను గుడిచెను.) 3. భుజించు. "వాసవనందనుఁడు కుడువక గుడువక." భార. ఆది. ౫, ఆ.

కుడుపరి. దే. విణ. (కుడుపు+అరి.) 1. అనుభవించువాఁడు; 2. భుజించువాఁడు. "సీ. తెలిగడలినిగరువలికుడుపరిదొర పఱవుపయినిదురబెరయును టియ." అచ్చ. ఆర, కాం.

కుడుపు. దే. ప్రే. కుడుచునట్లుచేయు. వి. 1. అనుభవము; "క. ఎడపడకుండంగుడిచిన, కుడుపుప్రమాణంబుగాదుకొన్న తెఱంగున్, బడసినతెఱఁగును దెలుపని, యడికుడుపునఁబాడిగెలువ దభినవదండీ." విజ్ఞా. వ్య, కాం.—2. భోజనము. "గీ. కుల్యయందుఁద్రిరాత్రమ్ముకుడుపు దక్కి." భార. ఆను. ౨, ఆ.

కుడుము. దే. వి. భక్ష్యవిశేషము, మోదకము.

కుడ్చు. దే. స. క్రి. కుడుచుయొక్కరూపాంతరము.

కుడ్యకారుఁడు. సం. వి. అ. పుం. గోడపెట్టువాఁడు.

కుడ్యమత్స్య. సం. వి. ఆ. స్త్రీ. బల్లి.

కుడ్యము. సం. వి. అ. న. 1. గోడ; 2. పూఁత.

కుణకము. సం. వి. అ. పుం. పిల్ల. "వ. మఱియునాభరతుండునిత్యనైమిత్తికక్రియాకలాపంబునిర్వర్తించునెడనంతనంతలేచి హరిణకుణకంబుఁజూచుచుఁగించిత్స్వస్థహృదయుండై దానినాశీఃపరంపరలనభినందించుచుఁజుంబనాదులంబ్రీతిచేయుచు నతిమోహంబునం బెంచుచుండునెడ." సం. "తస్యహవావైణకుణకఉచ్చైస్తరాంతస్మిన్ కృతనిజాభిమానస్యాహరహస్తత్పోషణ పాలన ప్రీణనలాలనానుధ్యానేనాత్మనియమాస్సహయమాఃపురుషపరిచర్యాదయఏకైకశఃకతిపయేనాహర్గణేనవియుజ్యమానాః కిలసర్వఏవోదవసన్." భాగ. ౫. స్కం. ౧, ఆ.

కుణపము. సం. వి. అ. పుం. 1. పీనుఁగు; 2. దుర్గంధము.

కుణి. సం. వి. ఇ. పుం. నందివృక్షము. విణ. ఈచఁబోయిన చేయిగలవాఁడు.

కుణుంజము. సం. వి. అ. పుం. వనవాస్తుకము, చెంచలికూర.

కుతకుత. దే. వి. ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము. (తుకతుకకు మాఱురూపము.)

కుతపము. సం. వి. అ. పుం, న. 1. దినముయొక్కయెనిమిదవ భాగము; (చూ. దినము.) 2. వాద్యము; 3. మేఁకత్రుప్పటి కంబళి; 4. దర్భ.

కుతపుఁడు. సం. వి. అ. పుం. 1. తోడఁబుట్టినదాని కొడుకు; 2. సూర్యుఁడు.

కుతస్త్యము. సం. విణ. (అ. ఆ. అ.) అసభ్యము. (మాట.)

కుతిక. దే. వి. కుత్తికయొక్కరూపాంతరము. "ఉ. ఈయవివేకపుంబనులకిట్లు తొడంగితివొప్పదింతయు, న్యాయముగాలిఁబోయెడుదురాగతముల్ విని పాపబుద్ధిన, య్యోయిటువంటిముద్దుల సహోదరిముందల పట్టియీడ్చికో, కోయనికూయఁగాఁగుతికఁగోసినలోకమువారుతిట్టరే." వి పు. ౭, ఆ. (చూ. కుత్తిక.)

కుతికఁటు. దే. వి. (కుతిక+అంటు.) బంగారుతీకుతోఁబట్టెగామెడకంటియుండునట్లు చేసియుంచుకొనెడుస్త్రీభూషణవిశేషము. "సీ. బొగడలువానఁగ్రోవులు తీఁగె మెడనూలు కుతికంటు సరిపెణ గుండ్లపేరు." హంస. ౨, ఆ.

కుతినీ. దే. వి. ఒకదినుసుపట్టు. "సీ. కుతినీతలాడతళ్కుపసిండిచందువా నిలువుటద్దములుపన్నీటిగిండ్లు." రసి. ౫, ఆ.

కుతిల. దే. వి. బాధ. "సీ. వినునృపాలకయూర్ల వెంబడిదేవరగుళ్లపంచలఁజేరి కుతిలఁగుడిచి." హరి శ్చ. ౪, ఆ. (చూ. కుతిలపెట్టు.)

కుతిలపడు. ద్వ. అ. క్రి. బాధపడు. "క. మితికడచినబుణదాతలు, వెతపెట్టఁగనూరుచొరక వెలివెలిఁదిరుగున్, దతిఁగూడులేకయాఁకటఁ, గుతిలపడునతండుగువ్వకుత్తుకతోడన్." పాండు. 3, ఆ. (ప్రే. కుతిలపఱచు.)

కుతిలపాటు. ద్వ. వి. కుతిలపడుట. "సీ. ఎఱుఁగఁడుమత్తిల్లిపరఁటిపుట్టువుగ్రుక్కగొనినయప్పుడు గలకుతిలపాటు." య. ౧, ఆ.

కుతిలపెట్టు. దే. స. క్రి. బాధించు. "ఎ, గీ. అరాజకత్వ, దోషజాతమైనదురితబాహుళ్యంబు, కుతిలపెట్టభూమియతలమునకుఁ, బోవ." సం. "తతఃకాలేనపృథివీపీడ్యమానాదురాత్మభిః." భార. శాం. ౨, ఆ.

కుతుక. దే. వి. కంఠము. "సీ. చేతముమ్మొనవాలు చిలువనూడిగములు నొసలమిక్కిలికన్ను విసపుఁ

కుతుక." రాజ. 3, ఆ. (ఇట్లు ఉకారమధ్యముగాను బ్రతులయందుఁ గానఁబడుచున్నదిగాని యట్టిదయని నిర్ధారణచేయుటకుఁ దగిన ప్రయోగము దొరకినదికాదు.)

కుతుకము. సం. వి. అ. న. అనుభవింపని కోరికయందలియాస, తమి.

కుతుపము. సం. వి. అ. పుం. చేతిసిద్దె.

కుతువు. సం. వి. ఊ. స్త్రీ. సిద్దె.

కుతూహలము. సం. వి. అ. న. 1. కుతుకము; 2. నాయికకు మనోజ్ఞమైన వస్తువును చూచుటయందుఁగల లోలత్వము. విశ. ప్రశస్తము.

కుత్కీలము. సం. వి. అ. పుం. కొండ. "ఉ. వీలక కాలజిత్ప్రముఖవీరులుమున్న కుశాకుగాహతిక్, గూలిరిరక్తధారలుబుగుల్కొనలక్ష్మణుమ్రోలధాతుకుత్కీలమునాల్గువంకలనతిత్వరమాణసమీరవర్తనో, న్మీలితసంప్రఫుల్లసుమనోభరకింశుకవాటికైవడిక్." జై. ౬, ఆ. (కొన్ని నిఘంటువులయందుఁ గుకీలమనియున్నది.)

కుత్తిక. దే. వి. గొంతు, కంఠము. "ఎ, గీ. హత్తిమిత్తి చందంబునహత్తివెడఁద, కత్తిఁగుత్తికనుబిత్తానఁగత్తిరించి, సత్తిమత్తిల్లబలిచేసెసత్తినొక్కఁ, డవనిపతియిచ్చుమేలుమేలనుచుమెచ్చ." చంద్రా. ౨, ఆ.

కుత్తుక. దే. వి. కుత్తిక. (చూ. కుతుక.)

కుత్స. సం. వి. ఆ. స్త్రీ. నింద, దూఱు.

కుత్సనము. సం. వి. అ. న.——పై.——

కుత్సించు. సం. అ. క్రి. రోఁతపడు. "సీ. కుత్సింపకుండెట్టు లుత్సర్గవిణ్మూత్రలాలాద్రవశ్లేష్మజాలమునకు." కాశీ. ౪, ఆ.—స. క్రి. దూఱు.

కుత్సితము. సం. విశ. (అ. ఆ. అ.) నికృష్టము, కీడ్వడినది.

కుథము. సం. వి. అ. పుం. 1. దర్భ; 2. ఏనుఁగుమీఁదఁబఱచెడి యొజ్జకంబళి. చిత్రకంబళము. (అని కొందఱు.) (ఈ యర్థమునందాకారాంత స్త్రీలింగమును గలదు.)

కుదప. దే. వి. రొంపిదుక్కి.

కుదరము. సం. వి. అ. పుం. గుజ్జము. "శ్లో. కుదరస్స్వామ్యుపకారస్తుక్షారః పాకలోజుహూరాణః." అ, పా. ద్వి. క్ష.

కుదించు. దే. ప్రే. కుదియించు, కుదియఁజేయు. "జమదగ్నినూనుగర్వముఁగుదించి." జై. ౬, ఆ.

కుదికిలఁబడు. దే. అ. క్రి. ముఖముపైకెత్తుకొని మడ్డినేలమోవగొంతుగూర్చుండు. "ద్వి. కుదికిలఁబడితన్ను కొనగుండెలవియఁ, గదిసియన్నీలుమోఁకాళ్లఁదాటించె." రంగ.యు. (స్వార్థమునపడు.)

కుదికిలు. దే. అ. క్రి.——పై.——"వ. అచ్చోరవకువాసుదేవుండుసీసకంబునంబూఁచిన శైనేయుండుకుదికిలిగదనుడాకేలదాపించిన." ఉ, హరి. 3, ఆ.

కుదియు. దే. అ. క్రి. 1. అడఁగు; "సీ. మదినిగిర్చిన మాటమగువనీపెంపునఁ గుదిసినా నాలుకతుదికి రాదు." భార. విరా. ౨, ఆ.—2. క్రుంగు; "ఎ, గీ. కడునువ్రేఁగు, గలుగునట్టిపంటకట్టియమోపఱ్ఱు,గుదియమోచితెచ్చె." భార. అశ్వ. 3, ఆ.—3. తగ్గు; "మొదలఁబెనిచిపిదపఁగుదియింప." ఆము. ౪, ఆ.—4. మరలు, నివర్తిల్లు. "లలిఁబ్రసరించునింద్రియములంగుదియించి." మార్క. 3, ఆ.

కుదిర. వై. వి. గుజ్జము. "సీ. వెలిపట్టునిద్దంపుఁదళుకులపుట్టంబుమెలపారుపులుఁగుభంజళులకుదిర." కవిస. ౧, ఆ.

కుదిరిక. దే. వి. 1. అమరిక; 2. నిలుకడ; 3. నెమ్మది.

కుదిలిక. దే. వి. కుదులుట.

కుదుకనగోలు. దే. వి. వంచన. "ద్వి. కుదుకనగోలు కైకొనకనాధనము, వదలుముమున్నువిశ్వామిత్రుఋణము, మితితోడఁజెల్లించిమీఁదనెట్లయిన, ధృతిఁదీర్తునీబత్తెదినములలెక్క." "ద్వి. అలినిబుత్రునినంగడిఁబెట్టి, కాలకౌశికుఁడనుకష్టునకమ్మి, కూర్చినధనమెల్లఁగుదుకనగోలు, నేర్పునఁగైకొంటెనీకుసిద్ధించె." హరిశ్చ. ౨, భా.

కుదుచు. దే. ప్రే. కుదించు. "ఎ, గీ. కదిసినున్గొల్లకొనలనుగుదిచిపట్టి." య. ౨, ఆ.

కుదుప. దే. వి. 1. దుర్మాంసపిండము; 2. వంచన. "చ. అసురేశ్వరుఁడప్పుడుకాలుఁజేయిలా, వతిరథసంబునంగుదుపనక్కడనిక్కడనూడఁజూచిమైఁ, గిలుపఁగ." నిర్వ. ౭, ఆ.

కుదుపు. దే. విశ. స్వభావమునఁగాలులేనివాఁడు, పంగువు. "ఉ. దేవతలెల్లఁదక్కఁగలదీవులఁగల్ దివికేగునట్టిచోఁ, బోవఁగలేకకుంటికుదుపుంజిఱువెల్పులుదైత్యదానవుల్, సేవకులైమహీవిభునిచేనధికారనియోగవృత్తికై, జీవితమందనిల్చిరెత్యజింపఁగఁజాలకజన్మదేశముల్." కాశీ. ౫, ఆ. "గీ. కుంటికుదుపులశక్తులుకుష్ఠరోగు, లంధులును వృద్ధులునుబాలురాదిగాఁగఁ, గాశికరుగంగలేని

పిసాసులెల్ల, మోక్షమును బొందుదురుగాకదత్తు వాటి.” ఖీ. ౫, ఆ.

కుదురు. దే. అ. క్రి. 1. అనుకూలమగు; 2. స్థిరమగు; 3. స్వస్థమగు. వి. 1. అమరిక; 2. అగసాలెవానికుంపటి; “గీ. బొమ్మయను పేరియగ సాలెపూఁటచెలిని, గోరియలరిఁచుటకుఁజదల్కుదుటఁగాఁచి,నీటముంచిన మేటిపన్నియపసిండి,పూదెయనఁగ్రుంకుఁగడలిలోఁబ్రొద్దువ్రాలె.” నీలా. 3, ఆ.—3. నిలుకడ; 4. నెమ్మది; 5. కుండలోనగునవికుదిరికగానిలుచుటకేర్పఱచినపీఠము; “వ. ఉపేంద్రాయేప్రకారంబునమహార్ణవంబుడగ్గఱితరువవచ్చు. దీనికిఁజేరునుగుదురునుగవ్వంబును నేమిగావలయు.” వీర. ౩, ఆ.—6. పాదు; “చ. కలికియొకర్తురాముని జగత్త్రయమోహనరూపదివ్యమం, గళపటువిగ్రహంబుపసఁ గాంచుతనింగటేఁబూనిమేఖలా, వలయముఁగీలుకొల్పమఱవందిగజాతినయప్పుడవ్యథూ, కులమణికోమలాంగలతకుంగుదురుంబలె నొప్పెఁ జుట్టునన్.” రామా. ౪, ఆ.—7. ప్రాపు. “క. కరితురగరథసమితిఁబొం, పిరివోయెడు వాదులక్ష్మిపెంపునకెల్లన్, సరసిరుహానన నీవకు, దురుగానొనరించెదన్ గుతూహలమెసఁగన్.” భార. విరా. ౨, ఆ.

కుదురుకొను. దే. అ. క్రి. కదలకనిలుచు, నెలకొను. “కుదురుకొనెన్ గిరీంద్రములు.” విక్ర. ౨, ఆ. (ప్రే. కుదురుకొలుపు.)

కుదురుచే. దే. ప్రే. కుదురఁజేయు, కుదిరించు. (రూ. కుదుర్చు.)

కుదురుపడు. ద్వ. అ. క్రి. 1. నెలకొను; 2. స్థిరపడు. (రూ. కుదుర్పడు. “క. అనవినికిరీటికర్ణసు, తునిమస్తమురథముపైఁగుదుర్పఱచి.” జై. ౭, ఆ.) (ప్రే. కుదురుపఱచు.)

కుదురుపాటు. ద్వ. వి. కుదురుపడుట.

కుదులు. దే. అ. క్రి. అదురు, చలించు.

కుదువ. దే. వి. తాకట్టు, ఆధి.

కుదువపెట్టు. దే. స. క్రి. తాకట్టుంచు.

కుద్దాలము. సం. వి. అ. పుం. 1. త్రవ్వునట్టి యొకానొకసాధనము, గుద్దలి; 2. కాంచనము*.

కుధరము. సం. వి. అ. పుం. పర్వతము, కొండ.

కునటి. సం. వి. ఈ. స్త్రీ. మణిసిల. నేపాళదేశపు మణిసిల. (అని కొందఱు.)

కునాశకము. సం. వి. అ. పుం. తీఁటకసిందా*.

కునికిపడు. ద్వ. అ. క్రి. తూఁగిపడు.

కునికిపాటు. ద్వ. వి. తూఁగిపడుట, ప్రమీల.

కునుకు. దే. అ. క్రి. తూఁగు.

కున్న. వై. వి. కూనయొక్క రూపాంతరము. (బిడ్డకు.—“క. నిన్నింతవానిఁజేసిన, యన్నాలుగువేలములతఁడుహరిపాక్కుటియం, దున్నవెలితమ్మియీనిన, కున్నయగుటతెలిసివిడువుకోపముతండ్రీ.” లక్ష్మీ. ౫, ఆ.)

కున్నఁడు. వై. వి. బాలుఁడు.

కున్నము. సం. వి. అ. న. 1. గాజుచిప్ప; 2. పెద్దకుండ.

కుపసము. వై. వి. (కుప్పసముయొక్క రూపాంతరము.) 1. అరచట్ట; “సీ. గురుపత్నినాకొక్కకుపసంబుఁగుట్టుముచలిగాలియొడలిపైఁబొలయకుండ.” కాశీ. ౭, ఆ.— 2. నిడుచట్ట; 3. అవిక; 4. పాముయొక్కపైతోలు*. “ద్వి. కుపసంబులూడ్చినక్రూరసర్పముల,నుపమింపననువులై.” రా. యు, కాం. (చూ. కుప్పసము.)

కుపితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కోపించినవాఁడు, క్రోధనుఁడు.

కుప్రాయము. సం. విశే. (అ. ఆ. అ.) కుత్సితము.

కుప్ప. దే. వి. ధాన్యములోనగువాని రాశి.

కుప్పఁగూర. దే. వి. కుప్పవడుట. “హేమమెసఁగెఁగుప్పఁగూరలుసమగ్రకుతూహలుఁడై.” భార. అశ్వ. ౧, ఆ. “మ. సముద్యద్వేగుఁడైతోలితో, ప్పఱఁబెట్టెన్ శరజాలమున్ బిఱుఁదఁ గుప్పంగూరనాటించుచున్.” నిర్వ. ౫, ఆ.

కుప్పతిలు. దే. అ. క్రి. కుప్పవడు. “కూలినభద్రనాగములుఁగుప్పతిలంబడుతేరులున్.” జై. ౫, ఆ.

కుప్పనఁగూర. దే. వి. కుప్పవడుట. “క. అప్పుడుగురుపుత్రాద్రిం, గప్పఁగవజ్రోపమానకాండములువెసన్, గుప్పనఁగూరవఱపసరుఁ, డప్పరుసఁదనమునకోర్చియతఁడుంబెనఁగెన్.” భార. కర్ణ. ౨, ఆ. అప్పుడు సతియునుబతియును, నొప్పగసమదృష్టినుండిరుచితాసనులై, కుప్పనఁగూరలు గామరుఁ, డప్పువ్వుల కోలలేయునదనయ్యెనన్.” భో. ౭, ఆ.

కుప్పము. దే. వి. 1. గ్రామము; 2. చెంబడివారిపల్లె.

కుప్పవడు. ద్వ. అ. క్రి. (కుప్ప+పడు.)కుప్పగాఁజేరు.

కుప్పసము. వై. వి. 1. అరచట్ట; “చమురైనతోల్కుప్పసంబు.” ఆము. ౬, ఆ.—2. నిడుచట్ట; “ద్వి.

పన్ను గాముదుకకుప్పసములుతొడిగి, చెన్నార బ్రద్దలుచేతులఁబట్టి." రా. యు, కాం.—3. అవి క; "కుప్పసముల్వదల్చిరి." ఆము. ౫, ఆ.—4. పాముయొక్క పైతోలు*. "క. మంగళచరిత్ర యగుసీ, తాంగనవపవాదభీతుఁడగునాకుఁద్యజిం, పంగఁదగునేఁడుదుష్టభు, జంగముతోలిప్రాఁత కుప్పసంబూడ్చుగతిన్." జై. ౬, ఆ.

కుప్పి. దే. వి. అవాక్పుష్పి¶.

కుప్పించు. వై. అ. క్రి. ఊపిరిపట్టు*. "పయికింగుప్పించిలంఘించుచోన్." రామా. ౬, ఆ.

కుప్పిగంతుకొను. ద్వ. అ. క్రి. దుముకు. "గీ. వ్యోమకేశుజడలనుండియవ్వాహిని, కుప్పిగంతుగొని నగ్రుంగెధరణి." భో. ౭, ఆ.

కుప్పిగంతులు. ద్వ. వి. బ. బాలక్రీడావిశేషము. "సీ. కుప్పిగంతులు పిడిగుద్దులాటలు పిల్ల దీపులు గొబ్బిళ్లు గూవనాలు." వి, పు. ౭, ఆ.

కుప్పీలు. దే. వి. బ. బాలికాక్రీడావిశేషము.

కుప్పె. వై. వి. 1. మెడనిడుపుగాఁగలకాచపాత్రవిశేషము; "వ. కప్పురంపుఁగుప్పెలంగుప్పరించిన సరసమధురసంబులు." పా. ౨, ఆ.—2. గొడుగుమీఁదిగుబ్బ*; "ద్వి. పెడపెద్దపసిఁడికుప్పెలు మీఁదనొప్పఁ, బ్రవిమలంబగు వెనుబదివేలసంఖ్య, ధవళాతపత్రముల్ దనుజులుపట్ట." రా. యు, కాం.—3. ఇత్తడిలోనగువానితోఁజేసియెద్దుకొమ్ముకొనఁదగిల్చెడుఁగుబ్బ*; 4. స్త్రీశిరోభూషావిశేషము*; "ఎ, గీ. అదరబెడఁగైన నిడువాలుజడసడల్చి, కుప్పెకప్పడసవరంపుఁగొప్పుఁబెట్టి, మరియుముంగిటనిలుచుండిమొలకనగవు, లెసఁగవిటభాగ్యరేఖయాహేమరేఖ." హంస. ౧, ఆ.—5. గిండిలోనగువానిమీఁదిమూఁత*. "క. చాలఁగనమృతముబాలుఁడు, క్రోలుటకైనినిచికనకకుంభంబులపై, నీలపుఁగుప్పెలునిలిపిన, పోలిక్గఁజనుమొనలఁగప్పుపాలఁతికినొప్పెన్." లక్ష్మి. 3, ఆ.

కుప్పెంట. దే. వి. హరితమంజరి¶.

కుప్పెకోల. ద్వ. వి. బాణవిశేషము, క్షుద్రకము. "వ. సాత్యకితతేమిమన మొనసుఱుము చేయందొడంగి నద్రోణుండు మార్కొనియిరువదేనుకుప్పెకోల లనతనిచేత నేటులువడి." సం. "సాత్యకిఃపంచవింశత్యాక్షుద్రకాణాంసమార్పయత్." భార. ద్రో. 3, ఆ.

కుప్యము. సం. వి. అ. న. వెండి బంగారుఁదక్క తక్కిన లోహము.

కుబుసము. దే. వి. తలుపునకుఁ గ్రిందుమీఁదులనుంచెడు కూచము.

కుబేరకము. సం. వి. అ. పుం. నందివృక్షము.

కుబేరాక్షము. సం. వి. అ. పుం. బాలక్రీడావిశేషము. "సీ. క్రీడించునొకవేళ తోడిబాలురఁగూడియక్షీణగతిఁగుబేరాక్షకేళి." పాండు. ౪, ఆ.

కుబేరాక్షి. సం. వి. ఈ. స్త్రీ. కలిగొట్టు¶.

కుబేరుఁడు. సం. వి. అ. పుం. ధనదుఁడు, పెడిఱేఁడు.

కుబ్జ. సం. వి. ఆ. స్త్రీ. పొట్ల¶. అ. పుం. ము. 1. గజవిశేషము; 2. ఒకానొకచెట్టు. విణ. మఱుగుజ్జు.

కుబ్జిక. సం. వి. ఆ. స్త్రీ. గొజ్జఁగ¶. "కుబ్జికాభద్రతరణిర్బృహత్పత్రాతికేసరా, మహాసహా." ధన్వంతరినిఘంటువు.

కుమారము. సం. వి. అ. న. చొక్కపుబంగారు. పుం. 1. గుజ్జుపుపిల్ల; 2. చిలుక; 3. ఉలిమిరి¶.

కుమారి. సం. వి. ఈ. స్త్రీ. 1. కూఁతురు; 2. పెండ్లికానిపడుచు; 3. పార్వతి; 4. ఒకానొకయేఱు; 5. జంబూద్వీపము; 6. నల్లపిచ్చుక; 7. కలబంద¶; 8. చేమంతి¶; 9. పిన్న గోరంట. (అని కొందఱు.) 10. విరజాజి¶.

కుమారిలు. దే. అ. క్రి. కుములు. "క. మానవతియిట్లుమానని, మానక్రోధములచేఁగుమారిలిచింతా, దీనగతినుండమదిలో, నూనినప్రేమమునసంబుజోదరుఁడనియెన్." పా. ౧, ఆ.

కుమారుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు; 2. బాలుఁడు; 3. స్కందుఁడు; 4. (నాట్యోక్తియందు) యువరాజు.

కుమి. దే. వి. కునూలవిశేషము. "ఎ, గీ. తద్విశేషనామంబులుతనరుచుండుఁగొట్టెకూటుపొడకకుమిబొట్టయనఁగ." ఆం, భా. ద్వి. వై.

కుముఖము. సం. వి. అ. పుం. పంది.

కుముటు. దే. అ. క్రి. ఓకరకై కంఠబిలమున వికారమెత్తు. వి. ఓకరకై కంఠబిలమునసెత్తువికారము.

కుముద. సం. వి. ఆ. స్త్రీ. 1. గుమ్ముడు¶; 2. ఱేఁగు¶. అ. న. ము. 1. ఎఱ్ఱదామర; 2. తెల్లగలువ. పుం. 1. నిరృతిదిక్కునందలి యేనుఁగు; 2. ఒకానొక పాము.

కుముదబాంధవుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, కలువవిందు.

కుముదిక. సం. వి. ఆ. స్త్రీ. పినగుమ్ముడు౹.
కుముదిని. సం. వి. ఈ. స్త్రీ. తెల్లకలువతీఁగ.
కుముదుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక కోఁతి; 2. ఒకానొక రాక్షసుఁడు.
కుముద్వంతము. సం. విశే. (త్. ఈ. త్.) తెల్లకలువలు తఱుచుగాఁగలది. (దేశము.)
కుముద్వతి. సం. వి. ఈ. స్త్రీ. 1. తెల్లకలువతీఁగ; 2. కుశుని పెండ్లాము.
కుములు. దే. అ. క్రి. లోలోపలఁదపించు. "క. అని బుజ్జగించియొయ్యన, నెనరంటినమనముతోడనెచ్చెలిపలుకఁగ, దనలోఁగుములుచుసీమం, తిని పైనిగనిగనివెలుఁగునెలఁగనిపలికెఁగ." చంద్ర.
కుమ్మకు. హిం. వి. సహాయము, తోఁడు.
కుమ్మర. వై. వి. కుండలుచేసి యమ్మెడుజాతి. (కుమ్మరవాఁడు. కుమ్మరది.) విశే. నలుపు*. (కుమ్మరగువ్వ, కుమ్మరపొనిక. మొ.)
కుమ్మరగువ్వ. ద్వ. వి. పక్షివిశేషము, ఖంజరీటము.
కుమ్మరచెట్టు. ద్వ. వి. ఒకానొకచెట్టు.
కుమ్మరత. ద్వ. వి. కుమ్మరది.
కుమ్మరపురుగు. వై. వి. ఒకానొకపురుగు, యమకీటము.
కుమ్మరపొనిక. ద్వ. వి. కృష్ణముంజము౹.
కుమ్మరపోలికచెట్టు. ద్వ. వి. ఒకానొకచెట్టు.
కుమ్మరసారెచుక్క. ద్వ. వి. విశాఖానక్షత్రము.
కుమ్మరి. వై. వి. (కుమ్మర+ఇ.) కుమ్మరవాఁడు.
కుమ్మరించు. దే. ప్రే. కుమ్మరిలఁజేయు.
కుమ్మరింపు. దే. వి. మల్లబంధవిశేషము. "సీ. కన్నాత చాంగణ కందణంబు తిణింగి గొంతుమాఱును జేబ కుమ్మరింపు." ఉ, భా. ద్వి. క్ష.
కుమ్మరిల్లు. దే. అ. క్రి. 1. నీళ్లులోనగునవి కుండలోనగువానియందుండిపడు; 2. రాలు. "మిడిగ్రుడ్డులనిప్పులు కుమ్మరిలఁగ." హరి. పూ, ౫, ఆ.
కుమ్మి. దే. వి. కుమికి మొదటిరూపము. "సీ. మూసిముల్లడిచి కుమ్ములకొల్చు పైమెత్తు లూడ్వఁడు పస్తైనను౦డుఁగాని." పాండు. ౪, ఆ.
కుమ్ము. దే. స. క్రి. 1. నలియఁగొట్టు; 2. పొడుచు. వి. పొట్టునిప్పు, కుకూలము.
కుమ్ముసుద్ది. ద్వ. వి. సంకేతవృత్తాంతము.
కుమ్మె. దే. వి. పోటు. "క. కుమ్మెలుదాఁకినబంగరు, బొమ్మగములయొమ్మెఁగడకుఁబొమ్మను." సా. ౨, ఆ.
కుమ్మెలువోవు. దే. అ. క్రి. గాయమగు. "ఉ. కుమ్మెలువోవనొక్కి చెలిక్రోలినతేనియ కావిమోవితో." శశాం. ౪, ఆ.
కుయి. దే. వి. 1. మొఱ; "మ. దవధూమంపుఁదమంబులోఁదమరసద్రవ్యంబుపంకేజబాం, ధవభానుప్రతతుల్ హరింపఁగుయివెట్టన్వెళ్లుశూన్యోరుకూ, పవితానంబనఁజూడఁజూడఁబుడమింబాటిల్లిపైవిప్పులై, యవసంబంచుల నాడఁగానెగసెవాత్యాళిఁగరజశ్చక్రముల్." ఆము. ౨, ఆ.— 2. రక్షణము. "సీ. పసులకైకుయివోయిపరులశస్త్రములచేననిలోనసమసినయట్టివారు." రుక్మాం. ౨, ఆ. (కుయ్యియొక్కరూపాంతరము.)
కుయ్యి. దే. వి. 1. మొఱ; "కుయ్యిడశక్తిలేదుదరగోళములోపలనున్నవాఁడ." భాగ. ౧, స్కం. — 2. రక్షణము.
కురఁగమము. సం. వి. అ. పుం. హరిణము, జింక.
కురంగము. సం. వి. అ. పుం. 1. జింక; 2. కోఁతి.
కురంటక. సం. వి. ఆ. స్త్రీ. తుమ్మి౹. అ. పుం. ము. 1. పచ్చగోరంట౹; 2. పచ్చచేమంతి౹. పచ్చపువ్వులములుగోరంట; పచ్చపువ్వుల పెద్దగోరంట. (అని కొందఱు.)
కురండము. సం. వి. అ. పుం. అండవృద్ధి, బుడ్డ.
కురపము. సం. వి. అ. పుం. గుజ్జముఁదోమెడు గొలపము.
కురము. దే. వి. పశువులకుఁ గలిగెడు శీతరోగము.
కురరము. సం. వి. అ. పుం. ఉత్క్రోశము, లకుముకిపిట్ట. గోరువంక. (అని కొందఱు.) పెన్నడపులుఁగు. (అని కొందఱు.)
కురరి. సం. వి. ఈ. స్త్రీ. 1. గొఱ్ఱె; 2. ఆఁడులకుముకి.
కురవకము. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱగోరంట౹; దీనికి దోహదక్రియ ఆలింగనము. 2. ఎఱ్ఱచేమంతి౹. ఎఱ్ఱపువ్వుల పెద్దగోరంట; ఎఱ్ఱపువ్వులములుగోరంట. (అని కొందఱు.)
కురాళము. దే. వి. చప్పరము. "మ. గుజ్జరి నిద్రాతగటీ కురాళములలో సంపెంగ పూఁబాన్పులఁగ." చంద్ర.
కురాసాని. దే. వి. ఒకానొకదేశము.
కురిచీ. దే. వి. కూర్చుండునట్టి యున్న తపీఠము. "వట్టివేళ్లసురఁటీలు మేలైనఁడికురిచీలు." రసి. ౧, ఆ.
కురిడీ. దే. వి. లోపలి నీరింకినకొబ్బెర.

కురిమిడి. దే. వి. మడిచుట్టువేసినకట్ట, గనిమ.
కురియు. దే. స. క్రి. వర్షించు. అం, ప్రే. కురియించు. "ఎ, గీ. అసురకామినీనేత్రతోయములుకురిసి, యంబుదద్యుతిఁద్రిదశసస్యంబుఁబ్రోచు. నెవ్వఁడవ్విష్ణుఁడు." హరి. పూ. ౪, ఆ.
కురుంబము. సం. వి. అ. పుం. సమూహము, గుంపు.
కురుఁజు. దే. వి. 1. దూలనుమీఁదిగుజ్జు; 2. మంచె. "ఉ. అప్పుడవారుదీర్పరులనందులకుఙ్సమకూర్పజాళువా, యొప్పులకుప్పలై మెఱయుచుండెడు మేరువులుం గురుంజులుం, జప్పరముల్ వితానములు సర్వమునాయితపెట్టి." విజ. ౨, ఆ.
కురుజీ. దే. వి. చిన్నకంట్లము.
కురుజు. దే. వి. 1. జున్ను; "ఎ, గీ. కురుజుతేనియకాదిదికుసుమరసము." శశాం. 3, ఆ.—2. శ్యేనవిశేషము; 3. బాణపుసంచువగ. "వ. కురుజులుకుండబిఱుసులుసంపెంగపూలబిఱుసులు." హంస. 3, ఆ.—4. ఈఁకలురాల్చినపక్షి.
కురుప. దే. వి. గొఱ్ఱెత్రుప్పటకంబళి నేయు గొల్ల.
కురుపగొఱ్ఱె. ద్వి. వి. దేహమునందు నిడుపుబొచ్చు గలగొఱ్ఱె.
కురుమ. దే. వి. గొఱ్ఱెత్రుప్పట్ల కంబళి నేయు గొల్ల జాతి. (కురుమవాఁడు.)
కురుబిస్తము. సం. వి. అ. పుం. బంగారమ్మయొక్క పలము. (రూ. కురువిస్తము.)
కురులు. వై. వి. 1. ముంగురులు. "సీ. ప్రస్వేదముసఁదోఁగిఫాలంబుతోనంటి యుఙ్గలినీకురు లొప్పగందె." భార. విరా. ౨, ఆ. "కూఁకటి వేణితోఁ గురులుఁకూడకమున్న." కళా. ౧, ఆ.—2. వెంట్రుక*. "సీ. కొప్పు మెల్లనవిచ్చికురులుచిక్కొడలించితలయంటె నేర్పుతోఁబోలఁతియొకతె." య. ౪, ఆ.
కురువ. దే. వి. కొండమీఁది కాలిత్రోవ.
కురువిందము. సం. వి. అ. పుం. 1. మాణిక్యవిశేషము. (ఇది కాలపురమునందు పుట్టినది, పసుపుదారు కలది, మధ్యమజాతిరత్నము.) (చూ. మాణిక్యము.) 2. అద్దము; 3. ఇంగిలీకము; 4. నిడుముస్తె; 5. వ్రీహివిశేషము.
కురువు. సం. వి. ఉ. న. ఒక వర్షము. (చూ. వర్షము.) పుం. 1. ఒకానొకరాజు; 2. ఒకానొకదేశము; 3. అన్నము.
కురువేరు. ద్వి. వి. (కురులు+వేరు.) ఒకానొకవేరు, హ్రీబేరము.
కురుళము. సం. వి. అ. పుం. ముంగురులు. "తేలలా పేభ్రమరకాః కురుళాభ్రమరాలకాః." వైజయంతీనిఘంటువు.
కుర్కురము. సం. వి. అ. న. గండివనము*. పుం. కుక్క.
కుర్దనము. సం. వి. అ. న. క్రీడ. (రూ. కూర్దనము.)
కుర్పరము. సం. వి. అ. పుం. కూర్పరము, మోఁచెయి.
కుర్వాణుఁడు. సం. వి. అ. పుం. పనివాఁడు. విణ. చేయువాఁడు.
కుఱఁగలి. దే. వి. సమీపము. "చ. తఱుచుగభానుసందను నిధానమునందు నభీష్టవస్తువుల్, గుఱుతులు మీఱఁగొంచరుగు కోవిదకోటుల సమ్మదాశ్రువుల్, వఱదలువాఱుఁబ్రస్తు తరనంబులు మిన్నులు రాయుచుండున, కుఱఁగటశోకజాశ్రువులఁ గోయను నేడ్పులు నుప్పతిల్లెడుఙ్." జై. ౧, ఆ.
కుఱకుఱ. దే. విణ. అల్పము. "క. ఎఱసంజనెఱసివిరిసెం, జిఱుచీఁకటులెగసి గగనసీమఙ్ బలసెఙ్, గుఱకుఱతెగలైకనఁబడి, తఱచై వెనువెనుక పెక్కుతారలుదోఁచెఙ్." రామా. ౭, ఆ.
కుఱినువ్వులు. దే. వి. బ. తిలవిశేషము.
కుఱు. దే. విణ. వృత్తియందుఁ గుఱుచశబ్దమునకుమీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. (ఉదా. కుఱుగద్దియ, కుఱుగనుపు, కుఱుగతి, కుఱుగేలు, కుఱుమాపు. మొ. అచ్చుపరమగుచో అకారమునకు టకారద్వయ మాదేశంబగు. కుట్టారుగ, కుట్టుముక, కుట్టుసుఱు, కుట్టూపిరి, కుట్టూరుపు, మొ.)
కుఱుకు. దే. వి. ప్రోవు, రాశి. "మ. కుఱుకుల్ గట్టెభటాంగకంబులురణక్షోణింబ్రవాహంబులై, పఱచెఙ్ నెత్తురు." భార. ద్రో. ౪, ఆ.
కుఱుగడ. ద్వి. వి. (కుఱుచ+గడ.) దండము. "విఱిగిపడినకుఱుగడలును." జై. ౫, ఆ.
కుఱుచే. దే. వి. 1. హ్రస్వస్వరము. 2. బ. నాట్యవిశేషము. "హారముల్ కుఱుచలుద్రొక్క." వసు. ౫, ఆ.—విణ. హ్రస్వము. (కొన్నియెడలవృత్తియందంత్యవర్ణలోపము. చూ. కుఱు.)
కుఱుచేపడు. ద్వి. అ. క్రి. తగ్గు.
కుఱుపు. దే. వి. వ్రణము.

కుఱుమట్టము. దే. విణ. వినతము, వినమ్రము. "క. వెఱచుచు వంగుచు వ్రాలుచు, నఱిమునఱిగుబురు లకుఁజనుచు హరిహరియనుచున్ మఱుఁగుచు నులుకుచు దిరదిరఁ, గుఱుమట్టవుఁబొట్టివడుగుకొం తనటించెన్." భాగ. ౮, స్కం.

కుఱుమాడు. దే. వి. ఇంటిమూలకప్పు.

కుఱువు. దే. వి. తొడ, ఉత్సంగము. "ఎ, గీ. కుఱువుపైనున్న కిన్నరయుఁబకత్రోఁచి." పాండు. ౫, ఆ.

కుఱ్ఱ. దే. వి. 1. కోడెయెనుపోతు; 2. కొడుకు; "గీ. ఎన్నఁగొమరులుకల్గకయున్నవారి, కిందునందును నెమ్మదిపొందదనుచుఁ, బుడమివేలుపుఁబెద్దలు నుడువుచుందు, రట్లగుటఁగుఱ్ఱలేకనాకునబ్బవలయు." అచ్చ. బాల, కాం.—3. బాలుఁడు; "గీ. కోరుమెద్దియైనఁగుఱ్ఱనీవు." భాగ. 2, స్కం.—4. బిడ్డఁడు.

కుఱ్ఱఁడు. దే. వి. 1. కొడుకు; 2. బాలుఁడు; 3. బిడ్డఁడు. "సీ. కొడుకుఁగుఱ్ఱఁడుచన్నుఁగుడుచుకట్లుండవిచారించిమేదరసానియపుడు." పర. ౧, ఆ.

కుఱ్ఱి. దే. వి. పాఁడియావు, ధేనువు. "అంతధనంబునునట్టిరాజ్యమున్, గొననగునయ్యయిచ్చిడిపికుఱ్ఱికి." భార. ఆది. 2, ఆ.

కుఱ్ఱు. దే. అ. క్రి. కూయు.

కులకము. సం. వి. అ. న. 1. ఒకక్రియతో ముగిసెడు పద్యముల సమూహము; 2. చేఁదుపొట్లి. పుం. 1. కాకితుమ్మికి; 2. పుట్ట.

కులజుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కులశ్రేష్ఠుఁడు.

కులట. సం. వి. ఆ. స్త్రీ. అసతి, బంకుటాలు.

కులపర్వతము. సం. వి. అ. పుం. ప్రధానపర్వతము. (ఇవి. 7. "మహేంద్రోమలయస్సహ్యశ్శుక్తిమాన్ గంధమాదనః, వింధ్యశ్చపారియాత్రశ్చసప్తైతేకులపర్వతాః." త్రికాండశేషము.)

కులపాలిక. సం. వి. ఆ. స్త్రీ. తల్లిదండ్రులచేనిచ్చి పెండ్లిచేయఁబడిన స్త్రీ.

కులము. సం. వి. అ. న. 1. వంశము; 2. తెగ; 3. ఇల్లు; 4. ఊరు; 5. శరీరము; 6. చేఁదుపొట్లి.

కులసంభవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మంచివంశమునందుఁ బుట్టినవాఁడు.

కులస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. కులపాలిక.

కులాయము. సం. వి. అ. పుం. 1. పక్షిగూఁడు; 2. చోటు.

కులాలము. సం. వి. అ. పుం. పక్షివిశేషము, గంపపులుఁగు.

కుళాయి. హిం. వి. తలమీఁదనుంచు టోపి.

కులాలి. సం. వి. ఈ. స్త్రీ. కనుపాలవిత్తులు.

కులాలుఁడు. సం. వి. అ. పుం. కుమ్మరవాఁడు.

కులి. సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడుకి. ఇ. పుం. చేయి. "కులిర్హస్తోభుజాదళః." త్రికాండశేషము.

కులికము. సం. వి. అ. పుం. 1. ఒకానొక చెట్టు; 2. ఒకానొక పాము.

కులికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కులశ్రేష్ఠుఁడు.

కులిశము. సం. వి. అ. పుం, న. వజ్రాయుధము. పుం. మత్స్యవిశేషము.

కులీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మంచికులమునఁ బుట్టినవాఁడు.

కులుంకము. సం. వి. అ. న. నాలుక మఱికి.

కులుకు. దే. అ. క్రి. శృంగారముగ కదులు. స. క్రి. 1. పూయు; "చ. అలఘుతదీయఖేలనలనాడెదునన్నులగుబ్బచన్నులన్, గులికినయేణనాభినవకుంకుమసంకుమదాంకపంకసం, కలితవిలేపముల్ కరఁగిగమ్మనికమ్మనితావులీనఁద, జ్జలములఁదేలిభోగులనఁజాలిరిచెల్వపుఁజిల్వపెండొరల్." హన. ౧, ఆ.—2. పోయు; "సీ. గొజ్జంగపూనీరుకులికి మేదించినకమ్మకస్తురిమేనఁగలయనలఁదు." కాశీ. 3, ఆ.—3. వెదచల్లు; "నాగరదధిగంధముల్ కులుకు కట్టుప్రసాదపుమాటతోడుతన్." పర. ౪, ఆ.—4. వేయు. "క. గంబూరకులికియనురా, గంబూరమనంబుచల్లఁగాఁబన్నీటన్, బింబోష్ఠియతనిపాదా, బ్జంబుంగడిగించెఁగుర్పాసికయలచేతన్." సా. ౨, ఆ.—అం. ప్రే. కదిలించు. "ఎ, గీ. పల్లఱును దేటిచిన్నిపాపలకుఁగులికి, పువ్వుఁదేనియయుగ్గులుపోసిపోసి." య. ౪, ఆ. — వి. 1. శృంగారపుకదలిక; (కులుకులాఁడి. మొ.) 2. ఎఱఁకుట. "సీ. ఎసివాల్గువాడెడువదనాబ్జముల తోడ నలపుఁదెల్పెడుకుల్కుటెలుఁగుతోడ." పర. ౪, ఆ.

కులుకులాఁడి. దే. వి. (కులుకులు+ఆఁడి.) కులుకు గల స్త్రీ.

కులుప. దే. వి. శోఫ.

కుల్మాషము. సం. వి. అ. న. పులియఁబెట్టిన కడుగు నీరు. (కుల్మాషాభిషుతమని యేకపదముగాఁ గొం

దఱు.) పుం. 1. గుగ్గిల్లు; 2. గోధూమవిశేషము. యవవిశేషము. (అని కొందఱు.)

కుల్య. సం. వి. ఆ. స్త్రీ. 1. కాలువ; 2. నీళ్లుపోయెడు త్రోవి; 3. తిప్పతీఁగ. అ. న. ము. 1. ఎముక; 2. తొలిచినకొండదొన; 3. మాంసము; 4. మానవిశేషము. విణ. 1. మంచికులమునఁబుట్టినది; 2. కులమునకు హితమైనది.

కుల్యుఁడు. సం. వి. అ. పుం. గౌరవింపఁదగిన మనుష్యుఁడు.

కువ. దే. వి. కువ్వయొక్క రూపాంతరము. "క. వివిధాస్త్రకోపిదుఁడువా: సవివానిరథంబురథ్యసారథులమహిన్, గువలువడ సేసెనుగ్రా, హవమునకునువాఁడువిముఖుఁడై పడిఁబఱువన్." భార. ఆది. ౬, ఆ.

కువలము. సం. వి. అ. న. 1. కలువ; 2. ముత్యము; 3. రేఁగుఁబండు. త్రి. రేఁగు*.

కువలయము. సం. వి. అ. న. ఉత్పలము, కలువ.

కువలాయికము. సం. వి. అ. పుం. హంసజాతివిశేషము.

కువాడము. వై. వి. కువ్వాడముయొక్క రూపాంతరము.

కువాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరులదోషమును పలుకువాఁడు. నికృష్టపుమాటలాడువాఁడు. (అని కొందఱు.)

కువాళము. యు. దే. వి. వాహనములోనగువానిగవుసెన. "సీ. వాహనాద్యాచ్ఛాద్యవస్త్రసంజ్ఞ, తనరుఁగువాళమంచనఁగ." ఆం, భా. ద్వి. ము.—వై. కపటము*. (ఈ యర్థమునందిది కువాడముయొక్క రూపాంతరము.)

కువిందుఁడు. సం. వి. అ. పుం. తంతువాయుఁడు, సాలెవాఁడు.

కువేణి. సం. వి. ఈ. స్త్రీ. చేపలఁబట్టివేయుబుట్ట.

కువేలము. సం. వి. అ. న. కువలము, కలువ.

కువ్వ. దే. వి. కుప్ప, రాశి.

కువ్వాడము. వై. వి. కపటము*.

కుశ. సం. వి. ఆ. స్త్రీ. త్రాడు. అ. న. ము. నీళ్లు. పుం, న. దర్భ. పుం. 1. ఒక ద్వీపము; 2. పలుపు.

కుశలము. సం. వి. అ. న. 1. క్షేమము; 2. తృప్తి; 3. పుణ్యము. విణ. నేర్పరి.

కుశాలు. హిం. వి. సంతోషము.

కుశి. సం. వి. ఈ. స్త్రీ. కఱ్ఱు. ఇనుముతోఁజేసిన వస్తువు. (అని కొందఱు.)

కుశికము. సం. వి. అ. పుం. అయోవికారము.

కుశికుఁడు. సం. వి. అ. పుం. విశ్వామిత్రునితండ్రి.

కుశీలవుఁడు. సం. వి. అ. పుం. 1. నానాదేశసంచారకుఁడైన నట్టువుఁడు; 2. నానాదేశసంచారకుఁడైన బట్టువాఁడు; 3. వాల్మీకి.

కుశుఁడు. సం. వి. అ. పుం. రాముని పెద్దకొడుకు. విణ. 1. పాపముచేసినవాఁడు; 2. మదించినవాఁడు.

కుశేశయము. సం. వి. అ. న. పద్మము, తామర.

కుషీ, ఖుషీ. హిం. వి. సంతోషము.

కుష్ఠము. సం. వి. అ. న. 1. వ్యాధివిశేషము, పులుము; 2. చెంగల్వకోష్టు*. పుం. విషభేదము.

కుసి. దే. వి. గండియందుఁ జొప్పించుటకుఁగాను సన్నఁగాఁజెక్కిన మంచపుపట్టెలోనగువానిచివర. "గీ. కూలినప్పుడరయఁగుసులెల్లవిఱుగును."

కుసిగుంపులు. దే. వి. బ. శ్రమము, బాధ. "సీ. కుసిగుంపులిడకేగు కొన్నయంగడిలోన మాఱుబేరములేలెమంజువాణి." చంద్ర.

కుసిలించు. దే. అ. క్రి. అతృప్తిచే దుఃఖించు.

కుసిలింత. దే. వి. అతృప్తిచే దుఃఖించుట.

కుసిని. అన్య. దే. వి. వంటయిల్లు.

కుసీదము. సం. వి. అ. న. వడ్డికిచ్చి జీవనముచేయుట. విణ. డు. వడ్డికిచ్చి జీవనముచేయువాఁడు.

కుసీదికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వడ్డికిచ్చి జీవనము చేయువాఁడు.

కుసుంభము. సం. వి. అ. న. 1. కుసుమపువ్వు; 2. బంగారు. పుం. కమండలువు.

కుసుంభరాగము. సం. వి. అ. పుం. బయటికిమాత్రము విశేషముగాఁగనఁబడి లోపల బొత్తిగాలేని అనురాగము. (చూ. పూర్వరాగము.)

కుసుమ. యు. దే. వి. 1. ఒకానొకచెట్టు; 2. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము. "మ. సారిదింబేర్చినతీఁగమల్లియలు ఖర్జూరంబులుం బుప్పమం, జరులున్ మామిడిగుత్తులున్ గుసుమలున్ సంపెంగలున్ బచ్చగ, న్నెరుపూఁబాళలుఁగల్గిరాజనముకాంతిందారముల్ సూపిచే, లరుదారన్ను గుఁబూవుఁదోఁటల బలాకానీకదంభంబునన్." ఆము. ౧. ఆ. — వై. వి. 1. కుసుంభపుష్పము; "సీ. పసిఁడికమ్మలతోడి కుసుమపూఁపన్నియ నిద్దంపుఁబుట్టంబుసెఱయఁగట్టి." కాశీ. ౭, ఆ.— 2. కుసుంభవర్ణము*. "ఎ, గీ. కుముదకేదారమున నుండిక్రొత్తవిరియు, కమలషండంబులకువేడ్కఁ

గా పువచ్చు, కొదమతుమ్మెదకడ లెక్కఁగుసుమ వెట్టె, నభినవంబైన ప్రథమ సంధ్యాగమంబు." నై. ౮, ఆ.

కుసుమము. ఉభ. వై. వి. కుసుంభవర్ణము*. "క. కుసుమంబద్దినవిధమునఁ, బసుపునహత్తించినట్లుబంగారమునన్, బసనిచ్చినగతిసంధ్యా,వసరంబుననింగియరుణవర్ణంబయ్యెన్." నై. ౮, ఆ.—దే. బ. ధాన్యవిశేషము. "సీ. బలుతీఁగమల్లెలుపార్జించితిమి చాలఁ గుసుమముల్ చేలుకగాఁ గూర్పలేమె." కవి. ౧, ఆ.—సం. వి. అ. న. 1. పువ్వు; 2. కంటిలెవులు; 3. స్త్రీరజస్సు; 4. పండు.

కుసుమాంజనము. సం. వి. అ. న. పుష్పాంజనము.

కుసుమ. దే. వి. పుండువందలి మొలక.

కుసుమేషువు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

కుసులు. దే. అ. క్రి. కుసిలించు.

కుసూలము. సం. వి. అ. పుం. ధాన్యముంచెడుగరిసె.

కుసృతి. సం. వి. ఈ. స్త్రీ. నికృతి, కుత్సితభావము.

కుస్తరించే. దే. స. క్రి. 1. ఊఁజడించు; "గీ. స్వాగతము చేయునేనాకుఁజంద్రమౌళి, కాంక్షితంబిచ్చునేనాకుఁ గాళగళుఁడు, కాశిలోఁబద్ధమాన భంగంబువాయఁ, గుస్తరించునెనను శూలి కుంభజన్మ." భీ. 3, ఆ.—2. సమాధానపఱచు; "పంచశరవ్యథన్ దలఁకుభావము నేగతిఁ గుస్తరింతు." విక్ర. ౬, ఆ.—3. సవరించు; "సీ. సీమంతపథమునఁజేర్చుక్కసవరించి కురులపైఁజిన్ని పూఁగుస్తరించి." కాశీ. ౭, ఆ.—4. చఱచు. "చ. కసఁదగు తెల్లమానికపుఁ గప్పులనొప్పెడు చప్పరాలలోఁ దనపాదమైననీడఁగని తాళకయేనుఁగటంచుఁగొమ్ములన్, జెనకఁగవచ్చికోటపయిఁ జేసిన ముత్తెపు సింగపుంగమున్, గనుఁగొని తాఁలువే ల్పుదొరగా రతఁ డొదలఁగుస్తరింపఁగన్." య. ౧, ఆ.

కుస్తుంబరి. సం. వి. ఈ. స్త్రీ. ధాన్యాకము, కొత్తిమిరి.

కుస్తుంబురువు. సం. వి. ఉ. న.——వై.——

కుస్తుభుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు. సముద్రుఁడు. (అని కొందఱు.)

కుహకము. సం. వి. అ. పుం. వంచన, మోసము.

కుహకుఁడు.సం.వి.అ.పుం.జారుఁడు,ఱంకుమగఁడు.

కుహన. సం. వి. ఆ. స్త్రీ. అర్థాపేక్షచేతనగు కపటచర్య. అ. పుం. ము. 1. ఎలుక; 2. పాము. విణ. ఈర్ష్యగలది.

కుహరము. సం. వి. అ. న. 1. గుహ; 2. బెజ్జము. పుం. ఒకానొకపాము.

కుహళి. సం. వి. ఆ. స్త్రీ. కాళె. "దిక్పథపాటీకుహళింబ్రతిధ్వనులుసంపాదింప." జై. ౫, ఆ.

కుహళి. సం. వి. ఈ. స్త్రీ. పోఁకపొత్తి. (చూ. పొత్తి మూఁడవయర్థము.)

కుహాళి. సం. వి. ఆ. స్త్రీ. కుహళియొక్క రూపాంతరము. "కాహలీతుకుహాళాస్యాత్." అ, పా. ప్ర. నాట్య.

కుహూవు. సం. వి. ఊ. స్త్రీ. 1. చంద్రకళ కానరాని యమావాస్య; 2. కోకిలధ్వని.

కుహేళిక. సం. వి. ఆ. స్త్రీ. ధూమిక, మూఁడమంచు.

కుళాయ. వై. వి. కుళ్లాయయొక్క రూపాంతరము. "క. ఉరములమణిహారంబులు, కరములఁగటకాంగుళీయకప్రముఖములున్, శిరములమిసిమికుళాయలు, ధరియించిచెలంగిరఖిలతరుచరముఖ్యుల్." ఉ, రా. ౫. ఆ.

కుళింగము. సం. వి. అ. పుం. అడవిపిచ్చుక.

కుళీరము.సం.వి.అ.పుం. కర్కటకము, ఎండ్రకాయ.

కుళుత్థము. సం. వి. అ. పుం. ఉలవలు.

కుళుత్థిక. సం. వి. ఆ. స్త్రీ. కనుపాలవిత్తులు.

కుళువు. దే. వి. ఉంగరమునకుఁబొదిగెడు విశాలమగుమణివిశేషము. "చ. సరసిజసంభవుండుపురసారసగేహినికిన్ రచించున, చ్చెరువగునీలపుంగుళువు చెక్కినమేలిపసిండిముద్దుటుం, గరమనమింటి తోనొరయికన్ గనుపట్టెడుగోపురస్ఫుర, ద్గురుతర శాతకుంభ రుచి గుంభిత సాలము వీట మీటగున్." చంద్రా. ౧, ఆ.

కుళ్లా. వై. వి. కుళ్లాయయొక్క రూపాంతరము. "జిగిపొంగుబురుసాపనిబెడంగుగలకుళ్లా నింగికిఁదళత్తళలొసంగ." రా, వి. ౨, ఆ.

కుళ్లాయ. వై. వి. పటరచితమకుటము. "క. తలగలిగిన కుళ్లాయలు. కలవు." సా. ౨, ఆ.

కుళ్లు. దే. అ. క్రి. క్రుళ్లుయొక్క రూపాంతరము.

కుళ్లుపోతు. దే. విణ. క్రుళ్లుపోతుయొక్క రూపాంతరము.

కూ.

కూ. దే. అవ్య. పిలువఁగ్గాఁపామరజనులెచ్చరించు కొనుటయందు వచ్చును.

కూఁక. దే. వి. అఱపు. "క. ఆఁకట మలమల మాఁడుచుఁ, గూఁకలువెట్టుచును బయటఁ గువలయను రుల, జ్రాఁకల నుండఁగ నీకీ, వీఁకన్ భుజియింపఁ దగునె విప్రవరేణ్యా." శేష. ౧, ఆ.

కూఁకటి. వై. వి. 1. జుట్టు*; "గీ. వాఁడియైనకత్తి వాతియమ్మునుగొని, పగతుశిరము చెక్కలెగయ గొటిగి, నరులకెల్లఁజూడనవ్వగునట్లుగాఁ, గలయ నైదుకూఁకటులనొనర్చె." భార. ఆర. ౬, ఆ. —2. పిల్లజుట్టు*; "సీ. ఉదకబిందుకలాపముట్టి యుట్టిపడంగఁగరమొప్పుముద్దుకూఁకట్లతోడ." సం. "తోయార్ద్ర కాకపక్షాగ్రమ్." కాశీ. ౪, ఆ.—విశ. ప్రధానము. "కూఁకటివేణితోఁగురులుకూడకమున్న." కళా. ౧, ఆ. (ఇట్లు కూఁకటివేరు. మొ.)

కూఁకటికువ్వె. ద్వ. వి. పక్షివిశేషము.

కూఁకటిమూఁగ. ద్వ. వి. పక్షివిశేషము, కళింగము.

కూఁకరించు. దే. అ. క్రి. కూఁకలువేయు. "రేఁచి వారినిగూఁకరించిపోవు." సత్య. ౪, ఆ.

కూఁత. దే. వి. కూయుట.

కూఁతకైదువు. దే. వి. శంఖము.

కూఁతనేల. దే. వి. కోసునేల, క్రోశము.

కూఁతపట్టు. దే. వి.——వై.——

కూఁతవేటు. దే. వి.——వై.—— "సీ. వినుమిచ్చటికిఁ గూఁతవేటుదూరంబునఁ గలదొక్క హ్రదము నిర్మలజలంబు." హరిశ్చ. 3, ఆ.

కూఁతురు. దే. వి. కొమార్త, పుత్రిక.

కూఁతురుబుడమ. దే. వి. ఏలావాలుకము*.

కూకీ. దే. వి. పారావతవిశేషము. (కొందఱు హ్రస్వాంతముగాను వ్రాసియున్నారు.)

కూకు. దే. వి. పాలవిఱుగుడు, ఆమిక్ష. "సీ. ఆమిక్షసంజ్ఞయైయలరుఁగూకు." ఆం. భా. ద్వి. బ్ర.

కూకుదుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) వరుని సత్కరించి యలంకృతురాలగు కూఁతునిచ్చువాఁడు.

కూకురుగుండఁగి. దే. వి. పక్షివిశేషము, దాత్యూహము.

ాంచి. దే. విశ. 1. (యుద్ధయాత్రకు సైనికులు హెచ్చరికపడుటకై) యుద్ధవాద్యములను వాయించుట; "వ. అప్పుడుభయపార్శ్వవర్తులైబలసికలసిక్కొలిచియున్న చంద్రాదులనిలోకించిపయనంబయిరండు పొండనిపంచి కూచిసేయ నియమించి." చంద్రా. 3, ఆ.—2. వాఁడి. "ఉ. చూచుతతిన్ మనోభవుఁడుచొచ్చి పరస్పరవీక్షణంబులన్కూచిమెఱుంగుబల్ చిలుకుఁగోలలపాలయి నొచ్చియెందునా, వోచనలేనియానరవరాత్మజులంజిగురాకుఁగత్తిచేఁ, గాచుటలేకయప్డునలుకన్ దొడఁగెన్ వడిసజ్జనజ్జగన్." చంద్రా. ౨, ఆ.

కూచిమారుఁడు. సం. వి. అ. పుం. పురుషజాతులు నాల్గింటిలో నొకజాతివాఁడు.

కూచేము. దే. వి. 1. గూటము; 2. స్తంభము.

కూజా. హిం. వి. పాత్రవిశేషము.

కూటకము. సం. వి. అ. న. ఏఁడికోలలేని నాఁగలి, గొడగ. పుం. వెండ్రుకలకొప్పు.

కూటమి. దే. వి. 1. కూడిక; 2. సురతము.

కూటము. ఉభ. దే. వి. 1. కొలువుకూటము; "క. అలఁకుఁడుమృగమదమున ద్రు, గ్గులువెట్టుఁడుకప్పురమునఁగుంకుమమునగో, డలుపూయుఁడుమణిదామక, ములఁగట్టుఁడు పెద్దకూటమునసొంపారన్." భార. ఉద్యో. 3, ఆ.—2. చోపడి. సం. వి. అ. పుం, న. 1. అమ్ము; 2. ఆకాశములోనగునది; 3. కపటము; 4. కట్టు; 5. కొండకొమ్ము; 6. గవను; 7. గారడము; 8. దుఃఖము; 9. ప్రోగు; 10. బొంకు; 11. బోను; 12. సంపెట. పుం. 1. ఇల్లు; 2. విఱిగిన కొమ్ముగల యెద్దు.

కూటశాల్మలి. సం. వి. ఇ. స్త్రీ. కొండబూరుగు*.

కూటస్థము. సం. విశ. (అ. ఆ. అ.) ఎల్లకాలము నొక్కరూపయియుండెడు నది. (ఆకాశాదికము.)

కూటాగారము. సం. వి. అ. న. మేడమీఁది యిల్లు.

కూటాము. దే. వి. కూటముయొక్క రూపాంతరము.

కూటినీళ్లు. దే. వి. బ. పుల్లనీళ్లు, ఆరవాళము.

కూటిముత్యము. ద్వ. వి. మనుష్యులచేఁ జేయఁబడునట్టి ఒకదినుసు ముత్యము.

కూటు. దే. వి. ధాన్యముంచుటకు వెంటితో నేర్పఱచెడు గరిసె.

కూటుఁడు. సం. వి. అ. పుం. జాయితొలుచువాఁడు, కాసీఁడు.

కూటువ. దే. వి. 1. గుంపు; "క. తొవలారకొదమజక్కవ, కవలారకడిందిపోయగపుఁదుమ్మెదకూటువలారమీరిపుడుమా, నవలారతనంబుఁజూచినారేచెపుడా." అచ్చ. ఆర, కాం.—2. ప్రోగు. "క. వీటీపాటీరాగరు, హాటకతాటంకమణిమ

యాభరణంబుల్, కూటువలుగ నిడియొదనిఁక, జోటీమాటాడిముద్దుచూపంగదవే." రసి. 3, ఆ.

కూటువమూఁక. దే. వి. ప్రోత్సాహపఱచి యక్కడక్కడవెదకి తెచ్చిన పిటికిబలము. "చ. అడవులఁగొండలంబడి మహాపదరూపతి చన్నవారిని, ప్పుడుకొనివచ్చికృష్ణుఁడొక ప్రోవుగఁగూటువమూఁకఁగూర్చినన్." భార. ఉద్యో. ౨, ఆ.

కూటువు. దే. వి. 1. గుంపు; "సీ. చవులతోఁజెందొవపువులతోనసలుఁబుట్టువులతోఁ జిలుకకూటువులతోడ." అచ్చ. అర. కాం.—2. ప్రోగు. (చూ. కూటువ.)

కూడ. దే. ద్ర. సహితమనునర్థమును దెలుపునది. "వ. కృష్ణుండుపూతనచన్నుఁబాలతోడంగూడఁబ్రాణంబులుగ్రోలుటయును." వి, పు. ౭, ఆ.

కూడఁబడు. ద్వ. అ. క్రి. (కూడన్+పడు.) చేరు. "క. ఇత్తెఱఁగునసభలోపలఁ, దత్తఱమునఁగూడఁబడినదర్పితసామం, తోత్తములలోనవిపదుఁడు, మత్తద్విపలీలమనసుమండనిటులనున్." ఉ, హరి. ౫. ఆ. (స్వార్థమున పడు.)

కూడఁబెట్టు. దే. స. క్రి. (కూడన్+పెట్టు.) 1. చేర్చు; "క. కట్టకకుడువకయొరులకుఁ, బెట్టకతమతండ్రి కూడఁబెట్టినసిరిఁదాఁ, గట్టియుఁగుడిచియునెరులకుఁ, బెట్టియుఁదనయిచ్చవెచ్చపెట్టఁదలంచెన్." విక్ర. ౨, ఆ. — 2. తార్చు.

కూడముట్టు. దే. స. క్రి. తఱుముకొనిపోవు.

కూడలి. దే. వి. రెంటిమాటికూడిక. (కూడలిత్రోవ.)

కూడలిఱాయి. దే, వి. ఎల్లఱాయి.

కూడలివాయి. ద్వ. వి. రెండు పంచలు చేరెడు మూల నేర్పఱచిన నీటిదారి.

కూడిక. దే. వి. చేరిక, సంయోగము.

కూడు. దే. అ. క్రి. తగు. "కూడునెసమయంబుదప్పఁగ." భార. శాం. ౧, ఆ.—స. క్రి. పొందు. అం, ప్రే. కూర్చు. (లెక్కఁగూడు, సుతిఁగూడు.)—వి. అన్నము.

కూడుదల. దే. వి. లాభము.

కూణి. సం. విణ. ఇ. కుణియొక్కరూపాంతరము.

కూన. వై. వి. 1. పిల్ల; 2. బిడ్డ. "క. కూనలఁగానలకుఁబనుపుకొనెరుతునే." అచ్చ. బాల, కాం.

కూనగుంత. వై. వి. మీటమొదలు అనెడు పల్లము. "గీ. మ్రానుమీటుగనెగయ గోమాయువప్పు, డేకతాళప్రమాణమల్లెగసికూన, గుంతలోఁబడిగ్రుడ్లు వెల్కుఱుకనాల్క, నడుముకఱుమకనఱచుచుబెడిసిమడిసె." హంస. ౧, ఆ.

కూని, ఖూని. హిం. వి. నరహత్య.

కూపకము. సం. వి. అ. పుం. 1. ఓడకంబము; 2. పిఱిఁదిమీఁదిగుంత; 3. చెలమ; 4. చేతిసిద్దె.

కూపము. సం. వి. అ. పుం. 1. నుయ్యి; 2. చెలమ; 3. ఓడకంబము; 4. పిఱిఁదిమీఁదిగుంత.

కూపారము. సం. వి. అ. పుం. సముద్రము. "అపారపారఃకూపారోరత్నమీనాభిధాకరః" ధనంజయనిఘంటువు.

కూపి. సం. వి. ఈ. స్త్రీ. 1. కుప్పె; 2. గాజుకుప్పె.

కూపెట్టు. దే. అ. క్రి. (కూయి+పెట్టు.) 1. అఱచు; "క. తాఁపించెదనదుపవనముఁ, గూపెట్టఁగఁగాలకంఠుకొడుకు." కాశీ. ౭, ఆ.—2. మొఱయిడు. "క. విపన్నుల్ కూపెట్టినవినితీర్పుము." ఆము. ౪, ఆ.

కూబరము. సం. వి. అ. పుం. బండినొగ. విణ. మనోజ్ఞము.

కూయి. దే. వి. 1. మొఱ; "గీ. అకటయాఁడుకూయినాలకూయినిలాఁతి, వారికైననరయవలయునని న." భార. విరా. ౨, ఆ.—2. రక్షణము. "చ. అసమునమీఁదెఱుంగకమహాగ్రహవృత్తిఁగడంగిచెచ్చెరన్, బసులకుఁగూయిగాఁజనియెఁబాపఁడు." భార. విరా. ౫, ఆ.

కూయు. దే. అ. క్రి. 1. అఱచు; 2. మొఱపెట్టు.

కూర. వై. వి. 1. వ్యంజనము*; 2. తోఁటకూరవంకాయలోనగునది*.

కూరట. దే. వి. పొరలుట.

కూరపసుపు. దే. వి. కూరలలోచేర్చెడు పసుపు.

కూరము. సం. వి. అ. న. అన్నము, వంటకము.

కూరాడు. దే. వి. కాఁచిన కలి.

కూరిచి. దే. అవ్య. ఉద్దేశార్థమునందు ద్వితీయావిభక్తితో చేరివచ్చునది. (రామునిఁగూరిచి, సోమునిఁగూరిచి.) (రూ. కూర్చి.)

కూరిమి. దే. వి. చెలిమి, స్నేహము, (రూ.) కూర్మి.

కూరు. దే. అ. క్రి. 1. కలుగు; "క, శోకము, గూరన్ గద్గదికనెలుఁగుకుత్తుకఁదగులన్." భార. భీష్మ. ౨, ఆ.—2. దుస్సిపోవు. "వాఁడికైదువుల్ కూరఁగనాటినన్." భార. ఉద్యో. 3, ఆ. — స. క్రి. పొందు. "కుజనులువృద్ధింగూరుదురు." హరి. ఉ. ౯, ఆ.

కూరుకు. దే. అ. క్రి. నిద్రించు. ("ఉ. ఘృతంబతి మాత్రవోసినన్, గూరికికూర్కి-యాక్షణమ గొబ్బునమండినదీపమోయనన్." ఇక్కడ కూరుకు టయనఁగా మందముగామండుట అని యర్థము. నై. 3, ఆ.)—వి. నిద్ర. "కూరుకురాదురేయినా కెన్నఁడు." భాగ. ౧౦, స్కం. పూ. (రూ. కూర్కు.)

కూరుకొను. దే. అ.క్రి. చొచ్చు.అం,ప్రే. చొప్పించు,త్రుక్కు.(రూ. కూర్కొను. చొచ్చుటకు.—"కూర్కుల్ కూర్కొనెన్ గంట."రామా.3,ఆ.- త్రుక్కుటకు.—"సీ. ఏనుశంతనుసుతుండు, గురుఁడునువిదురుండుఁగూర్కొనికూర్కొని చెవులఁబోయ మెసవి శేషకార్య, వచనములఁ." భార. స్త్రీ. ౧, ఆ.)

కూరుచే. దే. అ. క్రి. ప్రియపడు. ప్రే. కూడఁబెట్టు. (రూ. కూర్చు. ప్రియపడుటకు. — "ఇతనికిఁగూర్తురేనిధనమిత్తురు." భార. సభా. ౨,ఆ.)

కూరుచుండు. దే. అ. క్రి. (కూరిచి+ఉండు.) ఆసీనుఁడగు. "నడచుచుఁగూరుచుండుచును."కాశీ. ౫, ఆ. (రూ. కూర్చుండు.)

కూరుపరి. దే. విణ. (కూరుపు+అరి.) కూర్చునట్టివాఁడు, ఘటకుఁడు, (రూ.) కూర్పరి.

కూరుపు. దే. వి. ఘటన, (రూ.) కూర్పు.

కూర్చము. సం. వి. అ. పుం, న. 1. దర్భపిడికిలి; 2. కనుబొమలనడుము; 3. పెరిగినమీసగడ్డములు; 4. మెచ్చు; 5. మోసము.

కూర్చశీర్షము. సం. వి. అ. పుం. జీవకమనెడిగంధద్రవ్యము?.

కూర్చిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కుంచెకోల; 2. జున్ను; (ఇది ద్వివిధము — దధికూర్చిక, తక్రకూర్చిక.) 3.చిత్రము వ్రాసెడుతూలిక; 4.మొగ్గ;5. సూది.

కూర్చుండఁబడు. ద్వ.అ. క్రి.(కూర్చుండన్+పడు.) కూర్చుండు. "గీ. ఇంతపాపంబుచేయంగనెత్తికొందు, రయ్యరాజ్యలోభంబుననఖిలబంధు, జనులవధియింపఁదొడఁగితినిరథంబు, మీఁదఁగూర్చుండఁబడియెఁజేయూఁదికొనుచు." భార, భీష్మ. ౧, ఆ. (స్వార్థమున పడు.)

కూర్పరము. సం. వి. అ. పుం. 1. మోఁచెయి; 2. మోఁకాలు.

కూర్పాసకము. సం. వి. అ. పుం, న. 1. అరచట్ట; 2. అవిక.

కూర్మము. సం. వి. అ. పుం. 1. తాఁబేలు; 2. ఒకయుపవాయువు. (చూ. వాయువు.)

కూలంకష. సం. వి. ఆ. స్త్రీ. ఏఱు. అ. పుం. ము. సముద్రము.

కూలఁబడు. ద్వ. అ. క్రి. (కూలన్+పడు.) కూలు, పడు. "కూలఁబడెన్ దిశల్." రామా. ౭, ఆ. (స్వార్థమున పడు.)

కూలము. సం. వి. అ. న. 1. దరి; 2. గుంట; 3. మట్టిలోనగువాని దిబ్బ; 4. మూఁకవెనుక.

కూలి. దే. వి. 1. పనిచేసినదానికిఁగానిచ్చెడు ధనము; "గీ. వేదవిదునిచేతవిన్నాణిచేతను, దపసిచేతఁబిన్నదానిచేత, రాయబారిచేతరాజపురుషుచేతఁ, గూలిపుచ్చుకొనుటచాలఁదప్పు." విజ్ఞా. ప్రా, కాం. —2. పన్ను. "గీ. నీవుమాధర్మములలోనన్నృపరేణ్య, కూలియాఱవభాగంబుగొనుచుమమ్ముఁ, గావఁబూనినకతమునఁగాదెయొందు, చింతయెఱుఁగకరేలునిశ్చింతుమేము." మార్క. ౫, ఆ.

కూలు. దే. అ.క్రి. 1. పడు; (చూ. కూలుచు.) 2. చచ్చు; "ఉ. కూలెడువారెపాండవులుఘోరపుఁబోరనొకండొకండయీ, చాలెడువారలెల్లముజావఁగ్రమంబున సేనలన్నియున్, గూలఁగఁ గౌరవుల్ పిదపఁ గూలుదురు." భార. ఉద్యో. ౨, ఆ.

కూలుచే. దే. ప్రే. 1. పడఁజేయు; 2. చంపు. (రూ. కూల్చు. పడఁజేయుటకు.—"గీ. దుష్టచిత్తుఁడైన కష్టదుర్యోధను, శిరముఁదన్ను వాఁడధరణిఁగూల్చి." భార. సభా. ౨, ఆ.)

కూష్మాండము. సం.వి. అ. పుం. 1. గుమ్మడి?; 2. పిశాచభేదము; 3 భ్రూణవిశేషము. (రూ. కూశ్మాండము.)

కూసము. వై. వి. కుప్పసముయొక్క రూపాంతరము.

కూళ. వై. విణ. 1. క్రూరుఁడు; "పూవిలుతుఁడుకూళవాఁడెడెడివేదనకోరువఁజాల." రసి. 3, ఆ.— 2. కుత్సితుఁడు*. (చూ. కూళుఁడు.)

కూళుఁడు. వై. విణ. 1. కుత్సితుఁడు*; "క. పందుగపబ్బంబైనను, గొండనియొకకాసునీనికూళునిపీస్నీ, లందునువెడలఁగఁదోలుము, బండాటమువీనిపలపుపనికాదిచటన్." భల్లా. ౫,ఆ.—2. మూఢుఁడు*. "ఉ. లాలితరూపయౌవన విలాసమనోహరయైతనర్చునీ, లాలకనిద్రవోవఁగనియా

దటంగోంగిట మేలుకొల్పంగా, జాలకయాత్మంద క్షిప్త విచారములొందంగనూరకుండునా, కూళుం డుకామరాజ్యమునకుక్ వెలిగాండె తలంచిచూ డంగక్." షా. ౨, ఆ.

కృ.

కృకణము. సం. వి. అ. పుం. పక్షివిశేషము, కక్కెర.
కృకము. సం. వి. అ. పుం. కంఠనాళము, బొండుగు.
కృకరము. సం. వి. అ. పుం. 1. ఒక యుపవాయువు; (చూ. వాయువు.) 2. కక్కెర.
కృకలాసము. సం. వి. అ. పుం. 1. ఊసరవెల్లి; 2. తొండ.
కృకవాకువు. సం. వి. ఉ. పుం. 1. కోడి; 2. మయిలచాయతొండ; 3. నెమలి.
కృకాటిక. సం. వి. ఆ. స్త్రీ. పెడతల. పెడతలయందలి ముచ్చిలిగుంట. (అని కొందఱు.)
కృచ్ఛ్రము. సం. వి. అ. న. 1. పాపము; 2. బాధ; 3. సాంతపనాదివ్రతము.
కృతకము. సం. విశ. (అ. ఆ. అ. మనుష్యులచేం జేయంబడినది, కృత్రిమము.
కృతకర్ముఁడు. సం. విశ. (న్. ఈ. న్.) నేర్పరి.
కృతకాద్రి. సం. వి. ఇ. పుం. క్రీడించుటకొఱకు నేర్పఱపంబడిన పర్వతము, చేంతగట్టు.
కృతకృత్యుఁడు. సం. విశ. (అ.ఆ.అ.) కృతార్థుఁడు.
కృతఘ్నుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) చేసినమేలు మఱచినవాఁడు.
కృతజ్ఞము. సం. వి. అ. పుం. శ్వానము, కుక్క.
కృతజ్ఞుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) చేసినమేలు తలంచువాఁడు.
కృతపడు. మి. అ. క్రి. (కృతము+పడు.) 1. కడచు; "వ. దేవావగచినం గృతపడినకార్యంబు క్రమ్మఱంబొందమునే." భార. కర్ణ. ౧, ఆ.—2. విడంబడు. "సీ. సురకరులీయద్రిం జరియించు నేనికకొదమలంగృతపడ్డకొదమలొక్కొ." మార్క. ౧, ఆ.
కృతపుంఖుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) గుఱితప్పక యేయువాఁడు, కృతహస్తుఁడు.
కృతమాలకము. సం. వి. అ. పుం. నల్లగూబ.
కృతమాలము. సం. వి. అ. పుం. రేలచెట్టు.
కృతము. సం. వి. అ. న. ఒక యుగము. క్రి. విశ. పెల్లు. విశ. చేయంబడినది; 2. నొప్పింపంబడినది.
కృతముఖుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) నేర్పరి.
కృతలక్షణుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) గుణములచేతం బ్రసిద్ధిం జెందినవాఁడు.
కృతసాపత్నిక. సం. వి. ఆ. స్త్రీ. అధ్యూఢ, మొదటిపెండ్లాము.
కృతహస్తుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. గుఱితప్పక యేయువాఁడు; 2. నేర్పరి.
కృతాంతము. సం. వి. అ. పుం. 1. అశుభకర్మము; 2. భాగ్యము; 3. సిద్ధాంతము.
కృతాంతుఁడు. సం. వి. అ. పుం. యముఁడు, జెముఁడు.
కృతార్థుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) నెఱవేఱినపని గలవాఁడు, ధన్యుఁడు.
కృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేయుట; 2. ప్రబంధము; 3. ఒక ఛందస్సు; (చూ. ఛందస్సు.) 4. నొప్పించుట. న్. పుం. చదువరి. విశ. 1. నెఱవేఱినపని గలవాఁడు; 2. నేర్పరి.
కృతుఁడు. సం. వి. అ. పుం. కడుపుకూటివాఁడు.
కృత్తము. సం. విశ. (అ. ఆ. అ.) ఛేదింపంబడినది.
కృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. తోలు; 2. ఒకానొక దేవత; 3. చెట్టుపైపట్ట; 4. బుజెపత్రి.
కృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. ఒక నక్షత్రము. (చూ. నక్షత్రము.)
కృత్తివాసుఁడు. సం. వి. స్. పుం. శివుఁడు, ముక్కంటి.
కృత్య. సం. వి. ఆ. స్త్రీ. 1. చేయుట; 2. ఒకానొక దేవత. అ. న. ము. పని. విశ. ధనాదులచే భేదింపందగినది. (శత్రుగృహాది.)
కృత్రిమధూపకము. సం. వి. అ. పుం. అనేక పరిమళవస్తువులు కూర్చిచేసిన ధూపము.
కృత్రిమము. సం. వి. అ. న. ఉప్పుదినుసు. పుం. చిల్లమడ్డి. విశ. మనుష్యులచేం జేయంబడినది.
కృత్స్నము. సం. వి. అ. న. 1. కడుపు; 2. నీళ్లు. విశ. అంతయు.
కృప. సం. వి. ఆ. స్త్రీ. దయ, కనికరము.
కృపణము. సం. వి. అ. పుం. పురుగు.
కృపణుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. లోభి; 2. కుత్సితుఁడు.
కృపాణము. సం. వి. అ. పుం. కరవాలము, కత్తి.
కృపాణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కత్తి; 2. కత్తెర.
కృపాళువు. సం. విశ. ఉ. కనికరముగలవాఁడు.
కృపీటము. సం. వి. అ. న. 1. కడుపు; 2. నీళ్లు.
కృపీటయోని. సం. వి. ఇ. పుం. అగ్ని, నిప్పు.
కృపుఁడు. సం. వి. అ. పుం. ద్రోణుని మఱఁది.

కృమి. సం. వి. ఇ. పుం. 1. పురుగు; 2. చెట్టుమీఁది నల్లపురుగు; 3. లక్క.

కృశము. సం. విశ.(అ.ఆ.అ.) 1. బక్క; 2. సన్నము.

కృశానువు. సం. వి. ఉ. పుం అగ్ని, నిప్పు.

కృశానురేతసుఁడు. సం. వి. స్. పుం. శివుఁడు.

కృశాశ్వి. సం. వి. న్. పుం. నటుఁడు, నట్టువుఁడు.

కృశించు. సం. అ. క్రి. 1. బక్కటిల్లు; 2. సన్నగిల్లు.

కృషకము. సం. వి. అ. పుం. కఱ్ఱు, (రూ.) కృషికము.

కృషాణుఁడు. సం. వి. అ. పుం. సేద్యకాఁడు.

కృషి. సం. వి. ఇ. స్త్రీ. సేద్యము, కరిసనము.

కృషికుఁడు. సం. వి. అ. పుం. సేద్యకాఁడు, (రూ.) కృషకుఁడు.

కృషీవలుఁడు. సం. వి. అ. పుం.——పై.——

కృష్టము. సం. విశ. (అ.ఆ.అ.) 1. ఒకసారి దున్నఁబడినది; (నేల.) 2. ఈడువఁబడినది.

కృష్టి. సం. వి. ఇ. స్త్రీ. దుక్కి. పుం. చదువరి.

కొలునాసములు. దే. వి. మత్స్యవిశేషము, రాజీవము.

కొలువు. దే. వి. 1. ఆస్థానము; "గీ. వచ్చికొలువుచొ
చ్చినెచ్చెలిపిండునం, తంతనిలువఁబనిచియల్లన
ల్లఁ, గడిసిప్రౌఢవనితకైవడిముద్దియ, ముద్దుపుట్టఁ
దనకుమ్రొక్కుటయును." భార. విరా. ౧,ఆ.—
2. సేవ; 3. ఉత్సవవిశేషము. "ఎ. గీ. తద్విశేషం
బులొప్పఁదేవ, తంతు సాకన నంపు జాతర కొ
లువన." ఆం, భా. ప్ర. నా.

కొలువుకాఁడు. దే. వి. సేవకుఁడు.

కొలువుకూటము. దే. వి. ఆస్థానమండపము.

కొలువుగొను. దే. స. క్రి. (కొలువు+కొను.) సేవకు
నిగాపరిగ్రహించు. "క. కొలువుగొనుమొల్లకుం
డుట, కలిగినఁబొమ్మనుటయుంతకంటెనుమేలు."
భార. విరా. ౧, ఆ.

కొలువుడుకాఁడు. దే. వి. కొలువుకాఁడు, సేవకుఁడు.

కొలె. దే. ద్ర. మొదలుకొని యనునర్థమునుదెలుపు
నది. "భూపాలుఁ డారామక్షోణికిఁ జన్నసా
టఁగొలె." వసు. ౪, ఆ. (కొలెయొక్కరూపాం
తరము.)

కొల్ది. దే. వి. విణ. కొలఁదియొక్కరూపాంతరము.
"నెవ్వడిఁజేకొల్దిగఁదీసి." నీలా. 3, ఆ.

కొల్చు. దే. వి. కొలనుయొక్కరూపాంతరము. "ఉ.
అంతటఁబొద్దుగ్రుంకుటయునాశశకంబుగజేం
ద్రరోహిణీ, కాంతునిఁగొల్చుచూచుటకుఁగాఁ
దొడితెచ్చితి." పంచ. నా. 3, ఆ.

కొల్ల. దే. వి. దోఁపుడు, అభ్యవస్కందనము.

కొల్లకత్తె. ద్వి. విణ. కొల్లపెట్టునది. (ఆఁడుది.)

కొల్లకాఁడు. దే. విణ. కొల్లపెట్టువాఁడు.

కొల్లకొట్టు. దే. స. క్రి. 1. కొల్లపెట్టు; 2. (అధికలా
భముగ) సంపాదించు.

కొల్లగొను. దే. స. క్రి. (కొల్ల+కొను.) కొల్లపెట్టు.

కొల్లపెట్టు. దే. స. క్రి. అపహరించు.

కొల్లలాడు. దే. స. క్రి. (కొల్లలు+ఆడు.) దోఁచుకొ
ను, అపహరించు.

కొల్లవోవు. దే. అ. క్రి. (కొల్ల+పోవు.) చూఱపోవు.

కొల్లాడు. దే. స. క్రి. (కొల్ల+ఆడు.) కొల్లపెట్టు.
"క. కొల్లాడిరికైవల్యలక్ష్మినమరులుమునులున్."
కాశీ. ౨, ఆ.

కొల్లాబండి. దే. వి. గాడీ.

కొల్లాయపంచె. దే. వి. చిన్న అంగవస్త్రము.

కొల్లారము. దే. వి. నడుమ బయలును నాలుగుప్ర
క్కలఁ గట్టడమునుగల యిల్లు.

కొల్లారు. దే. వి.——పై.——

కొల్లారుబండి. దే. వి. కొల్లాబండి. (చూ. కొలారు
బండి.)

కొల్లి. దే. వి. ఒకానొకచెట్టు.

కొస. దే. వి. 1. కొన; "సీ.ముసముసమనఁజుట్టికొస వెండ్రుకలునట్టిహుమ్మనియందియలులియఁదాఁచి." కవిక. ౪, ఆ.— 2. ఉపయుక్తముకాని తృణాదులయగ్రాంశము.

కొసరు. దే. అ. క్రి. 1. విజృంభించు; "చ. కొసరి వసంతకాలమునఁగోయిలక్రోల్చినభంగి నేడ్చెన, బ్జసరుహనేత్ర." కాశీ. ౫, ఆ.—2. సంకోచించు. "క.ఏమీయిపుడొకవిన్నప,మేమైనంజెప్ప కొననపేక్షించినయ, ట్లేమోముతోఁచుచున్నది. యోముని వర కొసరనేల యొగిఁజెప్పుమనన్." పర.౫, ఆ.—స. క్రి. ప్రార్థించు. "సీ. జోగినిఁ గొసరిబైసుకవెట్టిపలకపైసారెలువోయించిసరము మాచి." ఉ, హరి. 3, ఆ.—వి.1.కోరిక; "చ. కిసలయపత్రికన్ మకరకేతననూతన వార్తలన్నియున్, బొసఁగలిఖించియందుఁదల పూవులఁదమ్మయు నాసనేయు నా, కొసరు తెలం గెలింగి కుచకుంభములం బతిఁదాల్చినన్నుసం, తసమున వ్రాసియిచ్చినఁ గదా చెలికత్తెలకేను మ్రొక్కుదున్." ఉ, హరి. ౫, ఆ.—2. ఏదేనొకవస్తువునుదీసికొన్నదానికిచ్చెడుపెచ్చు; 3.ప్రార్థనము; "ఉ. మ్రొక్కులుపల్కుమోడివిసరుల్ కసరుల్ కొసరుల్ చెలంగ." శశాం. 3, ఆ.—4. సంకోచము. "ఎ, గీ. సింహబలుఁడత్యుదగ్రతఁజిగురుఁబోఁడి, పజ్జఁగడుఁపడిఁదగిలికోపంబుగదుర, నొడిసితలపట్టితిగిచిమహాగ్రవృత్తిఁ, గొంకుకొసరించుకయులేకకూలఁదాఁచె." భార.విరా.౨,ఆ.

కో.

కో. దే. వి. అఱపునందగుధ్వన్యనుకరణము.

కోంకణము. సం. వి. అ. న. ఆయుధవిశేషము. పుం. ఒకానొకదేశము. (చూ. దేశము.)

కోగిరి, ఖోగిరి. హిం. వి. గుజ్జిపుజీను.

కోఁగు. దే. స. క్రి. గొలుగు. "సీ. ముండనసంజ్ఞయలరుచునుండును, గోఁగుటబోడింపుగొలుగుటయున." ఆం, భా. ద్వి. బ్ర.

కోఁచే. దే. వి. పిఱికి, భీరువు.

కోఁచేవాఱు. దే. అ. క్రి. (కోఁచ+వాఱు.) భయపడు. "చ. భిదురధరుఁడుఁజక్రియును బెట్టుగ దీర్ఘవిచారమెంతసే, యుదురఁటదైత్యుఁడెంతబలియుండొకదాయనికోఁచవాఱికి, ట్లుదుటునవానిఁద్రుంతునను నొక్కనినంపిననంటిచాలదే." ప్రభా. ౨, ఆ.

కోఁడు. దే. స. క్రి. బియ్యములోనగువానిని చేటలోఁబోసికొనిప్రక్కవాటుగానిటునటుత్రిప్పు.

కోఁత. దే. వి. కోయుట, లవనము.

కోఁతపట్టు. దే. అ. క్రి. కోఁతకోయనారంభించు.

కోఁతపడు. ద్వ. అ. క్రి. ఖండితమగు. "క. ఏయంగముఁగొనిశూద్రుఁడు పాయక విప్రునకుఁదానుబాధకుఁడగువాఁ, డాయంగము కోఁతపడక, పోయెదననరాదుతనను భూపతిచేతన్." విజ్ఞా. ప్రా, కాం.

కోఁతి. దే. వి. మల్లు, వానరము.

కోఁతిపుల్లలు. దే. వి. బ. మగ్గపుపలకదారములను మీఁదికిఁదగిల్చెడు పుల్లలు.

కోఁతిమామిడి. దే. వి. అంబాళము*.

కోఁదాడు. వై. వి. తాళవృక్షవిశేషము. "ముక్కు దాడిమబీజమొగలింగకోఁదాడు." హంస.౪,ఆ.

కోక. దే. వి. వలువ, వస్త్రము. "ఉ. కోకయువాసనంబుగొడుగున్ శయనాదులుఁదానయైజయో, త్సేకముతోడనాగకులశేఖరుఁడున్ ధ్వజవాహనాదికా, స్తోకవపుర్విశేషములతో గరుడుండుఁబురంబుసర్వమున్, దాకొనికాచుచున్నకుముదప్రముఖుల్ సతతంబుఁగొల్వఁగన్." పర.౧, ఆ.

కోకనదము. సం. వి. అ. న. 1. చెంగలువ; 2.చెందమ్మి.

కోకము. సం. వి. అ. పుం. 1. జక్కవ; 2. తోఁడేలు; 3. బల్లి; 4. కప్ప; 5. ఈఁదు*.

కోకిలము. సం. వి. అ. పుం. పికము, కోయిల.

కోకిలాక్షము. సం. వి. అ. పుం. ములుగొలిమిడి*.

కోగెల. వై. వి. కోవెల, కోకిలము.

కోట. వై. వి. 1. దుర్గపురము; "సీ. కోటయేమఱకప్పుఁబాటించిగడ్డియు ధాన్యంబుఁగొల్చునుగట్టియలును, నేయినూనెయును నానాయుధమ్ములుఁ నౌషధములు నాభీలయంత్రములుఁగూప, ములులోను గానందు వలయువానిసమగ్రములుగసంపాదించి." భార. శాం. ౨, ఆ.—2. పట్టణము చుట్టుగలప్రహరి*.

కోటఁడు. వై. వి. గుడ్లగూబ.

కోటము. సం. వి. అ. పుం. కోటఁడు, గుడ్లగూబ. "ఘూకఃకోటోదివాభీతః." త్రికాండశేషము.

కోటరము. ఉభ. దే. వి. కోడంట్రము. "చ. అరయ మిఁజేసికోడలసకప్పుడుదాసిగఁజేసెనమ్మహా, పురుషుని పాలికింబతులు పోవఁగవీరలతోనయేమఁజె, చ్చెరఁజనికోటరంబుఁదగఁజేయుదు నోయటు గాకపాడిమై, వరవుడమోపిచేయుదు నెవారికిమాధననిశ్చయింపుమా." భార. ఉద్యో. 3. ఆ.—సం. అ. పుం. న. చెట్టుతొఱ్ఱ.

కోటటికము. దే. వి. కోడటికముయొక్క రూపాంతరము. "చ. పలుకుపడంతియేయువిదపజ్జలఁగోటటికంబునేయు." రామా. ౧. ఆ.

కోటవి. సం. వి. ఈ. స్త్రీ. దిసమొలది, ఉచ్చేమల్లి.

కోటానఁగోటులు. మి. వి. బ. (కోటులు + కోటులు.) అసంఖ్యములు. "క. హాటకములుదక్షిణగాఁ, గోటానంగోటులొసఁగికుంభినియెల్లన్, బాటించి ధారవోసెను, హాటకగర్భప్రభావుఁడగువరరుచికిన్." విక్ర. ౫. ఆ.

కోటి. ఉభ. దే. వి. వేగు. "క. చెడవిటిగియడవింబడియెడ, నెడగట్టులతుదలఁగోటియిడిలోఁగడకున్, దడుకువొడిపించియాకుల, గుడిసెలవసియించెమంత్రిగురుభటయుతుఁడై." ఆము. 3. ఆ.—సం. ఇ. స్త్రీ. 1. అంచు; 2. అతిశయము; 3. వింటికొప్పు; 4. చివర; 5. సంఖ్యావిశేషము.

కోటికాఁడు. దే. వి. వేగువాఁడు. "క. హారిణాజినోత్తరీయుఁడు, నిరాయుధుఁడునగుచునతనినెలపగునడపన్, జారఁగోటికాండ్రుటెక్కెము, పరికించియెతెంగికలయఁబడికూఁతలిడన్." ఆము. 3. ఆ. (పాఠాంతరము కొట్టికాఁడు.)

కోటివర్ష. సం. వి. ఆ. స్త్రీ. పిక్కచెట్టు.

కోటిశము. సం. వి. అ. పుం. మట్టిగడ్డలుకొట్టెడు కొయ్య, (రూ. కోటీశము.)

కోటీరము. సం. వి. అ. పుం. కిరీటము, బొమిడికము.

కోటు. ఆం. వి. చొక్కాయి.

కోటేరు. దే. వి. దుక్కికిఁబోవునపుడుగాని దుక్కియైమరలివచ్చునపుడుగాని దుంపమీఁదుగాకాఁడికి తగిలించిన నాఁగలి. "గీ. అడుసుదుక్కియైయామడికరుగుదెంచె, హాలికుఁడొక్కఁడుతన్నగరాశ్రయుండు, చేతియుగ్గంపుఁగుండతోఁజేర్లకోల, తోడనాఁగంటికోటేరుదోలుకొనుచు." పర. ౫. ఆ.

కోట్టము. సం. వి. అ. పుం. దుర్గపురము.

కోట్టారము. సం. వి. అ. పుం. నీటిపల్లము.

కోట్రము. దే. వి. కోటరముయొక్క రూపాంతరము. "సీ. వైవాహికక్రియావ్యసనంబుకొన్నాళ్లు కొన్నాళ్లు కోడంట్రకోట్రములును." వి, పు. ౫. ఆ.

కోఠము. సం. వి. అ. పుం. మండలాకారమైనకుష్ఠము.

కోర్టు. ఆం. వి. న్యాయసభ.

కోడంట్రము. దే. వి. కోటటికము. "క. ఓరమణీమణినీకోడం, ట్రమునెఱుఁగరువారుయోగరస నిశ్చలతన్." కళా. ౭. ఆ.

కోడంట్రికము. దే. వి.——పై.——"క. పకపకనగిదశకంఠుఁడు, సకినాతనుజానకునీవుసతివైకోడం, ట్రికమెపుడుచేసితివినీ, మొకమేనేనెఱుఁగఁదల్పమునిజంబనినన్." ఉ, రా. ౪. ఆ.

కోడటికము. దే. వి. (కోడలు + టికము.) కోడంట్రము.

కోడలు. దే. వి. (కొడుకు + ఆలు.) కొడుకుయొక్క పెండ్లాము, స్నుష. (హల్లుపరమగుచో వికల్పము గానుత్వలోపంబగు. "క. కలదాకూద్రపసతికి, కలడాననఁజాలునొకవికారపుఁగోడల్, పలదాలకటాక్షాం, చలదామనిబద్ధతరుణజనఖంజనయై." పాండు. 3. ఆ.) (సంధిని వర్ణలోప వర్ణవికారములు.)

కోడాడు. దే. అ. క్రి. బాధపడు. "కోడాడఁగఁబట్టిచంపెవడి." భాగ. ౯. స్కం.

కోడి. వై. వి. అజ్జవాలు, కుక్కుటము.

కోడిగ. దే. వి. రత్నముల యిరువదింటి సంజ్ఞ.

కోడిగము. దే. వి. విలాసచేష్ట. "సీ. కడఁకఁజేసిన కోడిగముల కెల్లను బ్రతిచెనకుటలొకకొన్నిదినములందు." అని. ౧. ఆ. "ఉ. ఈ కోఁతివిటుండుచేయఁ వెడకోడిగముల్ గనిమాటిపత్తురే." భల్లా. ౫. ఆ.

కోడిగీఁడు. దే. విశే. (కోడిగము + ఈఁడు.) కోడిగముచేయువాఁడు. "సీ. కుంటెనీలకునిచ్చికోడిగీలకునిచ్చిమిన్నకవారకామినులకిచ్చి." విక్ర. ౭. ఆ.

కోడిపీట. వై. వి. నాగచివరక్రింద నెత్తుగానుంచెడు మోపుడుకొయ్య, అనుకర్షము.

కోడిబడి. దే. వి. పసిబాలురకుఁజేసియిచ్చెడుభక్ష్య విశేషము. "లడ్వాలుకోడిబల్లు." హంస. ౧. ఆ.

కోడియ. దే. వి. కోడెదూడ, వత్సతరము.

కోడీ. దే. వి. కోడిగ.

కోడు. దే. వి. 1. మంచములోనగువానికంబము; 2. ఊరిదరి నీటిపల్లము.

కోడుతాలు. దే.అ.క్రి.పండినపైరుమిక్కిలియెండు.

కోడె. దే. వి. 1. కాఁడిమరపడఁగినదూడ; 2. విటుఁడు. "ఎ.గీ. అడిగినంతయురోయిచ్చినట్టిక్రొత్త, కోడెఁజేకొనితమ వెళ్లఁగొట్టుటయును, బ్రాఁతితనమునలంజియఁబాయలేక, క్రీడయించుకలేక చేబోడిబోఁజుఁగు." కవిక. ర, ఆ.—విశే. తరుణము. "కోడెనాగముంబులుఁగులఁకుఁతన్నికొనిపోవుతేఅంగు." రామా. ౬, ఆ. (కోడియయొక్కరూపాంతరము.)

కోడెకాఁడు. దే. వి. విటుఁడు. "ధనులగుకోడెకాంద్రకునుదంగెటిజాన్నులు." రామా. ౧, ఆ.

కోడెరవుతు. ద్వ. వి. శివుఁడు, వృషభవాహనుఁడు.

కోణంగి. వై. వి. అంగములనువికారముగాఁజూపిబిచ్చమెత్తెడుదాసరి. "సీ. ఆశించునెపుడునత్యాసక్తినమ్మహానటుఁడు నేనగరిఁగోణంగియగుట." వైజ. ౧, ఆ.

కోణపుఁడు. సం. వి. అ. పుం. నైరృతుఁడు, మూలఱేఁడు.

కోణము. సం. వి. అ. పుం. 1. ఇల్లులోనగువానిమూల; 2. అంచు; 3. గంటలోనగువాని వాయించెడు కొడుపు; 4. దుడ్డుఁగోల; 5. వాద్యవిశేషము.

కోణుఁడు. సం. వి. అ. పుం. శనైశ్చరుఁడు.

కోదండము. ఉభ. దే. వి. బాలురనుదండించుటకై పట్టుకొనివ్రేలాడునట్లుమీఁదఁగట్టెడుత్రాడు. సం.అ.న. 1.విల్లు; 2.నాలుగుమూరలవిల్లు; 3. వెదురువిల్లు. పుం. 1. కనుబొమ; 2. ఒకానొకదేశము.

కోద్రంగము. సం. వి. అ. పుం. మంచె. "కోద్రంగస్తుతమంగస్స్యాత్." అ, పా. ద్వి. పు.

కోద్రవము. దే. వి. అ. పుం. కోరదూషము, ఆళ్లు.

కోన. యు. దే. వి. గోసమూహము. వై. 1. అడవి; "గీ. గోలయిట్టికారుఁగోనలోనిన్నెంటి, డించి చనఁగఁజనునె." అచ్చ. అర, కాం.—2. కొన; "కన్గోనలం దంద్ర యెక్కుడుదోఁచెన్." హరి. ఉ. 3, ఆ.—3. మూల; "సీ. క్రొంజీఁకటులుగ్రమ్ముకోనలఁగోనల ఘనమైనయోగిపుంగవులగవుల." సా. 3, ఆ.—4.కొండలయందలిమఱుఁగుచోటు*; "మానికపుఁగోనలలో నెలమావికోనలో." వసు. 3,ఆ.—5. దేశవిశేషము*. "కోనబిట్టేర్చెఁ గొట్టానఁదగిలె." ఆము. ౧, ఆ.

కోనత్రిమ్మరి. ద్వ. వి. కోఁతి, వనచరము. "కోనత్రిమ్మరిబిరుదులు." అచ్చ. యు, కాం.

కోనమనికి. ద్వ. వి. కోఁతి, వనౌకము. "కోనమనికి బంటుకలికి." అచ్చ. కిష్కిం, కాం. (ఇట్లు కోనటెంకి. మొ.)

కోనఱేఁడు. ద్వ. వి. నైరృతుఁడు, కోణపుఁడు.

కోనెలు. ద్వ. వి. కోనేలుయొక్కరూపాంతరము.

కోనేలు. ద్వ. వి. (కోన+ఏలు.) చుట్టుమెట్లుగలనలుచదరపుగుంట, పుష్కరిణి.

కోపకత్తె. మి. గ్రా. విశే. (కోపము+కత్తె.) కోపముగలది. (ఆఁడుది.)

కోపకాఁడు. మి. గ్రా. విశే. (కోపము+కాఁడు.) కోపముగలవాఁడు.

కోపగించు. వై. స. క్రి. కోపించు.

కోపగిల్లు. వై. అ. క్రి. కోపపడు.

కోపన. సం. వి. ఆ. స్త్రీ. కోపముగల ఆఁడుది. విశే. కోపముగలది.

కోపము. సం. వి. అ. పుం. క్రోధము, కినుక.

కోపి. సం. విశే. (న్. ఈ. న్.) కోపముగలవాఁడు.

కోపించు. సం. స. క్రి. కోపగించు.

కోపు. దే. వి. 1. బలపములోనగువానికడ్డి; 2. కడ్డీ; 3. అందము; "గీ. కత్తలానులయేపుమేల్కట్లకోపు, మదురుగోడలమెఱుపువాల్గలయొఱపు." రసి. ౧,ఆ.—4. వింటికొప్పు; "చ. మృతసర్పమునొక్కటివింటికోపునన్, బనివడితెచ్చివైచెనటు బ్రహ్మమునీంద్రునియంసవేదికన్." భాగ. ౧, స్కం.—5.బ.నమస్కారము; "వ.కైలాసనిలయామీకుఁగోపులు. పళ్యల్లలాటామీకు నేటికోర్లు. గౌరీమనోహరా మీకునమస్కారము." భీ.3,ఆ.—6.నాట్యముతీర్పు; "మ. నాలిగాన్నులపేరంగలనట్టువులగఱపఁగోపుల్చాపులేఁదీవపా, త్రలకు." య. ర, ఆ.—7. నిమిత్తము; "చ. వేఁటకోపునవరించినన్ దెరలుబోనులుగైకొనకొక్కయిట్టివచ్చినఁజను దెంచినాఁడ." య. 3,ఆ.—8. పార్శ్వము; "సీ. కరకంకణంబులుగల్లనఁజెలులిరుకోపులఁజేరిపిచోపులిడఁగ." శకుం. ర, ఆ.—9. విధము; "వ. కోపంబురూపంబుగైకొన్నకోపునసహంకరించి." ఉ, రా. ౭, ఆ.—10. సమయము; 11. చేఁపలగుడిగ్రుచ్చునట్టిసూది; 12.మద్యము; "మద్యమ్ము పేళ్లు, తినరుసారాయికోపన." వేం.

కోపుదారుఁడు. దే. వి. సరకులను బైటనుండి తెచ్చి యమ్మెడువాఁడు.

కోపువాఱు. దే. అ. క్రి. (కోపు + పాఱు.) అందగించు.

కోమ. దే. వి. 1. గోపురమువలె పెరిఁగిన పుట్టచివర; "ద్వి. మెఱుఁగుఁగోఱలనువల్మీకముల్ వెడలి, యుఱుపుట్టకోమలనునిక్కి." హరిశ్చ. ౧, భా.—2. ఆఁడుది. "గద్దరికారుజింకకోమా." అచ్చ. అర, కాం.

కోమటి. వై. వి. వైశ్యుఁడు. "భృత్య మాత్రవర్తించు పేదకోమటులము." మార్క. ౭, ఆ.

కోమలము. సం. వి. అ. న. నీళ్లు. విణ. మృదువు.

కోమలి. వై. వి. 1. చక్కఁదనముగల ఆఁడుది*; 2. ఆఁడుది*.

కోమలికము. వై. వి. చక్కఁదనము. "క. ఈముక్కు చెవులీ మొగ, మీ మేలిమిపాలుపుగలదెదేచెలువపునీ, కోమలిక మెఱుఁగుటకునై, రాముఁడు మెలఁగించిచూచెరమణీనిన్నుఁన్." రా. అర, కాం. ౧, ఆ.

కోయ. దే. వి. ఒకజాతిబోయ. "రగడ. కోయలరులి వెకోయకిఁకఁజెలికోయననవిలుకోయగనలును." చంద్ర.

కోయష్టికము. సం. వి. అ. పుం. చీకుఁగొక్కెర.

కోయిల. యు. దే. వి. 1. గుడి; 2. ఒకానొకదివ్యస్థలము. "క. కోయిలఁదిరుమలఁబెరుమా, కోయిలఁదిరుపతులఁగుంభకోణాదికపు, ణ్యాయతనంబులమాయం, బైయెక్కుడఁబోయెనొకొ మురాంతకుప్రతిమల్." కాశీ. ౫, ఆ.—వై. కోకిలము. "చ. కోయిలలయెలుంగులోలిఁగొనియింపుగఁజిల్కలతోడనెమ్మిమై, నలవడమాటలాడి." హరి. పూ. ౧, ఆ.

కోయు. దే. స. క్రి. 1. తీఁగలులోనగువాని ఛేదించు, లవించు; 2. పువ్వులులోనగువాని గిల్లు.

కోర. దే. వి. 1. గిన్నె; "ఎ, గీ. నాకుమిమ్ముపంటిలో కోత్తరులకియ్యఁ, గలిగెనింతకంటెఘనతగలదె, యనుచుఁగోరలోనిఘనసారగంధంబు, వలసినట్ల యొసఁగెవారలకును." వి,పు.౭,ఆ.—2. కల్లుత్రాగెడుగిన్నె, చషకము; "ఉ. అందఱిఁగైకొనంబనిచియాదటఁగాంతయుఁదానుశొక్కకో, రందనుపారదివ్యమదిరామధురామృతపానకేలియం, దందమొనర్పఁగాఁదొడఁగె." లక్ష్మీ. 3, ఆ. —3. తట్ట. "ఉ. కూరిమిమంత్రితోడనలకూబరుఁడేకతమాడి పెద్దబం, గారపుఁగోరఁగల్ప వనికాజనికాంతములైనచీరలున్, హారవిభూషణావళియు నమ్మిధునంబునకుంబ్రియంబుతో, నారదమౌనిచేత నదనంజదివించెఁగుచేరుపేరుగాన్." స్వా. ౫, ఆ.—విణ. పెద్ద. (కోరమీసము, ముచ్చుగోర.)

కోరంగి. సం. వి. ఈ. స్త్రీ. చిట్టేలకి.

కోరకము. సం. వి. అ. పుం, న. 1. మొగ్గ; 2. అరవిరిమొగ్గ; 3. తామరతూఁడు; 4. తక్కోలము.

కోరకొండె. దే. వి. బిడ్డలులోనగువారికి ముఖపార్శ్వమునవేసెడు కొండె.

కోరగించు. వై. అ. క్రి. 1. ముకుళించు*; "ఆ. కొమ్మకన్నుగవకు కోరగింపఁగఁబూచి, తఱచు జొత్తుగ్రక్కుదాసనంబు." (గవఁకు—కర్త.) స్వా. 3. ఆ.—2. మొలకెత్తు. "సీ. జలదానిలంబునఁబులకించెనోయనఁగుటజభూజంబులుకోరగించె." విక్ర. ౪, ఆ.

కోరటు, కోర్టు. ఆం. వి. న్యాయసభ.

కోరడి. దే. వి. ఆవరణముగా వేసినపొడి మట్టిగోడ, కరగోడ.

కోరదూషము. సం. వి. అ. పుం. కోద్రవము, ఆళ్లు.

కోరవాయి. ద్వ. వి. కోష్ఠశీర్షస్థమగువాయువు. "ఎ, గీ. కోరవాయియనఁగోష్ఠశీర్షస్థవాయువొప్పు." ఆం. భా. ద్వి. మ.

కోరవోవు. దే. అ. క్రి. (కోర+పోవు.) కొంకరలువోవు. "శరీరముకోరవోవఁగా." విక్ర. ౧, ఆ.

కోరసిగ. ద్వ. వి. కోరకొండె. "గీ. కోరసిగవేయుచోటనెకొమ్ముపుట్టి, చెఱిచెననికానియెంతైనఁజేయవచ్చు." రామా. ౨, ఆ.

కోరా. దే. విణ. కారికము, అనాహతము. (వస్త్రము.)

కోరాడు. దే. స. క్రి. (కోరి+ఆడు.) 1. ఏనుఁగులోనగునవికొమ్ములతో నేలఁబొడిచిదుమ్మెత్తిపైకిఁజల్లు; "ఎ. గీ. ఘనరజోవృష్టికెమీఁదికన్ను మొగుడఁ, గటిదెసలునిక్కఁబరితోలుకదలఁగిలు, మదముత్తకితనదులకీఁదడనుకృద్వ్యు, పాలితోఁదేంట్లుపఱవఁగోరాడెఁగరులు." ఆము. ౪, ఆ. "సీ. ఈ కొండసెలయేఱులీశ్వరువృషభంబుకోరాడుకూలముల్ గూడియొప్పు." హరి. ఉ. ౬, ఆ.—2. పందిముట్టెతో నేలకెల్లగించు; (చూ. క్రోడాడు.) 3. దుమ్ములోనగువానినెత్తి పైకిఁజల్లు. "తెలిదమ్మిధూళిఁగోరాడిరికంతుదంతులన." రామా.

౧, ఆ. (ఇది క్రోడాడు అను క్రియకు మాఱు రూపముగాఁ దోఁచుచున్నది.)

కోరాబంగారు. దే. వి. మట్టపుబంగారు.

కోరింద. దే. వి. లక్కగలిగెడి యొకానొకతీఁగ, జతూక.

కోరిక. దే. వి. 1. ఇచ్ఛ; "క. ఈకథయెవ్వరుచదివినఁ, గైకొన్నవిన్నఁగోరికను వ్రాసినవా, రేకాలముశంభునికృప, సాకల్యముగందు రైహికాముష్మికముల్." భల్లా. ౫, ఆ.—2. కోరుట; "కోరికయుబొల్లమియులేక." భార. శాం. ౬, ఆ.—3. వరము. "నలువకోరికలొసఁగెడినాఁడు." అచ్చ. యు, కాం.—విణ. అభీష్టము. "తగుకోరికలిచ్చెఁ బుళిందకోటికిన్." ఉ, రా. ౭, ఆ.

కోరికి. దే. వి. ఇచ్ఛ. "చ. ఇత్తెఱంగుకో, ర్కికిఁగత మేమిపాండవులగెల్చిధరన్ సగమీఁదలంచితే." భార. ద్రో. ౧, ఆ. (రూ. కోర్కి.)

కోరు. యు. దే. స. క్రి. 1. ఇచ్ఛించు; 2. కోరాడు. (దీనికి గ్రంథములయందు కోరాడు అని యే ప్రయోగము.) వై. వి. ధనేతరవస్తురూపమైనకప్పము*. "అరులకుఁగోరు పెట్టితిఁగదానినుఁదమ్ముఁడ." రామా. ౮, ఆ.

కోర్టు. ఆం. వి. న్యాయసభ.

కోఱ. వై. వి. దంష్ట్ర*. "ఉ. కోఱలుదీటుచున్ నయనకోణములన్ దహనస్ఫులింగముల్, కాఱఁగ." హరి. పూ. ౪, ఆ.

కోఱడము. దే. వి. 1. అపహాస్యము; "చ. వడిగొని కాలకేయభటవర్గము ద్రోచినఁదాను సేనలున్, గడఁగినిశాచరేశ్వరుఁడు క్రందుగఁదాఁకిరణంబు సంపడిన్, దొడిఁబడ వ్రేసెదీవ్రతరదోశ్శరనిన్ దనునీడఁబోకకో, ఱడమునబిట్టుగిట్టినమఱందిని ఱుంగకదుర్మదాంధుఁడై." నిర్వ. ౫, ఆ.—2. బ. అపహాస్యవచనము. "చ. ధనదునియొద్దకేగియు చితంబుగఁబల్కిపురంబుఁజొనిపా, మ్మనిమునుచెప్పుకోఱడములాడినమద్భుజశక్తియంబుజా, సనవరశక్తి మూలబలశక్తియొఱుంగఁగఁ జాటిచెప్పిర, మ్మనిచతురాతి భాషణుఁబ్రహస్తునిఁబుచ్చెనురా రిలంకకున్." నిర్వ. 3, ఆ.

కోల. ఉభ. దే. వి. 1. దండము; "ఎ, గీ. గొయ్యి, కోలఁద్రవ్వినమాత్రఁజొతాళయాన, మేలసిద్ధింప నేర్చు." భార. అశ్వ. 3, ఆ.—2. బాణము; "సీ. కోలఁదివెట్టఁగరానికోలలు హరిమీఁద నేసెదిగ్గాగంబులెల్లఁగప్ప." హరి. ఉ. ౪, ఆ.—3. పంటకట్టె; "సీ. బెడిదంపుఁగోలలు బెడఁగొందబహువర్ణచిత్రితాజినముపైచీరకాఁగ." భార. విరా. ౧, ఆ.—4. మగగుఱి. "గీ. గుదమునందేసుమాఱులుఁ గోలనొక్క, మాఱుదాపలిచేఁ బడిమార్లురెండు, చేతులను నేడుమాఱులుఁబ్రీతిమన్ను, చమరిశౌచంబుచేయుటచదురుఁదనము." విజ్ఞా. ఆచా. కాం.—విణ.దీర్ఘము. (కోలనిమ్మ. మొ.)—సం.వి. ఆ. స్త్రీ. 1.చవ్యమనుగంధద్రవ్యము*; 2.పిప్పలి*.

కోలంబకము. సం.వి.అ.పుం.వీణెయొక్కసర్వాంగము.

కోలకము. సం. వి. అ. న. 1. తక్కోలపుచెట్టు; 2. మిరియము.

కోలక్రోఁతులు. దే. వి. బ. కోఁతికొమ్మంచియనుబాలక్రీడావిశేషము. (చూ. అందలము.)

కోలగగ్గర. దే. వి.కాళ్లకుదారమును పెనఁచియెద్దులను మూటకట్టుగాకట్టెడుకట్టు. ("గీ. అసియుఁజొత్రయుఁదేఁబంపియాంత్రవల్లిఁ, గోలగగ్గరద్రోయఁదత్కుజముతోడ, నొఱగిరక్కసుతోదైన్యవిరహితముగ, ధర్మమెత్తిఁగించునూక్తినాతండువలికె." (ఇక్కడ కోలగగ్గరయనఁగాకాళ్లకుదారమును పెనఁచి యెద్దులను మూటకట్టుగాకట్టెడు కట్టువంటికట్టని తెలియుచునది.) ఆము. ౬, ఆ.)

కోలజున్ను. దే. వి. ఒకదినుసుజున్ను, ఔద్దాలకము.

కోలదబ్బ. దే. వి. ఒకదినుసు దబ్బ*.

కోలదళము. సం. వి. అ. పుం. నలియనెడు గంధద్రవ్యము*.

కోలదివియ. ద్వ. వి. వెలుతురుకట్టెలదివటీ. "గీ. వారుసంభ్రమించివడిఁగోలదివియలు, గొనుచు నలివుమిగులఁ గూడఁజొటి, నృత్తశాలఁజొచ్చి." "సం. సహసైవసమాజగ్ము రాచాయోల్కాస్సహస్రశః." భార. విరా. ౨, ఆ. (రూ. కోలదివ్వె.)

కోలనిమ్మ. దే. వి. నిడుపుదినుసునిమ్మ*.

కోలపాల. దే. వి. అర్కపుష్పిక*.

కోలపొన్న. ద్వ. వి. అంఘ్రిపర్ణిక*.

కోలము. ఉభ. దే. వి. వేషము. "గీ. గగనరంగస్థలంబునమిగులఁబ్రౌఢి, మమునఁగాళికనీలికోలము నటింపఁ, బొరిమొగంబునరాలునిప్పుకలనంగ, గుంపులైరాలెమహినింద్రగోపతతులు." ఆము. ౪, ఆ.—సం. అ. న. రేఁగుఁబండు. పుం. 1. పంది; 2. తెప్ప; ౩. ఒడి; 4. కౌఁగిలి.

కోలమెఱుఁగు. దే. వి. నిలువుమెఱుఁగు, ఐరావతి. "శివుదిక్కునందు వేకువఁగోలమెఱుఁగులు మెఱసె." హరి. పూ. ౭, ఆ.

కోలలవారు. దే. వి. బ. వేత్రధరులు. "వ. సైనికులం జేరుకొని వానియెక్కించిపురికోలుపుకోలలవారి యెలుంగులను." ఉ. హరి. ౩, ఆ.

కోలవల్లి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి.

కోలవస. ద్వ. వి. జటిల.

కోలాటకమ్మి. దే. వి. ఒకదినుసుకమ్మ. "సీ. కడియాలుఁబెక్కు జోకలయుంగరములు ముంగరయును గోలాటకమ్మజోడు." (పాఠాంతరము. ముంగరయుఁగోలాటంపుఁగమ్మజోడు.) కళా. ౭, ఆ.

కోలాటము. దే. వి. (కోల+ఆట.) చేతులఁగోలలుం చుకొని యాడెడి యాట. (చూ. అఱకడ.)

కోలాహలము. సం.వి.అ.పుం.కలకలము, అలబలము.

కోలి. సం. వి. ఈ. స్త్రీ. 1. రేఁగు; 2. గంగరేఁగు.

కోలు. దే. వి. 1. అనుప్రయుక్తమైనకొను ధాతువునకు భావార్థకరూపము; (ఇచ్చుకోలు, పుచ్చుకోలు. మొ.)—2. కొల్ల. "క. మున్నుగనేఁగారణముగ, నన్నియిడుమలనుభవించిరనుజులుఁవీరిలఁ, గన్నారఁజూతుఁగానిజ, గన్నుతభీష్మునకుఁగోలు గానీఁజాలన్." భార. భీష్మ. ౩, ఆ.—విణ. పెద్ద. (కోలుపులి, కోలుమొసలి, కోలుమూఁపులు. మొ.)—క్రి. విణ. మిక్కిలి. (కోలుమసఁగు.)

కోలుకాఁడు. దే. వి. 1. నియమించెడియధికారి; "క. పులికోలుకాఁడుగావున, నలయుకవరుసెఱిఁగివాని నసుపఁగనొకనాఁ, డొలసియొకచెవులపోతుకుఁ, గలయఁగనీవరుసయనుచుగ్రక్కునఁజెప్పెన్." పంచ. నా. ౧, ఆ.—2. కావలివాఁడు; 3. సుంకరి క్రిందిబంటు.

కోలుకొను. దే. అ. క్రి. 1. ఉత్సహించు; 2. తేఱుకొను; 3. వర్ధిల్లు. (రూ. కోల్కొను. ఉత్సహించుటకు.—"బంధువర్గమున్, ఘోరముగావధించుటకుఁగోల్కొనకున్నదిబుద్ధి." భార. ఉద్యో. ౪, ఆ.—తేఱుకొనుటకు.—"క. నరసూనునపుడుకర్ణుఁ, డిరుమూఁడుశిలీముఖంబు లెదనించినన్, ఛ్చిరయంబునఁగోల్కొనివా, నరదముఁదునిమెన్ సకేతుహయసూతముగన్." జై. ౭, ఆ.—వర్ధిల్లుటకు.—"క. దీపమడఁగఁజీఁకటియును, గోపమడఁగశాంతిగుణముఁగోల్కొనుక్రియ." పాండు. ౪, ఆ.)

కోలుతల. దే. వి. 1. ఎదుటనిలిచి యుద్ధముచేయుట; 2. (యుద్ధ)సన్నాహము. (రూ. కోల్తల. ఎదుటనిలిచియుద్ధముచేయుటకు. — "వ. శకునికడంగి యోధవరులతోమీరు కోల్తలసేయుండేను బెడ ముట్టునఁదాఁకి ధర్మనందనాదులసమయించెదనంచుసముద్ధతింగదిసె." సం. "యుద్ధ్యధ్వమగ్రతో యోధాః ప్రష్ఠతో హన్మి పాండవాన్." భార. శల్య. ౧, ఆ.— యుద్ధసన్నాహమునకు.— "వ. సుశర్మతమ్ముండు సంగతంబుగాఁగోల్తలసేసి రథసమూహంబుతో విరాటవ్యూహంబు నెదురుకొని." భార. విరా. ౩, ఆ. "అనికింగోల్తలసేయ." అచ్చ. యు. కాం.)

కోలుపడు. ద్వ. అ. క్రి. 1. చెడు, నశించు; 2. అగపడు. స. క్రి. పోఁగొట్టుకొను. (రూ. కోల్పడు. చెడుటకు. — "క. ద్రోణాచార్యునియుగ్రపు, బాణంబులకోర్చియతఁడుపడునంతకున, క్షీణధృతినసమసమర, క్షోణినిలిచికర్ణుచేతఁగోల్పడియెంగదే." భార. కర్ణ. ౩, ఆ.—అగపడుటకు.—"మ. అడవింగోల్పడుప్రాణియెయ్యదియు లేకాటోపమేపారన, చ్చెదుగండుగ్రతఁద్రవ్యజంబుదెసకున్ శీఘ్రంబయేతెంచె." హరి. పూ. ౮, ఆ.—పోఁగొట్టుకొనుటకు.—"క. తన, లలనంగోల్పడియెనతఁడులంకేశ్వరుచేన్." భార. అర. ౩, ఆ. "ఉ. భవదాత్మజుఁగోల్పడెఘోషయాత్రలోన్." భార. ఉద్యో. ౨, ఆ.) (ప్రే. కోలుపఱుచు.)

కోలుపాటు. ద్వ. వి. 1. చేటు; 2. పోఁగొట్టుకొనుట. (రూ. కోల్పాటు. చేటునకు. — "శా. కుంతీసూనునిచేతఁగర్ణునికనింగోల్పాటుపాటిల్లునే." భార. కర్ణ. ౩, ఆ.—పోఁగొట్టుకొనుటకు.—"గీ. ధరణిరాజ్యముకోల్పాటుఁదండ్రిచావు, నిష్టబంధువియోగంబు దుష్టయాతు, నిష్ఠురారణ్యవాసంబు నేఁడునాదు, దేహదాహంబుసేసెపైదేహికతన." రా. అర. కాం. ౨, ఆ.)

కోలుపోక. దే. వి. పోఁగొట్టుకొనుట. "ఉ. పంకజనాభ మాపడినపాటులురాజ్యము కోలుపోకయున్." భార. ద్రో. ౩, ఆ. (చూ. కోలుపోవు.)

కోలుపోవు. దే. అ. క్రి. చెడు. "గీ. ఇట్టులగుటయెఱిఁగియెల్లభంగులరహ, స్యఁబుకోలుపోనియట్లు గాఁగ, నడరుసీదుకొక్కకనురూపుమెట్టిది, యట్టిభోగభంగిననుభవింపు." (ఇక్కడ చెడుటయనఁగా బయలుపడుట.) భార. విరా. ౨, ఆ.—స.

క్రి. పోఁగొట్టుకొను. "సీ. తాతలచేఁబాలితంబై నమత్సురంబిటుకోలుపోదునేహీనవృత్తి." మార్క. ౬, ఆ. (ప్రే. కోలుపుచ్చు.)

కోలె. దే. వి. వెన్నుకోసినకాఁడ. ద్ర. కొలె. "దాని పత్సంబునిన్నటఁగోలెనుడుగకయఱచుచున్న యదియు." భార. ఆది. ౮, ఆ. "ఎ,గీ.ఇతఁడు పుట్టినకోలెను వెసకమెసఁగ, దర్పమునవర్తిల్లె." భార. విరా. ౧; ఆ.

కోలెమ్ము. దే. వి. (కోల+ఎమ్ము.) వీఁపునడుమఁ బూసపూసగాగొలుసువలెఁబెనఁచుకొనియుండెడి యెముక,కశేరుక. (ఇట్లుకోలెముక,కోలెమ్ముక.)

కోవ. దే.వి. 1. బిడ్డలకు గొంతునందుఁగలిగెడు వ్యాధి విశేషము. (చూ. అరిమి.) 2. పుట్టకోమ.

కోవిదారము. సం. వి. అ. పుం. కాంచనము*.

కోవిదుఁడు. సం. వి. అ. పుం. విద్వాంసుఁడు, చదువరి.

కోవు. దే. వి. ఆర్పునందగు ధ్వన్యనుకరణము. "కోవునవార్చినక్ దెసలకుంజరఘల్ బెదరెక్." కాశ. ౨, ఆ.

కోవురము. దే. వి. శత్రువునుబట్టుటకైపొంచెడుపొంచు. "గీ. ఉదయగిరిమీఁదఁగోవురంబుండినిగుడు, నహితరవిరశ్మిచేబద్ధుఁడగుచుఁదోడి, బలఁగమైనట్టిచుక్కలవలసత్రోవఁ, జూపనేతెంచెనన వేగుఁజుక్కవొడిచె." స్వా. 3, ఆ.

కోవెల. యు. దే. వి. గుడి. "కోవెలపారుపత్తెమున కుంబనిపూనియు." ఉ, రా. 2,ఆ.—వై. కోకిలము. "సీ. తులకించుమూడవతొలిపల్కురవళి కోవెలకూఁతలకునొక్కవింతనెఱప." య.౨,ఆ.

కోశకారము. సం. వి. అ. పుం. ఒకదినుసుచెఱకు.

కోశఫలము. సం. వి. అ. న. తక్కోలపుచెట్టు.

కోశము. సం. వి. అ. పుం, న. 1.కత్తియొఱ; 2.గుడ్డు; 3.జాజికాయబెరడు; 4.ఒకదివ్యము; (చూ.దివ్యము.) 5.పుస్తకము; 6.బొక్కసము; 7.కరఁగిపోసినవెండిబంగారములముద్ద; 8.ముష్కము; 9.మొగ్గ. (తత్త్వవిషయమున పంచకోశములు. — అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము.) (రూ. కోషము.)

కోశాతకి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆనడ*; 2. ఉత్తరేను*; 3. పొట్ల*.

కోశామ్రము. సం. వి. అ. పుం. కొండమామిడి*.

కోష్టు. వై. గ్రా. వి. మందుదినుసు, చెంగల్వకోష్టు.

కోష్ఠము. సం. వి. అ. పుం. 1. లోకడుపు; 2. సామగ్రులుంచెడు కొట్టు; 3. గాదె.

కోష్ణము. సం. వి. అ. న. ఇంచుకవేఁడి. విణ. ఇంచుకవేఁడిగలది.

కోసము. దే. అవ్య. నిమిత్తమును దెలుపునది. "ఉ. భూసుతకోస మేఁగనుక బొంకితివేనియుఁబెద్ద కాలముం, జేసినవాతపంబురహిఁజెందకనిష్ఫలమౌ." ఉ, రా. ౮, ఆ.

కోసలము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము.

కోసు. వై. వి. రెండువేలవిండ్లపట్టుకొలఁది, క్రోశము.

కోస్తా. ఆం. వి. సముద్రతీరము.

కోహకము. సం. వి. అ. పుం. దేహమణంచుకొన్నపిల్లి.

కోహళము. సం. వి. అ. పుం. 1. కాహళమనువాద్యము; 2. బజాఱుమాట.

కోహళుఁడు. సం. వి. అ. పుం. నాట్యశాస్త్రప్రవర్తకుఁడైన యొక ముని.

కోహూ. దే. వి. పరిహాసమునందగు ధ్వన్యనుకరణము. "వ.కేలుఁజఱచికోహూయనిగేలిసేయుఁగణికాకదంబంబులచప్పటలు." ఆము. ౪, ఆ.

కోళి. దే. విణ. ఆశ్చర్యమునొందినవాఁడు, విలక్షుఁడు. "సీ. కోళినాఁగనువెలుఁగుపడువాఁడనఁగ నువిస్మయాన్వితసంజ్ఞవెలయుచుండు." ఆం. భా. తృ. వి.

కౌ.

కౌ. దే. వి. వృత్తియందు కౌనుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (కౌఁదీఁగ. మొ.) (కవుయొక్కరూపాంతరము.)

కౌంతి. సం. వి. ఈ. స్త్రీ. రేణుకయనుగంధద్రవ్యము*.

కౌంతికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ఈఁటెకాఁడు.

కౌఁగిలి. వై. వి. భుజాంతరము, క్రోడము. (కవుఁగిలియొక్కరూపాంతరము.)

కౌఁగిలించు. వై. స. క్రి. ఆలింగనముచేయు. (కవుఁగిలించుయొక్కరూపాంతరము.)

కౌఁగిలింత. వై. వి. ఆలింగనము. (కవుఁగిలింతయొక్కరూపాంతరము.)

కౌఁగిలింపు. వై. వి. కౌఁగిలింత. (కవుఁగిలింపుయొక్కరూపాంతరము.) "సీ. తరితీపెఱుంగనితలిరులేపడిచూపుకరఁగింపనెఱుఁగనికౌఁగిలింపు." చంద్ర. (చూ. ఆరగింపు.)

కౌంజు. వై. వి. కపింజలము. "సీ. కౌంజుపౌంజులఁ బోవఁగానీకవానినో రణములఁబఱపిశీఘ్రుంబ తునిమి." రసి. ౧, ఆ. (కవుంజుయొక్క రూపాంతరము.)

కౌకృత్యము. సం. వి. అ. న. 1. అకార్యముచేయుట; 2. పశ్చాత్తాపపడుట.

కౌక్కుటికుఁడు. సం. వి. అ. పుం. 1. కపటముకలవాఁడు; 2. చేరువచూచుచుఁబోయెడివాఁడు.

కౌక్షింభర్యము. సం. వి. అ. న. పొట్టపోసికొనువానితనము.

కౌక్షేయకము. సం. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.

కౌచె. దే. వి. చేపమీఁది పొలుసు. (కవుచుయొక్క రూపాంతరము.)

కౌటతక్షుఁడు. సం. వి. అ. పుం. స్వతంత్రముగా పనిచేయు వడ్లంగి.

కౌటికుఁడు. సం. వి. అ. పుం. మృగపక్ష్యాదులను జంపి విక్రయించి జీవించువాఁడు.

కౌటిల్యము. సం. వి. అ. న. వంకరతనము.

కౌడు. వై. వి. కపటము. "క. అనుటయునతిమత్సరతన్, బెనఁగెడువారలనుగౌడుఁబెట్టిపఱచికై, కొనియెదనీవస్తువులని, మనముననూహించిచతురమతియేపారన్." పో. ౨, ఆ. (కవుడుయొక్క రూపాంతరము.)

కౌణపుఁడు. సం. వి. అ. పుం. నైరృతుఁడు, మూలఱేఁడు.

కౌతుకము. సం. వి. అ. న. 1. అనుభవింపని కోరికయందలి యాశ; 2. కోరిక; 3. పెండ్లియందుచేతఁగట్టుకొనెడు తోరము; 4. పండుగ; 5. స్త్రీపురుషపరిహాసము; 6. పైపైవచ్చినమేలు; 7. సంతోషము; 8. పాటలోనగు సుఖము.

కౌతూహలము. సం. వి. అ. న. అనుభవింపనికోరికయందలి యాశ, తమి.

కౌద్రవీణము. సం. విశే. (అ.ఆ.అ.) ఆళ్లుపండునది. (పొలము.)

కౌను. దే. వి. 1. నడుము; 2. వింటినడుము. "చ. పిడికెడుకౌనుఁ గొప్పుఁగని ప్రేముఁద్రివక్రసమాంగిఁజేసితేఁ, బిడికెడుకౌనుఁగొప్పుఁబయిఁజేర్చుగుణంబునుగంటినంచు." ఆము. ౧, ఆ. (వృత్తియందిదిపూర్వపదంబగునపుడునువర్ణంబునకువికల్పంబుగలోపంబగు. "అసదుకౌఁదీఁగయల్లాడుచుండ." భార. విరా. ౪, ఆ. నూదిజగాకవున్, లేఁగుఱ్ఱనునుంగవున్ అని ఉత్తరపదముగానుండునపుడు అంత్యోకారంబునకు లోపముగలుగ కొందఱు చెప్పియున్నారు.) (కవునుయొక్క రూపాంతరము.)

కౌపము. సం. వి. అ. న. నూతిజలము.

కౌపీనము. సం. వి. అ. న. 1. గోఁచి; 2. అకార్యము; 3. గుహ్యప్రదేశము.

కౌబేరము. సం. వి. అ. న. 1. చెంగల్వకోష్టు; 2. ఒకదినుసు పెండివంట.

కౌమారము. సం. వి. అ. న. బాల్యమునకు అవలి వయోవస్థ.

కౌమారి. సం. వి. ఈ. స్త్రీ. ఒక మాతృక.

కౌముదము. సం. వి. అ. పుం. కార్తికమాసము.

కౌముది. సం. వి. ఈ. స్త్రీ. చంద్రిక, వెన్నెల.

కౌమోదకి. సం. వి. ఈ. స్త్రీ. విష్ణువుయొక్క గద.

కౌరు. దే. వి. వస్త్రాధిక్యము. (కవురుయొక్క రూపాంతరము. "క. చివురాకువాతెఱ నల్లని, కవురానును సోగవెండ్రుకలు." హంస. 3, ఆ.)

కౌలటినేయుఁడు. సం. వి. అ. పుం. భిక్షుకియైన పతివ్రతకొడుకు.

కౌలటేయుఁడు. సం. వి. అ. పుం. 1. భిక్షుకియైన పతివ్రతకొడుకు; 2. అంకుటాలికొడుకు.

కౌలటేరుఁడు. సం. వి. అ. పుం. అంకుటాలికొడుకు.

కౌలవ. సం. వి. అ. పుం. ఒకకరణము. (చూ. కరణము.)

కౌలీనము. సం. వి. అ. న. 1. గొప్పవంశమునందలి పుట్టుక; 2. గుహ్యము; 3. పశుపక్ష్యాదుల జగడము; 4. జగడము; 5. నిందింపఁదగినపని.

కౌలు. దే. వి. రాజులోనగువారు ప్రజలులోనగువారికిచ్చునట్టి యొడంబడిక. "క. ఈళయునిళింద యునుబం, గాళియు మొదలైన పేరుగలదీవులలో, మేలైనసరకులాతని, కౌలున దిగు మాటనిజముగల వాఁడగుటన్." శుక. ౧, ఆ. (కవులుయొక్క రూపాంతరము.) కౌలుఖత్తులు.

కౌలేయకము. సం. వి. అ. పుం. కుక్క. విశే. మంచికులమునఁ బుట్టినది.

కౌశలము. సం. వి. అ. న. నేర్పరితనము.

కౌశలి. సం. వి. ఈ. స్త్రీ. కుశలప్రశ్నము.

కౌశల్యము. సం. వి. అ. న. కౌశలము.

కౌశికము. సం. వి. అ. పుం. 1. గుగ్గిలపుచెట్టు; 2. గుడ్లగూబ; 3. ముంగిస.

కౌశికి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక యేఱు; 2. పార్వతి.

కౌశికుఁడు. సం. వి. అ. పుం. 1. విశ్వామిత్రుఁడు; 2. ఇంద్రుఁడు; 3. నిఘంటువు తెలిసినవాఁడు; 4. పాములవాఁడు.

కౌశేయము. సం. విణ. (అ. ఆ. అ.) పట్టుది. (చీర.)

కౌసీద్యము. సం. వి. అ. న. 1. కుసీదభావము; 2. ఆలస్యము; 3. కునికిపాటు.

కౌస్తుభము. సం. వి. అ. పుం. విష్ణువక్షస్స్థలమునందలి మణి.

కౌక్షేయము సం. విణ. (అ. ఆ. అ.) ఉలవలు పండునది. (పొలము.)

క్ర.

క్రంగు. దే. వి. మ్రోఁగుటయందగు ధ్వన్యనుకరణము. (చూ. కొడుపు.)

క్రంత. యు. దే. వి. 1. పెండ్లికొడుకువారు పెండ్లికూఁతునకుఁ దీసికొనిపోయెడి ప్రధాన ద్రవ్యము; "వ. ప్రకృతికాంతక్రంత సురకాంతలఁ గూడుకొనిసంతరింప." ఆము. ౬, ఆ.—2. రచ్చ. "ద్వి. తనజాడఁదెలిసి క్రంతకుఁదీసికేని." హరిశ్చ. ౨, భా.—వై. 1. సందుత్రోవ*; "సీ. రచ్చలుక్రంతలురాజమార్గంబులువిపణిదేశంబులుఁవిశదములుగఁ, జేసిరి." భాగ. ౧౦, స్కం. పూ.—2. రంధ్రము*. "నృపాలుదేహముం గ్రంతలుచేసిచొచ్చెవిశిఖంబులు." జై. ౨, ఆ.

క్రందనము. సం. వి. అ. న. 1. అఱ్ఱు; 2. ఏడ్పు; 3. పిలుపు.

క్రందితము. సం. వి. అ. న. 1. ఏడ్పు; 2. పిలుపు.

క్రందిల్లు. వై. అ. క్రి. మ్రోఁగు. "క. అందముగ వీరకాహళ, దుందుభినిస్సహాణశంఖతూర్యంబులొగిన్, గ్రందిల్లె." వీర. ౪, ఆ.

క్రందు. వై. అ. క్రి. 1. మ్రోఁగు; 2. విలపించు*. "ఎ, గీ. కృతఘ్నునుగ్రకంటకసముదయముమీఁదఁ, గ్రందనదిమియు." భార. అను. ౪, ఆ.-వి. 1. మ్రోఁత; "సీ. సిరిఁబాసియునునొక్కచింతయులేకవీచులక్రందడంగినజలధివోలె." భార. శాం. ౪, ఆ.—2. సందడి*; 3. ఉపద్రవము*; "గీ. ఏలత్రేపల్లెపెద్దవారిల్లువెట్టి, గొనిరికృష్ణుఁబోనిచ్చినఁగ్రూరులైన, రక్కసులులోను గాఁజేయు క్రందులెల్ల, నుడుపఁదమకు దిక్కైనవాఁడొరుఁడుగలఁడె." హరి. పూ. ౮, ఆ.—4. తఱుచు*. "క. ప్రస్పందితపాతకరవముల, క్రందునధర్మజుఁడు మేలుకనియె." భార. ద్రో. ౨, ఆ.

క్రందుకయ్యము. ద్వ. వి. దొమ్మియుద్ధము. "గీ. క్రందుకయ్యంబులోన నరాతిభయద, బాహువిక్రమనీవిట్లుపాడచారి, వగుటవలదని." భార. భీష్మ. ౨, ఆ.

క్రందుకొను. ద్వ. అ. క్రి. 1. అతిశయించు; "కనివినయంబుక్రందుకొనఁగాఁబ్రణమిల్లి." జై. ౭, ఆ.—2. తఱచగు. "క. గగనమునసురవిమానము, లగణితముగఁగ్రందుకొనియె." భార. ఆర. ౪, ఆ. (ప్రే. క్రందుకొలుపు.)

క్రంప. దే. వి. కంపకు మొదటిరూపము.

క్రకచపత్రము. సం. వి. అ. పుం. తేఁకుచెట్టు.

క్రకచము. సం. వి. అ. పుం. 1. అంపము; 2. వెణుతురుచెట్టు.

క్రకరము. సం. వి. అ. పుం. 1. కక్కెర; 2. అంపము; 3. వెణుతురుచెట్టు. విణ. బీదవాఁడు.

క్రక్కస. వై. విణ. కఠినము. "ఉ. ఆక్రక్కసజన్వనింగరముగారవమొప్పఁగఁ జూచియిట్లనున్." వై. ౫, ఆ.

క్రక్కు. దే. స. క్రి. కడుపునవికారమెత్తితిన్నదివెడలనుమియు. వి. 1. కడుపునవికారమెత్తితిన్నదివెడలనుమియుట; 2. వ్యాధివిశేషము.

క్రక్కెర. వై. వి. కక్కెరకు మొదటిరూపము, క్రకరము.

క్రచ్చఱ. దే. ద్ర. క్రి. విణ. (క్రచ్చు+అఱన్.) 1. నిష్కల్మషముగా; "చ. జగత్త్రయంబుఁగ్రచ్చఱ భవదీయరక్షణమునందివెలుంగుచునుండు." భార. ఆర. ౭, ఆ.— 2. శీఘ్రముగా. "చ. క్రచ్చఱ మునివర్గవాహనుఁడవైచనుదెమ్మనుము." భార. ఉద్యో. ౧, ఆ. "క్రచ్చఱఁదనక్రేవనున్నఘనచాపముఁదాల్చి." రా. యు, కాం.

క్రచ్చే. దే. స. క్రి. చుట్టుకొను. "వ. మచ్చరంబిచ్చంబెచ్చుపెరుగంజెచ్చెరంజొచ్చిక్రచ్చి." రామా. ౫, ఆ.—వి. పేనినత్రాడులోనగువానియందు ఉపయుక్తముకాని తృణాదులయంశము.

క్రచ్చేకొను. దే. స క్రి. చుట్టుకొను. "క. వచ్చివసురాజశేఖరుఁ, డిచ్చినముద్రికలతొంగియెదుటనిడిచెలుల్, క్రచ్చుకొనియడుగనిట్లను, నచ్చెడియతనియుదంతమాద్యంతంబున్." వసు. ౪, ఆ.

క్రతుధ్వంసి. సం. వి. న్. పుం. శివుఁడు, జన్నపుగొంగ.

క్రతుభుజుఁడు. సం. వి. జ్. పుం. దేవత, జన్నపుఁదిండి.

క్రతువు. సం. వి. ఉ. పుం. 1. యజ్ఞము; 2. ఒకానొక ఋషి.

క్రథనము. సం. వి. అ. న. వధ, కొల.

క్రన్న. దే. ద్ర. క్రి. విణ. 1. శీఘ్రముగా. "తరల. తరుణి ద్రౌపదియిట్లు పాండవధార్తరాష్ట్రులదైన భీ, కరపరస్పరకోపవేగము క్రన్నఁ బాచి." భార. సభా. ౨, ఆ.—2. పిమ్మట; "గీ. మున్ను నన్నోటు వడిమతితన్ను నోటు, పడియెనో తన్ను మున్నోటుపడివిభుండు, క్రన్న నన్నోటువడియెనో యన్న నాకు, నెఱుఁగఁ జెప్పుమదీనినీ వెఱుఁగుదేని." భార. సభా. ౨, ఆ.—3. మరల. "గీ. ఇన్న కేంద్రుచేతమున్న గృహీతమై, యున్న నాకరంబు క్రన్ననింక, నెరులకర్హమగునె." భార. ఆది. 3, ఆ.

క్రమణము. సం. వి. అ. న. అడుగిడుట.

క్రమము. సం. వి. అ. పుం. 1. సొరిది; 2. అడుగిడుట; 3. అఱుముట; 4. బలిమి; 5. వడఁకు.

క్రమించే. సం. స. క్రి. 1. అతిక్రమించు; "మందాకాంచలముల్ క్రమించి కులధర్మప్రౌఢతుల్ దాఁటి." అని. 3, ఆ.—2. ఆక్రమించు. "ఆచక్రధరుని జరయనురాక్షసి వెరవునఁబట్టిక్రమించుఁబోండని." భార. మా. ౧, ఆ.

క్రముకము. సం. వి. అ. న. 1. పోఁక; 2. తప్పులము. పుం. 1. పోఁకచెట్టు; 2. ఎఱ్ఱలొద్దుగుఱి; 3. గంగరావిఱి; 4. నాగముస్తెఱి; 5. ప్రత్తిచెట్టు.

క్రమేలకము. సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె.

క్రమ్మఱఁబడు. ద్వ. అ. క్రి. (క్రమ్మఱన్ + పడు.) క్రమ్మఱు. "పోవుచువచ్చుచుఁగ్రందుక్రమ్మఱంబడుటయు." భార. ఉద్యో. 3, ఆ. (స్వార్థమున పడు.)

క్రమ్మఱిల్లు. దే. అ. క్రి.——పై.——"పఱచిన దేవకీసుతుఁడుపక్కననవ్వినఁగ్రమ్మఱిల్లి." పాండు. ర, ఆ. (రూ. క్రమ్మఱిలు.)

క్రమ్మఱు. దే. అ. క్రి. మరలు. "క్రమ్మఱిచూచుం జెవిదార్చినిల్చుమలయుఁన్." భార. ఆర. ౬, ఆ.

క్రమ్మఱుచే. దే. ప్రే. క్రమ్మఱఁజేయు. "ఉ. ద్రోణభీష్మాదులసన్నిధానముననమ్మెయిఁబల్కినపల్కుఁ దప్పఁగాఁ, గాదనిధర్మనందనుఁడు గ్రమ్మఱిచెన్ యదువీరకోపముల్." భార. ఆర. 3, ఆ.

క్రమ్ము. దే. అ. క్రి. 1. కవియు; "తదంగదేశమునందు మేఘమ్ము లెల్లకెలంకులంగడుఁగ్రమ్మి." భార. ఆర. 3, ఆ.—2. పైకుబుకు; "ఎ, గీ. రమణిపొరిఁబొరిఁగన్నీరు క్రమ్మఁజుట్టు, మెలఁగి కాకుల గ్రద్దలఁదోలఁగనడుచు, చున్నయది." భార. స్త్రీ. ౨, ఆ.—3. వ్యాపించు. "రక్తజలంబుపైపయిం గ్రమ్మఁగ." రా. ఆర. ౨, ఆ.

క్రమ్ముదల. దే. వి. క్రమ్ముట.

క్రమ్ముదెంచే. దే. అ. క్రి. (క్రమ్ము+ తెంచు.) పైకుబుకు. "సీ. బంధులకగపడ్డఁబాయునన్వయమనుకలఁకమైఁజెమటలుక్రమ్ముదేర." భార. విరా. ౨. ఆ. (స్వార్థమున తెంచు.)

క్రయము. సం. వి. అ. పుం. 1. వెల; 2. (వెలయిచ్చి) కొనుట.

క్రయవిక్రయికుఁడు. సం. వి. అ. పుం. (సరకును) కొని యమ్మెడువాఁడు, బేహారి.

క్రయించే. సం. స. క్రి. (సరకును వెలయిచ్చి) కొను, విలుచు.

క్రయికుఁడు. సం. వి. అ. పుం. (సరకును వెలయిచ్చి) కొనువాఁడు, విలువకాఁడు.

క్రయ్య. దే. వి. కాలువ. "క్రయ్యలుగట్టియున్న రుధిరస్థలులున్." రా. యు, కాం.

క్రయ్యఁబడు. ద్వ. అ. క్రి. (క్రయ్యన్+పడు.) కలయు. "క. వెయ్యేఁడ్లయినను నీతోఁ, గ్రయ్యంబడియున్న వాఁడఁ గామసుఖములన్." భాగ. ౯, స్కం. (స్వార్థమున పడు.)

క్రయ్యము. సం. విణ. (అ.ఆ.అ.) కొనుటకు అంగడియందు పఱపఁబడినది. (సరకు.)

క్రయ్యు. దే. అ. క్రి. కలయు. (చూ. క్రయ్యఁబడు.)

క్రల్లవడు. ద్వ. అ. క్రి. ఎండు. "క. తరులెల్లఁ గ్రల్లవడఁగా, విరళములైనీడలున్న విధమొప్పెనహా, స్కరరుచులతోడఁదలపడి, యరవరలైతుమురుతుమురులైపడిన క్రియన్." హరి. పూ. ౬, ఆ.

క్రవ్యము. సం. వి. అ. న. మాంసము, పొల.

క్రవ్యాత్తు. సం. వి. ద్. పుం. రాక్షసుఁడు. విణ. మాంసము తినువాఁడు.

క్రవ్యాదుఁడు. సం. వి. అ. పుం.——పై.——

క్రవ్యాశి. సం. వి. న్. పుం.——పై.——

క్రా.

క్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. (చూ.) క్రమణము.

క్రాఁక. దే. వి. కాఁకయొక్క రూపాంతరము. (చూ. క్రాఁగు.)

క్రాఁగు. దే. అ. క్రి. కాఁగుయొక్క రూపాంతరము. (తపించుటకు. — "దుర్వారభవత్ప్రకోపమునఁ గ్రాఁగె." భార. శాం. ౧, ఆ.)

క్రాఁగుడు. దే. వి. కాఁగుడుయొక్క రూపాంతరము.

క్రాఁచు. దే. ప్రే. కాఁచుయొక్క రూపాంతరము.

క్రాయకుఁడు. దే. వి. అ. పుం. (చూ.) క్రయికుఁడు.

క్రాయు. దే. స. క్రి. 1. ధ్వనిపూర్వకముగా కళ్లె లోనగువానినికంఠమునుండినోటికిఁదెచ్చికొను; "స. ధవళలాంగూలపల్లవచాలనంబులుకౌముదీచ్ఛాయలఁ గ్రాసియుమియ." కాశీ. ౪, ఆ.— 2. క్రక్కు; "మ్రింగియుఁ గ్రాయు." నై. ౭, ఆ.— ౩. ఉమియు. "కడలినీరభ్రకలభముల్ క్రాసె." ఆము. ౪, ఆ.

క్రార. దే. వి. (క్రయ్యు+ర.) (జడ్డయై యొకయ క్షరముతో) కలయురేఫము.

క్రారవడి. దే. వి.——పై.——(స్వార్థమున వడి.)

క్రాలు. దే. అ. క్రి. 1. (టెక్కొము) అల్లలాడు; "వ. ఈరాజు నీరాజనకరణంబులకు రండనుచు నమరకాంతలఁబిలుచునోజం గ్రాలు నూతనకేతనంబులును." రా. అ, కాం.—2. గిరగిరఁదిరుగు; "క. నేలకునల్లెఁడుపొడవునఁ గ్రాలుచుమును మెఱయుగురునిరథచక్రములు." భార. ద్రో. ౫, ఆ. — ౩. చెదరు; "ఉ. కాలమునాఁటిమృత్యువు ముఖంబునఁబోలుచువిస్ఫులింగముల్, క్రాలఁగ దేవసంఘములుకంపము నొందఁగ." భాగ. ౬, స్కం.—4. సంచరించు; "ఎ, గీ. గాలిపడగయాకసమునఁ గ్రాలుత్రోవ." ఉ, హరి. ౫, ఆ. — 5. సంచలించు; "ద్వి. ఏలెవధూమణియెన్నిచందములఁ, గ్రాలుచునున్నాఁడఁగటకటాయనవు." రా. అర, కాం.—6. సంభ్రమించు; "క. ఆలోనన భోజపతిని, వాలమ్ములఁబొదివిరెల్లవారలుదానక, దూలకతఁడు బలువిలుగొని, క్రాలుచు నాభీమముఖ్యరథికులముంచెక." భార. ద్రో. ౪, ఆ.—7. వ్రేల్లు; "క. కైలాసనగమునందును, గ్రాలెడు ప్రావృట్పయోధరము చందమునక్, లాలితకటిభాగంబున, నీలాంబరమమరురాము నింబొడఁగాంచెక." వి, పు. ౭, ఆ.—8. ప్రవర్తిల్లు. "చ. గుణమిదిదోషమిట్టిదనికొంతయెఱింగినఁగాకయిట్లువి, గ్గుణతయపట్టిక్రాలుతమకుందగువారలుచెప్ప సౌమ్యభాషణమునిరర్థకంబు." నిర్వ. ౬, ఆ.

క్రాలుగంటి. దే. వి. (క్రాలు+కన్ను.) 1. చలించునట్టికన్నులుగలఆఁడుది; 2. ఆఁడుది. (తరళేక్షణ.)

క్రి.

క్రి. దే. విశే. వృత్తియందుఁ గ్రిందుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. (దీనికి పరుషసరళములు పరములగునపుడు నుమాగమమును తదితరములు పరములగునపుడు పరవర్ణమునకు ద్విత్వమును వచ్చును. ఉదా. క్రిందల, క్రియ్యాటు. మొ.) (ఇది దీర్ఘాంతమునగు. చూ. క్రీ.)

క్రించు. వై. విశే. అల్పుఁడు*. "ఉ. నీప్రేమకువచ్చుదాసునకుఁ గ్రించుఁదనంబున నెగ్గుచేసితిక." భాగ. ౯, స్కం. (కించుయొక్క రూపాంతరము.)

క్రించుఁడు. వై. విశే.——పై.——"మ. జననిందంబడలేకనిన్నుఁగఠిన స్వాంతంబుతోఁగాననం,బునఁ ద్రోయించినతప్పుచాలకజగంబుల్ చూచి శోకింపఁగ్రిం, చునిచందంబునరచ్చపెట్టితినఁటంచుం డాఁగిపోనేలసాం, పుననేఁడింకొకసాఁనీనగుమొగంబుంజూపవేజానకీ." ఉ, రా. ౭, ఆ.

క్రిందల. దే. వి. (క్రిందు+తల.) క్రిందగుతల. "సీ. మోముఁదమ్మికిఁదేఁటి మొత్తమైపొగపర్వ వ్రేలుఁ గ్రిందలగాఁగవృక్షశాఖ." పాండు. ౨, ఆ.

క్రిందు. దే. వి. 1. అధోభాగము; "గీ. వృష్టితతెని డ్డజనఁ ద్రావఁ గ్రిందనుండి." ఆము. ౭, ఆ. — 2. గతకాలము. (క్రింద జరగినవన్ని పోనీ ఇఁక జరగవలసినది యోచింపుము.) (వృత్తియందు అంత్యవర్ణలోపము. చూ. క్రి. క్రీ.)

క్రిందుపడు. ద్వి. అ. క్రి. అడుగుపడు. "క. తనవామపదాంగుష్ఠం, బున నదిమె దశాస్యువాస్తములు క్రిందుపడక." ఉ, రా. ౩, ఆ. (ప్రే. క్రిందు పఱుచు.)

క్రిక్కి. దే. వి. బట్టువాఁడు, వంది. "ఎ, గీ. బట్లు క్రిక్కులనఁబొరకులకు రాగిల్లు." వేం.

క్రిక్కిఱించు. దే. అ. క్రి. క్రిక్కిఱియు. "క. పలుకునెడఁబార్థసేనా, కలకలములు నిజపురోపకంఠసరణిది, క్కులఁగ్రిక్కిఱింప." జై. ౭, ఆ.

క్రిక్కిఱియు. దే.అ.క్రి. (క్రిక్కు+ఇఱియు.) ఎడములేకవ్యాపించు. "చ. వాఁడుఁఅకనిశాతసాయకములొక్క మొగింబడిమేనియందుఁగ్రి, క్కిఱియఁగఁజేసి." భార. విరా. 3, ఆ. (కొన్నిచోట్ల వృత్తియందంత్య వర్ణలోపము. క్రిక్కిఱిచన్నదోయి. మొ.)

క్రిక్కు. దే. వి. కిఱుకుయొక్కరూపాంతరము.

క్రిమి. సం. వి. ఇ. పుం. 1. పురుగు; 2. చెట్టుమీఁది నల్లపురుగు; 3. లక్క.

క్రిమిఘ్నము. సం. వి. అ. పుం. వాయువిళంగము.

క్రిమిజము. సం. వి. అ. న. అగురువు, అగలు.

క్రిమినల్. ఆం. విశ. నేరములసంబంధమైన.

క్రియ. సం. వి. ఆ. స్త్రీ. 1. ధాత్వర్థము; 2. చేయుట; 3. చేష్ట; 4. పని; 5. ఆరంభము; 6. పూజ; 7. ఉపాయము; 8. చికిత్స; 9. ప్రాయశ్చిత్తము; 10. వ్యవహారమునందు నిశ్చయమును బుట్టించునట్టి లిఖితము సాక్ష్యములోనగునది; 11. శిక్ష; 12. విధము. "సీ. అంకిలిమేల్కనుతనిధృష్టద్యుమ్నుఁబట్టినక్రియఁదలపట్టియీడ్చి." భార. సౌ. ౧, ఆ. (కడపటి యర్థమునకు తెనుఁగునమాత్రము ప్రయోగము.)

క్రియాకారము. సం. వి. అ. పుం. ప్రతిజ్ఞ.

క్రియాకారుఁడు. సం. వి. అ. పుం. క్రొత్త శిష్యుఁడు.

క్రియావంతుఁడు. సం. విశ. (త్.ఈ.త్.) పనియందు పూనికగలవాఁడు.

క్రియ్యు. వై. అ. క్రి. కృశించు. "ఉన్న మానము లెల్లఖిన్నంబులైవగఁగ్రిస్సియున్న." భాగ. ౧౦, స్కం. పూ.

క్రీ.

క్రీ. దే. విశ. వృత్తియందుఁ గ్రిందుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (ఉదా. క్రీఁగడుపు, క్రీఁదొడ, క్రీనీడ, క్రీయూట. మొ. ఇక్కడ దీర్ఘాంతముగాన నిండుసున్న యును పరవర్ణమునకు ద్విత్వమునురాదయ్యె. చూ. క్రి.)

క్రీఁగడుపు. ద్వ.వి. (క్రిందు+కడుపు.) పొత్తికడుపు.

క్రీఁదొడ. దే. వి. (క్రిందు+తొడ.) తొడకులోపలి భాగము.

క్రీవాడ. ద్వ. వి. (క్రిందు+వాడ.) పాటిపొలము.

క్రీడ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆట్లాట; 2. పరిహాసము; 3. దూఱు.

క్రీడి. వై. వి. కవ్వడి, అర్జునుఁడు.

క్రీడించె. సం. అ. క్రి. ఆట్లాడు.

క్రు.

క్రుంకు. దే. అ. క్రి. 1. మునుఁగు; 2. అస్తమించు; 3. చచ్చు. "శా. శంకాకీర్ణమనస్కదానవరిపుల్ చక్రాయుధుండింతలోఁ, గ్రుంకెంబోయనిభీతులైరి." ఉ, హరి. ౬, ఆ.—వి. మునుక.

క్రుంకుడు. దే. వి. అస్తమయము. (చూ. క్రుంకుడుగట్టు.)

క్రుంకుడుగట్టు. ద్వ. వి. అస్తపర్వతము. "సీ. నలిరేయుఁబగలునునడకకానఁగరాదు పుట్టుగ్రుంకుడుగట్లుపెట్టిరందు." య. 3, ఆ.

క్రుంకుమల. ద్వ.వి.——,వై.——(ఇట్లు క్రుంకుమెట్టు. మొ.)

క్రుంగఁబడు. ద్వ. అ. క్రి. (క్రుంగన్ + పడు.) క్రుంగు. "సీ. బలభరంబునఁగ్రుంగఁబడునుర్వి మ్రోఁతకు ఫణులాదికూర్మంబుఁబడఁకుదురూఱ." రా. యు, కాం. (స్వార్థమున పడు.)

క్రుంగిలు. దే. అ. క్రి.——వై.——"రెమ్మిపోఁక ముడియూడ్చినఁగ్రుంగిలిరెండుకొంగులుంబిగ్గన డంచుచుఁ విడిచిపెట్టదు." విజ. ౨, ఆ.

క్రుంగు. దే.అ. క్రి. 1. క్రిందికి అడఁగు; 2. దిగఁబడు.

క్రుంచము. సం. వి. చ్. పుం. క్రౌంచపక్షి, కొంచ.

క్రుక్కు. దే. స. క్రి. 1. వేలులోనగువానిఁజేతిబొటనవ్రేలిగోటితోఁచిదుపు; 2. అడఁచు; "సీ. పాడమురసావేశమునవచ్చు నర్థోక్తులాదవినాలుక కురాకుండఁగ్రుక్కి." స్వా. 3, ఆ.—3. తుఱుఁగు. "ఉ. అక్కమలాయతాక్షుఁడుభయంకరబాహువుదైత్యుకుక్షిలోఁ, గ్రుక్కినఁదద్దయుంబలిసిరోగము పేఁశులచేతమేనికిఁ, వెక్కసమైనచందమున విహ్వలభావముచేసి." వి, పు. 2, ఆ.

క్రుక్కుడు. దే. వి. క్రుక్కుట.

క్రుధ. సం. వి. ఆ. స్త్రీ. కోపము, కినుక. (ఇది ధకారాంతమునగు.)

క్రుద్ధుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) కోపము నొందినవాఁడు.

క్రుమ్మరిల్లు. దే. అ. క్రి. క్రుమ్మరు, (రూ. క్రుమ్మరిలు.)

క్రుమ్మరు. దే. అ. క్రి. సంచరించు, తిరుగు.

క్రుమ్ము. దే.స.క్రి. పొడుచు. "ఈటియలఁగ్రుమ్మి" య. ౨, ఆ.—వి. (కొమ్ముల) పొడుపు.

క్రుమ్ముడు. దే. వి. (కొమ్ముల) పోడుపు.
క్రుమ్ముడుపడు. ద్వి. అ. క్రి. (క్రుమ్ముడు + పడు.) పోటుపడు.
క్రుమ్ములాడు. దే. అ. క్రి. (క్రుమ్ములు+ఆడు.) క్రుమ్ముకొనిపోట్లాడు. "గీ. కొసరకాఁబోతు వాఁబోతుఁగ్రుమ్ములాడ, నడిమిలేఁబెయ్య దెసవచ్చె నాకునిపుడు." కాశీ. ౨, అ.
క్రుయ్యఁబాఱు. ద్వి. అ. క్రి. (క్రుయ్యక్+పాఱు.) క్రుయ్యు. "సీ. పలుక నెంతయుఁగ్రుయ్యఁబాఱి ననునఁజెక్కులందంద తడిపెడునశ్రువారి." హరి. ఉ. 3, ఆ. (స్వార్థమున పాఱు.)
క్రుయ్యు. వై. అ. క్రి. 1. కృశించు; "చ. పడఁకుచు రోమకోటినిలువంబడి మేనులుమూలఁగన్నులం, దుడుగక బాష్పముల్ వడియుచుండఁదలల్ దిగవైచి నోరఁద్రే, గుడుదొరఁగంగ నెంతయును గ్రుస్సి ఖురంబులు వ్రస్సి పుర్వులు, గ్గడువుగఁగాఱఁ దద్దయును గాఁతీయఁబోఁదె వ్రజంబునం బసుల్." హరి. పూ. ౬, ఆ.—2. వెనుదీయు*. "ఉ. ఎయ్యెడఁగయ్యముల్ గలవొ యెవ్వరుచివ్వలకుత్సహింతురో, క్రుయ్యకయంచుఁగోరి వెసఁగ్రుమ్మరుచుండుదు నెందు నేను." హరి. పూ. ౭, ఆ.
క్రుష్టము. సం. వి. అ. న. 1. ఏడుపు; 2. సద్దు.
క్రుళ్లగించు. దే. అ. క్రి. (మనసులో) దుఃఖించు.
క్రుళ్లగింత. దే. వి. (మనసులో) దుఃఖించుట.
క్రుళ్లు. దే. అ. క్రి. 1. క్రుళ్లగించు; "సీ. కోపశోకంబులఁగ్రుళ్లుచుఁదనలోనమండుచు దితిచాలమఱుఁగఁదొడఁగె." భాగ. ౬, స్కం.— 2. అవియు; "గీ. పిన్నయయ్యునుగుణములఁబెద్దగాన, వానిజీవనమేమియుహీనపడక, యుండెనయ్యుక్కిఁగనుఁగొనిగుండెలెల్లఁ, గ్రుళ్లుచుండంగవడి నెలుకుందికుంది." భో. ౬, ఆ. — 3. (కాలమతిక్రమించుటచే ఫలాదులు) నలుపుపాఱిచెడు.
క్రుళ్లుపోతు. దే. విణ. క్రుళ్లగించుస్వభావముగలవాఁడు.

క్రూ.

క్రూరము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నొప్పించునది; 2. భయంకరమైనది; 3. గట్టిది.
క్రూరు. దే. విణ. వాఁడి. "గీ. క్రూరుమొనవెట్టినట్టులుకొందఱుజ్జ్వ, లాయుధములుఁగంకటములునమరనున్నఁ, జూచిచావనివారనిచూడఁజేర, నరుగకున్నవికంకగృధ్రాదులలికి." భార. స్త్రీ. ౨, ఆ. (దీనికి ప్రయోగాంతరము దొరకినదికాదు.)

క్రే.

క్రే. దే. విణ. వృత్తియందు క్రేవశబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (ఉదా. క్రేగన్ను, క్రేగయి. మొ.)
క్రేఁటు. దే. అ. క్రి. 1. గొంతెదుపుతీఱుటకు సకిలించునట్లు శబ్దించు; "వ. ఉమ్మలికయింతయేటికనుటయునబొబ్బటిగ్రేఁటుచునిట్లనియె." స్వా. ౬, ఆ. — 2. తొట్రుపడు. "ఉ. అమాసచీఁకటిం, గ్రేఁటుచు నేగుదెంచెనదు రేయిసిజోరుఁడుకన్నపెట్టఁగన్." భల్లా. ౧, ఆ.
క్రేఁటుకొను. దే. అ. క్రి. గొంతెదుపుతీఱుటకు సకిలించునట్లు శబ్దించు. "క. పాటితకరిదంతద్యుతి, పాటచ్చరగండఫలకభాగంబులపైఁ, గాటుకకన్నీరొలుకఁగ. మాటవెడలఁగ్రేఁటుకొనుచుమానినిపలికెన్." స్వా. 3, ఆ. (స్వార్థమున కొను.)
క్రేగన్ను. దే. వి. (క్రేవ+కన్ను.) కడకన్ను, కటాక్షము.
క్రేగయి. ద్వి. వి. (క్రేవ + కయి.) హస్తాగ్రము. "చ. మంచపుఁగోడుతాలుపరిమన్కిబిడారపుమెట్టుఁగ్రేగయిం, గొంచకయెత్తినట్టినిను." అచ్చ. యు, కాం.
క్రేడి. దే. వి. సంబావుతోఁ గలసిన కారులోనగు ఎఱ్ఱవడ్లు.
క్రేడించు. దే. అ. క్రి. తొలఁగు. "క. ఓడితిమెమే మురణమునఁ, గ్రీడికిఁగ్రేడించిరాక గెలుపేయతఁడె, చ్చోఁడాఁగిపోయెనొకొమా, తోడిబవరమిట్లు తానుదొలఁగినఁదెగునే." భార. ద్రో. ౧, ఆ.—స. క్రి. అలక్ష్యము చేయు. "ఎ, గీ. ఉఱక యాతఁడుకురుసేనఁదఱియఁజొచ్చె. వ. ఇట్లు గ్రేడించి గాంగేయుండించిగాండీవితనయరదంబురయంబున. క. పఱపిరథికులనుసూతుల, నఱకిన." భార. భీష్మ. ౨, ఆ. (దీనికి గ్రామ్యరూపము కేడించు.)
క్రేడిసేయు. దే. స. క్రి. (క్రేడి+చేయు.) పరిహాసము చేయు. "వ. విలయమార్తాండమండలంబు వేఁడిమిం గ్రేడిసేయుమూఁడవ బాణంబు తూణంబు నందిగుచునప్పుడు." జై. ౫, ఆ.

క్రేణి. దే. వి. 1. ఉన్నతపదము. "క. మించిధనమూసఁ బ్రజనెరి, యించుకురాత్ములకుఁ గ్రేణియిచ్చుటపతియూ, హించిననిండినచెలువవి, యించిశకులకులముసంగ్రహించుటకాదే." కవిక. ౨, ఆ. —2. పరిహాసము. "ఉ. నారియొకర్తుచొక్కపునలగలచక్కనిచిన్నపొన్నకుం, జేరిప్రసూనగుచ్ఛములశేషముగోసియుఁ గ్రేణినోర్తునీ భూరుహమెక్కుమన్ననగిపూయఁగఁజేయుదు నాకి దెంతయున్, మేరువుగాదు నానదినమేరువనం దగిపూచెఁగ్రమ్మఱన్." చమ. ౧, ఆ.

క్రేణించు. దే. స. క్రి. అలక్ష్యముచేయు. "సీ. కమలమెక్కటి నేను గాన్కగానిచ్చినఁగనుసన్నఁ గ్రేణింపఁజను నెసకియ." రామా. ౧, ఆ. (క్రేడించుయొక్క రూపాంతరము.)

క్రేణిసేయు. దే. స. (క్రి. క్రేణి+చేయు.) పరిహాసముచేయు. "ఉ. ఆయతబాహులున్ వెడఁదయైన సమున్నతవక్షముల్ సరో, జాయితలోచనంబులుఁ బ్రసన్నముఖంబు నుదాత్తరేఖయుం, గాయజుఁగ్రేణిసేయు ననఁ గౌశికుమీఱు ననంగవిభ్రమ, శ్రీయును బెంపునుం గలుగఁజేసి విధాత్రుఁడు పేడిఁజేసెనే." భార. విరా. ౧, ఆ. (క్రేడిసేయుయొక్క రూపాంతరము.)

క్రేతొట్టు. దే. అ. క్రి. (క్రేవ+తొట్టు.) గట్టొరయు. "వ. క్రేతొట్టుకడళ్లకైవడిఁగలయబెరయ." ఉ, హరి. 3, ఆ.

క్రేపు. దే. వి. 1. దూడ; "క. క్రేపులరూపములఁ జరించెదననుచున్." భాగ. ౧౦, స్కం. పూ.—2. (పర్వత) శిఖరము. "గిరిక్రేపులు మూఁపులు." స్వా. 3, ఆ.

క్రేయము. సం. విణ. (అ. ఆ. అ.) (వెలయిచ్చి) కొనఁదగినది. (పరక.)

క్రేయో. దే. వి. వెడలఁగొట్టుటయందగుధ్వన్యనుకరణము. "శా. ఈయోషిద్బాడబులన్ ధనంబుఁగొని క్రేయోయంచు మర్త్యాళిదు, ర్భాషల్ వల్కఁబురంబులో వెడలఁబంపంబాడి." భల్లా. 3, ఆ.

క్రేవ. దే. వి. పార్శ్వము. "శ్రీవిబుధద్రుమద్యుతులుక్రేవలఁదోఁపఁగ." కవిస. ౧, ఆ. (వృత్తియందు దంత్యవర్ణలోపము. చూ. క్రే.)

క్రేవు. దే. వి. సింహనాదమునందగుధ్వన్యనుకరణము. "ఎ.గీ. శంకరుఁడునందిపైనెక్కి హుంకరించి, యతిశయార్భటిక్రేవునవార్చి పేర్చి." అని. ర, ఆ.

క్రేళ్లు. దే. వి. బ. ఉన్నతి. "సీ. రోహిణాద్రియపెక్కురూపులైయున్నట్లు క్రీడాచలంబులక్రేళ్లుగలిగి." రా. యు, కాం.

క్రేళ్లుదాఁటు. దే. అ. క్రి. 1. ఎగిరిపడు; "ద్వి. మీలు, క్రేళ్లుదాఁటుచుమాటికినిసముల్లోల, కల్లోలములఁదేలుక్రమముఁగన్గొంటె." విష్ణు. పూ. ౨, ఆ.—2. గంతులిడు. "సీ. అడ్డంపునిడుపుటాఁబడ్డలగతిమన్నుఁబిళ్లుడొంకలనుండి క్రేళ్లుదాఁట." స్వా. ౨, ఆ.

క్రేళ్లుబ్బు. దే. అ. క్రి. (క్రేళ్లు+ఉబ్బు.) అతిశయించు. "సీ. ఆలజలంబులుధాత్రినవఘళింపకమున్న క్రేళ్లుబ్బువారియకీర్తిపంకము." కా. ౫, ఆ.

క్రేళ్లువాఱు. దే. అ. క్రి. (క్రేళ్లు+పాఱు.) గంతులిడు. "తే. మలఁగిగజకంధరముఁద్రుంచి తొలఁగనుతికి, కెంపుదళుకొత్తువాలుతోఁగ్రేళ్లువాఱు, నావృకోదరుపైఁ గవియంగఁజేయి, వీచెసేనకుఁగాళింగవిభుఁడుగడఁగి." భార. భీష్మ. ౨, ఆ.

క్రేళ్లుఱుకు. దే. అ. క్రి. (క్రేళ్లు+ఉఱుకు.) 1. ఎగిరిపడు; "సీ. కేలిమైనెక్కటలీలఁగ్రేళ్లుఱికెడు నాలుగసోగలమేలుడించి." భార. విరా. ౨, ఆ. —2. గంతులిడు; "సీ. హయముక్రేళ్లుఱుకునో యని రెండుకడలందు వాగెపట్టిరిమత్స్యవత్సపతులు." కళా. ౨, ఆ.—3. దూఁకు. "క. క్రేళ్లుఱికెందొలఁగంబగతుని, యఱకడనుండిభువిమీఁదికబ్బలియుండున్." హరి. పూ. ౭, ఆ.

క్రై.

క్రైలు. దే. వి. ధాన్యమునుతెచికొలుచుట, ఒబ్బిడి. ("వ. క్రైలుగనఱకిపగఱంజిఱ్ఱుముట్టాడుసహజసాహసులును." ఉ, హరి. ర, ఆ. ఇక్కడక్రైలు గననఁగాసర్వనాశముగననియర్థము. గ్రంథములయందిట్లు రేఫసహితముగానిది కానఁబడుచున్నది.)

క్రైలుదారి. దే. వి. క్రైలుచేయించెడి యధికారి.

క్రొ.

క్రొ. దే. విణ. వృత్తియందుఁగ్రొత్తశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (దీనికంటెంబరము లైనపరుషసరళస్థిరవర్ణములకుద్విత్వము కలుగును. క్రొక్కన్ను, క్రొక్కారు, క్రొగ్గండి, క్రొచ్చెలిక, క్రొత్తరఁగ, క్రొత్తలిరు, క్రొత్తావి,

క్రొన్నన, క్రొన్నలువు, క్రొన్నురువు, క్రొన్నెత్తురు, క్రొన్నెల, క్రొన్నేయి, క్రొమ్మంచు, క్రొమ్మడుంగు, క్రొమ్మావి, క్రొమ్మించు, క్రొమ్మిడుంగుఱు, క్రొమ్ముడి, క్రొమ్మెదడు, క్రొమ్మెఱుంగు, క్రొమ్మొగడ, క్రొమ్మొన, క్రొమ్ములక, క్రొవ్వాండి, క్రొవ్విరి, క్రొవ్వెద, క్రొవ్వేఁడి. మొ. కొన్ని చోట్లఁదత్సమపదము పరమగునపుడును ద్విత్వము కానఁబడుచున్నది. "సీ. పుష్కలావర్తకంబులులోనుగాఁగల క్రొమ్మేఘములు వృష్టికురియుచుండ." భీ. 3, ఆ. కొన్నియెడలపరుషములుపరములగునపుడుదీనికినుమాగమమువచ్చును. క్రొంజాయ, క్రొంజెమట, క్రొందమ్మి, క్రొందలిరు, క్రొంబంట, క్రొంబదను, క్రొంబసిఁడి, క్రొంబసిమి, క్రొంబుట్టము, క్రొంబువ్వు, క్రొంబోఁగ, క్రొంబోగడ. మొ.) (కొన్ని చోట్లఁ దత్సమపదములు పరమగునపుడును సుమాగమము కానంబడియెడి. ఉదా. క్రొంబులకలు. మొ.)

క్రొంకి. దే. వి. కొంకియొక్క రూపాంతరము.

క్రొంచె. వై. వి. కొంచయొక్క రూపాంతరము.

క్రొక్కారము. దే. వి. కోడికూఁత. "కార్కోడిగములక్రొక్కారంపుసందడి." చంద్రా. ౨, ఆ.

క్రొత్త. దే. విశే. 1. నూతనము; "సీ. క్రొత్తముత్యములతో రుద్రాక్షమాలిక లష్టోత్తరశతంబులలుతేఁదాల్చి." కాశీ. ౧, ఆ.—2. అపూర్వము. "క. తద్దా, రణశిలలీవృష్టిమిగులఁగ్రొత్తయగుచువీక్షణములకత్యద్భుతకా, రణమైతనరార." కళా. ౬, ఆ. (వృత్తియందు అంత్యవర్ణలోపము. చూ. క్రొ.)

క్రొత్తడము. దే. వి. కోటబురుజు. "సీ. క్రొత్తడంబులకెంపుఁగ్రొత్తడంబులరంగు నింగికిఁదోఁపువన్నియలునింప." య. ౧, ఆ.

క్రొత్తడి. దే. వి. మగనాలు. "చ. ఆదిపుణ్యచరిత్రకులాగ్రగణ్యక్రొత్తడిసకలంబుఁజూడసభకైన్యముఁబొందుటఁజూచిపాక్కితిక్." భార. ఉద్యో. 3, ఆ.—పతివ్రత. (అని కొందఱు.)

క్రొత్తమట్టు. దే. వి. వడుకనార ఖించినప్పుడు ఏకువనుండి పురిలేకచాఁగఁదీసి కదురునకంటించెడునూలు. "సీ. కళ్యాలఁబదిలంబుగానిగుఱ్ఱంబులఁగ్రొత్తమట్టునకియ్యకొలుపు వెరవు." భార. విరా. ౫, ఆ.

క్రొత్తళము. దే. వి. క్రొత్తడముయొక్క రూపాంతరము.

క్రొన్నెలలు. దే. వి. బ. కపోలోరుకటోపరిప్రదేశములయందలి నఖక్షతములు.

క్రొమ్మి. వై. వి. ఎఱ్ఱగోరంటి. "సీ. కొరవినాఁగ్రోవినాఁగ్రొమ్మినాఁగఁ, గురవకనామమా." ఆం, భా. ద్వి. ప.

క్రొవ్విదము. దే. వి. (క్రొవ్వు+ఇదము.) 1. దుష్కార్యము; "గీ. ఆలుబిడ్డలేనియట్టితిమ్మరియగు, కొయ్యగాకకూడుకుడుటఁబెట్టి, కుడుచువారలిట్టిక్రొవ్విదంబులుచేయఁ, జొచ్చుటిచ్చగించిచూతురయ్య." భార. ఉద్యో. ౨, ఆ.—2. పరువము. "సీ. వికియనూఁకించుక్రొవ్విదపుమల్లియ మొగ్గలెలతావిఁజొక్కించునిక్కలందు." లక్ష్మీ. 3, ఆ.

క్రొవ్వు. దే. అ. క్రి. మదించు. వి. 1. మదము; 2. మెదడు.

క్రొవ్వుగొను. దే. అ. క్రి. (క్రొవ్వు + కొను.) మదించు. "సీ. పరువంపుఁజినుకులపసఁగ్రొవ్వుగొనితేలగిలఁబడువానకోయిలలరొప్పు." హరి. పూ. ౯, ఆ.

క్రో.

క్రోఁతి. దే. వి. కోఁతియొక్క రూపాంతరము. "ద్వి. అక్రూరతకుఁగాకయగచరుల్ పఱవ, నోక్రోఁతులారమీకులుక నేమిటికి." రా. యు, కాం.

క్రోడము. సం. వి. అ. న. ఆ. స్త్రీ. 1. ఒడి; 2. ఱొమ్ము. అ. పుం, పంది.

క్రోడాడు. దే. స. క్రి. 1. (ఏనుఁగులోనగునవి) కొమ్ములతోఁబొడుచు; "క. ఏడాకుపొన్నకొమ్మలఁ, గ్రోడాడెడునడవిగారుకొదములుమోద, క్రీడఁదనరుచాడ్పునఁబై, నోడికలయిపువ్వుఁదేనెలురలఁగనొప్పెన్." హరి. పూ. ౭, ఆ. "సీ. గోడలుక్రోడాడికోవెలల్ నుగ్గాడి పందిళ్లుపడఁద్రోచిబండ్లువిఱిచి." (ఇందు కర్త యెద్దులు.) నీలా. 3, ఆ.—2. (పంది)ముట్టెతో నేలకల్లగించు; "వ. మహాదేహంబులగు వరాహంబులుచొచ్చి ఘోషంబునసెల్లచోట్లుంగ్రోడాడందొడంగె." హరి. పూ. ౬, ఆ.—3. (ఏనుఁగులోనగునవి) కొమ్ములతోఁబొడిచిదుమ్మెత్తిపైకిఁజల్లు; 4. (దుమ్ములోనగువాని) ఎత్తిపైకిఁజల్లు. (చూ. కోరాడు.)

క్రోడీకరణము. సం. వి. అ. న. 1. ఆలింగనము; "ఆలింగనంతథా క్రోడీకరణంచాంకపాల్యపి." అ, పా. తృ. సం.—2. క్రోడీకరించుట.

క్రోడీకరించు. సం. స. క్రి. ఒకటిగాచేర్చు.

క్రోడుఁడు. సం. వి. అ. పుం. శనిగ్రహము.

క్రోధన. సం. వి. ఆ. స్త్రీ. బెండ†. అ. పుం. ఒకసంవత్సరము. (చూ. సంవత్సరము.) విణ. కోపముగలది.

క్రోధము. సం. వి. అ. పుం. కోపము, కినుక.

క్రోధి. సం. వి. న్. పుం. ఒకసంవత్సరము. (చూ. సంవత్సరము.) విణ. కోపముగలవాఁడు.

క్రోధించు. సం. అ. క్రి. కోపగిల్లు.

క్రోయు. దే. స. క్రి. విషముగాచాఁచు. "క. నాలుకలు గ్రోయువహ్నులు, నాలుగుదిక్కులనమర్చినదుమనిలిచినూ, ర్యాలోకనపరుఁడై మును, గాలొక్కటిమోపినిలిచెఘర్మపువేళన్." లక్ష్మి. ౨, ఆ. "నాలుకలు క్రోయుమహోరగరాజయుగ్మముంజేరి." భార. ఆర. ౬, ఆ.

క్రోలు. దే. స. క్రి. 1. అనుభవించు; "ఎ, గీ. ప్రియుండుఁ బ్రియయుఁ గ్రోలిరి నూతనప్రేమరసము." హరి. ఉ. 2, ఆ.—2. తిను; "క. నాలుకలు రెండునిన్నుం, గ్రోలనెకల్పించెనలువఘోరాహికిన, న్నాలిగ్రహమపుడ తెగఁదినఁ, జాలదుమ్మ దుపవనవిరహిజనదురితమునన్." స్వా. 3, ఆ.—3. త్రాగు; "క. చాలఁగనిచ్చలువెన్నయుఁ, బాలుఁగుడకగొనితల్లిపట్టికిసెలవిన్, వ్రేలిడియింతింతియ కాఁ, గ్రోలించునువెరవుతోడ రుచిగొలుపుక్రియన్." హరి. పూ. ౫, ఆ.—4. గ్రహించు; "చ. షాలఁతుక కాంతియింతపాలిపోవఁగనీకసలారుతారని, శ్చలతఁగడంగి క్రోలికొనఁజాలుటఁగీచకముఖ్యలోచనం, బులునయనంప్రధానమనుపూర్వవచస్థితితప్పకుండఁగా, నెలమిపహించెదక్కుఁగలయింద్రియవర్గముధిక్కరించుచున్." భార. విరా. ౨, ఆ. (కోలుయొక్కరూపాంతరము.)—వి. క్రోవి. "బెబ్బులిగొంతుక్రోల్గఱచిపెల్లున మార్కెడ ద్రెళ్లదాటుచున్." ఆము. 3, ఆ.

క్రోలుకసవు. ద్వి. వి. తృణవిశేషము, నడము.

క్రోలుచు. దే. అ. క్రి. కూయు, శబ్దించు. ప్రే. క్రోలఁజేయు. (రూ. క్రోల్చు). శబ్దించుటకు.—"చ. కొసరివసంతకాలమునఁగోయిలక్రోల్చినభంగిసేద్చెన, బ్బిసరుహనేత్ర." కాశీ. ౫, ఆ.—క్రోలఁజేయుటకు. — "వీనులతేనెసోనయైకురియవింతగఁగావ్యరసంబుఁ గ్రోల్చి." లక్ష్మి. ౧, ఆ.)

క్రోవ. దే. వి. సరము. "సురాంతకు భాగ్యరత్నపుం గ్రోవ." రామా. ౭, ఆ.

క్రోవి. యు. దే. వి. 1. గొట్టము; 2. ఆసుపోసెడు గొట్టము; "సీ. పరిపరియచ్చులు చరికుండ యూడితచీడుదబ్బలుదండెనాడెక్రోవి." హంస. ౨, ఆ.—3. తుపాకి; "సీ. చేతిక్రోవులఁ వైచిబీతుచెయ్యులఁబాకె బగ్గముపాడై తుపాకిమూఁక." రా, పి. ౫, ఆ.—4. బుడ్డి; "సీ. కపురంపుబరణిచిల్కలదివ్వెకంబంబునిల్వటద్దంబుపన్నీటిక్రోవి." నీలా. 3, ఆ.—5. భూమిలోపలనీళ్లువచ్చుటకేర్పఱచినమార్గము; "చ. కొలఁకులవాఁగులన్ నదులఁ గ్రోవులబావులనిర్ఝరంబులన్, గలయఁగరోసిరోసి." భార. ఆర. ౪, ఆ.—6. మూస. "ఉ. కాలకళాదుఁడెండయను కాంచనరేణువు ప్రత్యగాశనాఁ, గ్రాలెడు క్రోవిఁగూర్చికరఁగంగ." కళా. ౮, ఆ.—వై. కురవకము†. "ఏచితనర్చితలిర్చినక్రోవుల." భార. ఆది. ౪, ఆ.

క్రోశము. సం. వి. అ. పుం. రెండువేల విండ్లపట్టు కొలఁది, కోసు.

క్రోష్టము. సం. వి. అ. పుం. న. గెనుసు†.

క్రోష్టుపుచ్ఛిక. సం. వి. ఆ. స్త్రీ. కోలపొన్న, పార్లగాడి†.

క్రోష్టువిన్న. సం. వి. ఆ. స్త్రీ. నక్కతోఁక పొన్న†.

క్రోష్టువు. సం. వి. ఉ. పుం. జంబుకము, నక్క.

క్రోష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడునక్క; 2. తెల్లనేలగుమ్మడి†; 3. లాంగలి†. (లాంగలి శబ్దమునకు తరిగొఱ్ఱియు నీరుపిప్పలియు నర్థములు.)

క్రౌ.

క్రౌంచదారణుఁడు. సం. వి. అ. పుం. గుహుఁడు, కుమారస్వామి.

క్రౌంచము. సం. వి. అ. పుం. 1. ఒకానొక కొండ; 2. ఒకానొక ద్వీపము; (చూ. ద్వీపము.) 3. ఒకానొక పక్షి.

క్రౌర్యము. సం. వి. అ. న. క్రూరభావము.

క్ల.

క్లమథము. సం. వి. అ. పుం. శ్రమము, బడలిక.

క్లమము. సం. వి. అ. పుం.——పై.——

క్లా.

క్లాంతము. సం. విణ. (అ. ఆ. అ.) బడలినది.
క్లాంతి. సం. వి. ఇ. స్త్రీ. క్లమము, బడలిక.

క్లి.

క్లిన్నము. సం. విణ. (అ.ఆ.అ.) ఆర్ద్రము, తడిసినది.
క్లిశితము. సం. విణ. (అ.ఆ.అ.) దారిద్ర్యాదులచేత క్లేశమునొందినది.
క్లిష్టము. సం. వి. అ. న. ఒకానొక శబ్దదోషము. విణ. 1. దారిద్ర్యాదులచేత క్లేశమునొందినది; 2. పూర్వోత్తర విరుద్ధమయినది. (వాక్య.)

క్లీ.

క్లీతకము. సం. వి. అ. న. అతిమధురము?.
క్లీతకిక. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.
క్లీబము. సం. వి. అ. న. నపుంసకము. విణ. విక్రమములేనిది.

క్లే.

క్లేదము. సం. వి. అ. న. ఆర్ద్రత, తడి.
